
రామాయణం

వాల్మీకి రామాయణము-అయోధ్య కాండ



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి



గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజి


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ


గురు రామకృష్ణ పరమహంస


అమ్మ శారదా దేవి


గురు వివేకానంద


గురు సాయిబాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళ స్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..





Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరామాయ నమః

శ్రీమద్వాల్మీకిమహర్షిప్రణీత

శ్రీమద్రామాయణము

అయోధ్యాకాండము

ఆచార్య శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడుగారు రచించిన

బాలానందినీ వ్యాఖ్యతో కూడినది

ప్రచురణ

ఆర్ష విజ్ఞాన ట్రస్టు

హైదరాబాదు

1991

ముందుమాట

జగత్కల్యాణకారకుడైన పరమేశ్వరుని పరమానుగ్రహంతో, ఆంధ్ర మహాజనుల ఆదరణతో శ్రీమద్వాల్మీకిరామాయణ మహాకావ్యమును, ఆచార్య శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు గారి "బాలానందిని" వ్యాఖ్యతో కూడిన అయోధ్య కాండ ద్వితీయ సంపుటాన్ని సకాలంలో పాఠకలోకానికి అందించగలిగినందుకు హర్షిస్తున్నాము.

రామాయణంవంటి రసవత్కావ్యంలో ఏ భాగానికి ఆ భాగమే, ఏ ఘట్టానికి ఆ ఘట్టమే సహృదయహృదయాహ్లాదకరం. సంప్రదాయవిదుల విశ్వాసాన్ని బట్టి రామాయణ కథ జరిగి యుగాలు గడిచినవి. అయినప్పటికీ, కేవలం భారతీయులు మాత్రమే గాక, ఆధునిక నాగరికప్రపంచం యావత్తు ఆదర్శప్రాయంగా పరిగణించే అనేక నైతిక ప్రమాణాలు, ధర్మసూక్ష్మాలు, పాలక పాలిత ప్రజాసంబంధాలు గ్రంథమంతటా కొల్లలుగా లభిస్తవి.

ఉదాహరణకు, తనకు వార్ధక్యం వచ్చినందువల్ల దశరథమహారాజు తన నలువురు కుమారులలో అగ్రజుడైన శ్రీరామచంద్రుని పట్టాభిషిక్తునిగా చేయదలచి, గురువులు, మిత్రులతో సహా తన రాజ్యంలోని ప్రజలందరనూ సమావేశపరిచి, శ్రీరాముని యౌవరాజ్యపట్టాభిషేకానికి వారందరి అభిప్రాయాన్ని, అంగీకారాన్ని ఆర్థిస్తాడు. అధికారం తనకు ఉన్నది కదా అని ప్రజానుమతి కోరకుండా రామునికి రాజ్యం అవ్వగించడానికి తలపెట్టడు. నేటి నాగరక ప్రపంచం ఉత్తమోత్తమంగా భావించే ప్రజాస్వామికపరిపాలనాసూత్రానికి ఇదేమంత భిన్నం కాదు.

ఇక, అయోధ్యకు తిరిగి వచ్చి రాజ్యాధికారం చేపట్టవలసిందని భరతుడు శ్రీరాముని ప్రార్థించే సందర్భంలో రామచంద్రమూర్తి భరతునితో జరిపిన సంభాషణావిధానం గమనించదగింది. మచ్చుకు శ్రీరాము డడిగిన కొన్ని ప్రశ్నలు- "తమ్ముడా! మంత్రాలోచన పలువురితోగాక, పరిణతబుద్ధు లైన పరిమితప్రజలతో చేస్తున్నావు కదా!

ఉత్తము లైన వారిని ఉత్తమకార్యాలకు, మధ్యములను మధ్యమవిధు లకూ ఆ యా పనులకు తగినట్టు యథోచితంగా నియోగిస్తున్నావా ?

ప్రభుత్వోద్యోగులకు వారి వారి యోగ్యతలను బట్టి తగిన వేతనాలను సకాలంలో అందజేస్తున్నావు కదా?

వ్యవసాయాభివృద్ధి పనులకు నదీజలాలు సక్రమంగా ఉపయోగించబడు తున్నవా?

ప్రజలు ఉద్రిక్తులు కాకుండునట్లు నీ ప్రభుత్వం కఠినతరమైన శాసనా లేవీ చేయడం లేదు కదా?

తక్కువ వ్యయంతో ప్రజల కెక్కువ ప్రయోజనం సమకూరే పనులు వెంటవెంటనే జరిగేటట్లు చూస్తున్నావా?

అపాత్రులకు ధనం వ్యర్థం కావడం లేదు కదా? నిర్దోషులను శిక్షించడం గాని, దోషులను విడిచిపెట్టడం గానీ జరగడం లేదు కదా?

కృషి, గోరక్షణ చేసేవారి కష్టాలు నివారించి, వారిని పోషిస్తున్నావా?

దేశంలో మంచిచెడ్డలు, కష్టసుఖాలు ప్రజలు తెలుసుకోడానికి వార్త నడుపుతున్నావు కదా?"

ఈ సంభాషణలో విదితమైన శ్రీరామభద్రుని రాజనీతికోవిదత్వం మాట అటుంచి, అసలు రామాయణ మంటే, కేవలం విరాగు లైనవారో, వయసు చెల్లిన వారో మడి కట్టుకొని పారాయణ చేసే గ్రంథం మాత్రమే కాదనీ, మన సంస్కృతిని, మనదైన సర్వస్వాన్ని పెంపొందించి, ఇహపరసుఖాలను సాధించదగిన మహోత్కృష్టకావ్యమనీ స్పష్టం కావడం లేదా?

అందుకే రామాయణం సమస్త మానవాళికి, ఆబాలగోపాలానికి ఆదర్శగ్రంథం.

వరమపవిత్రము, పుణ్యావహము, లోకహితంకరము అయిన మా యీ సాహిత్యోద్యమమునకు ధనముచే, ధనేతరముచే అమూల్యసహాయము అందజేయు చున్న వదాన్యులందరకూ కృతజ్ఞతాంజలులు.

నీలంరాజు వెంకటశేషయ్య

అయోధ్యాకాండాంతర్గత విషయసూచిక-II

సర్గ	విషయము	పుట
55.	భరద్వాజమహర్షి శ్రీరామాదులకు స్వస్తివచనము పలికి, వారికి చిత్రకూటమునకు మార్గము తెలుపుట. తామే నిర్మించిన తెప్పతో వారు యమునానది దాటుట. సీత యమునను, శ్యామవటమును ప్రార్థించుట. వారు ముగ్గురును యమునాతీరమార్గముననే ఒక క్రోసు దూరము పోయి, వనవిహారము చేయుట, చదునైన యమునాతట ప్రదేశమున ఆ రాత్రి నివసించుట.	1
56.	వనశోభను చూచుచు, శ్రీరామాదులు చిత్రకూటము చేరుట. వాల్మీకి మహర్షిని దర్శించుట. రామాజ్ఞచే లక్ష్మణుడు పర్ణశాలను నిర్మించుట. వాస్తుశాంతి చేసి వారు కుటీరమున ప్రవేశించుట.	14
57.	సుమంత్రుడు అయోధ్యకు మరలివచ్చుట. రాముని సందేశమును ఆతనివలన విని పౌరులు విలపించుట. దశరథమహారాజు, కౌసల్య మూర్ఛిల్లుట, అంతఃపురమందలి రాణులు ఆర్తనాదము చేయుట	29
58.	దశరథమహారాజు ఆదేశింపగా సుమంత్రుడు రామలక్ష్మణుల సందేశము వినిపించుట.	42
59.	శ్రీరామవియోగముచే అయోధ్యాపురిలోని జడచేతనముల దురవస్థను సుమంత్రుడు చెప్పుట. దశరథుడు విలపించుట.	56
60	కౌసల్య విలపించుట, సుమంత్రు డామెను ఓదార్చుట.	70
61.	కౌసల్య విలపించుచు దశరథుని నిందించుట.	79
62.	దుఃఖితు డైన దశరథమహారాజు కౌసల్యకు చేతులు మోడ్చి ఊరడించుట. కౌసల్య ఆయన పాదములపై పడి క్షమింపగోరుట.	92

సర్గ	విషయము	పుట
63.	దశరథుడు విలపించుట. ఆయన పూర్వము తాను మునికుమారుని చంపిన వృత్తాంతమును కౌసల్యకు వినిపించుట.	100
64.	దశరథుడు తాను మునికుమారుని వధించుటచే దుఃఖితుడై ఆతని తల్లిదండ్రులు విలపించుటను, వారు తన్ను శపించుటను కౌసల్యకు వినిపించి, రోదించుచు అర్ధరాత్రిసమయమున ప్రాణములు విడుచుట.	121
65.	ప్రాతఃకాలమున వందిజనులు స్తోత్రము చెయుట. రాజు మరణించుట తెలిసి రాణులు జాలికలుగునట్లు రోదించుట.	150
66.	రాజుకొరకై కౌసల్య విలపించుచు కైకేయిని నిందించుట. మంత్రులు రాజు శవమును తైలపాత్రలో నుంచుట. రాణులు విలపించుట. నగరము శోభావిహీన మగుట పురవాసుల శోకము.	162
67.	మార్కండేయుడు మొదలైన మునులు. మంత్రులు రాజు లేనిచో దేశమునకు కలుగు దురవస్థను వర్ణించి, ఎవ్వరినైన రాజును చేయుమని వసిష్ఠుని ప్రార్థించుట.	173
68.	వసిష్ఠుని ఆనతిపై దూత లైదుగురు అయోధ్యనుండి కేకయదేశమున రాజగృహమునకు పోవుట.	187
69	భరతుని చింత, మిత్రు లతనిని ప్రసన్నుని చేయుటకు ప్రయత్నించుట. మిత్రులు ప్రశ్నింపగా భరతుడు తాను చూచిన భయంకర దుఃస్వప్నములు వర్ణించుట.	196
70.	దూతలు భరతుని తాతగారికి, మేనమామకు కానుక లొసగుట. వసిష్ఠుని సందేశము వినిపించుట. భరతుడు తండ్రి మున్నగువారి కుశల మడుగుట. తాతగారు భరతుని కనుజ్ఞ నిచ్చుట. ఆయన ఇచ్చిన కానుకలు తీసికొని భరతుడు శత్రుఘ్నసమేతుడై అయోధ్యకు బయలుదేరుట.	204

సర్గ	విషయము	పుట
71.	భరతుడు రథసేనాసహితుడై బయలుదేరుట. వివిధప్రదేశములను దాటి, అతడు ఉజ్జిహానానగరి ఉద్యానములో ప్రవేశించుట. సైన్యమును మెల్లమెల్లగా రమ్మని ఆజ్ఞాపించి, తాను మాత్రము రథారూఢుడై వేగముగ ముందుకు సాగి, సాలవనము గడచి, అయోధ్యా పెంతకు వచ్చుట. అటనుండి అయోధ్యానగరి దురవస్థను చూచుచు ముందుకు పోవుట. సారథికి పెల్లుబికుచున్న తన దుఃఖమును తెలియ జేయుచు, రాజభవనమును ప్రవేశించుట.	216
72.	భరతుడు కైకేయి భవనమునకు పోయి తల్లికి ప్రణమిల్లుట. ఆమె చెప్పగా తన తండ్రి స్వర్గస్థుడయ్యెనని విని దుఃఖితుడై విలపించుట. అన్న రాము డెక్కడ అని యడిగి ఆమెవలన రామవనవాస వార్తను వినుట.	233
73.	భరతుడు కైకను చికొట్టుట. ఆమెపై తీవ్రముగా కోపించుట.	253
74.	భరతుడు కైకను తీవ్రముగ నిందించుట.	264
75.	కౌసల్య యెదుట భరతుడు శపథము చేయుట.	278
76.	దశరథమహారాజునకు దహనసంస్కారము,	304
77.	భరతుడు తండ్రి శ్రాద్ధమున బ్రాహ్మణులకు ధనరత్నాదులను విరివిగా దానమిచ్చుట. పదమూడవనాడు అస్థిసంచయనకార్యము నెరవేర్చుటకై భరతశత్రుఘ్నులు తండ్రికి దహనసంస్కారము చేసిన చోటికి పోయి విలపించుట. వసిష్ఠ మంత్రులు వారి నోదార్చుట.	313
78.	శత్రుఘ్నుని రోషము. అతడు గూనిదానిని పట్టి ఈడ్చుట. భరతుడు వారించగా మూర్ఛిల్లిన ఆమెను విడచిపెట్టుట.	323
79.	మంత్రులు మున్నగువారు రాజ్యము స్వీకరింపుమని భరతుని కోరుట. భరతుడు అభిషేకసామాగ్రికి ప్రదక్షిణము చేసి, రాముడే రాజ్యాధికారి యని పలికి, ఆయనను మరలించి తెచ్చుటకై తగుప్రయత్నము చేయుడని యెల్లర నాదేశించుట.	333

సర్గ	విషయము	పుట
80.	అయోధ్యనుండి గంగాతీరమువరకు శిల్పులు సుందరశిబిరములు బావులతో కూడి సుఖకరమగు రాజమార్గము నిర్మించుట.	340
81.	ప్రాతఃకాలమున మంగళవాద్యఘోషము విని భరతుడు దుఃఖితుడగుట. ఆ వాద్యఘోషమును నిలిపివేయ నాజ్ఞాపించి, విలపించుట. వసిష్ఠుడు సభకు వచ్చి మంత్రులు మున్నగువారిని పిలువ దూత నంపుట.	348
82.	వసిష్ఠుడు భరతుని రాజ్యాభిషిక్తుడవు కమ్మని ఆదేశించుట. భరతుడది యనుచిత మని పలికి, ఆదేశమును అంగీకరించకుండుట. శ్రీరాముని కొని తెచ్చుటకై వనమునకు బయలుదేరు డని అందరిని ఆజ్ఞాపించుట.	355
83.	భరతుని వనగమనము. శృంగిబేరపురమున ఆ రాత్రి నివసించుట.	368
84.	నిషాదరాజగు గుహుడు తన బంధువులను నదివద్ద కావలియుండి యుద్ధసన్నద్ధులు కండని ఆజ్ఞాపించుట. స్వాగతసత్కారసామగ్రితో భరతుని కడకేగుట. ఆతిథ్యము స్వీకరింపు మని భరతుని కోరుట.	378
85.	గుహభరత సంవాదము, భరతుని శోకము.	385
86.	నిషాదరాజు గుహుడు లక్ష్మణుని యుత్తమస్వభావమును విలాపమును వర్ణించుట.	386
87.	భరతుడు మూర్ఛిల్లుటచే గుహుడు, శత్రుఘ్నుడు, తల్లులును దుఃఖించుట. తెలివినొంది భరతుడు గుహుని రామాదుల భోజనము, శయనము మున్నగు విషయములను గూర్చి ప్రశ్నించుట. గుహుడా ప్రశ్నలకు బదులు పలుకుట.	403
88.	శ్రీరాముని కుశశయ్యకు చూచి భరతుడు మిక్కిలి శోకించుట. తానును జటావల్కలములు దాల్చి వనమం దుండ తలంపును ప్రకటించుట.	412

సర్గ	విషయము	పుట
89.	భరతుడు సేనాసమేతుడై గంగను దాటి భరద్వాజాశ్రమమున కేగుట.	423
90.	భరతుడు భరద్వాజమహర్షిని కలిసికొని సంభాషించుట. తన ఆశ్రమమున వసింపు మని భరద్వాజు డాదేశించుట.	432
91.	సైన్యసమేతు డగు భరతునగు భరద్వాజు డాతిథ్య మిచ్చుట.	442
92.	భరతుడు భరద్వాజుని కడ సెలవు గైకొని, శ్రీరాముని ఆశ్రమమునకు మార్గమడిగి తెలిసికొనుట. మునికి తన తల్లులను పరిచయము చేసి, అటనుండి సేనాసమేతుడై చిత్రకూటమున కేగుట.	472
93.	భరతుడు సేనాసమేతుడై చిత్రకూటమున కేగుట.	486
94.	శ్రీరాముడు సీతకు చిత్రకూటశోభను చూపుట.	496
95.	శ్రీరాముడు సీతకు గంగానది శోభను వర్ణించి చెప్పుట.	506
96.	వన్యమృగములు పారిపోవుచుండుటకు కారణము తెలిసికొను మని రాము డాజ్ఞాపించగా, లక్ష్మణుడు సాలవృక్షము నెక్కి భరతుని సేనను చూచుట. భరతునిపై తీవ్రకోపము ప్రకటించుట.	514
97.	రాముడు లక్ష్మణుని శాంతపరచి, భరతుని సద్భావమును వర్ణించుట. లక్ష్మణుడు లజ్జితుడై రాముని చెంత నిలచుట. భరతుని సేన కొండ క్రిందిభాగమున విడిదిసేయుట.	526
98.	భరతుడు రామాశ్రమమును వెదుకసాగుట. ఆశ్రమమును దర్శించుట.	538
99.	భరతుడు శత్రుఘ్నాదులతో రామాశ్రమమునకు పోవుట. ఆయన పర్ణశాలను చూచుట. విలపించుచు రాముని పాదములపై పడుట. రాముడు వారిని కలిసికొని గాఢాలింగన మొనర్చుట.	546
100.	శ్రీరాముడు భరతునకు కుశల మడుగుట అను వ్యాజముతో రాజనీతి నుపదేశించుట.	561

సర్గ	విషయము	పుట
101.	శ్రీరాముడు భరతు డడవికి వచ్చుటకు కారణ మడుగుట. భరతు డాయనను రాజ్యము స్వీకరింపు మని కోరుట. రాముడు అందులకు అంగీకరింపకుండుట.	596
102.	భరతుడు తిరిగి రాజ్యమును గ్రహింపుమని పట్టుబట్టి తండ్రి మరణము నెరిగించుట.	606
103.	రామాదుల విలాపము. రాముడు తండ్రికి జలాంజలి నిచ్చుట. పిండదానము చేయుట కోదించుట.	611
104.	వసిష్ఠాదులతో కూడి వచ్చిన కౌసల్య గంగానది యొడ్డున సుమిత్రాదుల సమక్షమున దుఃఖించుట. రామలక్ష్మణులు, సీత తల్లులకు ప్రణమిల్లుట. వసిష్ఠునకు ప్రణమిల్లి రామాదులు అందరితో కలిసి కూర్చుండుట.	620
105.	భరతుడు రాము డయోధ్యకు వచ్చి రాజ్యము స్వీకరింపవేడుట. రాముడు జీవిత మనిత్య మని పలుకుచు, తండ్రి మృతికి శోకింపకు మని భరతున కుపదేశించుట. తండ్రియాజ్ఞ పాటించుటకే రాజ్యమును స్వీకరింపక అడవిలో నుండ నిశ్చయించితినని పలుకుట.	647
106.	భరతుడు మరల రాము నయోధ్యకు వచ్చి రాజ్యము గ్రహింపుమని కోరుట.	660
107.	రాముడు భరతుని ఓదార్చి అయోధ్యకు పొమ్మని ఆదేశించుట.	674
108.	జాబాలి నాస్తికమత మవలంబించి రామునకు నచ్చచెప్పుట.	682
109.	రాముడు జాబాలి పలికిన నాస్తికమతమును ఖండించి ఆస్తికమతమును స్థాపించుట.	689
110.	వసిష్ఠుడు సృష్టిపరంపరను, ఇక్ష్వాకువంశపరంపరను తెలిపి జ్యేష్ఠుడే రాజగుట యుక్తమని నిర్ణయించి రాముని రాజ్యము స్వీకరింపు మని పలుకుట.	705
111.	వసిష్ఠుడు నచ్చబలికినను రాముడు తండ్రియాజ్ఞ మీర దలంచక	

పోవుట చూచి, భరతుడు ప్రాయోపవేశమునకు సిద్ధపడుట. రాము డతనికి నచ్చజెప్పి అయోధ్యకు మరలిపొమ్మని ఆజ్ఞాపించుట. 718

112. రామునాజ్ఞ చొప్పున భరతుని మరలిపొమ్మని మునులు సూచించుట. భరతుడు మరల రాముని పాదములపై బడి రమ్మని ప్రార్థించుట. రాము డతనికి నచ్చజెప్పి తన పాదుకల నొసగి వారిని పోయిరం డనుట. 730

113. భరతుడు భరద్వాజుని కలిసికొని అయోధ్యకు మరలివచ్చుట. 742

114. భరతు డయోధ్య దురవస్థను చూచుట. అంతఃపురము ప్రవేశించి దుఃఖితు డగుట. 751

115. భరతుడు నందిగ్రామమున కేగి రామపాదుకలకును రాజ్యాభిషేక మొనర్చి, రాజు కార్యములను వానికే నివేదించుచు కార్యములు నిర్వహించుట. 764

116. వృద్ధకులపతితో కూడి పలువురు ఋషులు చిత్రకూటము వీడి ఇత రము లగు ఆశ్రమములకు పోవుట. 774

117. శ్రీరాములు అత్రిముని ఆశ్రమమున కేగి, ఆయనచే సత్కరింప బడుట. అనసూయ సీతను సత్కరించుట. 784

118. సీత, అనసూయ సంభాషించుట, అనసూయ సీతకు ప్రీతితో బహు మాన మిచ్చుట. అనసూయ ప్రశ్నింపగా సీత తన స్వయంవర వృత్తాంతము తెలుపుట. 795

119. అనసూయ ఆజ్ఞాపించగా సీత ఆమె యొసగిన వస్త్రాభరణములు దాల్చి, రాముని చెంతకు వచ్చుట. రాము డా రాత్రి యాశ్రమ మున గడపి ప్రాతఃకాలమున వేరొకచోటికి పోవుటకై ఋషులను సెల వడుగుట. 815

ట్రస్టుబోర్డు సభ్యులు

శ్రీ నీలంరాజు వేంకటశేషయ్య ఎడిటర్, ఆంధ్రప్రభ (రిటైర్డ్) హైదరాబాదు	అధ్యక్షులు
శ్రీ దేవులపల్లి రామానుజరావు హైదరాబాదు	సభ్యులు
శ్రీ ఆకెళ్ల సత్యనారాయణమూర్తి హైదరాబాదు	,,
డా. వి. శాంతారామ్ హైదరాబాదు	,,
డా. ముక్తినూతలపాటి గురునాథ్ విజయవాడ	కోశాధ్యక్షులు
శ్రీ పమిడిఘంటం శ్రీరఘురామ్ హైదరాబాదు	కార్యదర్శి

ఆర్ష విజ్ఞాన ట్రస్టు

శ్రీరామ సదనము

ప్లాట్ నం. 1361, రోడ్ నం. 45,

జుబిలీహిల్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ,

హైదరాబాదు-500 034.

పఞ్చపఞ్చాశః సర్గః

[భరద్వాజమహర్షి శ్రీరామాదులకు స్వస్తివచనము పలికి వారికి చిత్రకూటమునకు మార్గము తెలుపుట. తామే నిర్మించిన తెప్పతో వారు యమునానది దాటుట, సీత యమునను ప్రార్థించుట. వారు ముగ్గురును యమునాతీరమార్గమునసే ఒక క్రోసుదూరము పోయి వనవిహారము చేయుట, చదునైన యమునాతటప్రదేశమున ఆ రాత్రి నివసించుట.]

మూ. ఉషిత్వా రజనీం తత్ర రాజపుత్రావరిందమౌ,
మహర్షిమభివాద్యాథ జగ్మతుస్తం గిరిం ప్రతి. 1

ప్ర. అ. అరిందమౌ = శత్రువినాశకు లైన, రాజపుత్రౌ = రాజపుత్రులు, తత్ర = అక్కడ, రజనీమ్=రాత్రిని, ఉషిత్వా=నివసించి, అథ=అటు పిమ్మట, మహర్షిమ్ = మహర్షిని, అభివాద్య = నమస్కరించి, తం గిరిం ప్రతి=ఆ పర్వతమును గూర్చి, జగ్మతుః = వెళ్లిరి.

తా. శత్రుసంహారకు లైన ఆ రాజకుమారులు, ఆ రాత్రి అక్కడ గడపి, మరునాడు, భరద్వాజమహర్షికి అభివాదనము చేసి, చిత్రకూటపర్వతమునకు వెళ్లిరి. 1

మూ. తేషాం చైవ స్వస్త్యయనం మహర్షిః స చకార హ,
ప్రస్థితాంశ్చైవ తాన్ ప్రేక్ష్య పితా పుత్రానివాన్వగాత్ 2

ప్ర. అ. సః మహర్షిః = ఆ మహర్షి, తేషామ్ = వారికి, స్వస్త్యయనమ్= క్షేమముగా ప్రయాణము చేయుటకు మంగళాశాసనమును, చకార హ = చేసెను. ప్రస్థితాన్ = ప్రయాణ మైన, తాన్ = వారిని, ప్రేక్ష్య = చూచి, పితా = తండ్రి, పుత్రానివ = పుత్రీపుత్రులను వలె, అన్వగాత్ చ = అనుసరించి వెళ్ళెను కూడ.

తా. ప్రయాణ మైన ఆ సీతారామలక్ష్మణులకు భరద్వాజమహర్షి స్వస్త్య యనము చేసి, ప్రయాణమై వెళ్ళు పుత్రి-పుత్రులను వలె, వారిని సాగనంపుటకై కొంత దూరము వెళ్ళెను. 2

మూ. తతః ప్రచక్రమే వక్తుం వచనం స మహామునిః,
భరద్వాజో మహాతేజా రామం సత్యపరాక్రమమ్. 3

ప్ర. అ. తతః = అటుపిమ్మట, మహాతేజాః = గొప్ప తేజస్సు గల, మహామునిః = మహాముని యైన, సః భరద్వాజః = ఆ భరద్వాజుడు, సత్యపరాక్రమమ్ = సత్య మైన పరాక్రమము గల, రామమ్ = రామునిగూర్చి, వచనమ్ = వచనమును, వక్తుమ్ = చెప్పుటకు, ప్రచక్రమే = ప్రారంభించెను.

తా. పిమ్మట, మహాతేజఃశాలి యైన ఆ భరద్వాజమహాముని, సత్యమైన పరాక్రమముగల రామునితో ఇట్లు పలికెను. 3

మూ. గఙ్గాయమునయోః సన్ధిమాసాద్య మనుజర్షభౌ,
కాళిన్దీమనుగచ్ఛేతాం నదీం పశ్చాన్ముఖాశ్రితామ్. 4

ప్ర. అ. మనుజర్షభౌ = మనుష్యశ్రేష్ఠ లైన రామలక్ష్మణులారా ! గఙ్గాయమునయోః = గంగాయమునలయొక్క, సన్ధిమ్ = సంధిని (అవి కలసిన ప్రదేశమును), గత్వా = పొంది, పశ్చాన్ముఖాశ్రితామ్ = పశ్చిమముగా ప్రవహించుచున్న, కాళిన్దీంనదీమ్ = యమునానదిని, అనుగచ్ఛేతామ్ = అనుసరించి వెళ్ళుడు.

తా. ఓ రామలక్ష్మణులారా ! గంగాయమునాసంగమప్రదేశము చేరిన తరువాత, అక్కడినుండి, పడమటి వైపు ప్రవహించుచున్న యమునానదిని అనుసరించి వెళ్ళండి. 4

మూ. అథాసాద్య తు కాళిన్దీం శీఘ్రస్రోతసమాపగామ్,
తస్యాస్తీర్థం ప్రచరితం పురాణం ప్రేక్ష్య రాఘవౌ. 5
తత్ర యూయం ప్లవం కృత్వా తరతాంశుమతీం నదీమ్.

ప్ర. అ. రాఘవౌ = రామలక్ష్మణులారా ! అథ = అటు పిమ్మట, శీఘ్రస్రోతసమ్ = శీఘ్రముగా ప్రవహించు ప్రవాహముగల, అపగామ్ = నదియైన, కాళిన్దీమ్ = యమునను, ఆసాద్య = సమీపించి, ప్రచరితమ్ = అందరిచేతను సంచ

రించబడిన, పురాణమ్ = ప్రాచీన మైన, తస్యాః తీర్థమ్ = ఆ నదియొక్క తీర్థమును, ప్రేక్ష్య = చూచి, తత్ర = అక్కడ, యూయమ్ = మీరు, ప్లవమ్ = తెప్పను, కృత్వా = నిర్మించుకొని, అంశుమతీమ్ = సూర్యుని కుమార్తె యైన, నదీమ్ = ఆ యమునా నదిని, తరత = దాటండి.

తా. ఓ రామలక్ష్మణులారా! శీఘ్ర మైన ప్రవాహము గల యమునానదిని సమీపించి, చాలమంది సేవించు, అతి పురాతన మైన ఆ నదీతీర్థమును చూచి, అక్కడ. ఒక తెప్ప నిర్మించుకొని, సూర్యకుమారి యైన ఆ నదిని దాటి వెళ్లండి.

మూ. తతో న్యగ్రోధమాసాద్య మహాన్తం హరితచ్ఛదమ్. 6
వివృద్ధం బహుభిర్వృక్షైః శ్యామం సిద్ధోపసేవితమ్,
తస్మై సీతాఞ్జలిం కృత్వా ప్రయుఞ్జీతాశిషః శివాః. 7

ప్ర. అ. తతః = అటుపిమ్మట, హరితచ్ఛదమ్ = ఆకుపచ్చని ఆకులు గలది, మహాన్తమ్ = గొప్పది, బహుభిః = అనేకములైన, వృక్షైః = వృక్షములతో, వివృద్ధమ్ = పెరిగినది, సిద్ధోపసేవితమ్ = సిద్ధులచేత సేవింపబడినది అయిన, శ్యామమ్ = శ్యామును పేరుగల, న్యగ్రోధమ్ = మఱ్ఱిచెట్టును, ఆసాద్య = సమీపించి, సీతా = సీత, తస్మై = దానికి, అఞ్జలిమ్ = దోసిలిని, కృత్వా = చేసి, శివాః = మంగళకరము లైన, ఆశిషః = కోరికలను, ప్రయుఞ్జీత = కోరవలెను.

తా. యమునను దాటిన పిమ్మట, పచ్చని ఆకులతో కూడిన, 'శ్యామము' అనే అతివిశాల మైన మఱ్ఱిచెట్టు కనబడును. దాని చుట్టును అనేక వృక్షములు పెరిగి యుండును. దానిని ఆశ్రయించి సిద్ధులు నివసించి యుందురు. ఆ మహా వృక్షమునకు, సీత నమస్కరించి మంగళప్రదము లగు కోరికలను కోరుకొన వచ్చును. 6, 7

మూ. సమాసాద్య తు తం వృక్షం వసేద్వాతిక్రమేత వా,
క్రోశమాత్రం తతో గత్వా నీలం ద్రక్ష్యథ కాననమ్. 8
పలాశబదరీమిశ్రం రమ్యం వంశైశ్చ యామునైః.

ప్ర. అ. తం వృక్షమ్ = ఆ వృక్షమును, సమాసాద్య = సమీపించి, వసేద్వా = అక్కడ నివసించవచ్చును. అతిక్రమేత వా = లేదా దానిని దాటి వెళ్ల

వచ్చును. తతః = అక్కడినుండి. క్రోశమాత్రమ్ = క్రోసు దూరము, గత్వా = వెళ్ళి, నీలమ్ = నీలవర్ణము కలది, పలాశబదరీమిశ్రమ్ = పలాశవృక్షములు బదరీవృక్షములుకలిసి ఉన్నది, యామునైః = యమునకు సంబంధించిన, వంశైః చ = వెదుళ్ళచేత, రమ్యమ్ = రమ్యమైనది అయిన, కాననమ్ = అడవిని, ద్రక్ష్యథ = చూడగలరు.

తా. ఆ వృక్షము దగ్గర కావలె నన్నచో మీరు ఆగవచ్చును; లేదా దాటి ముందుకు వెళ్ళవచ్చును. అక్కడినుండి ఒక క్రోసు దూరము వెళ్ళినచో మోదుగ చెట్లతోను, రేగుచెట్లతోను, యమునాతీరమున పుట్టిన వెదురు డొంకలతోను నిండిన, నీలవర్ణమైన అడవి కనబడును. 8

మూ. స పన్థాశ్చిత్రకూటస్య గతః సుబహుశో మయా, 9
రమ్యో మార్దవయుక్తశ్చ వనదావైర్వివర్జితః.

ప్ర. అ. సః = అది, చిత్రకూటస్య = చిత్రకూటమునకు, పన్థాః = మార్గము మయా = నాచేత, బహుశః = అనేక పర్యాయములు, గతః = వెళ్ళబడినది. రమ్యః = సుందరమైనది. మార్దవయుక్తశ్చ = మృదుత్వముతో కూడినది. వనదావైః = వనమునందు పుట్టు దావాగ్నులతో, వివర్జితః = శూన్యమైనది.

తా. అదే చిత్రకూటమునకు వెళ్ళు మార్గము. నేను అనేక పర్యాయములు ఆ మార్గమున ప్రయాణము చేసితిని. అది అంద మైనది; సుఖకరము. అక్కడ దావాగ్నిభయ ముండదు. 9

మూ ఇతి పన్థానమావేద్య మహర్షిః స న్యవర్తత, 10
అభివాద్య తథేత్యుక్త్వా రామేణ వినివర్తితః.

ప్ర. అ. సః మహర్షిః = ఆ మహర్షి, ఇతి = ఈ విధముగా, పన్థానమ్ = మార్గమును, ఆవేద్య = తెలిపి, రామేణ = రాముని చేత, తథేతి = ఆట్లే చేసెదము అని, ఉక్త్వా = పలికి, అభివాద్య = నమస్కరించి, వినివర్తితః = వెనుకకు పంప బడిన వాడై, న్యవర్తత = మరలి వెళ్ళెను.

తా. భరద్వాజమహర్షి ఈ విధముగా మార్గమును చెప్పగా, రాముడు అటులనే వెళ్ళెదము అని పలికి నమస్కరించి, "మీరు వెనుకకు వెళ్ళండి" అని కోరిన పిమ్మట ఆ మహర్షి వెనుకకు వెళ్ళెను. 10

మూ. ఉపావృత్తే మునౌ తస్మిన్ రామో లక్ష్మణమబ్రవీత్, 11
కృతపుణ్యాఃస్మ సౌమిత్రే మునిర్యన్నోఽనుకమ్పతే.

ప్ర. అ. తస్మిన్ = ఆ, మునౌ = ముని, ఉపావృత్తే = తిరిగి వెళ్ళినవా డగుచుండగా, రామః = రాముడు, లక్ష్మణమ్ = లక్ష్మణుని గూర్చి, అబ్రవీత్ = పలికెను. సౌమిత్రే = లక్ష్మణా! కృతపుణ్యాఃస్మ = చేయబడిన పుణ్యము కలవారము, స్మ = అయిఉన్నాము; యత్ = ఏ కారణమువలన, మునిః = భరద్వాజముని, నః = మనలను గూర్చి, అనుకమ్పతే = దయ చూపుచున్నాడో.

తా. ఆ భరద్వాజముని తిరిగి వెళ్ళిపోయిన పిమ్మట రాముడు లక్ష్మణు నితో ఇట్లు పలికెను. "లక్ష్మణా! భరద్వాజమహర్షి మనపై దయ చూపుచున్నాడు. మనము అదృష్టవంతులము". 11

మూ. ఇతి తౌ పురుషవ్యాఘ్రౌ మన్త్రయిత్వా మనస్వినౌ, 12
సీతామేవాగ్రతః కృత్వా కాళిన్దీం జగ్మతుర్నదీమ్.

ప్ర. అ. మనస్వినౌ = ఉత్తమ మైన మనస్సుగల, తౌ = ఆ, పురుష వ్యాఘ్రౌ = పురుషశ్రేష్ఠులు, ఇతి = ఈ విధముగా, మన్త్రయిత్వా = ఆలోచించు కొని, సీతామ్ = సీతను. అగ్రతః ఏవ = ఎదుటనే, కృత్వా = ఉంచుకొని, కాళిన్దీం నదీమ్ = యమునానదిని, జగ్మతుః = చేరిరి.

తా. ఉత్తమ మైన మనస్సు గల, నరశ్రేష్ఠు లైన ఆ రామలక్ష్మణులు, ఈ విధముగా అనుకొనుచు, సీతను తమ ఎదుటనే ఉంచుకొని, యమునానదిని సమీపించిరి. 12

మూ. అథా సాద్య తు కాళిన్దీం శీఘ్రస్రోతోవహాం నదీమ్. 13
చిన్తామాపేదిరే సర్వే నదీజలతితీర్షవః.

ప్ర. అ. అథ = అటు పిమ్మట, సర్వే = వారందరును, శీఘ్రస్రోతో వహామ్ = శీఘ్రముగా ప్రవహముతో ప్రవహించుచున్న, కాళిన్దీం నదీమ్ = యమునానదిని, ఆసాద్య = పొంది, నదీజలతితీర్షవః = నదీజలమును దాట కోరు చున్నవారై, చిన్తామ్ = విచారమును, ఆపేదిరే = పొందిరి.

తా. దశరథకుమారు డైన రాముడు లక్ష్మీవలె ఊహింప శక్యము కాని ప్రభావము కల, కొంచెము సిగ్గుపడుచున్న ప్రియురా లైన సీతను తెప్పపైకి ఎక్కించెను. 16

మూ. పార్శ్వే చ తత్ర వైదేహ్యా వసనే భూషణాని చ. 17
ప్లవే కఠినకాజం చ రామశ్చక్రే సహాయుధైః.

ప్ర. అ. రామః = రాముడు, తత్ర = అక్కడ, ప్లవే = తెప్పమీద, వైదేహ్యాః = సీతయొక్క, పార్శ్వే = పార్శ్వమునందు, వసనే = వస్త్రములను, భూషణాని చ = అలంకారములను, కఠినకాజం చ = చిన్న గునపమును, మేక తోలుతో చేసిన పుటికను, ఆయుధైః = ఆయుధములతో కూడ, చక్రే = ఉంచెను.

తా సీత వస్త్రములను, ఆభరణములను, చిన్న గునపమును, మేక తోలుతో చేసిన పుటికను, ఆయుధములను, రాముడు సీత ప్రక్కనే, ఆ తెప్ప మీద ఉంచెను. 17

మూ ఆరోప్య ప్రథమం సీతాం సంఘాటం ప్రతిగృహ్య తౌ,
తతః ప్రతేరతుర్యత్తౌ వీరౌ దశరథాత్మజౌ.

ప్ర. అ. వీరౌ = వీరులైన, తౌ = ఆ, దశరథాత్మజౌ = దశరథకుమారులు, సంఘాటమ్ = ఆ తెప్పను, ప్రతిగృహ్య = గట్టిగా పట్టుకొని, ప్రథమమ్ = ముందుగా, సీతామ్ = సీతను, ఆరోప్య = ఎక్కించి, తతః = పిమ్మట, యత్తౌ = సావధానచిత్తులై, ప్రతేరతుః = దాటిరి.

తా. వీరు లైన ఆ రామలక్ష్మణులు, ఆ తెప్పను గట్టిగా పట్టి నిలిపి, ముందుగా సీతను ఎక్కించి, పిదప తా మెక్కి, ప్రయత్నపూర్వకముగా దానిని నడుపుచు యమునానదిని దాటిరి. 18

మూ. కాళిన్దీమధ్యమాయాతా సీతా త్వేనామవన్దత, 19
స్వస్తి దేవి తరామి త్వాం పారయేన్మే పతిర్వ్రతమ్.
యక్ష్యే త్వాం గోసహస్రేణ సురాఘటశతేన చ, 20
స్వస్తి ప్రత్యాగతే రామే పురీమిక్ష్వాకుపాలితామ్.

ప్ర. అ. కాళిన్దీమధ్యమ్=యమునానదీమధ్యమును, ఆయాతా = పొందిన, సీతా = సీత, ఏనామ్ = ఈ నదిని, అవన్దత = నమస్కరించెను. దేవి = ఓ యమునాదేవీ! త్వామ్ = నిన్ను, తరామి = దాటుచున్నాను, స్వస్తి = మంగళ మగుగాక. మే=నాయొక్క, పతిః=భర్త, వ్రతమ్=వ్రతమును, పారయేత్ = పూర్తిచేయునుగాక. రామే = రాముడు, స్వస్తి=క్షేమముగా, ఇక్ష్వాకుపాలితామ్= ఇక్ష్వాకురాజులచే పాలింపబడిన, పురీమ్ = అయోధ్యను గూర్చి, ప్రత్యాగతే = తిరిగి వచ్చినవా డగుచుండగా, త్వామ్=నిన్ను, గోసహస్రేణ = వేయి గోవుల చేతను, సురాఘటశతేన చ = నూరు సురాఘటములచేతను, యక్ష్యే = పూజించె దను.

తా. యమునానదీమధ్యమును చేరిన పిమ్మట, సీత, ఆ నదికి నమస్క రించుచు, ఈ విధముగ ప్రార్థించెను. "ఓ : యమునాదేవీ ! నేను నిన్ను దాటి వెళ్ళుచున్నాను. మాకు క్షేమమగుగాక. నా భర్త వ్రతమును పూర్తిచేసికొనుగాక. రాముడు ఇక్ష్వాకువులచే పాలింపబడిన అయోధ్యకు క్షేమముగా తిరిగి వచ్చిన పిమ్మట, నీకు వేయి గోవులను, వంద సురా (కల్లు) ఘటములను సమర్పించి పూజించెదను. 19, 20

మూ. కాళిన్దీమథ సీతా తు యాచమానా కృతాఞ్జలిః, 21
తీరమేవాభిసంప్రాప్తా దక్షిణం వరవర్ణినీ.

ప్ర. అ. వరవర్ణినీ = ఉత్తమ మైన శరీరవర్ణము గల, సీతా = సీత, కాళిన్దీమ్ = యమునానదిని, కృతాఞ్జలిః = చేయబడిన అంజలి కలదై, యాచ మానా = యాచించుచు, అథ=అటుపిమ్మట, దక్షిణం తీరమేవ = దక్షిణమున ఉన్న ఒడ్డును, అభిసంప్రాప్తా=చేరినది.

తా. ఉత్తమ మైన శరీరవర్ణము గల సీత యమునానదిని ఈ విధముగా నమస్కారపూర్వకముగా ప్రార్థించుచు, దక్షిణతీరమును చేరెను. 21

మూ. తతః ప్లవేనాంశుమతీం శీఘ్రగామూర్మిమాలినీమ్. 22
తీరజైర్బహుభిర్వృక్షైః సంతేరుర్యమునాం నదీమ్,

ప్ర. అ. తతః=అటుపిమ్మట, శీఘ్రగామ్=శీఘ్రముగా ప్రవహించునదీ, ఊర్మిమాలినీమ్=తరంగముల వంక్రులు కలదీ, తీరజైః = తీరమునందు పుట్టిన,

బహుభిః = అనేకమైన, వృక్షైః = వృక్షములతో నిండినదీ, అంశుమతీమ్ = సూర్యుని కుమార్తెయూ అయిన, యమునాం నదీమ్=యమునానదిని, సంతేరుః =దాటిరి.

తా. ఈవిధముగా సీతారామలక్ష్మణులు, శీఘ్రముగా ప్రవహించుచున్నదీ, తరంగపంక్తులతో కూడినదీ, తీరములపై అనేక వృక్షములతో నిండినదీ, అయిన సూర్యపుత్రి యైన యమునానదిని దాటిరి. 22

మూ. తే తీర్ణాః ప్లవముత్సృజ్య ప్రస్థాయ యమునావనాత్, 23
శ్యామం న్యగ్రోధమాసేదుః శీతలం హరితచ్ఛదమ్.

ప్ర. అ. తీర్ణాః = దాటిన, తే = వారు, ప్లవమ్ = తెప్పను, ఉత్సృజ్య = విడచి, యమునావనాత్ = యమునానదీ వనమునుండి, ప్రస్థాయ=బయలుదేరి, హరితచ్ఛదమ్ = పచ్చని ఆకులు కలదీ. శీతలమ్ = చల్లనిదీ అయిన, శ్యామం న్యగ్రోధమ్ = శ్యామ మను పేరు గల వటవృక్షమును, ఆసేదుః = సమీపించిరి.

తా. నదిని దాటిన ఆ సీతారామలక్ష్మణులు, ఆ తెప్పను విడచి, యమునా నదీతీరమునం దున్న వనము గుండ ప్రయాణము చేసి, పచ్చని ఆకులతో నిండిన చల్లని, శ్యామ మను పటవృక్షమును సమీపించిరి. 23

మూ. న్యగ్రోధం తముపాగమ్య వైదేహీ వాక్యమబ్రవీత్, 24
నమస్తేఽస్తు మహావృక్ష పారయేన్మే పతివ్రతమ్.
కౌసల్యాం చైవ పశ్యేయం సుమిత్రాం చ యశస్వినీమ్,
ఇతి సీతాఞ్జలిం కృత్వా పర్యగచ్ఛద్వనస్పతిమ్.

ప్ర. అ. వైదేహీ = సీత, తం న్యగ్రోధమ్ = ఆ వటవృక్షమును, ఉపాగమ్య = సమీపించి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను. మహావృక్ష= ఓ మహావృక్షమా! తే=నీకు, నమః అస్తు=నమస్కారమగుగాక. మే పతిః= నా భర్త, వ్రతమ్ = వ్రతమును, పారయేత్ = దాటుగాక. కౌసల్యాం చ = కౌసల్యను, యశస్వినీమ్ = కీర్తి గల, సుమిత్రాం చ = సుమిత్రను, పశ్యేయమ్ = మరల చూచెదను గాక. సీతా=సీత, ఇతి=ఇట్లు పలికి, అఞ్జలిం కృత్వా = దోసిలి కట్టి, వనస్పతిమ్=ఆ వృక్షమును, పర్యగచ్ఛత్=ప్రదక్షిణము చేసెను.

తా. ఆ వటవృక్షమును సమీపించి, సీత ఇట్లు ప్రార్థించెను. "ఓ మహా వృక్షమా ! నీకు నమస్కారము. నా భర్త తన వ్రతమును పూర్తిచేయునుగాక. నేను మరల అయోధ్య చేరి, కౌసల్యను, కీర్తిమంతురా లైన సుమిత్రను చూచెదనుగాక !" ఈ విధముగ పలుకుచు సీత, అంజలి ఘటించి, ఆ వటవృక్షమునకు నమస్కారము చేసెను. 24, 25

మూ. అవలోక్య తతః సీతామాయాచన్నీమనిన్దితామ్, 26
దయితాం చ విధేయాం చ రామో లక్ష్మణమబ్రవీత్.

ప్ర. అ. తతః=అటు పిమ్మట, రామః=రాముడు, అయాచన్నీమ్=ఈ విధముగా వృక్షమును ప్రార్థించుచున్నదీ, అనిన్దితామ్ = నిందింపబడనిదీ, దయితామ్=తనకు ప్రియురాలూ, విధేయాం చ=వశమునందుండునదీ అయిన, సీతామ్=సీతను, అవలోక్య=చూచి, లక్ష్మణమ్ = లక్ష్మణుని గూర్చి, ఆబ్రవీత్ =పలికెను.

తా. తనకు ప్రియురాలూ, విధేయురాలూ, దోషములు లేనిదీ అయిన సీత ఈ విధముగా వటవృక్షమును ప్రార్థించుచుండగా చూచిన రాముడు లక్ష్మణునితో ఇట్లు పలికెను. 26

మూ. సీతామాదాయ గచ్ఛ త్వమగ్రతో భరతానుజ, 27
పృష్ఠతోఽహం గమిష్యామి సాయుధో ద్విపదాం వర.

ప్ర అ. ద్విపదామ్=మనుష్యులలో, వర = శ్రేష్ఠుడా ! భరతానుజ = భరతుని తమ్ముడ వైన ఓ లక్ష్మణా ! త్వమ్ = నీవు, సీతామ్ = సీతను, ఆదాయ = తీసికొని, అగ్రతః = ముందు, గచ్ఛ = నడువుము. అహమ్ = నేను, సాయుధః=ఆయుధములతో కూడినవాడనై, పృష్ఠతః=వెనుకనే, గమిష్యామి= నడచెదను.

తా. మనుష్యులలో శ్రేష్ఠుడవైన ఓ లక్ష్మణా ! నీవు సీతను తీసికొని ముందు నడువుము. నేను ఆయుధధారినై వెనుక నడచెదను. 27

మూ. యద్యత్ఫలం ప్రార్థయతే పుష్పం వా జనకాత్మజా. 28
తత్తత్ప్రదద్యా వైదేహ్యా యత్రాస్యా రమతే మనః.

ప్ర. అ. జనకాత్మజా = సీత, యద్యత్ = ఏ యే, ఫలమ్ = ఫలమును గాని, పుష్పం వా = పుష్పమును గాని, ప్రార్థయతే = కోరునో, తత్తత్ = దానిని, అస్యాః = ఈ, వైదేహ్యాః = సీతయొక్క, మనః = మనస్సు, యత్ర = దేనియందు, రమతే = క్రీడించునో దానిని, ప్రదద్యాః = ఇమ్ము.

తా. సీత ఏ యే ఫలములను, పుష్పములను కోరునో వాటిని, ఈమె మనస్సునకు సంతోషము కలిగించు ఇతరవస్తువులను ఈమెకు ఇచ్చుచుండుము.

మూ. గచ్ఛతోస్తు తయోర్మధ్యే బభూవ జనకాత్మజా, 29
మాతఙ్గయోర్మదగ్గతా శుభా నాగవధూరివ.

ప్ర. ఆ. గచ్ఛతోః = నడచుచున్న, తాయోః = ఆ ఇరువురియొక్క, మధ్యగతా = మధ్యను పొందిన, జనకాత్మజా = సీత, మాతఙ్గయోః = రెండు ఏనుగులయొక్క, మధ్యగతా = మధ్యను పొందిన, శుభా = శుభ మైన, నాగవధూరివ = ఆడ ఏనుగ వలె. బభూవ = ఉండెను.

తా. ఆ రామలక్ష్మణుల మధ్య నడచుచున్న సీత, రెండు గజముల మధ్య నడచుచున్న అంద మైన ఆడ ఏనుగు వలె ప్రకాశించెను. 29

మూ. ఏకైకం పాదపం గుల్మం లతాం వా పుష్పశాలినీమ్. 30
అదృష్టపూర్వాం పశ్యన్తీ రామం పప్రచ్ఛ సాఽబలా.

ప్ర అ. సా అబలా = ఆ సీత, ఏకైకమ్ = ఒక్కొక్క, పాదపమ్ = వృక్షమును గాని, గుల్మమ్ = పొదను గాని. అదృష్టపూర్వామ్ = పూర్వము చూడబడని, పుష్పశాలినీమ్ = పుష్పములతో ప్రకాశించుచున్న, లతాం వా = లతనుగాని, పశ్యన్తీ = చూచుచున్నదై, రామమ్ = రాముని, పప్రచ్ఛ = అడిగెను.

తా. తాను పూర్వము చూడని ఏదైన చెట్టు గాని, పొద గాని, పుష్పములతో నిండిన లత గాని కనబడి నపుడు దానిని గూర్చి, సీత రాముని, అడుగుచుండెను. 30

మూ. రమణీయాన్ బహువిధాన్ పాదపాన్ కుసుమోత్కటాన్,
సీతాపచనసంరబ్ధ ఆనయామాస లక్ష్మణః.

ప్ర. అ. లక్ష్మణః = లక్ష్మణుడు, సీతావచనసంరబ్ధః = సీత మాటచే తొందరపడుచున్నవాడై, కుసుమోత్కటాన్ = పుష్పములతో నిండిన, రమణీయాన్ = అంద మైన, బహువిధాన్ = అనేకవిధము లైన, పాదపాన్ = వృక్షములను, ఆనయామాస = తీసికొనివచ్చెను.

తా. సీత అడిగిన వెంటనే, లక్ష్మణుడు, పుష్పములతో నిండిన, అనేకవిధము లైన, సుందర మైన వృక్షముల గుత్తులను తీసికొనివచ్చి ఇచ్చెను. 31

మూ. విచిత్రవాలుకజలాం హంససారసనాదితామ్, 32
రేమే జనకరాజస్య తదా ప్రేక్ష్య సుతా నదీమ్.

ప్ర అ. తదా = అప్పుడు, జనకరాజస్య సుతా = జానకి, విచిత్రవాలుక జలామ్ = విచిత్ర మైన ఇసుకలు, జలము గలది, హంససారసనాదితామ్ = హంసలచేతను సారసపక్షులచేతను ధ్వనింప చేయబడినది అయిన, నదీమ్ = యమునానదిని, ప్రేక్ష్య = చూచి, రేమే = క్రీడించెను.

తా. అప్పుడు సీత విచిత్ర మైన ఇసుక, జలము గలది, హంసధ్వనుల తోను, సారసధ్వనులతోను నిండినది అయిన యమునానదిని చూచి ఆనందించెను.

మూ. క్రోశమాత్రం తతో గత్వా భ్రాతరౌ రామలక్ష్మణౌ, 33
బహూన్మేధ్యాన్ మృగాన్ హత్వా చేరతుర్యమునావనే.

ప్ర. అ. తతః = అటుపిమ్మట, భ్రాతరౌ = సోదరు లైన, రామలక్ష్మణౌ = రామలక్ష్మణులు, క్రోశమాత్రమ్ = ఒక క్రోసు దూరము, గత్వా = వెళ్ళి, మేధ్యాన్ = పవిత్ర మైన, బహూన్ = అనేక మైన, మృగాన్ = మృగములను, హత్వా = చంపి, యమునావనే = యమునాతీరమునందలి వనమునందు, చేరతుః = భక్షించిరి.

తా. సోదరు లైన రామలక్ష్మణులు ఒక క్రోసు దూరము ప్రయాణము చేసి, ఆ యమునాతీరమునందు పవిత్ర మైన అనేకమృగములను చంపి, భక్షించిరి. 33

మూ. విహృత్య తే బర్హిణపూగనాదితే
శుభే వనే వానరవారణాయుతే,

సమం నదీవప్రముపేత్య సంమతం
నివాసమాజగ్ము రదీనదర్శనాః. 34

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
పఞ్చపఞ్చాశః సర్గః.

ప్ర అ. అదీనదర్శనాః = దైన్యము లేని దర్శనము గల, తే = వారు, ఝర్ఝరపూగనాదితే = నెమళ్ళ సమూహముచే ధ్వనింపచేయబడుచున్నదీ, వానర వారణాయుతే = వానరములతోను ఏనుగులతోను కూడినదీ, శుభే = మంగళ ప్రదమూ అయిన, వనే = వనమునందు, విహృత్య = విహరించి, సుఖమ్ = సుఖముగా నున్న, సంమతమ్ = అనుకూల మైన, నదీవప్రమ్ = నదీ తీరమును, ఉపేత్య = చేరి, నివాసమ్ = నివాసమును, ఆజగ్ముతుః = పొందిరి.

తా. ఆ యమునా నదీ తీరప్రాంతము నెమళ్ళ ధ్వనులతో నిండియుండెను. అక్కడ వానరములు, గజములు నివసించుచుండెను. అట్టి ఆ ప్రదేశమునందు విహరించుచు, సీతారామలక్ష్మణులు, అనుకూలమైనదీ, మిట్టపల్లములు లేనిదీ ఆయిన ఒక స్థానమున, వీ మాత్రము దైన్యమనునది లేక, ఆ రాత్రికి నివాస మేర్పరచుకొనిరి. 34

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో ఏబదియైదవ సర్గ సమాప్తము.

అథ షట్పఞ్చాశః సర్గః

[పనసోభను చూచుచు - చూపుచు శ్రీరామాదులు చిత్రకూటము చేరుట. వాల్మీకిమహర్షిని దర్శించుట. రామాజ్ఞచే లక్ష్మణుడు పర్ణశాలను నిర్మించుట. వాస్తుశాంత చేసి వాడు కుటీరమున ప్రవేశించుట.]

మూ. అథ రాత్ర్యామతీతాయామవసుప్త మనన్తరమ్,
ప్రబోధయామాస శనైర్లక్ష్మణం రఘునన్దనః. 1

ప్ర. అ. అథ = అటుపిమ్మట, రఘునన్దనః = రాముడు, రాత్ర్యామ్ = రాత్రి, అతీతాయామ్ = గడచినదగుచుండగా, అనన్తరమ్ = అనంతరము (తరువాతకూడ), అవసుప్తమ్ = నిద్రించిన, లక్ష్మణమ్ = లక్ష్మణుని, శనైః = మెల్లగా, ప్రబోధయామాస = మేల్కొలిపెను.

తా. ఆ రాత్రి గడచిన పిమ్మట ముందుగా నిద్రనుండి లేచిన రాముడు, ఇంకను నిద్రించుచున్న లక్ష్మణుని మెల్లగా మేల్కొలిపెను.

మూ. సౌమిత్రే శృణు వవ్యానాం వల్గు వ్యాహరతాం స్వనమ్,
సంప్రతిష్ఠామహే కాలః ప్రస్థానస్య పరంతప. 2

ప్ర. అ. సౌమిత్రే = ఓ లక్ష్మణా! వల్గు = మనోహరముగా, వ్యాహరతామ్ = ధ్వనించుచున్న, వన్యానామ్ = వనమృగముల, స్వనమ్ = ధ్వనిని, శృణు = వినుము. పరంతప = శత్రువులను పీడించువాడా! ప్రస్థానస్య = ప్రయాణమునకు, కాలః = సమయము. సంప్రతిష్ఠామహే = ప్రయాణమయ్యెదము.

తా. లక్ష్మణా! మధురముగా ధ్వని చేయుచున్న వన్యప్రాణుల ధ్వనిని వినుము. ఓ! పరంతపా! ఇది మనము బయలుదేరుటకు తగిన సమయము. అందుచే బయలు దేరెదము.

మూ. స సుప్తః సమయే భ్రాత్రా లక్ష్మణః ప్రతిబోధితః,
జహౌ నిద్రాం చ తన్ద్రిం చ ప్రసక్తం పథి చ శ్రమమ్.

ప్ర. అ. సుప్తః = నిద్రపోయిన, సః లక్ష్మణః = ఆ లక్ష్మణుడు, సమయే = ప్రాతఃకాలమునందు, భ్రాత్రా = సోదరునిచేత, ప్రతిబోధితః = మేల్కొల్పబడినవాడై, నిద్రాం చ = నిద్రను, తన్ద్రిం చ = సోమరితనమును, పథి = మార్గమునందు, ప్రసక్తమ్ = పేర్చబడిన, శ్రమం చ = శ్రమను, జహౌ = విడచెను

తా. ప్రాతఃకాలమునందు సోదరునిచే నిద్రనుండి మేల్కొల్పబడిన లక్ష్మణుడు నిద్రను, సోమరితనమును, మార్గాయాసమును కూడ విడచెను. 3

మూ. తత ఉత్థాయ తే సర్వే స్పృష్ట్వా నద్యాః శివం జలమ్,
పన్థానమృషిణోద్దిష్టం చిత్రకూటస్య తం యయుః. 4

ప్ర. అ. తతః = అటుపిమ్మట, తే సర్వే = వారందరును, ఉత్థాయ = లేచి, నద్యాః = నదియొక్క, శివమ్ = మంగళకర మైన, జలమ్ = జలమును, స్పృష్ట్వా = స్పృశించి, ఋషిణా = భరద్వాజర్షిచేత, ఉద్దిష్టమ్ = చెప్పబడిన, తమ్ = ఆ, చిత్రకూటస్య పన్థానమ్ = చిత్రకూటమార్గమును, యయుః = పొందిరి.

తా. వారందరును లేచి. మంగళప్రదమగు యమునాదీజలమును స్పృశించి (స్నానము చేసి), భరద్వాజమహర్షి చెప్పిన చిత్రకూటపర్వతమార్గమును పట్టి వెళ్ళిరి. 4

మూ. తతః సంప్రస్థితః కాలే రామః సౌమిత్రిణా సహ,
సీతాం కమలపత్రాక్షీమిదం వచనమబ్రవీత్. 5

ప్ర. అ. తతః = అటుపిమ్మట, కాలే = ప్రాతఃకాలమునందు, సౌమిత్రిణా సహ = లక్ష్మణునితో కూడ, సంప్రస్థితః = ప్రయాణ మైన, రామః = రాముడు, కమలపత్రాక్షీమ్ = కమలపత్రములవంటి నేత్రములు గల, సీతామ్ = సీతను, గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. ప్రాతఃకాలమునందు లక్ష్మణునితో కలిసి ప్రయాణ మైన రాముడు, పద్మపత్రములవంటి నేత్రములు కల సీతతో ఇట్లనెను. 5

మూ. ఆదీప్తానివ వైదేహి సర్వతః పుష్పితాన్నగాన్,
న్యగ్రోధాన్ కింశుకాన్ పశ్య మాలినః శిశిరాత్యయే. 6

ప్ర. అ. వైదేహి = ఓ సీతా! శిశిరాత్యయే = వసంతఋతువునందు, సర్వతః = అంతటను, పుష్పితాన్ = పుష్పించినవీ, ఆదీప్తానివ = మండుచున్నట్లున్నవీ, న్యగ్రోధాన్ = తమ, పుష్పైః = పుష్పములచేత, మాలినః = పుష్పమాలలు గలవీ అయిన, కింశుకాన్ నగాన్ = కింశుకవృక్షములను, పశ్య = చూడుము.

తా. సీతా! ఈ కింశుకవృక్షములు, శిశిరఋతువు గడచిపోవుటతో అంతటా పుష్పించి, ఎఱ్ఱని పూవులతో మండుచున్నట్లున్నవి. వాటి పుష్పములతోనే అవి మాలలను ధరించి నట్లు ఉన్నవి. చూడుము.

మూ. పశ్య భల్లాతకాన్ ఫుల్లాన్ నరైరనుపసేవితాన్.
ఫలపత్రైరవనతాన్ నూనం శక్ష్యామ జీవితుమ్. 7.

ప్ర. అ. ఫుల్లాన్ = వికసించినవీ, ఫలపత్రైః = పండ్లచేతను, ఆకులచేతను, అవనతాన్ = వంగినవీ, నరైః = నరులచేత, అనుపసేవితాన్ = సేవింపబడనివీ అయిన, భల్లాతకాన్ = భల్లాతకవృక్షములను, పశ్య = చూడుము. నూనమ్ = నిశ్చయముగా, జీవితమ్ = జీవించుటకు, శక్ష్యామ = సమర్థులమయ్యెదము.

తా. ఈ భల్లాతక వృక్షములు (జీడిచెట్లు) వికసించి, పుష్పఫలములతో వంగి యున్నవి. కాని వీటి ఫలాదులను అనుభవించుటకు నరు లెవ్వరును లేరు. వీటిని చూడుము. ఇట్టి వృక్షము లన్నియు ఉన్న ఈ ప్రదేశమున మనము తప్పక సుఖముగా జీవించవచ్చును. 7

మూ. పశ్య ద్రోణప్రమాణాని లంబమానాని లక్ష్మణ,
మధూని మధుకారీభిః సంభృతాని నగే నగే. 8

ప్ర. అ. లక్ష్మణ = ఓ! లక్ష్మణా! నగే నగే = ప్రతివృక్షమునందును, మధుకారీభిః = తేనెటీగలచేత, సంభృతాని = ప్రోగుచేయబడిన, ద్రోణప్రమాణాని = తొట్టెల వంటి ప్రమాణముగల, లంబమానాని = వ్రేలాడుచున్న, మధూని = తేనె వట్టులను, పశ్య = చూడుము.

తా. లక్ష్మణా! ప్రతిచెట్టుమీదను, తేనెటీగలు పెట్టిన, తొట్టెల వలె ఉన్న పెద్ద తేనెపట్టులు ప్రేలాడుచున్నవి; చూడుము. 8

మూ. ఏష క్రోశతి నత్యూహస్తం శిఖీ ప్రతికూజతి,
రమణీయే వనోద్దేశే పుష్పసంస్తరసంకటే. 9

ప్ర. అ. పుష్పసంస్తరసంకటే = పుష్పముల పరపుచే దట్ట మైన, రమణీయే = సుందర మైన; వనోద్దేశే = వనప్రదేశమునందు, ఏషః = ఈ, నత్యూహః = వానకోయిల, క్రోశతి = అరచుచున్నది తమ్ = దానిని, శిఖీ = నెమలి, ప్రతికూజతి = ఎదురు కూత కూయుచున్నది.

తా. దట్టముగా పూవులు రాలి కప్పబడి ఉన్న ఈ అంద మైన వన ప్రదేశమునందు ఈ వానకోయిల కూయుచుండగా, నెమలి దానికి ఎదురు కూత కూయుచున్నది.

మూ. మాతఙ్గయూథానుసృతం పక్షిసంఘానునాదితమ్,
చిత్రకూటమిమం పశ్య ప్రవృద్ధశిఖరం గిరిమ్. 10

ప్ర. అ. మాతఙ్గయూథానుసృతమ్ = ఏనుగుల గుంపులచేత అనుసరింప బడినదీ, పక్షిసంఘానునాదితమ్ = పక్షిసముదాయములచేత ధ్వనింపచేయ బడినదీ, ప్రవృద్ధశిఖరమ్ = ఎత్తైన శిఖరములు గలదీ అయిన, ఇదమ్ = ఈ, చిత్రకూటం గిరిమ్ = చిత్రకూటపర్వతమును, పశ్య = చూడుము.

తా. చాల ఎత్తైన శిఖరములు గల ఈ చిత్రకూటపర్వతము పై ఏనుగు లు గుంపులు గుంపులుగా సంచరించుచున్నవి. పక్షులు ధ్వనిచేయుచున్నవి. దీనిని చూడుము. 10

మూ. సమభూమితలే రమ్యే ద్రుమైర్బహుభిరావృతే,
పుణ్యే రంస్యామహే తాత చిత్రకూటస్య కాననే. 11

ప్ర. అ. తాత = నాయనా! సమభూమితలే = సమాన మైన నేల కలదీ, బహుభిః = అనేకమైన, ద్రుమైః = వృక్షములచేత, ఆవృతే = కప్పబడినదీ, పుణ్యే = పవిత్రమూ అయిన, చిత్రకూటస్య = చిత్రకూటముయొక్క, కాననే = అడవియందు, రంస్యామహే = క్రీడించెదము.

మూ. ఆదీప్తానివ వైదేహి సర్వతః పుష్పితాన్నగాన్,
న్యోః పుష్పైః కింశుకాన్ పశ్య మాలినః శిశిరాత్యయే. 6

ప్ర. అ. వైదేహి = ఓ సీతా! శిశిరాత్యయే = వసంతఋతువునందు, సర్వతః = అంతటను, పుష్పితాన్ = పుష్పించినవీ, ఆదీప్తానివ = మండుచున్న ట్లున్నవీ, న్యోః = తమ, పుష్పైః = పుష్పములచేత, మాలినః = పుష్పమాలలు గలవీ అయిన, కింశుకాన్ నగాన్ = కింశుకవృక్షములను, పశ్య = చూడుము.

తా. సీతా! ఈ కింశుకవృక్షములు, శిశిరఋతువు గడచిపోవుటతో అంతటా పుష్పించి, ఎఱ్ఱని పూవులతో మండుచున్న ట్లున్నవి. వాటి పుష్పముల తోనే అవి మాలలను ధరించి నట్లు ఉన్నవి. చూడుము.

మూ. పశ్య భల్లాతకాన్ ఫుల్లాన్ నరైరనుపసేవితాన్.
ఫలపత్రైరవనతాన్ నూనం శక్ష్యామ జీవితుమ్. 7.

ప్ర. అ. ఫుల్లాన్ = వికసించినవీ, ఫలపత్రైః = పండ్లచేతను, ఆకుల చేతను, అవనతాన్ = వంగినవీ, నరైః = నరులచేత, అనుపసేవితాన్ = సేవింప బడనివీ అయిన, భల్లాతకాన్ = భల్లాతకవృక్షములను, పశ్య = చూడుము. నూనమ్ = నిశ్చయముగా, జీవితమ్ = జీవించుటకు, శక్ష్యామ = సమర్థుల మయ్యెదము.

తా. ఈ భల్లాతక వృక్షములు (జీడిచెట్లు) వికసించి, పుష్పఫలములతో వంగి యున్నవి. కాని వీటి ఫలాదులను అనుభవించుటకు నరు లెవ్వరును లేరు. వీటిని చూడుము. ఇట్టి వృక్షము లన్నియు ఉన్న ఈ ప్రదేశమున మనము తప్పక సుఖముగా జీవించవచ్చును. 7

మూ. పశ్య ద్రోణప్రమాణాని లమ్బమానాని లక్ష్మణ,
మధూని మధుకారీభిః సంభృతాని నగే నగే. 8

ప్ర. అ. లక్ష్మణ = ఓ! లక్ష్మణా! నగే నగే = ప్రతివృక్షమునందును, మధుకారీభిః = తేనెటీగలచేత, సంభృతాని = ప్రోగుచేయబడిన, ద్రోణప్రమాణాని = తొట్టెల వంటి ప్రమాణముగల, లమ్బమానాని = ప్రేలాడుచున్న, మధూని = తేనె పట్టులను, పశ్య = చూడుము.

తా. లక్ష్మణా! ప్రతిచెట్టుమీదను, తేనెటీగలు పట్టిన, గొప్ప పెద్ద తేనెపట్టులు వ్రేలాడుచున్నవి; చూడుము.

మూ. ఏష క్రోశతి సత్యూహస్తం శిఖీ ప్రతికూజతి.
రమణీయే వనోద్దేశే పుష్పసంస్తరసంకటే. 11

ప్ర. అ. పుష్పసంస్తరసంకటే = పుష్పముల పరపు మిక్కిలి గలిగి, రమణీయే = సుందరమైన; వనోద్దేశే = వనప్రదేశమునందు, ఏషః = ఈ, నత్యూహః = వానకోయిల, క్రోశతి = అరచుచున్నది తపః = దాపు, శిఖీ = నెమలి, ప్రతికూజతి = ఎదురు కూత కూయుచున్నది.

తా. దట్టముగా పూవులు రాలి కప్పబడి ఉన్న ఈ అందమైన వనప్రదేశమునందు ఈ వానకోయిల కూయుచుండగా, నెమలి దానికి ఎదురు కూయుచున్నది.

మూ. మాతఙ్గయూథానుసృతం పక్షిసంఘానునాదితం,
చిత్రకూటమిమం పశ్య ప్రవృద్ధశిఖరం గిరిం. 12

ప్ర. అ. మాతఙ్గయూథానుసృతమ్ = ఏనుగుల గుంపులచేత అనుసరింపబడినది, పక్షిసంఘానునాదితమ్ = పక్షిసముదాయములచేత ధ్వనింపబడినది, ప్రవృద్ధశిఖరమ్ = ఎత్తైన శిఖరములు గలది అయిన, ఇదమ్ = ఈ, చిత్రకూటం = చిత్రకూటపర్వతమును, పశ్య = చూడుము.

తా. చాల ఎత్తైన శిఖరములు గల ఈ చిత్రకూటపర్వతమును ఏనుగుల గుంపులు గుంపులుగా సంచరించుచున్నవి. పక్షులు ధ్వనించుచున్నవి. చూడుము.

మూ. సమభూమితలే రమ్యే ద్రుమైర్బహుభిరావృతే,
పుణ్యే రంస్యామహే తాత చిత్రకూటస్య కాననే. 13

ప్ర. అ. తాత = నాయనా! సమభూమితలే = సమమైన భూమిగల, బహుభిః = అనేకమైన, ద్రుమైః = వృక్షములచేత, ఆవృతే = కప్పబడిన, పుణ్యే = పవిత్రమూ అయిన, చిత్రకూటస్య = చిత్రకూటము అను, కాననే = అడవియందు, రంస్యామహే = క్రీడించెదము.

తా. నాయనా: సుఖమైన నేల కలదీ, అనేకమైన వృక్షములతో నిండినదీ, పవిత్రమూ అయిన ఈ చిత్రకూటపర్వతవనమునందు సుఖముగా క్రీడించెదము. 11

మూ. తతస్తౌ పాదచారేణ గచ్ఛన్తౌ సహ సీతయా,
రమ్యమాసేదతుః శైలం చిత్రకూటం మనోరమమ్. 12

ప్ర. అ. తతః = అటు పిమ్మట, సీతయా సహ = సీతతో కూడ, పాదచారేణ = కాలినడకచేత, గచ్ఛన్తౌ = వెళ్ళుచున్న, తౌ = రామలక్ష్మణులు, రమ్యమ్ = సుందరమూ, మనోరమమ్ = మనోహరమూ అయిన, చిత్రకూటం శైలమ్ = చిత్రకూట పర్వతమును, ఆసేదతుః = సమీపించిరి.

తా. కాలినడకతో ప్రయాణము చేయుచున్న ఆ సీతారామలక్ష్మణులు, సుందరమూ, మనోహరమూ అయిన చిత్రకూటపర్వతమును చేరిరి. 12

మూ. తం తు పర్వత మాసాద్య నానాపక్షిగణాయుతమ్,
బహుమూలఫలం రమ్యం సంపన్నం సరసోదకమ్. 13

ప్ర. అ. నానాపక్షిగణాయుతమ్ = అనేక విధము లైన పక్షిగణములతో కూడినదీ, బహుమూలఫలమ్ = అనేక మైన మూలములు ఫలములు కలదీ, రమ్యమ్ = సుందర మైనదీ, సంపన్నమ్ = సమృద్ధ మైనదీ, సరసోదకమ్ = మంచి రుచి గల ఉదకముగలదీ, అయిన, తం పర్వతమ్ = ఆ పర్వతమును, ఆసాద్య = పొంది, రాము డిట్లు పలికెను.

తా. ఆ పర్వతమునందు అనేక జాతుల పక్షుల సముదాయము లుండెను. మూలములు, ఫలములు ఆత్యధికముగా లభించుచుండెను. మంచి రుచి గల ఉదకముతో ఆ పర్వతము రమ్యముగాను, సమృద్ధముగాను ఉండెను. అట్టి పర్వతమును సమీపించిన పిమ్మట రాము డిట్లు పలికెను. 13

మూ. మనోజ్ఞోఽయం గిరిః సౌమ్య నానాద్రుమలతాయుతః,
బహుమూలఫలో రమ్యః స్వాజీవః ప్రతిభాతి మే. 14

ప్ర. అ. సౌమ్య = సౌమ్యుడ వైన ఓ లక్ష్మణా: మనోజ్ఞః = మనోహరమూ, నానాద్రుమలతాయుతః = అనేకవిధము లైన వృక్షములతోను, లతలతోను

కూడినదీ, బహుమూలఫలః = అనేక మైన మూలములు ఫలములు కలదీ, రమ్యః = సుందరమూ అయిన, అయం గిరిః = ఈ పర్వతము, స్వాజీవః = సుఖముగా జీవించుటకు శక్య మైనదిగా, మే = నాకు, ప్రతిభాతి = కనబడు చున్నది.

తా. లక్ష్మణా! సుందరమూ అనేకవిధము లైన వృక్షములూ, లతలూ కలదీ, అనేకము లైన మూలములు ఫలములూ ఉన్నదీ, రమ్యమూ అయిన ఈ చిత్రకూటపర్వతముపై సుఖముగా జీవింపవచ్చు నని నాకు తోచుచున్నది. 14

మూ మునయశ్చ మహాత్మానో వసన్త్యత్ర శిలోచ్చయే,
అయం వాసో భవేత్తావదత్ర సౌమ్య రమేమహి. 15

ప్ర. అ. సౌమ్య = ఓ సౌమ్యుడా! అస్మిన్ = ఈ, శిలోచ్చయే = పర్వతముపై, మహాత్మానః = మహాత్ము లైన, మునయశ్చ = మునులు కూడ, వసన్తి = నివసించుచున్నారు. అయమ్ = ఇది, వాసః = నివాసస్థానము, భవేత్తావత్ = అగుగాక, అత్ర = ఇక్కడ, రమేమహి = ఆనందముగా ఉందము.

తా. ఓ! సౌమ్యుడా! ఈ పర్వతముపై మహాత్ము లైన మునులు కూడ నివసించుచున్నారు. మన మిక్కడనే నివాస మేర్పరచుకొని సుఖముగా ఉందము. 15

మూ. ఇతి సీతా చ రామశ్చ లక్ష్మణశ్చ కృతాఞ్జలిః,
అభిగమ్యాశ్రమం సర్వే వాల్మీకి మభివాదయన్. 16

ప్ర. అ. ఇతి = ఈ విధముగ నిర్ణయించి, సీతా చ = సీతయు, రామశ్చ = రాముడు, కృతాఞ్జలిః = చేయబడిన దోసిలి గల, లక్ష్మణశ్చ = లక్ష్మణుడు, సర్వే = అందరును, ఆశ్రమమ్ = ఆశ్రమమును, అభిగమ్య = సమీపించి, వాల్మీకిమ్ = వాల్మీకిమహర్షిని, అభివాదయన్ = నమస్కరించిరి.

తా. ఈ విధముగ నిర్ణయించి సీతారామలక్ష్మణులు ఆశ్రమమును సమీపించి, వాల్మీకికి నమస్కరించిరి. 16

మూ. తాన్మహర్షిః ప్రముదితః పూజయామాస ధర్మవిత్,
ఆస్యతామితి చోవాచ స్వాగతం తు నివేద్య చ. 17

ప్ర. అ. ధర్మవిత్ = ధర్మములు తెలిసిన, మహర్షిః = వాల్మీకి మహర్షి, ప్రసన్నితః = సంతోషించినవాడై, తాన్ = వారిని, పూజయామాస = పూజించెను. స్వాగతమ్ = స్వాగతమును, నివేద్య = తెలిపి, ఆస్యతామ్ ఇతి = కూర్చుందురుగాక అని, ఉవాచ చ = పలికెను.

తా. ధర్మవేత్త యైన ఆ వాల్మీకిమహర్షి చాలా సంతోషించి వారిని ఆదరించి, స్వాగత వచనములు పలుకుచు, కూర్చుండుడు అని కోరెను. 17

మూ. తతో ఽబ్రవీన్మహాబాహుర్లక్ష్మణం లక్ష్మణాగ్రజః,
సంనివేద్య యథాన్యాయ మాత్మానమృషయే ప్రభుః. 18

ప్ర. అ. తతః = అటుపిమ్మట, మహాబాహుః = గొప్ప బాహువులు గల, ప్రభుః = ప్రభు వైన, లక్ష్మణాగ్రజః = రాముడు, ఆత్మానమ్ = తనను గూర్చి, యథాన్యాయమ్ = న్యాయానుసారముగా, ఋషయే = ఆ ఋషికి, సంనివేద్య = తెలిపి, లక్ష్మణమ్ = లక్ష్మణుని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. ఆజానుబాహువు, సర్వసమర్థుడు అయిన రాముడు, తనను గూర్చి ఆ ఋషికి యథాన్యాయముగా తెలిపి, లక్ష్మణునితో ఇట్లు పలికెను. 18

మూ. లక్ష్మణానయ దారూణి దృఢాని చ వరాణి చ,
కురుష్వావసథం సౌమ్య వాసే మేఽభిరతం మనః. 19

ప్ర. అ. సౌమ్య = సౌమ్యుడ వైన, లక్ష్మణ = ఓ లక్ష్మణా, దృఢాని = దృఢ మైన, వరాణి చ = శ్రేష్ఠ మైన, దారూణి = కఱ్ఱలను, ఆనయ = తీసి కొనిరమ్ము, అవసథమ్ = నివాసగృహమును, కురుష్వ = నిర్మించుము. మే మనః = నా మనస్సు, వాసే = నివాసమునందు, అభిరతమ్ = ఆసక్తి కలది.

తా. సౌమ్యస్వభావము గల ఓ లక్ష్మణా : దృఢములు, శ్రేష్ఠములూ అయిన కఱ్ఱలు తీసికొని వచ్చి గృహమును నిర్మింపుము. నివాస మొకటి ఏర్పరచుకొనవలె నని కోరుచున్నాను. 19

మూ. తస్య తద్వచనం శ్రుత్వా సౌమిత్రిర్వివిధాన్ ద్రుమాన్,
ఆజహార తతశ్చక్రే పర్ణశాలామరిందమః. 20

ప్ర. అ. సౌమిత్రిః = లక్ష్మణుడు, తస్య = రాముని యొక్క, తత్ వచనమ్ = ఆ వచనమును, శ్రుత్వా = విని, వివిధాన్ = అనేకవిధము లైన, ద్రుమాన్ = వృక్షములను, ఆజహార = తీసికొనివచ్చెను. అరిందమః = శత్రు సంహారకు డగు ఆతడు, తతః = అటుపిమ్మట, పర్ణశాలామ్ = పర్ణశాలను, చక్రే = నిర్మించెను.

తా. శత్రుసంహారకు డగు లక్ష్మణుడు రాముని ఆజ్ఞ ప్రకారము అనేక విధము లైన వృక్షములను తెచ్చి, పర్ణశాలను నిర్మించెను. 20

మూ. తాం నిష్ఠితాం బద్ధకటాం దృష్ట్వా రామః సుదర్శనామ్,
శుశ్రూషమాణమేకాగ్రమిదం వచనమబ్రవీత్. 21

ప్ర. అ. రామః = రాముడు, నిష్ఠితామ్ = స్థిరముగా ఉన్నది, బద్ధకటామ్ = ఏర్పరుపబడిన ఆవరణము కలది, సుదర్శనామ్ = సుందరమూ అయిన, తామ్ = ఆ పర్ణశాలను, దృష్ట్వా = చూచి, శుశ్రూషమాణమ్ = ఆజ్ఞను వినగోరుచున్న వాడూ, ఏకాగ్రమ్ = ఏకాగ్రచిత్తుడూ అయిన అతనిని గూర్చి, ఇదం వచనమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. చాపలతో ఆవరణమును ఏర్పరచి, స్థిరముగా నుండు నట్లు కట్ట బడిన ఆ పర్ణశాలను చూచి, రాముడు తన ఆజ్ఞను విన కోరికతో సావధానచిత్తు డై నిలచి ఉన్న లక్ష్మణునితో ఇట్లు పలికెను. 21

మూ. ఐణేయం మాంసమాహృత్య శాలాం యక్ష్యామహే వయమ్,
కర్తవ్యం వాస్తుశమనం సౌమిత్రే చిరజీవిభిః. 22

ప్ర. అ. సౌమిత్రే = లక్ష్మణా! ఐణేయం మాంసమ్ = లేడి మాంసమును, ఆహృత్య = తీసికొనివచ్చి, వయమ్ = మనము, శాలామ్ = ఈ పర్ణశాలను, యక్ష్యామహే = పూజించెదము, చిరజీవిభిః = చిరకాలము జీవించువారిచేత, (జీవింపకోరువారిచేత), వాస్తుశమనమ్ = వాస్తుదేవతా శాంతి, కర్తవ్యమ్ = చేయదగినది.

తా. లక్ష్మణా! చిరకాలము జీవించగోరువారు వాస్తుదేవతాశాంతి చేసు కొనవలెను. అందుచే మనము లేడిమాంసమును తీసికొనివచ్చి శాలాపూజ చేసెదము. 22

మూ. మృగం హత్వాఽనయ క్షిప్రం లక్ష్మణేహ శుభేక్షణ,
కర్తవ్యః శాస్త్రదృష్టో హి విధిర్ధర్మమనుస్మర. 23

ప్ర. అ. శుభేక్షణ = శుభ మైన నేత్రములు గల, లక్ష్మణ = లక్ష్మణా, మృగం = లేడిని, హత్వా = చంపి, క్షిప్రమ్ = శీఘ్రముగా, ఇహ = ఇచటికి, ఆనయ = తీసికొనిరమ్ము, శాస్త్రదృష్టః = శాస్త్రము తో చూడబడిన, విధిః = విధి, కర్తవ్యః హి = చేయదగినది కదా. ధర్మమ్ = ధర్మమును, అనుస్మర = స్మరించుము.

తా. లక్ష్మణా! ఒక లేడిని చంపి, శీఘ్రముగా ఇచటికి తీసికొని రమ్ము. శాస్త్రవిహిత మగు కార్యమును చేయవలెను కదా. ఈ ధర్మము నీకు కూడ తెలియును కదా.

మూ. భ్రాతుర్వచన మాజ్ఞాయ లక్ష్మణః పరవీరహా,
చకార స యథోక్తం చ తం రామః పునరబ్రవీత్. 24

ప్ర. అ. పరవీరహా = శత్రువీరులను సంహరించు, సః లక్ష్మణః = ఆ లక్ష్మణుడు, భ్రాతుః = సోదరుని యొక్క, వచనమ్ = వచనమును, ఆజ్ఞాయ = తెలిసికొని, యథోక్తమ్ = చెప్పినవిధముగా, చకార = చేసెను, రామః = రాముడు, తమ్ = వానినిగూర్చి, పునః = మరల, అబ్రవీత్ = పలికెను.

తా. శత్రువీరులను సంహరించు లక్ష్మణుడు, రాముడు చెప్పినవిధముగ చేసెను. మరల రాముడు ఆతనితో ఇట్లనెను. 24

మూ. ఐణేయం శ్రపయస్వైతచ్ఛలాం యష్యామహే వయమ్,
త్వరసౌమ్యాముహూర్తోఽయం ధ్రువశ్చ దివసోఽప్యయమ్.

ప్ర. అ. సౌమ్య = ఓ సౌమ్యుడా! ఏతత్ = ఈ, ఐణేయమ్ = లేడి మాంసమును, శ్రపయస్వ = ఉడికించుము. వయమ్ = మనము, శాలామ్ = పర్ణశాలను, యక్ష్యామహే = పూజించెదము. అయమ్ = ఈ, దివసః = దినము, అయమ్ = ఈ, ముహూర్తః అపి = ముహూర్తము కూడ, ధ్రువః = స్థిర మైనది. త్వర = తొందరపడుము.

తా. ఓ సౌమ్యుడా! ఈ లేడి మాంసమును ఉడికించుము. పర్ణశాలాపూజ చేసెదము. ఈ దినము స్థిరదినము. ముహూర్తము కూడ స్థిరముహూర్తము. 25

మూ. స లక్ష్మణః కృష్ణమృగం మేధ్యం హత్వా ప్రతాపవాన్,
అథ చిక్షేప సౌమిత్రిః సమిద్ధే జాతవేదసి. 26

ప్ర. అ. అథ = అటుపిమ్మట, సౌమిత్రిః = సుమిత్రాపుత్రు డైన, ప్రతాపవాన్ = ప్రతాపవంతు డైన, సః లక్ష్మణః = ఆ లక్ష్మణుడు, మేధ్యమ్ = పవిత్ర మైన, కృష్ణమృగమ్ = కృష్ణ మృగమును, హత్వా = చంపి, సమిద్ధే = ప్రజ్వలింపచేయబడిన, జాతవేదసి = అగ్నియందు, చిక్షేప = పడవేసెను.

తా. పిదప, ప్రతాపవంతుడు, సుమిత్రాపుత్రుడు అయిన లక్ష్మణుడు ఒక పవిత్ర మైన కృష్ణసార మను లేడిని చంపి, దానిని ప్రజ్వలించుచున్న అగ్నిలో పడవేసి దాని మాంసమును పక్వము చేసెను. 26

మూ. తం తు పక్వం పరిజ్ఞాయ నిష్టప్తం ఛిన్నశోణితమ్,
లక్ష్మణః పురుషవ్యాఘ్రమథ రాఘవమబ్రవీత్.

ప్ర. అ. లక్ష్మణః = లక్ష్మణుడు, నిష్టప్తమ్ = తపింపచేయబడినది, ఛిన్న శోణితమ్ = తెగిన (తొలగిన) రక్తము కలది అయిన, తమ్ = దానిని, పక్వమ్ = పక్వమైన దానినిగా, పరిజ్ఞాయ = తెలుసుకొని, అథ = అటుపిమ్మట, పురుష వ్యాఘ్రమ్ = పురుషశ్రేష్ఠు డైన, రాఘవమ్ = రాముని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. బాగుగా కాలి, రక్తము తొలగిపోయిన ఆ మృగము పక్వ మైనట్లు తెలుసుకొని, లక్ష్మణుడు, పురుషశ్రేష్ఠ డైన రామునితో ఇట్లనెను. 26

మూ. అయం కృష్ణః సమాప్తాఙ్గః శృతః కృష్ణమృగో యథా,
దేవతాం దేవసంకాశ యజస్వ కుశలో హ్యసి. 28

ప్ర. అ. "అయం సర్వాః సమస్తాఙ్గాః శృతః కృష్ణమృగో మయా" అను గోరఖ్‌పూరు ప్రతిపాఠము బాగున్నది. సమస్తాఙ్గాః = పరిపూర్ణము లైన అవయవములు కల, అయమ్ = ఈ, కృష్ణమృగః = కృష్ణమృగము, సర్వాః = సమస్తమూ, మయా = నాచేత, శృతః = పక్వము చేయబడినది, దేవసంకాశ = దేవతలతో

సమాన మైన వాడా: దేవతాః=దేవతలను, యజస్వ = పూజించుము, కుశలః= నేర్పుగలవాడవు, అసి హి = అయి ఉన్నావు కదా.

తా. అంగవైకల్య మేమియు లేని ఈ కృష్ణమృగమును పూర్తిగా పక్వము చేసినాను. దేవతాతుల్యుడ వైన ఓ రామా! దేవతాపూజ చేయుము. అట్టి కార్యము నందు నీవే నేర్పుగలవాడవు. 28

మూ. రామః స్నాత్వా తు నియతో గుణవాన్ జప్యకోవిదః,
సంగ్రహేణాకరోత్సర్వాన్ మన్త్రాన్ సత్రావసానికాన్. 29

ప్ర. అ. గుణవాన్ = గుణవంతుడూ, జప్యకోవిదః=జపింపతగిన మంత్ర ముల యందు పాండిత్యము కలవాడూ, అయిన, రామః = రాముడు, స్నాత్వా= స్నానముచేసి, నియతః = నియమవంతుడై, సత్రావసానికాన్ = వాస్తుపూజకు చివర పఠింపదగిన, సర్వాన్ = సమస్త మైన, మన్త్రాన్ = మంత్రములను, సంగ్రహేణ = సంగ్రహముగా, అకరోత్ = చేసెను. (పఠించెను.)

తా. గుణవంతుడు, జపింపదగిన మంత్రములు బాగుగా తెలిసినవాడు అయిన రాముడు, స్నానము చేసి, నియమవంతుడై, వాస్తుపూజాసమయమున పఠింపదగిన మంత్రముల నన్నింటిని సంగ్రహముగా చదివెను. 29

మూ. ఇష్ట్వా దేవగణాన్ సర్వాన్ వివేశావసథం శుచిః,
బభూవ చ మనోహ్లాదో రామస్యామితతేజసః. 30

ప్ర. అ. సర్వాన్ = సమస్త మైన, దేవగణాన్ = దేవతాగణములను, ఇష్ట్వా = పూజించి, శుచిః = పరిశుద్ధుడై, ఆవసథమ్ = గృహమును, వివేశ = ప్రవేశించెను. అమితతేజసః = అమిత మైన తేజస్సు గల, రామస్య = రాము నకు, మనోహ్లాదః = మనస్సునకు ఆనందము. బభూవ చ = కలిగెను.

తా. దేవతల నందరిని పూజించి, పవిత్రుడై పర్ణశాలలో ప్రవేశించగనే, అమిత మైన తేజస్సు గల ఆ రాముని మనస్సునందు ఆహ్లాదము కలిగెను. 30

మూ. వైశ్వదేవబలిం కృత్వా రౌద్రం వైష్ణవమేవ చ,
వాస్తుసంశమనీయాని మఙ్గళాని ప్రవర్తయన్. 31

జపం చ న్యాయతః కృత్వా స్నాత్వా నద్యాం యథావిధి,
పాపసంశమసం రామశ్చకార ఒలిముత్తమమ్. 32

ప్ర. అ. రామః = రాముడు, వైశ్వదేవబలిమ్ = వైశ్వదేవబలిని, రౌద్రమ్ = రుద్రబలిని, వైష్ణవమేవ చ = విష్ణుబలిని, కృత్వా = చేసి, వాస్తు సంశమనీయాని = వాస్తుదేవతాశాంతికి సంబంధించిన, మఙ్గలాని = మంగళములను, ప్రవర్తయన్ = చేయుచు, న్యాయతః = నియమానుసారముగా, జపం చ = జపమును కూడ, కృత్వా = చేసి, నద్యామ్ = నదియందు, యథావిధి = యథాశాస్త్రముగా, స్నాత్వా = స్నానము చేసి, పాపసంశమనమ్ = పాపములను శమింపచేయు, ఉత్తమం బలిమ్ = ఉత్తమమైన బలిని, చకార = చేసెను.

తా. రాముడు, విశ్వేదేవతలను, రుద్రుని, విష్ణువును ఉద్దేశించి బలులు సమర్పించి, వాస్తుశాంతినిమిత్తమై మంగళములు చేసి, నియమానుసారముగా జపించి, యథావిధిగా నదిలో స్నానము చేసి, పాపములను నశింపచేయు ఉత్తమ బలిని ఇచ్చెను. 31, 32

మూ. వేదిస్థలవిధానాని చైత్యాన్యాయతనాని చ,
ఆశ్రమస్యానురూపాణి స్థాపయామాస రాఘవః. 33

ప్ర. అ. రాఘవః = లక్ష్మణుడు, ఆశ్రమస్య = ఆశ్రమమునకు, అనురూపాణి = అనురూపమైన, వేదిస్థలవిధానాని = అరుగుల నిర్మాణములను, చైత్యాని = దేవాలయములను, ఆయతనాని చ = అగ్నిగృహాదులను, స్థాపయామాస = స్థాపించెను.

తా. లక్ష్మణుడు, ఆశ్రమములో ఉండవలసిన వేదికలను, చైత్యములను, అగ్నిగృహములను గూడ స్థాపించెను. 33

మూ. వన్యైర్మాల్యైః ఫలైర్మూలైః పక్వైర్మాంసైర్యథావిధి,
అద్భిర్జటాభిశ్చ వేదోక్తై ర్ధర్భైశ్చ ససమిత్కుశైః. 34
తౌ తర్పయిత్వా భూతాని రాఘవౌ సహ సీతయా,
తదా వివిశతుః శాలాం సుశుభాం శుభలక్షణౌ. 36

ప్ర. అ. శుభలక్షణౌ = శుభకర మైన లక్షణములు గల, రాఘవౌ = రామలక్ష్మణులు, సహ సీతయా = సీతతో కూడ, వన్యైః = వనములో లభించు, మాల్యైః = పుష్పమాలలచేతను, ఫలైః = ఫలములచేతను, మూలైః = మూలముల చేతను, పక్వైః = పక్వమైన, మాంసైః = మాంసములచేతను, అద్భిః = ఉదకములచేతను, వేదోక్తైః = వేదమునందు చెప్పబడిన, జపైశ్చ = జపములచేతను, దర్భైశ్చ = దర్భలచేతను, సుసమిత్కుశైః = సమిధలచేతను కుశలచేతను, భూతాని = భూతములను, తర్పయిత్వా = తృప్తిపొందించి, తదా = అప్పుడు, శుభమ్ = శుభమైన, శాలామ్ = పర్ణశాలను, వివిశతుః = ప్రవేశించిరి.

తా. ఉత్తమలక్షణములు గల సీతారామలక్ష్మణులు, వనమునందు లభించు పుష్పమాలలు, ఫలములు, మూలములు, పక్వమాంసములు, ఉదకము, వేదోక్త విధానమున జపము, దర్భలు, మంచి సమిధలు, కుశలు మొదలగువాటిచే యథా విధిగా భూతతృప్తి చేసి శుభకర మైన పర్ణశాలలో ప్రవేశించిరి. 34,35

మూ. తాం వృక్షపర్ణచ్ఛదనాం మనోజ్ఞాం
యథాప్రదేశం సుకృతాం వివాతామ్
వాసాయ సర్వే వివిశుః సమేతాః
సభాం యథా దేవగణాః సుధర్మామ్. 36

ప్ర. అ. వృక్షపర్ణచ్ఛదనామ్ = వృక్షముల పర్ణములు ఆచ్ఛాదనముగా గలది, మనోజ్ఞామ్ = మనోహరమైనది, యథాప్రదేశమ్ = ప్రదేశానుసారముగా, సుకృతామ్ = చక్కగా నిర్మించబడినది, వివాతామ్ = అధిక మైన వాయువు లేనిది అయిన, తామ్ = ఆ శాలను, సర్వే = వారందరును, సమేతాః = కలసిన వారై, వాసాయ = నివాసము నిమిత్తమై, దేవగణాః = దేవతాగణములు, సుధర్మామ్ = సుధర్మ అను పేరు గల, సభాం యథా = సభను వలె, వివిశుః = ప్రవేశించిరి.

తా. చెట్ల ఆకులచే ఏర్పరచిన ఆచ్ఛాదనము కలదీ, మనోహరమూ, ఏ ప్రదేశములో ఏ విధముగా ఉండవలెనో అట్లు నిర్మింపబడినదీ, గాలి తాకిడి లేనిదీ, ఆయిన ఆ పర్ణశాలలోనికి, సీతారామలక్ష్మణులు ముగ్గురును కలిసి, దేవతాగణములు సుధర్మ యను దేవసభలోనికి ప్రవేశించి నట్లు ప్రవేశించిరి. 36

మూ. అనేకనానామృగపక్షిసంకులే
విచిత్రపుష్పస్తబకైర్ద్రుమైర్యుతే,
వనోత్తమే వ్యాళమృగానునాదితే
తదా విజహ్రుః సుసుఖం జితేన్ద్రియాః. 37

ప్ర. అ. తదా = అప్పుడు, జితేన్ద్రియాః = జితేంద్రియు లైన ఆ సీతా రామలక్ష్మణులు, అనేకనానామృగపక్షిసంకులే = అసంఖ్యాకములు అనేక విధములు అయిన మృగములచేతను, పక్షులచేతనూ వ్యాకుల మైన, విచిత్ర పుష్పస్తబకైః = విచిత్రము లైన పుష్పముల గుత్తులు గల, ద్రుమైః = వృక్షము లతో, వృతే = కూడినదీ, వ్యాళమృగానునాదితే = మదపుటేనుగులచేతను మృగ ములచేతనూ ప్రతిధ్వనింపచేయబడినదీ అయిన, వనోత్తమే = ఉత్తమ మైన వనమునందు, సుసుఖమ్ = చాల సుఖముగా, విజహ్రుః = విహరించిరి.

తా. జితేంద్రియు లైన సీతారామలక్ష్మణులు, అసంఖ్యాకము లైన వివిధ పక్షిమృగాదులతో వ్యాకులమూ, విచిత్రమైన పుష్పగుచ్ఛములతో నిండిన వృక్ష ములు కలదీ, మదపుటేనుగులచేతను, ఇతరమృగములచేతనూ ధ్వనింపచేయ బడినదీ అయిన శ్రేష్ఠ మైన ఆ వనమునందు సుఖముగా విహరించిరి. 37

మూ. సురమ్యమాసాద్య తు చిత్రకూటం
నదీం చ తాం మాల్యవతీం సుతీర్థామ్,
ననన్ద హృష్టో మృగపక్షిజుష్టాం
జహౌ చ దుఃఖం పురవిప్రవాసాత్. 38.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
షట్పఞ్చాశః సర్గః.

ప్ర. అ. సురమ్యమ్ = చాల రమ్య మైన, చిత్రకూటమ్ = చిత్రకూట పర్వతమును, ఆసాద్య = పొంది, సుతీర్థామ్ = మంచి తీర్థములు(రేవులు)గల, మృగపక్షిజుష్టామ్ = మృగములచేతను పక్షులచేతను సేవింపబడిన, తామ్ = ఆ, మాల్యవతీం నదీం చ = మాల్యవతి యను నదిని కూడ పొంది, హృష్టః =

హర్షించినవాడై, ననంద = ఆనందించెను. పురవిప్రవాసాత్ = పురమునుండి ప్రవాసమువలన కలిగిన, దుఃఖమ్ = దుఃఖమును, జహౌ చ = విడిచిపెట్టెను కూడ.

తా. చాల రమ్యముగా ఉన్న చిత్రకూటపర్వతమును, మంచి తీర్థములు గల, మృగపక్షిసేవిత మైన మాల్యవతీనదిని పొందిన ఆ సీతారామలక్ష్మణులు చాల ఆనందించుచు, తమ పురమును విడుచుటవలన కలిగిన దుఃఖమును విడచిరి. 38

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో ఏబదియారవ సర్గ సమాప్తము

* * *

సప్తపఞ్చాశః సర్గః

[సుమంత్రుడు అయోధ్యకు మరలివచ్చుట, రాముని సందేశమును ఆతనివలన విని పౌరులు విలపించుట, దశరథమహారాజు, కౌసల్యా మూర్ఛిల్లుట, అంతఃపురమందలి రాణులు ఆర్తనాదముచేయుట.]

మూ. కథయిత్వా సుదుఃఖార్తః సుమన్త్రేణ చిరం సహ,
రామే దక్షిణకూలస్థే జగామ స్వగృహం గుహః. 1

ప్ర. అ. రామే = రాముడు, దక్షిణకూలస్థే = దక్షిణపు టొడ్డునందు ఉండగా, గుహః=గుహుడు, సుమన్త్రేణ సహ=సుమంతునితో కూడ, చిరమ్=చిరకాలము, కథయిత్వా = మాటలాడి, సుదుఃఖార్తః = మిక్కిలి దుఃఖముచే పీడితుడై, స్వగృహమ్ = తన గృహమును గూర్చి, జగామ = వెళ్ళెను.

తా. రాముడు గంగను దాటి దక్షిణతీరము చేరిన పిమ్మట, గుహుడు సుమంత్రునితో చాల సేపు మాటలాడి, చాల దుఃఖార్తుడై తన ఇంటికి తిరిగి వెళ్ళెను. 1

మూ. భరద్వాజాభిగమనం ప్రయాగే చ సహాసనమ్,
ఆగిరేర్గమనం తేషాం తత్రస్థైరభిలక్షితమ్. 2

ప్ర. అ. తేషామ్ = వారియొక్క, భరద్వాజాభిగమనమ్ = భరద్వాజ మహర్షిని చేరుట, ప్రయాగే = ప్రయాగయందు, సహాసనమ్ = ఆయనతో కూడ ఉండుట, ఆగిరేః=చిత్రకూటపర్వతమువరకు, గమనమ్ = వెళ్ళుట, తత్రస్థైః= అచట నున్న గుహాదులచేత, అభిలక్షితమ్ = చూడబడినది.

తా. గుహుడు మొద లైనవారు, అక్కడనే ఉండి, సీతారామలక్ష్మణులు భరద్వాజమహర్షి వద్దకు వెళ్ళుటను, ఆయనతో కలిసి ఉండుటను, చిత్రకూటము వరకు వెళ్ళుటను తెలుసుకొనిరి. 2

మూ. అనుజ్ఞాతః సుమన్త్రోఽథ యోజయిత్వా హయోత్తమాన్,
అయోధ్యామేవ నగరీం ప్రయయౌ గాఢదుర్మనాః. 3

ప్ర. అ. అథ = అటుపిమ్మట, అనుజ్ఞాతః = రామునిచే అనుజ్ఞ ఇవ్వ బడిన, సుమన్త్రః = సుమంత్రుడు, హయోత్తమాన్ = అశ్వశ్రేష్ఠములను, యోజయిత్వా = రథమునకు కట్టుకొని, గాఢదుర్మనాః = మిక్కిలి దుఃఖించుచున్న మనస్సు కలవాడై, అయోధ్యాం నగరీమేవ = అయోధ్యానగరమునే, ప్రయయౌ = పొందెను.

తా. రాముని అనుజ్ఞ పొందిన సుమంత్రుడు ఉత్తమము లైన అశ్వములను రథమునకు కట్టుకొని, మిక్కిలి దుఃఖించుచు, అయోధ్యానగరమునకే తిరిగి వెళ్ళెను. 3

మూ. స వనాని సుగన్ధీని సరితశ్చ సరాంసి చ,
పశ్యన్నతియయౌ శీఘ్రం గ్రామాణి నగరాణి చ 4

ప్ర. అ. సః = అతడు, సుగన్ధీని = మంచి గంధము గల, వనాని = వనములను, సరితః చ = నదులను, సరాంసి చ = సరస్సులను, గ్రామాణి = గ్రామములను, నగరాణి చ = నగరములను, పశ్యన్ = చూచుచు, శీఘ్రమ్ = శీఘ్రముగా, అతియయౌ = వాటిని దాటి వెళ్ళెను.

తా. ఆ సుమంత్రుడు, మంచి వాసనలు గల అరణ్యములను, నదులను, సరస్సులను, గ్రామములను, నగరములను చూచుచు, వాటిని శీఘ్రముగా దాటి వెళ్ళెను. 4

మూ. తతః సాయాహ్నసమయే తృతీయేఽహని సారథిః,
అయోధ్యాం సమనుప్రాప్య నిరానన్దాం దదర్శ హ. 5

ప్ర. అ. సారథిః = సారథి, తృతీయే = మూడవ, అహని = దినమునందు, సాయాహ్నసమయే = సాయంకాలసమయమున, నిరానన్దామ్ = ఆనందము లేని, అయోధ్యామ్ = అయోధ్యను, సమనుప్రాప్య = చేరి, దదర్శ హ = చూచెను.

తా. సుమంత్రుడు మూడవ దినమునందు, సాయంకాలమున అయోధ్యను చేరి, ఆనందశూన్య మైన ఆ నగరమును చూచెను. 5

మూ. స శూన్యామివ నిశ్శబ్దాం దృష్ట్వా పరమదుర్మనాః,
సుమన్త్రశ్చిన్తయామాస శోకవేగసమాహతః. 6

ప్ర. అ. సః సుమన్త్రః = ఆ సుమంత్రుడు, నిశ్శబ్దామ్ = నిశ్శబ్దమై, శూన్యామివ = పాడుపడినది వలె ఉన్న అయోధ్యను, దృష్ట్వా = చూచి, పరమదుర్మనాః = మిక్కిలి దుఃఖించుచున్న మనస్సు కలవాడై, శోకవేగ సమాహతః = దుఃఖవేగముచేత కొట్టబడినవాడై, చిన్తయామాస = ఆలోచించెను.

సుమంత్రుడు, నిశ్శబ్దమై పాడుపడి నట్లున్న అయోధ్యను చూచి, మనస్సులో మిక్కిలి బాధపడుచు, దుఃఖవేగముచే పీడితుడై ఈ విధముగ తలచెను. 6

మూ. కచ్చిన్న సగజా సాశ్వా సజనా సజనాధిపా,
రామసన్తాపదుఃఖేన దగ్ధా శోకాగ్నినా పురీ. 7

ప్ర. అ. సగజా = గజములతో కూడినది, సాశ్వా = అశ్వములతో కూడినది, సజనా = జనులతో కూడినది. సజనాధిపా = రాజులతో కూడినదీ అయిన, పురీ = పట్టణము, రామసన్తాపదుఃఖేన = రాముని విషయమున కలిగిన తీవ్రముగ తపింపచేయు దుఃఖముచేతను, శోకాగ్నినా = శోకాగ్నిచేతను, కచ్చిన్న దగ్ధా = కాల్చివేయబడలేదు కద !

తా. గజములతోను, అశ్వములతోను, జనులతోను, రాజుతోను కూడిన ఈ అయోధ్యానగరము రాముని గూర్చిన దుఃఖముచే పీడితమై, శోకాగ్నిచే దగ్ధము కాలేదు కద ! 7

మూ. ఇతి చిన్తాపరః సూతో వాజిభిః శీఘ్రపాతిభిః,
నగరద్వారమాసాద్య త్వరితః ప్రవివేశ హ. 8

ప్ర. అ. ఇతి = ఈ విధముగా, చిన్తాపరః = చింతతో నిండిన, సూతః = సారథి, శీఘ్రపాతిభిః = శీఘ్రముగా పరుగెత్తు. వాజిభిః = గుఱ్ఱములచే, నగర ద్వారమ్ = అయోధ్యానగరద్వారమును, ఆసాద్య = పొంది, త్వరితః = తొందర పడుచు, ప్రవివేశ హ = ప్రవేశించెను.

తా. సుమంత్రు డీ విధ మగు ఆలోచనలు చేయుచు, శీఘ్రముగా పరుగెత్తు అశ్వములచేత నగరద్వారమును సమీపించి, నగరములోనికి ప్రవేశించెను. 8

మూ. సుమన్త్రమభియాన్తం తం శతశోఽథ సహస్రశః,
క్వ రామ ఇతి పృచ్ఛన్తః సూతమభ్యద్రవన్నరాః. 9

ప్ర. ఆ. అథ = అటుపిమ్మట, అభీయాన్తమ్ = వచ్చుచున్న, తమ్ = ఆ, మూలమ్ = వారథి యైన, సుమన్త్రమ్=సుమంత్రుని, రామః = రాముడు, కపిః= వానరుడు, ఇతి = అని, వ్యచ్యన్తః = అడుగుచు, నరాః = జనులు, శతశః = వందలకొలది, సహస్రశః = వేలకొలది, అభ్యద్రవన్ = అతని వైపు పరుగెత్తిరి.

తా. అంతలో, సుమంత్రుడు వచ్చుట చూచి, వందలకొలది వేలకొలది జనులు. "రాము డెక్కడ, రాము డెక్కడ" అని అడుగుచు, ఆతని వైపు పరుగెత్తిరి. 9

మూ. తేషాం శశంస గఙ్గాయామహమాప్లచ్య్ఛా రాఘవమ్,
అనుజ్ఞాతో నివృత్తోఽస్మి ధార్మికేణ మహాత్మనా. 10

ప్ర. ఆ. అహమ్ = నేను, గఙ్గాయామ్ = గంగయందు, రాఘవమ్ = రాముని, ఆప్లచ్య్ఛా = అడిగి, ధార్మికేణ=ధార్మికుడైన, మహాత్మనా=మహాత్ముడైన ఆ రామునిచే, అనుజ్ఞాతః = అనుజ్ఞ ఇవ్వబడిన వాడనై, నివృత్తః అస్మి = తిరిగి వచ్చితిని అని, తేషామ్ = వారికి, శశంస = చెప్పెను.

తా. "నేను గంగాతీరమునందు రామునకు వీడ్కోలు చెప్పి, ధర్మాత్ముడైన ఆ మహాత్ముని అనుజ్ఞ పొంది తిరిగి వచ్చినాను" అని అతడు వారికి చెప్పెను. 10

మూ. తే తీర్ణా ఇతి విజ్ఞాయ బాష్పపూర్ణముఖా జనాః,
అహో ధిగితి నిశ్శ్వస్య హా రామేతి చ చుక్రుశుః. 11

ప్ర. ఆ. తే = ఆ సీతారామలక్ష్మణులు, తీర్ణాః ఇతి = గంగను దాటి పోయినాడు అని, విజ్ఞాయ = తెలిసికొని, జనాః = జనులు, బాష్పపూర్ణముఖాః = కన్నీటితో నిండిన ముఖములు కలవారై, అహో = అయ్యో, ధిక్ = చి ఇతి = అని, నిశ్శ్వస్య = నిట్టూర్చి, హా రామ ఇతి = హా రామా అని, చుక్రుశుః చ = ఆక్రందనము కూడ చేసిరి.

తా. సీతారామలక్ష్మణులు గంగానదిని దాటి వెళ్ళిపోయినా రని వినగానే ఆ జనులు అయ్యో! చీ! అని తమను తాము నిందించుకొనుచు, 'హా రామా! అని ఆక్రందనము చేసిరి. 11

మూ. శుశ్రావ చ వచస్తేషాం బృన్దం బృన్దం చ తిష్ఠతామ్,
హతాఃస్మ ఖలు యే నేహ పశ్యామ ఇతి రాఘవమ్. 12

ప్ర. అ. యే = ఏ మనము, ఇహ = ఇచట, రాఘవమ్ = రాముని, న పశ్యామః = చూచుటలేదో, అట్టి మనము, హతాఃస్మ ఖలు = హతుల మైతిమి కదా! ఇతి = ఇట్లు పలుకుచు, బృన్దం బృన్దమ్ = గుంపుగుంపులుగా చేరి, తిష్ఠతామ్ = ఉన్న, తేషామ్ = వారియొక్క, వచః = వాక్కును, శుశ్రావ చ = వినెను కూడ.

తా. 'రాము డిచట మనకు కనబడడు; మనము హతుల మైతిమి' అనుచు గుంపులు గుంపులుగా చేరి, అనుకొనుచున్న ఆ జనుల మాటలను కూడా, సుమంత్రుడు వినెను. 12

మూ. దానయజ్ఞవివాహేషు సమాజేషు మహత్సు చ,
న ద్రక్ష్యామః పునర్జాతు ధార్మికం రామమన్తరా. 13

ప్ర. అ. దానయజ్ఞవివాహేషు = దానములందు, యజ్ఞములందు, వివాహములందు, మహత్సు = గొప్ప వైన, సమాజేషు చ = సమాజములందు, అన్తరా = మధ్యయందు, ధార్మికమ్ = ధార్మికు డైన, రామమ్ = రాముని, పునఃజాతు = ఎన్నడును, న ద్రక్ష్యామః = చూడము.

తా. దానయజ్ఞవివాహాదులందును, గొప్ప గొప్ప సమాజములందును, మనము రాముని చూచుచుండెడివారము. ఇపు డాతడు ఎన్నడును మనకు కన బడడు. 13

మూ. కిం సమర్థం జనస్యాస్య కిం ప్రియం కిం సుఖావహమ్,
ఇతి రామేణ నగరం పితృవత్పరిపాలితమ్. 14

ప్ర. అ. అస్య జనస్య = ఈ జనమునకు, కిమ్ = ఏమి, సమర్థమ్ = తగినది, కిమ్ = ఏది, ప్రియమ్ = ఇష్ట మైనది? కిమ్ = ఏది, సుఖావహమ్ = సుఖమును కలిగించునది? ఇతి = ఆని, రామేణ = రామునిచేత, నగరమ్ = అయోధ్యానగరము, పితృవత్ = తండ్రి వలె, పరిపాలితమ్ = పాలింపబడినది.

తా. రాముడు, తండ్రి వలె, "ఈ జనమునకు ఏది తగినది? ఏది ప్రియ మైనది? ఏది వీరికి సుఖము కలిగించును?" అని పర్యాలోచించి, ఈ నగరమును పరిపాలించుచుండెడివాడు. 14

మూ. వాతాయనగతానాం చ స్త్రీణామన్వంతరాపణమ్,
రామశోకాభితప్తానాం శుశ్రావ పరిదేవనమ్. 15

ప్ర. ఆ. వాతాయనగతానామ్ = కిటికీలలో ఉన్న, స్త్రీణామ్ = స్త్రీల యొక్క, అన్వంతరాపణమ్ = బజారుమధ్యయందు, రామశోకాభితప్తానామ్ = రాముని గూర్చిన శోకముచే తపింపచేయబడినవారియొక్క, పరిదేవనమ్ = వీడ్పును, శుశ్రావ = వినెను.

తా. కిటికీలలో నున్న స్త్రీల విలాపములను, బజారులలో రాముని గూర్చిన శోకముతో బాధపడుచున్న జనుల రోదనములను సుమంత్రుడు వినెను. 15

మూ. స రాజమార్గమధ్యేన సుమన్త్రః పిహితాననః,
యత్ర రాజా దశరథస్తదేవోపయయౌ గృహమ్. 16

ప్ర. ఆ. సః సుమన్త్రః = ఆ సుమంత్రుడు, పిహితాననః = కప్పబడిన ముఖము కలవాడై, రాజమార్గమధ్యేన = రాజమార్గముయొక్క మధ్యచేత, రాజా = రాజైన, దశరథః = దశరథుడు, యత్ర = ఏ గృహమునం దున్నాడో, తత్ = ఆ, గృహమేవ = గృహమును, ఉపయయౌ = చేరెను.

తా. సుమంత్రుడు తన ముఖ మితరులకు కనబడకుండు నట్లు కప్పుకొని, రాజమార్గముద్వారా, దశరథు డున్న గృహమును చేరెను. 16

మూ. సోఽవతీర్య రథాచ్ఛీఘ్రం రాజవేశ్మ ప్రవిశ్య చ,
కక్ష్యాః సప్తాభిచక్రామ మహాజనసమాకులాః. 17

ప్ర. ఆ. సః = అతడు, రథాత్ = రథమునుండి, అవతీర్య = దిగి, శీఘ్రమ్ = శీఘ్రముగా, రాజవేశ్మ = రాజగృహమును, ప్రవిశ్య చ = ప్రవేశించి. మహాజనసమాకులాః = చాలామంది జనులతో వ్యాకులముగా నున్న, సప్త = ఏడు, కక్ష్యాః = వాకిళ్లను, అభిచక్రామ = దాటెను.

తా. సుమంత్రుడు రథము దిగి, శీఘ్రముగా రాజగృహములోనికి ప్రవేశించి, జనులతో కిక్కిరిసి ఉన్న వీడు వాకిళ్లను దాటెను. 17

మూ. హర్మ్యైర్విమానైః ప్రాసాదైరవేక్ష్యాథ సమాగతమ్,
హాహాకారకృతా నార్యో రామాదర్శనకర్శితాః. 18

ప్ర. అ. అథ = అటుపిమ్మట, నార్యః = స్త్రీలు, హర్మ్యైః = హర్మ్యముల నుండి, విమానైః = వీడంతస్తుల మేడలనుండి, ప్రాసాదైః = రాజగృహముల నుండి, సమాగతమ్ = వచ్చిన ఆ సుమంత్రుని, అవేక్ష్య = చూచి, రామదర్శన కర్శితాః = రాముని చూడకపోవుటచే కృశించినవారై, హాహాకారకృతాః = హాహాకారము చేసిరి.

తా. మేడలలోను, వీడంతస్తుల మేడలలోను, ప్రాసాదములలోను ఉన్న స్త్రీలు సుమంత్రుడు వచ్చినట్లు చూచి, రాముడు కనబడకపోవుటచే కృశించినవారై హాహాకారములు చేసిరి. 18

మూ. ఆయతైర్విమలైర్నేత్రైరశ్రువేగపరిప్లుతైః,
అన్యోన్యమభివీక్షన్తే ఽవ్యక్తమార్తతరాః స్త్రియః. 19

ప్ర. అ. స్త్రియః = స్త్రీలు, ఆర్తతరాః = మిక్కిలి దుఃఖించుచున్నవారై, ఆయతైః = దీర్ఘములూ, విమలైః = స్వచ్ఛములూ, అశ్రువేగపరిప్లుతైః = కన్నీళ్ల వేగముచే వ్యాకులములూ అయిన, నేత్రైః = నేత్రములతో, అవ్యక్తమ్ = అస్పష్టముగా, అన్యోన్యమ్ = పరస్పరము, అభివీక్షన్తే = చూచుకొనుచుండిరి.

తా. స్త్రీలు మిక్కిలి దుఃఖముచే పీడింపబడినవారై, దీర్ఘములూ, నిర్మలములూ, కన్నీటి వేగముచే వ్యాకులములూ అయిన నేత్రములతో, ఒకరి నొకరు అస్పష్టముగా చూచుకొనుచుండిరి. 19

మూ. తతో దశరథస్త్రీణాం ప్రాసాదేభ్య స్తతస్తతః,
రామశోకాభితప్తానాం మన్దం శుశ్రావ జల్పితమ్. 20

ప్ర. అ. తతః = అటు పిమ్మట, తతస్తతః = ఆ యా, ప్రాసాద్యేభ్యః = ప్రాసాదములనుండి, రామశోకాభితప్తానామ్ = రామశోకముచే తపింపబడిన, దశ

రథస్త్రీణామ్ = దశరథుని భార్యల, మన్దమ్=మంద మైన, జల్పితమ్==సంభాషణమును, శుశ్రావ = వినెను.

తా. సుమంత్రుడు, దశరథుని భార్యలు, రామశోకముతో బాధపడుచు ప్రాసాదములలో మెల్లగా చెప్పుకొనుచున్న మాటలు వినెను. 20

మూ. సహ రామేణ నిర్యాతో వినా రామమిహాగతః,
సూతః కిం నామ కౌసల్యాం శోచన్తీం ప్రతివక్ష్యతి. 21

ప్ర. అ. రామేణ సహ = రామునితో కూడ, నిర్యాతః = బయలుదేరి వెళ్ళిన వాడై, వినా రామమ్ = రాముడు లేకుండ, ఇహ = ఇక్కడికి, ఆగతః = వచ్చిన, సూతః=సారథి, శోచన్తీమ్=దుఃఖించుచున్న, కౌసల్యామ్=కౌసల్యను గూర్చి, కిం నామ = ఏమి, ప్రతివక్ష్యతి = సమాధానము చెప్పునో.

తా. రామునితో కలిసి వెళ్ళి ఇపుడు రాముడు లేకుండా తిరిగి వచ్చిన ఈ సుమంత్రుడు, దుఃఖించుచున్న కౌసల్యకు ఏమి సమాధానము చెప్పును? 21

మూ. యథా చ మన్యే దుర్జీవమేవం న సుకరం ధ్రువమ్,
ఆచ్ఛిద్య పుత్రే నిర్యాతే కౌసల్యా యత్ర జీవతి. 22

ప్ర. అ. పుత్రే = పుత్రుడు, ఆచ్ఛిద్య = బలాత్కారముగా, నిర్యాతే = వెళ్ళిపోయినవా డగుచుండగా, కౌసల్యా=కౌసల్య, యథా = ఎట్లు, యత్ర జీవతి= జీవించుచున్నదనగా, ఆ విధముగా, దుర్జీవమ్ = జీవింప శక్యము కాదు అని, మన్యే = తలచుచున్నాను. ఏవమ్ = ఈ విధముగా, సుకరమ్ = సులభముగా, చేయదగినది, న = కాదు. ధ్రువమ్ = నిశ్చయము.

తా. "వలదన్నను అంగీకరించక పుత్రుడు దూరముగా వెళ్ళిపోయిన పిమ్మట కూడా కౌసల్య జీవించియున్నది. ఇట్లు జీవించుట చాల కష్టము; అంత సులభముగా చేయదగిన పని కాదు అని తలచెదను". 22

మూ. సత్యరూపం తు తద్వాక్యం రాజ్ఞః స్త్రీణాం నిశామయన్,
ప్రదీప్తమివ శోకేన వివేశ సహసా గృహమ్. 23

ప్ర. అ. రాజ్ఞః = రాజుయొక్క, స్త్రీణామ్ = స్త్రీలయొక్క, సత్యరూపమ్ = మిక్కిలి సత్యమైన, తత్ వాక్యమ్ = ఆ వాక్యమును, నిశామయన్ = చూచుచు (వినుచు), సహసా = వెంటనే, శోకేన = శోకముచేత, ప్రదీప్తమివ = మండుచున్నది వలె నున్న, గృహమ్ = గృహమును, వివేశ = ప్రవేశించెను.

తా. దశరథుని భార్యలు చెప్పుకొనుచున్న, సత్య మైన ఆ మాటలు వినుచు సుమంత్రుడు శీఘ్రముగా, శోకముతో ప్రజ్వలించుచున్నట్లున్న గృహమును ప్రవేశించెను. 23

మూ. స ప్రవిశ్యాష్టమీం కక్ష్యాం రాజానం దీనమాతురమ్,
పుత్రశోకపరిమ్లానమపశ్యత్పాణ్డురే గృహే. 24

ప్ర. అ. సః = ఆ సుమంత్రుడు, అష్టమీమ్ = ఎనిమిదవ, కక్ష్యామ్ = వాకిలిని, ప్రవిశ్య = ప్రవేశించి, పాణ్డురే = తెల్లని, గృహే = గృహమునందు, దీనమ్ = దీనుడు, ఆతురమ్ = దుఃఖితుడు, పుత్రశోకపరిమ్లానమ్ = పుత్రశోకముచేత వాడిపోయినవాడు, అయిన, రాజానమ్ = రాజును, అపశ్యత్ = చూచెను.

తా. సుమంత్రుడు ఎనిమిదవ కక్ష్యలో ప్రవేశించి, అక్కడ, తెల్లని గృహమునందు, దీనుడు, దుఃఖించుచున్నవాడు, పుత్రశోకముతో కాంతి విహీనుడు అయిన రాజును చూచెను. 24

మూ. అభిగమ్య తమాసీనం నరేన్ద్రమభివాద్య చ,
సుమన్త్రో రామవచనం యథోక్తం ప్రత్యవేదయత్. 25

ప్ర. అ. సుమన్త్రః = సుమంత్రుడు, ఆసీనమ్ = కూర్చొని యున్న, నరేన్ద్రమ్ = రాజును, అభిగమ్య = సమీపించి, అభివాద్య చ = నమస్కరించి, రామవచనమ్ = రాముని వచనమును, యథోక్తమ్ = అతడు చెప్పిన విధముగా, ప్రత్యవేదయత్ = తెలిపెను.

తా. సుమంత్రుడు కూర్చొని ఉన్న ఆ రాజును సమీపించి, నమస్కరించి రాముడు పంపిన సందేశమును యథాతథముగా విన్నవించెను. 25

మూ. స తూష్ణీమేవ తచ్ఛ్రుత్వా రాజా విభ్రాన్తచేతనః,
మూర్ఛితో న్యపతద్భూమౌ రామశోకాభిపీడితః. 26

ప్ర. అ. సః రాజా = ఆ రాజు, తూష్ణీమేవ = మౌనముగానే, తత్ = ఆ వాక్యమును, శ్రుత్వా = విని, విభ్రాన్తచేతనః = తిరిగిపోయిన చైతన్యము కలవాడై, రామశోకాభిపీడితః = రాముని గూర్చిన శోకముచేత పీడింపబడినవాడై, మూర్ఛితః = మూర్ఛచెందినవాడై, భూమౌ = భూమిపై, న్యపతత్ = పడెను.

తా. ఆ రాజు సుమంత్రుడు చెప్పిన రామసందేశమును మౌనముగానే వినెను. ఆతని మనస్సు కలత చెందెను. రామశోకపీడితు డై ఆతడు మూర్ఛిల్లి నేలపై పడెను. 26

మూ. తతోఽన్తఃపురమావిద్ధం మూర్ఛితే పృథివీపతౌ,
ఉద్ధృత్య బాహూ చుక్రోశ నృపతౌ పతితే క్షితౌ. 27

ప్ర. అ. తతః = అటుపిమ్మట, పృథివీపతౌ = రాజు, మూర్ఛితే = మూర్ఛచెందినవా డగుచుండగా, అన్తఃపురమ్ = అంతఃపురము, ఆవిద్ధమ్ = కొట్టబడెను. నృపతౌ = రాజు, క్షితౌ = భూమిపై, పతితే = పడినవాడగుచుండగా, బాహూ = బాహువులను, ఉద్ధృత్య = ఎత్తి, చుక్రోశ = ఏడ్చెను.

తా. రాజు మూర్ఛచెందగనే అంతఃపురములోని వారందరును మిక్కిలి బాధపడిరి. ఆతడు నేలపై పడిపోగా, వారందరును చేతులనెత్తి ఏడ్చిరి. 27

మూ. సుమిత్రయా తు సహితా కౌసల్యా పతితం పతిమ్,
ఉత్థాపయామాస తదా వచనం చేదమబ్రవీత్. 28

ప్ర. అ. తదా = అప్పుడు, సుమిత్రయా సహితా = సుమిత్రతో కూడిన, కౌసల్యా = కౌసల్య, పతితమ్ = పడిపోయిన, పతిమ్ = భర్తను, ఉత్థాపయామాస = లేవదీసెను. ఇదమ్ = ఈ, వచనమ్ = వచనమును. అబ్రవీత్ చ = పలికెను కూడ.

తా. నేలపై పడిపోయిన భర్తను చూచి కౌసల్యయు, సుమిత్రయు ఆతనిని లేవదీసిరి. కౌసల్య ఆతనితో ఇట్లనెను. 28

మూ. ఇమం తస్య మహాభాగ దూతం దుష్కరకారిణః,
వనవాసాదనుప్రాప్తం కస్మాన్న ప్రతిభాషసే. 29

ప్ర. అ. మహాభాగ = ఓ మహాభాగ్యవంతుడా! వనవాసాత్ = వనవాసమునుండి, అనుప్రాప్తమ్ = వచ్చిన, దుష్కరకారిణః = చేయ శక్యము కాని పని చేసిన, తస్య = రామునియొక్క, ఇమమ్ = ఈ, దూతమ్ = దూతను గూర్చి, కస్మాత్ = ఎందువలన, న ప్రతిభాషసే = మాటలాడుటలేదు?

తా. మహారాజా! ఎవ్వరును చేయలేని పనులను చేసిన రాముని దూతగా సుమంత్రుడు వనవాసమునుండి వచ్చినాడు. ఈతనితో మాట్లాడ వేమి? 29

మూ. అద్యైవమనయం కృత్వా వ్యపత్రపసి రాఘవ,
ఉత్తిష్ఠ సుకృతం తేఽస్తు శోకే న స్యాత్సహాయతా. 30

ప్ర. అ. రాఘవ = దశరథుడా! అనయమ్ = నీతివిరుద్ధమైన కార్యమును, కృత్వా = చేసి, అద్య = ఇప్పుడు, ఏవమ్ = ఈ విధముగా, వ్యపత్రపసి = సిగ్గుపడుచున్నావు. ఉత్తిష్ఠ = లెమ్ము, తే = నీకు, సుకృతమ్ = మాటనిలుపుకొనిన పుణ్యము, అస్తు = అగుగాక. శోకే = దుఃఖమునందు, సహాయతా = సాహాయ్యము, న స్యాత్ = లభించదు.

తా. రాజా! చేయకూడని పని చేసి ఇపు డీ విధముగా ఎందుకు సిగ్గుపడుచున్నావు? లెమ్ము; మాట నిలుపుకొనిన పుణ్యము లభించినదికదా! ఇట్లు దుఃఖించినచో ఎవ్వరు సాహాయ్యము చేయుదురు? 30

మూ. దేవ యస్యా భయాద్రామం నానుపృచ్ఛసి సారథిమ్,
నేహ తిష్ఠతి కైకేయీ విస్రబ్ధం ప్రతిభాష్యతామ్. 31

ప్ర. అ. దేవ = రాజా! యస్యాః = ఎవతెవల్ల, భయాత్ = భయమువలన, సారథిమ్ = సారథిని, రామమ్ = రాముని గూర్చి, నానుపృచ్ఛసి = ప్రశ్నించుటలేదో, కైకేయీ = ఆ కైకేయి, ఇహ = ఇక్కడ, న తిష్ఠతి = లేదు, విస్రబ్ధమ్ = నిర్భయముగా, ప్రతిభాష్యతామ్ = మాటలాడెదవుగాక.

తా. ఏ కైకేయికి భయపడి సారథితో రాముని గూర్చి మాటలాడుటలేదో, ఆ కైకేయి ఇక్కడ లేదు. నీవు నిర్భయముగా మాటలాడవచ్చును. 31

మూ. సా తథోక్త్వా మహారాజం కౌసల్యా శోకలాలసా,
ధరణ్యాం నిపపాతాశు బాష్పవిప్లుతభాషిణీ. 32

ప్ర. అ. బాష్పవిప్లుతభాషిణీ = కన్నీటితో వ్యాకులముగా మాటలాడుచున్న, శోకలాలసా = దుఃఖముచేత చపలమైన, సా కౌసల్యా = ఆ కౌసల్య, మహారాజమ్ = మహారాజును గూర్చి, తథా = అట్లు, ఉక్త్వా = పలికి, ఆశు = శీఘ్రముగా, ధరణ్యామ్ = నేలపై, నిపపాత = పడెను.

తా. దుఃఖముతో నిండిన ఆ కౌసల్య, బాష్పముచే కలిగిన దగ్గుత్తికతో మాటలాడుచు, రాజుతో ఇట్లు పలికి, వెంటనే నేలపై బడెను. 32

మూ. ఏవం విలపతీం దృష్ట్వా కౌసల్యాం పతితాం భువి,
పతిం చావేక్ష్య తాః సర్వాః సుస్వరం రురుదుః స్త్రియః.

ప్ర. అ. సర్వాః = సమస్తమైన, తాః స్త్రియః = ఆ స్త్రీలు, ఏవమ్ = ఈ విధముగా, విలపతీమ్ = విలపించుచున్న, భువి పతితామ్ = నేలపై పడిన, కౌసల్యామ్ = కౌసల్యను, దృష్ట్వా = చూచి, పతిం చ = భర్తను కూడ, అవేక్ష్య = చూచి, సుస్వరమ్ = అధికమైన ధ్వని కలుగునట్లుగా, రురుదుః = ఏడ్చిరి.

తా. ఈ విధముగా నేలపై బడి విలపించుచున్న కౌసల్యను, మూర్ఛితుడైన భర్తను చూచి, ఆ స్త్రీలందరును ఎలుగెత్తి ఏడ్చిరి. 33

మూ. తతస్తమన్తఃపురనాదముత్థితం
సమీక్ష్య వృద్ధాస్తరుణాశ్చ మానవాః.
స్త్రియశ్చ సర్వా రురుదుః సమన్తతః
పురం తదాసీత్పునరేవ సంకులమ్. 34

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
సప్తపఞ్చాశః సర్గః.

ప్ర. అ. తతః = అటుపిమ్మట, ఉత్థితమ్ = బయలుదేరిన, తమ్ = ఆ, అన్తఃపురనాదమ్ = అంతపురముయొక్క ధ్వనిని, సమీక్ష్య = చూచి, వృద్ధాః = వృద్ధులును, తరుణాశ్చ = యువకులును అయిన, మానవాః = మానవులును,

సర్వాఃసమస్త మైన, స్త్రియశ్చ=స్త్రీలును, సమన్తతఃఅంతటను, రురుదుఃఏడ్చిరి. తదా = అప్పుడు, పురమ్=పట్టణము, పునరేవమరల, సంకులమ్=వ్యాకులముగా, ఆసీత్ = ఆయెను.

తా. అంతఃపురమునుండి బయలుదేరిన ఆ రోదనధ్వని విని, వృద్ధులు, యువకులు, స్త్రీలు అందరును, అంతటను ఏడ్చిరి. అపుడు మరల ఆ పట్టణము వ్యాకుల మైపోయెను. 34

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో ఏబదివీడవ సర్గ సమాప్తము.

అష్టపఞ్చాశః సర్గః

[దశరథమహారాజు ఆదేశింపగా సుమంత్రుడు రామలక్ష్మణుల సందేశము వినిపించుట.]

మూ. ప్రత్యాశ్వస్తో యదా రాజా మోహాత్ప్రత్యాగతః పునః,
అథాజుహావ తం సూతం రామవృత్తాన్తకారణాత్. 1

ప్ర. అ. అథ = అటుపిమ్మట, రాజా = రాజు, యదా = ఎప్పుడు, ప్రత్యాశ్వస్తః = ఊరడిల్లినవాడై, మోహాత్ = మోహమునుండి, పునః = మరల, ప్రత్యాగతః = తిరిగి వచ్చినాడో, అప్పుడు, రామవృత్తాన్తకారణాత్ = రాముని వృత్తాంతముకొరకై, తం సూతమ్ = ఆ సారథిని, ఆజుహావ = పిలచెను.

తా. పిమ్మట కొంత సేపటికి రాజు తెప్పరిల్లి, తిరిగి సంజ్ఞ పొందినప్పుడు రాముని వృత్తాంతము తెలిసికొనుటకై ఆ సారథిని పిలచెను. 1

మూ. అథ సూతో మహారాజం కృతాఞ్జలిరుపస్థితః,
రామమేవానుశోచన్తం దుఃఖశోకసమన్వితమ్. 2
వృద్ధం పరమసంతప్తం నవగ్రహమివ ద్విపమ్,
వినిశ్వసన్తం ధ్యాయన్తమస్వస్థమివ కుఞ్జరమ్. 3

ప్ర. అ. అథ = అటుపిమ్మట, సూతః = సారథి, కృతాఞ్జలిః = చేయబడిన దోసిలి కలవాడై, రామమేవ = రాముని గూర్చియే, అనుశోచన్తమ్ = దుఃఖించుచున్నవాడూ, దుఃఖశోకసమన్వితమ్ = దుఃఖముతోను శోకముతోను కూడిన వాడూ, వృద్ధమ్ = వృద్ధుడూ, పరమసంతప్తమ్ = మిక్కిలి బాధపడుచున్న వాడూ, నవగ్రహమ్ = క్రొత్తగా పట్టుకొనబడిన, ద్విపమివ = ఏనుగ వలె, వినిఃశ్వసన్తమ్ = నిట్టూర్చుచున్నవాడు, అస్వస్థమ్ = ఆరోగ్యము లేని, కుఞ్జర మివ = ఏనుగు వలె, ధ్యాయన్తమ్ = ఏదో ఆలోచించుచున్నవాడూ అయిన, మహారాజమ్ = మహారాజును, ఉపస్థితః = సమీపించెను.

తా. అంతట ఆ సుమంత్రుడు, అంజలి ఘటించి, ఆ రామునిగూర్చియే ఆలోచించుచు దుఃఖశోకములతో క్రుంగి యున్న దశరథమహారాజు దగ్గరకు వెళ్లెను. వృద్ధు డైన ఆ దశరథుడు మిక్కిలి మండిపోవుచున్న హృదయము కలవాడై, క్రొత్తగా పట్టుకొనిన ఏనుగు వలె, దీర్ఘముగా నిట్టూర్చుచుండెను. అస్వస్థ మైన గజము వలె ఏదియో ఆలోచించుచుండెను.

మూ. రాజా తు రజసా సూతం ధ్వస్తాఙ్గం సముపస్థితమ్,
అశ్రుపూర్ణముఖం దీనమువాచ పరమార్తవత్. 4

ప్ర. అ. రాజా = రాజు, రజసా = పరాగముచే, ధ్వస్తాఙ్గమ్ = కప్పబడిన శరీరము కలవాడూ, అశ్రుపూర్ణముఖమ్ = కన్నీళ్ళతో నిండిన ముఖము కలవాడూ, దీనమ్ = దీనుడూ అయిన, సముపస్థితమ్ = తన సమీపమునకు వచ్చిన, సూతమ్ = ఆ సారథిని గూర్చి, పరమార్తవత్ = మిక్కిలి దుఃఖముతో కూడినవాడై, ఉవాచ = పలికెను.

తా. శరీరము నందు పరాగము కప్పి ఉండగా, దీనుడై, కన్నీళ్ళతో నిండిన ముఖముతో తన దగ్గరకు వచ్చిన సూతుని చూచి, రాజు, చాల దుఃఖించుచు ఇట్లు పలికెను. 4

మూ. క్వ ను వత్స్యతి ధర్మాత్మా వృక్షమూల ముపాశ్రితః,
సోఽత్యన్తసుఖితః సూత కిమశిష్యతి రాఘవః. 5

ప్ర. అ. సూత = ఓ సుమంత్రా! ధర్మాత్మా = ధర్మాత్ముడైన రాముడు, వృక్షమూలమ్ = వృక్షముయొక్క మూలమును, ఉపాశ్రితః = ఆశ్రయించినవాడై, క్వ ను = ఎక్కడ, వత్స్యతి = నివసించగలడు? అత్యన్తసుఖితః = మిక్కిలి సుఖమును అనుభవించిన, సః రాఘవః = ఆ రాముడు, కిమ్ = దేనిని, అశిష్యతి = తినగలడు?

తా. సుమంత్రా! ధర్మాత్ముడైన ఆ రాముడు, ఎక్కడ చెట్టు క్రింద నివసించును? ఇంతవరకును చాల సుఖపడిన అతడు ఏమి భక్షించును? 5

మూ. దుఃఖస్యానుచితో దుఃఖం సుమన్త్ర శయనోచితః,
భూమిపాలాత్మజో భూమౌ శేతే కథమనాథవత్. 6

ప్ర. అ. సుమన్త్ర = సుమంత్రుడా! దుఃఖస్య = దుఃఖమునకు, అనుచితః = అలవాటుపడని, శయనోచితః = ఉత్తమమైన శయనములకు అలవాటు పడిన. భూమిపాలాత్మజః = రాజకుమారు డైన రాముడు, అనాథవత్ = నాథుడు లేనివాడు వలె, భూమౌ = నేలపై, దుఃఖమ్ = దుఃఖముగా, కథమ్ = ఎట్లు, శేతే = శయనించుచున్నాడు?

తా. సుమంత్రా! రాజకుమారు డైన రాముడు ఎన్నడును దుఃఖములకు అలవాటు పడినవాడు కాడు. శయనములపై శయనించుటకు అలవడ్డవాడు. అట్టి రాముడు, అనాథుడు వలె, నేలపై దుఃఖముగా ఎట్లు శయనించుచున్నాడో.

మూ. యం యాన్తమనుయాన్తి స్మ పదాతిరథకుఞ్జరాః,
స వత్స్యతి కథం రామో విజనం వనమాశ్రితః. 7

ప్ర. అ. యాన్తమ్ = ప్రయాణ మై వెళ్ళుచున్న, యమ్ = ఎవనిని, పదాతిరథకుఞ్జరాః = కాలిబంట్లు, రథములు, గజములు, అనుయాన్తి స్మ = అనుసరించి వెళ్ళుచుండెనో, సః = అట్టి, రామః = రాముడు, విజనమ్ = విజన మైన, వనమ్ = వనమును, ఆశ్రితః = ఆశ్రయించినవా డై, కథమ్ = ఎట్లు, వత్స్యతి = నివసించగలడో!.

తా. ఏ రాముడు, ఎచటి కైన ప్రయాణ మై వెళ్ళుచుండగా, కాలిబంట్లు, రథములు, గజములు వెంట వెళ్ళెడివో, అట్టి రాముడు, విజన మైన వనములో ఎట్లు నివసించునో! 7

మూ. వ్యాళైర్మృగైశ్చరితం కృష్ణసర్పనిషేవితమ్,
కథం కుమారౌ వైదేహ్యా సార్ధం వనముపస్థితౌ. 8

ప్ర. అ. కుమారౌ = రామలక్ష్మణులు, వైదేహ్యా సార్ధమ్ = సీతతో కూడ, వ్యాళైః = క్రూర మైన, మృగైః = జంతువులచేత, ఆచరితమ్ = సంచరించ బడినదీ, కృష్ణసర్పనిషేవితమ్ = క్రౌచుపాములచేత ఆశ్రయింపబడినదీ అయిన, వనమ్ = వనమును, కథమ్ = ఎట్లు, ఉపస్థితౌ = చేరినారు ?

తా. సీతారామలక్ష్మణులు, క్రూరమృగములతోను, కృష్ణసర్పములతోను నిండిన అరణ్యము నెట్లు చేరినారు ? 8

మూ. సుకుమార్యా తపస్వినా్యా సుమన్త్ర సహ సీతయా,
రాజపుత్రౌ కథం పాద్భ్యా రవరుహ్య రథాద్గతౌ. 9

ప్ర. అ. సుమన్త్ర = సుమంత్రా! రాజపుత్రౌ = ఆ రాజకుమారులు, సుకుమార్యా = సుకుమారురాలూ, తపస్వినా్యా = దీనురాలూ అయిన, సీతయా సహ = సీతతో కూడ, రథాత్ = రథమునుండి, అవరుహ్య = దిగి, పాద్భ్యాం = పాదములచేత, కథమ్ = ఎట్లు, గతౌ = వెళ్ళినారు?

తా. సుమంత్రా! ఆ రాజకుమారులు, దీన యైన, సుకుమారి సీతతో కలిసి, రథమునుండి క్రిందికి దిగి, పాదచారు లై అరణ్యములోనికి ఎట్లు ప్రవేశించి 9
నారు?

మూ. సిద్ధార్థాః ఖలు సూత త్వాం యేన దృష్టౌ మమాత్మజౌ,
వనాన్తం ప్రవిశన్తౌ తావశ్వినావివ మన్దరమ్. 10

ప్ర. అ. సూత = ఓ సుమంత్రా! యేన = ఏ నిచేత, అశ్వినౌ = అశ్వినీ దేవతలు, మన్దరమ్ ఇవ = మందరపర్వతమును వలె, వనాన్తమ్ = వనమధ్యమును, ప్రవిశన్తౌ = ప్రవేశించుచున్న, మమ = నాయొక్క, ఆత్మజౌ = కుమారులు, దృష్టౌ = చూడబడినారో, త్వమ్ = అట్టి నీవు, సిద్ధార్థాః ఖలు = కృతార్థుడవు కదా.

తా. సుమంత్రా! అశ్వినీదేవతలు మందరపర్వతప్రాంతమును ప్రవేశించుచున్నట్లు, అరణ్యములోనికి ప్రవేశించుచున్న నా కుమారులను చూడగలితివి; నీ వెంతయు అదృష్టవంతుడవు. 10

మూ. కిమువాచ వచో రామః కిమువాచ చ లక్ష్మణః,
సుమన్త్ర వనమాసాద్య కిమువాచ చ మైథిలీ. 11

ప్ర. అ. సుమన్త్ర = ఓ సుమంత్రా! వనమ్ = వనమును, ఆసాద్య = పొంది, రామః = రాముడు, కిమ్ = ఏమి, వచః = వాక్యమును, ఉవాచ = పలికెను; లక్ష్మణః = లక్ష్మణుడు, కిమ్ = ఏమి, ఉవాచ = పలికెను? మైథిలీ చ = సీత, కిమ్ = ఏమి, ఉవాచ = పలికెను.

తా. సుమంత్రా! అరణ్యమునకు చేరిన పిమ్మట రాము డేమనినాడు? లక్ష్మణు డేమనినాడు? సీత ఏమన్నది?

మూ. ఆసితం శయితం భుక్తం సూత రామస్య కీర్తయ,
జీవిష్యామ్యహమేతేన యయాతిరివ సాధుషు. 12

ప్ర. అ. సూత = ఓ సారథీ! రామస్య = రామునియొక్క, ఆసితమ్ = కూర్చుండుటను, శయితమ్ = పరుండుటను, భుక్తమ్ = భుజించుటను, కీర్తయ = చెప్పుము. అహమ్ = నేను, యయాతిః = యయాతి, సాధుషు ఇవ = సత్పురుషుల యందు వలె, ఏతేన = దీనిచేత, జీవిష్యామి = జీవించెదను.

తా. సుమంత్రా! రాముడు ఎక్కడ కూర్చుండెనో, ఎక్కడ పరుండెనో, ఎక్కడ భుజించెనో చెప్పుము. ఆ విషయములను వినుచు, నేను, సాధుజన సంగముచేత యయాతి జీవించి నట్లు, జీవించెదను. 12

మూ. ఇతి సూతో నరేన్ద్రేణ బోధితః సజ్జమానయా,
ఉవాచ వాచా రాజానం స బాష్పపరిబద్ధయా. 13

ప్ర. అ. నరేన్ద్రేణ = రాజుచేత, ఇతి = ఈ విధముగా, చోదితః = ప్రేరేపింపబడిన, సః సూతః = ఆ సారథి, బాష్పపరిబద్ధయా = బాష్పముచే అడ్డుకొనబడిన, సజ్జమానయా = తొట్రుపడుచున్న, వాచా = వాక్కుతో, రాజానమ్ = రాజును గూర్చి, ఉవాచ = పలికెను.

తా. దశరథు డిట్లు ప్రశ్నింపగా, సుమంత్రుడు, బాష్పముచే అవరుద్ధమై తొట్రుపడుచున్న వాక్కుతో, రాజుకు ఇట్లు చెప్పెను. 13

మూ. అబ్రవీన్మాం మహారాజ ధర్మమేవానుపాలయన్,
అఞ్జలిం రాఘవః కృత్వా శిరసాభిప్రణమ్య చ. 14

ప్ర. అ. మహారాజ = మహారాజా! రాఘవః = రాముడు, ధర్మమేవ = ధర్మమునే, అనుపాలయన్ = పాలించుచు, అఞ్జలిమ్ = దోసిలిని, కృత్వా = చేసి, శిరసా = శిరస్సుతో, అభిప్రణమ్య చ = నమస్కరించి, మామ్ = నన్ను, అబ్రవీత్ = పలికెను.

తా. మహారాజా! రాముడు ధర్మమునే పాలించుచు, అంజలి ఘటించి, శిరస్సు వంచి నీకు నమస్కరించుచు, నాతో ఇట్లు చెప్పెను. 14

మూ. సూత మద్వచనా త్తస్య తాతస్య విదితాత్మనః,
శిరసా వన్దనీయస్య వన్ద్యౌ పాదౌ మహాత్మనః. 15

ప్ర. అ. సూత = ఓ సారథీ! మద్వచనాత్ = నా వచనమువలన, విదితాత్మనః = ప్రసిద్ధ మైన బుద్ధిగలవాడును, మహాత్మనః = మహాత్ముడును, వన్దనీయస్య = నమస్కరింప దగిన వాడును అయిన, తస్య = ఆ, తాతస్య = తండ్రియొక్క, పాదౌ = పాదములు, శిరసా = శిరస్సు చేత, వన్ద్యౌ = నమస్కరింప దగినవి.

తా. సుమంత్రా! ప్రసిద్ధ మైన బుద్ధి కలవాడూ, మహాత్ముడూ, నమస్కరింపదగినవాడూ అయిన నా తండ్రికి నేను శిరస్సు వంచి నమస్కరించి నట్లుగా చెప్పుము. 15

మూ. సర్వమ న్తఃపురం వాచ్యం సూత మద్వచనా త్త్వయా,
ఆరోగ్యమవిశేషేణ యథార్హం చాభివాదనమ్. 16

ప్ర. అ. సూత = ఓ సారథీ! త్వయా = నీచేత, మద్వచనాత్ = నా మాట వలన (మాటగా), సర్వమ్ = సమస్త మైన, అన్తఃపురమ్ = అంతపురము, అవిశేషేణ = భేద మేమియు లేకుండగా, ఆరోగ్యమ్ = ఆరోగ్యమును, యథార్హమ్ = తగువిధముగా, అభివాదనం చ = నమస్కారమును, వాచ్యమ్ = చెప్పదగినది.

తా. సుమంత్రా! అంతఃపురములో నున్నవారినందరినీ నేను ఎట్టి భేదము లేకుండ క్షేమ మడిగినట్లును, ఆ యా వ్యక్తులకు వారి యోగ్యతానుసారముగా అభివాదనము చేసినట్లును చెప్పవలెను. 16

మూ. మాతా చ మమ కౌసల్యా కుశలం చాభివాదనమ్,
అప్రమాదం చ వక్తవ్యా బ్రూయాశ్చైనామిదం వచః.

ప్ర. అ. మమ = నాయొక్క, మాతా = తల్లి యైన, కౌసల్యా = కౌసల్య, కుశలమ్ = కుశలమును, అభివాదనం చ = అభివాదనమును, అప్రమాదం చ = ఏమరిపాటు చెందవల దను విషయమును, వక్తవ్యా = చెప్పదగినది. ఇదమ్ = ఈ వచశ్చ = వచనమును కూడ, బ్రూయాః = చెప్పుము.

తా. నా తల్లి యైన కౌసల్యకు నా కుశలమును, నా అభివాదనమును చెప్పి, ఏమరిపాటులేకుండ ఉండవలె నని కూడ తెలిపి, ఈ మాటలు కూడ చెప్పుము. 17

మూ. ధర్మనిత్యా యథాకాలమగ్న్యగారపరా భవ,
దేవి దేవస్య పాదౌ చ దేవవత్పరిపాలయ. 18

ప్ర. అ. దేవి=ఓ! దేవీ! ధర్మనిత్యా=నిత్యము ధర్మపరురాలవై, యథాకాలమ్ = కాలానుసారముగ, అగ్న్యగారపరా = అగ్నిగృహమునందు పూజాహోమాదులు చేయుటయందు ఆసక్తికలదానవు, భవ=అగుము. దేవస్య=మహారాజైన దశరథునియొక్క, పాదౌ చ=పాదములను కూడ, దేవవత్ = దేవతను వలె, పరిపాలయ=పాలించుకొనుచుండుము.

తా. తల్లీ, ధర్మమునందు స్థిరత్వము కలదానవై, యథాకాలమున, అగ్నిగృహములో అగ్నిహోమాదికము చేయుచు, దశరథమహారాజునకు దేవతకు ఉపచారములు చేసినటు ఉపచారములు చేయుచు ఆయనను రక్షించుకొనుము. 18

మూ. అభిమానం చ మానం చ త్యక్త్వా వర్తస్వ మాతృషు,
అను రాజ్ఞ మార్యాం చ కైకేయీమమ్బ కారయ. 19

ప్ర. అ. అభిమానం చ = అహంకారమును, మానం చ = చిత్తోన్నత్యమును, త్యక్త్వా=విడచి, మాతృషు=(మిగిలిన) తల్లుల విషయమున, వర్తస్వ=ప్రవర్తించుము. అమ్బ=తల్లీ! ఆర్యామ్=పూజ్యురాలైన, కైకేయీమ్=కైకేయిని; రాజ్ఞమ్ అను=రాజునకు అనుకూలముగా ఉండునట్లు, కారయ=చేయించుము.

తా. తల్లీ! అహంకారమును, నేను పట్టపురాణిని అను చిత్తసమున్నతిని విడచి నా మిగిలిన తల్లుల (నీ సవతుల) విషయమున సౌహార్దముతో ప్రవర్తింపుము. పూజ్యురాలైన కైకేయి రాజునకు అనుకూలముగా నుండునట్లు చేయుము. 19

మూ. కుమారే భరతే వృత్తిర్వర్తితవ్యా చ రాజవత్,
అర్యజ్యేష్ఠా హి రాజానో రాజధర్మమనుస్మర. 20

ప్ర. అ. కుమారే = కుమారు డైన, భరతే = భరతుని విషయమున, రాజపత్ = రాజునందు వలె, వృత్తిః = ప్రవృత్తి, వర్తితవ్యా = అనుసరింపదగినది. రాజానః = రాజులు, అర్థజ్యేష్ఠాః హి = ధనముచేత జ్యేష్ఠులు కదా, లేదా ధనమే ప్రధానముగా కలవారుగదా! రాజధర్మమ్ = రాజధర్మమును, అనుస్మర = స్మరించుము.

తా. భరతుడు నీకు కుమారుడే యైనను ఆతని విషయమునందు రాజు విషయమున ప్రవర్తించి నట్లు ప్రవర్తించుచుండుము, రాజులు అర్థముచేత జ్యేష్ఠులుకదా! (రాజులకు అర్థమే ప్రధానముకదా!) రాజధర్మమును గుర్తుంచు కొనుము. 20

మూ. భరతః కుశలం వాచ్యో వాచ్యో మద్వచనేన చ,
సర్వాస్వేవ యథాన్యాయం వృత్తిం వర్తస్వ మాతృషు.

ప్ర. అ. భరతః = భరతుడు, కుశలమ్ = కుశలమును, వాచ్యః = చెప్ప దగినవాడు. మద్వచనేన = నా మాటచేత, వాచ్యః చ = ఈ విధముగా చెప్ప దగినవాడు. సర్వాసు = సమస్త మైన, మాతృషు = తల్లుల విషయమున, యథాన్యాయమ్ = న్యాయానుసారముగా, వృత్తిమ్ = ప్రవర్తనను, వర్తస్వ = అనుసరించుము.

తా. భరతుని కుశల మడిగి, ఆతనితో ఈ విధముగ కూడ చెప్పుము. "తల్లు లందరి విషయమునను, న్యాయానుసారముగా ప్రవర్తింపుము." 21

మూ. వక్తవ్యశ్చ మహాబాహురిక్ష్వాకుకులనన్దనః,
పితరం యౌవరాజ్యస్థో రాజ్యస్థమనుపాలయ. 22

ప్ర. అ. ఇక్ష్వాకుకులనన్దనః = ఇక్ష్వాకువంశమునకు ఆనందకరు డైన, మహాబాహుః = గొప్ప బాహువులు గల భరతుడు, వక్తవ్యశ్చ = ఈ విధముగా చెప్పదగినవాడు. యౌవరాజ్యస్థః = యౌవరాజ్యమునందు ఉన్నవాడవై, రాజ్యస్థమ్ = రాజ్యమునందున్న, పితరమ్ = తండ్రిని, అనుపాలయ = అనుసరించి రాజ్యపాలనము చేయుము.

తా. ఇక్ష్వాకువంశమునకు ఆనందకరు డైన ఆ భరతునితో మరి యొక

మాటకూడ చెప్పము—"నీవు యౌవరాజ్యమును పొందిన పిదప, మహారాజుగా నున్న తండ్రిగారి అనుమతి ప్రకారము రాజ్యపాలనము చేయుము". 22

మూ. అతిక్రాన్తవయా రాజా మా స్మైనం వ్యవరోరుధః,
కుమారరాజ్యే జీవ త్వం తస్యైవాజ్ఞాప్రవర్తనాత్. 23

ప్ర. అ. రాజా = రాజు, అతిక్రాన్తవయాః = అతిక్రమించిన వయస్సు కలవాడు. ఏనమ్ = ఈయనను, మా స్మ వ్యవరోరుధః = నిర్బంధింపకుము. త్వమ్ = నీవు, తస్యైవ = ఆ మహారాజుయొక్కయే, ఆజ్ఞాప్రవర్తనాత్ = ఆజ్ఞను నడిపించుటవలన, కుమారరాజ్యే = యౌవరాజ్యమునందు, జీవ = జీవించుము (ఉండుము).

తా. రాజు చాల వృద్ధుడైనాడు. ఏ విషయమునందును ఆయనను నిర్బంధింపకుము. ఆయన ఆజ్ఞయే చెల్లునట్లు చూచుచు, నీ యౌవరాజ్యమును నడిపింపుము. 23

మూ. అబ్రవీచ్చాపి మాం భూయో భృశమశ్రూణి వర్తయన్,
మాతేవ మమ మాతా తే ద్రష్టవ్యా పుత్రగర్ధినీ. 24

ప్ర. అ. భృశమ్ = మిక్కిలి, అశ్రూణి = కన్నీళ్ళను, వర్తయన్ = కార్చుచు, మామ్ = నన్ను గూర్చి, భూయః = మరల, అబ్రవీచ్చాపి = పలికెను. పుత్రగర్ధినీ = పుత్రప్రేమవంతురాలైన, మమ మాతా = నా తల్లి, తే = నీకు (నీచే), మాతేవ = నీ తల్లి వలె, ద్రష్టవ్యా = చూడదగినది.

తా. అధికముగా కన్నీళ్ళు కార్చుచు, నాతో మరల ఇట్లు పలికెను. "పుత్రునిపై అధిక మైన ప్రేమ గల నా తల్లిని నీ తల్లిని వలె చూచుకొనుము." 24

మూ. ఇత్యేవం మాం మహారాజ బ్రువన్నేవ మహాయశాః,
రామో రాజీవతామ్రాక్షో భృశమశ్రూణ్యవర్తత. 25

ప్ర. అ. మహా రాజ = మహారాజా ! మహాయశాః = గొప్ప కీర్తి గల, రాజీవతామ్రాక్షః = ఎఱ్ఱతామరపూవుల వలె ఎఱ్ఱ నైన నేత్రములు గల, రామః =

రాముడు, మామ్ = నన్ను గూర్చి, ఇతేవమ్ = ఈ విధంగా, బ్రువన్నేవ = పలుకుచునే, భృశమ్ = అధికముగా, అక్షూణి = కన్నీళ్ళను, అవర్తత = విడచెను.

తా. మహారాజా ! పద్మముల వలె ఎఱ్ఱని నేత్రములు కలవాడూ, మహాయశఃశాలీ అయిన రాముడు, నాతో ఈ విధముగా మాటలాడుచునే, అత్యధికముగ కన్నీళ్ళు రాల్చెను. 25

మూ. లక్ష్మణస్తు సుసంక్రుద్ధో నిశ్శ్వసన్ వాక్యమబ్రవీత్,
కేనాయమపరాధేన రాజపుత్రో వివాసితః. 26

ప్ర. అ. లక్ష్మణస్తు = లక్ష్మణు డైతే, సుసంక్రుద్ధః = మిక్కిలి కోపించిన వాడై, నిశ్శ్వసన్ = నిట్టూర్చుచు, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను. అయమ్ = ఈ, రాజపుత్రః = రాజకుమారుడు, కేన = ఏ, అపరాధేన = అపరాధముచేత, వివాసితః = నగరమునుండి వెడలగొట్టబడినాడు.

తా. లక్ష్మణుడు మాత్రము చాల కోపగించి, నిట్టూర్చుచు ఇట్లు పలికెను- "ఈ రాజకుమారుడు ఏ అపరాధముచేసినా డని ఇతనిని వెడలగొట్టినారు ?" 26

మూ. రాజ్ఞా తు ఖలు కైకేయ్యా లఘు త్వాశ్రిత్య శాసనమ్,
కృతం కార్యమకార్యం వా వయం యేనాభిపీడితాః. 27

ప్ర. అ. రాజ్ఞా తు = రాజుచేత నైతే, కైకేయ్యాః = కైకేయియొక్క, లఘు = తుచ్ఛ మైన, శాసనమ్ = శాసనమును, ఆశ్రిత్య = ఆశ్రయించి, అకార్యమ్ = చేయగూడనిపని, కార్యం వా = చేయదగిన పని వలె, కృతమ్ = చేయబడినది, యేన = దేనిచేత, వయమ్ = మేము, అభిపీడితాః = పీడింపబడితిమో.

తా. రాజైతే, కైకేయి ఇచ్చిన తుచ్ఛ మైన శాసనమును పాటించి, చేయకూడని పనిని ఒక చేయదగిన పని చేసినట్లు చేసినాడు. దీనితో మే మందరము కష్టపడవలసి వచ్చినది. 27

మూ. యది ప్రవ్రాజితో రామో లోభకారణకారితమ్,
వరదాననిమిత్తం వా సర్వథా దుష్కృతం కృతమ్. 28

ప్ర. అ. రామః = రాముడు, లోభకారణకారితమ్ = దురాశ అనెడు కారణముచే ప్రవర్తింపబడగా గాని, వరదాననిమిత్తం వా = వరదానము అనే కారణముచేత గాని, ప్రవ్రాజితః యది = నగరమునుండి వెడలగొట్టబడినట్లయితే, సర్వథా = అన్ని విధముల, దుష్కృతమ్ = చెడ్డ పని, కృతమ్ = చేయబడినది.

తా. రాముని, రాజ్యముపై దురాశచేత వెడలగొట్టినా, వరము అను కారణముచే వెడలగొట్టినా, ఏమైనను, చేసిన పని మాత్రము పూర్తిగా చెడ్డ పని. 28

మూ. ఇదం తావదయథాకామమీశ్వరస్య కృతే కృతమ్,
రామస్య తు పరిత్యాగే న హేతుముపలక్షయే. 29

ప్ర. అ. ఇదం తావత్ = ఇది, ఈశ్వరస్య కృతే = ప్రభువైన దశరథుని కొరకై, యథాకామమ్ = ఇష్టము వచ్చినట్లుగా, కృతమ్ = చేయబడినది. రామస్య = రామునియొక్క, పరిత్యాగే = త్యాగమువిషయమున, హేతుమ్ = కారణమును, న ఉపలక్షయే = చూడను.

తా. ఈ రామపరిత్యాగ మనునది, నేను ప్రభువును కదా అని దశరథుడు యథేచ్ఛగా చేసినదే కాని, ఇందుకు తగిన హేతువు నా కేమియు కనబడదు. 29

మూ. అసమీక్ష్య సమారబ్ధం విరుద్ధం బుద్ధిలాఘవాత్,
జనయిష్యతి సంక్రోశం రాఘవస్య వివాసనమ్. 30

ప్ర. అ. బుద్ధిలాఘవాత్ = బుద్ధిమాంద్యమువలన, అసమీక్ష్య = ఆలోచించకుండగ, సమారబ్ధమ్ = ప్రారంభించబడినది, విరుద్ధమ్ = శాస్త్రవిరుద్ధము అయిన, రాఘవస్య = రామునియొక్క, వివాసనమ్ = దూరముగా పంపివేయుట, సంక్రోశమ్ = దుఃఖమును, జనయిష్యతి = పుట్టించగలదు.

తా. సరిగా ఆలోచించక, తెలివితక్కువతనముచే రాముని ప్రవాసమునకు పంపివేయుట జరిగినది. ఇది దుఃఖమును కలిగించగలదు. 30

మూ. అహం తావన్మహారాజే పితృత్వం నోపలక్షయే,
భ్రాతా భర్తా చ బన్ధుశ్చ పితా చ మమ రాఘవః. 31

ప్ర. అ. అహమ్ = నేను, మహారాజే = మహారాజునందు, పితృత్వమ్ = పితృత్వమును, నోపలక్షయే = చూడను. మమ = నాకు, రాఘవః = రాముడే, భ్రాతా చ = సోదరుడు, భర్తా చ = ప్రభువు, బన్ధుశ్చ = బంధువు, పితా = తండ్రి.

తా. నేను దశరథమహారాజును తండ్రిగా పరిగణించను. నాకు సోదరు డైనను, ప్రభు వైనను, బంధు వైనను, తండ్రి యైనను రాముడే. 31

మూ. సర్వలోకప్రియం త్యక్త్వా సర్వలోకహితే రతమ్,
సర్వలోకోఽనురజ్యేత కథం త్వానేనకర్మణా. 32

ప్ర. అ. సర్వలోకప్రియమ్=సకలజనులకును ఇష్టుడు, సర్వలోకహితే = సకలజనుల హితమునందు, రతమ్ = ఆసక్తుడు అయిన రాముని, త్యక్త్వా = విడచి, అనేన కర్మణా = ఈ పనిచేత, త్వా = నిన్నుగూర్చి, సర్వలోకః = సకలలోకము, కథమ్ = ఎట్లు, అనురజ్యేత = అనురాగము కలదగును ?

తా. సకలజనులకు ప్రియుడు, సకలజనుల హితము కోరువాడు అయిన రాముని పరిత్యజించి, ఇట్టి అకార్యము చేసిన నీ విషయమున ఎవరికి అనురాగ ముండును ? 32

మూ. సర్వప్రజాభిరామం హి రామం ప్రవ్రాజ్య ధార్మికమ్,
సర్వలోకం విరుధ్యేమం కథం రాజా భవిష్యసి. 33

ప్ర. అ. సర్వప్రజాభిరామమ్ = సకలప్రజలకును మనోహరుడును, ధార్మికమ్ = ధార్మికుడును అయిన, రామమ్ = రాముని, ప్రవ్రాజ్య = దూరముగ పంపివేసి, ఇమమ్ = ఈ, సర్వలోకమ్ = సకలలోకమును, విరుధ్య = విరోధించి, రాజా = రాజువుగా, కథమ్ = ఎట్లు, భవిష్యసి = ఉండగలవు ?

తా. సకలప్రజలకును మనోహరుడు, ధార్మికుడు అయిన రాముని వనమునకు పంపి, ప్రజ లందరితో విరోధము తెచ్చుకొనిన నీవు రాజుగా ఎట్లు ఉండగలవు? 33

మూ. జానకీ తు మహారాజ నిశ్శ్వాసన్తీ మనస్వినీ,
భూతోపహతచిత్తేవ విష్ఠితా విస్మృతాస్మితా. 34

ప్ర. అ. మహారాజ = మహారాజా !, మనస్వినీ = ఆత్మాభిమానము గల, జానకీ తు = జానకి యైతే, నిశ్శ్వసన్తీ = నిట్టూర్చుచున్నదై, భూతోపహతచిత్తేవ = భూతముచే ఆక్రమింపబడిన చిత్తము గలది వలె, విస్మృతాస్మితా = విస్మరింపబడిన తన ఉనికి గలదై, విష్ఠితా = వైకల్యముతో నిలచినది.

తా. మహారాజా! ఆత్మాభిమానవంతురా లగు జానకి యైతే, నిట్టూర్చుచు, తనను తాను మరచినదై, భూతముచే ఆక్రమింపబడిన మనస్సుకలది వలె, వికలమై నిలచినది. 34

మూ. అదృష్టపూర్వవ్యసనా రాజపుత్రీ యశస్వినీ,
తేన దుఃఖేన రుదతీ నైవ మాం కించిదబ్రవీత్. 35

ప్ర. అ. అదృష్టపూర్వవ్యసనా = పూర్వ మెన్నడును చూడబడని వ్యసనముకల, యశస్వినీ = కీర్తిమంతురా లైన, రాజపుత్రీ = ఆ రాజకుమారి, తేన = ఆ, దుఃఖేన = దుఃఖముచేత, రుదతీ = ఏడ్చుచున్నదై, మామ్ = నన్ను గూర్చి, కించిత్ = ఏమియు, నైవ అబ్రవీత్ = పలకనేలేదు.

తా. పూర్వ మెన్నడును ఇట్టి వ్యసనము ఎరుగని, కీర్తిమతి యైన ఆ సీత, దుఃఖముతో ఏడ్చుచు. నాతో ఏమియు చెప్పలేదు. 35

మూ. ఉపేక్షమాణా భర్తారం ముఖేన పరిశుష్యతా,
ముమోచ సహసా బాష్పం మాం ప్రయాన్తముదీక్ష్య సా.

ప్ర. అ. సా = ఆమె. ప్రయాన్తమ్ = తిరిగి వెళ్ళిపోవు చున్న, మామ్ = నన్ను, ఉదీక్ష్య = చూచి, పరిశుష్యతా = ఎండిపోవుచున్న, ముఖేన = ముఖముతో, భర్తారమ్ = భర్తను, ఉపేక్షమాణా = చూచుచు, సహసా = వెంటనే, బాష్పమ్ = కన్నీటిని, ముమోచ = విడచెను.

తా. తిరుగుముఖముతో ప్రయాణ మైన నన్ను చూచి, సీత, ఎండిపోవుచున్న ముఖముతో భర్త వైపు చూచుచు, కన్నీరు రాల్చెను. 36

మూ. తథైవ రామోఽశ్రుముఖః కృతాఞ్జలిః
స్థితోఽభవల్లక్ష్మణబాహుపాలితః,

తథైవ సీతా రుదతీ తపస్వినీ
నిరీక్షతే రాజరథం తథైవ మామ్. 37

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
అష్టపఞ్చాశః సర్గః.

ప్ర. అ. తథైవ = అట్లే, రామః = రాముడు, అశ్రుముఖః = కన్నీళ్ళు ముఖమునందుకలవాడై, కృతాఞ్జలిః = చేయబడిన దోసిలికలవాడై, లక్ష్మణ బాహుపాలితః = లక్ష్మణుని బాహువుచే పాలింపబడినవాడై, స్థితః అభవత్ = నిలచెను. తథైవ = అట్లే, తపస్వినీ = దీనురా లైన, సీతా = సీత, రుదతీ = ఏడ్చుచున్నదై, రాజరథమ్ = రాజరథమును, తథైవ = మరియు, మామ్ = నన్నూ, నిరీక్షతే = చూచుచుండెను.

తా. రాముడు కూడ, కన్నీళ్లతో నిండిన ముఖముతో, చేతులు ఘటించి నమస్కరించుచు, లక్ష్మణుని భుజమును ఆనుకొని నిలబడెను. దీనురా లైన సీత ఏడ్చుచు, రాజరథము వైపునకు, నా వైపునకు చూచుచు నిలచిపోయెను. 37

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో ఏబదిఎనిమిదవ సర్గ సమాప్తము.

* * *

ఏకోనషష్టితమః సర్గః

[శ్రీరామవియోగముచే అయోధ్యాపురిలోని జడచేతనముల దురవస్థను సుమంత్రుడు చెప్పుట. దశరథుడు విలపించుట.]

మూ. ఇతి బ్రువన్తం తం సూతం సుమన్త్రం మన్త్రిసత్తమమ్,
బ్రూహి శేషం పునరితి రాజా వచనమబ్రవీత్. 1

ప్ర. అ. రాజా = దశరథుడు, ఇతి = ఇట్లు, బ్రువన్తమ్ = మాటలాడుచున్న, సూతమ్ = సారథి యైన, మన్త్రిసత్తమమ్ = మంత్రిశ్రేష్ఠు డైన, తం సుమన్త్రమ్ = ఆ సుమంత్రుని గూర్చి, శేషమ్ = మిగిలిన విషయమును, పునః = మరల, బ్రూహి = చెప్పుము, ఇతి = అని, వచనమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. సుమంత్రుడు చెప్పిన మాటలు విని "ఇంకను మిగిలిన విషయములనుచెప్పుము" అని రాజు, తన సారథీ, మంత్రిశ్రేష్ఠుడూ అయిన సుమంత్రునితో పలికెను. 1

మూ. తస్య తద్వచనం శ్రుత్వా సుమన్త్రో బాష్పవిక్లవః,
కథయామాస భూయోఽపి రామసన్దేశవిస్తరమ్. 2

ప్ర. అ. సుమన్త్రః = సుమంత్రుడు, తస్య = అతనియొక్క, తత్ = ఆ, వచనమ్ = వచనమును, శ్రుత్వా = విని, బాష్పవిక్లబః = కన్నీటితో వ్యాకులుడై, రామసన్దేశవిస్తరమ్ = రాముని సందేశమునకు సంబంధించిన వివరములను, భూయోఽపి = మరల, కథయామాస = చెప్పెను.

తా. దశరథుని మాట విని, సుమంత్రుడు కన్నీళ్లతో వ్యాకులుడై, రాముని సందేశమునందలి వివరములను మరల చెప్పెను.

మూ. జటాః కృత్వా మహారాజ చీరవల్కలధారిణౌ,
గఙ్గాము త్తీర్య తౌ వీరౌ ప్రయాగాభిముఖౌ గతౌ. 3

ప్ర. అ. మహారాజ = ఓ మహారాజా!, చీరవల్కలధారిణౌ = నారచీరలను ధరించిన, తౌ వీరౌ = ఆ వీరులు, జటాః = జటలను, కృత్వా = చేసికొని, గఙ్గామ్ = గంగను, ఉత్తీర్య = దాటి, ప్రయాగాభిముఖౌ = ప్రయాగకు అభిముఖులై, గతౌ = వెళ్ళినారు.

ప్ర. అ. మహారాజా! నారచీరలు ధరించిన ఆ రామలక్ష్మణులు జటలు కట్టుకొని, గంగానది దాటి, ప్రయాగ వైపు వెళ్ళిరి. 3

మూ. అగ్రతో లక్ష్మణో యాతః పాలయన్ రఘునన్దనమ్,
తాంస్తథా గచ్ఛతో దృష్ట్వా నివృత్తోఽస్మ్యవశస్తదా. 4

ప్ర. అ. లక్ష్మణః = లక్ష్మణుడు, రఘునన్దనమ్ = రాముని, పాలయన్ = పాలించుచు, అగ్రతః = ముందు, యాతః = వెళ్ళినాడు. తథా = అట్లు, గచ్ఛతః = వెళ్ళుచున్న, తాన్ = వారిని, దృష్ట్వా = చూచి, తదా = అప్పుడు, అవశః = ఏమియు చేయునది లేనివాడనై, నివృత్తః అస్మి = వెనుకకు మరలితిని.

తా. రాముని రక్షించుచు లక్ష్మణుడు ముందు నడచి వెళ్ళెను. ఈ విధముగా వెళ్ళిపోవుచున్న వారిని చూచి, నేను చేయునదేమియు లేక తిరిగి వచ్చితిని.

వి. ఈ నాలుగు శ్లోకములు గోరఖ్‌పూర్ ప్రతిలో లేవు. వీటికి గోవింద రాజాదుల వ్యాఖ్య కూడ లేదు. అందుచే ఇవి ప్రక్షిప్తములు. 'కథయామాస భూయోఽపి రామసన్దేశవిస్తరమ్" అని రెండవశ్లోకములో అన్నను, సందేశ మేదియు చెప్పలేదు.

మూ. మమ త్వశ్వా నివృత్తస్య న ప్రావర్తన్త వర్త్మని,
ఉష్ణమశ్రు ప్రముఞ్చన్తో రామే సంప్రస్థితే వనమ్. 5

ప్ర. అ. రామే = రాముడు, వనమ్ = వనమును గూర్చి, సంప్రస్థితే = ప్రయాణ మైనవా డగుచుండగా, నివృత్తస్య = వెనుకకు మరలిన, మమ = నా యొక్క, అశ్వాః తు = గుఱ్ఱము లైతే, ఉష్ణమ్ = వేడి యైన, అశ్రు = కన్నీటిని, ప్రముఞ్చన్తః = విడచుచున్నవై, వర్త్మని = మార్గమునందు, న ప్రావర్తన్త = నడవలేదు.

తా. రాముడు అరణ్యమునకు ప్రయాణ మైన పిమ్మట నేను వెనుకకు

మరలితిని. నా గుఱ్ఱములు మాత్రము వేడి యైన కన్నీళ్ళు కార్చుచు, మార్గము నందు నడచుటకు నిరాకరించినవి. 5

మూ. ఉభాభ్యాం రాజపుత్రాభ్యామథ కృత్వాహమఞ్జలిమ్,
ప్రస్థితో రథమాస్థాయ తద్దుఃఖమపి ధారయన్. 6

ప్ర. అ. అథ=అటు పిమ్మట, అహమ్=నేను, ఉభాభ్యామ్ = ఇరువురు, రాజపుత్రాభ్యామ్ = రాజపుత్రులకు, అఞ్జలిమ్ = దోసిలిని, కృత్వా = చేసి, తత్ =ఆ, దుఃఖమ్ అపి=దుఃఖమును, ధారయన్=ఆపుకొనుచు, రథమ్=రథమును, ఆస్థాయ = అధిష్ఠించి, ప్రస్థితః = ప్రయాణ మైతిని.

తా. పిదప నేను, ఎటులనో ఆ దుఃఖమును ఆపుకొనుచు, రాజకుమారులిరువురికిని అంజలి ఘటించి నమస్కరించి రథము నెక్కి ప్రయాణ మైతిని. 6

మూ. గుహేన సార్ధం తత్రైవ స్థితోఽస్మి దివసాన్ బహూన్,
ఆశయా యది మాం రామః పునః శబ్దాపయేదితి. 7

ప్ర. అ. రామః = రాముడు, పునః = మరల, మామ్=నన్ను, శబ్దాపయేత్ · ద్యది=పిలచునా, ఇతి=అను, ఆశయా=ఆశచేత, తత్రైవ=అచటనే, గుహేన సార్ధమ్ = గుహునితో గూడ, బహూన్=చాల (మూడు), దివసాన్ = దినములను, స్థితః అస్మి=ఉంటిని.

తా. రాముడు మరల నన్ను పిలచు నేమో అను ఆశచే గుహునితో కలిసి అక్కడనే మూడు దినములు ఉండిపోయితిని. 7

మూ. విషయే తే మహారాజ రామవ్యసనకర్శితాః,
అపి వృక్షాః పరిమ్లానాః సపుష్పాఙ్కురకోరకాః. 8

ప్ర. అ. మహారాజ = మహారాజా! తే విషయే=నీ దేశమునందు, వృక్షాః అపి = చెట్లు కూడ, సపుష్పాఙ్కురకోరకాః= పుష్పములతో, అంకురములతో, మొగ్గలతో సహ, రామవ్యసనకర్శితాః = రామవ్యసనము చేత కృశించినవై, పరిమ్లానాః = వాడిపోయినవి.

తా. మహారాజా! నీ దేశములో ఉన్న చెట్లు కూడ, రామవ్యసనముచే కృశించి, పుష్పములతో చిగుళ్ళతో మొగ్గలతో సహ వాడిపోయినవి. 8

మూ. ఉపతప్తోదకా నద్యః పల్వలాని సరాంసి చ,
పరిశుష్కపలాశాని వనాన్యుపవనాని చ. 9

ప్ర.అ. నద్యః = నదులు, ఉపతప్తోదకాః = కాగిన ఉదకము కలవి. పల్వలాని = చిన్న చెరువులు, సరాంసి చ = సరస్సులు, వనాని = వనములు, ఉపవనాని చ = ఉద్యానములు, పరిశుష్కపలాశాని = ఎండిన ఆకులు గలవి.

తా. నదులలోను, చిన్న చెరువులలోను, సరస్సులలోను ఉన్న నీరు వేడెక్కినది. వనములలోను, ఉద్యానములలోను (వృక్షాదుల) ఆకులు ఎండి పోయినవి. 9

మూ. న చ సర్పన్తి సత్త్వాని వ్యాళా న ప్రచరన్తి చ,
రామశోకాభిభూతం తన్నిష్కూజమభవద్వనమ్. 10

ప్ర. అ. సత్త్వాని = ప్రాణులు, న చ సర్పన్తి = కదలుట లేదు. వ్యాళాః చ = క్రూరమృగములు కూడ, న ప్రచరన్తి = సంచరించుట లేదు. తత్ వనమ్ = ఆ వనము, రామశోకాభిభూతమ్ = రామశోకముచేత పీడితమై, నిష్కూజమ్ = నిశ్శబ్దము, అభవత్ = ఆయెను.

తా. ప్రాణులన్నియు కదలకుండ పడియున్నవి. క్రూరమృగములు గూడ సంచరించుట లేదు. రాముని గూర్చిన శోకముచే పీడింపబడినదై ఆ అరణ్యము నిశ్శబ్దముగా నున్నది. 10

మూ. వనపుష్కరపత్రాశ్చ నరేన్ద్ర కలుషోదకాః,
సంతప్తపద్మాః పద్మిన్యో లీనమీనవిహఙ్గమాః. 11

ప్ర. అ. నరేన్ద్ర = రాజా! పద్మిన్యః = పద్మ సరస్సులు, లీనపుష్కర పత్రాః చ = కనబడకుండ అణగిపోయిన పద్మపత్రములు కలవై, కలుషోదకాః = కలుష మైన ఉదకములు కలవై, సంతప్తపద్మాః = వాడిపోయిన పద్మములు కలవై, మీనవిహఙ్గమాః = అణగి పడియున్న మీనములు, పక్షులు కలవై ఉన్నవి.

తా. మహారాజా! పద్మసరస్సులలోని జలము కలుష మై పోయినది. పద్మములు వాడిపోయి వాటి పత్రములు పైకి కనబడుట లేదు. ఆ సరస్సులోని చేపలు, పక్షులు అణగి పడి యున్నవి. 11

మూ. జలజాని చ పుష్పాణి మాల్యాని స్థలజాని చ,
నాద్య భాన్త్యల్పగన్ధీని ఫలాని చ యథాపురమ్. 12

ప్ర. అ. జలజాని = జలమునందు పుట్టిన, పుష్పాణి = పుష్పములు, స్థలజాని = స్థలమునందు పుట్టిన, మాల్యాని = పుష్పమాలలు, ఫలాని చ = ఫలములు, అద్య = ఇప్పుడు, అల్పగన్ధీని = అల్ప మైన గంధము గలవై, యథాపురమ్ = పూర్వమునందు వలె, న భాన్తి = ప్రకాశించుట లేదు.

తా. నీటిలో పుట్టు పద్మాదులు, నేలపై జనించు మల్లె, మొల్ల మొదలైన పుష్పములు, ఫలములు కూడ ఇపుడు సుగంధము తగ్గిపోయి, పూర్వము వలె మనోహరముగా లేవు. 12

మూ. అత్రోద్యానాని శూన్యాని ప్రలీనవిహగాని చ,
న చాభిరామానారామాన్ పశ్యామి మనుజర్షభ. 13

ప్ర. అ. అత్ర = ఇక్కడ, ఉద్యానాని = ఉద్యానములు, శూన్యాని = జనశూన్యములై, ప్రలీనవిహగాని చ = అణగిన పక్షులు కలవై యున్నవి. మనుజర్షభ = ఓ మనుజశ్రేష్ఠుడా! ఆరామాన్ = ఉద్యానములను, అభిరామాన్ = మనోహర మైన వాటినిగా, న పశ్యామి = నేను చూచుట లేదు.

తా. మనుష్యులలో శ్రేష్ఠుడ వైన మహారాజా! ఇక్కడ ఉద్యానములన్నియు జనశూన్యములై, అణగి పడియున్న పక్షులతో, ఏ మాత్రము మనోహరములుగా కనబడుట లేదు. 13

మూ. ప్రవిశన్తమయోధ్యాయాం న కశ్చిదభినన్దతి,
నరా రామమపశ్యన్తో నిఃశ్వసన్తి ముహుర్ముహుః. 14

ప్ర. అ. అయోధ్యాయామ్ = అయోధ్యలో, ప్రవిశన్తమ్ = ప్రవేశించుచున్న నన్ను, కశ్చిత్ = ఏ ఒక్కడును, న అభినన్దతి = అభినందించుటలేదు. నరాః = నరులు, రామమ్ = రాముని, అపశ్యన్తః = చూడని వారై, ముహుర్ముహుః = మాటి మాటికి, నిశ్శ్వసన్తి = నిట్టూర్చుచున్నారు.

తా. అయోధ్యలో ప్రవేశించుచున్న నన్ను చూచి ఏ ఒక్కడును అభి

నందించుట లేదు. రాముడు కనబడక జనులందరు మాటిమాటికిని నిట్టూర్చు చున్నారు. 14

మూ. దేవ రాజరథం దృష్ట్వా వినా రామమిహాగతమ్,
దుఃఖాదశ్రుముఖః సర్వో రాజమార్గగతో జనః. 15

ప్ర. అ. దేవ=మహారాజా! వినా రామమ్=రాముడు లేకుండా, ఇహ=ఇక్కడికి, ఆగతమ్=వచ్చిన, రాజరథమ్=రాజరథమును, దృష్ట్వా=చూచి, రాజమార్గగతః=రాజమార్గమునం దున్న, సర్వః=సమస్త మైన, జనః=జనము, దుఃఖాత్=దుఃఖమువలన, అశ్రుముఖః = కన్నీళ్ళు ముఖమునందు కలది ఆయినది.

తా. మహారాజా! రాముడు లేకుండా తిరిగి వచ్చిన రాజరథమును చూచి రాజమార్గమునం దున్న జను లందరును దుఃఖముతో కన్నీళ్లు కార్చు చున్నారు. 15

మూ. హర్మ్యైర్విమానైః ప్రాసాదైరవేక్ష్య రథమాగతమ్,
హాహాకారకృతా నార్యో రామాదర్శనకర్శితాః. 16

ప్ర. అ. నార్యః=స్త్రీలు, హర్మ్యైః=మేడల నుండియు, విమానైః=వీడంతస్తుల మేడల నుండియు, ప్రాసాదైః=రాజగృహములనుండియు, ఆగతమ్=వచ్చిన, రథమ్=రథమును, అవేక్ష్య=చూచి, రామాదర్శనకర్శితాః=రాముడు కనబడక పోవుటచే కృశించినవారై, హాహాకారకృతాః=హాహాకారములు చేసిరి.

తా. తిరిగి వచ్చిన రథమును హర్మ్యములనుండి, విమానములనుండి ప్రాసాదములనుండి చూచిన స్త్రీలు, రాముడు కనబడకపోవుటచే దుఃఖించుచు, హాహాకారము చేయుచున్నారు. 16

మూ. ఆయతైర్విమలైర్నేత్రైరశ్రువేగపరిప్లుతైః,
అన్యోన్యమభివీక్షన్తే వ్యక్తమార్తతరాః స్త్రియః. 17

ప్ర. అ. స్త్రియః = స్త్రీలు, ఆర్తతరాః = మిక్కిలి దుఃఖితలై, ఆయతైః = దీర్ఘ మైన, విమలైః = నిర్మల మైన, అశ్రువేగపరిప్లుతైః = కన్నీళ్ళ వేగముచే కలత చెందిన, నేత్రైః = నేత్రములతో, అవ్యక్తమ్ = అస్పష్టముగా, అన్యోన్యమ్ = పరస్పరము, అభిపీక్షన్తే = చూచుచున్నారు.

తా. స్త్రీలు చాల దుఃఖించుచు దీర్ఘములు, నిర్మలములు, కన్నీళ్ళచే కలుషములు అయిన నేత్రములతో, ఒకరి నొకరు, అస్పష్టముగా చూచుకొనుచున్నారు. 17

మూ. నామిత్రాణాం న మిత్రాణాముదాసీనజనస్య చ,
అహమార్తతయా కించిద్విశేషముపలక్షయే. 18

ప్ర. అ. అహమ్ = నేను, ఆర్తతయా = దుఃఖించుటచే (దుఃఖించుటలో), అమిత్రాణామ్ = అమిత్రులలో, కించిత్ = కొంచెమైనను, విశేషమ్ = భేదమును, న ఉపలక్షయే = చూడను. మిత్రాణామ్ = మిత్రులందును, ఉదాసీనజనస్య = ఉదాసీను లైన జనులకును, న = చూడను.

తా. రాముని ప్రవాసముచేత శత్రువులు, మిత్రులు, ఉదాసీనులు, అందరును గూడ సముగానే దుఃఖించుచున్నారు. వారి దుఃఖములో భేదమేమియు కనబడుటలేదు. 18

మూ. అప్రహృష్టమనుష్యా చ దీననాగతురంగమా,
ఆర్తస్వరపరిమ్లానా వినిఃశ్వసితనిస్స్వనా. 19
నిరానన్దా మహారాజ రామప్రవాజనాతురా,
కౌసల్యా పుత్రహీనేవ అయోధ్యా ప్రతిభాతి మా. 20

ప్ర. అ. మహారాజ = మహారాజా !, అప్రహృష్టమనుష్యా చ = ఆనందము లేని మనుష్యులు కలది, దీననాగతురంగమా = దీన మైన ఏనుగులు గుఱ్ఱములు గలది, ఆర్తస్వరపరిమ్లానా = ఆర్తస్వరముచేత వాడిపోయినది, వినిశ్వసిత నిస్స్వనా = నిట్టూర్పుధ్వనులతో కూడినది, నిరానన్దా = ఆనందము లేనిది, రామప్రవాజనాతురా = రాముని దూరముగా పంపివేయుటచే దుఃఖించుచున్నది ఆయిన, అయోధ్యా = అయోధ్య, పుత్రహీనా = పుత్రుడు దగ్గర లేని, కౌసల్యా

ఇవ = కౌసల్య వలె, మా = నన్ను గూర్చి నాకు), ప్రతిభాతి = కనబడు చున్నది.

తా. మహారాజా! సంతోషము లేని మనుష్యులతో, దీనములైన గజాశ్వము లతో, ఆర్తస్వరముచేత వాడిపోయి, నిట్టూర్పుల ధ్వనులే అంతటను వ్యాపింప, ఆనందశూన్య మై, రాముని ప్రవాసముచేత దుఃఖించుచున్న అయోధ్య, నా దృష్టికి, పుత్రుడు దూరమైన కౌసల్య వలె కనబడుచున్నది. 19, 20

మూ. సూతస్య వచనం శ్రుత్వా వాచా పరమదీనయా,
బాష్పోపహతయా రాజా తం సూతమిదమబ్రవీత్. 21

ప్ర. అ. రాజా = రాజు, సూతస్య = సారథియొక్క, వచనమ్ = వచన మును, శ్రుత్వా = విని, పరమదీనయా = మిక్కిలి దీనము, బాష్పోపహతయా = బాష్పముచే అడ్డుకొనబడినది, అయిన, వాచా = వాక్కుతో, తం సూతమ్ = ఆ సారథిని గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. దశరథమహారాజు సూతుని మాటలు విని, దగ్గుతికచే ఆగిపోవు చున్న మాటలలో దైన్యము ఉట్టిపడ ఆతనితో ఇట్లనెను. 21

మూ. కైకేయ్యా వినియుక్తేన పాపాభిజనభావయా,
మయా న మన్త్రికుశలైర్వృద్ధైః సహ సమర్థితమ్. 22

ప్ర. అ. పాపాభిజనభావయా = దుష్టు లైన బంధుజనులూ, దుష్ట మైన భావమూ కల, కైకేయ్యా = కైకేయిచేత, వినియుక్తేన = ప్రేరేపించబడిన, మయా = నాచేత, మన్త్రికుశలైః = ఆలోచనయందు కుశలు లైన, వృద్ధైః సహ = వృద్ధులతో కూడ, న సమర్థితమ్ = ఆలోచన చేయబడలేదు.

తా. దుష్టు లైన బంధుజనులు, దుష్ట మైన ఆశయము గల కైకేయి ప్రేరేపించగా, నేను ఆలోచనలో నేర్పరు లైన వృద్ధులతో సంప్రతించకుండగా ఈ పని చేసితిని. 22

మూ. న సుహృద్భిర్న చామాత్యైర్మన్త్రయిత్వా చ నైగమైః,
మయాయమర్థః సంమోహాత్ స్త్రీహేతోః సహసా కృతః.

ప్ర. అ. సుహృద్భిః = స్నేహితులతో, న మన్త్రయిత్వా = ఆలోచించకుండగా, అమాత్యైః = మంత్రులతోను, నైగమైః చ = నిగమములకు సంబంధించినవారితోను (పౌరులు లేదా వర్తకుల శ్రేణులకు చెందినవారు), న మన్త్రయిత్వా = ఆలోచించకుండగా, మయా = నాచేత, అయమ్ = ఈ, అర్థః = కార్యము, స్త్రీహేతోః = స్త్రీకొరకై, సహసా = తొందరపాటుతో, కృతః = చేయబడినది.

తా. నే నొక స్త్రీ మాట విని, స్నేహితులతోను, మంత్రులతోను, నైగములతోను ఆలోచించకుండగా, ఈ పని, తొందరపడి చేసితిని. 23

మూ. భవితవ్యతయా నూనమిదం వా వ్యసనం మహత్,
కులస్యాస్య వినాశాయ ప్రాప్తం సూత యదృచ్ఛయా.

ప్ర. అ. సూత = సుమంత్రా ! వా = లేక, ఇదమ్ = ఈ, మహత్ = గొప్ప, వ్యసనమ్ = కష్టము, భవితవ్యతయా = అట్లు కావలసియుండుటచేత, అస్య = ఈ, కులస్య = కులముయొక్క, వినాశాయ = నాశమునకై, యదృచ్ఛయా = దైవవశముచేత, ప్రాప్తమ్=వచ్చినది, నూనమ్=నిశ్చయము.

తా. సుమంత్రా ! ఈ విధముగ కావలసి యుండుటచేతనే ఈ గొప్ప వ్యసనము, ఈ కులము నంతను నశింపచేయుటకై, దైవవశముచేత, వచ్చి పడినది. నిశ్చయము. 24

మూ. సూత యద్యస్తి తే కించిన్మయా తు సుకృతం కృతమ్,
త్వం ప్రాపయాశు మాం రామం ప్రాణాఃసంత్వరయన్తి మామ్

ప్ర. అ. సూత = ఓ సుమంత్రా ! మయా=నాచేత, తే=నీకు, కించిత్=ఏదైన, సుకృతమ్=ఉపకారము, కృతమ్=చేయబడి,అస్తి యది=ఉన్నట్లయితే, త్వమ్ = నీవు, ఆశు = శీఘ్రముగా, మామ్ = నన్ను, రామమ్ = రాముని, ప్రాపయ = పొందించుము. ప్రాణాః = ప్రాణములు, మామ్ = నన్ను, సంత్వరయన్తి = తొందరపెట్టుచున్నవి.

తా. సుమంత్రా: నీకు నే నేమాత్ర మైన ఉపకారము చేసి యున్నట్లయితే,

నన్ను రామునివద్దకు తీసికొని వెళ్లము. నన్ను నా ప్రాణములు తొందర పెట్టు చున్నవి. 25

మూ. యద్యద్యాపి మమైవాజ్ఞా నివర్తయతు రాఘవమ్,
న శక్ష్యామి వినా రామం ముహూర్తమపి జీవితుమ్. 26

ప్ర. అ. అద్యాపి = ఇప్పుడు కూడ, మమ = నాయొక్క, ఆజ్ఞైవ = ఆజ్ఞయే చెల్లినచో, రాఘవమ్ = రాముని, నివర్తయతు = వెనుకకు మరల్చెదవుగాక. రామం వినా = రాముడు లేకుండా, ముహూర్తమపి = క్షణకాల మైనను. జీవితుమ్ = జీవించుటకు, న శక్ష్యామి = సమర్థుడను కాను.

తా. ఇప్పుడు కూడ నా ఆజ్ఞ చెల్లుటకు వీలున్నచో, రాముని వెనుకకు తీసికొని రమ్ము. రాముడు లేకుండ క్షణకాల మైనను జీవింపజాలను. 26

మూ. అథవాపి మహాబాహుర్గతో దూరం భవిష్యతి,
మామేవ రథమారోప్య శీఘ్రం రామాయ దర్శయ. 27

ప్ర. అ. అథవా = లేదా, మహాబాహుః = గొప్ప బాహువులు గల రాముడు, దూరమ్ = దూరముగా, గతః భవిష్యతి = వెళ్లి యుండు నన్నచో, మామేవ = నన్నే, రథమ్ = రథమును, ఆరోప్య = ఎక్కించి, శీఘ్రమ్ = శీఘ్రముగా, రామాయ = రామునకు, దర్శయ = చూపుము.

తా. ఆజానుబాహు డైన రాముడు దూరము వెళ్లిపోవుటచే అతనిని తీసికొనివచ్చుటకు శక్యము కానిచో, నన్నే రథము నెక్కించి తీసికొని వెళ్ళి రాముని చూపుము. 27

మూ. వృత్తదంష్ట్రో మహేష్వాసః క్వాసౌ లక్ష్మణపూర్వజః,
యది జీవామి సాధ్వేనం పశ్యేయం సీతయా సహ. 28

ప్ర. అ. వృత్తదంష్ట్రిః = గుండ్రని దంతములు కలవాడు, మహేష్వాసః = గొప్పధనస్సుకలవాడు అయిన, అసౌ = ఆ, లక్ష్మణపూర్వజః = రాముడు, క్వ = ఎక్కడ? ఏనమ్ = ఈతనిని, సీతయా సహ = సీతతో కూడ, సాధు = బాగుగా, పశ్యేయం యది = చూడ గల్గినచో, జీవామి = జీవింతును.

తా. చంద్రుని దంతములు గలవాడు, గొప్ప ధనుస్సును ధరించినవాడు అయిన ఆ రాముడు ఎక్కడ నున్నాడు? నేను సీతాసమేతు డైన ఆతనిని చూచినయెడలనే జీవించగలను. 28

మూ. లోహితాక్షం మహాబాహుమాముక్త మణికుండలమ్,
రామం యది న పశ్యేయం గమిష్యామి యమక్షయమ్.

ప్ర. అ. లోహితాక్షమ్ = ఎఱ్ఱని నేత్రములు కలవాడు, మహాబాహుమ్ = గొప్ప బాహువులు కలవాడు, ఆముక్తమణికుణ్డలమ్ = ధరింపబడిన మణికుండలములు గలవాడు అయిన, రామమ్ = రాముని, న పశ్యేయం యది = చూడక పోయినచో, యమక్షయమ్ = యమలోకమును గూర్చి, గమిష్యామి = వెళ్లగలను.

తా. ఎఱ్ఱని నేత్రములు కలవాడు, ఆజానుబాహువు, మణికుండలములను ధరించినవాడూ అయిన రాముని చూడకున్నచో నేను మరణింతును. 29

మూ. అతో ను కిం దుఃఖతరం సోఽహమిక్ష్వాకునన్దనమ్,
ఇమామవస్థామాపన్నో నేహ పశ్యామి రాఘవమ్. 30

ప్ర అ. ఇమామ్ = ఈ, అవస్థామ్ = అవస్థను, ఆపన్నః = పొందిన, సః అహమ్ = అట్టి నేను, ఇక్ష్వాకుకులనన్దనమ్ = ఇక్ష్వాకుకులమునకు ఆనందకరుడైన, రాఘవమ్ = రాముని, ఇహ = ఇక్కడ, న పశ్యామి = చూడకున్నాను. అతః = దీనికంటె, దుఃఖతరమ్ = ఎక్కువ దుఃఖము కలిగించునది, కిం ను = ఏమి ఉండును?

తా. ఇట్టి దురవస్థలో నున్న నేను, ఇక్ష్వాకువంశమునకు ఆనందకరుడైన రాముని చూడజాలకున్నా ననగా ఇంతకంటె దుఃఖ మేమి ఉండును? 30

మూ. హా రామ రామానుజ హా హా వైదేహి తపస్విని,
న మాం జానీథ దుఃఖేన మ్రియమాణమనాథవత్. 31

ప్ర. అ. హా రామ = అయ్యో రామా! హా రామానుజ = అయ్యో లక్ష్మణా! తపస్విని = దీనురాల వైన, హా వైదేహి = అయ్యో! సీతా! మామ్ = నన్ను, దుఃఖేన = దుఃఖముతో, అనాథవత్ = నాథు డెవ్వడూ లేనివాడు వలె, మ్రియమాణమ్ = మరణించుచున్నవానినిగా, న జానీథ = ఎరుగరు కదా!

తా. అయ్యో! రామా! అయ్యో! లక్ష్మణా! అయ్యో! దీనురాలవైన సీతా! అనాథుడు వలె నేను మరణించుచున్నా నను విషయము మీకు తెలియదు కదా! 31

మూ. స తేన రాజా దుఃఖేన భృశమర్పితచేతనః,
అవగాఢః సుదుష్పారం శోకసాగరమబ్రవీత్. 32

ప్ర. అ. తేన దుఃఖేన = ఆ దుఃఖముచేత, భృశమ్ = మిక్కిలి, అర్పిత చేతనః = లొంగిపోయిన చిత్తము గల, సః రాజా = ఆ రాజు, సుదుష్పారమ్ = మిక్కిలి దాటశక్యము కాని, శోకసాగరమ్ = శోకసముద్రమును, అవగాఢః = ప్రవేశించినవాడై, అబ్రవీత్ = పలికెను.

తా. ఆ దుఃఖముతో చిత్తము మిక్కిలి దుర్బల మైపోయిన ఆ దశరథుడు ఏ మాత్రము దాట శక్యము కాని శోకసాగరములో మునిగిపోయినవాడై ఇట్లు పలికెను. 32

మూ. రామశోకమహాభోగః సీతావిరహపారగః,
శ్వసితోర్మిమహావర్తో బాష్పఫేనజలావిలః, 33
బాహువిక్షేపమీనౌఘో విక్రన్దితమహాస్వనః.
ప్రకీర్ణకేశశైవాలః కైకేయీబడబాముఖః. 34
మమాశ్రువేగప్రభవః కుబ్జావాక్యమహాగ్రహః,
వరవేలో నృశంసాయా రామప్రవ్రాజనాయతః. 35
యస్మిన్ బత నిమగ్నోఽహం కౌసల్యే రాఘవం వినా,
దుస్తరో జీవతా దేవి మయాయం శోకసాగరః. 36

ప్ర. అ. దేవి = ఓ దేవీ! కౌసల్యే = కౌసల్యా, అహమ్ = నేను, యస్మిన్ = దేనియందు, నిమగ్నః = మునిగిపోయినానో, అసౌ = ఈ, శోకసాగరః = శోకసముద్రము, రామశోకమహాభోగః = రామునికొరకై శోక మనెడు వైశాల్యము గలది. సీతావిరహపారగః = సీతావిరహ మను అవతలి ఒడ్డువరకు వ్యాపించినది. శ్వసితోర్మిమహావర్తః = నిట్టూర్పు లనెడు తరంగములు, పెద్ద సుడులు కలది. బాష్పఫేనజలావిలః = కన్నీళ్లనెడు నురుగుతోను, జలముతోను వ్యాకుల

మూ॥ బాహుపిక్షేపమీనౌఘః = బాహువులు విసరుట అనెడు మీన సమూహము గలది. విక్రన్దితమహాస్వనః = ఏడ్పు లను గొప్ప ధ్వని గలది. ప్రతీర్ణకేశప్లవాలః = చిమ్మబడిన కేశము లనెడు నాచు గలది. కైకేయీ బడబాముఖః = కైకేయి అను బడబాగ్ని కలది. మమ = నాయొక్క, అశ్రువేగ ప్రభవః = కన్నీళ్ల వేగమునకు కారణ మైనది. కుబ్జావాక్యమహాగ్రహః = గూను దాని మాట లనెడు మొసళ్లు కలది. నృశంసాయాః = క్రూరురాలైన కైకేయి యొక్క. వరకేలః = వరములే ఒడ్డు గలది. రామప్రవ్రాజనాయతః = రాముని వనవాసమునకు పంపివేయుటచేత సుదీర్ఘ మైనది. అయమ్ = ఈ, శోకసాగరః = శోకసముద్రము. రాఘవం వినా = రాముడులేకుండగా, మయా = నాచేత, జీవితా = జీవించియుండగా, దుస్తరః = దాటశక్యము కానిది. బత = ఎంత కష్టము!

తా. ఓ కౌసల్యాదేవీ! నేను ఈ శోక మనెడు మహాసముద్రములో మునిగి పోయినాను. రామశోకమే దీని మహావైశాల్యము. సీతావిరహమే దీని ఆవలి ఒడ్డు. కుబ్జామాటలే దీని తరంగములు, మరియు పెద్ద సుడులు. ఇది బాష్పమనెడు నురుగుతోను, జలముతోను వ్యాకులముగా నున్నది. చేతులు కదుపుటయే (కదలు చున్న చేతులే) మీనసమూహము. ఏడ్పులే మహాధ్వని. విరియబోసికొనిన కేశములే నాచు. కైకేయియే బడబాగ్ని. ఇది నా కన్నీళ్ల వేగమునకు కారణ భూతము. దీనిలో గూనుదాని మాటలే పెద్ద పెద్ద మొసళ్లు. క్రూరురా లైన కైకేయి అడిగిన వరములే తీరములు. రాముని దూరముగా పంపివేయుటచే ఇది అతిదీర్ఘ మైనది. రాముడు లేకుండగా, నేను దీనిని సజీవుడనై దాటజాలను. ఎంత కష్టము వచ్చిపడినది! 33-36

మూ॥ అశోభనం బ్యోఽహమిహాద్య రాఘవం
దిదృక్షమాణో న లభే సలక్ష్మణమ్,
ఇతీవ రాజా విలపన్ మహాయశాః
పపాత తూర్ణం శయనే స మూర్ఛితః. 37

ప॥ అ. యః అహమ్ = ఏ నేను, అద్య = ఇప్పుడు, దిదృక్షమాణః = చూడగోరినవాడ నైనను, సలక్ష్మణమ్ = లక్ష్మణునితో కూడిన, రాఘవమ్ = రాముని, ఇహ = ఇక్కడ, న లభే = పొందజాలకున్నానో, అట్టి నా చూడజాల

కుండుట, ఆశోభనమ్ = చాల చెడ్డది. ఇతీవ = ఈ విధముగా, మహాయశాః = గొప్ప కీర్తి గల, సః రాజా = ఆ రాజు, విలపన్ = విలపించుచు, మూర్ఛితః = మూర్ఛితుడై, తూర్ణమ్ = శీఘ్రముగా, శయనే = శయనముమీద, పపాత = పడెను.

తా. "లక్ష్మణసహితు డైన రాముని చూడవలె ననుకోరిక ఉన్నను నే నాతనిని ఇక్కడ చూడజాలకపోవుచున్నాను. ఇది ఏ మాత్రము బాగు లేదు". అని విలపించుచు మహాయశఃశాలి యైన ఆ దశరథుడు మూర్ఛిల్లి, శయనముపై పడిపోయెను. 37

మూ. ఇతి విలపతి పార్థివే ప్రణష్టే
కరుణతరం ద్విగుణం చ రామహేతోః,
వచసమనునిశమ్య తస్య దేవీ
భయమగమత్పునరేవ రామమాతా. 38

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకోనషష్టితమః సర్గః.

ప్ర. అ. పార్థివే = రాజు, రామహేతోః = రామునికొరకై, కరుణతరమ్ = మిక్కిలి దీనముగా, ద్విగుణం చ = రెట్టింపు, విలపతి = విలపించుచు, ప్రణష్టే = మూర్ఛచెందగా, రామమాతా = రాముని తల్లి యైన, దేవీ = కౌసల్య, తస్య = ఆతనియొక్క, వచనమ్ = వచనమును, అనునిశమ్య = విని, పునరేవ = మరల, భయమ్ = భయమును, అగమత్ = పొందెను.

తా. దశరథు డా విధముగ రామునికొరకై అతిదీనముగా, పూర్వము కంటెను రెట్టింపు దుఃఖముతో విలపించుచు మూర్ఛిల్లగా, రాముని తల్లి యైన కౌసల్య, ఆ మాటలు విని చాల భయపడెను. 38

"బాలాసందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో ఏబదితొమ్మిదవసర్గ సమాప్తము.

షష్టితమః సర్గః

[కౌసల్యా విలపించుట. సుమంత్రు డామెను ఓదార్చుట.]

మూ. తతో భూతోపసృష్టేవ వేపమానా పునఃపునః.
ధరణ్యాం గతసత్త్వేవ కౌసల్యా సూతమబ్రవీత్. 1

ప్ర. అ. తతః = అటుపిమ్మట, కౌసల్యా = కౌసల్య, భూతోపసృష్టేవ = భూతముచేత ఆవేశించబడినది వలె, వేపమానా = వణకుచు, గతసత్త్వేవ = తొలగిన చైతన్యము గలది వలె, పునఃపునః = మాటిమాటికిని, ధరణ్యామ్ = భూమిపై దొరలుచు, సూతమ్ = సారథిని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. అపుడు కౌసల్య భూతము ఆవహించినది వలె వణకుచు, స్పృహ తప్పినది వలె నేలపై మాటిమాటికిని దొర్లుచు, సుమంత్రునితో ఇట్లు పలికెను. 1

మూ. నయ మాం యత్ర కాకుత్స్థః సీతా యత్ర చ లక్ష్మణః,
తాన్ వినా క్షణమప్యత్ర జీవితుం నోత్సహే హ్యహమ్.

ప్ర. అ. కాకుత్స్థః = రాముడు, సీతా చ = సీతయు, యత్ర = ఎక్కడ ఉన్నారో, లక్ష్మణః = లక్ష్మణుడు, యత్ర = ఎక్కడ నున్నాడో, తత్ర = అచటికి, మామ్ = నన్ను, నయ = తీసికొని వెళ్లుము. తాన్ వినా = వాళ్లు లేకుండగ, అత్ర = ఇక్కడ, క్షణమపి = క్షణకాల మైనను, జీవితుమ్ = జీవించుటకు, అహమ్ = నేను, న ఉత్సహే = ఉత్సహించను.

తా. సీతారామలక్ష్మణు లెక్కడ ఉన్నారో, నన్ను కూడా అక్కడికే తీసికొని పొమ్ము. వాళ్లను విడచి నేను, ఇక్కడ, క్షణకాల మైనను ఉండుటకు ఇచ్చగింపను. 2

మూ. నివర్తయ రథం శీఘ్రం దణ్డకాన్నయ మామపి,
అథ తాన్నానుగచ్ఛామి గమిష్యామి యమక్షయమ్. 3

ప్ర. అ. రథమ్ = రథమును, శీఘ్రమ్=శీఘ్రముగా, నివర్తయ=వెనుకకు మరల్చుము. మామపి=నన్ను కూడ, దణ్డకాన్ =దండకారణ్యమును గూర్చి, నయ=తీసికొని వెళ్లుము. అథ = అట్లు కాక, తాన్ = వాళ్లను, నాను గచ్ఛామి=అనుసరించి వెళ్లకపోయినచో, యమక్షయమ్=యమలోకమును గూర్చి, గమిష్యామి=వెళ్లగలను.

తా. రథమును శీఘ్రముగా వెనుకకు మరల్చుము. నన్ను కూడ దండకారణ్యమునకు తీసికొని పొమ్ము. వాళ్లను అనుసరించి వెళ్లకపోయినచో నేను యమలోకమునకే పోయెదను. 3

మూ. శోకవేగోపహతయా స వాచా సజ్జమానయా,
ఇదమాశ్వాసయన్ దేవీం సూతః ప్రాఞ్జలిరబ్రవీత్. 4

ప్ర. అ. సః సూతః = ఆ సారథి, బాష్పవేగోపహతయా = బాష్పము యొక్క వేగముచేత కొట్టబడిన, సజ్జమానయా=తొట్రుపడుచున్న, వాచా = వాక్కుతో, దేవీమ్=కౌసల్యాదేవిని, ఆశ్వాసయన్=ఓదార్చుచు, ప్రాఞ్జలిః = కట్టబడిన దోసిలి కలవాడై, ఇదమ్=ఈ వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. సుమంత్రుడు అంజలి ఘటించి నమస్కరించుచు, బాష్పవేగము అడ్డుకొనగా తొట్రుపడుచున్న వాక్కుతో కౌసల్యను ఓదార్చుచు ఇట్లు పలికెను. 4

మూ. త్యజ శోకం చ మోహం చ సంభ్రమం దుఃఖజం తథా,
వ్యవధూయ చ సన్తాపం వనే వత్స్యతి రాఘవః. 5

ప్ర. అ. శోకమ్=శోకమును, మోహం=మోహమును, తథా=మరియు, దుఃఖజమ్=దుఃఖమువలన కలిగిన, సంభ్రమం చ=తొందరను, త్యజ = విడిచిపెట్టుము. రాఘవః=రాముడు, సంతాపమ్=దుఃఖమును, వ్యవధూయ = విడచి, వనే=వనమునందు, వత్స్యతి=నివసించగలడు.

తా. శోకమును, మోహమును, దుఃఖమువలన కలిగిన తొందరపాటును విడిచిపెట్టుము. రాము డే కష్టములును లేకుండ వనములో నివసింపగలడు. 5

మూ. లక్ష్మణశ్చాపి రామస్య పాదౌ పరిచరన్వనే,
ఆరాధయతి ధర్మజ్ఞః పరలోకం జితేన్ద్రియః. 6

ప్ర. అ. ధర్మజ్ఞః = ధర్మము నెరిగిన, లక్ష్మణశ్చాపి = లక్ష్మణుడు కూడ, వనే = వనమునందు, జితేన్ద్రియః = జయింపబడిన ఇంద్రియములుకల వాడై, రామస్య = రామునియొక్క, పాదౌ = పాదములను, పరిచరన్ = సేవించుచు, పరలోకమ్ = పరలోకమును, ఆరాధయతి = సాధించుచున్నాడు.

తా. ధర్మజ్ఞు డైన లక్ష్మణుడు, జితేంద్రియు డై, వనమునందు రాముని పాదసేవ చేయుచు పరలోకమును సాధించుచున్నాడు. 6

మూ. విజనేఽపి వనే సీతా వాసం ప్రాప్య గృహేష్వివ,
విస్రమ్భం లభతేఽభీతా రామే సన్న్యస్తమానసా. 7

ప్ర. అ. సీతా = సీత, విజనే = జనశూన్య మైన, వనేఽపి = వనమునందు గూడ, గృహేష్వివ = గృహమునందు వలె, వాసమ్ = నివాసమును, ప్రాప్య = పొంది, రామే = రామునియందు, సన్న్యస్తమానసా = ఉంచబడిన మనస్సు కలదై, అభీతా = భయపడనిదై, విస్రమ్భమ్ = విశ్వాసమును, లభతే = పొందుచున్నది

తా. సీత వనమునందు, గృహమునందు వలె నివసించుచు, మనస్సును రాముని పైననే నిలపి, భయము లేనిదై, విశ్వాసముతో ఉన్నది. 7

మూ. నాస్యా దైన్యం కృతం కించిత్సుసూక్ష్మమపి లక్ష్యతే,
ఉచితేవ ప్రవాసానాం వైదేహీ ప్రతిభాతి మా. 8

ప్ర. అ. అస్యాః = ఈ సీతకు, సుసూక్ష్మమపి = చాల సూక్ష్మమైనను, దైన్యమ్ = దైన్యము, కించిత్ = కొంచె మైనను, కృతమ్ = చేయబడినది, న లక్ష్యతే = చూడబడుటలేదు. వైదేహీ = సీత, ప్రవాసానామ్ = ప్రవాసములకు, ఉచితేవ = అలవాటుపడినది వలె, మా = నన్ను గూర్చి (నాకు), ప్రతిభాతి = తోచుచున్నది.

తా. సీతలో ఏ మాత్రము కూడ దైన్యము కనబడుటలేదు. ఆమె ఎన్నియో ప్రవాసములకు, ఎప్పటినుండియో అలవాటుపడి నట్లు నాకు కనబడుచున్నది. 8

మూ. నగరోపవనం గత్వా యథా స్మ రమతే పురా,
తథైవ రమతే సీతా నిర్జనేషు వనేష్వపి. 9

ప్ర. అ. సీతా = సీత, పురా = పూర్వము, నగరోపవనమ్ = నగరము నందలి ఉద్యానవనమును గూర్చి, గత్వా = వెళ్ళి, యథా = ఎట్లు, రమతే స్మ = క్రీడించుచుండెడిదో, నిర్జనేషు = నిర్జనము లైన, వనేష్వపి = వనములందు కూడ, తథైవ = అట్లే, రమతే = క్రీడించుచున్నది.

తా. సీత, పూర్వము నగరోద్యానములకు వెళ్ళి అక్కడ ఏ విధముగ క్రీడించుచుండెడిదో, అట్లే నిర్జనము లైన అరణ్యములందు కూడ విహరించు చున్నది. 9

మూ. బాలేవ రమతే సీతాఽబాలచన్ద్రనిభాననా,
రామా రామే హ్యధీనాత్మా విజనేఽపి వనే సతీ. 10

ప్ర. అ. రామా = మనోహరురాలు, రామే = రామునియందు, అధీనాత్మా = అధీన మైన మనస్సుకలది, అబాలచన్ద్రనిభాననా = పూర్ణచంద్రుని వంటి ముఖము కలది అయిన, సీతా = సీత, విజనే = జనశూన్య మైన, వనే = వనమునందు, సతీ అపి = ఉన్నను, బాలేవ = చిన్న బాలిక వలె, రమతే = సుఖముగా క్రీడించుచున్నది.

తా. పూర్తిగా రామునిపై చిత్తము నిలిపిన ఆ పూర్ణచంద్రముఖి యగు సీత, విజన మైన వనములో నివసించుచున్నను, బాలిక వలె విహరించు చున్నది.

మూ. తద్గతం హృదయం హ్యాస్యాస్తదధీనం చ జీవితమ్,
అయోధ్యాపి భవేత్తస్యా రామహీనా తదా వనమ్. 11

ప్ర అ. అస్యాః = ఈమెయొక్క, హృదయమ్ = హృదయము, తద్గతమ్ = ఆ రామునే పొందియున్నది. జీవితం చ = జీవితము కూడ, తదధీనమ్ = ఆతనిపై ఆధారపడియున్నది. అయోధ్యాపి = అయోధ్య కూడ, రామహీనా = రాముడు లేనిది అయినచో, తదా = అప్పుడు, తస్యాః = ఆమెకు, వనమ్ = వనముగా, భవేత్ = అగును.

తా. ఆమె హృదయ మెల్లప్పుడును రామునియందే లగ్న మైనది. ఆమె జీవితము రామునిపై ఆధారపడి యున్నది. రాముడు లేనిచో అయోధ్య కూడ ఆమెకు వనమే అగును. 11

మూ. పరిపృచ్ఛతి వైదేహీ గ్రామాంశ్చ నగరాణి చ.
గతిం దృష్ట్వా నదీనాం చ పాదపాన్వివిధానపి. 12
రామం హి లక్ష్మణం వాపి పృష్ట్వా జానాతి జానకీ,
అయోధ్యాక్రోశమాత్రే తు విహారమివ సంశ్రితా. 13

ప్ర. అ. అయోధ్యాక్రోశమాత్రే=అయోధ్యకు క్రోసు దూరమునం దున్న, విహారమ్ = ఉద్యానవనమును, సంశ్రితా ఇవ = ఆశ్రయించి ఉన్నది వలె, వైదేహీ = సీత, గ్రామాంశ్చ = గ్రామములను, నగరాణి చ = నగరములను, నదీనామ్ = నదులయొక్క, గతిం చ = గమనమును, వివిధాన్=అనేకవిధము లైన, పాదపానపి = వృక్షములను, దృష్ట్వా=చూచి, రామమ్ = రాముని, పరిపృచ్ఛతి = ప్రశ్నించును. లక్ష్మణం వాపి = లక్ష్మణునైనా, పృష్ట్వా = ప్రశ్నించి, జానాతి = వాటిని గూర్చి తెలుసుకొనుచున్నది.

తా. సీత, వనములో నున్నను, అయోధ్యకు క్రోసు దూరమునం దున్న ఉద్యానవనములో ఉన్నట్లు ప్రవర్తించుచు, తనకు కనబడిన గ్రామములు, నగరములు, నదీప్రవాహములు, వివిధవృక్షములు మొదలగు వాటిని గూర్చి రాముని గాని, లక్ష్మణుని గాని ప్రశ్నించి తెలుసుకొనుచున్నది. 12, 13.

మూ. ఇదమేవ స్మరామ్యస్యాః సహసైవోపజల్పితమ్,
కైకేయీసంశ్రితం వాక్యం నేదానీం ప్రతిభాతి మా. 14

ప్ర. అ. అస్యాః = ఈమెయొక్క. ఇదమేవ = దీనిని మాత్రమే, స్మరామి = స్మరించుచున్నాను. సహసైవ = తొందరగా, ఉపజల్పితమ్=పలకబడిన, కైకేయీసంశ్రితమ్ = కైకేయిని గూర్చిన, వాక్యమ్ = వాక్యము, ఇదానీమ్ = ఇప్పుడు, మా = నన్ను గూర్చి (నాకు), న ప్రతిభాతి = స్ఫురించుటలేదు.

తా. సీతకు సంబంధించి ఈ విషయము మాత్రమే నాకు జ్ఞప్తిలో ఉన్నది. కైకేయినిగూర్చి ఆమె తొందరగా ఏమో అన్నది గాని, అది నాకు ఇప్పుడు గుర్తు లేదు. 14

మూ. ధ్వంసయిత్వా తు తద్వాక్యం ప్రమాదాత్పర్యుపస్థితమ్,
హ్లాదనం వచనం సూతో దేవ్యా మధురమబ్రవీత్. 15

ప్ర. అ. సూతః = సారథి, ప్రమాదాత్ = పొరబాటువలన, పర్యుపస్థితమ్ = (నాలుకచివరకు) వచ్చిన, తద్వాక్యమ్ = కైకేయిని గూర్చి సీత అన్న మాటను, ధ్వంసయిత్వా = కప్పిపుచ్చి, దేవ్యాః = కౌసల్యకు, హ్లాదనమ్ = ఆనందము కలిగించు, మధురమ్ = మధుర మైన, వచనమ్ = వచనమును, అబ్రవీత్ = పలికెను.

తా. ఈ విధముగా నాలుక చివరకు వచ్చిన, కైకేయిని గూర్చి సీత అన్న మాటలను కప్పిపుచ్చి, సుమంత్రుడు, కౌసల్యకు ఆనందమును కలిగించు, మధుర మైన వాక్యము పలికెను.

వి. సుమంత్రుడు సీతకు సంబంధించిన విషయములు చెప్పుచుండగా, ఆమె కైకేయిని గూర్చి అన్న పరుషవాక్యములు కూడ నాలుకచివరకు వచ్చినవి. ఆ మాటలు కూడ చెప్పినచో కౌసల్యాదులకు ఇంకను దుఃఖము కలుగు నని అతడు వెంటనే గ్రహించి, మాట మార్చివేసి. "కైకేయిని గూర్చి కూడ సీత ఏమేమియో అన్నది కాని, తొందరగా చెప్పుటచే అది నా కిపుడు గుర్తు లేదు" అని ఆ ప్రసంగము దాటవేసి, కౌసల్యకు ఆనందము కలిగించు విషయము చెప్పె నని భావము. 15

మూ. అధ్వనా వాతవేగేన సంభ్రమేణాతపేన చ,
న విగచ్ఛతి వైదేహ్యాశ్చన్ద్రాంశుసదృశా ప్రభా. 16

ప్ర. అ. వైదేహ్యాః = సీతయొక్క, చన్ద్రాంశుసదృశా = చంద్రుని కిరణములతో, సమాన మైన, ప్రభా = కాంతి, అధ్వనా = మార్గమునందు ప్రయాణము చేయుటచేత గాని, వాతవేగేన = వాయువేగముచేత గాని, సంభ్రమేణ = కంగారుపడుటచేత గాని, ఆతపేన చ = ఎండచేత గాని, న విగచ్ఛతి = తొలగుటలేదు.

తా. ప్రయాణముచేత గాని, వాయువేగముచేత గాని, కంగారుపడుటచేత గాని, ఎండచేత గాని, చంద్రకిరణములతో సమాన మైన సీత శరీరకాంతి ఏ మాత్రము వాడిపోవుటలేదు. 16

మూ. సదృశం శతపత్రస్య పూర్ణచన్ద్రోపమప్రభమ్,
వదనం తద్వదాన్యాయా వైదేహ్యా న వికమ్పతే. 17

ప్ర. అ. వదాన్యాయాః=ఉదారస్వభావము గల, వైదేహ్యాః=సీతయొక్క, శతపత్రస్య = పద్మమునకు (తో), సదృశమ్ = సమాన మైనదీ, పూర్ణచన్ద్రోపమ ప్రభమ్=పూర్ణచంద్రునితో సమాన మైన కాంతి కలదీ, అయిన, తత్ వదనమ్= ఆ ముఖము, న వికమ్పతే=చలించుట లేదు.

తా. పద్మముతో సమానమూ, పూర్ణచంద్రునివంటి కాంతి గలదీ అయిన, ఉదారస్వభావురా లగు ఆ సీత ముఖము ఏ మాత్రము వసివాడలేదు. 17

మూ. అలక్తరసరక్తాభావలక్తరసవర్జితౌ,
తదాప్యపి చరణౌ తస్యాః పద్మకోశసమప్రభౌ. 18

ప్ర. అ. అలక్తరసరక్తాభౌ = లత్తుక రసము వలె ఎఱ్ఱని కాంతి కలవీ, అలక్తరసవర్జితౌ = అలక్తరసము లేనివి అయిన, తస్యాః = ఆమెయొక్క, చరణౌ = పాదములు, అద్యాపి = ఇప్పుడును, పద్మకోశసమప్రభౌ = పద్మకోశ ములతో సమాన మైన కాంతి కలవి.

తా. ఆమె పాదములకు లత్తుక (పారాయణ) వ్రాసుకొనకపోయినను అవి లత్తుక వలె ఎఱ్ఱగా నుండి, ఇప్పుడు కూడ, పద్మపు మొగ్గల వంటి కాంతితో ప్రకాశించుచున్నవి. 18

మూ. నూపురోద్ఘుష్టహేలేవ ఖేలం గచ్ఛతి భామినీ,
ఇదానీమపి వైదేహీ తద్రాగాన్న్యస్తభూషణా. 19

ప్ర. అ. భామినీ = సీత, నూపురోద్ఘుష్టహేలేవ = నూపురములచే ఘోషించబడుచున్న విలాసములు కలది వలె, ఖేలమ్ = ఆడుకొనుచున్నట్లు, గచ్ఛతి = నడచుచున్నది. వైదేహీ = సీత, ఇదానీమపి = ఇప్పుడు కూడ, తద్రాగాత్ = రామునియందు అనురాగమువలన, న్యస్తభూషణా = ధరించబడిన అలంకారములు కలది.

తా. సీత ఆడుకొనుచున్నట్లు నడచుచుండగా ఆమె కాలి నూపురములు, ఆమె విలాసమును మోషించుచున్నట్లున్నవి. సీత ఇప్పుడు, రామునకు ఆనందమును కలిగించుటకై భూషణములు ధరించి ఉన్నది. 19

మూ. గజం వా వీక్ష్య సింహం వా వ్యాఘ్రం వా వనమాశ్రితా,
నాహారయతి సంత్రాసం బాహూ రామస్య సంశ్రితా. 20

ప్ర. అ. వనమ్=వనమును, ఆశ్రితా=ఆశ్రయించిన ఆ సీత, రామస్య=రామునియొక్క, బాహూ = బాహువులను, సంశ్రితా = ఆశ్రయించినదై, గజం వా = గజమును గాని, సింహం వా = సింహమును కాని, వ్యాఘ్రం వా= పులిని గాని, వీక్ష్య = చూచి, సంత్రాసమ్ = భయమును, నాహారయతి = చెందుటలేదు.

తా. వనములో ఉన్న ఆ సీత, రాముని బాహుబలముచే రక్షింపబడుచు ఏనుగును గాని, సింహమును గాని, వ్యాఘ్రమును గాని చూచి కూడ భయపడుటలేదు. 20

మూ. న శోచ్యాస్తే న చాత్మానః శోచ్యో నాపి జనాధిపః,
ఇదం హి చరితం లోకే ప్రతిష్ఠాస్యతి శాశ్వతమ్. 21

ప్ర. అ. తే = వారు, న శోచ్యాః = విచారింపతగనివారు. ఆత్మానః చ= మనము కూడ, న=దుఃఖించతగినవారము కాదు. జనాధిపః అపి=రాజు కూడ, న=విచారింపదగినవాడు కాదు. ఇదమ్=ఈ, చరితమ్=చరిత్ర, లోకే=లోకము నందు, శాశ్వతమ్ = స్థిరముగా, ప్రతిష్ఠాస్యతి = ఉండగలదు.

తా. వారిని గూర్చి గాని, మనలను గూర్చి గాని, మహారాజును గూర్చి గాని విచారించవలసిన పని లేదు. ఈ చరిత్ర లోకమునందు స్థిరముగా నిలచి ఉండగలదు. 21

మూ. విధూయ శోకం పరిహృష్టమానసాః
మహర్షియాతే పథి సువ్యవస్థితాః,
వనే రతా వన్యఫలాశనాః పితుః
శుభాం ప్రతిజ్ఞాం పరిపాలయన్తి తే. 22

ప్ర. ఆ. తే = వారు, శోకమ్ = శోకమును, విధూయ = విడిచి, పరి హృష్టమానసాః = సంతోషించిన మనస్సులు కలవారై, మహర్షియాతే = మహర్షులచేత అనుసరించబడిన, పథి = మార్గమునందు, సువ్యవస్థితాః = చక్కగా నిలచిన వారై, వనే = వనమునందు, రతాః = ఆసక్తి కలవారై, వన్యఫలాశనాః = వనములందలి ఫలములను భుజించుచున్నవా రై, పితుః = తండ్రియొక్క, శుభామ్ = శుభ మైన, ప్రతిజ్ఞామ్ = ప్రతిజ్ఞను, పరిపాలయన్తి = పాలించుచున్నారు.

తా. ఆ సీతారామలక్ష్మణులు శోకమును విడచి, సంతోషముతో గూడిన మనస్సులతో, మహర్షులు నడచిన మార్గమునందు స్థిరముగా ఉన్నవారై, వనములో ఆనందించుచు, అక్కడ లభించు ఫలములను భుజించుచు, తండ్రి యొక్క శుభ మైన ప్రతిజ్ఞను పాలించుచున్నారు. 22

మూ. తథాపి సూతేన సుయుక్త వాదినా
నివార్యమాణా సుతశోకకర్శితా,
న చైవ దేవీ విరరామ కూజితాత్
ప్రియేతి పుత్రేతి చ రాఘవేతి చ. 23

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
షష్టితమః సర్గః.

ప్ర. అ. సుయుక్తవాదినా = చాల యుక్తముగా మాటలాడుచున్న, సూతేన = సుమంత్రునిచేత, తథా = ఆ విధముగా, నివార్యమాణాపి = నివారింపబడు చున్నను దేవీ = కౌసల్య, సుతశోకకర్శితా = పుత్రశోకముచే కృశించినదై, ప్రియేతి = ప్రియుడా అని, పుత్రేతి = పుత్రుడా అని, రాఘవేతి చ = రామా అని, కూజితాత్ = అరచుటనుండి, న చైవ విరరామ = విరమించనే లేదు.

తా. యుక్తముగా పలుకుచున్న సుమంత్రు డీ విధముగా నివారించు చున్నను కౌసల్య పుత్రశోకముచే పీడితురాలై "ప్రియపుత్రా రామా!" అని అర చుట మానలేదు.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో అరువదవ సర్గ సమాప్తము

ఏకషష్టితమః సర్గః

[కౌసల్యా విలపించుచు దశరథుని నిందించుట]

మూ. వనం గతే ధర్మవరే రామే రమయతాం వరే,
కౌసల్యా రుదతీ స్వార్తా భర్తారమిద మబ్రవీత్. 1

ప్ర. అ. ధర్మవరే = ధర్మముచేత శ్రేష్ఠుడు, రమయతామ్ = ఆనందింప చేయువారిలో, వరే = శ్రేష్ఠుడు అయిన, రామే = రాముడు, వనమ్ = వనమును గూర్చి, గతే = వెళ్లినవా డగుచుండగా, కౌసల్యా = కౌసల్య, స్వార్తా = మిక్కిలి దుఃఖితురాలై, రుదతీ = ఏడ్చుచు, భర్తారమ్ = భర్తను గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. ధర్మము ఆచరించుటలో శ్రేష్ఠుడు, ఆనందము కలిగించువారిలో అగ్రగణ్యుడూ అయిన రాముడు అరణ్యమునకు వెళ్ళిన పిదప కౌసల్య చాలా దుఃఖించుచు, ఏడ్చుచు భర్తతో ఇట్లు పలికెను.

మూ. యద్యపి త్రిషు లోకేషు ప్రథితం తే మహద్యశః,
సానుక్రోశో వదాన్యశ్చ ప్రియవాదీ చ రాఘవః. 2

ప్ర. అ. రాఘవః = దశరథుడు, సానుక్రోశః = జాలి కలవాడు, వదాన్యశ్చ = ఔదార్యవంతుడు, ప్రియవాదీ చ = ప్రియముగా మాటలాడువాడు, అని, తే = నీయొక్క, మహత్ = గొప్ప, యశః = కీర్తి, త్రిషు = మూడు, లోకేషు = లోకములందు, ప్రథితం యద్యపి = ప్రసిద్ధమైతే కావచ్చును.

తా. "దశరథుడు దయాశీలుడు, ఉదారస్వభావము కలవాడు; ప్రియముగా మాటలాడువాడు" అని నీకు మూడు లోకములందును గొప్ప కీర్తి ఉండిన ఉండ వచ్చును.

వి. ఈ శ్లోకం 'యద్యపి' తో ప్రారంభమై అర్థము అసంపూర్ణంగా

ఉండుటచేత వ్యాఖ్యాతలు-"తథాపి అతిశయితాపయశస్కరం కృత్యం కృతమ్" అను పదాలు అధ్యాహారముగా గ్రహించి -"అయినను కీర్తికంటె అధిక మైన అపకీర్తిని కలిగించు పని చేయబడినది" అని అర్థము చెప్పినారు. ఇన్ని పదములు అధ్యాహారముగా తీసికొనుట అంత యుక్త మని తోచదు. అందుచేత "నీ కింత కీర్తి ఉన్నను రామాదులు అరణ్యంలో దుఃఖమును ఎట్లు సహింతురు" అని ఉత్తర శ్లోకముతో సమన్వయము చేసి అర్థము చెప్పినాము. ప్రాచ్యపాఠము గ్రహించినచో ఇంకను బాగుండును.

"యదిదం త్రిషు లోకేషు ప్రథితం తే మహద్యశః,
పుత్రప్రవ్రాజనాత్ తత్తే ప్రనష్టమివ లక్షయే"

అని అందలి శ్లోకము (61-3). "మూడు లోకములలో ప్రసిద్ధ మైన నీ కీర్తి అంతయు కుమారుని పంపివేయుటచే నశించిన దని తలచెదను" అని దాని భావము.

2

మూ. కథం నరవరశ్రేష్ఠ పుత్రౌ తౌ సహ సీతయా
దుఃఖితౌ సుఖసంవృద్ధౌ వనే దుఃఖం సహిష్యతః. 3

ప్ర. అ. నరవరశ్రేష్ఠ = నరవరులలో శ్రేష్ఠుడా! సుఖసంవృద్ధౌ = సుఖముగా పెరిగిన, తౌ పుత్రౌ = ఆ పుత్రు లిద్దరును, సీతయా సహ = సీతతో కూడ, దుఃఖితౌ = దుఃఖించుచు, వనే = వనమునందు, దుఃఖమ్ = దుఃఖమును, కథమ్ = ఎట్లు, సహిష్యతః = సహింపగలరు?

తా. (నీ కెంత కీర్తి ఉన్నను), రాజులలో శ్రేష్ఠుడ వైనవాడా! చిన్న తనమునుండియు సుఖముగా పెరిగిన, సీతాసహితు లైన నీ కుమారు లిరువురును దుఃఖించుచు, వనములో క్లేశములను ఎట్లు సహించగలరు? 3

మూ. సా నూనం తరుణీ శ్యామా సుకుమారీ సుఖోచితా,
కథమున్ణం చ శీతం చ మైథిలీ ప్రసహిష్యతే. 4

ప్ర. అ. తరుణీ = యువతీ, శ్యామా = యౌవనమధ్యమునం దున్నదీ, సుకుమారీ = సుకుమారురాలూ, సుఖోచితా = సుఖమునకు ఆలవాటుపడినదీ

అయిన, సా మైథిలీ = ఆ సీత, ఉష్ణం చ = వేడిని, శీతం చ = శీతమును, నూనమ్ = సత్యముగా, కథమ్ = ఎట్లు, ప్రసహిష్యతే = సహించగలదు?

తా. సుకుమారి, సుఖములకు ఆలవాటుపడినదీ అయిన ఆ సీత యౌవనమధ్యమునం దున్నది. అట్టి ఆ తరుణి శీతోష్ణములను ఎట్లు సహింప గలదు? 4

మూ. భుక్త్వాశనం విశాలాక్షీ సూపదంశాన్వితం శుభమ్,
వన్యం నైవారమాహారం కథం సీతోపభోక్ష్యతే. 5

ప్ర. ఆ. విశాలాక్షీ = విశాల మైన నేత్రములు గల, సీతా = సీత, సూపదంశాన్వితమ్ = సూపములతోను నంజులతోను కూడిన, శుభమ్ = మంచి, అశనమ్ = ఆహారమును, భుక్త్వా = భుజించి, వన్యమ్ = వనమునకు సంబంధించిన, నైవారమ్ = నెవరుధాన్యముతో చేసిన, ఆహారమ్ = ఆహారమును, కథమ్ = ఎట్లు, ఉపభోక్ష్యతే = తినగలదు?

తా. ఇంత వరకును, సూపములతోను, ఉపదంశములతోను కూడిన మంచి ఆహారమును భుజించుచున్న విశాలాక్షి యైన సీత, అరణ్యములో లభించు నెవరు ధాన్యముతో చేసిన ఆహారమును ఎట్లు తినగలదు? 5

మూ. గీతవాద్రనిర్ఘోషం శ్రుత్వా శుభమనిన్దితా,
కథం క్రవ్యాదసింహానాం శబ్దం శ్రోష్యత్యశోభనమ్. 6

ప్ర. ఆ. అనిన్దితా = నిందింపబడని ఆ సీత, శుభమ్ = మంగళకర మైన, గీతవాద్రనిర్ఘోషమ్ = గీతములయొక్క, వాద్యములయొక్క ధ్వనిని, శ్రుత్వా = విని, అశోభనమ్ = చెడ్డ దైన, క్రవ్యాదసింహానామ్ = క్రూరజంతువులయొక్క, సింహములయొక్క, శబ్దమ్ = శబ్దమును, కథమ్ = ఎట్లు, శ్రోష్యతి = వినగలదు?

తా. మంగళకర మైన గీతవాద్యధ్వనులను వినుటకు అలవాటుపడిన, అనిందిత యగు ఆ జానకి, అరణ్యములో సింహాదిక్రూరమృగముల భయంకర ధ్వనిని ఎట్లు వినగలదు? 6

మూ. మహేన్ద్రధ్వజసంకాశః క్వ ను శేతే మహాభుజః,
భుజం పరిఘసంకాశముపధాయ మహాబలః. 7

ప్ర. అ. మహేన్ద్రధ్వజసంకాశః = మహేంద్రధ్వజముతో సమానుడు, మహాభుజః = గొప్ప బాహువులు కలవాడు, మహాబలః = గొప్ప బలము కలవాడు అయిన రాముడు, పరిఘసంకాశమ్ = పరిఘతో సమానమైన, భుజమ్ = భుజమును, ఉపధాయ = తలగడగ ఉంచుకొని, క్వ = ఎక్కడ, శేతే ను = శయనించు చున్నాడో కదా!

తా. ఇంద్రధ్వజము వలె ఉన్నత మైన వాడు, గొప్ప భుజములు కలవాడు, మహాబలశాలి అయిన రాముడు పరిఘ వంటి బాహుపును తలగడగా పెట్టుకొని ఎక్కడ శయనించుచున్నాడో కదా! 7

మూ. పద్మవర్ణం సుకేశాన్తం పద్మనిశ్శ్వాసముత్తమమ్,
కదా ద్రక్ష్యామి రామస్య వదనం పుష్కరేక్షణమ్. 8

ప్ర. అ. పద్మవర్ణమ్ = పద్మమువంటి వర్ణము కలది, సుకేశాన్తమ్ = చక్కని కేశాగ్రములు కలది, పద్మనిశ్శ్వాసమ్ = పద్మము వంటి శ్వాసకలదీ, పుష్కరేక్షణమ్ = పద్మముల వంటి నేత్రములు కలదీ, ఉత్తమమ్ = ఉత్తమమూ అయిన, రామస్య = రామునియొక్క, వదనమ్ = ముఖమును, కదా = ఎప్పుడు, ద్రక్ష్యామి = చూడగలనో.

తా. పద్మము వంటి వర్ణము, అంద మైన కేశాగ్రములు, పద్మగంధము వంటి గంధము గల శ్వాస, పద్మములవంటి నేత్రములూ కల ఉత్తమ మైన రాముని ముఖమును మరల ఎప్పుడు చూచెదనో! 8

మూ. వజ్రసారమయం నూనం హృదయం మే న సంశయః,
అపశ్యన్త్యా న తం యద్వై ఫలతీదం సహస్రధా. 9

ప్ర. అ. మే హృదయమ్ = నా హృదయము, వజ్రసారమయమ్ = వజ్రము నందలి సారముతో చేయబడినది. నూనమ్ = నిశ్చయము. సంశయః = సంశయము, న = లేదు. యత్ = ఏ కారణమువలన, తమ్ = రాముని, అప

శ్వన్యాః = చూడని నాయొక్క, ఇదమ్ = ఈ హృదయము, సహస్రధా = వేయి ముక్కలుగా, న ఫలతి వై = బ్రద్దలగుటలేదు.

తా. ఆ రాముని చూడకున్నను నా హృదయము, వేయిముక్కలుగా బ్రద్దలగుట లేదు. నిజముగా ఇది వజ్రములో ఉండు సారముతో చేయబడినది. సందేహము లేదు. 9

మూ. యత్త్వయా కరుణం కర్మ వ్యపోహ్య మమ బాన్ధవాః,
నిరస్తాః పరిధావన్తి సుఖార్హాః కృపణా వనే. 10

ప్ర. అ. త్వయా = నీచేత, కరుణమ్ = కరుణతో కూడిన, కర్మ = కర్మను, వ్యపోహ్య = విడచి, సుఖార్హాః = సుఖమునకు తగిన, మమ బాన్ధవాః = నా బంధువులు, నిరస్తాః = దూరముచేయబడినవారై, కృపణాః = దీనులై, వనే = వనమునందు, యత్ = ఏకారణమువలన, పరిధావన్తి = తిరుగాడుచున్నారో.

తా. నీవు కరుణావిహీనుడ వై, సుఖము ననుభవించుటకు తగిన నా కుమారుడు మొదలగువారిని దూరముగా పంపివేయగా, వారు దీనులై వనములో తిరుగాడుచున్నను నా హృదయము బ్రద్దలుకాకున్నది. 10

మూ. యది పఞ్చదశే వర్షే రాఘవః పునరేష్యతి,
జహ్యాద్రాజ్యం చ కోశం చ భరతో నోపలక్ష్యతే. 11

ప్ర. అ. రాఘవః = రాముడు, పఞ్చదశే వర్షే = పదునైదవ సంవత్సరమున, పునః = తిరిగి, ఏష్యతి యది = వచ్చినట్లైతే, భరతః = భరతుడు, రాజ్యం చ = రాజ్యమును, కోశం చ = కోశమును, జహ్యాత్ = విడిచిపెట్టును అని, నోపలక్ష్యతే = ఊహింపబడదు.

తా. రాముడు పదునైదవ సంవత్సరమునందు తిరిగి వచ్చినను భరతుడు రాజ్యమును, కోశమును విడచి, రామునకు అప్పచెప్పు నని ఊహింప జాలము. 11

మూ. భోజయన్తి కిల శ్రాద్ధే కేచిత్స్వానేవ బాన్ధవాన్,
తతః పశ్చాత్సమీక్షన్తే కృతకార్యా ద్విజర్షభాన్. 12

ప్ర. అ. కేచిత్ = కొందరు, శ్రాద్ధే = శ్రాద్ధమునందు, స్వాన్ = తమ, జ్ఞాన్బాన్ధవానేవ = బంధువులనే, భోజయన్తి కిల = భుజింపచేయుదురట. కృత కార్యాః = పూర్తిచేయబడిన శ్రాద్ధకృత్యము కలవారై, తతః పశ్చాత్ = ఆటు పిమ్మట, ద్విజర్షభాన్ = బ్రాహ్మణశ్రేష్ఠులను, సమీక్షన్తే = భోజనార్థమై చూచెదరు.

తా. కొందరు శ్రాద్ధమునందు తమ బంధువులకే ముందుగా భోజనము పెట్టి ఆటు పిమ్మట బ్రాహ్మణోత్తములను ఇష్టపంక్తికి ఆహ్వానింతు రట. 12.

మూ. తత్ర యే గుణవన్తశ్చ విద్వాంసశ్చ ద్విజాతయః,
న పశ్చాత్తే ఽభిమన్యన్తే సుధామపి సురోపమాః. 13

ప్ర. అ. తత్ర = అక్కడ, యే = ఏ, గుణవన్తశ్చ = గుణవంతులూ, విద్వాంసశ్చ = విద్వాంసులూ, సురోపమాః = దేవతలతో సమానులూ ఐన, ద్విజాతయః = బ్రాహ్మణు లుందురో, తే = వారు, పశ్చాత్ = ఇతరుల భోజనానంతరము, సుధామపి = అమృతమును కూడ, న అభిమన్యన్తే = అంగీకరించరు.

తా. ఆ విధముగ ఆహూతు లైనవారిలో గుణవంతులు, విద్వాంసులు, దేవతాసదృశులు ఆయిన బ్రాహ్మణులు, ఇతరులు భోజనము చేసిన తరువాత, తమకు అమృతము పెట్టినను స్వీకరింపరు. 13

మూ. బ్రాహ్మణేష్వపి తృప్తేషు పశ్చాద్భోక్తుం ద్విజర్షభాః,
నాభ్యుపైతుమలం ప్రాజ్ఞాః శృఙ్గచ్ఛేదమివర్షభాః. 14

ప్ర. అ. తృప్తేషు = తృప్తి చెందినవారు, బ్రాహ్మణేష్వపి = బ్రాహ్మణులే అయినను, ప్రాజ్ఞాః = బుద్ధిమంతు లైన, ద్విజర్షభాః = బ్రాహ్మణశ్రేష్ఠులు, ఋషభాః = వృషభములు, శృఙ్గచ్ఛేదమివ = శృంగముల చేదమును వలె, పశ్చాత్ = పిదప, భోక్తుమ్ = భుజించుటకు, అభ్యుపైతుమ్ = అంగీకరించుటకు, నాలమ్ = సమర్థులు కారు.

తా. తమకంటె ముందు భుజించినవారు బ్రాహ్మణులే యైనను, బుద్ధిమంతు లైన బ్రాహ్మణులు, వృషభములు తమ కొమ్ములను చేదించుటకు ఎట్లు అంగీకరింపవో, అట్లు ఇతరులు భుజించిన పిదప భుజించుటకు అంగీకరింపజాలరు. 14

మూ. ఏవం కనీయసా భ్రాత్రా భుక్తం రాజ్యం విశాంపతే,
భ్రాతా జ్యేష్ఠో వరిష్ఠశ్చ కిమర్థం నావమంస్యతే. 15

ప్ర. అ. విశాంపతే = ఓ రాజా! ఏవమ్ = ఈ విధముగనే, జ్యేష్ఠః = జ్యేష్ఠుడు, వరిష్ఠశ్చ = శ్రేష్ఠుడూ అయిన, భ్రాతా = సోదరుడు, కనీయసా = చిన్న, భ్రాత్రా = సోదరునిచేత, భుక్తమ్ = అనుభవింపబడిన, రాజ్యమ్ = రాజ్యమును, కిమర్థమ్ = ఎందుకు, నావమంస్యతే = అవమానించడు ?

తా. మహారాజా ! జ్యేష్ఠుడు, శ్రేష్ఠుడు అయిన సోదరుడు, తమ్ముడు అనుభవించిన రాజ్యమును, ఆ విధముగనే నిరాకరింపకుండునా ? 15

మూ. న పరేణాశితం భక్ష్యం వ్యాఘ్రః ఖాదితుమిచ్ఛతి,
ఏవమేవ నరవ్యాఘ్రః పరలీఢం న మన్యతే. 16

ప్ర. అ. వ్యాఘ్రః = పెద్దపులి, పరేణ = మరియొక మృగముచేత, అశితమ్ = తినబడిన, భక్ష్యమ్ = ఆహారమును, ఖాదితుమ్ = తినుటకు, నేచ్ఛతి = కోరదు. ఏవమేవ = ఇట్లే, నరవ్యాఘ్రః = పురుషశ్రేష్ఠుడు, పరలీఢమ్ = ఇతరునిచే ఆస్వాదింపబడినదానిని, నమన్యతే = అంగీకరించడు.

తా. మరియొక మృగము ముట్టిన ఆహారమును పెద్దపులి తినదు. అట్లే పురుషశ్రేష్ఠుడైన రాముడు, ఇతరులనుభవించిన రాజ్యమును, అంగీకరించడు. 16

మూ. హవిరాజ్యం పురోడాశాః కుశా యూపాశ్చ ఖాదిరాః,
నైతాని యాతయామాని కుర్వన్తి పునరధ్వరే. 17

ప్ర. అ. హవిః = హవిస్సు, ఆజ్యమ్ = ఆజ్యము, పురోడాశాః = పురోడాశములు, కుశాః = కుశలు, ఖాదిరాః = ఖదిరవృక్షదారువుతో చేసిన, యూపాశ్చ = యూపస్తంభములు, యాతయామాని = ఒక పర్యాయము ఉపయోగించబడిన, ఏతాని = వీటిని, అధ్వరే = యజ్ఞమునందు, పునః = మరల, న కుర్వన్తి = ఉపయోగించరు.

తా. హవిస్సు, నెయ్యి, పురోడాశములు, కుశలు, ఖాదిరయూపస్తంభములు—వీటిని ఒక పర్యాయము ఉపయోగించిన వాటిని, మరల యజ్ఞములో ఉపయోగించరు. 17

మూ. తథాహ్యేత్తమిదం రాజ్యం హృతసారాం సురామివ,
నాభిమన్తుమలం రామో నష్టసోమ మివాధ్వరమ్. 18

ప్ర. అ. తథా = అట్లే, రామః = రాముడు, ఆత్తమ్ = ఇతరులచే గ్రహింపబడిన, ఇదం రాజ్యమ్ = ఈ రాజ్యమును, హృతసారామ్ = హరింపబడిన సారము గల, సురామివ = సురను వలె, నష్టసోమమ్ = నష్ట మైన సోమలత గల, అధ్వరమివ = యజ్ఞమును వలె, ఆభిమన్తుమ్ = అంగీకరించుటకు, నాలమ్ = సమర్థుడు కాజాలడు.

తా. అట్లే, రాముడు, ఇతరు లనుభవించిన రాజ్యమును, సారము తీసివేసిన సురను వలె, నష్ట మైన సోమలత గల యజ్ఞమును వలె అంగీకరింప జాలడు. 18

మూ. న చేమాం ధర్షణాం రామః సంగచ్ఛేదత్యమర్షణః,
దారయేన్మన్దరమపి స హి క్రుద్ధః శితైః శరైః. 19

ప్ర. అ. అత్యమర్షణః = మిక్కిలి ఆత్మాభిమానము గల, రామః = రాముడు, ఇమామ్ = ఈ, ధర్షణామ్ = అవమానమును, న సంగచ్ఛేత్ = పొందడు. క్రుద్ధః = కోపించిన. సః = అతడు, శితైః = వాడి యైన, శరైః = శరములచేత, మన్దరమపి = మందరపర్వతమును గూడ, దారయేత్ హి = చీల్చివేయును గదా.

తా. చాల ఆత్మాభిమానము కల రాముడు ఈ అవమానమును సహించడు. అతడు కోపించినచో, తీక్ష్ణ మైన శరములతో మందరపర్వతమును కూడా చీల్చి వేయగలడు. 19

మూ. త్వాం తు నోత్సహతే హన్తుం మహాత్మా పితృగౌరవాత్,
ససోమార్కగ్రహగణం నభస్తారావిచిత్రితమ్. 20
పాతయేద్యో దివం క్రుద్ధః స త్వాం న వ్యతివర్తతే,
ప్రక్షోభయేద్దారయేద్వా మహీం శైలశతాచితామ్. 21

ప్ర. అ. తు = కాని, మహాత్మా = మహాత్ముడైన ఆ రాముడు. పితృ గౌరవాత్ = తండ్రి అను గౌరవమువలన, త్వామ్ = నిన్ను, హన్తుమ్ = చంపుటకు, నోత్సహతే = ఉత్సాహము చూపడు. క్రుద్ధః = కోపగించిన, యః =

ఏ రాముడు, ససోమార్కగ్రహగణమ్ = చంద్రసూర్యులతోను, గ్రహసముదాయ
ముతోను కూడిన, తారావిచిత్రితమ్ = నక్షత్రములతో చిత్రముగా నున్న, నభః=
ఆకాశమును, దివమ్=ద్యులోకమును, పాతయేత్ = క్రింద పడవేయునో, సః =
అతడు, త్వామ్ = నిన్ను, న వ్యతివర్తతే = అతిక్రమించుట లేదు. శైలశ్రే
ష్ఠాచితామ్=వందలకొలది శైలములచే వ్యాప్తమైన, మహీమ్=భూమిని, ప్రక్షోభ
యేద్వా = క్షోభింపచేయును. దారయేద్వా = చీల్చివేయును.

19, 20, 21 శ్లోకములు ప్రక్షిప్తములు. గోరఖ్‌పూర్ ప్రతిలో లేవు. వ్యాఖ్యాతలు వ్యాఖ్యానించలేదు).

తా. తండ్రివనే గౌరవముచేత ఆ మహాత్ముడు నిన్ను చంపుటకు ఉత్సహించుటలేదు. కోపగించినచో, చంద్రసూర్యగ్రహాదులతో కూడినదీ, నక్షత్రములచే విచిత్రముగా ఉన్నదీ అయిన ఆకాశమును, ద్యులోకమును కూడ క్రిందికి పడగొటసమరు డెన ఆ రాముడు నీ మాట దాటుటలేదు. ఆతడు తలుచుకొన్నచో వందలకొలది శైలములతో వ్యాప్తమైన భూమిని క్షోభింపచేయగలడు. లేదా చీల్చివేయగలడు. 20, 21

మూ. నైవంవిధమసత్కారం రాఘవో మర్షయిష్యతి.
బలవానివ శార్దూలో వాలధేరవమర్శనమ్. 22

ప్ర. అ. బలవాన్ = బలము గల, శార్దూలః = పెద్దపులి, వాలధేః = వాలమునొక్క, అవమర్శనమ్ ఇవ = స్పర్శను వలె, రాఘవః = రాముడు, ఏవంవిధమ్ = ఈ విధమైన, అసత్కారమ్ = అవమానమును, న మర్షయిష్యతి = సహించడు.

తా. బలము గల వ్యాఘ్రము, ఎవరైన దాని తోకను స్పృశించినచో ఎట్లు సహింపదో, అట్లే రాముడు ఈ అవమానమును సహించడు. 22

మూ. నైతస్య సహితా లోకా భయం కుర్యుర్మహామృధే,
అధర్మం త్వేహ ధర్మాత్మా లోకం ధర్మేణ యోజయేత్.

ప్ర అ. మహామృధే = గొప్ప యుద్ధమునందు, లోకాః = లోకములు, సహితాః = కలిసి వచ్చినను, ఏతస్య = ఈతనికి, భయమ్ = భయమును, న

కుర్యుఃఁ = చేయఁజాలవు. ధర్మాత్మా = ధర్మాత్ముఁ డైన ఇతఁడు, అధర్మమ్ = ధర్మము లేని, లోకమ్ = లోకమును, ధర్మేణ = ధర్మముతో, యోజయేత్ = కూర్చును.

తా. మహాయుద్ధములో లోకము లన్నియు కలిసి వచ్చి ఎదిరించినను రామునకు భయము కలిగింపఁజాలవు. ఈ ధర్మాత్ముఁడు, ధర్మవిముఖ మైన లోకమునందు ధర్మమును నిలుపఁగలఁడు. 23

మూ. నన్వసౌ కాఞ్చనైర్బాణైర్మహావీర్యో మహాభుజఃఁ,
యుగాన్త ఇవ భూతాని సాగరానపి నిర్దహేత్. 24

ప్ర. ఆ. మహావీర్యఃఁ = గొప్ప పరాక్రమము గల, మహాభుజఃఁ = గొప్ప భుజములు గల, ఆసౌ = ఈ రాముఁడు, కాఞ్చనైఃఁ = బంగారు వికార మైన, బాణైఃఁ = బాణములచేత, యుగాన్తఃఁ ఇవ = ప్రళయకాలము వలె, భూతాని = సకలభూతములను, సాగరానపి = సముద్రములను కూడ, నిర్దహేత్ = కాల్చి వేయును.

తా. మహాపరాక్రమవంతుఁడు, ఆజానుబాహువు అయిన రాముఁడు బంగారుబాణముల చేత, ప్రళయకాలము వలె, సకలభూతములను, సముద్రము లను కూడ కాల్చివేయఁగలఁడు. 24

మూ. స తాదృశఃఁ సింహబలో వృషభాక్షో నరర్షభఃఁ,
స్వయమేవ హతఃఁ పిత్రా జలజేనాత్మజో యథా. 25

ప్ర. ఆ. తాదృశఃఁ = అట్టి, సింహబలఃఁ = సింహమువంటి బలము గల, వృషభాక్షఃఁ = వృషభము వంటి నేత్రములు గల, సఃఁ నరర్షభఃఁ = ఆ నరశ్రేష్ఠుఁడు, జలజేన = మత్స్యముచేత, ఆత్మజో యథా = తన పిల్ల వలె, పిత్రైవ = తండ్రిచేతనే, స్వయమ్ = స్వయముగా, హతఃఁ = చంపబడినాఁడు.

తా. సింహము వంటి బలము కలవాఁడూ, వృషభము నేత్రముల వంటి నేత్రములు కలవాఁడూ అయిన అట్టి ఆ పురుషశ్రేష్ఠుని తండ్రి వైన నీవే స్వయముగా, మత్స్యము తన పిల్లను చంపినట్లు నశింపచేసినావు. 25

మూ. ద్విజాతిచరితో ధర్మ: శాస్త్రదృష్ట: సనాతన:,
యది తే ధర్మనిరతే త్వయా పుత్రే వివాసితే. 26

ప్ర. అ. ధర్మనిరతే = ధర్మమునందు ఆసక్తి గల, పుత్రే = పుత్రుడు, త్వయా = నీచేత, వివాసితే = ప్రవాసమునకు పంపివేయబడగా, (ఇది) తే = నీకు, శాస్త్రదృష్ట: = శాస్త్రములందు చూడబడిన, సనాతన: = శాశ్వత మైన, ద్విజాతిచరిత: = ద్విజులచే ఆచరించబడిన, ధర్మ: యది = ధర్మమేనా?

తా. నీవు ధర్మనిరతు డైన పుత్రుని దేశమునుండి వెడలగొట్టినావు. ఇది శాస్త్ర బోధితము, ద్విజులు అనుసరించునదీ అయిన సనాతనధర్మమేనా? 26

మూ. గతిరేకా పతిర్నార్యా ద్వితీయా గతిరాత్మజ:,
తృతీయా జ్ఞాతయో రాజంశ్చతుర్థీ నేహ విద్యతే. 27

ప్ర. అ. రాజన్ = రాజా! నార్యా: = స్త్రీకి, పతి: = భర్త, ఏకా = ఒక, గతి: = గతి. ఆత్మజ: = కుమారుడు, ద్వితీయా గతి: = రెండవ గతి. జ్ఞాతయ: = జ్ఞాతులు, తృతీయా = మూడవ గతి. చతుర్థీ = నాల్గవది, ఇహ = ఇక్కడ, న విద్యతే = లేదు.

తా. రాజా! స్త్రీకి మొదటి గతి (రక్షకుడు) భర్త. కుమారుడు రెండవ గతి. జ్ఞాతులు మూడవ గతి, నాల్గవ గతి ఏదీ లేదు. 27

మూ. తత్ర త్వం చైవ మే నాసి రామస్తు వనమాశ్రిత:,
న వనం గన్తుమిచ్ఛామి సర్వథా నిహతా త్వయా. 28

ప్ర. అ. తత్ర = ఈ మూడు గతులలో, త్వమ్ = నీవు, నైవ అసి = లేనే లేవు. రామస్తు = రాముడైతే, వనమ్ = వనమును, ఆశ్రిత: = ఆశ్ర యించినాడు, వనమ్ = వనమును గూర్చి, గన్తుమ్ = వెళ్ళుటకు, న ఇచ్ఛామి = ఇచ్ఛయించను. సర్వథా = అన్ని విధముల, త్వయా = నీ చేత, నిహతా = నశింపచేయబడితిని.

తా. ఆ మూడు గతులలో మొదటి గతి యైన నీవు నాకు లేనట్లే. రాముడా అరణ్యమునకు పోయినాడు. అతనితో అరణ్యానికి వెళ్ళజాలకపోయి నాను. నీవు అన్ని విధములా నన్ను గతి లేనిదానిని చేసినావు. 28

మూ. హతం త్వయా రాజ్యమిదం సరాష్ట్రం
హతస్తథాత్మా సహమన్త్రిభిశ్చ.
హతా సపుత్రాస్మి హతాశ్చ పౌరాః,
సుతశ్చ భార్యా చ తవ ప్రహృష్టా. 29

ప్ర. అ. త్వయా = నీచేత, సరాష్ట్రమ్ = రాష్ట్రముతో కూడిన, ఇదమ్ = ఈ, రాజ్యము, హతమ్ = నశింప చేయబడినది. తథా = మరియు, మన్త్రిభిః సహ = మంత్రులతో కూడ, ఆత్మా = తాను, హతః = నశింపచేయబడినాడు. సపుత్రా = పుత్రునితో గూడిన నేను, హతా = నశింపచేయబడితిని. పౌరాశ్చ = పౌరులు కూడ, హతాః = నశింపచేయబడినారు. తవ = నీయొక్క, సుతశ్చ = కుమారు డైన భరతుడు, భార్యా = భార్య యైన కైకేయి, ప్రహృష్టా = సంతోషించినది (నారు).

తా. నీవు ఈ రాష్ట్రమును రాజ్యమును నశింపచేసితివి. మంత్రులను నశింపచేసితివి. నిన్ను నీవే నశింపచేసికొంటివి. నా కుమారుని నన్ను కూడ నశింపచేసితివి. పౌరులను నశింపచేసితివి. కేవలం నీ కుమారు డైన భరతుడు నీ భార్య యైన కైకేయి మాత్రమే ఆనందించుచున్నారు. 29

మూ. ఇమాం గిరం దారుణశబ్దసంశ్రితాం
నిశమ్య రాజాపి ముమోహ దుఃఖితః.
తతః సశోకః ప్రవివేశ పార్థివః,
స్వదుష్కృతం చాపి పునస్తదా స్మరన్. 30

ఇతార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకషష్టితమః సర్గః

ప్ర. అ. రాజాపి = రాజు కూడ, దారుణశబ్దసంశ్రితామ్ = క్రూర మైన పదములతో కూడిన, ఇమామ్ = ఈ, గిరమ్ = వాక్కును, నిశమ్య = విని, దుఃఖితః = దుఃఖితు డై, ముమోహ = మోహపడెను. తతః = అటు పిమ్మట, సః = ఆ,

పార్థివః = రాజు, తదా = అప్పుడు, స్వదుష్కృతమ్ = తాను చేసిన చెడ్డపనిని, పునః = మరల, స్మరన్ = స్మరించుచు, శోకమ్ = శోకమును, ప్రవివేశ = ప్రవేశించెను.

తా. రాజు తీవ్రమైన పదములతో కూడిన ఆ వాక్యమును, విని దుఃఖితుడై, మోహము చెందెను. పిదప తాను చేసిన తప్పు పనిని స్మరించుచు శోకార్తుడయ్యెను. 30

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో అరువది యొకటవ సర్గ సమాప్తము.

* * *

ద్విషష్టితమః సర్గః

[దుఃఖితు డైన దశరథమహారాజు కౌసల్యపు చేతులు మోడ్చి వేడుకొనుట. కౌసల్యా ఆయన పాదములపై పడి క్షమింపగోరుట.]

మూ. ఏవం తు క్రుద్ధయా రాజా రామమాత్రా సశోకయా,
శ్రావితః పరుషం వాక్యం చిన్తయామాస దుఃఖితః. 1

ప్ర. అ. క్రుద్ధయా = కోపించిన, సశోకయా = శోకముతో కూడిన, రామమాత్రా = రాముని తల్లిచేత, ఏవమ్ = ఈ విధముగా, పరుషమ్ = పరుషమైన, వాక్యమ్ = వాక్యమును, శ్రావితః = వినిపించబడిన, రాజా = రాజు, దుఃఖితః = దుఃఖించిన వాడై, చిన్తయామాస = ఆలోచించెను.

తా. శోకాక్రాంత యైన కౌసల్య చాల కోపముతో పలికిన ఆ పరుషమైన మాటలు విని దశరథమహారాజు చాల దుఃఖించుచు ఆలోచించెను. 1

మూ. చిన్తయిత్వా స చ నృపో ముమోహ వ్యాకులేన్ద్రియః,
అథ దీర్ఘేణ కాలేన సంజ్ఞామాప పరంతపః. 2

ప్ర. అ. సః = ఆ, నృపః = రాజు, చిన్తయిత్వా = ఆలోచించి, వ్యాకులేన్ద్రియః = వ్యాకుల మైన ఇంద్రియముల కలవాడై, ముమోహ = మోహము చెందెను. అథ = పిమ్మట, పరంతపః = శత్రువులను తపింపచేయు ఆ రాజు, దీర్ఘేణ = దీర్ఘ మైన, కాలేన = కాలము చేత, సంజ్ఞామ్ = సంజ్ఞను, ఆప = పొందెను.

తా. దశరథు డా విధముగ ఆలోచించి, ఇంద్రియములు కలత చెందగా, మూర్ఛచెందెను. పిదప చాల సేపటికి మూర్ఛనుండి తేరుకొనెను. 2

మూ. స సంజ్ఞాముపలభ్యైవ దీర్ఘముష్ణం చ నిఃశ్వసన్,
కౌసల్యాం పార్శ్వతో దృష్ట్వా పునశ్చిన్తాముపాగమత్. 3

ప్ర. అ. సః=అతడు, సంజ్ఞామ్ = సంజ్ఞను, ఉపలభ్యైవ=పొందగానే, దీర్ఘమ్ = దీర్ఘముగాను, ఉష్ణం చ=వేడిగాను, నిఃశ్వసన్ = నిట్టూర్చుచు, పార్శ్వతః = ప్రక్కన, కౌసల్యామ్ = కౌసల్యను, దృష్ట్వా = చూచి, పునః = మరల, చిన్తామ్ = చింతను, ఉపాగమత్ = పొందెను.

తా. అతడు స్పృహ వచ్చిన వెంటనే దీర్ఘముగాను, వేడిగాను, నిట్టూర్చుచు, ప్రక్క నున్న కౌసల్యను చూచి మరల చింతాకులు డయ్యెను. 3

మూ. తస్య చిన్తయమానస్య ప్రత్యభాత్కర్మ దుష్కృతమ్,
యదనేన కృతం పూర్వమజ్ఞానాచ్ఛబ్దవేధినా. 4

ప్ర. అ. చిన్తయమానస్య = ఆలోచించుచున్న, తస్య = ఆతనికి, పూర్వమ్ =పూర్వము, అనేన = వీని చేత, శబ్దవేధినా = శబ్దవేధిబాణముచేత, అజ్ఞానాత్ =అజ్ఞానము వలన, యత్ = ఏది, కృతమ్ = చేయబడినదో, దుష్కృతమ్= పాప మైన, కర్మ=ఆ పని, ప్రత్యభాత్ =స్ఫురించెను.

తా. దశరథుడు ఆలోచించుచుండగా, పూర్వము తాను అజ్ఞానమున శబ్దవేధి బాణమును ప్రయోగించి చేసిన పాపకర్మ గుర్తుకు వచ్చెను. 4

మూ. అమనాస్తేన శోకేన రామశోకేన చ ప్రభుః
ద్వాభ్యామపి మహారాజః శోకాభ్యామన్వతప్యత. 5

ప్ర. అ. తేన శోకేన = ఆ శోకముచేతను, రామశోకేన = రామశోకముచేతను, అమనాః = దుఃఖించుచున్న మనస్సు గలవాడై, ప్రభుః = ప్రభు వైన, మహారాజః=మహారాజు, ద్వాభ్యామ్ = రెండు, శోకాభ్యామ్ అపి = శోకములతో కూడ, అన్వతప్యత = బాధపడెను.

తా. ప్రభు వైన ఆ దశరథ మహారాజు, ఆ పాపకర్మము వలన కలిగిన శోకము, రామశోకము రెండును మనస్సును ఎక్కువగా పీడించగా పరితపించెను. 5

మూ. దహ్యమానస్తు శోకాభ్యాం కౌసల్యామాహ భూపతిః,
వేపమానోఽఞ్జలిం కృత్వా ప్రసాదార్థమవాఙ్ముఖః. 6

ప్ర. అ. శోకాభ్యామ్ = శోకములచేత, దహ్యమానః = దహింపబడు చున్న, సః భూపతిః = ఆ రాజు, వేపమానః=వణకిపోవుచు, అవాఙ్ముఖః = కిందికి వంచబడిన ముఖము కలవాడై, ప్రసాదార్థమ్ = అనుగ్రహింపచేసుకొను టకై, అఞ్జలిమ్=దోసిలిని, బద్ధ్వా = కట్టి, కౌసల్యామ్ = కౌసల్యను గూర్చి, ఆహ = పలికెను.

తా. ఈ శోకములు దహించివేయుచుండగా, ఆ రాజు వణకిపోవుచు, ముఖము క్రిందికి వంచి, కౌసల్యను అనుగ్రహింపచేసికొనుటకై చేతులు జోడించి నమస్కరించుచు, ఆమెతో ఇట్లనెను. 6

మూ. ప్రసాదయే త్వాం కౌసల్యే రచితోఽయం మయాఞ్జలిః,
వత్సలా చానృశంసా చ త్వం హి నిత్యం పరేష్వపి. 7

ప్ర. అ. కౌసల్యే = ఓ కౌసల్యా! త్వామ్ = నిన్ను, ప్రసాదయే = అనుగ్రహింప చేసుకొనుచున్నాను. మయా = నా చేత, అయమ్=ఈ, అఞ్జలిః = దోసిలి, రచితః = కట్టబడినది. త్వమ్ = నీవు, పరేష్వపి=ఇతరుల విషయము నందు కూడ, నిత్యమ్=ఎల్లపుడును, వత్సలా = ప్రేమకలదానవు, అనృశంసా చ హి = క్రౌర్యము లేనిదానవూ కదా?

తా. కౌసల్యా! నేను ఇదిగో చేతులు జోడించి ప్రతిమాలుచున్నాను. నీవు సర్వదా ఇతరుల విషయమునందు కూడ ప్రేమ కలిగి ఎన్నడును కఠినముగా ప్రవర్తించని దానవు కదా? 7

మూ. భర్తా తు ఖలు నారీణాం గుణవాన్నిర్గుణోఽపి వా,
ధర్మం విమృశమానానాం ప్రత్యక్షం దేవి దైవతమ్. 8

ప్ర. అ. దేవి = ఓ కౌసల్యా దేవీ! ధర్మమ్ = ధర్మమును, విమృశమానానామ్ = విమర్శించు, నారీణామ్ = స్త్రీలకు, గుణవాన్=గుణవంతు డైనను, నిర్గుణోఽపి వా = గుణములు లేనివా డైనను, భర్తా=భర్త, ప్రత్యక్షమ్ = ప్రత్యక్షమైన, దైవతం ఖలు=దేవత కదా?

తా. ఓ! కౌసల్యా! ధర్మదృష్టి గల స్త్రీలకు, గుణవంతు డైనను, గుణవిహీను డైనను, భర్తయే ప్రత్యక్ష దేవత కదా! 8

మూ. సా త్వం ధర్మపరా నిత్యం దృష్టలోకపరావరా,
నార్హసే విప్రియం వక్తుం దుఃఖితాపి సుదుఃఖితమ్. 9

ప్ర. అ. నిత్యమ్=ఎల్లప్పుడూ, ధర్మపరా=ధర్మమునందు ఆసక్తి కలదానవూ, దృష్టలోకపరావరా=చూడబడిన లోకమునందలి మంచిచెడ్డలు కలదానవూ అయిన, సా త్వమ్=అట్టి నీవు, దుఃఖితాఽపి=దుఃఖితురాల వైనను, సుదుఃఖితమ్=చాల దుఃఖితుడ నైన నన్ను గూర్చి, విప్రియమ్=అప్రియమైన మాటలను, వక్తుమ్=పలుకుటకు, నార్హసి=తగవు.

తా. నీవు నిత్యము ధర్మమునందాసక్తి కలదానవు. లోకములోని మంచి చెడ్డలు, పెద్ద చిన్న అను తారతమ్యము తెలిసినదానవు. అట్టి నీవు ఎంత దుఃఖముతో ఉన్నను, చాల దుఃఖించుచున్న నన్ను ఈ విధముగ దూషించుట తగదు. 9

మూ. తద్వాక్యం కరుణం రాజ్ఞః శ్రుత్వా దీనస్య భాషితమ్,
కౌసల్యా వ్యసృజద్బాష్పం ప్రణాలీవ నవోదకమ్. 10

ప్ర. అ. కౌసల్యా=కౌసల్య, దీనస్య=దీనుడైన, రాజ్ఞః=రాజుయొక్క, కరుణమ్=దీనమైన, భాషితమ్=పలకబడిన, తత్ వాక్యమ్=ఆ వాక్యమును, శ్రుత్వా=విని, ప్రణాలీ=నీటి గొట్టము, నవోదకమివ=క్రొత్త ఉదకమును వలె, బాష్పమ్=కన్నీటిని, వ్యసృజత్=విడచెను.

తా. దీనుడైన దశరథుడు పలికిన, కరుణాభరిత మైన ఆ మాట వినగానే, కౌసల్య, నీటి గొట్టము క్రొత్త వాన నీటిని కార్చినట్లు కన్నీరు కార్చెను.

మూ. సా మూర్ధ్ని బద్ధ్వా రుదతీ రాజ్ఞః పద్మమివాఞ్జలిమ్.
సంభ్రమాదబ్రవీత్త్రస్తా త్వరమాణాక్షరం వచః. 11

ప్ర. అ. సా=ఆమె, రుదతీ=ఏడ్చుచున్నదై, పద్మమివ=పద్మమువలె ఉన్న, రాజ్ఞః=రాజుయొక్క, అఞ్జలిమ్=దోసిలిని, మూర్ధ్ని=తన శిరస్సుపై, బద్ధ్వా=కట్టి, త్రస్తా=భయపడినదై, సంభ్రమాత్=తొందరవలన, త్వరమాణాక్షరమ్=తొట్రుపడుచున్న అక్షరములు గల, వచః=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. కౌసల్య మిక్కిలి భయపడిపోయినదై, ఏడ్చుచు, రాజు దోసిలిని పద్మమును వలె తన తలపై ఉంచుకొనుచు, కంగారుచే అక్షరములు తొట్రుపడ ఇట్లు పలికెను. 11

మూ. ప్రసీద శిరసా యాచే భూమౌ నిపతితాస్మి తే,
యాచితాస్మి హతా దేవ క్షన్తవ్యాహం న హి త్వయా.

ప్ర. అ. దేవ = మహారాజా, భూమౌ = నేలమీద, నిపతితా అస్మి = పడితిని. శిరసా = శిరస్సుతో, యాచే = ప్రార్థించుచున్నాను. తే = నీకు (నీచేత), యాచితా = ప్రార్థింపబడిన నేను, హతా అస్మి = చంపబడితిని. అహమ్ = నేను, త్వయా = నీచేత, న క్షన్తవ్యా హి = క్షమింపదగిన దానను కానుకదా ?

తా. మహారాజా ! భూమిపై పడి నీకు శిరస్సు వంచి నమస్కరించుచు ప్రార్థించుచున్నాను. నన్ను ప్రార్థించుట ద్వారా నీవు నన్ను చంపివేసిన ట్లయినది. నేను క్షమింప రాని అపరాధము చేసినాను. 12

మూ. నైషా హి సా స్త్రీ భవతి శ్లాఘనీయేన ధీమతా,
ఉభయోర్లోకయోర్వీర పత్యా యా సంప్రసాద్యతే. 13

ప్ర. అ. వీర = ఓ వీరుడా; యా = ఏ స్త్రీ, శ్లాఘనీ యేన = శ్లాఘించదగిన వాడు, ధీమతా = బుద్ధిమంతుడు అయిన, పత్యా = భర్త చేత, సంప్రసాద్యతే = అనునయింపబడునో, సా ఏషా = అట్టి ఈ, స్త్రీ = స్త్రీ, ఉభయోః = రెండు, లోకయోః = లోకములకును, న భవతి హి = కాదు కదా.

తా. ఓ మహావీరా! శ్లాఘింపదగినవాడూ, బుద్ధిమంతుడూ అయిన భర్తచేత అనునయింపచేసుకొనే స్త్రీ ఈ ఇహలోకమునకును, పరలోకమునకును కూడా చెడును కదా. 13

మూ. జానామి ధర్మం ధర్మజ్ఞ త్వాం జానే సత్యవాదినమ్,
పుత్రశోకార్తయా తత్తు మయా కిమపి భాషితమ్. 14

ప్ర. అ. ధర్మజ్ఞ = ధర్మముల నెరిగినవాడా! ధర్మమ్ = ధర్మమును, జానామి = ఎరుగుదును. త్వామ్ = నిన్ను, సత్యవాదినమ్ = సత్యమునే పలుకువాని

ి ం, జానే = ఎరుగుదును. తు = కాని, పుత్రశోకార్త యా = పుత్రశోకముచే పీడితు రాల నైన. మయా = నాచేత, తత్ = ఆది, కిమపి = ఏమేమో, భాషితమ్ = పలక బడినది.

తా. ధర్మము లన్నియు తెలిసిన ఓ మహారాజా ! నాకు ధర్మము తెలి యును; నీవు సత్యసంధుడ వనే విషయము కూడా తెలియును. అయినను నేను పుత్రశోకముతో బాధపడుచు ఏమేమో అనరాని మాటలు పలికినాను.

మూ. శోకో నాశయతే ధైర్యం శోకో నాశయతే శ్రుతమ్,
శోకో నాశయతే సర్వం నాస్తి శోకసమో రిపుః. 15

ప్ర. అ. శోకః = శోకము, ధైర్యమ్ = ధైర్యమును, నాశయతే = నశింప చేయును. శోకః = శోకము, శ్రుతమ్ = శాస్త్ర జ్ఞానమును, నాశయతే = నశింప చేయును. శోకః = శోకము, సర్వమ్ = సమస్తమును, నాశయతే = నశింప చేయును. శోకసమః = శోకముతో సమాన మైన, రిపుః = శత్రువు, నాస్తి = లేడు.

తా. శోకము ధైర్యమును నశింపచేయును. శోకము శాస్త్ర జ్ఞానమును నశింపచేయును. శోకము సర్వమును నశింపచేయును. శోకము వంటి శత్రువు లేడు. 15

మూ. శక్యా ఆపతితం సోఢుం ప్రహారో రిపుహస్తతః,
సోఢుమాపతితః శోకః సుసూక్ష్మోఒపి న శక్యతే. 16

ప్ర. అ. రిపుహస్తతః = శత్రుహస్తమునుండి, ఆపతితః = వచ్చిన, ప్రహారః = దెబ్బ, సోఢుమ్ = సహించుటకు, శక్యః = శక్యమైనది. ఆపతితః = హఠా త్తుగా వచ్చిపడిన, శోకః = శోకము, సుసూక్ష్మోఒపి = చాల చిన్న దైనను, సోఢుమ్ = సహించుటకు, న శక్యతే = శక్యము కాదు.

తా. శత్రువు కొట్టిన దెబ్బ నైనను సహించవచ్చును గాని, హఠాత్తుగా వచ్చిన శోకము ఎంత చిన్న దైనను, దానిని సహించుట కష్టము. 16

మూ. ధర్మజ్ఞాః శ్రుతిమన్తోఒపి ఛిన్నధర్మార్థసంశయాః.
యతయో వీర ముహ్యన్తి శోకసంమూఢచేతసః. 17

ప్ర. అ. వీర = ఓ వీరుడా! ధర్మజ్ఞాః = ధర్మము నెరిగినవారు, శ్రుతిమన్తః = శాస్త్రాభ్యాసము కలవారు, ఛిన్నధర్మార్థసంశయాః = ఛేదించబడిన ధర్మార్థములకు సంబంధించిన సంశయములు కలవారూ అయిన, యతయఃఅపి = యతులు కూడ, శోకసంమూఢచేతసః = శోకముచేత మూఢ మైన చిత్తములు కలవారై, ముహ్యన్తి = మోహము చెందుచుందురు.

తా. ఓ వీరుడా! ధర్మవేత్తలూ, శాస్త్రజ్ఞులూ, ధర్మార్థముల విషయమున సంశయము లన్నియు తొలగినవారు ఆయిన సంన్యాసులు కూడ శోకముచేత మనస్సు మూఢ మై మోహము చెందుచుందురు. 17

మూ. వనవాసాయ రామస్య పఞ్చరాత్రోఽద్య గణ్యతే,
యఃశోకహతహర్షాయాఃపఞ్చవర్షోపమో మమ. 18

ప్ర. అ. వనవాసాయ = వనవాసమునకు వెళ్ళిన, రామస్య = రాముడునకు, పఞ్చరాత్రఃఅద్య = నేడు, గణ్యతే = లెక్కపెట్టబడుచున్నది. యఃశోకహతహర్షాయాఃమమ = ఏది, శోకముచే తొలగిన హర్షము గల, మమ = నాకు, పఞ్చవర్షోపమఃఅభవత్ = ఐదు సంవత్సరములతో సమాన మైనదో.

తా. రాముడు అరణ్యమునకు వెళ్ళి నేటికి ఐదు దినము లయిన దని లెక్కచెప్పబడుచున్నది. కాని శోకముచే సంతోషము నశించిన నాకు ఐదు సంవత్సరముల వలె ఉన్నది 18

మూ. తం హి చిన్తయమానాయాఃశోకోఽయం హృది వర్ధతే,
నదీనామివ వేగేన సముద్రసలిలం మహత్. 19

ప్ర. అ. తమ్ = ఆ రాముని గూర్చి, చిన్తయమానాయాఃమమ = ఆలోచించుచున్న నా యొక్క, హృది = హృదయమునందు, అయమ్ = ఈ, శోకఃశోకము, నదీనామ్ = నదులయొక్క, వేగేన = వేగముచేత, మహత్ = గొప్ప, సముద్రసలిలమివ = సముద్రోకదము వలె, వర్ధతే = వృద్ధి పొందుచున్నది.

తా. నదీవేగములచే, సముద్ర జలము అధికముగా వృద్ధిపొంది నట్లు రాముని తలచుకొనిన కొలది నా హృదయములో శోకము పెరుగుచున్నది. 19

మూ. ఏవం హి కథయన్త్యాస్తు కౌసల్యాయాః శుభం వచః,
మన్దరశ్మిరభూత్సూర్యో రజనీ చాభ్యవర్తత. 20

ప్ర. అ. కౌసల్యాయాః = కౌసల్య, ఏవమ్ = ఈ విధముగ, శుభమ్ = శుభ మైన, వచః = వాక్కును, కథయన్త్యాః = చెప్పుచుండగా, సూర్యః = సూర్యుడు, మన్దరశ్మిః = మంద మైన కిరణములు గలవాడు, అభూత్ = ఆయెను. రజనీ చ = రాత్రికూడ, అభ్యవర్తత = వచ్చెను.

తా. కౌసల్య ఈ విధముగా శుభమైన మాటలాడుచుండగా, సూర్య కిరణములు మందము లాయెను. రాత్రి వచ్చెను. 20

మూ. తథా ప్రసాదితో వాక్ష్యైర్దేవ్యా కౌసల్యయా నృపః,
శోకేన చ సమాక్రాన్తః నిద్రాయా వశమేయివాన్. 21

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ద్విషష్టితమః సర్గః.

ప్ర. అ. దేవ్యా = దేవి యైన, కౌసల్యాయా = కౌసల్యచేత, తథా = అట్లు ప్రసాదితః = అనుగ్రహింపచేసుకొనబడిన, నృపః = రాజు, శోకేన = శోకముచేత, సమాక్రాన్తః చ = ఆక్రమించబడినవాడై, నిద్రాయాః = నిద్రయొక్క, వశమ్ = వశమును, ఏయివాన్ = పొందినాడు.

తా. ఈ విధముగా కౌసల్యచే అనునయించుకొనబడిన ఆ రాజు, శోకాక్రాంతుడై, నిద్రకు వశు డాయెను. 21

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో అరువదిరెండవ సర్గ సమాప్తము.

త్రిషష్టితమః సర్గః

[దశరథుడు విలపించుట. ఆయన పూర్వము తాను మునికుమారునిం చంపిన వృత్తాంతమును కౌసల్యకు వినిపించుట.]

మూ. ప్రతిబుద్ధో ముహూర్తేన శోకోపహతచేతనః,
అథ రాజా దశరథః స చిన్తామభ్యపద్యత. 1

ప్ర. అ. అథ = అటుపిమ్మట, సః రాజా = ఆరాజు, ముహూర్తేన = కొద్ది కాలముచే, ప్రతిబుద్ధః = మేల్కొనినవాడై, శోకోపహతచేతనః = శోకముచేత పీడింపబడిన బుద్ధికలవాడై, చిన్తామ్ = చింతను, అభ్యపద్యత = పొందెను.

తా. పిమ్మట ఆ రాజు కొంచెముసేపటికి మేల్కొని, శోకముచేత పీడింపబడిన మనస్సుతో ఆలోచించుట ప్రారంభించెను. 1

మూ. రామలక్ష్మణయోశ్చైవ వివాసాద్వాసవోపమమ్,
ఆవివేశోపసర్గస్తం తమః సూర్యమివాసురమ్. 2

ప్ర. అ. రామలక్ష్మణయోః = రామలక్ష్మణుల, వివాసాత్ = ప్రవాసము వలన, వాసవోపమమ్ = దేవేంద్రునితో సమానుడైన, తమ్ = ఆ దశరథుని, ఆసురమ్ = అసురునకు సంబంధించిన, తమః = తమస్సు (రాహువు), సూర్యమివ = సూర్యుని వలె, ఉపసర్గః = గొప్ప ఉపద్రవము. ఆవివేశ = ఆవేశించెను.

తా. రామలక్ష్మణులను ప్రవాసమువకై పంపివేయుటచే, దేవేంద్రతుల్యుడైన ఆ దశరథుని, రాహువు సూర్యుని ఆక్రమించి నట్లు గొప్ప ఉపద్రవము ఆక్రమించెను. 2

మూ. సభార్యే నిర్గతే రామే కౌసల్యాం కోసలేశ్వరః,
వివక్షురసితాపాఙ్గాం స్మృత్వా దుష్కృతమాత్మనః. 3

ప్ర. అ. సభార్యే=భార్యాసమేతు డైన, రామే=రాముడు, నిర్గతే సతి=వెళ్ళిపోయినవా డగుచుండగా, కోసలేశ్వరః=కోసలాధిపతి యైన దశరథమహారాజు, ఆత్మనః=తనయొక్క, దుష్కృతమ్=పాపమును, స్మృత్వా=స్మరించి, అసితాపాఙ్గామ్ = నల్లని నేత్రాంతములు గల, కౌసల్యామ్=కౌసల్యను గూర్చి, వివక్షుః=చెప్పకోరికకలవాడు, ఆయెను.

తా. రాముడు భార్యతో కూడా అరణ్యమునకు వెళ్ళిన పిమ్మట, ఆ దశరథునకు పూర్వము తాను చేసిన పాపము జ్ఞప్తికి రాగా ఆతడు దానిని గూర్చి నల్లని నేత్రాంతములు గల కౌసల్యకు చెప్పదలచెను. 3

మూ. స రాజా రజసీం షష్ఠీం రామే ప్రవ్రాజితే వనమ్.
అర్ధరాత్రే దశరథః సంస్మరన్ దుష్కృతం కృతమ్. 4

ప్ర. అ. రామే = రాముడు, వనమ్ = వనమును గూర్చి, ప్రవ్రాజితే=పంపివేయబడినపిమ్మట, రాజా=రాజైన, సః దశరథః=ఆ దశరథుడు, షష్ఠీమ్ =ఆరవ, రజనీమ్=రాత్రిని (రాత్రియందు), అర్ధరాత్రే = అర్ధరాత్రమునందు, కృతమ్=చేయబడిన, దుష్కృతమ్ = పాపమును, సంస్మరన్ = స్మరించుచు ఉండెను

తా. రాముని అరణ్యమునకు పంపివేసిన తరువాత, ఆ దశరథమహారాజునకు ఆరవ రోజున అర్ధరాత్రమునందు, అతడు పూర్వము చేసిన పాపమును గూర్చి గుర్తుకువచ్చెను. 4

మూ. స రాజా పుత్రశోకార్తః స్మరన్ దుష్కృతమాత్మనః
కౌసల్యాం పుత్రశోకార్తామిదం వచనమబ్రవీత్. 5

ప్ర. అ. పుత్రశోకార్తః = పుత్రశోకముచేత పీడితు డైన, సః రాజా=ఆ రాజు, ఆత్మనః=తనయొక్క, దుష్కృతమ్ = పాపమును గూర్చి, స్మరన్ = స్మరించుచు, పుత్రశోకార్తామ్=పుత్రశోకముతో బాధబడుచున్న, కౌసల్యామ్= కౌసల్యను గూర్చి, ఇదమ్=ఈ, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. పుత్రశోకముచే పీడితు డైన ఆ దశరథమహారాజు, తాను చేసిన పాపకృత్యమును స్మరించుచు, పుత్రశోకార్త యైన కౌసల్యతో ఇట్లనెను. 5

మూ. యదాచరతి కల్యాణి శుభం వా యది వాశుభమ్,
తదేవ లభతే భద్రే కర్తా కర్మజమాత్మనః. 6

ప్ర. అ. కల్యాణి = మంగళకరురాలా! భద్రే=శుభస్వభావము కలదానా! కర్తా=కర్మ చేయువాడు, శుభం వా=పుణ్యము నైనా, యది వా=లేక, అశుభమ్ =పాపమునైనా, యత్=దేనిని, కురుతే= చేయునో, ఆత్మనః = తనయొక్క, కర్మజమ్ = కర్మవలన కలిగిన, తదేవ=దానినే, లభతే=పొందును.

తా. మంగళస్వభావము గల ఓ కౌసల్యా! మానవుడు పుణ్య మైనను, పాపమైనను ఎట్టి కర్మ చేయునో దానికి తగిన ఫలమునే పొందును. 6

మూ. గురులాఘవమర్థానామారమ్భే కర్మణాం ఫలమ్,
దోషం వా యో న జానాతి స బాల ఇతి హోచ్యతే. 7

ప్ర. అ. యః=ఎవడు, కర్మణామ్=కర్మలయొక్క, ఆరమ్భే=ఆరంభమునందు, అర్థానామ్=ప్రయోజనములయొక్క, గురులాఘవమ్ = గౌరవలాఘవములను (హెచ్చుతగ్గులను)గాని, ఫలమ్ = ఫలమును గాని, దోషం వా= దోషమును గాని, న జానాతి = ఎరుగడో, సః=ఆతడు, బాలః ఇతి = బాలుడు అని, ఉచ్యతే హ = చెప్పబడుచున్నాడు.

తా. తా నేదైన ఒక పని ప్రారంభించునపుడు అది మంచిదా చెడ్డదా అను విషయమును, దానివలన కలుగు ఫలమును, దోషమును ఎవడు తెలుసుకొనడో వాడే బాలుడు. (మూఢుడు)అని పెద్దలు చెప్పుదురు. 7

మూ. కశ్చిదామ్రవణం ఛిత్త్వా పలాశాంశ్చ నిషిఞ్చతి,
పుష్పం దృష్ట్వా ఫలే గృధ్నుః స శోచతి ఫలాగమే. 8

ప్ర. అ. కశ్చిత్ = ఒకడు, పుష్పమ్ = అంద మైన మోదుగు పువ్వును, దృష్ట్వా=చూచి, ఫలే=దాని ఫలమునందు, గృధ్నుః=ఆశకలవాడై, ఆమ్రవణమ్ = మామిడితోటను, ఛిత్త్వా=చేదించి, పలాశాన్ = మోదుగ చెట్లను, నిషిఞ్చతి= నీళ్ళు పోసి పెంచును. సః = వాడు, ఫలాగమే = దాని పండు రాగానే, శోచతి =దుఃఖించును.

తా. అందమైన పెద్ద పెద్ద మోదుగు చెట్టు పూవులను చూచి, దానిపండ్లు బాగుండు ననుకొని వాటిపై ఆశతో ఒకడు మామడితోట నరికి మోదుగు చెట్లు పెంచును. చివరకు దాని పండ్లు చూడగానే హతాశుడై దుఃఖించును. 8

మూ. అవిజ్ఞాయ ఫలం యో హి కర్మ త్వేవానుధావతి,
స శోచేత్ఫలవేళాయాం యథా కింశుకసేచకః. 9

ప్ర. అ. యః = ఎవడు, ఫలమ్=ఫలమును, అవిజ్ఞాయ=తెలుసుకొనకుండగా, కర్మ తు ఏవ = కర్మనే, అనుధావతి = అనుసరించి పరుగెత్తునో, సః = వాడు, కింశుకసేచకః ఇవ=కింశుకమునకు నీళ్లు పోసి పెంచువాడు వలె, ఫలవేలాయామ్ = ఫల సమయమునందు, శోచేత్ = దుఃఖించును.

తా. తాను చేయు కర్మకు ఎట్టి ఫలము కలుగునో తెలుసుకొనక కర్మ వెనుకనే పరుగెత్తువాడు, కింశుకవృక్షమునకు నీళ్ళుపోసి పెంచినవాడు వలె దుఃఖించును. 9

మూ. సోఽహమామ్రవణం చిత్త్వా పలాంశాశ్చ న్యషేచయమ్,
రామం ఫలాగమే త్యక్త్వా పశ్చాచ్ఛోచామి దుర్మతిః. 10

ప్ర. అ. సః అహమ్=అట్టి నేను, ఆమ్రవణమ్ = మామిడి తోటను, చిత్త్వా=చేదించి, పలాశాన్ చ=మోదుగ చెట్లను, న్యషేచయమ్ = తడిపితిని. దుర్మతిః=చెడ్డబుద్ధి కలవాడనై, ఫలాగమే = ఫలములు లభించే సమయమునందు, రామమ్ = రాముని, త్యక్త్వా=విడచి, పశ్చాత్ = తరువాత, శోచామి= దుఃఖించుచున్నాను.

తా. నేను మామిడితోటను నరికి, మోదుగు చెట్లకు నీళ్ళు పోసి పెంచినాను. చెడు బుద్ధి గల నేను ఫలములు లభించే సమయమునందు రాముని దూరముగా పంపివేసి ఇపుడు దుఃఖించుచున్నాను. 10

మూ. లబ్ధశబ్దేన కౌసల్యే కుమారేణ ధనుష్మతా,
కుమారః శబ్దవేధీతి మయా పాపమిదం కృతమ్. 11

తా. కౌసల్యే = కౌసల్యా! శబ్దవేధీ = శబ్దమును పట్టి బాణముతో కొట్టగల, కుమారః ఇతి = నవయువకుడు అని, లబ్ధశబ్దేన=పొందబడిన కీర్తి గల, కుమా

రేణ = కౌమారావస్థలో నున్న, ధనుష్మతా = ధనుర్ధారి నైన, మయా = నాచేత ఇదమ్ = ఈ, పాపమ్ = పాపము, కృతమ్ = చేయబడినది.

తా. కౌసల్యా! శబ్దమును పట్టి బాణముతో కొట్ట గల నవయువకుడు అని పేరు పొందిన నేను కౌమారావస్థలో ఉన్నపుడు, ధనుర్ధారినై, ఈ పాపము చేసితిని. 11

మూ. తదిదం మేఽనుసంప్రాప్తం దేవి దుఃఖం స్వయంకృతమ్,
సంమోహాదిహ బాలేన యథా స్యాదభక్షితం విషమ్. 12

ప్ర. అ. దేవి = ఓ కౌసల్యా దేవీ! ఇహ = ఈ లోకమున, సంమోహాత్ = అజ్ఞానమువలన, బాలేన = బాలునిచేత, భక్షితమ్ = భక్షింపబడిన, విషమ్ = విషము, యథా = ఎట్లు, స్యాత్ = అగునో. అట్లే, స్వయమ్ = స్వయముగా, కృతమ్ = చేయబడిన, తత్ ఇదమ్ = అట్టి ఈ, దుఃఖమ్ = దుఃఖము, మే = నాకు, సమనుప్రాప్తమ్ = వచ్చివడినది.

తా. కౌసల్యా! తెలియక విషము తిన్న బాలునకు వలె నాకు కూడ, ఇపుడు స్వయముగా చేసికొనిన (తెచ్చుకొన్న) దుఃఖము వచ్చివడినది. 12

మూ. యథాన్యః పురుషః కశ్చిత్పలాశైర్మోహితో భవేత్,
ఏవం మయాప్రవిజ్ఞాతం శబ్దవేధ్యమయం ఫలమ్. 13

ప్ర. అ. అన్యః = ఇతరు డైన, కశ్చిత్ = ఒకానొక, పురుషః = పురుషుడు, పలాశైః=పలాశవృక్షములచేత, యథా=ఎట్లు, మోహితః = మోహితుడై, భవేత్ = అగునో, ఏవమ్ = ఇట్లే, మయాపి=నాచేత కూడ, శబ్దవేధ్యమయమ్= శబ్దమును కొట్టదగిన లక్ష్యము వలన కలుగు, ఫలమ్ = ఫలము, అప్రవిజ్ఞాతమ్ =తెలియబడలేదు.

తా. ఎవరో ఒక వ్యక్తి పలాశ వృక్షములను చూచి మోసపోయినట్లే, నేను కూడ శబ్దమును లక్ష్యముగా చేసి కొట్టుటచే కలుగు ఫలమును తెలుసుకొనజాలక పోయితిని. 13

మూ. దేవ్యనూఢా త్వమభవో యువరాజో భవామ్యహమ్,
తతః ప్రావృడనుప్రాప్తా మదకామవివర్ధినీ. 14

ప్ర. అ. దేవి = కౌసల్యా దేవీ! త్వమ్ = నీవు, అనూఢా = వివాహము చేసికొనబడని దానవు, అభవః = అయి ఉంటివి. అహమ్ = నేను, యువరాజః = యువరాజునుగా, భవామి = అయి ఉంటిని. తతః = అప్పుడు, మదకామవివర్ధినీ = మదమును కామమును వృద్ధిపొందించు, ప్రావృట్ = వర్షర్తువు, అనుప్రాప్తా = వచ్చినది.

తా. కౌసల్యా: అప్పటికి నేను నిన్ను వివాహము చేసుకొనలేదు. నేను యువరాజునుగా ఉంటిని. అప్పుడు మదమును, కామమును, వృద్ధిపొందించు వర్షర్తువు వచ్చినది.

వి. 'మదకామవివర్ధినీ' అను పాఠముకంటె "మనఃసంహర్షిణీ మమ" అను ప్రాచ్య పాఠము బాగున్నది. "నా మనస్సుకు ఉత్సాహము ఇచ్చునది" అని దాని అర్థము. వివాహితుడు కాని కాలమును గూర్చి చెప్పుచున్న దశరథుడు 'కామసంవర్ధినీ' అని చెప్పుకొనుట అనుచితము కదా: 14

మూ. ఉపాస్య చ రసాన్ భౌమాంస్తప్త్వా చ జగదంశుభిః,
పరేతాచరితాం భీమాం రవిరావిశతే దిశమ్. 15

ప్ర. అ. రవిః = సూర్యుడు, భౌమాన్ = భూమికి సంబంధించిన, రసాన్ = రసములను, ఉపాస్య = గ్రహించి, జగత్ = జగత్తును, అంశుభిః = కిరణముల చేత, తప్త్వా చ = తపింపచేసి, పరేతాచరితామ్ = ప్రేతలచే సంచరించబడిన, భీమామ్ = భయంకర మైన, దిశమ్ = దిక్కును, ఆవిశతే = ప్రవేశించెను.

తా. సూర్యుడు భూమిలో నున్న రసములు గ్రహించి, కిరణములచేత జగత్తును తపింపచేసి, ప్రేతలు సంచరించు భయంకరమైన దక్షిణ దిక్కునకు వెళ్ళెను. 15

మూ. ఉష్ణమన్తర్దధే సద్యః స్నిగ్ధా దదృశిరే ఘనాః,
తతో జహృషిరే సర్వే భేకసారఙ్గబర్హిణః. 16

ప్ర. అ. సద్యః = వెంటనే, ఉష్ణమ్ = వేడి, అన్తర్దధే = అంతర్ధానము పొందెను. స్నిగ్ధాః = నిగనిగలాడుచున్న, ఘనాః = మేఘములు, దదృశిరే = చూడబడినవి. తతః = అటుపిమ్మట, సర్వే = సమస్త మైన, భేకసారఙ్గబర్హిణః = కప్పలు, చక్రవాకములు, నెమళ్ళు, జహృషిరే = సంతోషించినవి.

తా. వెంటనే వేడి మటుమా య మయ్యెను. నిగనిగలాడుచున్న మేఘములు కనబడెను. అపుడు కప్పలు, చక్రవాకములు, నెమళ్ళు అన్నీ సంతోషించెను. 16

మూ. క్లిన్నపక్షోత్తరాః స్నాతాః కృచ్ఛ్రాదివ పతత్రిణః.
వృష్టివాతావధూతాగ్రాన్ పాదపానభిపేదిరే. 17

ప్ర. అ. క్లిన్నపక్షోత్తరాః=తడసిన రెక్కల పై భాగములు గల, పతత్రిణః = పక్షులు, స్నాతాః = స్నానము చేసినవై, వృష్టివాతావధూతాగ్రాన్ = వర్షముచేతను గాలిచేతను కదల్చివేయబడిన అగ్రభాగములు గల, పాదపాన్ = వృక్షములను, కృచ్ఛ్రాత్ ఇవ = అతి కష్టముగ, అభిపేదిరే = చేరినవి.

తా. తడసిపోయిన రెక్కలపై భాగములతో పక్షులు, స్నానము చేసినట్లయినవై, గాలికిని, వర్షమునకును కదలిపోవుచున్న అగ్రభాగములు గల చెట్లను అతికష్టముమీద చేరుచుండెను. 17

మూ. పతితేనామ్బసా చన్నః పతమానేన చాసకృత్,
అబభౌ మత్త సారఙ్గస్తోయరాశిరివాచలః. 18

ప్ర. అ. పతితేన = పడినదీ, అసకృత్ = మాటిమాటికిని, పతమానేన = పడుచున్నదీ అయిన, అమ్బసా = జలముచే, చన్నః = కప్పబడిన, మత్త సారఙ్గః = మదించిన తేళ్ళు గల, అచలః = పర్వతము, తోయరాశిరివ = సముద్రమువలె, అబభౌ = ప్రకాశించెను.

తా. కురిసిన జలము, ఇంకనూ కురియుచున్న జలము కప్పివేయగా, మదించిన వేళ్ళుగల పర్వతము సముద్రము వలె ఉండెను. 18

మూ. పాణ్డురారుణవర్ణాని స్రోతాంసి విమలాన్యపి,
సుస్రువుర్గిరిధాతుభ్యః సభస్మాని భుజఙ్గవత్. 19

ప్ర. అ. విమలాన్యపి = నిర్మలము లైనను, స్రోతాంసి = జలప్రవాహములు, గిరిధాతుభ్యః = పర్వతము పై నున్న గైరికాది ధాతువులవలన, సభస్మాని = భస్మముతో కూడినవై, పాణ్డురారుణ వర్ణాని = తెల్లని ఎఱ్ఱని రంగులు గలవై, భుజఙ్గవత్ = సర్పముల వలె, సుస్రువుః = స్రవించినది. (క్రిందికి పాకినవి.)

తా. జలప్రవాహములు నిర్మలములే అయినను, పర్వతములపై నున్న గైరికాదిధాతువుల సంపర్కముచేత వాటి బూడిద కలిసి తెల్లగాను, ఎఱ్ఱగాను మారినవై, సర్పముల వలె ప్రవహించుండెను. 19

మూ. ఆకులారుణతోయాని స్రోతాంసి విమలాన్యపి,
ఉన్మార్గజలవాహీని బభూవుర్జలదాగమే. 20

ప్ర. అ. జలదాగమే = వర్షాకాలమునందు, స్రోతాంసి= ప్రవాహములు, విమలాన్యపి=స్వచ్ఛము లైనను, ఆకులారుణతోయాని = కరిగిపోయి ఎఱ్ఱ నైన ఉదకము కలవై, ఉన్మార్గజలగామీని = దారి తప్పిన జలముతో ప్రవహించు నవి, బభూవుః=అయినవి.

తా. అంతవరకును నిర్మలముగా ఉన్న ప్రవాహములు కూడ, వర్ష కాలము రాగానే, కరిగిపోయి ఎఱ్ఱ నైన జలముతో దారి తప్పి ప్రవహించు చుండెను. 20

మూ. తస్మిన్నతిసుఖే కాలే ధనుష్మాన్నిషుమాన్రథీ,
వ్యాయామకృతసంకల్పః సరయూమన్వగాం నదీమ్. 21

ప్ర. అ. అతిసుఖే = మిక్కిలి సుఖకర మైన, తస్మిన్ కాలే = ఆ కాలము నందు, వ్యాయామ కృతసంకల్పః=వ్యాయామము కొరకై చేయబడిన సంకల్పము గలవాడనై, ధనుష్మాన్=ధనుర్ధారినై, ఇషుమాన్ = బాణములు కలవాడనై, రథీ = రథము కలవాడనై, సరయూనదీమ్ = సరయూనదిని, అన్వగామ్ = అనుసరించి వెళ్ళితిని.

తా. ఆనందజనక మైన ఆ వర్షాకాలమునందు వేట అను వ్యాయామము చేయవలె నని సంకల్పించి, రథము నెక్కి, ధనుర్బాణములు ధరించి, సరయూ నదీ తీరము వైపు వెళ్ళితిని. 21

మూ. నిపానే మహిషం రాత్రౌ గజం వాభ్యాగతం నదీమ్,
అన్యం వా శ్వాపదం కంచిజ్జిఘాంసు రజితేన్ద్రియః. 22
తస్మిం స్తత్రాహమేకాన్తే రాత్రౌ వివృతకార్ముకః.

ప్ర. అ. అహమ్ = నేను, అజితేన్ద్రియః = జయింపబడని ఇంద్రియములు కలవాడనై, తస్మిన్ = ఆ ప్రదేశమునందు, నిపానే = నీరుత్రాగు స్థలమున, నదీమ్ = నదిని గూర్చి, రాత్రౌ = రాత్రియందు, అభ్యాగతమ్ = వచ్చిన, మహిషమ్ = మహిషమును గాని, గజం వా = గజమును గాని, అన్యమ్ = మరి యేదైన, శ్వాపదం వా = క్రూరమృగమును గాని, జిఘాంసుః = చంప దలచినవాడ నై, తత్ర = అక్కడ, రాత్రౌ = రాత్రియందు, ఏకాన్తే = రహస్య ప్రదేశమునందు, వివృత కార్ముకః = తెరవబడిన (సిద్ధముగా ఉంచుకొనబడిన) ధనస్సు కలవాడనై ఉంటిని.

తా. అక్కడ, నేను సరియైన ఆలోచన లేక, తోచిన విధముగా చేయుచు, రాత్రి నదిలో నీరు త్రాగు రేవునకు వచ్చు మహిషమును గాని గజమును గాని, మరి యేదైన క్రూరమృగమును గాని చంపవలె ననుఅభిప్రాయముతో, ధనస్సు సిద్ధముగా ఉంచుకొని, రాత్రియం దొక ఏకాంతప్రదేశమునందు పొంచి ఉంటిని.

మూ. తత్రాహం సంవృతం వన్యం హతవాంస్తిరమాగతమ్, 23
అన్యం చాపి మృగం హింస్రం శబ్దం శ్రుత్వాభ్యుపాగతమ్

ప్ర. అ. తత్ర = అక్కడ, అహమ్ = నేను, తీరమ్ ఆగతమ్ = సరయూ తీరమునకు వచ్చిన, వన్యమ్ = ఒక అడవిజంతువును, అభ్యుపాగతమ్ = వచ్చిన, అన్యమ్ = మరియొక, హింస్రమ్ = హింసాస్వభావము గల, మృగం చ = మృగమును, శబ్దమ్ = వాటి శబ్దమును, శ్రుత్వా = విని, సంవృతమ్ = రహస్యముగా, హతవాన్ = చంపినాను.

తా. అక్కడనేను రహస్యముగా పొంచి ఉండి, నదీతీరమునకు వచ్చిన ఒక వన్యమృగమును, మరొక క్రూరమృగమును, అవి చేయు శబ్దమును పట్టి గుర్తించి చంపితిని.

మూ. అథాన్ధకారే త్వశ్రౌషం జలే కుమ్భస్య పూర్యతః, 24
అచక్షుర్విషయే ఘోషం వారణస్యేవ నర్దతః.

ప్ర. అ. అథ = అటు పిమ్మట, అన్ధకారే = చీకటియందు, అచక్షుర్విషయే = కండ్లకు కనబడని ప్రదేశమున, నర్దతః = ధ్వనిచేయుచున్న, వారణస్యేవ = ఏనుగయొక్క ధ్వని వలె నున్న, జలే = నీటిలో, పూర్యతః = నింప

బడుచున్న, కుమ్భస్య = కుంభముయొక్క, ఘోషమ్ = ధ్వనిని, ఆక్రోషమ్ = వింటిని.

తా. ఇంతలో అంధకారమునందు, కంటికి కనబడని ప్రదేశమునందు, నీరు నింపుచున్న కుంభము ధ్వని, ఘీంకరించుచున్న ఏనుగ ధ్వని వలె వినవచ్చెను. 24.

మూ. తతోఽహం శరముద్ధృత్య దీప్తమాశివిషోపమమ్, 25
శబ్దం ప్రతి గజప్రేప్సురభిలక్ష్య త్వపాతయమ్.

ప్ర. అ. తతః = అటు పిమ్మట, అహమ్ = నేను, గజప్రేప్సుః = గజమును పొందదలచిన వాడ నై, దీప్తమ్ = ప్రకాశించుచున్న, ఆశీవిషోపమమ్ = సర్పముతో సమానమైన, శరమ్ = శరమును, ఉద్ధృత్య = తీసి, శబ్దం ప్రతి = శబ్దమును గూర్చి, అభిలక్ష్య = గురిచూచి, అపాతయమ్ = విడచితిని.

తా. పిమ్మట ఆ గజమును కొట్టవలె ననుఅభిలాషతో, ప్రకాశించుచున్న సర్పమువంటి బాణము తీసి ఆ ధ్వనిని గురి చూచి విడచితిని. 25

మూ. అముఞ్చం నిశితం బాణమహమాశివిషోపమమ్, 26
తత్ర వాగుషసి వ్యక్తా ప్రాదురాసీద్వనౌకసః,
హా హేతి పతతస్తోయే బాణాభిహతమర్మణః 27

ప్ర. అ. అహమ్ = నేను, ఆశీవిషోపమమ్ = సర్పముతో సమాన మైన, నిశితమ్ = వాడియైన, బాణమ్ = బాణమును, అముఞ్చమ్ = విడచితిని. తత్ర = అక్కడ, ఉషసి = ప్రాతఃకాలమునందు, బాణాభిహతమర్మణః = బాణముచేత కొట్టబడిన మర్మస్థానము గలవాడూ, తోయే = ఉదకమునందు, పతతః = పడుచున్న వాడూ అయిన, వనౌకసః = వనమునందు నివసించువానియొక్క, హా హా ఇతి = అయ్యో అయ్యో అను, వ్యక్తా = స్పష్ట మైన, వాక్ = వాక్కు, ప్రాదురాసీత్ = బయలు దేరెను.

తా. నేను సర్పమువంటి, వాడి యైన బాణమును ప్రయోగించితిని. అపుడు ఆ ప్రాతఃకాలసమయమున, బాణము మర్మస్థలమునందు గ్రుచ్చుకొనగా నీటిలో పడిపోయిన ఒక వననివాసి "అయ్యోఅయ్యో" అని అరచిన అరపు స్పష్టముగా వినబడెను. 27

మూ. తస్మిన్నిపతితే బాణే వాగభూత్తత్ర మానుషీ,
కథమస్మద్విధే శస్త్రం నిపతేత్తు తపస్విని. 28

ప్ర. అ. తస్మిన్ = ఆ, బాణే = బాణము నిపతితే = పడినదగుచుండగా, తత్ర = అక్కడ, మానుషీ = మనుష్యసంబంధమైన, వాక్ = వాక్కు, అభూత్ = ఆయెను. అస్మద్విధే = నావంటి, తపస్విని = మునియందు, శస్త్రమ్ = ఆయుధము, కథమ్ = ఎట్లు, నిపతేత్తు = పడెనోకదా!

తా. ఆ బాణము తగలగనే అక్కడ ఒక మనుష్యవాక్కు వినబడెను. "తపస్సు చేసుకొను నావంటి వానిపై ఈ శస్త్రము మెవరు ప్రయోగించినారో కదా!"

మూ. ప్రవివిక్తాం నదీం రాత్రావుదాహారోఽహమాగతః,
ఇషుణాభిహతః కేన కస్య వా కిం కృతం మయా. 29

ప్ర. అ. అహమ్ = నేను, ఉదాహారః = జలమును తీసికొనబోవువాడనై, రాత్రౌ = రాత్రియందు, ప్రవివిక్తామ్ = నిర్జనముగా ఉన్న, నదీమ్ = నదిని గూర్చి, ఆగతః = వచ్చితిని. ఇషుణా = బాణముతో, కేన = ఎవనిచేత, అభిహతః = కొట్టబడితిని? మయా = నాచేత, కస్య = ఎవనికి, కిమ్ = ఏమి, కృతమ్ = చేయ బడినది?

తా. నేను జలము తీసికొనిపోవుటకై, రాత్రి, ఈ నిర్జన మైన నదికి వచ్చినాను. నన్ను బాణముతో ఎవరు కొట్టినారో? నేను ఎవరికి ఏమి అపకారము చేసితిని? 29

మూ. ఋషేర్హి న్యస్తదణ్డస్య వనే వన్యేన జీవతః,
కథం ను శస్త్రేణ వధో మద్విధస్య విధీయతే. 30

ప్ర. అ. న్యస్తదణ్డస్య = విడువబడిన హింసకలవాడూ, వనే = వనము నందు, వన్యేన = వనమునందు లభించుదానితో, జీవతః = జీవించుచున్న వాడూ అయిన, మద్విధస్య = నా వంటి. ఋషేః = ఋషికి, శస్త్రేణ = శస్త్రముచేత, వధః = వధ, కథం ను = ఎట్లు, విధీయతే = విధింపబడుచున్నది.

తా. హింసను పరిత్యజించి వనములో లభించు వస్తువులతో వనమునందు జీవిక గడుపుచున్న నావంటి ఋషికి, ఆయుధముచే మరణమును విధించుటకు కారణ మేమి? 30

మూ. జటాభారధరస్యైవ వల్కలాజినవాససః,
కో వధేన మమార్థీ స్యాత్కిం వాస్యాపకృతం మయా. 31

ప్ర. అ. జటాభారధరస్యైవ = జటాభారమునే ధరించువాడనూ, వల్కలాజినవాససః=నారచీరలను అజినమును వస్త్రముగా ధరించినవాడనూ అయిన, మమ = నాయొక్క, వధేన=వధచేత (యందు), అర్థీ = కోరిక గలవాడు, కః= ఎవ్వడు, స్యాత్ = ఆయిఉండును? మయా = నాచేత, అస్య = వీనికి, కిం వా = ఏమి, అపకృతమ్ = అపకారము చేయబడినది?

తా. జటాభారమును, నారచీరలను, కృష్ణాజినమును ధరించిన నన్ను చంపవలె ననుకోరిక గలవాడు ఎవ్వడో ! అతనికి నేను ఏమి అపకారము చేసితిని ? 31

మూ. ఏవం నిష్ఫలమారబ్ధం కేవలానర్థసంహితమ్,
న కశ్చిత్సాధు మన్యేత యథైవ గురుతల్పగమ్. 32

ప్ర. అ. ఏవమ్ = ఈ విధముగా, కేవలానర్థసంహితమ్ = అనర్థముతో మాత్రమే సంబంధించిన, నిష్ఫలమ్ = వ్యర్థ మైన కార్యము, ఆరబ్ధమ్=ప్రారంభింపబడినది. కశ్చిత్ = ఎవ్వడును, గురుతల్పగం యథైవ = గురుపత్నీగమనము చేసినవానిని వలె, ఈ పని చేసినవానిని, సాధు = మంచిగా, నమన్యేత = తలవజాలడు.

తా. ఆత డెవ్వడో కాని, కేవలము అనర్థమును మాత్రమే కలిగించు వ్యర్థ మైన కార్యము చేసినాడు. ఏ ఒక్కడును, ఈతనిని గురుతల్పగమనము చేసిన వానిని వలె మెచ్చుకొనడు. 32

మూ. నాహం తథానుశోచామి జీవితక్షయమాత్మనః,
మాతరం పితరం చోభావనుశోచామి మద్వధే. 33

ప్ర. అ. అహమ్ = నేను, ఆత్మనః = నాయొక్క, జీవితక్షయమ్ = ప్రాణముల నాశమునుగూర్చి, తథా = అంతగా, నానుశోచామి = దుఃఖించను. మద్వధే = నావధవిషయమున, మాతరమ్ = తల్లినీ, పితరం చ = తండ్రినీ, ఉభౌ = ఇద్దరినీగూర్చి, అనుశోచామి = దుఃఖించుచున్నాను.

తా. నేను మరణించుచున్నందుకు నన్ను గూర్చి నాకు అంతగా విచారము లేదు. నాకు మరణము సంప్రాప్తించినందుకు నా తల్లిదండ్రుల నిద్దరిని గూర్చి మాత్రమే విచారించుచున్నాను. 33

మూ. తచేతన్మిథునం వృద్ధం చిరకాలభృతం మయా,
మయి పఞ్చత్వమాపన్నే కాం వృత్తిం వర్తయిష్యతి. 34

ప్ర. అ. మయి = నేను, పఞ్చత్వమ్ = మరణమును, ఆపన్నే = పొందినవాడ నగుచుండగా, మయా = నాచేత, చిరకాలభృతమ్ = చిరకాలము పోషింపబడిన, వృద్ధమ్ = వార్ధక్యములో నున్న, ఏతత్ = ఈ, మిథునమ్ = మిథునము, కామ్ = ఏ, వృత్తిమ్ = జీవికను, వర్తయిష్యతి = అనుసరించునో ?

తా. నేను ఆ వృద్ధదంపతులను చిరకాలమునుండి పోషించుచున్నాను. నేను మరణించిన పిమ్మట వారు ఏ విధముగా జీవితమును సాగింతురో కదా !

మూ. వృద్ధౌ చ మాతాపితరావహం చై కేషుణా హతాః,
కేన స్మ నిహతాః సర్వే సుబాలేనాకృతాత్మనా. 35

ప్ర. అ. వృద్ధౌ = వృద్ధులైన, మాతాపితరౌ = నాతల్లిదండ్రులు, అహం చ = నేనూ, ఏకేషుణా = ఒక్క బాణముచేత, హతాః = చంపబడితిమి. అకృతాత్మనా = మనోనిగ్రహము లేని, సుబాలేన = చాల మూఢుడైన, కేన = ఎవని చేత, సర్వే = మే మందరము, నిహతాః స్మ = చంపబడితిమి ?

తా. నా తల్లిదండ్రులు, నేనూ కూడా ఒకే బాణముచేత చంపబడినాము. ఈ విధముగా మమ్ములనందరినీ చంపిన, ఆ మనోనిగ్రహము లేని పరమ మూఢు డెవ్వడో కదా ! 35

మూ. తాం గిరం కరుణాం శ్రుత్వా మమ ధర్మానుకాఙ్క్షిణః,
కరాభ్యాం సశరం చాపం వ్యథితస్యాపతద్భువి. 36

ప్ర. అ. కరుణామ్ = దీనమైన, తాం గిరమ్ = ఆ వాక్కును, శ్రుత్వా = విని, ధర్మానుకాఙ్క్షిణః = ధర్మమునుకోరు, వ్యథితస్య = దుఃఖితుడ నైన, మమ = నాయొక్క, కరాభ్యామ్ = చేతులనుండి, సశరమ్ = బాణముతో కూడిన, చాపమ్ = ధనుస్సు, భువి = భూమియందు, అపతత్ = పడెను.

తా. దీనము లైన ఆ మాటలు వినగానే, ధర్మమునందు ఆసక్తి గల నాకు చాల వ్యథ కలిగినది. నా చేతులనుంచి శరచాపములు జారి నేలపై పడినవి. 36

మూ. తస్యాహం కరుణం శ్రుత్వా నిశి లాలపతో బహు,
సంభ్రాన్తః శోకవేగేన భృశమాస విచేతనః. 37

ప్ర. అ. అహమ్ = నేను, నిశి = రాత్రియందు, బహు = అత్యధికముగా, లాలపతః = విలపించుచున్న, తస్య = అతనియొక్క, కరుణమ్ = దీనాలాపమును, శ్రుత్వా = విని, శోకవేగేన = దుఃఖవేగముచేత, సంభ్రాన్తః = తొట్రుపాటు చెందిన వాడనై, భృశమ్ = మిక్కిలి, విచేతనః = చైతన్యము లేనివాడను, అస = అయితిని.

తా. రాత్రి ఆ విధముగ మిక్కిలి విలపించుచున్న ఆతని దీనవచనములు విని శోకవేగముచే తొట్రుపడుచున్న నా మనస్సు చాల వికల మైపోయెను. 37

మూ. తం దేశమహమాగమ్య దీనసత్త్వ్వః సుదుర్మనాః,
అపశ్యమిషుణా తీరే సరయ్వాస్తాపసం హతమ్. 38
అవకీర్ణజటాభారం ప్రవిద్ధకలశోదకమ్,
పాంసుశోణితదిగ్ధాఙ్గం శయానం శల్యపీడితమ్. 39

ప్ర. అ. అహమ్ = నేను, దీనసత్త్వ్వః = తరిగిపోయిన బలము కలవాడనై, సుదుర్మనాః = మిక్కిలి దుఃఖించుచున్న మనస్సు కలవాడనై, తం దేశమ్ = ఆ ప్రదేశమును, ఆగమ్య = చేరి, సరయ్వాః = సరయూనదియొక్క, తీరే = తీరమునందు, ఇషుణా = బాణముచే, హతమ్ = కొట్టబడినవాడూ, అవకీర్ణజటాభారమ్ = చెదరిన జటాభారము కలవాడూ, ప్రవిద్ధకలశోదకమ్ = దూరముగా చిమ్మివేయబడిన కలశోదకము కలవాడూ, పాంసుశోణితదిగ్ధాఙ్గమ్ = పరాగముచేతను, రక్తముచేతను పూయబడిన శరీరము కలవాడూ, శయానమ్ = పడియున్నవాడూ, శల్యపీడితమ్ = ములికిచేత పీడింపబడినవాడూ అయిన, తాపసమ్ = మునిని, అపశ్యమ్ = చూచితిని.

తా. బలము ఉడిగిపోయి, మనస్సులో మిగుల దుఃఖించుచు, నేను ఆ ప్రదేశమునకు వెళ్ళి సరయూనదీ తీరమున బాణముచే హతుడై, శల్యముచేత పీడింపబడుచు, నేలపై పడి యున్న మునికుమారుని చూచితిని. ఆతని జటాభారము

విడిపోయి చెదరి ఉండెను. కలశలోని ఉదకము దూరముగా పడిపోయెను. అతని శరీర మంతయు పరాగము చేతను, రక్తముచేతను కప్పబడి ఉండెను. 38,39

మూ. స మాముద్వీక్ష్య నేత్రాభ్యాం త్రస్తమస్వస్థచేతసమ్,
ఇత్యువాచ తతః క్రూరం దిధక్షన్నివ తేజసా. 40

ప్ర. అ. సః=అతడు, త్రస్తమ్=భయపడినవాడను. అస్వస్థచేతసమ్ = దిగులుపడిన మనస్సు కలవాడను అయిన, మామ్ = నన్ను, తేజసా=తేజస్సుచేత దిధక్షన్నివ = కాల్చివేయదలచుచున్నవాడు వలె, నేత్రాభ్యామ్ = నేత్రములతో, ఉద్వీక్ష్య = పైకి చూచి, తతః = అటు పిమ్మట, క్రూరమ్=పరుషముగా, ఇతి= ఈ విధముగా, ఉవాచ = పలికెను.

తా. భయపడి, దిగులు చెందిన మనస్సుగల నన్ను అతడు తన తేజస్సుచేత కాల్చివేయదలచుచున్నాడా అన్నట్లు నేత్రములతో పైకి చూచి పరుషముగా ఇట్లు పలికెను. 40

మూ. కిం తవాపకృతం రాజన్ వనే నివసతా మయా,
జిహీర్షురమ్భో గుర్వర్థం యదహం తాడితస్త్వయా. 41

ప్ర. అ. రాజన్ = రాజా, గుర్వర్థమ్ = తల్లిదండ్రులకొరకు, అమ్భః = ఉదకమును, జిహీర్షుః = తీసికొనబోవకోరుచున్న, అహమ్ = నేను, త్వయా = నీచేత, తాడితః = కొట్టబడితినే! వనే=వనమునందు, నివసతా=నివసించుచున్న, మయా = నాచేత, తవ=నీకు, కిమ్ = ఏమి, అపకృతమ్ = అపకారముచేయ బడినది?

తా. రాజా! నా తలిదండ్రుల కోసము జలము తీసికొనిపోవుచున్న నన్నిట్లు కొట్టితివే —వనములో నివసించుచున్న నేను నీకు ఏమి అపకారము చేసినాను? 41

మూ. ఏకేన ఖలు బాణేన మర్మణ్యభిహతే మయి,
ద్వావన్ధౌ నిహతౌ వృద్ధౌ మాతా జనయితా చ మే. 42

ప్ర. అ. ఏకేన = ఒక్క, బాణేన = బాణముచేత, మయి = నేను, మర్మణి = మర్మస్థానమునందు, అభిహతే కొట్టబడినవాడ నగుచుండగా, మే

= నాయొక్క, మాతా = తల్లియు, జనయితా చ = తండ్రియు, అన్ధౌ = అంధులైన, ద్వౌ = ఇద్దరు, వృద్ధౌ = వృద్ధులు, నిహతాఖలు = చంపబడినారు కదా:

తా. ఒక్క బాణముతో నన్ను మర్మస్థానమునందు కొట్టుటచేత, వృద్ధులూ అంధులూ అయిన నా తలిదండ్రులను కూడ చంపి నట్లు అయినది కదా: 42

మూ. తౌ నూనం దుర్బలావన్ధౌ మత్ప్రతీక్షౌ పిపాసితౌ,
చిరమాశాకృతాం తృష్ణాం కష్టాం సంధారయిష్యతః. 43

ప్ర. అ. దుర్బలౌ = దుర్బలులు, అన్ధౌ = గ్రుడ్డివారు, పిపాసితౌ = దప్పికొన్నవారూఅయిన, తౌ = వారిద్దరు, కష్టామ్ = కష్ట మైన, ఆశాకృతామ్ = ఆశచే చేయడిన, తృష్ణామ్ = దప్పికను, చిరమ్ = చిరకాలము, సంధారయిష్యతః = ఆపుకొందురు. నూనమ్ = నిశ్చయము.

తా. దప్పికొన్న దుర్బలులు, అంధులు అయిన నా తలిదండ్రులు, నాకో సమె నిరీక్షించుచు, నేను జలము తీసికొనివచ్చెద ననుఆశతో, అతికష్టముగా దప్పికను ఆపుకొనుచుందురు. నిశ్చయము. 43

మూ. న నూనం తపసో వాస్తి ఫలయోగః శ్రుతస్య వా,
పితా యన్మాం న జానాతి శయానం పతితం భువి. 44

ప్ర. అ. నూనమ్ = నిశ్చయముగా, తపసో వా = తపస్సునకు గాని, శ్రుతస్య వా = శాస్త్రజ్ఞానమునకు గాని, ఫలయోగః = ఫలసంబంధము, నాస్తి = లేదు. యత్ = ఏ కారణము వలన, పితా = నా తండ్రి, భువి = నేలపై, పతితమ్ = పడిపోయిన, శయానమ్ = శయనించి ఉన్న, మామ్ = నన్ను గూర్చి, న జానాతి = ఎరుగడో.

తా. నేనీ విధముగ నేలపై పడి ఉన్నట్లు నా తండ్రికి తెలియదు. దీనిని బట్టి తపస్సునకు గాని, శాస్త్రజ్ఞానమునకుగాని ప్రయోజన మేమియు లేదని నిశ్చయముగ చెప్పవచ్చును. 44

మూ. జానన్నపి చ కిం కుర్యాదశక్తిరపరిక్రమః,
ఛిద్యమానమివాశక్తస్త్రాతుమన్యో నగో నగమ్. 45

ప్ర. అ. అశక్తిః=శక్తిలేనివాడు, అపరిక్రమః=నడక లేనివాడూ అయిన నా తండ్రి, ఛిద్యమానమ్=ఛేదింపబడుచున్న, నగమ్=వృక్షమును, త్రాతుమ్=రక్షించుటకు, అశక్తః=అసమర్థమైన, అన్యః=మరియొక, నగ ఇవ=వృక్షము వలె, జానన్నపి = తెలిసినవాడైనను, కిమ్=ఏమి, కుర్యాత్ = చేయును ?

తా. దుర్బలుడై, నడచుటకు కూడా శక్తి లేని నా తండ్రి, ఈ విషయము తెలిసినను ఏమిచేయగలడు : ప్రక్క నున్న వృక్షమును నరికివేయుచుండగా మరి యొక వృక్షము దాని నెట్లు రక్షింపజాలదో, అట్లే ఆత డేమియు చేయజాలడు. 45

మూ. పితుస్త్వమేవ మే గత్వా శీఘ్రమాచక్ష్వ రాఘవ,
న త్వామనుదహేత్క్రుద్ధో వనం వహ్నిరివైధితః. 46

ప్ర. అ. రాఘవ = దశరథాః త్వమేవ = నీవే, శీఘ్రమ్ = శీఘ్రముగా, గత్వా = వెళ్ళి, మే పితుః = నా తండ్రికి, ఆచక్ష్వ = చెప్పుము. క్రుద్ధః = కోపగించినవాడై, ఏధితః = వృద్ధిపొందింపబడిన, వహ్నిః = అగ్ని, వనమివ = వనమును వలె, త్వామ్=నిన్ను, నానుదహేత్=కాల్చివేయడు.

తా. దశరథా : నా తండ్రి కోపగించి, రగిలిన అగ్ని వనమును దహించినట్లు, నిన్ను దహించకుండ వలె నన్నచో. నీవే వెంటనే వెళ్ళి, నా తండ్రికి ఈ విషయమును చెప్పుము. 46

మూ. ఇయమేకపదీ రాజన్ యతో మే పితురాశ్రమః,
తం ప్రసాదయ గత్వా త్వం న త్వాం స కుపితః శపేత్.

ప్ర. అ. రాజన్ = రాజా, యతః = ఎటు వైపు, మే పితుః = నా తండ్రి యొక్క, ఆశ్రమః = ఆశ్రమ మున్నదో, అటు వైపు, ఇయమ్ = ఈ, ఏకపదీ= కాలిబాట (వెళ్లును). త్వమ్ = నీవు, గత్వా=వెళ్ళి, తమ్=అతనిని, ప్రసాదయ = అనుగ్రహింపచేసుకొనుము. సః=అతడు, కుపితః = కోపించినవాడై, త్వామ్ = నిన్ను, న శపేత్ = శపించకుండు గాక.

తా. రాజా : ఈ కాలిబాట నా తండ్రి ఆశ్రమమునకు పోవును. నీవు వెళ్ళి ఆతనిని ప్రతిమాలుకొనుము. అట్లు చేసినచో ఆతడు నిన్ను శపించక విడచును.

మూ. విశల్యం కురు మాం రాజన్ మర్మ మే నిశితః శరః,
రుణద్ధి మృదు సోత్సేధం తీరమమ్బురయో యథా. 48

ప్ర. ఆ. రాజన్ = రాజా! మామ్ = నన్ను, విశల్యమ్ = శల్యము లేని వానినిగా, కురు = చేయుము. నిశితః = వాడి యైన, శరః = బాణము, మే మర్మ = నా మర్మస్థానమును, మృదు = మృదు వైన, సోత్సేధమ్ = ఎత్తుతో కూడిన, తీరమ్ = తీరమును, అమ్బురయః యథా = జలవేగము వలె, రుణద్ధి = అడ్డు పెట్టు చున్నది (పీడించుచున్నది).

తా. రాజా! నా శరీరమునుండి బాణశల్యమును తీసివేయుము. వాడి యైన ని బాణము, నా మర్మస్థానమును, జలవేగము, మృదు వైన, ఎత్తైన, తీరమును పీడించి నట్లు పీడించుచున్నది. 48

వి. ఈ శ్లోక భావం అంతగా సరిగా నున్నట్లు లేదు. "బాణశల్యము నా ప్రాణాలు బైటకు పోకుండా చేయుచున్నది. తీరము జలప్రవాహమును అడ్డగించినట్లు". అని భావ ముండవలెను. ఆ భావము ఈ పాఠములో రాదు. అందు చేత ప్రాచ్య పాఠము బాగున్నది.

"విశల్యం మాం కురు క్షిప్రం త్వయాయం యోఽర్పితః శరః,
హృది వజ్రాగ్నిసంస్పర్శః ప్రాణానుపరుణద్ధి మే,
సశల్యో మరణం నాహమాప్నుయాం శల్యముద్ధర"

అని ఆ పాఠము. "తొందరగా నా శల్యమును ఊడబెరుకుము. నీవు వేసిన బాణము వజ్రాగ్నితుల్య స్పర్శతో నా ప్రాణాలను అడ్డుకొనుచున్నది. ఈ శల్యము ఉన్నంతవరకు నేను చావను. ఈ శల్యము పెరికివేయుము" అని తాత్పర్యము.

మూ. సశల్యాః క్లిశ్యతే ప్రాణైర్విశల్యో వినశిష్యతి,
ఇతి మామవిశచ్చిన్తా తస్య శల్యాపకర్షణే. 49

ప్ర. అ. సశల్యాః = శల్యముతోకూడినవా డైతే, ప్రాణైః = ప్రాణములతో, క్లిశ్యతే = బాధపడును. విశల్యాః = శల్యము లేనివా డైతే, వినశిష్యతి = మరణించును. ఇతి = ఈ విధముగా, చిన్తా = ఆలోచన, తస్య = అతనియొక్క, శల్యాప

కర్షణే = శల్యమును లాగివేయుట విషయమున, మామ్ = నన్ను, అవిశత్ = ప్రవేశించెను.

తా. ఆతని శల్యము తొలగించు విషయమున, "శల్యము లాగి వేయకున్నచో ఇతడు ప్రాణములు పోక బాధపడును. శల్యము తీసివేసినచో మరణించును. ఇపు డేమి చేయవలెను" అను చింత నాకు కలిగెను. 49

మూ. దుఃఖితస్య చ దీనస్య మమ శోకాతురస్య చ,
లక్షయామాస హృదయే చిన్తాం మునిసుత స్తదా. 50

ప్ర. అ. తదా = అప్పుడు, మునిసుతః = మునికుమారుడు, దుఃఖితస్య = దుఃఖితుడను, దీనస్య = దీనుడను, శోకాతురస్య చ = శోకముచే వ్యాకులుడను అయిన, మమ = నాయొక్క, హృదయే = హృదయమునందు, చిన్తామ్ = చింతను, లక్షయామాస = ఊహించెను.

తా. అప్పు డా మునికుమారుడు, దుఃఖితుడ నై, దీనుడ నై, శోకముతో వ్యాకులుడ నై ఉన్న నా మనస్సులోని భావమును గ్రహించెను. 50

మూ. తామ్యమానః స మాం దుఃఖాదువాచ పరమార్తవత్,
సీదమానో వివృత్తాఙ్గో వేష్టమానో గతః క్షయమ్. 51

ప్ర. అ. తామ్యమానః = బాధపడుచున్నవాడూ, సీదమానః = క్రుంగిపోవుచున్న వాడూ, వివృత్తాఙ్గః = మెలికలు తిరుగుచున్న అవయవములు కలవాడూ, వేష్టమానః = దొర్లుచున్నవాడూ, క్షయమ్ = నాశమును, గతః = పొందినవాడూ అయిన, సః = అతడు, పరమార్తవత్ = మిక్కిలి పీడితుడై, కృచ్ఛ్రాత్ = అతికష్టముగా, మామ్ = నన్ను గూర్చి, ఉవాచ = పలికెను.

తా. ఆ మునికుమారుడు బాధతో క్రుంగిపోయి, అవయవము లన్నియు మెలికలు తిరుగగా, నేలపై దొరలుచు మరణోన్ముఖు డై, చాల దుఃఖించుచు, నాతో అతికష్టము మీద ఇట్లనెను. 51

మూ. సంస్తభ్య శోకం ధైర్యేణ స్థిరచిత్తో భవామ్యహమ్,
బ్రహ్మహత్యాకృతం పాపం హృదయాదపనీయతామ్.

ప్ర. అ. అహమ్ = నేను, ధైర్యేణ = ధైర్యముచేత, శోకమ్ = శోకమును, సంస్తభ్య = అణగద్రొక్కి, స్థిరచిత్తః = స్థిరమైన చిత్తము కలవాడను, భవామి = అగుచున్నాను. బ్రహ్మహత్యాకృతమ్ = బ్రహ్మహత్యవలన కలిగిన, పాపమ్ = పాపము, హృదయాత్ = హృదయమునుండి, అపనీయతామ్ = తొలగించబడు గాక.

తా. నేను ధైర్యముతో శోకమును అణగద్రొక్కుకొని, స్థిరచిత్తుడను అగుచున్నాను. బ్రహ్మహత్యాపాపము చేసితినే అని భయపడకుము. 52

మూ. న ద్విజాతిరహం రాజన్ మా భూత్తే మనసో వ్యథా,
శూద్రాయామస్మి వైశ్యేన జాతో జనపదాధిప. 53

ప్ర. అ. జనపదాధిప = దేశాధీశుడ వైన, రాజన్ = ఓ రాజా! అహమ్ = నేను, ద్విజాతిః = బ్రాహ్మణుడను, న = కాను. తే = నీయొక్క, మనసః = మనస్సునకు, వ్యథా = బాధ, మా భూత్ = కలగకుండుగాక. వైశ్యేన = వైశ్యుని చేత, శూద్రాయామ్ = శూద్ర స్త్రీయందు, జాతః = పుట్టినవాడను, అస్మి = అయి ఉన్నాను.

తా. దేశమును పాలించు ఓ రాజా! నేను బ్రాహ్మణుడను కాను. నీవు మనస్సులో బాధ పడకుము. నేను వైశ్యజాతీయునకు శూద్రస్త్రీయందు జన్మించిన వాడను. 53

మూ. ఇతీవ వదతః కృచ్ఛ్రాద్బాణాభిహతమర్మణః,
విఘూర్ణతో విచేష్టస్య వేపమానస్య భూతలే. 54
తస్య త్వానమ్యమానస్య తం బాణమహముద్ధరమ్.
స మామువీక్ష్య సంత్రస్తో జహౌ ప్రాణాంస్తపోధనః

ప్ర. అ. ఇతీవ = ఈ విధముగా, కృచ్ఛ్రాత్ = అతికష్టముగా, వదతః = మాటలాడు చున్నవాడూ, బాణాభిహతమర్మణః = బాణముచేత కొట్టబడిన మర్మ స్థానము కలవాడూ, విఘూర్ణతః = తిరిగిపోవుచున్నవాడూ, విచేష్టస్య = చేష్ట ఉడిగిన వాడూ, భూతలే = నేలపై, వేపమానస్య = వణకుచున్న వాడూ, ఆనమ్య మానస్య = ముణుచుకొనిపోవుచున్నవాడూ అయిన, తస్య = అతనియొక్క,

తం బాణమ్ = ఆ బాణమును, అహమ్ = నేను, ఉద్ధరమ్ = లాగివేసితిని. సః తపోధనః = ఆ ముని, మామ్ = నన్ను, ఉద్వీక్ష్య = పైకి చూచి, సంత్రస్తః = భయపడినవాడై, ప్రాణాన్ = ప్రాణములను, జహౌ = విడచెను.

తా. మర్మస్థానమునందు బాణము తగిలి, తిరిగిపోవుచు, నేలపై దొరలు చున్న అతడు అతికష్టముమీద నాతో ఈ మాటలు చెప్పెను. శరీరము ముణచు కొని పోవగా అతని చేష్టలు కూడ తగ్గిపోయెను. అపు డాతని శరీరమునుండి నేను బాణమును లాగివేసితిని. ఆ సమయమునందు ఆ తపోధనుడు కండ్లెత్తి నా వైపు చూచి, భయపడుచు ప్రాణములు విడచెను. 54, 55

మూ. జలార్ద్రగాత్రం తు విలప్య కృచ్ఛ్రాత్,
మర్మవ్రణం సంతతముచ్ఛ్వసన్తమ్,
తతః సరయ్యాం తమహం శయానం,
సమీక్ష్య భద్రేఽస్మి భృశం విషణ్ణః. 56

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
త్రిషష్టితమః సర్గః.

ప్ర. ఆ. భద్రే=మంగళ స్వరూప వైన ఓ కౌసల్యాః జలార్ద్రగాత్రమ్= జలముచే తడిసిన శరీరము కలవాడూ, కృచ్ఛ్రాత్ = బాధవలన, విలప్య = విల పించి, సంతతమ్ = ఎడతెగకుండగా, ఉచ్ఛ్వసన్తమ్ = నిట్టూర్చుచున్న వాడూ, మర్మవ్రణమ్ = మర్మప్రదేశమునందు గాయము కలవాడూ, సరయ్యామ్ = సరయూనదిలో, శయానమ్ = శయనించుచున్న వాడూ అయిన, తమ్ = ఆతనిని సమీక్ష్య = చూచి, అహమ్ = నేను, తతః = దానివలన, భృశమ్ = మిక్కిలి, విషణ్ణః = దుఃఖితుడను, అస్మి = అయితిని.

తా. కౌసల్యాః మర్మప్రదేశమునందు తగిలిన గాయముచే కలిగిన బాధతో విలపించి, ఎడతెగక నిట్టూర్చుచు, నీళ్లతో తడిసి, సరయూనదిలో పడి ఉన్న అతనిని చూడగానే నాకు చాల దుఃఖము కలిగెను. 56

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో అరువదిమూడవ సర్గ సమాప్తము.

చతుఃషష్టితమః సర్గః

[దశరథుడు తాను మునికుమారుని వధించుటచే దుఃఖితుడై ఆతని తల్లిదండ్రులు విలపించుటను, వారు తన్ను శపించుటను కౌసల్యకు వినిపించి, రోదించుచు అర్ధరాత్రిసమయమున ప్రాణములు విడచుట.]

మూ. వధమప్రతిరూపం తు మహర్షేస్తస్య రాఘవః,
విలపన్నేవ ధర్మాత్మా కౌసల్యాం పున రబ్రవీత్. 1

ప్ర. అ. ధర్మాత్మా = ధర్మాత్ముడైన, రాఘవః = దశరథుడు, తస్య మహర్షేః = ఆ మహర్షియొక్క, అప్రతిరూపమ్ = సాటిలేని, వధమ్ = వధను గూర్చి, విలపన్నేవ = మాటలాడుచునే, పునః = మరల, కౌసల్యామ్ = కౌసల్యను గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. ధర్మాత్ముడైన దశరథుడు, విలపించుచునే సాటిలేని ఆ ముని కుమారవధను గూర్చి కౌసల్యతో మరల ఇట్లనెను. 1

మూ. తదజ్ఞానాన్మహత్పాపం కృత్వాహం సంకులేన్ద్రియః,
ఏకస్త్వచిన్తయం బుద్ధ్యా కథం ను సుకృతం భవేత్. 2

ప్ర. అ. అహమ్ = నేను, అజ్ఞానాత్ = అజ్ఞానమువలన, తత్ = ఆ, మహత్ = గొప్ప, పాపమ్ = పాపమును, కృత్వా = చేసి, సంకులేన్ద్రియః = వ్యాకుల మైన ఇంద్రియములు కలవాడనై, ఏకస్తు = ఒక్కడనే, కథం ను = ఎట్లు, సుకృతమ్ = చక్కగా చేయబడినది, భవేత్ = అగును అని, బుద్ధ్యా = బుద్ధితో అచిన్తయమ్ = ఆలోచించితిని.

తా. అక్కడ ఒంటరిగానే ఉన్న నేను అజ్ఞానముచే చేసిన మహాపాపము నకు వ్యాకుల మైన ఇంద్రియములు కలవాడనై, ఈ మహాపాపమునుండి బైట బడుట ఎట్లా అని నా బుద్ధితో ఆలోచించితిని. 2

మూ. తతస్తం ఘటమాదాయ పూర్ణం పరమవారిణా,
ఆశ్రమం తమహం ప్రాప్య యథాఖ్యాతపథం గతః. 3

ప్ర. అ. తతః = పిమ్మట, పరమవారిణా = ఉత్తమ మైన ఉదకముతో, పూర్ణమ్ = నిండిన, తమ్ = ఆ, ఘటమ్ = ఘటమును, ఆదాయ = గ్రహించి, యథాఖ్యాతపథమ్ = చెప్పిన విధముగా మార్గమును, ప్రాప్య = పొంది, అహమ్ = నేను, తమ్ ఆశ్రమమ్ = ఆ ఆశ్రమును, గతః = చేరితిని.

తా. పిమ్మట నేను ఆ ఘటమునందు ఉత్తమ మైన నీరు నింపుకొని, ఆ ముని కుమారుడు చెప్పిన మార్గమున ఆ ఆశ్రమమును చేరితిని. 3

మూ. తత్రాహం దుర్బలావన్ధౌ వృద్ధావపరిణాయకౌ,
అపశ్యం తస్య పితరౌ లూనపక్షావివ ద్విజౌ. 4
తన్నిమిత్తాభిరాసీనౌ కథాభిరపరిశ్రమౌ,
తామాశాం మత్కృతే హీనావుదాసీనావనాథవత్. 5

ప్ర. అ. తత్ర = అక్కడ, అహమ్ = నేను, దుర్బలౌ = దుర్బలులూ, అన్ధౌ = గ్రుడ్డివారూ, వృద్ధౌ = ముసలివారూ, అపరిణాయకౌ = నడిపించేవారు లేని వారూ, లూనపక్షౌ = ఛేదించబడిన రెక్కలు గల, ద్విజౌ ఇవ = పక్షుల వలె ఉన్నవారూ, తన్నిమిత్తాభిః = ఆ కుమారుడు నిమిత్తముగా గల, కథాభిః = కథలతో, ఆసీనౌ = కూర్చున్నవారూ, అపరిశ్రమౌ = ఏ పరిశ్రమయు లేని వారూ, మత్కృతే = నా నిమిత్తమై, తామ్ ఆశామ్ = ఆ పుత్రునికి సంబంధించిన ఆశను, హీనౌ = కోల్పోయినవారూ, అనాథవత్ = నాథుడు లేనివారు వలె, ఉదాసీనౌ = ఉత్సాహరహితులూ అయిన, తస్య = అతనియొక్క, పితరౌ = తలిదండ్రులను, అపశ్యమ్ = చూచితిని.

తా. అక్కడ నేను వృద్ధులూ, అంధులూ, దుర్బలులూ అయిన ఆ మునికుమారుని, తలిదండ్రులను చూచితిని. చేయి పట్టుకొని నడిపించువా రెవ్వరును లేకపోవుటచే వారు రెక్కలు నరికిన పక్షుల వలె ఉండిరి. మరియొక కార్య మేమియు లేక కుమారుని గూర్చిన మాటలే చెప్పుకొనుచుండిరి. రక్షకుడు లేనివారు వలె ఉత్సాహశూన్యులై ఉన్న వారికి ఉన్న కుమారుని గూర్చిన ఆశ కూడ నాచే భగ్నము చేయబడినది. 4, 5

మూ. శోకోపహతచిత్తశ్చ భయసంత్రస్తచేతసః,
తచ్చాశ్రమపదం గత్వా భూయః శోకమహం గతః. 6

ప్ర. అ. శోకోపహతచిత్తః చ = శోకముచేత కొట్టబడిన చిత్తము గల వాడనూ, భయసంత్రస్తచేతనః = రాబోవు భయమును గూర్చి దిగులు చెందిన మనస్సు కలవాడనూ అయిన, అహమ్ = నేను, తత్ = ఆ, ఆశ్రమపదమ్ = ఆశ్రమస్థానమును, గత్వా = చేరి, భూయః = ఇంకను, శోకమ్ = శోకమును, గతః = పొందితిని.

తా. అంతకు పూర్వమే శోకముచేత పీడింపబడిన చిత్తముతో, ఏమి జరుగునో అని భయ పడుచున్న నాకు ఆ ఆశ్రమమును చేరగానే ఇంకను అధికముగా దుఃఖము కలిగెను. 6

మూ. పదశబ్దం తు మే శ్రుత్వా మునిర్వాక్యమభాషత,
కిం చిరాయసి మే పుత్ర పానీయం క్షిప్రమానయ. 7

ప్ర.అ. మే=నాయొక్క, పదశబ్దమ్=అడుగుల చప్పుడును, శ్రుత్వా=విని, మునిః=ముని, వాక్యమ్=వాక్యమును, అభాషత=పలికెను. పుత్ర=కుమారా! కిమ్ = ఎందువలన, చిరాయసి = ఆలస్యము చేయుచున్నావు? క్షిప్రమ్ = శీఘ్రముగా, మే=నాకు, పానీయమ్=ఉదకమును, ఆనయ = తీసికొనిరమ్ము.

తా. నా అడుగుల చప్పుడు విని ఆ ముని ఇట్లు పలికెను. "కుమారా! ఆలస్యము చేసితి వేమి! నాకు శీఘ్రముగా ఉదకము ఇమ్ము. 7

మూ. యన్నిమిత్తమిదం తాత సలిలే క్రీడితం త్వయా,
ఉత్కణ్ఠితా తే మాతేయం ప్రవిశ క్షిప్రమాశ్రమమ్. 8

ప్ర. అ. తాత = నాయనా! త్వయా = నీచేత, యన్నిమిత్తమ్ = ఏ కారణముచేత, సలిలే = ఉదకమునందు, ఇదమ్ = ఈ, క్రీడితమ్ = క్రీడచేయ బడినదో అందువలన, ఇయమ్ = ఈ, తే మాతా=నీ తల్లి, ఉత్కణ్ఠితా = బెంగ గొన్నది. క్షిప్రమ్ = శీఘ్రముగా, ఆశ్రమమ్ = ఆశ్రమమును, ప్రవిశ = ప్రవేశించుము.

తా. నాయనా! నీ వీ విధముగా చాల నేపు నీటిలో ఆడుకొనుటచే నీ తల్లి బెంగ పెట్టుకొన్నది. శీఘ్రముగా ఆశ్రమములోనికి రమ్ము. 8

మూ. యద్వ్యలీకం కృతం పుత్ర మాత్రా తే యది వా మయా,
న తన్మనసి కర్తవ్యం త్వయా తాత తపస్వినా. 9

ప్ర. అ. పుత్ర=కుమారా! తే = నీయొక్క, మాత్రా = తల్లిచేత గాని, యది వా=లేక, మయా = నా చేత గాని, యత్ = ఏ, వ్యళీకమ్=అపరాధము, కృతమ్= చేయబడినదో, తాత = నాయనా! తపస్వినా=తపస్వి వైన. త్వయా = నీచేత, తత్ = అది, మనసి = మనస్సులో, న కర్తవ్యమ్ = ఉంచుకొనదగినది కాదు.

తా. నాయనా! కుమారా! నీ తల్లి గాని నేనుగాని ఏదైన అపరాధము చేసినచో తపఃశాలి వైన నీవు దానిని మనస్సులో ఉంచుకొనరాదు. 9

మూ. త్వం గతిస్త్వగతీనాం చ త్వం హి చక్షురచక్షుషామ్.
సమాసక్తాస్త్వయి ప్రాణాః కిం త్వం నో నాభిభాషసే.

ప్ర. ఆ. అగతీనామ్ = గతి లేని మాకు, త్వమ్ = నీవు, గతిః = గతివి. అచక్షుషామ్ = నేత్రములు లేని మాకు, త్వమ్ = నీవే, చక్షుః హి = నేత్రము కదా? ప్రాణాః=ప్రాణములు, త్వయి = నీయందు, సమాసక్తాః = లగ్నము లై ఉన్నవి. త్వమ్ = నీవు, నః = మమ్ములను, కిమ్ = ఎందువలన, నాభిభాషసే = మాటలాడకున్నావు?

తా. గతి లేని మాకు నీవే గతివి. నేత్రములు లేని మాకు నీవే నేత్రములు. మా ప్రాణములు నీ మీదనే ఆధారపడి యున్నవి. నీవు మాతో మాటలాడుటలే దేమి? 10

మూ. మునిమవ్యక్తయా వాచా తమహం సజ్జమానయా,
హీనవ్యళ్జనయా ప్రేక్ష్య భీతచిత్తఇవా బ్రువమ్. 11

ప్ర. అ. అహమ్ = నేను, తం మునిమ్ = ఆ మునిని, ప్రేక్ష్య=చూచి, భీతచిత్త ఇవ = భయపడిన చిత్తము కలవాడ నై, అవ్యక్తయా = అస్పష్టమూ,

సజ్జమానయా=కలిసిపోవుచున్నదీ, హీనవ్యఞ్జనయా = విడువబడిన హల్లులు కలదీ అయిన, వాచా = వాక్కుతో, అబ్రువమ్ = పలికితిని.

తా. నే నా మునిని చూడగానే భయపడి, అస్పష్టమూ, పదములు కలిసి పోయినదీ, హల్లులు జారిపోయినదీ అయిన వాక్కుతో ఇట్లు పలికితిని.

మూ. మనసః కర్మ చేష్టాభిరభిసంస్తభ్య వాగ్బలమ్,
ఆచచక్షే త్వహం తస్మై పుత్రవ్యసనజం భయమ్. 12

ప్ర. అహమ్=నేను, చేష్టాభిః = చేష్టలచేత, మనసః = మనస్సుయొక్క, కర్మ = కర్మను, వాగ్బలమ్ = వాక్కుయొక్క బలమును, అభిసంస్తభ్య = నిలద్రొక్కు కొని, తస్మై = అతనికి, పుత్రవ్యసనజమ్ = పుత్రవ్యసనమువలన కలిగిన, భయమ్=భయమును, ఆచచక్షే = చెప్పితిని.

తా. నేను తెచ్చిపెట్టుకొనిన కొన్ని చేష్టలచేత మనఃప్రవృత్తిని, వాగ్బలమును నిలబెట్టుకొని, ఆ ముసీశ్వరునకు పుత్రవ్యసనము వలన కలిగిన భయమును గూర్చి చెప్పితిని. 12

మూ. క్షత్రియోఽహం దశరథో నాహం పుత్రో మహాత్మనః,
సజ్జనావమతం దుఃఖమిదం ప్రాప్తం స్వకర్మజమ్. 13

ప్ర. అ. అహమ్=నేను, దశరథః=దశరథుడను పేరు గల, క్షత్రియః =క్షత్రియుడను. అహమ్ = నేను, మహాత్మనః = మహాత్ముడ వైన నీయొక్క, పుత్రః = పుత్రుడను, న = కాను. సజ్జనావమతమ్ = సజ్జనులచే నిందింపబడిన, ఇదమ్ = ఈ, స్వకర్మజమ్=స్వకర్మవలన కలిగిన, దుఃఖమ్ = దుఃఖము, ప్రాప్తమ్=వచ్చిపడినది.

తా. నేను దశరథుడనే పేరు గల క్షత్రియుడను; మహాత్ముడ వైన నీ కుమారుడు కాదు. సజ్జనులు నిందించు ఈ దుఃఖమును, చేతులార చేసిన కర్మచే తెచ్చి పెట్టుకొనినాను. 13

మూ. భగవంశ్చాపహస్తోఽహం సరయూతీరమాగతః,
జిఘాంసుః శ్వాపదం కంచిన్నిపానే చాగతం గజమ్. 14

ప్ర. అ. భగవన్ = పూజ్యుడా! అహమ్=నేను, చాపహస్తః = చాపము హస్తమునందు కలవాడ నై, కంచిత్=ఒకానొక, శ్వాపదమ్=క్రూరమృగమును, నిపానే = నీళ్ళు త్రాగు రేవులోనికి, ఆగతమ్=వచ్చిన, గజం చ=గజమును, జిఘాంసుః=చంప గోరుచున్నవాడనై, సరయూతీరమ్ = సరయూతీరమును గూర్చి, ఆగతః = వచ్చితిని.

తా. ఓ పూజ్యుడా! నేను ధనుస్సు ధరించి, వీడైన ఒక క్రూరమృగమును, నీరు త్రాగు రేవునకు వచ్చు గజమును చంపవలె ననుకోరికతో సరయూతీరమునకు వచ్చితిని. 14

మూ. తతః శ్రుతో మయా శబ్దో జలే కుమ్భస్య పూర్యతః.
ద్విపోఽయమితి మత్వాయం బాణేనాభిహతో మయా. 15

ప్ర. అ. తతః = అటుపిమ్మట, మయా = నాచేత, జలే = జలమునందు, పూర్యతః = నిండుచున్న, కుమ్భస్య = కుంభముయొక్క, శబ్దః = శబ్దము, శ్రుతః = వినబడెను. అయమ్=ఇది, ద్విపః ఇతి=ఏనుగ అని, మత్వా=తలచి, అయమ్ = ఇది, మయా = నాచేత, బాణేన = బాణముచేత, అభిహతః = చంప బడినది (కొట్టబడినది).

తా. అంతలో నాకు నీరు నింపుచున్న కుంభము ధ్వని వినబడెను, అది ఏనుగు అని తలచి నేను దానిని బాణముతో కొట్టితిని. 15

మూ. గత్వా నద్యాస్తత స్తీరమపశ్యమిషుణా హృది,
వినిర్భిన్నం గతప్రాణం శయానం భువి తాపసమ్. 16

ప్ర. అ. తతః=అటు పిమ్మట, నద్యాః=నదియొక్క, తీరమ్=తీరమును గూర్చి, గత్వా = వెళ్ళి, ఇషుణా = బాణముచేత, హృది = వక్షఃస్థలమునందు, వినిర్భిన్నమ్ = భేదింపబడిన, గతప్రాణమ్=పోయిన ప్రాణములు గల, భువి= నేలపై, శయానమ్ = పడియున్న, తాపసమ్ = మునిని, అపశ్యమ్ = చూచితిని.

తా. పిదప నదీతీరమునకు వెళ్ళి అక్కడ, బాణము వక్షఃస్థలమునందు గ్రుచ్చుకొని ప్రాణములు పోయి, నేలపై పడి యున్న మునిని చూచితిని.

మూ. భగవన్ శబ్దమాలక్ష్య మయా గజజిఘాంసునా,
విసృష్టోఽమ్బసి నారాచస్తతస్తే నిహతః సుతః. 17

ప్ర. అ. భగవన్ = పూజ్యుడా! శబ్దమ్ = శబ్దమును, ఆలక్ష్య = గురి చూచి, గజజిఘాంసునా = గజమును చంప దలచిన, మయా = నాచేత, అమ్బసి = ఉదకమునందు, నారాచః = నారాచబాణము, విసృష్టః = విడవబడినది. తతః = పిమ్మట, తే = నీయొక్క, సుతః = కుమారుడు, నిహతః = చంపబడినాడు.

తా. ఓ పూజ్యుడా! శబ్దమును లక్ష్యముగా చేసి వీనుగును చంపవలె ననుద్దేశ్యముతో నేను నారాచబాణమును విడువగా నీ కుమారుడు నిహతు డైనాడు.

మూ. తతస్తస్యైవ వచనాదుపేత్య పరితప్యతః,
స మయా సహసా బాణ ఉద్ధృతో మర్మతస్తదా. 18

ప్ర. అ. తతః = అటుపిమ్మట, పరితప్యతః = బాధపడుచున్న, తస్యైవ = అతనియొక్కయే, వచనాత్ = మాటవలన, మయా = నాచేత, తదా = అప్పుడు, ఉపేత్య = అతనినిసమీపించి, సహసా = వెంటనే, సః బాణః = ఆ బాణము, మర్మతః = మర్మస్థానమునుండి, ఉద్ధృతః = లాగివేయబడినది

తా. పిమ్మట నే నాతనిని సమీపించి, అప్పుడు బాధపడుచున్న అతని మాట ప్రకారము, ఆతని మర్మస్థానమునుండి బాణమును ఊడలాగితిని. 18

మూ. స చోద్ధృతేన బాణేన తత్రైవ స్వర్గమాస్థితః,
భవన్తౌ పితరౌ శోచన్నన్ధావితి విలప్య చ. 19

ప్ర. అ. సః చ = అతడు కూడ, పితరౌ = తలిదండ్రు లైన, భవన్తౌ = మిమ్ముల నిద్దరిని గూర్చి, శోచన్ = దుఃఖించుచు, అన్ధౌ ఇతి = మీరిరువురును అంధులు అని, విలప్య చ = విలపించి, ఉద్ధృతేన = పైకి లాగబడిన, తేన బాణేన = ఆ బాణముచేత, తత్రైవ = అచటనే, స్వర్గమ్ = స్వర్గమును, ఆస్థితః = పొందినాడు.

తా. ఆ బాణమును ఊడలాగినవెంటనే ఆతడు తలిదండ్రు లైన మీ ఇరువురను గూర్చి దుఃఖించుచు, వారు అంధు లని చెప్పి విలపించుచు అక్కడనే స్వర్గమునకు వెళ్ళినాడు. 19

మూ. అజ్ఞానాద్భవతః పుత్రః సహసాఽభిహతో మయా,
శేషమేవంగతే యత్స్యాత్ తత్ప్రసీదతు మే మునిః. 20

ప్ర. అ. అజ్ఞానాత్ = అజ్ఞానమువలన, సహసా = తొందరపాటుచే, భవతః పుత్రః = నీ కుమారుడు, మయా = నాచేత, నిహతః = చంపబడినాడు. ఏవంగతే = ఇది ఇట్లు జరిగిపోగా, యత్ = ఏది, శేషం స్యాత్ = మిగిలినదో, తత్ = దానిని, మునిః = ముని, ప్రసీదతు = అనుగ్రహించుగాక.

తా. అజ్ఞానముచే తొందరపడి నేను నీ కుమారుని చంపినాను. ఇది ఈ విధముగ జరిగిపోయినది. ఈ విషయమున నే నేమి చేయవలెనో మునీశ్వరుడు ఆజ్ఞాపించుగాక. 20

మూ. స తచ్ఛ్రుత్వా వచః క్రూరం మయోక్తమఘశంసినా,
నాశకత్తీవ్రమాయాసమకర్తుం భగవాన్ఋషిః. 21

ప్ర. అ. భగవాన్ = పూజ్యు డైన, సః ఋషిః = ఆ మునీశ్వరుడు, అఘశంసినా = చెడ్డ వార్తను చెప్పుచున్న, మయా = నాచేత, ఉక్తమ్ = పలకబడిన, క్రూరమ్ = క్రూర మైన, తత్ = ఆ, వచః = వాక్కును, శ్రుత్వా = విని, తీవ్రమ్ = తీవ్ర మైన, ఆయాసమ్ = దుఃఖమును, అకర్తుమ్ = చేయకుండుటకు, నాశకత్ = సమర్థుడుకాలేదు.

తా. దుర్వార్తను తీసికొని వచ్చిన నేను చెప్పిన ఆ క్రూర మైన మాట విని పూజ్యు డైన ఆ మునీశ్వరుడు తీక్ష్ణ మైన దుఃఖము (లేదా కోపము) కలుగకుండ ఉండజాలకపోయెను. 21

మూ. స బాష్పపూర్ణవదనో నిఃశ్వసన్ శోకకర్శితః,
మామువాచ మహాతేజాః కృతాఞ్జలిముపస్థితమ్. 22

ప్ర. అ. మహాతేజాః = గొప్ప తేజస్సు గల, సః = అతడు, బాష్పపూర్ణ వదనః = కన్నీటితో నిండిన ముఖము కలవాడై, నిశ్శ్వసన్ = నిట్టూర్చుచు, శోకకర్శితః = శోకముచేత కృశించినవాడై, కృతాఞ్జలిమ్ = చేయబడిన దోసిలి కలవాడను, ఉపస్థితమ్ = సమీపమునం దున్నవాడను అయిన, మామ్ = నన్ను గూర్చి, ఉవాచ = పలికెను.

తా. మహాతేజఃశాలి యైన ఆ మునీశ్వరుడు కన్నీళ్ళు కారుచున్న ముఖముతో నిట్టూర్చుచు, దుఃఖపీడితుడై దగ్గరనే చేతులు జోడించు కొని నిలచిఉన్న నాతో ఇట్లనెను. 22

మూ. యద్యేతదశుభం కర్మ న త్వం మే కథయేఃస్వయమ్,
ఫలేన్మూర్ధా స్మ తే రాజన్ సద్యఃశతసహస్రధా. 23

ప్ర. అ. రాజన్ = రాజా! అశుభమ్=అశుభ మైన, ఏతత్ = ఈ, కర్మ =కర్మను గూర్చి, త్వమ్=నీవు, మే=నాకు, స్వయమ్ = స్వయముగా, న కథయేః యది = చెప్పకపోయినచో, సద్యఃశతసహస్రధా = వెంటనే, తే = నీయొక్క, మూర్ధా= శిరస్సు, శతసహస్రధా = లక్ష ముక్కలుగా, ఫలేత్ స్మ = బ్రద్దలై ఉండెడిది.

తా. రాజా! నీవు చేసిన ఈ అమంగళ కృత్యమును నీవు స్వయముగా వచ్చి నాకు చెప్పకున్నచో, వెంటనే నీ శిరస్సు లక్ష ముక్కలుగా బ్రద్దలై ఉండెడిది. 23

మూ. క్షత్రియేణ వధో రాజన్ వానప్రస్థే విశేషతఃజ్ఞానపూర్వం కృతఃస్థానాచ్చ్యావయేదపి వజ్రిణమ్. 24

ప్ర. అ. రాజన్ = రాజా! క్షత్రియేణ = క్షత్రియునిచేత, జ్ఞానపూర్వమ్ = జ్ఞానము పూర్వమునందు కలుగునట్లుగా (తెలిసి), కృతఃశ = చేయబడిన, వధఃశ = వధ, విశేషతఃశ = విశేషించి, వానప్రస్థే = వానప్రస్థునియందు చేయబడిన వధ, వజ్రిణమ్ అపి = దేవేంద్రుని కూడ, స్థానాత్ = తన స్థానమునుండి, చ్యావయేత్ = పడవేయును.

తా. రాజా! క్షత్రియుడు ఎవ్వని నైన తెలిసి చంపినచో, విశేషించి వానప్రస్థుని చంపినచో, ఆ పాపము దేవేంద్రుని కూడ పదచ్యుతుని చేయును.

వి. ఈ శ్లోక భావము అంతగా సరిగా నున్నట్లు లేదు. "క్షత్రియుడు చేసిన వధ" అనగా ఎవరి వధ అని చెప్పవలెను? క్షత్రియుడు దుష్టులను సంహరించవలసినదే కదా? అందుచేత 'సత్పురుషుని వధ' అని చెప్పవలెను. 'అది ఇంద్రుని కూడ పదచ్యుతుని చేయును" అను అర్థము వచ్చును. వానప్రస్థవధ అంతకంటె పాపతరము కావచ్చును. ఏ మైనను అధ్యాహారాదులనే సరిపెట్టు

కొనవలసి యున్నది. ప్రాచ్యపాఠము బాగున్నది. ఈ ఘట్టంలో ఉన్న అర్థ భేదంతో కూడిన-

"క్షత్రియ జ్ఞానపూర్వం చేద్వానప్రస్థవధః కృతః,
స్థానా త్పచ్యావయేదాశు బ్రహ్మణమపి సుస్థితమ్"

అను శ్లోకములో వానప్రస్థవధ మాత్రమే నిర్దేశించబడినది. 24

మూ సప్తధా తు ఫలేన్మూర్ధా మునౌ తపసి తిష్ఠతి,
జ్ఞానాద్విసృజతః శస్త్రం తాదృశే బ్రహ్మచారిణి. 25

ప్ర. అ. తపసి = తపస్సులో, తిష్ఠతి = ఉన్న, మునౌ = మునియందును, తాదృశే = అట్టి, బ్రహ్మచారిణి = బ్రహ్మచారియందును, జ్ఞానాత్ = జ్ఞానము వలన, శస్త్రమ్ = శస్త్రమును, విసృజతః = ప్రయోగించువాని, మూర్ధా = శిరస్సు సప్తధా = ఏడు ముక్కలుగా, ఫలేత్ = బ్రద్దలగును.

తా. తపస్సులో నున్న మునిపై గాని, అట్టి బ్రహ్మచారిపై గాని, తెలిసి ఆయుధమును ప్రయోగించినవాని శిరస్సు ఏడు ముక్క లగును. 25

మూ. అజ్ఞానాద్ధి కృతం యస్మాదిదం తేనైవ జీవసి,
అపి హ్యద్య కులం న స్యాదిక్ష్వాకూణాం కుతో భవాన్.

ప్ర. అ. ఇదమ్ = ఈ కార్యము, యస్మాత్ = ఎందువలన, అజ్ఞానాత్ = అజ్ఞానమువలన, కృతం హి = చేయబడినదో, తేనైవ = దానిచేతనే, జీవసి = జీవించి యున్నావు. ఇక్ష్వాకూణామ్ = ఇక్ష్వాకు రాజులయొక్క, కులమపి = వంశమే, అద్య = ఇప్పుడు, న స్యాత్ హి = లేకుండ పోవును కదా? భవాన్ = నీవు. కుతః = ఎక్కడ !

నీ వీ పనిని తెలియక చేసితివి గాన ఇంకను బ్రతికి ఉన్నావు. అట్లు కానిచో నీ వేమిటి, ఇక్ష్వాకువంశమే నశించేది! 26

మూ. నయ నౌ నృప తం దేశమితి మాం చాభ్యభాషత.
అద్య తం ద్రష్టుమిచ్ఛామః పుత్రం పశ్చిమదర్శనమ్. 27

రుధిరేణావసిక్తాఙ్గం ప్రకీర్ణాజినవాససమ్,
శయానం భువి నిస్సంజ్ఞం ధర్మరాజవశం గతమ్. 28

ప్ర. అ నృప = రాజా! అద్య = ఇప్పుడు, పశ్చిమదర్శనమ్ = చివరి దర్శనము కలవాడూ, రుధిరేణ = రక్తముచేత, అవసిక్తాఙ్గమ్ = తడపబడిన శరీరము కలవాడూ, ప్రకీర్ణాజినవాససమ్ = తొలగిపోయిన కృష్ణాజిన వస్త్రము కలవాడూ, భువి = నేలపై, శయానమ్ = శయనించి ఉన్నవాడూ, నిస్సంజ్ఞమ్ = సంజ్ఞ కోల్పోయిన వాడూ, ధర్మరాజవశమ్ = యముని వశమును, గతమ్ = పొందిన వాడూ అయిన, పుత్రమ్ = పుత్రుని, ద్రష్టుమ్ = చూచుటకు, ఇచ్ఛావః = కోరుచున్నాము. తం దేశమ్ = ఆ దేశమును గూర్చి, నౌ = మమ్ములనిరువురను, నయ = తీసికొని వెళ్ళుము. ఇతి = అని, మామ్ = నన్ను గూర్చి, అభ్యభాషత చ = పలికెను.

తా. "రాజా! మా ఇద్దరినీ ఆ ప్రదేశమునకు తీసికొని వెళ్ళుము. రక్తముచే శరీరము తడిసి, వస్త్రముగా ధరించిన కృష్ణాజినము తొలగిపోయి, యమునకు వశుడై ప్రాణములు కోల్పోయి నేలపై పడి యున్న కుమారుని చివరి చూపుగా చూడవలె నని కోరుచున్నాము" అని నాతో పలికెను. 27, 28

మూ. అథాహమేకస్తం దేశం నీత్వా తౌ భృశదుఃఖితౌ,
అస్పర్శయమహం పుత్రం తం మునిం సహ భార్యయా.

ప్ర. అ. అథ = పిమ్మటి, ఏకః = ఒంటరిగా నున్న, అహమ్ = నేను, భృశదుఃఖితౌ = మిక్కిలి దుఃఖితులైన, తౌ = వారిద్దరిని, తం దేశమ్ = ఆ ప్రదేశమును గూర్చి, నీత్వా = తీసికొని వెళ్ళి, భార్యయా సహ = భార్యతో కూడిన, తం మునిమ్ = ఆ మునిని, తం పుత్రమ్ = ఆ పుత్రుని, అస్పర్శయమ్ = స్పృశింపచేసితిని.

తా. పిదప, నేను, చాల దుఃఖించుచున్న వారిద్దరినీ ఆ ప్రదేశమునకు తీసికొని వెళ్ళి ఆ మునియు, ఆతని భార్యయు తమ పుత్రుని స్పృశించు నట్లు చేసితిని. 29

మూ. తౌ పుత్రమాత్మనః స్పృష్ట్వా తమాసాద్య తపస్వినౌ,
నిపేతతుః శరీరేఽస్య పితా చాస్యేద మబ్రవీత్. 30

ప్ర. అ. తపస్వినౌ = తపశ్శాలు లైన, తౌ = వా రిద్దరును, తమ్ = ఆ, ఆత్మనః = తమయొక్క, పుత్రమ్ = పుత్రుని, ఆసాద్య = సమీపించి, స్పృష్ట్వా = స్పృశించి, అస్య = ఈతని, శరీరే = శరీరముపై, నిపేతతుః = పడిరి. అస్య = ఇతనియొక్క, పితా చ = తండ్రి కూడ, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. తపశ్శాలు లైన ఆ ఇద్దరును తమ కుమారుని సమీపించి, ఆతని శరీరమును స్పృశించి, ఆతని శరీరపై పడిరి. తండ్రి ఇట్లు పలికెను. 30

మూ. నాభివాదయసే మాద్య న చ మామభిభాషసే,
కిం ను శేషే తు భూమౌ త్వం వత్స కిం కోపితో హ్యసి

ప్ర. అ. వత్స = వత్సా! అద్య = ఇపుడు, మా = నన్ను, నాభివాదయసే = నమస్కరించుట లేదు. మామ్ = నన్ను గూర్చి, న చ అభిభాషసే = మాటలాడుట కూడ లేదు. త్వమ్ = నీవు, భూమౌ = నేలపై, కిం ను శేషే = నిద్రపోవుచున్నావా? (ఏందుచే శయనించి ఉన్నావు?) కుపితః = కోపగించినవాడవు, కిమ్ అసి = అయితివా?

తా. వత్సా! నేడు నీవు నాకు నమస్కారము చేయుట లేదు; మాట కూడ మాటలాడుట లేదు. నేలపై శయనించితివా (లేదా వీలపడియున్నావు?) లేక నాపై నీకు కోపము వచ్చినదా? 31

మూ. న త్వహం తే ప్రియః పుత్ర మాతరం పశ్య ధార్మిక,
కిం ను నాలిఙ్గసే పుత్ర సుకుమార వచో వద. 32

ప్ర. అ. ధార్మిక = ధార్మికుడ వైన, పుత్ర = కుమారా! అహమ్ = నేను, తే = నీకు, ప్రియః = ఇష్టుడను, న తు = కాకపోయినచో, మాతరమ్ = తల్లిని, పశ్య = చూడుము. పుత్ర = కుమారా! కిం ను = ఎందువలన, నాలిఙ్గసే = కౌగలించుకొనుట లేదు. సుకుమార = ఓ సుకుమారుడా! వచః = వచనమును, వద = పలుకుము.

తా. ధార్మికుడ వైన ఓ కుమారా! నేనంటే నీకు ఇష్టము లేనిచో నీ తల్లి నైనను చూడుము. పుత్రా! నన్ను ఆలింగనము చేసికొనుట లేదేమి! ఓ సుకుమారా! నాతో మాటలాడుము. 32

మూ. కస్య వాపరరాత్రేఽహం శ్రోష్యామి హృదయఙ్గమమ్,
అధీయానస్య మధురం శాస్త్రం వాన్యద్విశేషతః 33

ప్ర. అ. అపరరాత్రే = తెల్లవారుజామున, శాస్త్రమ్ = వేదమును గాని, విశేషతః = విశేషించి, అన్యద్వా = మరియొకటి గాని, అధీయానస్య = అధ్యయనము చేయుచున్న, కస్య వా = ఎవరియొక్క, హృదయంగమమ్ = మనోహర మైన, మధురమ్ = మధుర మైన ధ్వనిని, అహమ్ = నేను, శ్రోష్యామి = వినగలను?

తా. తెల్లవారు జామున వేదమును గాని, మరియొక గ్రంథమును గాని మనోహరముగా చదువుచున్న ఎవని మధురకంఠ ధ్వని నా కిటుపై వినిపించును?

మూ. కో మాం సన్ధ్యాముపాస్యైవ స్నాత్వా హుతహుతాశనః,
శ్లాఘయిష్యత్యుపాసీనః పుత్ర శోకభయార్దితమ్. 34

ప్ర అ. పుత్ర = కుమారా! కః = ఎవ్వడు, స్నాత్వా = స్నానముచేసి, సన్ధ్యామ్ = సంధ్యను, ఉపాస్యైవ = ఉపాసించిన వెంటనే, హుతహుతాశనః = హోమము చేయబడిన అగ్ని కలవాడై, ఉపాసీనః = సమీపమున కూర్చున్నవా డై, శోకభయార్దితమ్ = శోకముచేతను, భయముచేతను పీడితుడ నైన, మామ్ = నన్ను, శ్లాఘయిష్యతి = శ్లాఘించును.

తా. కుమారా! ఇటుపై ఎవ్వడు, స్నానము చేసి, సంధ్యోపాసనానంతరమే అగ్నికార్యము చేసికొని, శోకభయములతో బాధపడుచున్న నా ప్రక్కనే కూర్చుండి, నన్ను శ్లాఘించగలడు? 34

మూ. కన్దమూలఫలం హృత్వా కో మాం ప్రియమివాతిథిమ్,
భోజయిష్యత్యకర్మణ్యమప్రగ్రహమనాయకమ్. 35

ప్ర. అ. కన్దమూలఫలమ్ = దుంపలను పండ్లను, హృత్వా = తీసికొని వచ్చి, కః = ఎవడు, అకర్మణ్యమ్ = ఏ పని చేయజాలనివాడనూ, అప్రగ్రహమ్ = వీమీ సంపాదింప జాలనివాడనూ, అనాయకమ్ = నడిపించువాడు లేనివాడనూ ఆయిన, మామ్ = నన్ను, ప్రియమ్ = ప్రియు డైన, అతిథిమివ = అతిథిని వలె, భోజయిష్యతి = తినిపించగలడు?

తా. నేను ఏ పనులూ చేయక, వస్తువులను సంగ్రహింపజాలక నడిపించు వాడు లేక కూర్చొని యుండగా, కందమూల ఫలములను తెచ్చి ఎవ్వరు నన్ను ప్రియుడైన అతిథిని తినిపించినట్లు తినిపించును. 35

మూ. ఇమామన్ధాం చ వృద్ధాం చ మాతరం తే తపస్వినీమ్,
కథం వత్స భరిష్యామి కృపణాం పుత్రగర్ధినీమ్. 36

ప్ర. అ. వత్స=ఓ వత్సా! అన్ధామ్ = అంధురాలూ, వృద్ధామ్ = వృద్ధురాలూ, తపస్వినీమ్ = జాలిపడదగినదీ, కృపణామ్ = దీనురాలూ, పుత్రగర్ధినీమ్ = పుత్రునిపై ప్రేమగలదీ అయిన, ఇమామ్ = ఈ, తే మాతరమ్ = నీ తల్లిని, కథమ్=ఎట్లు, భరిష్యామి = పోషించగలను.

తా. వత్సా! పుత్రప్రేమ కలదీ, వృద్ధురాలూ, అంధురాలూ, అయిన నీ తల్లి చాల దుఃఖించుచు శోచనీయ స్థితిలో ఉన్నది. ఈమెను ఎట్లు పోషించ గలను? 36

మూ. తిష్ఠ మా మా గమః పుత్ర యమస్య సదనం ప్రతి,
శ్వో మయా సహ గన్తాసి జనన్యా చ సమేధితః. 37

ప్ర. అ. పుత్ర=పుత్రా! తిష్ఠ = ఆగుము. యమస్య = యమునియొక్క, సదనం ప్రతి = గృహమును గూర్చి, మా మా గమః=వెళ్లవద్దు. మయా = నాతోనూ, జనన్యా సహ చ = తల్లితోను, సమేధితః=కూడినవాడవై, శ్వః = రేపు, గన్తాసి = వెళ్ళగలవు,

తా. కుమారా! ఆగుము; యమలోకమునకు వెళ్ళవద్దు, వెళ్ళవద్దు. నాతోను తల్లితోను కలసి రేపు వెళ్ళెదవు లెమ్ము. 37

మూ. ఉభావపి చ శోకార్తావనాథౌ కృపణౌ వనే,
క్షిప్రమేవ గమిష్యావస్త్వయా హీనౌ యమక్షయమ్. 38

ప్ర. అ. త్వయా = నీతో, హీనౌ = హీనులమై, శోకార్తౌ = శోకముచేత పీడింపబడిన వారమూ, వనే = వనమునందు, అనాథౌ = రక్షకుడు లేనివారమూ, కృపణౌ=దీనులమూ అయిన, ఉభావపి చ=మే మిద్దరము కూడ, క్షిప్రమేవ= వెంటనే, యమక్షయమ్=యమలోకమును గూర్చి, గమిష్యావ:= వెళ్ళెదము.

తా. నీవు లేకపోవుటచే శోకార్తులమై, దీనులమై, ఈ అరణ్యములో రక్షకు లెవ్వరును లేక ఉన్న మేము ఇద్దరమూ కూడ యమలోకమునకు వచ్చెదము. 38

మూ. తతో వైవస్వతం దృష్ట్వా తం ప్రవక్ష్యామి భారతీమ్,
క్షమతాం ధర్మరాజో మే బిభృయాత్పితరావయమ్. 39

ప్ర. అ తతః=పిమ్మట, వైవస్వతమ్=ఆ యముని, దృష్ట్వా=చూచి, తమ్=ఆతనిని గూర్చి, భారతీమ్=వాక్కును, ప్రవక్ష్యామి=చెప్పెదను. ధర్మ రాజః=యమధర్మరాజు, మే=నాకు, క్షమతామ్=క్షమించుగాక. అయమ్ =ఇతడు, పితరౌ=తలిదండ్రులను, బిభృయాత్=పోషించుగాక.

తా. అక్కడ నేను యమునితో- "యమధర్మ రాజా: క్షమించుము; ఇతడు తలిదండ్రులను పోషించు నట్లు అనుమతి నిమ్ము" అని పలికెదను. 39

మూ. దాతుమర్హతి ధర్మాత్మా లోకపాలో మహాయశాః,
ఈదృశస్య మమాక్షయ్యా మేకామభయదక్షిణామ్. 40

ప్ర. అ. మహాయశాః=గొప్ప కీర్తి గలవాడూ, ధర్మాత్మా=ధర్మాత్ముడూ, లోకపాలః=లోకపాలుడూ అయిన ఆ యమధర్మరాజు, ఈదృశస్య =ఇట్టి, మమ=నాకు, అక్షయ్యామ్=అక్షయమైన, ఏకామ్=ఈ ఒక్క, అభయదక్షిణామ్=అభయపను దక్షిణను, దాతుమ్=ఇచ్చుటకు, అర్హతి= తగిఉన్నాడు.

తా ధర్మాత్ముడూ, మహాయశః శాలీ, లోకపాలకుడూ అయిన ఆ యమ ధర్మరాజు ఇట్టి స్థితిలో ఉన్న నాకు ఈ అభయదక్షిణ నొక్కదానిని ఇవ్వ గలడు. 40

మూ. అపాపోఽసి యథా పుత్ర నిహతః పాపకర్మణా,
తేన సత్యేన గచ్ఛాశు యే లోకాః శస్త్రయోధినామ్. 41

ప్ర. అ. పుత్ర=పుత్రా! పాపకర్మణా=పాపమైన కర్మ గల ఈతనిచే, నిహతః=చపబడినావు. యథా=ఎట్లు, అపాపః=పాపము లేనివాడవు, అసి =అయి ఉన్నావో, తేన=ఆ, సత్యేన=సత్యముచేత, శస్త్రయోధినామ్=శస్త్ర

ముతో యుద్ధము చేయువారికి, యే = ఏ, లోకాః = లోకము లుండునో వాటిని, అశు = శీఘ్రముగా, గచ్ఛ = పొందుము.

తా. కుమారా! నీవు ఏ పాపము లేనివాడవు. అట్టి నిన్ను ఈ పాపకర్ముడు చంపినాడు. ఈ సత్యమును పురస్కరించుకొని ఆయుధములతో యుద్ధము చేయువారికి ఏ లోకములు లభించునో వాటిని పొందుము. 41

మూ. యాన్తి శూరా గతిం యాం చ సంగ్రామేష్వనివర్తినః.
హతాస్త్వభిముఖాః పుత్ర గతిం తాం పరమాం వ్రజ.

ప్ర. అ. పుత్ర = కుమారా, సంగ్రామేషు = యుద్ధములందు, అనివర్తినః = వెనుకకు మరలని, శూరాః = శూరులు, అభిముఖాః = శత్రువునకు అభిముఖులై. యామ్ = ఏ, గతిమ్ = గతిని, యాన్తి = పొందుదురో, తామ్ = ఆట్టి, పరమామ్ = గొప్పదైన, గతిమ్ = గతిని, వ్రజ = పొందుము.

తా. కుమారా! యుద్ధములో వెనుకకు తిరగని శూరులు శత్రువులకు ఎదురుగా నిలచి, వారిచే నిహతుల ఏ ఉత్తమగతిని పొందుదురో ఆ గతిని పొందుము. 42

మూ. యాం గతిం సగరః శైబ్యో దిలీపో జనమేజయః,
నహుషో దున్దుమారశ్చ ప్రాప్తాస్తాం గచ్ఛ పుత్రక.

ప్ర. అ. పుత్రక = కుమారా! సగరః = సగరుడు, శైబ్యః = శైబ్యుడు, దిలీపః = దిలీపుడు, జనమేజయః = జనమేజయుడు, నహుషః = నహుషుడు, దున్దుమారశ్చ = దుందుమారుడును, యామ్ = ఏ, గతిమ్ = గతిని, ప్రాప్తాః = పొందినారో, తామ్ = దానిని, గచ్ఛ = పొందుము.

తా. పుత్రా! సగరుడు, శైబ్యుడు, దిలీపుడు, జనమేజయుడు, నహుషుడు దుందుమారుడు, ఏ గతి పొందినారో ఆట్టి సద్గతి నీకు లభించు గాక. 43

మూ. యా గతిః సర్వసాధూనాం స్వాధ్యాయాత్తపసా చ యా
యా భూమిదస్యాహితాగ్నేరేకపత్న్యా వ్రతస్య చ.
గోసహస్రప్రదాతౄణాం యా యా గురుభృతామపి
దేహన్యాసకృతాం యా చ తాం గతిం గచ్ఛ పుత్రక.

ప్ర. అ. పుత్రక = కుమారా: సర్వసాధూనామ్ = సమస్త మైన సత్పు రుషులకును, యా = ఏ, గతిః = గతియో, స్వాధ్యాయాత్ = స్వాధ్యాయము వలన, తపసా చ = తపస్సు చేతను, యా = ఏ గతియో. భూమిదస్య = భూదా నము చేసినవానికిని, ఆహితాగ్నేః = ఆహితాగ్నికిని, ఏకపత్నీవ్రతస్య చ = ఏక పత్ని వ్రతము కలవానికిని, యా = ఏ గతియో, గోసహస్రప్రదాతృణామ్ = గో సహస్ర దానము చేసిన వారికి, యా = ఏ గతియో, గురుభృతామపి = పూజ్యు లను పోషించువారికి, యా = ఏ గతియో, దేహన్యాసకృతామ్ = దేహత్యాగము చేసినవారలకు, యా చ = = ఏ గతియో, తాం గతిమ్ = ఆ గతిని, గచ్ఛ = పొందుము.

తా. కుమారా! సమస్తమైన సాధువులకు ఏ గతి లభించునో, స్వాధ్యాయము వలనను, తపస్సువలనను ఏ గతి లభించునో, భూదానము చేసినవానికిని, ఆహితాగ్నికిని, ఏకపత్నీవ్రతము పాటించువానికిని ఏ గతి లభించునో, వేయి గోవులను దానము చేసినవారికి ఏ గతి లభించునో, పెద్దలను పోషించు వారికి ఏ గతి లభించునో, గంగాదిపుణ్యనదులలో సంకల్పపూర్వకముగా దేహ త్యాగము చేసినవారికి ఏ గతి లభించునో ఆ గతి నీకు లభించుగాక. 44, 45

మూ. న హి త్వస్మిన్ కులే జాతో గచ్ఛత్వకుశలాం గతిమ్,
స తు యాస్యతి యేన త్వం నిహతో మమ బాన్ధవః. 46

ప్ర. అ. అస్మిన్ = ఈ, కులే = కులమునందు, జాతః = పుట్టినవాడు, అకుశలామ్ = క్షేమము కాని, గతిమ్ = గతిని, న గచ్ఛతి హి = పొందడు కదా: తు = కాని, మమ = నాయొక్క, బాన్ధవః = బంధువైన, త్వామ్ = నీవు, యేన = = ఎవనిచేత, నిహతః = చంపబడితివో, సః = అతడు, యాస్యతి = పొంద గలడు.

తా. మన కులములో పుట్టినవాని కెవ్వనికిని చెడ్డ గతి రాదు. నా కుమా రుడవైన నిన్ను చంపినవానికే అట్టి గతి కలుగును. 46

మూ. ఏవం స కృపణం తత్ర పర్యదేవయతాసకృత్,
తతోఽస్మై కర్తుముదకం ప్రవృత్తః సహ భార్యయా.

ప్ర. అ. సః = అతడు, ఏవమ్ = ఈ విధముగా, తత్ర = అక్కడ, అసకృత్ = మాటి మాటికిని, కృపణమ్ = దీనముగా, పర్యదేవయత = ఏడ్చెను. తతః = పిమ్మట, అస్య = ఈతనికి, భార్యయా సహ = భార్యతో కూడ, ఉదకం కర్తుమ్ = ఉదకక్రియలు చేయుటకు, ప్రవృత్తః = ఉద్యమించెను.

తా. ఈ విధముగా ఆ ముని అక్కడ చాల సేపు ఏడ్చెను. పిమ్మట, భార్యాసహితు డైన ఆతడు కుమారునకు ఉదకక్రియలు చేయుటకు ప్రారంభించెను.

మూ. స తు దివ్యేన రూపేణ మునిపుత్రః స్వకర్మభిః,
స్వర్గమధ్యారుహత్ క్షిప్రం శక్రేణ సహ ధర్మవిత్. 48

ప్ర. అ. ధర్మవిత్ = ధర్మవేత్త యైన, సః = ఆ, మునిపుత్రస్తు = ముని కుమారు డైతే, స్వకర్మభిః = తన పుణ్య కర్మలచేత, శక్రేణ సహ = ఇంద్రునితో కూడిన వా డై, దివ్యేన = దివ్య మైన, రూపేణ = రూపముతో, క్షిప్రమ్ = శీఘ్రముగా, స్వర్గమ్ = స్వర్గమును, అధ్యారుహత్ = అధిరోహించెను.

తా. ధర్మవేత్త యైన ఆ మునికుమారుడు తన పుణ్య కర్మల ఫలముగ, దివ్యరూపము ధరించి, దేవేంద్రునితో కూడ శీఘ్రముగా స్వర్గలోకమునకు వెళ్లెను.

మూ ఆబభాషే చ వృద్ధౌ తౌ సహ శక్రేణ తాపసః,
ఆశ్వాస్య చ ముహూర్తం చ పితరౌ వాక్యమబ్రవీత్. 49

ప్ర. అ. సహ శక్రేణ = దేవేంద్రునితో కూడిన, సః తాపసః = ఆ ముని, తౌ = ఆ, వృద్ధౌ = వృద్ధులను గూర్చి, ఆబభాషే చ = మాటలాడెను. పితరౌ = తలిదండ్రులను, ముహూర్తమ్ = క్షణకాలము, ఆశ్వాస్య = ఓదార్చి, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. ఇంద్ర సమేతు డైన ఆ మునికుమారుడు ఆ వృద్ధులతో మాటలాడెను. తలిదండ్రులను క్షణకాలము పాటు ఓదార్చి వారితో ఇట్లు పలికెను. 49

మూ. స్థానమస్మి మహత్ప్రాప్తో భవతోః పరిచారణాత్,
భవన్తావపి చ క్షిప్రం మమ మూలమితోష్యతః. 50

ప్ర. అ. భవతోః = మీ ఇద్దరి యొక్క, పరిచారణాత్ = సేవ చేయుట వలన, మహత్ = గొప్ప, స్థానమ్ = స్థానమును, ప్రాప్తః అస్మి = పొందితిని. భవన్తౌ అపి చ = మీరు కూడా, క్షిప్రమ్ = శీఘ్రముగా. మమ = నా యొక్క, మూలమ్ = సమీపమును, ఉపైష్యతః = పొందగలరు.

తా. మీకు సేవ చేయుటవలన ఉత్తమస్థానమును పొంద గలిగితిని. మీరు కూడ శీఘ్రముగ నా సమీపమునకు రాగలరు. 50

మూ. ఏవముక్త్వా తు దివ్యేన విమానేన వపుష్మతా,
ఆరురోహ దివం క్షిప్రం మునిపుత్రో జితేన్ద్రియః. 51

ప్ర. అ. జితేన్ద్రియః = జయించబడిన ఇంద్రియములు గల, మునిపుత్రః = మునికుమారుడు, ఏవమ్ = ఇట్లు, ఉక్త్వా = పలికి, వపుష్మతా = మంచి ఆకారము గల, దివ్యేన = దివ్య మైన, విమానేన = విమానముచేత. క్షిప్రమ్ = శీఘ్రముగా, దివమ్ = స్వర్గమును, ఆరురోహ = ఎక్కెను.

తా. జితేంద్రియు డైన ఆ మునికుమారుడు ఇట్లు పలికి, అంద మైన దివ్య విమానము పై ఎక్క వెంటనే స్వర్గమునకు వెళ్ళెను. 51

మూ. స కృత్వా తూదకం తూర్ణం తాపసః సహ భార్యయా,
మామువాచ మహాతేజాః కృతాఞ్జలిముపస్థితమ్. 52

ప్ర. అ. మహాతేజాః = గొప్ప తేజస్సు గల, సఃతాపసః = ఆ ముని, భార్యయా సహ = భార్యతో కూడా, తూర్ణమ్ = శీఘ్రముగా, ఉదకం కృత్వా = ఉదకక్రియ చేసి, కృతాఞ్జలిమ్ = చేయబడిన దోసిలి కల, ఉపస్థితమ్ = సమీపమునందున్న, మామ్ = నన్ను గూర్చి, ఉవాచ = పలికెను.

తా. గొప్ప తేజస్సు గల ఆ ముని భార్యా సమేతుడై, జలతర్పణములు శీఘ్రముగ ముగించుకొని, దగ్గరనే అంజలి ఘటించి నిలచిన నాతో ఇట్లనెను. 52

మూ. అద్యైవ జహి మాం రాజన్ మరణే నాస్తి మే వ్యథా,
యచ్ఛరేణైకపుత్రం మాం త్వమకర్షీరపుత్రకమ్. 53

ప్ర. అ. రాజన్ = రాజా! త్వమ్ = నీవు, యత్ = ఏ కారణమువలన, ఏక పుత్రమ్ = ఒకే పుత్రుడు గల, మామ్ = నన్ను, శరేణ = బాణముచేత, అపుత్రకమ్

= పుత్రుడు లేనివానినిగా, అకార్షీః = చేసితివో, ఆ కారణమువలన, అద్యైవ = ఇప్పుడే, మామ్ = నన్ను, జహి = చంపుము. మే = నాకు, మరణే = మరణము నందు, వ్యథా = బాధ, నాస్తి = లేదు.

తా. రాజా ! బాణముచే నా ఏకైకపుత్రుని చంపి నన్ను పుత్రుడు లేని వానినిగా చేసితివి కదా ! నన్ను కూడ ఇప్పుడే చంపివేయుము. మరణమును గూర్చి నాకు బాధ లేదు.

మూ. త్వయా తు యదవిజ్ఞానాన్నిహతో మే సుతః శుచిః.
తేన త్వామభిశప్స్యామి సుదుఃఖమతిదారుణమ్. 54

ప్ర. అ. త్వయా = నీచేత, అవిజ్ఞానాత్ = అజ్ఞానమువలన, మే = నా యొక్క, శుచిః = పవిత్రు డైన, సుతః = కుమారుడు, యత్ = ఏ కారణమువలన, నిహతః = చంపబడినాడో. తేన = ఆ కారణముచేత, త్వామ్ = నిన్ను, సుదుఃఖమ్ = చాల దుఃఖము కలుగునట్లు, అతిదారుణమ్ = మిక్కిలి దారుణముగాను, అభి శప్స్యామి = శపించెదను.

తా. నీవు, పవిత్రుడైన నా కుమారుని తెలియక చంపినను, నీకు చాలా దుఃఖము కలుగు నట్లు, భయంకర మైన శాపము నిచ్చెదను. 54

మూ. పుత్రవ్యసనజం దుఃఖం యదేతన్మమ సాంప్రతమ్,
ఏవం త్వం పుత్రశోకేన రాజన్ కాలం కరిష్యసి. 55

ప్ర. అ. సాంప్రతమ్ = ఇప్పుడు, యత్ = ఏ, ఏతత్ = ఈ, పుత్రవ్యస నజమ్ = పుత్రవ్యసనమువలన కలిగిన, దుఃఖమ్ = దుఃఖము కలదో, ఏవమ్ = ఇట్లే, రాజన్ = రాజా! త్వమ్ = నీవు, పుత్రశోకేన = పుత్రశోకముచేత, కాలం కరిష్యసి = కాలము చేయగలవు.

తా. రాజా! ఇపుడు నేను పుత్రశోకముతో బాధపడుచున్నట్లే నీవు కూడా పుత్ర శోకముతో బాధపడుచు మరణించగలవు. 55

మూ. అజ్ఞానాత్తు హతో యస్మాత్ క్షత్రియేణ త్వయా మునిః,
తస్మాత్త్వాం నావిశత్యాశు బ్రహ్మహత్యా నరాధిప. 56

ప్ర.అ. నరాధిప=రాజా! క్షత్రియేణ=క్షత్రియుడ వైన, త్వయా=నీచేత, యస్మాత్=ఏ కారణమువలన, మునిః = ముని, అజ్ఞానాత్ = అజ్ఞానమువలన, హతః = చంపబడినాడో, తస్మాత్ = ఆ కారణమువలన, ఆశు = శీఘ్రముగా, బ్రహ్మహత్యా = బ్రహ్మహత్య, త్వామ్ = నిన్ను, న ఆవిశతి=ప్రవేశించదు.

తా. రాజా! క్షత్రియుడ వైన నీవు మునిని తెలియక చంపినవుగాన నీకు బ్రహ్మహత్యాదోషము అంటదు.

వి. బ్రహ్మహత్యాపాపము కలుగదు అనుటకు మునికుమారుడు వెనుక (63 సర్గ. 49, 50శ్లో) వేరే కారణముచెప్పినాడు. ఇక్కడ మరొకవిధముగా ఉన్నది. ఇది పరస్పరవిరోధమే. ఈశ్లోకము ప్రాచ్య పాఠములో లేదు. మునికుమారుని వచనము ప్రక్షిప్తము కావచ్చును. అతడు వేదాధ్యయన సంధ్యాఅగ్నికార్యాదులాచరించి నట్లు 33, 34 శ్లోకములలో చెప్పినది అప్పుడే కుదురును.

మూ. త్వామప్యేతాదృశో భావః క్షిప్రమేవ గమిష్యతి,
జీవితా నకరో ఘోరో దాతారమివ దక్షిణా. 57

ప్ర. అ. జీవితాన్తకరః=నీ ప్రాణములను తీయునదీ, ఘోరః=ఘోరమూ అయిన, ఏతాదృశః = ఇట్టి, భావః=భావము (పుత్రశోకము), దక్షిణా = దక్షిణ, దాతారమ్ఇవ=దాతను వలె, క్షిప్రమేవ=శీఘ్రముగనే, త్వామపి=నిన్ను కూడ; గమిష్యతి = పొందగలదు.

తా. నీ జీవితమును అంత మొందించు, ఘోర మైన ఇట్టి పుత్రశోకము, సత్పాత్ర కిచ్చిన దక్షిణ కాలాంతరమున ఫలరూపమున దాతను చేరి నట్లు నిన్ను చేరగలదు. 57

మూ. ఏవం శాపం మయి న్యస్య విలప్య కరుణం బహు,
చితామారోప్య దేహం తన్మిథునం స్వర్గమభ్యయాత్. 58

ప్ర. అ. తత్ = ఆ, మిథునమ్ = మిథునము, ఏవమ్=ఇట్లు, మయి = నాయందు, శాపమ్ = శాపమును, న్యస్య=ఉంచి, కరుణమ్=దీనముగా, బహు విలప్య=చాలావేడ్చి, దేహమ్=దేహమును, చితామ్ = చితను, ఆరోప్య = ఎక్కించి, స్వర్గమ్ = స్వర్గమును గూర్చి, అభ్యయాత్ = వెళ్ళెను.

తా. ఆ దంపతులు నన్ని విధముగా శపించి, చాల దీనముగా వీడ్చి తను శరీరములను చితిపై ఉంచి ప్రాణత్యాగము చేసి, స్వర్గమునకు వెళ్ళిరి. 58

మూ. తదేతచ్చిన్తయానేన స్మృతం పాపం మయా స్వయమ్,
తదా బాల్యాత్కృతం దేవి శబ్దవేధ్యనుకర్షిణా. 59

ప్ర. అ. దేవి = కౌసల్యాదేవీ! తదా = అప్పుడు, శబ్దవేధ్యనుకర్షిణా = శబ్దవేధిబాణమును లాగిన, మయా = నాచేత, బాల్యాత్ = అజ్ఞానమువలన, స్వయమ్ = స్వయముగా, కృతమ్ = చేయబడిన, తత్ = అట్టి, ఏతత్ = ఈ, పాపమ్ = పాపము, చిన్తయానేన = చింతించుచున్ననాచేత. స్మృతమ్ = స్మరింపబడినది.

తా. కౌసల్యా! ఆనాడు, శబ్దవేధిని ప్రయోగించి, నేను స్వయముగ అజ్ఞానముచే చేసిన పాపము, నా కీనాడు, ఆలోచించుచుండగా గుర్తుకు వచ్చినది. 59

మూ. తస్యాయం కర్మణో దేవి విపాకః సముపస్థితః,
అపథ్యైః సహ సంభుక్తే వ్యాధిరన్నరసే యథా. 60

ప్ర. అ. దేవి = కౌసల్యాదేవీ, తస్య కర్మణః = ఆ కర్మయొక్క, అయం విపాకః = ఈ ఫలితము. అన్నరసే = అన్నరసము, అపథ్యైః సహ = పథ్యము కాని వస్తువులతో, సంభుక్తే సతి = భుజింపబడగా, వ్యాధిః యథా = వ్యాధి వలె, సముపస్థితః = వచ్చినది.

తా. కౌసల్యా! అపథ్యమైన వస్తువులు కలిపి అన్నము భుజింపగా కాలాంతరమున వ్యాధి వచ్చినట్లు నేను ఎప్పుడో చేసిన ఆ కర్మకు ఫలముగా ఇది వచ్చినది. 60

మూ. తస్మాన్మమాగతం భద్రే తస్యోదారస్య తద్వచః,
యదహం పుత్రశోకేన సంత్యక్ష్యామ్యద్య జీవితమ్. 61

ప్ర. అ. భద్రే = మంగళస్వరూపురాలా! తస్మాత్ = ఆ కారణమువలన, అహమ్ = నేను, పుత్రశోకేన = పుత్రశోకముచేత, జీవితమ్ = జీవితమును, యత్ సంత్యక్ష్యామి = త్యజించగలను అను, ఉదారస్య = ఉదారు డైన, తస్య = ఆ మునియొక్క, తత్ వచః = ఆవచనము, మమ = నాకు, అద్య = ఇప్పుడు, ఆగతమ్ = వచ్చినది.

తా. కావున, ఓ కౌసల్యా ! నేను పుత్రశోకముతో మరణించగలను అని ఆ ముసీశ్వరుడు చెప్పిన మాట ఈనాడు నాకు వచ్చినది. 61

మూ. చక్షుర్భ్యాం త్వాం న పశ్యామి కౌసల్యే సాధు మాం స్పృశ,
ఇత్యుక్త్వా స రుదంస్త్రస్తో భార్యామాహ చ భూమిపః. 62

ప్ర. అ. కౌసల్యే = కౌసల్యా! చక్షుర్భ్యామ్ = నేత్రములతో, త్వామ్ = నిన్ను, న పశ్యామి = చూడ జాలకున్నాను. మా = నన్ను, సాధు = బాగుగా, స్పృశ = స్పృశించుము. భూమిపః = దశరథుడు, ఇతి = ఇట్లు, ఉక్త్వా = పలికి, రుదన్ = ఏడ్చుచు, భార్యామ్ = భార్యను గూర్చి, ఆహ చ = మరల పలికెను.

తా. "కౌసల్యా! నా దృష్టి మాదగించినది. నువ్వు నాకు కనబడుటలేదు. నన్ను స్పృశించుము" అని పలుకుచు, దశరథుడు ఏడ్చుచు, మరల ఆమెతో ఇట్లనెను. 62

మూ. ఏతన్మే సదృశం దేవి యన్మయా రాఘవే కృతమ్.
సదృశం తత్తు తస్యైవ యదనేన కృతం మయి. 63

ప్ర. అ. దేవి = ఓ దేవీ! మయా = నా చేత, యత్ = ఏది, రాఘవే = రాముని విషయమున, కృతమ్ = చేయబడినదో, ఏతత్ = ఇది. మే = నాకు, సదృశమ్ = తగినది. అనేన = ఈ రామునిచేత. మయి = నా విషయమున, యత్ = ఏది, కృతమ్ = చేయబడినదో, తత్తు = అదైతే, తస్యైవ = అతనికే, సదృశమ్ = తగినది.

తా. కౌసల్యా! రాముని విషయమున నేను చేసిన పని, (అతనిని అరణ్య వాసమునకు పంపివేయుట అనునది) పాపబుద్ధినైన నాకు తగినట్లే ఉన్నది. రాముడు నా విషయమున చేసినపని, (మారు మాటాడక అరణ్యమునకు వెళ్ళుట అనునది) అతనికే తగును. 63

మూ. దుర్వృత్తమపి కః పుత్రం త్యజేద్భువి విచక్షణః,
కశ్చ ప్రవ్రాజ్యమానో వా నాసూయేత్పితరం సుతః. 64

ప్ర. అ. భువి = ఈ భూలోకములో, విచక్షణః = బుద్ధిమంతు డైన, కః = ఎవ్వాడు, దుర్వృత్తమపి = చెడ్డ నడవడిక కలవా డైనను, పుత్రమ్ = పుత్రుని,

త్యజేత్ = విడచును; ప్రవ్రాజ్యమానో ఽపి = ప్రవాసమునకు పంపివేయబడుచున్నను, కః = ఏ, సుతః = కుమారుడు, పితరమ్ = తండ్రిని గూర్చి, నా సూయేత్ = కోపగించడు?

తా. ఈ లోకములో తెలివిగలవా డెవ్వడైనా, ఎంత చెడ్డవాని నైనను కుమారుని విడిచిపెట్టునా? ఏ కుమారుడైనా, తనను ప్రవాసమునకు పంపివేయు తండ్రిపై కోపించకుండునా! 64

మూ. యది మాం సంస్పృశేద్రామః సకృదద్య లభేత వా,
యమక్షయమనుప్రాప్తా ద్రక్ష్యన్తి న హి మానవాః. 65

ప్ర. అ. రామః = రాముడు, అద్య = ఇపుడు, సకృత్ = ఒక్క పర్యాయము, మామ్ = నన్ను, సంస్పృశేత్ = స్పృశించునా? లభేత వా = నన్ను సమీపించునా? యమక్షయమ్ = యమలోకమును, అనుప్రాప్తాః = పొందిన, మానవాః = మానవులు, న ద్రక్ష్యన్తి హి = పుత్రాదులను చూడరు కదా!

తా. నేను మరణించుటకు పూర్వము రాముడు నన్నొక్కసారి స్పృశించినను, లేదా నా దగ్గరకు వచ్చినను బాగుండెడిది. మరణానంతరము మానవులు తమ బంధువర్గమును చూడ జాలరు కదా! 66

మూ. చక్షుషా త్వాం న పశ్యామి స్మృతిర్మమ విలుప్యతే,
దూతా వైవస్వతస్యైతే కౌసల్యే త్వరయన్తి మామ్. 66

ప్ర. అ. కౌసల్యే = కౌసల్యా: చక్షుషా = నేత్రములతో, త్వామ్ = నిన్ను న పశ్యామి = చూడలేకున్నాను. మమ = నాయొక్క, స్మృతిః = స్మరణశక్తి, విలుప్యతే = లోపించుచున్నది. వైవస్వతస్య = యమునియొక్క, ఏతే దూతాః = ఈ దూతలు. మామ్ = నన్ను త్వరయన్తి = తొందరపెట్టుచున్నారు.

తా. కౌసల్యా: నా కండ్లకు నీవు కనబడుటలేదు. నా జ్ఞాపకశక్తి తగ్గిపోవుచున్నది. ఇరిగో ఈ యమదూతలు నన్ను తొందరపెట్టుచున్నారు. 66

మూ. అతస్తు కిం దుఃఖతరం యదహం జీవితక్షయే,
న హి పశ్యామి ధర్మజ్ఞం రామం సత్యపరాక్రమమ్. 67

ప్ర. అ. అహమ్ = నేను, జీవితక్షయే = మరణసమయమునందు, ధర్మజ్ఞమ్ = ధర్మముల నెరిగినవాడూ, సత్యపరాక్రమమ్ = సత్యమైన పరాక్రమము కలవాడూ అయిన, రామమ్ = రాముని, న పశ్యామి హి ఇతియత్ = చూడలేక పోవుచున్నాను అను విషయ మేది గలదో, అతః = దీనికంటె, దుఃఖతరమ్ = మిక్కిలి దుఃఖమును కలిగించునది, కిం ను = ఏమి ఉండును.

తా. మరణసమయమున నాకు ధర్మవేత్త, సత్యపరాక్రముడూ అయిన రాముడు దూర మైపోయినాడు. ఇంతకంటె అధిక మైన దుఃఖ మే దైన ఉండునా! 67

మూ. తస్యాదర్శనజః శోకః సుతస్యాప్రతికర్మణః,
ఉచ్ఛోషయతి మే ప్రాణాన్వారి స్తోకమివాతపః. 68

ప్ర. అ. అప్రతికర్మణః = సాటి లేని కార్యములు గల, తస్య సుతస్య = ఆ కుమారునియొక్క, అదర్శనజః = కనబడకపోవుటవలన కలిగిన, శోకః = శోకము, స్తోకమ్ = అల్ప మైన, వారి = ఉదకమును, ఆతపః ఇవ = ఎండ వలె, మే = నాయొక్క, ప్రాణాన్ = ప్రాణములను, ఉచ్ఛోషయతి = ఎండింప చేయుచున్నది.

తా. సాటి లేని మహాకార్యములు చేయ గల నా కుమారుడు కనబడక పోవుటచే కలిగిన శోకము స్వల్పముగా ఉన్న ఉదకమును ఎండ ఎండింపచేసి నట్లు, నా ప్రాణములను తీసివేయు చున్నది. 68

మూ. న తే మనుష్యా దేవాస్తే యే చారు శుభకుణ్డలమ్,
ముఖం ద్రక్ష్యన్తి రామస్య వర్షే పఞ్చదశే పునః. 69

ప్ర. అ. పఞ్చదశే వర్షే = పదునైదవ సంవత్సరమునందు, యే = ఎవరు, చారు = సుందరమూ, శుభకుణ్డలమ్ = శుభ మైన కుండలములు కలది అయిన, రామస్య = రామునియొక్క, ముఖమ్ = ముఖమును, పునః = మరల, ద్రక్ష్యన్తి = చూడగలరో, తే = వారు, దేవాః = దేవతలే. మనుష్యాః = మనుష్యులు, న = కారు.

తా. పదునైదవ సంవత్సరమునందు తిరిగి వచ్చిన రాముని అంద మైన కుండలశోభిత మైన ముఖమును చూడ గలుగువారు దేవతలే; మానవులు కారు.

మూ. పద్మపత్రేక్షణం సుభ్రు సుదంష్ట్రం చారునాసికమ్,
ధన్యా ద్రక్ష్యన్తి రామస్య తారాధిపనిభం ముఖమ్. 70

ప్ర. అ. పద్మపత్రేక్షణమ్ = పద్మపత్రములవంటి నేత్రములు కలది, సుభ్రు = అంద మైన కనుబొమ్మలు కలది, సుదంష్ట్రమ్ = మంచి దంతములు కలది, చారునాసికమ్ = అంద మైన ముక్కు కలది, తారాధిపనిభమ్ = చంద్రునితో సమానమూ ఆయిన, రామస్య = రామునియొక్క, ముఖమ్ = ముఖమును ధన్యాః = ధన్యులు, ద్రక్ష్యన్తి = చూడగలరు.

తా. తామరరేకుల వంటి కండ్లు, అంద మైన కనుబొమ్మలు, చక్కని పలువరస, చక్కని ముక్కు కల, చంద్రసమాన మైన రాముని ముఖమును ధన్యాత్ములు ఆతడు తిరిగి వచ్చిన తరువాత మరల చూడగలరు. 70

మూ. సదృశం శారదస్యేన్దోః ఫుల్లస్య కమలస్య చ,
సుగన్ధి మమ నాథస్య ధన్యా ద్రక్ష్యన్తి తన్ముఖమ్. 71

ప్ర. అ. శారదస్య = శరత్కాలమునకు సంబంధించిన, ఇన్దోః = చంద్రునకు, సదృశమ్ = సమానమూ. ఫుల్లస్య = వికసించిన, కమలస్య చ = పద్మమునకు కూడ సమానమూ. సుగన్ధి = మంచి గంధము గలదీ అయిన, మమ నాథస్య = నా నాథు డైన రామునియొక్క, తత్ = ఆ, ముఖమ్ = ముఖమును, ధన్యాః = ధన్యులు. ద్రక్ష్యన్తి = చూడగలరు.

తా. శరత్కాలచంద్రునితోను, వికసించిన పద్మముతోను సమాన మైన, ఉత్తమగంధము గల నా నాథుని ఆ ముఖమును ధన్యులు చూడగలరు.

వి. "సుగన్ధి మమ రామస్య ధన్యా ద్రక్ష్యన్తి యే ముఖమ్" అనుగోరఖ్‌పూర్ పాఠము బాగున్నది. "నా రాముని ముఖమును ఎవరు చూడగలరో వారు ధన్యాత్ములు" అని తాత్పర్యము. 71

మూ. నివృత్తవనవాసం తమయోధ్యాం పునరాగతమ్,
ద్రక్ష్యన్తి సుఖినో రామం శుక్రం మార్గగతం యథా. 72

ప్ర. అ. నివృత్తవనవాసమ్ = పూర్తి యైన వనవాసము కలవాడూ, అయోధ్యామ్ = అయోధ్యను గూర్చి, పునః = మరల, ఆగతమ్ = వచ్చినవాడూ ఆయిన

రామమ్ = రాముని, మార్గగతమ్ = ఆకాశమార్గమునం దున్న, శుక్రం యథా = శుక్రుని వలె, సుఖినః = సుఖవంతులు, ద్రక్ష్యన్తి = చూడగలరు.

తా. వనవాసము ముగించుకొని అయోధ్యకు తిరిగివచ్చిన రాముని, ఆకాశ మార్గమునం దున్న శుక్రుని చూచి నట్లు, సుఖవంతులు చూడగలరు. 72

మూ. కౌసల్యే చిత్తమోహేన హృదయం సీదతీవ మే,
వేదయే న చ సంయుక్తాన్ శబ్దస్పర్శరసానహమ్. 73

ప్ర. అ. కౌసల్యే = కౌసల్యా! చిత్తమోహేన = చిత్తముయొక్క మోహము చేత, మే హృదయమ్ = నాహృదయము, సీదతీవ = క్రుంగి పోవుచున్న ట్లున్నది. అహమ్ = నేను, సంయుక్తాన్ = సమీపమునకు వచ్చిన, శబ్దస్పర్శరసాన్ = శబ్ద స్పర్శరములను, న చ వేదయే = తెలుసుకొనజాలకున్నాను.

తా. కౌసల్యా! చిత్తమోహముచేత నా హృదయము క్రుంగిపోవుచున్నట్లు న్నది. నా ఇంద్రియములకు దగ్గరగ వచ్చినను శబ్దస్పర్శరూపాదులను గ్రహింప జాలకున్నాను. 73

మూ. చిత్తనాశాద్విపద్యన్తే సర్వాణ్యేవేన్ద్రియాణి మే,
క్షీణస్నేహస్య దీపస్య సంసక్తా రశ్మయో యథా. 74

ప్ర. అ. చిత్తనాశాత్ = చిత్తముయొక్క నాశమువలన, మే = నాయొక్క, సర్వాణ్యేవ = సమస్త మైన, ఇన్ద్రియాణి = ఇంద్రియములు, క్షీణస్నేహస్య = క్షీణించిన తైలము గల, దీపస్య = దీపముయొక్క, సంసక్తాః = కలిసి ఉన్న, రశ్మయః యథా = కిరణములు వలె, విపద్యన్తే = నశించుచున్నవి.

తా. మనస్సు నశించుటచే నా ఇంద్రియము లన్నియు, తైలము క్షీణించు టచే దీపకిరణములు వలె, నశించుచున్నవి.

వి. 'సంసక్తాః' కు బదులు 'సంరక్తాః' అను గోరఖ్‌పూర్ పాఠము కూడ నున్నది. సంరక్తాః = ఎఱ్ఱబారిన. దీపము శాంతించుటకుముందు దీపశిఖ ఎఱ్ఱబారుట ప్రసిద్ధము. 74

మూ. అయమాత్మభవః శోకో మామనాథమచేతనమ్,
సంసాదయతి వేగేన యథా కూలం నదీరయః. 75

ప్ర. అ. ఆత్మభవః=నానుండియే పుట్టిన లేదాకుమారుని వలన కలిగిన, అయమ్ = ఈ, శోకః = శోకము, అనాథమ్=అనాథుడనూ, అచేతనమ్ = చైతన్యము లేని వాడను అయిన, మామ్ = నన్ను, నదీరయః = నదీవేగము, కూలం యథా = గట్టును వలె, వేగేన = వేగముచేత, సంసాదయతి = నశింపచేయుచున్నది.

తా. నదీప్రవాహవేగము తీరమును కూలత్రోసి నట్లు, పుత్రవియోగముచే కలిగిన ఈ శోకము, రక్షకు లెవ్వరూ లేని, చైతన్య శూన్యుడ నైన నన్ను క్షీణింపచేయుచున్నది. 75

మూ. హా రాఘవ మహాబాహో హా మమాయాసనాశన,
హా పితృప్రియ మే నాథ హాద్య క్వాసి గతః సుత. 76

ప్ర. అ. మహాబాహో = గొప్పబాహువులుగల, హా రాఘవ = అయ్యో రామా! మమ = నాయొక్క, ఆయాసనాశన = దుఃఖమును నశింపచేయువాడా! హా = అయ్యో! హాపితృప్రియ = అయ్యో! తండ్రికి ఇష్ట మైనవాడా! మే నాథ = నా రక్షకుడా! హా సుత = అయ్యో కుమారా! క్వ = ఎచటికి, గతః అసి = వెళ్ళినావు?

తా. అయ్యో రామా! అయ్యో మహాబాహూ! అయ్యో మదీయదుఃఖనాశకా! అయ్యో పితృప్రియా! అయ్యో మద్రక్షకా! అయ్యో నా కుమారా! ఇపు డెక్కడికి వెళ్ళిపోయినావు! 76

మూ. హా కౌసల్యే నశిష్యామి హా సుమిత్రే తపస్విని,
హా నృశంసే మమామిత్రే కైకేయి కులపాంసని. 77

ప్ర. అ. హా కౌసల్యే = అయ్యో కౌసల్యా, తపస్విని = దీనురాల వైన, హా సుమిత్రే = అయ్యో సుమిత్రా! హా = అయ్యో! నృశంసే = క్రూరురాలవూ, మమ అమిత్రే = నా శత్రువూ, కులపాంసని = కులమును అపవిత్రముచేసినదానవూ అయిన, కైకేయి = కైకేయీ! నశిష్యామి = మరణించెదను.

తా. అయ్యో కౌసల్యా! అయ్యో దీనురాల వైన సుమిత్రా! అయ్యో! క్రూరురాలవూ, నాశత్రువూ, కులమును అపవిత్రము చేసినదానవూ అయిన కైకేయీ! నేనిపుడు మరణించనున్నాను. 77

మూ. ఇతి రామస్య మాతుశ్చ సుమిత్రాయాశ్చ సన్నిధౌ,
రాజా దశరథః శోచన్ జీవితాన్తముపాగమత్. 78

ప్ర. అ. రాజా=రాజైన, దశరథః=దశరథుడు, ఇతి = ఈ విధముగా, రామస్య మాతుశ్చ=రాముని తల్లియొక్క, సుమిత్రాయాః చ=సుమిత్రయొక్క, సన్నిధౌ = సన్నిధియందు, ఇతి = ఈ విధముగా, శోచన్ = దుఃఖించుచు, జీవితాన్తమ్ = మరణమును, ఉపాగమత్ = పొందెను.

దశరథమహారాజు ఈ విధముగా కౌసల్యాసుమిత్రల సమీపమున, విలపించుచు మరణించెను. 78

మూ. యదా తు దీనం కథయన్నరాధిపః,
ప్రియస్య పుత్రస్య వివాసనాతురః,
గతేఽర్ధరాత్రే భృశదుఃఖపీడితః,
తదా జహౌ ప్రాణముదారదర్శనః. 79

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
చతుఃషష్టితమః సర్గః

ప్ర. ఆ. ఉదారదర్శనః = ఉదార మైన దర్శనము గల, నరాధిపః = దశరథమహారాజు, దీనమ్ = దీనముగా, కథయన్ = ఇట్లు చెప్పుచు, పుత్రస్య = కుమారునియొక్క, వివాసనాతురః=ప్రవాసమునకు పంపివేయుటచే దుఃఖించుచు. అర్ధరాత్రే = అర్ధరాత్రి, గతే = గడచిన దగుచుండగా, యదా = ఎప్పుడు, భృశ దుఃఖపీడితః = మిక్కిలి దుఃఖముచే పీడింపబడెనో, తదా = అప్పుడు, ప్రాణమ్ = ప్రాణమును, జహౌ = విడచెను.

తా. ఆనందకర మైన దర్శనము గల ఆ దశరాథమహారాజు పుత్రుడు అరణ్యమునకు పోవుటచే దుఃఖార్తుడై ఈ విధముగా దీనముగా మాటలాడుచు, అర్ధరాత్రి గడచిన పిమ్మట దుఃఖము అధిక మగుటచే దానిని భరింపజాలక ప్రాణములు విడచెను.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో అరువది నాలుగవ సర్గ సమాప్తము.

పఞ్చషష్టితమః సర్గః

[ప్రాతఃకాలమున వందిజనులు స్తోత్రము చేయుట, రాజు మరణించుట తెలిసి రాణులు బాలికలుగునట్లు రోదించుట]

వి. దశరథుడు మునిశాపవృత్తాంతమును చెప్పి చివరకు దుఃఖము భరింపజాలక ప్రాణములు విడచి నట్లు వెనుకటి సర్గలో చెప్పబడినది. దశరథుడు అంతటి దుఃఖముతో తనకు ఆ నాడు వచ్చిన మునిశాపమును గూర్చి చెప్పుచుండగా కౌసల్య సావధానముగా విన్నట్లు గాని, చివరకు ఊఁకట్టినట్లు గాని చెప్పలేదు. ఈ విధముగా వాగి వాగి దశరథుడు మంచముపైననే మరణించగా ఆ విషయముకూడ కౌసల్యా సుమిత్రలకు తెలియలేదు. వందిమాగధాదులు వచ్చి దశరథుడు మరణించినట్లు గుర్తించిన పిమ్మట కౌసల్యాసుమిత్రలు కూడా నిద్రనుండి మేల్కొని విలపింప ప్రారంభించి నట్లు ఈ సర్గలో చెప్పబడును. ఇది కొంత అనుచితముగానే కనబడుచున్నది. కాని ప్రాచ్య పాఠములో, ఈ సర్గ ప్రారంభములో రెండు శ్లోకము లున్నవి. అవి కూడా చేర్చి చదువు కున్నచో ఉచితముగా నుండి ఈ అనుచితత్వము తొలగిపోవును. ఆ శ్లోకములు ఇవి:-

మూ. విలప్యైవ తమేవం తు తూష్ణింభూతం నరాధిపమ్,
సుప్త ఇత్యవగమ్యార్తా కౌసల్యా న వ్యబోధయత్. 1

ప్ర. అ. ఏవమ్ = ఈ విధముగా, విలప్య = విలపించి, అథ = పిమ్మట, తూష్ణిం భూతమ్ = మౌనము వహించిన, నరాధిపమ్ = రాజును, సుప్తః ఇతి = నిద్రపోయినాడు అని, అవగమ్య = భావించి, ఆర్తా = దుఃఖితురా లైన, కౌసల్యా = కౌసల్య, న వ్యబోధయత్ = మేల్కొలుపలేదు.

తా. దశరథమహారాజు ఈ విధముగా విలపించిన పిమ్మట, మౌనముగా ఉండుట చూచి, రామప్రవాసదుఃఖితురా లగు కౌసల్య, రాజుకు నిద్ర పట్టిన దని తలచి అతనిని మేల్కొలుపలేదు.

మూ. అనుక్త్వైవ చ భర్తారం కిఞ్చిచ్చోకశ్రమాలసా,
సుష్వాప శయనే భూయః పుత్రశోకార్తమానసా. 2

ప్ర అ. పుత్రశోకార్తమానసా = పుత్రశోకముచే పీడింపబడిన మనస్సు గల, శోకశ్రమాలసా=శోకమువలన కలిగిన శ్రమచేత అలసిపోయిన కౌసల్య, భర్తారమ్ = భర్తనుగూర్చి, కించిత్ = ఏమియు, అనుక్త్వైవ = పలుకకుండగనే, భూయః = మరల, శయనే = శయనమునందు, సుష్వాప = నిద్రించెను.

తా. పుత్రశోకముచే పీడిత మైన మనస్సు గల కౌసల్య శోకశ్రమచే అలసి ఉండెను. అందుచేత ఆమె భరతో ఇంక నేమియు మాటలాడక, మరల శయనముపై శయనించెను. (సుమిత్ర కూడ ఇట్లే చేసి ఉండు నని మన మూహింప వచ్చును). 2

మూ. అథ రాత్ర్యాం వ్యతీతాయాం ప్రాతరేవాపరేఽహని,
వన్దినః పర్యుపాతిష్ఠన్ తత్పార్థివనివేశనమ్. 1
సూతాః పరమసంస్కారాః మఙ్గళాశ్చోత్తమశ్రుతాః,
గాయకాః స్తుతిశీలాశ్చ నిగదన్తః పృథక్ పృథక్. 2

ప్ర. అ. అథ = అనంతరము, రాత్ర్యామ్ = రాత్రి, వ్యతీతాయామ్ = గడచిన దగుచుండగా, అపరే=తరువాతి దైన, అహని=దివసమునందు, ప్రాతః ఏవ=ప్రాతఃకాలమునందే, పరమసంస్కారాః = గొప్ప బుద్ధిసంస్కారము గల వారూ, ఉత్తమశ్రుతాః = ఉత్తమ మైన విద్య కలవారూ, మఙ్గలాశ్చ = మంగళ వాక్యములు ఉచ్చరించువారూ అయిన, సూతాః = సూతులూ (వంశావళి కీర్తించు వారూ), స్తుతిశీలాః = స్తోత్రము చేయు స్వభావముగల వారు అయిన, గాయకాః = గాయకులు, వన్దినః = స్తోత్రపాఠకులూ, పృథక్ పృథక్ = వేరువేరుగా, నిగదన్తః = చెప్పుచు, తత్ = ఆ, పార్థివనివేశనమ్=రాజగృహమును, పర్యుపాతిష్ఠన్ = సమీపించిరి.

తా. ఇంతలో రాత్రి గడచినది మరునాడు ప్రాతఃకాలమునందే ఉత్తమ మైన సంస్కారమూ విద్యా గల, మంగళవాక్యములను పలుకు సూతులూ, స్తోత్ర పాఠకులూ, స్తుతిగీతములు పాడు గాయకులూ తమ తమ స్తుతిపాఠవంశావళ్యాది పాఠములు చేయుచు రాజగృహమును చేరిరి. 1, 2

మూ. రాజానం స్తువతాం తేషాముదాత్తాభిహితాశిషామ్,
ప్రాసాదాభోగవిస్తీర్ణః స్తుతిశబ్దో హ్యవర్తత. 3

ప్ర. అ. ఉదాత్తాభిహితాశిషామ్=ఉచ్చైఃస్వరములో పలకబడిన ఆశీర్వాదములు గల వారూ, రాజానమ్=రాజును, స్తువతామ్ = స్తుతించుచున్నవారూ అయిన, తేషామ్=వారియొక్క, స్తుతిశబ్దః=స్తోత్రధ్వని, ప్రాసాదాభోగవిస్తీర్ణః =ప్రాసాదపు విశాలప్రదేశముందు విస్తరించి, అవర్తత హి=ఉండెను.

తా. ఉచ్చైఃస్వరముతో ఆశీస్సులు పలుకుచు రాజును స్తుతించుచున్న వారి స్తోత్రధ్వని ప్రాసాదముయొక్క విశాలప్రదేశమునందు వ్యాపించెను. 3

మూ. తతస్తు స్తువతాం తేషాం సూతానాం పాణివాదకాః,
అవదానాన్యుదాహృత్య పాణివాదా నవాదయన్. 4

ప్ర. అ. తతః = అటుపిమ్మట, తేషాం సూతానామ్ = ఆ సూతులు, స్తువతామ్ = స్తోత్రము చేయుచుండగా. పాణివాదకాః = చేతులతో శబ్దము చేయువారు (చప్పట్లు వేయువారు), అవదానాని=(దశరథుడు) పూర్వము చేసిన ఉత్తమకార్యములను, ఉదాహృత్య = ఉదాహరించి, పాణివాదాన్ = చప్పట్లు, అవాదయన్ = చరిచిరి.

తా. సూతులు స్తోత్రములు చేయు సమయమున పాణివాదకులు దశరథుడు పూర్వము చేసిన కృత్యములు ఉదాహరించుచు, చప్పట్లు చరుచుచు పాడిరి. 4

మూ. తేన శబ్దేన విహగాః ప్రతిబుద్ధా విసస్వనుః,
శాఖాస్థాః పఞ్జరస్థాశ్చ యే రాజకులగోచరాః. 5

ప్ర. అ. తేన = ఆ, శబ్దేన = శబ్దముచేత, శాఖాస్థాః = కొమ్మలమీదనున్నవి, పఞ్జరస్థాః చ = పంజరములో ఉన్నవీ అయిన, యే = ఏ, రాజకులగోచరాః = రాజగృహమునకు సంబంధించిన, విహగాః = పక్షులు కలవో అవి, ప్రతిబుద్ధాః = మేల్కొన్నవై, విసస్వనుః = ధ్వని చేసినవి.

తా. కొమ్మలమీదా, పంజరాలలోనూ ఉన్న రాజగృహమునకు సంబంధించిన పక్షు లన్నీ ఆ శబ్దమునకు మేల్కొని రొజచేయుట ప్రారంభించినవి. 5

మూ. వ్యాహృతాః పుణ్యశబ్దాశ్చ వీణానాం చాపి నిస్స్వనాః,
ఆశీర్గేయం చ గాథానాం పూరయామాస వేశ్మ తత్. 6

ప్ర. అ. వ్యాహృతాః = పలకబడిన, పుణ్యశబ్దాశ్చ = పుణ్యశబ్దములు, వీణానామ్ = వీణలయొక్క, నిస్స్వనాః చ = ధ్వనులూ, గాథానామ్ = గాథ లను ఛందోబద్ధరచనలయొక్క, ఆశీర్గేయం చ = ఆశీర్వాదరూప మైన గేయమూ, తత్ = ఆ, వేశ్మ = గృహమును, పూరమాయాస = నింపెను.

తా. వందిమాగధాదు లుచ్చరించిన పుణ్యశబ్దములు, వీణాధ్వనులూ, ఆశీర్వాదరూపము లైన గాథాఛందోనిబద్ధగేయములూ, ఆ గృహమును నింపి వేసినవి. 6

మూ. తతః శుచిసమాచారాః పర్యుపస్థానకోవిదాః,
స్త్రీవర్షవరభూయిష్ఠా ఉపతస్థుర్యథాపురమ్. 7

ప్ర. అ. తతః = అటుపిమ్మట, శుచిసమాచారాః = పరిశుద్ధ మైన ఆచారము కలవారూ, స్త్రీవర్షవరభూయిష్ఠాః = స్త్రీలు కంచుకులు అధికముగా కలవారూ ఆయిన, పర్యుపస్థానకోవిదాః = రాజసేవయందు నేర్పు గల జనులు, యథాపురమ్ = పూర్వమునందు వలె, ఉపతస్థుః = సేవార్థమై సమీపించిరి.

తా. పిమ్మట మంచి ఆచారము కలవారు, రాజసేవయందు నిపుణులూ, ఆయిన జనులు పూర్వము వలెనే దశరథుని సేవించుటకు వచ్చిరి. వారిలో స్త్రీలును, కంచుకులును అధికసంఖ్యలో ఉండిరి. 7

మూ. హరిచన్దనసంపృక్తముదకం కాఞ్చనైర్ఘటైః,
ఆనిన్యుః స్నానశిక్షాజ్ఞా యథాకాలం యథావిధి. 8

ప్ర. అ. స్నానశిక్షాజ్ఞాః = స్నానవిధిని ఎరిగిన పరిచారకులు, హరిచన్దన సంపృక్తమ్ = మంచిగంధముతో కూడిన, ఉదకమ్ = ఉదకమును, కాఞ్చనైః = బంగారువికార మైన, ఘటైః = ఘటములతో, యథాకాలమ్ = కాలానుసారముగా, యథావిధి = నియమానుసారముగా, ఆనిన్యుః = తీసికొనివచ్చిరి.

తా. స్నానము చేయుటలో నేర్పుగల పరిచారకులు, కాలమునకు అనుగుణముగా, నియమానుసారముగా, బంగారు ఘటములలో మంచిగంధము కలిపిన ఉదకమును తీసికొనివచ్చిరి. 8

మూ. మఙ్గలాలమ్బనీయాని ప్రాశనీయానుపస్కరాన్,
ఉపనిన్యుస్తథాప్యన్యాః కుమారీబహుకాః స్త్రియః. 9

ప్ర. అ. తథా=అట్లే, అన్యాః=ఇతర లైన, కుమారీబహుకాః=కన్యకలు అధికముగా గల, స్త్రియఃఅపి = స్త్రీలు కూడ, మఙ్గలాలమ్బనీయాని = మంగళ కరము లైన శరీరమునకు పూసికొనదగిన వస్తువులను, ప్రాశనీయాన్=తినదగిన పదార్థములను, ఉపస్కరాన్ = వస్త్రాభూషణాదులను, ఉపనిన్యుః = తిసికొని వచ్చిరి.

తా. ఎక్కువమంది కన్యక లున్న స్త్రీలు, శరీరమునకు అలదుకొనే మంగళద్రవ్యములను, తినే వస్తువులను, వస్త్రాదులను తీసికొనివచ్చిరి. 9

మూ. సర్వలక్షణసంపన్నం సర్వం విధివదర్చితమ్,
సర్వం సుగుణలక్ష్మ్యవత్తద్బభూవాభిహారికమ్. 10

ప్ర. అ. తత్ = ఆ, ఆభిహారికమ్ = రాజునిమిత్తమై తీసుకొనిపచ్చిన ద్రవ్యజాతము, సర్వమ్=అంతయు, సర్వలక్షణసంపన్నమ్=సమస్తమైన మంచి లక్షణములతో కూడినదీ, విధివత్ = యథాశాస్త్రముగా, అర్చితమ్ = పూజింపబడి నదీ, అభూత్ = అయెను. సర్వమ్ = ఆ సమస్తమూ, సుగుణలక్ష్మ్యవత్ = మంచి గుణముల లక్ష్మి కలది, ఆయెను

తా. దశరథమహారాజుకొరకై తీసికొనివచ్చిన ఆ పదార్థము లన్నియు, మంచిలక్షణములు కలవై, యథాశాస్త్రముగా అమర్చబడి,సుగుణసంపత్తుతో ప్రకా శించుచు ఉండెను. 10

మూ. తతః సూర్యోదయం యావత్సర్వం పరిసముత్సుకమ్
తస్థావనుపసంప్రాప్తం కిం స్విదిత్యుపశఙ్కితమ్. 11

ప్ర అ. తతః = పిమ్మట, సర్వమ్ = ఆ పరివార మంతయు, పరిసము త్సుకమ్=ఎక్కుప ఔత్సుక్యముతో కూడినదై, అనుపసంప్రాప్తమ్=రాజుదగ్గరకు చేరనిదై, కిం స్విత్ ఇతి = ఇది ఏమి అని, ఉపశఙ్కితమ్ = శంక కలదై, సూర్యోదయం యావత్ = సూర్యోదయము వరకును. తస్థౌ = అట్లే ఉండెను.

తా. ఆ పరిజన మంతయు, రాజుకు దగ్గరగా మాత్రము వెళ్ళక, ఔత్సు క్యముతో, ఏ మైనదా అని శంకించుచు, సూర్యోదయమువరకు అట్లే వేచి ఉండెను. 11

మూ. అథ యాఃకోసలేన్ద్రస్య శయనం ప్రత్యనన్తరాఃా,
తాఃా స్త్రియస్తు సమాగమ్య భర్తారం ప్రత్యబోధయన్. 12

ప్ర. అ. అథ = పిమ్మట, యాఃా స్త్రియఃా = ఏ స్త్రీలు, కోసలేన్ద్రస్య = దశరథమహారాజుయొక్క, శయనం ప్రతి = శయనమును గూర్చి, అనన్తరాఃా = ఆడ్డు లేనివారో, తాఃా తు = ఆ స్త్రీ లైతే, సమాగమ్య = దగ్గరకు వెళ్ళి భర్తారమ్ = ప్రభువును, ప్రత్యబోధయన్ = మేల్కొలిపిరి.

తా. అటుపిమ్మట, దశరథమహారాజు శయనము దగ్గరకు వెళ్ళుటకు అధికారము గల స్త్రీలు, ఆతని శయనముదగ్గరకు వెళ్ళి మేల్కొలిపిరి. 12

మూ. తథాప్యుచితవృత్తాస్తా వినయేన నయేన చ,
న హ్యస్య శయనం స్పృష్ట్వా కిం చిదప్యుపలేభిరే. 13

ప్ర. అ. తథాపి = అట్లైనను, వినయేన = వినయముతోను, నయేన = నీతి మార్గముచేతను, ఉచితవృత్తాఃా = తగిన ప్రవృత్తిగల, తాఃా = ఆస్త్రీలు, అస్య = ఈ దశరథునియొక్క, శయనమ్ = శయనమును, స్పృష్ట్వా = స్పృశించి, కించిత్ అపి = ఏమియు, న ఉపలేభిరే = పొందలేదు.

తా. వినయముతోను, నయముతోను ఉచితరీతిని ప్రవర్తించు ఆ స్త్రీలు దశరథుని శయనము స్పృశించి చూచినను ఏమియు తెలుసుకొనలేకపోయిరి.

మూ. తాఃా స్త్రియఃా స్వప్నశీలజ్ఞాశ్చేష్టాసంచలనాదిషు.
తా వేపథుపరీతాశ్చ రాజ్ఞఃా ప్రాణేషు శఙ్కితాఃా. 14
ప్రతిస్రోతస్తృణాగ్రాణాం సదృశం సంచకాశిరే.

ప్ర. అ. తాఃాస్త్రియఃా = ఆ స్త్రీలు, చేష్టాసంచలనాదిషు = చేష్టలు కదలికలు మొదలగువాటియందు (వాటిని బట్టి), స్వప్నశీలజ్ఞాఃా = స్వప్న (నిద్రా) స్వభావమును తెలుసుకొనగలిగినవారు. తాఃా = అట్టి ఆ స్త్రీలు, రాజ్ఞఃా = రాజుయొక్క, ప్రాణేషు = ప్రాణముల విషయమున, శఙ్కితాఃా = శంక కలిగినవారై, వేపథుపరీతాఃా చ = వణకుతో కూడినవారై, ప్రతిస్రోతస్తృణాగ్రాణామ్ = ప్రవాహమునకు ఎదురుగానిలచిన తృణాగ్రములకు, సదృశమ్ = సమానముగా, సంచకాశిరే = ప్రకాశించిరి (ఉండిరి).

తా. ఆ స్త్రీలు చేష్టలనూ, కదలికలనూ బట్టి నిద్రా స్వభావమును గుర్తింపగలిగినవారు. అట్టి ఆ స్త్రీలు, రాజు ప్రాణముల విషయమున శంకతో వణకి

పోవుచు, ప్రవాహమునకు ఎదురుగా నిలచిన తృణముల చివరిభాగములు వలె అయిరి. 14

మూ. అథ సందేహమానానాం స్త్రీణాం దృష్ట్వా చ పార్థివమ్,
యత్తదాశఙ్కితం పాపం జజ్ఞే తస్యా వినిశ్చయః. 15

ప్ర. ఆ. అథ = పిమ్మట, పార్థివమ్ = రాజును, దృష్ట్వా చ = చూచి, సందేహమానానామ్ = సందేహించుచున్న, స్త్రీణామ్ = స్త్రీలకు, యత్ = ఏ, తత్ = ఆ, పాపమ్ = పాపము, ఆశఙ్కితమ్ = శంకించబడినదో, తస్యా = దానియొక్క వినిశ్చయః = నిశ్చయము, జజ్ఞే = కలిగెను.

తా. రాజును చూచిన పిమ్మట, అంత వరకును సందేహించుచున్న స్త్రీలు ఏ పాపమును శంకించిరో, అది నిశ్చిత మాయెను. 15

మూ. కౌసల్యా చ సుమిత్రా చ పుత్రశోకపరాజితే, 16
ప్రసుప్తే న ప్రబుధ్యేతే యథా కాలసమన్వితే.

ప్ర. అ. పుత్రశోకపరాజితే = పుత్రశోకముచేత ఆవహింపబడినవారై, ప్రసుప్తే = నిద్రించుచున్న, కౌసల్యా చ = కౌసల్యయు, సుమిత్రా చ = సుమిత్రయు, కాలసమన్వితే యథా = మృత్యువుతో కూడినవారు వలె, న ప్రబుధ్యేతే = మేల్కొనలేదు.

తా. పుత్రశోకము ఆక్రమింపగా నిద్రపోవుచున్న కౌసల్యా సుమిత్రలు, మరణించిన వారు వలె మేల్కొనలేదు. 16

మూ నిష్ప్రభా చ వివర్ణా చ సన్నా శోకేన సన్నతా, 17
న వ్యరాజత కౌసల్యా తారేవ తిమిరావృతా.

ప్ర. ఆ. నిష్ప్రభా చ = కాంతి లేనిది, వివర్ణా = మారి పోయిన శరీర చ్ఛాయ గలది, శోకేన = దుఃఖముచేత, సన్నా = క్రుంగిపోయినది, సన్నతా = వంగిపోయినది అయిన, కౌసల్యా = కౌసల్య, తిమిరావృతా = చీకటిచేత ఆవరింప బడిన, తారేవ = నక్షత్రము వలె, న వ్యరాజత = ప్రకాశించలేదు.

తా. కౌసల్య శోకముచేత కాంతి విహీనురాలై, శరీరచ్ఛాయ కూడ మారి పోగా, క్రుంగి కృశించి ఉండుటచే, చీకటి కప్పిన నక్షత్రము వలె ప్రకాశించ లేదు. 17

మూ. కౌసల్యాసన్తరం రాజ్ఞః సుమిత్రా తదన్తరమ్, 18
న స్మ విభ్రాజతే దేవీ శోకాశ్రులులితాననా.

ప్ర. అ. రాజ్ఞః = రాజునకు, అనన్తరమ్ = అనంతరము, దేవీ = దేవి యైన, కౌసల్యా = కౌసల్య, తదనన్తరమ్ = ఆమె ప్రక్క, సుమిత్రా = సుమిత్ర, శోకాశ్రులులితాననా = శోకముచే కలిగిన కన్నీళ్ళచే వ్యాకులముగా చేయబడిన ముఖము గలదై, న స్మ విభ్రాజతే = ప్రకాశించలేదు.

తా. రాజు ప్రక్కనేఉన్న కౌసల్యా, ఆమె ప్రక్కనే ఉన్న సుమిత్రా కూడ దుఃఖమువలన కలిగిన కన్నీళ్లచే వ్యాకులములైన ముఖములతో ప్రకాశ హీనలుగా ఉండిరి. 18

మూ. తే చ దృష్ట్వా తథా సుప్తే శుభే దేవ్యౌ చ తం నృపమ్, 19
సుప్తమే వోద్గతప్రాణమన్తఃపురమన్యత.

ప్ర. అ. అన్తఃపురమ్ = అంతఃపురము, తథా = ఆ విధముగా, సుప్తే = నిద్రించుచున్న, శుభే = మంగళప్రద లైన, తే దేవ్యౌ = ఆ రాణులను, తమ్ = ఆ, నృపమ్ = రాజును, దృష్ట్వా = చూచి, సుప్తమేవ = నిద్రించి ఉండగానే, ఉద్గత ప్రాణమ్ = పోయిన ప్రాణములు గలవానినిగా, అమన్యత = తలచెను.

తా. ఆ విధముగా నిద్రపోవుచున్న రాణి లిద్దరినీ, ఆ రాజునూ చూచి, అంతఃపురజనులు, రాజు నిద్రలోనే మరణించె నని తలచిరి (తెలుసుకొనిరి). 19

మూ. తతః ప్రచుక్రుశుర్దీనాః సస్వరం తా వరాఙ్గనాః,
కరేణవ ఇవారణ్యే స్థానప్రచ్యుతయూథపాః. 20

ప్ర. అ. తతః = అటుపిమ్మట, తాః వరాఙ్గనాః = ఆ స్త్రీలు, అరణ్యే = అరణ్యమునందు, స్థానప్రచ్యుతయూథపాః = స్థానమునుండి తోలగిన తమగుంపు నాయకు డైన ఏనుగు గల, కరేణవః ఇవ = ఆడ ఏనుగుల వలె, దీనాః = దీనలై, సస్వరమ్ = సస్వరముగా. ప్రచుక్రుశుః = గట్టిగా అరచిరి.

తా. పిమ్మట ఆ స్త్రీ లందరును, అరణ్యములో తమ గుంపుకు నాయకు డైన గజము దూర మైపోయి నపుడు ఆడ ఏనుగలు ఏడ్చినట్లు బిగ్గరగా, సస్వ రముగా ఏడ్చిరి. 20

మూ. తాసామాక్రన్దశబ్దేన సహసోద్గతచేతనే,
కౌసల్యా చ సుమిత్రా చ త్యక్తనిద్రే బభూవతుః. 21

ప్ర. అ. కౌసల్యా చ=కౌసల్యయు, సుమిత్రా చ=సుమిత్రయు, తాసామ్ = వారియొక్క, ఆక్రన్దశబ్దేన = అరపుల ధ్వనిచేత, సహసా = హఠాత్తుగా, ఉద్గతచేతనే = పొందబడిన తెలివిగలవారై, త్యక్తనిద్రే = విడువబడిన నిద్రగల వారు, బభూవతుః = అయిరి.

తా. ఆ స్త్రీల ఆక్రందనధ్వనిచేత హఠాత్తుగా తెలివి వచ్చి, కౌసల్యా సుమిత్రలు నిద్రనుండి మేల్కొనిరి. 21

మూ. కౌసల్యా చ సుమిత్రా చ దృష్ట్వా స్పృష్ట్వా చ పార్థివమ్,
హా నాథేతి పరిక్రుశ్య పేతతుర్ధరణీతలే. 22

ప్ర. అ. కౌసల్యా చ = కౌసల్యయు, సుమిత్రా చ = సుమిత్రయు, పార్థివమ్ = రాజును, దృష్ట్వా = చూచి, స్పృష్ట్వా చ = స్పృశించి, హా నాథ ఇతి = హా నాథా! అని, పరిక్రుశ్య = అరచి, ధరణీతలే = నేలపై, పేతతుః = పడిరి.

తా. కౌసల్యాసుమిత్రలు, ఆ దశరథమహారాజును చూచి, స్పృశించి "హా నాథా!" అని అరచుచు నేలపై పడిపోయిరి. 22

మూ. సా కోసలేన్ద్రదుహితా వేష్టమానా మహీతలే, 23
న బభ్రాజ రజోధ్వస్తా తారేవ గగనాచ్చ్యుతా.

ప్ర. అ. సా=ఆ, కోసలేన్ద్రదుహితా=కోసలరాజుకుమార్తె యైన కౌసల్య, మహీతలే = నేలపై, వేష్టమానా=దొరలుచు, రజోధ్వస్తా=పరాగముచే చెడినదై, గగనాత్ = ఆకాశమునుండి, చ్యుతా = జారిపడిన, తారేవ = నక్షత్రము వలె, న బభ్రాజ = ప్రకాశించలేదు.

తా. నేలపై దొరలుచు బూడిదచే కప్పబడిన కౌసల్య, ఆకాశమునుండి క్రిందికి పడిన నక్షత్రము వలె, కాంతివిహీన అయి ఉండెను. 23

మూ. నృపే శాన్తగుణే జాతే కౌసల్యాం పతితాం భువి, 24
అపశ్యంస్తాః స్త్రియః సర్వా హతాం నాగవధూమివ.

ప్ర. అ. నృపే = రాజు, శాన్తగుణే = శాంతించిన వేడి మొద లైన గుణములు కలవాడుగా, జాతే = అనగా, సర్వాః = సమస్త మైన, తాః స్త్రియః = ఆ స్త్రీలు, భువి = నేలమీద, పతితామ్ = పడిపోయిన, కౌసల్యామ్ = కౌసల్యను, హతామ్ = చంపబడిన, నాగవధూమివ = ఆడ ఏనుగును వలె, అపశ్యన్ = చూచిరి.

తా. దశరథుడు మరణించగా, నేలపై వడి యున్న కౌసల్య ఆ స్త్రీల కందరికిని, చంపబడి నేలపై పడి ఉన్న ఆడ ఏనుగ వలె కనబడెను. 24

మూ. తతః సర్వా నరేన్ద్రస్య కైకేయీప్రముఖాః స్త్రియః, 25
రుదన్త్యః శోకసన్తప్తా నిపేతుర్గతచేతనాః.

ప్ర. అ. తతః = అటుపిమ్మట, కైకేయీప్రముఖాః = కైకేయి మొద లైన, నరేన్ద్రస్య = రాజుయొక్క, స్త్రియః = స్త్రీలు, రుదన్త్యః = ఏడ్చుచు, శోకసన్తప్తాః = శోకముచేత పీడింపబడినవారై, గతచేతనాః = పోయిన చైతన్యము కలవారై, నిపేతుః = పడిపోయిరి.

తా. కైకేయి మొద లైన రాజభార్య లందరును, ఏడ్చుచు, దుఃఖముచేత పీడితలై, స్పృహ తప్పి, నేలపై పడిపోయిరి. 25

మూ. తాభిః స బలవాన్నాదః క్రోశన్తీభిరనుద్రుతః, 26
యేన స్నీతీకృతో భూయస్తద్గృహం సమనాదయత్.

ప్ర. అ. క్రోశన్తీభిః = ఏడ్చుచున్న, తాభిః = ఆ స్త్రీలచేత, అనుద్రుతః = అనుసరింపబడిన, బలవాన్ = అధిక మైన, సః నాదః = ఆ ధ్వని, యేన = ఏగృహముచేత, స్నీతీకృతః = పెద్దదిగా చేయబడినదో, తత్ = ఆ, గృహమ్ = గృహమును, సమనాదయత్ = ధ్వనింపచేసెను.

తా. ఏడ్చుచున్న ఆ స్త్రీలు అత్యధిక మైన ఆ ధ్వనిని అనిచ్చిన్న మగునట్లు చేసిరి. ఆ ధ్వనిని గృహము(ప్రతిధ్వనిచే) ఇంకను అధికముచేయగా దానితో గృహమంతయు ధ్వనితో నిండిపోయెను. 26

మూ. తచ్చ సంత్రస్తసంభ్రాన్త పర్యుత్సుకజనాకులమ్. 27
సర్వతస్తుములాక్రన్దం పరితాపార్తబాన్ధవమ్.

సద్యోనిపతితానన్దం దీనవిక్లబదర్శనమ్, 28
బభూవ నరదేవస్య సద్మ దిష్టాన్తమీయుషః.

ప్ర. అ. దిష్టాన్తమ్=మరణమును. ఈయుషఃపొందిన, నరదేవస్య=రాజుయొక్క, తత్ సద్మ = ఆ గృహము, సంత్రస్తసంభ్రాన్త పర్యుత్సుకజనాకులమ్=భయపడి కంగారుపడు చున్న ఆతురతతో కూడిన జనముచే ఆకులముగాను, సర్వతః = అంతటను, తుములాక్రన్దమ్ = వ్యాకులమైనఆరపులుకలదిగాను, పరితాపార్తబాన్ధవమ్ = సంతాపముచే ఆర్తు లైన బంధువులు కలదిగాను, సద్యఃతత్క్షణమే, నిపతితానన్దమ్=తొలగిన ఆనందము కలదిగాను, దీనవిక్లబదర్శనమ్ = దీనమూ వ్యాకులమూ అయిన దర్శనము కలదిగాను, బభూవ = ఆయెను.

తా. దశరథుడు మరణించగనే ఆ గృహమునందు ఆనందము తొలగిపోయెను. పరిజను లందరును భయవిభ్రాంతు లై ఏమి చేయుటకును తోచక ఉండిరి. నలుమూలలనుండి ఏడ్పులు వినబడుచుండెను. బంధువు లందరును దుఃఖముచే పీడితు లైరి. ఎటు చూచినను దైన్యము, విషాదము కనబడుచుండెను.

మూ. అతీతమాజ్ఞాయ తు పార్థివర్షభం,
యశస్వినం సంపరివార్య పత్నయః.
భృశం రుదన్త్యః కరుణం సుదుఃఖితాః,
ప్రగృహ్య బాహూ వ్యలపన్ననాథవత్. 29

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
పఞ్చషష్టితమః సర్గః.

ప్ర. ఆ. పత్నయఃభార్యలు, యశస్వినమ్=యశఃశాలి యైన, పార్థివర్షభమ్ = ఆ రాజశ్రేష్ఠుని, అతీతమ్=మరణించినవానినిగా, ఆజ్ఞాయ=తెలిసికొని, సంపరివార్య=చుట్టుముట్టి, సుదుఃఖితాఃచాల దుఃఖితలై, కరుణమ్=దీనముగా, భృశమ్ = మిక్కిలి, రుదన్త్యః =ఏడ్చుచున్నవారై, బాహూ = బాహువులను, ప్రగృహ్యపట్టుకొని, అనాథవత్=అనాథలు వలె, వ్యలపన్ = విలపించిరి.

తా. యశఃశాలీ, రాజశ్రేష్ఠుడూ అయిన, దశరథుడు మరణించి నట్లు తెలియగానే ఆతని భార్యలు, ఆతనిని చుట్టుముట్టి, చాలా దుఃఖించుచు, జాలి కలుగునట్లు ఎక్కువగా ఏడ్చుచు ఒకరి చేతు లొకరు పట్టుకొని అనాథలు వలె విలపించిరి. 29

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో అరువదియైదవ సర్గ సమాప్తము.

* * *

షట్‌షష్టితమః సర్గః

[రాజుకొరకై కౌసల్య విలపించుచు కైకేయిని నిందించుట. మంత్రులు రాజు శవమును తైలపాత్రలో నుంచుట. రాణులు విలపించుట. నగరము శోభావిహీన మగుట, పురవాసుల శోకము.]

మూ. తమగ్నిమివ సంశాన్త మమ్బుహీనమివార్ణవమ్,
హతప్రభమివాదిత్యం స్వర్గస్థం ప్రేక్ష్య పార్థివమ్. 1
కౌసల్యా బాష్పపూర్ణాక్షి వివిధం శోకకర్శితా,
ఉపగృహ్య శిరో రాజ్ఞః కైకేయీం ప్రత్యభాషత. 2

ప్ర. అ. సంశాన్తమ్ = శాంతించిన, అగ్నిమివ = అగ్నిని వలె, అమ్బుహీనమ్ = ఉదకము లేని, అర్ణవమివ = సముద్రమును వలె, హతప్రభమ్ = కొట్టబడిన కాంతి గల, ఆదిత్యమివ = సూర్యుని వలె ఉన్న, స్వర్గస్థమ్ = మరణించిన, తం పార్థివమ్ = ఆ రాజును, ప్రేక్ష్య = చూచి, కౌసల్యా = కౌసల్య, బాష్పపూర్ణాక్షి = కన్నీటితో, నిండిన నేత్రములు కలదై, వివిధమ్ = అనేకవిధములుగా, శోకకర్శితా = దుఃఖముచే కృశించినదై, రాజ్ఞః = రాజుయొక్క, శిరః = శిరస్సును, ఉపగృహ్య = గ్రహించి, కైకేయీం ప్రతి = కైకేయిని గూర్చి, అభాషత = పలికెను.

తా. కౌసల్య శాంతించిన అగ్ని వలె, ఉదకము లేని సముద్రము వలె, తేజస్సు పోయిన సూర్యుడు వలె ఉన్న, మరణించిన ఆ రాజును చూచి, ఆతని శిరస్సును ఒడిలో నుంచుకొని, కన్నీళ్లు కారుచున్న నేత్రములతో, అనేక విధములైన శోకములచే కృశించినదై, కైకేయితో ఇట్లు పలికెను. 1, 2

మూ. సకామా భవ కైకేయి భుఙ్క్ష్వ రాజ్యమకణ్టకమ్,
త్యక్త్వా రాజానమేకాగ్రా నృశంసే దుష్టచారిణి. 3

ప్ర. అ. నృశంసే = ఓ క్రూరురాలా! దుష్టచారిణి = చెడ్డపనులు చేయు దానా! కైకేయి = కైకేయీ, సకామా = నిండిన కోరికలు కలదానవు, భవ = అగుము. రాజానమ్ = రాజును, త్యక్త్వా = విడచి, ఏకాగ్రా = ఒక్క రాజ్యము పైననే స్థిర మైన దృష్టి కలదానవై, అకణ్టకమ్ = ఏ అడ్డంకులును లేని, రాజ్యమ్ = రాజ్యమును, భుఙ్క్ష్వ = అనుభవింపుము.

తా. క్రూరురాలా! చెడ్డ పనులు చేయు కైకేయీ! నీ కోరికలు ఈడేరినవి. ఇంక రాజు లేడు గాన, నీవు ఎట్టి అడ్డంకులు లేని రాజ్యమును నిరంతరము అనుభవించవచ్చును. 3

మూ. విహాయ మాం గతో రామో భర్తా చ స్వర్గతో మమ,
విపథే సార్థహీనేవ నాహం జీవితు ముత్సహే. 4

ప్ర. అ. రామః = రాముడు, మామ్ = నన్ను, విహాయ = విడచి, గతః = వెళ్ళిపోయినాడు. మమ = నాయొక్క, భర్తా చ = భర్త కూడ, స్వర్గతః = స్వర్గమునకు వెళ్ళినాడు. విపథే = దారికాని దారిలో, సార్థహీనేవ = కావలసినవారి సముదాయముతో శూన్యమైన దానను వలె, ఆహమ్ = నేను, జీవితుమ్ = జీవించుటకు, న ఉత్సహే = అభిలషింపను.

తా. రాముడు నన్ను విడచి వెళ్ళిపోయినాడు. నా భర్త స్వర్గస్థు డైనాడు భయంకర మైన మార్గములో గుంపునుండి విడిపోయినదాని వలె అయినాను. ఇంక జీవించ వలె నను కోరికలేదు. 4

మూ. భర్తారం తం పరిత్యజ్య కా స్త్రీ దైవతమాత్మనః,
ఇచ్ఛేజ్జీవితుమన్యత్ర కైకేయ్యాస్త్యక్తధర్మణః, 5

ప్ర. అ. త్యక్తధర్మణః = విడువబడిన ధర్మము గల, కైకేయ్యాః అన్యత్ర = కైకేయి తప్ప, కా స్త్రీ = ఏ స్త్రీ, ఆత్మనః = తనయొక్క, దైవతమ్ = దేవత యైన, తం భర్తారమ్ = ఆ భర్తను, పరిత్యజ్య = విడచి, జీవితుమ్ = జీవించుటకు, ఇచ్ఛేత్ = ఇచ్ఛించును?

తా. ధర్మమును కాల తన్నిన కైకేయి తప్ప మరి యే స్త్రీ యైన తనకు దేవత యైన భర్తను విడచి జీవించుటకు ఇచ్ఛగించునా? 5

మూ. న లుబ్ధో బుధ్యతే దోషాన్ కింపాకమివ భక్షయన్,
కుబ్జానిమిత్తం కైకేయ్యా రాఘవాణాం కులం హతమ్.

ప్ర. అ. లుబ్ధః = దురాశ కలవాడు, కింపాకమ్ = కింపాకఫలమును, భక్షయన్నివ = భక్షించువాడు వలె, దోషాన్ = దోషములను, న బుధ్యతే = తెలిసికొనడు. కుబ్జానిమిత్తమ్ = ఆ గూనుదాని మూలమున, కైకేయ్యా = కైకేయి చేత, రాఘవాణామ్ = రఘువంశ రాజుల, కులమ్ = కులము, హతమ్ = నశింప చేయబడినది.

తా. దురాశాపీడితుడు, కింపాకమును తినువాడు వలె, తాను చేయు పని లోని దోషమును గుర్తింపడు. గూనుదాని మూలమున కైకేయి రఘువంశమును నశింపచేసినది. 6

మూ. అనియోగే నియుక్తేన రాజ్ఞా రామం వివాసితమ్,
సభార్యం జనకః శ్రుత్వా పరితప్స్యత్యహం యథా. 7

ప్ర. అ. సభార్యమ్ = భార్యాసమేతు డైన, రామమ్ = రాముని, అనియోగే = చెడ్డపనియందు, నియుక్తేన = నియుక్తు డైన, రాజ్ఞా = రాజుచేత, వివాసితమ్ = అరణ్యమునకు పంపబడిన వానినిగా, శ్రుత్వా = విని, జనకః = జనకుడు, అహం యథా = నా వలెనే, పరితప్స్యతి = దుఃఖించగలడు.

తా. చెడ్డ పని చేయుటకై ప్రేరేపింపబడిన రాజు భార్యాసమేతు డైన రాముని అరణ్యమునకు పంపివేసినా డని విని, జనకుడు, నా వలెనే దుఃఖించును.

మూ. న మామనాథాం విధవాం నాద్య జానాతి ధార్మికః,
రామః కమలపత్రాక్షో జీవన్నాశమితో గతః. 8

ప్ర. అ. ధార్మికః = ధర్మాత్ముడూ, కమలపత్రాక్షః = తామరరేకుల వంటి నేత్రములు కలవాడూ, జీవన్ = జీవించి యున్నను, ఇతః = ఇక్కడి నుండి, నాశమ్ = నాశమును, గతః = పొందిన వాడూ అయిన, సః రామః = ఆ రాముడు, అద్య = ఇప్పుడు, మామ్ = నన్ను, అనాథామ్ = రక్షకుడు లేని దానిని గానూ, విధవామ్ = భర్త లేనిదానిని గానూ, న జానాతి = ఎరుగడు కదా:

తా. ధార్మికుడు, కమలపత్రముల వంటి నేత్రములు కలవాడూ, జీవించి ఉండగానే ఇక్కడ కనబడకుండ పోయినవాడూ అయిన ఆ రామునకు నేను భర్త చనిపోగా అనాథురాలనై ఉన్నట్లు తెలియదు కదా! 8

మూ. విదేహరాజస్య సుతా తథా సీతా తపస్వినీ,
దుఃఖస్యానుచితా దుఃఖం వనే పర్యుద్విజిష్యతి. 9

ప్ర. అ. తథా = అట్లే, తపస్వినీ=దీనురాలూ, దుఃఖస్య = దుఃఖమునకు, అనుచితా = తగనిదీ, విదేహరాజస్య=జనకుని, సుతా=కూమార్తెయూ అయిన, సీతా=సీత, వనే=వనమునందు, దుఃఖమ్=అతి దుఃఖముతో కూడినట్లుగా, పర్యుద్విజిష్యతి=భయముపొందగలదు.

తా. దుఃఖమునకు తగనిదీ, దీనురాలూ అయిన జనకరాజ దుహిత యైన సీత, వనములో చాల దుఃఖితురాలై భయపడును. 9

మూ. నదతాం భీమఘోషాణాం నిశాసు మృగపక్షిణామ్,
నిశమ్య నూనం సంత్రస్తా రాఘవం సంశ్రయిష్యతి. 10

ప్ర. అ. నిశాసు=రాత్రులందు, భీమఘోషాణామ్ = భయంకర మైన ధ్వనిగల, మృగపక్షిణామ్ = మృగములు, పక్షులు, నదతామ్=ధ్వనిచేయు చుండగా, నిశమ్య=విని, సంత్రస్తా = భయపడిన దై, నూనమ్ = నిశ్చయ ముగా, రాఘవమ్=రాముని, సంశ్రయిష్యతి = ఆశ్రయించగలదు.

తా. ఆమె రాత్రులందు అరుచు భయంకరధ్వని గల మృగ పక్ష్యాదుల ధ్వనులను విని భయపడిన దై, తప్పక రాముని చెంత చేరుచుండును. 10

మూ. వృద్ధశ్చైవాల్ప పుత్రశ్చ వైదేహీమనుచిన్తయన్,
సోఽపి శోకసమావిష్టో నను త్యక్ష్యతి జీవితమ్. 11

ప్ర. అ. వృద్ధశ్చైవ=వృద్ధుడును, అల్పపుత్రశ్చ = అల్పమైన పుత్రులు కలవాడును అయిన, సోఽపి=అ జనకుడు కూడ, శోకసమావిష్టః=శోకముతో కూడినవాడై, వైదేహీమ్ = సీతను గూర్చి, అనుచిన్తయన్ = ఆలోచించుచు, జీవితమ్ = జీవితమును, త్యక్ష్యతి ననుకి=విడచును కదా!

తా. వృద్ధుడూ, పుత్రులు లేనివాడూ అయిన, జనకుడు కూడ సీతను గూర్చియే చింతించుచు, దుఃఖాక్రాంతుడై ప్రాణములను విడచును. 11

మూ. సాహమద్యైవ దిష్టాన్తం గమిష్యామి పతివ్రతా,
ఇదం శరీరమాలిఙ్గ్య ప్రవేక్ష్యామి హుతాశనమ్. 12

ప్ర. అ. పతివ్రతా=పతివ్రత నైన, సా అహమ్=అట్టి నేను, అద్యైవ=ఇప్పుడే, దిష్టాన్తమ్=మరణమును, గమిష్యామి=పొందగలను. ఇదమ్=ఈ, శరీరమ్ = ఈ (నా భర్త) శరీరమును, ఆలిఙ్గ్య=కౌగలించుకొని, హుతాశనమ్=అగ్నిని, ప్రవేక్ష్యామి=ప్రవేశించగలను.

తా. పతివ్రత నైన నేను నా భర్త శరీరమును ఆలింగనము చేసికొని అగ్నిలో ప్రవేశించి ఇప్పుడే ప్రాణములను విడచెదను. 12

మూ. తాం తతః సంపరిష్వజ్య విలపన్తీం తపస్వినీమ్,
వ్యపనిన్యుః సుదుఃఖార్తాం కౌసల్యాం వ్యావహారికాః 13

ప్ర. అ. వ్యావహారికాః=వ్యవహారమునందు నియుక్త లైన స్త్రీలు, సంపరిష్వజ్య = (దశరథుని) కౌగలించుకొని, విలపన్తీమ్=విలపించుచున్న, తపస్వినీమ్ = దీనురా లైన, సుదుఃఖార్తామ్=చాల దుఃఖముచే పీడింపబడిన, తాం కౌసల్యామ్=ఆ కౌసల్యను, తతః=అక్కడినుండి, వ్యపనిన్యుః=తొలగించిరి.

తా. దీనురా లైన కౌసల్య శోకార్తురా లై, దశరథునిశరీరమును కౌగలించుకుని ఈ విధముగ ఏడ్చుచుండగా, అంతఃపురకార్యములందు నియుక్త లైన స్త్రీలు, ఆమెను అక్కడినుండి దూరముగా తీసికొనిపోయిరి. 13

మూ. తైలద్రోణ్యామథామాత్యాః సంవేశ్య జగతీపతిమ్,
రాజ్ఞః సర్వాణ్యథాదిష్టాశ్చక్రుః కర్మాణ్యనన్తరమ్. 14

ప్ర. అ. అథ = అటుపిమ్మట, ఆదిష్టాః = ఆజ్ఞాపింపబడిన, అమాత్యాః = అమాత్యులు, జగతీపతిమ్ = రాజును. తైలద్రోణ్యామ్ = నూనె తొట్టియందు, సంవేశ్య=పరుండపెట్టి, అనన్తరమ్=పిమ్మట చేయవలసిన, కర్మాణి=కర్మలను, సర్వాణి = అన్నింటిని, చక్రుః = చేసిరి.

తా. అమాత్యులు, వసిష్టాదుల ఆజ్ఞ ప్రకారము, రాజు శరీరమును తైల
ద్రోణిలో ఉంచి, తరువాత చేయవలసిన పను లన్నియు చేసిరి. 14

మూ. న తు సంకలనం రాజ్ఞో వినా పుత్రేణ మన్త్రిణః,
సర్వజ్ఞాః కర్తు మీషుస్తే తతో రక్షన్తి భూమిపమ్. 15

ప్ర. అ. సర్వజ్ఞాః = అన్ని విషయములు తెలిసిన, మన్త్రిణః = మంత్రులు, వినా పుత్రేణ = పుత్రుడు లేకుండగా, రాజ్ఞః = రాజుయొక్క, సంకలనమ్ = దహనసంస్కారమును, కర్తుమ్ = చేయుటకు, న ఈషుః = ఇచ్ఛయించలేదు. తతః = ఆ కారణమువలన, భూమిపమ్ = రాజును, రక్షన్తి = రక్షించిరి.

తా. అన్ని విషయములు తెలిసిన మంత్రులు, కుమారు లెవ్వరును దగ్గర
లేనపుడు రాజు శరీరమునకు దహనసంస్కారము చేయుటకు ఇచ్ఛయించక ఆ
దేహమును రక్షించిరి. 15

మూ. తైలద్రోణ్యాం తు సచివైః శాయితం తం నరాధిపమ్,
హా మృతోఽయమితి జ్ఞాత్వా స్త్రియస్తాః పర్యదేవయన్.

ప్ర. అ. సచివైః = మంత్రులచేత, తైలద్రోణ్యామ్ = తైలద్రోణియందు, శాయితమ్ = పరుండబెట్టబడిన, తం నరాధిపమ్ = ఆ రాజును, జ్ఞాత్వా = తెలిసికొని (చూచి), హా = అయ్యో! అయమ్ = ఇతడు, మృతః = మరణించినాడు, ఇతి = అని, తాః = ఆ, స్త్రియః = స్త్రీలు, పర్యదేవయన్ = ఏడ్చిరి.

తా. ఆ రాజు శరీరమును మంత్రులు తైలద్రోణిలో ఉంచగానే "అయ్యో!
ఇతడు మరణించినాడు" అని స్త్రీలు ఏడ్చిరి. 16

మూ. బాహూనుద్యమ్య కృపణా నేత్రప్రస్రవణైర్ముఖైః,
రుదన్త్యః శోకసంతప్తాః కృపణం పర్యదేవయన్. 17

ప్ర. అ. నేత్రప్రస్రవణైః = నేత్రములలో కన్నీళ్ళు స్రవించుచున్న, ముఖైః = ముఖములతో, కృపణాః = దీనలై, బాహూన్ = బాహువులను, ఉద్యమ్య = ఎత్తి, రుదన్త్యః = ఏడ్చుచు, శోకసన్తప్తాః = శోకముచే పీడింపబడినవారై, కృపణమ్ = దీనముగా, పర్యదేవయన్ = ఈ విధముగ విలపించిరి.

తా. కన్నీళ్లు కారుచున్న నేత్రములు గల ముఖములతో, దీనలై బాహువులను పై కెత్తి ఏడ్చుచు, శోకపీడిత లై, దీనముగా విలపించిరి. 17

మూ. హా మహారాజ రామేణ సతతం ప్రియవాదినా,
విహీనాః సత్యసన్ధేన కిమర్థం విజహాసి నః. 18

ప్ర. అ. హా మహారాజ = అయ్యో! మహారాజా! సతతమ్=ఎల్లప్పుడును, ప్రియవాదినా = ప్రియమునే పలుకు, సత్యసన్ధేన = సత్య మైన ప్రతిజ్ఞ గల; రామేణ=రామునితో, విహీనాః = శూన్యల మైన, నః = మమ్ములను, కిమర్థమ్ = ఎందువలన, విజహాసి = విడిచిపెట్టుచున్నావు?

తా. అయ్యో! మహారాజా! ప్రియముగా మాటలాడువాడూ, సత్యసంధుడూ అయిన రామునకు దూర మైన మమ్ములను నీవు కూడ ఏల విడచిపోయినావు?

మూ. కైకేయ్యా దుష్టభావాయా రాఘవేణ వియోజితాః,
కథం పతిఘ్న్యా వత్స్యామః సమీపే విధవా వయమ్. 19

ప్ర. అ. రాఘవేణ = రామునితో, వియోజితాః = వియోగము పొందించబడిన, వయమ్ = మేము, విధవాః = భర్త లేనివార మై, దుష్టభావాయాః = దుష్టస్వభావము కలదీ, పతిఘ్న్యాః=భర్తను చంపినదీ అయిన, కైకేయ్యాః=కైకేయియొక్క, సమీపే=సమీపమునందు, కథమ్=ఎట్లు, వత్స్యామః=నివసింతుము?

తా. దుష్ట మైన భావము గల కైకేయి మొదటనే మమ్ములను రామునకు దూరము చేసినది. ఇపుడు భర్త కూడా లేని మేము, భర్తను చంపిన అమె వద్ద ఎట్లుండగలము? 19

మూ. స హి నాథః సదాస్మాకం తవ చ ప్రభురాత్మవాన్,
వనం రామో గతః శ్రీమాన్ విహాయ నృపతిశ్రియమ్.

ప్ర. అ. అస్మాకమ్ = మాకును, తవ చ = నీకును, సదా = ఎల్లప్పుడూ, నాథః = రక్షకుడూ, ప్రభుః=సమర్థుడూ, ఆత్మవాన్=బుద్ధిమంతుడూ, శ్రీమాన్ = శ్రీమంతుడూ అయిన, సః = ఆ, రామః = రాముడు, నృపతిశ్రియమ్ = రాజ్యలక్ష్మిని, విహాయ = విడచి, వనమ్ = వనమును గూర్చి, గతః హి= వెళ్ళిపోయినాడు కదా!

తా. సమర్థుడూ, సద్బుద్ధిశాలీ, శ్రీమంతుడూ, సర్వదా నీకును మాకును సంరక్షకుడుగా ఉన్నవాడూ అయిన ఆ రాముడు రాజ్యలక్ష్మివి విడచి అరణ్యమునకు వెళ్లిపోయినాడు కదా? 20

మూ. త్వయా తేన చ వీరేణ వినా వ్యసనమోహితాః,
కథం వయం నివత్స్యామః కైకేయ్యా చ విదూషితాః.

ప్ర. అ. త్వయా వినా = నీవు లేకను, తేన వీరేణ వినా = వీరు డైన ఆ రాముడు లేకను, వ్యసనమోహితాః = దుఃఖముచేత మోహము నందజేయబడిన, వయమ్ = మేము, కైకేయ్యా = కైకేయిచేత, విదూషితాః చ = దూషింపబడుచు, కథమ్ = ఎట్లు, నివత్స్యామః = నివసింపగలము?

తా. నీవు, ఆ వీరు డైన రాముడూ లేకపోవుటచే దుఃఖముతో బాధపడుచున్న మేము కైకేయి దూషణలను కూడ సహించుచు ఎట్లు నివసింపగలము?

మూ. యయా తు రాజా రామశ్చ లక్ష్మణశ్చ మహాబలః,
సీతయా సహ సంత్యక్తాః సా కమన్యం న హాస్యతి. 22

ప్ర. అ. యయా = ఏ కైకేయిచే, రాజా = రాజు, రామశ్చ = రాముడు, మహాబలః = గొప్ప బలము గల, లక్ష్మణశ్చ = లక్ష్మణుడు, సీతయా సహ = సీతతో కూడ, సంత్యక్తాః = విడువబడినారో, సా = అట్టి కైకేయి, అన్యమ్ = ఇతరుని, కమ్ = ఎవనిని, న హాస్యతి = విడువదు.

తా. రాజును, రాముని, మహాబలు డైన లక్ష్మణుని, సీతను కూడ వదలి వేయ గల్గిన కైకేయి ఇతరుల నెవ్వరిని విడిచివేయదు? 22

మూ. తా బాష్పేణ చ సంవీతాః శోకేన విపులేన చ,
వ్యవేష్టన్త నిరానన్దా రాఘవస్య వరస్త్రియః. 23

ప్ర. అ. రాఘవస్య = దశరథునియొక్క, తాః వరస్త్రియః = ఆ శ్రేష్ఠ లైన స్త్రీలు, బాష్పేణ = బాష్పముతోను, విపులేన = అధిక మైన, శోకేన చ = శోకముతోను, సంవీతాః = కూడినవారై, నిరానన్దాః = ఆనందము లేనివారై, వ్యవేష్టన్త = నేలపై దొర్లిరి.

తా. దశరథుని భార్యలందరు కన్నీళ్లు కార్చుచు, అధిక మైన శోకముతో ఆనందము పూర్తిగ నశింపగా, నేలపై దొర్లిరి. 23

మూ. నిశా చన్ద్రవిహీనేవ స్త్రీవ భర్తృవివర్జితా,
పురీ నారాజతాయోధ్యా హీనా రాజ్ఞా మహాత్మనా. 24

ప్ర. అ. మహాత్మనా=మహాత్ము డైన, రాజ్ఞా=రామునితో, హీనా=శూన్య మైన, అయోధ్యాపురీ=అయోధ్యానగరము, చన్ద్రవిహీనా=చంద్రుడు లేని, నిశేవ = రాత్రి వలె, భర్తృవివర్జితా = భర్త లేని. స్త్రీవ = స్త్రీ వలె, నారాజత = ప్రకాశించలేదు.

తా. మహాత్ము డైన ఆ దశరథమహారాజు లేని ఆ అయోధ్య, చంద్రుడు లేని రాత్రి వలె భర్త లేని స్త్రీ వలె శోభావిహీన మయ్యెను. 24

మూ. బాష్పపర్యాకులజనా హాహాభూతకులాఙ్గనా,
శూన్యచత్వరవేశ్మాన్తా న బభ్రాజ యథాపురమ్. 25

ప్ర. అ. బాష్పపర్యాకులజనా = కన్నీళ్లతో వ్యాకుల మైన జనులుకల దై, హాహాభూత కులాఙ్గనా = హాహాకారము చేయుచున్న కుల స్త్రీలు కలదై, శూన్య చత్వరవేశ్మాన్తా = శూన్యము లైన ముంగిళ్లు, గృహమధ్యములూ కలదై, యథా పురమ్ = పూర్వము వలె, న బభ్రాజ = ప్రకాశించలేదు.

తా. ఆ నగరములోని జనులందరును కన్నీళ్లతో కలత చెంది ఉండిరి. కులాంగనలు హాహాకారము చేయుచుండిరి. ఇళ్ళముందు వాకిళ్లు, గృహమధ్య ప్రదేశములును, శూన్యము లైనవి, ఈ విధముగ వెనుకటి శోభను కోల్పోయెను.

మూ. గతే తు శోకాత్త్రిదివం నరాధిపే
మహీతలస్థాసు నృపాఙ్గనాసు చ.
నివృత్తచారః సహసా గతో రవిః,
ప్రవృత్తచారా రాజనీ హ్యుపస్థితా. 26

ప్ర. అ. నరాధిపే = రాజు, శోకాత్ = దుఃఖమువలన, త్రిదివమ్ = స్వర్గమును గూర్చి, గతే తు = వెళ్ళినవా డగుచుండగా, నృపాఙ్గనాసు = రాజు

భార్యలు, మహీతలస్థాను చ = నేలపై పడియుండగా, రవిః = సూర్యుడు, సహసా = వెంటనే, నివృత్తచారః = నిపర్తించిన సంచారము గలవాడై, గతః = వెళ్ళిపోయెను. ప్రవృత్తచారా = ప్రవర్తించిన రాత్రించర ప్రాణులు గల, రజనీ = రాత్రి, ఉపస్థితా హి = సమీపించినది.

తా. దశరథమహారాజు పుత్రశోకముచే స్వర్గస్థు డయ్యెను. అతని భార్యలు దుఃఖముచే నేలపై పడియుండిరి. ఆ సమయమునందు సూర్యుడు తన గమనమును ఆపి అస్తంగతు డయ్యెను. రాత్రి సంచరించు ప్రాణుల సంచారమునకు అనువుగ రాత్రి వచ్చెను. 26

మూ. ఋతే తు పుత్రాద్దహనం మహీపతే
న రోచయన్తే సుహృదః సమాగతాః,
ఇతీవ తస్మిన్ శయనే న్యవేశయ,
న్విచిన్త్య రాజానమచిన్త్య దర్శనమ్. 27

ప్ర. అ. సమాగతాః = వచ్చిన, సుహృదః = మిత్రులు, పుత్రాత్ ఋతే = పుత్రుడు లేకుండగ, మహీపతేః = రాజుయొక్క, దహనమ్ = దహనమును గూర్చి, న రోచయన్తే = ఇష్టపడరు. ఇతీవ = ఇట్లు, విచిన్త్య = ఆలోచించి, అచిన్త్య దర్శనమ్ = ఊహింపరాని దర్శనము గల, రాజానమ్ = రాజును, తస్మిన్ శయనే = ఆ శయనముపై, న్యవేశయన్ = ఉంచిరి.

తా. పుత్రులు లేకుండ దశరథునకు సంస్కారము చేయుటకు, వచ్చిన స్నేహితులు ఇష్టపడరు అని ఆలోచించి, ఊహింపరాని దర్శనము గల ఆ దశరథుని శరీరమును ఆ శయనము పైననే (తైల ద్రోణిలో) ఉంచిరి. 27

మూ. గతప్రభా ద్యౌరివ భాస్కరం వినా
వ్యపేతనక్షత్రగణేవ శర్వరీ.
పురీ బభాసే రహితా మహాత్మనా
న చాస్రకణ్ఠాకులమార్గచత్వరా. 28

ప్ర. అ. మహాత్మనా = మహాత్ము డైన దశరథునితో, రహితా = శూన్యమైనదీ, అస్రకణ్ఠాకులమార్గచత్వరా = కంఠములలో కన్నీళ్ళు నిలుపుకొనిన జనులతో వ్యాకుల మైన మార్గములూ, ముంగిళ్ళు కలదీ అయిన, పురీ = అయోధ్య,

భాస్కరం వినా = సూర్యుడు లేకుండా ఉన్న. ద్యౌరివ = ఆకాశము వలె, వ్యపేతనక్షత్రగణా = తొలగిన నక్షత్రసముదాయము గల, శర్వరీవ = రాత్రి వలె, గతప్రభా = తొలగిన కాంతి గలదై, న బభాసే = ప్రకాశించలేదు.

తా. దశరథుడు మరణించుటచే, మార్గములు, చత్వరములు (ముంగిళ్ళు లేదా చతుష్పథములు) బాష్పమును కంఠమునందు నిలుపుకొని దుఃఖించుచున్న జనులతో వ్యాకులములై ఉండెను. అట్టి అయోధ్య సూర్యుడు లేని ఆకాశము వలె, నక్షత్రములు లేని రాత్రి వలె, కాంతి విహీన మై ప్రకాశించకుండెను. 28

మూ. నరాశ్చ నార్యశ్చ సమేత్య సంఘశో
విగర్హమాణా భరతస్య మాతరమ్.
తదా నగర్యాం నరదేవసంక్షయే
బభూవురార్తా న చ శర్మ లేభిరే. 29

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
షట్షష్టితమః సర్గః.

ప్ర. అ. తదా = అప్పుడు, నరదేవసంక్షయే = రాజు మరణించగా, నగర్యామ్ = నగరమునందు, నరాశ్చ = పురుషులును, నార్యశ్చ = స్త్రీలును, సంఘశః = గుంపులు గుంపులుగా, సమేత్య = కలిసి, భరతస్య = భరతుని యొక్క, మాతరమ్ = తల్లిని, విగర్హమాణాః = నిందించుచు, ఆర్తాః = దుఃఖితులుగా, బభూవుః = అయిరి. శర్మ = సుఖమును, న చ లేభిరే = పొందలేకపోయిరి.

తా. దశరథుడు మరణించిన పిమ్మట నగరములోని పురుషులును, స్త్రీలును, గుంపులుగుంపులుగా చేరి, భరతుని తల్లిని నిందించుచు చాలా దుఃఖించిరి. ఏమాత్రము సుఖమును పొందలేదు. 29

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో అరువదియారవ సర్గ సమాప్తము.

సప్తషష్టితమః సర్గః

[మార్కండేయుడు మొదలైన మునులు, మంత్రులు రాజు లేనిచో దేశమునకు కలుగు దురవస్థను వర్ణించి, ఎవ్వరినైన రాజును చేయు మని వసిష్ఠుని ప్రార్థించుట.]

మూ. ఆక్రన్దితనిరానన్దా సాస్రకంఠజనావిలా,
అయోధ్యాయామతితతా సా వ్యతీయాయ శర్వరీ. 1

ప్ర. అ. అయోధ్యాయామ్ = అయోధ్యయందు, ఆక్రన్దితనిరానన్దా = ఆరపులతో ఆనందహీన మై పోయినదీ, సాస్రకంఠజనావిలా = కన్నీళ్ళు కంఠములందు గల జనులతో వ్యాకులమూ, అతితతా = చాల దీర్ఘమూ అయిన, సా శర్వరి = ఆ రాత్రి, వ్యతీయాయ = గడచెను.

తా. ఆయోధ్యలో ఆ రాత్రి అతిదీర్ఘమై, ఆరపులతో ఆనందవిహీనమై, కన్నీళ్ళు కంఠములం దున్న జనులతో వ్యాకుల మై ఎట్లో గడచెను. 1

మూ. వ్యతీతాయాం తు శర్వర్యామాదిత్యస్యోదయే తతః,
సమేత్య రాజకర్తారః సభామీయుర్ద్విజాతయః. 2

ప్ర. అ. తతః = పిమ్మట, శర్వర్యామ్ = రాత్రి, వ్యతీతాయాంతు = గడచిన దగుచుండగా, ఆదిత్యస్య = సూర్యునియొక్క, ఉదయే = ఉదయము అయిన పిమ్మట, రాజకర్తారః = రాజును చేయు, ద్విజాతయః = బ్రాహ్మణులు, సమేత్య = కలిసి, సభామ్ = సభను, ఈయుః = పొందిరి.

తా. రాత్రి గడచి సూర్యోదయ మైన పిమ్మట రాజును ఏర్పరచు బ్రాహ్మణు లందరును కలిసి సభకు వచ్చిరి. 2

మూ. మార్కణ్డేయోఽథ మౌద్గల్యో వామదేవోఽథ కాశ్యపః,
కాత్యాయనో గౌతమశ్చ జాబాలిశ్చ మహాయశాః. 3

ఏతే ద్విజాః సహామాత్యైః పృథగ్వాచముదీరయన్,
వసిష్ఠమేవాభిముఖాః శ్రేష్ఠం రాజపురోహితమ్. 4

ప్ర. అ. మార్కండేయః=మార్కండేయుడు, అథ=మరియు, మౌద్గల్యః =మౌద్గల్యుడు, అథ = మరియు, కాశ్యపః = కాశ్యపుడు, కాత్యాయనః = కాత్యాయనుడు, గౌతమశ్చ = గౌతముడు, మహాయశాః = గొప్ప కీర్తి గల, జాబాలిశ్చ = జాబాలి, ఏతే = ఈ, ద్విజాః=ద్విజులు, అమాత్యైః సహ=అమాత్యులతో కూడినవారై, శ్రేష్ఠమ్=శ్రేష్ఠు డైన, రాజపురోహితమ్ = రాజపురోహితు డైన, వసిష్ఠమేవ=వసిష్ఠుని గూర్చియే. అభిముఖాః = అభిముఖులై, పృథక్ = వేరు వేరుగా, వాచమ్=వాక్కును, ఉదీరయన్ = పలికిరి.

తా. మార్కండేయుడు, మౌద్గల్యుడు, వామదేవుడు, కాశ్యపుడు, కాత్యాయనుడు, గౌతముడు. గొప్ప కీర్తి గల జాబాలి అను బ్రాహ్మణుడును, ఇతర మంత్రులును, రాజపురోహితు డైన వసిష్ఠునితో, వేరువేరుగా ఇట్లు పలికిరి. 3,4

మూ. అతీతా శర్వరీ దుఃఖం యా నో వర్షశతోపమా,
అస్మిన్ పఞ్చత్వమాపన్నే పుత్రశోకేన పార్థివే. 5

ప్ర. అ. అస్మిన్=ఈ, పార్థివే=రాజు, పుత్రశోకేన=పుత్రశోకముచేత, పఞ్చత్వమ్=మరణమును, ఆపన్నే = పొందినవాడగుచుండగా, యా=ఏ రాత్రి, నః=మనకు, వర్షశతోపమా =నూరు సంవత్సరములతో సమాన మైనదో, శర్వరీ =అట్టి రాత్రి, దుఃఖమ్=అతికష్టముగా, అతీతా=గడచినది.

తా. పుత్రశోకముచే దశరథమహారాజు మరణించిన పిమ్మట వచ్చి, మనకు నూరు సంవత్సరముల వలె తోచిన రాత్రి అతికష్టముమీద గడచినది. 5

మూ. స్వర్గతశ్చ మహారాజో రామశ్చారణ్యమాశ్రితః,
లక్ష్మణశ్చాపి తేజస్వీ రామేణైవ గతః సహ. 6

ప్ర.అ. మహారాజః=మహారాజు, స్వర్గతశ్చ=స్వర్గస్థు డైనాడు. రామశ్చ= రాముడు కూడ, అరణ్యమ్=అరణ్యమును, ఆశ్రితః=ఆశ్రయించినాడు. తేజస్వీ =తేజఃశాలియైన, లక్ష్మణశ్చ = లక్ష్మణుడు కూడ, రామేణైవ సహ=రాముని తోడనే, గతః=వెళ్ళినాడు.

తా. మహారాజు మరణించినాడు. రాముడా అరణ్యమునకు వెళ్ళిపోయినాడు. తేజఃశాలి యైన లక్ష్మణుడు కూడ రామునితో కలిసి వెళ్ళిపోయినాడు. 6

మూ. ఉభౌ భరతశత్రుఘ్నౌ కేకయేషు పరంతపౌ,
పురే రాజగృహే రమ్యే మాతామహనివేశనే. 7

ప్ర. అ. పరంతపౌ = శత్రువినాశకులైన, భరతశత్రుఘ్నౌ = భరత శత్రుఘ్నులు, ఉభౌ = ఇరువురును, కేకయేషు = కేకయదేశమునందు, రాజగృహే=రాజగృహమను, పురే=పట్టణమునందు, రమ్యే=సుందరమైన, మాతామహనివేశనే=మాతామహునిఇంటిలో ఉన్నారు.

తా. మహావీరులైన భరతశత్రుఘ్నులిద్దరూ, కేకయదేశములో రాజగృహ నగరములోని, మాతామహుని ఇంట ఉన్నారు.

వి. ఇక్కడ "పురే రాజగృహే" అనుదానికి "రాజగృహ మను పురమునందు" అని అర్థము. మధ్యఆసియా ప్రాంతంలో ఉన్నదని చెప్పబడు కేకయ దేశమునకు రాజధాని 'రాజగృహము' అగుటకు వీలున్నదా అని పరిశీలించవలసి ఉన్నది, లేదా ఆ దేశపు ముఖ్యపట్టణమునకు కూడ ఈ పేరు అని చెప్పవలెను.

మూ. ఇక్ష్వాకుణామిహాద్యైవ కశ్చిద్రాజా విధీయతామ్,
అరాజకం హినో రాష్ట్రం వినాశం సముపాప్నుయాత్. 8

ప్ర. అ. ఇక్ష్వాకూణామ్=ఇక్ష్వాకువంశీయులలో, కశ్చిత్ = ఎవ్వడైన, ఇహ = ఇక్కడ, అద్యైవ = ఇప్పుడే, రాజా = రాజుగా, విధీయతామ్ = చేయబడుగాక. అరాజకమ్ = రాజులేని, నః = మనయొక్క, రాష్ట్రమ్ = రాష్ట్రము, వినాశమ్ = నాశమును, సముపాప్నుయాత్ = పొందును.

తా. అందుచేత ఇక్ష్వాకువంశమునకు చెందిన ఎవని నైనను, ఇక్కడ, ఇప్పుడే రాజుగా చేయవలెను. రాజు లేకున్నచో మన రాష్ట్రము నశించి పోవచ్చును. 8

మూ. నారాజకే జనపదే విద్యున్మాలీ మహాస్వనః,
అభివర్షతి పర్జన్యో మహీం దివ్యేన వారిణా. 9

ప్ర. అ. అరాజకే=రాజు లేని, జనపదే = దేశమునందు, విద్యున్మాలీ = విద్యుత్తుల పంక్తులతో కూడిన, మహాస్వనః = గొప్ప ధ్వని కల, పర్జన్యః = మేఘము, మహీమ్ = భూమిని, దివ్యేన = ఆకాశసంబంధి యైన, వారిణా = ఉదకముతో. నాభివర్షతి = వర్షించడు. (తడపడు)

తా. రాజు లేని దేశములో మెరపులు, మెరయుచు ఉరుముచున్న మేఘములు భూమిపై వర్షములు కురియవు. 9

మూ. నారాజకే జనపదే బీజముష్టిః ప్రకీర్యతే,
నారాజకే పితుః పుత్రో భార్యా వా వర్తతే వశే. 10

ప్ర. ఆ. అరాజకే = రాజులేని, జనపదే = దేశమునందు, బీజముష్టిః = విత్తనముల పిడికిలి, న ప్రకీర్యతే = చల్లబడదు. అరాజకే = రాజులేని దేశమునందు, పుత్రః = పుత్రుడు గాని, భార్యా వా = భార్య గాని, పితుః = తండ్రి యొక్క (ఇంటి యజమాని యొక్క) వశే = వశమునందు, న వర్తతే = ఉండదు.

తా. రాజు లేని దేశముతో, పిడికిళ్లతో విత్తనములు చల్లుట జరుగదు. (వ్యవసాయము సక్రమముగా నడవదు). పుత్రుడు కాని, భార్యగాని ఇంటి యజమాని మాట వినరు. 10

మూ. అరాజకే ధనం నాస్తి నాస్తి భార్యాప్యరాజకే,
ఇదమత్యాహితం చాన్యత్కుతః సత్యమరాజకే. 11

ప్ర. అ. అరాజకే=రాజు లేని దేశమునందు, ధనమ్ = ధనము, నాస్తి లేదు. అరాజకే=రాజు లేని దేశమునందు, భార్యాపి=భార్య కూడ, నాస్తి=లేదు. అత్యాహితమ్ = అత్యంతము అపాయ హేతు వైన, అన్యత్ = మరి యొకటి, ఇదం చ = ఇది కూడ ఉన్నది; అరాజకే = రాజులేని రాజ్యమునందు, సత్యమ్ = సత్యము, కుతః = ఎట్లు ఉండును?

తా. రాజు లేని రాజ్యమునందు ధనము తక్కదు. రాజు లేని రాజ్యములో భార్య కూడ తక్కదు. చాల ప్రమాదకర మైన విషయమేమనగా రాజు లేని దేశములో సత్యానికి తావు ఉండదు. 11

మూ. నారాజకే జనపదే కారయన్తి సభాం నరాః,
ఉద్యానాని చ రమ్యాణి హృష్టాః పుణ్యగృహాణి చ. 12

ప్ర. అ. అరాజకే = రాజు లేని, జనపదే = దేశమునందు, నరాః = మనుష్యులు, హృష్టాః = సంతోషించినవారై, సభామ్ = సభను, రమ్యాణి = అంద మైన, ఉద్యానాని = ఉద్యానము లను, పుణ్యగృహాణి = పవిత్రము లైన గృహము లను (దేవాలయాదులను), న కారయన్తి = చేయించరు.

తా. రాజు లేని దేశమునందలి ప్రజలు, సంతోషముతో సభలు నిర్వ హింపరు. అంద మైన ఉద్యానములను, దేవాలయాదులను నిర్మింపరు. 12

మూ. నారాజకే జనపదే యజ్ఞశీలా ద్విజాతయః,
సత్రాణ్యన్వాసతే దాన్తా బ్రాహ్మణాః సంశితవ్రతాః. 13

ప్ర. అ. అరాజకే = రాజు లేని, జనపదే = దేశమునందు, యజ్ఞశీలాః = యజ్ఞము లాచరించు స్వభావము కలవారూ, దాన్తాః = ఇంద్రియనిగ్రహవంతులూ, బ్రాహ్మణాః = వేదాధ్యయన సంపన్నులూ, సంశితవ్రతాః = తీవ్ర మైన వ్రత ములు కలవారూ అయిన, ద్విజాతయః = ద్విజులు, సత్రాణి = యజ్ఞములను, న అన్వాసతే = ఆచరింపరు.

తా. రాజు లేని రాజ్యములో, యజ్ఞము చేయు స్వభావము కలవారూ, ఇంద్రియనిగ్రహవంతులూ, వేదాధ్యయన సంపన్నులూ, తీవ్ర మైన వ్రతములు అవలంబించు వారూ, అయిన ద్విజులు యజ్ఞములు చేయరు. 13

మూ. నారాజకే జనపదే మహాయజ్ఞేషు యజ్వనః,
బ్రాహ్మణా వసునంపన్నా విసృజన్త్యాప్తదక్షిణాః. 14

ప్ర. అ. అరాజకే = రాజు లేని, జనపదే = దేశమునందు, మహాయజ్ఞేషు = గొప్ప యజ్ఞములందు, యజ్వనః = యాగములు చేసిన, వసుసంపన్నాః = ధనవంతు లైన, బ్రాహ్మణాః = బ్రాహ్మణులు, ఆప్తదక్షిణాః = యుక్త మైన దక్షిణలను, న విసృజన్తి = ఇవ్వరు.

తా. రాజు లేని రాజ్యంలో ధనవంతు లైన బ్రాహ్మణులు యాగములు చేసి, ఆ మహాయజ్ఞములందు తగిన దక్షిణలను ఇవ్వరు. 14

మూ. నారాజకే జనపదే ప్రభూతనటనర్తకాః,
ఉత్సవాశ్చ సమాజాశ్చ వర్ధన్తే రాష్ట్రివర్ధనాః. 15

ప్ర. అ. అరాజకే=రాజు లేని, జనపదే = దేశమునందు, ప్రభూతనట నర్తకాః=అధికు లైన నటులు (అభినయనము చేసే వారు) నర్తకులు (నృత్యము చేసే వారు) గల, రాష్ట్రివర్ధనాః = రాష్ట్రమునకు అభివృద్ధిని కలిగించు, ఉత్స వాశ్చ = ఉత్సవములును, సమాజాశ్చ=సమాజము (జనుల సమావేశము)లును, నవర్ధన్తే = వృద్ధి పొందవు.

తా. రాజు లేని దేశములో ఎందరో నటులూ, వర్తకులూ పొల్లాను, రాష్ట్రాభివృద్ధి కారకము లైన ఉత్సవములూ, సమాజములూ వృద్ధి పొందవు.

మూ. నారాజకే జనపదే సిద్ధార్థా వ్యవహారిణః,
కథాభిరనురజ్యన్తే కథాశీలాః కథాప్రియైః. 16

ప్ర. అ. అరాజకే = రాజులేని, జనపదే = దేశమునందు, వ్యవహారిణాః= న్యాయ స్థానాదులలో దాయవిభాగాది వ్యవహారము కలవారు, సిద్ధార్థాః = సిద్ధ మైన ప్రయోజనము కలవారు, న = కాజాలరు. కథాశీలాః = కథలు చెప్పుకొను స్వభావము కలవారు, కథాప్రియైః = కథలు ప్రియముగా గలవారితో కలిసి, కథాభిః = కథలతో, న అనురజ్యన్తే = ఆనందించరు.

తా. రాజు లేని రాజ్యములో, దాయభాగాది వ్యవహారములకై న్యాయ స్థానాదులకు వెళ్ళినవారి పనులు న్యాయసమ్మతముగా నెరవేరవు. కథలు చెప్పు అలవాటు కలవారు కథాప్రియులతో (కథలంటే చాలా ఇష్టపడు వారితో) కలిసి కథలు చెప్పుకొనుచు, ఆనందింప జాలరు. 16

మూ. నారాజకే జనపదే ఉద్యానాని సమాగతాః,
సాయాహ్నే క్రీడితుం యాన్తి కుమార్యో హేమభూషితాః.

ప్ర. అ. అరాజకే=రాజు లేని, జనపదే=దేశమునందు, హేమభూషితాః = బంగారముతో అలంకరించ బడిన, కుమార్యః=యౌవన ప్రారంభమునం దున్న స్త్రీలు, సమాగతాః = కలిసిన వారై, సాయాహ్నే = సాయంకాలము నందు, క్రీడితుమ్ = ఆడుకొనుటకు, ఉద్యానాని = ఉద్యానములను గూర్చి, న యాన్తి = వెళ్లరు.

తా. రాజు లేని రాజ్యములో కన్యకలు బంగారు అలంకారములు ధరించి ఇండొరులతో కలిసి, క్రీడించుటకై సాయంకాలమున ఉద్యానమునకు వెళ్ళరు.

మూ. నారాజకే జనపదే వాహనైః శీఘ్రగామిభిః,
నరా నిర్యాన్త్యరణ్యాని నారీభిః సహ కామినః. 18

ప్ర. అ. అరాజకే = రాజు లేని, జనపదే = దేశమునందు, కామినః = కాముకు లైన, నరాః = నరులు, నారీభిః = స్త్రీలతో కలిసి, శీఘ్రగామిభిః = శీఘ్రముగా నడచు, వాహనైః = వాహనములచే, అరణ్యాని = అరణ్యములను గూర్చి, న నిర్యాన్తి = బయలుదేరి వెళ్ళరు.

తా. రాజు లేని రాజ్యములో, యువకులు యువతులతో కలిసి, వేగముగా పరుగెత్తు వాహనము లెక్కి, అరణ్యములకు వెళ్ళజాలరు. 18

మూ. నారాజకే జనపదే ధనవన్తః సురక్షితాః,
శేరతే వివృతద్వారాః కృషిగోరక్షజీవినః. 19

ప్ర. అ. అరాజకే = రాజు లేని, జనపదే = దేశమునందు, కృషిగోరక్ష జీవినః = వ్యవసాయముచేతను, గోవుల రక్షణముచేతను జీవించు, ధనవన్తః = ధనవంతులు, సురక్షితాః = చక్కగా రక్షింపబడినవారై, వివృతద్వారాః = తెరవ బడిన ద్వారములు కలవారై, న శేరతే = నిద్రించరు.

తా. రాజు లేని దేశములో, కృషి, గోరక్షణము మొదలగువాటిచే జీవించు ధనికులు, చక్కగ రక్షింపబడినవారై, తలుపులు తెరచుకొని నిద్రింపజాలరు.

మూ. నారాజకే జనపదే బద్ధఘణ్టా విషాణినః,
అటన్తి రాజమార్గేషు కుఞ్జరాః షష్టిహాయనాః. 20

ప్ర. అ. అరాజకే = రాజు లేని, జనపదే = దేశమునందు, షష్టిహాయనాః = అరువది సంవత్సరములు గల, కుఞ్జరాః = ఏనుగులు, బద్ధఘణ్టావిషాణినః = కట్టబడిన ఘంటలు కల దంతములు కలవై, రాజమార్గేషు = రాజమార్గము లందు, న అటన్తి = తిరుగవు.

తా. రాజు లేని రాజ్యములో దంతములకు గంటలు కట్టిన అరువది సంవత్సరాల యౌవనములో ఉన్న ఏనుగులు, రాజమార్గములలో సంచరించవు.

మూ. నారాజకే జనపదే శరాన్ సంతతమస్యతామ్.
శ్రూయతే తలనిర్ఘోష ఇష్వస్త్రాణాముపాసనే. 21

ప్ర. అ. అరాజకే = రాజు లేని, జనపదే=దేశమునందు, ఇష్వస్త్రాణామ్ = బాణములయొక్క, ఇతరాస్త్రములయొక్క, ఉపాసనే = ప్రయోగాభ్యాసము నందు, సంతతమ్ = అవిచ్ఛిన్నముగా, శరాన్ = బాణములను, అస్యతామ్ = విసురుచున్న వీరులయొక్క, తలనిర్ఘోషః = తలము యొక్కధ్వని, న శ్రూయతే = వినబడదు.

తా. రాజు లేని దేశములో, బాణాస్త్రాదుల ప్రయోగమును అభ్యసించు నపుడు అవిచ్ఛిన్నముగా బాణములను ప్రయోగించుచున్న వీరుల తలధ్వని వినబడదు.

వి. తల మనగా కుడిచేతితో లాగిన ధనస్సు నారి దెబ్బ తగలకుండు నట్లు ఎడమచేతికి చుట్టి కట్టిన కఠినచర్మము. 21

మూ. నారాజకే జనపదే వణిజో దూరగామినః,
గచ్ఛన్తి క్షేమమధ్వానం బహుపణ్యసమాచితాః. 22

ప్ర. అ. ఆరాజకే = రాజు లేని, జనపదే = దేశమునందు, దూరగామినః =దూరదేశములకు వెళ్లు, వణిజః=వర్తకులు, బహుపణ్యసమాచితాః=అనేక మైన అమ్మదగిన వస్తువులతో కూడినవారై, క్షేమమ్ = క్షేమముగా, అధ్వానమ్ = మార్గమును గూర్చి, న గచ్ఛన్తి=వెళ్ళజాలరు.

తా. రాజు లేని రాజ్యములో, అనేక మైన పణ్యవస్తువులతో దూరదేశ ములకు ప్రయాణము చేయవలసిన వర్తకులు మార్గములో క్షేమముగ ప్రయాణము చేయజాలరు. 22

మూ. నారాజకే జనపదే చరత్యేకచరో వశీ,
భావయన్నాత్మ నాత్మానం యత్ర సాయంగృహోమునిః.

ప్ర. అ. ఆరాజకే=రాజులేని, జనపదే = దేశమునందు, ఏకచరః = = ఒంటరిగా సంచరించివాడూ, వశీ=ఇంద్రియనిగ్రహము కలవాడూ, ఆత్మనా = బుద్ధిచేత, ఆత్మానమ్ = ఆత్మను గూర్చి, భావయన్ = భావనచేయువాడూ,

యత్రసాయంగృహఃఃఎక్కడ సాయంకాల మగునో అక్కడనే గృహము గల, మునిఃఃముని, న చరతిఃసంచరించడు.

తా. రాజు లేని రాజ్యములో, ఎల్లప్పుడు ఒంటరిగానే సంచరించువాడూ, ఇంద్రియనిగ్రహము కలవాడూ, మనస్సులో ఆత్మస్వరూపమును గూర్చి ధ్యానముచేయువాడూ, ఎక్కడ సాయంకాల మగునో అక్కడనే గృహముగా భావించి ఆ రాత్రి నివసించువాడూ, అయిన ముని సంచరించడు. 23

మూ. నారాజకే జనపదే యోగక్షేమం ప్రవర్తతే,
న చాప్యరాజకే సేనా శత్రూన్ విషహతే యుధి. 24

ప్ర. అ. అరాజకేఃరాజు లేని, జనపదేఃదేశమునందు, యోగక్షేమమ్ఃయోగక్షేమాలు, న ప్రవర్తతేఃప్రవర్తించవు. అరాజకేఃరాజు లేని దేశమునందు, సేనాఃసేన, యుధిఃయుద్ధమునందు, శత్రూన్ఃశత్రువులను, న విషహతేఃసహింపజాలదు.

తా. రాజు లేని దేశములో యోగక్షేమములు సరిగా ఉండవు. రాజు లేని దేశములో సేన, యుద్ధములో, శత్రువులను ఎదిరింపజాలదు. 24

మూ. నారాజకే జనపదే హృష్టైఃపరమవాజిభిఃఃపరమవాజిభిఃఃపరమవాజిభిః

ప్ర. అ. అరాజకే = రాజు లేని, జనపదే = దేశమునందు, శాస్త్రవిశారదాః = శాస్త్రజ్ఞులైన, నరాః = నరులు, వనేషు = వనములందును, ఉపవనేషు చ = ఉద్యానములందును, సంవదన్తః = సంవాదములుచేయుచు, న అవతిష్ఠన్తే = ఉండరు.

తా. రాజు లేని దేశములో ఆ యా శాస్త్రములలో విశారదు లైన పండితులు, వనములలోను, ఉపవనములలోను కూర్చుండి శాస్త్రచర్చలు జరుపజాలరు. 26

మూ. నారాజకే జనపదే మాల్యమోదకదక్షిణాః,
దేవతాభ్యర్చనార్థాయ కల్ప్యన్తే నియతైర్జనైః. 27

ప్ర. అ. అరాజకే = రాజు లేని, జనపదే = దేశమునందు, నియతైః = నియమవంతు లైన లేదా ఆ పనికై నియుక్తు లైన, జనైః = జనులచేత, దేవతాభ్యర్చనార్థాయ = దేవతల పూజకొరకై, మాల్యమోదకదక్షిణాః = పుష్పమాలలు, మధురభక్ష్యములు, దక్షిణలు, న కల్ప్యన్తే = ఏర్పరుపబడవు.

తా. రాజు లేని రాజ్యములో, జనులు నియమపూర్వకముగా దేవతాపూజా నిమిత్తము పుష్పమాలలను, మధురభక్ష్యములను, దక్షిణలను సమకూర్చరు. 27

మూ. నారాజకే జనపదే చన్దనాగురురూషితాః,
రాజపుత్రా విరాజన్తే వసన్త ఇవ శాఖినః. 28

ప్ర. అ. అరాజకే = రాజు లేని, జనపదే = దేశమునందు, రాజపుత్రాః = రాజపుత్రులు, చన్దనాగురురూషితాః = చందనముతోను అగురుతోను పూయబడినవారై, వసన్తే = వసంతఋతువునందు, శాఖినః ఇవ = వృక్షములు వలె, న రాజన్తే = ప్రకాశించరు.

తా. రాజు లేని రాజ్యమునందు, రాజపుత్రులు, చందనాగరువులు పూసికొని, వసంతమునందు వృక్షములు ప్రకాశించు నట్లు ప్రకాశింపరు. 28

మూ. యథా హ్యనుదకా నద్యో యథా వాప్యతృణం వనమ్,
అగోపాలా యథా గావస్తథా రాష్ట్రమరాజకమ్. 29

ప్ర. అ. అనుదకాః = ఉదకము లేని, నద్యః = నదులు, యథా = ఎట్లో, అతృణమ్ = తృణములు లేని, వనమ్ = వనము, యథా వా = ఎట్లో, అగోపాలాః = గోపాలులు లేని, గావః = గోవులు, యథా = ఎట్లో, అరాజకమ్ = రాజు లేని, రాష్ట్రమ్ = రాష్ట్రము, తథా = అట్లే,

తా. రాజు లేని రాష్ట్రము ఉదకము లేని నదుల వంటిది. తృణములు లేని వనము వంటిది. గోపాలులు లేని గోవుల వంటిది. 29

మూ. ధ్వజో రథస్య ప్రజ్ఞానం ధూమో జ్ఞానం విభావసోః,
తేషాం యో నో ధ్వజో రాజా స దేవత్వమితో గతః. 30

ప్ర. అ. రథస్య = రథమునకు, ధ్వజః = ధ్వజము, ప్రజ్ఞానమ్ = (ఎవరి రథమో) గుర్తించుటకు సాధనము. విభావసోః = అగ్నికి, ధూమః = ధూమము, జ్ఞానమ్ = గుర్తించు సాధనము. తేషామ్ = అట్టి, నః = మనకు, యః = ఎవ్వాడు, ధ్వజః = ధ్వజముగా ఉండెడి వాడో, సః రాజా = అట్టి రాజు, ఇతః = ఇక్కడి నుండి, దేవత్వమ్ = దేవత్వమును, గతః = పొందినాడు.

తా. ఒక రథము ఎవరి రథమో తెలుసుకొనుటకు సాధనము ధ్వజము. అగ్నిని గుర్తించు సాధనము ధూమము. మనల కందరకును ధ్వజము వంటి వాడైన, (తన ప్రభావముచే మనకు కూడ గురితింపు తెచ్చి పెట్టిన) ఆ దశరథ మహారాజు ఈ లోకమును విడిచి స్వర్గమునకు వెళ్ళిపోయినాడు. 30

మూ. నారాజకే జనపదే స్వకం భవతి కస్య చిత్,
మత్స్యా ఇవ నరా నిత్యం భక్షయన్తి పరస్పరమ్. 31

ప్ర అ. అరాజకే = రాజులేని, జనపదే = దేశమునందు, కస్య చిత్ = ఎవ్వానికిని, స్వకమ్ = తన సొత్తనునది, న భవతి = ఉండదు. నరాః = నరులు, మత్స్యాః ఇవ = మత్స్యముల వలె, నిత్యమ్ = ఎల్లప్పుడును, పరస్పరమ్ = ఒకరినొకరు, భక్షయన్తి = భక్షించి వేయుదురు.

తా. రాజు లేని రాజ్యములో ఎవ్వాడునూ దేనినీ కూడ తన సొత్తుగా భావించుటకు వీలుండదు. మానవులు, నిత్యము మత్స్యముల వలె ఒకరి నొకరు తినివేయుదురు. 31

మూ. యే హి సంభిన్నమర్యాదా నాస్తికాశ్ఛిన్నసంశయాః,
తేఽపి భావాయ కల్పన్తే రాజదణ్డనిపీడితాః. 32

ప్ర. అ. సంభిన్నమర్యాదాః = భేదింపబడిన కట్టుబాట్లు గల, ఛిన్న సంశయాః = ఛేదింపబడిన సంశయము గల, యే హి = ఏ, నాస్తికాః = నాస్తికులు గలరో, తేఽపి = వాళ్ళు కూడ, రాజదణ్డనిపీడితాః = రాజదండముచే పీడింపబడినవారై, భావాయ = సద్భావమునకు, కల్పన్తే = సమర్థు లగుచున్నారు.

తా. కట్టుబాట్లను పాటింపక, ఎట్టి సంశయము లేక స్వేచ్ఛగా ప్రవర్తించు నాస్తికులు కూడ, రాజదండముచే దండితు లై, సన్మార్గమున ప్రవర్తింతురు. 32

మూ. యథా దృష్టిః శరీరస్య నిత్యమేవప్రవర్తతే,
తథా నరేన్ద్రో రాష్ట్రస్య ప్రభవః సత్యధర్మయోః, 33

ప్ర. అ. దృష్టిః = దృష్టి, నిత్యమేవ = ఎల్లప్పుడును, యథా = ఏ విధముగ, శరీరస్య = శరీరము యొక్క, సంరక్షణాది విషయమున, ప్రవర్తతే = ప్రవర్తించునో, తథా = అట్లే, నరేన్ద్రః = రాజు, రాష్ట్రస్య = రాష్ట్రము యొక్క, సత్యధర్మయోః = సత్యధర్మములకు, ప్రభవః = ఉత్పత్తి హేతువు.

తా. దృష్టి నిత్యము శరీరమునకు ఎట్లు ఉపకరించునో, అట్లే రాజు రాష్ట్రముయొక్క, సత్యధర్మముల పోషణమునకు కారణభూతుడు. 33

మూ రాజా సత్యం చ ధర్మశ్చ రాజా కులవతాం కులమ్,
రాజా మాతా పితా చైవ రాజా హితకరో నృణామ్. 34

ప్ర. అ. రాజా = రాజు, సత్యం చ = సత్యము. ధర్మశ్చ = ధర్మము కూడ. రాజా = రాజే, కులవతామ్ = కులవంతుల, కులమ్ = కులము. రాజా = రాజే, మాతా = తల్లి. పితాచైవ = తండ్రి కూడ. రాజా = రాజు, నృణామ్ = మానవులకు, హితకరః = హితము చేయువాడు.

తా. సత్యమును, ధర్మమును, రక్షించువాడు రాజే. కులవంతుల కులమును. రక్షించువాడు కూడ రాజే. రాజే తల్లి. రాజే తండ్రి. ప్రజలకు హితమును చేయువాడు రాజే. 34

మూ. యమో వైశ్రవణః శక్రో వరుణశ్చ మహాబలః.
విశేష్యన్తే నరేన్ద్రేణ వృత్తేన మహతా తతః. 35

ప్ర. అ. తతః = ఆకారణమువలన, యమః = యముడు, వైశ్రవణః = కుబేరుడు, శక్రః = ఇంద్రుడు, మహాబలః = గొప్ప బలము గల, వరుణశ్చ = వరుణుడూ, నరేన్ద్రేణ = రాజుచేత, మహతా = గొప్ప దైన, వృత్తేన = చరిత్ర చేత, విశేష్యన్తే = అతిశయింపబడుచున్నారు.

తా. కావుననే రాజు తన గొప్ప చరిత్రచేత, దిక్పాలకు లైన యమ-కుబేర-ఇంద్ర—వరుణులను కూడ అతిశయించి ఉండును. 35

మూ. అహో తమ ఇవేదం స్యాన్న ప్రజాయేత కించన,
రాజా చేన్న భవేల్లోకే విభజన్సాధ్వసాధునీ. 36

ప్ర. అ. అహో = ఎంత ఆశ్చర్యము: రాజా = రాజు, సాధ్వసాధునీ = మంచి చెడ్డలను, విభజన్ = వేరువేరుగా చూపుచు, లోకే = లోకమునందు, న భవేద్యది = లేకున్నట్లయితే, ఇదమ్ = ఇది, తమః = అంధకారముగా, స్యాత్ = అయి ఉండెడిది. కించన=ఏదియు, న ప్రజాయేత=పుట్టకుండెడిది.

తా. ఇది ధర్మము, ఇది అధర్మము అని రాజు విభజించి చూపకున్నచో ఈ ప్రపంచమంతయు అంధకారబంధురమై ఉండెడిది. సృష్టియే జరుగ కుండెడిది.

మూ. జీవత్యపి మహారాజే తవైవ వచనం వయమ్,
నాతిక్రమామహే సర్వే వేలాం ప్రాప్యేవ సాగరః. 37

ప్ర. అ. మహారాజే = మహారాజు, జీవత్యపి = జీవించి ఉండగా కూడ, వయమ్ = మేము, సర్వే = అందరమూ, సాగరః = సముద్రము, వేలామ్ = తీరమును, ప్రాప్యేవ = పొంది వలె, తవ = నీ యొక్క, వచనమేవ = వచనమునే, నాతిక్రమామహే = అతిక్రమింపలేదు.

తా. మహారాజు జీవించి ఉన్నకాలమునందు కూడ మేమందరము, సముద్రము తీరమును దాటనట్లు నీ మాటను దాట లేదు. 37

మూ. స నః సమీక్ష్య ద్విజవర్య వృత్తం,
నృపం వినా రాజ్యమరణ్యభూతమ్,

కుమారమిక్ష్వాకుసుతం వదాన్యం
త్వమేవ రాజానమిహాభిషించ 38

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
సప్తషష్టితమః సర్గః.

ప్ర. అ. ద్విజవర్ష్ణ = ఓ బ్రాహ్మణ శ్రేష్ఠాః సః = అట్టి నీవు, వృత్తమ్ = జరిగిన విషయమును, సమీక్ష్య = పరిశీలించి, నృపం వినా = రాజు లేకుండ, రాజ్యమ్ = రాజ్యమును, అరణ్యభూతమ్ = అరణ్య మైనదానినిగా చూచి, త్వమేవ = నీవే, ఇహ = ఇక్కడ, వదాన్యమ్ = ఉదారు డైన, ఇక్ష్వాకు సుతమ్ = ఇక్ష్వాకు వంశమునందు పుట్టిన, కుమారమ్ = యువకుని, నః = మాకు, రాజానమ్ = రాజు నుగా, అభిషించ = అభిషేకించుము.

తా. ద్విజులలో శ్రేష్ఠుడవైన ఓ వసిష్ఠా! జరిగిన విషయమును పరిశీలించి, రాజులేని రాజ్యము అరణ్య మైపోవ్ర నను విషయమును గుర్తించి, నీవే, ఉత్తమ స్వభావవంతు డైన ఇక్ష్వాకు వంశసంభూతు నొకనిని మాకు రాజుగా రాజ్యాభిషిక్తుని చేయుము. 38

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో అరువదియేడవసర్గ సమాప్తము.

అష్టషష్టితమః సర్గః

[వసిష్ఠుని ఆనతిపై దూత లైదుగురు అయోధ్యనుండి కేకయ దేశమున రాజగృహమునకు పోవుట.]

మూ. తేషాం హి వచనం శ్రుత్వా వసిష్ఠః ప్రత్యువాచ హ,
మిత్రామాత్యగణాన్సర్వాన్బ్రాహ్మణాంస్తానిదం వచః. 1

ప్ర. అ. తేషామ్ = వారియొక్క, వచనం=వచనమును, శ్రుత్వా=విని, వసిష్ఠః = వసిష్ఠుడు, తాన్ = ఆ, మిత్రామాత్యగణాన్ = మిత్రగణములను, అమాత్యగణములను గూర్చి సర్వాన్=సమస్తమైన, బ్రాహ్మణాన్=బ్రాహ్మణులను గూర్చి, ఇదం వచః=ఈ వచనమును, ప్రత్యువాచహ = తిరిగిపలికెను.

తా. వారి వచనము విని, వసిష్ఠుడు ఆ రాజమిత్రగణముతోను, అమాత్యగణముతోను, బ్రాహ్మణులతోను ఇట్లు పలికెను. 1

మూ. యదసౌ మాతులకులే దత్తరాజ్యః పరం సుఖీ,
భరతో వసతి భ్రాతా శత్రుఘ్నేన సమన్వితః. 2
తచ్ఛ్రీఘ్రం జవనా దూతా గచ్ఛన్తు త్వరితైర్హయైః,
ఆనేతుం భ్రాతరౌ వీరౌ కిం సమీక్షామహే వయమ్. 3

ప్ర. అ. దత్తరాజ్యః = (దశరథునిచే) ఇవ్వబడిన రాజ్యము గల, అసౌ భరతః = ఆ భరతుడు, భ్రాతా =సోదరు డైన, శత్రుఘ్నేన=శత్రుఘ్ననితో, సమన్వితః=కూడినవా డై, యత్=ఏ కారణమువలన, మాతులకులే=మేనమామ యింటిలో, పరమ్=మిక్కిలి, సుఖీ=సుఖవంతు డై, వసతి=నివసించుచున్నాడో, తత్ = ఆ కారణమువలన, వీరౌ=వీరు లైన, భ్రాతరౌ = సోదరులను, ఆనేతుమ్ = తీసికొనివచ్చుటకు, జవనాః = వేగవంతు లైన, దూతాః = దూతలు, త్వరితైః = శీఘ్రముగా పోవు, హయైః = గుఱ్ఱములచే, శీఘ్రమ్ = శీఘ్రముగా, గచ్ఛన్తు

= వెళ్లెదరుగాక. వయమ్ = మనము, కిమ్=ఏమి, సమీక్షామహే = విచారణము చేయవలెను.

తా. భరతుడు శత్రుఘ్న సహితుడై మేనమామ ఇంటి వద్ద సుఖముగా ఉన్నాడు. వీరులైన ఆ సోదరుల నిద్దరిని తీసికొనివచ్చుటకు శీఘ్రముగా పరుగెత్తగల అశ్వములను అధిరోహించి, వేగవంతులైన దూతలు వెంటనే వెళ్లవలెను. దశరథుడే భరతునకు రాజ్యమిచ్చిన పిమ్మట ఈ విషయమున మనము ఆలోచించవలసినది ఏమున్నది?

వి. "దత్తరాజ్యః వరం సుఖీ" అను గోరఖ్‌పూర్ ప్రతిలోనున్న పాఠము "పురే రాజగృహే సుఖీ" అనుపాఠముకంటె బాగున్నది. "యోఽసౌమాతామహకులే కుమారః శ్రీమతాం వరః" అని ప్రాచ్యపాఠము. 2, 3

మూ. గచ్ఛన్త్వితి తతః సర్వే వసిష్ఠం వాక్యమబ్రువన్.
తేషాం తద్వచనం శ్రుత్వా వసిష్ఠో వాక్యమబవీత్. 4

ప్ర. అ. తతః = పిమ్మట, గచ్ఛన్తు = వెళ్లెదరుగాక, ఇతి = అని, సర్వే = అందరును, వసిష్ఠమ్=వసిష్ఠుని గూర్చి, వాక్యమ్ = వాక్యమును, అబ్రువన్ = పలికిరి. తేషామ్=వారియొక్క, తత్=ఆ, వచనమ్=వచనమును, శ్రుత్వా=విని, వసిష్ఠః=వసిష్ఠుడు, వాక్యమ్ = వాక్యమును, అబవీత్ = పలికెను.

తా, "నీవు చెప్పినట్లు దూతలు వెళ్లెదరుగాక" అని వారందరు వసిష్ఠునితో పలికిరి. అపుడు ఆ మాట విని వసిష్ఠుడు మరల ఇట్లనెను. 4

మూ. ఏహి సిద్ధార్థ విజయ జయన్తాశోక నన్దన,
శ్రూయతామితికర్తవ్యం సర్వానేవ బ్రవీమి వః. 5

ప్ర. అ. సిద్ధార్థ=సిద్ధార్థుడా, విజయ=విజయుడా, జయన్త = జయన్తుడా, అశోక = అశోకుడా, నన్దన=నందనుడా, ఏహి = రమ్ము. వః=మిమ్ములను, సర్వానేవ=అందరిని గూర్చి, అహమ్ = నేను, బ్రవీమి = చెప్పుచున్నాను. ఇతికర్తవ్యమ్ = ఏమిచేయవలెనుఅనువిషయము, శ్రూయతామ్=వినబడుగాక.

తా. సిద్ధార్థా! జయంతా! విజయా! అశోకా! నందనా! రండి; మీ అందరికి చెప్పుచున్నాను. ఏమి చేయవలెనో వినండి. 5

మూ. పురం రాజగృహం గత్వా శీఘ్రం శీఘ్రజవైర్హయైః
త్యక్తశోకైరిదం వాచ్యః శాసనాద్భరతో మమ. 6

ప్ర. అ. ఇతః = ఇక్కడినుండి, శీఘ్రజవైః = శీఘ్రమైన వేగము గల, హయైః = అశ్వములతో, శీఘ్రమ్ = శీఘ్రముగా, రాజగృహమ్ = రాజగృహమను, పురమ్ = పట్టణమును గూర్చి, గత్వా = వెళ్ళి, త్యక్తశోకైః = విడువబడిన శోకము గల మీచేత, భరతః = భరతుడు, మమ = నాయొక్క, శాసనాత్ = ఆజ్ఞవలన, ఇదమ్ = ఈ వాక్యమును, వాచ్యః = చెప్పదగినవాడు.

తా. మీ రిచటినుండి శీఘ్రముగా బయలుదేరి, మంచి వేగము గల గుఱ్ఱములపై ప్రయాణము చేసి రాజగృహపురమును చేరి, మనస్సులోని దుఃఖమును పైకి కనబడనీయక, నా ఆజ్ఞగా భరతునితో ఇట్లు చెప్పవలెను. 6

మూ. పురోహితస్త్వాం కుశలం ప్రాహ సర్వే చ మన్త్రిణః,
త్వరమాణశ్చ నిర్యాహి కృత్యమాత్యయికం త్వయా. 7

ప్ర. అ. పురోహితః = పురోహితుడు, త్వామ్ = నిన్ను గూర్చి, కుశలమ్ = కుశలమును, ప్రాహ = పలుకుచున్నాడు. సర్వే = సమస్తమైన, మన్త్రిణశ్చ = మంత్రులు కూడా పలుకుచున్నారు. త్వరమాణః చ = తొందరపడుచు, నిర్యాహి = బయలుదేరి రమ్ము. త్వయా = నీతో, ఆత్యయికమ్ = మిక్కిలి కష్టముతో కూడిన, కృత్యమ్ = పని యున్నది.

తా. "పురోహితుడును మంత్రు లందరును నీ కుశలము ప్రశ్నించుచున్నారు. వెంటనే నీవు బయలుదేరి రావలెను. నీతో చాల తొందర పని ఉన్నది." 7

మూ. మా చాస్మై ప్రోషితం రామం మా చాస్మై పితరం మృతమ్
భవన్తః శంసిషుర్గత్వా రాఘవాణామిమం క్షయమ్. 8

ప్ర. అ. భవన్తః = మీరు, గత్వా = వెళ్ళి, అస్మై = ఇతనికి, రామమ్ = రాముని, ప్రోషితమ్ = ప్రవాసమునకు వెళ్ళినవానిని గా, మా శంసిషుః = చెప్పకుడు. పితరమ్ = తండ్రిని, మృతమ్ = మరణించినవానిని గాను, రాఘవాణామ్ = రఘువంశీయులయొక్క, ఇమమ్ = ఈ, క్షయమ్ = ఆపదను గూర్చియు, మా శంసిషుః = చెప్పకుడు.

తా. మీ రక్కడికి వెళ్ళి, రాముడు ప్రవాసమునకు వెళ్ళినట్లును, ఆతని తండ్రిమరణించినట్లును,రఘువంశీయులకు ఆపదలు సంభవించినట్లును చెప్పవద్దు.

మూ. కౌశేయాని చ వస్త్రాణి భూషణాని వరాణి చ,
క్షిప్రమాదాయ రాజ్ఞశ్చ భరతస్య చ గచ్ఛత. 9

ప్ర. అ. రాజ్ఞశ్చ = రాజునకూ, భరతస్య చ=భరతునకూ, కౌశేయాని వస్త్రాణి=పట్టువస్త్రములనూ, వరాణి = శ్రేష్ఠ మైన, భూషణాని చ = అలంకారములనూ, ఆదాయ=తీసికొని, క్షిప్రమ్=శీఘ్రముగా, గచ్ఛత=వెళ్లుడు.

తా. కేకయరాజుకూ, భరతునికీ పట్టువస్త్రములనూ, ఉత్తమ మైన అలంకారములనూ తీసికొని వెళ్ళవలెను 9

మూ. దత్తపథ్యశనా దూతా జగ్ముః స్వం స్వం నివేశనమ్,
కేకయాంస్తే గమిష్యన్తో హయానారుహ్య సంమతాన్. 10

ప్ర. అ. కేకయాన్ = కేకయదేశమును గూర్చి, గమిష్యన్తః = వెళ్ళనున్న, తే దూతాః = ఆ దూతలు, దత్తపథ్యశనాః = ఇవ్వబడిన దారి బత్తెములు కలవారై, సంమతాన్ =ఉత్తమ మైన, హయాన్ = అశ్వములను, ఆరుహ్య = ఎక్కి, స్వం స్వమ్ = తమ తమ, నివేశనమ్ = గృహమును గూర్చి, జగ్ముః = వెళ్ళిరి.

తా. కేకయదేశమునకు వెళ్ళ నున్న ఆ దూతలు, దారిలో కావలిసిన ఆహారాదిసామగ్రిని తీసికొని, ఉత్తమాశ్వముల నెక్కి, తమ ఇండ్లకు వెళ్ళిరి. 10

మూ. తతః ప్రాస్థానికం కృత్వా కార్యశేషమనన్తరమ్,
వసిష్ఠేనాభ్యనుజ్ఞాతా దూతాః సంత్వరితా యయుః. 11

ప్ర. అ. తతః = పిమ్మట, దూతాః = దూతలు, ప్రాస్థానికమ్ = ప్రయాణమునకు సంబంధించిన, అనన్తరమ్ = తరువాత చేయవలసిన, కార్యశేషమ్ = మిగిలిన కార్యమును, కృత్వా = చేసి, వసిష్ఠేన = వసిష్ఠునిచేత, అభ్యనుజ్ఞాతాః=అనుజ్ఞ ఇవ్వబడినవారై, సంత్వరితాః=తొందరబడుచు, యయుః = వెళ్ళిరి.

తా. పిమ్మట ఆ దూతలు, ప్రయాణము నిమిత్తమై చేసుకొనవలసిన మిగిలిన పనులన్నియు పూర్తి చేసికొని, వసిష్ఠుని అనుమతి తీసికొని, శీఘ్రముగా వెళ్ళిరి. 11

మూ. న్యస్తైనాపరతాలస్య ప్రలమ్బస్యోత్తరం ప్రతి,
నిషేవమాణాస్తే జగ్ముర్నదీం మధ్యేన మాలినీమ్. 12

ప్ర. అ. తే=ఆ దూతలు, అపరతాలస్య=అపరతాలపర్వతముయొక్క, న్యస్తైన = చివరి ప్రాంతము మీదుగ, ప్రలమ్బస్య = ప్రలంబపర్వతముయొక్క, ఉత్తరం ప్రతి=ఉత్తరమువైపునకు, మధ్యేన=మధ్యభాగముచేత, మాలినీం నదీమ్ =మాలినీనదిని, నిషేవమాణాః=సేవించుచు, జగ్ముః=వెళ్ళిరి.

తా. [అక్కడ ముందుగా, దక్షిణోత్తరములకు వ్యాపించిన అపరతాల పర్వతము, దానికి పడమట, దక్షిణోత్తరముకును, వంకరగా ఉండుటచే పూర్వ పశ్చిమములకును కూడ వ్యాపించిన ప్రలంబపర్వతము ఉన్నవి.] దూతలు అయోధ్యనుండి బయలుదేరి, పశ్చిమాభిముఖులై కొంత దూరము వెళ్ళి, అపరతాల పర్వతము చివరి దక్షిణభాగము దాటి, పిదప అపరతాల—ప్రలంబపర్వతముల మధ్య మాలినీనదీతీరమార్గమున ఉత్తరముగా ప్రయాణము చేసి, పశ్చిమాభిముఖులై వెళ్ళిరి.

వి. ఇది ప్రాచీన వ్యాఖ్యానముల ననుసరించిన, తాత్పర్యము. అక్కడి భౌగోళికపరిస్థితి ఇట్లు ఉన్నదో లేదోతెలియదు. 'ప్రలమ్బస్య' అనేదానిని పర్వత నామముగా, కాక, 'అపరతాలస్య' అనుదానికి విశేషణముగా కూడా గ్రహించి 'పొడవైన' అని అర్థము చెప్పవచ్చును. సుందరకాండలో హనుమంతుడు సముద్రము దాటి త్రికూటతటమున దిగినట్లు చెప్పిన (రెండవ సర్గ) పిదప మూడవ సర్గలో "సలమ్బశిఖరే లమ్బే" అని ఆ పర్వతమునకు "లమ్బశిఖరే" "లమ్బే" అని విశేషణములు ఉపయోగించబడినవి. అట్లే ఇక్కడ చెప్పవచ్చును. అప్పుడు దీని తాత్పర్యము— "దీర్ఘమైన అపరతాల పర్వతము చివరిభాగము మీదుగా ప్రయాణము చేసి, మధ్యయందు మాలినీ నదీ తీరమున విశ్రమించి, ఉత్తరము వైపు ప్రయాణము చేసిరి" అని చెప్పవచ్చును. ప్రాచ్యపాఠములో ఈ శ్లోకమే లేదు. 12

మూ. తే హస్తినాపురే గఙ్గాం తీర్త్వా ప్రత్యఙ్ముఖా యయుః,
పాఞ్చాలదేశమాసాద్య మధ్యేన కురుజాఙ్గలమ్. 13
సరాంసి చ సుపూర్ణాని నదీశ్చ విమలోదకాః,
నిరీక్షమాణాస్తే జగ్ముర్ద్రుతాః కార్యవశాద్ద్రుతమ్. 14

ప్ర. అ. తే దూతాః = ఆ దూతలు, హస్తినాపురే = హస్తినాపురమునందు, గఙ్గామ్ = గంగను, తీర్త్వా = దాటి, ప్రత్యఙ్ముఖాః = పశ్చిమాభిముఖు లై, యయుః = వెళ్ళిరి. మధ్యేన కురుజాఙ్గలమ్ = కురు జాంగల ప్రాంతమధ్యమము మీదుగా, పాఞ్చాలదేశమ్ = పాంచాలదేశమును, ఆసాద్య = పొంది, సుపూర్ణాని = బాగుగా నిండి ఉన్న, సరాంసి చ = సరస్సులను, విమలోదకాః = నిర్మల మైన ఉదకము గల, నదీశ్చ = నదులను, నిరీక్షమాణాః = చూచుచు, కార్యవశాత్ = కార్యమును పట్టి, ద్రుతమ్ = శీఘ్రముగా, జగ్ముః = వెళ్ళిరి.

తా. ఆ దూతలు హస్తినాపురమున గంగానదిని దాటి, పశ్చిమాభిముఖు లై ప్రయాణముచేసి, కురుజాంగల మధ్యదేశముమీదుగా పాంచాలదేశము చేరి, అచట నుండి, బాగుగా జలముతో నిండిన సరస్సులను, నిర్మల మైన ఉదకము గల నదులను చూచుచు, పనితొందరను బట్టి అతి శీఘ్రముగా వెళ్ళిరి. 13, 14

మూ. తే ప్రసన్నోదకాం దివ్యాం నానావిహగసేవితామ్,
ఉపాతిజగ్ముర్వేగేన శరదణ్డాం జనాకులామ్. 15

ప్ర. అ. తే = వారు, ప్రసన్నోదకామ్ = ప్రసన్న మైన ఉదకము కలదీ, దివ్యామ్ = దివ్యమూ, నానావిహగసేవితామ్ = అనేక పక్షులచే సేవింపబడినదీ, జనాకులామ్ = జనులతో నిండినదీ అయిన, శరదణ్డామ్ = శరదండానదిని, వేగేన = వేగముతో, ఉపాతిజగ్ముః = దాటి వెళ్ళిరి.

తా. ఆ దూతలు, నిర్మల మైన ఉదకము కలదీ, శ్రేష్ఠమూ, వివిధము లైన పక్షులచే సేవింపబడినదీ, జనులతో నిండినదీ అయిన శరదండానదిని దాటి వేగముగా ప్రయాణముచేసిరి. 15

మూ. నికూలవృక్షమాసాద్య దివ్యం సత్యోపయాచనమ్.
అభిగమ్యాభివాద్యం తం కులిఙ్గం ప్రావిశన్. పురీమ్. 16

ప్ర. అ. దివ్యమ్ = దేవతాధిష్ఠిత మైన, సత్యోపయాచనమ్ = సత్యోప యాచన మను పేరు గల ప్రార్థించువారి ప్రార్థనలను సత్యము చేయునది.), నికూలవృక్షమ్ = తీరమునందలి వృక్షమును. ఆసాద్య = చేరి, అభివాద్యమ్ = నమస్కరించ దగిన, తమ్ = దానిని, అభిగమ్య = ప్రదక్షిణము చేసి, కులిఙ్గాం పుర్ఞమ్ = కుళింగ పట్టణమును, ప్రావిశన్ = ప్రవేశించిరి.

తా. వారు తీరముపై ఉన్న సత్యోపయాచన మను దివ్యవృక్షమును సమీపించి నమస్కారార్హ మైన దానికి ప్రదక్షిణము చేసి. కులింగానగరిని ప్రవేశించిరి. 16

మూ. అభికాలం తతః ప్రాప్య తే బోధిభవనాచ్చ్యుతామ్,
పితృపైతామహీం పుణ్యాం తేరురిక్షుమతీం నదీమ్. 17

ప్ర. అ. తతః = అక్కడినుండి, తే = వారు, అభికాలమ్ = అభికాల మను గ్రామమును, ప్రాప్య = పొంది, బోధిభవనాత్ = బోధిభవన పర్వతమునుండి, చ్యుతామ్ = ప్రవహించుచున్న, పితృపైతామహీమ్ = తండ్రులకు, తాతలకు, సంబంధించిన, పుణ్యామ్ = పుణ్య మైన, ఇక్షుమతీమ్ = ఇక్షుమతీ నదిని, తేరుః = దాటిరి.

తా. వారు అక్కడినుండి అభికాలగ్రామమునకు చేరి, అక్కడ బోధిభవన మను పర్వతమునుండి ప్రవహించుచున్న పవిత్రమైన ఇక్షుమతీ నదిని దాటిరి. ఆ నదీప్రాంత దేశము దశరథుని పితృ పితామహాదులచేత అనుభవింప బడినది. 17

మూ. అవేక్ష్యాఞ్జలిపానాంశ్చ బ్రాహ్మణాన్ వేదపారగాన్,
యయుర్మధ్యేన బాహ్లీకాన్ సుదామానం చ పర్వతమ్.

ప్ర. అ. అఞ్జలిపానాన్ = దోసిళ్ళతో మాత్రమే జలము త్రాగు, వేదపార గాన్ = వేదముల పారములను చూచిన, బ్రాహ్మణాన్ = బ్రాహ్మణులను, అవేక్ష్య = చూచి, బాహ్లీకాన్ మధ్యేన = బాహ్లీకదేశము నందలి మధ్య భాగముచే, సుదా మానమ్ = సుదామ అను, పర్వతం చ = పర్వతమును గూర్చి, యయుః = వెళ్ళిరి.

తా. అక్షీణ దోసిళ్ళతో మాత్రమే నీళ్ళు త్రాగి జీవించు వేద విద్వాంసులైన బ్రాహ్మణులను చూచి, బాహ్లీకదేశమధ్యప్రాంతమున ప్రయాణము చేసి, సుదామ పర్వతము చేరిరి. 18

మూ. విష్ణోః పదం ప్రేక్షమాణా విపాశాం చాపి శాల్మలీమ్,
నదీర్వాపీస్తటాకాని పల్వలాని సరాంసి చ. 19
పశ్యన్తో వివిధాంశ్చాపి సింహవ్యాఘ్రమృగద్విపాన్,
యయుః పథాతిమహతా శాసనం భర్తురీప్సవః. 20

ప్ర. అ. విష్ణోః = విష్ణువుయొక్క, పదమ్ = క్షేత్రమును, ప్రేక్షమాణాః = చూచుచు, విపాశాం చాపి = విపాశానదిని, శాల్మలీం చాపి = శాల్మలీ వృక్షమును, నదీః = నదులను, వాపీః = దిగుడుబావులను, తటాకాని = చెరువులను, పల్వలాని = చిన్న చెరువులను, సరాంసి చ = పెద్ద చెరువులను, వివిధాన్ = అనేక విధము లైన, సింహవ్యాఘ్రమృగద్విపాన్ = సింహములను, వ్యాఘ్రములను, మృగములను, ఏనుగులను. పశ్యన్తః = చూచుచున్నవారై, భర్తుః = ప్రభువు యొక్క, శాసనమ్ = ఆజ్ఞను, ఈప్సవః = పొంద దలచినవారై, అతిమహతా = మిక్కిలి గొప్ప లైన, పథా = మార్గముచేత, యయుః = వెళ్ళిరి.

తా. ఆ ప్రాంతమునం దున్న విష్ణు క్షేత్రమును, విపాశానదిని, శాల్మలీ వృక్షమును, నదులను, దిగుడుబావులను, తటాకములను, పల్వలములను, సరస్సులను, అనేక విధము లైన సింహవ్యాఘ్ర గజాది వన్యమృగములను చూచుచు, ప్రభువు ఆజ్ఞను పాలించవలె ననుఉత్సాహముతో అతి దీర్ఘ మైన మార్గమున ప్రయాణము చేయుచు వెళ్ళిరి. 19, 20

మూ. తే శ్రాన్తవాహనా దూతా వికృష్టేన పథా తతః,
గిరివ్రజం పురవరం శీఘ్రమాసేదురఞ్జసా. 21

ప్ర. అ. వికృష్టేన = దూర మైన, పథా = మార్గముచే, శ్రాన్తవాహనాః = అలసిన వాహనములు గల, తే దూతాః = ఆ దూతలు, తతః = అటు పిమ్మట, శీఘ్రమ్ = శీఘ్రముగా, అఞ్జసా = చక్కగ; పురవరమ్ = పురశ్రేష్ఠ మైన, గిరివ్రజమ్ = గిరివ్రజమును, ఆసేదుః = చేరిరి.

తా. అతిదూర ప్రయాణముచేత అశ్వములు అలసిన ఆ దూతలు వేగముగా, గిరివ్రజపురమును, చక్కగా ప్రవేశించిరి. 21

మూ. భర్తుః ప్రియార్థం కులరక్షణార్థం
భర్తుశ్చ వంశస్య పరిగ్రహార్థమ్.
అహేడమానాస్త్వరయా స్మ దూతా
రాత్ర్యాం తు తే తత్పురమేవ యాతాః. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
అష్టషష్టితమః సర్గః

ప్ర. అ. తే దూతాః = ఆ దూతలు, భర్తుః = ప్రభువుయొక్క, ప్రియార్థమ్ = ప్రియము కొరకును, కులరక్షణార్థమ్ = భర్తృ కులమును రక్షించుటకును, భర్తుః = ప్రభువుయొక్క, వంశస్య = వంశముయొక్క, పరిగ్రహార్థమ్ = ప్రతిష్ఠ కొరకును, త్వరయా = తొందరతో, అహేడమానాః = అనాదరము చేయనివారై, రాత్ర్యామ్ = రాత్రియందు, తత్ = ఆ, పురమేవ = పట్టణమునే, యాతాః = పొందిరి.

తా. ఆ దూతలు తమ ప్రభువునకు ప్రియ మాచరించు విషయములోను రాజకులమును రక్షించే విషయములోను, రాజవంశప్రతిష్ఠ కాపాడు విషయములోను అశ్రద్ధ చూపక, రాత్రి అగు సరికి, ఆ పట్టణము చేరిరి. 22

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో అరువది యెనిమిదవ సర్గ సమాప్తము.

ఏకోనసప్తతితమః సర్గః

[భరతుని చింత, మిత్రు లతనిని ప్రసన్నుని చేయుటకు ప్రయత్నించుట, మిత్రులు ప్రశ్నింపగా భరతుడు తాను చూచిన భయంకర దుఃస్వప్నములు వర్ణించుట.]

మూ. యామేవ రాత్రిం తే దూతాః ప్రవిశన్తి స్మ తాం పురీమ్,
భరతేనాపి తాం రాత్రిం స్వప్నో దృష్టోఽయమప్రియః.

ప్ర. అ. తే దూతాః = ఆ దూతలు, యామేవ = ఏ, రాత్రిమ్ = రాత్రిని (రాత్రియందు), తాం పురీమ్ = ఆ పురమునందు, ప్రవిశన్తి స్మ = ప్రవేశించిరో, తాం రాత్రిమ్ = ఆ రాత్రియందే, భరతేనాపి = భరతుని చేత కూడ, అయమ్ = ఈ, అప్రియః = అప్రియ మైన, స్వప్నః = స్వప్నము, దృష్టః = చూడబడినది.

తా. ఆ దూతలు ఆ నగరములోనికి ప్రవేశించిన రాత్రియందే, భరతుడు ఒక అప్రియ మైన దుఃస్వప్నమును చూచెను. 1

మూ. వ్యుష్టామేవ తు తాం రాత్రిం దృష్ట్వా తం స్వప్నమప్రియమ్,
పుత్రో రాజాధిరాజస్య సుభృశం పర్యతప్యత. 2

ప్ర. అ. రాజాధిరాజస్య = రాజాధిరా జైన దశరథునియొక్క, పుత్రః = పుత్రుడు, తాం రాత్రిమ్ = ఆ రాత్రిని (యందు), వ్యుష్టామ్ ఏవ = తెల్లవారగనే, తమ్ = ఆ, అప్రియమ్ = అప్రియ మైన, స్వప్నమ్ = స్వప్నమును, దృష్ట్వా = చూచి, సుభృశమ్ = మిక్కిలి, పర్యతప్యత = దుఃఖించెను.

తా. రాజాధిరాజకుమారు డైన భరతుడు తెల్లవారుజామున ఆ దుఃస్వప్నమును చూచి మనస్సులో చాల ఖేదమును పొందెను. 2

మూ. తప్యమానం సమాజ్ఞాయ వయస్యాః ప్రియవాదినః,
ఆయాసం హి వినేష్యన్తః సభాయాం చక్రిరే కథాః. 3

ప్ర. అ. ప్రియవాదినః = ప్రియముగా పలుకు, వయస్యాఃః = స్నేహితులు, తప్యమానమ్ = పరితపించుచున్నవానినిగా, సమాజ్ఞాయ = తెలుసుకొని, ఆయాసమ్ = దుఃఖమును, వినేష్యన్తః = తొలగింపనున్నవారై, సభాయామ్ = సభయందు, కథాః = కథలను. చక్రిరే = చేసిరి.

తా. ప్రియవాక్యములు పలుకు స్నేహితులు భరతుడు పరితపించుచున్నట్లు గ్రహించి, ఆతని మనఃపరితాపమును తొలగించుటకై, సభలో అనేక విధము లైన కథలు (వినోద కార్యక్రమములు) జరిపిరి. 3

మూ. వాదయన్తి తథా శాన్తిం లాసయన్త్యపి చాపరే,
నాటకాన్యపరే ప్రాహుర్హాస్యాని వివిధాని చ. 4

ప్ర. అ. శాన్తిమ్ = మనశ్శాంతిని ఉద్దేశించి, వాదయన్తి = వీణాదులు ప్రయోగించిరి. తథా = అట్లే, అపరే = మరికొందరు, నాటకాని = నాటకములను, లాసయన్త్యపి = ప్రయోగింపచేసిరి. అపరే = మరికొందరు, వివిధాని = అనేక విధము లైన, హాస్యాని = హాస్యములను, ప్రాహుః = చెప్పిరి.

తా. భరతునిమనస్సుకు శాంతి కలుగుటకై కొందరు వీణాదివాద్యములను ప్రయోగించిరి. కొందడు నాటకము లాడించిరి. మరికొందరు వివిధము లైన, హాస్య ప్రధానము లైన మాటలు చెప్పిరి. 4

మూ. స తైర్మహాత్మా భరతః సఖిభిః ప్రియవాదిభిః,
గోష్ఠీహాస్యాని కుర్వద్భిర్న ప్రాహృష్యత రాఘవః. 5

ప్ర. అ. రాఘవః = రఘువంశమునందు పుట్టిన, మహాత్మా = మహాత్ముడైన, సః భరతః = ఆ భరతుడు, గోష్ఠీహాస్యాని = గోష్ఠులను హాస్యములను, కుర్వద్భిః = చేయుచున్న, ప్రియవాదిభిః = ప్రియముగా పలుకు, సఖిభిః = స్నేహితులచేత, న ప్రాహృష్యత = సంతోషింప చేయబడలేదు.

తా. ప్రియముగా మాటలాడు ఆ స్నేహితులందరును, గోష్ఠీహాస్యాదులెన్ని చేసినను, మహాత్ముడైన భరతునకు సంతోషము కలుగలేదు. 5

మూ. తమబ్రవీత్ప్రియసఖో భరతం సఖిభిర్వృతమ్,
సుహృద్భిః పర్యుపాసీనః కిం సఖే నానుమోదసే. 6

ప్ర. అ. ప్రియసఖః = ఒకానొక ప్రియమిత్రుడు, సఖిభిః = మిత్రులచే, వృతమ్ = చుట్టు కొనబడిన, తం భరతమ్ = ఆ భరతుని గూర్చి, అబ్రవీత్ = పలికెను. సఖే = ఓ మిత్రమా! సుహృద్భిః = స్నేహితులచే, పర్యుపాసీనః = దగ్గరఉండి సేవింపబడుచున్నను, కిమ్ = ఎందువలన, న అనుమోదసే = సంతోషించవు?

తా. మిత్రులతో కూడిన ఆ భరతుని, ఒక ప్రియమిత్రుడు— "ఓ మిత్రమా స్నేహితు లందరు వచ్చి నిన్ను చుట్టి ఉన్నను నీవు ఇట్లు ఆనందహీనుడ వై ఉన్నావేమి?" అని ప్రశ్నించెను. 6

మూ. ఏవం బ్రువాణం సుహృదం భరతః ప్రత్యువాచ హ,
శ్రుణు త్వం యన్నిమిత్తం మే దైన్యమేతదుపాగతమ్.

ప్ర. అ. భరతః=భరతుడు, ఏవమ్=ఇట్లు, బ్రువాణమ్=పలుకుచున్న, సుహృదమ్ = మిత్రుని గూర్చి, ప్రత్యువాచ హ = తిరిగి పలికెను. మే = నాకు, యన్నిమిత్తమ్ = ఏ కారణమువలన, ఏతత్ = ఈ, దైన్యమ్ = దైన్యము, ఉపాగతమ్ = వచ్చినదో, త్వమ్=నీవు, శృణు = వినుము.

తా. ఇట్లు ప్రశ్నించిన ఆ మిత్రునితో భరతు డీ విధముగ చెప్పెను- "నాకు ఈ దైన్యము కలుగుటకు కారణమును వినుము". 7

మూ. స్వప్నే పితరమద్రాక్షం మలినం ముక్తమూర్ధజమ్,
పతన్తమద్రిశిఖరాత్కలుషే గోమయ్రహదే. 8

ప్ర. అ. స్వప్నే=స్వప్నమునందు, మలినమ్ = మాలిన్యము కలవాడూ, ముక్తమూర్ధజమ్=విడిపోయిన కేశములు కలవాడూ, అద్రి శిఖరాత్=పర్వత శిఖరమునుండి, కలుషే = కలుష మైన, గోమయ్రహదే = గోమయముతో నిండిన ప్రహదమునందు, పతన్తమ్ = పడిపోవుచున్న, పితరమ్ = తండ్రిని, అద్రాక్షమ్ = చూచితిని.

తా. నా తండ్రి మలిన మైన శరీరముతో, జుట్టు విరబోసికొని, పర్వత శిఖరమునుండి, గోమయముతో నిండిన గోతిలో పడుచున్నట్లు స్వప్నము చూచితిని. 8

మూ. ప్లవమానశ్చ మే దృష్టః స తస్మిన్ గోమయహ్రదే,
పిబన్నఞ్జలినా తైలం హసన్నపి ముహుర్ముహుః. 9

ప్ర. అ. సః = అతడు, తస్మిన్ = ఆ, గోమయహ్రదే = గోమయహ్రదమునందు, ప్లవమానః = తేలుచున్నవాడుగాను, అఞ్జలినా = దోసిలితో, తైలమ్ = తైలమును, పిబన్ = త్రాగుచున్నవాడుగాను, ముహుర్ముహుః = మాటి మాటికిని, హసన్ = నవ్వుచున్నట్లుగాను, మే = నాచేత, దృష్టః = చూడబడినాడు.

తా. నా తండ్రి ఆ గోమయహ్రదమునందు, తేలుచు, మాటిమాటికిని నవ్వుచు, దోసిలితో తైలము త్రాగుచున్నట్లుగా కనబడినాడు. 9

మూ. తతస్తిలోదనం భుక్త్వా పునః పునరధఃశిరాః,
తైలేనాభ్యక్తసర్వాఙ్గస్తైలమేవాన్వగాహత. 10

ప్ర. అ. తతః = పిమ్మట, తిలోదనమ్ = తిలలు కలిపిన అన్నమును, భుక్త్వా = తిని, పునః పునః = మాటి మాటికిని, అధఃశిరాః = క్రిందికి వంచబడిన శిరస్సు కలవాడై, తైలేన = తైలముచేత, అభ్యక్తసర్వాఙ్గః = పూయబడిన సకల శరీరమును కలవాడై, తైలమేవ = తైలమునే, అన్వగాహత = ప్రవేశించెను.

తా. పిదప తిలలు కలిపిన అన్నము తిని, మాటిమాటికి శిరస్సు క్రిందికి వంచుచు, శరీరమున కంతకును తైలము పూసికొని, తైలములోనే మునిగి పోయెను. 10

మూ. స్వప్నేఽపి సాగరం శుష్కం చన్ద్రం చ పతితం భువి,
ఉపరుద్ధాం చ జగతీం తమసేవ సమావృతామ్. 11
ఔపవాహ్యస్య నాగస్య విషాణం శకలీకృతమ్,
సహసా చాపి సంశాన్తం జ్వలితం జాతవేదసమ్. 12
అవదీర్ణాం చ పృథివీం శుష్కాంశ్చ వివిధాన్ద్రుమాన్,
అహం పశ్యామి విధ్వస్తాన్ సధూమానపి పర్వతాన్. 13

ప్ర. అ. అహమ్ = నేను, స్వప్నే = స్వప్నమునందు, సాగరమ్ = సముద్రమును, శుష్కమ్ = ఎండిపోయిన దానినిగాను, చన్ద్రమ్ = చంద్రుని, భువి = నేలపై, పతితమ్ = పడిపోయిన వానినిగాను, జగతీమ్ = భూమిని, తమసా

=చీకటిచే, సమావృతామ్ ఇవ=కప్పబడినది వలె, ఉపరుద్ధామ్=కనబడకున్న దానిని గాను, ఔపవాహ్యస్య=రాజు ఎక్క ఊరేగ దగిన, నాగస్య=ఏనుగు యొక్క, విషాణమ్=దంతమును, శకలీకృతమ్=ముక్కలు చేయబడిన దానిని గాను, జ్వలితమ్=ప్రజ్వలించుచున్న, జాతవేదనమ్=అగ్నిని, సహసా=హఠాత్తుగా, సంశాన్తమ్=శాంతించిన దానినిగాను, పృథివీమ్=భూమిని, అవదీర్ణాం చ=బ్రద్ధ లైన దానిని గాను, వివిధాన్=అనేక విధము లైన, ద్రుమాన్=వృక్షము లను, శుష్కాంశ్చ=ఎండిపోయిన వాటినిగాను, పర్వతాన్=పర్వతము లను, విధ్వస్తాన్=నశించినవై, సధూమాన్=ధూమముతో కూడిన వాటినిగాను, పశ్యామి=చూచితిని.

తా. సముద్రము ఎండిపోయి నట్లు, చంద్రుడు నేలపై పడిపోయినట్లు, భూమి చీకటి కప్పివేయుటచేత వలె కనబడకుండ పోయినట్లు, రాజు ఉత్సవ సమయములలో అధిరోహించు గజము దంతములు విరిగిపోయినట్లు, ప్రజ్వలించు చున్న అగ్ని హఠాత్తుగా ఆరిపోయినట్లు, భూమి బ్రద్ధలై పోయినట్లు, చెట్లన్నియు ఎండిపోయి నట్లు పర్వతములు నశించి ధూమముచే ఆవరింపబడి నట్లు, నాకు స్వప్నములో కనబడినది. 11, 12, 13

మూ. పీఠే కార్ష్ణాయసే చైనం నిషణ్ణం కృష్ణవాససమ్.
ప్రహసన్తి స్మ రాజానం ప్రమదాః కృష్ణపిఙ్గలాః. 14

ప్ర. అ. కార్ష్ణాయసే=ఇనుముతో చేసిన; పీఠే=పీఠమునందు, నిషణ్ణమ్=కూర్చొని ఉన్న, కృష్ణవాసనమ్=నల్లని వస్త్రములు గల, ఏనం రాజానమ్=ఈ రాజును, కృష్ణపిఙ్గలాః=నల్లగాను ఎఱ్ఱగాను ఉన్న, ప్రమదాః=స్త్రీలు, ప్రహసన్తి=నవ్వుచుండిరి.

తా. ఇనుముతో చేసిన ఆసనముపై, నా తండ్రి నల్లని వస్త్రములను ధరించి కూర్చున్నట్లును, ఆతనిని చూచి నల్లగాను, ఎఱ్ఱగాను ఉన్న స్త్రీలు పరిహాసపూర్వకముగా నవ్వుచున్నట్లును స్వప్నములో కనబడినది. 14

మూ. త్వరమాణశ్చ ధర్మాత్మా రక్తమాల్యానులేపనః,
రథేన ఖరయుక్తేన ప్రయాతో దక్షిణాముఖః. 16

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ము డైన నా తండ్రి, రక్తమాల్యానులేపనః= ఎఱ్ఱని పుష్పమాలలూ, మైపూతా కలవాడై, త్వరమాణశ్చ = తొందరపడుచు, ఖరయుక్తేన = గాడిదలతో కట్టబడిన, రథేన = రథముచేత, దక్షిణాముఖః = దక్షిణదిక్కునకు అభిముఖు డై, ప్రయాతః = వెళ్ళినాడు.

తా. ధర్మాత్ము డైన నా తండ్రి ఎఱ్ఱని మాలికలు ధరించి, ఎఱ్ఱని చందనము శరీరమునకు పూసుకొని, తొందరగా, గాడిదలు కట్టిన రథముపై ఎక్కి, దక్షిణాభిముఖముగా వెళ్ళి నట్లు స్వప్నములో కనబడినది. 15

మూ. ప్రహసన్నివ రాజానం ప్రమదా రక్తవాసినీ.
ప్రకర్షన్తీ మయా దృష్టా రాక్షసీ వికృతాననా. 16

ప్ర. అ. రక్తవాసినీ = ఎఱ్ఱని వస్త్రములు ధరించినదీ, వికృతాననా = వికృత మైన ముఖము కలదీ అయిన, రాక్షసీ ప్రమదా = రాక్షసస్త్రీ, ప్రహసన్నివ = నవ్వుచూ, రాజానమ్ = రాజును, ప్రకర్షన్తీ = లాగుచున్నదిగా, మయా = నాచేత, దృష్టా = చూడబడినది.

తా. ఎఱ్ఱని వస్త్రములు ధరించి, వికృత మైన ముఖము గల ఒక రాక్షస స్త్రీ, నవ్వుచూ, దశరథమహారాజును లాగుచున్నట్లుగా నాకు కనబడినది. 16

మూ. ఏవమేతన్మయా దృష్టమిమాం రాత్రిం భయావహామ్,
అహం రామోఽథవా రాజా లక్ష్మణో వా మరిష్యతి. 17

ప్ర. అ. ఏవమ్ = ఈ విధముగా, ఇమాం రాత్రిమ్ = ఈ రాత్రియందు, భయావహమ్ = భయముకలిగించు, ఏతత్ = ఇది, దృష్టమ్ = చూడబడినది. అహమ్ = నేను గాని, అథ వా = లేక, రాజా = రాజు గాని, లక్ష్మణో వా = లక్ష్మణుడు గాని, మరిష్యతి = మరణించును.

తా. ఈ రాత్రి నేను ఇట్టి భయంకర మైన స్వప్నము చూచితిని. నాకు గాని, రామునకు గాని, రాజునకు గాని, లక్ష్మణునకు గాని మరణము రానున్నది.

మూ. నరో యానేన యః స్వప్నే ఖరయుక్తేన యాతి హి,
ఆచిరాత్తస్య ధూమాగ్రం చితాయాం సంప్రదృశ్యతే. 18

ప్ర. అ. స్వప్నే = స్వప్నమునందు, యః = ఏ, నరః = నరుడు. ఖరయుక్తేన=గాడిదలతో కట్టబడిన, యానేన=వాహనముచేత, యాతి=వెళ్లునో, అచిరాత్ = కొద్దికాలములోనే, చితాయామ్ = చితియందు, తస్య = ఆతని, ధూమాగ్రమ్=ధూమముయొక్క అగ్రభాగము, సంప్రదృశ్యతే = చూడబడును.

తా. ఎవడు గాడిదలు కట్టిన రథముపై ఎక్కి వెళ్లి నట్లు స్వప్నము వచ్చునో, ఆతనిని దహించగా చితినుండి వచ్చు ధూమశిఖ, కొద్ది కాలములోనే కనబడును. 18

మూ. ఏతన్నిమిత్తం దీనోఽహం తన్న వః ప్రతిపూజయే,
శుష్యతీవ చ మే కణ్ఠో న స్వస్థమివ మే మనః. 19

ప్ర. అ. అహమ్ = నేను, ఏతన్నిమిత్తమ్=ఈ కారణయువలననే, దీనః =దీనుడ నై ఉన్నాను. తత్ = ఆ కారణమువలన, వః = మిమ్ములను, న ప్రతిపూజయే=పూజించుటలేదు. మే=నాయొక్క, కణ్ఠః=కంఠము. శుష్యతీవ చ = ఎండిపోవుచున్న ట్లున్నది. మే = నాయొక్క, మనః = మనస్సు, న స్వస్థమ్ ఇవ = స్వస్థముగా ఉన్నట్లు లేదు.

తా. అందుచేతనే నేను దీనుడ నై మిమ్ములను సరిగా ఆదరించుటలేదు. నా కంఠము ఎండిపోవుచున్న ట్లున్నది. నా మనస్సు కూడ స్వస్థముగా లేదు. 19

మూ. న పశ్యామి భయస్థానం భయం చైవోపధారయే,
భ్రష్టశ్చ స్వరయోగో మే ఛాయా చోపహతా మమ. 20
జుగుప్సన్నివ చాత్మానం న పశ్యామి చ కారణమ్.

ప్ర. అ. భయస్థానమ్ = భయ హేతువును, న పశ్యామి = నేను చూచుట లేదు. భయం చైవ = భయమును మాత్రము, ఉపధారయే = నిశ్చయించు చున్నాను. మే = నాయొక్క, స్వరయోగః = కంఠధ్వనిసంబంధము, భ్రష్టః= నశించినది. మమ = నాయొక్క, ఛాయా చ = కాంతికూడ, ఉపహతా = కొట్ట బడినది. ఆత్మానమ్=నన్ను నేనే, జుగుప్సన్నివ=అసహించుకొనున ట్లున్నాను. కారణం చ = కారణమును, న పశ్యామి = చూడకున్నాను.

తా. దేనిని గూర్చి భయపడవలెనో తెలియుట లేదు గాని భయము మాత్రము తప్పకకలుగును అనిపించుచున్నది. నా కంఠస్వరము మందగించినది.

కాంతి తగ్గినది. కారణమేమియు లేకుండగనే నాపై నాకే జుగుప్స కలుగుచున్నట్లున్నది. 20

మూ. ఇమాం హి దుఃస్వప్నగతిం నిశామ్య తా
మనేకరూపామవితర్క్యతాం పురా.
భయం మహత్తద్ధృదయాన్న యాతి మే,
విచిన్త్య రాజానమచిన్త్యదర్శనమ్. 21

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకోనసప్తతితమః సర్గః

ప్ర. అ. అనేకరూపామ్ = అనేక మైన రూపములు కలదీ, పురా = పూర్వము, అతర్క్యతామ్ = ఊహింపబడనిదీ, తామ్ = అట్టి, ఇమామ్ = ఈ, దుఃస్వప్నగతిమ్ = దుఃస్వప్నముయొక్కగతిని, నిశామ్య = చూచి, రాజానమ్ = రాజును, అచిన్త్యదర్శనమ్ = ఊహింపరాని దర్శనము కలవానినిగా, విచిన్త్య = ఆలోచించి, మహత్ = గొప్ప దైన, తత్ = ఆ, భయమ్ = భయము, మే హృదయాత్ = నా హృదయమునుండి, న యాతి = పోవుటలేదు.

తా. పూర్వ మెన్నడును ఊహింపబడని, అనేకరూపములు గల ఈ స్వప్నమును చూచుటచేతను, నా తండ్రి యైన దశరథమహారాజు దర్శనమును గూర్చి ఇక ఊహింప పనిలే దను చింత కలుగుటచేతను పుట్టిన ఈ మహా భయము నా హృదయమునుండి తొలగుటలేదు.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో అరువది తొమ్మిదవ సర్గ సమాప్తము

సప్తతితమః సర్గః

[దూతలు భరతుని తాతగారికి, మేనమామకు కానుక లొసగుట, వసిష్ఠుని నందేశము వినిపించుట. భరతుడు తండ్రి మున్నగువారి కుశల మడుగుట, తాతగారు భరతుని కనుజ్ఞ నిచ్చుట. ఆయన ఇచ్చిన కానుకలు తీసికొని భరతుడు శత్రుఘ్నసమేతుడై అయోధ్యకుబయలు దేరుట.]

మూ. భరతే బ్రువతి స్వప్నం దూతాస్తే క్లాన్తవాహనాః,
ప్రవిశ్యాసహ్యాపరిఘం రమ్యం రాజగృహం పురమ్. 1
సమాగమ్య తు రాజ్ఞా చ రాజపుత్రేణ చార్చితాః,
రాజ్ఞః పాదౌ గృహీత్వా తు తమూచుర్భరతం వచః, 2

ప్ర.అ. భరతే=భరతుడు, స్వప్నమ్=స్వప్నమును, బ్రువతి=చెప్పుచుండగా, క్లాన్తవాహనాః=అలసినవాహనములు గల, తే దూతాః=ఆ దూతలు, అసహ్యాపరిఘమ్=సహింపశక్యము కాని కందకము గల (లేదా కోటతలుపుల గడియలు గల), రమ్యమ్=సుందరమైన, రాజగృహమ్=రాజగృహమను, పురమ్=పురమును, ప్రవిశ్య=ప్రవేశించి, రాజ్ఞా చ=కేకయరాజుతోను, రాజపుత్రేణ=రాజపుత్రుడైన యుధాజిత్తుతోను, సమాగమ్య=కలిసి, అర్చితాః=వారిచే ఆదరించబడినవారై, రాజ్ఞః=కేకయరాజుయొక్క, పాదౌ=పాదములను, గృహీత్వా=పట్టుకొని నమస్కరించి, తం భరతమ్=ఆ భరతుని గూర్చి, వచః=వాక్యమును, ఊచుః=పలికిరి.

తా. భరతుడు తన స్వప్నమును గూర్చి చెప్పుచున్న సమయమునందే, అలసిన గుఱ్ఱములు గల ఆ దూతలు, శత్రువులు దాట శక్యము కాని కందకము గల (లేదా దుర్భేద్యమైన కోట గడియలు గల) రమ్యమైన రాజగృహపురమును

ప్రవేశించి, కేకయరాజునూ, ఆతని కుమారు డైన యుధాజిత్తునూ కలిసి, వారిచే ఆదరింపబడినవాడై, ఆ రాజు పాదములకు నమస్కరించి, భరతునితో ఇట్లనిరి.

మూ. పురోహితస్త్వాం కుశలం ప్రాహ సర్వే చ మన్త్రిణః,
త్వరమాణశ్చ నిర్యాహి కృత్యమాత్య యికం త్వయా. 3

ప్ర. అ. పురోహితః = పురోహితుడు, త్వామ్ = నిన్ను గూర్చి, కుశలమ్ = కుశలమును, ప్రాహ = పలుకుచున్నాడు. సర్వే = సమస్త మైన, మన్త్రిణశ్చ = మంత్రులు కూడ పలుకుచున్నారు. త్వరమాణః చ = తొందరపడుచు, నిర్యాహి = బయలుదేరి రమ్ము. త్వయా = నీతో, ఆత్యయికమ్ = చాలకష్టముతో కూడిన, కృత్యమ్ = పని ఉన్నది.

తా. పురోహితుడును, మంత్రు లందరును నీ కుశలము ప్రశ్నించుచున్నారు. వెంటనే నీవు బయలుదేరి రావలెను. నీతో చాల తొందర పని ఉన్నది. 3

మూ. ఇమాని చ మహార్హాణి వస్త్రాణ్యాభరణాని చ,
ప్రతిగృహ్య విశాలాక్ష మాతులస్య చ దాపయ. 4

ప్ర. అ. విశాలాక్ష = విశాల మైన నేత్రములు కలవాడా! ఇమాని = ఈ, మహార్హాణి = గొప్ప విలువ గల, వస్త్రాణి = వస్త్రములను, ఆభరణాని చ = అలంకారములను; ప్రతిగృహ్య = గ్రహించి, మాతులస్య = నీ మేనమామకు, దాపయ = ఇప్పించుము (ఇమ్ము).

తా. విశాల మైన నేత్రములు గలవాడా! చాల వెల గల ఈ వస్త్రములను, ఆభరణములను తీసికొని నీ మేనమామకు ఇమ్ము.

మూ. అత్ర వింశతికోట్యస్తు నృపతేర్మాతులస్య తే,
దశకోట్యస్తు సంపూర్ణాస్తథైవ చ నృపాత్మజ. 5

ప్ర. అ. నృపాత్మజ = రాజకుమారా! అత్ర = వీటిలో, వింశతికోట్యః = నూరు కోట్లు, నృపతేః = కేకయరాజునకు ఇవ్వదగినవి. తథైవ చ = అట్లే, సంపూర్ణాః = నిండు, దశకోట్యస్తు = పది కోట్లు, తే = నీయొక్క, మాతులస్య = మేనమామకు ఇవ్వదగినవి.

తా. రాజకుమారా ! ఈ వస్త్రాభరణాదులలో మీ మాతామహు డైన కేకయరాజునకు ఇవ్వదగినవాటి వెల ఇరువది కోట్లు. మీ మేనమామకు ఇవ్వ వలసిన వాటి వెల పూర్తి పది కోట్లు. 5

మూ. ప్రతిగృహ్య తు తత్సర్వం స్వానురక్తః సుహృజ్జనే,
దూతానువాచ భరతః కామైః సంప్రతిపూజ్య తాన్. 6

ప్ర. అ. సుహృజ్జనే=మిత్రులందు (బంధువులందు), స్వానురక్తః=చాలా ప్రేమ గల, భరతః=భరతుడు, తత్ సర్వమ్=దాని నంతను, ప్రతిగృహ్య =తీసికొని, తాన్=ఆ, దూతాన్=దూతలను, కామైః = ఇష్టవస్తువులచేత, సంప్రతిపూజ్య=పూజించి, ఉవాచ=పలికెను.

తా. బంధువులపై ప్రేమ గల భరతుడు ఆ వస్తువుల నన్నింటిని తీసికొని ఆ దూతలకు కావలసిన వస్తువులను బహూకరించి, ఆదరించి ఇట్లు పలికెను. 6

మూ. కచ్చిత్సకుశలీ రాజా పితా దశరథో మమ,
కచ్చిచ్చారోగతా రామే లక్ష్మణే చ మహాత్మని. 7

ప్ర. అ. మమ పితా = నా తండ్రి యైన, రాజా దశరథః = దశరథ మహారాజు, కచ్చిత్సకుశలీ=బాగుగా క్షేమముగా ఉన్నాడా? రామే=రాముని యందును, మహాత్మని = మహాత్ముడైన, లక్ష్మణే చ = లక్ష్మణునియందును, అరోగతా కచ్చిత్=ఆరోగ్యమే కదా?

తా. నా తండ్రిగా రైన దశరథమహారాజు క్షేమముగా నున్నాడా ? రాముడును, మహాత్ము డైన లక్ష్మణుడును ఆరోగ్యముగా ఉన్నారా ? 7

మూ. ఆర్యా చ ధర్మనిరతా ధర్మజ్ఞా ధర్మదర్శినీ,
అరోగా చాపి కౌసల్యా మాతా రామస్య ధీమతః. 8

ప్ర. అ. ఆర్యా చ=పూజ్యురాలూ, ధర్మనిరతా=ధర్మమునందు ఆసక్తి కలదీ, ధర్మజ్ఞా=ధర్మములు తెలిసినదీ, ధర్మదర్శినీ=ధర్మమును చూచునదీ, ధీమతః=బుద్ధిమంతు డైన, రామస్య=రామునియొక్క, మాతా = తల్లి అయిన, కౌసల్యా=కౌసల్యాదేవి, అపి అరోగా=రోగము లేకుండ ఉన్నదా?

తా. పూజ్యురాలూ, ధర్మముసందే ఆసక్తి కలదీ, ధర్మము నెరిగినదీ, ధర్మమునే చూచునదీ, ధీమంతు డైన రాముని తల్లీ ఆయిన కౌసల్యాదేవి ఆరోగ్యముగా ఉన్నదా? 8

మూ. కచ్చిత్సుమిత్రా ధర్మజ్ఞా జనసీ లక్ష్మణస్య యా,
శత్రుఘ్నస్య చ వీరస్య సారోగా చాపి మధ్యమా. 9

ప్ర. అ. యా = ఏ సుమిత్ర, ధర్మజ్ఞా = ధర్మము నెరిగినదో, లక్ష్మణస్య = లక్ష్మణుని యొక్క, వీరస్య = వీరు డైన, శత్రుఘ్నస్య చ = శత్రుఘ్నుని యొక్క, జనసీ = తల్లియో, మధ్యమా = మా మధ్యమాంబ అయిన. సా సుమిత్రాపి = ఆ సుమిత్ర, కచ్చిత్ అరోగా = రోగములు లేకుండ ఉన్నదా?

తా. ధర్మములు తెలిసినదీ, లక్ష్మణునకూ, వీరు డైన శత్రుఘ్నునకూ తల్లీ, మా మధ్యమాంబ అయిన సుమిత్రాదేవి ఆరోగ్యముగా ఉన్నదా? 9

మూ. ఆత్మకామా సదా చణ్డీ క్రోధనా ప్రాజ్ఞమానినీ,
అరోగా చాపి మే మాతా కైకేయీ కిమువాచ హ. 10

ప్ర. అ. ఆత్మకామా = తననే (తన సుఖమునే) కోరునదీ, సదా = ఎల్లప్పుడును, చణ్డీ = తీవ్రంగా ప్రవర్తించునదీ, క్రోధనా = కోప స్వభావము కలదీ, ప్రాజ్ఞమానినీ = బుద్ధిమంతురాల ననుగర్వము గలదీ, మే మాతా = నా తల్లీ అయిన, కైకేయీ = కేకేయి, అపి ఆరోగా = రోగము లేకుండా ఉన్నదా? కిమ్ = ఏమి, ఉవాచ హ = చెప్పినది?

తా. తన సుఖమునే కోరేదీ, తీవ్రముగా ప్రవర్తించేదీ, క్రోధ స్వభావురాలూ, బుద్ధిమంతురాల ననే గర్వము కలదీ అయిన, నా తల్లి కైకేయి ఆరోగ్యముగా ఉన్నదా? ఆమె మాకు ఏమి చెప్ప మన్నది? 10

మూ. ఏవముక్తాస్తు తే దూతా భరతేన మహాత్మనా,
ఊచుః సప్రశ్రయం వాక్యమిదం తం భరతం తదా. 11

ప్ర. అ. మహాత్మనా = మహాత్ము డైన, భరతేన = భరతునిచేత, ఏవమ్ = ఇట్లు, ఉక్తాః = పలకబడిన, తే దూతాః = ఆ దూతలు, తదా = అప్పుడు, తం భర

తమ్ = ఆ భరతుని గూర్చి, సప్రశ్రయమ్=వినయముతో, కూడినట్లుగా, ఇదం వచః=ఈ వాక్యమును, ఊచుః=పలికిరి.

తా. మహాత్ముడైన భరతుని మాటలు విని ఆ దూతలు, భరతునితో సవినయముగా ఇట్లు పలికిరి. 11

మూ. కుశలాస్తే నరవ్యాఘ్ర యేషాం కుశల మిచ్ఛసి,
శ్రీశ్చ త్వాం వృణుతే పద్మా యుజ్యతాం చాపి తే రథః.

ప్ర. అ. నరవ్యాఘ్ర = ఓ నరశ్రేష్ఠుడా, యేషామ్ = ఎవరియొక్క, కుశలమ్ = కుశలమును, ఇచ్ఛసి = కోరుచున్నావో, తే=వారు, కుశలాః = క్షేమముగా ఉన్నారు. శ్రీః = ఐశ్వర్యము, పద్మా = లక్ష్మియు, త్వామ్=నిన్ను వృణుతే=కోరుచున్నది. తే=నీ యొక్క, రథః = రథము, యుజ్యతాం చాపి= కట్టబడుగాక.

తా. ఓ నరశ్రేష్ఠా: నీవు ఎవరి కుశలము కోరుచున్నావో వారందరును క్షేమముగా ఉన్నారు. నిన్ను ఐశ్వర్యము, లక్ష్మి వరించుచున్నవి. శీఘ్రముగా రథము కూర్చుకొని బయలుదేరుము.

వి. ఈ శ్లోకములోని ఉత్తరార్ధములో "నిన్ను లక్ష్మి వరించినది". అని చెప్పగానే భరతునకు చాలా వరకు విషయము అర్థమై పోవును. దీనికి వ్యాఖ్యాతలు వ్రాసినట్లు ఏవేవో భావాలు చెప్పుట సరిగాకుదరదు. ఈ విధముగ చెప్పిన దూతలు వసిష్ఠుని ఆజ్ఞప్రకారము తమ కర్తవ్యము నిర్వహించినట్లు కాజాలదు.

"భరతుడు అమంగళమును ఆశంకించుచున్నాడు గాన తన్ని వారద్వారమై లక్ష్మి వరించుచున్న దని వైకి చెప్పిన మాట (ఈ విషయము దూతలకెట్లు తెలిసినది?) రాజ్యలక్ష్మి నీకు లభించ నున్నది అని అంతరార్థము". "నీవు ఎవరి క్షేమమును కోరుచున్నావో వారందరును క్షేమముగా ఉన్నారు. నీకు రాజ్యలక్ష్మి లభింప నున్నది" అని చెప్పుటచే రాజ్యప్రాప్తికి కారణు లైన రామవన వాస దశరథమరణములు సూచింపబడినవి గాన దూతలు అసత్యము చెప్పిన దోషము లేదు."- ఇత్యాది విధముగ చేసిన వ్యాఖ్యానములోని ఔచిత్యము ఆ వ్యాఖ్యాతలకే తెలియవలెను.

ఇట్టి పరిస్థితులలో సత్యమును కప్పిపుచ్చినను అసత్యదోషము లేదు. కావుననే ప్రాచ్యపాఠములో ఈ శ్లోకార్ధము లేదు. భరతుని తీసికొని రావలసి నదిగా దశరథుడే తమను పంపించి నట్లు దానిలో ఉన్నది.

"ఇతి తే కుశలం ప్రశ్నం పృష్టా దూతాః ససంభమమ్,
మన్త్రిసంవరణం కృత్వా ప్రత్యూచుర్హృష్టమానసాః.
సర్వే హ్యేతే కుశలినో యేషాం కుశలమిచ్ఛసి,
ఆహ త్వాం చ పితా శీఘ్రమేహీతి రఘునన్దన.
యది పశ్యసి గన్తవ్యం గమ్యతామచిరాత్ తతః,
భృశం హి దర్శనాకాఙ్క్షీ పితా తే సహ మన్త్రిభిః." 12

మూ. భరతశ్చాపి తాన్ దూతానేవముక్తోఽబ్రవీత,
ఆపృచ్ఛేఽహం మహారాజం దూతాః సంత్వరయన్తి మామ్.

ప్ర. ఆ. ఏవమ్ = ఇట్లు, ఉక్తః = పలకబడిన, భరతశ్చాపి = భరతుడు, తాన్ = ఆ, దూతాన్ = దూతలను గూర్చి, అబ్రవీత = పలికెను, "మామ్ = నన్ను, దూతాః = దూతలు, సంత్వరయన్తి = తొందర పెట్టుచున్నారు (అని), అహమ్ = నేను, మహారాజమ్ = మహారాజును, ఆపృచ్ఛే = అనుజ్ఞ వేడుచున్నాను".

తా. దూతల మాటలు విని భరతుడు వారితో "నన్ను దూతలు తొందర పెట్టుచున్నారు అని చెప్పి రాజు అనుజ్ఞ వేడెదను" అని చెప్పెను. 13

మూ. ఏవముక్త్వా తు తాన్ దూతాన్ భరతః పార్థివాత్మజః,
దూతైః సంచోదితో వాక్యం మాతామహముచాచ హ. 14

ప్ర. ఆ. దూతైః = దూతలచేత, సంచోదితః = ప్రేరేపింపబడిన, పార్థివాత్మజః = రాజకుమారు డైన, భరతః = భరతుడు, తాన్ దూతాన్ = ఆ దూతలను గూర్చి, ఏవమ్ = ఇట్లు, ఉక్త్వా = పలికి, మాతామహమ్ = మాతామహుని గూర్చి, వాక్యమ్ = వాక్యమును, ఉవాచ హ = పలికెను.

తా. అయోధ్యాగమనమున కై దూతలచేత ప్రేరితు డైన రాజకుమారు డైన భరతుడు, వారితో పై విధముగ చెప్పి, తన మాతామహునితో ఇట్లు అనెను. 14

మూ. రాజన్ పితుర్గమిష్యామి సకాశం దూతచోదితః,
పునరప్యహమేష్యామి యదా మే త్వం స్మరిష్యసి. 15

ప్ర. అ. రాజన్ = రాజా! దూతచోదితః = దూతలచేత ప్రేరితుడనైన నేను, పితుః = తండ్రియొక్క, సకాశమ్ = సమీపమును, గమిష్యామి = వెళ్ళెదను. త్వమ్ = నీవు, మే = నాకు (నన్ను), యదా = ఎప్పుడు, స్మరిష్యసి = స్మరించగలవో అప్పుడు, పునరపి = మరల, ఏష్యామి = రాగలను.

తా. మహారాజా! దూతలు నన్నయోధ్యకు రమ్మనుచున్నారు. నేను నా తండ్రిగారి వద్దకు వెళ్ళెదను. మరల నీవు ఎప్పుడు రమ్మనిన అప్పుడు వచ్చెదను. 15

మూ. భరతేనైవముక్తస్తు నృపో మాతామహస్తదా,
తమువాచ శుభం వాక్యం శిరస్యాఘ్రాయ రాఘవమ్. 16

ప్ర. అ. తదా = అప్పుడు, భరతేన = భరతుని చేత, ఏవమ్ = ఇట్లు, ఉక్తః = పలుకబడిన, మాతామహః = మాతామహుడైన, నృపః = కేకయరాజు, తమ్ = ఆ, రాఘవమ్ = భరతుని, శిరసి = శిరస్సు మీద, ఆఘ్రాయ = వాసన చూచి, శుభమ్ = మంగళకర మైన, వాక్యమ్ = వాక్యమును, ఉవాచ = పలికెను.

తా. మాతామహుడైన కేకయరాజు భరతుని మాట విని, ఆతని శిరస్సుపై మూర్కొని, మంగళకర మైన వాక్యమును పలికెను. 16

మూ. గచ్ఛ తాతానుజానే త్వాం కైకేయీ సుప్రజాస్త్వయా,
మాతరం కుశలం బ్రూయాః పితరం చ పరంతప. 17

ప్ర. అ. తాత = నాయనా! గచ్ఛ = వెళ్ళుము. త్వామ్ = నిన్ను, అనుజానే = అనుమతించుచున్నాను. త్వయా = నీచేత, కైకేయీ = కైకేయి, సుప్రజాః = మంచి సంతానము కలది. పరంతప = శత్రువులను పీడించువాడా! మాతరమ్ = తల్లినీ, పితరం చ = తండ్రినీ, కుశలమ్ = క్షేమమును, బ్రూయాః = చెప్పుము.

తా. నాయనా! నేను అనుజ్ఞ ఇచ్చుచున్నాను; వెళ్లుము. నీవు కైకేయి సత్పుత్రుడవు. ఓ పరంతపా! నీ తల్లినీ, తండ్రినీ కుశల మడిగి నట్లు చెప్పుము.

మూ. పురోహితం చ కుశలం యే చాన్యే ద్విజసత్తమాః,
తౌ చ తాత మహేష్వాసౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ. 18

ప్ర. అ. తాత = నాయనా! పురోహితమ్ = పురోహితు డైన వసిష్ఠునీ, అన్యే = ఇతరు లైన, యే = ఏ, ద్విజసత్తమాః = బ్రాహ్మణశ్రేష్ఠు లున్నారో వారినీ, మహేష్వాసౌ = గొప్ప ధనుస్సులు గల, భ్రాతరౌ = సోదరు లైన, తౌ = ఆ, రామలక్ష్మణౌ = రామలక్ష్మణులనూ, కుశలమ్ = కుశలము, బ్రూహి = చెప్పుము.

తా నాయనా! పురోహితు డైన వసిష్ఠునీ, ఇతరు లైన బ్రాహ్మణోత్తము లనూ, మహాధనుర్ధరు లైన. ఆ సోదరులు రామలక్ష్మణులనూ కుశల మడిగినా నని చెప్పుము. 18

మూ. తస్మై హస్త్యుత్తమాంశ్చిత్రాన్ కమ్బళానజినాని చ,
అభిసత్కృత్య కైకేయో భరతాయ ధనం దదౌ. 19

ప్ర. అ. కైకేయః = కేకయమహారాజు, తస్మై = ఆ, భరతాయ = భరతునకు, హస్త్యుత్తమాన్ = ఉత్తమ మైన గజములను, చిత్రాన్ = వివిధవర్ణములు గల, కమ్బళాన్ = కంబళములను, అజినాని చ = మృగచర్మములను, ధనమ్ = ధనమును, అభిసత్కృత్య = సత్కరించి, దదౌ = ఇచ్చెను.

తా కేకయరాజు, ఆ భరతునకు, ప్రేమపూర్వకముగా శ్రేష్ఠ మైన గజము లను రంగు రంగుల కంబళ్లను, మృగచర్మములను ధనమును ఇచ్చెను. 19

మూ. రుక్మనిష్కసహస్రే ద్వే షోడశాశ్వశతాని చ,
సత్కృత్య కైకయీపుత్రం కేకయో ధనమాదిశత్ 20

ప్ర. అ. కేకయః = కేకయదేశరాజు, కైకయీపుత్రమ్ = భరతుని, సత్కృత్య = సత్కరించి, ద్వే = రెండు, రుక్మనిష్కసహస్రే = బంగారు హారముల సహస్రములను, షోడశ = పదునారు, అశ్వశతాని చ = అశ్వముల శతములను, ధనమ్ = ధనముగా, ఆదిశత్ = ఇచ్చెను.

తా. కేకయరాజు, భరతునకు ఆదరపూర్వకముగా రెండువేల బంగారు కంఠహారములు, పదునారు వందల అశ్వములు అను ధనమును బహూకరించెను.

మూ. తథామాత్యానభిప్రేతాన్ విశ్వాస్యాంశ్చ గుణాన్వితాన్,
దదావశ్వపతిః క్షిప్రం భరతాయానుయాయినః. 21

ప్ర. అ. తథా=అట్లే, అశ్వపతిః=అశ్వపతి, భరతాయ=భరతునకు, అభిప్రేతాన్=ఇష్టులును, విశ్వాస్యాన్=విశ్వసింపదగినవారును, గుణాన్వితాన్=గుణములతో కూడినవారును, అమాత్యాన్ = సర్వదా దగ్గర ఉండువారును అయిన, అనుయాయినః=అనుచరులను, దదౌ=ఇచ్చెను.

తా. అశ్వపతి శీఘ్రముగా ఆ భరతునకు, ఇష్టులూ, విశ్వాసపాత్రులూ, సద్గుణవంతులూ, సర్వదా సమీపమునందే ఉండదగినవారూ అయిన అనుచరులను ఇచ్చెను. 21

మూ. ఐరావతాన్మైన్ద్రశిరాన్నాగాన్మై ప్రియదర్శనాన్,
ఖరాన్ శీఘ్రాన్ సుసంయుక్తాన్మాతులోఽస్మై ధనం దదౌ

ప్ర. అ. మాతులః=మేనమామ, అస్మై = భరతునకు, ఐరావతాన్ = ఐరావతవంశమునందు పుట్టినవి, ఐన్ద్రశిరాన్ = ఇంద్రశిరఃపర్వతమునందు పుట్టినవీ అయిన, ప్రియదర్శనాన్=ప్రియ మైన దర్శనము గల, నాగాన్ = ఏనుగులను, శీఘ్రాన్=శీఘ్రముగా నడచు, సుసంయుక్తాన్= బాగా శిక్షణము ఇవ్వబడిన, ఖరాన్=గాడిదలను, ధనమ్=ధనమునుగా, దదౌ=ఇచ్చెను.

తా. మేనమామ యైన యుధాజిత్తు అతనికి ఐరావతవంశమునకు చెందిన, ఇంద్రశిరఃపర్వతమునందు పుట్టిన, చూచుటకు అందమైన గజములూ, బాగుగా శిక్షణము ఇచ్చిన శీఘ్రముగా పరుగెత్తు గాడిదలూ అను ధనమును ఇచ్చెను. 22

మూ. అన్తఃపురేఽతిసంవృద్ధాన్ వ్యాఘ్రవీర్యబలాన్వితాన్,
దంష్ట్రాయుధాన్ మహాకాయాన్ శునశ్చోపాయనం దదౌ.

ప్ర. అ. అన్తఃపురే = అంతఃపురమునందు, అతిసంవృద్ధాన్ = బాగుగా పెంచబడినవీ, వ్యాఘ్రవీర్యబలాన్వితాన్ = వ్యాఘ్రముల వంటి వీర్యముతోను బలముతోను కూడినవీ, దంష్ట్రాయుధాన్ = కోరలే ఆయుధములుగా కలవీ,

మహాకాయాన్ = పెద్ద శరీరము కలవి అయిన, శునశ్చ = కుక్కలను కూడ, ఉపాయనమ్ = కానుకగా, దదౌ = ఇచ్చెను.

తా. అంతఃపురములో చక్కగా పెంచబడినవి, వ్యాఘ్రములతో సమానమైన వీర్యబలములు కలవి, కోరలే ఆయుధములుగా కలవి, చాల పెద్ద శరీరము కలవి అయిన కుక్కలను కూడ ఉపాయనముగా ఇచ్చెను. 23

మూ. స దత్తం కేకయేన్ద్రేణ ధనం తన్నాభ్యనన్దత,
భరతః కైకయీపుత్రో గమనత్వరయా తదా. 24

ప్ర. అ. తదా=అప్పుడు, గమనత్వరయా = వెళ్ళుటయందు తొందరచే, సః = ఆ, కైకయీపుత్రః = కైకేయికుమారు డైన, భరతః=భరతుడు, కేకయేన్ద్రేణ = కేకయరాజుచేత, దత్తమ్ = ఇవ్వబడిన, ధనమ్ = ధనమును, నాభ్యనన్దత = అభినందించలేదు.

తా. అయోధ్యకు వెళ్ళే తొందరలో ఉన్న కైకేయీపుత్రు డగు భరతునకు తన మాతామహు డిచ్చిన కానుక లేవియు ఆనందమును కలిగించలేదు.

మూ. బభూవ హ్యస్య హృదయే చిన్తా సుమహతీ తదా,
త్వరయా చాపి దూతానాం స్వప్నస్యాపి చ దర్శనాత్.

ప్ర. అ. దూతానామ్ = దూతలయొక్క, త్వరయా చాపి = తొందర చేతను, స్వప్నస్య = స్వప్నముయొక్క, దర్శనాచ్చాపి = చూచుటవలనను, తదా = అప్పుడు, అస్య = ఈతనియొక్క, హృదయే = హృదయమునందు, సుమహతీ = చాల అధిక మైన, చిన్తా = చింత, బభూవ హి = కలిగెను కదా:

తా. కారణ మేమనగా, దూతలు తొందరపెట్టుటను పట్టియు, తాను చూచిన స్వప్నముచేతను ఆ సమయమున ఆతని మనస్సు చాలా చింతాక్రాంతమై ఉండెను. 25

మూ. స స్వవేశ్మాభ్యతిక్రమ్య నరనాగాశ్వసంవృతమ్,
ప్రపేదే సుమహచ్ఛ్రీమాన్ రాజమార్గమనుత్తమమ్. 26

ప్ర. అ. శ్రీమాన్ = శ్రీమంతు డైన, సః = భరతుడు, నరనాగాశ్వ సంవృతమ్=నరులతోను, గజములతోను అశ్వములతోను కూడిన, సుమహత్ =

చాల పెద్దదైన, స్వవేశ్మ = తన గృహమును, అభ్యతిక్రమ్య = దాటి, అనుత్తమమ్ = శ్రేష్ఠ మైన, రాజమార్గమ్ = రాజమార్గమును, ప్రపేదే = పొందెను.

తా. శ్రీమంతు డైన ఆ భరతుడు, నరులతోను, గజాశ్వాదులతోను నిండిన సువిశాల మైన తన గృహమును దాటి శ్రేష్ఠ మైన రాజమార్గమును ప్రవేశించెను.

మూ. అభ్యతీత్య తతోఽపశ్యదన్తఃపురముదారధీః,
తతస్తద్బ్రతః శ్రీమానావివేశానివారితః. 27

ప్ర. అ. ఉదారధీః = అధిక మైన బుద్ధి గల భరతుడు, అభ్యతీత్య = రాజమార్గమును దాటి, తతః = పిమ్మట, అన్తఃపురమ్ = అంతఃపురమును. అపశ్యత్ = చూచెను. తతః = పిమ్మట, శ్రీమాన్ = శ్రీమంతు డైన, భరతః = భరతుడు, అనివారితః = నివారింపబడనివాడై, తత్ = ఆ అంతఃపురమును, ఆవివేశ = ప్రవేశించెను.

తా. ఉత్తమబుద్ధి గల ఆ భరతుడు రాజమార్గము దాటి వెళ్ళి, అంతఃపురమును చూచెను. పిదప ఆ శ్రీమంతు డైన భరతుడు, అడ్డ మేమియు లేక ఆ అంతఃపురములో ప్రవేశించెను. 27

మూ. స మాతామహమాపృచ్ఛ్య మాతులం చ యుధాజితమ్,
రథమారుహ్య భరతః శత్రుఘ్నసహితో యయౌ. 28

ప్ర. అ. సః భరతః = ఆభరతుడు, మాతామహమ్ = మాతామహునీ, మాతులమ్ = మేనమామ యైన, యుధాజితమ్ = యుధాజిత్తునూ, ఆపృచ్ఛ్య = అనుమతి అడిగి, శత్రుఘ్నసహితః = శత్రుఘ్నసమేతు డై, రథమ్ = రథమును. ఆరుహ్య = ఎక్కి, యయౌ = వెళ్ళెను.

తా. ఆ భరతుడు మాతామహునివద్దనూ, మేనమామ యైన యుధాజిత్తు వద్దనూ సెలవు గైకొని, శత్రుఘ్నసమేతు డై రథ మెక్కి బయలుదేరెను. 28

మూ. రథాన్ రత్నవిచిత్రాంశ్చ యోజయిత్వా పరఃశతమ్,
ఉష్ట్రగోశ్వబలైర్భృత్యా భరతం యాన్తమన్వయుః. 29

ప్ర. అ. భృత్యాః = భృత్యులు, రత్నవిచిత్రాన్ = రత్నములచే విచిత్రములైన, పరఃశతాన్ = వందలు మించిన, రథాన్ = రథములను, యోజయిత్వా =

కూర్చుకొని, ఉష్ట్రగోశ్వబలైఃఉష్ట్రములతోను,గోవులతోను, అశ్వబలములతోను, యాన్తమ్=వెళ్ళుచున్న, భరతమ్=భరతుని, అన్వయుఃఅనుసరించి వెళ్ళిరి.

తా. భరతుడు ప్రయాణ మై వెళ్ళుచుండగా, భృత్యులు, వందలకొలది రత్నవిచిత్రము లైన రథములను కూర్చుకొని, ఒంటెలు, గోవులు, అశ్వబలము మొదలగువాటితో భరతుని వెనుకనే వెళ్ళిరి.

వి. "రథాన్ మణ్డలచక్రాంశ్చ" అను పాఠమునకు బదులు "రథాన్ రత్నవిచిత్రాంశ్చ" అను ప్రాచ్యపాఠము గ్రహింపబడినది. గుండ్రని చక్రములు గల రథములు అను విశేషణము నిరర్థకము కదా? 29

మూ. బలేన గుప్తో భరతో మహాత్మా
సహార్యకస్యాత్మసమైరమాత్యైఃసహ,
ఆదాయ శత్రుఘ్నమపేతశత్రుఃసిద్ధ ఇవేన్ద్రిలోకాత్. 30

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
సప్తతితమఃసర్గఃసమాప్తః.

ప్ర. అ. బలేన = సైన్యముచేత, గుప్తఃరక్షించబడిన, మహాత్మా = మహాత్ముడైన, అపేతశత్రుఃతొలగిన శత్రువులు గల, భరతఃభరతుడు, ఆత్మసమైఃతనతో సమానులైన, అమాత్యైఃసహకూడనే ఉండు వీరులతోకూడ, శత్రుఘ్నమ్ = శత్రుఘ్నుని, ఆదాయ = తీసికొని, ఆర్యకస్య = పూజ్యుడైన మాతామహుని యొక్క, గృహాత్ = గృహము నుండి, సిద్ధఃసిద్ధపురుషుడు, ఇన్ద్రిలోకాదివఇంద్రలోకమునుండి వలె, యయౌ = బయలుదేరెను.

తా. మహాత్ముడూ, శత్రువులు లేనివాడూ అయిన భరతుడు, సేనచే రక్షింపబడుచు, తనతో సమానులైన శరీరరక్షకులును, శత్రుఘ్నుడును వెంటరాగా, సిద్ధపురుషుడు ఇంద్రలోకమునుండి బయలుదేరినట్లు మాతామహుని ఇంటినుండి బయలుదేరెను. 30

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
డెబ్బదవ సర్గ సమాప్తము.

ఏకసప్తతితమః సర్గః

[భరతుడు రథసేనాసహితు డై బయలుదేరుట. వివిధ ప్రదేశములను దాటి అతడు ఉజ్జిహానానగరి ఉద్యానములో ప్రవేశించుట. సైన్యమును మెల్ల మెల్లగా రమ్మని ఆజ్ఞాపించి, తాను మాత్రము రథారూఢుడై వేగమున ముందుకు సాగి సాలవనము గడచి అయోధ్యా చెంతకు వచ్చుట. అటునుండి అయోధ్యానగరి దురవస్థకు చూచుచు ముందుకు పోవుట సారథికి పెల్లుబుకుచున్న తన మనోభిమును తెలియ జేయుచు రాజభవనమును ప్రవేశించుట].

మూ. స ప్రాఙ్ముఖో రాజగృహాదభినిర్యాయ రాఘవః,
తతః సుదామాం ద్యుతిమాన్ సంతీర్యావేక్ష్య తాం నదీమ్,
హ్లాదినీం దూరపారాం చ ప్రత్యక్స్రోతస్తరఙ్గిణీమ్,
శతద్రూమతరచ్ఛ్రీమాన్నదీమిక్ష్వాకునన్దనః. 2

ప్ర.అ. ద్యుతిమాన్ = కాంతి గల, శ్రీమాన్ = శ్రీమంతు డైన, ఇక్ష్వాకు కులనన్దనః = ఇక్ష్వాకుకులమునకు ఆనందకరు డైన, సః రాఘవః = ఆ భరతుడు, రాజగృహాత్ = రాజగృహమునుండి, ప్రాఙ్ముఖః = పూర్వాభిముఖుడై, అభినిర్యాయ = బయలుదేరి, తతః = అటు పిమ్మట, తామ్ = ఆ, సుదామామ్ = సుదామ అను, నదీమ్ = నదిని, అవేక్ష్య = చూచి, సంతీర్య = దానిని దాటి, హ్లాదినీమ్ = హ్లాదిని అను నదిని, దూరపారామ్ = దూరమైన ఒడ్డుగల, ప్రత్యక్స్రోతస్తరఙ్గిణీమ్ = పశ్చిమాభిముఖ మైన ప్రవాహము గల నదియైన, శతద్రూం నదీమ్ = శతద్రూ నదిని, అతరత్ = దాటెను.

తా. కాంతి గలవాడు, శ్రీమంతుడు, ఇక్ష్వాకువంశమునకు ఆనంద కరుడూ అయిన ఆ భరతుడు, రాజగృహమునుండి తూర్పు దిక్కునకు అభిముఖముగ బయలుదేరి, ఆచటినుండి సుదామానదిని చూచి దానిని దాటి, పిదప హ్లాదినీ నదిని, దూర మైన తీరము గల పశ్చిమాభిముఖముగా ప్రవహించు శతద్రూనదిని దాటెను. 1, 2

మూ. ఏలాధానే నదీం తీర్త్వా ప్రాప్య చాపరపర్వటాన్,
శిలామాకుర్వతీం తీర్త్వా ఆజ్ఞేయం శల్యకర్తనమ్. 3
సత్యసన్ధః శుచిః శ్రీమాన్ ప్రేక్షమాణః శిలావహామ్.
అత్యయాత్స మహాశైలాన్ వనం చైత్రరథం ప్రతి. 4

ప్ర. అ. సత్యసన్ధః = సత్యసంధుడు, శుచిః = పరిశుద్ధుడు, శ్రీమాన్ = శ్రీమంతుడు అయిన, సః = ఆ భరతుడు, ఏలాధానే = ఏలాధానగ్రామము నందు, నదీమ్ = శతద్రూనదిని, తీర్త్వా = దాటి, అపరపర్వటాన్ = అపరపర్వట దేశమును, ప్రాప్య చ = పొంది, శిలామ్ = రాయిని, ఆకుర్వతీమ్ = ఆకర్షించు శిలావహ యను నదిని, తీర్త్వా = దాటి, ఆజ్ఞేయమ్ = ఆజ్ఞేయమును, శల్యకర్తనమ్ = శల్యకర్తనమును, శిలావహామ్ = శిలావహానదిని, ప్రేక్షమాణః = చూచుచు, చైత్రరథం వనం ప్రతి = చైత్రరథవనమును గూర్చి, మహాశైలాన్ = మహా పర్వతములను, అత్యయాత్ = దాటి వెళ్ళెను.

తా. సత్యసంధుడు, పరిశుద్ధుడు, శ్రీమంతుడు అయిన ఆ భరతుడు ఏలాధాన మను గ్రామమునందు శతద్రూనదినిదాటి. అపరపర్వటదేశమును చేరి, శిలలను లాగు శిలావహనదిని దాటి, ఆజ్ఞేయము, శల్యకర్తనము అను గ్రామములను, శిలావహానదిని చూచుచు, మహాశైలములను దాటి, చైత్రరథవనము వైపు ప్రయాణము చేసెను. 3, 4

మూ. సరస్వతీం చ గఙ్గాం చ యుగ్మేన ప్రతిపద్య చ,
ఉత్తరం వీరమత్స్యానాం భారుణ్డం ప్రావిశద్వనమ్. 5

ప్ర. అ. సరస్వతీం చ = సరస్వతీనదిని, గఙ్గాం చ = గంగను, యుగ్మేన = యుగ్మముచేత, ప్రతిపద్య = పొంది, వీరమత్స్యానామ్ = వీరమత్స్యదేశమునకు, ఉత్తరమ్ = ఉత్తర మైన, భారుణ్డం వనమ్ = భారుండవనమును, ప్రావిశత్ = ప్రవేశించెను.

తా. సరస్వతీ గంగ లను నదీయుగ్మమును చేరి, వీరమత్స్యదేశమునకు ఉత్తరమున నున్న భారుండ మను వనమును ప్రవేశించెను.

మూ. వేగినీం చ కులిఙ్గాఖ్యాం హ్లాదినీం పర్వతావృతామ్,
యమునాం ప్రాప్య సంతీర్ణో బలమాశ్వాసయత్తదా. 6

ప్ర. అ. వేగినీమ్ = వేగముగలదీ, పర్వతావృతామ్ = పర్వతములచే ఆవరింపబడినదీ, హ్లాదినీమ్ = సంతోషమును కలిగించునదీ అయిన, కులిఙ్గాఖ్యామ్ = కులింగ అను పేరు గల నదిని, యమునామ్ = యమునానదిని, ప్రాప్య = పొంది, సంతీర్ణః = దాటినవాడై, తదా = అప్పుడు, బలమ్ = సైన్యమును, ఆశ్వాసయత్ = విశ్రమింప చేసెను.

తా. అక్కడినుండి, అధికవేగము కలది, ఆనందమును కలిగించునది, పర్వతములచే ఆవరింపబడినది అయిన కులింగనదిని, యమునానదిని చేరి, వాటిని దాటి, అక్కడ సైన్యమును, విశ్రమింపచేసెను. ౬

మూ. శీతీకృత్య తు గాత్రాణి క్లాన్తానాశ్వాస్య వాజినః,
తత్ర స్నాత్వా చ పీత్వా చ ప్రాయాదాదాయ చోదకమ్.

ప్ర. అ. గాత్రాణి = అవయవములను, శీతీకృత్య = చల్లగా చేసి, క్లాన్తాన్ = అలసిన, వాజినః = అశ్వములను, ఆశ్వాస్య = సేదదీర్చి, తత్ర = అక్కడ, స్నాత్వా = స్నానముచేసి, పీత్వా చ = ఉదకము త్రాగి, ఉదకమ్ = ఉదకమును, ఆదాయ = తీసికొని, ప్రాయాత్ = వెళ్ళెను.

తా. అలసిన అశ్వముల శరీరము పై చల్లని నీరు చల్లి, వాటిని సేదదీర్చి, స్నానము చేసి, నీరు త్రాగి, కొంచెము నీరు కూడ తీసికొని ప్రయాణమై వెళ్ళెను.

మూ. రాజపుత్రో మహారణ్యమనభీక్ష్ణోపసేవితమ్,
భద్రో భద్రేణ యానేన మారుతః ఖమివాత్యయాత్. ౭

ప్ర. అ. భద్రః = మంగళకరుడైన, రాజపుత్రః = దశరథుడు, అనభీక్ష్ణోపసేవితమ్ = మిక్కిలి సేవింపబడని, మహారణ్యమ్ = మహారణ్యమును, భద్రేణ = ఉత్తమ మైన, యానేన = వాహనముచేత, మారుతః = వాయువు, ఖమివ = ఆకాశమును వలె, అత్యయాత్ = దాటి వెళ్ళెను.

తా. మంగళకరుడైన భరతుడు, జనసంచారము లేని ఆ అరణ్యమును ఉత్తమ మైన వాహనముపై (లేదా భద్ర మను గజముపై) ఎక్కి, వాయువు ఆకాశమును దాటి నట్లు దాటెను. ౭

మూ. భాగీరథీం దుష్ప్రతరామంశుధానే మహానదీమ్,
ఉపాయాద్రాఘవస్తూర్ణం ప్రాగ్వటే విశ్రుతే పురే. 9

ప్ర. అ. రాఘవః = భరతుడు, విశ్రుతే = ప్రసిద్ధ మైన, ప్రాగ్వటే = ప్రాగ్వట మను, పురే = పురమునందు, అంశుధానే = అంశుధాన మను స్థానము నందు, దుష్ప్రతరామ్ = దాటుటకు శక్యము కాని, మహానదీమ్ = మహానది యైన భాగీరథీమ్ = గంగను, తూర్ణమ్ = శీఘ్రముగా, ఉపాయాత్ = చేరెను.

తా. భరతుడు, ప్రాగ్వట మను ప్రసిద్ధ మైన పురమునందు, అంశుధాన మను ప్రదేశమునందు, దాటుటకు కష్ట మైన భాగీరథీమహానదిని సమీపించెను. 9

మూ. స గఙ్గాం ప్రాగ్వటే తీర్త్వా సమాయాత్కుటికోష్ఠికామ్,
సబలస్తాం స తీర్త్వాథ సమాయాద్ధర్మవర్ధనమ్. 10

ప్ర. అ. సః = అతడు, ప్రాగ్వటే = ప్రాగ్వటమునందు, గఙ్గామ్ = గంగను, తీర్త్వా = దాటి, కుటికోష్ఠికామ్ = కుటికోష్ఠికానదిని, సమాయాత్ = చేరెను. సః = అతడు, సబలః = సైన్యసహితు డై, తామ్ = దానిని, తీర్త్వా = దాటి, అథ = పిమ్మట, ధర్మవర్ధనమ్ = ధర్మవర్ధన మను ప్రదేశమును, సమాయాత్ = చేరెను.

తా. అతడు ప్రాగ్వటమునందు గంగను దాటి, కుటికోష్ఠికానదిని చేరి సైన్యసహితు డై, ఆ నదిని కూడ దాటి. ధర్మవర్ధన మను గ్రామమును చేరెను.

మూ. తోరణం దక్షిణార్ధేన జమ్బూప్రస్థమువాగమత్.
వరూథం చ యయౌ రమ్యం గ్రామం దశరథాత్మజః.

ప్ర. అ. దశరథాత్మజః = భరతుడు, తోరణమ్ = తోరణ మను ప్రదేశమునకు, దక్షిణార్ధేన = దక్షిణముగా, జమ్బూప్రస్థమ్ = జంబూప్రస్థ గ్రామమును, ఉపాగమత్ = చేరెను, వరూథమ్ = వరూథ మను, రమ్యం = సుందర మైన, గ్రామం చ = గ్రామమును కూడ, యయౌ = పొందెను.

తా. భరతుడు, తోరణ మను ప్రదేశమునకు దక్షిణముగా ఉన్న జంబూప్రస్థమును, అక్కడినుండి వరూథ మను సుందర గ్రామమును చేరెను. 11

మూ. తత్ర రమ్యే వనే వాసం కృత్వాసౌ ప్రాఙ్ముఖో యయౌ,
ఉద్యానముజ్జిహానాయాః ప్రియకా యత్ర పాదపాః. 12

ప్ర. అ. అసౌ=భరతుడు, తత్ర=అక్కడ, రమ్యే = సుందర మైన, వనే=వనమునందు, వాసమ్=నివాసమును, కృత్వా=చేసి, ప్రాఙ్ముఖః=తూర్పు నకు అభిముఖు డై, యత్ర = దేనియందు, ప్రియకాః = కదంబములు అను, పాదపాః= వృక్షములు అధికముగా ఉండెనో అట్టి, ఉజ్జిహానాయాః = ఉజ్జిహాన అను నగరము యొక్క, ఉద్యానమ్=ఉద్యానమును, యయౌ=పొందెను.

తా. భరతుడు, అక్కడ రమ్య మైన అరణ్యమునందు విడిది చేసి, అక్కడినుండి తూర్పుగా వెళ్ళి కదంబవృక్షములు అధికముగా గల, ఉజ్జిహాన నగర్యుద్యానమును చేరెను. 12

మూ. సాలాంస్తు ప్రియకాన్ ప్రాప్య శీఘ్రానాస్థాయ వాజినః,
అనుజ్ఞాప్యాథ భరతో వాహినీం త్వరితో యయౌ. 13

ప్ర. అ. భరతః=భరతుడు, సాలాన్=సాలవృక్షములను, ప్రియకాన్=ప్రియకవృక్షములను, ప్రాప్య = పొంది, శీఘ్రాన్=శీఘ్రముగా పరుగెత్తు, వాజినః =అశ్వములను, ఆస్థాయ=అవలంబించి, అథ=అటు పిమ్మట, వాహినీమ్=సేనను, అనుజ్ఞాప్య = ఒప్పించి, త్వరితః = తొందరగలవాడై, యయౌ = వెళ్ళెను.

తా. భరతుడు ఆ సాల-ప్రియకవృక్షములవద్ద విశ్రాంతి తీసికొని, అచటినుండి శీఘ్రముగా నడచు గుఱ్ఱములు కట్టిన రథ మెక్కి మీరు వెనుక రండని సైన్యము నాదేశించి, తాను తొందరగా వెళ్ళెను. 13

మూ. వాసం కృత్వా సర్వతీర్థే తీర్త్వా చోత్తానికాం నదీమ్,
అన్యా నదీశ్చ వివిధాః పార్వతీయైస్తురఙ్గమైః, 14
హస్తిపృష్ఠకమాసాద్య కుటికామత్యవర్తత.
తతార చ నరవ్యాఘ్రో లౌహిత్యే స కపీవతీమ్. 15

ప్ర.అ. సర్వతీర్థే=సర్వతీర్థమను స్థానమునందు,వాసమ్=నివాసమును,కృత్వా =చేసి, ఉత్తానికాం నదీమ్=ఉత్తానిక అను నదిని, వివిధాః=అనేక విధము లైన,

అన్యాఃఇతర మైన, నదీశ్చ=నదులను, పార్వతీయైఃపర్వతములందు పుట్టిన, తురఙ్గమైఃగుఱ్ఱములతో, తీర్త్వా=దాటి, హస్తిపృష్ఠకమ్=ఏనుగను, ఆసాద్య =పొంది, కుటికామ్=కుటికానదిని, అత్యవర్తత=దాటెను. సఃనరవ్యాఘ్రఃఆ నరశ్రేష్ఠుడైన భరతుడు, లౌహిత్యే=లౌహిత్యమునందు, కపీవతీమ్=కపీవతీనదిని, తతార=దాటెను.

తా. ఆ నరశ్రేష్ఠుడు సర్వతీర్థ మను ప్రదేశమునందు నివసించి, పిదప ఉత్తానికానదిని ఇతర మైన అనేకవిధములైన నదులను పర్వతములందు పుట్టిన అశ్వముల సాహాయ్యముతో దాటి, ఏనుగపై ఎక్కి కుటికానదిని దాటెను. పిదప లౌహిత్య మను ప్రదేశమున కపీవతీనదిని దాటెను. 14, 15

మూ. ఏకసాలే స్థాణుమతీం వినతే గోమతీం నదీమ్,
కలిఙ్గనగరే చాపి ప్రాప్య సాలవనం తదా, 16
భరతఃక్షిప్రమాగచ్ఛత్సుపరిశ్రాన్తవాహనఃఃః

తా. రాత్రియందే శీఘ్రముగా సాలవనమును దాటి వెళ్ళి అరుణోదయ సమయమునందు, మనుచక్రవర్తినిర్మిత మైన అయోధ్యానగరమును చూచెను.

మూ. తాం పురీం పురుషవ్యాఘ్రః సప్తరాత్రోషితః పథి. 18
అయోధ్యామగ్రతో దృష్ట్వా సారథిం వాక్యమబ్రవీత్.

ప్ర. అ. పథి=మార్గమునందు, సప్తరాత్రోషితః=ఏడు రాత్రు లున్న, పురుషవ్యాఘ్రః=ఆ పురుషశ్రేష్ఠుడు, అగ్రతః=ఎదుట, తామ్=ఆ, అయోధ్యాం పురీమ్=అయోధ్యను, దృష్ట్వా=చూచి, సారథిమ్=సారథిని గూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రవీత్=పలికెను.

తా. ప్రయాణములో ఏడు దినములు గడిపిన ఆ పురుషశ్రేష్ఠుడు, ఎదుట అయోధ్యానగరమును చూచి సారథితో ఇట్లనెను. 18

మూ. ఏషా నాతిప్రతీతా మే పుణ్యోద్యానా యశస్వినీ, 19
అయోధ్యా దృశ్యతే దూరాత్సారథే పాణ్డుమృత్తికా,
యజ్వభిర్గుణసంపన్నై ర్బ్రాహ్మణై ర్వేదపారగైః, 20
భూయిష్ఠమృద్ధైరాకీర్ణా రాజర్షిపరిపాలితా.

ప్ర. అ. సారథే=సారథీ, పుణ్యోద్యానా=పుణ్య మైన ఉద్యానములు కలది, యశస్వినీ=కీర్తి కలది, పాణ్డుమృత్తికా=తెల్లని మట్టి కలది, యజ్వభిః=యాగములు చేసినవారు, గుణసంపన్నైః=సద్గుణసంపన్నులు, వేదపారగైః=వేదముల పారమును చూచినవారు, భూయిష్ఠమ్=చాలవరకు, ఋద్ధైః=ఐశ్వర్యవంతులు అయిన, బ్రాహ్మణైః=బ్రాహ్మణులతో, ఆకీర్ణా=వ్యాప్తమైనదీ, రాజర్షిపరిపాలితా=రాజర్షులచే పాలింపబడినదీ అయిన, ఏషా=ఈ, అయోధ్యా=అయోధ్య, మే=నాకు, నాతిప్రతీతా=అంతగా స్పష్టము కాకుండ, దూరాత్=దూరమునుంచి, దృశ్యతే=కనబడుచున్నది.

తా. సారథీ! పుణ్య మైన ఉద్యానములతో ఒప్పుచు, మంచి కీర్తి కలిగిన ఈ అయోధ్యానగరము నాకు దూరమునుండి అస్పష్టముగ కనబడుచున్నది. తెల్లని మట్టి గల ఈ నగరమును ఎందరో రాజర్షులు పాలించి ఉన్నారు. ఉత్తమ గుణసంపన్నులు, వేదవేత్తలు చాలవరకు ఐశ్వర్యవంతులు, ఎన్నియో యజ్ఞములు చేసినవారు అయిన బ్రాహ్మణు లిక్కడ నివసించుచున్నారు. 19, 20

మూ. అయోధ్యాయాం పురా శబ్దః శ్రూయతే తుములో మహాన్,
సమన్తాన్నరనారీణాం తమద్య న శృణోమ్యహమ్.

ప్ర. అ పురా = పూర్వము, అయోధ్యాయామ్ = అయోధ్యయందు, నర నారీణామ్ = స్త్రీపురుషులయొక్క, మహాన్ = గొప్ప, తుములః = వ్యాకుల మైన, శబ్దః = శబ్దము, సమన్తాత్ = అంతటను, శ్రూయతే = వినబడుచుండెడిది. అద్య = ఇప్పుడు, తమ్ = ఆ శబ్దమును, అహమ్ = నేను, న శృణోమి = వినుటలేదు.

తా. పూర్వము అయోధ్యలో స్త్రీ పురుషాదుల సంచారము వలన, గొప్ప కలకలధ్వని వినబడు చుండెడిది. ఈనాడు వినబడుట లేదు. 21

మూ. ఉద్యానాని హి సాయాహ్నే క్రీడిత్వోపరతైర్నరైః,
సమన్తాత్పరిధావద్భిః ప్రకాశన్తే మమాన్యథా. 22

ప్ర. అ సాయాహ్నే = సాయంకాలమునందు, క్రీడిత్వా = క్రీడించి, ఉప రతైః = విరమించిన, సమన్తాత్ = అంతటను, పరిధావద్భిః = పరుగెత్తుచున్న, నరైః = నరులతో, ఉద్యానాని = ఉద్యానములు, మమ = నాకు, అన్యథా = మరి యొక విధముగా, ప్రకాశన్తే హి = ప్రకాశించుచుండెడివి కదా.

తా. సాయంకాలమునందు వచ్చి, రాత్రి అంతయు క్రీడించి, ఉదయము ననే ఇండ్లకు పరుగెత్తుచున్న నరులతో ఉద్యానములు పూర్వము నాకొక విధముగ కనబడుచుండెడివి. 22

మూ. తాన్యద్యానురుదన్తీవ పరిత్యక్తాని కామిభిః, 23
అరణ్యభూతేవ పురీ సారథే ప్రతిభాతి మే.

ప్ర. అ. కామిభిః = కాముకులచేత, పరిత్యక్తాని = విడువబడిన, తాని = ఆ ఉద్యానములు, అద్య = ఇపుడు, అనురుదన్తీవ = ఏడ్చుచున్న ట్లున్న వి. సారథే = సారథీ! పురీ = పట్టణము, అరణ్యభూతేవ = అరణ్యముగా అయినట్లు, మే = నాకు, ప్రతిభాతి = కనబడుచున్న ది.

మూ. న హ్యత్ర యానైర్దృశ్యన్తే న గజైర్న చ వాజిభిః, 24
నిర్యాన్తో వాభియాన్తో వా నరముఖ్యా యథాపురమ్.

ప్ర. అ. అత్ర=ఇక్కడ, నరముఖ్యాః=నరశ్రేష్ఠులు, యథాపురమ్=పూర్వమునందు వలె, యానైః=వాహనముల చేత, నిర్యాన్తో వా=బైటకు పోవుచున్నవారు గాని, అభియాన్తో వా=వచ్చుచున్నవారుగా గాని, న దృశ్యన్తే హి=చూడబడుట లేదు కదా: గజైః=గజములచేత, న=కనబడుటలేదు. వాజిభిః చ=అశ్వములచేత కూడ, న=కనబడుటలేదు.

తా. ఇపు డిక్కడ నరశ్రేష్ఠులు వెనుకటి వలె వాహనములపై గాని, గజములపైగాని, అశ్వములపై గాని ఎక్కి, నగరములో ప్రవేశించుచు గాని, నగరమునుండి నిర్గమించుచుగాని కనబడుట లేదు. 24

మూ. ఉద్యానాని పురా భాన్తి మత్తప్రముదితాని చ,
జనానాం రతిసంయోగేష్వత్యన్తగుణవన్తి చ. 25

ప్ర. అ. పురా=పూర్వము, ఉద్యానాని=ఉద్యానవనములు, మత్తప్రముదితాని చ=మదించినవి గాను ఆనందభరితములుగాను, జనానామ్=జనులయొక్క, రతిసంయోగేషు=ఆనందముకొరకై కలియుటయందు, అత్యన్తగుణవన్తి చ=మిక్కిలి గుణములు కలవిగాను, భాన్తి=ప్రకాశించుచుండెడివి.

తా. పూర్వము ఉద్యానవనము లన్నియు జనులు ఆనందపూర్వకముగా కలసి విహరించుటకు (లేదా కాముకులు కలియుటకు) అనుకూలముగా ఉండుటచే మదించి నట్లు, ఆనందభరితము లైనట్లును కనబడుచుండెడివి. 25

మూ. తాన్యేతాన్యద్య పశ్యామి నిరానన్దాని సర్వశః, 26
ప్రస్తపర్ణైరనుపథం విక్రోశద్భిరివ ద్రుమైః.

ప్ర. అ. అద్య=ఇప్పుడు, అనుపథమ్=మార్గసమీపమున, ప్రస్తపర్ణైః=రాలిపోయిన ఆకులు కలవై, విక్రోశద్భిరివ=ఏడ్చుచున్నట్లు ఉన్న, ద్రుమైః=చెట్లతో, తాన్యేవ=ఆ ఉద్యానవనములనే, అద్య=ఇప్పుడు, సర్వశః=అన్ని వైపుల, నిరానన్దాని=ఆనందరహితములనుగా, పశ్యామి=చూచుచున్నాను.

తా. ఆ ఉద్యానవనములే నేడు ఆకులు రాలిపోయి మార్గసమీపమున వేడ్చుచున్నట్లు నిలచిన వృక్షములతో, అన్ని వైపులా, ఆనందశూన్యములుగా కనబడుచున్నవి. 26

మూ. నాద్యాపి శ్రూయతే శబ్దో మత్తానాం మృగపక్షిణామ్, 27
సంరక్తాం మధురాం వాణీం కలం వ్యాహరతాం బహు.

ప్ర. అ. సంరక్తామ్ = రాగముతో నిండిన, మధురామ్ = మధుర మైన, వాణీమ్ = వాక్కును, బహు = అధికముగా, కలమ్ = అవ్యక్తమధురముగా, వ్యాహరతామ్ = పలుకుచున్న, మత్తానామ్ = మదించిన, మృగపక్షిణామ్ = మృగములయొక్కయు, పక్షులయొక్కయు, శబ్దః = శబ్దము, అద్యాపి = ఇంకను, న శ్రూయతే = వినబడుటలేదు.

తా. సూర్యోదయ మయినను, మదించి, అనురాగభరితము, మధురము అయిన ధ్వనులను చేయు మృగపక్ష్యాదుల శబ్దములు వినబడుటలేదు. 27

మూ. చన్దనాగురుసంపృక్తో ధూపసంమూర్ఛితోఽతులః, 28
ప్రవాతి పవనః శ్రీమాన్ కిం ను నాద్య యథాపురమ్.

ప్ర. అ. చన్దనాగురుసంపృక్తః = చందన అగురుల గంధముతో కూడినదీ, ధూపసంమూర్ఛితః = ధూపముచే వ్యాపింపబడినదీ అయిన, శ్రీమాన్ = అధిక మైన శోభ గల, పవనః = వాయువు, అద్య = ఇప్పుడు, యథాపురమ్ = పూర్వమునందువలె, కిం ను = ఎందుచేతనో, న ప్రవాతి = వీచుటలేదు.

తా. చందనగంధము, అగరుగంధము కలిసి, ధూపముచే వ్యాప్త మైన సుఖకర మైన వాయువు, వెనుకటి వలె ఈనాడు ఇంకను వీచుటలేదు; కారణ మేమై ఉండునో: 28

మూ. భేరీమృదఙ్గవీణానాం కోణసంఘట్టితః పునః, 29
కిమద్య శబ్దో విరతః సదాఽదీనగతిః పురా.

ప్ర. అ. పురా = పూర్వము, అదీనగతిః = తగ్గని గమనముగల, పునః = మాటిమాటికి, కోణసంఘట్టితః = (వాయించు) దండాదులచే కొట్టబడిన, భేరీ మృదఙ్గవీణానామ్ = భేరీమృదంగవీణల యొక్క, శబ్దః = శబ్దము, అద్య = ఇప్పుడు, కిమ్ = ఎందుచేత, విరతః = ఆగిపోయినదిః

తా. పూర్వము ఎన్నడును తగ్గని ప్రసారము గల, కోణసంఘట్టనముచే పుట్టిన భేరీమృదంగవీణాదుల ధ్వని ఇప్పుడు ఆగిపోయినది ఎందుచేతనో! 29

మూ. అనిష్టాని చ పాపాని పశ్యామి వివిధాని చ, 30
నిమిత్తాన్యమనోజ్ఞాని తేన సీదతి మే మనః.

ప్ర. అ. అనిష్టాని = అనిష్టమును కలిగించునవీ, పాపాని = పాపకరములూ, అమనోజ్ఞాని = మనోహరములు కానివీ అయిన, వివిధాని = అనేక విధము లైన, నిమిత్తాని = నిమిత్తములను, పశ్యామి = చూచుచున్నాను. తేన = దానిచేత, మే = నాయొక్క, మనః = మనస్సు, సీదతి = దుఃఖించుచున్నది.

తా. అనిష్టమును కలిగించునవీ, క్రూరములూ, అయిన అనేక విధము లైన చెడు శకునములు కనబడుచున్నవి. అందుచే నా మనస్సు చాల బాధపడు చున్నది. 30

మూ. సర్వథా కుశలం సూత దుర్లభం మమ బన్ధుషు, 31
తథా హ్యసతి సంమోహే హృదయం సీదతీవ మే.

ప్ర. అ. సూత = సారథీ, సర్వథా = అన్ని విధముల, మమ = నాయొక్క, బన్ధుషు = బంధువులలో, కుశలమ్ = క్షేమము, దుర్లభమ్ = దుర్లభమైనది. తథాహి = అది యుక్తమే కదా (ఏల అనగా) సంమోహే = సంమోహము చెందుటకు కారణము, అసతి = లేకున్నను, మే = నాయొక్క, హృదయమ్ = హృదయము, సీదతీవ = క్షీణించుచున్నట్లున్నది.

తా. సారథీ, అన్ని విధములా నా బంధువులకు క్షేమము దుర్లభ మనియే తోచుచున్నది. ఏల ననగా, దుఃఖహేతు వేదీ కనబడకున్నను నా మనస్సు దిగులుచెందుచున్నట్లున్నది. 31

మూ. విషణ్ణః శ్రాన్తహృదయస్త్రస్తః సులులితేన్ద్రియః, 32
భరతః ప్రవివేశాశు పురీమిక్ష్వాకుపాలితామ్.

ప్ర. అ. విషణ్ణః = దుఃఖితుడు, శ్రాన్తహృదయః = అలసట చెందిన హృదయము కలవాడూ, త్రస్తః = భయము చెందినవాడూ, సులులితేన్ద్రియః = అధికముగ నలిగిపోయిన, ఇంద్రియములు కలవాడూ అయిన, భరతః = భర

తుడు, అశు = శీఘ్రముగా, ఇక్ష్వాకుపాలితామ్ = ఇక్ష్వాకులచే పాలింపబడిన, పురీమ్ = పట్టణమును, ప్రవివేశ = ప్రవేశించెను.

తా. ఈ విధముగ దిగులు చెంది, అలసిన హృదయముతో, పట్టు తప్పిన ఇంద్రియములు కలవాడై భరతుడు అయోధ్యానగరమును భయపడుచు ప్రవేశించెను. 32

మూ. ద్వారేణ వైజయన్తేన ప్రావిశద్భ్రాన్తవాహనః, 33
ద్వాఃస్థైరుత్థాయ విజయముక్తైస్తైః సహితో యయౌ.

ప్ర. అ. భ్రాన్తవాహనః = అలసిన ఆశ్వములు గల భరతుడు, వైజయన్తేన = వైజయంత మను, ద్వారేణ = ద్వారముచే, ప్రావిశత్ = ప్రవేశించెను. ద్వాఃస్థైః = ద్వారమునం దున్న వారిచేత, ఉత్థాయ = లేచి, విజయమ్ = విజయమును, ఉక్తైః = చెప్పబడినవాడై, తైః = వారితో, సహితః = కూడినవాడై, యయౌ = వెళ్లెను.

తా. అలసిపోయిన గుఱ్ఱములతో ఆ భరతుడు, వైజయంత మను ద్వారము నుండి లోనికి ప్రవేశించి, ద్వారపాలకులు లేచి జయజయధ్వానములు చేయగా వారితో కలిసి వెళ్ళెను. 33

మూ. స త్వనేకాగ్రహృదయో ద్వాఃస్థం ప్రత్యర్చ్య తం జనమ్,
సూతమశ్వపతేః కాన్తమబ్రవీత్తత్ర రాఘవః.

ప్ర. అ. సః = ఆ, రాఘవః తు = భరతు డైతే, అనేకాగ్రహృదయః = నిలకడ లేని మనస్సు కలవాడై, ద్వాఃస్థమ్ = ద్వారములో నున్న, తమ్ = ఆ, జనమ్ = జనమును, ప్రత్యర్చ్య = బదులుగా ఆదరించి, తత్ర = అక్కడ, అశ్వపతేః = అశ్వపతికి, కాన్తమ్ = ఇష్టు డైన, సూతమ్ = సారథిని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. మనస్సులో వ్యాకులత చెందిన భరతుడు, ఆ ద్వారపాలకులను గౌరవించి, అశ్వపతికి ఇష్టు డైన ఆ సారథితో ఇట్లు పలికెను. 34

మూ. కిమహం త్వరయాసీతః కారణేన వినానఘ, 35
అకుభాశఙ్క్యే హృదయం శీలం చ పతతీవ మే.

ప్ర.అ. అనఘ=దోషములు లేనివాడా! అహమ్=నేను, కారణేన వినా=కారణము లేకుండగా, త్వరయా=తొందరతో, కిమ్=ఎందుచేత, ఆనీతః=తీసికొని రాబడితినో! హృదయమ్=హృదయము, అశుభాశఙ్కి=అశుభమును ఆశంకించుచున్నది. మే=నాయొక్క, శీలం చ=శీలము కూడ, పతతీవ=పతిత మగుచున్నట్లున్నది.

తా. దోషములు లేని ఓ సారథీ! ఏ కారణము లేకుండగా నన్ను ఇంత తొందరగా ఎందుకు రప్పించినారో! నా మనస్సు ఏదో అమంగళమును శంకించుచున్నది. నా సచ్ఛీలము పతిత మైపోయినట్లున్నది. 36

మూ. శ్రుతా నో యాదృశాః పూర్వంనృపతీనాం వినాశనే, 36½
ఆకారాంస్తానహం సర్వానిహ పశ్యామి సారథే.

ప్ర. అ. సారథే=సారథీ! నృపతీనామ్=రాజులయొక్క, వినాశనే=నాశనమునందు, యాదృశాః=ఎట్టివి, పూర్వమ్=పూర్వము, నః=మాకు, శ్రుతాః=వినబడినవో, తాన్=ఆ, సర్వాన్=సమస్తమైన, ఆకారాన్=ఆకారములను, అహమ్=నేను, పశ్యామి=చూచుచున్నాను.

తా. సారథీ! రాజులు మరణించి నపుడు ఎట్టి చిహ్నములు కలుగు నని పూర్వము వినుచుండెడివారమో అట్టి చిహ్నము లన్నీ ఇక్కడ కనబడుచున్నవి.

మూ. సంమార్జనవిహీనాని పరుషాణ్యుపలక్షయే, 37
అసంయతకవాటాని శ్రీవిహీనాని సర్వశః,
బలికర్మవిహీనాని ధూపసంమోదనేన చ, 38
అనాశితకుటుమ్బాని ప్రభాహీనజనాని చ
అలక్ష్మీకాని పశ్యామి కుటుంబిభవనాన్యహమ్. 39

ప్ర. అ. అహమ్=నేను, సంమార్జనవిహీనాని=తుడుచుట లేని, కుటుంబిభవనాని=కుటుంబవంతుల భవనములను, పరుషాణి=చూచుటకు వికారముగా నున్న వాటినిగా, ఉపలక్షయే=చూచుచున్నాను. అసంయతకవాటాని=మూయబడని తలుపులు కలవాటినిగాను, సర్వశః=అంతటను, శ్రీవిహీనాని=శోభ లేనివాటిని గాను, బలికర్మవిహీనాని=బలికర్మలతో శూన్యమైన వాటిని గాను, ధూపసంమోదనేన చ=ధూపముచే సుగంధము కలిగించుటతో కూడ

శూన్యమైనవాటిని గాను, అనాశితకుటుమ్బాని=భోజనము చేయని కుటుంబములు కలవాటినిగాను, ప్రభాహీనజనాని చ = కాంతి లేని జనులు కలవాటిని గాను, అలక్ష్మికాని = లక్ష్మీశూన్యములను గాను, పశ్యామి = చూచుచున్నాను.

తా. అయోధ్యలోని కుటుంబవంతుల భవనము లన్నీ, తుడవక పోవుటచే ఎబ్బెట్టుగా కనబడుచున్నవి. వీటి తలుపు లన్నియు తెరచి ఉన్నవి. అన్ని వైపుల శోభావిహీనము లై ఉన్నవి. ఎవ్వరును పూజలకు సంబంధించిన బలులు మొదలగునవి ఇచ్చినట్లు లేదు. ధూపముచే ఈ భవనములు సుగంధములుగా లేవు. కుటుంబములోనివా రందరు భోజనములు లేక శోభావిహీను లై ఉన్నారు. భవనముల కుండవలసిన లక్ష్మి కనబడుటలేదు. 37,38,39

మూ. అపేతమాల్యశోభాని అసంమృష్టాజిరాణి చ,
దేవాగారాణి శూన్యాని న చాభాన్తి యథాపురమ్. 40

ప్ర. అ. అపేతమాల్యశోభాని = పోయిన పుష్పమాలాశోభలు కలవి, అసంమృష్టాజిరాణి చ = చక్కగ అలకబడని ముంగిళ్లు గలవీ అయిన, దేవాగారాణి = దేవాలయములు, శూన్యాని = శూన్యము లై, యథాపురమ్=పూర్వము నందు వలె, నాభాన్తి చ = ప్రకాశించుటలేదు.

తా. దేవాలయములలో మాలికల శోభ లేదు. వాటి ముంగిళ్ళను తుడిచి అలకలేదు. ఇవి శూన్యము లై, పూర్వము ప్రకాశించి నట్లు ప్రకాశించుట లేదు.

మూ. దేవతార్చాః ప్రవిద్ధాశ్చ యజ్ఞగోష్ఠ్యస్తథావిధాః,
మాల్యాపణేషు రాజన్తే నాద్య పణ్యాని వా తథా. 41

ప్ర. అ. దేవతార్చాః = దేవతల పూజలు లేదా దేవతావిగ్రహములు, ప్రవిద్ధాః చ=కొట్టబడిఉన్నవి. యజ్ఞగోష్ఠ్యః=యజ్ఞముల గోష్ఠులు, తథావిధాః= అట్లే ఉన్నవి. తథా=మరియు, మాల్యాపణేషు=మాలికల అంగళ్ళలో, అద్య= ఇప్పుడు, పణ్యాని = అమ్మదగిన మాలాదులు, న రాజన్తే = ప్రకాశించుటలేదు.

తా. దేవతాపూజలు ఆగిపోయినవి. లేదా దేవతామూర్తులు కాంతివిహీనముగా ఉన్నవి. యజ్ఞగోష్ఠులు నడచుటలేదు. పుష్పమాలలు అమ్మే అంగళ్ళు మాలలు లేక శోభాశూన్యముగా ఉన్నవి. 41

మూ. దృశ్యన్తే వణిజోఽప్యద్య న యథాపూర్వమత్ర వై,
ధ్యానసంవిగ్నహృదయాః నష్టవ్యాపారయన్త్రితాః. 42

ప్ర. అ. నష్టవ్యాపారయన్త్రితాః = నష్ట మైన వ్యాపారముచే నియంత్రితులై, ధ్యానసంవిగ్నహృదయాః = ఆలోచనలచే దిగులు చెందిన మనస్సు గల, వణిజోఽపి = వర్తకులు కూడ, అద్య = ఇప్పుడు, అత్ర = ఇక్కడ, యథాపూర్వమ్ = వెనుకటి వలె, న దృశ్యన్తే = కనబడుటలేదు.

తా. వ్యాపారము లేకపోవుటచే ఉత్సాహము లేక, ఆలోచనలతో దిగులు చెందిన మనస్సు కలవారై, వర్తకులు కూడ ఇపు డిక్కడ, వెనుకటి వలె కనబడుటలేదు. 42

మూ. దేవాయతనచైత్యేషు దీనాః పక్షిగణాస్తథా, 43
మలినం చాశ్రుపూర్ణాక్షం దీనం ధ్యానపరం కృశమ్,
సస్త్రీపుంసం చ పశ్యామి జనముత్కణ్ఠితం పురే. 44

ప్ర. అ. తథా = మరియు, దేవాయతనచైత్యేషు = దేవాలయములందును చైత్యములందును, పక్షిగణాః = పక్షుల సముదాయములు, దీనాః = దీనముగా ఉన్నవి. పురే = పట్టణమునందలి, సస్త్రీపుంసమ్ = స్త్రీపురుషులతో కూడిన, జనమ్ = జనమును, ఉత్కణ్ఠితమ్ = బెంగగొన్నదానినిగాను, మలినమ్ = మలినమునుగాను, అశ్రుపూర్ణాక్షమ్ = కన్నీళ్ళతో నిండిన నేత్రములు కలదానినిగాను, దీనమ్ = దీన మైనదానిని గాను, ధ్యానపరమ్ = చింతలో మునిగినదానినిగాను, కృశమ్ = కృశించినదానిని గాను, పశ్యామి = చూచుచున్నాను.

తా. దేవాలయములలోను, చైత్యములందును (చైత్యము లనగా వీథుల మొగలలో ఉన్న కట్టడములు, లేదా పూజాస్థానములకు సంబంధించిన శిలానిర్మితగృహములు; లేదా వీథులలో ఉన్న మట్టిచెట్లు) నివసించు పక్షిసముదాయములు దీనముగా ఉన్నవి. నగరములోని స్త్రీపురుష లందరును, బెంగపెట్టుకొని, మలినవస్త్రధారులై, కన్నీళ్ళు నిండిన నేత్రములతో, దీనులై, చింతానిమగ్నులై, కృశించి ఉన్నారు. 43, 44

మూ. ఇత్యేవముక్త్వా భరతః సూతం తం దీనమానసః,
తాన్యనిష్టాన్యయోధ్యాయాం ప్రేక్ష్య రాజగృహం యయౌ

ప్ర. అ. భరతః = భరతుడు, అయోధ్యాయామ్ = అయోధ్యయందు, తాని = ఆ, అనిష్టాని = అనిష్టములను, ప్రేక్ష్య = చూచి, దీనమానసః = దీనమైన మనస్సు కలవాడై, తం సూతమ్ = ఆ సారథిని గూర్చి, ఇత్యేవమ్ = ఇట్లు, ఉక్త్వా = పలికి, రాజగృహమ్ = రాజభవనమును గూర్చి, యయౌ = వెళ్ళెను.

తా. భరతుడు అయోధ్యలో ఆ అనిష్టము లైన అపశకునాదులను చూచి, దైన్యము చెందిన మనస్సుతో, ఆ సారథితో ఈ విధముగ పలికి, రాజభవనమునకు వెళ్ళెను. 45

మూ. తాం శూన్యశృఙ్గాటకవేశ్మరథ్యాం
రజోఽరుణద్వారకవాటయన్త్రీమ్,
దృష్ట్వా పురీమిన్ద్రిపురప్రకాశాం
దుఃఖేన సంపూర్ణతరో బభూవ. 46

ప్ర. అ. శూన్యశృఙ్గాటక వేశ్మరథ్యామ్ = జనశూన్యములుగా ఉన్న చతుష్పథములు, గృహములు, వీథులు కలదీ, రజోఽరుణద్వారకవాటయన్త్రామ్ = పరాగముచే ఎఱ్ఱ నైన ద్వారముల తలుపులు దారుబంధములు గలదీ, ఇన్ద్రిపుర ప్రకాశామ్ = ఇంద్రుని పురమువంటి ప్రకాశముగల, తాంపురీమ్ = ఆ ఆయోధ్యను, దృష్ట్వా = చూచి, దుఃఖేన = దుఃఖముతో, సంపూర్ణతరః = మిక్కిలి నిండినవాడు, బభూవ = ఆయెను.

తా. ఇంద్రుని పురియైన అమరావతితో సమాన మైన ఆ అయోధ్య, పరాగముతో ఎఱ్ఱ నైన తలుపుల దారుబంధములతో, చతుష్పథములందును, గృహములందును, వీథులందును జనశూన్యముగ ఉండుట చూచిన ఆ భరతునకు చాల దుఃఖము కలిగెను. 45

మూ. బహూని పశ్యన్ మనసోఽప్రియాణి
యాన్యన్యదా నాస్య పురే బభూవుః,
అవాక్శిరా దీనమనా నహృష్టః
పితుర్మహాత్మా ప్రవివేశ వేశ్మ. 46

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకసప్తతితమః సర్గః.

ప్ర. అ. అన్యదా = ఇతరసమయములందు, యాని = వీవి, అస్య = ఈతనియొక్క, పురే = పురమునందు, న బభూవుః = జరగలేదో, అట్టి, బహూని = అనేక మైన, మనసః = మనస్సునకు, అప్రియాణి = ప్రియము కాని వాటిని, పశ్యన్ = చూచుచు, అవాక్శిరాః = వంగిన శిరస్సుకలవాడై, దీనమనాః = దీన మైన మనస్సు కలవాడై, నహృష్టః = సంతోషించనివాడై, మహాత్మా = మహాత్ముడైన భరతుడు, పితుః = తండ్రియొక్క, వేశ్మ = గృహమును, ప్రవివేశ = ప్రవేశించెను.

తా. మహాత్ముడైన భరతుడు, పూర్వమెన్నడును ఆ పురములో జరగని, మనస్సుకు అప్రియమైనవాటిని ఎన్నియో చూచుచు, దైన్యముతో నిండిన మనస్సుతో, సంతోషవిహీనుడై, తల వంచుకొని, తండ్రి గృహమును ప్రవేశించెను. 46

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో డెబ్బదిఒకటవ సర్గ సమాప్తము.

అథ ద్విసప్తతితమః సర్గః

[భరతుడు కైకేయి భవనమునకు పోయి తల్లికి ప్రణమిల్లుట, ఆమె చెప్పగా, తన తండ్రి స్వర్గస్థు డయ్యెనని విని దుఃఖితుడై విల పించుట, అన్న రాము డెక్కడ అని యడిగి ఆమె వలన రామవన వాసవార్తను వినుట.]

మూ. అపశ్యంస్తు తతస్తత్ర పితరం పితురాలయే,
జగామ భరతో ద్రష్టుం మాతరం మాతురాలయే. 1

ప్ర. అ. తతః = అటుపిమ్మట, భరతః = భరతుడు, తత్ర = అక్కడ, పితుః = తండ్రియొక్క, ఆలయే = గృహమునందు, పితరమ్ = తండ్రిని, అపశ్యన్ = చూడనివాడై, మాతుః = తల్లియొక్క, ఆలయే = గృహమునందు, మాతరమ్ = తల్లిని, ద్రష్టుమ్ = చూచుటకు, జగామ = వెళ్ళెను.

తా. తండ్రి గృహములో తండ్రి కనబడకపోగా, భరతుడు, తల్లిని చూచుటకై ఆమె గృహమునకు వెళ్ళెను. 1

మూ. అనుప్రాప్తం తు తం దృష్ట్వా కైకేయీ ప్రోషితం సుతమ్
ఉత్పపాత తదా హృష్టా త్యక్త్వా సౌవర్ణమాసనమ్. 2

ప్ర. అ. కైకేయీ = కైకేయి, ప్రోషితమ్ = ప్రవాసమునందున్న, తం సుతమ్ = ఆ కుమారుని, అనుప్రాప్తమ్ = వచ్చినవానినిగా, దృష్ట్వా = చూచి, తదా = అప్పుడు, హృష్టా = సంతోషించినదై, సౌవర్ణమ్ = బంగారువికార మైన, ఆసనమ్ = ఆసనమును, త్యక్త్వా = విడచి, ఉత్పపాత = ఎగిరి లేచెను.

తా. దూరదేశములో ఉండి, తిరిగి వచ్చిన తన కుమారుని చూడగానే, కైకేయి, సంతోషించినదై, బంగారు ఆసనమునుండి ఎగిరి లేచెను. 2

మూ. స ప్రవిశ్యైవ ధర్మాత్మా స్వగృహం శ్రీవివర్జితమ్,
భరతః ప్రతిజగ్రాహ జనన్యాశ్చరణౌ శుభౌ. 3

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడైన, సః భరతః=ఆ భరతుడు, శ్రీవివర్జితమ్=శోభావిహీనమైన, స్వగృహమ్=తన గృహమును, ప్రవిశ్యైవ=ప్రవేశించగానే, జనన్యాః=తల్లియొక్క, శుభౌ=మంగళకరములైన, చరణౌ=పాదములను, ప్రతిజగ్రాహ=పట్టుకొనెను.

తా. ధర్మాత్ముడైన ఆ భరతుడు శోభావిహీనమై ఉన్న తన గృహములో ప్రవేశించి మంగళకరమైన తల్లి పాదములు స్పృశించి నమస్కరించెను. 3

మూ. సా తం మూర్ధన్యుపాఘ్రాయ పరిష్వజ్య యశస్వినమ్,
అఙ్కే భరతమారోప్య ప్రష్టుం సముపచక్రమే. 4

ప్ర. అ. సా=ఆమె, యశస్వినమ్=కీర్తిమంతుడైన, తం భరతమ్=ఆ భరతుని, మూర్ధని=శిరస్సుపై, ఉపాఘ్రాయ=వాసన చూచి, పరిష్వజ్య=కౌగలించుకొని, అఙ్కే=ఒడిలో, ఆరోప్య=కూర్చుండబెట్టుకొని, ప్రష్టుమ్=అడుగుటకు, ఉపచక్రమే=ప్రారంభించెను.

తా. ఆమె, యశఃశాలియైన ఆ భరతుని శిరస్సుపై మూర్కొని, కౌగలించుకొని, ఒడిలో కూర్చుండబెట్టుకొని, ప్రశ్నింప ప్రారంభించెను. 4

మూ. అద్య తే కతిచిద్రాత్र्యశ్చ్యుతస్యార్యకవేశ్మనః,
అపి నాధ్వశ్రమః శీఘ్రం రథేనాపతతస్తవ. 5

ప్ర. అ. అర్యకవేశ్మనః=మాతామహుని ఇంటినుండి, చ్యుతస్య=బయలుదేరిన, తే=నీకు, అద్య=నేడు, కతిచిత్=ఎన్ని, రాత్र्యః=రాత్రులైనవి? శీఘ్రమ్=శీఘ్రముగా, రథేన=రథముచేత, ఆపతతః=వచ్చిన, తవ=నీకు, అధ్వశ్రమః=మార్గాయాసము, అపి న=లేదు కదా?

తా. నీవు తాతగారి ఇంటినుండి బయలుదేరి ఎన్ని రోజులైనవి? రథముపై శీఘ్రముగా ప్రయాణము చేయుటచే నీ కేమియు మార్గాయాసము కలగలేదుకదా? 5

మూ. ఆర్యకస్తే సుకుశలీ యుధాజిన్మాతులస్తవ,
ప్రవాసాచ్చ సుఖం పుత్ర సర్వం మే వక్తుమర్హసి. 6

ప్ర. అ. పుత్ర = కుమారా ! తే = నీయొక్క, ఆర్యకః = తాత, సుకుశలీ = బాగుగా క్షేమముగా ఉన్నాడా ? తవ = నీయొక్క, మాతులః = మేన మామ యైన, యుధాజిత్ = యుధాజిత్తు, క్షేమముగా ఉన్నాడా ? ప్రవాసాత్ = ప్రవాసమువలన, సుఖమ్ = సుఖమే కదా ? మే = నాకు, సర్వమ్ = సమస్తమును, వక్తుమ్ = చెప్పుటకు, అర్హసి = తగి ఉన్నావు.

తా. కుమారా ! నీ తాత, నీ మేనమామ యైన యుధాజిత్తూ క్షేమముగా ఉన్నారా ? నీ ప్రవాసము సుఖముగా గడచినదా ? ఈ విషయము లన్నీ చెప్పుము. 6

మూ. ఏవం పృష్టస్తు కైకేయ్యా ప్రియః పార్థివనన్దనః,
ఆచష్ట భరతః సర్వం మాత్రే రాజీవలోచనః. 7

ప్ర. అ. రాజీవలోచనః = పద్మముల వంటి నేత్రములు గల. పార్థివ నన్దనః = రాజకుమారు డైన, భరతః = భరతుడు, కైకేయ్యాః = కైకేయిచేత, ఏవమ్ = ఈ విధముగా, ప్రియమ్ = సంతోషముగా, పృష్టః = అడగబడినవాడై, మాత్రే = తల్లికి, సర్వమ్ = సమస్తమును, ఆచష్ట = చెప్పెను.

తా. పద్మముల వంటి నేత్రములు గల రాజకుమారు డైన భరతుడు, కైకేయి ప్రేమపూర్వకముగా ఇట్లు ప్రశ్నించగా, ఆమెకు అంతయు చెప్పెను. 7

మూ. అద్య మే సప్తమీ రాత్రిశ్చ్యుతస్యార్యకవేశ్మనః,
అమ్బాయాః కుశలీ తాతో యుధాజిన్మాతులశ్చ మే. 8

ప్ర. అ. ఆర్యకవేశ్మనః = తాతగారి ఇంటినుండి, చ్యుతస్య = బయలు దేరిన, మే = నాకు, అద్య = నేడు, సప్తమీ = ఏడవ, రాత్రిః = రాత్రి. అమ్బాయాః = తల్లియొక్క, తాతః = తండ్రి, మే = నాయొక్క, మాతులశ్చ = మేనమామ యైన, యుధాజిత్ = యుధాజిత్తూ, కుశలీ = క్షేమముగా నున్నాడు.

తా. నేను తాతగారి ఇంటినుండి బయలుదేరి నేటికి ఏడు రోజు లైనది. నీ తండ్రి యైన కేకయరాజూ, నా మేనమామ యైన యుధాజిత్తూ క్షేమముగా ఉన్నారు. 8

మూ. యస్మే ధనం చ రత్నం చ దదౌ రాజా పరంతపః,
పరిశ్రాన్తం పథ్యభవత్తతోఽహం పూర్వమాగతః. 9

ప్ర. అ. పరంతపః = శత్రువులను తపింపచేయు, రాజా = కేకయరాజు, మే = నాకు, యత్ = ఏ, ధనం చ = ధనమును, రత్నం చ = రత్నమును, దదౌ = ఇచ్చెనో, అది, పథి = మార్గమునందు, పరిశ్రాన్తమ్ = అలసినది, అభవత్ = ఆయెను. తతః = దానికంటె, అహమ్ = నేను, పూర్వమ్ = ముందుగా, ఆగతః = వచ్చినాను.

తా. శత్రుసంహారకు డైన కేకయరాజు నాకు ఇచ్చిన ధనమును, రత్నములను, తీసికొనివచ్చువారు మార్గములో అలసట చెందుటచే వారిని వెనుకరమ్మని, నేను ముందుగా వచ్చితిని. 9

మూ. రాజవాక్యహరైర్దూతైస్త్వర్యమాణోఽహమాగతః,
యదహం ప్రష్టుమిచ్ఛామి తదమ్బా వక్తుమర్హతి. 10

ప్ర. అ. అహమ్ = నేను, రాజవాక్యహరైః = రాజుమాటలను తెచ్చిన, దూతైః = దూతలతో, త్వర్యమాణః = తొందరపడుచు, ఆగతః = వచ్చినాను. అహమ్ = నేను, యత్ = దేనిని, ప్రష్టుమ్ = అడుగుటకు, ఇచ్ఛామి = కోరుచున్నానో, తత్ = దానిని, అమ్బా = తల్లి, వక్తుమ్ = చెప్పుటకు, అర్హతి = తగియున్నది.

తా. రాజసందేశము తీసుకొని వచ్చిన దూతలు తొందరపెట్టుటచే నేను ముందుగా వచ్చినాను. నేను కొన్ని ప్రశ్నలు అడగదలచుచున్నాను. సమాధానము చెప్పుము. 10

మూ. శూన్యోఽయం శయనీయస్తే పర్యఙ్కో హేమభూషితః,
న చాయమిక్ష్వాకుజనః ప్రహృష్టః ప్రతిభాతి మా. 11

ప్ర. అ. శయనీయః = శయనించుటకు తగినదీ, హేమభూషితః = బంగారముచే అలంకరింపబడినదీ అయిన, అయమ్ = ఈ, తే = నీయొక్క, పర్యఙ్కః = పాన్పు, శూన్యః = శూన్యముగా నున్నది. అయమ్ = ఈ, ఇక్ష్వాకు జనః = ఇక్ష్వాకువంశీయుల జనము, ప్రహృష్టః = ఆనందముతో కూడినదిగా, మా = నన్ను గూర్చి (నాకు), న ప్రతిభాతి = కనబడుటలేదు.

తా. శయనించుటకు తగినదీ, బంగారముచే అలంకరింపబడినదీ అయిన సీ పర్యంకము శోభావిహీనముగా ఉన్నది. ఇక్కడనున్న దశరథమహారాజు పరివారజను లెవ్వరును ఆనందముగ ఉన్నట్లు కనబడుటలేదు. 11

మూ. రాజా భవతి భూయిష్ఠమిహామ్బాయా నివేశనే,
తమహం నాద్య పశ్యామి ద్రష్టుమిచ్ఛన్నిహాగతః. 12

ప్ర. అ. రాజా=రాజు, భూయిష్ఠమ్=ఎక్కువగా, ఇహ = ఇక్కడ, అమ్బాయాః = తల్లి యొక్క, నివేశనే = గృహమునందు, భవతి = ఉండును. అద్య = ఇపుడు, తమ్ = ఆతనిని, అహమ్ = నేను, న పశ్యామి = చూచుట లేదు. ద్రష్టుమ్ = చూచుటకు, ఇచ్ఛన్ = కోరుచు, ఇహ=ఇక్కడికి, ఆగతః= వచ్చినాను.

తా. దశరథమహారాజు ఎక్కువగా, ఇక్కడ నీ గృహములో ఉంటుండును. ఈనాడు ఆయన కనబడుట లేదు. ఆయనను చూచుటకై నే నిక్కడికి వచ్చినాను. 12

మూ. పితుర్గ్రహీష్యే చరణౌ తం మమాఖ్యాహి పృచ్ఛతః,
ఆహో స్విదమ్బ జ్యేష్ఠాయాః కౌసల్యాయా నివేశనే. 13

ప్ర. అ. అమ్బ = తల్లీ! పితుః = తండ్రియొక్క, చరణౌ = పాదములను, గ్రహీష్యే = గ్రహించెదను. పృచ్ఛతః = ప్రశ్నించుచున్న, మమ = నాకు, తమ్ = అతనినిగూర్చి, ఆఖ్యాహి = చెప్పుము. ఆహోస్విత్ = లేదా, జ్యేష్ఠాయాః = పెద్ద తల్లి యైన, కౌసల్యాయాః = కౌసల్యయొక్క, నివేశనే = గృహమునం దున్నాడా?

తా. నా తండ్రిగారి పాదాభివందనము చేయవలెను. ఆయనను గూర్చి చెప్పుము. ఆయన ఇక్కడికి రానిచో, నా పెద్దతల్లి యైన కౌసల్య గృహములో ఉన్నాడా? 13

మూ. తం ప్రత్యువాచ కైకేయీ ప్రియవద్దోరమప్రియమ్,
అజానన్తం ప్రజానన్తీ రాజ్యలోభేన మోహితా. 14

ప్ర. అ. ప్రజానన్తీ = విషయము లన్నియు తెలిసిన దైనను, రాజ్యలోభేన

=రాజ్యలోభము చేత, మోహితా = మోహితురా లైన, కైకేయీ = కైకేయి, ఘోరమ్ = భయంకర మైన, అప్రియమ్ = అప్రియ మైన విషయమును, ప్రియవత్ = ప్రియమును వలె, అజానన్తమ్ = ఈ విషయము లేవియు తెలియని, తమ్ = ఆతనిని గూర్చి, ప్రత్యువాచ = పలికెను.

తా. అన్ని విషయములు తెలిసిన దైనను, రాజ్యలోభముచే మోహితు రాలైన ఆ కైకేయి ఈ విషయము లేవియు తెలియని ఆ భరతునకు, భయంకర మైన అప్రియవిషయమును ప్రియమును, చెప్పినట్లు చెప్పెను. 14

మూ. యా గతిః సర్వభూతానాం తాం గతిం తే పితా గతః,
రాజా మహాత్మా తేజస్వీ యాయజూకః సతాం గతిః. 15

ప్ర. అ. రాజా = రాజు, మహాత్మా = మహాత్ముడు, తేజస్వీ = తేజస్సు కలవాడు, యాయజూకః = యజ్ఞములు చేయు స్వభావము కలవాడు, సతామ్ = సత్పురుషులకు, గతిః = ఆశ్రయభూతుడు అయిన, తే పితా = నీ తండ్రి, సర్వభూతానామ్ = అన్ని ప్రాణులకు, యా = ఏది, గతిః = గతియో, తాం గతిమ్ = ఆ గతిని, గతః = పొందినాడు.

తా. మహారాజు మహాత్ముడు, తేజఃశాలీ, యజ్ఞములు చేసినవాడు, సత్పురుషులకు ఆశ్రయభూతుడూ అయిన నీ తండ్రి ప్రాణు లన్నింటికి ఏది చివరి గతియో, ఆ గతిని పొందినాడు. 15

మూ. తచ్ఛ్రుత్వా భరతో వాక్యం ధర్మాభిజనవాన్ శుచిః,
పపాత సహసా భూమౌ పితృశోకబలార్దితః. 16

ప్ర. అ. ధర్మాభిజనవాన్ = ధర్మమూ సద్వంశమూ కలవాడూ, శుచిః = పరిశుద్ధ స్వభావుడూ అయిన, భరతః = భరతుడు, తత్ = ఆ, వాక్యమ్ = వాక్యమును, శ్రుత్వా = విని, పితృశోకబలార్దితః = పితృశోకముచే అధికముగా పీడింపబడినవాడై, సహసా = వెంటనే, భూమౌ = నేలపై, పపాత = పడెను.

తా. ధార్మికుడు, సత్కులమునందు పుట్టినవాడు, పరిశుద్ధ మైన చరిత్ర కలవాడూ అయిన భరతుడు ఆ మాట వినగానే, పితృశోకముచే మిక్కిలి బాధ పడుచు వెంటనే నేలపై పడిపోయెను. 16

మూ. హా హతోఽస్మీతి కృపణాం దీనాం వాచముదీరయన్,
నిపపాత మహాబాహుర్బాహూ విక్షిప్య వీర్యవాన్. 17

ప్ర. అ. మహాబాహుః = గొప్ప బాహువులు గల, వీర్యవాన్ = పరాక్రమవంతుడైన భరతుడు, హా హతః అస్మి = అయ్యో చచ్చితిని, ఇతి = అని, కృపణామ్ = జాలి కలిగించు, దీనామ్ = దీనమైన, వాచమ్ = వాక్కును, ఉదీరయన్ = పలుకుచు, బాహూ = బాహువులను, విక్షిప్య = చాచి, నిపపాత = పడెను.

తా. ఆజానుబాహుడూ, వీర్యవంతుడూ అయిన ఆ భరతుడు, "అయ్యో చచ్చితిని" అని జాలి కొలుపునట్లుగా, దీనముగా పలుకుచు, చేతులు చాచి నేలపై పడెను. 17

మూ. తతః శోకేన సంవీతః పితుర్మరణదుఃఖితః,
విలలాప మహాతేజా భ్రాన్తాకులిత చేతనః. 18

ప్ర. అ. తతః = పిమ్మట, మహాతేజాః = గొప్ప తేజస్సు గల భరతుడు శోకేన = శోకముతో, సంవీతః = కూడినవాడై, పితుః = తండ్రియొక్క, మరణదుఃఖితః = మరణముచే దుఃఖించినవాడై, భ్రాన్తాకులితచేతనః = భ్రాంతి చెంది వ్యాకుల మైన బుద్ధి కలవాడై, విలలాప = విలపించెను.

తా. మహాతేజఃశాలి యైన ఆ భరతునకు పితృమరణముచే కలిగిన దుఃఖము భరింపరానిదై ఆతని మనస్సును కలత చెందునట్లు చేసెను. ఇట్లు శోకాక్రాంతు డై అతడు విలపించెను. 18

మూ. ఏతత్ స్మ రుచిరం భాతి పితుర్మే శయనం పురా,
శశినేవామలం రాత్రౌ గగనం తోయదాత్యయే 19

ప్ర. అ. మే పితుః = నా తండ్రియొక్క, ఏతత్ = ఈ, రుచిరమ్ = సుందర మైన, శయనమ్ = శయనము, పురా = పూర్వమునందు, తోయదాత్యయే = వర్షాకాలము గడచిన పిమ్మట, రాత్రౌ = రాత్రియందు, అమలమ్ = నిర్మల మైన, గగనమ్ = ఆకాశము, శశినేవ = చంద్రునిచేత వలె, భాతి స్మ = ప్రకాశించెడిది.

తా. సుందర మైన ఈ నా తండ్రి శయనము, వర్షాకాలము గడచిన పిమ్మట నిర్మలముగా ఉన్న రాత్రియందు ఆకాశము చంద్రునితో ప్రకాశించి నట్లు ప్రకాశించుచుండెడిది. 19

మూ. తదిదం న విభాత్యద్య విహీనం తేన ధీమతా,
వ్యోమేవ శశినా హీనమప్పుష్కై ఇవ సాగరః. 20

ప్ర. అ. ధీమతా = బుద్ధిమంతు డైన, తేన = నా తండ్రితో, విహీనమ్= శూన్య మైన, తత్ ఇదమ్=ఆ ఈ శయనమే, అద్య=ఇప్పుడు, శశినా=చంద్రు నితో, హీనమ్ = శూన్య మైన, వ్యోమేవ=ఆకాశము వలె, అప్పుష్కైఃఎండిన నీరు గల, సాగరః ఇవ = సముద్రము వలె, న విభాతి = ప్రకాశించుటలేదు.

తా. ధీశాలి యైన నా తండ్రి లేకపోవుటచే, ఆ శయనమే ఈనాడు, చంద్రుడు లేని ఆకాశము వలె, నీరు ఎండిపోయిన సముద్రము వలె, ప్రకాశ రహిత మై ఉన్నది. 20

మూ. బాష్పముత్సృజ్య కణ్ఠేన స్వాత్మనా పరిపీడితః,
ఆచ్ఛాద్య వదనం శ్రీమద్వస్త్రేణ జయతాం వరః. 21

ప్ర. అ. జయతామ్ = జయించువారిలో, వరః = శ్రేష్ఠు డైన భరతుడు, కణ్ఠేన=కంఠము చేత, బాష్పమ్=బాష్పమును, ఉత్సృజ్య=విడచి, వస్త్రేణ= వస్త్రముచేత, శ్రీమత్ = శోభాయు క్త మైన, వదనమ్ = ముఖమును, ఆచ్ఛాద్య= కప్పికొని, స్వాత్మనా = తన మనస్సుచేత, పరిపీడితః = అధికముగా పీడితు డయ్యెను.

తా. జయించువారిలో శ్రేష్ఠు డైన భరతుడు, కంఠముతో బాష్పమును (దగ్గుత్తికను కలిగించు శ్లేష్మాదికమును) విడచుచు, శోభాయుక్త మైన ముఖమును వస్త్రముతో కప్పికొని, మనస్సులో అధికముగా పీడితు డయ్యెను. 21

మూ. తమార్తం దేవసంకాశం సమీక్ష్య పతితం భువి,
నికృత్తమివ సాలస్య స్కన్ధం పరశునా వనే. 22
మత్తమాతఙ్గసంకాశం చన్ద్రార్కసదృశం భువః,
ఉత్థాపయిత్వా శోకార్తం వచనం చేదమబ్రవీత్. 23

ప్ర. అ. ఆర్తమ్=దుఃఖితుడూ, దేవసంకాశమ్=దేవతతో సమానుడూ, వనే=వనమునందు, పరశునా=గండ్రగొడ్డలిచేత, నికృత్తమ్=ఛేదించబడిన, సాలస్య=సాలవృక్షముయొక్క, స్కంధమివ=మ్రానువలె, భువి=నేలపై, పతితమ్=పడి ఉన్నవాడూ, మత్తమాతఙ్గసంకాశమ్=మదించిన ఏనుగుతో సమానుడూ, చన్ద్రార్కసదృశమ్=చంద్రసూర్యులతో సమానుడూ, శోకార్తమ్=శోకముచేత పీడింపబడినవాడూ అయిన, తమ్=ఆ భరతుని, భువః=భూమినుండి, ఉత్థాపయిత్వా=లేవదీసి, ఇదమ్=ఈ, వచనం చ=వచనమును కూడ, అబ్రవీత్=పలికెను.

తా. ఆర్తుడైన ఆ దేవతాతుల్యుడైన భరతుడు, వనమునందు గండ్రగొడ్డలిచేత ఛేదించిన సాలవృక్షము మ్రాను వలె నేలపై పడి యుండెను. మదించిన ఏనుగు వలె ఉన్న, చంద్రసూర్యులతో సమానుడైన ఆ శోకార్తుడైన భరతుని చూచి, కైకేయి, ఆతనిని నేలమీదనుండి లేవదీసి ఇట్లు పలికెను. 22,23

మూ. ఉత్తిష్ఠోత్తిష్ఠ కిం శేషే రాజపుత్ర మహాయశః,
త్వద్విధా న హి శోచన్తి సన్తః సదసి సంమతాః. 24

ప్ర. అ. మహాయశః=గొప్పకీర్తి గల, రాజపుత్ర=రాజపుత్రా! ఉత్తిష్ఠ ఉత్తిష్ఠ=లెమ్ము లెమ్ము. కిమ్=ఎందువలన, శేషే=పండుకొని ఉన్నావు? సదసి=సభలో, సంమతాః=గౌరవించబడిన, త్వద్విధాః=నీవంటి, సన్తః=సత్పురుషులు, న శోచన్తి హి=దుఃఖించరు కదా.

తా. గొప్ప కీర్తి గల ఓ రాజకుమారా! లెమ్ము. లెమ్ము, అట్లు పండుకొని ఉన్నావేమి? సభలలో సంమానమును పొందుటకు అర్హత గల నీవంటి సత్పురుషులు ఈ విధముగా దుఃఖింతురా? 24

మూ. దానయజ్ఞాధికారా హి శీలశ్రుతివచోనుగా,
బుద్ధిస్తే బుద్ధిసంపన్న ప్రభేవార్కస్య మన్దిరే 25

ప్ర. అ. బుద్ధిసంపన్న=బుద్ధితో కూడినవాడా! తే=నీయొక్క, బుద్ధిః=బుద్ధి, శీలశ్రుతివచోనుగా=మంచి శీలమును, వేదవాక్కును అనుసరించునదై, దానయజ్ఞాధికారా=దానములందును యజ్ఞములందును అధికారము గలది కదా.

అర్కస్య = సూర్యునియొక్క, మన్దిరే = గృహమునందు, ప్రభేవ = కాంతివలె, సర్వదా ప్రకాశించును.

తా. ఓ సద్బుద్ధిసంపన్నుడా ! శీలమును, వేదవాక్యములను అనుసరించు నీ బుద్ధి, దానయజ్ఞాదులందు అధికారము కలదై, సూర్యుని గృహమున కాంతి వలె అవిచ్ఛిన్నముగ ప్రకాశించును. 25

మూ. స రుదిత్వా చిరం కాలం భూమౌ విపరివృత్య చ,
జననీం ప్రత్యువాచేదం శోకైర్బహుభిరావృతః. 26

ప్ర. అ. సః = అతడు, బహుభిః = అనేక మైన, శోకైః = శోకములచే, ఆవృతః = ఆవరింపబడినవాడై, చిరం కాలమ్ = చిరకాలము, రుదిత్వా=ఏడ్చి, భూమౌ = నేలపై, విపరివృత్య చ = దొర్లి, జననీమ్ = తల్లిని గూర్చి, ఇదమ్= ఈ వాక్యమును, ప్రత్యువాచ = తిరిగి పలికెను.

తా, అనేకవిధము లైన శోకములు చుట్టుముట్టగా అతడు నేలపై దొర్లుచు చాలసేపు ఏడ్చి, తల్లితో మరల ఇట్లనెను. 26

మూ. అభిషేక్ష్యతి రామం ను రాజా యజ్ఞం ను యక్ష్యతే,
ఇత్యహం కృతసంకల్పో హృష్టో యాత్రామయాసిషమ్.

ప్ర. అ. రాజా = రాజు, రామమ్ = రాముని, అభిషేక్ష్యతి ను = అభిషేకముచేయునో, యజ్ఞమ్ = యజ్ఞమును, యక్ష్యతే ను = చేయునో, ఇతి = అని, అహమ్=నేను, కృతసంకల్పః=చేయబడిన సంకల్పము కలవాడ నై, హృష్టః= సంతోషించినవాడ నై, యాత్రామ్ = యాత్రను, అయాసిషమ్ = వెళ్ళితిని. (చేసితిని).

తా. మహారాజు రామునకు రాజ్యాభిషేకము చేయునో, లేదా ఏ దైన యజ్ఞము చేయునో అని ఆలోచించుకొనుచు నేను సంతోషముతో ప్రయాణము చేసితిని. 27

మూ. తదిదం హ్యన్యథా భూతం వ్యవదీర్ణం మనో మమ,
పితరం యో న పశ్యామి నిత్యం ప్రియహితే రతమ్. 28

ప్ర. అ. తత్ ఇదమ్=ఆ ఇది అంతయూ, అన్యథా=మరొక విధముగా, భూతమ్ = అయినది. యః = ఏ నేను, నిత్యమ్ = నిత్యమూ, ప్రియహితే=నాకు ప్రియమునూ హితమునూ చేయుటయందు, రతమ్ = ఆసక్తు డైన, పితరమ్ = తండ్రిని, న పశ్యామి = చూడకున్నానో, మమ = అట్టి నాయొక్క, మనః = మనస్సు, వ్యవదీర్ణమ్ = బ్రద్ద లైపోయినది.

తా. నేను అనుకున్న దంతయు తారుమా రైనది. నిత్యమూ నా ప్రియ హితములను కోరు నా తండ్రిని చూడజాలకపోవుటచే నా మనస్సు బ్రద్ద లై పోయినది. 28

మూ. అమ్బ కేనాత్యగాద్రాజా వ్యాధినా మయ్యనాగతే,
ధన్యా రామాదయః సర్వే యైః పితా సంస్కృతః స్వయమ్.

ప్ర అ. అమ్బ = తల్లీ, రాజా = రాజు, మయి = నేను, అనాగతే = రాకుండగా, కేన వ్యాధినా=ఏ వ్యాధిచేత, అత్యగాత్=చనిపోయినాడు? యైః= ఏ రామాదులచేత, పితా = తండ్రి, స్వయమ్ = స్వయముగా, సంస్కృతః = సంస్కరించబడినాడో, అట్టి, రామాదయః = రాముడు మొదలైనవారు, ధన్యాః= ధన్యులు.

తా. తల్లీ! నేను ఇక్కడ లేనప్పుడు తండ్రి చనిపోవుటకు అతని కేమి వ్యాధి వచ్చినది? స్వయముగా తండ్రికి ప్రేతసంస్కారము చేసిన రాములు ధన్యాత్ములు కదా! 29

మూ. న నూనం మాం మహారాజః ప్రాప్తం జానాతి కీర్తిమాన్,
ఉపజిఘ్రేద్ధి మాం మూర్ధ్ని తాతః సంనమ్య సత్వరమ్.

ప్ర. అ. కీర్తిమాన్=కీర్తిమంతు డైన, మహారాజః=మహారాజు, మామ్= నన్ను, ప్రాప్తమ్ = వచ్చినవానినిగా, న జానాతి = ఎరుగడు నూనమ్ = నిశ్చ యము. తాతః = తండ్రి, సత్వరమ్ = శీఘ్రముగా, మామ్=నన్ను, సంనమ్య= వంచి, మూర్ధ్ని = శిరస్సుపై, ఉపజిఘ్రేత్ హి = వాసనచూచును కదా.

తా. కీర్తిమంతు డైన మహారాజునకు, నిజముగా, నేను వచ్చి నట్లు తెలియదు. తెలిసి ఉన్నచో శీఘ్రముగా నన్ను వంచి, నా తలపై ఆఘ్రాణించి ఉండెడివాడు. 30

మూ. క్వ స పాణిః సుఖస్పర్శస్తాతస్యాక్లిష్టకర్మణః,
యేన మాం రజసా ధ్వస్తమభీక్ష్ణం పరిమార్జతి. 31

ప్ర. అ. రజసా = పరాగముచే, ధ్వస్తమ్ = కప్పబడిన, మామ్ = నన్ను, యేన = ఏ హస్తముచే, అభీక్ష్ణమ్ = మిక్కిలి, పరిమార్జతి = తుడుచునో, అక్లిష్టకర్మణః = శ్రమపడకుండ పనులను సాధించు, తాతస్య = తండ్రియొక్క, సుఖస్పర్శః = సుఖ మైన స్పర్శగల, సః పాణిః = ఆ హస్తము, క్వ = ఎక్కడ ?

తా. బూడిద కప్పి ఉన్న నన్ను ఏ చేతితో మాటిమాటికి తుడుచుచుండెడివాడో, శ్రమ లేకుండ పనులను సాధించు నా తండ్రియొక్క, సుఖకర మైన స్పర్శగల అట్టి హస్తము ఎక్కడ ఉన్నది ? 31

మూ. యో మే భ్రాతా పితా బన్ధుర్యస్య దాసోఽస్మి ధీమతః,
తస్య మాం శీఘ్రమాఖ్యాహి రామస్యాక్లిష్టకర్మణః. 32

ప్ర. అ. యః = ఎవ్వడు, మే = నాకు, భ్రాతా = సోదరుడో, పితా = తండ్రియో, బన్ధుః = బంధువో, ధీమతః = ధీమంతు డైన, యస్య = ఎవనికి, దాసః అస్మి = దాసుడనుగా ఉన్నానో, తస్య = అట్టి, అక్లిష్టకర్మణః = అక్లిష్టకర్మ యైన, రామస్య = రామునకు, మామ్ = నన్ను గూర్చి, శీఘ్రమ్ = శీఘ్రముగా, ఆఖ్యాహి = చెప్పుము.

తా. ఏ రాముడు నాకు సోదరుడో, తండ్రియో, బంధువో, ధీమంతు డైన ఏ రామునకు నేను దాసుడనో, శ్రమపడకుండ కార్యములను సాధించు ఆ రామునకు నన్ను గూర్చి శీఘ్రముగా తెలుపుము. 32

మూ. పితా హి భవతి జ్యేష్ఠో ధర్మమార్యస్య జానతః,
తస్య పాదౌ గ్రహీష్యామి స హీదానీం గతిర్మమ. 33

ప్ర. అ. ధర్మమ్ = ధర్మమును, జానతః = ఎరిగిన, ఆర్యస్య = పూజ్యునకు, జ్యేష్ఠః = అన్నగారు, పితా = తండ్రిగా, భవతి హి = అగును కదా. తస్య = అతనియొక్క, పాదౌ = పాదములను, గ్రహీష్యామి = గ్రహించెదను. సః = అతడు, ఇదానీమ్ = ఇప్పుడు, మమ = నాకు, గతిః హి = గతి కదా.

తా. ధర్మము తెలిసిన పూజ్యు లందరికిని అన్నగారు తండ్రి కదా ? అట్టి అన్నగారి పాదములు పట్టుకొనెదను. ఇప్పుడు నా కతడే గతి కదా ? 33

మూ. ధర్మవిద్ధర్మనిత్యశ్చ సత్యసన్ధో దృఢవ్రతః,
ఆర్యః కిమబ్రవీద్రాజా పితా మే సత్యవిక్రమః. 34

ప్ర. అ. ధర్మవిత్ = ధర్మములు ఎరిగినవాడు, ధర్మనిత్యశ్చ = నిత్యము ధర్మము ననుసరించువాడు, సత్యసన్ధః = సత్యసంధుడు, దృఢవ్రతః = దృఢ మైన వ్రతము కలవాడు, సత్యవిక్రమః = సత్య మైన పరాక్రమము కల వాడు, ఆర్యః = పూజ్యుడు, రాజా = రాజు అయిన, మే పితా = నా తండ్రి, కిమ్ = ఏమి, అబ్రవీత్ = పలికెను.

తా. ధర్మములు తెలిసినవాడూ, నిత్యము ధర్మము ననుసరించు వాడూ, సత్య మైన ప్రతిజ్ఞ కలవాడూ, దృఢ మైన నియమము కలవాడూ, పూజ్యుడూ, సత్య మైన పరాక్రమము కలవాడూ, మహారాజూ అయిన నా తండ్రి ఏమి చెప్పినాడు ? 34

మూ. పశ్చిమం సాధు సన్దేశమిచ్ఛామి శ్రోతుమాత్మనః,
ఇతి పృష్టా యథాతత్త్వం కైకేయీ వాక్యమబ్రవీత్. 35

ప్ర. అ. ఆత్మనః = నా కిచ్చిన, పశ్చిమమ్ = చివరి దైన, సన్దేశమ్ = పితృసందేశమును, సాధు = బాగుగా, శ్రోతుమ్ = వినుటకు, ఇచ్ఛామి = కోరు చున్నాను. ఇతి = ఇట్లు, పృష్టా = అడగబడిన, కైకేయీ = కైకేయి, యథా తత్త్వమ్ = ఉన్న దున్నట్లుగా, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. నాకు నా తండ్రి ఇచ్చిన చివరి సందేశమును యథాతథముగా విన గోరుచున్నాను. భరతు డీ విధముగ ప్రశ్నించగా, కైకేయి జరిగినది జరిగినట్లుగా చెప్పుచు ఇట్లు పలికెను. 35

మూ. రామేతి రాజా విలపన్ హా సీతే లక్ష్మణేతి చ,
స మహాత్మా పరం లోకం గతో గతిమతాం వరః. 36

ప్ర. అ. గతిమతామ్ = జంగమము లైన ప్రాణులలో లేదా సద్గతి కల వారిలో, వరః = శ్రేష్ఠు డైన, మహాత్మా = మహాత్ము డైన, సః = ఆ, రాజా =

రాజు, రామేతి=రామా అనీ, హా సీతే=అయ్యో సీతా అనీ, లక్ష్మణేతి చ=లక్ష్మణా అనీ, విలపన్=విలపించుచు, పరం లోకమ్=పరలోకమును గూర్చి, గతః=వెళ్ళినాడు.

తా. జంగమప్రాణులలో శ్రేష్ఠు డైన (లేదా సద్గతికలవారిలో శ్రేష్ఠు డైన) మహాత్ము డైన ఆ రాజు, "హా రామా! హా సీతా! హా లక్ష్మణా!" అని విలపించుచు పరలోకమును పొందినాడు. 36

మూ. ఇమాం తు పశ్చిమాం వాచం వ్యాజహార పితా తవ,
కాలధర్మపరిక్షిప్తః పాశైరివ మహాగజః. 37

ప్ర. అ. తవ=నీయొక్క, పితా=తండ్రి, మహాగజః=మహాగజము, పాశైరివ=పాశములచేత వలె, కాలధర్మపరిక్షిప్తః=కాలధర్ముచే చుట్టబడిన వాడై, పశ్చిమామ్=చివరి దైన, ఇమామ్=ఈ, వాచమ్=వాక్కును, వ్యాజహార=పలికెను.

తా. నీ తండ్రి, పాశములచే కొట్టబడిన మహాగజము వలె, మృత్యు పాశములచే చుట్టబడిన వాడై, ఈ చివరి మాటలు పలికెను. 37

మూ, సిద్ధార్థాస్తే నరా రామమాగతం సహ సీతయా,
లక్ష్మణం చ మహాబాహుం ద్రక్ష్యన్తి పునరాగతమ్. 38

ప్ర. అ. సీతయా సహ=సీతతో కూడ, ఆగతమ్=వచ్చిన, రామమ్=రామునీ, పునః=మరల, ఆగతమ్=వచ్చిన, మహాబాహుమ్=గొప్పబాహువులుగల, లక్ష్మణం చ=లక్ష్మణునీ, (యే=ఎవరు), ద్రక్ష్యన్తి=చూడగలరో, తే నరాః=ఆ నరులు, సిద్ధార్థాః=కృతార్థులు.

తా. "సీతాసమేతు డై తిరిగి వచ్చిన రామునీ, తిరిగి వచ్చిన మహాబాహు వైన లక్ష్మణునీ చూడ గల్గినవారు ధన్యాత్ములు కదా!" 38

మూ. తచ్ఛ్రుత్వా విషసాదైవ ద్వితీయాప్రియశంసనాత్,
విషణ్ణవదనో భూత్వా భూయః పప్రచ్ఛ మాతరమ్. 39

ప్ర. అ. తత్=ఆ వాక్యమును, శ్రుత్వా=విని, ద్వితీయాప్రియశంసనాత్=రెండవ అప్రియమును చెప్పుటచే, విషసాదైవ=దుఃఖించెను. విషణ్ణవదనః=

దిగులు చెందిన ముఖము కలవాడై, భూత్వా = అయి, భూయః = మరల, మాతరమ్=తల్లిని, పప్రచ్ఛ = అడిగెను.

తా. రెండవ అప్రియవార్తను చెప్పు ఆ మాట వినగానే భరతుడు దుఃఖించుచు, దిగులుచెందిన ముఖముతో, మరల తల్లిని ఇట్లు అడిగెను. 39

మూ. క్వ చేదానీం స ధర్మాత్మా కౌసల్యానన్దవర్ధనః,
లక్ష్మణేన సహ భ్రాత్రా సీతయా చ సమం గతః. 40

ప్ర. అ. ధర్మాత్మా = ధర్మాత్ముడైన, సః = ఆ, కౌసల్యానన్దవర్ధనః= కౌసల్యానందమును వృద్ధిపొందించు రాముడు, భ్రాత్రా=సోదరుడైన, లక్ష్మణేన సహ = లక్ష్మణునితోను, సీతయా చ సమమ్=సీతతోను, ఇదానీమ్ = ఇప్పుడు, క్వ=ఎక్కడికి, గతః=వెళ్ళినాడు ?

తా. ధర్మాత్ముడూ, కౌసల్యకు ఆనందమును వృద్ధిపొందించువాడూ అయిన ఆ రాముడు, సోదరుడైన లక్ష్మణునితోను, సీతతోను, ఇపు డెక్కడికి వెళ్ళినాడు ? 40

మూ. తథా పృష్టా యథాతత్త్వమాఖ్యాతుముపచక్రమే,
మాతాస్య సుమహద్వాక్యం విప్రియం ప్రియశఙ్కయా.

ప్ర. అ. తథా = అట్లు, పృష్టా = అడగబడిన, అస్య మాతా = ఇతని తల్లి, సుమహత్=చాల గొప్ప, విప్రియమ్=అప్రియమైన, వాక్యమ్ = వాక్యమును, ప్రియశఙ్కయా = ప్రియమను అభిప్రాయముతో, యథాతత్త్వమ్= యథార్థమును అనుసరించి, ఆఖ్యాతుమ్ = చెప్పుటకు, ఉపచక్రమే = ప్రారంభించెను.

తా. భరతు డీ విధముగ ప్రశ్నించగా, ఆతని తల్లి. "అతనికి ప్రియమైన విషయము చెప్పుచున్నాను" అను భ్రాంతితో చాల అప్రియమైన వాక్యమును, జరిగినది జరిగి నట్లుగా, చెప్పుటకు ప్రారంభించెను. 41

మూ. స హి రాజసుతః పుత్ర చీరవాసా మహావనమ్,
దణ్డకాన్ సహ వైదేహ్యా లక్ష్మణానుచరో గతః. 42

ప్ర. అ. పుత్ర=కుమారా ! రాజసుతః=రాజకుమారు డైన, సః=ఆ రాముడు, చీరవాసాః=నారచీరలు వస్త్రముగా కలవాడై, లక్ష్మణానుచరః = లక్ష్మణుడు కూడ వచ్చువాడుగా కలవాడై, వైదేహ్యా సహ = సీతతో కూడ, మహావనమ్ = మహావనమైన, దణ్డకాన్ = దండకను గూర్చి, గతః హి = వెళ్ళినాడు కదా.

తా. కుమారా ! రాజకుమారు డైన ఆ రాముడు నారచీరలు ధరించి, సీతాసమేతుడై, లక్ష్మణుడు కూడ తన వెంట రాగా, దండకారణ్యమునకు వెళ్ళినాడు. 42

మూ. తచ్ఛ్రుత్వా భరతస్త్రస్తో భ్రాతుశ్చారిత్రశఙ్కయా,
స్వస్య వంశస్య మాహాత్మ్యాత్ప్రష్టుం సముపచక్రమే.

ప్ర. అ. భరతః = భరతుడు, తత్ = ఆ వాక్యమును, శ్రుత్వా = విని, స్వస్య వంశస్య = తన వంశముయొక్క, మాహాత్మ్యాత్ = గొప్పతనమువలన, భ్రాతుః = సోదరునియొక్క, చరిత్రశఙ్కయా = చరితమును గూర్చి శంకతో, ప్రష్టుమ్ = అడుగుటకు, సముపచక్రమే = ప్రారంభించెను.

తా. భరతుడు ఆ మాటలు విని, తన వంశము ఔన్నత్యము తెలిసినవాడగుటచే, రాము డేమైన అధర్మకార్యము చేయుటచే దేశమునుండి వెడలకొట్టబడినాడా అని శంకించుచు, మరల ప్రశ్నించెను. 43

మూ. కచ్చిన్న బ్రాహ్మణధనం హృతం రామేణ కస్య చిత్.
కచ్చిన్నాఢ్యో దరిద్రో వా తేనాపాపో విహింసితః. 44

ప్ర. అ. రామేణ = రామునిచేత, కస్యచిత్ = ఒకానొక, బ్రాహ్మణ ధనమ్ = బ్రాహ్మణుని ధనము, న హృతం కచ్చిత్ = హరింపబడలేదు కదా: తేన = ఆతనిచేత, ఆఢ్యః = ధనవంతుడు కాని, దరిద్రో వా = దరిద్రుడు కాని, అయిన, అపాపః = పాపము చేయనివాడు, న విహింసితః కచ్చిత్ = హింసింపబడలేదు కదా !

తా. రాముడు ఎవ్వ డైన బ్రాహ్మణుని ధనమును అపహరించలేదుకదా: అపరాధ మేదియు లేకుండగ, ఆతడు ఏ ధనవంతు నైనను, దరిద్రు నైనను హింసించలేదు కద ! 44

మూ. కచ్చిన్న పరదారాన్వా రాజపుత్రోఽభిమన్యతే.
కస్మాత్స దణ్డకారణ్యే భ్రూణహేవ వివాసితః. 45

ప్ర. అ. రాజపుత్రః = ఆ రాజకుమారుడు, పరదారాన్ = పరకాంతలను, నాభిమన్యతే వా కచ్చిత్ = కోరుట లేదు కద ; సః = అతడు, భ్రూణహా = గర్భస్థశిశువును చంపిన పాపాత్ముడు వలె, దణ్డకారణ్యే = దండకారణ్యమునందు, కస్మాత్ = ఎందువలన, వివాసితః = వెడలకొట్టబడినాడు ?

తా. రాజకుమారు డైన రాముడు పరభార్యలపై అభిలాష చూపలేదు కద: భ్రూణహత్యాపాపము చేసినవానిని వలె ఆతనిని దండకారణ్యమునకు ఎందువలన పంపివేసినారు ? 45

మూ. అథాస్య చపలా మాతా తత్స్వకర్మ యథాతథమ్,
తేనైవ స్త్రీస్వభావేన వ్యాహర్తుముపచక్రమే. 46

ప్ర. అ. అథ = అటుపిమ్మట, చపలా = చపలురా లైన, అస్య మాతా = ఈతని తల్లి, తేన = ఆ పూర్వము చూపబడిన, స్త్రీస్వభావేనైవ = స్త్రీస్వభావము చేతనే, తత్ = ఆ, స్వకర్మ = తన పనిని, యథాతథమ్ = జరిగినది జరిగి నట్లు, వ్యాహర్తుమ్ = చెప్పుటకు, ఉపచక్రమే = ప్రారంభించెను.

తా. పిమ్మట చపలస్వభావురా లైన ఆతని తల్లి, తాను వెనుక చూపిన స్త్రీస్వభావమునే పురస్కరించుకొని తాను చేసిన పనిని గూర్చి, జరిగినది జరిగి నట్లు చెప్పుటకు ప్రారంభించెను. 46

మూ. ఏవముక్తా తు కైకేయీ భరతేన మహాత్మనా,
ఉవాచ వచనం హృష్టా మూఢా పణ్డితమానినీ. 47

ప్ర. అ. మహాత్మనా = మహాత్ము డైన, భరతేన = భరతునిచేత, ఏవమ్ = ఇట్లు, ఉక్తా = పలకబడిన, మూఢా = మూఢురాలూ, పణ్డితమానినీ = బుద్ధిమంతు రాల నని తలచునదీ అయిన, కైకేయీ = కైకేయి, హృష్టా = సంతోషించినదై, వచనమ్ = వాక్యమును, ఉవాచ = పలికినది.

తా. మూఢురాలూ, బుద్ధిమంతురాల ననే గర్వము కలదీ అయిన కైకేయి, మహాత్ము డైన భరతుని మాటలు విని, సంతోషించుచు ఇట్లు పలికెను.

మూ. న బ్రాహ్మణ ధనం కించిద్ధృతం రామేణ కస్య చిత్.
కశ్చిన్నాధ్యో దరిద్రో వా తేనాపాపో విహింసితః. 48
న రామః పరదారాంశ్చ చక్షుర్భ్యామపి పశ్యతి.

ప్ర. అ. రామేణ = రామునిచేత, కస్య చిత్ = ఏ ఒక్క, బ్రాహ్మణ ధనమ్ = బ్రాహ్మణుని ధనము, కిం చిత్ = కొంచెమును, న హృతమ్ = హరింప బడలేదు. తేన = వానిచేత, ఆధ్యః = ధనవంతుడు గాని, దరిద్రో వా = దరిద్రుడు గాని, అపాపః = పాపము లేని వాడు, కశ్చిత్ = ఎవ్వడును, న విహింసితః = హింసింపబడలేదు. రామః = రాముడు, పరదారాన్ = పరభార్యలను, చక్షుర్భ్యామ్ = నేత్రములతో, న పశ్యత్యపి = చూడ నైన చూడడు.

తా. రాముడు ఏ బ్రాహ్మణుని ధనమును కూడ, కొంచె మైనను హరించ లేదు. ఆతడు పాపము చేయని ధనికుని గాని, దరిద్రుని గాని ఎవ్వానిని హింసించ లేదు. రాముడు పరభార్యలను కంటితో చూడను కూడ చూడడు. 48

మూ, మయా తు పుత్ర శ్రుత్వైవ రామస్యైవాభిషేచనమ్, 49
యాచితస్తే పితా రాజ్యం రామస్య చ వివాసనమ్.

ప్ర. అ. పుత్ర = కుమారా ! మయా తు = నాచేతనైతే, రామస్యైవ = రామునియొక్కయే, అభిషేచనమ్ = అభిషేకమును, శ్రుత్వైవ = వినగానే, పితా = నీ తండ్రి, తే = నీకు, రాజ్యమ్ = రాజ్యమును, రామస్య = రాముని యొక్క, వివాసనం చ = వనమునకు పంపివేయుటను, యాచితః = కోరబడినాడు.

తా. కుమారా ! రామునకు అభిషేకము జరుగ నున్న దని వినగానే నేను, నీ తండ్రిని, నీకు రాజ్యము ఇమ్మనీ, రాముని అరణ్యమునకు పంపివేయ మనీ కోరినాను. 49

మూ. స స్వవృత్తిం సమాస్థాయ పితా తే తత్తథాకరోత్. 50
రామశ్చ సహసౌమిత్రిః ప్రేషితః సహ సీతయా.

ప్ర. అ. తే పితా = నీ తండ్రి యైన, సః = ఆ దశరథమహారాజు, స్వవృత్తిమ్ = తన నియమమును, సమాస్థాయ = అవలంబించి, తత్ = దానిని, తథా = అట్లు, అకరోత్ = చేసెను. సహసౌమిత్రిః = లక్ష్మణునితో కూడిన,

రామశ్చ = రాముడుకూడ, సీతయా సహ = సీతతో కూడ, ప్రేషితః = పంప బడినాడు.

తా. నీ తండ్రి తన నియమమును పాటించుచు అది ఆ విధముగానే చేసెను. సీతాలక్ష్మణసమేతు డైన రాముని అరణ్యమునకు పంపివేసెను. 50

మూ. తమపశ్యన్ ప్రియం పుత్రం మహీపాలో మహాయశాః, 51
పుత్రశోకపరిద్యూనః పఞ్చత్వముపపేదివాన్.

ప్ర. అ. మహాయశాః = గొప్ప కీర్తి గల, మహీపాలః = రాజు, తమ్ = ఆ, ప్రియం పుత్రమ్ = ప్రియపుత్రు డైన రాముని, అపశ్యన్ = చూడనివా డై, పుత్రశోకపరిద్యూనః = పుత్రశోకముచేత పరితపించుచు, పఞ్చత్వమ్ = మరణమును, ఉపపేదివాన్ = పొందినాడు.

తా. మహాకీర్తిశాలి యైన మహారాజు తన ప్రియపుత్రు డైన రాముడు కనబడకపోవుటచే, పుత్రశోకముతో బాధపడుచు మరణించెను. 51

మూ. త్వయా త్విదానీం ధర్మజ్ఞ రాజత్వమవలమ్బ్యతామ్, 52
త్వత్కృతే హి మయా సర్వమిదమేవంవిధం కృతమ్.

ప్ర. అ. ధర్మజ్ఞ = ధర్మముల నెరిగినవాడా ! ఇదానీమ్ = ఇప్పుడు, త్వయా = నీచేత, రాజత్వమ్ = రాజత్వము, అవలమ్బ్యతామ్ = గ్రహింపబడు గాక; మయా = నాచేత, త్వత్కృతే = నీకొరకై, ఏవంవిధమ్ = ఈ విధముగా, ఇదం సర్వమ్ = ఇది అంతయు, కృతం హి = చేయబడినది కదా.

తా. ధర్మముల నెరిగిన భరతుడా ! ఇపుడు నీవు రాజత్వమును స్వీకరింపుము. ఈ విధముగా నేను నీకోసమే ఇది అంతా చేసినాను. 52

మూ. మా శోకం మా చ సంతాపం ధైర్యమాశ్రయ పుత్రక.
త్వదధీనా హి నగరీ రాజ్యం చైతదనామయమ్. 53

ప్ర. అ. పుత్రక = కుమారా ! శోకమ్ = శోకమును, మా ఆశ్రయ = ఆశ్రయించకుము. సంతాపం చ = సంతాపమును కూడ, మా = ఆశ్రయించకుము. ధైర్యమ్ = ధైర్యమును, ఆశ్రయ = ఆశ్రయించుము. నగరీ = ఈ నగ

రము, త్వదధీనా = నీ అధీన మైనది. ఆనామయమ్ = (దాయాదాదులవలన) ఎట్టి బాధలు లేని, ఏతత్ = ఈ, రాజ్యం చ = రాజ్యమూ, నీ అధీన మైనది కదా.

తా. కుమారా : శోకమును సంతాపమును విడచి ధైర్యము అవలంబించుము. ఈ నగరమూ, శత్రుబాధాదులు లేని ఈ రాజ్యమూ కూడ నీకు అధీనములై ఉన్నవి. 53

మూ. తత్పుత్ర శీఘ్రం విధినా విధిజ్ఞై
ర్వసిష్ఠముఖ్యైః సహితో ద్విజేన్ద్రైః,
సంకాల్య రాజాన మదీనసత్త్వ
మాత్మానమూర్వ్యామభిషేచయస్వ. 54

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ద్విసప్తతితమః సర్గః

ప్ర. అ. తత్ = ఆ కారణమువలన, పుత్ర = కుమారా ! విధిజ్ఞైః = శాస్త్రవిధానమును ఎరిగిన, వసిష్ఠముఖ్యైః = వసిష్ఠుడు మొదలైన, ద్విజేన్ద్రైః = బ్రాహ్మణశ్రేష్ఠులతో, సహితః = కూడినవాడ వై, రాజానమ్ = రాజును, విధినా = శాస్త్రవిధానముచే, శీఘ్రమ్ = శీఘ్రముగా, సంకాల్య = సంస్కరించి, అదీన సత్త్వమ్ = దైన్యము లేని బుద్ధి గల, ఆత్మానమ్ = తనను, ఉర్వ్యామ్ = భూమి యందు, అభిషేచయస్వ = అభిషిక్తుని చేసికొనుము.

తా. కుమారా ! ఆ కారణముచే, శాస్త్రవిధానము తెలిసిన వసిష్ఠుడు మొదలగు బ్రాహ్మణశ్రేష్ఠులతో కలిసి, శీఘ్రముగా రాజునకు యథావిధిగా సంస్కారము చేసి, నీమనస్సులో ఏ దైన్యము లేనివాడవై, రాజ్యాభిషిక్తుడవు అగుము. 54

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో డెబ్బదిరెండవ సర్గ సమాప్తము.

అథ త్రిసప్తతితమః సర్గః

[భరతుడు కైకను చీకొట్టుట. ఆమెపై తీవ్రంగా కోపించుట].

మూ. శ్రుత్వా తు పితరం వృత్తం భ్రాతరౌ చ వివాసితౌ,
భరతో దుఃఖసన్తప్త ఇదం వచనమబ్రవీత్. 1

ప్ర. అ. భరతః = భరతుడు, పితరమ్ = తండ్రిని, వృత్తమ్ = చని పోయినవానినిగాను, భ్రాతరౌ = సోదరు లిద్దరినీ, వివాసితౌ = వెడలకొట్టబడిన వారినిగానూ, శ్రుత్వా తు = విని, దుఃఖసంతప్తః = దుఃఖముచేత తపింపచేయ బడినవాడై, ఇదమ్ = ఈ, వచనమ్ = వచనమును, అబ్రవీత్ = పలికెను.

తా. భరతుడు తండ్రి మరణించి నట్లును, సోదరు లిద్దరినీ దేశమునుండి వెడలగొట్టి నట్లును విని, దుఃఖపీడితు డై ఇట్లు పలికెను. 1

మూ. కిం ను కార్యం హతస్యేహ మమ రాజ్యేన శోచతః,
విహీనస్యాథ పిత్రా చ భ్రాత్రా పితృసమేన చ. 2

ప్ర. అ. పిత్రా చ = తండ్రితోను, అథ = మరియు, పితృసమేన = తండ్రితో సమాను డైన, భ్రాత్రా చ = సోదరునితోను, విహీనస్య = హీనుడను, శోచతః = దుఃఖించుచున్నవాడను, హతస్య = కష్టముపాలైన, మమ = నాకు, ఇహ = ఇప్పుడు, రాజ్యేన = రాజ్యముతో, కిం ను కార్యమ్ = ఏమి పని ?

తా. తండ్రి మరణించి, తండ్రితో సమాను డైన సోదరుడు ప్రవాసమునకు పోయి దుఃఖించుచు కష్టముల పాలై ఉన్న నాకు ఇప్పుడీ రాజ్య మెందుకుఁ

మూ. దుఃఖే మే దుఃఖమకరోర్వ్యాం క్షారమివాదధాఃఁ,
రాజానం ప్రేతభావస్థం కృత్వా రామం చ తాపసమ్. 3

ప్ర. అ. రాజానమ్ = రాజును, ప్రేతభావస్థమ్ = మరణించినవానినిగాను, రామం చ = రాముని, తాపసమ్ = మునిని గాను, కృత్వా = చేసి, మే = నాకు, దుఃఖే = ఒక దుఃఖమునందు, దుఃఖమ్ = మరి యొక దుఃఖమును, అకరోః = చేసితివి. వ్రణే = పుండునందు, క్షారమ్ = ఉప్పును, అదధాః ఇవ = ఉంచి నట్లు చేసితివి.

తా. రాజు మరణించు నట్లు, రాముడు తాపసు డగు నట్లును చేసి, నీవు, పుండుపై ఉప్పు చల్లి నట్లు, ఒక దుఃఖములో మరొక దుఃఖము కలిగించినావు.

మూ. కులస్య త్వమభావాయ కాళరాత్రిరివాగతా,
అఙ్గారముపగుహ్య స్మ పితా మే నావబుద్ధవాన్. 4

ప్ర. అ. త్వమ్ = నీవు, కులస్య = కులముయొక్క, అభావాయ = నాశము కొరకు, కాలరాత్రి రివ = కాలరాత్రి వలె, ఆగతా = వచ్చినావు. మే పితా = నా తండ్రి, అఙ్గారమ్ = నిప్పును, ఉపగుహ్య = కౌగలించుకొని, నావబుద్ధవాన్ = తెలుసుకొనలేక పోయినాడు.

తా. నీవు ఈ కులమును నశింపచేయుటకు కాలరాత్రి వలె దాపురించి నావు. నా తండ్రి కొరవిని కౌగలించుకొని తెలుసుకొనలేక పోయినాడు. 4

మూ. మృత్యుమాపాదితో రాజా త్వయా మే పాపదర్శిని,
సుఖం పరిహృతం మోహాత్కులేఽస్మిన్ కులపాంసని. 5

ప్ర. అ. పాపదర్శిని = పాపపు ఆలోచన కలదానా ! త్వయా = నీచేత, మే పితా = నా తండ్రి, మృత్యుమ్ = మృత్యువును, ఆపాదితః = పొందించ బడినాడు. కులపాంసని = కులమును అపవిత్రము చేసినదానా ! మోహాత్ = అజ్ఞానమువలన, అస్మిన్ కులే = ఈ కులమునందు, సుఖమ్ = సుఖము, పరిహృతమ్ = తొలగింపబడినది.

తా. ఓ ! పాపపు టాలోచన కలదానా ! నీవే తండ్రిని చంపినావు. కులమును అపవిత్రము చేసినదానా ! అజ్ఞానముచే నీవు ఈ కులములో సుఖము లేకుండా చేసినావు. 5

మూ. త్వాం ప్రాప్య హి పితా మేఽద్య సత్యసన్ధో మహాయశాః,
తీవ్రదుఃఖాభిసంతప్తో వృత్తో దశరథో నృపః. 6

ప్ర. అ. మే = నాయొక్క. పితా = తండ్రి, సత్యసన్ధః = సత్య మైన ప్రతిజ్ఞకలవాడూ, మహాయశాః = గొప్పకీర్తి కలవాడూ, నృపః = రాజూ అయిన, దశరథః = దశరథుడు, అద్య = ఇప్పుడు, త్వామ్ = నిన్ను, ప్రాప్య = పొంది, తీవ్రదుఃఖాభిసంతప్తః = తీవ్ర మైన దుఃఖముచేత తపింపచేయబడినవా డై, వృత్తః = మరణించినాడు.

తా. సత్యసంధుడు, మహాకీర్తిశాలీ అయిన నా తండ్రి దశరథమహారాజు, ఇప్పుడు నీ మూలమున తీవ్ర మైన దుఃఖముచే పీడితు డై మరణించినాడు. 6

మూ. వినాశితో మహారాజః పితా మే ధర్మవత్సలః,
కస్మాత్ప్రవ్రాజితో రామః కస్మాదేవ వనం గతః. 7

ప్ర. అ. ధర్మవత్సలః = ధర్మమునందు ఆసక్తి గల, మహారాజః = మహారాజైన, మే పితా = నా తండ్రి, కస్మాత్ = ఎందువలన, వినాశితః = చంపబడినాడు? రామః = రాముడు, కస్మాత్ = ఏ కారణమువలన, ప్రవ్రాజితః = వెడలగొట్టబడినవా డై, వనమ్ = వనమును గూర్చి, గతః = వెళ్ళినాడు?

తా. ధర్మశ్రద్ధ గల నా తండ్రి దశరథమహారాజును ఎందుకు చంపినావు? రాముని దేశమునుండి వెడలగొట్టి అరణ్యమున కెందుకు పంపినావు?

మూ. కౌసల్యా చ సుమిత్రా చ పుత్రశోకాభిపీడితే,
దుష్కరం యది జీవేతాం ప్రాప్య త్వాం జననీం మమ.

ప్ర. అ. పుత్రశోకాభిపీడితే = పుత్రశోకముచేత పీడించబడిన, కౌసల్యా చ = కౌసల్యయు, సుమిత్రా చ = సుమిత్రయు, మమ జననీమ్ = నా తల్లి వైన, త్వామ్ = నిన్ను, ప్రాప్య = పొంది, జీవేతాం యది = జీవింతురు అనునది, దుష్కరమ్ = చేయ శక్యము కాని పని.

తా. పుత్రశోకముతో బాధపడు చున్న కౌసల్యాసుమిత్రలు, నా తల్లి వైన నీ సహవాసమున జీవింపగల రనునది కల్ల. 8

మూ. నను త్వార్యోఽపి ధర్మాత్మా త్వయి వృత్తిమనుత్తమామ్
వర్తతే గురువృత్తిజ్ఞో యథా మాతరి వర్తతే. 9

ప్ర. అ. ధర్మాత్మా = ధర్మాత్ముడూ, గురువృత్తిజ్ఞః = గురువుల విషయమున ఎట్లు ప్రవర్తించవలెనో తెలిసినవాడూ అయిన, ఆర్యోఽపి = అన్నగారు కూడా, మాతరి = తల్లి విషయమున, యథా = ఎట్లు, వర్తతే = ప్రవర్తించుచున్నాడో అట్లే, త్వయి = నీ విషయమున, అనుత్తమామ్ = శ్రేష్ఠమైన, వృత్తిమ్ = ప్రవర్తనను, వర్తతే నను = అనుసరించుచున్నాడు కదా!

తా. ధర్మాత్ముడు, పెద్దల విషయమున ఎట్లు ప్రవర్తించవలెనో తెలిసినవాడూ అయిన, నా అన్నగారైన రాముడు, నీ విషయమునందు కూడా, తన తల్లి విషయమున ఎట్లు ప్రవర్తించునో అట్లే ప్రవర్తించెడివాడు కదా! 9

మూ. తథా జ్యేష్ఠా హి మే మాతా కౌసల్యా దీర్ఘదర్శినీ,
త్వయి ధర్మం సమాస్థాయ భగిన్యామివ వర్తతే. 10

ప్ర. అ. తథా = అట్లే, మే = నాయొక్క, జ్యేష్ఠా = పెద్ద, మాతా = తల్లీ, దీర్ఘదర్శినీ = దూరదృష్టి కలదీ అయిన, కౌసల్యా = కౌసల్య, ధర్మమ్ = ధర్మమును, సమాస్థాయ = ఆవలంబించి, త్వయి = నీ విషయమున, భగిన్యామివ = సోదరియందు వలె, వర్తతే హి = ప్రవర్తించుచున్నది కదా!

తా. అట్లే, దూరదృష్టి గల మా పెదతల్లి కౌసల్య కూడ, ధర్మమును అనుసరించుచు, నీ విషయమున సోదరి విషయమున ప్రవర్తించుచున్నట్లు ప్రవర్తించుచున్నది కదా! 10

మూ. తస్యాః పుత్రం కృతాత్మానం చీరవల్కలవాససమ్,
ప్రస్థాప్య వనవాసాయ కథం పాపే న శోచసి. 11

ప్ర. అ. పాపే = పాపాత్మురాలా! కృతాత్మానమ్ = చేయబడిన సద్బుద్ధి గలవాడైన, తస్యాః = అట్టి కౌసల్యయొక్క, పుత్రమ్ = పుత్రుడైన రాముని, చీరవల్కలవాసనమ్ = నార చీరలు వస్త్రములుగా కలవానినిగా, వనవాసాయ = వనవాసమునకు, ప్రస్థాప్య = పంపి, కథమ్ = ఎట్లు, న శోచసి = విచారించకున్నావు!

తా. పాపాత్మురాలా! అట్టి కౌసల్య యొక్క బుద్ధిశాలియైన కుమారుని నారచీరలు కట్టింపచేసి, వనవాసమునకు పంపిన తరువాత కూడా నీకు విచారము కలుగుట లేదా! 11

మూ. అపాపదర్శనం శూరం కృతాత్మానం యశస్వినమ్,
ప్రవ్రాజ్య చీరవసనం కిం ను పశ్యసి కారణమ్. 12

ప్ర. అ. అపాపదర్శనమ్ = పుణ్య మైన దర్శనము కలవాడూ, శూరమ్ = శూరుడూ, కృతాత్మానమ్ = నిగ్రహించుకొనబడిన బుద్ధి కలవాడూ, యశస్వినమ్ = కీర్తి కలవాడూ అయిన ఆ రాముని, చీరవసనమ్ = నారచీరలు వస్త్రములుగా కలవానినిగా, ప్రవ్రాజ్య = ప్రవాసమునకు పంపి, కిం ను = ఏమి, కారణమ్ = కారణమును, పశ్యసి = చూచుచున్నావు?

తా. పుణ్యప్రద మైన దర్శనము కలవాడూ (చూచినవారికి పుణ్యము కలిగించువాడూ), శూరుడూ, మనోనిగ్రహవంతుడూ, కీర్తిశాలీ అయిన రాముని చీరలు ధరింపచేసి అరణ్యమునకు పంపితివి కదా! దీనికి ఏమి కారణము చెప్పెదవు? 12

మూ. లుబ్ధాయా విదితో మన్యే న తేఽహం రాఘవం ప్రతి,
తథాహ్యనర్థో రాజ్యార్థం త్వయాఽఽనీతో మహానయమ్.

ప్ర. అ. లుబ్ధాయాః = లుబ్ధురాల వైన, తే = నీకు, అహమ్ = నేను, రాఘవం ప్రతి = రాముని గూర్చి, న విదితః = తెలియబడలేదు అని, మన్యే = తలచుచున్నాను. తథాహి = అది యుక్తము కదా! త్వయా = నీచేత, రాజ్యార్థమ్ = రాజ్యముకొరకై, అయమ్ = ఈ, మహాన్ = గొప్ప, అనర్థః = అనర్థము, ఆనీతః = తీసికొని రాబడినది.

తా. లుబ్ధురాల వైన నీకు రాముని విషయమున నా కున్న భక్తినిగూర్చి తెలియదని భావించెదను. అందువలననే రాజ్యముకొరకై నీవు అనర్థము తెచ్చి పెట్టినావు. 13

మూ. అహం హి పురుషవ్యాఘ్రావపశ్యన్ రామలక్ష్మణౌ,
కేన శక్తిప్రభావేణ రాజ్యం రక్షితుముత్సహే. 14

ప్ర. అ. అహమ్ = నేను, పురుషవ్యాఘ్రౌ = పురుషశ్రేష్ఠులైన, రామలక్ష్మణౌ = రామలక్ష్మణులను, అపశ్యన్ = చూడనివాడనై, కేన = ఏ, శక్తి

ప్రభావేణ = శక్తియొక్క ప్రభావముచేత, రాజ్యమ్ = రాజ్యమును, రక్షితుమ్ = రక్షించుటకు, ఉత్సహే = సమర్థుడ నగుదును.

తా. పురుషశ్రేష్ఠు లైన రామలక్ష్మణులు దగ్గర లేని నేను, ఈ రాజ్యమును ఏ శక్తితో పాలించుటకు సమర్థుడ నగుదునుఁ 14

మూ. తం హి నిత్యం మహారాజో బలవన్తం మహాబలఃఁ,
ఉపాశ్రితోఽభూద్ధర్మాత్మా మేరుర్మేరువనం యథా. 15

ప్ర. అ. మహాబలఃఁ = గొప్ప బలము గలవాడూ, ధర్మాత్మా = ధర్మాత్ముడూ అయిన, మహారాజఃఁ = మహారాజు, నిత్యమ్ = ఎల్లప్పుడును, బలవన్తమ్ = బలవంతు డైన, తమ్ = ఆ రాముని, మేరుఃఁ = మేరు పర్వతము, మేరువనం యథా = మేరుపర్వతము చుట్టూ ఉన్న అరణ్యమును వలె, ఉపాశ్రితఃఁ = ఆశ్రయించినవాడు, అభూత్ హి = అయి ఉండెను కదాఁ

తా. మేరుపర్వతము తన రక్షణముకొరకై తన చుట్టు ఉన్న వనమును ఆశ్రయించి నట్లు, మహాబలశాలీ, ధర్మాత్ముడూ అయిన దశరథమహారాజు, ఎల్లప్పుడు మహాబలశాలి యైన ఆ రాముని ఆశ్రయించి ఉండెడివాడు కదాఁ 15

మూ. సోఽహం కథమిమం భారం మహాధుర్యసముద్ధృతమ్,
దమ్యో ధురమివాసాద్య వహేయం కేన చౌజసా. 16

ప్ర. అ. సఃఁ అహమ్ = అట్టి నేను, ఇమం భారమ్ = ఈ భారమును, ఆసాద్య = పొంది, మహాధుర్యసముద్ధృతమ్ = కాడికి కట్టుటకు తగిన మహావృషభముచే ఎత్తబడిన, ధురమ్ = భారమును, దమ్యఃఁ ఇవ = కాడి మోయుటకు శిక్షణ ఇవ్వ తగిన ఎద్దు వలె, కేన = ఏ, ఓజసా = తేజస్సుతో, వహేయమ్ = మోయుదునుఁ

తా. కాడికి కట్ట దగిన పెద్ద వృషభము మోయు కాడిని ఇంకను ఆ పని నేర్పవలసి ఉన్న చిన్న ఎద్దు వలె, నేను ఏ బలముచే ఈ రాజ్యభారమును మోయగలనుఁ 16

మూ. అథవా మే భవేచ్ఛక్తిర్యోగైర్బుద్ధిబలేన వా,
సకామాం న కరిష్యామి త్వామహం పుత్రగర్ధినీమ్. 17

ప్ర. అ. అథవా = లేదా, యోగైః = సామదానాద్యుపాయములచేత గాని, బుద్ధిబలేన వా = బుద్ధిబలముచేత గాని, మే = నాకు, శక్తిః = శక్తి, భవేత్ = కలుగవచ్చును. అహమ్ = నేను, పుత్రగర్ధినిమ్ = పుత్రునిపై ప్రేమ గల, త్వామ్ = నిన్ను, సకామామ్ = నిండిన కోరిక కలదానినిగా, న కరిష్యామి = చేయను.

తా. అథవా, సామదానాద్యుపాయములను ప్రయోగించుటచేతను, బుద్ధి బలముచేతను, నా కీ భారమును మోయు శక్తి కలుగవచ్చునేమో. అయినను, పుత్రునిపై మితి మీరిన ప్రేమ గల నీ కోరికను మాత్రము తీర్చను. 17

మూ. న మే వికాఙ్క్షా జాయేత త్యక్తుం త్వాం పాపనిశ్చయామ్,
యది రామస్య నావేక్షా త్వయి స్యాన్మాతృవత్సదా. 18

ప్ర అ. త్వయి = నీయందు, రామస్య = రామునకు, సదా = ఎల్లప్పుడును, మాతృవత్ = తల్లియందు వలె, అవేక్షా = దృష్టి, న స్యాద్యది = లేకున్నచో, పాపనిశ్చయామ్ = పాపనిశ్చయము గల, త్వామ్ = నిన్ను, త్యక్తుమ్ = విడచుటకు, మే = నాకు, వికాఙ్క్షా = కోరిక లేకపోవుట, న జాయేత = కలుగదు.

తా. రాముడు సర్వదా నిన్ను తన తల్లి వలె చూచుకొనుచుండెడివాడు. అందుచేతనే పాపబుద్ధి కలదాన వైనను నిన్ను విడచుటకు మనసు రాకున్నది.

మూ. ఉత్పన్నా తు కథం బుద్ధిస్త్వేయం పాపదర్శిని,
సాధుచారిత్రవిభ్రష్టే పూర్వేషాం నో విగర్హితా. 19

ప్ర. అ. పాపదర్శిని = పాప మైన దృష్టి కలదానా, సాధుచరిత్రవిభ్రష్టే మంచి నడవడికనుండి జారిపోయినదానా! నః = మాయొక్క, పూర్వేషామ్ = పూర్వికులకు (చేత), విగర్హితా = నిందిత మైన, ఇయం బుద్ధిః = ఈ బుద్ధి, తవ = నీకు, కథమ్ = ఎట్లు, ఉత్పన్నా = పుట్టినది.

తా. ఓ పాపాలోచనపరురాలా! సచ్చరిత్రను విడచినదానా! మా పూర్వులందరూ నిందించు ఇట్టి బుద్ధి నీ కెట్లు కలిగినది? 19

మూ. అస్మిన్ కులే హి సర్వేషాం జ్యేష్ఠో రాజ్యేఽభిషిచ్యతే,
అపరే భ్రాతరస్తస్మిన్ ప్రవర్తన్తే సమాహితాః. 20

ప్ర. అ. అస్మిన్ కులే = ఈ కులమునందు, సర్వేషామ్ = అందరిలోనూ, జ్యేష్ఠః = జ్యేష్ఠు డైనవాడు, రాజ్యే = రాజ్యమునందు, అభిషిచ్యతే హి = అభిషేకింపబడును కదా. అపరే = మిగిలిన, భ్రాతరః = సోదరులు, తస్మిన్ = జ్యేష్ఠునియందు, సమాహితాః = ఆదరము కలవారై, ప్రవర్తన్తే = ప్రవర్తింతురు.

తా. పుత్రు లందరిలోను జ్యేష్ఠు డైనవాడు రాజ్యాభిషిక్తుడు కాగా మిగిలిన సోదరు లందరు అతనిపై మంచి భక్తితో ప్రవర్తించుచుందురు అనునది ఈ వంశములోని ఆచారము కదా! 20

మూ. న హి మన్యే నృశంసే త్వం రాజధర్మమవేక్షసే,
గతిం వా న విజానాసి రాజవృత్తస్య శాశ్వతీమ్. 21

ప్ర. అ. నృశంసే = క్రూరురాలా! త్వమ్ = నీవు, రాజధర్మమ్ = రాజధర్మమును, న అవేక్షసే = చూచుట లేదు. వా = లేదా, రాజవృత్తస్య = రాజధర్మముయొక్క, శాశ్వతీమ్ = శాశ్వత మైన, గతిమ్ = పద్ధతిని, న విజానాసి = ఎరుగవు; అని, మన్యే = తలచుచున్నాను.

తా. క్రూరురాలా! నీకు రాజధర్మముపై ఆదర మైన లేకపోవలె, లేదా నీకు శాశ్వత మైన రాజధర్మపద్ధతి తెలియకపోవలె అని అనుకొనుచున్నాను.

మూ. సతతం రాజవృత్తే హి జ్యేష్ఠో రాజ్యేఽభిషిచ్యతే,
రాజ్ఞామేతత్సమం తత్స్యాదిక్ష్వాకూణాం విశేషతః. 22

ప్ర. అ. రాజవృత్తే = రాజధర్మమునందు, సతతమ్ = ఎల్లప్పుడును, జ్యేష్ఠః = జ్యేష్ఠపుత్రుడు, రాజ్యే = రాజ్యమునందు, అభిషిచ్యతే = అభిషేకింపబడును. ఏతత్ = ఇది, రాజ్ఞామ్ = అందరు రాజులకును, సమమ్ = సమానమే. తత్ = అది, ఇక్ష్వాకూణామ్ = ఇక్ష్వాకురాజులకు, విశేషతః = విశేషించి, స్యాత్ = అగును.

తా. రాజధర్మానుసారము జ్యేష్ఠుడే ఎల్లప్పుడును, రాజ్యమునందు అభిషిక్తు డగును. ఈ నియమము రాజు లందరికిని సమానమే. విశేషించి, ఇది ఇక్ష్వాకువంశీయులకు ప్రధాన మైన ధర్మము. 22

మూ. తేషాం ధర్మైకరక్షాణాం కులచారిత్రయోగినామ్,
అత్ర చారిత్రశౌణ్డీర్యం త్వాం ప్రాప్య వినివర్తితమ్. 23

ప్ర. అ. ధర్మైకరక్షాణామ్=ధర్మమే ప్రధానరక్షగా కలవారూ, కులచారిత్ర యోగినామ్ = మంచి కులమునకు తగిన చరిత్రతో కూడినవారూ అయిన, తేషామ్ = ఆ ఇక్ష్వాకువంశీయులయొక్క, చారిత్రశౌణ్డీర్యమ్ = సచ్చరిత్రను గూర్చిన గర్వము, అత్ర = ఈ విషయమునందు, త్వామ్=నిన్ను, ప్రాప్య= పొంది, వినివర్తితమ్=మరల్చబడినది.

తా. ఇక్ష్వాకువంశీయులకు ధర్మమే ప్రధానరక్ష. వారు మంచి కులము, దానికి తగిన సదాచారము కలవారు. సచ్చరిత్రవిషయమున వారికి గల గర్వము ఈనాడు నీవు నశింపచేసినావు. 23

మూ. తవాపి సుమహాభాగా జనేన్ద్రాః కులపూర్వగాః,
బుద్ధేర్మోహః కథమయం సంభూతస్త్వయి గర్హితః. 24

ప్ర. అ. తవ = నీయొక్క. కులపూర్వగాః = కులములో పూర్వము నందుండే, జనేన్ద్రాః అపి=రాజులు కూడా, సుమహాభాగాః=చాల గొప్పవారే. గర్హితః=నింద్య మైన, అయమ్=ఈ, బుద్ధేః=బుద్ధియొక్క, మోహః=మోహము, త్వయి=నీయందు, కథమ్=ఎట్లు, సంభూతః=పుట్టినది.

తా. నీ వంశములో పూర్వపురుష లైన మహారాజు లందరు కూడ మహాను భావులే కదా! నిందింపదగిన ఈ బుద్ధిమోహము నీ కెట్లు కలిగినది! 24

మూ. న తు కామం కరిష్యామి తవాఽహం పాపనిశ్చయే,
త్వయా వ్యసనమారబ్ధం జీవితాన్తకరం మమ. 25

ప్ర. అ. పాపనిశ్చయే=పాప మైన నిశ్చయము కలదానా! అహం తు= నేనైతే, తవ=నీయొక్క, కామమ్=కోరిన పనిని, న కరిష్యామి=చేయను. త్వయా=నీచేత, మమ=నాయొక్క, జీవితాన్తకరమ్=జీవితమునకు అంతమును కలిగించు, వ్యసనమ్ = దుఃఖకర మైన కార్యము, ఆరబ్ధమ్ = ప్రారంభింప బడినది.

తా. పాపనిశ్చయము కలదానా! నేను మాత్రము నీవు కోరిన పని చేయను. నీవు నా ప్రాణములకే ముప్పు వాటిల్లు చెడ్డ పని ప్రారంభించినావు.

మూ. ఏష త్విదానీమేవాహమప్రియార్థం తవానఘమ్,
నివర్తయిష్యామి వనాద్భ్రాతరం స్వజనప్రియమ్. 26

ప్ర. అ. ఏషః అహం తు=ఈ నే నైతే, ఇదానీమ్=ఇప్పుడే, తవ=నీ యొక్క, అప్రియార్థమ్=అప్రియముకొరకై, అనఘమ్=దోషములు లేనివాడూ, స్వజనప్రియమ్=స్వజనులకు ప్రియుడూ అయిన, భ్రాతరమ్=సోదరుని, వనాత్=వనమునుండి, నివర్తయిష్యామి=మరల్చెదను.

తా. నే నిపుడు నీకు అప్రియము చేయ నిశ్చయించినాను. స్వజనులకు ఇష్టుడూ, దోషరహితుడూ అయిన సోదరుని వనమునుండి వెనుకకు తీసికొని వచ్చెదను. 26

మూ. నివర్తయిత్వా రామం చ తస్యాహం దీప్తతేజసః,
దాసభూతో భవిష్యామి సుస్థిరేణాన్తరాత్మనా. 27

ప్ర. అ. రామం= రాముని, నివర్తయిత్వా = మరల తీసికొని వచ్చి, సుస్థిరేణ=చాల స్థిర మైన, అన్తరాత్మనా=హృదయముతో, దీప్తతేజసః = ప్రకాశించుచున్న తేజస్సు గల, తస్య=అతనికి, దాసభూతః=దాసుడను, భవిష్యామి = కాగలను.

తా. రాముని మరల వెనుకకు తీసికొని వచ్చి, ప్రకాశించుచున్న తేజస్సు గల ఆతనికి సుస్థిర మైన మనస్సుతో దాస్యము చేసెదను. 27

మూ. ఇత్యేవముక్త్వా భరతో మహాత్మా
ప్రియేతరైర్వాక్యగణైస్తుదంస్తామ్,
శోకాతురశ్చాపి ననాద భూయః
సింహో యథా పర్వతగహ్వరస్థః. 28

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
త్రిసప్తతితమః సర్గః.

ప్ర. అ. మహాత్మా=మహాత్ము డైన, భరతః=భరతుడు, ఇత్యేవమ్ = ఇట్లు, ఉక్త్వా=పలికి, ప్రియేతరైః=అప్రియము లైన, వాక్యగణైః=వాక్య సముదాయములతో, తామ్=ఆమెను, తుదన్=పీడించుచు, శోకాతురః=శోకపీడితుడై, పర్వతగహ్వరస్థః=పర్వతగుహలో ఉన్న, సింహో యథా=సింహము వలె, భూయశ్చాపి=మరల, ననాద = ధ్వని చేసెను.

తా. మహాత్ము డైన భరతుడు ఈ విధముగ పలుకుచు, అప్రియము లైన మాటలచే ఆమెను పీడించుచు, శోకపీడితు డై పర్వతగుహలో ఉన్న సింహము వలె మరల బిగ్గరగా ఏడ్చెను. 28

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో డెబ్బదిమూడవ సర్గ సమాప్తము

అథ చతుఃసప్తతితమః సర్గః

[భరతుడు కైకను తీవ్రముగ నిందించుట.]

మూ. తాం తథా గర్హయిత్వా తు మాతరం భరతస్తదా,
రోషేణ మహతావిష్టః పునరేవాబ్రవీ ద్వచః. 1

ప్ర. అ. తదా = అప్పుడు, భరతః = భరతుడు, మాతరమ్ = తల్లి యైన, తామ్ = ఆమెను, తథా = అట్లు, గర్హయిత్వా = నిందించి, మహతా = గొప్ప, రోషేణ = రోషముతో, ఆవిష్టః = కూడినవాడై, పునరేవ = మరల, వచః = వాక్కును, అబ్రవీత్ = పలికెను.

తా. అప్పుడు భరతుడు తల్లిని ఆ విధముగా దూషించి, చాల కోపముతో కూడినవాడై మరల ఇట్లు పలికెను. 1

మూ. రాజ్యాద్భ్రంశస్వ కైకేయి నృశంసే దుష్టచారిణి,
పరిత్యక్తా చ ధర్మేణ మా మృతం రుదతీ భవ. 2

ప్ర. అ. నృశంసే = క్రూరురాలా, దుష్టచారిణి = చెడ్డగా ప్రవర్తించు దానా, కైకేయి = ఓ కైకేయీ, రాజ్యాత్ = రాజ్యమునుండి, భ్రంశస్వ = భ్రష్టు రాలవు అగుము. ధర్మేణ = ధర్మముచేత, పరిత్యక్తా = విడువబడిన నీవు, మృతమ్ = మరణించిన, మా = నన్ను గూర్చి, రుదతీ = ఏడ్చుచున్నదానవు, భవ = అగుము.

తా. క్రూరురాలా! దుష్ట మైన ప్రవృత్తి గలదానా! ఓ కైకేయీ! నీవు కోరిన రాజ్యము నీకు లభించకపోవుగాక! ధర్మవిహీనురాల వైన నీవు మరణించిన నన్ను గూర్చి ఏడ్చుచు కూర్చుండుము. 2

మూ. కిం ను తేఽదూషయద్రాజా రామో వా భృశధార్మికః,
యయోర్మృత్యుర్వివాసశ్చ త్వత్కృతే తుల్యమాగతౌ. 3

ప్ర. అ. యయోఃఎవ్వరికి, త్వత్కృతేసీ కొరకై, తుల్యమ్ఒక్క మారుగా, మృత్యుఃమరణము, వివాసశ్చప్రవాసమూ, ఆగతౌ వచ్చి నవో అట్టి, రాజారాజు కాని, భృశధార్మికఃమిక్కిలి ధార్మికు డైన, రామోవారాముడు గాని, తేనీకు, కిం నుఏమి, అదూషయత్దూషించెను.

తా. నీ మూలమున రాజునకు మరణము, రామునకు ప్రవాసము ఒక్క మారుగా సంప్రాప్తించినవి కదా! ఆ రాజుగాని పరమధార్మికు డైన రాముడు కాని నీ కేమి అపకారము చేసినాడు. 3

మూ. భ్రూణహత్యామసి ప్రాప్తా కులస్యాస్య వినాశనాత్,
కైకేయి నరకం గచ్ఛ మా చ భర్తుఃసలోకతామ్. 4

ప్ర. అ. అస్య కులస్యఈ కులముయొక్క, వినాశనాత్నశింప చేయుటవలన, భ్రూణహత్యామ్భ్రూణహత్యాదోషమును, ప్రాప్తా అసిపొందిన దాన వైతివి. కైకేయికైకేయీ, నరకమ్నరకమును గూర్చి, గచ్ఛవెళ్ళుము. భర్తుఃభర్తకు, సలోకతామ్సలోకత్వమును, మా చపొందకుము.

తా. కైకేయీ, ఈ కులమును నశింపచేసి, భ్రూణహత్యాపాపమును పొంది నావు. నీకు నరకమే ప్రాప్తించును గాని, భర్తతో సాలోక్యము (భర్త ఉన్న లోకములోనే ఆతనితో కలిసి నివసించుట) లభింపదు. 4

మూ. యత్త్వయా హీదృశం పాపం కృతం ఘోరేణ కర్మణా,
సర్వలోకప్రియం హిత్వా మమాప్యాపాదితం భయమ్. 5

ప్ర. అ. త్వయానీచేత, ఘోరేణఘోర మైన, కర్మణాకర్మ చేత, యత్ఏ కారణము పలన, ఈదృశమ్ఇట్టి, పాపమ్పాపము, కృతమ్చేయబడినదో అందువలన, సర్వలోకప్రియమ్సర్వలోకమునకు ప్రియమును, హిత్వావిడచి లేదా సర్వలోకములకు ప్రియు డైన రాముని దూరము చేసి, మమాపినాకు కూడ, భయమ్భయము, ఆపాదితమ్చేయబడినది.

తా. నీ వీ భయంకర మైన పని చేసి ఇట్టి పాపము సంపాదించితివి. ఈ విధముగ అందరికిని అప్రియమును చేయుటచే నీ కుమారుడ నైన నాకు కూడ భయము కలిగించినావు. 5

మూ. త్వత్కృతే మే పితా వృత్తో రామశ్చారణ్యమాశ్రితః,
అయశో జీవలోకే చ త్వయాహం ప్రతిపాదితః. 6

ప్ర. అ. త్వత్కృతే = నీ నిమిత్తమున, మే పితా = నా తండ్రి, వృత్తః = మరణించినాడు. రామశ్చ = రాముడు, అరణ్యమ్ = అరణ్యమును, ఆశ్రితః = ఆశ్రయించినాడు. త్వయా = నీచేత, అహమ్ = నేను, జీవలోకే = ఈ ప్రాణి లోకమునందు, అయశః చ = అపకీర్తిని కూడా, ప్రతిపాదితః = పొందింప బడితిని.

తా. నీ మూలమున నా తండ్రి మరణించినాడు. రాముడు అరణ్యమునకు వెళ్ళిపోయినాడు. నాకు కూడ నీవీ లోకమునందు గొప్ప అపకీర్తి తెచ్చి పెట్టినావు. 6

మూ. మాతృరూపే మమామిత్రే నృశంసే రాజ్యకాముకే,
న తేఽహమభిభాష్యోఽస్మి దుర్వృత్తే పతిఘాతిని. 7

ప్ర. అ. మమ = నాయొక్క, మాతృరూపే = మాతృరూపము గల, అమిత్రే = శత్రువా, నృశంసే = క్రూరురాలా, రాజ్యకాముకే = రాజ్యమునందు కోరిక గలదానా, దుర్వృత్తే = చెడ్డ నడవడిక కలదానా, పతిఘాతిని = భర్తను చంపినదానా, అహమ్ = నేను, తే = నీకు, అభిభాష్యః = పలకరించదగిన వాడను, నాస్మి = కాను.

తా. నీవు నాకు తల్లి అను పేరు పెట్టుకొన్న శత్రువు. క్రూరురాలవు. రాజ్యలోభము కలదానవు. చెడ్డగా ప్రవర్తించి భర్తను చంపినావు. నీవు నాతో మాటలాడతగినదానవు కావు. 7

మూ. కౌసల్యా చ సుమిత్రా చ యాశ్చాన్యా మమ మాతరః,
దుఃఖేన మహతావిష్టాస్త్వాం ప్రాప్య కులదూషణీమ్. 8

ప్ర. అ. కులదూషణీమ్ = కులమును అపవిత్రము చేసిన, త్వామ్ = నిన్ను, ప్రాప్య = పొంది, కౌసల్యా = కౌసల్యా, సుమిత్రా చ = సుమిత్రా, మమ = నాయొక్క, యాః = ఏ, అన్యాః = ఇతర లైన, మాతరః = తల్లులు గలరో వారూ, మహతా = గొప్ప, దుఃఖేన = దుఃఖముతో, ఆవిష్టాః = కూడినవారు అయినారు.

తా. కులమునకు చేటు తెచ్చిన నీ మూలమున, కౌసల్యకూ, సుమిత్రకూ, నా మిగిలిన తల్లులందరికీ కూడ గొప్ప కష్టము వచ్చిపడినది. 8

మూ. న త్వమశ్వపతేః కన్యా ధర్మరాజస్య ధీమతః,
రాక్షసీ తత్ర జాతాసి కులప్రధ్వంసినీ పితుః. 9
యత్త్వయా ధార్మికో రామో నిత్యం సత్యపరాయణః,
వనం ప్రస్థాపితో దుఃఖాత్పితా చ త్రిదివం గతః. 10

ప్ర. అ. యత్ = ఏ కారణమువలన, త్వయా = నీచేత, ధార్మికః = ధర్మతత్పరుడూ, నిత్యమ్=నిత్యమూ, సత్యపరాయణః=సత్యమునందు ఆసక్తి కలవాడూ అయిన, రామః = రాముడు, వనమ్=వనమును గూర్చి, ప్రస్థాపితః = పంపబడినాడో, పితా చ = నా తండ్రి కూడ, దుఃఖాత్ = దుఃఖమువలన, త్రిదివమ్=స్వర్గమును గూర్చి, గతః = వెళ్ళినాడో, అందువలన, త్వమ్ = నీవు, ధర్మరాజస్య = ధార్మికు డైన రాజూ, ధీమతః = బుద్ధిమంతుడూ అయిన, అశ్వపతేః = అశ్వపతియొక్క, కన్యా = కుమార్తెవు, న = కాదు. తత్ర= ఆ వంశమునందు, జాతా = పుట్టిన, పితుః = తండ్రియొక్క, కులప్రధ్వంసినీ= కులమును నశింపచేసే, రాక్షసీ=రాక్షసిగా. అసి = ఆయి ఉన్నావు.

తా. ధార్మికుడూ, సత్యపరాయణుడూ అయిన రాముని అరణ్యమునకు పంపివేసినావు. పుత్రశోకముతో నా తండ్రి స్వర్గస్థు డైనాడు. అందుచే, నీవు ధర్మాత్ముడూ, బుద్ధిశాలీ అయిన అశ్వపతి కుమార్తెవు కాదు. తండ్రి కులమును నశింపచేయుటకై ఆ వంశమునందు జనించిన రాక్షసివి. 9-10

మూ. యత్పాపానాసి తత్పాపం మయి పిత్రా వినా కృతే,
భ్రాతృభ్యాం చ పరిత్యక్తే సర్వలోకస్య చాప్రియే. 11

ప్ర. అ. యత్పాపా = ఏ పాపము ప్రధానముగా కలదానవు, అసి ఆయి ఉన్నావో, తత్=ఆ, పాపమ్=పాపము, పిత్రా వినా=తండ్రి లేకుండగా, కృతే=చేయబడినవాడనూ, భ్రాతృభ్యామ్ = సోదరులచేత, పరిత్యక్తే = విడువ బడినవాడనూ, సర్వలోకస్య = సమస్త లోకమునకు, అప్రియే చ=అప్రియుడనూ ఆయిన, మయి=నాయందు, పడినది.

తా. నీవు చేసిన పాపము నాకు సంక్రమించుటచే నా తండ్రి మరణించినాడు. సోదరులు నన్ను పరిత్యజించినారు. నేను అందరికిని అప్రియుడను అయినాను. 11

మూ. కౌసల్యాం ధర్మసంయుక్తాం వియుక్తాం పాపనిశ్చయే,
కృత్వా కం ప్రాప్స్యసే త్వద్య లోకం నిరయగామిని. 12

ప్ర. అ పాపనిశ్చయే = పాప మైన నిశ్చయము కలదానా, నిరయగామిని=నరకమునకు పోవుదానా: ధర్మసంయుక్తామ్ = ధర్మముతో కూడిన, కౌసల్యామ్=కౌసల్యను, వియుక్తామ్ = పుత్రవియుక్తురాలనుగా, కృత్వా=చేసి, అద్య = ఇప్పుడు, కం లోకమ్ = ఏ లోకమును, ప్రాప్స్యసే=పొందగలవు:

తా. పాపనిశ్చయము కలదానా : నరకమునకు పోవుదానా: ధర్మాత్మురాలైన కౌసల్యకు పుత్రవియోగము కలిగించిన నువ్వు పోవుటకు తగిన లోకమేదియో తెలియదు: 12

మూ. కిం నావబుధ్యసే క్రూరే నియతం బన్ధుసంశ్రయమ్,
జ్యేష్ఠం పితృసమం రామం కౌసల్యాయాత్మసంభవమ్. 13

ప్ర. అ. క్రూరే = క్రూరురాలా: కౌసల్యాయాః=కౌసల్యయొక్క, ఆత్మసంభవమ్=కుమారుడైన, రామమ్=రాముని, నియతమ్ = ఆత్మనిగ్రహవంతునిగానూ, బన్ధుసంశ్రయమ్ = బంధువులకు ఆశ్రయ మైనవానినిగాను, జ్యేష్ఠమ్ = జ్యేష్ఠునిగానూ, పితృసమమ్ = తండ్రితో సమానునిగాను, కిం నావబుధ్యసే = ఎరుగవా ?

తా. క్రూరురాలా : కౌసల్యాకుమారు డైన రాముడు ఆత్మనిగ్రహము కలవాడనీ, బంధువులకు ఆశ్రయ మైనవాడనీ, జ్యేష్ఠు డగుటచే మాకు తండ్రి వంటివాడనీ నీకు తెలియదా? 13

మూ. అఙ్గప్రత్యఙ్గజః పుత్రో హృదయాచ్చాపి జాయతే,
తస్మాత్ప్రియతమో మాతుః ప్రియా ఏవ తు బాన్ధవాః.

ప్ర. అ. పుత్రః=పుత్రుడు, అఙ్గప్రత్యఙ్గజః=అంగములనుండీ, ప్రత్యంగములనుండీ పుట్టినవాడు. హృదయాచ్చాపి=హృదయమునుండి కూడ, జాయతే

= షట్టును. తస్మాత్ = ఆ కారణమువలన, మాతుః = తల్లికి, ప్రియతమః = అత్యంతము ప్రియుడు. బాన్ధవాః = ఇతరబంధువులు, ప్రియా ఏవ తు = ప్రియులు మాత్రమే.

తా. పుత్రుడు తన అంగములనుండీ, ప్రత్యంగములనుండీ (చిన్న, పెద్ద ప్రతి అవయవమునుండి) హృదయమునుండీ కూడ పుట్టినవా డగుటచే తల్లికి అత్యంతప్రియుడు. ఇతరబాంధవులు ప్రియులు మాత్రమే.

వి. ''మాతుః ప్రియత్వాన్న తు బాన్ధవః" ఆను పాఠముకంటె బాగుండుట చేత గోరఖ్‌పూర్ ప్రతి పాఠము గ్రహింపబడినది.

మూ. అన్యదా కిల ధర్మజ్ఞా సురభిః సురసంమతా,
వహమానౌ దదర్శోర్వ్యాం పుత్రౌ విగతచేతసౌ. 15½

ప్ర. అ. అన్యదా = ఒకానొకప్పుడు, ధర్మజ్ఞా = ధర్మము నెరిగినదీ, సురసంమతా = సురులచేత పూజింపబడినదీ అయిన, సురభిః = కామధేనువు, ఉర్వ్యామ్ = భూమిపై, వహమానౌ = భారము మోయుచున్న (నాగలిలాగుచున్న), విగతచేతసౌ = పోయిన మనస్సు గల (మూర్ఛ నొందిన), పుత్రౌ = పుత్రులను, దదర్శ కిల = చూచినదట.

తా. ఒకానొకప్పుడు, ధర్మములు తెలిసినదీ, దేవతలచే పూజింపబడినదీ అయిన కామధేనువు తన పుత్రులు, భూలోకమున దున్నుచూ మూర్ఛ చెంది ఉండగా చూచెనట. 15½

మూ. తావర్దదివసం శ్రాన్తౌ దృష్ట్వా పుత్రౌ మహీతలే,
రురోద పుత్రశోకేన బాష్పపర్యాకులేక్షణా. 16

ప్ర. అ. మహీతలే = భూమియందు, ఆర్ధదివసమ్ = దివసములో సగము భాగము, శ్రాన్తౌ = పరిశ్రమించి అలసిన, పుత్రౌ = పుత్రులను, దృష్ట్వా = చూచి, పుత్రశోకేన = పుత్రులకు కలిగిన శోకముచే, బాష్పపర్యాకులేక్షణా = కన్నీళ్ళతో వ్యాకుల మైన నేత్రములు కలదై, రురోద = ఏడ్చెను.

తా. భూలోకమునందు దినములో సగము భాగము శ్రమించి అలసి

పోయిన ఆ వృషభములను చూచి, పుత్రశోకముచే కన్నీళ్లతో వ్యాకుల మైన నేత్రములు కలదై ఏడ్చెను. 16

మూ. అధస్తాద్ర్వజతస్తస్యాః సురరాజ్ఞో మహాత్మనః,
బిన్దవః పతితా గాత్రే సూక్ష్మాః సురభిగన్ధినః. 17

ప్ర. అ. తస్యాః = ఆ కామధేనువుయొక్క, సూక్ష్మాః = సూక్ష్మ మైన, సురభిగన్ధినః=మంచి గంధము గల, బిన్దవః=కన్నీటి బిందువులు, అధస్తాత్ =క్రింద, వ్రజతః=వెళ్ళుచున్న, మహాత్మనః = మహాత్ము డైన, సురరాజ్ఞః = దేవేంద్రునియొక్క, గాత్రే=గాత్రమునందు, పతితాః=పడినవి.

తా. ఆ సమయమున దేవేంద్రుడు క్రింది భాగమున వెళ్ళుచుండగా, కామధేనువుయొక్క పరిమళించుచున్న సూక్ష్మ మైన కన్నీటి బిందువులు ఆతనిపై పడినవి. 17

మూ. ఇన్ద్రోఽప్యశ్రునిపాతం తం స్వగాత్రే పుణ్యగన్ధినమ్,
సురభిం మన్యతే దృష్ట్వా భూయసీం తాం సురేశ్వరః.

ప్ర. అ. సురేశ్వరః = దేవతాప్రభు వైన, ఇన్ద్రోఽపి = ఇంద్రుడు, స్వగాత్రే = తన శరీరముపై, పుణ్యగన్ధినమ్=ఉత్తమగంధము గల, తమ్=ఆ, అశ్రు పాతమ్=కన్నీళ్ళు పడుటను, దృష్ట్వా=చూచి, తామ్=అమెను, భూయసీమ్ =గొప్ప దైన, సురభిమ్=కామధేనువునుగా, మన్యతే = తలచెను.

తా. దేవాధీశు డైన ఇంద్రుడు తన శరీరముపై పడిన పరిమళించుచున్న కన్నీటిబిందువులను చూచి, అవి పూజ్యురా లైన కామధేనువు కన్నీటి బిందువులే అయి ఉండు నని తలచెను. 18

మూ. నిరీక్షమాణః శక్రస్తాం దదర్శ సురభిం స్థితామ్,
ఆకాశే విష్ఠితాం దీనాం రుదతీం భృశదుఃఖితామ్. 19

ప్ర అ. శక్రః = ఇంద్రుడు, ఆకాశే = ఆకాశమునందు, నిరీక్షమాణః = చూచుచున్నవా డై, స్థితామ్ = అక్కడ ఉన్నదీ, విష్ఠితామ్ = వ్యాకులతతో ఉన్నదీ, దీనామ్=దీనురాలూ, రుదతీమ్ = ఏడ్చుచున్నదీ, భృశదుఃఖితామ్ =

మిక్కిలి దుఃఖించుచున్నదీ అయిన, తాం సురభిమ్=ఆ కామధేనువును, దదర్శ =చూచెను.

తా. దేవేంద్రుడు పైకి చూచి, అక్కడ, వ్యాకులురాలై, దైన్యముతో మిక్కిలి దుఃఖించుచు ఏడ్చుచున్న ఆ కామధేనువును చూచెను. 19

మూ. తాం దృష్ట్వా శోకసంతప్తాం వజ్రపాణిర్యశస్వినీమ్,
ఇన్ద్రిః ప్రాఞ్జలిరుద్విగ్నః సురరాజోఽబవీద్వచః. 20

ప్ర. అ. వజ్రపాణిః = వజ్రము హస్తమునందు కల, సురరాజః=దేవతల రా జైన, ఇన్ద్రిః=ఇంద్రుడు, శోకసంతప్తామ్=శోకముచేత తపింప చేయబడిన, యశస్వినీమ్=కీర్తి గల, తామ్=ఆ కామధేనువును, దృష్ట్వా=చూచి, ఉద్విగ్నః= దిగు లొందినవాడై, ప్రాఞ్జలిః = కట్టబడిన దోసిలి కలవాడై, వాక్యమ్ = వాక్య మును, అబవీత్ = పలికెను.

తా. వజ్రధరుడు, దేవతాప్రభువూ అయిన ఇంద్రుడు కీర్తికల ఆ కామ ధేనువు శోకసంతప్తురాలగుటను చూచి, దిగులు చెంది, నమస్కరించుచు ఇట్లు పలికెను. 20

మూ. భయం కచ్చిన్న చాస్మాసు కుతశ్చిద్విద్యతే మహత్,
కుతోనిమిత్తః శోకస్తే బ్రూహి సర్వహితైషిణి. 21

ప్ర. అ. సర్వహితైషిణి = అందరి హితమును కోరుదానా, అస్మాసు = మాయందు (మాకు), కుతశ్చిత్=ఎక్కడినుంచైనా, మహత్=గొప్ప, భయమ్= భయము, న విద్యతే కచ్చిత్ = లేదు కదా. తే = నీయొక్క, శోకః = శోకము, కుతోనిమిత్తః = ఏమి నిమిత్తము కలది? బ్రూహి = చెప్పుము.

తా. అందరి హితమునూ కోరుదానా! మాకు ఎవ్వరినుండి మహాభయము వచ్చుట లేదు కదా! నీ శోకమునకు కారణ మేమో చెప్పుము. 21

మూ. ఏవముక్తా తు సురభిః సురరాజేన ధీమతా,
ప్రత్యువాచ తతో ధీరా వాక్యం వాక్యవిశారదమ్. 22

ప్ర. అ. ధీమతా = బుద్ధిమంతు డైన, సురరాజేన = ఇంద్రుని చేత,

ఏవమ్ = ఇట్లు, ఉక్తా = పలకబడిన, ధీరా = ధీరురాలైన, సురభిః = కామధేనువు, తతః = అటు పిమ్మట, వాక్యవిశారదమ్ = మాటలలో నేర్పరి యైన ఆ దేవేంద్రుని గూర్చి, వాక్యమ్ = వాక్యమును, ప్రత్యువాచ = తిరిగి పలికెను.

తా. ధీమంతు డైన ఆ సురరాజు మాటలు విని, ధైర్యవంతురా లైన ఆ కామధేనువు మాటలలో నేర్పరి యైన ఆతనితో ఇట్లు పలికెను. 22

మూ. శాన్తం పాపం న వః కశ్చిత్ కుతశ్చిదమరాధిప,
అహం మగ్నౌ తు శోచామి స్వపుత్రౌ విషమే స్థితౌ. 23
ఏతౌ దృష్ట్వా కృశౌ దీనౌ సూర్యరశ్మిప్రతాపితౌ,
అర్ద్యమానౌ బలీవర్దౌ కర్షకేణ సురాధిప. 24

ప్ర. ఆ. అమరాధిప = దేవతల ప్రభు వైన ఓ ఇంద్రా! పాపమ్ = పాపము, శాన్తమ్ = శమించుగాక. వః = మీకు, కుతశ్చిత్ = ఎక్కడి నుండి, కశ్చిత్ = ఏ ఉపద్రవమూ కూడ, న = లేదు. సురాధిప = ఓ దేవేంద్రా! అహమ్ = నేను, విషమే = కష్టమునందు, స్థితౌ = ఉన్నవి, సూర్యరశ్మిప్రతాపితౌ = సూర్యకిరణములచే తపింప చేయబడినవీ, కృశౌ = దుర్బల మైనవీ, కర్షకేణ = దున్నువానిచేత, అర్ద్యమానౌ = పీడింపబడుచున్నవీ, మగ్నౌ = దుఃఖములో మునిగినవీ అయిన, స్వపుత్రౌ = నా పుత్రు లైన, ఏతౌ = ఈ, బలీవర్దౌ = వృషభములను, దృష్ట్వా = చూచి, దీనా = దీనురాల నై, శోచామి = దుఃఖించుచున్నాను.

తా. పాపము శమించుగాక! ఇంద్రా! మీకు ఎక్కడినుండి ఏ భయమూ లేదు. నా పుత్రు లైన ఈ వృషభములు కష్టములో ఉన్నవి. కృశించి ఎండకు బాధపడుచున్న వీటిని ఈ కర్షకుడు ఇంకను పీడించుచున్నాడు. దుఃఖమగ్నము లైన వీటిని చూచుటచే నాకు దుఃఖము కలిగినది. 23, 24

మూ. మమ కాయాత్ప్రసూతౌ హి దుఃఖితౌ భారపీడితౌ.
యౌ దృష్ట్వా పరితప్యేఽహం నాస్తి పుత్రసమః ప్రియః.

ప్ర. ఆ. అహమ్ = నేను, భారపీడితౌ = భారముచే పీడింపబడినవీ, దుఃఖితౌ = దుఃఖించుచున్నవీ అయిన, యౌ = వేటిని, దృష్ట్వా = చూచి, పరి

తప్యే = దుఃఖించుచున్నానో అవి, మమ = నాయొక్క, కాయాత్ = శరీరము నుండి, ప్రసూతాః హి = పుట్టినవి కదా. పుత్రసమః = పుత్రునితో సమాను డైన, ప్రియః = ఇష్టుడు, నాస్తి = లేదు.

తా. భారము మోయలేక దుఃఖించుచున్న ఈ వృషభములు నా శరీరము నుండి పుట్టినవి. అందుచేతనే వాటి దుఃఖమును చూచి నాకు దుఃఖము కలిగినది. పుత్రునితో సమాను డైన ప్రియుడు ఉండడు కదా! 25

మూ. యస్యాః పుత్రసహస్రైస్తు కృత్స్నం వ్యాప్తమిదం జగత్,
తాం దృష్ట్వా రుదతీం శక్రో న సుతాన్మన్యతే పరమ్. 26

ప్ర. అ. యస్యాః = ఏ కామధేనువుయొక్క, పుత్రశతైః = పుత్రుల శతములచేత, ఇదం జగత్ = ఈ జగత్తు, వ్యాప్తమ్ = వ్యాప్త మైనదో, తామ్ = అట్టి కామధేనువును, రుదతీమ్ = ఏడ్చుచున్నదానినిగా, దృష్ట్వా = చూచి, శక్రః = ఇంద్రుడు, సుతాత్ = కుమారునికంటె, పరమ్ = శ్రేష్ఠుని, న మన్యతే = తలవ లేదు (అంగీకరించలేదు).

తా. వందలాది కామధేను పుత్రులు ఈ ప్రపంచకమునం దంతటను వ్యాపించి ఉన్నారు. అట్టి కామధేనువు కూడ పుత్రులకై ఏడ్చుట చూచి దేవేంద్రుడు "పుత్రుని మించిన వారెవ్వరును లేరు కదా" అని నిర్ణయించుకొనెను.

మూ. సదాఽప్రతిమవృత్తాయా లోకధారణకామ్యయా,
శ్రీమత్యా గుణనిత్యాయాః స్వభావపరిచేష్టయా. 27
యస్యాః పుత్రసహస్రాణి సాపి శోచతి కామధుక్,
కిం పునర్యా వినా రామం కౌసల్యా వర్తయిష్యతి. 28

ప్ర. అ. లోకధారణకామ్యయా = లోకములను నిలుపవలె ననుకోరికచే, సదా = ఎల్లప్పుడును, అప్రతిమవృత్తాయాః = సాటి లేని ప్రవృత్తి గలదీ, శ్రీమత్యాః = శోభాయుక్తురాలూ, స్వభావపరిచేష్టయా = స్వభావముయొక్క ప్రవృత్తిచేతనే, గుణనిత్యాయాః = గుణములందు నిత్యురాలూ అయిన, యస్యాః = దేనికి, పుత్రసహస్రాణి = పుత్రుల సహస్రములున్నవో, సా = అట్టి, కామధుక్ అపి = కామధేనువు కూడ, శోచతి = దుఃఖించుచున్నది. యా = ఏ, కౌసల్యా

= కౌసల్య, రామం వినా = రాముడు లేకుండా, వర్తయిష్యతి = జీవించునో (జీవించవలసి ఉన్నదో) ఆమె, కిం పునః = చెప్పవలెనా?

తా. ఈ లోకములను నిలుపవలె ననే కోరికతో కామధేనువు సర్వదా సాటి లేని విధముగా ప్రవర్తించుచుండును. స్వభావముచేతనే ఎల్లప్పుడును, సకలసద్గుణములకు నిలయ మైనది. సకలైశ్వర్యసంపన్నురాలు. వేలకొలది పుత్రుల పరంపర గల అట్టి కామధేనువే ఈ విధముగ తన సంతాన మైన రెండు వృషభములకొరకై దుఃఖించుచున్నది కదా, ఏకైకపుత్రుడైన రామునకు దూర మై జీవింపవలసిన కౌసల్య ఆ రామునకై ఎంత దుఃఖించునో చెప్పవలెనా?

మూ. ఏకపుత్రా చ సాధ్వీ చ వివత్సేయం త్వయా కృతా,
తస్మాత్త్వం సతతం దుఃఖం ప్రేత్య చేహ చ లప్స్యసే.

ప్ర. అ. ఏకపుత్రా చ = ఒకే పుత్రుడు కలదీ, సాధ్వీ చ = పతివ్రతా అయిన, ఇయమ్ = ఈమె, త్వయా = నీచేత, వివత్సా = పిల్లవాడు లేనిదిగా, కృతా = చేయబడినది. తస్మాత్ = ఆ కారణమువలన, త్వమ్ = నీవు, ప్రేత్య చ = మరణించీ, ఇహ చ = ఇహలోకమునందూ, సతతమ్ = ఎల్లప్పుడూ, దుఃఖమ్ = దుఃఖమును, లప్స్యసే = పొందగలవు.

తా. ఒకే కుమారుడు గల ఈ పరమసాధ్విని నీవు కుమారునకు దూరము చేసినావు. అందుచే, ఇహలోకమునందూ, మరణానంతరమూ కూడ నీకు ఎల్లప్పుడూ, దుఃఖము తప్పదు. 29

మూ. అహం హ్యపచితిం భ్రాతుః పితుశ్చ సకలామిమామ్,
వర్ధనం యశసశ్చాపి కరిష్యామి న సంశయః. 30

ప్ర. అ. అహమ్ = నేను, భ్రాతుః = సోదరునకును, పితుశ్చ = తండ్రికిని, ఇమామ్ = ఈ, సకలామ్ = సంపూర్ణ మైన, అపచితమ్ = అపచితిని (చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తము చేసికొనుట అపచితి,) యశసః = కీర్తియొక్క, వర్ధనమ్ = వర్ధనమును, కరిష్యామి = చేసెదను. సంశయః = సంశయము, న = లేదు.

తా. నా సోదరుని విషయమునందూ, నా తండ్రి విషయమునందూ జరి

గిన అపచారమునకు ప్రాయశ్చిత్తముగా చేయవలసిన దంతా చేసి, నేను కీర్తిని కూడ పెంచుకొనెదను. సంశయము లేదు. 30

మూ. ఆనాయయిత్వా తనయం కౌసల్యాయా మహాబలమ్,
స్వయమేవ ప్రవేక్ష్యామి వనం మునినిషేవితమ్. 31

ప్ర. అ. మహాబలమ్=గొప్ప బలము గల, కౌసల్యాయాః తనయమ్=కౌసల్యాకుమారు డైన రాముని, ఆనాయయిత్వా=తిరిగి రప్పించి, స్వయమేవ=నేనే, మునినిషేవితమ్=మునులచేత సేవింపబడిన, వనమ్=వనమును, ప్రవేక్ష్యామి=ప్రవేశించగలను.

తా. మహాబలశాలి యైన రాముని అరణ్యమునుండి వెనుకకు రప్పించి నేనే మునినివాస మైన అరణ్యమునకు పోయెదను. 31

మూ. న హ్యహం పాపసంకల్పే పాపే పాపం త్వయా కృతమ్,
శక్తో ధారయితుం పౌరైర్ప్రకృష్టైర్నిరీక్షితః. 32

ప్ర. అ. పాపే=పాపాత్ముడాలా! పాపసంకల్పే=పాపసంకల్పము గల దానా! అహమ్=నేను, ఆప్రకృష్టైః=కన్నీళ్ళు కంఠములందు గల, పౌరైః=పౌరులచేత, నిరీక్షితః=చూడబడినవాడనై, త్వయా=నీచేత, కృతమ్=చేయబడిన, పాపమ్=పాపమును, ధారయితుమ్=మోయుటకు, న శక్తః హి=సమర్థుడను కాను కదా!

తా. పాపసంకల్పము గల ఓ పాపాత్ముడాలా! పౌరు లందరూ దుఃఖమును దిగమ్మింగికొని చూచుచుండగా, నీవు చేసిన పాపమును మోయజాలను.

మూ. సా త్వమగ్నిం ప్రవిశ వా స్వయం వా దణ్డకాన్విశ,
రజ్జుం బధాన వా కణ్ఠే న హి తేఽన్యత్పరాయణమ్. 33

ప్ర. అ. సా త్వమ్=అట్టి నీవు, అగ్నిం వా=అగ్ని నైనా, ప్రవిశ=ప్రవేశించుము. దణ్డకాన్వా=దండకారణ్యము నైనా, స్వయమ్=స్వయముగా, విశ=ప్రవేశించుము. వా=లేదా, కణ్ఠే=కంఠమునందు, రజ్జుమ్=త్రాడును, బధాన=కట్టుకొనుము. తే=నీకు, అన్యత్=మరియొక విధ మైన, పరాయణమ్=గతి, న హి=లేదు కదా!

తా. అట్టి నీవు అగ్నిలోనైనా దూకుము. నీవే ఆ దండకారణ్యమునకు వెళ్ళుము. లేదా ఉరి పోసికొనుము. మరొక మార్గ మేదీ లేదు. 33

మూ. అహమప్యవనిం ప్రాప్తే రామే సత్యపరాక్రమే,
కృతకృత్యో భవిష్యామి విప్రవాసితకల్మషః. 34

ప్ర. అ. సత్యపరాక్రమే=సత్య మైన పరాక్రమముగల, రామే=రాముడు, అవనిమ్=భూమిని (రాజ్యమును), ప్రాప్తే=పొందినవా డగుచుండగా, అహమపి=నేను కూడా, విప్రవాసితకల్మషః=తొలగింపబడిన పాపములు కలవాడనై, కృతకృత్యః=కృతకృత్యుడను, భవిష్యామి=కాగలను.

తా. సత్యపరాక్రము డైన రాముడు రాజ్యమును స్వీకరించిన పిమ్మట, నేను కూడ, నా పాప మంతయు తొలగిపోవుటచే కృతకృత్యుడ నయ్యెదను, 34

మూ. ఇతి నాగ ఇవారణ్యే తోమరాఙ్కుశచోదితః,
పపాత భువి సంక్రుద్ధో నిఃశ్వసన్నివ పన్నగః. 35

ప్ర. అ. ఇతి=ఈ విధముగా, అరణ్యే=అరణ్యమునందు, తోమరాఙ్కుశ చోదితః=తోమరముచేతను, అంకుశముచేతను, పొడిచి ప్రేలబడిన, నాగః ఇవ=ఏనుగు వలె, సంక్రుద్ధః=కోపించిన వా డై, పన్నగః ఇవ=సర్పము వలె, నిఃశ్వసన్=నిట్టూర్చుచు, భువి=నేలపై, పపాత=పడెను.

తా. అరణ్యములో తోమరములచేతను, అంకుశములచేతను పొడవబడిన ఏనుగ వలె ఈ విధముగ చాల కోపించినవా డై, భరతుడు సర్పము వలె నిట్టూర్చుచు నేలపై పడెను. 35

మూ. సంరక్తనేత్రః శిథిలామ్బరస్తదా
విధూతసర్వాభరణః పరంతపః,
బభూవ భూమౌ పతితో నృపాత్మజః
శచీపతేః కేతురివోత్సవక్షయే 36

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
చతుఃసప్తతితమః సర్గః.

ప్ర. అ. తదా = అప్పుడు, సంరక్తనేత్రః = ఎఱ్ఱ నైన నేత్రములు కల వాడూ, శిథిలాంబరః = శిథిల మైన వస్త్రములు కలవాడూ, విధూతసర్వాభరణః = రాల్చివేయబడిన సమస్త మైన ఆభరణములు కలవాడూ, భూమౌ = నేలపై, పతితః = పడినవాడూ అయిన, పరంతపః = శత్రువులకు పీడాకరు డైన, నృపాత్మజః = భరతుడు, ఉత్సవక్షయే = ధ్వజోత్సవాంతము నందు, శచీపతేః = ఇంద్రునియొక్క, కేతురివ = ధ్వజము వలె, బభూవ = ఉండెను.

తా. కండ్లు ఎఱ్ఱబడి, వస్త్రము జారిపోవుచు, అలంకారము లన్నీ చెల్లా చెదురుగా క్రింద పడిపోయి, నేలపై పడి ఉన్న పరంతపు డైన ఆ భరతుడు, ఇంద్రధ్వజోత్సవాంతమునందు నేలపై పడిన ఇంద్రధ్వజము వలె ఉండెను. 36

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో డెబ్బదినాల్గవ సర్గ సమాప్తము.

అథ పఞ్చసప్తతితమః సర్గః

[కౌసల్యా యెదుట భరతుడు శపథము చేయుట.]

మూ. దీర్ఘకాలాత్సముత్థాయ సంజ్ఞాం లబ్ధ్వా చ వీర్యవాన్,
నేత్రాభ్యామశ్రుపూర్ణాభ్యాం దీనాముద్వీక్ష్య మాతరమ్, 1
సోఽమాత్యమధ్యే భరతో జననీమభ్యకుత్సయత్.

ప్ర. అ. వీర్యవాన్ = పరాక్రమవంతు డైన, సః భరతః = ఆ భరతుడు, దీర్ఘకాలాత్ = చాల సేపటికి, సముత్థాయ = లేచి, సంజ్ఞామ్ = సంజ్ఞను, లబ్ధ్వా చ = పొంది, అశ్రుపూర్ణాభ్యామ్ = కన్నీళ్ళతో నిండిన, నేత్రాభ్యామ్ = నేత్రములతో, దీనామ్ = దీనురా లైన, మాతరమ్ = తల్లిని, ఉద్వీక్ష్య = చూచి, అమాత్యమధ్యే = మంత్రుల మధ్యయందు, జననీమ్ = తల్లిని, అభ్యకుత్సయత్ = నిందించెను.

తా. వీర్యవంతు డైన ఆ భరతుడు చాల సేపటికి తిరిగి సంజ్ఞ రాగా లేచి అశ్రువులతో నిండిన నేత్రములతో, దీనురా లైన తల్లిని చూచి, అమాత్యుల మధ్యయందు, ఆమెను ఈ విధముగా నిందించెను. 1

మూ. రాజ్యం న కామయే జాతు మన్త్ర్యయే నాపి మాతరమ్, 2
అభిషేకం న జానామి యోఽభూద్రాజ్ఞా సమీక్షితః,
విప్రకృష్టే హ్యహం దేశే శత్రుఘ్న సహితోఽవసమ్. 3

ప్ర. అ. జాతు = ఎన్నడును, రాజ్యమ్ = రాజ్యమును, న కామయే = కోరలేదు. మాతరమ్ అపి = తల్లి(తో)కూడ, న మన్త్ర్యయే = (ఈ విషయమై) ఆలోచన చేయలేదు. యః = ఏ అభిషేకము, రాజ్ఞా = రాజుచేత, సమీక్షితః = చూడబడినది, అభూత్ = ఆయెనో, అభిషేకమ్ = అట్టి రాజ్యాభిషేకమును గూర్చి కూడ, న జానామి = ఎరుగను. అహమ్ = నేను, శత్రుఘ్న సహితః =

శత్రుఘ్నునితో కూడినవాడనై, విప్రకృష్టే = దూర మైన, దేశే=దేశమునందు, అవసం హి = నివసించితిని కదా.

తా. నే నెన్నడూ రాజ్యము కావలె నని కోరలేదు. ఈ విషయమునందు తల్లితో కూడ ఎన్నడూ ఆలోచన చేయలేదు. రాజు నాకు రాజ్యా మిచ్చుటకు అంగీకరించిన విషయము కూడ నాకు తెలియదు. నేనూ శత్రుఘ్నుడూ చాల దూర మైన దేశములో ఉంటిమి కదా. 3

మూ. వనవాసం న జానామి రామస్యాహం మహాత్మనః,
వివాసనం వా సౌమిత్రేః సీతాయాశ్చ యథాభవత్. 4

ప్ర. అ. అహమ్ = నేను, మహాత్మనః = మహాత్ము డైన, రామస్య = రామునియొక్క, వనవాసమ్ = వనవాసమును గూర్చి, న జానామి = ఎరుగను. సౌమిత్రేః = లక్ష్మణునియొక్క, సీతాయాశ్చ = సీతయొక్క, వివాసనమ్ = దూరముగా పంపివేయుట, యథా = ఎట్లు, అభవత్ = జరిగెనో, అది కూడ ఎరుగను.

తా. మహాత్ము డైన రాముడు వనవాసమునకు వెళ్ళి నట్లు గాని, సీత, లక్ష్మణుడు ఏ విధముగా అరణ్యమునకు వెళ్ళినారో ఆ విషయమును గాని నేను ఎరుగను. 4

మూ. తథైవ క్రోశతస్తస్య భరతస్య మహాత్మనః,
కౌసల్యా శబ్దమాజ్ఞాయ సుమిత్రామిదమబ్రవీత్. 5

ప్ర. అ. తథైవ = ఆ విధముగా, క్రోశతః = ఏడ్చుచున్న, మహాత్మనః = మహాత్ము డైన, భరతస్య=భరతునియొక్క, శబ్దమ్ = శబ్దమును, ఆజ్ఞాయ =గుర్తించి, కౌసల్యా = కౌసల్య, సుమిత్రామ్ = సుమిత్రను గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. మహాత్ము డైన భరతు డీ విధముగా అరచుచుండగా, కౌసల్య ఆతని కంఠధ్వనిని గుర్తించి సుమిత్రతో ఇట్లనెను. 5

మూ. ఆగతః క్రూరకార్యాయాః కైకేయ్యా భరతః సుతః,
తమహం ద్రష్టుమిచ్ఛామి భరతం దీర్ఘదర్శినమ్. 6

ప్ర. అ. క్రూరకార్యాయాః = క్రూర మైన కార్యము గల, కైకేయ్యాః = కైకేయియొక్క, సుతః=కుమారు డైన, భరతః = భరతుడు, ఆగతః = వచ్చినాడు. దీర్ఘదర్శినమ్ = దీర్ఘాలోచన గల, తం భరతమ్ = ఆ భరతుని, అహమ్=నేను, ద్రష్టుమ్ = చూచుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను.

తా. "క్రూర మైన పని చేసిన కైకేయి కుమారు డైన భరతుడు వచ్చినాడు. దీర్ఘాలోచన గల ఆ భరతుని చూడగోరుచున్నాను." 6

మూ. ఏవముక్త్వా సుమిత్రాం సా వివర్ణా మలినా కృశా,
ప్రతస్థే భరతో యత్ర వేపమానా విచేతనా. 7

ప్ర. అ. వివర్ణా = మారిపోయిన శరీరచ్ఛాయ కలది, మలినా=మాలిన్యముతో నిండినదీ, కృశా=కృశించినదీ అయిన, సా=ఆ కౌసల్య, సుమిత్రామ్=సుమిత్రను గూర్చి, ఏవమ్=ఇట్లు, ఉక్త్వా = పలికి, వేపమానా = వణకిపోవుచున్నదై, విచేతనా=చైతన్యము (సంజ్ఞ)లేనిదై, భరతః=భరతుడు, యత్ర = ఎక్కడ ఉన్నాడో, అచటికి, ప్రతస్థే=ప్రయాణ మాయెను.

తా. రంగు మారి, మలిన మైన శరీరముతో కృశించి ఉన్న ఆ కౌసల్య, సుమిత్రతో ఇట్లు పలికి, వణకిపోవుచు, సంజ్ఞ తప్పినదై, భరతు డున్న చోటికి వెళ్ళుటకు బయలుదేరెను. 7

మూ. స తు రామానుజశ్చాపి శత్రుఘ్నసహితస్తదా,
ప్రతస్థే భరతో యత్ర కౌసల్యాయా నివేశనమ్. 8

ప్ర. అ. తదా=అప్పుడు, రామానుజః = రామానుజు డైన, సః భరతః తు = ఆ భరతు డైతే, శత్రుఘ్నసహితః = శత్రుఘ్నునితో కూడినవాడై, కౌసల్యాయాః = కౌసల్యయొక్క, నివేశనమ్ = గృహము, యత్ర=ఎక్కడ ఉన్నదో, అక్కడికి, ప్రతస్థే=ప్రయాణ మాయెను.

తా. రాముని తమ్ము డైన ఆ భరతుడు శత్రుఘ్నసమేతు డై కౌసల్య గృహము వైపు బయలుదేరెను. 8

మూ. తతః శత్రుఘ్నభరతౌ కౌసల్యాం ప్రేక్ష్య దుఃఖితౌ,
పర్యష్వజేతాం దుఃఖార్తాం పతితాం నష్టచేతనామ్. 9
రుదన్తౌ రుదతీం దుఃఖాత్సమేత్యార్యాం మనస్స్వినీమ్.

ప్ర. అ. తతః=అటు పిమ్మట, శత్రుఘ్నభరతౌ = శత్రుఘ్నభరతులు, దుఃఖార్తామ్ = దుఃఖముచేత పీడింపబడినదీ, నష్టచేతనామ్ = నష్ట మైన సంజ్ఞ కలదీ, రుదతీమ్ = ఏడ్చుచున్నదీ, ఆర్యామ్ = పుజ్యారాలూ, మనస్వినీమ్ = ఉత్తమ మైన మనస్సు కలదీ అయిన, కౌసల్యామ్=కౌసల్యను, ప్రేక్ష్య=చూచి, దుఃఖితౌ = దుఃఖితులై, రుదన్తౌ=ఏడ్చుచు, దుఃఖాత్=అతికష్టముగా, సమేత్య = సమీపించి, పర్యష్వజేతామ్ = కౌగలించుకొనిరి.

తా. దుఃఖముచే ఆర్తురా లై, సంజ్ఞ తప్పి, నేలపై బడి, ఏడ్చుచున్న పూజ్యారాలూ, ఉత్తమమనస్సు కలదీ అయిన కౌసల్యను చూచి, భరత శత్రుఘ్నులు, దుఃఖితు లై, ఏడ్చుచు, అతికష్టమున ఆమె దగ్గరకు వెళ్ళి కౌగ లించుకొనిరి". 9

మూ. భరతం ప్రత్యువాచేదం కౌసల్యా బృశదుఃఖితా, 10
ఇదం తే రాజ్యకామస్య రాజ్యం ప్రాప్తమకణ్టకమ్,
సంప్రాప్తం బత కైకేయ్యాః శీఘ్రం క్రూరేణ కర్మణా.

ప్ర. అ. బృశదుఃఖితా = మిక్కిలి దుఃఖించుచున్న, కౌసల్యా=కౌసల్య, భరతం ప్రతి = భరతుని గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ = పలికెను. రాజ్యకామస్య = రాజ్యమునందు కోరిక గల, తే = నీకు, ఇదమ్ = ఈ, అకణ్టకమ్ = శత్రువులు లేని, రాజ్యమ్ = రాజ్యము, ప్రాప్తమ్=పొందబడినది. కైకేయ్యాః = కైకేయియొక్క, క్రూరేణ = క్రూర మైన, కర్మణా = కర్మచేత, శీఘ్రమ్ = శీఘ్రముగా, సంప్రాప్తమ్ = పొందబడినది. బత = ఏమి ఆశ్చర్యము! లేదా ఎంత కష్టము!

తా. మిక్కిలిదుఃఖితురా లైన కౌసల్య భరతునితో ఇట్లు పలికెను— "రాజ్యము కావలె నని కోరుకున్న నీకు ఏ శత్రుబాధా లేని రాజ్యము లభించినది. కైకేయి చేసిన క్రూరకార్యముచే చాల శీఘ్రముగా లభించినది! 10, 11

మూ. ప్రస్థాప్య చీరవసనం పుత్రం మే వనవాసినమ్,
కైకేయీ కం గుణం తత్ర పశ్యతి క్రూరదర్శినీ. 12

ప్ర. అ. క్రూరదర్శినీ=క్రూర మైన ఆలోచన గల, కైకేయీ=కైకేయి, మే = నాయొక్క, పుత్రమ్ = పుత్రుని, చీరవసనమ్ = నారచీరలు ధరించిన

వానినిగా చేసి, వనవాసినమ్ = వనమునందు నివసించువానినిగా, ప్రస్థాప్య = పంపివేసి, తత్ర = అట్లు చేయుటయందు, కమ్ = ఏమి, గుణమ్ = గుణమును, పశ్యతి = చూచుచున్నదో!

తా. క్రూర మైన ఆలోచనలు గల కైకేయి నా కుమారుడు నారచీర కట్టి వనానికి వెళ్ళు నట్లు చేసినది కదా, ఏమి గుణమును (ప్రయోజనమును) ఉద్దేశించి అట్లు చేసినది!

మూ. క్షిప్రం మామపి కైకేయీ ప్రస్థాపయితుమర్హతి,
హిరణ్యనాభో యత్రాస్తే సుతో మే సుమహాయశాః. 13

ప్ర. అ. సుమహాయశాః = గొప్ప మంచి కీర్తి గల, హిరణ్యనాభః = బంగారము బొడ్డునందు గల, (మంచి అదృష్టము గల,) మే సుతః = నా కుమారుడు, యత్ర = ఎక్కడ, ఆస్తే = ఉన్నాడో అక్కడికి, మామపి = నన్ను కూడా, కైకేయీ = కైకేయి. క్షిప్రమ్ = శీఘ్రముగా, ప్రస్థాపయితుమ్ = పంపివేయుటకు, అర్హతి = తగియున్నది.

తా. బంగారు బొడ్డుగల (అదృష్టవంతు డైన) ఉత్తమకీర్తిశాలి యైన నా కుమారు డున్న చోటికి కైకేయి నన్ను కూడ పంపివేయుట మంచిది. 13

మూ. అథవా స్వయమేవాహం సుమిత్రానుచరా సుఖమ్,
అగ్నిహోత్రం పురస్కృత్య ప్రస్థాస్యే యత్ర రాఘవః.

ప్ర. అ. అథవా = లేదా, అహమ్ = నేను, స్వయమేవ = స్వయముగానే సుమిత్రానుచరా = సుమిత్ర అనుచరురాలుగా కలదాననై, అగ్నిహోత్రమ్ = అగ్నిహోత్రమును, పురస్కృత్య = పురస్కరించుకొని, రాఘవః = రాముడు, యత్ర = ఎక్కడ ఉన్నాడో అక్కడికి, సుఖమ్ = సుఖముగా, ప్రస్థాస్యే = ప్రయాణ మయ్యెదను.

తా. లేదా, నేనే స్వయముగా, సుమిత్ర నా వెంట రాగా, అగ్నిహోత్రమును ముందు ఉంచుకొని, రాము డున్న చోటికి సుఖముగా పోయెదను. 14

మూ. కామం వా స్వయమేవాద్య తత్ర మాం నేతుమర్హసి,
యత్రాసౌ పురుషవ్యాఘ్రః పుత్రో మే తప్యతే తపః. 15

ప్ర. అ. వా = లేదా, పురుషవ్యాఘ్రః = పురుష శ్రేష్ఠు డైన, మే పుత్రః = నా పుత్రు డైన, అసౌ = ఈ రాముడు, యత్ర = ఎక్కడ, తపః = తప స్సును, తప్యతే = చేయుచున్నాడో, తత్ర = అక్కడికి. స్వయమేవ = నీవే, అద్య = ఇప్పుడు, మామ్ = నన్ను, కామమ్ = నీ కిష్ట మైనచో, నేతుమ్ = తీసి కొని వెళ్ళుటకు, అర్హసి = తగియున్నావు.

తా. లేదా, పురుషశ్రేష్ఠు డైన నా పుత్రుడు తపస్సు చేయుచున్న ప్రదేశము నకు, నీకు ఇష్ట మైనచో, నీవే స్వయముగా న న్నిప్పుడు తీసికొని వెళ్లుము. 15

మూ. ఇదం హి తవ విస్తీర్ణం ధనధాన్యసమాచితమ్,
హస్త్యశ్వరథసంపూర్ణం రాజ్యం నిర్యాతితం తయా. 16

ప్ర. అ. హస్త్యశ్వరథసంపూర్ణమ్ = ఏనుగులతోను, అశ్వములతోను, రథములతోను నిండినదీ, ధనధాన్యసమాచితమ్ = ధనముతోను, ధాన్యముతోను కూడినదీ, విస్తీర్ణమ్ = విస్తీర్ణమూ అయిన, ఇదం రాజ్యమ్ = ఈ రాజ్యము, తయా = ఆమెచేత, తవ = నీకు, నిర్యాతితం హి = ఇవ్వబడినది కదా?

తా. ధనధాన్యసమృద్ధమూ, గజాశ్వరథపూర్ణమూ, అతివిస్తృతమూ అయిన ఈ రాజ్యము ఆమె నీ కిప్పించినది కదా? 16

మూ. ఇత్యాదిబహుభిర్వాక్యైః క్రూరైః సంభర్త్సితోఽనఘః,
వివ్యథే భరతస్తీవ్రం వ్రణే తుద్యేవ సూచినా. 17

ప్ర. అ ఇత్యాది = ఇది మొదలుగా, బహుభిః = అనేక మైన, క్రూరైః = క్రూర మైన, వాక్యైః = వాక్యముల చేత, సూచినా = సూదితో, వ్రణే = వ్రణమునందు, తుద్యేవ = గ్రుచ్చి వలె, సంభర్త్సితః = నిందింపబడినవాడై, అనఘః = దోషము లేని, భరతః = భరతుడు, తీవ్రమ్ = తీవ్రముగా, వివ్యథే = బాధ పడెను.

తా. వ్రణమునందు సూదితో గుచ్చినట్లు, ఈ విధముగా అనేక మైన క్రూరవాక్యాలతో నిందింపబడిన, ఏ పాపమూ ఎరుగని భరతుడు చాల బాధ పడెను. 17

మూ. పపాత చరణౌ తస్యాస్తదా సంభ్రాన్తచేతనః,
విలప్య బహుధాఽసంజ్ఞో లబ్ధసంజ్ఞస్తతః స్థితః. 18

ప్ర. అ. తదా = అప్పుడు, సంభ్రాన్తచేతనః = తిరిగిపోవుచున్న మనస్సు కలవాడై, తస్యాః = ఆమెయొక్క, చరణౌ = పాదములను స్పృశించుచు, పపాత = పడెను, బహుధా = అనేకవిధములుగా, విలప్య = విలపించి, అసంజ్ఞః = సంజ్ఞ లేనివాడై, తతః = అటుపిమ్మట, లబ్ధసంజ్ఞః = పొందబడిన సంజ్ఞకలవాడై, స్థితః = ఉండెను.

తా. ఆ మాటలు వినగానే తల తిరిగిపోయి, ఆమె పాదములపై బడి, అనేకవిధముల విలపించి, సంజ్ఞ కోల్పోయెను. కొంత సేపటికి సంజ్ఞ తిరిగి బాగా అట్లే ఉండిపోయెను. 18

మూ. ఏవం విలపమానాం తాం భరతః ప్రాఞ్జలిస్తదా,
కౌసల్యాం ప్రత్యువాచేదం శోకైర్బహుభిరావృతామ్. 19

ప్ర. అ. తదా = అప్పుడు, భరతః = భరతుడు, ప్రాఞ్జలిః = కట్టబడిన దోసిలి కలవాడై, ఏవమ్ = ఇట్లు, విలపనామామ్ = విలపించుచున్న, బహుభిః = అనేకమైన, శోకైః = శోకములతో, ఆవృతామ్ = ఆవరింపబడిన, తాం కౌసల్యామ్ = ఆ కౌసల్యను గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, ప్రత్యువాచ = తిరిగి పలికెను.

తా. భరతుడప్పుడు దోసిలి పట్టి నమస్కరించుచు, అనేకవిధములైన శోకములు వట్టి పీడింపగా ఈ విధముగా విలపించుచున్న కౌసల్యతో ఇట్లు పలికెను. 19

మూ. ఆర్యే కస్మాదజానన్తం గర్హసే మామకిల్బిషమ్,
విపులాం చ మమ ప్రీతిం స్థిరాం జానాసి రాఘవే. 20

ప్ర. అ. ఆర్యే = ఓ ఆర్యురాలా! అజానన్తమ్ = ఏమీ ఎరుగని, అకిల్బిషమ్ = పాపము లేని, మామ్ = నన్ను, కస్మాత్ = ఏ కారణమువలన, గర్హసే = నిందించుచున్నావు? రాఘవే = రామునియందు, మమ = నాయొక్క, విపులామ్

= అధిక మైన, స్థిరామ్=స్థిర మైన, ప్రీతిమ్=ప్రేమను, జానాసి = నీ వెరుగు దువు కూడ!

తా. ఆర్యురాలా! ఏ విషయము తెలియని, ఏ పాపమూ ఎరుగని నన్నీ విధముగా ఎందుకు నిందించెదవు? నాకు రామునిపై ఎంత అధికమూ స్థిరమూ అయిన ప్రేమ ఉన్నదో కూడ నీకు తెలియును కదా? 20

మూ. కృతా శాస్త్రానుగా బుద్ధిర్మాభూత్తస్య కదాచన,
సత్యసన్ధః సతాం శ్రేష్ఠో యస్యార్యోఽనుమతే గతః. 21

ప్ర. అ. సత్యసన్ధః = సత్య మైన ప్రతిజ్ఞ కలవాడూ, సతామ్ = సత్పురుషులలో శ్రేష్ఠుడూ అయిన, ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అంగీకారమునందు, గతః = వెళ్ళిపోయినాడో, తస్య = అట్టివాని యొక్క, బుద్ధిః=బుద్ధి, కదాచన = ఎన్నడును, శాస్త్రానుగా = శాస్త్రాను సారిగాను, కృతా = నిశ్చిత మైనది గాను, మా భూత్ = కాకుండు గాక.

తా. సత్యసంధుడూ, సత్పురుషులలో శ్రేష్ఠుడూ అయిన అన్నగారు ఎవ్వని సంమతిచే అరణ్యమునకు వెళ్ళినాడో, వానికి శాస్త్రమును అనుసరించు నదీ, స్థిర మైనదీ అయిన బుద్ధి లేకుండు గాక. అనగా రాముడు అరణ్యవాసము నకు పోవలె నని నేనెన్న డైన మనస్సులో కూడ అనుకొని ఉన్నచో నా బుద్ధి వక్ర మై, శాస్త్రమును అనుసరించక, అస్థిరము అయిపోవుగాక ఆని భావము. రాబోవు శ్లోకాలకుకూడ ఇట్లే భావము గ్రహించవలెను. సత్పురుషులకు అపకారము తలపెట్టువాని బుద్ధి చెడి, అమార్గమున ప్రవర్తించి వాని వినాశమునకు హేతు వగునని తాత్పర్యము. ఈ విధముగా భరతుని శపథము లను వ్యాజముచే వాల్మీకి మహాముని ఈ ఘట్టములో మనకు ధర్మబోధ చేయుచున్నాడు. 21

మూ. ప్రేష్యం పాపీయసాం యాతు సూర్యం చ ప్రతి మేహతు,
హన్తు పాదేన గాం సుప్తాం యస్యార్యోఽనుమతే గతః.

ప్ర. అ. ఆర్యః = పూజ్యు డైన అన్నగారు, యస్య = ఎవ్వనియొక్క, అనుమతే = సంమతిప్రకారము, గతః = అరణ్యమునకు వెళ్ళినాడో అతడు, పాపీయసామ్ = పాపాత్ములకు, ప్రేష్యమ్ = సేవకత్వమును, యాతు = పొందు గాక! సూర్యం చ ప్రతి = సూర్యునకు అభిముఖముగా, మేహతు = మలమూత్ర

విసర్జన చేయుగాక. సుప్తామ్ = నిద్రించుచున్న, గామ్ = గోవును, పాదేన = పాదముచేత, హన్తు=తన్నుగాక.

తా. అన్నగారు అరణ్యమునకు వెళ్ళుటకు నేను సమ్మతించి ఉన్నట్లయితే, నాకు పాపాత్ముల సేవ చేసిన (లేదా చేయవలసిన) పాపము, సూర్యునకు ఎదురుగా మలమూత్ర విసర్జన చేసిన పాపము, నిద్రించుచున్న గోవును పాదముతో తన్నిన పాపము వచ్చుగాక. 22

మూ. కారయిత్వా మహత్కర్మ భర్తా భృత్యమనర్థకమ్,
అధర్మో యోఽస్య సోఽస్యాస్తు యస్యార్యోఽనుమతేగతః.

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవ్వనియొక్క, అనుమతే = సంమతిప్రకారము, గతః = వెళ్ళినాడో, అస్య = వానికి, యః భర్తా = ఏ ప్రభువు, భృత్యమ్ = భృత్యుని, అనర్థకమ్ = వ్యర్థముగా, మహత్ = గొప్ప, కర్మ = పని, కారయిత్వా = చేయించి, (చేయించినచో), అస్య = ఈ ప్రభువుకు, యః అధర్మః = ఏ అధర్మము కలుగునో, సః = అది, అస్తు = కలుగుగాక.

తా. అన్నగారు నా సంమతి ప్రకారమే అరణ్యమునకు వెళ్ళి ఉన్నచో, నాకు ఒక యజమాని తన భృత్యునిచేత చాల పని చేయించుకొని ఆతని కేమీ ధన మివ్వనిచో వానికి ఎంత పాపము కలుగునో అంత పాపము కలుగుగాక. 23

మూ. పరిపాలయమానస్య రాజ్ఞో భూతాని పుత్రవత్,
తతస్తద్ద్రుహ్యతాం పాపం యస్యార్యోఽనుమతే గతః. 24

ప్ర. అ. యస్య = ఎవ్వనియొక్క, అనుమతే = సంమతియందు, ఆర్యః = అన్నగారు, గతః = వెళ్ళినాడో ఆతనికి, రాజ్ఞః = రాజు, భూతాని = ప్రజలను, పుత్రవత్ = పుత్రులను వలె, పరిపాలయమానస్య = పాలించుచుండగా, తతః = ఆతని విషయమున, ద్రుహ్యతామ్ = ద్రోహముచేయుచున్నవారికి, పాపమ్ = ఎట్టి పాపము కలుగునో, తత్ = అది కలుగుగాక:

తా. ఆర్యుడు అరణ్యమునకు వెళ్ళుటకు, నా సమ్మతి ఉన్నచో, నాకు ప్రజలను తన పుత్రులను వలె పరిపాలించుచున్న రాజుకు ద్రోహము చేసేవారికి ఎట్టి పాపము కలుగునో అట్టి పాపము కలుగుగాక. 24

మూ. బలిషడ్భాగముద్ధృత్య నృపస్యారక్షతః ప్రజాః,
అధర్మో యోఽస్య సోఽస్యాస్తు యస్యార్యోఽనుమతేగతః.

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = సంమతిప్రకారము, గతః = వెళ్లినాడో, అస్య = వీనికి, బలిషడ్భాగమ్ = పన్ను అయిన ఆరవభాగమును, ఉద్ధృత్య = తీసికొని, నృపస్య = రాజు, ప్రజాః = ప్రజలను, అరక్షతః = రక్షించకున్నచో, అస్య = ఈతనికి, యః = ఏ, అధర్మః = అధర్మము కలుగునో, సః = అది, అస్తు = అగుగాక.

తా. అన్నగారు అడవికి వెళ్ళుటలో నా అంగీకార మున్నచో, నాకు, ప్రజలనుండి వారి ఆదాయములోని ఆరవ వంతు పన్నుగా స్వీకరించుచున్నను వారిని రక్షింపని రాజునకు ఎట్టి పాపము కలుగునో అది కలుగుగాక. 25

మూ. సంశ్రుత్య చ తపస్విభ్యః సత్రే వై యజ్ఞదక్షిణామ్,
తాం విప్రలపతాం పాపం యస్యార్యోఽనుమతే గతః. 26

ప్ర. అ. యస్య = ఎవనియొక్క, అనుమతే = సంమతియందు, ఆర్యః = ఆర్యుడు, గతః = అడవికి వెళ్ళినాడో, తపస్విభ్యః = మునులకు, సత్రే = యాగమునందు, యజ్ఞదక్షిణామ్ = యజ్ఞమునం దీయవలసిన దక్షిణను, సంశ్రుత్య = ప్రతిజ్ఞ చేసి, తామ్ = దానిని గూర్చి, విప్రలపతామ్ = బొంకుచున్న వారికి కలుగు, పాపమ్ = పాపము కలుగు గాక.

తా. అన్నగారు అరణ్యమునకు వెళ్ళవలె నని నేను సంమతించి ఉన్నచో నాకు యాగమునందు, దానికి కావలసిన దక్షిణ లన్నీ ఇచ్చెద నని మునులకు మాట ఇచ్చి, పిదప నేను అట్లనలే దని బొంకువానికి కలుగు పాపము కలుగు గాక. 26

మూ. హస్త్యశ్వరథసంబాధే యుద్ధే జనసమాకులే,
మా స్మ కార్షీత్స్వతాం ధర్మం యస్యార్యోఽనుమతే గతః

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = సంమతి ప్రకారము, గతః = వెళ్లినాడో అతడు, హస్త్యశ్వరథసంబాధే = ఏనుగులతోను, అశ్వములతోను, రథములతోను కిక్కిరిసి ఉన్న, జనసమాకులే = జనులతో నిండి

ఉన్న, యుద్ధే=యుద్ధమునందు, సతామ్=సత్పురుషులయొక్క, ధర్మమ్=ధర్మమును, మా స్మ కార్షీత్=చేయకుండుగాక.

తా. అన్నగారు నా అనుమతి ప్రకారమే అడవికి వెళ్లి ఉన్నచో, నాకు గజములతోను, అశ్వములతోను, రథములతోను నిండిన, యోధజనులతో వ్యాకుల మైన రణరంగమునకు వెళ్లి, శూరుల ధర్మము పాటించక, వెన్నిచ్చి పారిపోయి వచ్చినవానికి కలుగు పాపము కలుగు గాక. 27

మూ. ఉపదిష్టం సుసూక్ష్మార్థం శాస్త్రం యత్నేన ధీమతా,
స నాశయతు దుష్టాత్మా యస్యాచార్యోఽనుమతే గతః. 28

ప్ర. అ. ఆర్యః=పూజ్యు డైన అన్నగారు, యస్య=ఎవనియొక్క, అనుమతే=అనుమతి ననుసరించి, గతః=వెళ్లినాడో, సః=ఆ, దుష్టాత్మా=దుష్టాత్ముడు, ధీమతా=బుద్ధిమంతు డైన ఆచార్యునిచేత, యత్నేన=ప్రయత్నపూర్వకముగా, ఉపదిష్టమ్=ఉపదేశించబడిన, సూక్ష్మార్థమ్=సూక్ష్మ మైన అర్థము గల, శాస్త్రమ్=శాస్త్రమును, నాశయతు=నశింపచెయుగాక.

తా. అన్నగారు అడవికి వెళ్ళుటలో నా సంమతి ఉన్న పక్షమున, దుష్టాత్ముడ నైన నాకు ధీమంతు డైన ఆచార్యుడు ప్రయత్నపూర్వకముగా ఉపదేశించిన సూక్ష్మవిషయములు గల, శాస్త్రమును విస్మరించిన వానికి కలుగు పాపము కలుగు గాక. 28

మూ. మా చ తం వ్యూఢబాహ్వంసం చన్ద్రార్కసమతేజసమ్,
ద్రాక్షీద్రాజ్యస్థమాసీనం యస్యాచార్యోఽనుమతే గతః. 29

ప్ర. అ. ఆర్యః=అన్నగారు, యస్య=ఎవనియొక్క, అనుమతే=సంమతి ననుసరించి, గతః=వెళ్లినాడో వాడు, వ్యూఢబాహ్వంసమ్=విశాల మైన (బల మైన), బాహువులూ భుజములూ కలవాడూ, చన్ద్రార్కసమతేజసమ్=చంద్ర సూర్యులతో సమాన మైన తేజస్సు కలవాడూ, రాజ్యస్థమ్=రాజ్యపరిపాలనలో ఉన్నవాడు, ఆసీనమ్=సింహాసనముపై కూర్చున్నవాడూ అయిన, తమ్=ఆ రాముని, మా చ ద్రాక్షీత్=చూడకపోవుగాక.

తా. అన్నగారు అరణ్యమునకు వెళ్ళుట నాకు సమ్మతమే అయినచో, బలిష్ఠ మైన బాహువులూ భుజములూ గల, చంద్రార్కసమాన తేజఃశాలి యైన

ఆ రాముడు రాజ్యాధీపుడై సింహాసనముపై కూర్చొని ఉండగా చూచు భాగ్యము నాకు కలగకపోవుగాక. 29

మూ. పాయసం కృసరం చాగం వృథా సోఽశ్నాతు నిర్ఘృణః,
గురూంశ్చావ్యవజానాతు యస్యార్యోఽనుమతే గతః.

ప్ర. అ. ఆర్యః=ఆర్యుడు, యస్య=ఎవనియొక్క, అనుమతే=సంమతి యందు, గతః = వెళ్ళినవాడో, నిర్ఘృణః = జాలి లేని, సః=అతడు, పాయసమ్ = పాయసమును, కృసరమ్ = పులగమును, చాగమ్ = మేకనూ, వృథా = వ్యర్థముగా, అశ్నాతు = తినుగాక; గురూన్ = పెద్దలను, అవజానాతు చ = అవమానించుగాక.

తా. అన్నగారు అడవికి వెళ్లుటకు నా సంమతి ఉన్నచో, అప్పుడు, దయా రహితుడ నైన నాకు, పితృ-అతిథిపూజాదినిమిత్తము లేవీ లేకుండగనే, పాయసమునూ, కృసరమును (పులగము లేదా బెల్లం కలిపిన నువ్వులు) మేక మాంసమునూ తినువానికీ, గురువులను అవమానించు దయావిహీనునికీ కలుగు పాపము కలుగుగాక. 30

మూ. గాశ్చ స్పృశతు పాదేన గురూన్ పరివదేత్స్వయమ్,
మిత్రే ద్రుహ్యేత సోఽత్యన్తం యస్యార్యోఽనుమతే గతః.

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అంగీకారము ప్రకారము, గతః = వెళ్ళినాడో, సః=అతడు, పాదేన = పాదము చేత, గాః=గోవులను, స్పృశతు = స్పృశించుగాక. స్వయమ్ = స్వయముగా, గురూన్ = గురువులను, పరివదేత్ = నిందించుగాక. మిత్రే=మిత్రుని విషయమున, అత్యన్తమ్ = మిక్కిలి, ద్రుహ్యేత = ద్రోహము చేయుగాక.

తా. రాముడు నా సంమతి ప్రకారమే అరణ్యమునకు వెళ్ళినచో, నాకు గోవులను పాదముతో తన్నిన పాపము, స్వయముగా పెద్దవారిని దూషించిన పాపము, మిత్రునకు గొప్ప ద్రోహము చేసిన పాపము కలుగుగాక. 31

మూ. విశ్వాసాత్కృతం కించిత్పరివాదం మిథః క్వచిత్,
వివృణోతు న దుష్టాత్మా యస్యార్యోఽనుమతే గతః. 32

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అంగీకారమునందు, గతః = వెళ్ళినాడో, సః దుష్టాత్మా = ఆ దుష్టాత్ముడు, క్వచిత్ = ఒకానొక చోట, మిథః = రహస్యమున, విశ్వాసాత్ = విశ్వాసమువలన, కథితమ్ = చెప్పబడిన, (చేయబడిన) కించిత్ = కొంచెము, పరివాదమ్ = ఇతర దూషణమును, వివృణోతు = మరొకరికి వివరించుగాక.

తా. అన్నగారు నా అనుమతి ప్రకారమే అడవికి వెళ్ళినచో, దుష్టాత్ముడ నైన నాకు, ఒక వ్యక్తి, తనపై ఉన్న విశ్వాసముతో, రహస్యమునందు తన మిత్రాదులు ఇతరులను గూర్చి చెప్పిన దూషణవాక్యములను, వారికి చెప్పినచో ఆ వ్యక్తికి ఎంత పాపము వచ్చునో అంత పాపము కలుగుగాక. 32

మూ. అకర్తా హ్యకృతజ్ఞశ్చ త్యక్తాత్మా నిరపత్రపః,
లోకే భవతు విద్వేష్యో యస్యార్యోఽనుమతే గతః. 33

ప్ర. అ. ఆర్యః = అన్నగారైన రాముడు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అంగీకారమునందు, గతః = వెళ్ళినాడో అతడు, అకర్తా = ఉపకారము చేయనివాడుగానూ, అకృతజ్ఞః చ = కృతజ్ఞుడు కానివాడుగాను, త్యక్తాత్మా = ఆత్మను విడచినవాడుగాను, నిరపత్రపః = సిగ్గు లేనివాడుగాను, లోకే = లోకమునందు, విద్వేష్యః = ద్వేషింపతగినవాడుగాను, భవతు = అగుగాక.

తా. అన్నగారు అరణ్యమునకు వెళ్ళుటలో నా అంగీకార మున్నచో, నేను ఎవ్వరికీ ఎట్టి ఉపకారమూ చేయనివాడనుగానూ, కృతజ్ఞత లేనివాడను గానూ, ఆత్మహత్యాపాపవంతుడనుగానూ, సిగ్గులేనివాడనుగానూ, లోకములో అందరిచేత ద్వేషింపబడేవాడనుగానూ అగుదును గాక. 33

మూ. పుత్రదారైశ్చ భృత్యైశ్చ స్వగృహే పరివారితః,
స ఏకో మృష్టమశ్నాతు యస్యార్యోఽనుమతే గతః. 34

ప్ర. అ. ఆర్యః = పూజ్యుడైన అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = సంమతిప్రకారము, గతః = వెళ్ళినాడో, సః = అతడు, స్వగృహే = తన గృహమునందు, పుత్రదారైశ్చ = పుత్రులచేతను, భార్యచేతను, భృత్యైశ్చ = పోష్యవర్గముచేతను, పరివారితః = చుట్టువారుకొనబడినవాడై ఉండి, ఏకః = తానొక్కడే, మృష్టమ్ = మృష్టాన్నమును, అశ్నాతు = తినుగాక.

తా. అన్నగారు నా అనుమతి ప్రకారమే అడవికి వెళ్ళినచో, నాకు, ఇంటిలో భార్యాపుత్రాదులు, ఇతరు లైన పోష్యజనులు ఉండగా, తా నొక్కడే మృష్టాన్నమును భుజించినవానికి ఎట్టి పాపము వచ్చునో అట్టి పాపము వచ్చుగాక. 34

మూ. అప్రాప్య సదృశాన్ దారాననపత్యాః ప్రమీయతామ్,
అనవాప్య క్రియాం ధర్మ్యాం యస్యార్యోఽనుమతే గతః.

ప్ర. అ. ఆర్యః = పూజ్యు డైన అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే=సంమతిప్రకారము, గతః=వెళ్ళినాడో, అతడు, సదృశాన్ = తగిన, దారాన్=భార్యను, అప్రాప్య=పొందక, అనపత్యాః = సంతానము లేనివాడై, ధర్మ్యామ్=ధర్మసంమత మైన, క్రియామ్ = క్రియను, అనవాప్య = పొందక, ప్రమీయతామ్=మరణించుగాక.

తా. ఆర్యు డైన రాముడు నా అనుమతి ప్రకారమే అడవికి వెళ్ళి ఉన్నచో, నాకు, తగిన భార్యను వివాహము చేసికొనక, సంతానరహితు డై, ధర్మసంమత మైన కర్మలు చేయజాలనివానికి కలుగు పాపము కలుగుగాక; అనగా ఎంత పాపము చేసిన ఇట్టి దుఃస్థితి కలుగునో అట్టి పాపము కలుగుగాక అని భావము.

మూ. మాత్మనః సంతతిం ద్రాక్షీత్స్వేషు దారేషు దుఃఖితః,
ఆయుః సమగ్రమప్రాప్య యస్యార్యోఽనుమతే గతః. 35

ప్ర. అ. ఆర్యః=అన్నగారు, యస్య=ఎవనియొక్క, అనుమతే=సంమతి యందు, గతః = వెళ్ళినాడో, అతడు, సమగ్రమ్ = పూర్ణ మైన, ఆయుః = ఆయుర్దాయమును, అప్రాప్య = పొందక, దుఃఖితః=దుఃఖితు డై, స్వేషు=తన సంబంధ మైన, దారేషు = భార్యయందు, ఆత్మనః=తనయొక్క, సంతతిమ్= సంతానమును, మా ద్రాక్షీత్ = చూడకుండుగాక.

తా. అన్నగారు నా అనుమతి ప్రకారమే అరణ్యమునకు వెళ్ళినచో, నాకు పూర్ణాయుర్దాయము లేక దుఃఖితు డై తన భార్యయందు సంతానము పొందని వానికి కలుగు పాపము- అనగా ఎంత పాపము చేయుటచే ఇట్టి దుఃస్థితి కలుగునో అంత పాపము- కలుగుగాక. 36

మూ. రాజస్త్రీబాలవృద్ధానాం వధే యత్పాపముచ్యతే,
భృత్యత్యాగే చ యత్పాపం తత్పాపం ప్రతిపద్యతామ్. 37

ప్ర. ఆ. రాజస్త్రీబాలవృద్ధానామ్ = రాజు, స్త్రీ, బాలుడు, వృద్ధుడు- వీరి యొక్క, వధే = వధయందు, యత్ = ఏ, పాపమ్ = పాపము, ఉచ్యతే = చెప్పబడుచున్నదో, భృత్యత్యాగే చ = పోషింపతగినవారిని త్యజించుటయందు, యత్ = ఏ, పాపమ్ = పాపము చెప్పబడుచున్నదో, తత్ = ఆ, పాపమ్ = పాపమును. ప్రతిపద్యతామ్ = పొందుగాక.

తా. అన్నగారు అరణ్యమునకు వెళ్ళవలె నని కోరుకున్నవాడు, రాజును స్త్రీలను, బాలలను, వృద్ధులను చంపుటచేతను, పోషించతగినవారిని విడచివేయుట చేతను ఏ పాపము కలుగునో ఆ పాపమును పొందుగాక. 37

మూ. లాక్షయా మధుమాంసేన లోహేన చ విషేణ చ,
సదైవ బిభ్యయాద్భృత్యాన్ యస్యార్యోఽనుమతే గతః.

ప్ర. ఆ. ఆర్యః = పూజ్యు డైన అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అంగీకారమునందు, గతః = వెళ్ళినాడో, అతడు, సదైవ = ఎల్లప్పుడు, భృత్యాన్ = పోషింపదగిన దారపుత్రాదులను, లాక్షయా = లక్కచేతను, మధుమాంసేన = మధుమాంసములచేతను, లోహేన = లోహముచేతను, విషేణ చ = విషముచేతను, బిభ్యయాత్ = పోషించుగాక.

తా. అన్నగారు అరణ్యమునకు వెళ్ళవలె నని నేను కోరిఉన్నచో, నాకు పణ్యములు కాని (అమ్మకూడని) లక్క, మధువు, మాంసము, లోహము, విషము విక్రయించి వ్యాపారము చేయుచు నిత్యము దారపుత్రాదులను పోషించువానికి ఎట్టి పాపము కలుగునో అట్టి పాపము కలుగుగాక. 38

మూ. సంగ్రామే సముపోఢే స శత్రుపక్షభయంకరే,
పలాయమానో వధ్యేత యస్యార్యోఽనుమతే గతః. 39

ప్ర. ఆ. ఆర్యః = పూజ్యుడు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతియందు, గతః = వెళ్ళినాడో, సః = అతడు, శత్రుపక్షభయంకరే = శత్రుపక్షములకు భయంకర మైన, సంగ్రామే = యుద్ధము, సముపోఢే = తార

స్థాయిలో ఉండగా, పలాయమానః = పారిపోవుచున్నవాడై, వధ్యేత = చంపబడుగాక.

తా. అన్నగారు అడవికి వెళ్లుటలో నా సంమతి ఉన్న పక్షమున, నాకు, శత్రుపక్షములు రెండింటికీ భయము కలిగించు యుద్ధము తారస్థాయిలో ఉండగా వెన్నిచ్చి పారిపోవుచు చంపబడిన యోధునకు ఎంత పాపము కలుగునో అంత పాపము కలుగుగాక. 39

మూ. కపాలపాణిః పృథివీమటతాం చీరసంవృతః,
భిక్షమాణో యథోన్మత్తో యస్యార్యోఽనుమతే గతః. 40

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతమునందు, గతః = వెళ్ళినాడో, అతడు, కపాలపాణిః = కపాలము హస్తమునందు కలవాడై, చీరసంవృతః = గుడ్డలచే కప్పబడినవాడై, భిక్షమాణః = బిచ్చ మెత్తుకొనుచు, ఉన్మత్తో యథా = పిచ్చివాడు వలె, పృథివీమ్ = భూమిని, అటతామ్ = సంచరించుగాక.

తా. అన్నగారు అరణ్యమునకు వెళ్ళవలె నని కోరినవాడు, కుండపెంకు చేతిలో పెట్టుకొని, చినిగిన గుడ్డలు కట్టుకొని, బిచ్చ మెత్తుకొనుచు, పిచ్చివాని వలె భూమిమీద తిరుగుగాక. 40

మూ. పానే ప్రసక్తో భవతు స్త్రీష్వక్షేషు చ నిత్యశః,
కామక్రోధాభిభూతస్తు యస్యార్యోఽనుమతే గతః. 41

ప్ర. అ. ఆర్యః = ఆర్యుడు, యస్య = ఎవనియొక్క, అనుమతే = సంమతియందు, గతః = వెళ్ళినాడో, వాడు, నిత్యశః = ఎల్లప్పుడును, పానే = మద్యపానమునందు, స్త్రీషు = స్త్రీలయందు, అక్షేషు చ = పాచికలందును, ప్రసక్తః = లగ్నుడైనవాడై, కామక్రోధాభిభూతః = కామక్రోధములచేత తిరస్కరింపబడినవాడు, భవతు = అగుగాక.

తా. అన్నగారు అరణ్యమునకు వెళ్లవలె నని కోరుకొన్నవాడు కామక్రోధములకు వశుడై నిత్యము మద్యపానము, స్త్రీలు, జూదము మొదలైన వ్యసనములందు ఆసక్తుడగుగాక. నేను రాముని వనగమనము నంగీకరించి

యున్నచో నాకు ప్రైన చెప్పినవానికి ఎంత పాపము కలుగునో అంత పాపము కలుగుగాక. 41

మూ. యస్య ధర్మే మనో భూయాదధర్మం స నిషేవతామ్,
అపాత్రవర్షీ భవతు యస్యార్యోఽనుమతే గతః. 42

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అంగీకారమునందు, గతః = వెళ్ళినాడో, అస్య = ఇతనియొక్క, మనః = మనస్సు. ధర్మే = ధర్మమునందు, మా భూయాత్ = ఉండకపోవుగాక. సః = వాడు, అధర్మమ్ = అధర్మమునే, నిషేవతామ్ = సేవించుగాక. అపాత్రవర్షీ = పాత్రకానివానియందు దానము చేయువాడు, భవతు = అగుగాక.

తా. ఆర్యు డైన అన్నగారు అరణ్యమునకు వెళ్ళవలె నని కోరినవాని మనస్సు ధర్మమునందు ప్రవర్తింపకుండుగాక. ఆతడు అధర్మమునే ఆచరించు గాక. అపాత్రలకు దానము చేయుగాక.

మూ. సంచితాన్యస్య విత్తాని వివిధాని సహస్రశః,
దస్యుభిర్విప్రలుప్యన్తాం యస్యార్యోఽనుమతే గతః. 43

ప్ర. అ. ఆర్యః = ఆర్యుడు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతి యందు, గతః = వెళ్ళినాడో, అస్య = వీనియొక్క, సహస్రశః = వేలకొలది, సంచితాని = పోగుచేయబడిన, వివిధాని = అనేకవిధము లైన. విత్తాని = ధనములు. దస్యుభిః = దొంగలచేత, విప్రలుప్యన్తామ్ = లోపింపచేయబడుగాక.

తా. ఆర్యుడు అరణ్యమునకు వెళ్ళవలె నని కోరినవాడు వేలకొలది సంపాదించుకొనిన అనేకవిధము లైన ధనములను చోరులు అపహరింతురుగాక. రాముని అరణ్యగమనమునకు నేను కారణ మైనచో ఎంత పాపము చేసినచో కూడబెట్టుకొనిన ధన మంతా దొంగలు అపహరింతురో అంత పాపము నాకు కలుగుగాక. 43

మూ. ఉభే సన్ధ్యే శయానస్య యత్పాపం పరికల్పతే,
తచ్చ పాపం భవేత్తస్య యస్యార్యోఽనుమతే గతః. 44

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతమునందు, గతః = వెళ్ళినాడో, తస్య = వానికి, ఉభే సంధ్యే = రెండు సంధ్యాసమయములను (ములందు), శయానస్య = నిద్రించువానికి, యత్ = ఏ, పాపమ్ = పాపము, పరికల్పితే = చెప్పబడినదో, తత్ పాపమ్ = ఆ పాపము, భవేత్ = కలుగుగాక.

తా. అన్నగారు అడవికి వెళ్ళుటకు అనుమతించినవానికి సాయంప్రాతః సంధ్యాకాలములందు నిద్రించువానికి కలుగు పాపము కలుగుగాక. 44

మూ. యదగ్నిదాయకే పాపం యత్పాపం గురుతల్పగే,
మిత్రద్రోహే చ యత్పాపం తత్పాపం ప్రతిపద్యతామ్.

ప్ర. అ. అగ్నిదాయకే = నిప్పు పెట్టినవానియందు, యత్ = ఏ, పాపమ్ = పాపము కలుగునో, గురుతల్పగే = పూజ్యుల భార్యతో సంగము చేసినవానికి, యత్ = ఏ, పాపమ్ = పాపము కలుగునో, మిత్రద్రోహే = మిత్రద్రోహము చేసినవుడు, యత్ = ఏ, పాపమ్ = పాపము కలుగునో, తత్ = ఆ, పాపమ్ = పాపమును, ప్రతిపద్యతామ్ = పొందుగాక.

తా. అన్నగారి అరణ్యగమనానికి కారణమైనవానికి ఇతరుల గృహములను దహించినవానికి కలుగు పాపము, గురుభార్యాగమనము చేసినవానికి కలుగు పాపము, మిత్రద్రోహమువలన కలుగు పాపము కలుగుగాక. 45

మూ. దేవతానాం పితౄణాం చ మాతాపిత్రోస్తథైవ చ,
మా స్మ కార్షీత్స శుశ్రూషాం యస్యార్యోఽనుమతే గతః.

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతి ప్రకారము, గతః = వెళ్ళినాడో, సః = వాడు, దేవతానామ్ = దేవతలయొక్క, పితౄణామ్ = పితృదేవతలయొక్క, తథైవ చ = మరియు, మాతాపిత్రోః = తలిదండ్రులయొక్క, శుశ్రూషామ్ = శుశ్రూషను, మా స్మ కార్షీత్ = చేయకుండుగాక.

తా. నేను అన్నగారి అరణ్యగమనానికి కారణమైనచో, దేవతలకు,

పిత్రృదేవతలకు, తలిదండ్రులకు శుశ్రూషచేయనివానికి ఎట్టి పాపము వచ్చునో అట్టి పాపము నాకు కలుగుగాక. 46

మూ. సతాం లోకాత్సతాం కీర్త్యాః సజ్జుష్టాత్కర్మణస్తథా,
భ్రశ్యతు క్షిప్రమద్యైవ యస్యార్యోఽనుమతే గతః. 47

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతి యందు, గతః = వెళ్ళినాడో, ఆతడు, అద్యైవ = ఇప్పుడే, క్షిప్రమ్ = శీఘ్రముగా, సతామ్ = సత్పురుషులయొక్క, లోకాత్ = లోకమునుండి, సతామ్ = సత్పురుషులయొక్క, కీర్త్యాః = కీర్తినుండి, తథా = మరియు. సజ్జుష్టాత్ = సత్పురుషులచేత పొందబడిన, కర్మణః = కర్మనుండి, భ్రశ్యతు = భ్రష్టు డగుగాక.

తా. అన్నగారు అరణ్యమునకు వెళ్ళవలె నని అనుమతించినవాడు, ఇప్పుడే, వెంటనే, సత్పురుషులకు లభించు లోకమునుండి, సత్పురుషుల కీర్తినుండి, సత్పురుషులు ఆచరించు కర్మనుండి భ్రష్టు డగుగాక. 47

మూ. అపాస్య మాతృశుశ్రూషామనర్థే సోఽవతిష్ఠతామ్,
దీర్ఘబాహుర్మహావక్షా యస్యార్యోఽనుమతే గతః. 48

ప్ర. అ. దీర్ఘబాహుః = దీర్ఘము లైన బాహువులు కలవాడూ, మహావక్షాః = విశాల మైన వక్షఃస్థలము కలవాడూ అయిన, ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతియందు, గతః = వెళ్ళినాడో, సః = వాడు, మాతృశుశ్రూషామ్ = తల్లియొక్క శుశ్రూషను, అపాస్య = విడచి, అనర్థే = అనర్థమునందు, అవతిష్ఠతామ్ = ఉండుగాక.

తా. దీర్ఘబాహుడూ విశాలవక్షముకలవాడూ అయిన అన్నగారు అరణ్యమునకు వెళ్ళవలె నని కోరుకొన్న వానికి, తల్లి శుశ్రూష చేయుట మాని, అనర్థకర మైన పనులుచేయువానికి కలుగు పాపము కలుగుగాక. 48

మూ. బహుపుత్రో దరిద్రశ్చ జ్వరరోగసమన్వితః,
న భూయాత్సతతక్లేశీ యస్యార్యోఽనుమతే గతః. 49

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతియందు, గతః = వెళ్ళినాడో, సః = అతడు, బహుపుత్రః = చాలమంది

పుత్రులు కలవాడై, దరిద్రః = దరిద్రుడుగాను, జ్వరరోగసమన్వితః = జ్వరముతోను రోగముతోను కూడినవాడుగాను, సతతక్లేశీ = ఎల్లప్పుడును క్లేశములు కలవాడుగాను, భూయాత్ = అగుగాక.

తా. అన్నగారు ఎవరి అనుమతిచే వెళ్ళినాడో అతడు అత్యధికసంతానవంతుడై, దారిద్ర్యముతోను, జ్వరరోగములతోను ఎల్లప్పుడు బాధపడుచుండుగాక. నేను రాము డడవికి వెళ్ళుటకు కారణ మైనచో ఎంతటి పాపము చేసిన. వానికి పైన చెప్పిన బాధ లన్నీ వచ్చునో అన్ని బాధలూ నాకు కలుగుగాక.

మూ. ఆశామాశంసమానానాం దీనానామూర్ధ్వచక్షుషామ్,
ఆర్థినాం వితథాం కుర్యాద్యస్యార్యోఽనుమతే గతః. 50

ప్ర. అ. ఆర్యః = ఆర్యుడు, యస్య = ఎవనియొక్క, అనుమతే=అనుమతి యందు, గతః=వెళ్ళినాడో, అతడు, ఆశంసమానానామ్=కోరుచున్నవారూ, దీనానామ్ = దీనులూ, ఊర్ధ్వచక్షుషామ్ = పైకి ఎత్తబడిననే త్రములు కలవారూ అయిన, అర్థినామ్ = యాచకులయొక్క, ఆశామ్ = ఆశను, వితథామ్= వ్యర్థ మైనదానినిగా, కుర్యాత్=చేయుగాక.

తా. అన్నగారు అడవికి వెళ్లుటకు నేను నిమిత్త మైనచో నాకు, దీనులై పైకి చూచుచు, యాచించుచున్న యాచకుల ఆశను నిష్ఫలము చేసినవానికి వచ్చు పాపము వచ్చుగాక. 50

మూ. మాయయా రమతాం నిత్యం పరుషః పిశునోఽశుచిః,
రాజ్ఞో భీత స్స్వధర్మాత్మా యస్యార్యోఽనుమతే గతః.51

ప్ర. ఆ. ఆర్యః = పూజ్యు డైన అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతియందు, గతః = వెళ్ళినాడో, అతడు, పరుషః = క్రూరుడై, పిశునః = చాడీలు చెప్పుచున్న వాడై, అశుచిః = అపవిత్రుడై, అధర్మాత్మా = అధర్మాత్ముడై, నిత్యమ్ = ఎల్లప్పుడూ, రాజ్ఞః = రాజునుండి, భీతః = భయపడినవాడై, మాయయా=మోసముతో, రమతామ్=క్రీడించుగాక.

తా. రాముని అరణ్యగమనమునకు నేనే కారణ మైనచో, నాకు, క్రూరుడై చాడీలు చెప్పుచు, అపవిత్రుడై, అధర్మాత్ముడై, నిత్యము రాజున కెక్కడ వట్టు

బడుదుమో అని భయపడుచు, అందరిని మోసగించుచు జీవించువానికి ఎట్టి పాపము వచ్చునో అట్టి పాపము కలుగుగాక. 51

మూ. ఋతుస్నాతాం సతీం భార్యామృతుకాలానురోధినీమ్,
అతివర్తేత దుష్టాత్మా యస్యార్యోఽనుమతే గతః. 52

ప్ర. అ. ఆర్యః = ఆర్యుడు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతియందు, గతః = వెళ్ళినాడో, దుష్టాత్మా = అట్టి దుష్టబుద్ధి, ఋతుకాలానురోధినీమ్ = ఋతుకాలమును పాటించుచున్నదీ, ఋతుస్నాతామ్ = ఋతుస్నానము చేసినదీ, సతీమ్ = పతివ్రతా అయిన, భార్యామ్ = భార్యను, అతివర్తేత = అతిక్రమించుగాక.

తా. అన్నగారు ఆరణ్యమునకు వెళ్లుటకు నేను అనుమతించి ఉన్నచో, నాకు, ఋతుస్నాత యై, ఋతుకాలమును పాటించు పతివ్రత యైన భార్యను కలియని దుష్టాత్మున కెంత పాపము కల్గునో అంత పాపము కలుగుగాక. 52

మూ. ధర్మదారాన్ పరిత్యజ్య పరదారాన్నిషేవతామ్,
త్యక్తధర్మరతిర్మూఢో యస్యార్యోఽనుమతే గతః. 53

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతియందు, గతః = వెళ్ళినాడో, మూఢః = అట్టి మూఢుడు, త్యక్తధర్మరతిః = విడువబడిన ధర్మాసక్తి కలవాడై, ధర్మదారాన్ = ధర్మపత్నిని, పరిత్యజ్య = విడచి, పరదారాన్ = పరభార్యను, నిషేవతామ్ = సేవించుగాక.

తా. పూజ్యు డైన అన్నగారు అడవికి వెళ్ళవలె నని నేను కోరి ఉన్నచో నాకు, ధర్మమునందు ఆసక్తి లేక తన ధర్మపత్నిని విడచి పరభార్యాసంగము చేసిన మూఢాత్మునకు ఎట్టి పాపము కలుగునో అట్టి పాపము కలుగుగాక. 53

మూ. విప్రలుప్తప్రజాతస్య దుష్కృతం బ్రాహ్మణస్య యత్,
తదేవ ప్రతిపద్యేత యస్యార్యోఽనుమతే గతః. 54

ప్ర. అ. ఆర్యః = ఆర్యుడు, యస్య = ఎవనియొక్క, అనుమతే = సంమతిప్రకారము, గతః = వెళ్ళినాడో వాడు, విప్రలుప్తప్రజాతస్య = లోపించిన

సంతానము గల, బ్రాహ్మణస్య = బ్రాహ్మణునకు, యత్ = ఏ, దుష్కృతమ్= పాప ముండునో, తదేవ = దానినే, ప్రతిపద్యతామ్=పొందుగాక.

తా. ఆర్యుడు అరణ్యమునకు వెళ్లవలె నని కోరుకొన్నవానికి, సంతానము లేని బ్రాహ్మణునకు ఎంత పాప ముండునో- అనగా ఎంత పాపము చేసినచో బ్రాహ్మణుడు సంతానహీను డగునో- అంత పాపము కలుగుగాక. 54

మూ. పానీయదూషకే పాపం తథైవ విషదాయకే,
యత్తదేకః స లభతాం యస్యార్యోఽనుమతే గతః. 55

ప్ర. అ. ఆర్యః=ఆర్యుడు, యస్య=ఎవనియొక్క, అనుమతే=అనుమతి ప్రకారము, గతః=వెళ్ళినాడో, సః=అతడు, ఏకః=ఒక్కడే, పానీయదూషకే= బ్రాగేనీళ్ళను పాడుచేసినవానికిని, తథైవ = అట్లే, విషదాయకే = ఇతరులకు విషము పెట్టినవానికి, యత్=ఏ, పాపమ్ = పాపము గలదో, దానిని, లభతామ్ =పొందుగాక.

తా. అన్నగారు అరణ్యమునకు వెళ్లుటకు నేను కారణ మైనచో, బ్రాగే నీరు పాడుచేసినవానికీ, ఇతరులకు విషము ఇచ్చినవానికీ ఎట్టి పాపము కలుగునో ఆ పాప మంతా నా ఒక్కనికే కలుగుగాక. 55

మూ. బ్రాహ్మణాయోద్యతాం పూజాం విహన్తు కలుషేన్ద్రియః,
బాలవత్సాం చ గాం దోగ్ధు యస్యార్యోఽనుమతే గతః.

ప్ర. అ. ఆర్యః = పూజ్యు డైన రాముడు, యస్య = ఎవనియొక్క, అనుమతే = అనుమతియందు, గతః = వెళ్ళినాడో, ఆతడు, కలుషేన్ద్రియః = దుష్ట మైన ఇంద్రియములు కలవాడై, బ్రాహ్మణాయ = బ్రాహ్మణునికొరకు, ఉద్యతామ్ = సిద్ధము చేయబడిన, పూజామ్ = పూజను, విహన్తు = భగ్నము చేయుగాక. బాలవత్సామ్ = లేగ దూడ గల, గామ్ = గోవును, దోగ్ధు = పాలుపితుకుగాక.

తా. అన్నగారు అరణ్యమునకు వెళ్ళవలె నని నేను కోరి ఉన్నచో, నాకు దుష్టము లైన ఇంద్రియములు కలవాడై, బ్రాహ్మణునికొరకై సిద్ధము చేసిన పూజకు విఘాతముకలిగించువానికి ఎట్టి పాపము వచ్చునో, లేగదూడ ఉన్న ఆవు

పాలను, మూడక్కై మిగల్చకుండా పితికివేయు వానికి (లేదా ఈనిన పిదప పది రోజులు దాటకుండా ఆవుపాలు పిదుకువానికి) ఎట్టి పాపము వచ్చునో అట్టి పాపము వచ్చుగాక. 56

మూ. తృష్ణార్తం సతి పానీయే విప్రలమ్భేన యోజయేత్,
లభేత తస్య యత్పాపం యస్యార్యోఽనుమతే గతః. 57

ప్ర. అ. ఆర్యః=ఆర్యుడు, యస్య=ఎవనియొక్క, అనుమతే=అనుమతి యందు, గతః=వెళ్ళినాడో, వాడు, పానీయే = జలము, సతి=ఉన్నను, తృష్ణార్తమ్=దప్పికతో బాధపడువానిని, విప్రలంభేన=మోసముతో, యోజయేత్ =ఎవ్వడు కూర్చునో, తస్య=వానికి, యత్=ఏ, పాపమ్=పాపము కలుగునో, దానిని, లభేత = పొందుగాక.

తా. అన్నగారి అరణ్యగమనమునకు నేను కారణ మైనచో, నాకు,జలము ఉండికూడ లేదని చెప్పి, దప్పికొన్నవానిని మోసగించినవానికి కలుగు పాపము కలుగుగాక. 57

మూ. భక్త్యా వివదమానేషు మార్గమాశ్రిత్య పశ్యతః,
తస్య పాపేన యుజ్యేత యస్యార్యోఽనుమతే గతః. 58

ప్ర. అ. ఆర్యః = అన్నగారు, యస్య = ఎవనియొక్క, అనుమతే = సంమతిప్రకారము, గతః=వెళ్ళినాడో, అతడు, భక్త్యా = రెండు పక్షాలుగా విడిపోవుటచేత, వివదమానేషు=కలహించుచుండగా, మార్గమ్=మార్గమును, ఆశ్రిత్య =ఆశ్రయించి, పశ్యతః=చూచుచున్న, తస్య=అట్టివాని, పాపేన=పాపముతో, యుజ్యేత = కూడుగాక.

తా. అన్నగారు అడవికి వెళ్ళవలె నని నేను కోరి ఉన్నచో, నాకు, కొందరు రెండు పక్షాలుగా విడిపోయి కలహించుచుండగా, వారిని విడదీయక. మార్గములో నిలబడి చోద్యము చూచుచున్నవానికి ఎట్టి పాపము వచ్చునో అట్టి పాపము కలుగుగాక. 58

వి. ఇక్కడ 'భక్త్యా' అనగా విభక్తిచేత, అనగా రెండు వర్గాలుగా చీలిపోవుటచేత అని అర్థము.

మూ. విహీనాం పతిపుత్రాభ్యాం కౌసల్యాం పార్థివాత్మజః,
ఏవమాశ్వాసయన్నేవ దుఃఖార్తో నిపపాత హ. 59

ప్ర. అ. పార్థివాత్మజః = రాజకుమారు డైన భరతుడు, పతిపుత్రాభ్యామ్ = భర్తతోను పుత్రునితోను, విహీనామ్ = శూన్యురా లైన, కౌసల్యామ్ = కౌసల్యను, ఏవమ్ = ఈవిధముగా, ఆశ్వాసయన్నేవ = ఓదార్చుచునే, దుఃఖార్తః = దుఃఖార్తుడై, నిపపాత హ = క్రింద పడిపోయెను.

తా. పతి లేక, పుత్రునకు దూర మైన కౌసల్యను ఈ విధముగా ఓదార్చు చునే భరతుడు దుఃఖార్తుడై నేల పై పడిపోయెను. 59

మూ. తథా తు శపథైః కష్టైః శపమానమచేతనమ్,
భరతం శోకసంతప్తం కౌసల్యా వాక్యమబ్రవీత్. 60

ప్ర. అ. తథా = ఆవిధముగా, కష్టైః = కష్ట మైన, శపథైః = శపథముల చేత, శపమానమ్ = ఒట్లు పెట్టుకొనుచున్న, అచేతనమ్ = స్పృహ తప్పి పడిఉన్న, శోకసంతప్తమ్ = దుఃఖపీడితు డైన, భరతమ్ = భరతుని గూర్చి, కౌసల్యా = కౌసల్య, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. ఈ విధముగా కష్ట మైన శపథములతో ఒట్లు పెట్టుచు, దుఃఖార్తు డై స్పృహ తప్పి నేలపై పడిపోయిన భరతునితో కౌసల్య ఇట్లు పలికెను. 60

మూ. మమ దుఃఖమిదం పుత్ర భూయః సముపజాయతే,
శపథైః శపమానో హి ప్రాణానుపరుణత్సి మే. 61

ప్ర. అ. పుత్ర = పుత్రా! మమ = నాకు, ఇదం దుఃఖమ్ = ఈ దుఃఖము, భూయః = ఇంకను. సముపజాయతే = కలుగుచున్నది. శపథైః = శపథముల చేత, శపమానః = ఒట్లు పెట్టుచూ, మే = నాయొక్క, ప్రాణాన్ = ప్రాణములను, ఉపరుణత్సి హి = పీడించుచున్నావు కదా.

తా. కుమారా! నీవు ఈ విధముగా శపథములు చేసి, ఒట్లు పెట్టుచు నా ప్రాణములకు దుఃఖము కలిగించుచున్నావు. అందుచే నా దుఃఖము ఇంకను పెరిగిపోవుచున్నది. 61

మూ. దిష్ట్యా న చలితో ధర్మాదాత్మా తే సహలక్ష్మణః.
వత్స సత్యప్రతిజ్ఞో హి సతాం లోకమవాప్స్యసి. 62

ప్ర. అ. వత్స = కుమారా ! దిష్ట్యా = అదృష్టవశముచేత, తే = నీయొక్క, ఆత్మా = మనస్సు, ధర్మాత్ = ధర్మమునుండి, న చలితః = చలించలేదు. సత్య ప్రతిజ్ఞః = సత్య మైన ప్రతిజ్ఞ గల నీవు, సహలక్ష్మణః = లక్ష్మణసహితుడ వై, సతామ్ = సత్పురుషులయొక్క, లోకమ్ = లోకమును, అవాప్స్యసి = పొందగలవు.

తా. వత్సా ! పుణ్యవశముచే, నీ మనస్సు ధర్మమార్గమునుండి చలించ లేదు. సత్యప్రతిజ్ఞుడ వైన నీవు, లక్ష్మణసమేతుడ వై సత్పురుషుల లోకమును చేరగలవు. 62

మూ. ఇత్యుక్త్వా చాజ్ఞామానీయ భరతం భ్రాతృవత్సలమ్,
పరిష్వజ్య మహాబాహుం రురోద భృశదుఃఖితా. 63

ప్ర. అ. భ్రాతృవత్సలమ్ = సోదరునియందు ప్రేమ గల, భరతమ్ = భరతుని గూర్చి, ఇతి = ఇట్లు, ఉక్త్వా = పలికి, ఆజ్ఞామ్ = ఒడిని, ఆనీయ = పొందించి, మహాబాహుమ్ = గొప్ప బాహువులు గల ఆతనిని, పరిష్వజ్య = కౌగలించుకొని, భృశదుఃఖితా = చాలా దుఃఖించిన దై, రురోద = ఏడ్చెను.

తా. రామునియందు అత్యధిక మైన ప్రేమ గల ఆ భరతునితో ఇట్లు పలికి కౌసల్య ఆ మహాబాహుని ఒడిలో కూర్చుండబెట్టుకొని, కౌగలించుకొని, చాల దుఃఖించుచు ఏడ్చెను. 63

మూ. ఏవం విలపమానస్య దుఃఖార్తస్య మహాత్మనః,
మోహాచ్చ శోకసంరోధాద్బభూవ లులితం మనః. 64

ప్ర. అ. ఏవమ్ = ఇట్లు, విలపమానస్య = విలపించుచున్న, దుఃఖార్తస్య = దుఃఖార్తు డైన, మహాత్మనః = మహాత్ము డైన భరతునియొక్క, మనః = మనస్సు, మోహాచ్చ = మోహమువలనను, శోకసంరోధాత్ = దుఃఖముయొక్క పీడనమువలనను, లులితమ్ = నలిగినది, బభూవ = ఆయెను.

తా. దుఃఖార్తు డై ఈ విధముగా విలపించుచున్న ఆ మహాత్ముని మనస్సు మోహముచేతను, దుఃఖపీడచేతను చాలా నలిగిపోయెను. 64

మూ. లాలప్యమానస్య విచేతనస్య
ప్రణష్టబుద్ధేః పతితస్య భూమౌ,
ముహుర్ముహుర్నిఃశ్వసతశ్చ ఘర్మం
సా తస్య శోకేన జగామ రాత్రిః. 65

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
పఞ్చసప్తతితమః సర్గః.

ప్ర. అ. లాలప్యమానస్య = మిక్కిలి విలపించుచున్నవాడూ, విచేతనస్య = స్పృహ తప్పినవాడూ, ప్రణష్టబుద్ధేః = నశించిన బుద్ధికలవాడూ, భూమౌ = నేలపై, పతితస్య = పడినవాడూ, ముహుర్ముహుః = మాటి మాటికిని, ఘర్మమ్ = వేడిగా, నిఃశ్వసతః = నిట్టూర్చుచున్నవాడూ అయిన, తస్య = ఆ భరతునకు, రాత్రిః = రాత్రి, శోకేన = దుఃఖముతో, జగామ = గడచెను.

తా. ఎక్కువ విలపించుచు, చైతన్యరహితు డై, బుద్ధి నశించి, నేలపై పడి, మాటి మాటికిని వేడిగా నిట్టూర్చుచున్న ఆ భరతునకు ఆ రాత్రి దుఃఖముతో గడచెను. 65

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో డెబ్బదియైదవ సర్గ సమాప్తము.

అథ షట్సప్తతితమః సర్గః

[దశరథ మహారాజునకు దహనసంస్కారము]

మూ. తమేవం శోకసన్తప్తం భరతం కైకయీసుతమ్,
ఉవాచ వదతాం శ్రేష్ఠో వసిష్ఠః శ్రేష్ఠవాగృషిః. 1

ప్ర. అ. ఏవమ్ = ఈ విధముగా. శోకసంతప్తమ్ = శోకముచే తపింప చేయబడిన, కైకయీసుతమ్ = కైకేయి కుమారు డైన, తం భరతమ్ = ఆ భరతుని గూర్చి, వదతామ్ = మాటలాడువారిలో, శ్రేష్ఠః = శ్రేష్ఠుడూ, శ్రేష్ఠవాక్ = శ్రేష్ఠ మైన వాక్కు కలవాడూ అయిన, వసిష్ఠః ఋషిః = వసిష్ఠమహర్షి, ఉవాచ = పలికెను.

తా. ఈ విధముగా దుఃఖసంతప్తు డైన కైకయీకుమారు డైన భరతునితో మాటలలో నేర్పు కలవాడు, శ్రేష్ఠ మైన మాటలు మాటలాడువాడు అయిన వసిష్ఠ మహర్షి ఇట్లు పలికెను. 1

మూ. అలం శోకేన భద్రం తే రాజపుత్ర మహాయశః,
ప్రాప్తకాలం నరపతేః కురు సంయానముత్తమమ్. 2

ప్ర. అ. మహాయశః = గొప్ప కీర్తి గల, రాజపుత్ర = రాజకుమారా, తే = నీకు, భద్రమ్ = భద్ర మగుగాక. శోకేన = దుఃఖముచేత, అలమ్ = చాలును. నరపతేః = రాజుయొక్క, ప్రాప్తకాలమ్ = ప్రాప్తించిన సమయము గల, ఉత్తమమ్ = శ్రేష్ఠమయిన, సంయానమ్ = దీర్ఘప్రస్థానమును (ఉత్తరక్రియను), కురు = చేయుము.

తా. ఉత్తమ మైన కీర్తి గల రాజకుమారా ! నీకు మంగళ మగుగాక, దుఃఖించకుము. రాజునకు ఉత్తమ మైన ఉత్తరకర్మ చేయవలసిన సమయము కదా; ఆ ఉత్తరకర్మ చేయుము. 2

మూ. వసిష్ఠస్య వచః శ్రుత్వా భరతో ధారణాం గతః,
ప్రేతకార్యాణి సర్వాణి కారయామాస ధర్మవిత్. 3

ప్ర. అ. ధర్మవిత్ = ధర్మవేత్త యైన, భరతః=భరతుడు, వసిష్ఠస్య = వసిష్ఠునియొక్క, వచః= వాక్యమును, శ్రుత్వా=విని, ధారణామ్ = ధైర్యమును, గతః = పొందినవాడై, సర్వాణి = సమస్త మైన, ప్రేతకార్యాణి = ప్రేతకార్యములను, కారయామాస=చేయించెను (చేసెను).

తా. ధర్మవేత్త యైన భరతుడు వసిష్ఠుని మాటలు విని, ధైర్యము నవలంబించి, ప్రేతకార్యము లన్నింటిని చేయించెను. 3

మూ. ఉద్ధృతం తైలసంరోధాత్స తు భూమౌ నివేశితమ్,
ఆపీతపర్ణవదనః ప్రసుప్తమివ భూమిపమ్. 4

సంవేశ్య శయనే చాగ్ర్యే నానారత్నపరిష్కృతే,
తతో దశరథం పుత్రో విలలాప సుదుఃఖితః. 5

ప్ర. అ. సః పుత్రః=పుత్రు డైన ఆ భరతుడు, తైలసంరోధాత్=నూనె తొట్టినుండి, ఉద్ధృతమ్=పైకి తీయబడినవాడూ, భూమౌ=నేలపై, నివేశితమ్=ఉంచబడినవాడూ, ఆపీతవదనమ్ = పచ్చబడిన ముఖము కలవాడూ అయిన, ప్రసుప్తమివ=నిద్రపోవుచున్నవాడువలె ఉన్న, భూమిపమ్=రాజైన, దశరథమ్=దశరథుని, నానారత్నపరిష్కృతే=అనేకవిధము లైన రత్నములచేత పరిష్కరింపబడిన, అగ్ర్యే=శ్రేష్ఠ మైన, శయనే = శయనముపీద, సంవేశ్య=పరుండబెట్టి, తతః= అటుపిమ్మట, సుదుఃఖితః = చాలా దుఃఖితు డై, విలలాప = విలపించెను.

తా. దశరథమహారాజు కళేబరమును తైలద్రోణినుండి పైకి తీసి నేలపై ఉంచిరి. పచ్చ నైన ముఖముతో ఆతడు నిద్రపోవుచున్న ట్లుండెను. పిదప అతనిని అనేకరత్నములచే అలంకృత మైన శ్రేష్ఠ మైన శయనముపై పరుండబెట్టిరి. అట్టి దశరథుని చూచి కుమారు డైన భరతుడు చాలా దుఃఖించుచు విలపించెను. 4,5

మూ. కిం తే వ్యవసితం రాజన్ ప్రోషితే మయ్యనాగతే,
వివాస్య రామం ధర్మజ్ఞం లక్ష్మణం చ మహాబలమ్. 6

ప్ర. అ. రాజన్ = మహారాజా! ప్రోషితే = ప్రవాసమునకు వెళ్ళిన, మయి = నేను, అనాగతే = రాకుండగా, ధర్మజ్ఞమ్ = ధర్మము నెరిగిన, రామమ్ = రాముని, మహాబలమ్ = గొప్ప బలము గల, లక్ష్మణం చ = లక్ష్మణునీ, వివాస్య = దూరముగా పంపివేసి, తే = నీకు, కిమ్ = ఏమి, వ్యవసితమ్ = నిశ్చయింప బడినది?

తా. మహారాజా! ప్రవాసమునుండి నేను తిరిగి రాకుండగా, ధర్మవేత్త యైన రామునీ, మహాబలశాలి యైన లక్ష్మణునీ దూరముగా పంపివేసినావు కదా, నీవు ఏమి నిర్ణయము చేసికొని ఆట్లు చేసినావు? 6

మూ. క్వ యాస్యసి మహారాజ హిత్వేమం దుఃఖితం జనమ్,
హీనం పురుషసింహేన రామేణాక్లిష్టకర్మణా. 7

ప్ర అ. మహారాజ = మహారాజా! అక్లిష్టకర్మణా = శ్రమ లేని పనులు గల, పురుషసింహేన = పురుషశ్రేష్ఠు డైన, రామేణ = రామునితో, హీనమ్ = హీనుడూ, దుఃఖితమ్ = దుఃఖితుడూ అయిన, ఇమం జనమ్ = ఈ జనుణ్ణి, హిత్వా = విడచి, క్వ = ఎక్కడికి, యాస్యసి = వెళ్లెదవు.

తా. మహారాజా! శ్రమపడకుండా పనులు చేయగలవాడూ, పురుషశ్రేష్ఠుడూ అయిన రాముడు దగ్గర లేని, దుఃఖార్తుడ నైన నన్ను విడచి ఎక్కడికి వెళ్ళెదవు? 7

మూ. యోగక్షేమం తు తే రాజన్ కోఽస్మిన్ కల్పయితా పురే
త్వయి ప్రయాతే స్వస్తాత రామే చ వనమాశ్రితే. 8

ప్ర. అ. రాజన్ = రాజా, తాత = తండ్రీ, త్వయి = నీవు, స్వః = స్వర్గమును గూర్చి, ప్రయాతే = వెళ్ళినవాడ వగుచుండగా, రామే చ = రాముడు, వనమ్ = వనమును, ఆశ్రితే = ఆశ్రయించినవా డగుచుండగా, తే = నీయొక్క, అస్మిన్ = ఈ, పురే = పట్టణమునందు, కః = ఎవ్వడు, యోగక్షేమమ్ = యోగక్షేమములను, కల్పయితా = ఏర్పరచును.

తా. తండ్రీ : మహారాజా : నీవు స్వర్గమునకు వెళ్ళిపోయినావు. రాముడు అరణ్యమునకు వెళ్ళినాడు. ఇపుడు నీ అయోధ్యానగరమునకు సంబంధించిన యోగక్షేమములు చూచువా రెవరు ? 8

మూ. విధవా పృథివీ రాజం స్త్వయా హీనా న రాజతే,
హీనచన్ద్రేవ రజనీ నగరీ ప్రతిభాతి మా. 9

ప్ర. అ. రాజన్ = రాజా, త్వయా=నీతో, హీనా=హీనురా లైన, (నీవు లేని), పృథివీ=ఈ భూమి, విధవా = విధవయై. న రాజతే = ప్రకాశించుటలేదు. నగరీ=ఈ నగరము, హీనచన్ద్రా=హీను డైన చంద్రుడు గల (చంద్రుడు లేని) రజనీవ = రాత్రి వలె, మా=నన్ను గూర్చి, ప్రతిభాతి = కనబడుచున్నది.

తా. మహారాజా : నీవు లేని ఈ భూమి విధవ యై ప్రకాశహీనురా లై ఉన్నది. నాకు ఈ నగరము చంద్రుడు లేని రాత్రి వలె కనబడుచున్నది. 9

మూ. ఏవం విలపమానం తం భరతం దీనమానసమ్,
అబ్రవీద్వచనం భూయో వసిష్ఠస్తు మహామునిః. 10

ప్ర. అ. ఏవమ్=ఇట్లు, విలపమానమ్ = విలపించుచున్న, దీనమానసమ్= దీన మైన మనస్సు గల, తం భరతమ్=ఆ భరతుని గూర్చి, మహామునిః = మహాముని యైన, వసిష్ఠః=వసిష్ఠుడు, భూయః=మరల, వచనమ్=వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. దీన మైన మనస్సుతో ఈ విధముగా విలపించుచున్న భరతునితో మహాముని యైన వసిష్ఠుడు మరల ఇట్లు పలికెను. 10

మూ. ప్రేతకార్యాణి యాన్యస్య కర్తవ్యాని విశాం పతేః,
తాన్యవ్యగ్రం మహాబాహో క్రియన్తామవిచారితమ్. 11

ప్ర. అ. మహాబాహో=గొప్ప బాహువులు కలవాడా! అస్య=ఈ, విశాం పతేః=రాజునకు, యాని=ఏ, ప్రేతకార్యాణి=ప్రేతకార్యములు, కర్తవ్యాని = చేయ దగినవో, తాని=ఆ కార్యములు, అవిచారితమ్ = మరొక ఆలోచన ఏమీ లేకుండగా, అవ్యగ్రమ్=తొందరపాటు లేకుండగా, క్రియన్తామ్=చేయబడుగాక.

తా. గొప్ప బాహుళ్యులు కలవాడా ! ఇంక జాగు చేయక, తొందరపాటు లేక, ఈ రాజుకు జరుపవలసిన ప్రేతకార్యము లన్నీ జరుపుము. 11

మూ. తథేతి భరతో వాక్యం వసిష్ఠస్యాభిపూజ్య తత్,
ఋత్విక్పురోహితాచార్యాం స్త్వరయామాస సర్వశః. 12

ప్ర. అ. భరతః = భరతుడు, తథేతి = అట్లే చేసెదను అని, వసిష్ఠస్య = వసిష్ఠునియొక్క, తత్ = ఆ, వాక్యమ్ = వాక్యమును, అభిపూజ్య = మన్నించి, సర్వశః = అన్ని విధముల, ఋత్విక్పురోహితాచార్యాన్ = ఋత్విక్కులను, పురోహితులను, ఆచార్యులను, త్వరయామాస = తొందర పెట్టెను.

తా. భరతుడు "అటులనే చేసెదను" అని పలికి, వసిష్ఠుని మాటను గౌరవించి వివిధకార్యములు చేయుటకు ఋత్విక్కులను, పురోహితులను ఆచార్యులను తొందర పెట్టెను. 12

మూ. యే త్వగ్నయో నరేంద్రస్య చాగ్న్యగారాద్బహిష్కృతాః
ఋత్విగ్భిర్యాజకైశ్చైవ తేఽహ్రియన్త యథావిధి. 13

ప్ర. అ. నరేంద్రస్య = రాజుయొక్క, యే = ఏ, అగ్నయః = అగ్నులు, అగ్న్యగారాత్ = అగ్నిగృహమునుండి, బహిష్కృతాః = బైటికి తీసికొనిరాబడినవో, తే = అవి, యథావిధి = యథాశాస్త్రముగా, ఋత్విగ్భిః = ఋత్విక్కులచేతను, యాజకైశ్చైవ = పురోహితులచేతను, ఆహ్రియన్త = గ్రహింపబడినవి.

తా. అగ్నిగృహమునుండి బైటకు తీసికొనివచ్చిన దశరథుని అగ్నులను ఋత్విక్కులు, పురోహితులు యథాశాస్త్రముగా గ్రహించిరి. 13

మూ. శిబికాయామథారోప్య రాజానం గతచేతసమ్,
బాష్పకణ్ఠా విమనస స్తమూహుః పరిచారకాః. 14

ప్ర. అ. అథ = అటు పిమ్మట, పరిచారకాః = పరిచారకులు, గతచేతసమ్ = మరణించిన, రాజానమ్ = రాజును, శిబికాయామ్ = చిన్న పల్లకియందు, ఆరోప్య = ఎక్కించి, బాష్పకణ్ఠాః = బాష్పము కంఠములందు కలవారై, విమనసః = బాధ చెందిన మనస్సు కలవారై, తమ్ = ఆ రాజును, ఊహుః = మోసిరి.

తా. పిమ్మట పరిచారకులు, బాష్పముతో నిండిన కంఠములతో దుఃఖించుచు, మరణించిన ఆ రాజును చిన్న పల్లకిపై ఎక్కించి మోసికొని వెళ్ళిరి. 14

మూ. హిరణ్యం చ సువర్ణం చ వాసాంసి వివిధాని చ
ప్రకిరన్తో జనా మార్గం నృపతేరగ్రతో యయుః. 15

ప్ర. అ. జనాః = జనులు, నృపతేః = రాజుయొక్క, అగ్రతః = ఎదుట, హిరణ్యమ్ = పెండిని, సువర్ణం చ = బంగారమును, వివిధాని = అనేకవిధములైన, వాసాంసి చ = వస్త్రములను, ప్రకిరన్తః = చిమ్ముచు, మార్గమ్ = మార్గమును, యయుః = పొందిరి.

తా. రాజునకు ఎదుట వెండి, బంగారము, అనేకవిధా లైన వస్త్రములు చల్లుచు జనులు మార్గమునందు వెళ్ళిరి. 15

మూ. చన్దనాగురునిర్యాసాన్ సరళం పద్మకం తథా.
దేవదారూణి చాహృత్య క్షేపయన్తి తథాపరే. 16

గన్ధానుచ్చావచాంశ్చాన్యాం స్తత్ర గత్వాథ భూమిపమ్,
తత్ర సంవేశయామాసుశ్చితామధ్యే తమృత్విజః. 17

ప్ర. అ. తథా = అట్లే, అపరే = ఇతరులు, చన్దనాగురునిర్యాసాన్ = చందనమును అగురువును, గుగ్గిలమును, సరళమ్ = సరళ మను చెట్టు కఱ్ఱను, పద్మకమ్ = పద్మక మను చెట్టు కఱ్ఱను, దేవదారూణి చ = దేవదారుచెట్టు కఱ్ఱలను, అన్యాన్ = ఇతరము లైన, ఉచ్చావచాన్ = అనేకవిధము లైన, గన్ధాన్ = సుగంధద్రవ్యములను, ఆహృత్య = తీసికొని వచ్చి, తత్ర = అచటికి, గత్వా = వెళ్ళి, క్షేపయన్తి = పడవేసిరి. అథ = అటు పిమ్మట, ఋత్విజః = ఋత్విక్కులు, భూమిపమ్ = రాజును, తత్ర = అక్కడ, చితామధ్యే = చితిమధ్యలో, సంవేశయామాసుః = పరుండబెట్టిరి.

తా. మరి కొందరు చందనము, అగురువు, గుగ్గిలము, సరళ-పద్మక-దేవదారువృక్షముల కఱ్ఱలు, ఇంకా అనేకవిధా లైన గంధద్రవ్యములు తీసికొని వచ్చి అక్కడ వేసిరి. పిదప ఋత్విక్కులు ఆ రాజు కళేబరమును చితిమధ్యలో పరుండ బెట్టిరి. 16,17

మూ. తదా హుతాశనం హుత్వా జేపు స్తస్య తదృత్విజః,
జగుశ్చ తే యథాశాస్త్రం తత్ర సామాని సామగాః. 18

ప్ర. అ. తదా = అప్పుడు, తదృత్విజః = ఆతని ఋత్విక్కులు, తస్య = ఆ రాజుయొక్క, హుతాశనమ్ = అగ్నిని, హుత్వా = హోమము చేసి, జేపుః = జపించిరి. తత్ర = అక్కడ, తే సామగాః = సామవేదము గానము చేయువారు, యథాశాస్త్రమ్ = శాస్త్రానుసారముగా, సామాని = సామలను, జగుశ్చ = గానము చేసిరి.

తా. అప్పుడు దశరథుని ఋత్విక్కులు ఆతని అగ్నిలో హోమములు చేసి జపించిరి. సామగులు యథాశాస్త్రముగా సామగానము చేసిరి. 18

మూ. శిబికాభిశ్చ యానైశ్చ యథార్హం తస్య యోషితః,
నగరాన్నిర్యయు స్తత్ర వృద్ధైః పరివృతా స్తదా. 19

ప్ర. అ. తదా = అప్పుడు, తస్య = ఆతనియొక్క, యోషితః = స్త్రీలు, వృద్ధైః = వృద్ధులతో, పరివృతాః = కూడినవారై, యథార్హమ్ = తగిన విధముగా, శిబికాభిశ్చ = పల్లకీలచేతను, యానైశ్చ = ఇతరవాహనములచేతను, నగరాత్ = నగరమునుండి, తత్ర = అక్కడికి, నిర్యయుః = బయలుదేరి వచ్చిరి.

తా. రాజభార్య లందరును వృద్ధులు వెంట రాగా, తమ తమ అర్హత ననుసరించి పల్లకీలను, ఇతరవాహనములను ఎక్కి, నగరమునుండి బయలుదేరి వచ్చిరి. 19

మూ. ప్రసవ్యం చాపి తం చక్రుః ఋత్విజోఽగ్నిచితం నృపమ్,
స్త్రియశ్చ శోకసంతప్తాః కౌసల్యాప్రముఖా స్తదా. 20

ప్ర. అ. తదా = అప్పుడు, ఋత్విజః = ఋత్విక్కులూ, శోకసంతప్తాః = శోకముచే పీడింపబడిన, కౌసల్యాప్రముఖాః = కౌసల్య మొద లైన, స్త్రియశ్చ = స్త్రీలూ, అగ్నిచితమ్ = అగ్నిచయనము చేసిన, తం నృపమ్ = ఆ రాజును, ప్రసవ్యం చాపి చక్రుః = అప్రదక్షిణ పరిక్రమణము చేసిరి.

తా. అప్పుడు ఋత్విక్కులు, దుఃఖాక్రాంత లైన కౌసల్యాదిస్త్రీలు ఆహితాగ్ని యైన ఆ రాజుకు చుట్టు ఆప్రదక్షిణముగా తిరిగిరి. 20

మూ. క్రౌఞ్చీనామివ నారీణాం నినాదస్తత్ర శుశ్రువే,
ఆర్తానాం కరుణం కాలే క్రోశన్తీనాం సహస్రశః. 21

ప్ర. అ. తత్ర కాలే = ఆ సమయమునందు. ఆర్తానామ్ = దుఃఖపీడితలూ, కరుణమ్ = జాలి పుట్టించునట్లుగా, క్రోశన్తీనామ్ = ఏడ్చుచున్నవారూ అయిన, సహస్రశః = వేలకొలది, నారీణామ్ = స్త్రీలయొక్క, నినాదః = ధ్వని, క్రౌఞ్చీనామివ = ఆడ క్రౌంచపక్షుల ధ్వని వలె, శుశ్రువే = వినబడెను.

తా. ఆ సమయమున, అతిదీనముగా దుఃఖముతో ఏడ్చుచున్న వేలకొలది స్త్రీల రోదనధ్వని క్రౌంచపక్షుల ధ్వని వలె వినవచ్చెను. 21

మూ. తతో రుదన్త్యో వివశా విలప్య చ పునఃపునః,
యానేభ్యః సరయూతీరమవతేరుర్వరాఙ్గనాః. 22

ప్ర. అ. తతః = అటు పిమ్మట, రుదన్త్యః = ఏడ్చుచున్న, వివశాః = స్వాధీనము తప్పిన, వరాఙ్గనాః = స్త్రీలు, పునఃపునః = మాటిమాటికి, విలప్య = విలపించి, సరయూతీరమ్ = సరయూతీరము చేరి, యానేభ్యః = వాహనములనుండి, అవతేరుః = దిగిరి.

తా. పిమ్మట స్వాధీనము తప్పి, ఏడ్చుచున్న స్త్రీలు మాటి మాటికిని విలాపము చేసి సరయూనదీతీరమునందు యానములనుండి దిగిరి. 22

మూ. కృత్వోదకం తే భరతేన సార్ధం
కృపాఙ్గనా మన్త్రిపురోహితాశ్చ,
పురం ప్రవిశ్యాశ్రుపరీతనేత్రా
భూమౌ దశాహం వ్యనయన్త దుఃఖమ్. 23

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
షట్సప్తతితమః సర్గః.

ప్ర. అ. నృపాఙ్గనాః = రాజస్త్రీలు, తే = ఆ, మన్త్రిపురోహితాశ్చ = మంత్రులు

పురోహితులూ, భరతేన సార్ధమ్ = భరతునితో కూడా, ఉదకమ్ = ఉదకమును, కృత్వా = చేసి, అశ్రుపరీతనేత్రాః = కన్నీళ్ళతో నిండిన నేత్రములు కలవారై, పురమ్=పట్టణమును, ప్రవిశ్య=ప్రవేశించి, దశాహమ్=పది రోజుల కాలమును, భూమౌ=నేలపై శయనించి, దుఃఖమ్ = అతికష్టముగా, వ్యనయన్త=గడపిరి.

తా. ఆ రాజస్త్రీలూ, మంత్రిపురోహితాదులూ, భరతునితో పాటు తాము కూడా రాజునకు జలతర్పణములు ఇచ్చి, కన్నీళ్లతో నిండిన నేత్రములతో పురమును ప్రవేశించి, నేలమీదనే పరుండుచు, పది దివసములు అతికష్టముతో గడపిరి. 23

'బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో డెబ్బదిఆరవ సర్గ సమాప్తము.

అథ సప్తసప్తతితమః సర్గః

[భరతుడు తండ్రి శ్రాద్ధమున బ్రాహ్మణులకు ధనరత్నాదులను విరివిగా దానమిచ్చుట. పదుమూడవనాడు అస్థిసంచయనకార్యము నెరవేర్చుటకై భరతశత్రుఘ్నులు తండ్రికి దహనసంస్కారము చేసిన చోటికి పోయి విలపించుట. వసిష్ఠసుమంత్రులు వారి నోదార్చుట.]

మూ. తతో దశాహేఽతిగతే కృతశౌచో నృపాత్మజః,
ద్వాదశేఽహని సంప్రాప్తే శ్రాద్ధకర్మాణ్యకారయత్. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, దశాహే=పదవ రోజు, అతిగతే=గడచిన దగుచుండగా, కృతశౌచః=చేసికొనబడిన శుద్ధి గల, నృపాత్మజః=భరతుడు, ద్వాదశే=పండ్రెండవ, అహని=దినము, సంప్రాప్తే=వచ్చినదగుచుండగా, శ్రాద్ధకర్మాణి=శ్రాద్ధకర్మలను, అకారయత్=చేయించెను.

తా. పదవ దినము గడచిన పిమ్మట శుద్ధి చేసికొని, భరతుడు పండ్రెండవ దినమునందు శ్రాద్ధకర్మలు చేయించెను. 1

మూ. బ్రాహ్మణేభ్యో దదౌ రత్నం ధనమన్నం చ పుష్కలమ్,
వాసాంసి చ మహార్హాణి రత్నాని వివిధాని చ. 2

ప్ర. అ. బ్రాహ్మణేభ్యః=బ్రాహ్మణులకొరకు, రత్నమ్=రత్నములను, ధనమ్=ధనమును, పుష్కలమ్=పుష్కలమైన, అన్నమ్=అన్నమును, మహార్హాణి=గొప్ప విలువ గల, వాసాంసి=వస్త్రములను, వివిధాని=అనేక విధములైన, రత్నాని=శ్రేష్ఠవస్తువులను, దదౌ=ఇచ్చెను.

తా. భరతుడు, శ్రాద్ధసమయమునందు, బ్రాహ్మణులకు, రత్నములు, ధనము, పుష్కలమైన భోజనము, విలువైన వస్త్రములు, అనేకవిధములైన శ్రేష్ఠవస్తువులు దానము చేసెను. 2

మూ. బా స్తికం బహు ఋక్షం చ గాశ్చాపి శతశస్తథా,
దాసీదాసం చ యానం చ వేశ్మాని సుమహాన్తి చ, 3
బ్రాహ్మణేభ్యో దదౌ పుత్రో రాజ్ఞస్తస్యౌర్ధ్వదేహికమ్.

ప్ర. అ. పుత్రః = దశరథకుమారు డైన భరతుడు, తస్య = ఆ, రాజ్ఞః = రాజుయొక్క, ఔర్ధ్వదేహికమ్ = పరలౌకికక్రియ నుద్దేశించి, బ్రాహ్మణేభ్యః = బ్రాహ్మణులకు, బహు = అత్యధిక మైన, ఋక్షమ్ = తెల్లని, బా స్తికమ్ = మేకల గుంపును, తథా = అట్లే, శతశః = వందలకొలది, గాశ్చాపి = గోవులను, దాసీ దాసం చ = దాసీదాసులను, యానం చ = వాహనములను, సుమహాన్తి = చాల పెద్ద వైన, వేశ్మాని చ = గృహములను, దదౌ = ఇచ్చెను.

తా. దశరథుని పారలౌకికక్రియలు చేయు సమయమున భరతుడు అత్యధిక మైన తెల్లని మేకల మందను, వందల కొలది గోవులను, దాసదాసీ జనమును, వాహనములను, విశాల మైన గృహములను బ్రాహ్మణులకు దానము చేసెను. 3

మూ. తతః ప్రభాతసమయే దివసేఽథ త్రయోదశే, 4
విలలాప మహాబాహుర్భరతః శోకమూర్ఛితః,
శబ్దాపిహితకణ్ఠస్తు శోధనార్థముపాగతః, 5
చితామూలే పితుర్వాక్యమిదమాహ సుదుఃఖితః.

ప్ర. అ. తతః = పిమ్మట, త్రయోదశే = పదమూడవ, దివసే = దినము నందు, ప్రభాతసమయే = ప్రాతఃకాలసమయమునందు, అథ = అనంతరము, శోధ నార్థమ్ = దహనప్రదేశమును శోధించుటకు (అస్థిసంచయనము చేయుటకు), ఉపా గతః = వచ్చిన, మహాబాహుః = గొప్ప బాహువులుగల, భరతః = భరతుడు, శోకమూర్ఛితః = శోకముచేత వ్యాపింపబడినవాడై, శబ్దాపిహితకణ్ఠః = కప్పబడని ధ్వనిగల కంఠముగలవాడై, విలలాప = విలపించెను. పితుః = తండ్రియొక్క, చితా మూలే = చితిదగ్గర, సుదుఃఖితః = చాలదుఃఖించినవాడై, ఇదం వాక్యమ్ = ఈ వాక్యమును, ఆహ = పలికెను.

తా. పదమూడవ దినమున ప్రాతఃకాలమునందు, అస్థిసంచయనము చేయుటకై శ్మశానమునకు వెళ్ళిన మహాబాహు వగు ఆ భరతుడు, శోకాక్రాంతు

డై, ఎలుగెత్తి ఏడ్చెను. తండ్రి చితాస్థానమును సమీపించి, చాల దుఃఖించుచు ఇట్లు పలికెను. 4,5

మూ. తాత యస్మిన్ నిసృష్టోఽహం త్వయా భ్రాతరి రాఘవే,
తస్మిన్ వనం ప్రవ్రజితే శూన్యే త్యక్తోఽస్మ్యహం త్వయా.

ప్ర. అ. తాత = తండ్రీ ! యస్మిన్ = ఏ, భ్రాతరి = సోదరు డైన, రాఘవే = రామునియందు, అహమ్ = నేను, త్వయా = నీచేత, నిసృష్టః = అప్పగించ బడితినో, తస్మిన్ = ఆ రాముడు, వనమ్ = వనమును గూర్చి, ప్రవ్రజితే = ప్రవాసము వెళ్లగా, అహమ్ = నేను, త్వయా = నీచేత, శూన్యే = శూన్యమునందు, త్యక్తః = విడువబడినవాడను, అస్మి = అయితిని.

తా. తండ్రీ ! నీవు నన్ను ఏ రామునకు అప్పగించినావో ఆ రాముడు అరణ్యమునకు వెళ్ళిపోయినాడు. ఇక నన్నిపుడు శూన్యములో వదలివేసినావు. 6

మూ. యస్యాశ్చ గతిరనాథాయాః పుత్రః ప్రవాజితో వనమ్, 7
తామమ్బాం తాత కౌసల్యాం త్యక్త్వా త్వం క్వ గతో నృప.

ప్ర. అ. నృప = మహారాజా ! తాత = తండ్రీ, అనాథాయాః = అనాథురా లైన, యస్యాః = ఏ కౌసల్యకు, గతిః = గతి యైన, పుత్రః = కుమారుడు, వనమ్ = వనమును గూర్చి, ప్రవ్రాజితః = పంపివేయబడినాడో, తామ్ = అట్టి, అమ్బామ్ = తల్లి యైన, కౌసల్యామ్ = కౌసల్యను, త్యక్త్వా = విడచి, క్వ = ఎక్కడికి, గతః = వెళ్ళినావు ?

తా. మహారాజా ! తండ్రీ ! అనాథురా లైన కౌసల్యకు గతి కావలసి యున్న రాముని అరణ్యమునకు పంపివేసి, ఇపుడు నీవు కూడ ఆమెను విడచి ఎక్కడికి వెళ్ళిపోయినావు ? 7

మూ. దృష్ట్వా భస్మారుణం తచ్చ దగ్ధాస్థి స్థానమణ్డలమ్, 8
పితుః శరీరనిర్వాణం నిష్టనన్ విషసాద సః.

ప్ర. అ. సః = అతడు, భస్మారుణమ్ = భస్మముచేత, ఎఱ్ఱనైనదీ, దగ్ధాస్థి = కాల్చబడిన ఎముకలుకలదీ, పితుః = తండ్రియొక్క, శరీరనిర్వాణమ్ =

శరీరమును అదృశ్యమునుగా చేసినదీ అయిన, తత్=ఆ, స్థానమణ్డలమ్ = చితా స్థానమునం దున్న మండలాకారమును, దృష్ట్వా = చూచి, నిష్టనన్ = ధ్వని చేయుచు, విషసాద=దుఃఖించెను.

తా. ఆతడు అక్కడ ఎముకలు దగ్ధములు కాగా, భస్మముచేత ఎఱ్ఱగా ఉన్న, తన తండ్రి శరీరమును అదృశ్యముచేసిన ఆ మండలాకార మైన స్థాన మును చూచి బిగ్గరగా ఏడ్చెను. 8

మూ. స తు దృష్ట్వా రుదన్ దీనః పపాత ధరణీతలే, 9
ఉత్తాప్యమానః శక్రస్య యన్త్రిధ్వజ ఇవ చ్యుతః.

ప్ర. అ. సః తు=ఆ భరతుడు, దృష్ట్వా=చూచి, దీనః=దీనుడై, రుదన్ =ఏడ్చుచు, ఉత్తాప్యమానః = లేపబడుచున్నవై, చ్యుతః=క్రిందికి జారి పడిన, శక్రస్య = ఇంద్రునియొక్క, యన్త్రిధ్వజః ఇవ = యంత్రముపై అమర్చిన ధ్వజము వలె, ధరణీతలే=నేలపై, పపాత=పడెను.

తా. భరతుడు ఆ చితాస్థానము చూచి, ఏడ్చుచు, దీనుడై, పైకి ఎత్తు చుండగా జారి క్రింద పడిపోయిన, యంత్రబద్ధ మైన ఇంద్రధ్వజము వలె నేలపై పడెను. 9

మూ. అభిపేతుస్తతః సర్వే తస్యామాత్యాః శుచివ్రతమ్. 10
అన్తకాలే నిపతితం యయాతిమృషయో యథా.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, సర్వే=సమస్త మైన, తస్య అమాత్యాః= ఆతని మంత్రులు, శుచివ్రతమ్=పరిశుద్ధ మైన నియమములు గల ఆతనిని, అన్త కాలే = మరణసమయమందు, నిపతితమ్=క్రింద పడిన, యయాతిమ్=యయా తిని, ఋషయో యథా=ఋషులు వలె, అభిపేతుః = తొందరగా సమీపించిరి.

తా. అప్పు డాతని మంత్రు లందరును, అంతకాలమునందు క్రింద పడి పోయిన యయాతిని ఋషులు వచ్చి చుట్టుముట్టి నట్లు, శుద్ధ మైన నియమములు గల ఆ భరతుని శీఘ్రముగా సమీపించిరి. 10

మూ. శత్రుఘ్నశ్చాపి భరతం దృష్ట్వా శోకపరిప్లుతః, 11
విసంజ్ఞో న్యపతద్భూమౌ భూమిపాలమనుస్మరన్.

ప్ర. అ. శత్రుఘ్నశ్చాపి = శత్రుఘ్నుడు కూడా, భరతమ్ = భరతుని, దృష్ట్వా = చూచి, శోకపరిప్లుతః = శోకముతో నిండినవాడై, భూమిపాలమ్ = రాజును, అనుస్మరన్ = స్మరించుచు, విసంజ్ఞః = సంజ్ఞ లేని వాడై, భువి = నేలపై, న్యపతత్ = పడెను.

తా. శత్రుఘ్నుడు కూడ, భరతుని చూచి, శోకముతో వ్యాకులు డై, రాజును స్మరించుచు, స్పృహ తప్పి నేలపై పడెను. 11

మూ. ఉన్మత్త ఇవ నిశ్చేతా విలలాప సుదుఃఖితః, 12
స్మృత్వా పితుర్గుణాఞ్జ్ఞాని తాని తాని తథా తథా.

ప్ర. అ. పితుః = తండ్రియొక్క, తాని తాని = ఆ యా, గుణాఞ్జ్ఞాని = మంచి గుణములు గల అవయవములను, తథా తథా = ఆ యా విధముగా, స్మృత్వా = స్మరించి, ఉన్మత్తః ఇవ = పిచ్చివాడు వలె, నిశ్చేతాః = మనఃస్థైర్యము లేనివాడై, సుదుఃఖితః = చాల దుఃఖించినవాడై, విలలాప = విలపించెను.

తా. తండ్రియొక్క శ్రేష్ఠము లైన ఆ యా అవయవములను ఆ యా విధములుగా స్మరించుచు, పిచ్చివాడు వలె, మనఃస్థైర్యము కోల్పోయి, చాలా దుఃఖించుచు, విలపించెను. 12

మూ. మన్థరాప్రభవస్తీవ్రః కైకేయీగ్రాహసంకులః, 13
వరదానమయోఽక్షోభ్యోఽమజ్జయచ్ఛోకసాగరః.

ప్ర. అ. మన్థరాప్రభవః = మంథర ఉత్పత్తిస్థానముగా కలదీ, కైకేయీ గ్రాహసంకులః = కైకేయి అను మొసలిచే వ్యాకుల మైనదీ, అక్షోభ్యః = క్షోభింప శక్యముకానిదీ, తీవ్రః = తీవ్రమూ అయిన, వరదానమయః = వరదానవికార మైన, శోకసాగరః = శోకసముద్రము, అమజ్జయత్ = ముంచివేసెను.

తా. మంథరనుండి పుట్టినదీ, కైకేయి అనే మొసలిచే భయంకర మైనదీ, తీవ్రమూ, క్షోభింపశక్యము కానిదీ అయిన, వరదాన మనే సముద్రము అందరినీ ముంచివేసినది. 13

మూ. సుకుమారం చ బాలం చ సతతం లాలితం త్వయా. 14
క్వ తాత భరతం హిత్వా విలపన్తం గతో భవాన్,

ప్ర. అ. తాత = తండ్రీ: సుకుమారమ్ = సుకుమారుడూ, బాలం చ = బాలుడూ, త్వయా = నీచేత, సతతమ్ = ఎల్లప్పుడూ, లాలితమ్ = లాలన చేయబడిన వాడూ, విలపన్తమ్ = విలపించుచున్న వాడూ అయిన, భరతమ్ = భరతుని. హిత్వా = విడచి, భవాన్ = నీవు, క్వ = ఎచటికి, గతః = వెళ్ళినావు ?

తా. తండ్రీ ! సుకుమారుడు, బాలుడు సర్వదా నీచేత లాలింపబడినవాడు అయిన భరతుడు ఈ విధముగా విలపించుచుండగా విడచి ఎక్కడికి వెళ్ళి పోయినావు ? 14

మూ. నను భోజ్యేషు పానేషు వస్త్రేష్వాభరణేషు చ. 15
ప్రవారయసి నః సర్వాన్ తన్నః కోఽన్యః కరిష్యతి.

ప్ర. అ. భోజ్యేషు = భుజింపదగినవాటి విషయమునందు, పానేషు = పానముల విషయమునందు, వస్త్రేషు = వస్త్రముల విషయమునందు, ఆభరణేషు చ = ఆలంకారముల విషయమునందు, నః సర్వాన్ = మమ్ముల నందరిని, ప్రవారయసి ననుఁ = ఇష్టమైన వాటిని కోరుకొనునట్లు చేయుచుండెడివాడవు కదా: తత్ = దానిని, నః = మాకు, అన్యః = మరి యొకడు, కః = ఎవడు, కరిష్యతి = చేయగలడు ?

తా. మీకు కావలసిన భోజ్యములు, పానీయములు, వస్త్రములు ఆలంకారములు తీసికొనుడని అనుచు మా కందరికీ ఆ యా వస్తువులను ఇచ్చుచుండెడివాడవు కదా: మా కట్లు మరి యెవ్వరు చేయగలరు ? 15

మూ. అవదారణకాలే తు పృథివీ నావదీర్యతే, 16
యా విహీనా త్వయా రాజ్ఞా ధర్మజ్ఞేన మహాత్మనా.

ప్ర. ఆ. ధర్మజ్ఞేన = ధర్మముల నెరిగినవాడవు, మహాత్మనా = మహాత్ముడవు. రాజ్ఞా = రాజువు అయిన, త్వయా = నీతో, యా = ఏ భూమి, విహీనా = శూన్యమైనదో, పృథివీ = ఆ భూమి. అవదీరణకాలే = బ్రద్దలైపోవలసిన సమయమునందు, నావదీర్యతే = బ్రద్దలగుటలేదు.

తా. ధర్మాత్ముడవు, మహాత్ముడవు, రాజువు అయిన నీవు లేని ఈ భూమి బ్రద్దలైపోవలసి ఉన్నది, కాని అట్లు బ్రద్దలగుటలేదు. 16

మూ. పితరి స్వర్గమాపన్నే రామే చారణ్యమాశ్రితే, 17
కిం మే జీవితసామర్థ్యం ప్రవేక్ష్యామి హుతాశనమ్.

ప్ర. అ. పితరి = తండ్రి, స్వర్గమ్ = స్వర్గమును, ఆపన్నే = పొందిన వాడగుచుండగా, రామే చ = రాముడు, అరణ్యమ్ = అరణ్యమును, ఆశ్రితే = ఆశ్రయించినవా డగుచుండగా, మే = నాకు, జీవితసామర్థ్యమ్ = జీవించుటకు సామర్థ్యము, కిమ్ = ఏమి ఉన్నది ? హుతాశనమ్ = అగ్నిని, ప్రవేక్ష్యామి = ప్రవేశించెదను.

తా. తండ్రి స్వర్గస్థుడైనాడు. రాముడు అరణ్యమునకు వెళ్ళిపోయినాడు. ఇంక నాకు జీవించుటకు సామర్థ్య మెక్కడిది ? అగ్నిలో ప్రవేశించెదను. 17

మూ. హీనో భ్రాత్రా చ పిత్రా చ శూన్యామిక్ష్వాకు పాలితామ్,
అయోధ్యాం న ప్రవేక్ష్యామి ప్రవేక్ష్యామి తపోవనమ్.

ప్ర. అ. భ్రాత్రా = సోదరునితోడను, పిత్రా చ = తండ్రితోను, హీనః = హీనుడ నైన నేను, శూన్యామ్ = శూన్య మైపోయిన, ఇక్ష్వాకుపాలితామ్ = ఇక్ష్వాకువంశీయులచేత పాలింపబడిన, అయోధ్యామ్ = అయోధ్యను, న ప్రవేక్ష్యామి = ప్రవేశించను. తపోవనమ్ = తపోవనమును, ప్రవేక్ష్యామి = ప్రవేశించెదను.

తా. సోదరుడూ, తండ్రి లేని నేను, ఇక్ష్వాకువంశీయులచే పాలిత మైన ఈ శూన్య మైపోయిన అయోధ్యను ప్రవేశించను. తపోవనమును ప్రవేశించెదను.

మూ. తయోర్విలపితం శ్రుత్వా వ్యసనం చాన్వవేక్ష్య తత్, 19
భృశమార్తతరా భూయః సర్వ ఏవానుగామినః.

ప్ర. అ. తయోః = వారిద్దరియొక్క, విలపితమ్ = విలాపమును, శ్రుత్వా = విని, తత్ = ఆ, వ్యసనమ్ = అపదను, అన్వవేక్ష్య = చూచి, సర్వే = సమస్త మైన, అనుగామినః = అనుచరులు, భూయః = మరల, భృశమ్ = అధికముగా, ఆర్తతరాః = మిక్కిలి ఆర్తులుగా అయిరి.

తా. వా రిద్దరి విలాపములు విని, వచ్చి పడిన ఆ ఆపదను చూచి, అనుచరు లందరు చాల దుఃఖితు లైరి. 19

మూ. తతో విషణ్ణౌ భ్రాన్తౌ చ శత్రుఘ్నభరతావుభౌ, 21
ధరణ్యాం సంవ్యవేష్టేతాం భగ్నశృఙ్గావివర్షభౌ.

ప్ర. అ. తతః = అటుపిమ్మట, విషణ్ణౌ = దుఃఖితులైన. భ్రాన్తౌ చ = అలసిన, ఉభౌ = ఇద్దరైన, శత్రుఘ్నభరతౌ = శత్రుఘ్నభరతులు, భగ్న శృఙ్గౌ = విరుగగొట్టబడిన కొమ్ములు గల, ఋషభౌ ఇవ = వృషభములు వలె, ధరణ్యామ్ = భూమిమీద, సంవ్యవేష్టేతామ్ = దొర్లిరి.

తా. దుఃఖితులై అలసిపోయిన ఆ శత్రుఘ్నభరతు లిద్దరూ కొమ్ములు విరగగొట్టిన రెండు వృషభములు వలె నేలపై దొర్లిరి. 20

మూ. తతః ప్రకృతిమాన్ వైద్యః పితురేషాం పురోహితః. 21
వసిష్ఠో భరతం వాక్యముత్థాప్య తమువాచ హ.

ప్ర. అ. తతః = అటు పిమ్మట, ప్రకృతిమాన్ = ఉత్తమస్వభావము కలవాడూ, వైద్యః = జ్ఞానవంతుడూ, ఏషామ్ = వీరియొక్క, పితుః = తండ్రి యొక్క, పురోహితః = పురోహితుడూ అయిన, వసిష్ఠః = వసిష్ఠుడు, తమ్ = ఆ, భరతమ్ = భరతుని, ఉత్థాప్య = లేవదీసి, వాక్యమ్ = వాక్యమును, ఉవాచ హ = పలికెను.

తా. అప్పుడు ఉత్తమస్వభావము కలవాడూ, జ్ఞానవంతుడూ, వీరి తండ్రికి పురోహితుడూ అయిన వసిష్ఠుడు ఆ భరతుని లేవదీసి, ఇట్లు పలికెను.

మూ. త్రయోదశోఽయం దివసః పితుర్వృత్తస్య తే విభో, 22
సావశేషాస్థినిచయే కిమిహ త్వం విలమ్బసే.

ప్ర. అ. విభో = ఓ ప్రభూ! అయమ్ = ఇది, వృత్తస్య = మరణించిన, తే పితుః = నీ తండ్రియొక్క, త్రయోదశః = పదమూడవ దైన, దివసః = దివసము. సావశేషాస్థినిచయే = అస్థిసంచయనము ఇంకను మిగిలి ఉండగా, త్వమ్ = నీవు, ఇహ = ఇక్కడ, కిమ్ = ఎందుకు, విలమ్బసే = ఆలస్యము చేయు చున్నావు.

తా. ప్రభు వైన ఓ భరతా! నీ తండ్రి మరణించి ఇది పదమూడవ దివసము. అస్థిసంచయనకార్యము ఇంకను మిగిలి ఉన్నది. నీవిక్కడ ఆలస్యము చేయుచున్నా వేమి? 22

మూ. త్రీణి ద్వన్ద్వాని భూతేషు ప్రవృత్తాన్యవిశేషతః, 23
తేషు చాపరిహార్యేషు నైవం భవితుమర్హసి.

ప్ర. అ. త్రీణి = మూడు, ద్వన్ద్వాని = ద్వంద్వములు - ఆకలిదప్పులు, సుఖదుఃఖములు, జరామరణములు అనునవి, భూతేషు=ప్రాణులందు, అవిశేషతః=విశేష మేమియు లేకుండగా, ప్రవృత్తాని=ప్రవర్తించుచున్నవి. తేషు= అవి, అపరిహార్యేషు=పరిహరింప శక్యముకానివి అగుచుండగా, ఏవమ్=ఇట్లు, భవితుమ్=అగుటకు, నార్హసి = తగవు.

తా. ఆకలిదప్పులు, సుఖదుఃఖములు, జరామరణములు లేదా జన్మ మరణములు అను మూడు జంటలు అన్ని ప్రాణులవిషయమునను భేద మేమీ లేకుండా ప్రవర్తించును. అవి పరిహరింప శక్యము కానివి. అట్టి స్థితిలో నీ విట్లు అగుట బాగులేదు. 23

మూ. సుమన్త్రశ్చాపి శత్రుఘ్నముత్థాప్యాభిప్రసాద్య చ, 24
శ్రావయామాస తత్త్వజ్ఞః సర్వభూతభవాభవమ్.

ప్ర. అ. తత్త్వజ్ఞః = తత్త్వవేత్త యైన, సుమన్త్రశ్చాపి=సుమంత్రుడు కూడ, శత్రుఘ్నమ్=శత్రుఘ్నుని, ఉత్థాప్య = లేవదీసి, అభిప్రసాద్య చ = దూరడిల్లజేసి, సర్వభూతభవాభవమ్ = సమస్తప్రాణుల జన్మమరణములను గూర్చి, శ్రావయామాస=వినిపించెను.

తా. తత్త్వవేత్త యైన సుమంత్రుడు శత్రుఘ్నుని లేవదీసి, సకలప్రాణులకు జన్మమరణములు తప్పనివి అను విషయమును బోధించెను. 24

మూ. ఉత్థితౌ చ నరవ్యాఘ్రౌ ప్రకాశేతే యశస్వినౌ, 25
వర్షాతపపరిగ్లానౌ పృథగిన్ద్రధ్వజావివ.

ప్ర. అ. ఉత్థితౌ = లేచిన, యశస్వినౌ = కీర్తిమంతు లైన, నరవ్యాఘ్రౌ =ఆ నరశ్రేష్ఠులు, పృథక్ = వేరువేరుగా, వర్షాతపపరిగ్లానౌ=వర్షముచేతను, ఎండచేతను వాడిపోయిన, ఇన్ద్రధ్వజావివ=ఇంద్రధ్వజములు వలె, ప్రకాశేతే= ప్రకాశించిరి.

తా. నేలనుంచి లేచిన ఆ యశఃశాలు లిరువురూ, ఒక మారు వర్షమునకు తడిసి, పిదప ఎండకు ఎండి రంగుమారిన రెండు ఇంద్రధ్వజముల వలె ఉండిరి.

మూ. అశ్రూణి పరిమృద్నన్తౌ రక్తాక్షౌ దీనభాషిణౌ,
అమాత్యాస్త్వరయన్తి స్మ తనయౌ చాపరాః క్రియాః.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
సప్తసప్తతితమః సర్గః.

ప్ర. అ. అశ్రూణి = కన్నీళ్ళను, పరిమృద్నన్తౌ = తుడుచుకొనుచున్న, రక్తాక్షౌ = ఎఱ్ఱనైన నేత్రములు గల, దీనభాషిణౌ = దీనముగా మాటలాడు చున్న, తనయౌ = రాజకుమారులను, అమాత్యాః = మంత్రులు, అపరాః = ఇతర మైన, క్రియాః = కర్మలను గూర్చి, త్వరయన్తి స్మ = తొందర పెట్టిరి.

తా. కన్నీరు తుడుచుకొనుచు, ఎఱ్ఱబడిన కళ్ళతో దీనముగా మాటలాడు చున్న ఆ రాజకుమారులను, అమాత్యులు, మిగిలిన పనులు చేయుటకు తొందర బెట్టిరి. 26

'బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
డెబ్బదియేడవ సర్గ సమాప్తము.

అథ అష్టసప్తతితమః సర్గః

[శత్రుఘ్నుని రోషము. అతడు గూనిదానిని పట్టి ఈడ్చుట. భరతుడు వారించగా మూర్ఛిల్లిన ఆమెను విడచిపెట్టుట].

మూ. అథ యాత్రాం సమీహన్తం శత్రుఘ్నో లక్ష్మణానుజః,
భరతం శోకసంతప్తమిదం వచనమబ్రవీత్. 1

ప్ర. అ. అథ=అటు పిమ్మట, యాత్రామ్=రాముని దగ్గరకు యాత్రను, సమీహన్తమ్ = కోరుచున్న, శోకసంతప్తమ్ = శోకముచేత తపింపచేయబడిన, భరతమ్ = భరతుని గూర్చి, లక్ష్మణానుజః=లక్ష్మణునితమ్ముడైన, శత్రుఘ్నః = శత్రుఘ్నుడు, ఇదమ్ = ఈ, వచనమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. అనంతరము రాముని వద్దకు వెళ్ళవలె ననియోచించుచున్న, శోకసంతప్తుడైన భరతునితో లక్ష్మణుని తమ్ముడైన శత్రుఘ్నుడిట్లు పలికెను. 1

మూ. గతిర్యః సర్వభూతానాం దుఃఖే కిం పునరాత్మనః,
స రామః సత్త్వసంపన్నః స్త్రియా ప్రవ్రాజితో వనమ్. 2

ప్ర. అ. యః = ఎవ్వడు, సర్వభూతానామ్ = సకలభూతములకు, గతిః =గతియో, ఆత్మనః = తనయొక్క (మన), దుఃఖే=దుఃఖమునందు, కిం పునః =చెప్ప నేల, సః=అట్టి, సత్త్వసంపన్నః=బలముతో కూడిన, రామః=రాముడు, స్త్రియా=స్త్రీచేత, వనమ్=వనమును గూర్చి, ప్రవ్రాజితః = పంపివేయబడినాడు.

తా. బలశాలి యైన రాముడు సకలప్రాణులకును గతి యైనవాడు. మనకు ఆపద వచ్చినపుడు ఆతడే రక్షకుడని వేరుగా చెప్పవలెనా: అట్టి రాముని ఒక ఆడుది వనమునకు పంపివేసినది. 2

మూ. బలవాన్ వీర్యసంపన్నో లక్ష్మణో నామ యోఽప్యసౌ,
కిం న మోచయతే రామం కృత్వా స్మ పితృనిగ్రహమ్.

ప్ర. అ. బలవాన్ = బలము కలవాడూ, వీర్యసంపన్నః = వీర్యవంతుడూ, అయిన, లక్ష్మణో నామ = లక్ష్మణు డను ప్రసిద్ధి గల, యః = ఏ, మన సోదరుడు గలడో, అసౌ అపి = ఇత డైనను, పిత్రనిగ్రహమ్ = తండ్రియొక్క నిగ్రహమును, కృత్వా = చేసి, రామమ్ = రాముని, కిమ్ = ఎందువలన, న మోచయతే స్మ = విడిపించలేదో :

తా. బలవంతుడూ, పరాక్రమవంతుడూ అయిన మన సోదరుడు లక్ష్మణుడు ఇక్కడనే ఉండెను కదా; ఆత డైనను తండ్రిని నిగ్రహించి రాముని ఎందుకు ఈ ప్రవాసమునుండి విడిపింపలేదో : 3

మూ. పూర్వమేవ తు నిగ్రాహ్యః సమవేక్ష్య నయానయౌ,
ఉత్పథం యః సమారూఢో రాజా నార్యా వశంగతః. 4

ప్ర. అ. యః = ఎవ్వడు, నార్యాః = స్త్రీయొక్క, వశమ్ = వశమును, గతః = పొందినవా డై, ఉత్పథమ్ = అమార్గమును, సమారూఢః = అధిష్ఠించినాడో, రాజా = అట్టి రాజు, నయానయౌ = న్యాయాన్యాయములను, సమవేక్ష్య = పరీక్షించి, పూర్వమేవ = ముందుగానే, నిగ్రాహ్యః = నిగ్రహించదగినవాడు.

తా. స్త్రీకి వశు డై అమార్గమున సంచరించుచున్న రాజును, న్యాయాన్యాయములు పరీక్షించి, ముందుగానే నిగ్రహించినచో బాగుండెడిది. 4

మూ. ఇతి సంభాషమాణే తు శత్రుఘ్నే లక్ష్మణానుజే,
ప్రాగ్ద్వారేఽభూత్తదా కుబ్జా సర్వాభరణభూషితా. 5

ప్ర. అ. లక్ష్మణానుజే = లక్ష్మణుని తమ్ము డైన, శత్రుఘ్నే = శత్రుఘ్నుడు, ఇతి = ఇట్లు, సంభాషమాణే = మాటలాడుచుండగా, తదా = అప్పుడు, కుబ్జా = గూను డైన మంథర, సర్వాభరణభూషితా = సమస్త మైన అలంకారములచేత అలంకరించబడినదై, ప్రాగ్ద్వారే = తూర్పు ద్వారమునందు, అభూత్ = ఉండెను.

తా. లక్ష్మణుని తమ్ము డైన శత్రుఘ్నుడు ఇట్లు మాటలాడుచున్న సమయమునందు, మంథర సర్వాభరణములు అలంకరించుకొని, తూర్పు ద్వారమునందు కనబడెను. 5

మూ. లిప్తా చన్దనసారేణ రాజవస్త్రాణి బిభ్రతీ,
వివిధం వివిధైస్తైస్తైర్భూషణైశ్చ విభూషితా. 6

ప్ర. అ. చన్దనసారేణ = శ్రేష్ఠ మైన చందనముచేత, లిప్తా=పూయబడిన దై, రాజవస్త్రాణి = రాజుకు తగిన వస్త్రములను, బిభ్రతీ = ధరించుచున్న దై, వివిధైః = అనేకవిధము లైన, తైస్తైః = ఆ యా, భూషణైశ్చ = అలంకారముల చేత కూడ, వివిధమ్ = అనేకవిధములుగా, విభూషితా = అలంకరించబడిన దై, ఉండెను.

తా. ఆమె శ్రేష్ఠ మైన చందనము పూసికొని, రాజులకు తగిన చాలవిల వైనవస్త్రములను ధరించి, అనేకవిధము లైన అలంకారములతో అనేకవిధములుగ అలంకరించుకొని ఉండెను. 6

మూ. మేఖలాదామభిశ్చిత్రైరన్యైశ్చ శుభభూషణైః,
బభాసే బహుభిర్బద్ధా రజ్జుబద్ధేవ వానరీ. 7

ప్ర. అ. చిత్రైః = చిత్ర మైన, మేఖలాదామభిః = వడ్డాణములతోను, అన్యైః=ఇతర మైన, బహుభిః = అనేక మైన, శుభభూషణైశ్చ = శుభ మైన అలంకారములతోను, బద్ధా=కట్టబడిన, ఆమె, రజ్జుబద్ధా=త్రాళ్ళచేత కట్టబడిన, వానరివ = ఆడ కోతి వలె, బభాసే = ప్రకాశించెను.

తా. చిత్రము లైన వడ్డాణములు, అనేక మైన శుభకరము లైన అలంకారములు కట్టుకొన్న ఆమె త్రాళ్ళతో కట్టిన ఆడకోతి వలె ఉండెను. 7

మూ. తాం సమీక్ష్య తదా ద్వాఃస్థాః సుభృశం పాపకారిణీమ్,
గృహీత్వాఽకరుణాం కుబ్జాం శత్రుఘ్నాయ న్యవేదయన్.

ప్ర. అ. తదా=అప్పుడు, ద్వాఃస్థాః = ద్వారపాలకులు, సుభృశమ్ = మిక్కిలి, పాపకారిణీమ్=పాపము చేసిన, అకరుణామ్ = జాలి లేని, తాం కుబ్జామ్ =ఆ గూనుదానిని, సమీక్ష్య = చూచి, గృహీత్వా = పట్టుకొని, శత్రుఘ్నాయ= శత్రుఘ్నునకు, న్యవేదయన్ = తెలిపిరి.

తా. అప్పుడు ద్వారపాలకులు మిక్కిలి పాపము చేసిన, జాలి లేని ఆ మంథరను చూచి, ఆమెను పట్టుకొని శత్రుఘ్నునకు తెలిపిరి. 8

మూ. యస్యాఃకృతే వనే రామో న్యస్తదేహశ్చ వః పితా,
సేయం పాపా నృశంసా చ తస్యాఃకురు యథామతి. 9

ప్ర. అ. యస్యాఃకృతే = ఎవతె నిమిత్త మై (మూలమున), రామః = రాముడు, వనే = వనమునం దున్నాడో, వఃపితా = మీ తండ్రి, న్యస్తదేహశ్చ = విడువబడిన దేహము కలవాడో, సా = అట్టి, పాపా = పాపాత్మురాలూ, నృశంసా చ = క్రూరురాలూ అయిన స్త్రీ, ఇయమ్ = ఇదిగో; తస్యాఃకురు = ఆమె విషయమున, యథామతి = నీకు ఇష్టము వచ్చినట్లు, కురు = చేయుము.

తా. ఎవతె మూలమున రాముడు అరణ్యమునకు వెళ్ళినాడో, నీ తండ్రి మరణించినాడో, పాపాత్మురాలూ, క్రూరురాలూ అయిన అట్టి స్త్రీ ఇదిగో; ఈమెను ఏమి చేయదలచెదవో అది చేయుము. 9

మూ. శత్రుఘ్నశ్చ తదాజ్ఞాయ వచనం బృశదుఃఖితః,
అన్తఃపురచరాన్సర్వానిత్యువాచ ధృతవ్రతః. 10

ప్ర. అ. బృశదుఃఖితః = చాల దుఃఖించుచున్న, ధృతవ్రతః = ధరింప బడిన వ్రతము గల, శత్రుఘ్నశ్చ = శత్రుఘ్నుడు కూడ, తత్ = ఆ, వచనమ్ = వచనమును, ఆజ్ఞాయ = తెలిసికొని (విని), సర్వాన్ = సమస్త మైన, అన్తఃపుర చరాన్ = అంతఃపురములో సంచరించేవారిని గూర్చి, ఇతి = ఇట్లు, ఉవాచ = పలికెను.

తా. మిక్కిలి దుఃఖించుచున్న, ఉత్తమనియమవంతు డైన శత్రుఘ్నుడు ఆ మాటలు విని, అంతపురములోనివా రందరితో ఇట్లు పలికెను. 10

మూ. తీవ్రముత్పాదితం దుఃఖం భ్రాతౄణాం మే తథా పితుః,
యయా సేయం నృశంసస్య కర్మణఃఫలమశ్నుతామ్. 11

ప్ర. అ. యయా = ఎవతెచేత, భ్రాతౄణామ్ = సోదరులమైన మాకు, మే = నాయొక్క, పితుః = తండ్రికిని, తీవ్రమ్ = తీవ్ర మైన, దుఃఖమ్ = దుఃఖము, ఉత్పాదితమ్ = పుట్టించబడినదో, సా ఇయమ్ = అట్టి ఈమె, నృశంసస్య = క్రూర మైన, కర్మణఃకర్మకు, ఫలమ్ = ఫలమును, అశ్నుతామ్ = పొందుగాక.

తా. మా అన్నదమ్ములకూ నా తండ్రికి తీవ్ర మైన దుఃఖమును కలిగించిన ఈమె తాను చేసిన క్రూరకర్మకు ఫలము అనుభవించుగాక. 11

మూ. ఏవముక్త్వా తు తేనాశు సఖీజనసమావృతా,
గృహీతా బలవత్కుబ్జా సా తద్గృహమనాదయత్. 12

ప్ర. అ. ఏవమ్ = ఇట్లు, ఉక్త్వా = పలికి, ఆశు = శీఘ్రముగా, తేన = ఆతనిచేత, బలవత్ = బలాత్కారముగా, గృహీతా = గ్రహింపబడిన, సఖీజన సమావృతా = సఖీజనముతో కూడిన, సా కుబ్జా = ఆ గూనుది, తత్ గృహమ్ = ఈ గృహమును, అనాదయత్ = ధ్వనింపచేసెను.

తా. ఆత డిట్లు పలికి వెంటనే ఆ మంథరను బలాత్కారముగా పట్టుకొనగా, సఖీజనముతో కూడిన ఆమె ఏడ్చుచు ఆ గృహమును ధ్వనింపచేసెను.

మూ, తతః సుభృశసంతప్తస్తస్యాః సర్వాః సఖీజనాః,
క్రుద్ధమాజ్ఞాయ శత్రుఘ్నం విపలాయత సర్వశః. 13

ప్ర. అ. తతః = అటుపిమ్మట, తస్యాః = ఆమెయొక్క, సర్వాః = సమస్త మైన, సఖీజనాః = సఖీజనము, శత్రుఘ్నమ్ = శత్రుఘ్నుని, క్రుద్ధమ్ = కోపగించిన వానినిగా, ఆజ్ఞాయ = తెలుసుకొని, సుభృశసంతప్తాః = మిక్కిలి దుఃఖించుచు, సర్వశః = నలు వైపుల, విపలాయత = పారిపోయెను.

ప్ర. అ. అపు డామె సఖురాళ్లు అందరూ శత్రుఘ్నుడు కోపగించినా డని తెలుసుకొని, చాల దుఃఖించుచు నలుదిక్కులకూ పారిపోయిరి. 13

మూ. అమన్త్రయత కృతన్నశ్చ తస్యాః సర్వాః సఖీజనాః.
యథాయం సముపక్రాన్తో నిఃశేషం నః కరిష్యతి. 14

ప్ర. అ. తస్యాః = ఆమెయొక్క, సర్వాః = సమస్త మైన, సఖీజనాః = సఖీజనసముదాయము, అయమ్ = ఇతడు, యథా = ఎట్లు, సముపక్రాన్తః = ప్రారంభించినాడో, దానిని పట్టి, నః = మనలను, నిఃశేషమ్ = శేషము లేకుండగా, కరిష్యతి = చేయగలడు, అని, అమన్త్రయత = చెప్పుకొనెను.

తా. "ఇతని ఉపక్రమము చూడగా మనల నందరిని నిశ్శేషముగా చంపు నట్లు ఉన్నాడు"అని ఆమె సఖురాళ్లు అందరును అనుకొనిరి. 14

మూ. సానుక్రోశాం వదాన్యాం చ ధర్మజ్ఞాం చ యశస్వినీమ్,
కౌసల్యాం శరణం యామ సా హి నోఽస్తు ధ్రువా గతిః.

ప్ర. అ. సానుక్రోశామ్ = జాలి గలదీ, వదాన్యాం చ = ఉదారస్వభావురాలూ, ధర్మజ్ఞామ్ = ధర్మము నెరిగినదీ, యశస్వినీమ్ = కీర్తి గలదీ అయిన, కౌసల్యామ్ = కౌసల్యను, శరణం యామ = శరణు జొచ్చెదము. సా = ఆమె, నః = మనకు, ధ్రువా = నిశ్చిత మైన, గతిః = గతి, అస్తు = అగుగాక.

తా. జాలికలదీ, ఔదార్యవంతురాలూ, ధర్మజ్ఞురాలూ, కీర్తిమంతురాలూ అయిన కౌసల్యను శరణు వేడెదము. ఆమె తప్పక మనలను రక్షించును. 15

మూ. స చ రోషేణ తామ్రాక్షః శత్రుఘ్నః శత్రుతాపనః,
విచకర్ష తదా కుబ్జాం క్రోశన్తీం ధరణీతలే. 16

ప్ర. అ. రోషేణ = కోపముచేత, తామ్రాక్షః = ఎర్ర నైన నేత్రములుగల, శత్రుతాపనః = శత్రునాశకు డగు, సః శత్రుఘ్నః = ఆ శత్రుఘ్నుడు, తదా = అప్పుడు, క్రోశన్తీమ్ = ఆరచుచున్న, కుబ్జామ్ = గూనుదానిని, ధరణీతలే = నేల మీద, విచకర్ష = ఈడ్చెను.

తా. రోషముచేత కళ్ళు ఎఱ్ఱబారిన, శత్రువినాశకు డగు ఆ శత్రుఘ్నుడు, అప్పుడు, ఆరచుచున్న ఆ గూనుదానిని నేలపై ఈడ్చెను. 16

మూ. తస్యా హ్యాకృష్యమాణాయా మన్థరాయా స్తత స్తతః,
చిత్రం బహువిధం భాణ్డం పృథివ్యాం తద్వ్యశీర్యత. 17

ప్ర. అ. తస్యాః = ఆ, మన్థరాయాః = మంథర, ఆకృష్యమాణాయాః = లాగబడుచుండగా, చిత్రమ్ = చిత్ర మైన, బహువిధమ్ = అనేకవిధము లైన, తత్ = ఆ, భాణ్డమ్ = అలంకారసముదాయము, తత స్తతః = అటు ఇటు, వ్యశీర్యత = రాలిపోయెను.

తా. శత్రుఘ్ను డా విధముగా మంథరను నేలపై ఈడ్చినపుడు ఆమె ధరించిన చిత్ర మైన, బహువిధ మైన అలంకారసముదాయము చెల్లాచెదురుగ పడిపోయెను. 17

మూ. తేన భాణ్డేన విస్తీర్ణం శ్రీమద్రాజనివేశనమ్,
ఆశోభత తదా భూయః శారదం గగనం యథా. 18

ప్ర. అ. తేన = ఆ, భాణ్డేన = అలంకారసముదాయముచేత, విస్తీర్ణమ్ = చల్లబడిన, రాజనివేశనమ్ = రాజగృహము, తదా = అప్పుడు, శారదమ్ = శరత్కాలసంబంధమైన, గగనం యథా = ఆకాశము వలె, భూయః = ఆధికముగా, ఆశోభత = ప్రకాశించెను.

తా. అపుడు ఆ అలంకారము లన్నియు చెల్లాచెదరై పడుటచేత ఆ రాజగృహము శరత్కాలమునందలి (నక్షత్రములతో నిండిన) ఆకాశము వలె మిక్కిలి ప్రకాశించెను. 18

మూ. స బలీ బలవత్ క్రోధాద్గృహీత్వా పురుషర్షభః,
కైకేయీమభినిర్భర్త్స్య బభాషే పరుషం వచః. 19

ప్ర. అ. బలీ = బలవంతుడైన, సః పురుషర్షభః = ఆ పురుషశ్రేష్ఠుడు, క్రోధాత్ = కోపమువలన, బలవత్ = బలాత్కారముగా, గృహీత్వా = పట్టుకొని, కైకేయీమ్ = కైకేయిని, అభినిర్భర్త్స్య = భయపెట్టి, పరుషమ్ = పరుషమైన, వచః = వాక్యమును, బభాషే = పలికెను.

తా. బలవంతుడైన ఆ పురుషశ్రేష్ఠుడు ఆమెను బలాత్కారముగ గ్రహించి, కైకేయిని భయపెట్టుచు పరుషమైన వాక్కులు పలికెను. 19

మూ. తైర్వాక్యైః పరుషైర్దుఃఖైః కైకేయీ భృశదుఃఖితా,
శత్రుఘ్నభయసంత్రస్తా పుత్రం శరణమాగతా. 20

ప్ర. అ. కైకేయీ = కైకేయి, పరుషైః = పరుషములైన, దుఃఖైః = దుఃఖకరములైన, తైః = ఆ, వాక్యైః = వాక్యములచేత, భృశదుఃఖితా = చాల దుఃఖితురాలై, శత్రుఘ్నభయసంత్రస్తా = శత్రుఘ్ననివలన కలుగు ఆపదనుండి భయపడినదై, పుత్రమ్ = తన కుమారుని, శరణమ్ = శరణమును, ఆగతా = పొందెను.

తా. కైకేయి, పరుషములు, దుఃఖజనకములు అయిన ఆ మాటలకు చాల దుఃఖించుచు, శత్రుఘ్ననివలన ఏమి ఆపద సంభవించునో అని భయపడుచు, భరతుని శరణువేడెను. 20

మూ. తం ప్రేక్ష్య భరతః క్రుద్ధం శత్రుఘ్నమిదమబ్రవీత్,
అవధ్యాః సర్వభూతానాం ప్రమదాః క్షమ్యతామితి. 21

ప్ర. అ. భరతః = భరతుడు, క్రుద్ధమ్ = కోపగించిన, తమ్ = ఆ, శత్రుఘ్నమ్ = శత్రుఘ్నుని గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను. ప్రమదాః = స్త్రీలు. సర్వభూతానామ్ = సకలప్రాణులలోను, అవధ్యాః = చంప దగనివారు; క్షమ్యతామ్ = క్షమింపబడుగాక.

తా. భరతుడు కోపగించిన ఆ శత్రుఘ్నుని చూచి, ఆతనితో ఇట్లనెను. "ఏ ప్రాణులలో ఐనను స్త్రీలను చంపకూడదు. అందుచేత దీనిని క్షమింపుము".

మూ. హన్యామహమిమాం పాపాం కైకేయీం దుష్టచారిణీమ్,
యది మాం ధార్మికో రామో నాసూయేన్మాతృఘాతకమ్.

ప్ర. అ. ధార్మికః = ధార్మికు డైన, రామః = రాముడు, మాతృఘాతకమ్ = తల్లిని చంపినవానినిగా, మామ్ = నన్ను గూర్చి, న అసూయేద్యది = కోపగించక పోయినట్లయితే, దుష్టచారిణీమ్ = చెడ్డగా ప్రవర్తించుచున్న, పాపామ్ = పాపాత్మురా లైన, ఇమాం కైకేయీమ్ = ఈ కైకెయిని, అహమ్ = నేను, హన్యామ్ = చంపెది వాడను.

తా. ధర్మాత్ము డైన రాముడు మాతృహత్య చేసినందుకు నన్ను నిందింప కున్నచో నేను చెడ్డగా ప్రవర్తించిన, పాపాత్మురా లైన కైకేయిని చంపి ఉండెది వాడను. 22

మూ. ఇమామపి హతాం కుబ్జాం యది జానాతి రాఘవః,
త్వాం చ మాంచైవ ధర్మాత్మా నాభిభాషిష్యతే ధ్రువమ్.

ప్ర. అ. ధర్మాత్మా = ధర్మాత్ము డైన, రాఘవః = రాముడు, ఇమామ్ = ఈ, కుబ్జామ్ అపి = గూనుదానిని కూడా, హతామ్ = చంపబడినదానినిగా, జానాతి యది = తెలిసికొన్నట్లయితే, ధ్రువమ్ = నిశ్చయముగా, త్వాం చ = నిన్ను, మాం చైవ = నన్ను కూడ, నాభిభాషిష్యతే = పలకరించడు.

తా. మనము ఈ కుబ్జను చంపి నట్లు ధర్మాత్ము డైన రామునకు తెలిసి నచో, ఆతడు నిన్ను నన్ను కూడ పలకరించడు. నిశ్చయము. 23

మూ. భరతస్య వచః శ్రుత్వా శత్రుఘ్నో లక్ష్మణానుజః,
న్యవర్తత తతో రోషాత్తాం ముమోచ చ మన్థరామ్. 24

ప్ర. అ. లక్ష్మణానుజః = లక్ష్మణుని తమ్ముడైన, శత్రుఘ్నః = శత్రుఘ్నుడు, భరతస్య = భరతునియొక్క, వచః = వచనమును, శ్రుత్వా = విని, తతః = పిమ్మట, రోషాత్ = రోషమునుండి, న్యవర్తత = మరలెను. తామ్ = ఆ, మన్థరామ్ = మంథరను, ముమోచ చ = విడచెనుకూడా.

తా. లక్ష్మణుని తమ్ముడైన శత్రుఘ్నుడు భరతుని మాటలు విని, కోపమును అణచుకొని ఆ మంథరను విడచెను. 24

మూ. సా పాదమూలే కైకేయ్యా మన్థరా నిపపాత హ,
నిఃశ్వస్య సుదుఃఖార్తా కృపణం విలలాప చ. 25

ప్ర. అ. సా మన్థరా = ఆ మన్థర, కైకేయ్యాః = కైకేయియొక్క, పాదమూలే = పాదముల సమీపమున, నిపపాత హ = పడెను. సుదుఃఖార్తా = చాల దుఃఖముచే పీడితురాలై, నిఃశ్వస్య = నిట్టూర్చుచు. కృపణమ్ = దీనముగా, విలలాప చ = విలపించెను.

తా. ఆమంథర కైకేయి పాదముల చెంతపడి, చాల దుఃఖముచేత పీడితురాలై, నిట్టూర్చుచు విలపించెను. 25

మూ. శత్రుఘ్నవిక్షేపవిమూఢసంజ్ఞాం
సమీక్ష్య కుబ్జాం భరతస్య మాతా,
శనైఃసమాశ్వాసయదార్తరూపాం
క్రౌఞ్చీం విలగ్నామివ వీక్షమాణామ్. 26

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
అష్టసప్తతితమః సర్గః.

ప్ర. అ. భరతస్య = భరతునియొక్క, మాతా = తల్లి, శత్రుఘ్నవిక్షేప విమూఢసంజ్ఞామ్ = శత్రుఘ్నునియొక్క(డు) విసిరివేయుటచేత మోహముచెందిన బుద్ధి కలదీ, ఆర్తరూపామ్ = దుఃఖించుచున్నదీ, విలగ్నామ్ = వలలో చిక్కు-

కానిన, క్రౌఞ్చీమివ = ఆడ క్రౌంచపక్షి వలె, వీక్షమాణామ్ = నలు దిక్కుల చూచుచున్నది అయిన, కుబ్జామ్ = గూనుదానిని, సమీక్ష్య = చూచి, శనైః = మెల్లగా సమాశ్వాసయత్ = ఓదార్చెను.

తా. శత్రుఘ్నుడు దూరముగా విసిరివేయుటచే స్పృహ చెడి, దుఃఖించుచు వలలో తగుల్కొన్న క్రౌంచపక్షి వలె నలువైపుల చూచుచున్న ఆ కుబ్జను చూచి భరతుని తల్లి యైన కైకేయి మెల్లగా ఓదార్చెను. 26

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో డెబ్బదిఎనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనాశీతితమః సర్గః

[మంత్రులు మున్నగువారు రాజ్యము స్వీకరింపుమని భరతునికోరుట. భరతుడు అభిషేకసామగ్రికి ప్రదక్షిణముచేసి, రాముడే రాజ్యాధికారి యని పలికి, ఆయనను మరలించి తెచ్చుటకై తగు ప్రయత్నము చేయుడని యెల్లర నాదేశించుట].

మూ. తతః ప్రభాతసమయే దివసేఽథ చతుర్దశే,
సమేత్య రాజకర్తారో భరతం వాక్యమబ్రువన్. 1

ప్ర. అ. తతః=పిమ్మట, చతుర్దశే=పదునాల్గవ, దివసే=దివసము నందు, అథ=అనంతరము, ప్రభాతసమయే=ప్రాతఃకాలమునందు, రాజకర్తారః=రాజును చేయు అధికారము గల అమాత్యాదులు, సమేత్య=కలిసి, భరతమ్=భరతునిగూర్చి, వాక్యమ్=వాక్యమును, అబ్రువన్=పలికిరి.

తా. పిమ్మట, పదునాల్గవ దినమునందు, రాజును చేయు అధికారముగల అమాత్యాదులు, భరతుని వద్దకు వెళ్ళి ఇట్లు పలికిరి. 1

మూ. గతో దశరథః స్వర్గం యో నో గురుతరో గురుః,
రామం ప్రవ్రాజ్య వై జ్యేష్ఠం లక్ష్మణం చ మహాబలమ్. 2

ప్ర. అ. యః=ఎవ్వాడు, నః=మనకు, గురుతరః=అందరికంటెను అధికముగా పూజ్యు డైన, గురుః=పూజ్యుడో, అట్టి, దశరథః=దశరథుడు, జ్యేష్ఠమ్=పెద్దకుమారు డైన, రామమ్=రాముని, మహాబలం చ=మహాబలశాలి యైన, లక్ష్మణం చ=లక్ష్మణునీ, ప్రవాజ్య=ప్రవాసమునకు దూరముగా పంపివేసి, స్వర్గమ్=స్వర్గమును గూర్చి, గతః=వెళ్ళిపోయినాడు.

తా. మన అందరికీ అధికపూజ్యు డైన దశరథుడు, జ్యేష్ఠకుమారు డైన రాముని, మహాబలవంతు డైన లక్ష్మణునీ వనమునకు పంపివేసి, తాను స్వర్గస్థు డైనాడు. 2

మూ. త్వమద్య భవ నో రాజా రాజపుత్ర మహాయశః.
సంగత్యా నాపరాధ్నోతి రాజ్యమేతదనాయకమ్. 3

ప్ర. అ. మహాయశః = గొప్ప కీర్తి గల, రాజపుత్ర = రాజకుమారా: అద్య = ఇపుడు, త్వమ్ = నీవు, నః = మాకు, రాజా = రాజువుగా. భవ = అగుము. అనాయకమ్ = రాజు లేని, ఏతత్ = ఈ, రాజ్యమ్ = రాజ్యము, సంగత్యా = దైవవశముచేత, నాపరాధ్నోతి = పరస్పరపీడనాద్యపరాధములు చేయుటలేదు.

తా. మహాయశఃశాలి వైన ఓ రాజకుమారా! ఇపుడు నీవు మాకు రాజువగుము. అరాజక మైన ఈ రాజ్యములోని ప్రజలు, దైవవశముచే పరస్పర పీడనము మొద లైన అపరాధములు చేయుటలేదు. నీవు ఆలసించినచో అట్టి ఉపద్రవములు కూడ ప్రారంభము కావచ్చును. 3

మూ. అభిషేచనికం సర్వమిదమాదాయ రాఘవ,
ప్రతీక్షతే త్వాం స్వజనః శ్రేణయశ్చ నృపాత్మజ. 4

ప్ర. అ. నృపాత్మజ = రాజకుమారా! రాఘవ = భరతుడా! స్వజనః = నీకు సంబంధించిన జనము, శ్రేణయశ్చ = శ్రేణులు (వర్తకులు, శిల్పులు మొద లైన వారి సంఘములు), సర్వమ్ = సమస్త మైన, ఇదమ్ = ఈ, అభిషేచనికమ్ = అభిషేకమునకు ఉపయుక్త మైన ద్రవ్యసముదాయమును, ఆదాయ = గ్రహించి, త్వామ్ = నిన్ను, ప్రతీక్షతే = నిరీక్షించుచున్నది.

తా. రాజకుమారుడ వైన భరతా! నీవారందరూ, శ్రేణులూ, అభిషేక సంభారములు సిద్ధము చేసికొని నీకొరకై వేచి ఉన్నారు. 4

మూ. రాజ్యం గృహాణ భరత పిత్రైతామహం ధ్రువమ్,
అభిషేచయ చాత్మానం పాహి చాస్మాన్నరర్షభ. 5

ప్ర. అ. భరత = ఓ భరతా! పిత్రైతామహమ్ = పితృపితామహక్రమమున వచ్చుచున్న, ధ్రువమ్ = స్థిర మైన, రాజ్యమ్ = రాజ్యమును, గృహాణ = గ్రహించుము. నరర్షభ = నరశ్రేష్ఠుడా! ఆత్మానమ్ = తనను, అభిషేచయ = అభిషిక్తుని చేసికొనుము. అస్మాన్ = మమ్ములను, పాహి చ = పాలించుము.

తా. నరశ్రేష్ఠుడ వైన భరతా! పితృపితామహక్రమమున వచ్చుచున్న, స్థిర మైన ఈ రాజ్యమును గ్రహించి, రాజ్యాభిషిక్తుడవై, మమ్ము పాలించుము.5

మూ. అభిషేచనికం భాణ్డం కృత్వా సర్వం ప్రదక్షిణమ్,
భరత స్తం జనం సర్వం ప్రత్యువాచ ధృతవ్రతః. 6

ప్ర. అ. ధృతవ్రతః = ధరింపబడినవ్రతము గల, భరతః = భరతుడు, అభిషేచనికమ్ = అభిషేకమునకు సంబంధించిన, సర్వమ్ = సమస్త మైన, భాణ్డమ్ = వస్తుసముదాయమును, ప్రదక్షిణం కృత్వా = ప్రదక్షిణము చేసి, సర్వమ్ = సమస్త మైన, తం జనమ్ = ఆ జనమును గూర్చి, ప్రత్యువాచ = తిరిగి పలికెను.

తా. నియమమును అవలంబించిన భరతుడు, అభిషేకమునకు సంబంధించిన ఆ సమస్తవస్తుసముదాయమునకు ప్రదక్షిణనమస్కారములు చేసి, వారందరికి ఇట్లు ప్రత్యుత్తర మిచ్చెను. 6

మూ. జ్యేష్ఠస్య రాజతా నిత్యముచితా హి కులస్య నః,
నైవం భవన్తో మాం వక్తుమర్హన్తి కుశలాః జనాః. 7

ప్ర. అ. నిత్యమ్ = ఎల్లప్పుడును, నః = మాయొక్క, కులస్య = కులము యొక్క, జ్యేష్ఠస్య = జ్యేష్ఠునకే, రాజతా = రాజత్వము, ఉచితా హి = తగినది కదా (అలవాటుగా ఉన్నది కదా)? కుశలాః = నేర్పు గల, జనాః = జను లైన, భవన్తః = మీరు, మామ్ = నన్ను గూర్చి, ఏవమ్ = ఇట్లు, వక్తుమ్ = చెప్పుటకు, న అర్హన్తి = తగరు.

తా. మా వంశములో, ఎల్లప్పుడూ, పెద్దకుమారుడే రాజగుట ఉచితముగా ఉన్న ఆచారము. అన్నియు తెలిసిన మీరు నాతో ఇట్లు పలుకుట యుక్తము కాదు.

మూ. రామః పూర్వో హి నో భ్రాతా భవిష్యతి మహీపతిః,
అహం త్వరణ్యే వత్స్యామి వర్షాణి నవ పఞ్చ చ. 8

ప్ర. అ. నః = మాయొక్క, పూర్వః = మొదటి, భ్రాతా = సోదరు డైన, రామః = రాముడు, మహీపతిః = రాజు, భవిష్యతి = కాగలడు. అహం తు =

నేనైతే, నవ పఞ్చ చ = పదునాలుగు, వర్షాణి = సంవత్సరములు, అరణ్యే = అరణ్యమునందు, వత్స్యామి = నివసించగలను.

తా. మా సోదరులలో పెద్దవా డైన రాముడు రాజు కాగలడు. నేను పదునాలుగు సంవత్సరాలు ఆరణ్యములో నివసించెదను. 8

మూ. యుజ్యతాం మహతీ సేనా చతురఙ్గమహాబలా,
ఆనయిష్యామ్యహం జ్యేష్ఠం భ్రాతరం రాఘవం వనాత్.9

ప్ర. అ. చతురఙ్గమహాబలా = నాలుగు అంగముల గొప్ప బలములతో కూడిన, మహతీ = గొప్ప దైన, సేనా = సేన, యుజ్యతామ్=కూర్చబడుగాక. అహమ్=నేను. జ్యేష్ఠమ్= పెద్ద, భ్రాతరమ్=సోదరు డైన, రాఘవమ్=రాముని, వనాత్ = వనమునుండి, ఆనయిష్యామి = తీసికొనివచ్చెదను.

తా. నాలుగు విధము లైన బలములు గల మహాసైన్యమును సమ కూర్చుడు. నేను నా జ్యేష్ఠసోదరు డైన రాముని అరణ్యమునుండి తీసికొని వచ్చెదను. 9

మూ. ఆభిషేచనికం చైవ సర్వమేతదుపస్కృతమ్,
పురస్కృత్య గమిష్యామి రామహేతోర్వనం ప్రతి. 10

ప్ర. అ. ఏతత్ = ఈ, ఉపస్కృతమ్ = సంస్కరింపబడిన, సర్వమ్= సమస్త మైన, ఆభిషేచనికమ్ = అభిషేకమునకు ఉపయుక్త మైన సంభార మును, పురస్కృత్య = ఎదుట ఉంచుకొని, రామహేతోః = రామునికొరకై, వనం ప్రతి = వనమును గూర్చి, గమిష్యామి = వెళ్లగలను.

తా. సంస్కరించిన ఈ అభిషేకసంభారము లన్నీ ఎదుట ఉంచుకొని, రాముని తిరిగి తీసికొనివచ్చుటకు అడవికి వెళ్లెదను. 10

మూ. తత్రైవ తం నరవ్యాఘ్రమభిషిచ్య పురస్కృతమ్,
ఆనేష్యామి తు వై రామం హవ్యవాహమివాధ్వరాత్. 11

ప్ర. అ. నరవ్యాఘ్రమ్=నరశ్రేష్ఠ డైన, తమ్ = ఆతనిని, తత్రైవ = అక్కడనే, అభిషిచ్య = అభిషేకించి, పురస్కృతమ్ = ముందు ఉంచుకొనబడిన

రామమ్ = ఆ రాముని, ఆధ్వరాత్ = యజ్ఞమునుండి, హవ్యవాహమివ = అగ్నిని వలె, ఆనేష్యామి తు ప్రై = తప్పక తీసికొని వచ్చెదను.

తా. పురుషశ్రేష్ఠు డైన రామునకు అక్కడనే రాజ్యాభిషేకము చేసి, ఆతనిని ముందు ఉంచుకొని, యజ్ఞమునుండి అగ్నిని తీసికొనివచ్చి నట్లు తీసికొని వచ్చెదను. 11

మూ. న సకామాం కరిష్యామి స్వామిమాం మాతృగన్ధినీమ్,
వనే వత్స్యామ్యహం దుర్గే రామో రాజా భవిష్యతి. 12

ప్ర. అ. స్వామ్ = నాసంబంధ మైన, మాతృగన్ధినీమ్ = తల్లి అనే గంధము గల, ఇమామ్ = ఈమెను, సకామామ్ = తీరిన కోరిక కలదానినిగా, న కరిష్యామి = చేయను. అహమ్ = నేను, దుర్గే = దుర్గ మైన, వనే = వనము నందు, వత్స్యామి = నివసించెదను. రామః = రాముడు, రాజా = రాజుగా, భవిష్యతి = కాగలడు.

తా. నా తల్లి అను పేరు పెట్టుకొనిన ఈమె కోరిక తీరు నట్లు చేయను. నేనే దుర్గ మైన అరణ్యములో నివసించెదను. రాముడు రాజు కాగలడు. 12

మూ. క్రియతాం శిల్పిభిః పన్థాః సమాని విషమాణి చ,
రక్షిణశ్చానుసంయాన్తు పథి దుర్గవిచారకాః. 13

ప్ర. అ. శిల్పిభిః = శిల్పులచేత, పన్థాః = మార్గము, క్రియతామ్ = చేయ బడుగాక. విషమాణి = ఎత్తుపల్లము లున్న ప్రదేశములు, సమాని = సమములుగా చేయబడుగాక. దుర్గవిచారకాః = దుర్గమ మైన ప్రదేశములో సంచరించు, రక్షిణశ్చ = రక్షకులు కూడ, పథి = మార్గమునందు, అనుసంయాన్తు = అనుసరించి వచ్చెదరు గాక.

తా. శిల్పులు, ఎత్తుపల్లము లున్న ప్రదేశములు సమములుగా ఉండు నట్లు చేసి మార్గమును ఏర్పరచవలెను. ప్రవేశించ శక్యము కాని ప్రదేశములలో సంచరించకలుగు రక్షకులు మార్గమునందు మన వెంటనే రావలెను. 13

మూ. ఏవం సంభాషమాణం తం రామహేతోర్న్నృపాత్మజమ్,
ప్రత్యువాచ జనః సర్వః శ్రీమద్వాక్యమనుత్తమమ్. 14

ప్ర. అ. రామహేతోః = రాముని నిమిత్తమై, ఏవమ్ = ఇట్లు, సంభాషమాణమ్ = మాటలాడుచున్న, తం నృపాత్మజమ్ = ఆ రాజకుమారుని గూర్చి, సర్వాః = సమస్త మైన, జనాః = ఆ జనము, శ్రీమత్ = శోభాయుక్తమూ, అనుత్తమమ్ = శ్రేష్ఠమూ అయిన, వాక్యమ్ = వాక్యమును, ప్రత్యువాచ = తిరిగి పలికెను.

తా. రాముని విషయమునందు ఈ విధముగా మాటలాడు చున్న ఆ భరతునితో ఆ జనులందరూ, శోభాయుక్తమూ, చాల ఉత్తమమూ అయిన మాట పలికిరి. 14

మూ. ఏవం తే భాషమాణస్య పద్మా శ్రీరుపతిష్ఠతాత్,
యస్త్వం జ్యేష్ఠే నృపసుతే పృథివీం దాతుమిచ్ఛసి. 15

ప్ర. అ. యః త్వమ్ = ఏ నీవు, జ్యేష్ఠే = జ్యేష్ఠు డైన, నృపసుతే = రాజకుమారునియందు, పృథివీమ్ = భూమిని (రాజ్యమును), దాతుమ్ = ఇచ్చుటకు, ఇచ్ఛసి = కోరుచున్నావో, ఏవమ్ = ఈ విధముగా, భాషమాణస్య = మాటలాడుచున్న, తే = నీకు, (నిన్ను), శ్రీః = శోభాయుక్తురా లైన, పద్మా = లక్ష్మి, ఉపతిష్ఠతామ్ = సమీపించుగాక.

తా పెద్దవా డైన రాజకుమారునికి రాజ్యమును ఇవ్వవలె నని అభిలషించుచు ఈ విధముగా మాటలాడుచున్న నిన్ను శోభాయుక్తురా లైన లక్ష్మి ఆశ్రయించుగాక. 15

మూ. అనుత్తమం తద్వచనం నృపాత్మజ
ప్రభాషితం సంశ్రవణే నిశమ్య చ,
ప్రహర్షజాస్తం ప్రతి బాష్పబిన్దవో
నిపేతురార్యానననేత్రసంభవాః. 16

ప్ర. అ. సంశ్రవణే = తమ చెవులదగ్గరనే (స్పష్టముగా వినబడు నట్లు) నృపాత్మజప్రభాషితమ్ = రాజకుమారునిచేత పలకబడిన, అనుత్తమమ్ = శ్రేష్ఠమైన, తత్ = ఆ, వచనమ్ = వచనమును, నిశమ్య చ = విని, తం ప్రతి = ఆతనిని గూర్చి, ప్రహర్షజాః = సంతోషమువలన కలిగిన, ఆర్యాననేత్రసంభవాః = పూజ్యు లైన వారి ముఖములనుండి నేత్రములనుండి పుట్టిన, బాష్పబిన్దవః = కన్నీటి బిందువులు, నిపేతుః = పడినవి.

తా. తమ చెవులు ప్రత్యక్షముగా విను నట్లు ఆ రాజకుమారుడు పలికిన మాటలు విన్న పిదప ఆతని విషయమున కలిగిన ఆనందముచేత, ఆ పూజ్యులైన జనుల నేత్రములనుండి కన్నీటి బిందువులు కారినవి. 16.

మూ. ఊచుస్తే వచనమిదం నిశమ్య హృష్టాః
సామాత్యాః సపరిషదో వియాతశోకాః,
పన్థానం నరవర భక్తిమాన్ జనశ్చ
వ్యాదిష్టస్తవ వచనాచ్చ శిల్పివర్గః. 17

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకోనాశీతితమః సర్గః.

ప్ర. అ. ఇదమ్ = ఈ, వచనమ్ = వాక్యమును, నిశమ్య = విని, హృష్టాః = సంతోషించినవారై, సామాత్యాః = అమాత్యులతో కూడిన, సపరిషదః = పరిషత్తుతో కూడిన, తే = వారు, వియాతశోకాః = తొలగిన శోకము కలవారై, ఇదం వచనమ్ = ఈ వచనమును, ఊచుః = పలికిరి. నరవర = ఓ నరశ్రేష్ఠా ! భక్తిమాన్ = భక్తి గల, జనశ్చ = జనమును, శిల్పివర్గః = శిల్పుల సముదాయము, తవ = నీయొక్క, వచనాత్ = వచనమువలన, పన్థానమ్ = మార్గమును గూర్చి, ఆదిష్టః = ఆదేశింపబడినారు.

తా. అమాత్యులు, పరిషత్తు కలిసిన ఆ జను లందరు ఆతని మాటలు విని సంతోషించి- 'ఓ నరశ్రేష్ఠా ! నీ ఆజ్ఞ ప్రకారము, భక్తిమంతు లైన జనులను, శిల్పిసముదాయమును, మార్గనిర్మాణముచేయు డని ఆదేశించినాము' అని పలికిరి.

'బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో డెబ్బదితొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ అశీతితమః సర్గః

[అయోధ్యానుండి గంగాతీరము వరకు శిల్పులు సుందరశిబిరములు బావులతో గూడి సుఖకరమగు రాజమార్గము నిర్మించుట]

మూ. అథ భూమిప్రదేశజ్ఞాః సూత్రకర్మవిశారదాః,
స్వకర్మాభిరతాః శూరాః ఖనకా యన్త్రికా స్తథా. 1

కర్మాన్తికాః స్థపతయః పురుషా యన్త్రికోవిదాః,
తథా వార్ధకయశ్చైవ మార్గిణో వృక్షతక్షకాః. 2

కూపకారాః సుధాకారాః వంశకర్మకృత స్తథా,
సమర్థా యే చ ద్రష్టారః పురతస్తే ప్రతస్థిరే. 3

ప్ర. ఆ. అథ = అటుపిమ్మట, భూమిప్రదేశజ్ఞాః = భూమిపై ఉన్న ఆ యా ప్రదేశములు తెలిసినవారు, సూత్రకర్మవిశారదాః = సూత్రము పట్టి కొలుచుటయందు నేర్పు కలవారు, స్వకర్మాభిరతాః = తమ తమ పనులయందు ఆసక్తి గల, శూరాః = కార్యశూరులు, ఖనకాః = త్రవ్వేవారు, తథా = మరియు, యన్త్రికాః = యంత్రముల నుపయోగించేవారు, కర్మాన్తికాః = కూలివాళ్లు, స్థపతయః = పెద్ద శిల్పులు, యన్త్రికోవిదాః = యంత్రములందు నేర్పుగల, పురుషాః = పురుషులు, తథా = మరియు, వార్ధకయః = వడ్రంగులు, మార్గిణః = మార్గములు వేయువారు, వృక్షతక్షకాః = వృక్షములు చేదించువారు, కూపకారాః = కూపములు త్రవ్వువారు, సుధాకారాః = సున్నము వేయు వారు, తథా = మరియు, వంశకర్మకృతః = వెదురుకఱ్ఱతో పని చేయువారు, సమర్థాః = సమర్థులైన, యే = ఏ, ద్రష్టారః = పర్యవేక్షకులు గలరో, తే = వారు, పురతః = ముందు, ప్రతస్థిరే = ప్రయాణ మైరి.

తా. పిమ్మట, ఆ యా ప్రదేశముల స్వరూపస్వభావములు తెలిసినవారు, సూత్రములు పట్టి కొలతలు వేయువారు, తమ తమ పనులందు శ్రద్ధ గల కార్య

శూరులు, నేల త్రవ్వువారు, యంత్రము లుపయోగించువారు, కూలివాళ్లు, పెద్ద శిల్పులు, యంత్రముల ప్రయోగముల నెరిగిన పురుషులు, వడ్రంగులు, బాట చేయువారు, వృక్షములు చేదించువారు, నూతులు త్రవ్వువారు, సున్నము వేయు వారు, వెదురు పని చేయువారు, సమర్థు లైన పర్యవేక్షకులు పిరందరూ ముందు బయలుదేరిరి. 1-3

మూ. స తు హర్షాత్తముద్దేశం జనౌఘో విపులః ప్రయాన్,
ఆశోభత మహావేగః సముద్ర ఇవ పర్వణి. 4

ప్ర. అ. హర్షాత్ = సంతోషమువలన, తమ్ ఉద్దేశమ్ = ఆ ప్రదేశమును గూర్చి, ప్రయాన్ = వెళ్లుచున్న, సః = ఆ, విపులః = అధిక మైన, జనౌఘః = జనసముదాయము, పర్వణి = పర్వమునందు, మహావేగః = గొప్ప వేగము గల, సముద్రః ఇవ = సముద్రము వలె, ఆశోభత = ప్రకాశించెను.

తా. సంతోషముతో ఆ ప్రదేశమునందు నడచుచున్న ఆ జనసమూహము పర్వదివసమునందు గొప్ప వేగముతో పొంగిన సముద్రము వలె ఉండెను. 4

మూ. తే స్వవారం సమాస్థాయ వర్త్మకర్మణి కోవిదాః,
కరణైర్వివిధోపేతైః పురస్తాత్సంప్రతస్థిరే. 5

ప్ర. అ. వర్త్మకర్మణి = మార్గము వేయుటయందు, కోవిదాః = నేర్పరు లైన, తే = వారు, వివిధోపేతైః = అనేకవిధములతో కూడిన, కరణైః = సాధన ములతో, స్వవారమ్ = తమ సంఘమును, సమాస్థాయ = పొంది, పురస్తాత్ = ముందు, సంప్రతస్థిరే = ప్రయాణ మైరి.

తా. బాటలు వేయుటలో నేర్పు కలవా రందరు అనేకవిధము లైన సాధన ములు ధరించి, ఒక గుంపుగా ముందు బయలుదేరిరి. 5

మూ. లతావల్లీశ్చ గుల్మాంశ్చ స్థాణూనశ్మన ఏవ చ,
జనయాంచక్రిరే మార్గం ఛిన్దన్తో వివిధాన్ ద్రుమాన్. 6

ప్ర. అ. లతావల్లీః చ = లతాసముదాయములను, గుల్మాంశ్చ = పొద లను, స్థాణూన్ = పెద్ద శిలలను, అశ్మన ఏవ చ = రాళ్ళను, వివిధాన్ = అనేక

విధము లైన, ద్రుమాన్ = వృక్షములను, ఛిన్దన్తః = చేదించుచున్నవారై, మార్గమ్ = మార్గమును, జనయాంచక్రిరే = ఏర్పరచిరి.

తా. తీగలు, పొదలు, పెద్ద శిలలు, చిన్న బ్రాహ్మ, అనేకవిధము లైన చెట్లు చేదించి, వారు మార్గము ఏర్పరచిరి.

మూ. అవృక్షేషు చ దేశేషు కేచిద్వృక్షానరోపయన్,
కేచిత్కుఠారైష్టఙ్కైశ్చ దాత్రైశ్ఛిన్దన్ క్వచిత్క్వచిత్. 6

ప్ర. అ. కేచిత్ = కొందరు, అవృక్షేషు = వృక్షములు లేని, దేశేషు = ప్రదేశములయందు, వృక్షాన్ = వృక్షములను, అరోపయన్ = నాటిరి. కేచిత్ = కొందరు, క్వచిత్ క్వచిత్ = కొన్ని కొన్ని చోట్ల, కుఠారైః = గొడ్డళ్ళతోను, టఙ్కైశ్చ = టంకములతోను, దాత్రైః చ = అంపములచేతను, ఛిన్దన్ = చేదించిరి.

తా. కొందరు చెట్లు లేని ప్రదేశములందు చెట్లు నాటిరి. కొందరు ఆ యా ప్రదేశములందు, గొడ్డళ్ళతోను, ఉలులతోను, రంపములతోను చేదించిరి. 7

మూ. అపరే వీరణస్తమ్బాన్ బలినో బలవత్తరాః,
విధమన్తి స్మ దుర్గాణి స్థలాని చ తతస్తతః. 8

ప్ర. అ. బలవత్తరాః = ఎక్కువ బలము గల, అపరే = మరి కొందరు, బలినః = దృఢముగా ఉన్న, వీరణస్తమ్బాన్ = వీరణము స్తంబము అను తృణములను, విధమన్తి స్మ = తొలగించిరి. తతస్తతః = అక్కడక్కడ, దుర్గాణి = దుర్గప్రదేశములను, స్థలాని = చదును నేలలనుగా చేసిరి.

తా. అధికబలవంతు లైన కొందరు దృఢముగా ఉన్న వీరణములు, స్తంబములు అను తృణములను పెరికివేసిరి. అక్కడక్కడ ఉన్న నడచుటకు శక్యము కాని ప్రదేశములను చదును చేసిరి. 8

మూ. అపరేఽపూరయన్ కూపాన్ పాంసుభిః శ్వభ్రమాయతమ్,
నిమ్నభాగాంస్తతః కేచిత్సమాంశ్చక్రుః సమన్తతః 9

ప్ర. ఆ. అపరే = మరికొందరు, కూపాన్ = కూపములను, ఆయతమ్ = పొడవైన, శ్వభ్రమ్ = గోయిని, పాంసుభిః = పరాగములతో, అపూరయన్ =

నింపిరి. తతః = పిమ్మట, కేచిత్ = కొందరు, నిమ్నభాగాన్ = పల్లములను, సమన్తతః = అంతటను, సమాన్ = సమములనుగా, చక్రుః = చేసిరి.

తా. కొందరు నూతులను, పొడ వైన గోతులను బూడిదతో కప్పివేసిరి. మరి కొందరు పల్లములను సమము చేసిరి. 9

మూ. బబన్ధుర్బన్ధనీయాంశ్చ ఖోద్యాన్ సంచుక్షుదుస్తదా.
బిభిదుర్భేదనీయాంశ్చ తాంస్తాన్దేశాన్నరాస్తదా. 10

ప్ర. అ. తదా = అప్పుడు, నరాః = కొందరు మనుష్యులు, బన్ధనీయాన్ బంధింప దగిన, తాంస్తాన్ = అ యా, దేశాన్ = ప్రదేశములను, బబన్ధుః = బంధించిరి. ఖోద్యాన్ = నలగకొట్టదగిన వాటిని, సంచుక్షుదుః = నలగకొట్టిరి. భేదనీయాన్ చ = బ్రద్దలుకొట్టదగినవాటిని, బిభిదుః = బ్రద్దలుకొట్టిరి.

తా. అప్పుడు కొందరు మనుష్యులు కట్టదగిన ప్రదేశములను కట్టిరి. చూర్ణముచేయదగిన వాటిని చూర్ణముచేసిరి, బ్రదల్చుకొట్టదగినవాటిని బ్రద్దలు కొట్టిరి. 10

బ

మూ. అచిరేణైవ కాలేన పరివాహాన్ బహూదకాన్,
చక్రుర్బహువిధాకారాన్ సాగరప్రతిమాన్ బహూన్. 11

ప్ర. అ. అచిరేణ కాలేనైవ=కొద్ది సమయములోనే, బహూదకాన్=అధిక మైన ఉదకము గల, బహువిధాకారాన్ = అనేకవిధము లైన ఆకారము గల, సాగరప్రతిమాన్ = సాగరముతో సమాన మైన, బహూన్ = అనేక మైన, పరివాహాన్ = కాలవలను, చక్రుః = నిర్మించిరి.

తా. కొద్ది సమయములోనే, అధిక మైన ఉదకము కలవీ, అనేకవిధము లైన ఆకారములు కలవీ, సముద్రమువంటి ఆకారము కలవీ అయిన, అనేక మైన కాలవలను నిర్మించిరి. 11

మూ. నిర్జలేషు చ దేశేషు ఖానయామాసురుత్తమాన్,
ఉదపానాన్ బహువిధాన్ వేదికాపరిమణ్డితాన్. 12

ప్ర. అ. నిర్జలేషు = జలము లేని, దేశేషు = ప్రదేశములందు, ఉత్తమాన్ = ఉత్తమము లైన, బహువిధాన్ = అనేకవిధములైన, వేదికాపరిమణ్డితాన్ =

వేదికలచేత అలంకరించబడిన, ఉదపానాన్ = నూతులను, భానయామాసుః = ప్రవ్వించిరి.

తా. నీరు లభించని ప్రదేశములలో, చుట్టును వేదికలు (పళ్ళములు) కట్టిన, అనేకవిధములైన, శ్రేష్ఠ మైన నూతులు ప్రవ్వించిరి.

మూ. స సుధాకుట్టిమతలః ప్రపుష్పితమహీరుహాః,
మత్తోద్ఘుష్టద్విజగణః పతాకాభిరలఙ్కృతః. 13

చన్దనోదకసంసిక్తో నానాకుసుమభూషితః,
బహ్వాశోభత సేనాయాః పన్థాః సురపథోపమః. 14

ప్ర. అ. సుధాకుట్టిమతలః=సున్న (సిమెంటు) ముతో కట్టిన చదు నైన ప్రదేశములు కలదీ, ప్రపుష్పితమహీరుహాః=పుష్పించిన వృక్షములు కలదీ, మత్తోద్ఘుష్టద్విజగణః = మదించిన ధ్వనిచేయుచున్న పక్షిసముదాయము కలదీ, పతాకాభిః = చిన్న జండాలచే, అలఙ్కృతః=అలంకరించబడినదీ, చందనోదక సంసిక్తః = మంచిగంధము నీటిచే తడపబడినదీ, నానాకుసుమభూషితః = అనేకవిధము లైన పుష్పములచే అలంకరించబడినదీ అయిన, సేనాయాః=సేన యొక్క, సురపథోపమః = దేవతల మార్గముతో సమాన మైన, సః పన్థాః = ఆ మార్గము, బహు = అధికముగా, అశోభత = ప్రకాశించెను.

తా. సేన నడచు ఆ మార్గమునందు సున్నము (ఒక విధమైన సిమ్మెంటు) వేసి చదునుచేసిరి. ప్రక్కల నున్న వృక్షము లన్నీ పుష్పించినవి. పక్షులు మదించి కూయుచుండెను, మార్గమునం దంతటను పతాకలు కట్టి అలంకరించిరి. చందనోదకముతో తడిపిరి. అనేకపుష్పములు రాలి ఉన్నవి. ఈ విధముగా దేవతలు నడచు మార్గము వలె ఉన్న ఆ సేనామార్గము చాలా ప్రకాశించెను.

మూ. ఆజ్ఞప్తాస్తథ యథాజ్ఞప్తి యుక్తాస్తేఽధికృతా నరాః,
రమణీయేషు దేశేషు బహుస్వాదుఫలేషు చ. 15

యూ నివేశస్త్వభిప్రేతో భరతస్య మహాత్మనః,
భూయస్తం శోభయామాసుర్భూషాభిర్భూషణోపమమ్. 16

ప్ర. అ. అధికృతాః = నియమితు లైన, తే నరాఃఆ అధికారులు, యథాజ్ఞప్తి = భరతుని ఆజ్ఞానుసారముగా, యుక్తాః = పనులు చేయుటకు పూను కొన్నవారై, ఆజ్ఞప్య = తమ క్రింద నున్న కర్మచారులను ఆజ్ఞాపించి, అథ = అటుపిమ్మట, బహుస్వాదుఫలేషు = అధిక మైన మధురఫలములు గల, రమణీయేషు = సుందరము లైన, దేశేషు = దేశములందు, మహాత్మనః = మహాత్ము డైన, భరతస్య = భరతునికి, యః = ఏ, నివేశః = నివాసగృహము, అభిప్రేతః = ఉద్దిష్ట మైనదో, తమ్ = దానిని, భూషాభిః = అలంకారములచేత, భూషణోపమమ్ = అలంకారముతో సమానముగా ఉండునట్లుగా, భూయః=అధికముగా, శోభయామాసుః = ప్రకాశించునట్లు చేసిరి.

తా. ఆ యా పనులందు అధికారము గల అధికారులు భరతుని ఆజ్ఞ ప్రకారము తమ క్రింద పనిచేయువారి నందరిని ఆ యా పనులు చేయుటకై ఆజ్ఞాపించి మధుర మైన ఫలములు అధికముగా లభించు ప్రదేశములందు, మహాత్ము డైన భరతుడు నివసించుటకై ఉద్దేశించిన గృహమును, ఇతరగృహము లన్నింటికిని అలంకారము వలె ఉండునటు అధికముగా ప్రకాశించునటుగా చేసిరి. 15,16

మూ. నక్షత్రేషు ప్రశస్తేషు ముహూర్తేషు చ తద్విదః,
నివేశాన్ స్థాపయామాసుర్భరతస్య మహాత్మనః. 17

ప్ర. అ. తద్విదః = నక్షత్రముహూర్తాదులు తెలిసినవారు, ప్రశస్తేషు = ప్రశస్తము లైన, నక్షత్రేషు = నక్షత్రములందును, ముహూర్తేషు = ముహూర్తములందును, మహాత్మనః = మహాత్ము డైన, భరతస్య = భరతుని యొక్క-, నివేశాన్ = శిబిరములను, స్థాపయామాసుః = స్థాపించిరి.

తా. జ్యోతిశ్శాస్త్రవేత్తలు, ప్రశస్తము లైన నక్షత్రములయందు, ముహూర్తములందు మహాత్ము డైన భరతుని సైన్యము కొరకు శిబిరములు స్థాపించిరి. 17

మూ. బహుపాంసుచయాశ్చాపి పరిఖాపరివారితాః,
తత్రేన్ద్రకీలప్రతిమాః ప్రతోళీవరశోభితాః, 18
ప్రాసాదమాలా వితతాః సౌధప్రాకారసంవృతాః,
పతాకాశోభితాః సర్వే సునిర్మితమహాపథాః. 19

విసర్పద్భిరివాకాశే విటంకాగ్రవిమానకైః,
సముచ్ఛ్రితైర్నివేశాస్తే బభుః శక్రపురోపమాః. 20

ప్ర. అ. తత్ర=అక్కడ, బహుపాంసుచయాశ్చాపి=అధిక మైన ఇసుక ప్రోగులు కలవీ, పరిఖాపరివారితాః = పరిఖలచేత చుట్టబడినవీ, ఇన్ద్రకీల ప్రతిమాః = ఇంద్రకీలపర్వతముతో సమాన మైనవీ, ప్రతోళీవరశోభితాః = శ్రేష్ఠ మైన వీథులతో ప్రకాశించునవీ, ప్రాసాదమాలావితతాః=ప్రాసాదముల వంక్తులచే వ్యాప్త మైనవీ, సౌధప్రాకారసంవృతాః = సున్నముతో కట్టిన ప్రాకారములచే చుట్టబడినవీ, పతాకాశోభితాః = పతాకలచే అలంకరింపబడినవీ, సునిర్మిత మహాపథాః = చక్కగా నిర్మింపబడిన విశాల మైన మార్గములు కలవీ అయిన, తే = ఆ, నివేశాః = గృహములు, ఆకాశే = ఆకాశమునందు, విసర్పద్భిరివ = ఎగురుచున్నవివలె ఉన్న, సముచ్ఛ్రితైః = ఎత్తైన. విటఙ్కాగ్రవిమానకైః = శిఖరములు అగ్రమునందు గల ఉత్తమగృహములతో, శక్రపురోపమాః=ఇంద్ర నగరితో సమానములై, బభుః=ప్రకాశించినవి.

తా. ఆ శిబిరముల దగ్గర ఇసుకకుప్పలు, చుట్టును పరిఖలు ఉండెను. ఇంద్రకీలపర్వతము వలె ఎత్తుగా ఉన్న వాటి దగ్గర ప్రాసాదములు (దేవతా గృహములు) చుట్టూ ప్రాకారములు, అంద మైన చిన్న మార్గములు. విశాలము లైన మార్గములు నిర్మితము లై ఉండెను. అక్కడ నిర్మించిన ఉత్తమగృహ ములు ఎత్తుగా ఉన్న తమ శిఖరములతో ఆకాశములోనికి ఎగిరిపోవుచున్న ట్లుండెను. అంతటను అలంకారార్థ మై కట్టిన పతాకలు ఎగురు చుండెను. ఈ విధముగా ఆ శిబిరము లేర్పరచిన ప్రాంతములు దేవేంద్రనగరము వలె ఉండెను. 18-20

మూ. జాహ్నవీం తు సమాసాద్య వివిధద్రుమకాననామ్,
శీతలామలపానీయాం మహామీనసమాకులామ్. 21

ప్ర. అ. వివిధద్రుమకాననామ్ = అనేకవిధము లైన వృక్షములు అడ వులు గలదీ, శీతలామలపానీయామ్ = చల్లని స్వచ్ఛ మైన ఉదకము కలదీ, మహామీనసమాకులామ్ = గొప్ప మీనములతో వ్యాకుల మైనదీ అయిన, జాహ్న వీమ్ = గంగానదిని, సమాసాద్య=చేరి, ఆ శిబిరములు ప్రకాశించినవి.

తా. ఇరుప్రక్కల అనేక వృక్షములతో నిండిన అరణ్యములు, చల్లని నిర్మల మైన ఉదకము, అనేకము లైన మహామీనములు గల గంగానది వరకును ఆ శిబిరములు వ్యాపించి ఉండెను. 21

మూ. స చన్ద్రితారాగణమణ్డితం యథా
నభః క్షపాయామమలం విరాజతే,
నరేన్ద్రమార్గః స తథా వ్యరాజత
క్రమేణ రమ్యః శుభశిల్పినిర్మితః. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
అశీతితమః సర్గః.

ప్ర. అ. సచన్ద్రితారాగణమణ్డితమ్ = చంద్రునితో కూడిన నక్షత్రముల సముదాయముచేత అలంకరించబడిన, అమలమ్ = నిర్మల మైన, నభః = ఆకాశము, క్షపాయామ్ = రాత్రియందు, యథా = ఎట్లు, విరాజతే = ప్రకాశించునో, క్రమేణ = క్రమముగా, శుభశిల్పినిర్మితః = ఉత్తము లైన శిల్పులచేత నిర్మింపబడిన, రమ్యః = అంద మైన, సః = ఆ, నరేన్ద్రమార్గః = రాజమార్గము, తథా = ఆ విధముగా, వ్యరాజత = ప్రకాశించెను.

తా. ఉత్తము లైన శిల్పులు క్రమముగా నిర్మించిన ఆ రమ్య మైన రాజమార్గము చంద్రనక్షత్రగణములతో నిర్మల మైన ఆకాశము రాత్రియందు ప్రకాశించి నట్లు ప్రకాశించెను.

'బాలాసందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు,
అయోధ్యాకాండలో ఎనుబదవ సర్గ సమాప్తము.

అథ ఏకాశీతితమః సర్గః

[ప్రాతఃకాలమున మంగళవాద్యఘోషము విని భరతుడు దుఃఖితు డగుట. అవాద్యఘోషమును నిలిపివేయ నాజ్ఞాపించి విలపించుట. వసిష్ఠుడు సభపువచ్చి మంత్రులు చున్నగువారిని పిలువ దూత నంపుట.]

మూ. తతో నాన్దీముఖీం రాత్రిం భరతం సూతమాగధాః,
తుష్టువుర్వాగ్విశేషజ్ఞాః స్తవైర్మఙ్గలసంహితైః. 1

ప్ర. అ. తతః = అటు పిమ్మట, వాగ్విశేషజ్ఞాః = మాటలలోని విశేషములు ఎరిగిన, సూతమాగధాః = సూతమాగధులు, నాన్దీముఖీమ్ = ఆనందకరమైన ప్రారంభము గల. రాత్రిమ్=రాత్రిని, (రాత్రియందు), మఙ్గలసంహితైః= మంగళములతో కూడిన. స్తవైః = స్తోత్రములతో, భరతమ్ = భరతుని, తుష్టువుః = స్తుతించిరి.

తా. పిమ్మట మాటలలో నేర్పరు లైన సూత మాగధులు, ఆనందకరమైన ప్రారంభము గల రాత్రియందు (రాత్రి చివరి భాగమున) మంగళవాద్యాదులతో కూడిన స్తోత్రములతో భరతుని స్తుతించిరి.

వి. 'నాన్దీముఖీమ్' అనే పదమునకు పై అర్థము వ్యాఖ్యాకారులు చెప్పినది. కాని దీనికి పిత్ర్యకార్యములకు సంబంధించిన వేదో కర్మవిశేషము చేయవలసిన రాత్రి (పండ్రెండవ దినము వంటిది) అని అర్థ ముండునేమో అని నా అభిప్రాయము. పరిశీలింపవలసి ఉన్నది. ఇప్పుడు కూడా ఉపయననాదుల ప్రారంభమునందు నాందీముఖశ్రాద్ధము చేయుచుందురు. బహుశా ప్రేతకర్మాంతమున అట్టి శ్రాద్ధము కర్తవ్య మై ఉండును.

మూ. సువర్ణకోణాభిహతాః ప్రాణదద్భ్యామదున్దుభిః,
దధ్ముః శఙ్ఖాంశ్చ శతశో నాదాంశ్చోచ్చావచస్వరాన్. 2

ప్ర. అ. సువర్ణకోణాభిహతః = బంగారు దండముచేత కొట్టబడిన, యామదున్దుభిః = జాములను సూచించుటకై ప్రయోగించు దుందుభి, ప్రాణదత్ = ధ్వనిచేసెను. శఙ్ఖాంశ్చ = శంఖములను, ఉచ్చావచస్వరాన్ = అనేకవిధములైన స్వరములు గల, నాదాంశ్చ = వాద్యములను, శతశః = వందలకొలది, పదూమ్మః = పూరించిరి.

తా. బంగారు దండముతో కొట్టి యామదుందుభి ప్రయోగించిరి. వందలకొలది శంఖములను పూరించిరి, వివిధస్వరములు గల వాద్యములు చాయించిరి.

మూ. స తూర్యఘోషః సుమహాన్ దివమాపూరయన్నివ,
భరతం శోకసంతప్తం భూయః శోకైరరన్ధయత్. 2

ప్ర. అ. సుమహాన్ = చాలా గొప్ప దైన, సః = ఆ, తూర్యఘోషః = తూర్యముల ధ్వని, దివమ్ = ఆకాశమును, ఆపూరయన్నివ = నింపుచున్నది వలె, శోకసంతప్తమ్ = శోకముచేత తపింపచేయబడిన, భరతమ్ = భరతుని, భూయః = మరల, శోకైః = శోకములచేత, అరన్ధయత్ = పీడించెను.

తా. ఆకాశము నంతను నింపుచున్న ట్లున్న ఆ గొప్ప తూర్యధ్వని శోకముతో బాధపడుచున్న భరతుని, ఇంకను అధిక మైన శోకముచే పీడించెను. 3

మూ. తతః ప్రబుద్ధో భరతస్తం ఘోషం సన్నివర్త్య చ,
నాహం రాజేతి చాప్యుక్త్వా శత్రుఘ్నమిదమబ్రవీత్. 4

ప్ర. అ. తతః = అటు పిమ్మట, ప్రబుద్ధః = మేల్కొనిన, భరతః = భరతుడు, అహమ్ = నేను, రాజా = రాజును, న = కాను, ఇతి = అని, ఉక్త్వా = పలికి, తమ్ = ఆ, ఘోషమ్ = ధ్వనిని, సంనివర్త్య చ = నిలిపివేసి, శత్రుఘ్నమ్ = శత్రుఘ్నుని గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. అప్పుడు భరతుడు మేల్కొని, "నేను రాజును కాను" అని చెప్పుచు ఆ తూర్యధ్వనిని నిలిపివేసి, శత్రుఘ్నునితో ఇట్లు పలికెను. 4

మూ. పశ్య శత్రుఘ్న కైకేయ్యా లోకస్యాపకృతం మహత్,
విసృజ్య మయి దుఃఖాని రాజా దశరథో గతః. 5

ప్ర. అ. శత్రుఘ్న = ఓ శత్రుఘ్నా ! పశ్య = చూడుము, కైకేయ్యాః = కైకేయిచేత, లోకస్య = లోకమునకు, మహత్ = అత్యధికముగా, అపకృతమ్ = అపకారము చేయబడినది. రాజా = రాజైన, దశరథః = దశరథుడు, దుఃఖాని = దుఃఖములను, మయి = నాయందు, విసృజ్య = విడచి, గతః = వెళ్ళిపోయినాడు.

తా. శత్రుఘ్నా ! చూడు. కైకేయివలన లోకమునకు ఎంత గొప్ప అపకారము జరిగినదో ! దశరథమహారాజు దుఃఖము లన్నీ నాకు విడిచిపెట్టి వెళ్ళిపోయినాడు. 5

మూ. తస్యైషా ధర్మరాజస్య ధర్మమూలా మహాత్మనః,
పరిభ్రమతి రాజశ్రీర్నౌరివాకర్ణికా జలే. 6

ప్ర. అ. ధర్మరాజస్య = ధర్మతత్పరుడైన రాజైన, తస్య = ఆ, మహాత్మనః = మహాత్ముని యొక్క, ధర్మమూలా = ధర్మమూలమైన, ఏషా = ఈ, రాజశ్రీః = రాజలక్ష్మి, జలే = జలమునందు, అకర్ణికా = చుక్కానిలేని, నౌః ఇవ = నావవలె, పరిభ్రమతి = తిరుగుచున్నది.

తా. ధర్మరక్షకుడు, మహాత్ముడు అయిన ఆ దశరథమహారాజునకు ధర్మానుసారముగా సంక్రమించిన ఈ రాజ్యలక్ష్మి, ఇపుడు చుక్కాని లేని పడవ నీటిలో తిరిగి నట్లు తిరుగుచున్నది. 6

మూ. యో హి నః సుమహాన్నాథః సోఽపి ప్రవ్రాజితో వనమ్,
అనయా ధర్మముత్సృజ్య మాత్రా మే రాఘవః స్వయమ్.

ప్ర. అ. యః = ఎవ్వాడు, నః = మనకు, సుమహాన్ = చాల గొప్పవాడైన, నాథః = నాథుడో, సః = అట్టి, రాఘవః అపి = రాముడు కూడా, అనయా = ఈ, మే మాత్రా = నా తల్లి చేత, ధర్మమ్ = ధర్మమును, ఉత్సృజ్య = విడచి, స్వయమ్ = స్వయముగా, వనమ్ = వనమును గూర్చి, ప్రవ్రాజితః = పంపివేయబడినాడు.

తా. మన కందరికిని గొప్ప రక్షకుడైన రాముని కూడ, ధర్మహీనురాలైన నా తల్లి, స్వయముగా అడవికి పంపివేసినది. 7

మూ. ఇత్యేవం భరతం ప్రేక్ష్య విలపన్తం విచేతనమ్,
కృపణం రురుదుః సర్వాః సస్వరం యోషితస్తదా. 8

ప్ర. అ. తదా = అప్పుడు, ఇత్యేవమ్ = ఈ విధముగా, విలపన్తమ్ = విలపించుచున్న, విచేతనమ్ = స్పృహ తప్పిన, భరతమ్ = భరతుని, ప్రేక్ష్య = చూచి, సర్వాః = సమస్త మైన, యోషితః = స్త్రీలు, సస్వరమ్ = సస్వరముగా, కృపణమ్ = దీనముగా, రురుదుః = ఏడ్చిరి.

తా. ఈ విధముగా విలపించుచు స్పృహ తప్పి ఉన్న భరతుని చూచి, స్త్రీ లందరు దీనముగా, ఎలు గెత్తి ఏడ్చిరి. 8

మూ. తథా తస్మిన్ విలపతి వసిష్ఠో రాజధర్మవిత్,
సభామిక్ష్వాకునాథస్య ప్రవివేశ మహాయశాః. 9

ప్ర. అ. తస్మిన్ = ఆతడు, తథా = అట్లు, విలపతి = విలపించుచుండగా, రాజధర్మవిత్ = రాజధర్ములు ఎరిగినవాడూ, మహాయశాః = గొప్ప కీర్తి కల వాడూ అయిన, వసిష్ఠః = వసిష్ఠుడు, ఇక్ష్వాకునాథస్య = ఇక్ష్వాకువంశీయుల ప్రభు వైన దశరథునియొక్క, సభామ్ = సభాభవనమును, ప్రవివేశ = ప్రవేశించెను.

తా. భరతు డీ విధముగా విలపించుచుండగా, రాజధర్ము లెరిగిన వాడూ, గొప్ప కీర్తికలవాడూ అయిన వసిష్ఠుడు, దశరథుని సభాభవనమునకు వచ్చెను. 9

మూ. శాతకుమ్భమయీం రమ్యాం మణిరత్నసమాకులామ్.
సుధర్మామివ ధర్మాత్మా సగణః ప్రత్యపద్యత. 10

ప్ర. అ. ధర్మాత్మా = ధర్మాత్ము డైన వసిష్ఠుడు, సగణః = పరివారముతో కూడినవా డై, శాతకుమ్భమయీమ్ = బంగారు వికారమైనదీ, రమ్యామ్ = సుందర మైనదీ, మణిరత్నసమాకులామ్ = మణులతోను, రత్నములతోను వ్యాప్త మైనదీ, సుధర్మామివ = సుధర్మవలె ఉన్న, ఆ సభను, ప్రత్యపద్యత = చేరెను.

తా. ధర్మాత్ము డైన వసిష్ఠుడు, జనసమూహముతో కూడి, బంగారము పూసి, రమ్య మై, వివిధ రత్నసమలంకృత మై, దేవసభ యైన సుధర్మవలె ఉన్న ఆ సభను ప్రవేశించెను. 10

మూ. స కాఞ్చనమయంపీఠం సుఖాస్తరణసంవృతమ్,
అధ్యాస్త సర్వవేదజ్ఞో దూతాననుశశాస చ. 11

ప్ర. అ. సర్వవేదజ్ఞః=సకలవేదములు ఎరిగిన, సః=అతడు, సుఖాస్తరణ సంవృతమ్=సుఖకర మైన ఆస్తరణముచేత కప్పబడిన, కాఞ్చనమయమ్=బంగారు వికార మైన, పీఠమ్=పీఠమును, అధ్యాస్త=అధిష్ఠించెను. దూతాన్=దూతలను, అనుశశాస చ=ఆజ్ఞాపించెను కూడ.

తా. అన్ని వేదములు తెలిసిన ఆ వసిష్ఠుడు, సుఖకర మైన ఆస్తరణము కప్పిన బంగారు పీఠముపై కూర్చుండి, దూతలను ఈ విధముగ ఆజ్ఞాపించెను.

మూ. బ్రాహ్మణాన్ క్షత్రియాన్ వైశ్యానమాత్యాన్ గణవల్లభాన్,
క్షిప్రమానయతాఽవ్యగ్రాః కృత్యమాత్యయికం హి నః.

ప్ర. అ. అవ్యగ్రాః=కంగారు పడనివారై, బ్రాహ్మణాన్=బ్రాహ్మణులను, క్షత్రియాన్=క్షత్రియులను, వైశ్యాన్=వైశ్యులను, అమాత్యాన్=మంత్రులను, గణవల్లభాన్=గణాధ్యక్షులను, క్షిప్రమ్=శీఘ్రముగా, ఆనయత=తీసికొనిరండి. నః=మాకు, ఆత్యయికమ్=చాలతొందర యైన, కృత్యం హి=కృత్యమున్నది కదా.

తా. మీరు ఏ మాత్రము కంగారు పడక, బ్రాహ్మణులను, క్షత్రియులను, వైశ్యులను, అమాత్యులను, (శిల్పకారాది) గణాధ్యక్షులను శీఘ్రముగా తీసికొనిరండి. మాకు వారితో చాల తొందర పని ఉన్నది. 12

మూ. సరాజభృత్యం శత్రుఘ్నం భరతం చ యశస్వినమ్,
యుధాజితం సుమన్త్రం చ యే చ తత్ర హితా జనాః. 13

ప్ర. అ. సరాజభృత్యమ్=రాజభృత్యులతో కూడిన, శత్రుఘ్నమ్=శత్రుఘ్నుని, యశస్వినమ్=కీర్తి గల, భరతం చ=భరతుని, యుధాజితమ్=యుధాజిత్తును, సుమన్త్రం చ=సుమంత్రుని, తత్ర=అక్కడ, హితాః=రాజహితులైన, యే జనాః=ఏ జనులు కలరో వారిని, తీసికొనిరండి.

తా. రాజభృత్యులను, శత్రుఘ్నుని, కీర్తిమంతుడైన భరతుని, యుధాజిత్తును, సుమంత్రుని, రాజహితుల నందరిని తీసికొనిరండి. 13

మూ తతో హలహలాశబ్దః సుమహాన్ సమపద్యత,
రథైరశ్వైర్గజైశ్చాపి జనానాముపగచ్ఛతామ్. 14

ప్ర. అ. తతః = అటుపిమ్మట, రథైః = రథములచేతను (పైన), అశ్వైః = గుఱ్ఱములపైన, గజైశ్చాపి = ఏనుగులపైన, ఉపగచ్ఛతామ్ = వచ్చుచున్న, జనానామ్ = జనులయొక్క, సుమహాన్ = చాల గొప్ప దైన, హలహలా శబ్దః = కోలాహలము, సమపద్యత = పుట్టెను.

తా. పిమ్మట వసిష్ఠుని ఆజ్ఞాప్రకారము ఆహూతు లందరూ రథములు, అశ్వములు, గజములు ఎక్కి వచ్చుచుండగా గొప్ప కలకలధ్వని కలిగెను. 14

మూ. తతో భరతమాయాన్తం శతక్రతుమివామరాః,
ప్రత్యనన్దన్ ప్రకృతయో యథా దశరథం తథా. 15

ప్ర. అ. తతః = అటు పిమ్మట, ఆయాన్తమ్ = వచ్చుచున్న, భరతమ్ = భరతుని, ప్రకృతయః = అమాత్యాదిప్రకృతులు, దశరథమ్ = దశరథుని, యథా = ఎట్లో, తథా = అట్లు, అమరాః = దేవతలు, శతక్రతుమివ = దేవేంద్రుని వలె, ప్రత్యనన్దన్ = అభినందించిరి.

తా. వచ్చుచున్న భరతుని చూచి, అమాత్యాదిప్రకృతులు, దశరథుని వలెను, దేవతలు దేవేంద్రుని వలె అభినందించిరి. 15

మూ. హ్రద ఇవ తిమినాగసంవృతః
స్తిమితజలో మణిశఙ్ఖశర్కరః,
దశరథసుతశోభితా సభా
సదశరథేవ బభౌ యథా పురా. 16

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకాశీతితమః సర్గః.

ప్ర. అ. దశరథసుతశోభితా = దశరథుని కుమారునిచే శోభింపచేయ బడిన, సభా = సభ, సదశరథా ఇవ = దశరథునితో కూడినది వలె, తిమినాగ సంవృతః = తిము లను మత్స్యములతోను, నాగములతోను కూడిన, మణిశఙ్ఖ శర్కరః = మణులతోను, శంఖములతోను, ఇసుకతోను కూడిన, స్తిమితజలః = నిశ్చల మైన జలము గల, హ్రద ఇవ = మడుగు వలె, యథాపురా = పూర్వము నందు వలె, బభౌ = ప్రకాశించెను.

తా. దశరథ కుమారునిచేత శోభిత మైన ఆ సభ, అడుగున తిములు, నాగములు, మణులు, శంఖములు, ఇసుక ఉన్న, నిశ్చల మైన ఉదకము గల మడుగు వలె, పూర్వము దశరథు డున్నప్పుడు ఎట్లు ప్రకాశించెనో అట్లే ప్రకాశించెను. 16

బాలానందిని అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో ఎనుబదియొకటవ సర్గ సమాప్తము.

అథ చతుశ్శీతితమః సర్గః

[వసిష్ఠుడు భరతుని రాజ్యాభిషిక్తుడవు కమ్మని ఆదేశించుట. భరతుడది యనుచితమని పలికి ఆదేశమును అంగీకరించకుండుట. శ్రీరాముని కొనితెచ్చుటకై వనమునకు బయలుదేరుడని అందరిని ఆజ్ఞాపించుట.]

మూ. తామార్యగణసంపూర్ణాం భరతః ప్రగ్రహాం సభామ్,
దదర్శ బుద్ధిసంపన్నః పూర్ణచన్ద్రో నిశామివ. 1

ప్ర. అ. బుద్ధిసంపన్నః = బుద్ధితో సంపన్ను డైన, భరతః = భరతుడు, ఆర్యగణసంపన్నామ్ = ఆర్యు లైన (మాన్యు లైన జనుల) గణములతో నిండి ఉన్న, తాం సభామ్ = ఆ సభను, పూర్ణచన్ద్రః = పూర్ణచంద్రుడు, ప్రగ్రహామ్ = ఉత్తమ మైన గ్రహములు గల, నిశామివ = రాత్రిని వలె, దదర్శ = చూచెను.

తా. బుద్ధిశాలి యైన భరతుడు, మాన్యు లైన జనుల గణములతో నిండిన ఆ సభను, పూర్ణచంద్రుడు ఉత్తమ మైన గ్రహములతో కూడిన రాత్రిని వలె చూచెను. 1

మూ. ఆసనాని యథాన్యాయమార్యాణాం విశతాం తదా,
వస్త్రాఙ్గరాగప్రభయా ద్యోతితా సా సభోత్తమా. 2

ప్ర. అ. తదా = అప్పుడు, ఉత్తమా = ఉత్తమ మైన, సా సభా = ఆ సభ, యథాన్యాయమ్ = న్యాయానుసారముగా, ఆసనాని = ఆసనములను, విశతామ్ = అధిష్ఠించుచున్న, ఆర్యాణామ్ = మాన్యు లైన సభ్యులయొక్క, వస్త్రాఙ్గరాగ ప్రభయా = వస్త్రములయొక్క, శరీరమునకు పూసికొనిన సుగంధద్రవ్యముల యొక్క కాంతిచే, ద్యోతితా = ప్రకాశింపచేయబడినది.

తా. సభ్యు లందరు ఎవరికి తగిన ఆసనములు వారు అధిష్ఠించుచుండగా

వారి వస్త్రముల కాంతిచేతను, అంగరాగముల కాంతిచేతను, ఉత్తమ మైన ఆ సభ ప్రకాశింపచేయబడెను. 2

మూ. సా విద్వజ్జనసంపూర్ణా సభా సురుచిరా తదా.
అదృశ్యత ఘనాపాయే పూర్ణచన్ద్రేవ శర్వరీ. 3

ప్ర. అ. తదా = అప్పుడు, విద్వజ్జనసంపూర్ణా = విద్వాంసులతో నిండిన, సురుచిరా = చాల అందముగా ఉన్న, సా సభా = ఆ సభ, ఘనాపాయే = శరదృతువునందు, పూర్ణచన్ద్రే = పూర్ణ మైన చంద్రుడు గల, శర్వరీవ = రాత్రి వలె, అదృశ్యత = కనబడెను.

తా. విద్వాంసులతో నిండిన అంద మైన ఆ సభ శరదృతువునందు పూర్ణ చంద్రునితో కూడిన రాత్రి వలె ప్రకాశించెను. 3

మూ. రాజ్ఞస్తు ప్రకృతీః సర్వాః సమగ్రాః ప్రేక్ష్య ధర్మవిత్,
ఇదం పురోహితో వాక్యం భరతం మృదు చాబ్రవీత్. 4

ప్ర. అ. ధర్మవిత్ = ధర్మవేత్త యైన, పురోహితః = వసిష్ఠుడు, సమగ్రాః = పరిపూర్ణ లైన, సర్వాః = సమస్త మైన, రాజ్ఞః = రాజుయొక్క, ప్రకృతీః = ప్రకృతులను, ప్రేక్ష్య = చూచి, భరతమ్ = భరతుని గూర్చి, మృదు = మృదువుగా, ఇదమ్ = ఈ, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. దశరథుని ఆమాత్యాదిప్రకృతులు, ఒక్కరును మానకుండ అందరును అచటికి వచ్చి యుండిరి. వారిని చూచి, ధర్మవేత్త యైన వసిష్ఠుడు భరతునితో మృదువుగా ఇట్లు పలికెను. 4

మూ. తాత రాజా దశరథః స్వర్గతో ధర్మమాచరన్,
ధనధాన్యవతీం స్ఫీతాం ప్రదాయ పృథివీం తవ. 5

ప్ర. అ. తాత = నాయనా! రాజా = రాజైన, దశరథః = దశరథుడు, ధర్మమ్ = ధర్మమును, ఆచరన్ = ఆచరించుచు, ధనధాన్యవతీమ్ = ధనధాన్యములు గల, స్ఫీతామ్ = విశాల మైన, పృథివీమ్ = భూమిని, తవ = నీకు, ప్రదాయ = ఇచ్చి, స్వర్గతః = స్వర్గమునకు వెళ్ళినాడు.

తా. నాయనా భరతా దశరథమహారాజు ధర్మాచరణము చేయుచు

రాజ్యము పాలించి, ధనధాన్యసమృద్ధ మైన విశాల మైన ఈ పృథివిని నీకు ఇచ్చి, స్వర్గస్థు డైనాడు. 5

మూ. రామస్తథా సత్యధృతిః సతాం ధర్మమనుస్మరన్,
నాజహాత్పితురాదేశం శశీ జ్యోత్స్నామివోదితః. 6

ప్ర. అ. తథా = మరియు, సత్యధృతిః = సత్య మైన నిశ్చయము గల, రామః = రాముడు, సతామ్ = సత్పురుషులయొక్క, ధర్మమ్ = ధర్మమును, అనుస్మరన్ = స్మరించుచు, ఉదితః = ఉదయించిన, శశీ = చంద్రుడు, జ్యోత్స్నామివ = వెన్నెలను వలె, పితుః = తండ్రియొక్క, ఆదేశమ్ = ఆజ్ఞను, నాజహాత్ = విడువలేదు.

తా. సత్యమునందు స్థిర మైన చిత్తము గల రాముడు కూడ, సత్పురుషులు అనుసరించిన ధర్మమును స్మరించుచు, ఉదయించిన చంద్రుడు వెన్నెలను విడువకుండు నట్లు, తండ్రి ఆజ్ఞను విడువలేదు. 6

మూ. పిత్రా భ్రాత్రా చ తే దత్తం రాజ్యం నిహతకణ్టకమ్,
తద్భుఙ్క్ష్వ ముదితామాత్యైః క్షిప్రమేవాభిషేచయ. 7

ప్ర. అ. పిత్రా = తండ్రిచేతను, భ్రాత్రా చ = సోదరునిచేతను, నిహత కణ్టకమ్ = తొలగించబడిన ఆడ్డంకులు (శత్రువులు) గల, రాజ్యమ్ = రాజ్యము, తే = నీకు, దత్తమ్ = ఇవ్వబడినది. ముదితామాత్యైః = సంతసించిన అమాత్యులు కలవాడవై, తత్ = దానిని, భుఙ్క్ష్వ = అనుభవింపుము. క్షిప్రమేవ = శీఘ్రముగా, అభిషేచయ = అభిషేకము చేయించుకొనుము.

తా. ఈ విధముగ నీ తండ్రీ, సోదరుడూ నీ కిచ్చిన, ఏ బాధలూ లేని రాజ్యమును, సంతోషించిన మంత్రులతో అనుభవింపుము. శీఘ్రముగా రాజ్యాభిషిక్తుడవు అగుము. 7

మూ. ఉదీచ్యాశ్చ ప్రతీచ్యాశ్చ దాక్షిణాత్యాశ్చ కేవలాః,
కోట్యాపరాన్తాః సామ్రా రత్నాన్యభిహరన్తు తే. 8

ప్ర. అ. ఉదీచ్యాః = ఉత్తరముదిక్కువారూ, ప్రతీచ్యాశ్చ = పశ్చిమదిక్కు వారు, దాక్షిణాత్యాశ్చ = దక్షిణదేశమువారు, కేవలాః = సింహాసనము లేని

రాజులూ, అపరాన్తాః = సరిహద్దులలోని రాజులూ, సాముద్రాః = సముద్రద్వీప ములలోని రాజులూ, తే = నీకు, కోట్యా = కోటిసంఖ్యచే, రత్నాని = శ్రేష్ఠవస్తువు లను, అభిహరన్తు = కానుకగా తీసికొనివచ్చెదరుగాక.

తా. ఉత్తరదేశపురాజులు, పశ్చిమదేశరాజులు, దాక్షిణాత్యరాజులు, సింహాసనములేని రాజులు, సరిహద్దులలోని రాజులూ, సముద్రమధ్యద్వీపములలోని రాజులూ నీకు కోట్లకొలది ఉత్తమవస్తువులను పారితోషికముగ తీసికొనివచ్చి సమర్పించెదరుగాక. 8

మూ. తచ్ఛ్రుత్వా భరతో వాక్యం శోకేనాభిపరిప్లుతః,
జగామ మనసా రామం ధర్మజ్ఞో ధర్మకాఙ్క్షయా. 9

ప్ర. అ. ధర్మజ్ఞః = ధర్మజ్ఞు డైన, భరతః = భరతుడు, తత్ = ఆ, వాక్యమ్ = వాక్యమును, శ్రుత్వా = విని, శోకేన = శోకముచేత, అభిపరిప్లుతః = నిండినవాడై, ధర్మకాఙ్క్షయా = ధర్మమునందు కోరికచేత, రామమ్ = రాముని, మనసా = మనస్సుచేత, జగామ = పొందెను.

తా. ధర్మజ్ఞు డైన భరతుడు ఆ మాటలు విని, శోకాక్రాంతు డై, ధర్మ మార్గము నవలంబింపవలె నని కోరుచు, రాముని మనసా స్మరించెను. 9

మూ. సబాష్పకలయా వాచా కలహంసస్వరో యువా,
విలలాప సభామధ్యే జగర్హే చ పురోహితమ్. 10

ప్ర. అ. కలహంసస్వరః = కలహంస వంటి స్వరము గల, యువా = యువకు డైన భరతుడు, సబాష్పకలయా = బాష్పముతో కూడినదీ, మధురమూ అయిన, వాచా = వాక్కుతో, సభామధ్యే = సభామధ్యమునందు, విలలాప = విల పించెను. పురోహితమ్ = పురోహితుని, జగర్హే చ = నిందించెనుకూడ.

తా. కలహంసస్వరము వంటి స్వరము గల యువకు డైన ఆ భరతుడు, సభామధ్యమునందు, బాష్పముతో కూడిన మధుర మైన స్వరముతో విలపించుచు, పురోహితుని నిందించెను. 10

మూ. చరితబ్రహ్మచర్యస్య విద్యాస్నాతస్య ధీమతః,
ధర్మే ప్రయతమానస్య కో రాజ్యం మద్విధో హరేత్. 11

ప్ర. అ. చరితబ్రహ్మచర్యస్య = ఆచరించబడిన బ్రహ్మచర్యము కల వాడు, విద్యాస్నాతస్య = విద్యాపారంగతుడు, ధీమతః = బుద్ధిమంతుడు, ధర్మే = ధర్మమునందు, ప్రయతమానస్య = ప్రయత్నము చేయుచున్న వాఁడూ అయిన రాముని వంటివానియొక్క, రాజ్యమ్ = రాజ్యమును, మద్విధః = నావంటివాడు, కః = ఎవ్వడు, హరేత్ = హరించును ?

తా. బ్రహ్మచర్యవ్రతమును ఆచరించి, సకలవిద్యాపారంగతు డై, ధర్మమును రక్షించుటకు ప్రయత్నించుచున్న రామునివంటి ధీశాలికి చెందవలసిన రాజ్యమును అపహరించవలె ననినా వంటివాడు ఎవ్వడైన యత్నించునా ? 11

మూ. కథం దశరథాజ్జాతో భవేద్రాజ్యాపహారకః,
రాజ్యం చాహం చ రామస్య ధర్మ్యం వక్తుమిహార్హసి. 12

ప్ర. అ. దశరథాత్ = దశరథునినుండి, జాతః = పుట్టినవాడు, రాజ్యాపహారకః = రాజ్యమును అపహరించువాడుగా, కథమ్ = ఎట్లు, భవేత్ = ఆగును ? రాజ్యం చ = రాజ్యమూ, అహం చ = నేనూ కూడ, రామస్య = రామునికి చెందినవారమే. ఇహ = ఈ విషయమునందు, ధర్మ్యమ్ = ధర్మమును, వక్తుమ్ = చెప్పుటకు, అర్హసి = తగి ఉన్నావు.

తా. దశరథునికి పుట్టినవా డెన్నడైన రాజ్యాపహారము చేయునా ! ఈ రాజ్యము, నేను కూడ రామునకు చెందినవారము. ఈ విషయములో ధర్మమేదో నీవే చెప్పుము. 12

మూ. జ్యేష్ఠః శ్రేష్ఠశ్చ ధర్మాత్మా దిలీపనహుషోపమః,
లబ్ధుమర్హతి కాకుత్స్థో రాజ్యం దశరథో యథా. 13

ప్ర. అ. జ్యేష్ఠః = పెద్దవాడూ, శ్రేష్ఠః చ = శ్రేష్ఠుడూ, ధర్మాత్మా = ధర్మాత్ముడూ, దిలీపనహుషోపమః = దిలీపనహుషులతో సమానుడూ అయిన, కాకుత్స్థః = రాముడు, దశరథో యథా = దశరథుడు వలె, రాజ్యమ్ = రాజ్యమును, లబ్ధుమ్ = పొందుటకు, అర్హతి = తగి ఉన్నాడు.

తా. పెద్దవాడూ, శ్రేష్ఠుడూ, ధర్మాత్ముడూ, దిలీపనహుషులతో సమానుడూ అయిన రామునకే ఈ రాజ్యముపై దశరథునకు వలె అధికార మున్నది, వే రెవ్వరికీ లేదు. 13

మూ. అనార్యజుష్టమస్వర్గ్యం కుర్యాం పాపమహం యది,
ఇక్ష్వాకూణామహం లోకే భవేయం కులపాంసనః. 14

ప్ర. అ. అహమ్ = నేను, అనార్యజుష్టమ్ = చెడ్డవారిచేత సేవింపబడేదీ, అస్వర్గ్యమ్ = స్వర్గమును ఇవ్వనిదీ అయిన, పాపమ్ = పాపమును, కుర్యాం యది = చేసినట్లైతే, లోకే = లోకమునందు, ఇక్ష్వాకూణామ్ = ఇక్ష్వాకురాజుల, కులపాంసనః = కులమును అపవిత్రము చేసినవాడను, భవేయమ్ = అగుదును.

తా. చెడ్డవారు చేసే ఈ నరకహేతువైన పాపమును చేసినచో నేని లోకమునందు ఇక్ష్వాకువంశమునకు కళంకము తెచ్చినవాడను అగుదును. 14

మూ. యద్ధి మాత్రా కృతం పాపం నాహం తదపి రోచయే,
ఇహస్థో వనదుర్గస్థం నమస్యామి కృతాఞ్జలిః. 15

ప్ర. అ. మాత్రా = తల్లిచేత, యత్ = ఏ, పాపమ్ = పాపము, కృతమ్ = చేయబడినదో, తత్ అపి = దానిని, అహమ్ = నేను, న రోచయే హి = ఇష్టపడను కదా. ఇహస్థః = ఇక్కడ నున్న నేను, వనదుర్గస్థమ్ = వనదుర్గమునం దున్న రాముని, కృతాఞ్జలిః = చేయబడిన దోసిలి కలవాడ నై, నమస్యామి = నమస్కరించుచున్నాను.

తా. నా తల్లి చేసిన పాపకార్యమును నే నేమాత్రము అంగీకరించను. దుర్గమ మైన వనములో ఉన్న అన్నగారికి దోసిలి కట్టి ఇక్కడినుండియే నమస్కరించుచున్నాను. 15

మూ. రామమేవానుగచ్ఛామి రాజా స ద్విపదాం వరః,
త్రయాణామపి లోకానాం రాజ్యమర్హతి రాఘవః. 16

ప్ర. అ. రామమేవ = రామునే, అనుగచ్ఛామి = అనుసరించి వెళ్ళెదను. ద్విపదాం వరః = మనుష్యులలో శ్రేష్ఠు డైన, సః = అతడే, రాజా = రాజు. రాఘవః = రాముడు, త్రయాణాం లోకానామ్ = మూడు లోకములయొక్క, రాజ్యమపి = రాజ్యమును గూడ, అర్హతి = తగి ఉన్నాడు.

తా. నేను రామునే అనుసరించి వెళ్ళెదను. మనుష్యశ్రేష్ఠు డైన ఆ

రాముడే రాజు, వే రెవ్వరును కాజాలరు. రాముడు మూడు లోకముల రాజ్య మేలుటకు కూడ తగినవాడు. 16

మూ. తద్వాక్యం ధర్మసంయుక్తం శ్రుత్వా సర్వే సభాసదః,
హర్షాన్ముముచురశ్రూణి రామే నిహితచేతసః. 17

ప్ర. అ. సర్వే = సమస్త మైన, సభాసదః = సభాసదులు, ధర్మసంయుక్తమ్ = ధర్మముతో కూడిన, తద్వాక్యమ్ = ఆ భరతునివాక్యమును, శ్రుత్వా = విని, రామే = రామునియందు, నిహితచేతసః = ఉంచబడిన చిత్తములు కలవారై, హర్షాత్ = సంతోషమువలన, అశ్రూణి = కన్నీళ్ళను, ముముచుః = విడిచిరి.

తా. ఆ సభాసదు లందరు ధర్మబద్ధ మైన ఆ భరతుని మాటలు విని, రామునే స్మరించుచు, ఆనందబాష్పమును విడచిరి. 17

మూ. యది త్వార్యం న శక్ష్యామి వినివర్తయితుం వనాత్,
వనే తత్రైవ వత్స్యామి యథార్యో లక్ష్మణస్తథా. 18

ప్ర. అ. ఆర్యమ్ = అన్నగారిని, వనాత్ = వనమునుండి, వినివర్తయితుమ్ = మరల్చుటకు, న శక్ష్యామి యది = సమర్థుడను కాకపోయినచో, ఆర్యః = పూజ్యు డైన, లక్ష్మణః = లక్ష్మణుడు, యథా = ఎట్లో, తథా = అట్లు, తత్ర = ఆ, వనే ఏవ = వనమునందే, వత్స్యామి = నివసించెదను.

తా. అన్నగారిని వనమునుండి వెనుకకు తీసికొనిరాజాలని యడల, ఆర్యు డైన లక్ష్మణు డున్నట్లే నేను కూడ ఆ వనములోనే ఉండిపోయెదను. 18

మూ. సర్వోపాయం తు వర్తిష్యే వినివర్తయితుం బలాత్,
సమక్షమార్యమిశ్రాణాం సాధూనాం గుణవర్తినామ్. 19

ప్ర. అ గుణవర్తినామ్ = సద్గుణములం దున్న, సాధూనామ్ = సత్పురుషు లైన, ఆర్యమిశ్రాణామ్ = పూజ్యు లైన మీ అందరియొక్క, సమక్షమ్ = ఎదుట, బలాత్ = బలాత్కారముగా, వినివర్తయితుమ్ = వెనుకకు మరల్చుటకు. సర్వోపా యమ్ = సమస్త మైన ఉపాయములను, వర్తిష్యే = చేయగలను.

తా. గుణవంతులూ, సత్పురుషులూ, పూజ్యులూ అయిన మీ అందరి సమక్షమున, రాముని ఎట్లైన వెనుకకు తీసికొని వచ్చుటకు అన్ని ఉపాయములు ప్రయోగించెదను. 19

మూ. విష్టికర్మాన్తికాః సర్వే మార్గశోధనరక్షకాః,
ప్రస్థాపితా మయా పూర్వం యాత్రాపి మమ రోచతే. 20

ప్ర. అ. మార్గశోధకరక్షకాః=మార్గమును శోధించువారు. రక్షించువారూ, అయిన, సర్వే=సమస్త మైన, విష్టికర్మాంతికాః=కూలి లేకుండా పనిచేయువారు, కూలి తీసికొని పనిచేయువారు, మయా=నాచేత, పూర్వమ్ = ముందుగానే, ప్రస్థాపితాః = పంపబడినారు. మమ = నాకు, యాత్రాపి = ప్రయాణము, రోచతే = ఇష్ట మగుచున్నది.

తా. మార్గమును శోధించేవారూ, రక్షించేవారూ అయిన వెట్టివాళ్ళనూ కూలివాళ్ళనూ నేను ముందుగనే పంపి ఉన్నాను. ఇవుడు నేను కూడ బయలుదేరవలె నని అనుకొనుచున్నాను. 20

మూ. ఏవముక్తా తు ధర్మాత్మా భరతో భ్రాతృవత్సలః,
సమీపస్థమువాచేదం సుమన్త్రం మన్త్రికోవిదమ్. 21

ప్ర. అ ధర్మాత్మా = ధర్మాత్ముడు, భ్రాతృవత్సలః=సోదరునిపై ప్రేమ కలవాడూ అయిన, భరతః = భరతుడు, ఏవమ్ = ఈ విధముగా, ఉక్త్వా తు= పలికి, సమీపస్థమ్=సమీపమునం దున్న, మన్త్రికోవిదమ్ = ఆలోచనలో నేర్పరి యైన, సుమన్త్రమ్ = సుమంత్రుని గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును. ఉవాచ = పలికెను.

తా. ధర్మాత్ముడు, సోదరునియందు ప్రేమ కలవాడు అయిన భరతుడు ఇట్లు పలికి, ప్రక్కనే ఉన్న, మంత్రినిపుణు డైన సుమంత్రునితో ఇట్లు పలికెను.

మూ. తూర్ణముత్థాయ గచ్ఛ త్వం సుమన్త్ర మమ శాసనాత్,
యాత్రామాజ్ఞాపయ క్షిప్రం బలం చైవ సమానయ. 22

ప్ర. అ. సుమన్త్ర=సుమంత్రా : మమ = నాయొక్క, శాసనాత్ = ఆజ్ఞ వలన, తూర్ణమ్=శీఘ్రముగా, ఉత్థాయ=లేచి, గచ్ఛ=వెళ్లుము. క్షిప్రమ్=శీఘ్ర ముగా, యాత్రామ్=ప్రయాణమును, ఆజ్ఞాపయ=ఆజ్ఞాపించుము. బలం చైవ= సైన్యమును కూడ, సమానయ=తీసికొని రమ్ము,

తా. సుమంత్రా : శీఘ్రముగా లేచి వెళ్ళి నా ఆజ్ఞగా చెప్పి, యాత్రను ఏర్పరుపుము. వెంటనే సైన్యమును కూడ తీసికొనిరమ్ము. 22

మూ. ఏవముక్తః సుమన్త్రస్తు భరతేన మహాత్మనా,
హృష్టస్తదాదిశత్సర్వం యథాసందిష్టమిష్టవత్. 23

ప్ర. అ. మహాత్మనా = మహాత్ముడైన, భరతేన=భరతునిచేత, ఏవమ్= ఇట్లు, ఉక్తః = పలకబడిన, సుమన్త్రః=సుమంత్రుడు, హృష్టః = సంతోషించిన వాడై, తత్ = దానిని, సర్వమ్=అంతనూ, యథాసందిష్టమ్ = ఆదేశించిన విధముగా, ఇష్టవత్=తన కిష్టమైనకార్యమును వలె, ఆదిశత్=ఆజ్ఞాపించెను.

తా. మహాత్ముడైన భరతుని మాటలు విని సుమంత్రుడు సంతోషించి, భరతుని ఆజ్ఞ ప్రకారము ఆ కార్యము నంతను, తన కిష్టమైన కార్యము చేయు నంతటి శ్రద్ధతో చేసెను. 23

మూ. తాః ప్రహృష్టాః ప్రకృతయో బలాధ్యక్షా బలస్య చ,
శ్రుత్వా యాత్రాం సమాజ్ఞప్తాం రాఘవస్య నివర్తనే. 24

ప్ర. అ. రాఘవస్య = రాముని యొక్క, నివర్తనే = మరల్చుటవిషయ మున, సమాజ్ఞప్తామ్ = ఆజ్ఞాపింపబడిన, బలస్య చ = సైన్యము యొక్క కూడ, యాత్రామ్ = యాత్రను గూర్చి, శ్రుత్వా = విని, తాః = ఆ, ప్రకృతయః = ప్రకృతులు, బలాధ్యక్షాః = సేనాధ్యక్షులూ, ప్రహృష్టాః=సంతోషించిరి.

తా. రాముని వెనుకకు తీసికొనివచ్చుటకై సైన్యమును కూడ తీసికొని వెళ్ళవలె నని ఆజ్ఞ ఇచ్చి నట్లు విని, ఆ ప్రకృతులూ, సైన్యాధ్యక్షులూ సంతో షించిరి. 24

మూ. తతో యోధాఙ్గనాః సర్వా భర్తౄన్ సర్వాన్ గృహేగృహే,
యాత్రాగమనమాజ్ఞాయ త్వరయన్తి స్మ హర్షితాః. 25

ప్ర. అ. తతః=అటుపిమ్మట, గృహే గృహే = ప్రతి ఇంటియందును, సర్వాః = సమస్తమైన, యోధాఙ్గనాః = యోధుల భార్యలు, యాత్రాగమనమ్= యాత్రకొరకై గమనమును, ఆజ్ఞాయ=తెలుసుకొని, హర్షితాః = సంతోషించిన వారై, సర్వాన్=సమస్తమైన, భర్తౄన్=భర్తలను, త్వరయన్తి స్మ=తొందర పెట్టిరి.

తా. పిమ్మట, యోధుల భార్య లందరును భరతుడు సంకల్పించిన యాత్రను గూర్చి విని, సంతోషించుచు, ప్రతి ఇంటియందును, తమ తమ భర్త లను తొందరపెట్టిరి. 25

మూ. తే హయైర్గోరథైః శీఘ్రైః స్యన్దనైశ్చ మహాజవైః,
సహ యోధైర్బలాధ్యక్షా బలం సర్వమచోదయన్. 26

ప్ర. అ. తే=ఆ, బలాధ్యక్షాః=సేనాధ్యక్షులు, హయైః=గుఱ్ఱములతోను, శీఘ్రైః=శీఘ్రముగా నడచు, గోరథైః=ఎడ్లబండులతోను, మహాజవైః=గొప్ప వేగము గల, స్యన్దనైశ్చ=రథములతోను, యోధైశ్చ సహ=యుద్ధభటులతోను, సర్వామ్=సమస్తమైన, బలమ్=సేనను, ఆచోదయన్=ప్రేరేపించిరి.

తా. ఆ సేనాధ్యక్షులు గుఱ్ఱములు, శీఘ్రముగా పోవు ఎడ్లబండ్లు, గొప్ప వేగము గల రథములు, యుద్ధభటులు ఉన్న సైన్యము నంతను ప్రేరేపించిరి (నడిపించిరి). 26

మూ. సజ్జం తు తద్బలం దృష్ట్వా భరతో గురుసన్నిధౌ,
రథం మే త్వరయస్వేతి సుమన్త్రం పార్శ్వతోఽబ్రవీత్.

ప్ర. అ. భరతః=భరతుడు, సజ్జమ్=సన్నద్ధమైన, తత్ బలమ్=ఆ సైన్యమును, దృష్ట్వా=చూచి, గురుసన్నిధౌ=వసిష్ఠుని సమీపమున, పార్శ్వతః=తన ప్రక్కన ఉన్న, సుమన్త్రమ్=సుమంత్రుని గూర్చి, మే=నాయొక్క, రథమ్=రథమును, త్వరయస్వ=తొందరచేయుము, ఇతి=అని, అబ్రవీత్=పలికెను.

తా. భరతుడు సన్నద్ధమైన ఆ సైన్యమును చూచి, గురువైన వసిష్ఠుని సమక్షమునందు, తన ప్రక్కన ఉన్న సుమంత్రునితో- "నా రథమును తొందరగా సిద్ధము చేయుము" అని ఆజ్ఞాపించెను. 27

మూ. భరతస్య తు తస్యాజ్ఞాం ప్రతిగృహ్య చ హర్షితః,
రథం గృహీత్వా ప్రయయౌ యుక్తం పరమవాజిభిః. 28

ప్ర. అ. తస్య భరతస్య=ఆ భరతునియొక్క, ఆజ్ఞామ్=ఆజ్ఞను, ప్రతిగృహ్య=స్వీకరించి, హర్షితః=సంతోషించినవాడై, పరమవాజిభిః=శ్రేష్ఠములైన అశ్వములతో, యుక్తమ్=కూర్చబడిన, రథమ్=రథమును, గృహీత్వా=గ్రహించి, ప్రయయౌ=వెళ్లెను.

తా. భరతుని ఆజ్ఞవిని సుమంత్రుడు సంతోషముతో ఉత్తమమైన గుఱ్ఱములు కట్టిన రథమును తీసికొనివచ్చెను. 28

మూ. స రాఘవః సత్యధృతిః ప్రతాపవాన్
బ్రువన్ సుయుక్తం దృఢసత్యవిక్రమః,
గురుం మహారణ్యగతం యశస్వినం
ప్రసాదయిష్యన్ భరతోఽబ్రవీత్తదా. 29

ప్ర. అ. తదా=అప్పుడు, రాఘవః=రఘువంశమునందు పుట్టినవాడూ, సత్యధృతిః=సత్య మైన స్థైర్యము కలవాడూ, దృఢసత్యవిక్రమః = దృఢము, సత్యము అయిన పరాక్రమము కలవాడూ, సుయుక్తమ్ = చాల యుక్తముగా, బ్రువన్=మాటలాడుచున్నవాడూ అయిన, భరతః=భరతుడు, మహారణ్యగతమ్ =గొప్ప అరణ్యమునందున్న, యశస్వినమ్=యశఃశాలి యైన, గురుమ్=అన్న గారిని, ప్రసాదయిష్యన్=అనుగ్రహింపచేసుకోగలవాడై, అబ్రవీత్=పలికెను.

తా. సత్య మైన చిత్తస్థైర్యము గలవాడూ, ప్రతాపవంతుడూ, దృఢము, సత్యము అయిన విక్రమము కలవాడూ, యుక్తముగా మాటలాడుచున్నవాడూ, రఘువంశసంజాతుడూ అయిన భరతుడు, మహారణ్యములో ఉన్న యశఃశాలి యైన అన్నగారిని అనుగ్రహింపచేసికొన నున్నవాడై, అపుడు ఇట్లు పలికెను. 29.

మూ. తూర్ణం సముత్థాయ సుమన్త్ర గచ్ఛ
బలస్య యోగాయ బలప్రధానాన్,
ఆనేతుమిచ్ఛామి హితం వనస్థం
ప్రసాద్య రామం జగతో హితాయ. 30

ప్ర. అ. సుమన్త్ర=ఓ సుమంత్రా : సముత్థాయ=లేచి, బలస్య=సైన్యము యొక్క, యోగాయ=సమకూర్చుటకొరకు, బలప్రధానాన్=సేనానాయకులను గూర్చి, తూర్ణమ్=శీఘ్రముగా, గచ్ఛ=వెళ్ళుము. వనస్థమ్=వనములో నున్న, తమ్=ఆ, రామమ్=రాముని, ప్రసాద్య = అనుగ్రహింపచేసుకొని, జగతః= జగత్తుయొక్క, హితాయ = హితముకొరకై, ఆనేతుమ్ = తీసికొనివచ్చుటకు, ఇచ్ఛామి హి=కోరుచున్నాను కదా ?

తా. సుమంత్రా : శీఘ్రముగా లేచి వెళ్ళి సైన్యమును సమకూర్చు డని

సైన్యాధిపతులకు చెప్పుము. వనములో ఉన్న రాముని అనుగ్రహింపచేసుకొని, జగత్తుకు హితము చేకూర్చుటకై తీసికొనిరావలె నని కోరుచున్నాను.

మూ. స సూతపుత్రో భరతేన సమ్యా
గాజ్ఞాపితః సంపరిపూర్ణకామః,
శశాస సర్వాన్ ప్రకృతిప్రధానాన్
బలస్య ముఖ్యాంశ్చ సుహృజ్జనం చ. 31

ప్ర. అ. భరతేన=భరతునిచేత, సమ్యక్=బాగుగా, ఆజ్ఞాపితః=అజ్ఞాపింపబడినవాడై, సంపరిపూర్ణకామః=తీరిన కోరిక గలవాడై, సః=ఆ, సూతపుత్రః=సుమంత్రుడు, సర్వాన్=సమస్తమైన, ప్రకృతిప్రధానాన్=ప్రకృతులలో ప్రధాన మైనవారినీ, బలస్య = సేనయొక్క, ముఖ్యాంశ్చ = ప్రధానులనూ, సుహృజ్జనం చ=మిత్రసముదాయమును, శశాస=శాసించెను.

తా. భరతు డీ విధముగా చక్కగ ఆజ్ఞాపించగా, సుమంత్రుడు తన కోరిక తీరుటచే సంతోషించుచు ప్రకృతులలో ప్రధాను లైనవారినీ, సేనాధిపతులనూ, మిత్రులను ఆజ్ఞాపించెను. 31

మూ. తతః సముత్థాయ కులే కులే తే
రాజన్యవైశ్యా వృషలాశ్చ విప్రాః,
అయూయుజన్నుష్ట్రఖరాన్రథాంశ్చ
నాగాన్ హయాంశ్చైవ కులప్రసూతాన్. 32

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ద్వ్యశీతితమః సర్గః.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, కులే కులే=ప్రతి ఇంటియందూ, తే=ఆ, రాజన్యవైశ్యాః=క్షత్రియులూ, వైశ్యులూ, వృషలాశ్చ=శూద్రులూ, విప్రాః = బ్రాహ్మణులూ, సముత్థాయ = లేచి, ఉష్ట్రఖరాన్ = ఒంటెలను, గాడిదలను, రథాంశ్చ=రథములను, కులప్రసూతాన్ = మంచిజాతులలోపుట్టిన, నాగాన్= ఏనుగులను, హయాంశ్చైవ= గుఱ్ఱములను, అయూయుజన్=ప్రయాణమునకై సిద్ధము చేసిరి.

తా. పిమ్మట ప్రతిగృహమునందును, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులూ, బ్రాహ్మణులూ, లేచి, ఒంటెలనూ, గాడిదలనూ, రథములనూ, ఉత్తమజాతులకు చెందిన గజములను, అశ్వములను సిద్ధము చేసిరి.

'బాలానందిని'ఆను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో ఎనుబదిరెండవ సర్గ సమాప్తము.

అథ త్రయశీతితమోఽధ్యాయః

[భరతుని వనగమనము. శృంగిబేరపురమున ఆ రాత్రి నివసించుట]

మూ. తతః సముత్థితః కాల్యమాస్థాయ స్యన్దనోత్తమమ్,
ప్రయయౌ భరతః శీఘ్రం రామదర్శనకాఙ్క్షయా. 1

ప్ర. అ. తతః=అటుపిమ్మట, భరతః = భరతుడు, కాల్యమ్=ప్రాతఃకాలమునందే, సముత్థితః=లేచినవాడై, స్యన్దనోత్తమమ్=శ్రేష్ఠమైన రథమును, ఆస్థాయ=అధిష్ఠించి, రామదర్శనకాఙ్క్షయా=రాముని చూడవలె ననుకోరికతో, శీఘ్రమ్=శీఘ్రముగా, ప్రయయౌ=వెళ్లెను.

తా. పిమ్మట భరతుడు ప్రాతఃకాలమునందే లేచి, శ్రేష్ఠమైన రథమునధిష్ఠించి, రాముని చూడవలె ననుకోరికతో శీఘ్రముగా వెళ్లెను. 1

మూ అగ్రతః ప్రయయుస్తస్య సర్వే మన్త్రిపురోధసః,
అధిరుహ్య హయైర్యుక్తాన్ రథాన్ సూర్యరథోపమాన్. 2

ప్ర. అ. సర్వే=సమస్తమైన, మన్త్రిపురోధసః=మంత్రులు పురోహితులు, హయైఃగుఱ్ఱములతో, యుక్తాన్=కూర్చబడిన, సూర్యరథోపమాన్=సూర్యునిరథముతో సమానమైన, రథాన్=రథములను, అధిరుహ్య = ఎక్కి, తస్య=అతనియొక్క, అగ్రతః=ఎదుట, ప్రయయుఃవెళ్ళిరి.

తా. మంత్రులు, పురోహితులు అందరూ, గుఱ్ఱములు కట్టిన, సూర్యరథసదృశము లైన రథము లెక్కి, భరతుని ముందు వెళ్ళిరి. 2

మూ. నవనాగసహస్రాణి కల్పితాని యథావిధి,
అన్వయుర్భరతం యాన్తమిక్ష్వాకుకులనన్దనమ్. 3

ప్ర. అ. యథావిధి=నియమానుసారముగా, కల్పితాని=ఏర్పరుపబడిన, నవనాగసహస్రాణి=తొమ్మిదివేల గజములు, యాన్తమ్=వెళ్లుచున్న, ఇక్ష్వాకుకుల

నందనమ్=ఇక్ష్వాకువంశమునకు ఆనందకరు డైన, భరతమ్=భరతుని. అన్వయుః =ఆనుసరించినవి.

తా. ఇక్ష్వాకువంశమునకు ఆనందకరు డైన భరతుడు ముందు వెళ్లుచుండగా అతని వెనుక నియమానుసారముగా కూర్చిన తొమ్మిదివేల ఏనుగులు ప్రయాణము చేసినవి. 3

మూ. షష్టి రథసహస్రాణి ధన్వినో వివిధాయుధాః,
అన్వయుర్భరతం యాన్తం రాజపుత్రం యశస్వినమ్. 4

ప్ర. ఆ. షష్టిః = అరువది, రథసహస్రాణి = రథసహస్రములు, వివిధాయుధాః=అనేకవిధము లైన ఆయుధములు గల, ధన్వినః=ధనుర్ధరులు, యాన్తమ్ =వెళ్లుచున్న, యశస్వినమ్=యశఃశాలి యైన, రాజపుత్రమ్=రాజకుమారు డైన, భరతమ్=భరతుని, అన్వయుః = అనుసరించి వెళ్ళిరి.

తా. యశఃశాలి, రాజపుత్రుడూ అయిన భరతుడు ముందు వెళ్లుచుండగా, అరువదివేల రథములు, అనేకవిధములైన ఆయుధములు ధరించిన ధనుర్ధరులూ, ఆతని వెనుక వెళ్ళిరి. 4

మూ. శతం సహస్రాణ్యశ్వానాం సమారూఢాని రాఘవమ్,
అన్వయుర్భరతం యాన్తం సత్యసన్ధం జితేన్ద్రియమ్. 5

ప్ర. అ. రాఘవమ్ = రఘువంశమునందు పుట్టినవాడూ, సత్యసన్ధమ్ = సత్యమైన ప్రతిజ్ఞ కలవాడూ, జితేన్ద్రియమ్=జయింపబడిన ఇంద్రియములు కలవాడూ అయిన, యాన్తమ్ = వెళ్లుచున్న, భరతమ్=భరతుని, సమారూఢాని= ఆశ్వికులచే అధిష్ఠింపబడిన, అశ్వానామ్ = అశ్వములయొక్క, శతమ్ = నూరు, సహస్రాణి=వేలు, అన్వయుః=అనుసరించి వెళ్ళినవి.

తా. సత్యసంధుడు, జితేంద్రియుడు అయిన ఆ భరతుడు వెళ్లుచున్నపుడు లక్షమంది అశ్వారూఢులు అనుసరించి వెళ్ళిరి. 5

మూ. కైకేయీ చ సుమిత్రా చ కౌసల్యా చ యశస్వినీ,
రామానయనసంహృష్టా యయుర్యానేన భాస్వతా. 6

ప్ర. అ. కైకేయీ చ=కైకేయి, సుమిత్రా చ=సుమిత్ర, యశస్వినీ=కీర్తి గల, కౌసల్యా చ=కౌసల్యా, రామానయన సంహృష్టాః=రాముని తీసికొనివచ్చుటనుగూర్చి సంతోషించినవారై, భాస్వతా=ప్రకాశించుచున్న, యానేన=వాహనముచేత, యయుఃవెళ్ళిరి.

తా. కైకేయి, సుమిత్ర, యశఃశాలిని యైన కౌసల్యా కూడ రాముడు తిరిగి వచ్చిన కదా అని ఆనందించుచు, ప్రకాశించుచున్న వాహనము నెక్కి వెళ్ళిరి. 6

మూ. ప్రయాతార్యాశ్చసంఘాతా రామం ద్రష్టుం సలక్ష్మణమ్,
తస్యైవ చ కథాశ్చిత్రాః కుర్వాణా హృష్టమానసాః. 7

ప్ర. అ. ఆర్యసంఘాతాశ్చ=పూజ్యులైన జనుల సముదాయములు కూడ, హృష్టమానసాః=సంతోషించిన మనస్సు కలవై, చిత్రాఃవిచిత్ర మైన, తస్యైవ=ఆ రామునియొక్కయే, కథాఃకథలను, కుర్వాణాఃచేయుచు, సలక్ష్మణమ్=లక్ష్మణునితో కూడిన, రామమ్=రాముని, ద్రష్టుమ్=చూచుటకు, ప్రయాతాఃవెళ్ళినవి.

తా. పూజ్యులైన జనులు గుంపులు గుంపులుగా కలిసి, రామునికి సంబంధించిన విచిత్ర మైన కథలు చెప్పుకొనుచు, రామలక్ష్మణులను చూచుటకై, సంతోషముతో వెళ్ళిరి. 7

మూ. మేఘశ్యామం మహాబాహుం స్థిరసత్త్వం దృఢవ్రతమ్,
కదా ద్రక్ష్యామహే రామం జగతఃశోకనాశనమ్. 8

ప్ర. అ. మేఘశ్యామమ్=మేఘము వలె శ్యామలవర్ణము కలవాడూ, మహాబాహుమ్=గొప్ప బాహువులు కలవాడూ, స్థిరసత్త్వమ్=స్థిర మైన బలము కలవాడూ, దృఢవ్రతమ్=దృఢ మైన నియమము కలవాడూ, జగతఃజగత్తుయొక్క, శోకనాశనమ్=శోకమును నశింపచేయువాడూ ఆయిన, రామమ్=రాముని, కదా=ఎప్పుడు, ద్రక్ష్యామహే=చూడగలమో !

తా. "మేఘశ్యాముడూ, మహాబాహువు, స్థిర మైన బలము దృఢ మైన నియమము కలవాడూ అయిన, జగత్తు శోకము నంతను నశింపచేయు రాముని ఎప్పుడు చూచెదమో కదా !" 8

మూ. దృష్ట ఏవ హి నః శోకమపనేష్యతి రాఘవః,
తమః సర్వస్య లోకస్య సముద్యన్నివ భాస్కరః. 9

ప్ర. అ. సముద్యన్=ఉదయించుచున్న, భాస్కరః=సూర్యుడు, సర్వస్య =సమస్త మైన, లోకస్య=లోకముయొక్క, తమః ఇవ = అంధకారమును వలె, రాఘవః = రాముడు, దృష్ట ఏవ=చూడబడగానే, నః=మనయొక్క, శోకమ్= శోకమును, అపనేష్యతి=తొలగించగలడు.

తా. ఉదయించిన సూర్యుడు సకలలోకము నందలి అంధకారమును తొలగించి నట్లు రాముడు మన కంటబడగానే మన శోకములన్నియు తొలగించును.

మూ. ఇత్యేవం కథయన్తస్తే సంప్రహృష్టాః కథాః శుభాః,
పరిష్వజానాశ్చాన్యోన్యం యయుర్నాగరికా జనాః. 10

ప్ర. అ. తే=ఆ, నాగరికాః జనాః=నగరమునందలి జనులు, ఇత్యేవమ్ = ఇట్లు, శుభాః = శుభకర మైన, కథాః=కథలను, కథయన్తః=చెప్పుకొనుచు, సంప్రహృష్టాః=సంతోషించినవారై, అన్యోన్యమ్=పరస్పరము, పరిష్వజానాశ్చ =కౌగలించుకొనుచు, యయుః = వెళ్ళిరి.

తా. పట్టణములోని జను లందరూ ఈ విధముగా మంచి మాటలు చెప్పుకొనుచు, సంతోషముతో ఒండొరులను కౌగలించుకొనుచు వెళ్ళిరి. 10

మూ. యే చ తత్రాపరే సర్వే సమ్మతా యే చ నైగమాః,
రామం ప్రతి యయుర్హృష్టాః సర్వాః ప్రకృతయస్తథా.

ప్ర. అ. తత్ర = అక్కడ, యే = ఏ, అపరే = ఇతరు లైన, సంమతాః = రాజప్రియు లున్నారో, యే = ఏ, నైగమాః=వర్తకుల సంఘములకు చెందిన వారు కలరో వారూ, తథా = మరియు, సర్వాః = సమస్త మైన, ప్రకృతయః= ప్రకృతులూ, హృష్టాః=సంతోషించినవారై, రామమ్=రాముని గూర్చి, యయుః = వెళ్ళిరి.

తా ఆ పట్టణములోని రాజకుటుంబమునకు దగ్గరగా ఉండేవారూ, వర్తకుల సంఘములకు చెందినవారూ, సమస్త మైన ప్రకృతులూ సంతోషించుచు రాముని చూచుటకై వెళ్ళిరి. 11

మూ. మణికారాశ్చ యే కేచిత్కుమ్భకారాశ్చ శోభనాః,
సూత్రకర్మకృతశ్చైవ యే చ శస్త్రోపజీవినః. 12

మాయూరకాః క్రాకచికా రోచకా వేధకాస్తథా,
దన్తకారాః సుధాకారా స్తథా గన్ధోపజీవినః. 13

సువర్ణకారాః ప్రఖ్యాతా స్తథా కమ్బళధావకాః,
స్నాపకోష్ణోదకా వైద్యా ధూపకాః శౌణ్డికాస్తథా. 14

రజకాస్తున్నవాయాశ్చ గ్రామమోషమహత్తరాః,
శైలూషాశ్చ సహ స్త్రీభిర్యయుః కైవర్తకాస్తదా. 15

ప్ర. ఆ. యే = ఏ, కేచిత్ = కొందరు, మణికారాః = రత్నములు సానబట్టువారూ, శోభనాః = మంచి, కుమ్భకారాశ్చ = కుంభములు చేయువారూ, యే = ఏ, శస్త్రోపజీవినః = ఆయుధములతో జీవించువారూ, సూత్రకర్మకృతశ్చైవ = దారము పని చేయువారూ, మాయూరకాః = నెమలిపింఛములతో అలంకరణము చేయువారూ, క్రాకచికాః = రంపము పనిచేయువారూ, రోచకాః = అలంకరణములు చేయువారూ. వేధకాః = రంధ్రములు చేయువారూ, తథా = మరియు, దన్తకరాః = దంతపు పని చేయువారూ, సుధాకారాః = వెల్లలు వేయువారూ, తథా = మరియు, గన్ధోపజీవినః = సుగంధవస్తువులను తయారుచేసి జీవించువారూ, ప్రఖ్యాతాః = ప్రసిద్ధమైన, సువర్ణకారాః = కంసాలులు, తథా = మరియు, కమ్బలధావకాః = కంబట్లు ఉతికేవారూ, స్నాపకోష్ణోదకాః = స్నానము చేయించేవారూ, వేడినీళ్లు ఇచ్చేవారూ, వైద్యాః = వైద్యులూ, శౌణ్డికాః = మద్యము తయారుచేయువారూ, ధూపకాః = సుగంధధూపము వేయువారు, రజకాః = చాకళ్లు, తున్నవాయాశ్చ = కుట్టుపనులు చేయువారూ, గ్రామమోషమహత్తరాః = గ్రామాలలోను, గొల్లపల్లెలలోను ఉండు పెద్దవారూ, స్త్రీభిః సహ = స్త్రీలతో కూడిన, శైలూషాః = నటులు, తథా = మరియు, కైవర్తకాః = చేపలు పట్టేవారూ, ఉన్నారో వారందరూ, యయుః = వెళ్ళిరి.

తా. భరతుని వెంట, రత్నములు సానపట్టువారు, అందమైన కుండలు తయారు చేయువారు, సాలెవారు, ఆయుధములతో జీవించువారు, నెమళ్ళ వాళ్ళు, రంపపు పని చేయువారూ, అలంకరణము చేయువారూ, రంధ్రములు

చేయువారూ, పింతపుపని చేయువారు, వెల్ల వేయువారు లేదా సున్నము పని చేయువారూ, సుగంధద్రవ్యములు చేసి జీవించేవారు, ప్రసిద్ధు లైన కంసాలులూ, కంబర్లు ఉతికేవారూ, స్నానాలు చేయించేవారూ, వేన్నీళ్లు అందించేవారూ, వైద్యులూ, సుగంధధూపములు వేయువారూ, మద్యము తయారుచేయువారూ, చాకర్లూ, కుట్టుపనివారూ, గ్రామాలకు గొల్లపల్లెలకు చెందిన పెద్దలూ, స్త్రీ సహితు లైన నటులు, చేపలు పట్టేవాళ్లూ వెళ్ళిరి. 12-15

మూ. సమాహితా వేదవిదో బ్రాహ్మణా వృత్తసంమతాః,
గోరథైర్భరతం యాన్తమనుజగ్ముః సహస్రశః. 16

ప్ర. ఉ. సమాహితాః = నిశ్చల మైన మనస్సు కలవారూ, వృత్త సంమతాః = మంచి నడవడికచేత పూజ్యులు అయిన, వేదవిదః = వేదవేత్త లైన, సహస్రశః = వేలకొలది, బ్రాహ్మణాః = బ్రాహ్మణులు, యాన్తమ్ = వెళ్లుచున్న, భరతమ్ = భరతుని, గోరథైః = ఎండ్ల బండ్లచేత, అనుజగ్ముః = అనుసరించి వెళ్ళిరి.

తా. నిశ్చల మైన మనస్సు కలవారూ, మంచి నడవడికచేత పూజ్యులూ, వేదవేత్తలూ అయిన వేలకొలది బ్రాహ్మణులు భరతుని వెనుక మెల్లగా ఎడ్ల బండ్లెక్కి వెళ్ళిరి. 16

మూ. సువేషాః శుద్ధవసనాస్తామ్రమృష్టానులేపనాః,
సర్వే తే వివిధైర్యానైః శనైర్భరతమన్వయుః. 17

ప్ర. అ. సువేషాః = మంచి వేషములు కలవారూ, శుద్ధవసనాః = మంచి వస్త్రములు కలవారూ, తామ్రమృష్టానులేపనాః = ఎఱ్ఱని శుద్ధ మైన మైపూతలు కలవారూ అయిన, తే సర్వే = వారందరు, వివిధైః = అనేకవిధము లైన, యానైః = వాహనములతో, భరతమ్ = భరతుని, అన్వయుః = అనుసరించి వెళ్ళిరి.

తా. వారందరు మంచి వేషములు పరిశుద్ధ మైన వస్త్రములు ధరించి ఎఱ్ఱగా ఉన్న మంచి సుగంధద్రవ్యముల అనులేపములను శరీరములకు పూసికొని, అనేకవిధము లైన వాహనము లెక్కి ఆ భరతుని మెల్లగా అనుసరించి వెళ్ళిరి. 17

మూ. ప్రహృష్టముదితా సేనా సాన్వయాత్కైకయీసుతమ్,
భ్రాతురానయనే యాన్తం భరతం భ్రాతృవత్సలమ్. 18

ప్ర. అ. ప్రహృష్టముదితా = ఎక్కువ సంతోషించి ఆనందించుచున్న, సా సేనా = ఆ సేన, భ్రాతుః = సోదరుని యొక్క, అనయనే = తీసికొని వచ్చుటకై, యాన్తమ్ = వెళ్లుచున్న, కైకయీసుతమ్ = కైకేయి కుమారు డైన, భ్రాతృవత్సలమ్ = సోదరునిపై ప్రేమ గల, భరతమ్ = భరతుని, అన్వయాత్ = అనుసరించి వెళ్ళెను.

తా. మిక్కిలి సంతోషించుచు ఆనందించుచున్న ఆ సేన సోదరునిపై ప్రేమతో అతనిని తిరిగి తీసికొనివచ్చుటకై వెళ్ళుచున్న, కైకేయీపుత్రు డైన భరతుని వెంట వెళ్ళెను. 18

మూ. తే గత్వా దూరమధ్వానం రథయానాశ్వకుఞ్జరైః,
సమాసేదుస్తతో గఙ్గాం శృఙ్గిబేరపురం ప్రతి, 19
యత్ర రామసఖో వీరో గుహో జ్ఞాతిగణైర్వృతః,
నివసత్యప్రమాదేన దేశం తం పరిపాలయన్. 20

ప్ర. అ. తే = వారు, రథయానాశ్వకుఞ్జరైః = రథములు, బండ్లు, గుఱ్ఱములు, ఏనుగులు వీటిపై, దూరమ్ = దూర మైన, అధ్వానమ్ = మార్గమును, గత్వా = ప్రయాణము చేసి, తతః = పిమ్మట, రామసఖః = రాముని మిత్రు డైన, వీరః = వీరు డైన, గుహః = గుహుడు, జ్ఞాతిగణైః = జ్ఞాతుల సముదాయములతో, వృతః = కూడినవా డై, తమ్ = ఆ, దేశమ్ = ప్రదేశమును, అప్రమాదేన = ఏమరిపాటు లేకుండగా, పరిపాలయన్ = పాలించుచు, యత్ర = ఎక్కడ, నివసతి = నివసించుచున్నాడో అట్టి, శృఙ్గిబేరపురం ప్రతి = శృంగిబేరపురము వైపున ఉన్న, గఙ్గామ్ = గంగను, సమాసేదుః = చేరిరి.

తా. వారంతరూ రథముల పైన, బండ్ల పైన, గుఱ్ఱముల పైన, గజముల పైన చాలదూరము ప్రయాణము చేసి వెళ్ళి, రాముని మిత్రుడూ, వీరుడూ అయిన గుహుడు తన బంధువులతో కలిసి ఆ ప్రాంతము నంతను ఏమరిపాటు లేకుండ పరిపాలించుచు నివసించుచున్న శృంగిబేరపురము దగ్గర గంగానదిని సమీపించిరి. 19, 20

మూ. ఉపేత్య తీరం గఙ్గాయాశ్చక్రవాకైరలఙ్కృతమ్,
వ్యవాతిష్ఠత సా సేనా భరతస్యానుయాయినీ. 21

ప్ర. అ. భరతస్య అనుయాయినీ = భరతుని వెనుకనే ప్రయాణము చేయుచున్న. సా సేనా = ఆ సేన, చక్రవాకైః = చక్రవాకపక్షులచేత, అలఙ్కృతమ్ = అలంకరించబడిన, గఙ్గాయాః = గంగయొక్క, తీరమ్ = తీరమును, ఉపేత్య = సమీపించి, వ్యవాతిష్ఠత = నిలచెను.

తా. భరతుని వెనుకనే ప్రయాణము చేయుచున్న ఆ సేన, చక్రవాక పక్షులతో అందముగా ఉన్న గంగాతీరమును చేరి అక్కడ నిలచెను. 21

మూ. నిరీక్ష్యానుగతాం సేనాం తాం చ గఙ్గాం శివోదకామ్,
భరతః సచివాన్ సర్వానబ్రవీద్వాక్యకోవిదః. 22

ప్ర. అ. అనుగతామ్ = అనుసరించి వచ్చిన, సేనామ్ = సేనను, శివోదకామ్ = మంగళప్రద మైన ఉదకముగల, తాం గఙ్గాం చ = ఆ గంగానదినీ, నిరీక్ష్య = చూచి, వాక్యకోవిదః = మాటలయందు నేర్పరి యైన, భరతః = భరతుడు, సర్వాన్ = సమస్త మైన, సచివాన్ = మంత్రులను గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. తన వెనుక వచ్చిన సేనను, ముందున్న ఆ పవిత్రోదక మైన గంగను చూచి, మాటలలో నేర్పరి యైన భరతుడు అమాత్యు లందరితో ఇట్లు పలికెను. 22

మూ. నివేశయత మే సైన్యమభిప్రాయేణ సర్వతః,
విశ్రాన్తాః ప్రతరిష్యామః శ్వ ఇదానీమిమాం నదీమ్. 23

ప్ర. అ. మే సైన్యమ్ = నా సైన్యమును, అభిప్రాయేణ = మీ అభిప్రాయము ననుసరించి. సర్వతః = అంతటను, నివేశయత = విడియునట్లు చేయండి. ఇదానీమ్ = ఇప్పుడు, విశ్రాన్తాః = విశ్రాంతి తీసికొన్నవార మై, నదీమ్ = నదిని, శ్వః = రేపు, ప్రతరిష్యామః = దాటెదము.

తా. మీ సౌకర్యమును అనుసరించి సైన్యమును ఆ యా స్థానములందు విడిదిచేయించండి. ఈనాడు విశ్రాంతి తీసికొని రేపు ఈ గంగానదిని దాటెదము.

మూ. దాతుం చ తావదిచ్ఛామి స్వర్గతస్య మహీపతేః,
ఔర్ధ్వదేహనిమిత్తార్థమవతీర్యోదకం నదీమ్. 24

ప్ర. అ. నదీమ్ = నదిని, అవతీర్య = దిగి, స్వర్గతస్య = స్వర్గస్థు డైన, మహీపతేః = రాజుయొక్క, ఔర్ధ్వదేహనిమిత్తార్థమ్ = పైలోకములో శరీరము కొరకు, ఉదకమ్ = ఉదకమును, దాతుమ్ చ = ఇచ్చుటకు కూడ, ఇచ్ఛామి తావత్ = కోరుచున్నాను.

తా. నేను ఈ గంగానదిలో దిగి, స్వర్గస్థు డైన నా తండ్రిగారికి పార లౌకిక శరీరమునందు సుఖము కలుగుటకై, జలతర్పణములు చేయవలె నని కూడ కోరుచున్నాను. 24

మూ. తస్యైవం బ్రువతోఽమాత్యాస్తథేత్యుక్త్వా సమాహితాః,
న్యవేశయంస్తాం చన్దేన స్వేన స్వేన పృథక్ పృథక్.

ప్ర. అ. తస్య = అతడు, ఏవమ్ = ఇట్లు, బ్రువతః = చెప్పుచుండగా, అమాత్యాః = మంత్రులు, తథేతి = అట్లే అని, ఉక్త్వా = పలికి, సమాహితాః = సావధానచిత్తు లై, తామ్ = ఆ సేనను, స్వేన స్వేన = తన తన, చన్దేన = ఇచ్ఛ చేత, పృథక్ పృథక్ = వేరువేరుగా, న్యవేశయన్ = నిలిపిరి.

తా. భరతుని మాటలు విన్న ఆ అమాత్యులు "అట్లే చేసెదము" అని పలికి తమ తమ ఇష్టము ప్రకారము ఆ సేనను వేరు వేరుగా అచ్చటచ్చట నిలిపిరి.

మూ. నివేశ్య గఙ్గామను తాం మహానదీం
చమూం విధానైః పరిబర్హశోభినీమ్,
ఉవాస రామస్య తదా మహాత్మనో
విచిన్తయానో భరతో నివర్తనమ్. 26

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
త్ర్యశీతితమః సర్గః.

ప్ర. అ. భరతః = భరతుడు, పరిబర్హశోభినీమ్ = వివిధము లైన ఉప కరణములతో ప్రకాశించుచున్న, చమూమ్ = సేనను, తామ్ = ఆ, మహానదీమ్ =

మహానది యైన, గఙ్గామ్ అను=గంగను అనుసరించి, విధానైః=తగు ఏర్పాట్లతో, నివేశ్య=విడిది చేయించి, తదా=అప్పుడు, మహాత్మనః=మహాత్ముడైన, రామస్య=రామునియొక్క, నివర్తనమ్=మరల్చుటను, విచిన్తయానః=ఆలోచించుచు, ఉవాస=నివసించెను.

తా. భరతుడు అనేకవిధములైన ఉపకరణములతో శోభించుచున్న ఆ సేనను ఆ గంగామహానది వెంబడి విడిది చేయించి, మహాత్ముడైన రాముని ఎట్లు వెనుకకు తీసుకొని రావలెనా అని ఆలోచించుచుండెను. 26

'బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
ఎనుబదిమూడవ సర్గ సమాప్తము.

అథ చతురశీతితమః సర్గః

[నిషాదరాజగు గుహుడు తన బంధువులను నదివద్ద కావలి యుండి యుద్ధసన్నద్ధులు కండని ఆజ్ఞాపించుట. స్వాగత సత్కార సామగ్రితో భరతుని కడకేగుట. అతిథ్యము స్వీకరింపుమని భరతుని కోరుట].

మూ. తతో నివిష్టాం ధ్వజినీం గఙ్గామన్వాశ్రితాం నదీమ్,
నిషాదరాజో దృష్ట్వైవ జ్ఞాతీన్ సంత్వరితోఽబ్రవీత్. 1

ప్ర. అ. తతః = అటుపిమ్మట, నిషాదరాజః = గుహుడు, గఙ్గాం నదీమ్ = గంగానదిని, అన్వాశ్రితామ్ = అనుసరించి ఆశ్రయించిన, నివిష్టామ్ = విడిదిచేసి ఉన్న, ధ్వజినీమ్ = సేనను, దృష్ట్వైవ = చూడగనే, సంత్వరితః = తొందర పడుచు, జ్ఞాతీన్ = బంధువులను గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. గంగానది పొడవున విడిసి యున్న ఆ సైన్యమును చూడగానే గుహుడు తొందరపడుచు తన బంధువులతో ఇట్లనెను. 1

మూ. మహతీయమితః సేనా సాగరాభా ప్రదృశ్యతే,
నాస్యాన్తమధిగచ్ఛామి మనసాపి విచిన్తయన్. 2

ప్ర. అ. ఇతః = ఇటు వైపు, సాగరాభా = సముద్రమువంటి, ఇయమ్ = ఈ, మహతీ = గొప్ప, సేనా = సేన, ప్రదృశ్యతే = చూడబడుచున్నది. మనసా = మనస్సుతో, విచిన్తయన్నపి = ఆలోచించినను, అస్యాః = ఈ సేనయొక్క అన్తమ్ = అంతమును, నాధిగచ్ఛామి = (నేను) పొందుటలేదు.

తా. ఇటు వైపు సముద్రము వలె విశాలమైన గొప్ప సేన, ఇదిగో, కనబడుచున్నది. ఇది ఎంత ఉన్నదో నా ఊహకు కూడా అందుట లేదు. 2

మూ. యథా తు ఖలు దుర్బుద్ధిర్భరతః స్వయమాగతః,
స ఏష హి మహాకాయః కోవిదారధ్వజో రథే. 3

ప్ర. అ. దుర్బుద్ధిః=దుర్బుద్ధి గల, భరతః = భరతుడు, స్వయమ్ = స్వయముగా, యథా తు ఆగతః ఖలు=వచ్చి నట్లున్నది కదా? సః = ప్రసిద్ధమైన, మహాకాయః=గొప్ప ఆకారము గల, కోవిదారధ్వజః = కోవిదారవృక్ష చిహ్నిత మైన ధ్వజము, ఏషః = ఇదిగో, రథే హి = రథముపై ఉన్నది కదా:

తా. పెద్ద ఆకారము గల కోవిదారవృక్షము రథముపై ఉన్న ధ్వజము మీద కనబడుచున్నది. దుర్బుద్ధి యైన భరతుడే స్వయముగా వచ్చినట్లు కనబడుచున్నది. 3

మూ. బన్ధయిష్యతి వా దాశానథ వాస్మాన్వధిష్యతి,
అథ దాశరథిం రామం పిత్రా రాజ్యాద్వివాసితమ్. 4
సంపన్నాం శ్రియమన్విచ్ఛంస్తస్య రాజ్ఞః సుదుర్లభామ్,
భరతః కైకయీపుత్రో హన్తుం సమధిగచ్ఛతి. 5

ప్ర. అ. కైకయీపుత్రః = కైకేయి కుమారు డైన, భరతః = భరతుడు, దాశాన్=పల్లెవాళ్ళను. బన్ధయిష్యత్=బంధింపచేయునా? అథవా=లేక, అస్మాన్ = మనలను, వధిష్యతి=చంపునా? అథ=లేక, తస్య రాజ్ఞః=ఆ రాజుయొక్క, సంపన్నామ్=సమృద్ధ మైన, సుదుర్లభామ్=చాల దుర్లభమైన, శ్రియమ్=రాజ్య లక్ష్మిని, అన్విచ్ఛన్=కోరుచు, పిత్రా = =తండ్రిచేత, రాజ్యాత్ = రాజ్యము నుండి, వివాసితమ్= వెడలగొట్టబడిన, దాశరథిమ్=దశరథకుమారు డైన, రామమ్=రాముని, హన్తుమ్ = చంపుటకు, సమధిగచ్ఛతి=వచ్చుచున్నాడా:

తా. కైకేయీకుమారు డైన ఈ భరతుడు ఇక్కడ ఉన్న వల్లె వారి నందరిని బంధించుటకై వచ్చినాడా: లేదా మనలను చంపుటకై వచ్చినాడా: లేదా చాల దుర్లభ మైన దశరథుని సుసమృద్ధ మైన రాజ్యలక్ష్మిని వశము చేసుకొన వలె ననుఉద్దేశ్యముతో తండ్రిచే అరణ్యావాసమునకు పంపబడిన రాముని చంపుటకై వచ్చుచున్నాడా: 4, 5

మూ. భర్తా చైవ సఖా చైవ రామో దాశరథిర్మమ,
తస్యార్థకామాః సన్నద్ధా గఙ్గానూపే ప్రతిష్ఠత. 6

ప్ర. అ. దాశరథిః=దశరథకుమారుడైన, రామః = రాముడు, మమ= నాయొక్క, భర్తా చైవ=ప్రభువు. సఖా చైవ=మిత్రుడూ కూడ. తస్య=ఆ రామునియొక్క, ఆర్థకామాః == ప్రయోజనమునందు కోరిక గలవా రై, గఙ్గా నూపే=గంగానదీసమీపమునందు, ప్రతిష్ఠత = ఉండుడు.

తా. దశరథకుమారు డైన రాముడు నాకు ప్రభువు మాత్రమే కాదు, నా మిత్రుడు కూడ. అందుచేత అతని ప్రయోజనమును కాపాడుటకై సన్నద్ధు లై గంగాతీరప్రాంతమునందు నిలచి ఉండుడు. 6

మూ. తిష్ఠన్తు సర్వే దాశాశ్చ గఙ్గామన్వాశ్రితా నదీమ్,
బలయుక్తా నదీరక్షా మాంసమూలఫలాశనాః. 7

ప్ర. అ. మాంసమూలఫలాశనాః=మాంసమును, మూలములను, ఫలము లను తినుచు, నదీరక్షాః = నదిని రక్షించు, సర్వే=సమస్త మైన, దాశాశ్చ= పల్లెవారు కూడ, బలయుక్తాః=తమ సైన్యముతో కూడినవా రై, గఙ్గాం నదీమ్ = గంగానదిని, అన్వాశ్రితాః=అనుసరించి స్థానము నేర్పరచుకొన్నవా రై, తిష్ఠన్తు = ఉందురు గాక.

తా. మాంసమును, దుంపలను ఫలములను తినుచు నదిని రక్షించుచుండు పల్లె వా రందరు తమ సైన్యముతో, గంగానది వెంబడినే నిలచి ఉండవలెను.

మూ. నావాం శతానాం పఞ్చానాం కైవర్తానాం శతం శతమ్,
సన్నద్ధానాం తథా యూనాం తిష్ఠన్త్వితి అభ్యచోదయత్. 8

ప్ర. అ. పఞ్చానామ్=ఐదు, శతానామ్ = శతముల, నావామ్ = నావలయొక్క. సన్నద్ధానామ్ = సిద్ధముగా ఉన్న, తథా=మరియు, యూనామ్ =యువకు లైన, కైవర్తానామ్ = మత్స్యగ్రాహుల, శతం శతమ్=నూరుచొప్పున, తిష్ఠన్తు = నిలచి ఉండెదరు గాక, ఇతి = ఆని, అభ్యచోదయత్ = ప్రేరేపించెను.

తా. ఐదువందల నావలలో ఒక్కొక్కదానిపై నూరుగురు చొప్పున

యువకులైన క్షత్రియులు కవచాదులు ధరించి సిద్ధముగా ఉండవలెను అని ప్రేరేపించెను. 8

మూ. యదాఽదుష్టస్తు భరతో రామస్యేహ భవిష్యతి,
సేయం స్వస్తిమతీ సేనా గఙ్గామద్య తరిష్యతి. 9

ప్ర. అ. భరతః = భరతుడు, ఇహ = ఇచ్చట (ఇప్పుడు), రామస్య = రాముని విషయమునందు, అదుష్టః = దుష్టుడు కానివాడుగా, యదా తు = ఎప్పుడు భవిష్యతి = అగునో అప్పుడు, సా ఇయమ్ = అట్టి ఈ, సేనా = సేన, అద్య = ఇప్పుడు, స్వస్తిమతీ = క్షేమము కలదై, గఙ్గామ్ = గంగను, తరిష్యతి = దాటగలదు.

తా. భరతునకు రాముని విషయమున దుష్టబుద్ధి లేదని తెలిసిన పిమ్మటనే ఈ సేన సుఖముగా గంగానదిని దాటగలదు. 9

మూ. ఇత్యుక్త్వోపాయనం గృహ్యా మత్స్యమాంసమధూని చ
అభిచక్రామ భరతం నిషాదాధిపతిర్గుహః. 10

ప్ర. అ. గుహః = గుహుడు, ఇతి = ఇట్లు, ఉక్త్వా = పలికి, మత్స్యమాంస మధూని = మత్స్యములను మాంసమును తేనెను, ఉపాయనమ్ = ఉపాయనమునుగా గృహ్యా = గ్రహించి, భరతమ్ = భరతుని, అభిచక్రామ = సమీపించెను.

తా. గుహుడు ఈ విధముగా పలికి, మత్స్యములను, మాంసమును, తేనెను భరతునకు ఉపాయనముగా తీసికొని వెళ్ళెను.

మూ. తమాయాన్తం తు సంప్రేక్ష్య సూతపుత్రః ప్రతాపవాన్,
భరతాయాచచక్షేఽథ వినయజ్ఞో వినీతవత్. 11

ప్ర. అ. అథ = అటు పిమ్మట, ప్రతాపవాన్ = ప్రతాపవంతుడు, వినయజ్ఞః = వినయమును ఎఱిగినవాడు అయిన, సూతపుత్రః = సుమంత్రుడు, ఆయాన్తమ్ = వచ్చుచున్న, తమ్ = అతనిని, సంప్రేక్ష్య = చూచి, వినీతవత్ = వినీతుడై, భరతాయ = భరతునకు, ఆచచక్షే = చెప్పెను.

తా. ప్రతాపవంతుడు వినయముగా ఎట్లు ప్రవర్తించవలెనో తెలిసిన

వాడూ అయిన సుమంత్రుడు వచ్చుచున్న గుహుని చూచి వినయపూర్వకముగా భరతునకు చెప్పెను. 11

మూ. ఏష జ్ఞాతిసహస్రేణ స్థపతిః పరివారితః,
కుశలో దణ్డకారణ్యే వృద్ధో భ్రాతుశ్చ తే సఖా. 12

ప్ర. అ. జ్ఞాతిసహస్రేణ=వేయిమంది జ్ఞాతులచేత, పరివారితః = చుట్టు వారు కొనబడిన, ఏషః=ఈ, స్థపతిః=ప్రభు వైన గుహుడు, దణ్డకారణ్యే=దండ కారణ్యమునందు, కుశలః=నేర్పుకలవాడు. వృద్ధః=పెద్దవాడు. తే=నీయొక్క, భ్రాతుః=సోదరునకు, సఖా చ=మిత్రుడు కూడా.

తా వేయిమంది బంధువులతో కలిసి వచ్చిన ఈ గుహుడు దండకారణ్యముతో చాల పరిచయము కలవాడు; వయస్సు కలవాడు; నీ సోదరు డైన రామునకు మిత్రుడు కూడ 12

మూ. తస్మాత్ పశ్యతు కాకుత్స్థ త్వాం నిషాదాధిపో గుహః.
అసంశయం విజానీతే యత్ర తౌ రామలక్ష్మణౌ. 13

ప్ర. అ. కాకుత్స్థ = ఓ భరతా ! తస్మాత్ = ఆ కారణమువలన, నిషాదాధిపః = నిషాదప్రభు వైన, గుహః = గుహుడు, త్వామ్ = నిన్ను, పశ్యతు= చూచుగాక. తౌ=ఆ, రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు,యత్ర=ఎక్కడ ఉన్నారో, అసంశయమ్ = నిశ్చయముగా, విజానీతే = ఎరుగును.

తా. భరతా ! ఆ కారణముచేత, నిషాదాధిపు డైన ఈ గుహునకు దర్శన మిమ్ము. రామలక్ష్మణు లెక్కడ ఉన్నారో ఇతనికి తప్పక తెలిసి ఉండును. 13

మూ. ఏతత్తు వచనం శ్రుత్వా సుమన్త్రాద్భరతః శుభమ్,
ఉవాచ వచనం శీఘ్రం గుహః పశ్యతు మామితి. 14

ప్ర. అ. భరతః = భరతుడు, సుమన్త్రాత్ = సుమంత్రునినుండి, ఏతత్= ఈ, శుభమ్ = మంచి, వచనమ్ = వచనమును, శ్రుత్వా = విని, గుహః = గుహుడు, శీఘ్రమ్ = శీఘ్రముగా, మామ్ = నన్ను, పశ్యతు = చూచుగాక, ఇతి = అని, వచనమ్ = వచనమును, ఉవాచ = పలికెను.

తా. భరతుడు శుభకరము లైన సుమంత్రుని మాటలు విని "వెంటనే గుహుని నావద్దకు తీసికొని రండి" అని పలికెను. 14

మూ. లబ్ధ్వాభ్యనుజ్ఞాం సంహృష్టో జ్ఞాతిభిః పరివారితః,
ఆగమ్య భరతం ప్రహ్వో గుహో వచనమబ్రవీత్. 15

ప్ర. అ. గుహః = గుహుడు, అభ్యనుజ్ఞామ్ = అనుజ్ఞను, లబ్ధ్వా = పొంది, సంహృష్టః = సంతోషించినవా డై, జ్ఞాతిభిః = జ్ఞాతులచేత, పరివారితః = చుట్టు వారు కొనబడినవా డై, ఆగమ్య = సమీపించి, ప్రహ్వః = వినీతు డై, భరతమ్ = భరతుని గూర్చి, వచనమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. గుహుడు భరతుని అనుజ్ఞ లభించుటచే సంతోషించుచు, తన జ్ఞాతి వర్గముతో భరతుని సమీపించి సవినయముగా ఇట్లు పలికెను. 15

మూ. నిష్కుటశ్చైవ దేశోఽయం వఞ్చితాశ్చాపి తే వయమ్,
నివేదయామస్తే సర్వే స్వకే దాసకులే వస. 16

ప్ర. అ. అయమ్ = ఈ, దేశః = ప్రదేశము, తే = నీకు, నిష్కుటః = ఇంటి వెనుక ఉన్న ఉద్యానము వంటిది. వయమ్ = మేము, వఞ్చితాశ్చాపి = లొంగి ఉన్న వారము. తే = అట్టి, సర్వే = మేమందరము, నివేదయామః = తెలుపుచున్నాము. దాసకులే = దాసుని గృహమునందు, వస = నివసించుము.

తా. ఈ ప్రదేశము నీ గృహోద్యానమువంటిది. మేము నీకు లొంగి యుండే మనుష్యులము. ఇది నీ దాసుని గృహము. దీనిలో నీ ఇచ్ఛానుసారము నివసింపు మని మే మందరము కోరుచున్నాము. 16

మూ. అస్తి మూలం ఫలం చైవ నిషాదైః సముదాహృతమ్.
ఆర్ద్రం చ మాంసం శుష్కం చ వన్యం చోచ్చావచం మహత్.

ప్ర. అ. నిషాదైః = బోయవారిచేత, సముదాహృతమ్ = తీసికొనిరాబడిన, మూలమ్ = మూలము, ఫలం చైవ = ఫలము, వన్యమ్ = వనసంబంధ మైన, ఆర్ద్రమ్ = పచ్చిదీ, శుష్కం చ = ఎండుదీ, ఉచ్చావచమ్ = అనేకవిధము లైన, మహత్ = గొప్ప, మాంసం చ = మాంసమూ, అస్తి = ఉన్నది.

తా. ఇక్కడ దుంపలు, ఫలములు, బోయవారు తీసికొనివచ్చిన అనేక విధము లైన చాల అధిక మైన పచ్చిమాంసము, ఎండు మాంసము ఉన్నవి. 17

మూ. ఆశంసే స్వాశితా సేనా వత్స్యతీమాం విభావరీమ్,
అర్చితో వివిధైః కామైః శ్వః ససైన్యో గమిష్యసి. 18

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
చతురశీతితమః సర్గః.

ప్ర. అ. సేనా = సేన, స్వాశితా = బాగుగా భుజించినదై, ఇమామ్ = ఈ, విభావరీమ్ = రాత్రి, వత్స్యతి = నివసించగలదు అని, ఆశంసే = కోరుచున్నాను. వివిధైః = అనేకవిధము లైన, కామైః = కోరదగిన పదార్థములతో, అర్చితః = పూజింపబడినవాడవై, శ్వః = రేపు, ససైన్యః = సైన్యముతో కూడినవాడవై, గమిష్యసి = వెళ్ళగలవు.

తా. నీ సైన్యము సుఖముగా భుజించి ఈ రాత్రి ఇక్కడనే నివసించు నని అనుకొనుచున్నాను. వివిధపదార్థములను సమర్పించి మేము చేయు సపర్యలను అందుకొని నీవు సేనాసమేతుడ వై రేపు వెళ్ళవచ్చును. 18

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో ఎనుబదినాల్గవ సర్గ సమాప్తము.

అథ షష్ఠ్యాశీతితమః సర్గః

[గుహభరత సంవాదము. భరతుని శోకము.]

మూ. ఏవముక్తస్తు భరతో నిషాదాధిపతిం గుహమ్,
ప్రత్యువాచ మహాప్రాజ్ఞో వాక్యం హేత్వర్థసంహితమ్. 1

ప్ర. అ. ఏవమ్ = ఇట్లు, ఉక్తః = పలకబడిన, మహాప్రాజ్ఞః = గొప్ప బుద్ధి గల, భరతః = భరతుడు, నిషాదాధిపతిమ్ = బోయల ప్రభు వైన, గుహమ్ = గుహుని గూర్చి, హేత్వర్థసంహితమ్ = యుక్తులతోను మంచి అర్థముతోను కూడిన, వాక్యమ్ = వాక్యమును, ప్రత్యువాచ = తిరిగి పలికెను.

తా. మహాబుద్ధిశాలి యైన భరతుడు ఆ మాటలు విని, నిషాదాధిపతి యైన గుహునితో యుక్తియుక్తము, మంచి అర్థము కలదీ అయిన వాక్యము పలికెను. 1

మూ. ఊర్జితః ఖలు తే కామః కృతో మమ గురోః సఖే,
యో మే త్వమీదృశీం సేనామేకోఽభ్యర్చితుమిచ్ఛసి. 2

ప్ర. అ. మమ = నాయొక్క, గురోః = అన్నగారియొక్క, సఖే = మిత్రుడా, యః = ఏ, త్వమ్ = నీవు, ఏకః = ఒక్కడవే, ఈదృశీమ్ = ఇట్టి, సేనామ్ = సేనను, అభ్యర్చితుమ్ = పూజించుటకు, ఇచ్ఛసి = కోరుచున్నావో, తే = అట్టి నీయొక్క, కృతః = చేయబడిన, కామః = కోరిక, ఊర్జితః ఖలు = చాల గొప్పది కదా!

తా. మా అన్నగారి మిత్రుడ వైన ఓ గుహుడా! ఇంత సేనకు నీవొక్కడవే ఆతిథ్యమియ వలె నని కోరుచున్నావు; నీ అభిలాష ఎంత గొప్పది! 2

మూ. ఇత్యుక్త్వా తు మహాతేజా గుహం వచనముత్తమమ్,
అబ్రవీద్భరతః శ్రీమాన్ నిషాదాధిపతిం పునః. 3

ప్ర. అ. మహాతేజాః = గొప్ప తేజస్సు గల, శ్రీమాన్ = శ్రీమంతు డైన, భరతః = భరతుడు, గుహమ్ = గుహుని గూర్చి, ఉత్తమమ్ = ఉత్తమ మైన, వచనమ్ = వచనమును, ఉక్త్వా తు = పలికి, పునః = తిరిగి, నిషాదాధిపతిమ్ = ఆ నిషాద రాజును గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. మహాతేజఃశాలి, శ్రీమంతుడూ అయిన భరతుడు గుహునితో ఇట్లు పలికి, మరల ఆతనితో ఇట్లనెను. ३

మూ. కతరేణ గమిష్యామి భరద్వాజాశ్రమం గుహ,
గహనోఽయం బృశం దేశో గఙ్గానూపో దురత్యయః. 4

ప్ర. అ. గుహ = ఓ గుహుడా ! కతరేణ = ఏ మార్గముచేత, భరద్వాజాశ్రమమ్ = భరద్వాజుని ఆశ్రమమును గూర్చి, గమిష్యామి = వెళ్ళగలను? గంగానూపః = గంగాజలమయ మైన, అయమ్ = ఈ, దేశః = ప్రదేశము, బృశమ్ = మిక్కిలి, గహనః = ప్రవేశింప శక్యము కానిది. దురత్యయః = దాట శక్యము కానిది.

తా. ఓ గుహుడా ! జలముతో నిండిన ఈ గంగాతీరప్రాంతము ప్రవేశింప శక్యము కానిది; దాటుటకు కష్ట మైనది. నేను ఏ మార్గమున భరద్వాజాశ్రమమునకు వెళ్ళవలెనో చెప్పుము. 4

మూ. తస్య తద్వచనం శ్రుత్వా రాజపుత్రస్య ధీమతః,
అబ్రవీత్ప్రాఞ్జలిర్వాక్యం గుహో గహనగోచరః. ५

ప్ర. అ. ధీమతః = బుద్ధిమంతు డైన, తస్య = ఆ, రాజపుత్రస్య = రాజకుమారునియొక్క, తత్ వచనమ్ = ఆ మాటను, శ్రుత్వా = విని, గహనగోచరః = అరణ్యములో సంచరించు, గుహః = గుహుడు, ప్రాఞ్జలిః = కట్టబడిన దోసిలి కలవాడై, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా ధీమంతు డైన ఆ భరతుని మాటలు విని, అరణ్యసంచారి యైన ఆ గుహుడు, చేతులు జోడించి ఇట్లు పలికెను. ५

మూ. దాశాస్త్వానుగమిష్యన్తి ధన్వినః సుసమాహితాః,
అహం త్వానుగమిష్యామి రాజపుత్ర మహాయశః. 6

ప్ర. అ. మహాయశః = గొప్ప కీర్తి గల, రాజపుత్ర = రాజకుమారా ! ధన్వినః = ధనుర్ధరు లైన, దాశాః = పల్లెవారు, సుసమాహితాః = బాగుగా సావధాన మనస్కు లై, త్వా = నిన్ను, అనుగమిష్యన్తి = అనుసరించగలరు. అహమ్ = నేను కూడ, త్వా = నిన్ను, అనుగమిష్యామి = అనుసరించి వెళ్ళెదను.

తా. కీర్తిమంతుడ వైన రాజకుమారా ! ఈ దాశులు, ధనుర్ధారు లై, జాగరూకులై నీ వెనుక వచ్చెదరు. నేను కూడ వచ్చెదను. 6

మూ. కచ్చిన్న దుష్టో వ్రజసి రామస్యాక్లిష్టకర్మణః,
ఇయం తే మహతీ సేనా శఙ్కాం జనయతీవ మే. 7

ప్ర. అ. అక్లిష్టకర్మణః = శ్రమ లేకుండ పనులు చేయు, రామస్య = రాముని విషయమునందు, దుష్టః = చెడ్డవాడ వై, న వ్రజసి కచ్చిత్ = నీవు వెళ్లుట లేదు కదా. మహతీ = గొప్ప దైన, తే = నీయొక్క, ఇయం సేనా = ఈ సేన, మే = నాకు, శఙ్కామ్ = శంకను, జనయతీవ = పుట్టించుచున్న ట్లున్నది.

తా. నీవు, శ్రమపడకుండ పనులు చేయ గల రామునికి కీడు తలపెట్టి అచటికి వెళ్లటలేదు కదా ! నీ విశాలసైన్యమును చూడగా నాకు శంక కలుగు చున్నది. 7

మూ. తమేవమభిభాషన్తమాకాశ ఇవ నిర్మలః,
భరతః శ్లక్ష్ణయా వాచా గుహం వచనమబ్రవీత్. 8

ప్ర. అ. ఆకాశః ఇవ = ఆకాశము వలె, నిర్మలః = నిర్మలు డైన, భరతః = భరతుడు, ఏవమ్ = ఇట్లు, అభిభాషన్తమ్ = మాటలాడుచున్న, తం గుహమ్ = ఆ గుహుని గూర్చి, శ్లక్ష్ణయా = మృదు వైన, వాచా = మాటతో, వచనమ్ = వచనమును, అబ్రవీత్ = పలికెను.

తా. ఆకాశము వలె నిర్మలు డైన భరతుడు ఈ విధముగా మాటలాడు చున్న గుహునితో మృదువుగా ఇట్లనెను. 8

మూ. మా భూత్స కాలో యత్కష్టం నమాం శఙ్కితుమర్హసి,
రాఘవః స హి మే భ్రాతా జ్యేష్ఠః పితృసమో మతః. 9

ప్ర. అ. యత్ = ఏ కాలమునందు, కష్టమ్ = కష్టము కలుగునో, సః కాలః = అట్టి కాలము, మా భూత్ = కలగకుండుగాక. మామ్ = నన్ను, శఙ్కతుమ్ = శంకించుటకు, నార్హసి = తగవు. మే = నాయొక్క. జ్యేష్ఠః = పెద్ద భ్రాతా = సోదరు డైన, సః రాఘవః = ఆ రాముడు, పితృసమః = తండ్రితో సమానుడుగా, మతః హి = అంగీకరింపబడినవాడు కదా!

తా. రాముని విషయమున అపచారము తలపెట్టు దుష్టాలము ఎన్నడును రాకుండుగాక. నా జ్యేష్ఠసోదరు డైన ఆ రాముడు నాకు తండ్రి వంటివాడుకదా!

మూ. తం నివర్తయితుం యామి కాకుత్స్థం వనవాసినమ్,
బుద్ధిరన్యా న తే కార్యా గుహ సత్యం బ్రవీమి తే. 10

ప్ర. అ. వనవాసినమ్ = వనములో నివసించుచున్న, తమ్ = ఆ, కాకుత్స్థమ్ = రాముని, నివర్తయితుమ్ = వెనుకకు మరల్చుట కై, యామి = వెళ్లుచున్నాను. గుహ = ఓ గుహుడా! తే = నీకు (నీచేత), అన్యా = మరి యొక, బుద్ధిః = బుద్ధి, న కార్యా = చేయదగినది కాదు. తే = నీకు, సత్యమ్ = సత్యమును, బ్రవీమి = చెప్పుచున్నాను.

తా. వనములో నివసించుచున్న ఆ రాముని వెనుకకు తీసికొనివచ్చుటకై వెళ్లుచున్నాను. ఓ గుహుడా! నీవు మరొకవిధముగా తలవకుము, సత్యము చెప్పుచున్నాను. 10

మూ. స తు సంహృష్టవదనః శ్రుత్వా భరతభాషితమ్,
పునరేవాబ్రవీద్వాక్యం భరతం ప్రతి హర్షితః. 11

ప్ర. అ. భరతభాషితమ్ = భరతుని మాటను, శ్రుత్వా = విని, సంహృష్టవదనః = వికసించిన ముఖముగల, సః తు = ఆ గుహు డైతే, హర్షితః = సంతోషించినవా డై, భరతం ప్రతి = భరతుని గూర్చి, పునరేవ = మరల, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. ఆ గుహుడు భరతుని మాటలు విని, సంతోషించి, వికసించిన ముఖముతో, మరల అతనితో ఇట్లు పలికెను. 11

మూ. ధన్యస్త్వం న త్వయా తుల్యం పశ్యామి జగతీతలే,
అయత్నాదాగతం రాజ్యం యస్త్వం త్యక్తుమిహేచ్ఛసి.

ప్ర. అ. యః త్వమ్ = ఏ నీవు, ఇహ = ఇప్పుడు, అయత్నాత్ = అప్రయత్నముగా, ఆగతమ్ = లభించిన, రాజ్యమ్ = రాజ్యమును, త్యక్తుమ్ = విడచుటకు, ఇచ్ఛసి = కోరుచున్నావో, త్వమ్ = అట్టి నీవు, ధన్యః = ధన్యుడవు. త్వయా = నీతో, తుల్యమ్ = సమాన మైనవానిని, జగతీతలే = ఈ భూలోకము నందు, న పశ్యామి = (నేను) చూచుటలేదు.

తా. అప్రయత్నముగా లభించిన రాజ్యమును కూడ విడచివేయ వలె నని కోరుచున్నావు; నా కీ లోకములో నీవంటివాడు ఎవ్వడును కనబడుటలేదు. 12

మూ. శాశ్వతీ ఖలు తే కీర్తిర్లోకాననుచరిష్యతి,
యస్త్వం కృచ్ఛ్రగతం రామం ప్రత్యానయితుమిచ్ఛసి. 13

ప్ర. అ. యః త్వమ్ = ఏ నీవు, కృచ్ఛ్రగతమ్ = కష్టాలలో ఉన్న, రామమ్ = రాముని, ప్రత్యానయితుమ్ = తిరిగి తీసికొనివచ్చుటకై, ఇచ్ఛసి = కోరుచున్నావో, తే = అట్టి నీయొక్క, శాశ్వతీ = శాశ్వత మైన, కీర్తిః = కీర్తి, లోకాన్ = లోకములను (లందు), అనుచరిష్యతి = సంచరించగలదు.

తా. కష్టాలలో ఉన్న రాముని తిరిగి వెనుకకు తీసికొని రావలె ననికోరుచున్న నీ కీర్తి శాశ్వతముగా లోకములలో వ్యాపించగలదు. 13

మూ. ఏవం సంభాషమాణస్య గుహస్య భరతం తదా,
బభౌ నష్టప్రభః సూర్యో రజనీ చాభ్యవర్తత. 14

ప్ర. అ. తదా = అపుడు, గుహస్య = గుహుడు, ఏవం = ఇట్లు, భరతం = భరతుని గూర్చి, సంభాషమాణస్య = మాటలాడుచుండగా, సూర్యః = సూర్యుడు, నష్టప్రభః = తగ్గిన కాంతి కలవాడై, బభౌ = ప్రకాశించెను. రజనీ చ = రాత్రి కూడ, అభ్యవర్తత = వచ్చెను.

తా. గుహుడు ఈ విధముగ భరతునితో మాటలాడుచుండగా, సూర్యుని కాంతి తగ్గెను. ఇంతలో రాత్రి కూడ వచ్చెను. 14

మూ. సంనివేశ్య న తాం సేనాం గుహేన పరితోషితః,
శత్రుఘ్నేన సహ శ్రీమాన్ శయనం సముపాగమత్. 15

ప్ర. అ. శ్రీమాన్=శ్రీమంతు డైన, సః=ఆతడు, తాం సేనాం=ఆ సేనను, సన్నివేశ్య=విడియచేసి, గుహేన=గుహునిచేత, పరితోషితః=సంతోషింపచేయ బడినవాడై, శత్రుఘ్నేన సహ=శత్రుఘ్నునితో కూడ, శయనం=శయనమును, సముపాగమత్=పొందెను.

తా. శ్రీమంతు డైన ఆ భరతుడు సేనను తగు విధముగా విడియచేసి, గుహుని సేవలకు సంతోషించుచు, శయనించెను. శత్రుఘ్నుడు కూడ శయనించెను. 15

మూ. రామచిన్తామయః శోకో భరతస్య మహాత్మనః,
ఉపస్థితో హ్యనర్హస్య ధర్మాపేక్షస్య తాదృశః. 16

ప్ర. అ. మహాత్మనః=మహాత్ముడు, ధర్మాపేక్షస్య= ధర్మదృష్టికల వాడు, అనర్హస్య=అట్టి శోకమునకు తగనివాడు అయిన, భరతస్య=భరతునకు, తాదృశః=అట్టి, రామచిన్తామయః=రాముని గూర్చిన చింతయనెడు, శోకః =శోకము, ఉపస్థితః హి =వచ్చినది కదా.

తా. మహాత్ముడు, ధర్మదృష్టి కలవాడు, అట్టి శోకమునకు తగనివాడు అయిన ఆ భరతునకు రాముని గూర్చిన విచారము అను శోకము కలిగెను. 16

మూ. అన్తర్దాహేన దహనః సంతాపయతి రాఘవమ్,
వనదాహాభిసంతప్తం గూఢోఽగ్నిరివ పాదపమ్. 17

ప్ర. అ. వనదాహాభిసంతప్తం=వనము కాలిపోవుటచే ఎండిపోయిన, పాదపం=వృక్షమును, గూఢః=దాగి యున్న, అగ్నిరివ=అగ్ని వలె, రాఘవమ్=భరతుని, దహనః=దుఃఖాగ్ని, అంతర్దాహేన=లోలోన కాల్చివేయుటచే సన్తాపయతి=తపింపచేయుచున్నది.

తా. అడవి కాలిపోయి నపుడు ఇష్కించిన వృక్షమును లోపల దాగి యున్న అగ్ని కాల్చివేసి నట్లు భరతుని దుఃఖాగ్ని లోలోన తపింపచేయుచు బాధ పెట్టెను. 17

మూ. ప్రస్రుతః సర్వగాత్రేభ్యః స్వేదం శోకాగ్నిసంభవమ్,
యథా సూర్యాంశుసంతప్తో హిమవాన్ ప్రస్రుతో హిమమ్.

ప్ర. అ. సూర్యాంశుసంతప్తః=సూర్యకిరణములచే తపింపచేయబడిన, హిమవాన్=హిమవత్పర్వతము, యథా=ఎట్లు, హిమం=మంచును, ప్రస్రుతః=కార్చునో, అట్లు, సర్వగాత్రేభ్యః=సమస్త అవయవములనుండి, శోకాగ్ని సంభవమ్=శోకాగ్ని వలన కలిగిన, స్వేదమ్=చెమటను, ప్రస్రుతః=కార్చినాడు.

తా. సూర్యుని కిరణములచే వెడెక్కిన హిమవత్పర్వతమునుండి మంచు కారు నట్లు అతని అన్ని అవయవములనుండి శోకాగ్నివలన పుట్టిన చెమట కారు చుండెను. 18

మూ. ధ్యానినిర్ధరశైలేన వినిఃశ్వసితధాతునా,
దైన్యపాదపసంఘేన శోకాయాసాధిశృఙ్గిణా.
ప్రమోహానన్తసత్త్వేన సంతాపౌషధివేణునా,
ఆక్రాన్తో దుఃఖశైలేన మహతా క్రైకయీసుతః. 20

ప్ర. అ. క్రైకయీసుతః=క్రైకేయికొడు క్రైన భరతుడు, ధ్యానినిర్ధరశైలేన=ధ్యాన మనెడు భేదింప శక్యము గాని శిలాసముదాయము కలది, వినిఃశ్వసిత ధాతునా=నిట్టూర్పు లనెడు ధాతువులు కలది, దైన్యపాదపసంఘేన=దైన్య మనెడు వృక్షసముదాయముకలది. శోకాయాసాధిశృఙ్గిణా=శోకము, ఆయాసము, మనోవ్యథ యనెడు శిఖరములు కలది, ప్రమోహానన్తసత్త్వేన=ప్రమోహ మనెడు అనేక మృగములు కలది, సంతాపౌషధివేణునా=సంతాపము అనెడు ఓషధులు వేణువు కలది అయిన, మహతా=గొప్ప, దుఃఖశైలేన=దుఃఖ మనెడు పర్వతము చేత, ఆక్రాన్తః=ఆక్రమించబడినాడు.

తా. దుఃఖ మనెడు మహాశైలము ఆ భరతుని ఆక్రమించెను. ఏదియో ఆలోచించు చే ఆ పర్వతమునందలి భేదింపరాని శిలలు. నిట్టూర్పులే ధాతువులు. దైన్యమే వృక్షసముదాయము. శోకము, ఆయాసము, మనస్తాపము అనునవే దాని శిఖరములు. మోహమే అనంతమైన జంతుసముదాయము. సంతాపమే దానిపై నున్న ఓషధులు, వేణువులు (వెదురుకర్రలు). 19-20

మూ. వినిశ్శ్వాసైర్ భృశదుర్మనాస్తతః,
ప్రమూఢసంజ్ఞః పరమాపదం గతః,

శమం న లేభే హృదయజ్వరార్దితో
నరర్షభో యూథహతో యథర్షభః. 21

ప్ర. అ. తతః=అటుపిమ్మట, నరర్షభః=నరులలో శ్రేష్ఠు డైన ఆ భరతుడు, వినిశ్శ్వసన్=నిట్టూర్చుచు, భృశదుర్మనాః=మిక్కిలి దుఃఖించుచున్న మనస్సు కలవా డై, ప్రమూఢసంజ్ఞః=మూఢ మైన బుద్ధి కలవా డై, పరమాపదం=గొప్ప ఆపదను, గతః=పొందినవా డై, హృదయజ్వరార్దితః=హృదయ జ్వరముచే పీడితు డై, యూథహతః=తన గుంపుచే కొట్టబడిన, ఋషభః యథా=ఋషభము వలె, శమం=శాంతిని, న లేభే=పొందలేదు

తా. అపుడు నరులలో శ్రేష్ఠు డైన ఆ భరతుడు, దుఃఖపీడితమైన మనస్సుతో నిట్టూర్చుచు, ఏమి చేయవలెనో తోచక గొప్ప ఆపదలో చిక్కు కొని హృదయజ్వరముచే పీడితు డై తన గుంపులోని వృషభములచే పీడింప బడిన వృషభము వలె, మనశ్శాంతిని పొందలేక పోయెను. 21

మూ. గుహేన సార్ధం భరతః సమాగతో
మహానుభావః సజనః సమాహితః,
సుదుర్మనాస్తం భరతం తదా పున
ర్గుహః సమాశ్వాసయదగ్రజం ప్రతి. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాండే
పంచాశీతితమః సర్గః.

ప్ర. అ. మహానుభావః=గొప్ప ప్రభావము కల, సజనః=పరివార జనముతో కూడిన, భరతః=భరతుడు, సమాహితః=ఏకాగ్రచిత్తు డై, గుహేన సార్ధం=గుహునితో కూడ, సమాగతః=కలిసినాడు. తదా=అప్పుడు, సుదుర్మనాః=మిక్కిలి దుఃఖించుచున్న మనస్సు గల, గుహః=గుహుడు, తం భరతమ్=ఆ భరతుని, పునః=మరల, అగ్రజం ప్రతి=అన్నగారిని గూర్చి, అశ్వాసయత్=ఓదార్చెను.

తా. మహానుభావు డైన ఆ భరతుడు ఏకాగ్రచిత్తు డై (రాముని తలచుచు) పరివారసహితు డై గుహుని చేరియుండెను. అపుడు దుఃఖార్తు డైన ఆ గుహుడు భరతుని అన్నగారి విషయమున మరల ఓదార్చెను.

'బాలానందిని' యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమున అయోధ్యాకాండలో
ఏనుబదియైదవసర్గ సమాప్తము.

అథ షడశీతితమః సర్గః

[నిషాదరాజు గుహుడు లక్ష్మణుని యుత్తమస్వభావమును విలాపమును వర్ణించుట].

మూ. ఆచచక్షేఽథ సద్భావం లక్ష్మణస్య మహాత్మనః,
భరతాయాప్రమేయాయ గుహో గహనగోచరః. 1

ప్ర. అ. అథ = పిమ్మట, గహనగోచరః = అరణ్యనివాసి యైన, గుహః = గుహుడు, అప్రమేయాయ = ఊహింపశక్యము గాని, (గుణములు గల), భరతాయ = భరతునకు, మహాత్మనః = మహాత్ముడైన, లక్ష్మణస్య = లక్ష్మణుని యొక్క, సద్భావం = మంచితనమును గూర్చి, ఆచచక్షే = చెప్పెను.

తా. అప్పుడు అరణ్యనివాసి యైన ఆ గుహుడు అప్రమేయగుణములు గల భరతునకు మహాత్ముడైన లక్ష్మణుని, భ్రాతృభక్తి మొదలగు సద్గుణములను గూర్చి చెప్పెను. 1

మూ. తం జాగ్రతం గుణైర్యుక్తం శరచాపాసిధారిణమ్,
భ్రాతృగుప్త్యర్థమత్యన్తమహం లక్ష్మణమబ్రవమ్. 2

ప్ర. అ. అహమ్ = నేను, భ్రాతృగుప్త్యర్థమ్ = సోదరుని రక్షణకొరకు, అత్యన్తమ్ = మిక్కిలి, జాగ్రతమ్ = మేల్కొని యున్న, శరచాపాసిధారిణమ్ = శరములను, ధనస్సును, ఖడ్గమును ధరించిన, గుణైః = సద్గుణములతో, యుక్తమ్ = కూడిన, తం లక్ష్మణమ్ = ఆ లక్ష్మణుని గూర్చి, అబ్రవమ్ = పలికితిని.

తా. సద్గుణవంతుడైన లక్ష్మణుడు శరచాపఖడ్గములను ధరించి సోదరుని రక్షకై పూర్తిగా మేల్కొని యుండెను. అట్టి లక్ష్మణునితో నేను యిట్లంటిని.

మూ. ఇయం తాత సుఖా శయ్యా త్వదర్థముపకల్పితా,
ప్రత్యాశ్వసిహి శేష్వాస్యాం సుఖం రాఘవనన్దన. 3

ప్ర. అ. రాఘవనన్దన = రఘువంశమునందు జనించిన వారలకు ఆనందమును కల్గించువాడా! తాత = తండ్రీ లక్ష్మణా! సుఖా = సుఖకరమైన, ఇయమ్ = ఈ, శయ్యా = శయ్య, త్వదర్థమ్ = నీ కొరకై, ఉపకల్పితా = కల్పింపబడినది. ప్రతాశ్వసిహి = నమ్మకము కలవాడ వగుము. అస్యామ్ = దీనిపై, సుఖమ్ = సుఖముగా, శేష్వ = శయనింపుము.

తా. తండ్రీ లక్ష్మణా! సుఖకరమైన ఈ శయ్యను నీకోసమే వీర్చి రచితిమి. ఎట్టి భయము లేక దీనిపై సుఖముగా శయనించుము.

మూ. ఉచితోఽయం జనః సర్వో దుఃఖానాం త్వం సుఖోచితః,
ధర్మాత్మంస్తస్య గుప్త్యర్థం జాగరిష్యామహే వయమ్. 4

ప్ర. అ. ధర్మాత్మన్ = ఓ ధర్మాత్మా! అయమ్ = ఈ, సర్వః = సమస్తమైన, జనః = జనము, దుఃఖానామ్ = దుఃఖములకు, ఉచితః = అలవడినది. త్వమ్ = నీవు, సుఖోచితః = సుఖమునకు అలవాటుపడినవాడవు. తస్య = రామునియొక్క, గుప్త్యర్థమ్ = రక్షణముకొరకు, వయమ్ = మేము, జాగరిష్యామహే = మేల్కొనెదము.

తా. ఓ ధర్మాత్మా! మే మందరము కష్టపడుటకు అలవాటుపడినవారము. నీవు సుఖమునకు అలవాటుపడినవాడవు. రాముని రక్షించుటకై మేము మేల్కొని ఉండెదము. 4

మూ న హి రామాత్ప్రియతరో మమాస్తి భువి కశ్చన,
మోత్సుకోఽభూర్బవీయ్యేతదథ సత్యం తవాగ్రతః. 5

ప్ర. అ. మమ = నాకు, భువి = ఈ భూలోకమునందు, రామాత్ = రామునికంటె, ప్రియతరః = ఎక్కువ ప్రియమైనవాడు, కశ్చన = ఎవ్వడును, నాస్తి హి = లేడు కదా! అథ = అటుపై (అందువలన), ఉత్సుకః = బెంగపెట్టుకొన్నవాడవు, మా భూః = కాకుము. తవ = నీయొక్క, అగ్రతః = ఎదుట, ఏతత్ = ఈ, సత్యమ్ = సత్యమైన, వాక్యమ్ = వాక్యమును, బ్రవీమి = చెప్పుచున్నాను.

తా. ఈ భూలోకములో నాకు రాముని కంటె ప్రియమైనవాడు ఎవ్వడును లేడు. అందుచే నీ వేమియు భయపడకుము. నీ యెదుట సత్యమే చెప్పుచున్నాను. 5

మూ. అస్య ప్రసాదాదాశంసే లోకేఽస్మిన్ సుమహద్యశః.
ధర్మావాప్తిం చ విపులామర్థకామౌ చ కేవలౌ. 6

ప్ర. అ. అస్య = ఈ రామునియొక్క, ప్రసాదాత్ = అనుగ్రహమువలన, అస్మిన్ లోకే = ఈ లోకమునందు, సుమహత్ = చాలా గొప్ప దైన, యశః = కీర్తిని, విపులామ్ = అధిక మైన, ధర్మావాప్తిం చ = ధర్మలాభమును, కేవలౌ = పరిశుద్ధ మైన, అర్థకామౌ చ = అర్థకామములను, ఆశంసే = పొందగోరుచున్నాను.

తా. రాముని అనుగ్రహమువలన ఈ లోకములో గొప్ప కీర్తిని, అధికమైన ధర్మమును పరిశుద్ధ మైన అర్థకామములను పొందవలె నని కోరుకొనుచున్నాను.

మూ. సోఽహం ప్రియసఖం రామం శయానం సహ సీతయా,
రక్షిష్యామి ధనుష్పాణిః సర్వైః స్వైర్జ్ఞాతిభిస్సహ. 7

ప్ర. అ. సః = అట్టి, అహం = నేను, సర్వైః = సమస్త మైన, స్వైః = నా సంబంధ మైన, జ్ఞాతిభిః సహ = బంధువులతో కూడినవాడనై, సీతయా సహ = సీతతో కూడ, శయానమ్ = శయనించిన, ప్రియసఖమ్ = ప్రియమిత్రు డైన, రామమ్ = రాముని, రక్షిష్యామి = రక్షించెదను.

తా. అట్టి నేను నా బంధువులతో కలసి ధనుస్సు చేత ధరించి నిద్రించు చున్న సీతారాములను రక్షించెదను. 7

మూ. న హి మేఽవిదితం కించిద్వనేఽస్మిన్ చరతః సదా,
చతురఙ్గం హ్యపి బలం ప్రసహేమ వయం యుధి. 8

ప్ర. అ. అస్మిన్ = ఈ, వనే = వనమునందు, సదా = ఎల్లప్పుడు, చరతః సంచరించుచున్న. మే = నాకు, అవిదితమ్ = తెలియబడనది, కించిత్ = ఏదియు, న హి = లేదు కదా! వయమ్ = మేము, యుధి = యుద్ధమునందు, చతురఙ్గం బలమ్ అపి = చతురంగసేనను కూడ, ప్రసహేమ హి = సహింపగలము కదా!

తా. ఎల్లపుడు ఈ వనములో సంచరించుచున్న నాకు తెలియని దేదీ ఇక్కడ లేదు. చతురంగసైన్యమును కూడా మేము యుద్ధములో ఎదిరించ గలము. 8

మూ. ఏవమస్మాభిరుక్తేన లక్ష్మణేన మహాత్మనా,
అనునీతా వయం సర్వే ధర్మమేవానుపశ్యతా. 9

ప్ర. అ. ఏవం=ఇట్లు, అస్మాభిః=మాచేత, ఉక్తేన=పలుకబడిన, మహాత్మనా=మహాత్ముడైన. ధర్మమేవ=ధర్మమునే. అనుపశ్యతా=చూచుచున్న, లక్ష్మణేన=లక్ష్మణునిచే, వయమ్=మేము, సర్వే=అందరము, అనునీతాః=ప్రతిమాలుకొనబడితిమి.

తా. మా మాటలు విని మహాత్ముడైన లక్ష్మణుడు ధర్మైకదృష్టితో 9
ఇట్లనెను.

మూ. కథం దాశరథౌ భూమౌ శయానే సహ సీతయా,
శక్యా నిద్రా మయా లబ్ధుం జీవితం వా సుఖాని వా. 10

ప్ర. అ. దాశరథౌ=రాముడు, సీతయా సహ=సీతతో కూడ, భూమౌ=నేలపై, శయానే=శయనించి ఉండగా, మయా=నాచేత, నిద్రా=నిద్ర, లబ్ధుమ్=పొందుటకై, కథమ్=ఎట్లు, శక్యా=శక్యమైనది. జీవితం వా=జీవితము కాని, సుఖాని వా=సుఖములు కాని (పొందుటకు ఎట్లు శక్యమగును).

తా. రాముడు సీతాసహితుడై నేలపై శయనించి ఉండగా నాకు నిద్ర
ఎట్లు వచ్చును. జీవితము కాని సుఖములు కాని ఎట్లు నిలుచును. 10

మూ. యో న దేవాసురైః సర్వైః శక్యః ప్రసహితుం యుధి,
తం పశ్య గుహ సంవిష్టం తృణేషు సహ సీతయా. 11

ప్ర. అ. గుహ!=ఓ గుహుడా! యః=ఏ రాముడు, సర్వైః=సమస్తమైన, దేవాసురైః=దేవాసురులచేత, యుధి=యుద్ధమునందు, ప్రసహితుం=సహించుటకు, న శక్యః=శక్యుడైనవాడు కాడో, తమ్=అట్టి, సీతయా సహ=సీతతో కూడ, తృణేషు=తృణములపై, సంవిష్టమ్=శయనించి ఉన్న రాముని, పశ్య=చూడుము.

తా. ఓ గుహుడా! దేవాసురు లందరును కలిసి గూడ ఏ రాముని
యుద్ధమునందు ఎదుర్కొనజాలరో అట్టి రాముడు సీతాసమేతుడై తృణములపై 11
శయనించినాడు. చూడుము.

మూ. మహతా తపసా లబ్ధో వివిధైశ్చ పరిశ్రమైః,
ఏకో దశరథస్యైష పుత్రః సదృశలక్షణః. 12

ప్ర. అ. ఏషః=ఇతడు, మహతా=గొప్ప, తపసా=తపస్సుచేతను, వివిధైః=అనేకవిధము లైన, పరిశ్రమైశ్చ= కష్టములచేతను, లబ్ధః=పొందబడిన, దశరథస్య=దశరథునియొక్క, ఏకః=ముఖ్యు డైన, సదృశలక్షణః=సమానము లైన లక్షణములు గల, పుత్రః=కుమారుడు.

తా. ఈ రాముడు దశరథునితో సమానము లైన లక్షణములు గల ముఖ్యమైన కుమారుడు గొప్ప తపస్సుచేసి, అనేకవిధము లైన కష్టములు సహించి దశరథుడు ఇతనిని పొందగలిగినాడు. 12

మూ. అస్మిన్ ప్రవ్రజితే రాజా న చిరం వర్తయిష్యతి,
విధవా మేదినీ నూనం క్షిప్రమేవ భవిష్యతి. 13

ప్ర. అ. అస్మిన్=ఇతడు, ప్రవ్రజితే=ప్రవాసమునకు వెళ్ళినవా డగుచుండగా, రాజా=రాజు, చిరమ్=చిరకాలము, న వర్తయిష్యతి=జీవింపడు. నూనమ్=నిశ్చయముగ. మేదినీ=భూమి, క్షిప్రమేవ=శీఘ్రముగానే, విధవా=భర్త లేనిది, భవిష్యతి=కాగలదు.

తా. రాముడు ప్రవాసమునకు వెళ్ళిన పిమ్మట దశరథమహారాజు చిర కాలము జీవింపడు. ఈ భూమి అచిరకాలములో తప్పక వైధవ్యము పొందగలదు.

మూ. వినద్య సుమహానాదం శ్రమేణోపరతాః స్త్రియః,
నిర్ఘోషో విరతో నూనమద్య రాజనివేశనే. 14

ప్ర. అ. స్త్రియః=స్త్రీలు, సుమహానాదమ్=గొప్ప ధ్వని కలుగునట్లుగా, వినద్య=అఱచి, శ్రమేణ=శ్రమచేత, ఉపరతాః=విరమించినారు. అద్య=ఇపుడు, రాజనివేశనే=రాజగృహమునందు, నిర్ఘోషః=ధ్వని, నూనమ్=తప్పక, విరతః=నిలిచిపోయినది.

తా. అంతఃపురస్త్రీలు బిగ్గరగా అరచి అరచి అలసట చెంది వీడ్కొను మానివేసియుందురు. ఇపుడు ఆ రాజగృహములో ఆర్తధ్వని నిలిచిపోయి ఉండును. 14

మూ. కౌసల్యా చైవ రాజా చ తథైవ జననీ మమ,
నాశంసే యది జీవేయుః సర్వే తే రజనీమిమామ్. 15

ప్ర. అ. కౌసల్యా చైవ = కౌసల్య, రాజా చ = రాజు, తథైవ=మరియు, మమ జననీ = నా తల్లి, తే సర్వే = వారందరు, ఇమామ్ = ఈ, రజనీమ్ = రాత్రిని (రాత్రియందు), యది జీవేయుః=జీవింతురా అని, నాశంసే=తలపను.

తా. కౌసల్యాదేవి, దశరథమహారాజు, నా తల్లి యైన సుమిత్రాదేవి, వీరందరు ఈ రాత్రి జీవించి గడపగల రను విశ్వాసము నాకు లేదు. 15

మూ. జీవేదపి చ మే మాతా శత్రుఘ్నస్యాన్వవేక్షయా,
దుఃఖితా యా తు కౌసల్యా వీరసూర్వినశిష్యతి. 16

ప్ర. అ. మే మాతా=నా తల్లి, శత్రుఘ్నస్య=శత్రుఘ్నునియొక్క, అన్వవేక్షయా=చూచుటచేత, జీవేదపి చ = జీవించవచ్చునేమో. వీరసూః = వీరుని కన్న, యా=యే, కౌసల్యా=కౌసల్య ఉన్నదో, సా తు=ఆమెయైతే, దుఃఖితా=దుఃఖితురా లై, వినశిష్యతి=మరణించగలదు.

తా. శత్రుఘ్నుని చూచుకొనుచు నా తల్లి జీవించి యుండవచ్చునేమో : కాని వీరమాత యైన కౌసల్యాదేవి మాత్రము దుఃఖితురా లై మరణించును. 16

మూ. అతిక్రాన్తమతిక్రాన్తమనవాప్య మనోరథం,
రాజ్యే రామమనిక్షిప్య పితా మే వినశిష్యతి. 17

ప్ర. అ. మే పితా=నా తండ్రి, అతిక్రాన్తమ్ అతిక్రాన్తమ్=ఒకదాని వెనుక ఒకటిగా గడచిపోయిన, మనోరథమ్ = మనోరథమును, అనవాప్య = పొందక, రాజ్యే=రాజ్యమునందు, రామమ్ = రాముని, అనిక్షిప్య = ఉంచలేక వినశిష్యతి = మరణించును.

తా. నా తండ్రి యైన దశరథమహారాజు, ఒకదాని వెనుక ఒకటిగా ఏ మనోరథమును సఫలము చెసుకొనలేక రాముని రాజ్యాభిషిక్తుని చేయజాలక పోవుటచే మరణించును. 17

మూ. సిద్ధార్థాః పితరం వృత్తం తస్మిన్కాలే హ్యుపస్థితే,
ప్రేతకార్యేషు సర్వేషు సంస్కరిష్యన్తి భూమిపమ్. 18

ప్ర. అ. తస్మిన్కాలే = ఆ కాలము, ఉపస్థితే = వచ్చిన చగుచుండగ, వృత్తమ్ = మరణించిన, పితరమ్ = తండ్రి యైన, భూమిపమ్ = దశరథమహా రాజును, సర్వేషు = సమస్త మైన, ప్రేతకార్యేషు = ప్రేతకార్యములయందు, యే = ఎవరు, సంస్కరిష్యన్తి = సంస్కరింపగలరో వారు, సిద్ధార్థాః = కృతార్థులు.

తా. ఆ సమయము వచ్చి నపుడు మరణించిన తండ్రి యైన దశరథ మహారాజునకు ప్రేతకార్యము లన్నియు చేసి సంస్కరింపగలిగిన భరతశత్రు ఘ్నులు కృతార్థులు. 18

మూ. రమ్యచత్వరసంస్థానాం సువిభక్తమహాపథామ్,
హర్మ్యప్రాసాదసంపన్నాం సర్వరత్నవిభూషితామ్. 19

గజాశ్వరథసంబాధాం తూర్యనాదవినాదితామ్,
సర్వకల్యాణసంపూర్ణాం హృష్టపుష్టజనాకులామ్. 20

ఆరామోద్యానసంపూర్ణాం సమాజోత్సవశాలినీమ్,
సుఖితా విచరిష్యన్తి రాజధానీం పితుర్మమ. 21

ప్ర. అ. రమ్యచత్వరసంస్థానామ్ = అంద మైన ముంగిళ్ళ వీధ్యాట్టి కలది, సువిభక్తమహాపథామ్ = చక్కగా వేరుచేయబడిన రాజమార్గములుకలది, హర్మ్యప్రాసాదసంపన్నామ్ = ధనికుల గృహములతోను, ప్రాసాదములతోను నిండినది, సర్వరత్నవిభూషితామ్ = అన్ని రత్నములచే అలంకరింపబడినది, గజాశ్వరథసంబాధామ్ = గజములచేత, అశ్వములచేత, రథములచేత, ఇరు కైనది, తూర్యనాదవినాదితామ్ = తూర్యధ్వనులచే ధ్వనింపచేయబడినది, సర్వ కల్యాణసంపూర్ణామ్ = సమస్త మైన మంగళములతో నిండినది, హృష్టపుష్టజనా కులామ్ = సంతోషించినవారై పరిపుష్టు లై ఉన్న జనులతో నిండినది, ఆరామో ద్యానసంపూర్ణామ్ = గృహారామములతోను, ఉద్యానములతోను నిండినది, సమా జోత్సవశాలినీమ్ = సమాజములయొక్క ఉత్సవములతో ప్రకాశించుచున్నది ఆయిన, మమ పితుః = నా తండ్రియొక్క, రాజధానీమ్ = రాజధానిని (యందు), సుఖితాః = సుఖవంతు లై, విచరిష్యన్తి = సంచరించగలరు.

తా. వా రందరు మా తండ్రిగారి రాజధానిలో, సుఖముగా సంచరించ గలరు. ఆ రాజధానిలోని ముంగిళ్ళు చక్కగా వీర్వరపబడి యుండును. విశాల

మైన రాజమార్గములు పనికుల గృహములు, ప్రాసాదములు, ఆ నగరమునం దంతటను ఉన్నవి. అన్ని విధము లైన రత్నములచే. ఆ నగరము అలంకృత మై ఉండును. ఏనుగలతోను అశ్వములతోను రథములతోను కిక్కిరిసియుండును. అక్కడ తూర్యనాదములు మారుమ్రోగుచుండును. సకలవిధము లైన మంగళ ములు సంపూర్ణముగా నుండును. ఆ నగరము పరిపుష్టులై సంతోషించుచున్న జనులతో నిండి యుండును. ఇంటి వెనుక నుండు చిన్న చిన్న ఆరామములు, విశాలము లైన ఉద్యానములు. ఆ నగరమునందు అంతటను ఉండును. జనులు సమాజములుగా వేర్పడి ఉత్సవములు చేసుకొనుచుండురు. 21

మూ. అపి సత్యప్రతిజ్ఞేన సార్ధం కుశలినా వయం,
నివృత్తే సమయే హ్యస్మిన్ సుఖితాః ప్రవిశేమహి. 22

ప్ర. అ. వయం=మేము, అస్మిన్=ఈ, సమయే=నిర్ణీత మైన కాలము, నివృత్తే=గడవగా, సత్యప్రతిజ్ఞేన=సత్యమైన ప్రతిజ్ఞ గల, కుశలినా సార్ధం=క్షేమము గల రామునితో కూడ, సుఖితాః=సుఖవంతుల మై, అపి ప్రవిశేమహి =ఆయోధ్యలో ప్రవేశించెదమా :

తా. ఈ గడువు గడచిన పిమ్మట ప్రతిజ్ఞను పాలించి క్షేమముగా నున్న రామునితో కలిసి మేము సుఖముగా ఆయోధ్యలో ప్రవేశింపగలుగుదుమా : 22

మూ. పరిదేవయమానస్య తస్యైవం సుమహాత్మనః,
తిష్ఠతో రాజపుత్రస్య శర్వరీ సాత్యవర్తత. 23

ప్ర. అ. సుమహాత్మనః=చాలా గొప్ప దైన మనస్సు కలవాడు, ఏవం=ఈ విధముగ, పరిదేవయమానస్య=విలపించుచున్నవాడూ అయిన, తస్య=ఆ, రాజపుత్రస్య=రాజపుత్రుడు, తిష్ఠతః = నిలిచి యుండగానే, సా శర్వరీ=ఆ రాత్రి, అత్యవర్తత=గడచిపోయినది.

తా. మహాత్ముడైన ఆ రాజపుత్రుడు ఈ విధముగా విలపించుచు నిలచి ఉండగానే ఆ రాత్రి గడచిపోయినది. 23

మూ. ప్రభాతే విమలే సూర్యే కారయిత్వా జటా ఉభౌ,
అస్మిన్ భాగీరథీతీరే సుఖం సంతారితౌ మయా. 24

ప్ర. అ. విమలే=నిర్మలు డైసె, సూర్యే = సూర్యుడు. ప్రభాతే = ప్రకాశించగా, ఉభౌ = వారిరువురు, అస్మిన్ = ఈ, భాగీరథీతీరే=గంగాతీరమునందు, జటాः=జటలను, కారయిత్వా=చేయించి. మయా=నాచేత, సుఖమ్=సుఖముగా, సంతారితౌ = దాటింపబడినారు.

తా. మరునాడు సూర్యోదయానంతరము వా రిద్దరు ఈ గంగాతీరమున జటలను కట్టించుకొనిరి. నేను వారిని సుఖముగా ఈ నది దాటించితిని. 24

మూ. జటాధరౌ తౌ ద్రుమచీరవాససౌ
మహాబలౌ కుంజరయూథపోపమౌ,
వరేషుచాపాసిధరౌ పరంతపౌ
వ్యపేక్షమాణౌ సహ సీతయా గతౌ. 25

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
షడశీతితమः స్సర్గः.

ప్ర. అ. జటాధరౌ = జటలను ధరించినవారు, ద్రుమచీరవాససౌ = వృక్షముల బెరళ్లు వస్త్రములుగా గలవారు, మహాబలౌ = గొప్ప బలము కలవారు, కుంజరయూథపోపమౌ = ఏనుగల గుంపుల నాయకులతో సమానులు, వరేషు చాపాసిధరౌ = శ్రేష్ఠము లైన బాణములను ధనుస్సులను ఖడ్గములను ధరించినవారు అయిన, తౌ = ఆ, పరంతపౌ = శత్రుపీడకు లైన రామలక్ష్మణులు, వ్యపేక్షమాణౌ = జాగరూకతతో చూచుకొనుచు, సీతయా సహ=సీతతో కూడ, గతౌ = వెళ్ళినారు.

తా. శత్రుసంహారకులు, మహాబలశాలురు గజరాజులతో సమానులూ అయిన, ఆ రామలక్ష్మణులు జటాధారు లై నారచీరలు కట్టుకొని శ్రేష్ఠము లైన బాణములను, ధనుస్సులను, ఖడ్గములను ధరించి జాగరూకతతో సీతాసమేతు లై వెళ్ళిపోయినారు. 25

'బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో ఎనుబదిఆరవ సర్గ సమాప్తము.

అథ సప్తాశీతితమః సర్గః

[భరతుడు మూర్ఛిల్లుటచే గుహుడు, శత్రుఘ్నుడు, తల్లులును మఱఁగుచుట. తెలివినొంది భరతుడు గుహుని రామాదుల భోజనము, శయనము మున్నగు విషయములను గూర్చి ప్రశ్నించుట. గుహు డా ప్రశ్నలకు బదులు పలుకుట.]

మూ. గుహస్య వచనం శ్రుత్వా భరతో భృశమప్రియమ్,
ధ్యానం జగామ తత్రైవ యత్ర తచ్ఛ్రుతమప్రియమ్. 1

ప్ర. ఆ. భరతః = భరతుడు, భృశమ్ = మిక్కిలి, అప్రియం = అప్రియమైన, గుహస్య = గుహునియొక్క, వచనమ్ = వచనమును, శ్రుత్వా = విని, తత్ = ఆ, అప్రియమ్ = అప్రియవచనము, యత్ర = ఎచట, శ్రుతమ్ = వినబడెనో, తత్ర = అచటనే, ధ్యానమ్ = ఆలోచనను, జగామ = పొందెను.

తా. భరతుడు గుహుని చాల అప్రియమైన ఆ వాక్యమును విని ఆ అప్రియవాక్యమును విన్నచోటనే కూర్చుండిపోయి ఆలోచింపదొడగెను. 1

మూ. సుకుమారో మహాసత్త్వః సింహస్కన్ధో మహాభుజః,
పుణ్డరీకవిశాలాక్ష స్తరుణః ప్రియదర్శనః. 2

ప్రత్యాశ్వస్య ముహూర్తం తు కాలం పరమదుర్మనాః,
పపాత సహసా తో త్రైర్వ్యాతివిద్ధ ఇవ ద్విపః. 3

ప్ర. అ. సుకుమారః = సుకుమారుడు, మహాసత్త్వః = గొప్ప బలముకలవాడు, సింహస్కన్ధః = సింహము వంటి మూపు కలవాడు, మహాభుజః = దీర్ఘమైన బాహువులు కలవాడు, పుణ్డరీకవిశాలాక్షః = పద్మముల వలె విశాలమైన నేత్రములు కలవాడు, తరుణః = యువకుడు, ప్రియదర్శనః = ప్రియమైన దర్శనము కలవాడు అయిన ఆ భరతుడు, ముహూర్తం కాలం తు = క్షణకాలము, ప్రత్యా

శ్వస్వా = ఊరడిల్లి, (తేరుకుని) పరమదుర్మనాః=మిక్కిలి దుఃఖించిన మనస్సు కలవాడై, తోత్త్రైః = కొరడాలచేత, అతివిద్ధః = ఎక్కువగా కొట్టబడిన, ద్విపః ఇవ = ఏనుగు వలె, సహసా = వెంటనే, పపాత = పడెను.

తా. సుకుమారుడు, గొప్ప బలము కలవాడు, సింహము వంటి మూపు కలవాడు, గొప్ప భుజములు కలవాడు, పద్మముల వలె విశాలము లైన నేత్రములు కలవాడు, యువకుడు, ఆనందకరమైన దర్శనము కలవాడు, అయిన ఆ భరతుడు క్షణకాలము తెప్పరిల్లి మిక్కిలి దుఃఖించుచున్న మనస్సుతో, కొరడాలచే ఎక్కువగా కొట్టబడిన ఏనుగు వలె వెంటనే నేలపై పడెను. 3

మూ. తదవస్థం తు భరతం శత్రుఘ్నోఽనన్తరస్థితః,
పరిష్వజ్య రురోదోచ్చైర్విసంజ్ఞః శోకకర్శితః. 4

ప్ర. అ. అనన్తరస్థితః = ప్రక్కనే ఉన్న, శత్రుఘ్నః = శత్రుఘ్నుడు, తదవస్థమ్ = అట్టి అవస్థ గల, భరతమ్ = భరతుని, పరిష్వజ్య = కౌగలించుకొని, శోకకర్శితః = శోకముచేత కృశింపచేయబడినవాడై, విసంజ్ఞః = స్పృహతప్పినవాడై, ఉచ్చైః = గట్టిగా, రురోద = ఏడ్చెను.

తా. సమీపమునందే ఉన్న శత్రుఘ్నుడు శోకముచే పీడింపబడినవాడై అవిధముగా నేలపై బడిన భరతుని కౌగలించుకొని, స్పృహ తప్పినవాడై, బిగ్గరగా ఏడ్చెను. 4

మూ. తతః సర్వాః సమాపేతుర్మాతరో భరతస్య తాః,
ఉపవాసకృశా దీనా భర్తృవ్యసనకర్శితాః. 5

ప్ర. అ. తతః = అటుపిమ్మట, ఉపవాసకృశాః = ఉపవాసముచే కృశించినవారు, దీనాః = దీనలు, భర్తృవ్యసనకర్శితాః = భర్తృవియోగముచేత కృశింపచేయబడినవారు అయిన, సర్వాః = సమస్తమైన, భరతస్య = భరతునియొక్క, తాః మాతరః = ఆ తల్లులు, సమాపేతుః = తొందరగా వచ్చి చేరిరి.

తా. అపుడు ఉపవాసముచే కృశించి, దీనలై భర్తృవియోగముతో దుఃఖించుచున్న తల్లు లందరు భరతుని వద్దకు వచ్చి చేరిరి. 5

మూ. తాశ్చ తం పతితం భూమౌ రుదత్యః పర్యవారయన్,
కౌసల్యా త్వనుస్మృత్యైనం దుర్మనాః పరిషస్వజే. 6

ప్ర. అ. తాఞ్చ = వారించరు, రుదత్యః = ఏడ్చుచు, భూమౌ = నేలపై, పతితమ్ = పడిన, తమ్ = ఆతనిని, పర్యవారయన్ = చుట్టుముట్టిరి. కౌసల్యా తు = కౌసల్య యైతే, దుర్మనాః = దుఃఖించుచున్న మనస్సు కలదై, అనుస్మృత్య = సమీపించి, ఏనమ్ = ఈ భరతుని, పరిషస్వజే = కౌగలించుకొనెను.

తా. వారందరును ఏడ్చుచు నేలపై బడిన ఆ భరతుని చుట్టి నిలచిరి. కౌసల్య మాత్రము మిక్కిలి దుఃఖించుచు, సమీపించి ఆతనిని కౌగలించుకొనెను.

మూ. వత్సలా స్వం యథా వత్సముపగూహ్య తపస్వినీ,
పరిపప్రచ్ఛ భరతం రుదతీ శోకలాలసా. 7

ప్ర. అ. శోకలాలసా = శోకముతో వ్యాకులురా లైన, తపస్వినీ = దీనురా లైన, వత్సలా = వాత్సల్యము గల ఆ కౌసల్య, రుదతీ = ఏడ్చుచున్నదై, స్వమ్ = తన సంబంధ మైన, వత్సం యథా = పిల్లవానిని వలె, ఉపగూహ్య = కౌగలించుకొని, భరతమ్ = భరతుని, పరిపప్రచ్ఛ = ఇట్టిదిగెను.

తా. శోకముతో వ్యాకులురాలు, దీనురాలు, వాత్సల్యవంతురాలు అయిన ఆ కౌసల్య తన పుత్రుని కౌగలించుకొన్నట్లుగా భరతుని కౌగలించుకొని ఏడ్చుచు ఆతనిని ప్రశ్నించెను. 7

మూ. పుత్ర వ్యాధిర్న తే కచ్చిచ్ఛరీరం పరిబాధతే,
అద్య రాజకులస్యాస్య త్వదధీనం హి జీవితమ్. 8.

ప్ర. అ. పుత్ర = ఓ కుమారా! వ్యాధిః = వ్యాధి, తే శరీరమ్ = నీ శరీరమును, కచ్చిత్ న పరిబాధతే = బాధించుటలేదు కదా! అద్య = ఇపుడు, అస్య = ఈ, రాజకులస్య = రాజవంశముయొక్క, జీవితమ్ = జీవితము, త్వదధీనం హి = నీపై ఆధారపడి యున్నది కదా!

తా. కుమారా! నీ శరీరమును వ్యాధి ఏదియు బాధించుటలేదు కదా! ఇపుడు ఈ రాజవంశము జీవితము నీమీదనే ఆధారపడి యున్నది. 8

మూ. త్వాం దృష్ట్వా పుత్ర జీవామి రామే సభ్రాతృకే గతే,
వ్యక్తం దశరథే రాజ్ఞి నాథ ఏకస్త్వమద్య నః. 9

ప్ర. అ. పుత్ర = ఓ కుమారా! సభ్రాతృకే = లక్ష్మణునితో కూడిన, రామే

=రాముడు, గతే=వెళ్ళిపోయినవా డగుచుండగా, రాజ్ఞి=రా జైన, దశరథే=దశరథుడు, మృతే=మరణించినవాడగుచుండగా, త్వామ్=నిన్ను, దృష్ట్వా=చూచుకొని, జీవామి=జీవించుచున్నాను. అద్య=ఇపుడు, త్వమ్=నీవు, ఏకః=ఒక్కడవే, నః=మాకు, నాథః=నాథుడవు.

తా. ఓ కుమారా! రాముడు లక్ష్మణసహితు డై వనమునకు వెళ్ళిపోయినాడు. దశరథమహారాజు మరణించినాడు. ఇపుడు నిన్నే చూచుకొని జీవించుచున్నాను. నీవు ఒక్కడివే మాకు ఇపుడు రక్షకుడవు. 9

మూ. కచ్చిన్న లక్ష్మణే పుత్ర శ్రుతం తే కించిదప్రియమ్,
పుత్రే వా హ్యేకపుత్రాయాః సహభార్యే వనం గతే. 10

ప్ర. అ. పుత్ర=ఓ కుమారా: లక్ష్మణే=లక్ష్మణుని విషయంలో కాని, సహభార్యే=భార్యాసమేతు డై, వనమ్=వనమును గూర్చి, గతే=వెళ్ళిన, ఏక పుత్రాయాః=ఒకే పుత్రుడుగల నాయొక్క, పుత్రే వా=పుత్రు డైన రాముని విషయమందు కాని, కించిత్=ఏ దైన, అప్రియమ్=అప్రియము, తే=నీకు, కచ్చిత్ న శ్రుతమ్=వినబడలేదు కదా:

తా. కుమారా లక్ష్మణుని గూర్చి గాని, భార్యాసమేతు డై అరణ్యమునకు వెళ్ళిన నా ఏకైకపుత్రు డైన రాముని గూర్చి గాని, నీవు ఏ దైన అప్రియ మైన వార్తను వినలేదు కదా: 10

మూ. స ముహూర్తం సమాశ్వస్య రుదన్నేవ మహాయశాః,
కౌసల్యాం పరిసాన్త్వ్యేదం గుహం వచనమబ్రవీత్. 11

ప్ర. అ. మహాయశాః=గొప్ప కీర్తి గల, సః=అతడు, ముహూర్తమ్=క్షణకాలము, సమాశ్వస్య=ఊరడిల్లి, కౌసల్యామ్=కౌసల్యను, పరిసాన్త్వ్య=ఓదార్చి, రుదన్నేవ=ఏడ్చుచునే, గుహమ్=గుహుని గూర్చి, వచనమ్=వచనమును, అబ్రవీత్=పలికెను.

తా. గొప్ప కీర్తి గల ఆ భరతుడు క్షణకాలము ఊరడిల్లి కౌసల్యను ఓదార్చి ఏడ్చుచునే గుహునితో యిట్లనెను. 11

మూ. భ్రాతా మే క్వావసద్రాత్రౌ క్వ సీతా క్వ చ లక్ష్మణః,
అస్వపచ్చయనే కస్మిన్ కిం భుక్త్వా గుహ శంస మే. 12

ప్ర. అ. గుహా = ఓ గుహుడా, మే భ్రాతా = నా సోదరుడు, రాత్రౌ = రాత్రియందు, క్వ = ఎక్కడ, అవసత్ = నివసించెను? సీతా = సీత, క్వ = ఎక్కడ నివసించెను ? లక్ష్మణః చ = లక్ష్మణుడు, క్వ = ఎక్కడ నివసించెను ? కిమ్ = ఏమి, భుక్త్వా = తిని, కస్మిన్ = ఏ, శయనే = శయనమునందు, అశ్వపత్ = నిద్రించెను? మే = నాకు, శంస = చెప్పుము.

తా. ఓ గుహుడా: నా సోదరు డైన రాముడు రాత్రి ఎక్కడ నివసించెను? సీత ఎక్కడ నివసించెను ? లక్ష్మణుడు ఎక్కడ నివసించెను ? వారు ఏమి భుజించిరి? ఏ శయనముపై శయనించిరి ? నాకు చెప్పుము. 12

మూ. సోఽబ్రవీత్ భరతం హృష్టో నిషాదాధిపతిర్గుహః,
యద్విధం ప్రతిపేదే చ రామే ప్రియహితేఽతిథౌ. 13

ప్ర. అ. నిషాదాధిపతిః = నిషాదుల ప్రభు వైన, సః గుహః = ఆ గుహుడు, హృష్టః = సంతోషించినవాడై, ప్రియహితే = ప్రియుడు హితుడు అయిన, అతిథౌ = అతిథి యైన, రామే = రాముని విషయమున, యద్విధమ్ = ఏ విధముగా, ప్రతిపేదే = తాను ప్రవర్తించెనో (దానిని గూర్చి), భరతమ్ = భరతుని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. నిషాదుల ప్రభు వైన ఆ గుహుడు సంతోషించినవాడై, ప్రియుడు హితుడు ఆయిన అతిథిగా వచ్చిన రాముని విషయమున తాను ఎట్లు ప్రవర్తించెనో భరతునితో చెప్పెను. 13

మూ. అన్నముచ్చావచం భక్షాః ఫలాని వివిధాని చ.
రామాయాభ్యవహారార్థం బహు చోపహృతం మయా. 14

ప్ర. అ. మయా = నాచేత, రామాయ = రామునికొరకు, అభ్యవహారార్థమ్ = భోజనము నిమిత్త మై, ఉచ్చావచమ్ = అనేకవిధము లైన, అన్నమ్ = అన్నము, భక్షాః = భక్ష్యములు, వివిధాని = అనేకవిధము లైన, ఫలాని చ = ఫలములు, బహు = అత్యధికముగా, ఉపహృతమ్ = తీసుకొనిరాబడినది.

తా. నేను రాముని భోజనముకొరకై చాల రకము లైన అన్నములను, భక్ష్యములను, అనేకవిధము లైన ఫలములను సమర్పించితిని. 14

మూ. తత్సర్వం ప్రత్యనుజ్ఞాసీద్రామః సత్యపరాక్రమః,
న తు తత్ప్రత్యగృహ్ణాత్స క్షత్రధర్మమనుస్మరన్. 15

ప్ర. అ. సత్యపరాక్రమః = సత్య మైన పరాక్రమము గల, రామః = రాముడు, తత్సర్వమ్ = దాని నంతను, ప్రత్యనుజ్ఞాసీత్ = తిరిగి తీసుకొని పొమ్మని ఆజ్ఞ యిచ్చెను. సః = అతడు, క్షత్రధర్మమ్ = క్షత్రియధర్మమును, అనుస్మరన్ = స్మరించుచు, తత్ = దానిని, న తు ప్రత్యగృహ్ణాత్ = స్వీకరించలేదు.

తా. సత్యపరాక్రము డైన ఆ రాముడు వాటి నన్నిటిని వెనుకకు తీసుకొని పొ మ్మని ఆజ్ఞాపించెను ఆతడు క్షత్రియధర్మమును పాటించుచు, దానిని స్వీక రించలేదు. 15

మూ. న హ్యస్మాభిః ప్రతిగ్రాహ్యం సఖే దేయం తు సర్వదా,
ఇతి తేన వయం రాజన్ననునీతా మహాత్మనా. 16

ప్ర. అ. రాజన్ = ఓ భరతుడా ! సఖే = ఓ స్నేహితుడా, అస్మాభిః = మాచేత, న ప్రతిగ్రాహ్యమ్ = ప్రతిగ్రహింపబడకూడదు. సర్వదా = ఎల్లప్పుడును, దేయమ్ = ఇవ్వదగినది. ఇతి = అని, మహాత్మనా = మహాత్ముడైన, తేన = ఆ రామునిచేత, వయమ్ = మేము, అనునీతాః = అనునయింపబడితిమి.

తా. "ఓ రాజా ! మహాత్ముడైన ఆ రాముడు' ఓ స్నేహితుడా ! మేము ఎల్లపుడు ఇతరులకు ఇవ్వవలెను గాని ఇతరులనుండి ప్రతిగ్రహింపకూడదు" అని మమ్ములను అనునయించెను (మాతో ప్రేమపూర్వకముగా చెప్పెను) 16

మూ. లక్ష్మణేన సమానీతం పీత్వా వారి మహాయశాః,
ఔపవాస్యం తదాకార్షీద్రాఘవః సహ సీతయా. 17

ప్ర. అ. మహాయశాః = గొప్ప కీర్తి గల, రాఘవః = రాముడు, తదా = అపుడు, లక్ష్మణేన = లక్ష్మణునిచేత, సమానీతమ్ = తీసుకొనిరాబడిన, వారి = ఉద కమును, సీతయా సహ = సీతతో కూడ, పీత్వా = త్రాగి, ఔపవాస్యమ్ = ఉపవాస మును, అకార్షీత్ = చేసెను.

తా. గొప్ప కీర్తి గల ఆ రాముడు, సీత కూడ లక్ష్మణుడు తీసుకొని వచ్చిన జలమును త్రాగి ఆనాడు ఉపవాసమును చేసెను. 17

మూ. తతస్తు జలశేషేణ లక్ష్మణోప్యకరోత్తదా,
వాగ్యతాస్తే త్రయః సన్ధ్యాం సముపాసత సంహితాః. 18

ప్ర. అ. తతః తు=ఆటు పిమ్మట, తదా=అపుడు, లక్ష్మణోఽపి=లక్ష్మణుడు కూడ, జలశేషేణ=మిగిలిన జలముతో, ఆకరోత్=ఆహారమును చేసెను. తే త్రయః=ఆ ముగ్గురు, వాగ్యతాః=వాఙ్నియమమును పాటించుచున్నవా రై, సంహితాః=ఏకాగ్రచిత్తు లై, సన్ధ్యామ్=సంధ్యను, సముపాసత=సేవించిరి.

తా. అపుడు లక్ష్మణుడు కూడ మిగిలిన జలమును ఆహారముగా గ్రహించెను. వారు ముగ్గురు మౌనమును పాటించుచు, ఏకాగ్రచిత్తు లై సన్ధ్యోపాసనము చేసిరి. 18

మూ. సౌమిత్రిస్తు తతః పశ్చాదకరోత్స్వాస్తరం శుభమ్,
స్వయమానీయ బర్హింషి క్షిప్రం రాఘవకారణాత్. 19

ప్ర. అ. తతః పశ్చాత్=ఆటు పిమ్మట, సౌమిత్రిస్తు = లక్ష్మణుడు, స్వయమ్=స్వయముగా, బర్హింషి=దర్భలను, ఆనీయ=తీసుకొని వచ్చి, రాఘవ కారణాత్ = రామునికొరకై, క్షిప్రమ్ = శీఘ్రముగా, శుభమ్ = శుభకర మైన, స్వాస్తరమ్ = మంచి శయనమును, అకరోత్ = ఏర్పరచెను.

తా. పిమ్మట లక్ష్మణుడు స్వయముగా బర్హిస్సు తీసుకొని వచ్చి రామునికొరకై ఒక మంగళకరమైన శయనమును శీఘ్రముగా ఏర్పరచెను. 19

మూ. తస్మిన్ సమావిశద్రామః స్వాస్తరే సహ సీతయా,
ప్రక్షాల్య చ తయోఃపాదావపచక్రామ లక్ష్మణః. 20

ప్ర. అ. రామః = రాముడు, తస్మిన్=ఆ, స్వాస్తరే = శయనమునందు, సీతయా సహ = సీతతో కూడ, సమావిశత్ = శయనించెను. లక్ష్మణః=లక్ష్మణుడు, తయోః = వారియొక్క, పాదౌ = పాదములను, ప్రక్షాల్య = కడిగి, అపచక్రామ = దూరముగా వెళ్ళెను.

తా. రాముడు సీతాసమేతు డై ఆ శయనముపై శయనించెను. లక్ష్మణుడు వారి పాదములను కడిగి దూరముగా వెళ్ళి నిలిచియుండెను. 20

మూ. ఏతత్తదిఙ్గుదీమూలమిదమేవ చ తత్తృణమ్,
యస్మిన్ రామశ్చ సీతా చ రాత్రిం తాం శయితావుభౌ.

ప్ర. ఆ. రామశ్చ = రాముడు, సీతా = సీత, ఉభౌ = ఇద్దరు, తాం రాత్రిమ్ = ఆ రాత్రిని (యందు), యస్మిన్ = దేనియందు, శయితౌ = శయనించిరో, తత్ = ఆ, ఇంగుదీమూలమ్ = ఇంగుదీవృక్షముయొక్క మూలము, ఏతత్ = ఇదే. తత్ = ఆ, తృణం చ = తృణము కూడ, ఇదమేవ = ఇదే.

తా. సీతారాము లిరువురు ఆ రాత్రి శయనించిన ఇంగుదీవృక్షమూలము ఆ గడ్డిపరుపు ఇవే. 21

మూ. నియమ్య పృష్ఠే తు తలాంగులీత్రవాన్
శరైస్సుపూర్ణావిషుధీ పరంతపః,
మహద్ధనుః సజ్యముపోహ్య లక్ష్మణో
నిశామతిష్ఠత్పరితోఽస్య కేవలమ్. 22

ప్ర. ఆ. పరంతపః = శత్రువును బాధించు, లక్ష్మణః = లక్ష్మణుడు, తలాంగులీత్రవాన్ = అరచేతులను వ్రేళ్ళను రక్షించు తొడుగు ధరించినవా డై, శరైః = బాణములతో, సుపూర్ణౌ = బాగుగ నిండిన, ఇషుధీ = అంబుల పొదులను, పృష్ఠే = వీపునందు, నియమ్య = కట్టుకొని, సజ్యమ్ = నారితో కూడిన, మహత్ = గొప్ప, ధనుః = ధనుస్సును, ఉపోహ్య = ధరించి, నిశామ్ = రాత్రియందు, అస్య = రామునియొక్క, పరితః = చుట్టుప్రక్కల, అతిష్ఠత్ కేవలమ్ = నిలచియే యుండెను.

తా. శత్రువులకు బాధ కలిగించు లక్ష్మణుడు, అరచేతులను, వ్రేళ్ళను రక్షించు తొడుగులు ధరించి, బాణములతో నిండిన అంబులపొదులు వీపున కట్టుకొని, నారి కట్టిన ధనుస్సును చేత ధరించి రాత్రి యంతయు ఆ రాముని పరిసరములందు నిలబడియే ఉండెను.

మూ. తతస్త్వహం చోత్తమ బాణచాపధృత్
స్థితోఽభవం తత్ర స యత్ర లక్ష్మణః,
అతన్ద్రిభిర్ధాతిభిరాత్తకార్ముకై
ర్మహేన్ద్రికల్పం పరిపాలయంస్తదా. 23

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే సప్తాశీతితమః సర్గః.

ప్ర. అ. తతః = అటు పిమ్మట, అహం తు=నే నైతే, తదా=అప్పుడు, ఉత్తమబాణచాపధృత్ = ఉత్తమ మైన బాణములను, చాపమును ధరించిన వాడ నై, అతన్ద్రిభిః = ఏమరుపాటు లేని, ఆత్తకార్ముకైః = ధరింపబడిన ధనుస్సులు గల, జ్ఞాతిభిః=బంధువులతో కూడి, మహేన్ద్రికల్పమ్ = మహేంద్రునితో సమాను డైన ఆ రాముని, పరిపాలయన్=పాలించుచు, లక్ష్మణః=లక్ష్మణుడు, యత్ర = ఎక్కడ ఉండెనో, తత్ర = అక్కడ, స్థితః = నిలిచినవాడనై, అటవమ్ = అయితిని.

తా. అపుడు నేను కూడ ఉత్తమ మైన బాణములను ధనుస్సును ధరించి, ఏమరపాటు లేని ధనుర్ధరు లైన బంధువులతో కూడినవాడనై, మహేంద్రునితో సమాను డైన రాముని రక్షించుచు, లక్ష్మణుడు నిలిచిన చోటనే నిలిచియుంటిని.

'బాలాసందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు,
అయోధ్యాకాండలో ఎనుబదివీడవ సర్గ సమాప్తము.

అథ అష్టాశీతితమః సర్గః

[శ్రీరాముని పళశయ్యను చూచి భరతుడు మిక్కిలి శోకించుట. తానును జటావల్కలములు దాల్చి వనమందుంచ తలంపును ప్రకటించుట].

మూ. తచ్ఛ్రుత్వా నిపుణం సర్వం భరతః సహ మన్త్రిభిః,
ఇఙ్గుదీమూలమాగమ్య రామశయ్యామవేక్ష్య తామ్. 1

ఆబభాషే జననీః సర్వా ఇహ తేన మహాత్మనా,
శర్వరీ శయితా భూమావిదమస్య విమర్దితమ్. 2

ప్ర. అ. భరతః = భరతుడు, తత్ సర్వమ్ = దాని నంతని, నిపుణమ్ = చక్కగా, శ్రుత్వా = విని, మన్త్రిభిస్సహ = మంత్రులతో కూడ, ఇఙ్గుదీ మూలమ్ = ఇంగుదీవృక్షమూలమును, ఆగమ్య = చేరి, తామ్ = ఆ, రామశయ్యామ్ = రామశయనమును, అవేక్ష్య = చూచి, సర్వాః = సమస్త మైన, జననీః = తల్లులను గూర్చి, ఆబభాషే = పలికెను. తేన = ఆ, మహాత్మనా = మహాత్ముడైన రామునిచేత, ఇహ = ఇక్కడ, భూమౌ = నేలపై, శర్వరీ = రాత్రి, శయితా = శయనించుట (జరిగినది). అస్య = ఇతని, విమర్దితమ్ = నలిగి నట్లు చేయబడిన శయనము, ఇదమ్ = ఇదే

తా. మంత్రిసహితుడైన భరతుడు ఆ మాటలన్నీ శ్రద్ధగా విని ఇంగుదీ వృక్షమూలము చేరి, రాముని శయ్యను చూచి తల్లులందరితో ఇట్లనెను. "మహాత్ముడైన రాముడు ఆ రాత్రి ఇక్కడనే నేలపై శయనించెను. ఆతడు పండుకొనగా నలిగిన శయనము ఇదే." 1, 2

మూ. మహాభాగకులీనేన మహాభాగేన ధీమతా,
జాతో దశరథేనోర్వ్యాం న రామః స్వప్తుమర్హతి. 3

ప్ర. అ. మహాభాగకులీనేన = గొప్ప భాగ్యము గల కులమునందు పుట్టిన,

మహాభాగేన = మహాభాగ్యవంతు డైన, ధీమతా = బుద్ధిమంతు డైన, దశరథేన= దశరథునిచేత, జాతః = పుట్టిన, రామః = రాముడు, ఉర్వ్యామ్ = నేలపై, స్వపితుమ్ = నిద్రించుటకు, న అర్హతి=తగడు.

తా "గొప్ప భాగ్యము కల కులమునందు పుట్టినవాడు, గొప్ప భాగ్యము కలవాడు, బుద్ధిమంతు డైన దశరథుని కుమారుడు అయిన రాముడు నేలపై శయనించుట తగదు."

మూ. అజినోత్తరసంస్తీర్ణే వరాస్తరణసంచయే,
శయిత్వా పురుషవ్యాఘ్రః కథం శేతే మహీతలే. 4

ప్ర. అ. పురుషవ్యాఘ్రః = పురుషశ్రేష్ఠు డైన, రాముడు, అజినోత్తర సంస్తీర్ణే = మృగచర్మరూపము లైన, పై ఆవరణలచే పరవబడిన, వరాస్తరణ సంచయే = శ్రేష్ఠ మైన ఆస్తరణముల (పైన పరచు వస్త్రములు) సముదాయము గల శయనమునందు, శయిత్వా = శయనించి, మహీతలే = నేలపై, కథమ్ = ఎట్లు, శేతే = శయనించును.

తా. "మృగచర్మములు పైన కప్పినది, శ్రేష్ఠ మైన ఆస్తరణముల సముదాయముతో ఏర్పరచినది అయిన శయనము పై శయనించుటకు అలవాటు పడిన పురుషశ్రేష్ఠు డైన ఆ రాముడు నేలపై ఎట్లు శయనించెనో!" 4

మూ. ప్రాసాదాగ్రవిమానేషు వలభీషు చ సర్వదా,
హైమరాజతభౌమేషు వరాస్తరణశాలిషు,
పుష్పసంచయచిత్రేషు చన్దనాగరుగన్ధిషు,
పాణ్డర-ప్రభ్రకాశేషు శుకసంహరుతేషు చ,
ప్రాసాదవరవర్యేషు శీతవత్సు సుగన్ధిషు,
ఉషిత్వా మేరుకల్పేషు కృతకాంచనభిత్తిషు,
గీతవాదిత్రనిర్ఘోషైర్వరాభరణనిస్స్వనైః,
మృదఙ్గవరశబ్దైశ్చ స తత్ర ప్రతిబోధితః,
వన్దిభిర్వన్దితః కాలే బహుభిః సూతమాగధైః,
గాథాభిరనురూపాభిః స్తుతిభిశ్చ పరంతపః, 5-9

ప్ర. అ. పరంతపః = శత్రువులను పీడించు, సః = ఆ రాముడు, సర్వదా = ఎల్లపుడు, ప్రాసాదాగ్రవిమానేషు = ప్రాసాదముల అగ్రములందు, ఉత్తమ గృహములందు, వలభీషు చ = మేడల పై భాగములందు, హైమరాజతభౌమేషు = బంగారువికార మైన ఆంతస్థులు కలవి, వరాస్తరణశాలిషు = శ్రేష్ఠ మైన ఆస్తరణములతో ప్రకాశించునవి, పుష్పసంచయచిత్రేషు = పుష్పముల ప్రోగులచే చిత్రవర్ణము లైనవి, చన్దనాగరుగన్ధిషు = మంచి గంధముయొక్క, అగరు యొక్క సువాసన కలవి, పాణ్డరాభ్రప్రకాశేషు = తెల్లని మేఘముల వంటి కాంతి గలవి, శుకసంఘరుతేషు చ = చిలకల గుంపుల ధ్వనులతో కూడినవి, శీతవత్సు = చల్లదనము కలవి, సుగంధిషు = సుగంధములు కలవి, కృతకాంచనభిత్తిషు = వేర్పరుపబడిన బంగారు గోడలు కలవి, మేరుకల్పేషు = మేరుపర్వతముతో సమాన మైనవి యైన, ప్రాసాదవరవర్యేషు = అతిశ్రేష్ఠము లైన ప్రాసాదము లందు, ఉషిత్వా = నివసించి, గీతావాదిత్రనిర్ఘోషైః = గీతధ్వనులచేతను, వాద్య ధ్వనులచేతను, వరాభరణనిస్వనైః = శ్రేష్ఠ మైన ఆభరణముల ధ్వనులచేతను, మృదఙ్గవరశబ్దైశ్చ = మృదంగముల మధురధ్వనులచేతను, తత్ర = ఆ ప్రాసాదాదు లందు, ప్రతిబోధితః = మేల్కొలుపబడుచుండెడివాడు. బహుభిః = అనేకు లైన, సూతమాగధైః = సూతమాగధులచేతను, వన్దిభిః = వందులచేతను, గాథాభిః = గాథలతోను, అనురూపాభిః = తగిన, స్తుతిభిశ్చ = స్తోత్రములతోను, కాలే = తగిన కాలమునందు, వన్దితః = నమస్కరింపబడుచుండెడివాడు.

తా. "శత్రుభయంకరు డైన ఆ రాముడు ఎల్లప్పుడు ప్రాసాదాగ్రము లందు, విమానములందు, (ఉత్తమగృహములందు) గృహముల పైభాగము లందు, అతిశ్రేష్ఠ మైన ప్రాసాదములందు నివసించుచుండెడివాడు. ఆ ప్రాసాద ములు శ్రేష్ఠ మై, ఆస్తరణములతో ప్రకాశించుచుండెడివి. పుష్పముల సముదాయ ములు అక్కడక్కడ ఉంచుటచే వివిధవర్ణములు కలవై, చందనాగరు సుగంధముతో నిండియుండెడివి. తెల్లని మేఘము వలె ఎత్తుగా ఉండి గుంపులు గుంపులుగా తిరుగు చిలుకల పలుకులతో ప్రతిధ్వనించుచు, సుగంధయుక్తము లై చల్లగా యుండెడివి. బంగారు గోడలతో కట్టబడి మేరుపర్వతము వలె నున్న ఆ ప్రాసాదములలో నివసించుచున్నపుడు ఆ రాముని గీతవాద్యాదుల ధ్వనుల చేతను, పరిచారికల శ్రేష్ఠ మైన అలంకారముల ధ్వనులచేతను, మధుర మైన

మృదంగశబ్దములచేత మేల్కొలుపు చుండెడివారు. చాలామంది వందులు, సూతమాగధులు గాథలు పాడుచు, తగిన స్తోత్రవాక్యములు పలుకుచు, ఆ యా కాలములందు వచ్చి ఆ రామునికి నమస్కరించుచుండెడివారు." 5-9

మూ. అశ్రద్ధేయమిదం లోకే న సత్యం ప్రతిభాతి మా,
ముహ్యతే ఖలు మే భావః స్వప్నోఽయమితి యే మతిః

ప్ర. అ. లోకే = లోకమునందు, ఇదమ్ = ఇది, అశ్రద్ధేయమ్ = నమ్మ తగనిది. సత్యమ్ = సత్యమైనదిగా, మా = నన్ను గూర్చి, న ప్రతిభాతి = తోచుట లేదు. మే = నాయొక్క, భావః = భావము (మనస్సు), ముహ్యతే ఖలు = మోహ పడుచున్నది, అయమ్ = ఇది, స్వప్నః ఇతి = స్వప్నము అని, మే = నాయొక్క మతిః = బుద్ధి.

తా. లోకములో ఇది (అట్టి రాముడు ఇట్లుగుట) నమ్మ శక్యము గాకున్నది. ఇది సత్య మని నాకు తోచుటలేదు. నా మనస్సు మోహము చెందుచున్నది. ఇది యంతయు స్వప్నమా అనిపించుచున్నది. 10

మూ. న నూనం దైవతం కించిత్ కాలేన బలవత్తరమ్,
యత్ర దాశరథీ రామో భూమావేవ శయీత సః. 11

ప్ర. అ. దైవతమ్ = దేవత, కాలేన = కాలముచేత, (కాలముకంటె), కించిత్ = కొంచెముకూడ, బలవత్తరమ్ = ఎక్కువ బల మైనది, న = కాదు. నూనమ్ = నిశ్చయము. యత్ర = ఎందువలన, సః = ఆ, దాశరథిః = దశరథ కుమారు డైన, రామః = రాముడు, భూమావేవ = నేలపైననే, శయీత = శయనించెనో.

తా. "దశరథకుమారు డైన అట్టి రాముడే నేలపై శయనింపవలసివచ్చిన దనగా ఏ దేవతయు కాలముకంటె కొంచెము కూడా అధిక మైన బలము కలది కా దని తెలియుచున్నది. ఇది నిజము." 11

మూ. విదేహరాజస్య సుతా సీతా చ ప్రియదర్శనా,
దయితా శయితా భూమౌ స్నుషా దశరథస్య చ. 12

ప్ర. అ. విదేహరాజస్య = జనకుని యొక్క, సుతా = కుమార్తెయు, ప్రియదర్శనా = ఆనందకర మైన దర్శనము కలది, దశరథస్య = దశరథుని

యొక్క, దయితా = ఇష్టురా లైన, స్నుషా చ=కోడలూ అయిన. సీతా చ = సీత కూడ, భూమౌ=నేలపై, శయితా = శయనించినది.

తా. "చూచువారికి ఆనందమును కల్గించునది, జనకుని కూతురు దశరథునకు ఇష్ట మైన కోడలు అయిన. సీత కూడ నేలపై పండుకొనినది కదా!"

మూ ఇయం శయ్యా మమ భ్రాతురిదం హి పరివర్తితమ్,
స్థండిలే కఠినే సర్వాం గాత్రైర్విమృదితం తృణమ్. 14

ప్ర. అ. ఇయమ్ = ఇది, మమ భ్రాతుః = నా సోదరునియొక్క, శయ్యా = శయ్య కదా: ఇదమ్=ఇది, పరివర్తితం హి = పొరలుట కదా: కఠినే = కఠిన మైన, స్థండిలే=నేలపై, సర్వామ్=సమస్త మైన, తృణమ్=తృణము, గాత్రైః = అవయములచేత, విమృదితమ్ = నలగగొట్టబడినది.

తా. "ఇది నా అన్నగారి శయనము. ఆయన పొరలిన చోటు ఇది. కఠిన మైన నేలపై పరచిన ఈ తృణ మంతయు అవయవముల రాపిడిచే నలగి యున్నది". 14

మూ. మన్యే సాభరణా సుప్తా సీతాఽస్మిన్ శయనోత్తమే,
తత్ర తత్ర హి దృశ్యన్తే సక్తాః కనకబిందవః. 14

ప్ర. అ. సీతా = సీత, అస్మిన్=ఈ, శయనోత్తమే=శ్రేష్ఠ మైన, శయనము నందు, సాభరణా = అలంకారములతో కూడిన దై, సుప్తా = నిద్రించినది అని, మన్యే = తలచుచున్నాను. తత్ర తత్ర = అక్కడక్కడ, సక్తాః = అంటుకొనియున్న, కనకబిందకః=బంగారు పొడులు, దృశ్యన్తే హి=కనబడుచున్నవి కదా:

తా. "ఈ శయ్య పై అక్కడక్కడ బంగారపు పొడులు అంటుకొని ఉన్నవి. దీనిని బట్టి సీత ఈ శయనముపై అలంకారములతోనే శయనించిన దని అనుకొనుచున్నాను." 14

మూ. ఉత్తరీయమిహాసక్తం సువ్యక్తం సీతయా తదా,
తథా హ్యేతే ప్రకాశన్తే సక్తాః కౌశేయతన్తవః, 15

ప్ర. అ. తదా=అపుడు, సీతయా=సీతచేత, (యొక్క), ఉత్తరీయమ్ = ఉత్తరీయము, ఇహ = ఇచట, ఆసక్తమ్ = తగులుకొన్నదిగా, సువ్యక్తమ్ =

బాగ స్పష్ట మగుచున్నది. తథాహి = అది యుక్తమే కదా: సక్తాః = తగులొక్కొని యున్న, వీతే = ఈ, కౌశేయతన్తవః = పట్టు దారములు, ప్రకాశన్తే = ప్రకాశించుచున్నవి.

తా. ఇక్కడ తగులొక్కొనియున్న పట్టు దారములు ప్రకాశించుచున్నవి. దీనిని బట్టి ఆనాడు సీత ఉత్తరీయము ఈ ప్రదేశమున తగులొక్కున్న దని స్పష్ట మగుచున్నది. 15

మూ. మన్యే భర్తుః సుఖా శయ్యా యేన బాలా తపస్వినీ,
సుకుమారీ సతీ దుఃఖం న హి జానాతి మైథిలీ. 16

ప్ర. ఆ. యేన = ఏ కారణముచేత, బాలా = బాలయు, తపస్వినీ = దీనురాలు, సుకుమారీ = సుకుమారురాలు, సతీ = పతివ్రతా అయిన, మైథిలీ = సీత, దుఃఖమ్ = దుఃఖమును, న హి జానాతి = తెలుసుకొనుటలేదో అందువలన, భర్తుః = భర్తయొక్క, శయ్యా = శయ్యయే, సుఖా = సుఖకర మైనది అని, మన్యే = తలచుచున్నాను.

తా. చిన్నవయసులో ఉన్నదీ, శోచనీయురాలు, సుకుమారి, పతివ్రతా ఆయిన, సీతాదేవి ఇట్టి పరిస్థితులలో కూడ, దుఃఖముగా భావించుటలేదు. దీనిని బట్టి ఆమెకు భర్త ఉన్న శయనమే సుఖకరమని అనుకొనుచున్నాను. 16

మూ. హా హన్తాస్మి నృశంసోఽహం యత్సభార్యః కృతే మమ,
ఈదృశీం రాఘవః శయ్యామధిశేతే హ్యనాథవత్. 17

ప్ర. ఆ. హా హన్త = అయ్యో ఎంత కష్టము: అహమ్ = నేను, నృశంసః = క్రూరుడను, అస్మి = ఆయి ఉన్నాను. యత్ = ఎందువలన, మమ కృతే = నా మూలమున, రాఘవః = రాముడు, సభార్యః = భార్యాసహితు డై, అనాథవత్ = అనాథుడు వలె, ఈదృశీమ్ = ఇట్టి, శయ్యామ్ = శయ్యను, అధిశేతే = అధిష్ఠించి శయనించినాడో !

తా. అయ్యో: ఎంత కష్టము వచ్చినది: నేను చాలా క్రూరుడను. ఎందుచేత ననగా భార్యాసహితు డైన రాముడు నా మూలమున అనాథుడు వలె ఇట్టి శయనముపై పండుకొనవలసి వచ్చినది. 17

మూ. సార్వభౌమకులే జాతః సర్వలోకస్య సమ్మతః,
సర్వలోకప్రియ స్త్యక్త్వా రాజ్యం సుఖమనుత్తమమ్. 18

కథమిన్దీవరశ్యామో రక్తాక్షః ప్రియదర్శనః,
సుఖభాగీ న దుఃఖార్హః శయితో భువి రాఘవః. 19

ప్ర. అ. సార్వభౌమకులే=చక్రవర్తివంశమునందు, జాతః=పుట్టినవాడు, సర్వలోకస్య = సమస్తలోకమునకు, సమ్మతః = ఆదరపాత్ర మైనవాడు, సర్వలోకప్రియః = సమస్తలోకమునకు ఇష్టుడు, ఇన్దీవరశ్యామః = నల్లకలువ వలె నీలవర్ణము కలవాడు, రక్తాక్షః = ఎఱ్ఱని నేత్రములు కలవాడు, ప్రియదర్శనః= ఆనందకర మైన దర్శనము కలవాడు. సుఖభాగీ=సుఖమును పొందదగినవాడు. నదుఃఖార్హః = దుఃఖమునకు తగనివాడు అయిన, రాఘవః = రాముడు, రాజ్యమ్ = రాజ్యమును, అనుత్తమమ్ = శ్రేష్ఠ మైన, సుఖమ్ = సుఖమును, త్యక్త్వా = విడచి, భువి = నేలపై, కథమ్ = ఎట్లు, శయితః = శయనించినాడో !

తా. "చక్రవర్తివంశమునందు బుట్టి, జనులందరిచే ఆదరింపబడుచు, వారికి ఇష్టు డైన ఇందీవరశ్యాముడు, ఎఱ్ఱని నేత్రములు కలవాడు, చూచువారికి ఆనందమును కల్గించువాడు, సుఖమునకు తగినవాడు, దుఃఖములకు తగనివాడు అయిన రాముడు రాజ్యమును, అత్యుత్తమ మైన సుఖమును కూడ పరిత్యజించి నేలపై ఎట్లు పండుకొనెనో." 18,19

మూ. ధన్యః ఖలు మహాభాగో లక్ష్మణః శుభలక్షణః,
భ్రాతరం విషమే కాలే యో రామమనువర్తతే. 20

ప్ర. అ. యః = ఏ లక్ష్మణుడు, విషమే = చెడ్డ దైన, కాలే = కాలమునందు, భ్రాతరమ్ = సోదరు డైన, రామమ్ = రాముని, అనువర్తతే=అనుసరించి యున్నాడో, అట్టి, శుభలక్షణః = శుభ మైన లక్షణములు కల, మహాభాగ్యః = మహాభాగ్యవంతు డైన, లక్ష్మణః = లక్ష్మణుడు, ధన్యః ఖలు=ధన్యుడు కదా !

తా. "మహాభాగ్యవంతుడు, ఉత్తమలక్షణములు కలవాడు అయిన లక్ష్మణుడు చాలా ధన్యుడు. ఎందుచేత ననగా ఇట్టి కష్టసమయములో అతడు సోదరు డైన రాముని అనుసరించి వెళ్ళినాడు." 20

మూ. సిద్ధార్థా ఖలు వైదేహీ పతిం యానుగతా వనమ్,
వయం సంశయితాః సర్వే హీనాస్తేన మహాత్మనా. 21

ప్ర. అ. యా = ఏ సీత, వనమ్ = వనమును గూర్చి, పతిమ్ = భర్తను, అనుగతా = అనుసరించి వెళ్ళినదో, వైదేహీ = అట్టి సీత, సిద్ధార్థా ఖలు = కృతార్థురాలు కదా; మహాత్మనా = మహాత్ముడైన, తేన = ఆ రామునితో, హీనాః = హీనులమైన, వయమ్ = మనము, సర్వే = అందరము, సంశయితాః = సంశయాస్పదస్థితిలో ఉన్నాము.

తా. భర్తననుసరించి అరణ్యమునకు వెళ్ళిన సీత కృతార్థురాలు. మహాత్ముడైన ఆ రామునకు దూరమైన మన అందరి పరిస్థితి సంశయాస్పదమైపోయినది. 21

మూ. అకర్ణధారా పృథివీ నౌరివ ప్రతిభాతి మా,
గతే దశరథే స్వర్గం రామే చారణ్యమాశ్రితే. 22

ప్ర. ఆ. దశరథే = దశరథుడు, స్వర్గమ్ = స్వర్గమును గూర్చి, గతే = వెళ్ళినవాడగుచుండగా, రామే చ = రాముడు, అరణ్యమ్ = అరణ్యమును, ఆశ్రితే = ఆశ్రయించినవాడగుచుండగా, పృథివీ = ఈ భూమి, అకర్ణధారా = చుక్కానిపట్టువాడు లేని, నౌరివ = ఓడవలె, మా = నన్ను గూర్చి, ప్రతిభాతి = కనబడుచున్నది.

తా. దశరథమహారాజు స్వర్గస్థుడయినాడు. రాముడు అరణ్యమునకు వెళ్ళిపోయినాడు. అందుచే ఈ రాజ్యము నాకు, చుక్కానిపట్టువాడులేని ఓడవలె కనబడుచున్నది. 22

మూ. న చ ప్రార్థయతే కశ్చిన్మనసాపి వసుంధరామ్,
వనేఽపి వసతస్తస్య బాహువీర్యాభిరక్షితామ్. 23

ప్ర. అ. వనే = వనమునందు, వసతః అపి = నివసించుచున్నను, తస్య = ఆ రామునియొక్క, బాహువీర్యాభిరక్షితామ్ = బాహువులయొక్క పరాక్రమముచేత రక్షించబడిన, వసుంధరామ్ = ఈ భూమిని, కశ్చిత్ = ఎవ్వడును, మనసాపి = మనస్సుచేత కూడ, న చ ప్రార్థయతే = కోరడు.

తా. రాముడు అరణ్యములో ఉన్నను, ఆతని బాహుపరాక్రమము ఈ భూమిని రక్షించుచునే ఉండును. అందుచే దీనిని ఆక్రమింపవలె నని ఎవ్వాడును మనస్సులో కూడ అనుకొనజాలడు. 23

మూ. శూన్యసంవరణారక్షామయ న్నిహయద్విపామ్,
అపావృతపురద్వారాం రాజధానీమరక్షితామ్. 24

అప్రహృష్టబలాం శూన్యాం విషమస్థామనావృతామ్,
శత్రవో నాభిమన్యన్తే భక్షాన్విషకృతానివ. 25

ప్ర. అ. శూన్యసంవరణారక్షాం = శూన్య మైన ప్రాకారరక్షణ కలది, అయ న్నిహయద్విపామ్=అదుపులో ఉంచబడని అశ్వములు గజములు కలది, అపావృతపురద్వారామ్ = తెరచివేయబడిన పట్టణములోని ద్వారములు కలది, అరక్షితామ్=రక్షించబడనిది, అప్రహృష్టబలామ్=సంతోషించని సేనలు కలది, శూన్యామ్ = శూన్య మైనది, విషమస్థామ్=కష్టములలో ఉన్నది, అనావృతామ్ =ఆవరింపబడనిది, (రక్షణములేనిది)అయిన, రాజధానీమ్=అయోధ్యను, శత్రవః = శత్రువులు, విషకృతాన్=విషముతో చేయబడిన, భక్షానివ = భక్ష్యములను వలె, నాభిమన్యన్తే = తలపరు.

తా. "ఇపుడు మన రాజధాని యైన అయోధ్యలో ప్రాకారమునకు రక్షణము లేదు. అశ్వములు, గజములు యుద్ధసన్నద్ధములుగా లేవు. పట్టణపు ద్వారము లన్నీ తెరచి రక్షణశూన్యములై ఉన్నవి. సైనికు లందరు సంతోషరహితు లై ఉన్నారు. కష్టములలో నున్న ఈ నగరము శూన్య మై వెలుపల కూడ రక్షణవిధానములేకుండా ఉన్నది. ఆయినను శత్రువులు, ఈ నగరమును గూర్చి విషముతో చేసిన భక్ష్యములను గూర్చి మనసా కూడ ఎట్లు తలపరో అట్లే తలపరు." 24-25

మూ. అద్య ప్రభృతి భూమౌ తు శయిష్యేఽహం తృణేషు వా,
ఫలమూలాశనో నిత్యం జటాచీరాణి ధారయన్. 26

ప్ర. అ. అద్య ప్రభృతి = ఈ సమయము మొదలు, అహమ్ = నేను, జటాచీరాణి = జటలను నారచీరలను, ధారయన్ = ధరించుచు, నిత్యమ్ = ఎల్లి

పుడు, ఫలమూలాశనః = ఫలములు మూలములు ఆహారముగా కలవాడ నై, భూమౌ తు = నేలపై కాని, తృణేషు వా = తృణములపై కాని, శయిష్యే = శయనించెదను.

తా. నేను ఈ నాడు మొదలు జటలను నారచీరలను ధరించి, ఫలములను దుంపలను భక్షించుచు, నేలపై కాని, తృణములపై కాని శయనించెదను.

మూ. తస్యార్థముత్తరం కాలం నివత్స్యామి సుఖం వనే,
తం ప్రతిశ్రవమాముచ్య నాస్య మిథ్యా భవిష్యతి. 27

ప్ర. అ. తమ్ = ఆ, ప్రతిశ్రవమ్ = ప్రతిజ్ఞను, ఆముచ్య = నాపై వేసుకొని, ఉత్తరం కాలమ్ = ఈ మిగిలిన కాలమును, తస్య అర్థమ్ = ఆ రాముని కొరకై, వనే = వనమునందు, సుఖమ్ = సుఖముగా, నివత్స్యామి = నివసించెదను. అస్య = ఈ రామునియొక్క ప్రతిజ్ఞ, మిథ్యా = అసత్యము, న భవిష్యతి = కాదు.

తా. రాముడు చేసిన వనవాసప్రతిజ్ఞను నాపై వేసుకొని ఆ రామునికి బదులు నేను మిగిలిన కాలము వనములో సుఖముగా నివసించెదను. అట్లు చేయుటచే రాముని ప్రతిజ్ఞ కూడా అసత్యము కాదు. 27

మూ. వసన్తం భ్రాతురర్థాయ శత్రుఘ్నో మానువత్స్యతి,
లక్ష్మణేన సహ త్వార్యో హ్యయోధ్యాం పాలయిష్యతి.

ప్ర. అ. శత్రుఘ్నః = శత్రుఘ్నుడు, భ్రాతుః అర్థాయ = సోదరుడైన రాముని నిమిత్తమై, వసన్తమ్ = (అరణ్యంలో) నివసించుచున్న, మా = నన్ను, అనువత్స్యతి = అనుసరించి నివసింపగలడు, ఆర్యః = అన్నగారు, లక్ష్మణేన సహ = లక్ష్మణునితో కూడా, అయోధ్యామ్ = అయోధ్యను, పాలయిష్యతి హి = పాలించగలడు.

తా. సోదరుడైన రామునకు బదులు అరణ్యములో నివసించుచున్న నాతో కలిసి శత్రుఘ్నుడు అరణ్యములో నివసించగలడు. పూజ్యుడైన రాముడు లక్ష్మణసమేతుడై అయోధ్యను పాలింపగలడు. 28

మూ. అభిషేక్ష్యన్తి కాకుత్స్థమయోధ్యాయాం ద్విజాతయః,
అపి మే దేవతాః కుర్యురిమం సత్యం మనోరథమ్. 29

ప్ర. అ. ద్విజాతయః = బ్రాహ్మణులు, కాకుత్స్థమ్ = రాముని, అయోధ్యాయామ్ = అయోధ్యయందు, అభిషేక్ష్యన్తి = అభిషేకించగలరు. దేవతాః = దేవతలు, ఇమమ్ = ఈ, మే = నాయొక్క, మనోరథమ్ = మనోరథమును, సత్యమ్ = సత్య మైన దానినిగా, అపి కుర్యుః = చేయుదురా:

తా. బ్రాహ్మణులు అయోధ్యలో రాముని రాజ్యాభిషిక్తుని చేయగలరు. నా యీ మనోరథమును దేవతలు సఫలము చేయుదురా: 29

మూ. ప్రసాద్యమానః శిరసా మయా స్వయం
బహుప్రకారం యది న ప్రపత్స్యతే,
తతోఽనువత్స్యామి చిరాయ రాఘవమ్
వనేచరం నార్హతి మాముపేక్షితుమ్. 30

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
అష్టాశీతితమః సర్గః.

ప్ర. అ. మయా = నాచేత, స్వయమ్ = స్వయముగా, బహుప్రకారమ్ = అనేకవిధముల, శిరసా = శిరస్సుతో, ప్రసాద్యమానః = అనుగ్రహింపచేసుకొన బడుచు, రాముడు, న ప్రపత్స్యతే యది = అంగీరించకపోయినచో తే, తతః = అపుడు, వనేచరం = వనమునందు సంచరించుచున్న, రాఘవమ్ = రాముని, చిరాయ = చిరకాలము, అనువత్స్యామి = అనుసరించి నివసించెదను. మామ్ = నన్ను, ఉపేక్షితుమ్ = ఉపేక్షించుటకు, నార్హతి = తగడు.

తా. నేను స్వయముగా తల వంచి నమస్కరించుచు, అనేకవిధముల ప్రతిమాలినను రాముడు అంగీకరించనిచో నేను కూడ అరణ్యములో సంచరించుచున్న ఆ రాముని అనుసరించి అచటనే నివసించెదను. రాముడు నన్ను కాదనజాలడు. 30

'బాలానందిని' ఆను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో
ఎనుబదిఎనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోననవతితమః సర్గః

[భరతుడు సేనాసమేతుడై గంగను దాటి భరద్వాజాశ్రమమున కేగుట].

మూ. ఉష్య రాత్రిం తు తత్రైవ గంగాకూలే స రాఘవః,
భరతః కాల్యముత్థాయ శత్రుఘ్నమిదమబ్రవీత్. 1

ప్ర. అ. రాఘవః = రఘువంశమునందు పుట్టిన, సః భరతః = ఆ భరతుడు, తత్ర = అ, గంగాకూలే ఏవ = గంగాతీరమునందే, రాత్రిమ్ = రాత్రిని, ఉష్య = నివసించి, కాల్యమ్ = ప్రాతఃకాలమునందు, ఉత్థాయ = లేచి, శత్రుఘ్నమ్ = శత్రుఘ్నునిగూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. భరతుడు ఆ రాత్రి ఆ గంగాతీరమునందే నివసించి, మరునాడు, ప్రాతఃకాలమున లేచి శత్రుఘ్నునితో యిట్లు పలికెను. 1

మూ. శత్రుఘ్నోత్తిష్ఠ కిం శేషే నిషాదాధిపతిం గుహమ్,
శీఘ్రమానయ భద్రం తే తారయిష్యతి వాహినీమ్. 2

ప్ర. అ. శత్రుఘ్న = ఓ శత్రుఘ్నుడా! ఉత్తిష్ఠ = లెమ్ము. కిమ్ = ఎందుకు, శేషే = పండుకొనియున్నావు. తే = నీకు, భద్రమ్ = క్షేమమగుగాక! నిషాదాధిపతిమ్ = నిషాదుల ప్రభువైన, గుహమ్ = గుహుని, శీఘ్రమ్ = శీఘ్రముగా, ఆనయ = తీసుకొనిరమ్ము. వాహినీమ్ = సేనను, తారయిష్యతి = దాటింపచేయగలడు.

తా. శత్రుఘ్నా! ఇంకను పరుండియున్నావేమి? లెమ్ము. నీకు భద్రమగుగాక! నిషాదుల ప్రభువైన గుహుని శీఘ్రముగా తీసుకొనిరమ్ము. అతడు సేనను దాటించును. 2

మూ జాగర్మి నాహం స్వపిమి తమేవార్యం విచిన్తయన్,
ఇత్యేవమబ్రవీద్భ్రాతా శత్రుఘ్నోఽపి ప్రచోదితః. 3

ప్ర. అ. భ్రాతా = సోదరు డైన, శత్రుఘ్నోఽపి = శత్రుఘ్నుడు కూడ, ప్రచోదితః = ఇట్లు ప్రేరేపింపబడిన వాడై, అహమ్ = నేను, తమ్ = ఆ, ఆర్యమ్ వీవ = అన్నగా రైన రాముని గూర్చియే, విచిన్తయన్ = ఆలోచించుచు, జాగర్మి = మేలుకొనియే ఉన్నాను. న స్వపిమి = నిద్రపోవుటలేదు. ఇత్యేవమ్ = ఇట్లు, అబ్రవీత్ = పలికెను.

తా. భరతుడు ఈ విధముగా ప్రేరేపింపగా, సోదరు డైన శత్రుఘ్నుడు, ఇట్లు పలికెను. "పూజ్యు డైన రాముని గూర్చి ఆలోచించుచు నేను మేల్కొనియే ఉన్నాను. నిద్రపోవుటలేదు". 3

మూ. ఇతి సంవదతోరేవమన్యోన్యం నరసింహయోః,
ఆగమ్య ప్రాఞ్జలిః కాలే గుహో భరతమబ్రవీత్. 4

ప్ర. అ. నరసింహయోః = ఆ నరశ్రేష్ఠులు, ఇత్యేవమ్ = ఈ విధముగా, అన్యోన్యమ్ = పరస్పరము, సంవదతోః = మాటలాడుకొనుచుండగ, గుహః = గుహుడు, కాలే = తగిన కాలమునందు, ఆగమ్య = వచ్చి, ప్రాంజలిః = కట్టబడిన దోసిలికలవాడై, భరతమ్ = భరతుని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. పురుషశ్రేష్ఠు లైన ఆ భరతశత్రుఘ్నులు ఈ విధముగా పరస్పరము మాటలాడుకొనుచుండగా, గుహుడు తగిన సమయమునందు వచ్చి నమస్కరించుచు భరతునితో ఇట్లనెను. 4

మూ. కచ్చిత్ సుఖం నదీతీరే వాత్సీః కాకుత్స్థ శర్వరీమ్,
కచ్చిత్ తే సహ సైన్యస్య తావత్సర్వమనామయమ్. 5

ప్ర. అ. కాకుత్స్థ = ఓ భరతుడా! శర్వరీమ్ = రాత్రిని (యందు), నదీతీరే = నదీతీరమునందు, సుఖమ్ = సుఖముగా, కచ్చిత్ వాత్సీః = నివసించితివి కదా! సహ సైన్యస్య = సైన్యముతో కూడిన, తే = నీకు, సర్వమ్ = అంతయు, అనామయం తావత్ కచ్చిత్ = బాధ లేకుండుట కదా!

తా. భరతుడా! నదీతీరమునందు రాత్రి నీ నివాసము, సుఖకరముగా ఉన్నదికదా! సైన్యసహితుడ వైన నీకు ఎట్టి బాధలు కలుగలేదు కదా? 5

మూ. గుహస్య వచనం శ్రుత్వా తత్తు స్నేహాదుదీరితమ్,
రామస్యానువశో వాక్యం భరతోఽపీదమబ్రవీత్. 6

ప్ర. అ. రామస్య = రామునియొక్క, అనువశః = వశమునం దున్న, భరతోఽపి = భరతుడు కూడా, స్నేహాత్ = స్నేహమువలన, ఉదీరితమ్ = పలుకబడిన, తత్ = ఆ, గుహస్య = గుహునియొక్క, వచనమ్ = వాక్యమును, శ్రుత్వా = విని, ఇదం వాక్యమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. రామునికి వశవర్తి యైన భరతుడు స్నేహపూర్వకముగా పలికిన గుహుని మాటలు విని ఇట్లనెను. 6

మూ. సుఖా నః శర్వరీ రాజన్ పూజితాశ్చాపి తే వయమ్,
గఙ్గాం తు నౌభిర్బహ్వీభిర్దాశాః సంతారయన్తు నః. 7

ప్ర. అ. రాజన్ = ఓ నిషాదరాజా! నః = మాకు, శర్వరీ = రాత్రి, సుఖా = సుఖకరముగా ఉండెను. వయమ్ = మేము, తే = నీకు (నీచేత), పూజి తాశ్చాపి = పూజింపబడినవారము కూడ! దాశాః = పల్లెవారు, బహ్వీభిః = అనేక మైన, నౌభిః = ఓడలచేత, నః = మమ్ములను, గఙ్గామ్ = గంగను, సంతారయన్తు = దాటింపచేయుదురు గాక!

తా. ఓ గుహుడా! రాత్రి మాకు సుఖముగా గడచినది. నీవు మమ్ములను అనేకవిధముల పూజించితివి. ఇపుడు అనేక మైన ఓడలపై మమ్ము గంగను దాటించుటకు, నీ భృత్యులను ఆజ్ఞాపించుము. 7

మూ. తతో గుహః సంత్వరితం శ్రుత్వా భరతశాసనమ్,
ప్రతి ప్రవిశ్య నగరం తం జ్ఞాతిజనమబ్రవీత్. 8

ప్ర. అ. తతః = పిమ్మట, గుహః = గుహుడు, సంత్వరితమ్ = మిక్కిలి తొందరగా ఉన్న, భరతశాసనమ్ = భరతుని ఆజ్ఞను, శ్రుత్వా = విని, నగరమ్ = నగరమును, ప్రతిప్రవిశ్య = తిరిగి ప్రవేశించి, తమ్ = ఆ, జ్ఞాతిజనమ్ = బంధుజనమును గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. మిక్కిలి తొందరను సూచించుచున్న ఆ భరతాజ్ఞను విని గుహుడు నగరములోనికి తిరిగి వెళ్ళి తన బంధుజనముతో యిట్లు పలికెను. 8

మూ. ఉత్తిష్ఠత ప్రబుధ్యధ్వం భద్రమస్తు చ వస్సదా.
నావః సమనుకర్షధ్వం తారయిష్యామ వాహినీమ్. 9

ప్ర. అ. ఉత్తిష్ఠత = లేవండి. ప్రబుధ్యధ్వమ్ = మేల్కొనండి, వః = మీకు, సదా = ఎల్లప్పుడు, భద్రమ్ = క్షేమము, అస్తు = అగుగాక. నావః = ఓడలను, సమనుకర్షధ్వమ్=లాగి తీసుకొని రండి. వాహినీమ్= సేనను, తార యిష్యామ = దాటించెదము.

తా. "మేల్కొనండి: లేవండి, మీ కందరుకును ఎల్లపుడు క్షేమ మగు గాక: ఓడలను లాగికొని తీసుకొనిరండి. సైన్యమును గంగ దాటించెదము". 9

మూ. తే తథోక్తాః సముత్థాయ త్వరితా రాజశాసనాత్,
పంచ నావాం శతాన్యాశు సమానిన్యుః సమన్తతః. 10

ప్ర. అ. తథా=అట్లు, ఉక్తాః = పలుకబడిన, తే=వారు, రాజశాసనాత్ = రాజాజ్ఞవలన, త్వరితాః = తొందరపడుచున్నవారై, ఆశు = శీఘ్రముగా, సమన్తతః=నలువైపుల, నావామ్=ఓడలయొక్క, పంచ శతాని=ఐదువందలను, సమానిన్యుఃతీసుకొని వచ్చిరి.

తా. గుహుని మాటలు విని వారు రాజాజ్ఞచే తొందరపడుచు వెంటనే నలు మూలలనుండి ఐదువందల ఓడలను తీకాకొనివచ్చిరి. 10

మూ. అన్యాః స్వస్తికవిజ్ఞేయా మహాఘంటాధరా వరాః,
శోభమానాః పతాకాభిర్యుక్తవాతాః సుసంహతాః. 11

ప్ర. అ. మహాఘంటాధరాః = పెద్ద ఘంటలు ధరించినవి. వరాః = శ్రేష్ఠ మైనవి, పతాకాభిః = పతాకలచేత, శోభమానాః = ప్రకాశించుచున్నవి, యుక్తవాతాః=తగిన వాయువు కలవి, సుసంహతాః=చక్కగా కూర్చబడినవి అయిన, స్వస్తికవిజ్ఞేయాః=స్వస్తికము అనే పేరు గల, అన్యాః = మరి కొన్ని ఓడలను (తీసుకొనివచ్చిరి).

తా. స్వస్తికము లను పేరు గల శ్రేష్ఠ మైన మరి కొన్ని ఓడలనుకూడ తీసికొనివచ్చిరి. వాటికి పెద్ద పెద్ద గంటలు కట్టి ఉండెను. వాయువునకు అను

కూలముగా నడచు ఆ ఓడలు చిన్న జెండాలతో ప్రకాశించుచుండెను. వాటి బంధములు దృఢముగా ఉండెను. 11

మూ. తతః స్వస్తికవిజ్ఞేయాం పాణ్డుకమ్బళసంవృతామ్,
సనన్దిమోషాం కల్యాణీం గుహో నావముపాహరత్. 12

ప్ర. అ. తతః = అటుపిమ్మట, గుహః = గుహుడు, పాణ్డుకమ్బళసంవృతామ్ = తెల్లని కంబళులచే కప్పబడినది, సనన్దిమోషామ్ = ఆనందకర మైన ధ్వని కలది, కల్యాణామ్ = మంగళప్రద మైనది, స్వస్తికవిజ్ఞేయామ్ = స్వస్తిక మను పేరు కలది యైన, నావమ్ = నావను, ఉపాహరత్ = తీసుకొనివచ్చెను.

తా. పిమ్మట గుహుడు స్వయముగా, తెల్లని కంబళులతో కప్పిన మంగళప్రద మైన, ఆనందకర మైన ధ్వనికల, స్వస్తిక మను ఓడను తీసుకొనివచ్చెను.

మూ. తామారురోహ భరతః శత్రుఘ్నశ్చ మహాబలః,
కౌసల్యా చ సుమిత్రా చ యాశ్చాన్యా రాజయోషితః,
పురోహితశ్చ తత్పూర్వం గురవో బ్రాహ్మణాశ్చ యే,
అనన్తరం రాజదారాస్తథైవ శకటాపణాః. 13-14

ప్ర. అ. భరతః = భరతుడు, తామ్ = దానిని, ఆరురోహ = ఎక్కెను. మహాబలః = గొప్ప బలము గల, శత్రుఘ్నశ్చ = శత్రుఘ్నుడు, కౌసల్యా చ = కౌసల్య, సుమిత్రా చ = సుమిత్ర, అన్యాః = ఇతర మైన, యాః = యే, రాజయోషితః = రాజస్త్రీలు కలరో వారు, తత్పూర్వమ్ = వారికంటె ముందుగా, పురోహితశ్చ = పురోహితు డైన వసిష్ఠుడు, గురవః = పూజ్యు లైన, యే = ఏ, బ్రాహ్మణాశ్చ = బ్రాహ్మణు లున్నారో వారు, అనన్తరమ్ = అనంతరము, రాజదారాః = రాజభార్యలు, తథైవ = మరియు, శకటాపణాః = బండ్లు, ఆపణములు (అంగళ్లు) ఎక్కిరి.

తా. ముందుగా వసిష్ఠుడు, పూజ్యు లైన బ్రాహ్మణులు ఆ ఓడను ఎక్కిరి. భరతుడు, శత్రుఘ్నుడు, కౌసల్య, సుమిత్ర, ఇతరరాజస్త్రీలు ఎక్కిన పిమ్మట రాజభార్యలు బండ్లు అంగళ్లు ఎక్కిరి. 13-14

మూ. ఆవాసమాదీపయతాం తీర్థం చాప్యవగాహతామ్,
భాణ్డాని చాదదానానాం మోషస్త్రిదివమస్పృశత్. 15

ప్ర. ఆ. ఆవాసమ్=నివాసస్థానమును, ఆదీపయతామ్=కాల్చి వేయుచున్న వారియొక్క, తీర్థం చాపి=రేవును, అవగాహతామ్=దిగుచున్న వారియొక్కయు, భాణ్డాని=సామగ్రులను, ఆదదానానామ్ = గ్రహించుచున్నవాడి యొక్కయు. ఘోషః=ధ్వని, త్రిదివమ్=స్వర్గమును. ఆస్పృశత్=స్పృశించెను.

తా. అప్పుడు కొందరు తాము విడిది చేసిన స్థానములను కాల్చివేయుచుండిరి. కొందరు రేవులో దిగుచుండిరి. కొందరు ఓడలో చేర్చుటకై అ యా వస్తువులను తీసుకొనుచుండిరి. వీరందరు చేయు ధ్వని స్వర్గము వరకు వ్యాపించెను.

వి యజ్ఞానంతరము యజ్ఞశాలను కాల్చివేసి నట్లు సైనికులు తాము విడిదియున్న ప్రదేశమును, దానిని విడిచివేయు నపుడు కాల్చివేసెడివా రని దీనినిబట్టి తెలియుచున్నది. తాము వీర్పరచిన విడుదులు శత్రుపక్షమువారికి ఉపయోగింపకుండుటకై ఈ విధముగా చేసెడివారేమో ; లేదా ఓడలో తాము కూర్చుండతగిన ప్రదేశమును దీపాదులచే ప్రకాశింపచేయుచున్నారు అని "ఆవాసమ్ ఆదీపయతామ్" అనుదానికి అర్థము చెప్పవచ్చును.

మూ. పతాకిన్యస్తు తా నావః స్వయం చాశ్వైరధిష్ఠితాః,
వహన్త్యో జనమారూఢం తదా సంపేతురాశుగాః. 16

ప్ర. అ. పతాకిన్యః=పతాకములు కలవి, దాశ్వైః=పల్లెవారిచే, స్వయమ్=స్వయముగా, అధిష్ఠితాః = అధిష్ఠింపబడినవి అయిన, తాః నావః=ఆ ఓడలు, తదా=అపుడు, ఆరూఢమ్=ఎక్కిన, జనమ్=జనమును, వహన్త్యః = మోయుచున్న వై, ఆశుగాః=వేగముగా పోవుచు, సంపేతుః=పరుగెత్తినవి.

తా. పతాకలచే అలంకరించిన ఆ నావలను, పల్లెవారు స్వయముగా నడపుచుండిరి. అవి ఎక్కిన జనమును మోసుకొని అతివేగముగా పరుగెత్తినవి.

మూ. నారీణామధి పూర్ణాస్తు కాశ్చిత్ కాశ్చిచ్చ వాజినామ్,
కాశ్చిదత్ర వహన్తి స్మ యానయుగ్యం మహాధనమ్. 17

ప్ర. అ. అత్ర = ఈ ఓడలలో, కాశ్చిత్ = కొన్ని, నారీణామ్ = స్త్రీల యొక్క(తో), అధిపూర్ణాః=నిండినవి. కాశ్చిత్ = కొన్ని, వాజినామ్=గుఱ్ఱముల

యొక్క(తో) నిండినవి. కాశ్చిత్ = కొన్ని, యానయుగ్యమ్ = రథాదివాహనము లను బండ్లకు కట్టు యెద్దులను, మహాధనమ్ = గొప్ప ధనమును, వహన్తి స్మ = మోయుచుండెను.

తా. ఈ ఓడలలో కొన్ని స్త్రీలతోను, కొన్ని గుట్టములతోను నిండి ఉండెను. కొన్నిటిపై రథాదివాహనములు, బండ్లను లాగు యెద్దు గొప్ప ధనము ఎక్కింపబడినవి. 17

మూ. తాః స్మ గత్వా పరం తీరమవరోప్య చ తం జనమ్,
నివృత్తాః కాణ్డచిత్రాణి క్రియన్తే దాశబన్ధుభిః. 18

ప్ర. అ. తాః = ఆ ఓడలు, పరం తీరమ్ = ఆవలి ఒడ్డును, గత్వా = పొంది, తం జనమ్ = ఆ జనమును, అవరోప్య = దింపి, నివృత్తాః స్మ = తిరిగి వచ్చినవి. దాశబన్ధుభిః = పల్లెవారిచేత, కాణ్డచిత్రాణి = నీటిలో చిత్రాకార మైన ఓడల సన్నివేశములు, క్రియన్తే స్మ = చేయబడెను.

తా. ఆ ఓడలు ఆవలి ఒడ్డు చేరి, ఆ జనులను దింపి, తిరిగి వచ్చినవి. కొందరు పల్లెవారు నీటిపై ఆ నావలతో వివిధచిత్రాకారము లగు సన్నివేశములను చేసిరి. 18

మూ. సవైజయన్తాస్తు గజా గజారోహప్రచోదితాః,
తరన్తః స్మ ప్రకాశన్తే సధ్వజా ఇవ పర్వతాః. 19

ప్ర. అ. సవైజయన్తాః = జెండాలతో కూడిన, గజారోహప్రచోదితాః = మావటివారిచే ప్రేరేపింపబడిన, గజాః = గజములు, తరన్తః = దాటుచున్నవై, సధ్వజాః = ధ్వజములతో కూడిన, పర్వతాః ఇవ = పర్వతములు వలె, ప్రకాశన్తే స్మ = ప్రకాశించెను.

తా. మావటివారు ప్రేరేపించగ ఈదుచు నదిని దాటుచున్న, జెండాలు కట్టిన వీనుగులు ధ్వజములతో కూడిన పర్వతముల వలె ప్రకాశించెను. 19

మూ. నావశ్చారురుహుశ్చాన్యే ప్లవైస్తేరుస్తథాపరే,
అన్యే కుమ్భమశైస్తేరురన్యే తేరుశ్చ బాహుభిః. 20

ప్ర. అ. అన్యే=కొందరు, నావఃఓడలను, ఆరురుహుశ్చ = ఎక్కిరి. అపరే=మరికొందరు, తథా=అట్లే, ప్లవైఃతెప్పలచేత, తేరుఃదాటిరి. అన్యే= మరి కొందరు. కుమ్భఘుత్రైఃకడవలచే, తేరుఃదాటిరి. అన్యే = మరికొందరు, బాహుభిఃబాహువులచేత, తేరుశ్చదాటిరి.

తా. అపుడు కొందరు నావలపై ఎక్కిరి. కొందరు తెప్పలపై ఎక్కి దాటిరి. కొందరు కడవల సహాయముతో తేలుచూ దాటిరి. మరి కొందరు చేతులతో ఈది దాటిరి. 20

మూ. సా పుణ్యా ధ్వజినీ గఙ్గాం దాశైఃసంతారితా స్వయమ్,
మైత్రే ముహూర్తే ప్రయయౌ ప్రయాగవనముత్తమమ్.

ప్ర. అ. దాశైఃపల్లెవారిచేత, స్వయమ్=స్వయముగా, గఙ్గామ్=గంగా నదిని, సంతారితా=దాటింపబడిన, పుణ్యా=పవిత్రమైన, సా ధ్వజినీ = ఆ సేన, మైత్రే ముహూర్తే=మైత్ర మను ముహూర్తమునందు, ఉత్తమమ్ = శ్రేష్ఠ మైన, ప్రయాగవనమ్ = ప్రయాగవనమును, ప్రయయౌ=పొందెను.

తా. ఆ పల్లెవారు స్వయముగా దాటింపగా, పవిత్ర మైన ఆ సేన గంగా నదిని దాటి మైత్రముహూర్తమునందు శ్రేష్ఠ మైన ప్రయాగవనమును చేరెను. 21

మూ. ఆశ్వాసయిత్వా చ చమూం మహాత్మా
నివేశయిత్వా చ యథోపజోషమ్,
ద్రష్టుం భరద్వాజమృషిప్రవర్యం
మృత్విగ్వృతఃసన్ భరతఃప్రతస్థే. 22

ప్ర. అ. మహాత్మా=మహాత్ము డైన, భరతఃభరతుడు, చమూమ్ = సేనను, ఆశ్వాసయిత్వా=విశ్రమింపచేసి, యథోపజోషమ్ = యథాసుఖముగా, నివేశయిత్వా=విడియచేసి, ఋషిప్రవర్యమ్=ఋషిశ్రేష్ఠు డైన, భరద్వాజమ్=భర ద్వాజుని, ద్రష్టుమ్=చూచుటకు, ఋత్విగ్వృతస్సన్=ఋత్విక్కులతో కూడినవా డై, ప్రతస్థేబయలుదేరెను.

తా. పూజ్యు డైన భరతుడు మంచి మాటలచే సేనకు విశ్రాంతి కలుగజేసి, దానిని సుఖముగా నుండునట్లు విడియచేసి, ఋషులలో శ్రేష్ఠు డైన భరద్వాజుని చూచుటకై ఋత్విక్కులతో కూడ బయలుదేరి వెళ్లెను. 22

మూ. స బ్రాహ్మణస్యాశ్రమమభ్యుపేత్య
మహాత్మనో దేవపురోహితస్య,
దదర్శ రమ్యోటజవృక్షషణ్డం
మహద్వనం విప్రవరస్య రమ్యమ్. 23

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకోననవతితమః సర్గః.

ప్ర. అ సః=భరతుడు, దేవపురోహితస్య=దేవతలకు పురోహితుడు అయిన (భరద్వాజుడు దేవపురోహితు డైన బృహస్పతి కుమారు డగుటచే ఇట్లు చెప్ప బడినది.) మహాత్మనః=మహాత్ము డైన, బ్రాహ్మణస్య=ఆ బ్రాహ్మణునియొక్క, ఆశ్రమమ్=ఆశ్రమమును, అభ్యుపేత్య = సమీపించి, రమ్యోటజవృక్షషణ్డమ్ = రమ్య మైన పర్ణశాలలు, వృక్షసముదాయములు గల, విప్రవరస్య=ఆ బ్రాహ్మణ శ్రేష్ఠునియొక్క, రమ్యమ్ = సుందర మైన, మహత్ వనమ్ = గొప్ప వనమును, దదర్శ=చూచెను.

తా. భరతుడు దేవపురోహితుడు, మహాత్ముడు ఆయిన ఆ భరద్వాజుని ఆశ్రమమును సమీపించి, అంద మైన పర్ణశాలలు, వృక్షసముదాయములు గల ఆ బ్రాహ్మణోత్తముని సుందర మైన వనమును చూచెను. 23

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో ఎనుబదితొమ్మిదవ సర్గ సమాప్తము.

ఏభై నవతితమః సర్గః

[భరతుడు భరద్వాజమహర్షిని కలిసికొని సంభాషించుట. తన ఆశ్రమమున వసింపుమని భరద్వాజుడు బోధించుట].

మూ. భరద్వాజాశ్రమం దృష్ట్వా క్రోశాదేవ నరర్షభః,
బలం సర్వమవస్థాప్య జగామ సహ మన్త్రిభిః. 1
పద్భ్యామేవ హి ధర్మజ్ఞో న్యస్తశస్త్రపరిచ్ఛదః,
వసానో వాససీ క్షౌమే పురోధాయ పురోధసమ్. 2

ప్ర. అ. ధర్మజ్ఞః = ధర్మమును తెలిసిన, నరర్షభః = నరశ్రేష్ఠు డైన, ఆ భరతుడు, క్రోశాదేవ = కోసు దూరమునుండియే, భరద్వాజాశ్రమమ్ = భరద్వాజుని ఆశ్రమమును, దృష్ట్వా = చూచి, సర్వమ్ = సమస్త మైన, బలమ్ = సైన్యమును, అవస్థాప్య = నిలిపివేసి, న్యస్తశస్త్రపరిచ్ఛదః = విడువబడిన ఆయుధములు పరివారములు కలవాడై, క్షౌమే వాససీ = పట్టుబట్టలను, వసానః = ధరించినవాడై, పురోధనమ్ = పురోహితు డైన వసిష్ఠుని, పురోధాయ = ఎదుట ఉంచుకొని, మన్త్రిభిస్సహ = మంత్రులతో కూడ, పద్భ్యామ్ ఏవ = పాదములచేతనే, జగామ = వెళ్ళెను.

తా. ధర్మవేత్త యైన ఆ భరతుడు, కోసు దూరమునుండియే, భరద్వాజాశ్రమమును చూచి, సైన్యమును అక్కడనే నిలిపివేసి, ఆయుధములను పరివారమును విడిచివేసి, పట్టుబట్టలు ధరించినవా డై వశిష్ఠుని ఎదట ఉంచుకొని, మంత్రులతో కూడ కాలినడకనే ఆచటికి వెళ్ళెను. 1, 2

మూ. తతః సందర్శనే తస్య భరద్వాజస్య రాఘవః,
మన్త్రిణస్తానవస్థాప్య జగామానుపురోహితమ్. 3

ప్ర. అ తతః = ఆటుపిమ్మట, రాఘవః = భరతుడు, తాన్ మన్త్రిణః = ఆ మంత్రులను, తస్య భరద్వాజస్య = ఆ భరద్వాజునియొక్క, సందర్శనే =

కనబడు నంత దూరములో, ఆవస్థాప్య = నిలిపివేసి, అనుపురోహితమ్ = పురోహితు ననుసరించి, జగామ = వెళ్లెను.

తా. పిమ్మట ఆ భరతుడు భరద్వాజుడు కనబడునంత దూరములో మంత్రులను నిలిపివేసి తాను వసిష్ఠుని వెనుక నడిచి వెళ్లెను. 3

మూ. వసిష్ఠమథ దృష్ట్వైవ భరద్వాజో మహాతపాః,
సంచచాలాసనాత్తూర్ణం శిష్యానర్ఘ్యమితి బ్రువన్. 4

ప్ర. అ. అథ = అటుపిమ్మట, మహాతపాః = గొప్ప తపస్సుగల, భరద్వాజః = భరద్వాజుడు, వసిష్ఠమ్ = వసిష్ఠుని, దృష్ట్వైవ = చూడగానే, అర్ఘ్యమ్ ఇతి = అర్ఘ్యమును తీసుకొని రండు అని, శిష్యాన్ = శిష్యులను గూర్చి, బ్రువన్ = పలుకుచూ, తూర్ణమ్ = శీఘ్రముగా, ఆసనాత్ = ఆసనమునుండి, సంచచాల = = కదలెను.

తా. వసిష్ఠుని చూడగానే మహాతపశ్శాలి యైన భరద్వాజుడు, "అర్ఘ్యము అర్ఘ్యము" అని శిష్యులతో పలుకుచు వెంటనే ఆసనము నుండి లేచెను. 4

మూ. సమాగమ్య వసిష్ఠేన భరతేనాభివాదితః,
అబుధ్యత మహాతేజాః సుతం దశరథస్య తమ్. 5

ప్ర. అ. మహాతేజాః = గొప్ప తేజస్సు గల ఆ భరద్వాజుడు; వసిష్ఠేన = వసిష్ఠునితో, సమాగమ్య = కలిసి, భరతేన = భరతునిచే, అభివాదితః = నమస్కరింపబడినవాడై, తమ్ = అతనిని, దశరథస్య = దశరథునియొక్క, సుతమ్ = కుమారునిగా, అబుధ్యత = తెలుసుకొనెను.

తా. మహాతేజశ్శాలి యైన ఆ భరద్వాజుడు, వసిష్ఠునితో కలిసిన పిమ్మట భరతుడు ఆయనకు నమస్కరించెను. అపుడు అతడు దశరథుని కుమారుడు అని భరద్వాజునకు తెలిసెను. 5

మూ. తాభ్యామర్ఘ్యం చ పాద్యం చ దత్త్వా పశ్చాత్ఫలాని చ,
అనుపూర్వ్యాచ్చ ధర్మజ్ఞః పప్రచ్ఛ కుశలం కులే. 6

ప్ర. అ. ధర్మజ్ఞః = ధర్మములు ఎరిగిన ఆ భరద్వాజుడు, అనుపూర్వ్యాత్

= క్రమానుసారముగా, తాభ్యామ్ = వారిరువురకు, అర్ఘ్యం చ = అర్ఘ్యమును, పాద్యం చ = పాద్యమును, పశ్చాత్ = పిమ్మట, ఫలాని చ = ఫలములను, దత్త్వా = ఇచ్చి, కులే = కులమునందు, కుశలమ్ = క్షేమమును, పప్రచ్ఛ = అడిగెను.

తా. ధర్మములు తెలిసిన ఆ భరద్వాజుడు ఆ యిద్దరికిని క్రమము తప్ప కుండా అర్ఘ్యమును, పాద్యమును ఫలములను ఇచ్చి, "మీ కులములో అందరును క్షేమముగా ఉన్నారా?" అని (భరతుని) ప్రశ్నించెను.

వి. కొందరు వ్యక్తులు అతిథులుగా వచ్చి నపుడు వారి విద్యాతపో వయస్సులను బట్టి కొందరికి ముందు, కొందరికి తరువాత అతిథిసత్కారము చేయవలయును అని, క్రమము పాటించనిచో అపచారమని ధర్మశాస్త్రములు చెప్పుచున్నవి. "ఆనుపూర్వ్యాత్" అను దానికి ఇదే భావము. 6

మూ. అయోధ్యాయాం బలే కోశే మిత్రేష్వపి చ మన్త్రిషు,
జానన్ దశరథం వృత్తం న రాజానమువాహరత్. 7

ప్ర. ఆ. అయోధ్యాయామ్ = అయోధ్యయందు, బలే = సైన్యమునందు, కోశే = కోశమునందు, మిత్రేష్వపి చ = మిత్రులందు, మన్త్రిషు = మంత్రులందు, క్షేమమును ప్రశ్నించెను. వృత్తమ్ = మరణించిన వానినిగా, జానన్ = ఎరిగిన వాడై, రాజానమ్ = రాజైన, దశరథమ్ = దశరథుని గూర్చి, నోదాహరత్ = పేర్కొనలేదు.

తా. "అయోధ్యానగరము, సైన్యము, ధనాగారము, మీ మిత్రులు మంత్రులు అందరును కుశలమా" అని ప్రశ్నించెను కాని, దశరథమహారాజు మరణించె నని తెలిసినవా డగుటచే ఆతనిని గూర్చి ప్రశ్నించలేదు. 7

మూ. వసిష్ఠో భరతశ్చైనం పప్రచ్ఛతురనామయమ్,
శరీరేఽగ్నిషు వృక్షేషు శిష్యేషు మృగపక్షిషు. 8

ప్ర. ఆ. వసిష్ఠః = వసిష్ఠుడు, భరతశ్చ = భరతుడు, ఏనమ్ = ఇతనిని, శరీరే = శరీరమునందు, అగ్నిషు = అగ్నులయందు, వృక్షేషు = వృక్షములందు,

శిష్యేషు = శిష్యులందు, మృగపక్షిషు = మృగములయందు, పక్షులయందు, అనామయమ్ = బాధలు లేకుండుటను గూర్చి, పప్రచ్ఛతుః = అడిగిరి.

తా. "నీ శరీరమునకు, అగ్నులకు, వృక్షములకు, శిష్యులకు మృగపక్షులకు ఏ బాధలు లేవు కదా" అని వసిష్ఠుడు, భరతుడు ఆ భరద్వాజుని ప్రశ్నించిరి.

మూ. తథేతి తత్ప్రతిజ్ఞాయ భరద్వాజో మహాతపాః,
భరతం ప్రత్యువాచేదం రాఘవస్నేహబన్ధనాత్. 9

ప్ర. అ. మహాతపాః=గొప్ప తపస్సు గల, భరద్వాజః=భరద్వాజుడు, తథేతి = అట్లే ఉన్నది అని, తత్=ఆ క్షేమమును, ప్రతిజ్ఞాయ=తెలిపి, రాఘవ స్నేహబంధనాత్ = రామునియందలి స్నేహబంధమువలన, భరతం ప్రతి = భరతుని గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. మహాతపశ్శాలి యైన భరద్వాజుడు, "ఇక్కడ మేము అన్ని విధముల క్షేమముగా ఉన్నాము" అని తెలిపి రామునియందలి స్నేహమును పురస్క రించుకొని భరతునితో ఇట్లనెను. 9

మూ. కిమిహాగమనే కార్యం తవ రాజ్యం ప్రశాసతః,
ఏతదాచక్ష్వ మే సర్వం న హి మే శుద్ధ్యతే మనః. 10

ప్ర. అ. రాజ్యమ్ = రాజ్యమును, ప్రశాసతః = పరిపాలించుచున్న, తవ = నీకు, ఇహ = ఇచటికి, ఆగమనే = వచ్చుటయందు, కార్యమ్ = పని, కిమ్= ఏమిః ఏతత్ = దీనిని, సర్వమ్ = అంతను, మే=నాకు, ఆచక్ష్వ = చెప్పుము. మే=నాయొక్క, మనః=మనస్సు, న హి శుద్ధ్యతే = శుద్ధముగా (శంకారహిత ముగా) లేదు కదాఃఃః

నియుక్తః స్త్రీనియుక్తేన పిత్రా యోఽసౌ మహాయశాః,
వనవాసీ భవేతీహ సమాః కిల చతుర్దశ.

కచ్చిన్న తస్యాపాపస్య పాపం కర్తుమిహేచ్ఛసి,
అకణ్టకం భోక్తుమనా రాజ్యం తస్యానుజస్య చ. 13

ప్ర. అ. అమిత్రఘ్నమ్ = శత్రువులను సంహరించువాడు, ఆనన్దవర్ధనమ్ = ఆనందమును, వృద్ధి పొందించువాడూ అయిన, యం = ఏ రాముని, కౌసల్యా = కౌసల్య, సుషువే = కనెనో, యః = ఏ రాముడు, సభార్యః = భార్యాసహితు డై, భ్రాత్రా సహ = సోదరునితో కూడ, చిరమ్ = చిరకాలము, వనమ్ = వనమును గూర్చి, ప్రవ్రాజితః = పంపివేయ బడినాడో, మహాయశాః = గొప్ప కీర్తి గల, యః ఆసౌ = యే ఈ రాముడు, స్త్రీనియుక్తేన = భార్యచే ప్రేరేపింపబడిన, పిత్రా = తండ్రిచేత, చతుర్దశ = పదునాలుగు, సమాః = సంవత్సరములు, వనవాసీ = వనమునందు నివసించువాడవు, భవ = అగుము, ఇతి = అని, ఇహ = ఇపుడు, నియుక్తః = నియమింపబడినాడో, తస్య = అట్టి, ఆపాపస్య = పాపములు లేని రాముని విషయమునందును, తస్య = అతని, అనుజస్య చ = తమ్ముడైన లక్ష్మణుని విషయమునందును, పాపమ్ = పాపకార్యమును, కర్తుమ్ = చేయుటకై, అకణ్టకమ్ = శత్రువులు లేని, రాజ్యమ్ = రాజ్యమును, భోక్తుమనాః = అనుభవించుటకు కోరిక కలవాడవై, ఇహ = ఇపుడు, న ఇచ్ఛసి = ఇచ్ఛయించుట లేదు కదా!

తా. శత్రుసంహారకుడు, ఆనందమును వృద్ధి పొందించువాడు అయిన ఏ రాముని, కౌసల్య కనెనో, భార్యచే ప్రేరితుడైన తండ్రి "పదునాలుగు సంవత్సరములు అరణ్యములో నివసించుము" అని ఆజ్ఞాపించగా మహాయశశ్శాలి యైన యే రాముడు భార్యాసోదరసహితు డై చిరకాలము పాటు, అరణ్యమునకు వెళ్ళిపోయెనో, అట్టి పాపరహితు డైన రాముని విషయమునందును, ఆతని తమ్ముని విషయమునందును, నీవు ఎట్టి అటంకములు లేని రాజ్యమును అనుభవించవలెను అను అభిలాషతో, పాపకార్యమును చేయుటకై ప్రయత్నించుటలేదు కదా! 13

మూ. ఏవముక్తో భరద్వాజం భరతః ప్రత్యువాచ హ,
పర్యశ్రునయనో దుఃఖాద్వాచా సంసజ్జమానయా. 14

ప్ర.అ. ఏవమ్ = ఇట్లు, ఉక్తః = పలుకబడిన, భరతః = భరతుడు, దుఃఖాత్

= దుఃఖమువలన, పర్యశ్రునయనః = కన్నీళ్ళతో నిండిన నేత్రములు కలవాడై, సంసజ్జమానయా=తొట్రుపడుచున్న, వాచా = వాక్కుతో, భరద్వాజమ్ = భరద్వాజునిగూర్చి, ప్రత్యువాచ హ=తిరిగి పలికెను.

తా. భరతుడు అ మాటలు విని, దుఃఖముతో కన్నీళ్లు కార్చుచు, తొట్రుపడుచున్న మాటలతో, భరద్వాజునితో ఇట్లు పలికెను. 14

మూ. హతోఽస్మి యది మామేవం భగవానపి మన్యతే,
మత్తో న దోషమాశఙ్కే నైవం మామనుశాస్తు హి. 15

ప్ర. అ. భగవానపి=పూజ్యుడ వైన నీవు గూడ, మామ్=నన్ను గూర్చి, ఏవమ్ = ఇట్లు, మన్యతే యది = తలచుచున్నట్లైతే, హతః అస్మి=చంపబడిన వాడ నగుచున్నాను. మత్తః = నావలన, దోషమ్=దోషమును, న ఆశఙ్కే = శంకించను. మామ్=నన్ను, ఏవమ్=ఇట్లు, న అనుశాస్తు హి=శాసింపవద్దు.

తా. పూజ్యుడ వైన నీవు కూడ నన్ను గూర్చి ఇట్లు భావించినచో, నన్ను చంపివేసినట్లే. నావలన ఎట్టి దోషమును లేదు. నన్ను గూర్చి నీవు ఈ విధముగా పలుకరాదు. 15

మూ. న చైతదిష్టం మాతా మే యదవోచన్మదన్తరే,
నాహమేతేన తుష్టశ్చ న తద్వచనమాదదే. 16

ప్ర. అ. మే మాతా=నా తల్లి, మదన్తరే=నేను దూరముగా నున్నపుడు, యత్=దేనిని, అవోచత్=పలికెనో, ఏతత్=ఇది, ఇష్టమ్=నాకు ఇష్ట మైనది, న చ=కాదు. ఏతేన=దీనిచేత, అహమ్=నేను, తుష్టశ్చ=సంతోషించినవాడను, న = కాను. తద్వచనం = ఆమె మాటను, న ఆదదే=స్వీకరించను.

తా. నేను లేని సమయమున నా తల్లి పలికిన మాట లన్నీ నాకుఇష్టము కాదు. వాటిచే నేను సంతోషించలేదు. వాటిని నేను సమ్మతింపను. 16

మూ. అహం తు తం నరవ్యాఘ్రముపయాతః ప్రసాదకః,
ప్రతినేతుమయోధ్యాం చ పాదౌ తస్యాభివన్దితుమ్. 17

ప్ర. అ. అహం తు = నే నైతే, నరవ్యాఘ్రమ్=నరశ్రేష్ఠు డైన, తమ్=

ఆ రాముని, ప్రసాదకః = అనుగ్రహింపచేసుకొన నున్నవాడనై, అయోధ్యామ్= అయోధ్యను గూర్చి, ప్రతినేతుమ్ = తీసుకొనివెళ్లుటకై, తస్య = అతనియొక్క, పాదౌ = పాదములను, అభినన్దితుం చ = నమస్కరించుటకును, ఉపయాతః = వచ్చినాను.

తా. నేను ఇపుడు పురుషులలో శ్రేష్ఠు డైన ఆ రాముని పాదములకు నమస్కరించుటకు, ఆతనిని అనుగ్రహింపచేసుకొని మరల అయోధ్యకు తీసుకొని వెళ్లుటకు వచ్చి యున్నాను. 17

మూ. త్వం మామేవంగతం మత్వా ప్రసాదం కర్తుమర్హసి,
శంస మే భగవన్ రామః క్వ సంప్రతి మహీపతిః. 18

ప్ర. అ. భగవన్=ఓ పూజ్యుడా ! త్వమ్=నీవు, మామ్=నన్ను, ఏవం గతమ్ = ఇట్టి పరిస్థితులలో ఉన్నవానినిగా, మత్వా=తెలిసికొని, ప్రసాదమ్ = అనుగ్రహమును, కర్తుమ్ = చేయుటకు, అర్హసి = తగియున్నావు. మహీపతిః= రాజైన, రామః = రాముడు, సంప్రతి = ఇపుడు, క్వ=ఎక్కడ: మే = నాకు, శంస = చెప్పుము.

తా. ఓ మహామునీ ! నేను ఇట్టి పరిస్థితులలో ఉన్నట్లు తెలిసికొని, నన్ను అనుగ్రహింపుము. మహారా జైన రాముడు ఇపుడు ఎక్కడ ఉన్నాడో నాకు తెలుపుము. 18

మూ. వశిష్ఠాదిభి ఋత్విగ్భి ర్యాచితో భగవాంస్తతః,
ఉవాచ తం భరద్వాజః ప్రసాదాత్ భరతం వచః. 19

ప్ర. అ. తతః = అటు పిమ్మట, వశిష్ఠాదిభిః = వసిష్ఠుడు మొద లైన, ఋత్విగ్భిః = ఋత్విక్కులచేత, యాచితః = ప్రార్థింపబడిన, భగవాన్ = పూజ్యు డైన, భరద్వాజః = భరద్వాజుడు, ప్రసాదాత్ = అనుగ్రహమువలన, తం భరతమ్ = ఆ భరతుని గూర్చి, వచః = వాక్కును, ఉవాచ = పలికెను.

తా. వసిష్ఠాదిరుత్విక్కులు కూడ ప్రార్థింపగా, పూజ్యు డైన ఆ భరద్వాజుడు, ప్రసన్నుడై, భరతునితో ఇట్లు పలికెను. 19

మూ. త్వయ్యేతత్పురుషవ్యాఘ్ర యుక్తం రాఘవవంశజే,
గురువృత్తిర్దమశ్చైవ సాధూనామనుయాయితా. 20

ప్ర. ఆ పురుషవ్యాఘ్ర = ఓ పురుషశ్రేష్ఠుడా ! గురువృత్తిః = గురువుల విషయమున సత్ప్రవర్తనము, దమశ్చైవ = ఇంద్రియనిగ్రహము, సాధూనామ్ = సత్పురుషులయొక్క, అనుయాయితా = అనుసరించి యుండుట, ఏతత్ = ఇది అంతయు, రాఘవవంశజే = రఘువంశమునందు పుట్టిన, త్వయి = నీయందు, యుక్తమ్ = యుక్తముగా నున్నది.

తా. పురుషులలో శ్రేష్ఠుడవైన ఓ భరతా ! గురువుల విషయమున సత్ప్రవర్తనము, ఇంద్రియనిగ్రహము, సత్పురుషులను అనుసరించి ఉండుట, ఇవన్నీ రఘువంశములో జన్మించిన నీకు తగిఉన్నవి. 20

మూ. జానే చైతన్మనస్స్థం తే దృఢీకరణమస్వితి,
అపృచ్ఛం త్వాం తవాత్యర్థం కీర్తిం సమభివర్ధయన్. 21

ప్ర. అ. తే = నీయొక్క, మనస్స్థమ్ = మనస్సులో ఉన్న, ఏతత్ = ఈ విషయమును, జానే చ = ఎరుగుదును. దృఢీకరణమ్ = ఆ విషయమునకు దృఢత్వమును చేయుట, అస్తు = అగుగాక ! ఇతి = అని, తవ = నీయొక్క, కీర్తిమ్ = కీర్తిని, అత్యర్థమ్ = మిక్కిలి, సమభివర్ధయన్ = వృద్ధిపొందించుచున్నవాడనై, త్వామ్ = నిన్ను, అపృచ్ఛమ్ = అడిగితిని.

తా. నీ మనస్సులోని భావము నాకు తెలియును. అయినను దానిని ధ్రువీకరించుకొనుటకును, నీ కీర్తిని అభివృద్ధిచేయుటకును, నిన్ను ఇట్లు ప్రశ్నించితిని.

మూ జానే చ రామం ధర్మజ్ఞం ససీతం సహలక్ష్మణమ్,
అసౌ వసతి తే భ్రాతా చిత్రకూటే మహాగిరౌ. 22

ప్ర. అ. ధర్మజ్ఞమ్ = ధర్మము నెరిగినవాడు, ససీతమ్ = సీతతో కూడినవాడు, సలక్ష్మణమ్ = లక్ష్మణునితో కూడినవాడు అయిన, రామమ్ = రాముని, జానే చ = ఎరుగుదును, అసౌ = ఈ, తే భ్రాతా = నీ సోదరుడు, చిత్రకూటే = చిత్రకూట మను, మహాగిరౌ = మహాపర్వతమునందు, వసతి = నివసించుచున్నాడు.

తా. ధర్మజ్ఞు డైన రాముడు సీతాలక్ష్మణసహితు డై, ఎక్కడ వున్నాడో నాకు తెలియును. నీసోదరు డైన రాముడు చిత్రకూటపర్వతము నందు నివసించు చున్నాడు. 22

మూ. శ్వస్తు గన్తాసి తం దేశం వసాద్య సహ మన్త్రిభిః,
ఏతన్మే కురు సుప్రాజ్ఞ కామం కామార్థకోవిద. 23

ప్ర. అ. తం దేశమ్=ఆ ప్రదేశమును గూర్చి, శ్వఃస్తు=రేపు, గన్తాసి = వెళ్లగలవు, అద్య=నేడు, మన్త్రిభిస్సహ=మంత్రులతో కూడ, వస = ఇక్కడ నివసించుము. సుప్రాజ్ఞ=మిక్కిలి బుద్ధిమంతుడా! కామార్థకోవిద = కామార్థము లను తెలిసినవాడా! మే=నాయొక్క, ఏతత్=ఈ, కామం=కోరికను, కురు= చేయుము.

తా. నీవు రేపు ఆక్కడకు వెళ్ళవచ్చును. మంత్రిసహితుడ వై, నేడు ఇక్క డనే ఉండుము. ఓ మహాబుద్ధిశాలీ! కామార్థములను తెలిసినవాడా! ఈ నా కోరికను తీర్చుము. 23

మూ. తతస్తథేత్యేవముదారదర్శనః
ప్రతీతరూపో భరతోఽబ్రవీద్వచః,
చకార బుద్ధిం చ తదా తదాశ్రమే
నిశానివాసాయ నరాధిపాత్మజః. 24

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
నవతితమః సర్గః.

ప్ర. అ. ఉదారదర్శనః=గొప్పబుద్ధి కలవాడు అయిన, భరతః=భరతుడు, ప్రతీతరూపః=చాలా సంతోషించినవా డై, తతః=పిమ్మట, తథా = అట్లే, ఇత్యే వమ్=అని, వచః=వాక్యమును, అబ్రవీత్=పలికెను. తదా = ఆపుడు, నరాధి పాత్మజః=రాజకుమారుడు, తదాశ్రమే=ఆ ఆశ్రమమునందు, నిశానివాసాయ = రాత్రియందు నివసించుటకై, బుద్ధిమ్=బుద్ధిని, చకార=చేసెను.

తా. ఉత్తమ మైన ఆలోచన కల భరతుడు చాల సంతోషించి, అట్లే అగు గాక అని పలికెను. అపుడు ఆ రాజకుమారుడు ఆ రాత్రి ఆశ్రమమునందు నివసించుటకు నిశ్చయించుకొనెను. 24

'బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో తొంబదవ సర్గ సమాప్తము.

అథ ఏకనవతితమ సర్గః

[సైన్యసమేతుడగు భరతునకు భరద్వాజు డాతిథ్యమిచ్చుట.]

మూ. కృతబుద్ధిం నివాసాయ తత్రైవ స మునిస్తదా,
భరతం కైకయీపుత్రమాతిథ్యేన న్యమన్త్రయత్. 1

ప్ర. అ. సః=ఆ, మునిః=ముని, తదా=అపుడు, తత్రైవ=అక్కడనే, నివాసాయ=నివాసముకొరకు, కృతబుద్ధిమ్ =చేయబడిన బుద్ధి గల, కైకయీ పుత్రమ్=కైకేయి పుత్రు డైన, భరతమ్=భరతుని, ఆతిథ్యేన=ఆతిథ్యముచేత, న్యమన్త్రయత్=నియంత్రణముచేసెను.

తా. ఆ భరద్వాజుడు, అపుడు అక్కడ నివసించుటకు, నిర్ణయించు కొనిన భరతునితో "నేను ఇచ్చు ఆతిథ్యమును స్వీకరింపుము" అని కోరెను: 1

మూ. అబ్రవీద్భరతస్త్వేనం నన్విదం భవతా కృతమ్,
పాద్యమర్ఘ్యం తథాతిథ్యం వనే యదుపపద్యతే. 2

ప్ర. అ. భరతస్తు=భరతు డైతే, ఏనమ్=ఈ భరద్వాజమునిని గూర్చి, అబ్రవీత్=వలికెను. భవతా=నీచేత, పాద్యమ్=పాద్యము, అర్ఘ్యమ్=అర్ఘ్యము, తథా=పరియు, వనే= వనమునందు, యత్=ఏది, ఉపపద్యతే=లభించునో అట్టి, ఇదమ్ ఆతిథ్యమ్=ఈ ఆతిథిసత్కారము, కృతం ను = చేయబడినది కదా:

తా. భరతు డైతే భరద్వాజునితో ఇట్లనెను. "పాద్యము, అర్ఘ్యము, అరణ్యములో లభించు ఈ ఆతిథ్యము నీవు నాకు ఇచ్చియే ఉన్నావు కదా: 2

మూ. అథోవాచ భరద్వాజో భరతం ప్రహసన్నివ,
జానే త్వాం ప్రీతిసంయుక్తం తుష్యేస్త్వం యేన కేనచిత్.

ప్ర. అ. అథ=అటు పిమ్మట, భరద్వాజః=భరద్వాజుడు, ప్రహసన్నివ =నవ్వుచు, భరతమ్ = భరతుని గూర్చి, ఉవాచ = పలికెను. త్వామ్=నిన్ను, ప్రీతిసంయుక్తమ్ = ప్రేమతో కూడిన వానినిగా, జానే = ఎరుగుదును. త్వమ్= నీవు, యేన కేన చిత్ = దేనితో నైనను, తుష్యేః = సంతసించెదవు.

తా. పిమ్మట భరద్వాజుడు చిరునవ్వు నవ్వుచు, భరతునితో ఇట్లనెను. నీవు సంతుష్టి కలవాడ వని ఎరుగుదును. నీకు ఏమి ఇచ్చినను దానితో తృప్తి పడెదవు. 3

మూ. సేనాయాస్తు తవైతస్యాః కర్తుమిచ్ఛామి భోజనమ్,
మమ ప్రీతిర్భవారూపా తథార్హో మనుజర్షభ. 4

ప్ర. అ. మనుజర్షభ = ఓ మనుజశ్రేష్ఠుడా, తవ = నీయొక్క, ఏతస్యాః = ఈ, సేనాయాః = సేనకు, భోజనమ్ = భోజనమును, కర్తుమ్=చేయుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను. మమ = నాయొక్క, ప్రీతిః = ఆనందము, యథా= రూపా = ఏ విధముగా నున్నదో, తథా=ఆ విధముగా, అర్హః = తగినవాడవు.

తా. ఓ మనుజశ్రేష్ఠుడా! నీ సేన కంతకును భోజనము ఏర్పరుపవలె నని కోరుచున్నాను. ఏ విధముగా చేసిన నాకు ఆనందము కలుగునో ఆ విధముగా సత్కరించుటకు నీవు తగినవాడవు. 4

మూ. కిమర్థం చాపి నిక్షిప్య దూరే బలమిహాగతః,
కస్మాన్నేహోపయాతోఽసి సబలః పురుషర్షభ. 5

ప్ర. అ. పురుషర్షభ = ఓ పురుషశ్రేష్ఠుడా! కిమర్థమ్ = ఎందువలన, బలమ్ = సేనను, దూరే = దూరమునందు, నిక్షిప్య = ఉంచి, ఇహ = ఇచటికి, ఆగతః=వచ్చినావు? ఇహ=ఇచటికి, సబలః=సేనతో కూడినవాడవై, కస్మాత్= ఏ కారణమువలన, న ఉపయాతః అసి = రాలేదు.

తా. ఓ పురుషశ్రేష్ఠుడా! నీ సైన్యమును దూరముగా ఉంచి ఇక్కడికి వచ్చినా వేమి? సైన్యముతో కూడ ఎందుకు రాలేదు. 5

మూ. భరతః ప్రత్యువాచేదం ప్రాఞ్జలిస్తం తపోధనమ్,
ససైన్యో నోపయాతోఽస్మి భగవన్భగవద్భయాత్. 6

ప్ర. అ. భరతః = భరతుడు, ప్రాఞ్జలిః = కట్టబడిన దోసిలి కలవాడై, తపోధనమ్ = తపస్సే ధనముగా గల, తమ్ = ఆ భరద్వాజుని గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, ప్రత్యువాచ = తిరిగి పలికెను. భగవన్ = ఓ పూజ్యుడా! భగవద్భయాత్ = పూజ్యుడ వైన నీ నుండి భయమువలన, ససైన్యః = సైన్యముతో కూడినవాడనై, నోపయాతోఽస్మి = రాలేదు.

తా. భరతుడు చేతులు జోడించి నమస్కరించుచు, భరద్వాజునితో ఇట్లనెను. ఓ పూజ్యుడా! నేను నీకు భయపడి ఇక్కడకు సేనను తీసుకొని రాలేదు.

మూ. రాజ్ఞా చ భగవన్నిత్యం రాజపుత్రేణ వా సదా,
యత్నతః పరిహర్తవ్యా విషయేషు తపస్వినః. 7

ప్ర. అ. భగవన్ = పూజ్యుడా! రాజ్ఞా చ = రాజుచేతగాని, రాజపుత్రేణ వా = రాజపుత్రునిచేత గాని, విషయేషు = దేశములయందు, సదా = ఎల్లప్పుడు, తపస్వినః = మునులు, యత్నతః = ప్రయత్నమువలన, పరిహర్తవ్యాః = పరిహరింపతగినవారు.

తా. ఓ పూజ్యుడా! రాజుగాని రాజపుత్రుడు గాని ఎల్లపుడును దేశములో ప్రయత్నపూర్వకముగా మునులకు దూరముగా సంచరించవలెను. 7

మూ. వాజిముఖ్యా మనుష్యాశ్చ మత్తాశ్చ వరవారణాః,
ప్రచ్ఛాద్య భగవన్భూమిం మహతీమనుయాన్తి మామ్.

ప్ర. అ. భగవన్ = ఓ పూజ్యుడా! వాజిముఖ్యాః = ఉత్తమ మైన అశ్వములు, మనుష్యాశ్చ = మనుష్యులు, మత్తాః = మదించిన, వరవారణాశ్చ = శ్రేష్ఠమైన ఏనుగులు, మహతీమ్ = విశాల మైన, భూమిమ్ = భూమిని, ప్రచ్ఛాద్య = ఆచ్ఛాదించి, మామ్ = నన్ను, అనుయాన్తి = అనుసరించి వచ్చుచున్నవి.

తా. ఓ మహాముని! ఉత్తమ మైన అశ్వములు, మనుష్యులు, మదించిన శ్రేష్ఠ మైన గజములు విశాలమైన భూమిని ఆక్రమించుచు నా వెనుక వచ్చుచున్నవి. 8

మూ. తే వృక్షానుదకం భూమిమాశ్రమేషూటజాంస్తథా,
న హింస్యురితి తేనాఽహమేక ఏవ సమాగతః. 9

ప్ర. అ. తే=అవి, ఆశ్రమేషు = ఆశ్రమములందు, వృక్షాన్=వృక్షములను, ఉదకమ్ = ఉదకమును, భూమిమ్ = భూమిని, తథా=మరియు, ఉటజాన్ = పర్ణశాలను, న హింస్యుః = హింసింపకుండుగాక: ఇతి = అని తలచి, తేన = ఆ కారణముచేత, అహమ్ = నేను, ఏక ఏవ = ఒక్కడనే, సమాగతః = వచ్చినాను.

తా. ఆ సైన్యములు ఆశ్రమములో నున్న వృక్షములను, ఉదకములను భూమిని, పర్ణశాలను పాడుచేయును అను భయముచే అట్లు జరుగకుండుటకై నేను ఒక్కడనే వచ్చినాను. 9

మూ. అనీయతామితస్సేనేత్యా జ్ఞప్తః పరమర్షిణా,
తతస్తు చక్రే భరతః సేనాయాః సముపాగమమ్. 10

ప్ర. అ. తతస్తు = అటుపిమ్మట, సేనా = సేన, ఇతః = ఇక్కడికి, ఆనీయతామ్ = తీసికొని రాబడుగాక. ఇతి = అని, పరమర్షిణా = ఆ మహర్షిచేత, ఆజ్ఞప్తః=ఆజ్ఞాపింపబడిన, భరతః = భరతుడు, సేనాయాః = సేనయొక్క, సముపాగమమ్ = రాకను, చక్రే=చేసెను.

తా. పిమ్మట "సైన్యమును ఇక్కడకు తీసికొని రమ్ము" అని ఆ మహర్షి ఆజ్ఞాపింపగా భరతుడు సైన్యమును రప్పించెను. 10

మూ. అగ్నిశాలాం ప్రవిశ్యాథ పీత్వాపః పరిమృజ్య చ,
ఆతిథ్యస్య క్రియాహేతోర్విశ్వకర్మాణమాహ్వయత్. 11

ప్ర. అ. అథ = పిమ్మట, అగ్నిశాలామ్ = అగ్నిశాలను, ప్రవిశ్య = ప్రవేశించి, ఆపః = ఉదకమును, పీత్వా=త్రాగి, పరిమృజ్య చ=ఉదకముతో అవయవములను తుడుచుకొని, ఆతిథ్యస్య=ఆతిథ్యముయొక్క, క్రియాహేతోః= చేయుటకొరకై, విశ్వకర్మాణమ్ = విశ్వకర్మను, ఆహ్వయత్=పిలచెను.

తా. పిదప భరద్వాజుడు అగ్నిగృహములో ప్రవేశించి, ఆచమనము చేసి, అవయవముల పరిమార్జనము చేసుకొని ఆతిథ్యమును ఏర్పరచుటకు విశ్వకర్మను ఆహ్వానించెను. 11

మూ. ఆహ్వాయే విశ్వకర్మాణమహం త్వష్టారమేవ చ,
ఆతిథ్యం కర్తుమిచ్ఛామి తత్ర మే సంవిధీయతామ్. 12

ప్ర. అ. అహమ్=నేను, ఆతిథ్యమ్=ఆతిథ్యమును, కర్తుమ్=చేయుటకు, ఇచ్ఛామి=కోరుచున్నాను. త్వష్టారమ్ ఏవ చ = గృహాదినిర్మాణము చేయు, విశ్వకర్మాణమ్=విశ్వకర్మను, ఆహ్వాయే=పిలుచుచున్నాను. తత్ర = ఆ ఆతిథ్యము విషయమున, మే=నాకు, సంవిధీయతామ్=ఏర్పాటు చేయబడుగాక!

తా. ఆతిథ్యము ఇవ్వ గోరుచున్న నేను గృహాదులు నిర్మించు విశ్వకర్మను ఆహ్వానించుచున్నాను. అతడు వచ్చి తగు ఏర్పాట్లు చేయుగాక!

మూ. ఆహ్వాయే లోకపాలాంస్త్రీన్ దేవాన్ శక్రముఖాంస్తథా,
ఆతిథ్యం కర్తుమిచ్ఛామి తత్ర మే సంవిధీయతామ్. 13

ప్ర. అ. తథా = మరియు, శక్రముఖాన్ = దేవేంద్రుడు మొద లైన, లోకపాలాన్=లోకపాలకు లైన, త్రీన్ దేవాన్ = ముగ్గురు దేవతలను, అహ్వాయే = ఆహ్వానించుచున్నాను. ఆతిథ్యమ్ = ఆతిథ్యమును, కర్తుమ్ = చేయుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను. తత్ర = ఆ విషయమునందు, మే = నాకు, సంవిధీయతామ్ = ఏర్పాట్లు చేయబడుగాక.

తా. దేవేంద్రుడు మొదటగల యమ, వరుణ, కుబేరులు అను లోకపాలకులు ముగ్గురిని ఆహ్వానించుచున్నాను. నేను భరతునకు ఆతిథ్యము చేయగోరుచున్నాను. కావున వారు వచ్చి తగు ఏర్పాట్లు చేయుదురు గాక: 13

మూ. ప్రాక్స్రోతసశ్చ యా నద్యః ప్రత్యక్స్రోతస ఏవ చ,
పృథివ్యామన్తరిక్షే చ సహాయాన్త్వద్య సర్వశః. 14

ప్ర. అ. యాః నద్యః=ఏ నదులు, ప్రాక్స్రోతసశ్చ=తూర్పుగా ప్రవహించు ప్రవాహములు కలవో, ప్రత్యక్స్రోతస ఏవ చ = పశ్చిమముగా ప్రవహించు ప్రవాహములు కలవో, పృథివ్యామ్=భూమియందు, అంతరిక్షే చ=అంతరిక్షమునందు ఉన్న ఆ నదులు, సర్వశః=నలువైపుల నుండి, అద్య=ఇపుడు, సహ ఆయాన్తు = కలిసి వచ్చు గాక.

తా. భూమిపైన, అంతరిక్షమునందు, తూర్పుగాను, పడమటవైపునకు ప్రవహించు నదు లన్నియు కలిసి ఇపుడు నలువైపులనుండి వచ్చుగాక: 14

మూ. అన్యాః స్రవన్తు మైరేయం సురామన్యాః సునిష్ఠితామ్,
అపరా శ్చోదకం శీతమిక్షుకాణ్డరసోపమమ్. 15

ప్ర. అ. అన్యాః=కొన్ని నదులు, మైరేయమ్=మైరేయ మను మద్యమును, స్రవన్తు=స్రవించుగాక: అన్యాః=మరికొన్ని నదులు, సునిష్ఠితామ్ = బాగుగా తయారుచేయబడిన, సురామ్ = కల్లును, స్రవించుగాక: అపరాశ్చ=మరి కొన్ని నదులు, ఇక్షుకాణ్డరసోపమమ్= చెఱకురసముతో సమాన మైన, శీతమ్=చల్లని, ఉదకమ్=ఉదకమును, స్రవంతు=స్రవించుగాక:

తా. కొన్ని నదులు మైరేయ మను మద్యమును, కొన్ని నదులు బాగుగా తయారు చేయబడిన సురను, మరికొన్ని నదులు చెఱకురసము వలె మధుర మైన చల్లని ఉదకమును స్రవించుగాక:

మూ. ఆహ్వయే దేవగన్ధర్వాన్విశ్వావసుహాహాహుహూన్,
తథైవాప్సరసో దేవీర్గన్ధర్వీశ్చాపి సర్వశః. 16

ప్ర. అ. దేవగన్ధర్వాన్ =దేవగన్ధర్వు లైన, విశ్వావసుహాహాహుహూన్= విశ్వావసువును, హాహాను, హూహూను, తథైవ=మరియు, దేవీః = దేవజాతికి చెందినవారు అయిన, గన్ధర్వీశ్చాపి=గంధర్వజాతికి చెందినవారు అయిన, అప్స రసఃఅప్సరసలను, సర్వశఃనలువైపులనుండి, ఆహ్వయే=పిలచుచున్నాను.

తా. దేవగంధర్వు లైన విశ్వావసు, హాహా, హూహూలను, దేవజాతికి చెందిన అప్సరసలను, గంధర్వజాతికి చెందిన అప్సరసలను నలువైపులనుండి ఆహ్వానించుచున్నాను. 16

మూ. ఘృతాచీమథ విశ్వాచీం మిశ్రకేశీమలంబుసామ్,
నాగదన్తాం చ హేమాం చ హిమామద్రికృతస్థలామ్. 17

ప్ర. అ. అథ=మరియు, ఘృతాచీమ్=ఘృతాచి యను అప్సర స్త్రీని, విశ్వాచీమ్ = విశ్వాచిని, మిశ్రకేశీమ్ = మిశ్రకేశిని, అలంబుసామ్=అలంబు సను, నాగదన్తాం చ=నాగదంతను, హేమాం చ=హేమను, అద్రికృతస్థలామ్

=పర్వతములందు చేయబడిన నివాసస్థానము గల, హిమామ్=హిమను పిలచుచున్నాను.

తా. ఘృతాచి, విశ్వాచి, మిశ్రకేశి, అలంబుస, నాగదంత, హేమ అను అప్సరసస్త్రీలను, పర్వతముపై నివసించు హిమ అను అప్సరసను ఆహ్వానించుచున్నాను. 17

మూ. శక్రం యాశ్చోపతిష్ఠన్తి బ్రహ్మాణం యాశ్చ యోషితః,
సర్వాస్తుంబురుణా సార్ధమాహ్వయే సపరిచ్ఛదాః. 18

ప్ర. అ. యాశ్చ=ఏ, యోషితః=స్త్రీలు, శక్రమ్ = దేవేంద్రుని, ఉపతిష్ఠన్తి=సేవించుచున్నారో, యాశ్చ = ఏ స్త్రీలు, బ్రహ్మాణమ్ = బ్రహ్మను, సేవించుచున్నారో, సపరిచ్ఛదాః=ఉపకరణములతో కూడిన, సర్వాః=వారినందరిని, తుంబురుణా సార్ధమ్=తుంబురునితోగూడ, ఆహ్వయే=పిలుచుచున్నాను.

తా. దేవేంద్రుని సేవించుచున్న స్త్రీలను, బ్రహ్మను సేవించు స్త్రీలను, తుంబురువును ఆహ్వానించుచున్నాను. వారు తమ తమ ఉపకరణములు తీసికొని రావలెను. 18

మూ. వనం కురుషు యద్దివ్యం వాసోభూషణపత్రవత్,
దివ్యం నారీఫలం శశ్వత్ తత్ కౌబేరమిహైతు చ. 19

ప్ర. అ. కురుషు=ఉత్తరకురుదేశమునందు, శశ్వత్=ఎల్లపుడు, వాసోభూషణపత్రవత్ = వస్త్రములు, అలంకారములు, పత్రములుగా కలది, దివ్యనారీఫలమ్=ఉత్తమస్త్రీలే ఫలములుగా గలది, కౌబేరం = కుబేరునికి సంబంధించిన, యత్=యే, దివ్యం వనమ్=దివ్యమైన వనము కలదో, తత్ = అది, ఇహ=ఇచటకు, ఏతు=వచ్చుగాక!

తా. ఎల్లపుడు వస్త్రములు, భూషణములు అను పత్రములతోను, ఉత్తమస్త్రీలు అను ఫలములతోను ప్రకాశించుచున్న కుబేరుని ఏ దివ్యవనము ఉత్తరకురు దేశమునందు ఉన్నదో అది ఇక్కడికి వచ్చుగాక! 19

మూ. ఇహ మే భగవాన్ సోమో విధత్తామన్నముత్తమమ్,
భక్ష్యంభోజ్యం చ చోష్యం చ లేహ్యం చ వివిధం బహు.

ప్ర. అ. భగవాన్ = భగవంతు డైన, సోమః = చంద్రుడు, మే = నా కొరకై, ఇహ = ఇక్కడ, ఉత్తమమ్ = ఉత్తమ మైన, అన్నమ్ = అన్నమును, వివిధమ్ = అనేకవిధము లైన, బహు = అధిక మైన, భక్ష్యమ్ = తినదగిన పిండివంటలను, భోజ్యమ్ = భుజింప దగిన వరి యన్నము మొదలగుదానిని, చోష్యమ్ = పీల్చదగిన చారు మొదలైన దానిని, లేహ్యం చ = నాక దగిన పచ్చళ్లు మొదలగు దానిని, పిధత్తామ్ = చేయుగాక:

తా. భగవంతు డైన చంద్రుడు ఇక్కడ నా కొరకై ఉత్తమ మైన అన్నమును, అనగా బహువిధము లైన భక్ష్యములను, భోజ్యములను, చోష్యములను, లేహ్యములను కల్పించుగాక: 20

మూ. విచిత్రాణి చ మాల్యాని పాదపప్రచ్యుతాని చ,
సురాదీని చ పేయాని మాంసాని వివిధాని చ. 21

ప్ర. అ. పాదపప్రచ్యుతాని = అపుడే చెట్లనుండి రాలిన, విచిత్రాణి = విచిత్ర మైన, మాల్యాని చ = పుష్పమాలలను, సురాదీని = మద్యము మొద లైన, పేయాని = త్రాగదగిన ద్రవ్యములను, వివిధాని = అనేక విధము లైన, మాంసాని చ = మాంసములను ఏర్పరుచుగాక:

తా. చంద్రుడు అపుడే చెట్లనుండి రాలి నూతనముగా నున్న వివిధ పుష్పమాలలను, సుర మొదలగు పేయములను, అనేకవిధము లైన మాంసము లను ఇచ్చుగాక: 21

మూ. ఏవం సమాధినా యుక్తస్తేజసాప్రతిమేన చ,
శిక్షాస్వరసమాయుక్తం తపసా చాబ్రవీన్మునిః. 22

ప్ర. అ. సమాధినా = ఏకాగ్రచిత్తముతోను, అప్రతిమేన = సాటి లేని, తేజసా చ = తేజస్సుతోను, తపసా చ = తపస్సుతోను, యుక్తః = కూడిన, మునిః = ఆ భరద్వాజముని, శిక్షాస్వరసమాయుక్తమ్ = శిక్షలో చెప్పిన స్వర ముతో కూడు నట్లుగా, ఏవమ్ = ఇట్లు, అబ్రవీత్ = పలికెను.

తా. సాటి లేని తేజస్సు, తపస్సు గల ఆ భరద్వాజుడు, ఏకాగ్రచిత్తు డై శిక్షలో చెప్పబడిన స్వరములను పాటించుచు, ఇట్లు పలికెను. 22

మూ. మనసా ధ్యాయతస్తస్య ప్రాఙ్ముఖస్య కృతాఞ్జలేః,
ఆజగ్ముస్తాని సర్వాణి దైవతాని పృథక్ పృథక్. 23

ప్ర. అ. తస్య = ఆ భరద్వాజమహాముని, ప్రాఙ్ముఖస్య = తూర్పునకు అభిముఖు డై, కృతాఞ్జలేః = కట్టబడిన దోసిలి కలవా డై, మనసా = మనస్సుతో, ధ్యాయతః = ధ్యానము చేయుచుండగా, సర్వాణి = సమస్త మైన, తాని దైవతాని = ఆ దేవతలు, పృథక్ పృథక్ = వేర్వేరుగా, ఆజగ్ముః = వచ్చిరి.

తా. ఆ భరద్వాజుడు తూర్పుదిక్కు వైపు తిరిగి, చేతులు జోడించి నమస్కరించుచు మనస్సులో ఈ విధముగా ధ్యానము చేయుచుండగానే, ఆహూతు లైన ఆ దేవత లందరును ఒక్కరొక్కరుగా అక్కడికి వచ్చిరి. 23

మూ. మలయం దర్దురం చైవ తతః స్వేదనుదోఽనిలః,
ఉపస్పృశ్య వవౌ యుక్తాః సుప్రియాత్మా సుఖః శివః. 24

ప్ర. అ. తతః = అటు పిమ్మట, అనిలః = వాయువు, మలయమ్ = మలయపర్వతమును, దర్దురం చైవ = దర్దురపర్వతమును, ఉపస్పృశ్య = స్పృశించి, యుక్తాః = సంబంధముచేత, సుప్రియాత్మా = మిక్కిలి ప్రియ మైన స్వరూపము కలదై, సుఖః = సుఖకర మై, శివః = మంగళకర మై, స్వేదనుదః = చెమటను తొలగించుచు, వవౌ = వీచెను.

తా. ఇంతలో వాయువు మలయదర్దురపర్వతములనుండి వచ్చుచు, శరీరములకు తాకుటచే సుఖానందములను కల్గించుచు, చెమటలనుతొలగించుచు మంగళకరముగా వీచెను. 24

మూ. తతోఽభ్యవర్షన్త ఘనా దివ్యాః కుసుమవృష్టయః,
దివ్యదున్దుభిఘోషశ్చ దిక్షు సర్వాసు శుశ్రువే. 25

ప్ర. అ. తతః = అటు పిమ్మట, దివ్యాః = దివ్యము లైన, కుసుమ వృష్టయః = పుష్పముల వర్షములు కలవి అయిన, ఘనాః = మేఘములు, అభ్య వర్షన్త = వర్షించినవి. సర్వాసు = సమస్త మైన, దిక్షు = దిక్కులయందు, దివ్య దున్దుభిఘోషశ్చ = దివ్యము లైన దుందుభుల ధ్వని కూడ, శుశ్రువే = విన బడెను.

తా. ఇంతలో దివ్యమైన మేఘములు వచ్చి, పుష్పవర్షములను వర్షించెను. దివ్యము లైన దుందుభుల ధ్వని అన్ని దిక్కులందును వినబడెను. 25

మూ. ప్రవవుశ్చోత్తమా వాతా ననృతుశ్చాప్సరోగణాః,
జగుశ్చ దేవగన్ధర్వా వీణాః ప్రముముచుః స్వరాన్. 26

ప్ర. అ. ఉత్తమాః = ఉత్తమ మైన, వాతాశ్చ = వాయువులు, ప్రవవుః = వీచినవి. అప్సరోగణాః = అప్సరస్త్రీగణములు, ననృతుశ్చ = నాట్యము చేసినవి. దేవగన్ధర్వాః = దేవతలు, గంధర్వులు, జగుశ్చ = గానము చేసిరి. వీణాః = వీణలు, స్వరాన్ = స్వరములను, ప్రముముచుః = విడచినవి.

తా. అపుడు వాయువులు సుఖకరముగా వీచెను. అప్సరసలు నృత్యము చేసిరి. దేవతలు గంధర్వులు గానములు చేసిరి. వీణాధ్వనులు అంతట వ్యాపించెను. 26

మూ. స శబ్దో ద్యాం చ భూమిం చ ప్రాణినాం శ్రవణాని చ
వివేశోచ్చరితః శ్లక్ష్ణః సమో లయసమన్వితః. 27

ప్ర. ఆ. ఉచ్చరితః = ఉచ్చరింపబడిన, శ్లక్ష్ణః = మధురమై, లయసమన్వితః = లయతో కూడిన దై, సమః = సముగా ఉన్న, సః శబ్దః = ఆ శబ్దము, ద్యాం చ = ఆకాశమును, భూమిం చ = భూమిని, ప్రాణినామ్ = ప్రాణులయొక్క, శ్రవణాని చ = చెవులను, వివేశ = ప్రవేశించెను.

తా. లయసమన్వితమై, మృదువుగాను, సముగాను, ఉన్న ఆ వీణాది ధ్వని ఆకాశమును భూమిని ప్రాణుల శ్రవణములను ప్రవేశించెను. 27

మూ. తస్మిన్నుపరతే శబ్దే దివ్యే శ్రోత్రసుఖే నృణామ్,
దదర్శ భారతం సైన్యం విధానం విశ్వకర్మణః. 28

ప్ర. ఆ. నృణామ్ = మనుష్యులయొక్క, శ్రోత్రసుఖే = చెవులకు సుఖకరమైన, తస్మిన్ = ఆ, దివ్యే శబ్దే = దివ్యమైన ధ్వని, ఉపరతే = శాంతించిన దగుచుండగా, భారతమ్ = భరతునకు సంబంధించిన, సైన్యమ్ = సైన్యము, విశ్వకర్మణః = విశ్వకర్మయొక్క, విధానమ్ = నిర్మాణమును, దదర్శ = చూచెను.

తా. మానవుల శ్రోత్రములకు సుఖకరమైన ఆ దివ్యధ్వని శాంతించిన పిమ్మట భరతుని సైన్యము విశ్వకర్మ చేసిన నిర్మాణమును చూచెను. 28

మూ. బభూవ హి సమా భూమిః సమన్తాత్ పఞ్చయోజనా,
కార్ష్ణాయైర్బహుభిశ్చన్నా నీలవైడూర్యసన్నిభైః. 29

ప్ర. అ. సమన్తాత్=ఆ చుట్టుప్రక్కల, పఞ్చయోజనా=అయిదు ఆమడల ప్రమాణము గల, భూమిః=భూమి, సమా=మిట్ట పల్లములు లేనిదిగాను, నీల వైడూర్యసన్నిభైః=నీలమణులతోను, వైడూర్యమాణిక్యములతోను, సమానమైన, బహుభిః=అనేక మైన, కార్ష్ణాయైః=పచ్చికబయళ్లచే, చన్నా=కప్పబడినదిగాను, బభూవ హి=అయెను.

తా. ఆ చుట్టుప్రక్కల ఆయిదు ఆమడల భూమి చదునుగా ఏర్పడెను. అంతటను ఇంద్రనీలవైడూర్యమణుల వలె నున్న అనేక మైన పచ్చికబీళ్ళు వ్యాపించియుండెను. 29

మూ. తస్మిన్ బిల్వాః కపిత్థాశ్చ పనసా బీజపూరకాః,
ఆమలక్యో బభూవుశ్చ చూతాశ్చ ఫలభూషణాః. 30

ప్ర. అ. తస్మిన్=ఆ ప్రదేశమునందు, ఫలభూషణాః = ఫలములు అలంకారములుగా గల, బిల్వాః=మారేడుచెట్లు, కపిత్థాశ్చ=వెలగచెట్లు, పనసాః =పనసచెట్లు, బీజపూరకాః=మాదీఫలపుచెట్లు, ఆమలక్యః=ఉసిరిచెట్లు, చూతాశ్చ =మామిడి చెట్లు, బభూవుః=ఉండెను.

తా. ఆ ప్రదేశమునందు, ఫలములతో నిండిన మారేడుచెట్లు, వెలగచెట్లు, పనసచెట్లు, మాదీఫలపుచెట్లు, ఉసిరిచెట్లు, మామిడిచెట్లు ఆవిర్భవించెను. 30

మూ. ఉత్తరేభ్యః కురుభ్యశ్చ వనం దివ్యోపభోగవత్,
అజగామ నదీ దివ్యా తీరజైర్బహుభిర్వృతా. 31

ప్ర. అ. ఉత్తరేభ్యః కురుభ్యః = ఉత్తరకురుదేశమునుండి, దివ్యోపభోగ వత్ = దివ్య మైన భోగములు గల, వనమ్ = వనమును, బహుభిః = అనేక మైన, తీరజైః = వృక్షములతో, కృతా = కూడిన, దివ్యా = దివ్యమైన, నదీ = నదియు, ఆజగామ = వచ్చెను.

తా. ఉత్తరకురుదేశమునుండి దివ్య మైన భోగ్యవస్తువులు గల వనము, తీరములపై అనేక వృక్షములతో నిండిన దివ్య మైన నది అచటికి వచ్చెను. 31

మూ. చతుశ్శాలాని శుభ్రాణి శాలాశ్చ గజవాజినామ్,
హర్మ్యప్రాసాదసంయుక్తతోరణాని శుభాని చ. 32

ప్ర. అ శుభ్రాణి = శుభ్రమైన, చతుశ్శాలాని = నాలుగిండ్ల భవనములు, గజవాజినామ్ = గజములయొక్క, అశ్వములయొక్క, శాలాశ్చ = శాలలు, శుభాని = శుభమైన, హర్మ్యప్రాసాదసంయుక్తతోరణాని = మేడలకు, ప్రాసాదములకు కట్టబడిన ముఖద్వారములు ఆవిర్భవించినవి.

తా. పరిశుభ్రము లైన నాలు గిండ్ల భవంతులు, గజశాలలు, అశ్వశాలలు, మేడలకును, ప్రాసాదములకును సంబంధించిన శుభకర మైన ముఖద్వారములు ఆవిర్భవించెను. 32

మూ. సితమేఘనిభం చాపి రాజవేశ్మ సుతోరణమ్,
శుక్లమాల్యకృతాకారం దివ్యగన్ధసముక్షితమ్,
చతురశ్రమసంబాధం శయనాసనయానవత్,
దివ్యైః సర్వరసైర్యుక్తం దివ్యభోజనవస్త్రవత్,
ఉపకల్పితసర్వాన్నం ధౌతనిర్మలభాజనమ్,
కప్తసర్వాసనం శ్రీమత్ స్వాస్తీర్ణశయనోత్తమమ్. 33-35

ప్ర. అ. సితమేఘనిభమ్ = తెల్లని మేఘముతో సమానము, సుతోరణమ్ = అందమైన ముఖద్వారము కలది, శుక్లమాల్యకృతాకారమ్ = తెల్లని పుష్పమాలికలతో చేయబడిన అలంకరణము గలది, దివ్యగన్ధసముక్షితం = దివ్యము లైన గంధములతో చల్లబడినది, చతురశ్రమ్ = నలుచదరముగా నున్నది, అసంబాధమ్ = ఇరుకు లేనిది, శయనాసనయానవత్ = శయనములు, ఆసనములు, యానములు కలది, దివ్యైః = దివ్యము లైన, సర్వరసైః = సమస్తరసములతో, యుక్తమ్ = కూడినది, దివ్యభోజనవస్త్రవత్ = దివ్యములైన, భోజనములు, వస్త్రములు కలది, ఉపకల్పితసర్వాన్నం = ఏర్పరుపబడిన సమస్త మైన అన్నములు కలది, ధౌతనిర్మలభాజనమ్ = కడగబడిన నిర్మల మైన పాత్రలు

కలది, కృతసర్వాసనమ్ = ఏర్పరుపబడిన సమస్త మైన ఆసనములు కలది, స్వాస్తీర్ణశయనోత్తమమ్ = చక్కగా పరవబడిన శ్రేష్ఠ మైన శయనములు కలది, శ్రీమత్ = శోభాయుక్తము అయిన, రాజవేశ్మ చాపి = రాజగృహము కూడ, ఆవిర్భవించెను.

తా. మంచి ముఖద్వారములతో, తెల్లని మేఘము వలె నున్న శోభాయుక్త మైన, రాజగృహము కూడా అక్కడ ఆవిర్భవించెను. దానియందు దేవలోకమునకు సంబంధించిన గంధద్రవ్యములు చల్లి దానిని తెల్లనిపుష్పమాలలతో అలంకరించిరి. నలుచదరముగా నున్న విశాల మైన ఆ రాజభవనమునందు, శయనములు, ఆసనములు, వాహనములు, దివ్యము లైన సమస్తరసములు దివ్యము లైన భోజన వస్త్రాదులు సిద్ధముచేసి ఉన్నవి. అనేకవిధము లైన అన్నములు కడిగి, నిర్మలముగా నున్న పాత్రలలో, ఏర్పరచిరి. అనేక విధము లైన ఆసనములు, అందమైన ఆచ్ఛాదనములు కప్పిన ఉత్తమ మైన శయనములు అచట సిద్ధము చేయబడి ఉన్నవి. 33-35

మూ. ప్రవివేశ మహాబాహురనుజ్ఞాతో మహర్షిణా,
వేశ్మ తద్రత్నసంపూర్ణం భరతః కైకయీసుతః. 36

ప్ర. అ. మహాబాహుః = గొప్ప బాహువులు కల, కైకయీసుతః = కైకేయి కుమారు డైన, భరతః = భరతుడు, మహర్షిణా = మహర్షిచేత, అనుజ్ఞాతః = అనుమతింపబడినవాడై, రత్నసంపూర్ణమ్ = శ్రేష్ఠ మైన వస్తువులతో నిండిన, తత్ వేశ్మ = ఆ గృహమును, ప్రవివేశ = ప్రవేశించెను.

తా. మహాబాహు వైన ఆ కైకేయి కుమారు డైన భరతుడు, మహర్షి అనుమతి తీసుకొని, శ్రేష్ఠ మైన వస్తువులతో నిండిన ఆ రాజభవనములోనికి ప్రవేశించెను. 36

మూ. అనుజగ్ముశ్చ తం సర్వే మన్త్రిణస్సపురోహితాః,
బభూవుశ్చ ముదా యుక్తా దృష్ట్వా తం వేశ్మసంవిధిమ్.

ప్ర. అ. సపురోహితాః = పురోహితులతో కూడిన, సర్వే = సమస్త మైన, మన్త్రిణః = మంత్రులు, తమ్ = భరతుని, అనుజగ్ముశ్చ = అనుసరించి వెళ్ళిరి.

తమ్ = ఆ. వేశ్మసంవిధిమ్ = గృహసంవిధానమును. దృష్ట్వా = చూచి, ముదా = ఆనందముతో, యుక్తాః = కూడిన వారుగా, బభూవుశ్చ = అయిరి.

తా. పురోహితులు మంత్రులు భరతుని అనుసరించి వెళ్ళి ఆ గృహములో ప్రవేశించి దాని సంవిధానమును (ఏర్పాటు) చూచి చాల సంతోషించిరి. 37

మూ. తత్ర రాజాసనం దివ్యం వ్యజనం ఛత్రమేవ చ,
భరతో మన్త్రిభిస్సార్ధమభ్యవర్తత రాజవత్ 38

ప్ర. అ. భరతః = భరతుడు, మన్త్రిభిః సార్ధం = మంత్రులతో కూడిన వాడై, తత్ర = అక్కడ ఉన్న, దివ్యమ్ = దివ్యమైన, రాజాసనమ్ = సింహాసనమును, వ్యజనమ్ = వింజామరను, ఛత్రమేవ చ = ఛత్రమును, రాజవత్ = రాజు వలె, అభ్యవర్తత = ప్రదక్షిణము చేసెను.

తా. మంత్రిసహితు డైన భరతుడు, అక్కడ ఉన్న దివ్యమైన సింహాసనమునకు, ఛత్రచామరములకు, రాజునకు ప్రదక్షిణము చేసి నట్టు ప్రదక్షిణము చేసెను. 38

మూ. ఆసనం పూజయామాస రామాయాభిప్రణమ్య చ,
వాలవ్యజనమాదాయ న్యషీదత్సచివాసనే. 39

ప్ర. అ. రామాయ = రామునకు, అభిప్రణమ్య చ = నమస్కరించి, ఆసనమ్ = ఆ సింహాసనమును, పూజయామాస = పూజించెను. వాలవ్యజనమ్ = వింజామరను, ఆదాయ = గ్రహించి, సచివాసనే = మంత్రి కూర్చుండ తగిన ఆసనమునందు, న్యషీదత్ = కూర్చుండెను.

తా. రామునకు నమస్కారము చేసి, ఆ సింహాసనమును పూజించి, వింజామరను చేత బట్టుకొని, మంత్రి కూర్చుండ దగిన ఒక ఆసనము పై కూర్చుండెను. 39

మూ. ఆనుపూర్వ్యాన్న్యషేదుశ్చ సర్వే మన్త్రిపురోహితాః,
తతస్సేనాపతిః పశ్చాత్పౌరాస్తాశ్చ నిషేదతుః. 40

ప్ర. అ. సర్వే = సమస్త మైన, మన్త్రిపురోహితాః = మంత్రులు పురోహితులు, ఆనుపూర్వ్యాత్ = క్రమమువలన, నిషేదుః = కూర్చుండిరి. తతః =

అటుపిమ్మట, సేనాపతిః=సేనాపతి, పశ్చాత్=అతని వెనుక, ప్రశాస్తా చ = సేనాపతి క్రింది అధికారి యైన ప్రశాస్త, నిషీదతుః=కూర్చుండిరి.

తా. పిమ్మట మంత్రులు పురోహితులు అందరు యథాక్రమముగా కూర్చుండిరి. తరువాత సేనాపతి అతని వెనుక ప్రశాస్త కూర్చుండిరి. 40

మూ. తత స్తత్ర ముహూర్తేన నద్యః పాయసకర్దమాః,
ఉపాతిష్ఠన్త భరతం భరద్వాజస్య శాసనాత్. 41

ప్ర. అ. తతః = అటుపిమ్మట, భరద్వాజస్య = భరద్వాజునియొక్క, శాసనాత్ = శాసనమువలన, ముహూర్తేన = క్షణకాలములో, తత్ర = అక్కడ, పాయసకర్దమాః=పాలబురదగా గల, నద్యః = నదులు, భరతమ్ = భరతుని, ఉపాతిష్ఠన్త=సమీపించినవి.

తా. పిమ్మట భరద్వాజుని ఆజ్ఞచే, క్షణకాలములో కొన్ని నదులు భరతుని దగ్గరకు వచ్చెను. వాటిలో బురదకు బదులు పాయసము ఉండెను.

మూ. తాసాముభయతఃకూలం పాణ్డుమృత్తికలేపనాః,
రమ్యాశ్చావసథా దివ్యా బ్రహ్మణస్తు ప్రసాదజాః. 42

ప్ర. అ. తాసామ్ = ఆ నదులయొక్క, ఉభయతఃకూలమ్ = రెండు తీరములందు, పాణ్డుమృత్తికలేపనాః=తెల్లని మట్టి యొక్క విలేపనముకలవి, బ్రహ్మణః = బ్రహ్మయొక్క, ప్రసాదజాః = అనుగ్రహమువలన బుట్టినవి, దివ్యాః=దివ్యమైనవి, రమ్యాః=రమ్యములూ అయిన, ఆవసథాశ్చ = గృహములు కూడ ఆవిర్భవించినవి.

తా. ఆ నదుల రెండు తీరములందును, సుందర మైన దివ్యగృహములు, బ్రహ్మ అనుగ్రహముచే ఆవిర్భవించెను. ఆ గృహములు తెల్లని మట్టిచే పూయబడి ఉండెను. 42

మూ. తేనైవ చ ముహూర్తేన దివ్యాభరణభూషితాః,
ఆగుర్వింశతిసాహస్రాః బ్రహ్మణా ప్రహితాః స్త్రియః.

ప్ర. అ. తేన = ఆ, ముహూర్తేన చ=ముహూర్తముచేతనే, దివ్యాభరణ భూషితాః=దివ్య మైన అలంకారములచే అలంకరింపబడిన, బ్రహ్మణా =

బ్రహ్మ చేత, ప్రహితాః = పంపబడిన, వింశతిసాహస్రాః = ఇరువది వేల, స్త్రియః = స్త్రీలు, ఆగుః = వచ్చిరి.

తా. ఆదే సమయమునందు, బ్రహ్మ పంపగా దివ్యము లైన ఆభరణములు అలంకరించుకొని, ఇరువదివేలమంది స్త్రీలు వచ్చిరి. 43

మూ. సువర్ణమణిముక్తేన ప్రవాశేన చ శోభితాః,
ఆగుర్వింశతిసాహస్రాః కుబేరప్రహితాః స్త్రియః. 44

ప్ర. అ. సువర్ణమణిముక్తేన = బంగారముచేతను, మణులచేతను, ముత్యములచేతను, ప్రవాశేన = పగడములచేతను, శోభితాః = ప్రకాశింపచేయబడిన, కుబేరప్రహితాః = కుబేరునిచే పంపబడిన, వింశతిసాహస్రాః = ఇరువదివేల, స్త్రియః = స్త్రీలు, ఆగుః = వచ్చిరి.

తా. కుబేరుడు పంపగా ఇరువదివేలమంది స్త్రీలు, బంగారము, మణులు, ముత్యములు, పగడములు, మొదలగువాటితో ప్రకాశించుచు వచ్చిరి. 44

మూ. యాభిర్గృహీతః పురుషః సోన్మాద ఇవ లక్ష్యతే,
ఆగుర్వింశతిసాహస్రా నన్దనాదప్సరోగణాః. 45

ప్ర. అ. యాభిః = ఎవరిచేత, గృహీతః = గ్రహింపబడిన, పురుషః = పురుషుడు, సోన్మాద ఇవ = ఉన్మాదముతో కూడిన వాడు వలె, లక్ష్యతే = కనబడునో, అట్టి, వింశతిసాహస్రాః = ఇరువదివేల, అప్సరోగణాః = అప్సరస్త్రీల గణములు, నన్దనాత్ = నందనవనమునుండి, ఆగుః = వచ్చిరి.

తా. ఎవరి చేతిలో చిక్కిన పురుషుడు ఉన్మత్తుడు వలె మైమరచి పోవునో, అట్టి ఇరువదివేలమంది అప్సరసస్త్రీలు నందనవనమునుండి వచ్చిరి.

మూ. నారదస్తుమ్బురుర్గోపః ప్రవరాః సూర్యవర్చసః,
ఏతే గంధర్వరాజానో భరతస్యాగ్రతో జగుః. 46

ప్ర. అ. నారదః = నారదుడు, తుమ్బురుః = తుంబురుడు, గోపః = గోపుడు, ప్రవరాః = శ్రేష్ఠులు, సూర్యవర్చసః = సూర్యునివంటి కాంతికలవారు అయిన, ఏతే = ఈ, గంధర్వరాజానః = గంధర్వరాజులు, భరతస్య = భరతుని యొక్క, అగ్రతః = ఎదుట, జగుః = గానము చేసిరి.

తా. నారదుడు, తుంబురుడు, గోపుడు అను సూర్యుని వంటి కాంతిగల శ్రేష్ఠు లైన గంధర్వరాజులు భరతుని ఎదుట గానము చేసిరి. 46

మూ. అలంబుసా మిశ్రకేశీ పుణ్డరీకాథ వామనా,
ఉపానృత్యంస్తు భరతం భరద్వాజస్య శాసనాత్. 47

ప్ర. అ. అథ = పిమ్మట భరద్వాజస్య = భరద్వాజునియొక్క, శాసనాత్ = ఆజ్ఞవలన, అలంబుసా = అలంబుస, మిశ్రకేశీ = మిశ్రకేశి, పుణ్డరీకా = పుండరీక, వామనా = వామన, భరతమ్ = భరతుని, ఉపానృత్యన్ తు = సమీపించి నృత్యము చేసిరి.

తా. అటు పిమ్మట, భరద్వాజుని ఆజ్ఞను అనుసరించి, అలంబుస, మిశ్రకేశి, పుండరీక, వామన అను అప్సరసలు భరతుని సమీపమున నృత్యము చేసిరి. 47

మూ. యాని మాల్యాని దేవేషు యాని చైత్రరథే వనే.
ప్రయాగే తాన్యదృశ్యన్త భరద్వాజస్య శాసనాత్. 48

ప్ర. అ. యాని = యే, మాల్యాని = పుష్పమాలికలు, దేవేషు = దేవతలయందున్నవో, యాని = ఏ పుష్పమాలికలు, చైత్రరథే = చైత్రరథమను వనే = వనమునందున్నవో, తాని = అవి, భరద్వాజస్య = భరద్వాజునియొక్క, శాసనాత్ = ఆజ్ఞవలన, ప్రయాగే = ప్రయాగయందు, అదృశ్యన్త = చూడబడినవి.

తా. భరద్వాజుని ఆజ్ఞచే దేవలోకములోని పుష్పమాలలు, కుబేరుని చైత్రరథవనములోని పుష్పమాలలు ప్రయాగక్షేత్రమునందు ఆవిర్భవించినవి.

మూ. బిల్వా మార్దఙ్గికా ఆసన్ శమ్యాగ్రాహా విభీతకాః,
అశ్వత్థా నర్తకాశ్చాసన్ భరద్వాజస్య శాసనాత్. 49

ప్ర. అ. భరద్వాజస్య = భరద్వాజునియొక్క, శాసనాత్ = ఆజ్ఞవలన, బిల్వాః = మారేడుచెట్లు, మార్దఙ్గికాః = మృదంగము వాయించువారుగా. ఆసన్ = ఆయినవి. విభీతకాః = తాంద్రచెట్లు, శమ్యాగ్రాహాః = తాళము పట్టుకొనువారుగను, అశ్వత్థాః = రావిచెట్లు, నర్తకాశ్చ = నృత్యముచేయువారుగాను, ఆసన్ = అయినవి.

తా. భరద్వాజుని ఆజ్ఞచే, మారేడుచెట్లు మృదంగము వాయించువారు గాను, తాంబ్రచెట్లు తాళమువేయువారుగాను, రావిచెట్లు నర్తకులుగాను అయినవి.

మూ. తతస్సరళతాళాశ్చ తిలకా నక్తమాలకాః,
ప్రహృష్టాస్తత్ర సంపేతుః కుబ్జా భూత్వాఽథ వామనాః.

ప్ర. అ. తతః = అటుపిమ్మట, సరళతాళాశ్చ = సరళవృక్షములు, తాళ వృక్షములు, తిలకాః = తిలకవృక్షములు, నక్తమాలకాః = కానుగచెట్లు, ప్రహృష్టాః = సంతోషించిన, కుబ్జాః = గూనువారుగాను, అథ = మరియు, వామనాః = పొట్టివారిగాను, భూత్వా = అయి, తత్ర = అచటకు, సంపేతుః = వచ్చినవి.

తా. సరళవృక్షములు, తాళవృక్షములు, తిలకవృక్షములు, నక్తమాల వృక్షములు, అంతఃపురములో చరించు కుబ్జులుగాను, వామనులుగాను మారి సంతోషముతో అక్కడికి వచ్చినవి. 50

మూ. శింశుపామలకీజమ్బ్వో యాశ్చాన్యాః కాననేషు తాః,
మాలతీ మల్లికా జాతిర్యాశ్చాన్యాః కాననే లతాః, 51
ప్రమదావిగ్రహం కృత్వా భరద్వాజాశ్రమేఽవదన్.

ప్ర. అ. శింశుపామలకీజమ్బ్వోః = శింశుపావృక్షములు, ఉసిరిచెట్లు, నేరేడుచెట్లు, కాననేషు = అడవులయందు, అన్యాః = ఇతరమైన, యాః = ఏవి కలవో, తాః = అవియు, మాలతీ = మాలతీలత, మల్లికా = మల్లికాలత, జాతిః = జాజిలత, కాననే = అడవియందు, అన్యాః = ఇతర మైన, యాః లతాః = ఏ లత లున్నవో అవియు, ప్రమదావిగ్రహమ్ = స్త్రీశరీరమును, కృత్వా = చేసి, భరద్వాజాశ్రమే = భరద్వాజుని ఆశ్రమమునందు, అవదన్ = పలికినవి.

తా. అడవులలో నున్న శింశుపావృక్షములు, ఆమలకీవృక్షములు, జంబూ వృక్షములు, ఇతర మైన వృక్షములు, మాలతి, మల్లికా, జాజి మొద లైన ఇతర లతలు, స్త్రీశరీరములు ధరించి భరద్వాజాశ్రమమునకు వచ్చి ఇట్లు పలికినవి 51

మూ. సురాః సురాపాః పిబత పాయసం చ బుభుక్షితాః, 52
మాంసాని చ సుమేధ్యాని భక్ష్యన్తాం యావదిచ్ఛథ. 53

ప్ర. అ. సురాపాః = మద్యమును త్రాగేవారలారా! యావత్ = ఎంత,

ఇచ్ఛత = కోరెదరో అంత, సురాః = మద్యములను, పిబత = త్రాగండి. బుధ షితాః = ఆకలిగొన్నవారలారా! పాయసం చ = క్షీరాన్నమును తిసండి. సుమేధ్యాని = చాల పవిత్ర మైన, మాంసాని చ = మాంసములు కూడ, భక్ష్యన్తామ్ = భక్షింపబడుగాక:

తా. మద్యమును త్రాగువా రందరు ఎంత కావలెనో అంత మద్యము త్రాగండి. ఆకలిగొన్నవారు పాయసమును పవిత్రము లైన మాంసములను తినండి. 52, 53

మూ. ఉచ్ఛాద్య స్నాపయన్తి స్మ నదీతీరేషు వల్గుషు,
అభ్యేకమేకం పురుషం ప్రమదాస్సప్త చాష్ట చ. 54

ప్ర. అ. సప్త చ = ఏడుగురు, అష్ట చ = ఎనమండుగురు, ప్రమదాః = స్త్రీలు, ఏకమ్ = ఒక, పురుషమ్ = పురుషుని, ఉచ్ఛాద్య = శరీరమునకు నలుసు పెట్టి, వల్గుషు = సుందరము లైన, నదీతీరేషు = నదీతీరములందు, స్నాపయన్తి స్మ అపి = స్నానమును చేయించిరి కూడ.

తా. ఒక్కొక్క పురుషుని ఏడుగురు లేదా ఎనమండుగురు స్త్రీలు నదీ తీరమునకు తీసుకొనిపోయి ఒడలికి నలుగు పెట్టి స్నానము చేయించిరి. 54

మూ. సంవాహన్త్యః సమాపేతుర్నార్యో రుచిరలోచనాః,
పరిమృద్య తథా ఽన్యోన్యం పాయయన్తి వరాఙ్గనాః. 55

ప్ర. అ. రుచిరలోచనాః = అంద మైన నేత్రములు గల, నార్యః = స్త్రీలు, సంవాహన్త్యః = శరీరములు ఒత్తుచు, సమాపేతుః = శీఘ్రముగా వచ్చిరి. వరాఙ్గనాః = స్త్రీలు, తథా = అట్లే, పరిమృజ్య = తుడిచి, అన్యోన్యమ్ = పరస్పరము, పాయయన్తి = త్రాగించిరి.

తా. వారి శరీరములు పట్టుటకై అంద మైన నేత్రములు గల కొందరు స్త్రీలు, శీఘ్రముగా వచ్చిరి. ఉత్తమ లైన మరి కొందరు స్త్రీలు వారి శరీరములు తుడిచి, పరస్పరము సురాపానము చేయించిరి. 55

మూ. హయాన్ గజాన్ ఖారానుష్ట్రాన్ తథైవ సురభేః సుతాన్,
అభోజయన్ వాహనపాస్తేషాం భోజ్యం యథావిధి. 56

ప్ర. అ. వాహనపాః = వాహనములను పాలించువారు, హయాన్ = గుఱ్ఱములను, గజాన్ = ఏనుగులను, ఖరాన్ = గాడిదలను, ఉష్ట్రాన్ = ఒంటెలను, తథైవ = అట్లే, సురభేః = కామధేనువుయొక్క, సుతాన్ = పుత్రులైన ఎద్దులను, యథావిధి = చేయదగినట్లు ప్రకారము ననుసరించి, తేషామ్ = వాటియొక్క, భోజ్యమ్ = ఆహారమును, ఆభోజయన్ = తినిపించిరి.

తా. వాహనములను పాలించువారు, అశ్వములకు, ఏనుగులకు, గాడిదలకు, ఒంటెలకు, ఎద్దులకు వాటి వాటి ఆహారమును యథావిధిగా ఇచ్చి తినిపించిరి. 56

మూ. ఇక్షూంశ్చ మధులాజాంశ్చ భోజయన్తి స్మ వాహనాన్,
ఇక్ష్వాకువరయోధానాం చోదయన్తో మహాబలాః. 57

ప్ర. అ. మహాబలాః=గొప్ప బలము గల ఆ వాహనపాలకులు, ఇక్ష్వాకువరయోధానామ్=ఇక్ష్వాకువంశరాజుల శ్రేష్ఠులైన యోధులయొక్క, వాహనాన్=వాహనములను, చోదయన్తః=తినండి తినండి అని ప్రేరేపించుచు, ఇక్షూంశ్చ=చెఱకుగడలను, మధులాజాంశ్చ = తేనె కలిపిన పేలాలను, భోజయన్తి స్మ = తినిపించిరి.

తా. మహాబలశాలులైన ఆ వాహనపాలకులు భరతుని సైన్యములోని యోధులు ఎక్కి వచ్చిన వాహనములను "తినండి తినండి" అని ప్రేరేపించుచు, వాటికి చెరుకుగడలు, తేనె కలిపిన పేలాలు తినిపించిరి. 57

మూ. నాశ్వబన్ధోఽశ్వమాజానాన్న గజం కుఞ్జరగ్రహః,
మత్తప్రమత్తముదితా చమూః సా తత్ర సంబభౌ. 58

ప్ర. అ. అశ్వబన్ధః = గుఱ్ఱములు కట్టువాడు, అశ్వమ్ = గుఱ్ఱమును, న అజానాత్ = గుర్తించలేదు. కుఞ్జరగ్రహః = ఏనుగులు కట్టువాడు, గజమ్= ఏనుగును, న = గుర్తించలేదు. తత్ర = అక్కడ, సా = ఆ, చమూః = సేన, మత్తప్రమత్తముదితా = మదించిన దై ఒళ్ళు తెలియని దై ఆనందించినదై, సంబభౌ = ప్రకాశించెను.

తా. గుఱ్ఱములు కట్టువాడు గుఱ్ఱములను, ఏనుగులను పాలించువాడు

వీనుగులను గుర్తించుటలేదు. ఈ విధముగా అక్కడ ఆ సైనికు లందరు మదించి ఒళ్లు తెలియక ఆనందముతో ఉండిరి. 58

మూ. తర్పితాః సర్వకామైస్తే రక్తచన్దనరూషితాః,
అప్సరోగణసంయుక్తాః సైన్యా వాచముదైరయన్. 59

ప్ర. అ. సర్వకామైః = సమస్తభోగములచే, తర్పితాః = తృప్తి పొందింప బడినవారు, రక్తచన్దనరూషితాః = ఎఱ్ఱని చందనముచే పూయబడినవారు, అప్సరో గణసంయుక్తాః = అప్సరస్త్రీల సముదాయముతో కూడినవారు అయిన, తే సైన్యాః = ఆ సైనికులు, వాచమ్ = వాక్కును, ఉదైరయన్ = పలికిరి.

తా. సమస్తభోగములచే తృప్తిపొందింపబడినవా రై ఎఱ్ఱని చందనము శరీరమునకు పూసుకొని అప్సరస్త్రీలతో కూడి యున్న ఆ సైనికులు ఇట్లు పలికిరి. 59

మూ. నైవాయోధ్యాం గమిష్యామో న గమిష్యామ దణ్డకాన్,
కుశలం భరతస్యాస్తు రామస్యాస్తు తథా సుఖమ్. 60

ప్ర. అ. అయోధ్యామ్ = అయోధ్యను గూర్చి, నైవ గమిష్యామః = వెళ్ళము, దండకాన్ = దండకావనమును గూర్చి, న గమిష్యామః = వెళ్ళము. భరతస్య = భరతునకు, కుశలమ్ = కుశలము, అస్తు = అగుగాక; తథా = అట్లే, రామస్య = రామునకు, సుఖమ్ = సుఖము, అస్తు = అగుగాక.

తా. మేము అయోధ్యకు గాని దండకారణ్యమునకు గాని వెళ్లము. ఇక్కడనే ఉండిపోయెదము. భరతునకు క్షేమ మగుగాక; రాముడు కూడ సుఖముగా నుండు గాక. 60

మూ. ఇతి పాదాతయోధాశ్చ హస్త్యశ్వారోహబన్ధకాః,
అనాథాస్తం విధిం లబ్ధ్వా వాచమేతాముదైరయన్. 61

ప్ర. అ. పాదాతయోధాశ్చ = కాలిబంట్లు, హస్త్యశ్వారోహబన్ధకాః = వీనుగులను, గుఱ్ఱములను ఎక్కువారు వాటిని బంధించుపరిచారకులు, తమ్ = ఆ, విధిమ్ = సత్కారమును, లబ్ధ్వా = పొంది, అనాథాః = నియమించు నాథుడు

లేనివారై, ఇతి = ఇట్లు, ఏతామ్ = ఈ, వాచమ్ = వాక్కును, ఉదైరయన్ = పలికిరి.

తా. ఈ విధముగా భరద్వాజుడు చేసిన సత్కారమును పొందిన కాలి బంట్లు, అశ్వములను గజములను ఎక్కువారు, వాటిని పాలించువారు, తమను నియమించు ప్రభువు లేడనుకొనుచు స్వతంత్రులై ఈ విధముగా పలికిరి. 61

మూ. సంప్రహృష్టా వినేదుస్తే నరాస్తత్ర సహస్రశః,
భరతస్యానుయాతారః స్వర్గోఽయమితి చాబ్రువన్. 62

ప్ర. అ. భరతస్య = భరతునియొక్క, అనుయాతారః = అనుసరించి వెళ్ళు, తే నరాః = ఆ నరులు, తత్ర = అచట, సహస్రశః = వేలకొలది, సంప్రహృష్టాః = సంతోషించినవారై, వినేదుః = ధ్వని చేసిరి. అయమ్ = ఇదియే, స్వర్గః = స్వర్గము, ఇతి = అని, అబ్రువన్ చ = పలికిరి కూడ.

తా. భరతుని అనుచరులైన వేల సంఖ్యలో నున్న ఆ సైనికులు సంతోషముతో బిగ్గరగా కేకలు వేయుచు, ఇదే స్వర్గము అని పలికిరి. 62

మూ. నృత్యన్తి స్మ హసన్తి స్మ గాయన్తి స్మ చ సైనికాః,
సమన్తాత్ పరిధావన్తి మాల్యోపేతాః సహస్రశః. 63

ప్ర. అ. సహస్రశః = వేలకొలది, సైనికాః = సైనికులు, మాల్యోపేతాః = పుష్పమాలలతో కూడినవారై, నృత్యన్తి స్మ = నాట్యము చేసిరి. హసన్తి స్మ = నవ్విరి, గాయన్తి స్మ = గానముచేసిరి. సమన్తాత్ = నలు వైపుల, పరిధావన్తి = పరుగులెత్తిరి.

తా. పుష్పమాలలు ధరించిన వేలకొలది ఆ సైనికులు, నృత్యము చేయుచు, నవ్వుచు, పాటలు పాడుచు, నలు వైపుల పరుగెత్తుచుండిరి. 63

మూ. తతో భుక్తవతాం తేషాం తదన్నమమృతోపమమ్,
దివ్యానుద్వీక్ష్య భక్ష్యాంస్తానభవద్భక్షణే మతిః. 64

ప్ర. అ. తతః = అటుపిమ్మట, అమృతోపమమ్ = అమృతముతో సమానమైన, తత్ అన్నమ్ = ఆ అన్నమును, భుక్తవతామ్ = భుజించిన, తేషామ్ = వారికి,

దివ్యాన్=దివ్యములైన, తాన్ భక్ష్యాన్ = ఆ భక్ష్యములను, ఉద్వీక్ష్య = చూచి, భక్షణే=భక్షించుటయందు, మతిః = కోరిక, అభవత్ = ఆయెను.

తా. అమృతముతో సమాన మైన ఆ అన్నమును తినిన ఆ సైనికులకు, అక్కడ ఉన్న దివ్యము లైన భక్ష్యములను చూచి వాటిని తినవలె ననిమరల కోరిక పుట్టెను. 64

మూ. ప్రేష్యాశ్చేట్యశ్చ వధ్వశ్చ బలస్థాశ్చ సహస్రశః,
బభూవుస్తే భృశం దృప్తాః సర్వే చాహతవాసనాః. 65

ప్ర. అ. సహస్రశః = వేలకొలది, ప్రేష్యాః = పరిచారకులు, చేట్యశ్చ= దాసీలు, వధ్వశ్చ = స్త్రీలు, బలస్థాః = సైన్యములో నున్న, తే=వారు, సర్వే చ = అందరును, ఆహతవాసనాః=నలగని వస్త్రములు కలవా రై, భృశమ్ = మిక్కిలి, దృప్తాః=గర్వితులు, బభూవుః=ఆయిరి.

తా. అక్కడ ఉన్న వేలకొలది నౌకర్లు, దాసీలు. స్త్రీలు, సైనికులు, అందరును నలగని వస్త్రములు ధరించి, దృప్తులై ఉండిరి. 65

మూ. కుఞ్జరాశ్చ ఖరోష్ట్రాశ్చ గోఽశ్వాశ్చ మృగపక్షిణః,
బభూవుస్సుభృతాస్తత్ర నాన్యోన్యమకల్పయత్. 66

ప్ర. అ. తత్ర=అక్కడ, కుఞ్జరాశ్చ = ఏనుగులు, ఖరోష్ట్రాశ్చ= గాడిదలు, ఒంటెలు, గోఽశ్వాశ్చ = ఎద్దులు, గుఱ్ఱములు, మృగపక్షిణాః= మృగములు, పక్షులు, సుభృతాః=చక్కగా పోషించబడిన వై, బభూవుః = అయినవి. అన్యాః=ఒకటి, అన్యమ్=మరొకదానిని, న అకల్పయత్ హి = బాధించలేదు.

తా. అక్కడ ఏనుగులు, గాడిదలు, ఒంటెలు, వృషభములు, అశ్వములు, మృగములు, పక్షులు వీటి కన్నిటికి ఇష్టమైన చక్కని ఆహారము లభించుటచే ఆవి ఒకదానిని ఒకటి బాధించలేదు. 66

మూ నాశుక్లవాసాస్తత్రాసీత్ క్షుధితో మలినోపి వా,
రజసా ధ్వస్తకేశో వా నరః కశ్చిదదృశ్యత. 67

ప్ర. అ. తత్ర = అక్కడ, అశుక్లవాసాః = తెల్లని వస్త్రములు లేని వాడు గాని, అశుచితః = ఆకలిగొన్నవాడు గాని, మలినోఽపి = మాలిన్యము కల వాడు గాని, న ఆసీత్ = లేకుండెను. కశ్చిత్ నరః = ఏ మనుష్యుడు, రజసా = పరాగముచేత, ధ్వస్తకేశో వా = పాడైన కేశములు కలవాడుగా కాని, న దృశ్యతే = కనబడలేదు.

తా. ఆ సైన్యములో, తెల్లని వస్త్రములు ధరించనివాడు గాని, ఆకలి గొన్నవాడు గాని, మాలిన్యవంతుడు గాని, కేశములకు పరాగము తగిలినవాడు గాని ఏ ఒక్కడును లేకుండెను. 67

మూ. ఆజైశ్చాపి చ వారాహైర్నిష్ఠానవరసంచయైః,
ఫల నిర్యూహసంసిద్ధైః సూపైర్గన్ధరసాన్వితైః, 68

పుష్పధ్వజవతీః పూర్ణాః షష్టస్యాన్నస్య చాభితః,
పదృశుర్విస్మితా స్తత్ర నరా లోహీః సహస్రశః. 69

ప్ర. అ. తత్ర = అక్కడ, నరాః = ఆ సైనికులు, ఆజైశ్చాపి = మేక మాంసములచేతను, వారాహైశ్చ = వరాహమాంసములచేతను, నిష్ఠానవరసంచయైః = శ్రేష్ఠము లైన వ్యంజనములచేతను, ఫలనిర్యూహసంసిద్ధైః = ఫలముల సముదాయములచే సిద్ధములైన రసములచేతను, గంధరసాన్వితైః = గంధముల తోను, రసములతోను కూడిన, సూపైః = సూపములతోను, పూర్ణాః = నిండిన, పుష్పధ్వజవతీః = పుష్పములు ధ్వజములుగా గల, సహస్రశః = వేలకొలది, శుక్లాంచ్చ = తెల్లని, అన్నస్య = అన్నముయొక్క, లోహీః = లోహపాత్రలను, అభితః = నలు వైపుల, విస్మితాః = ఆశ్చర్యపడినవారై, దదృశుః = చూచిరి.

తా. ఆ సైనికులు, ఆకడ నలు వైపుల, తెల్లని అన్నముతో కూడిన పైన పుష్పములు కప్పిన వేలకొలది లోహపాత్రలను, ఆశ్చర్యముతో చూచిరి. ఆ పాత్రలు మేకమాంసముతోను, వరాహమాంసముతోను, శ్రేష్ఠమైన శాకాది వ్యంజనములతోను, వివిధ ఫలరసములతోను మంచిసువాసన, రుచి గల సూపములతోను నిండియుండెను. 68-69

మూ. బభూవుర్వనపార్శ్వేషు కూపాః పాయసకర్దమాః,
తాశ్చ కామదుఘా గావో ద్రుమాశ్చాసన్ మధుస్రుతః.

ప్ర. అ. వనపార్శ్వేషు=వనముల పార్శ్వములందు, పాయసకర్దమాః =పరమాన్న మే బురదగా గల, కూపాః = కూపములు, బభూవుః=ఏర్పడినవి. తాః = ఆ, గావః = గోవులు, కామదుఘాః = కోరికలను పితుకునవిగాను, ద్రుమాశ్చ = వృక్షములు, మధుచ్యుతః = తేనెను స్రవించుసవిగాను, ఆసన్ = అయినవి.

తా. ఆశ్రమము ప్రక్కలందు పాయసము బురదా గల (చిక్కని పాయసముతో నిండిన) కూపములు ఏర్పడినవి. అచట నున్న ఆవులు కోరిన వస్తువులను ఇచ్చెను. వృక్షములనుండి తేనె స్రవించుచుండెను. 70

మూ. వాప్యో మైరేయపూర్ణాశ్చ మృష్టమాంసచయైర్వృతాః.
ప్రతప్తపిటరైశ్చాపి మార్గమాయూరకౌక్కుటైః. 71

ప్ర. అ. వాప్యః = దిగుడుబావులు, మైరేయపూర్ణాశ్చ = మద్యముతో నిండినవిగాను, ప్రతప్తపిటరైః = కుండలలో వండబడిన, మార్గమాయూర కౌక్కుటైః = మృగములకు, నెమళ్ళకు, కోళ్ళకు సంబంధించిన, మృష్టమాంస చయైః = ఉత్తమమైన మాంసముల సముదాయములతోను, వృతాః = కూడినవి.

తా. అక్కడ మద్యముతో నిండిన దిగుడుబావులు, వాటి చుట్టును, పరిశుద్ధమైన లేడి మాంసము, నెమలి మాంసము, కోడి మాంసము కుండలలో వండి రాసులుగా పోయబడి ఉండెను. 71

మూ. పాత్రీణాం చ సహస్రాణి స్థాలీనాం నియుతాని చ,
న్యర్బుదాని చ పాత్రాణి శాతకుమ్భమయాని చ,
స్థాల్యః కుమ్భ్యః కరమ్భ్యశ్చ దధిపూర్ణాః సుసంస్కృతాః,

ప్ర. అ. పాత్రీణామ్ = చిన్న పాత్రలయొక్క, సహస్రాణి = వేలు, స్థాలీనామ్ = గిన్నెలయొక్క, నియుతాని = నియుతములు (లక్షలు), శాతకుమ్భ మయాని=బంగారువికార మైన, పాత్రాణి=పాత్రలు, న్యర్బుదాని చ=పదికోట్లు, దధిపూర్ణాః=పెరుగుతో నిండిన, సుసంస్కృతాః=చక్కగా సంస్కరింపబడిన, స్థాల్యః = గిన్నెలు, కుమ్భ్యః=చిన్న పాత్రలు, కరమ్భ్యశ్చ = వెడల్పైన ముఖములు గల పాత్రలు ఉండెను.

తా. అక్కడ వేలకొలది చిన్న పాత్రలు, లక్షలకొలది గిన్నెలు, పదికోట్ల బంగారు పాత్రలు, పెరుగు నింపిన బాగుగా సంస్కరింపబడిన గిన్నెలు, చిన్న కుంభములు, విశాల మైన ముఖము గల పాత్రలు ఉండెను. 72

మూ. యౌవనస్థస్య గౌరస్య కపిత్థస్య సుగన్ధినః, 73
హ్రదాః పూర్ణా రసాలస్య దధ్నః శ్వేతస్య చాపరే,
బభూవుః పాయసస్యాన్యే శర్కరా యావసంచయాః. 74

ప్ర. ఆ. యౌవనస్థస్య = యౌవనములో నున్న (అంత పాతది అంత కొత్తది కాని) గౌరస్య = తెల్లని, సుగన్ధినః=మంచి సువాసన గల, కపిత్థస్య= వెలగపండురంగు గల పెరుగుయొక్క, పూర్ణాః=నిండిన, హ్రదాః=సరస్సులు, (ఏర్పడినవి). రసాలస్య=శొంఠి, పిప్పలి, మిరియాలు, ఏలకులు, లవంగములు, తక్కోళము, శర్కర, అల్లము, జీలకర్ర వేసి తాళింపు చేసిన పెరుగుయొక్క, హ్రదములు, శ్వేతస్య =: తెల్లని, దధ్నః = పెరుగుయొక్క, అపరే చ = మరి కొన్ని హ్రదములు, పాయసస్య = పాయసముయొక్క, అన్యే = మరి కొన్ని హ్రదములు, శర్కరాయావసంచయాః = శర్కర కలిపిన యవల పిండి రాసులు, బభూవుః = ఏర్పడినవి.

తా. పాతది కాని, క్రొత్తది కాని, కాక, మధ్యరకముగా ఉన్న, సుగంధము కపిత్థవర్ణము గల, పెరుగుతో నిండిన హ్రదములు, రసాల మను పెరుగు హ్రదములు, తెల్లని పెరుగుతో నిండిన హ్రదములు పాయసముతో నిండిన హ్రదములు, ఏర్పడెను. శర్కర కలిపిన యవల చూర్ణము రాసులు ఏర్పడెను.

మూ. కలాక్కన్ చూర్ణకషాయాంశ్చ స్నానాని వివిధాని చ,
దదృశుర్భాజనస్థాని తీర్థేషు సరితాం నరాః. 75

ప్ర. ఆ. నరాః = ఆ సైనికులు, సరితామ్ = నదులయొక్క, తీర్థేషు = రేవులయందు, కలాక్కన్ = ఉసిరికాయ మొదలగువాటితో చేసిన కల్కములను, చూర్ణకషాయాంశ్చ = ఇంగుదీఫలాదుల చూర్ణమును, వాటితో చేసిన కషాయము లను, భాజనస్థాని = పాత్రలలో ఉన్న, వివిధాని = అనేకవిధము లైన, స్నానాని చ = స్నానోపకరణములను, దదృశుః = చూచిరి.

తా. ఆ సైనికులు నదుల రేవులలో, కల్కములను, చూర్ణములను, కషాయములను పాత్రలలో ఉంచిన అనేకవిధము లైన స్నానద్రవ్యములను చూచిరి.

మూ. శుక్లానంశుమతశ్చాపి దన్తధావనసంచయాన్,
శుక్లాన్ చన్దనకల్కాంశ్చ సముద్గేష్వవతిష్ఠతః, 76
దర్పణాన్ పరిమృష్టాంశ్చ వాససాం చాపి సంచయాన్,
పాదుకోపానహాం చైవ యుగ్మాని చ సహస్రశః, 77
అఞ్జనీః కఙ్కతాన్ కూర్చాన్ వస్త్రిణి చ ధనూంషి చ,
మర్మత్రాణాని చిత్రాణి శయనాన్యాసనాని చ, 78
ప్రతిపానహ్రదాన్ పూర్ణాన్ ఖరోష్ట్రిగజవాజినామ్,
అవగాహ్యసుతీర్థాంశ్చ హ్రదాన్ సోత్పలపుష్కరాన్, 79
ఆకాశపర్ణప్రతిమాన్ స్వచ్ఛతోయాన్ సుఖప్లవాన్,
నీపపైఠూర్యవర్ణాంశ్చ మృదూన్ యవససంచయాన్,
నిర్వాపార్థాన్ పశూనాం తే దదృశుస్తత్ర సర్వశః. 80

ప్ర. అ. తే = ఆ సైనికులు, తత్ర = అక్కడ, సర్వశః = నలువైపుల, శుక్లాన్ = తెల్లని, అంశుమతశ్చాపి = కుంచెలు గల, దన్తధావనసంచయాన్ = దంతకాష్ఠముల సముదాయములను, సముద్గేష = దొప్పలయందు, అవతిష్ఠతః = ఉన్న, శుక్లాన్ = తెల్లని, చందనకల్కాంశ్చ = చందనపు ముద్దలను, పరిమృష్టాన్ = తుడవబడిన, దర్పణాన్ చ = అద్దములను, వాససామ్ = వస్త్రముల యొక్క, సంచయాన్ చాపి = సముదాయములను, పాదుకోపానహామ్ = తొడుగుకొను చెప్పలయొక్క, కాలికి కట్టుకొను చెప్పలయొక్క, సహస్రశః = వేలకొలది, యుగ్మాని చ = జోళ్లను, అఞ్జనీః = కాటుకభరిణలను, కంకతాన్ = దువ్వెనలను, కూర్చాన్ = మీసములు మొదలగువాటిని సరిచేసుకొను కూర్చలను, వస్త్రిణి చ = వస్త్రములను, ధనూంషి చ = ధనుస్సులను, మర్మత్రాణాని = కవచములను, చిత్రాణి = చిత్రము లైన, శయనాని = శయనములను, ఆసనాని చ = ఆసనములను, ఖరోష్ట్రిగజవాజినామ్ = గాడిదలయొక్క, ఒంటెలయొక్క, అశ్వములయొక్క, ఏనుగులయొక్క, ప్రతిపానహ్రదాన్ = నీరుత్రాగు గుంటలను, అవగాహ్యసుతీర్థాన్ = దిగుటకు తగిన మంచి రేవులు గల, సోత్పలపుష్క

కాన్ = కలవలతోను, పద్మములతోను కూడిన, ఆకాశవర్ణప్రతిమాన్ = ఆకాశ వర్ణముతో సమాన మైన, స్వచ్ఛతోయాన్ = స్వచ్ఛ మైన ఉదకము గల, సుఖ ప్లవాన్ = సుఖముగా ఈదుటకు శక్య మైన, హ్రదాన్ = మడుగులను, పశూ నామ్ = పశువులకు, నిర్వాపార్థాన్ = ఇచ్చుట ప్రయోజనముగా గల, నీపవైడూర్య వర్ణాంశ్చ = నీపవృక్షముల, వైడూర్యమణుల వర్ణము వంటి వర్ణము గల, మృదూన్ = మృదు వైన, యవససంచయాన్ = తృణసముదాయములను, దదృశుః = చూచిరి.

తా. ఆ ప్రాంతమునం దంతటను తెల్లని కుచ్చులు గల దంతకాష్ఠ సముదాయములు, దొప్పలలో ఉంచిన తెల్లని చందనపు ముద్దలు, శుభ్రముగా తుడిచిన అద్దములు, వస్త్రసముదాయములు, వేలకొలది తొడుగుకొను చెప్పుల జోళ్లు, పాదములకు కట్టుకొను చెప్పులజోళ్లు, కాటుకభరిణెలు, దువ్వెనలు, కూర్చెలు, వస్త్రములు, ధనుస్సులు, కవచములు, చిత్రము లైన శయనములు, ఆసనములు, ఉండెను. గాడిదెలు, ఒంటెలు, గజములు, అశ్వములు ప్రాగుటకై సిద్ధ నింపిన గుంటలు ఉండెను. దిగుటకు అను వైన రేవులు, కలవలు, పద్మ ములు ఉండెను. ప్వచ్ఛ మైన ఉదకముతో ఆకాశము వంటి రంగు గల, సుఖ ముగా స్నానముచేయుటకు అనుకూల మైన సరస్సులు, పశువులు మేయుటకై నీపవృక్షముల, వైడూర్యమాణిక్యముల వంటి రంగు గల మృదు వైన తృణ సముదాయములు ఉండెను. 76-80

మూ. వ్యస్మయన్త మనుష్యాస్తే స్వప్నకల్పం తదద్భుతమ్,
దృష్ట్వాఽతిథ్యం కృతం తాదృగ్భరతస్య మహర్షిణా.81

ప్ర. అ. తే మనుష్యాః = ఆ మనుష్యులు, మహర్షిణా = భరద్వాజమహర్షి చేత, భరతస్య = భరతునకు, కృతమ్ = చేయబడిన, తాదృక్ = అట్టి, స్వప్న కల్పమ్ = స్వప్నముతో సమాన మైన, అద్భుతమ్ = అద్భుత మైన, తత్ = ఆ, ఆతిథ్యమ్ = ఆతిథ్యమును, దృష్ట్వా = చూచి, వ్యస్మయన్త = ఆశ్చర్యపడిరి.

తా. భరద్వాజమహర్షి భరతునకు చేసిన అద్భుత మైన ఆ ఆతిథ్యము స్వప్నలోకములో జరిగిన ట్లుండెను. దానిని చూచి అక్కడ నున్న మనుష్య లందరును ఆశ్చర్యపడిరి. 81

మూ. ఇత్యేవం రమమాణానాం దేవానామివ నన్దనే,
భరద్వాజాశ్రమే రమ్యే సా రాత్రిర్వ్యత్యవర్తత. 82

ప్ర. అ. ఇత్యేవమ్=ఈ విధముగా, నన్దనే=నందనవనమునందు, దేవానామివ=దేవతలు వలె, రమ్యే=సుందర మైన, భరద్వాజాశ్రమే=భరద్వాజాశ్రమమునందు, (తేషామ్=వారు) రమమాణానామ్=క్రీడించుచుండగా, సా రాత్రిః=ఆ రాత్రి, వ్యత్యవర్తత=గడచిపోయినది.

తా. ఈ విధముగా వారు నందనవనములో దేవతలు విహరించి నట్లు రమ్య మైన భరద్వాజాశ్రమములో విహరించుచుండగ, ఆ రాత్రి గడచి పోయినది. 82

మూ. ప్రతిజగ్ముశ్చ తా నద్యో గన్ధర్వాశ్చ యథాగతమ్,
భరద్వాజమనుజ్ఞాప్య తాశ్చ సర్వా వరాఙ్గనాః. 83

ప్ర. అ. తాః నద్యః=ఆ నదులు, గన్ధర్వాశ్చ=గంధర్వులు, సర్వాః=సమస్త మైన, తాః=ఆ, వరాఙ్గనాశ్చ=ఉత్తమస్త్రీలు, భరద్వాజమ్=భరద్వాజుని, అనుజ్ఞాప్య=అనుజ్ఞ ఇచ్చినట్లు చేసి, యథాగతమ్ = వచ్చినట్లుగానే, ప్రతిజగ్ముశ్చ=తిరిగి వెళ్ళిపోయిరి.

తా. ఆ నదులు, గంధర్వులు, ఆ ఉత్తమస్త్రీలు అందరు భరద్వాజుని అనుజ్ఞ పొంది వచ్చినట్లుగానే తిరిగి వెళ్ళిపోయిరి. 83

మూ. తథైవ మత్తా మదిరోత్కటా నరా
స్తథైవ దివ్యాగరుచన్దనోక్షితాః,
తథైవ దివ్యా వివిధాః ప్రసగుత్తమాః
పృథక్ప్రకీర్ణా మనుజైః ప్రమర్దితాః. 84

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకనవతితమః సర్గః.

ప్ర. అ. నరాః=మనుష్యులు, మదిరోత్కటాః=మద్యముచేత మితిమీరిన వారై, తథైవ=అట్లే, మత్తాః=మదించియున్నారు. తథైవ=అట్లే, దివ్యాగరు

చందనోక్షితాఃదివ్య మైన అగరువుచేత, చందనముచేత తడపబడి యున్నారు. మనుజైఃమనుష్యులచేత, ప్రమర్దితాఃనలగకొట్టబడిన, పృథక్దూర దూరముగా, ప్రకీర్ణాఃవిసిరివేయబడిన, దివ్యాఃదివ్య మైన, వివిధాఃఅనేక విధము లైన, స్రగుత్తమాఃశ్రేష్ఠ మైన మాలికలు, తత్రైవఅట్లే ఉన్నవి.

తా. గంధర్వాదు లందరు తిరిగి వెళ్ళిపోయిన పిమ్మట కూడ, ఆ సైనికు లందరు మితిమీరి త్రాగిన మద్యము మత్తుతో అట్లే పడి ఉండిరి. వారి శరీరము నకు పూసుకొనిన దివ్య మైన అగరుచందనములు అట్లే ఉండెను. వారు నలగ గొట్టిన అనేకవిధము లైన ఆ దివ్యపుష్పమాలలు అచ్చటచ్చట పడి ఉండెను.

'బాలానందిని'అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో తొంబదిఒకటవ సర్గ సమాప్తము.

ద్వినవతితమః సర్గః

[భరతుడు భరద్వాజునికడ నెలవు గైకొని, శ్రీరాముని ఆశ్రమమునకు మార్గమడిగి తెలిసికొనుట. మునికి తన తల్లులను పరిచయము చేసి, అటనుండి సేనాసమేతుడై చిత్రకూటమున కేగుట.]

మూ. తతస్తాం రజనీం వ్యుష్య భరతః సపరిచ్ఛదః,
కృతాఽతిథ్యో భరద్వాజం కామాదపి జగాద హ. 1

ప్ర. అ. తతః = అటు పిమ్మట, కృతాఽతిథ్యః = చేయబడిన ఆతిథ్యము గల, సపరిచ్ఛదః = పరివారముతో కూడిన, భరతః = భరతుడు, తాం రజనీమ్ = ఆ రాత్రిని, వ్యుష్య = నివసించి, కామాత్ = కోరిక వలన, భరద్వాజమ్ = భరద్వాజుని, అభిజగామ హ = పొందెను.

తా. పరివార సహితుడైన భరతుడు ఆతిథ్యము స్వీకరించి, ఆ రాత్రి అక్కడ గడిపి, అనుజ్ఞ వేడవలె ననుకోరికతో భరద్వాజుని సమీపించెను. 1

మూ. తం ఋషిః పురుషవ్యాఘ్రం ప్రాఞ్జలిం ప్రేక్ష్య చాగతమ్,
హుతాగ్నిహోత్రో భరతం భరద్వాజోఽభ్యభాషత. 2

ప్ర. అ. హుతాగ్నిహోత్రః = చేయబడిన అగ్నిహోత్రము గల, భరద్వాజః ఋషి = భరద్వాజఋషి, పురుషవ్యాఘ్రమ్ = పురుషులలో శ్రేష్ఠుడు, ప్రాఞ్జలిమ్ = కట్టబడిన దోసిలి గలవాడు అయిన, ఆగతమ్ = వచ్చిన, తం భరతమ్ = ఆ భరతుని, ప్రేక్ష్య = చూచి, అభ్యభాషత = పలికెను.

తా. అగ్నిహోత్రము పూర్తిచేసికొని కూర్చొనియున్న ఆ భరద్వాజ మహర్షి, ముకుళితహస్తములతో తన వద్దకు వచ్చిన పురుషశ్రేష్ఠుడైన ఆ భరతునితో ఇట్లనెను. 2

మూ. కచ్చిదత్ర సుఖా రాత్రిస్తవాస్మద్విషయే గతా,
సమగ్రస్తే జనః కచ్చిదాతిథ్యే శంస మేఽనఘ. 3

ప్ర. అ. అత్ర = ఈ, అస్మద్విషయే = మా దేశమునందు, తవ = నీకు, రాత్రిః = రాత్రి, సుఖమ్ = సుఖకరమైన దై, గతా కచ్చిత్ = గడచినదా? హే అనఘ:= ఓ పాపరహితుడా, ఆతిథ్యే = ఆతిథ్యవిషయమున, తే జనః = నీ పరివారజనము, సమగ్రః కచ్చిత్ = పరిపూర్ణ మైనదా: మే = నాకు, శంస = చెప్పుము.

తా. పాపరహితుడ వైన ఓ భరతుడా: నీవు మా ఆశ్రమమునందు, రాత్రిని సుఖముగా గడిపినావా ? మీ పరిజనమున కంతకును పరిపూర్ణముగా ఆతిథ్యము లభించినదా? చెప్పుము. 3

మూ. తమువాచాఞ్జలిం కృత్వా భరతోఽభిప్రణమ్య చ
ఆశ్రమాదభినిష్క్రాంతమృషిముత్తమతేజసమ్. 4

ప్ర. అ. భరతః = భరతుడు, ఆశ్రమాత్ = ఆశ్రమమునుండి, అభినిష్క్రాన్తమ్ = బయటకు వచ్చిన, ఉత్తమతేజసమ్ = ఉత్తమమైన తేజస్సు గల, తమ్ ఋషిమ్ = ఆ ఋషిని, అఞ్జలిం కృత్వా = చేతులు జోడించి, అభిప్రణమ్య చ = నమస్కరించి, ఉవాచ = పలికెను

తా. ఆశ్రమమునుండి బయటకు వచ్చిన, గొప్ప తేజస్సు గల, ఆ భరద్వాజర్షికి చేతులు జోడించి నమస్కరించుచు భరతుడు ఇట్లు పలికెను. 4

మూ. సుఖోషితోఽస్మి భగవన్ సమగ్రబలవాహనః,
తర్పితః సర్వకామైశ్చ సామాత్యో బలవత్త్వయా. 5

ప్ర. అ. భగవన్ = ఓ పూజ్యుడా: సామాత్యః = మంత్రులతో కూడిన, సమగ్రబలవాహనః = సమగ్ర మైన సేనయు వాహనములు గల నేను, త్వయా = నీచేత, బలవత్ = చాలా అధికముగా, సర్వకామైః = సమస్త కామములచేత, తర్పితః = తృప్తి పొందింపబడినవాడనై, సుఖోషితః అస్మి = సుఖముగా నివసించినాను.

తా. ఓ పూజ్యుడా! అమాత్యసహితుడనైన నేను, సమస్తమైన నా సైన్యము, వాహనములు కూడ నీవు ఇచ్చిన సమస్త భోగములచే తృప్తిపొందినవారల మై సుఖముగా ఉంటిమి. 5

మూ. అపేతక్లమసంతాపాః సుభక్షాః సుప్రతిశ్రయాః,
అపి ప్రేష్యానుపాదాయ సర్వే స్మ సుసుఖోషితాః. 6

ప్ర. అ. ప్రేష్యాన్ అపి=పరిచారకులను కూడ, ఉపాదాయ=ఆరంభించి, సర్వే=మే మందరము, అపేతక్లమసంతాపాః=తొలగిన శ్రమ, తాపము కల వార మై, సుభక్షాః=మంచి ఆహారము కలవారమై, సుప్రతిశ్రయాః=ఉత్తమ మైన గృహములు కలవారమై, సుసుఖోషితాః=చాల సుఖముగా ఉన్నవారము, స్మ=అయితిమి.

తా. మా పరిచారకుల దగ్గరనుంచి కూడ మే మందరము శ్రమయు, సంతాపమును తొలగి, మంచి ఆహారము భుజించి, ఉత్తమ మైన గృహములతో సుఖముగా నివసించితిమి. 6

మూ. ఆమన్త్రయేఽహం భగవన్ కామం త్వామృషిసత్తమ,
సమీపం ప్రస్థితం భ్రాతుర్మైత్రేనేక్షస్వ చక్షుషా.

ప్ర. అ. భగవన్=పూజ్యుడా, ఋషిసత్తమ=ఓ ఋషిశ్రేష్ఠుడా! అహమ్=నేను, త్వామ్=నిన్ను, కామమ్=మిక్కిలి, ఆమన్త్రయే=వీడ్కొనుచున్నాను. భ్రాతుః=సోదరునియొక్క, సమీపమ్=సమీపమును గూర్చి, ప్రస్థితమ్=ప్రయాణ మైన నన్ను, మైత్రేణ=మైత్రీపూర్వక మైన, చక్షుషా=నేత్రముతో ఈక్షస్వ=చూడుము.

తా. పూజ్యుడవైన ఓ ఋషిశ్రేష్ఠుడా! వెళ్లుటకై అనుజ్ఞ కోరుచున్నాను. సోదరుని వద్దకు ప్రయాణ మైన నా విషయమున స్నేహమును చూపుము. 7

మూ. ఆశ్రమం తస్య ధర్మజ్ఞ ధార్మికస్య మహాత్మనః,
ఆచక్ష్వ కతమో మార్గః కియానితి చ శంస మే. 8

ప్ర. అ. ధర్మజ్ఞ=ధర్మములు తెలిసినవాడా! ధార్మికస్య=ధార్మికు డైన, తస్య మహాత్మనః=ఆ మహాత్ముని యొక్క, ఆశ్రమమ్=ఆశ్రమమును

గూర్చి, ఆచక్ష్వ = చెప్పుము. కతమః = ఏది, మార్గః = మార్గమో, కియాన్ = ఎంతయో, ఇతి చ = అనునది కూడ, మే = నాకు, శంస = చెప్పుము.

తా. ధర్మములు తెలిసిన ఓ మహామునీ! ధార్మికు డైన ఆ మహాత్ముని ఆశ్రమము ఎక్కడ ఉన్నదో, అచటికి పోవుటకు ఏది మార్గమో, ఎంత దూరమో చెప్పుము. 8

మూ. ఇతి పృష్టస్తు భరతం భ్రాతృదర్శనలాలసమ్,
ప్రత్యువాచ మహాతేజా భరద్వాజో మహాతపాః. 9

ప్ర. అ. మహాతేజాః = గొప్ప తేజస్సు కలవాడు, మహాతపాః = గొప్ప తపస్సు కలవాడు అయిన, భరద్వాజః = భరద్వాజుడు, ఇతి = ఇట్లు, పృష్టః = అడగబడినవా డై, భ్రాతృదర్శనలాలసమ్ = సోదరుని దర్శనమునందు ఆసక్తి గల, భరతమ్ = భరతుని గూర్చి, ప్రత్యువాచ = తిరిగి పలికెను.

తా. మహాతేజశ్శాలి, మహాతపస్వి అయిన భరద్వాజుడు, సోదరుని చూచుటకై ఆసక్తి గల భరతుని మాటలు విని అతనితో ఇట్లనెను. 9

మూ. భరతార్ధతృతీయేషు యోజనేష్వజనే వనే,
చిత్రకూటో గిరిస్తత్ర రమ్యనిర్ఝరకాననః. 10

ప్ర. అ. భరత = ఓ భరతుడా, అర్ధతృతీయేషు = మూడున్నర, యోజనేషు = యోజనములలో, తత్ర = అక్కడ, అజనే = జనులు లేని, వనే = వనమునందు, రమ్యనిర్ఝరకాననః = అంద మైన నెలయేళ్లు, అడవులు గల, చిత్రకూటః = చిత్రకూట మను, గిరిః = పర్వతము ఉన్నది.

తా. ఓ భరతుడా! ఇక్కడనుండి మూడున్నర యోజనముల దూరమున నిర్జనవనమునందు అంద మైన నేలయేళ్లు అడవులు కల చిత్రకూట మను పర్వతము ఉన్నది. 10

మూ. ఉత్తరం పార్శ్వమాసాద్య తస్య మన్దాకినీ నదీ,
పుష్పితద్రుమసంఛన్నా రమ్యపుష్పితకాననా. 11

ప్ర. అ. తస్య = దానియొక్క, ఉత్తరం పార్శ్వమ్ = ఉత్తరపార్శ్వమును,

ఆసాద్య = సమీపించి, పుష్పితద్రుమసంఛన్నా = పుష్పించిన వృక్షములచే కప్పబడిన, రమ్యపుష్పితకాననా = రమ్యమైన పుష్పించిన అడవులు గల, మన్దాకినీ నదీ = మందాకినీ నది ఉన్నది.

తా. దాని ఉత్తరపార్శ్వమున, మందాకినీనది ఉన్నది. దాని తీరమునందు పుష్పించిన వృక్షములు దట్టముగా ఉండును. పుష్పించిన అందమైన అరణ్యములు కూడ దాని ఇరు పార్శ్వములం దుండును. 11

మూ. అనన్తరం తత్సరితశ్చిత్రకూటశ్చ పర్వతః,
తయోః పర్ణకుటీ తాత తత్ర తౌ వసతో ధ్రువమ్. 12

ప్ర. అ. తత్సరితః = ఆ నదికి. అనన్తరమ్ = పిమ్మట, చిత్రకూటః = చిత్రకూట మను, పర్వతశ్చ = పర్వతము కూడ ఉన్నది. తయోః = వారియొక్క, పర్ణకుటీ = పర్ణశాల ఉన్నది, తాత = తండ్రీ, తౌ = వారిద్దరు, తత్ర = అక్కడ. వసతః = నివసించుచున్నారు. ధ్రువమ్ = నిశ్చయము.

తా. తండ్రీ! ఆ నదికి అవతల చిత్రకూటపర్వతము, దానిపై ఆ రామలక్ష్మణుల పర్ణశాల ఉన్నవి. వారు ఆ పర్ణశాలలో నివసించుచున్నారు. నిశ్చయము. 12

మూ. దక్షిణేనైవ మార్గేణ సవ్యదక్షిణమేవ వా,
గజవాజిరథాకీర్ణాం వాహినీం వాహినీపతే, 13
వాహయస్వ మహాభాగ తతో ద్రక్ష్యసి రాఘవమ్.

ప్ర. అ. వాహినీపతే = సేనకు అధిపతి వైన, మహాభాగ = ఉత్తమ భాగ్యవంతుడ వైన ఓ భరతా! గజవాజిరథాకీర్ణామ్ = గజములతోను, అశ్వములతోను, రథములతోను నిండిన, వాహినీమ్ = సేనను, దక్షిణేనైవ = దక్షిణపు, మార్గేణ = మార్గముచేతగాని, సవ్యదక్షిణమేవ వా = నైఋతి దిక్కుచేత గాని, వాహయస్వ = నడిపించుము. తతః = పిమ్మట, రాఘవమ్ = రాముని, ద్రక్ష్యసి = చూడగలవు.

ప్ర. అ. సేనలకు అధిపతి వైన మహాభాగ్యవంతుడా! గజములతోను,

అశ్వములతోను, రథములతోను నిండిన సేనను దక్షిణమార్గమున గాని, నైఋతి మార్గమునగాని నడిపించికొని వెళ్ళినచో రాముడు కనబడును. 13

మూ. ప్రయాణమితి తచ్ఛ్రుత్వా రాజరాజస్య యోషితః,
హిత్వా యానాని యానార్హాః బ్రాహ్మణం పర్యవారయన్.

ప్ర. అ. ఇతి = ఇట్లు, తత్ = ఆ, ప్రయాణమ్ = ప్రయాణమును గూర్చి, శ్రుత్వా = విని, యానార్హాః = వాహనములకు తగిన, రాజరాజస్య = రాజులకు రాజైన దశరథుని యొక్క, యోషితః = స్త్రీలు, యానాని = వాహనములను, హిత్వా = విడచి, బ్రాహ్మణమ్ = ఆ భరద్వాజుని, పర్యవారయన్ = చుట్టి నిలచిరి.

తా. ప్రయాణమును గూర్చి విన్న దశరథుని భార్యలు, తమ వాహనములనుండి దిగి, ఆ భరద్వాజమహర్షి చుట్టును చేరి నిలచిరి. 14

మూ. వేపమానా కృశా దీనా సహ దేవ్యా సుమిత్రయా,
కౌసల్యా తత్ర జగ్రాహ కరాభ్యాం చరణౌ మునేః. 15

ప్ర. అ. తత్ర = వారిలో, కృశా = కృశించినది, దీనా = దీనురాలు అయిన, కౌసల్యా = కౌసల్య, వేపమానా = వణకుచు. మునేః = మునియొక్క, చరణౌ = పాదములను, సుమిత్రయా దేవ్యా సహ = సుమిత్రాదేవితో కూడ, జగ్రాహ = గ్రహించెను.

తా. వారిలో కృశించి, దీనురాలై, వణకుచున్న కౌసల్యా, సుమిత్రాదేవి అ భరద్వాజుని పాదములను స్పృశించి నమస్కరించిరి. 15

మూ. అసమృద్ధేన కామేన సర్వలోకస్య గర్హితా,
కైకేయీ తస్య జగ్రాహ చరణౌ సవ్యపత్రపా. 16

ప్ర. అ. అసమృద్ధేన = సఫలముకాని- కామేన = కోరికతో, సర్వలోకస్య = సమస్తలోకములకు, గర్హితా = నిందితురాలైన, కైకేయీ = కైకేయి, సవ్యపత్రపా = సిగ్గుతో కూడినదై, తస్య = ఆతనియొక్క, చరణౌ = పాదములను, జగ్రాహ = గ్రహించెను.

తా. తన కోరిక నెరవేరక, సర్వలోకనిందిత అయిన కైకేయి సిగ్గుపడుచు ఆ భరద్వాజముని పాదములు స్పృశించి నమస్కరించెను. 16

మూ. తం ప్రదక్షిణమాగమ్య భగవన్తం మహాముని౯,
అదూరాదార్భరతస్త్వేవ తస్థౌ దీనమనాస్తదా. 17

ప్ర. అ. తదా = అపుడు, భగవన్తమ్ = పూజ్యు డైన, తం మహా ముని౯ = ఆ మహాముని ని, ప్రదక్షిణం ఆగమ్య = ప్రదక్షిణముచేసి, దీనమనాః = దీన మైన మనస్సు కలవా డై, భరతస్య = భరతునకు, అదూరాదేవ = సమీపము నందే, తస్థౌ = నిలబడెను.

తా. ఆమె భగవంతు డైన ఆ మహాముని కి ప్రదక్షిణము చేసి, దీనమైన మనస్సుతో భరతుని దగ్గర నిలబడెను. 17

మూ. తతఃపప్రచ్ఛ భరతం భరద్వాజో దృఢవ్రతః,
విశేషం జ్ఞాతుమిచ్ఛామి మాతృణాం తవ రాఘవ. 18

ప్ర. అ. తతః = అటుపిమ్మట, దృఢవ్రతః = దృఢ మైన వ్రతము గల, భరద్వాజః = భరద్వాజుడు, భరతమ్ = భరతుని, పప్రచ్ఛ = అడిగెను. రాఘవ = ఓ భరతుడా! తవ = నీయొక్క, మాతృణామ్ = తల్లులయొక్క, విశేషమ్ = విశేషమును, జ్ఞాతుమ్ = తెలుసుకొనుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను.

తా. అపుడు దృఢమైన తపోనియమములు గల భరద్వాజుడు, "ఓ భరతా! నీ తల్లులలో ఎవరు ఎవరో తెలుసుకొనగోరుచున్నాను" అని భరతునితో పలికెను. 18

మూ. ఏవముక్తస్తు భరతో భరద్వాజేన ధీమతా,
ఉవాచ ప్రాఞ్జలిర్భూత్వా వాక్యం వచనకోవిదః. 19

ప్ర. అ. ధీమతా = బుద్ధిమంతు డైన, భరద్వాజేన = భరద్వాజునిచేత, ఏవమ్ = ఇట్లు, ఉక్తః = పలుకబడిన, వచనకోవిదః = వచనములందు నేర్పుగల, భరతః = భరతుడు, ప్రాఞ్జలిః = కట్టబడిన దోసిలి కలవాడు, భూత్వా = అయి, వాక్యమ్ = వాక్యమును, ఉవాచ = పలికెను.

తా. ధీమంతు డైన భరద్వాజుని మాటలు విని, మాటలలో నేర్పరి యైన భరతుడు చేతులు జోడించి నమస్కరించుచు ఇట్లు పలికెను. 19

మూ. యామియాం భగవన్ దీనాం శోకానశనకర్శితామ్,
పితుర్హి మహిషీం దేవీం దేవతామివ పశ్యసి,
ఏషా తం పురుషవ్యాఘ్రం సింహవిక్రాన్తగామినమ్,
కౌసల్యా సుషువే రామం ధాతారమదితిర్యథా. 21

ప్ర. అ. భగవన్=ఓ పూజ్యుడా! దీనామ్ = దీనురాలు, శోకానశనకర్శితామ్ = శోకముచేతను, భుజించకపోవుటచేతను కృశించినది, పితుః = మా తండ్రిగారియొక్క, మహిషీమ్ = పట్టపురాణి, దేవతామివ = దేవత వలె ఉన్నది అయిన, యామ్ = ఏ, ఇమామ్ = ఈ, దేవీమ్ = దేవిని, పశ్యసి = చూచుచున్నావో, ఏషా = ఈ, కౌసలా = కౌసల్య, అదితిః = అదితి, ధాతారం యథా = ధాతను వలె, సింహవిక్రాన్తగామినమ్ = సింహమువలె పరాక్రమపూర్వకముగా నడచు, పురుషవ్యాఘ్రమ్ = పురుషశ్రేష్ఠుడైన, తం రామమ్ = ఆ రాముని, సుషువే = కన్నది.

తా- ఓ మహామునీ! దీనురాలై, శోకముచేతను, ఉపవాసములచేతను, కృశించి ఉన్న, దేవతాసదృశురా లగు ఈమె, తండ్రిగారి పట్టపురాణి యైన కౌసల్యాదేవి. ఈమెయే సింహమువలె పరాక్రమముతో నడచు పురుషశ్రేష్ఠు డైన రాముని అదితి ధాతను కన్నట్లు కనినది. 20, 21

మూ. అస్యా వామభుజం శ్లిష్టా యైషా తిష్ఠతి దుర్మనాః,
కర్ణికారస్య శాఖేవ శీర్ణపుష్పా వనాన్తరే. 22
ఏతస్యాస్తు సుతౌ దేవ్యాః కుమారౌ దేవవర్ణినౌ,
ఉభౌ లక్ష్మణశత్రుఘ్నౌ వీరౌ సత్యపరాక్రమౌ. 23

ప్ర. అ. యా = ఏ, ఏషా = ఈమె, దుర్మనాః = దుఃఖించిన మనస్సు కలదై, వనాన్తరే = వనమధ్యమునందు, శీర్ణపుష్పా = రాలిపోయిన పుష్పములు గల, కర్ణికారస్య = కర్ణికారవృక్షముయొక్క, శాఖేవ = కొమ్మవలె ఉన్నదై, అస్యాః = ఈ కౌసల్యయొక్క, వామభుజమ్ = ఎడమ భుజమును, శ్లిష్టా = ఆశ్రయించినదై, తిష్ఠతి = నిలచి యున్నదో, కుమారౌ = చిన్నవారు, దేవవర్ణినౌ = దేవతలతో సమానులు, వీరౌ = వీరులు, సత్యపరాక్రమౌ = సత్య మైన పరాక్రమము గలవారు అయిన, లక్ష్మణశత్రుఘ్నౌ = లక్ష్మణశత్రుఘ్నులు, ఉభౌ = ఇరువురు, ఏతస్యాః = ఈ, దేవ్యాః = దేవియొక్క, సుతౌ = కుమారులు.

తా. దుఃఖించుచున్న మనస్సుతో, వనమధ్యమునందు పుష్పములు రాలి పోయిన కర్ణికారశాఖ వలె, కాంతిహీన యై కౌసల్య ఎడమభుజమునకు దగ్గరగా నిలిచి యున్నది సుమిత్ర. దేవతలతో సమానులు, వీరులు, సత్యపరాక్రమ వంతులు అయిన లక్ష్మణశత్రుఘ్నులు ఇరువురు ఈ సుమిత్రాదేవి పుత్రులు.

మూ. యస్యాঃ కృతే నరవ్యాఘ్రౌ జీవనాశమితో గతౌ,
రాజా పుత్రవిహీనశ్చ స్వర్గం దశరథో గతঃ. 24
క్రోధనామకృతప్రజ్ఞాం దృప్తాం సుభగమానినీమ్,
ఐశ్వర్యకామాం కైకేయీమనార్యామార్యరూపిణీమ్, 25
మమైతాం మాతరం విద్ధి నృశంసాం పాపనిశ్చయామ్,
యతోమూలం హి పశ్యామి వ్యసనం మహదాత్మనঃ. 26

ప్ర. అ. యస్యాঃ కృతే = ఎవతె నిమిత్తమున, నరవ్యాఘ్రౌ = పురుష శ్రేష్ఠ లైన రామలక్ష్మణులు, ఇతঃ = ఇక్కడినుండి, జీవనాశమ్ = ప్రాణనాశ మును, గతౌ = పొందినారో, రాజా దశరథঃ = దశరథమహారాజు, పుత్రవిహీ నశ్చ = పుత్రులు లేనివాడై, స్వర్గమ్ = స్వర్గమును గూర్చి, గతঃ = వెళ్ళినాడో, ఆత్మనঃ = నాయొక్క, మహత్ = గొప్పదైన, వ్యసనమ్ = వ్యసనమును, యతో మూలమ్ = ఎవ్వతెయే మూలము కలదానిగా, పశ్యామి = చూచుచున్నానో, క్రోధ నామ్ = కోపముకలది, అకృతప్రజ్ఞామ్ = నేర్వబడని బుద్ధికలది, దృప్తామ్ = గర్వించినది, సుభగమానినీమ్ = తానే సౌందర్యవంతురా లని భావించునది, ఐశ్వర్యకామామ్ = ఐశ్వర్యమునందు కోరిక గలది, అనార్యామ్ = పూజ్యురాలు కానిది, ఆర్యరూపిణీమ్ = పూజ్యురాలు వలె కనబడునది, అయిన, ఏతామ్ = ఈమెను, నృశంసామ్ = క్రూరురాలు, పాపనిశ్చయామ్ = పాపనిశ్చయము కలది, మమ = నాయొక్క, మాతరమ్ = తల్లి అయిన, కైకేయీమ్ = కైకేయినిగా, విద్ధి = తెలుసుకొనుము.

తా. కోపస్వభావము గలది, వివేకములేనిది, గర్వితురాలు, నేనే అంద మైనదానను అను గర్వము కలది, ఐశ్వర్యమునందు కోరిక గలది, ఆర్యురాలు వలె కనబడు అనార్యురాలు, క్రూరురాలు, పాప మైన నిశ్చయము కలది అయిన ఈమెయే నా తల్లి యైన కైకేయి. ఈమె మూలముననే పురుషశ్రేష్ఠు లైన రామ లక్ష్మణులకు మరణమువంటి అరణ్యవాసము ప్రాప్తించినది. దశరథమహారాజు

పుత్రవియోగముతో బాధపడుచు స్వర్గస్థు డైనాడు. ఈమెయే నాకు వచ్చిన ఈ మహావ్యసనమునకు మూలకారణము. 26

మూ. ఇత్యుక్త్వా నరశార్దూలో బాష్పగద్గదయా గిరా,
స నిశశ్వాస తామ్రాక్షో నాగః కృద్ధ ఇవ శ్వసన్. 27

ప్ర. అ. తామ్రాక్షః = ఎఱ్ఱని నేత్రములు గల, నరశార్దూలః = పురుష శ్రేష్ఠు డైన. సః = అతడు, బాష్పగద్గదయా = బాష్పముచే గద్గద మైన, గిరా = వాక్కు-తో, ఇతి = ఇట్లు, ఉక్త్వా = పలికి కృద్ధః = కోపించిన, శ్వసన్ = ఱుస కొట్టుచున్న, నాగః ఇవ = సర్పము వలె, నిశశ్వాస = నిట్టూర్పు విడిచెను.

తా. కండ్లు ఎఱ్ఱబారిన, నరశ్రేష్ఠు డైన ఆ భరతుడు, గద్గద మైన కంఠ స్వరముతో ఇట్లు పలికి పగ బట్టి ఱుసలు కొట్టుచున్న పాము వలె నిట్టూర్పులు విడచెను. 27

మూ. భరద్వాజో మహర్షిస్తం బ్రువన్తం భరతం తథా,
ప్రత్యువాచ మహాబుద్ధిరిదం వచనమర్థవత్. 28

ప్ర. అ. మహాబుద్ధిః = గొప్ప బుద్ధి గల, మహర్షిః = మహర్షి యైన, భర ద్వాజః = భరద్వాజుడు, తథా = అట్లు, బ్రువన్తమ్ = పలుకుచున్న, తం భరతమ్ = ఆ భరతుని, అర్థవత్ = అధిక మైన అర్థము గల, ఇదం వచనమ్ = ఈ మాటను, ప్రత్యువాచ = తిరిగి పలికెను.

తా. ఈ విధముగా పలుకుచున్న భరతుని మాటలు విని మహాబుద్ధిశాలి యైన భరద్వాజమహర్షి మంచి అర్థము గల ఒక వాక్యమును ఇట్లు పలికెను. 28

మూ. న దోషేణావగన్తవ్యా కైకేయీ భరత త్వయా,
రామప్రవ్రాజనం హ్యేతత్ సుఖోదర్కం భవిష్యతి. 29

ప్ర. అ. భరత = ఓ భరతుడా ! కైకేయీ = కైకేయి, త్వయా = నీచేత, దోషేణ = దోషముచేత, న అవగన్తవ్యా = తెలియదగినది కాదు. ఏతత్ = ఈ, రామప్రవ్రాజనమ్ = రాముని వనగమనము, సుఖోదర్కమ్ = సుఖమైన భావి ఫలితము కలదిగా, భవిష్యతి హి = కాగలదు కదా!

తా. ఓ భరతా! నీవు కైకేయి విషయమున దోషమును చూడవలదు. రాముని అరణ్యగమనమువలన మున్ముందు సుఖకర మైన ఫలము లభించ గలదు. 29

మూ. దేవానాం దానవానాం చ ఋషీణాం భావితాత్మనామ్,
హితమేవ భవిష్యద్ధి రామప్రవ్రాజనాదిహ. 30

ప్ర. అ. ఇహ = ఇపుడు, రామప్రవ్రాజనాత్ = రాముని అరణ్యమునకు పంపుటవలన, దేవానామ్ = దేవతలకు, దానవానాం చ = దానవులకు, భావితాత్మనామ్ = సంశుద్ధ మైన మనస్సు గల, ఋషీణాం చ = ఋషులకు, హితమేవ = హితమే, భవిష్యద్ధి = కాగలదు కదా.

తా. రాముని అరణ్యగమనమువలన దేవతలకు దానవులకు, పరిశుద్ధ హృదయు లైన ఋషులకు హితమే కలుగ నున్నది. 30

మూ. అభివాద్య తు సంసిద్ధః కృత్వా చైనం ప్రదక్షిణమ్,
ఆమన్త్ర్య భరతః సైన్యం యుజ్యతామిత్యచోదయత్. 31

ప్ర. అ. భరతః = భరతుడు, ఏనమ్ = ఈ భరద్వాజమహర్షిని, అభివాద్య = నమస్కరించి, సంసిద్ధః = ప్రయాణమునకు సిద్ధ మైనవా డై, ప్రదక్షిణం చ కృత్వా = ప్రదక్షిణము కూడ చేసి, ఆమన్త్ర్య = అనుజ్ఞ గైకొని, యుజ్యతామ్ = ప్రయాణసన్నాహము చేయబడుగాక! ఇతి = అని, సైన్యమ్ = సైన్యమును, అచోదయత్ = ప్రేరేపించెను.

తా. భరతుడు ఆ భరద్వాజమహర్షికి ప్రదక్షిణపూర్వకముగా నమస్కరించి ఆయన అనుజ్ఞ పొంది, ప్రయాణమునకు సన్నద్ధుడై, "ప్రయాణమునకు సన్నాహము చేయబడుగాక!" అని సైన్యమును ఆజ్ఞాపించెను 31

మూ. తతో వాజిరథాన్యుక్తాన్ దివ్యాన్ హేమపరిష్కృతాన్,
అధ్యారోహత్ప్రయాణార్థీ బహూన్ బహువిధో జనః. 32

ప్ర. అ. తతః = అటుపిమ్మట, బహువిధః = అనేకవిధము లైన, జనః = జనము, ప్రయాణార్థీ = ప్రయాణమును కోరుచు, దివ్యాన్ = శ్రేష్ఠము లైన, హేమ

పరిష్కృతాన్ = బంగారముచే అలంకరింపబడిన, యుక్తాన్ = కట్టబడిన, వాజి రథాన్ = గుఱ్ఱముల రథములను, అధ్యారోహత్ = ఎక్కిరి.

తా. పిమ్మట అనేకవిధము లైన జనులు ప్రయాణముకొరకై ప్రకాశించు చున్న బంగారముతో అలంకరించిన గుఱ్ఱములు కట్టిన రథములను ఎక్కిరి. 32

మూ. గజకన్యా గజాశ్చైవ హేమకక్ష్యాః పతాకినః,
జీమూతా ఇవ ఘర్మాన్తే సఘోషాః సంప్రతస్థిరే. 33

ప్ర. అ. హేమకక్ష్యాః = బంగారు నడుముత్రాడు గల, పతాకినః = పతాకలు గల, గజకన్యాః = ఆడ ఏనుగులు, గజాశ్చైవ = ఏనుగులు, ఘర్మాన్తే = వర్షఋతువునందు, జీమూతాః ఇవ = మేఘములు వలె, సఘోషాః = ధ్వనులతో కూడినవై, సంప్రతస్థిరే = ప్రయాణ మైనవి.

తా. బంగారు నడుము త్రాళ్లు, పతాకలు ధరించిన ఏనుగులు, ఆడఏను గులు ధ్వని చేయుచు వర్షకాలమునందలి మేఘముల వలె బయలుదేరెను. 33

మూ. వివిధాన్యపి యానాని మహాన్తి చ లఘూని చ,
ప్రయయుః సుమహార్హాణి పాద్భిరేవ పదాతయః. 34

ప్ర. అ. మహాన్తి చ = పెద్దవి, లఘూని చ = చిన్నవి అయిన, వివిధాని = అనేకవిధము లైన, సుమహార్హాణి = చాల వెల గల, యానాని = వాహనములు, ప్రయయుః = వెళ్ళినవి. పదాతయః = కాలిబంట్లు, పాద్భిరేవ = పాదములచేతనే వెళ్ళిరి.

తా. అమూల్య మైన చిన్నవి, పెద్దవి అయిన అనేకవిధముల వాహన ములు బయలుదేరినవి. కాలిబంట్లు కాలినడకనే వెళ్ళిరి. 34

మూ. అథ యానప్రవేకైస్తు కౌసల్యాప్రముఖాః స్త్రియః,
రామదర్శనకాంక్షిణ్యః ప్రయయుర్ముదితాస్తదా. 35

ప్ర. అ. అథ = అటు పిమ్మట, కౌసల్యాప్రముఖాః = కౌసల్య మొదలైన, స్త్రియః = స్త్రీలు, రామదర్శనకాంక్షిణ్యః = రాముని దర్శనమును కోరుచున్న వారై, ముదితాః = సంతోషించినవారై, తదా = అపుడు, యానప్రవేకైః = విశిష్టము లైన వాహనములచే, ప్రయయుః = వెళ్ళిరి.

తా. కౌసల్య మొద లైన స్త్రీలు, రామదర్శనము కోరుచు సంతోషించు చున్నవారై, ఉత్తమము లైన వాహనము లెక్కి వెళ్ళిరి. 35

మూ. చంద్రార్కతరుణాభాసాం నిర్యుక్తాం శిబికాం శుభామ్,
ఆస్థాయ ప్రయయౌ శ్రీమాన్ భరతః సపరిచ్ఛదః. 36

ప్ర. అ. శ్రీమాన్=శ్రీమంతు డైన, భరతః=భరతుడు, చంద్రార్క తరుణాభాసామ్=యౌవనము గల చంద్రసూర్యుల వంటి కాంతి గల, నిర్యుక్తామ్ =సిద్ధము చేయబడిన, శుభామ్=మంగళకరమైన, శిబికామ్=పల్లకిని, ఆస్థాయ =ఎక్కి, సపరిచ్ఛదః=పరివారముతో కూడినవాడై. ప్రయయౌ = వెళ్ళెను.

తా. శ్రీమంతు డైన భరతుడు, చంద్రసూర్యుల కాంతి వంటి కాంతి గల సిద్ధముచేయబడిన, మంగళకర మైన పల్లకిని ఎక్కి, పరివార సమేతు డై వెళ్ళెను. 36

మూ. సా ప్రయాతా మహాసేనా గజవాజిరథాకులా,
దక్షిణాం దిశమావృత్య మహామేఘ ఇవోత్థితః. 37
వనాని తు వ్యతిక్రమ్య జుష్టాని మృగపక్షిభిః,
గఙ్గాయాః పరవేలాయాం గిరిష్వపి నదీషు చ. 38

ప్ర. అ. గజవాజిరథాకులా = గజములచేతను, అశ్వములచేతను, రథములచేతను నిండి ఉన్న, సా మహాసేనా = ఆ మహాసేన, ఉత్థితః = పైకి లేచిన్న మహామేఘ ఇవ = గొప్ప మేఘము వలె. దక్షిణాం దిశమ్ = దక్షిణదిక్కును, ఆవృత్య = కప్పివేసి, మృగపక్షిభిః = మృగములచేతను, పక్షులచేతను, జుష్టాని =పొందబడిన, వనాని = వనములను, వ్యతిక్రమ్య = దాటి, గఙ్గాయాః=గంగ యొక్క, పరవేలాయామ్ = అవతలి ఒడ్డున, గిరిష్వపి = పర్వతములమీదను, నదీషు చ = నదులయందును. ప్రయాతా = వెళ్ళినది.

తా. గజములతోను, అశ్వములతోను, రథములతోను నిండిన, ఆ మహా సేన, పైకి లేచిన మహామేఘము వలె దక్షిణదిక్కును ఆవరించుచు, మృగములు పక్షులు నిండి ఉన్న వనములను దాటి, గంగ అవతలి ఒడ్డున పర్వతముల పైగను, నదులమీదుగను ప్రయాణముచేసెను. 37, 38

మూ. సా సంప్రహృష్టద్విపవాజియోధా
విత్రాసయన్తీ మృగపక్షిసఙ్ఘాన్,
మహద్వనం తత్ప్రతిగాహమానా
రరాజ సేనా భరతస్య తత్ర. 39

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ద్వినవతితమః సర్గః.

ప్ర. అ. సంప్రహృష్టద్విపవాజియోధా = మిక్కిలి ఉత్సాహముతో కూడిన ఏనుగులు, గుఱ్ఱములు, యుద్ధభటులు కలది. మృగపక్షిసఙ్ఘాన్ = మృగముల యొక్క, పక్షులయొక్క సముదాయములను, విత్రాసయన్తీ = భయపెట్టుచున్నది అయిన, భరతస్య = భరతునియొక్క, సా సేనా = ఆసేన, తత్ర = అచట, తత్ = ఆ, మహత్ = గొప్ప దైన, వనమ్ = వనమును, ప్రతిగాహమానా = ప్రవేశించుచున్నదై, రరాజ = ప్రకాశించెను.

తా. ఉత్సాహము గల ఏనుగులు, అశ్వములు, యోధులు గల భరతుని ఆ సేన, మృగపక్షిసముదాయములను భయపెట్టుచు, ఆ మహావనమును ప్రవేశించుచు ప్రకాశించెను. 39

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో తొంబదిరెండవ సర్గ సమాప్తము.

అథ త్రినవతితమః సర్గః

[భరతుడు సేనాసమేతుడై చిత్రకూటమున కేగుట.]

మూ. తయా మహత్యా యాయిన్యా ధ్వజిన్యా వనవాసినః,
అర్దితా యూథపా మత్తాః సయూథాః సంప్రదుద్రువుః. 1

ప్ర. ఆ. యాయిన్యా = ప్రయాణముచేయుచున్న, మహత్యా = గొప్ప దైన. తయా = ఆ, ధ్వజిన్యా = సేనచేత, వనవాసినః = వనమునందు నివసించు, మత్తాః = మదించిన, యూథపాః = గుంపుల నాయకు లైన మృగములు, అర్దితాః = భయపెట్టబడినవై, సయూథాః = గుంపులతో కూడిన వై, సంప్రదుద్రువుః = పారిపోయినవి.

తా. ప్రయాణముచేసి, వెళ్లుచున్న ఆ మహాసైన్యమును చూచి, వనములోని ఆ యా మృగముల నాయకు లైన మదించిన మృగములు భయపడి తమ తమ గుంపులతో పరుగెత్తినవి. 1

మూ. ఋక్షాః పృషతసఙ్ఘాశ్చ రురవశ్చ సమన్తతః,
దృశ్యన్తే వనరాజీషు గిరిష్వపి నదీషు చ. 2

ప్ర. ఆ. వనరాజీషు = వనముల పంక్తులందు, గిరిష్వపి = పర్వతములందు, నదీషు చ = నదులయందు, సమన్తతః = నలు వైపుల, ఋక్షాః = ఎలుగుబంట్లు, పృషతసఙ్ఘాశ్చ = చుక్కల లేళ్ళ సముదాయములు, రురవశ్చ = చుక్కలులేని లేళ్ల సముదాయములు, దృశ్యన్తే = కనబడుచుండెను.

తా. పారిపోవుచున్న ఎలుగుబంట్లు, చుక్కల లేళ్ళ సముదాయములు, చుక్కలు లేని పెద్ద కొమ్ముల లేళ్లు వనపంక్తులలోను పర్వతములమీదను, నదులలోను అన్ని వైపుల కనబడుచుండెను. 2

మూ. స సంప్రతస్థే ధర్మాత్మా ప్రీతో దశరథాత్మజః,
వృతో మహత్యా నాదిన్యా సేనయా చతురఙ్గయా. 3

ప్ర. అ ధర్మాత్మా = ధర్మాత్ము డైన, సః = ఆ, దశరథాత్మజః = భరతుడు, ప్రీతః = సంతోషించినవా డై, నాదిన్యా = ధ్వని చేయుచున్న, మహత్యా = గొప్ప దైన, చతురఙ్గయా = నాలుగు ఆంగములు గల, సేనయా = సేనతో, వృతః = కూడినవా డై, సంప్రతస్థే = ప్రయాణ మాయెను.

తా. ధర్మాత్ము డైన ఆ భరతుడు, ధ్వనిచేయుచున్న ఆ గొప్ప చతురంగబలముతో ఉత్సాహవంతు డై బయలుదేరెను. 3

మూ. సాగరౌఘనిభా సేనా భరతస్య మహాత్మనః,
మహీం సంఛాదయామాస ప్రావృషి ద్యామివామ్బుదః. 4

ప్ర. అ. మహాత్మనః = మహాత్ము డైన, భరతస్య = భరతునియొక్క, సాగరౌఘనిభా = సముద్రప్రవాహముతో సమాన మైన, సేనా = సేన, ప్రావృషి = వర్షాకాలమునందు, అంబుదః = మేఘము, ద్యామివ = ఆకాశమును వలె, మహీమ్ = భూమిని, సంఛాదయామాస = కప్పివేసెను.

తా. మహాత్ము డైన ఆ భరతుని సముద్రప్రవాహము వంటి సేన వర్షాకాలమునందు మేఘము ఆకాశమును కప్పివేసినట్లు భూమిని కప్పివేసెను. 4

మూ. తురఙ్గైఃరవతతా వారణైశ్చ మహాజవైః,
అనాలక్ష్యా చిరం కాలం తస్మిన్కాలే బభూవ భూః. 5

ప్ర. అ. తస్మిన్కాలే = ఆ సమయమున, మహాజవైః = గొప్ప వేగము గల, తురఙ్గైఃః = గుర్రముల సముదాయములచేతను, వారణైశ్చ = ఏనుగుల చేతను, అవతతా = వ్యాపింపబడిన, భూః = భూమి, చిరకాలమ్ = చిరకాలము, అనాలక్ష్యా = కనబడనిది, బభూవ = ఆయెను.

తా. ఆ సమయమునందు మహావేగము గల, గుఱ్ఱములు, ఏనుగులు, అంతటకు వ్యాపించి యుండుటచేత నేల చాలసేపటివరకు కనబడలేదు. 5

మూ. స యాత్వా దూరమధ్వానం సుపరిశ్రాన్తవాహనః,
ఉవాచ భరతః శ్రీమాన్ వసిష్ఠం మన్త్రిణాం వరమ్. 6

ప్ర. అ. శ్రీమాన్ = శ్రీమంతు డైన, సః భరతః=ఆ భరతుడు, దూరమ్ దూరమైన, అధ్వానమ్ = మార్గమును, యాత్వా = వెళ్ళి, సుపరిక్లాన్త వాహనః= మిక్కిలి అలసిపోయిన వాహనములు గలవాడై, మన్త్రిణామ్ = మంత్రులలో, వరమ్=శ్రేష్ఠు డైన, వసిష్ఠమ్=వసిష్ఠునిగూర్చి, ఉవాచ=పలికెను.

తా. వాహనము లన్నియు మిక్కిలి అలసిపోవు నట్లు దీర్ఘప్రయాణము చేసి శ్రీమంతు డైన ఆ భరతుడు, మంత్రులలో శ్రేష్ఠు డైన వసిష్ఠునితో అట్లనెను. 6

మూ. యాదృశం లక్ష్యతే రూపం యథా చైవ శ్రుతం మయా.
వ్యక్తం ప్రాప్తాః స్మ తం దేశం భరద్వాజో యమబ్రవీత్.

ప్ర. అ. యాదృశమ్=ఎట్టి, రూపమ్=రూపము, లక్ష్యతే= చూడబడు చున్నచో, మయా=నాచేత, యథా=ఎట్లు, శ్రుతం చైవ=వినబడినదో, యమ్= ఏ దేశమునుగూర్చి, భరద్వాజః= భరద్వాజుడు, అబ్రవీత్ = పలికెనో, తం దేశమ్=ఆ దేశమును, ప్రాప్తాః స్మ=పొందినాము. వ్యక్తమ్=స్పష్టము.

తా. ఈ పరిసరములలో కనబడు దానిని, నేను విన్న దానినిబట్టి, భరద్వాజ మహర్షి చెప్పిన ప్రదేశమునకు వచ్చితి మని స్పష్టముగా తెలియుచున్నది. 7

మూ. అయం గిరిశ్చిత్రకూట ఇయం మన్దాకినీ నదీ,
ఏతత్ప్రకాశతే దూరాన్నీలమేఘనిభం వనమ్. 8

ప్ర. అ. అయమ్=ఈ, గిరిః=పర్వతము, చిత్రకూటః=చిత్రకూటము. ఇయం నదీ=ఈ నది, మన్దాకినీ=మందాకిని. దూరాత్=దూరమునందు, ఏతత్=ఈ, నీలమేఘనిభమ్=నల్లని మేఘముతో సమాన మైన, వనమ్=వనము, ప్రకాశతే=ప్రకాశించుచున్నది.

తా. ఈ పర్వతమే చిత్రకూటపర్వతము. ఈ నది మందాకినీనది. దూరముగా ఆ వనము నీలమేఘము వలె ప్రకాశించుచున్నది. 8

మూ. గిరేశ్చ సానూని రమ్యాణి చిత్రకూటస్య సంప్రతి,
వారణైరవమృద్యన్తే మామకైః పర్వతోపమైః. 9

ప్ర. అ. సంప్రతి = ఇపుడు, మామకైః=నాకు సంబంధించిన, పర్వతోపమైః=పర్వతములతో సమాన మైన, వారణైః=ఏనుగులచేత, చిత్రకూటస్య =చిత్రకూట మను, గిరేః = పర్వతముయొక్క, రమ్యాణి = రమ్యమైన, సానూని = చరియలు, అవమృద్యన్తే=మర్దింపబడుచున్నవి.

తా. పర్వతముల వంటి నా ఏనుగులు ఇపుడు అంద మైన చిత్రకూట పర్వతపు చరియలపై నడచుచున్నవి. 9

మూ. ముఞ్చన్తి కుసుమాన్యేతే నగాః పర్వతసానుషు,
నీలా ఇవాతపాపాయే తోయం తోయధరా ఘనాః. 10

ప్ర అ. పర్వతసానుషు = పర్వతముల చరియలయందు, ఏతే= ఈ, నగాః = వృక్షములు, ఆతపాపాయే=వర్షకాలమునందు, నీలాః = నల్లని, ఘనాః =దట్ట మైన, తోయధరాః = మేఘములు, తోయమ్ ఇవ = నీటిని వలె, కుసుమాని = పుష్పములను, ముఞ్చన్తి = విడచుచున్నవి.

తా. ఈ పర్వతము చరియలపై ఉన్న వృక్షములు వర్షాకాలమునందు నల్లని దట్ట మైన మేఘములు ఉదకమును వర్షించినట్లు పుష్పములను వర్షించుచున్నవి. 10

మూ. కిన్నరాచరితం దేశం పశ్య శత్రఘ్న పర్వతమ్,
మృగైస్సమన్తాదాకీర్ణం మకరైరివ సాగరమ్. 11

ప్ర. అ. శత్రఘ్న = ఓ శతఘ్నుడా ! మకరైః = మొసళ్ళచేత, సాగరమ్ ఇవ = సముద్రమును వలె, సమన్తాత్ = అంతటను, మృగైః=మృగముల చేత, ఆకీర్ణమ్ = వ్యాపింపబడిన, కిన్నరాచరితమ్=కిన్నరులచేత సంచరించబడిన, దేశమ్ = ప్రదేశ మైన, పర్వతమ్=పర్వతమును, పశ్య=చూడుము.

తా. శత్రఘ్న ! కిన్నరుల సంచారభూమియైన ఈ పర్వతము, మకరములచేత సముద్రము వలె, మృగములచే అంతటను వ్యాప్తమై ఉన్నది; చూడుము. 11

మూ. ఏతే మృగగణా భాన్తి శీఘ్రవేగాః ప్రచోదితాః,
వాయుప్రవిద్ధా శరది మేఘరాజిరివామ్బరే. 12

ప్ర. అ. ప్రచోదితాః = ప్రేరేపింపబడినవై, శీఘ్రవేగాః = శీఘ్ర మైన వేగము గల, ఏతే = ఈ, మృగగణాః = మృగసముదాయములు, శరది = శరత్కాలమునందు, అమ్బరే = ఆకాశమున, వాయుప్రవిద్ధా = వాయువుచేత కొట్టబడిన, మేఘరాజిరివ = మేఘపంక్తివలె, భాన్తి = ప్రకాశించుచున్నవి.

తా. నైస్వకోలాహలముచే ప్రేరేపింపబడి, శీఘ్రముగా పరుగెత్తుచున్న ఈ మృగసముదాయములు, శరత్కాలమునందు ఆకాశమున వాయువుచే చెదర గొట్టబడిన మేఘపంక్తివలె ప్రకాశించుచున్నవి. 12

మూ. కుర్వన్తి కుసుమాపీడాన్ శిరస్సు సురభీనమీ,
మేఘప్రకాశైః ఫలకైర్దాక్షిణాత్యా యథా నరాః. 13

ప్ర. అ. అమీ = ఈ పర్వతముల చరియలు, మేఘప్రకాశైః = మేఘము లతో సమానమైన, ఫలకైః = ఫలకములతో, దాక్షిణాత్యాః = దక్షిణదేశీయు లైన, నరాః యథా = నరులు వలె, శిరస్సు = శిరస్సులపై, సురభీన్ = పరిమ ళించుచున్న, కుసుమాపీడాన్ = పుష్పరూపములైన అలంకారములను, కుర్వన్తి = చేయుచున్నవి.

తా. దక్షిణదేశీయు లైన మనుష్యుల వలె, ఈ పర్వతసానువులు, మేఘ ముల వంటి శిలాఫలకముల అగ్రభాగమున పరిమళించుచున్న పుష్పము లనెడు అలంకారములను ధరించియున్నవి. 13

మూ. నిష్కూజమివ భూత్వేదం వనం ఘోరప్రదర్శనమ్,
అయోధ్యేవ జనాకీర్ణా సంప్రతి ప్రతిభాతి మే. 14

ప్ర. అ. ఘోరప్రదర్శనమ్ = ఘోర మైన దర్శనము గల, ఇదం వనమ్ = ఈ వనము, నిష్కూజమివ = ధ్వని లేనిది వలె, భూత్వా = అయి, సంప్రతి = ఇపుడు, జనాకీర్ణా = జనులతో నిండిన, అయోధ్యేవ = అయోధ్య వలె, మే = నాకు, ప్రతిభాతి = తోచుచున్నది.

తా. చూచుటకు భయంకర మైన ఈ వనము ఇంతవరకును అధిక మైన ధ్వని లేమియు లేకుండ ఉండి ఇపుడు మన రాకచే జనులతో నిండిన అయోధ్య వలె కనబడుచున్నది. 14.

మూ. ఖురైరుదీరితో రేణుర్దావం ప్రచ్ఛాద్య తిష్ఠతి,
తం వహత్యనిలః శీఘ్రం కుర్వన్నివ మమ ప్రియమ్.

ప్ర. అ. ఖురైః = డెక్కలచే, ఉదీరితః = ఎగరగొట్టబడిన, రేణుః = పరాగము, దావమ్ = అరణ్యమును, ప్రచ్ఛాద్య = కప్పి, తిష్ఠతి = ఉంటున్నది. అనిలః = వాయువు, మమ = నాకు, ప్రియమ్ = ప్రియమును, కుర్వన్ ఇవ = చేయుచున్నది వలె, శీఘ్రమ్ = శీఘ్రముగా, తమ్ = ఆ పరాగమును, వహతి = తీసుకొనిపోవుచున్నది.

తా. డెక్కలచే ఎగరగొట్టబడిన పరాగము అరణ్యమును కప్పివేయుచుండగా, వాయువు నాకు ప్రియమును చేయగోరుచున్నదా అన్నట్లు దానిని శీఘ్రముగా, దూరముగా ఎగురగొట్టివేయుచున్నది. 15

మూ. స్యన్దనాంస్తురగోపేతాన్ సూతముఖ్యైరధిష్ఠితాన్,
ఏతాన్ సంపతతః శీఘ్రం పశ్య శత్రఘ్న కాననే. 16

ప్ర. అ. శత్రఘ్న = ఓ శత్రఘ్నుడా ! కాననే = అడివియందు, శీఘ్రమ్ = శీఘ్రముగా, సంపతతః = వచ్చుచున్న, సూతముఖ్యైః = సారథిశ్రేష్ఠులచేత, అధిష్ఠితాన్ = అధిష్ఠించబడిన, తురగోపేతాన్ = గుఱ్ఱములతో కూడిన, ఏతాన్ = ఈ, స్యన్దనాన్ = రథములను, పశ్య = చూడుము.

తా. ఓ శత్రఘ్నా! శ్రేష్ఠులైన సారథులు ఎక్కి ఉన్న ఈ రథములు, గుఱ్ఱములు కట్టి శీఘ్రముగా అరణ్యములో నడుచుచున్నవి; వీటిని చూడుము. 16

మూ. ఏతాన్ విత్రాసితాన్ పశ్య బర్హిణః ప్రియదర్శనాన్,
ఏతమావిశతః శీఘ్రమధివాసం పతత్రిణః. 17

ప్ర. అ. ప్రియదర్శనాన్ = ప్రియమైన దర్శనములు కలవి, విత్రాసితాన్ = భయపెట్టబడినవి, ఏతమ్ = ఈ, అధివాసమ్ = నివాసమును, శీఘ్రమ్ = శీఘ్రముగా, ఆవిశతః = ప్రవేశించుచున్నవి అయిన, ఏతాన్ = ఈ, బర్హిణః = నెమళ్ళను, పతత్రిణః = పక్షులను, పశ్య = చూడుము.

తా. చూచుటకు అందముగా నున్న ఈ నెమళ్లు, పక్షులు, భయపడి తమ తమ నివాసములకు పోవుచున్నవి. వీటిని చూడుము. 17

మూ. అతిమాత్రమయం దేశో మనోజ్ఞః ప్రతిభాతి మే,
తాపసానాం నివాసోఽయం వ్యక్తం స్వర్గపథో యథా.

ప్ర. అ. అయం దేశః=ఈ ప్రదేశము, అతిమాత్రమ్=మిక్కిలి, మనోజ్ఞః=మనోహర మైనదిగా, మే = నాకు, ప్రతిభాతి=కనబడుచున్నది. స్వర్గపథో యథా = స్వర్గమార్గము వలె ఉన్న, అయమ్=ఇది, వ్యక్తమ్ = స్పష్టముగా, తాపసానామ్ = ఋషులయొక్క. నివాసః=నివాసము.

తా. ఈ ప్రదేశము చాలా మనోహరముగా కనబడుచున్నది. స్వర్గ మార్గము వలె ఉన్న ఇది తప్పక ఋషుల నివాసస్థానమే. 18

మూ. మృగా మృగీభిః సహితా బహవః పృషతా వనే,
మనోజ్ఞరూపా లక్ష్యన్తే కుసుమైరివ చిత్రితాః. 19

ప్ర. అ. వనే = వనమునందు, పృషతాః = తెల్లని చుక్కలు గల, బహవః = అనేక మైన, మృగాః = మృగములు, కుసుమైఃఁ=పుష్పములచే, చిత్రితా ఇవ = చిత్రింపబడినవి వలె. మనోజ్ఞరూపాః = మనోహర మైన రూపములు కలవై, మృగీభిః = ఆడలేళ్లతో, సహితాః = కూడినవై, లక్ష్యన్తే=చూడబడుచున్నవి.

తా. ఈ ఆరణ్యములో శరీరముపై చుక్కలుగల లేళ్లు, ఆడలేళ్లతో కలసినవై పుష్పములచేత చిత్రింబడినవి వలె మనోహరమైన రూపములతో విహరించుచున్నవి. 19

మూ. సాధు సైన్యాః ప్రతిష్ఠన్తాం విచిన్వన్తు చ కాననే,
యథా తౌ పురుషవ్యాఘ్రౌ దృశ్యేతే రామలక్ష్మణౌ.

ప్ర. అ. పురుషవ్యాఘ్రౌ = పురుషశ్రేష్ఠు లైన, తౌ రామలక్ష్మణౌ=ఆ రామలక్ష్మణులు, యథా=ఎట్లు, దృశ్యేతే = చూడబడుదురో అట్లు, సైన్యాః = సైన్యములు, సాధు=బాగుగ, ప్రతిష్ఠన్తామ్ = వెళ్లుగాక, కాననే=అడవియందు, విచిన్వన్తు చ = వెదకు గాక.

తా. సైనికు లందరు అరణ్యములో ప్రవేశించి పురుషశ్రేష్ఠు లైన ఆ రామ లక్ష్మణులు కనబడువరకు వెదకెదరుగాక: 20

మూ. భరతస్య వచః శ్రుత్వా పురుషాః శస్త్రపాణయః,
వివిశుస్తద్వనం శూరా ధూమం చ దదృశుస్తతః. 21

ప్ర. అ. భరతస్య=భరతునియొక్క, వచః=వాక్యమును, శ్రుత్వా=విని, శస్త్రపాణయః=శస్త్రములు హస్తమునందు గల, శూరాః=శూరు లైన, పురుషాః=పురుషులు, తత్=ఆ, వనమ్=వనమును, వివిశుః=ప్రవేశించిరి. తతః=అటు పిమ్మట, ధూమమ్=ధూమమును, దదృశుశ్చ=చూచిరి కూడ:.

తా. భరతుని మాటలు విని, శూరులైన పురుషులు ఆయుధములు ధరించి ఆ అరణ్యములో ప్రవేశించిరి. అపుడు వారికి అక్కడ ధూమము కనబడెను. 21

మూ. తే సమాలోక్య ధూమాగ్రమూచుర్భరతమాగతాః,
నామనుష్యే భవత్యగ్నిర్వ్యక్తమత్రైవ రాఘవౌ. 22

ప్ర. అ. తే=వారు, ధూమాగ్రమ్=ధూమముయొక్క అగ్రభాగమును, సమాలోక్య=చూచి, భరతమ్=భరతునిగూర్చి, ఆగతాః=వచ్చినవారై, ఊచుః=పలికిరి. అమనుష్యే=మనుష్యులు లేని ప్రదేశమున, అగ్నిః=అగ్ని, న భవతి=ఉండదు. వ్యక్తమ్=స్పష్టముగా, రాఘవౌ=రామలక్ష్మణులు, అత్రైవ=ఇక్కడనే ఉన్నారు.

తా. వారు ధూమాగ్రమును చూచి భరతునివద్దకు వచ్చి ఇట్లు పలికిరి. మనుష్యులు లేనిచోట అగ్ని ఉండదు. రామలక్ష్మణులు తప్పక ఇక్కడనే ఉండి ఉందురు. 22

మూ. అథ నాత్ర నరవ్యాఘ్రౌ రాజపుత్రౌ పరంతపౌ,
అన్యౌ రామోపమాః సన్తి వ్యక్తమత్ర తపస్వినః. 23

ప్ర. అ. అథ=అట్లుకాక, నరవ్యాఘ్రౌ=నరశ్రేష్ఠులు, పరంతపౌ=శత్రువులను పీడించువారు అయిన, రాజపుత్రౌ=రాజపుత్రులు, అత్ర=ఇచట, న=లేకపోయినచో, అత్ర=ఇక్కడ, రామోపమాః=రామునితో సమానులైన, అన్యౌ=ఇతరులైన, తపస్వినః=మునులు, సంతి=ఉన్నారు. వ్యక్తమ్=స్పష్టము.

తా. లేదా ఇక్కడ శత్రుసంహారకులు, నరశ్రేష్ఠులు అయిన ఆ రాజ-

పుత్రులు లేకపోయినచో రామునితో సమాను లైన మునులు ఇతరులు ఎవరో ఉండవచ్చును; ఇది తథ్యము. 23

మూ. తచ్ఛ్రుత్వా భరతస్తేషాం వచనం సాధుసమ్మతమ్,
సైన్యానువాచ సర్వాంస్తానమిత్రబలమర్దనః 24

ప్ర. అ. అమిత్రబలమర్దనః=శత్రువు సైన్యమును మర్దించు, భరతః=భరతుడు, తేషామ్=వారియొక్క, సాధుసమ్మతమ్=సత్పురుషులకు ఇష్టమైన, తత్ వచనమ్=ఆ మాటను, శ్రుత్వా=విని, సర్వాన్=సమస్త మైన, తాన్ సైన్యాన్=ఆ సైన్యములను గూర్చి, ఉవాచ=పలికెను.

తా. శత్రుసైన్యములను సంహరించు ఆ భరతుడు పెద్దలకు సమ్మత మైన వారి మాటలు విని ఆ సైనికు లందరితో ఇట్లు పలికెను. 24

మూ. యత్తా భవన్తస్తిష్ఠన్తు నేతో గన్తవ్యమగ్రతః,
అహమేవ గమిష్యామి సుమన్త్రో గురురేవ చ. 25

ప్ర. అ. భవన్తః=మీరు, యత్తాః=సన్నద్ధులై, తిష్ఠన్తు=ఉందురుగాక. ఇతః=ఇక్కడినుండి, అగ్రతః=ముందుకు, న గన్తవ్యమ్=వెళ్లదగినదికాదు. అహమేవ=నేనే, గమిష్యామి=వెళ్లగలను. సుమన్త్రః=సుమంత్రుడు, గురురేవ చ=గురు వైన వసిష్ఠుడుకూడ (వచ్చెదరు).

తా. మీ రందరును వినీతులై ఇక్కడనే ఉండుడు. ముందుకు వెళ్లవద్దు. నేను, సుమంత్రుడు, వసిష్ఠుడు, వెళ్ళెదము. 25

మూ. ఏవముక్తా స్తతస్సర్వే తత్ర తస్థుః సమన్తతః,
భరతో యత్ర ధూమాగ్రం తత్ర దృష్టిం సమాదధాత్.

ప్ర. అ. తతః=అటుపిమ్మట, ఏవమ్=ఇట్లు, ఉక్తాః=పలుకబడిన, సర్వే=వారందరును, సమన్తతః=అన్ని వైపుల, తత్ర=అక్కడ, తస్థుః=ఉండిరి. భరతః=భరతుడు, ధూమాగ్రమ్=ధూమముయొక్క అగ్రభాగము, యత్ర=ఎక్కడ ఉన్నదో, తత్ర=అక్కడ, దృష్టిమ్=దృష్టిని, సమాదధాత్=నిలిపెను.

తా. వారందరును భరతుని ఆజ్ఞ ప్రకారము అక్కడనే ఉండిపోయిరి. భరతుడు ధూమాగ్రము కనబడుచోట తన దృష్టిని నిలిపెను. 26

మూ. వ్యవస్థితా యా భరతేన సా చమూ
ర్నిరీక్షమాణాపి చ భూమిమగ్రతః,
బభూవ హృష్టా న చిరేణ జానతీ
ప్రియస్య రామస్య సమాగమం తదా. 27

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
త్రినవతితమః సర్గః.

ప్ర.అ. యా=ఏ సేన, భరతేన=భరతునిచేత, వ్యవస్థితా=నిలుపబడినదో, చమూః=ఆ సేన, అగ్రతః=ఎదుట నున్న, భూమిమ్=ప్రదేశమును, నిరీక్ష మాణాపి చ=చూచుచు, నచిరేణ=కొద్దికాలములో, తదా=ఆపుడు, ప్రియస్య = ప్రేమపాత్రు డైన, రామస్య = రామునియొక్క, సమాగమమ్=సమాగమమును, జానతీ=తెలుసుకొనుచున్నదై, హృష్టా=సంతోషించినది, బభూవ=ఆయెను.

తా. భరతుడు ఆ విధముగా నిలిపివేసిన సైన్యము, తన ఎదుట నున్న ప్రదేశమును చూచుచు, తన ప్రేమ పాత్రు డైన రాముని దర్శనము అచిరకాల ములో జరుగనున్న దని తెలుసుకొని చాల సంతోషించెను. 27

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో తొంబదిమూడవ సర్గ సమాప్తము.

అథ చతుర్నవతితమః సర్గః

[శ్రీరాముడు సీతకు చిత్రకూటశోభను చూపుట]

మూ. దీర్ఘకాలోషితస్తస్మిన్ గిరౌ గిరివనప్రియః
వైదేహ్యాః ప్రియమాకాఙ్క్షన్ స్వం చ చిత్తం వినోదయన్,
అథ దాశరథిశ్చిత్రం చిత్రకూటమదర్శయత్
భార్యామమరసంకాశః శచీమివ పురందరః. 2

ప్ర. అ అథ=అటుపిమ్మట, అమరసంకాశః=దేవతలతో సమానుడు, గిరివనప్రియః=గిరులు, వనములు, ఇష్టముగా కలవాడు. తస్మిన్=ఆ, గిరౌ=పర్వతమునందు, దీర్ఘకాలోషితః=చాలకాలము ఉన్నవా డైన, దాశరథిః=రాముడు, వైదేహ్యాః=సీతయొక్క, ప్రియమ్=ప్రియమును, ఆకాఙ్క్షన్=కోరుచు, స్వమ్=తన సంబంధ మైన, చిత్తమ్=మనస్సును, వినోదయన్=ఆనందింప జేయుచు, చిత్రమ్=చిత్రమైన, చిత్రకూటమ్=చిత్రకూటపర్వతమును, భార్యామ్=భార్యను (కు), పురందరః=దేవేంద్రుడు, శచీమివ = శచీదేవిని (కి) వలె, అదర్శయత్ = చూపించెను.

తా. దేవతాసమానుడు గిరులందును, వనములందును ప్రీతికలవాడు అయిన ఆ రాముడు, ఆ పర్వతముపై చిరకాలమునుండి నివసించుచు, సీతకు ప్రీయమును ఏకూర్చుటకును; తన మనోవినోదమునకును, చిత్రమైన ఆ చిత్రకూటపర్వతమును దేవేంద్రుడు శచీదేవికి చూపించి నట్లు చూపించెను. 2

మూ. న రాజ్యాద్భ్రంశనం భద్రే న సుహృద్భిర్వినాభవః,
మనో మే బాధతే దృష్ట్వా రమణీయమిమం గిరిమ్. 3

ప్ర. అ. హే భద్రే = ఓ ఎంగళప్రదురాలా ! ఇమమ్=ఈ, రమణీయమ్=సుందర మైన, గిరిమ్=పర్వతమును, దృష్ట్వా=చూచి, రాజ్యాత్=రాజ్యమునుండి, భ్రంశనమ్=భ్రష్టతనగుట, మే మనః=నా మనస్సును, న బాధతే =

బాధించుట లేదు. సుహృద్భిర్వినాభవః = స్నేహితులతో కలిసి ఉండకపోవుట కూడ, న=బాధించుటలేదు.

తా. మంగళప్రదురాల వగు ఓ సీతా : ఈ సుందర మైన పర్వతమును చూచుచుండుటచే, రాజ్యభ్రంశము గాని, స్నేహితులకు దూరమైపోవుట గాని, నా మనస్సును బాధించుటలేదు. 3

మూ. పశ్యేమమచలం భద్రే నానాద్విజగణాయుతమ్,
శిఖరైః ఖమివోద్విద్ధైర్ధాతుమద్భిర్విభూషితమ్. 4

ప్ర. ఆ. భద్రే = ఓ మంగళప్రదురాలా : నానాద్విజగణాయుతమ్=అనేక విధము లైన పక్షులసముదాయములతో కూడినది, ఖమ్=ఆకాశమును, ఉద్విద్ధైరివ = పొడుచుచున్నవివలె నున్న, ధాతుమద్భిః=ధాతువులు గల, శిఖరైః=శిఖరములచేత, విభూషితమ్=అలంకరింపబడిన, ఇమమ్ అచలమ్=ఈ పర్వతమును, పశ్య = చూడుము.

తా. ఓ సీతా : ఈ పర్వతము అనేకవిధము లైనపక్షులతో నిండి ఉన్నది. గైరికాదిధాతువులు కల దీని శిఖరములు ఆకాశమును పొడుచుచున్న ట్లున్నవి. చూడుము. 4

మూ. కేచిద్రజతసంకాశాః కేచిత్ క్షతజసన్నిభాః,
పీతమాంజిష్టవర్ణాశ్చ కేచిన్మణివరప్రభాః. 5
పుష్యారక్తకేతకాభాశ్చ కేచిజ్జ్యోతీరసప్రభాః,
విరాజన్తేఽచలేన్ద్రస్య దేశా ధాతువిభూషితాః. 6

ప్ర. ఆ. ధాతువిభూషితాః=ధాతువులచే అలంకరించబడిన, అచలేన్ద్రస్య =పర్వతముయొక్క, కేచిత్=కొన్ని, దేశాః = ప్రదేశములు, రజతసంకాశాః= వెండితో సమాన మైనవి. కేచిత్=కొన్ని, క్షతజసన్నిభాః=రక్తముతో సమాన మైనవి. (కొన్ని) పీతమాంజిష్టవర్ణాశ్చ = పచ్చని మంజిష్ట వంటి వర్ణము కలవి. కేచిత్=కొన్ని, మణివరప్రభాః=శ్రేష్ఠ మైన ఇంద్రనీలమాణిక్యము వంటి కాంతి గలవి. (కొన్ని) పుష్యారక్తకేతకాభాశ్చ = పుష్యరాగముయొక్క, స్ఫటికము యొక్క, మొగలిపూవుయొక్క, కాంతి వంటి కాంతి గలవి. కేచిత్=కొన్ని,

జ్యోతీరసప్రభాః=నక్షత్రములయొక్క, పాదరసముయొక్క, కాంతి వంటి కాంతి వలై. విరాజన్తే = ప్రకాశించుచున్నవి.

తా. వివిధము లైన ధాతువులతో నిండిన ఈ పర్వతప్రదేశములలో కొన్ని ఎఱుపువలెను, కొన్ని రక్తమువలెను, కొన్ని పచ్చని మంజిష్టవలెను, కొన్ని ఇంద్రనీలమణిక్యముల వలెను, కొన్ని పుష్యరాగములవలెను, స్ఫటికములవలెను, మొగలి పూవులవలెను, కొన్ని నక్షత్రములవలెను, పాదరసమువలెను, ప్రకాశించుచున్నవి. 5, 6

మూ నానామృగగణద్వీపితరక్ష్వృక్షగణైర్వృతః,
అదుష్టైర్భాత్యయం శైలో బహుపక్షిసమాయుతః. 7

ప్ర. అ. అయం శైలః=ఈ పర్వతము, అదుష్టైః=దుష్టములుకాని, నానామృగగణద్వీపితరక్ష్వృక్షగణైః=అనేకవిధము లైన మృగసముదాయములతోను, పెద్దపులులతోను, చిరుతపులులతోను, బల్లూకగణముతోను, వృతః = కూడినదై, బహుపక్షిసమాయుతః = అనేక మైన పక్షులతో కూడినదై, భాతి = ప్రకాశించుచున్నది.

తా. ఈ చిత్రకూటపర్వతముపై అనేకవిధము లైన మృగములు,పులులు, చిరుతపులులు, బల్లూకములు, క్రూరత్వమును విడచి నివసించుచున్నవి. ఎన్నియో పక్షుల సమూహములు కూడ దీనిపై ఉన్నవి. 7

మూ. ఆమ్రజమ్బ్వసనైర్లోధ్రైః ప్రియాలైః పనసైర్ధవైః,
అంకోలైర్బవ్యతినిశైర్బిల్వతిన్దుకవేణుభిః. 8

కాశ్మర్యారిష్టవరణైర్మధూకైస్తిలకైస్తథా,
బదర్యామలకైర్నీపైర్వేత్రధన్వనబీజకైః. 9

పుష్పవద్భిః ఫలోపేతైశ్ఛాయావద్భిర్మనోరమైః,
ఏవమాదిభిరాకీర్ణః శ్రియం పుష్యత్యయం గిరిః. 10

ప్ర. అ. అయం గిరిః = ఈ పర్వతము, పుష్పవద్భిః = పుష్పములు కలవి, ఫలోపేతైః = ఫలములతో కూడినవి, ఛాయావద్భిః = నీడ కలవి, మనో

రమైః = మనోహరములు అయిన, ఆమ్రజమ్బ్వసనైః = మామిడి, నేరేడు, వేగిస చెట్లచేతను, లోధ్రైః=లొద్దుగుచెట్లచేతను, ప్రియాలైః=మోరటిచెట్లచేతను, పనసైః =పనసచెట్లచేతను, ధవైః = చంద్రచెట్లచేతను, అంకోలైః = ఊడుగుచెట్లచేతను, భవ్యతినిశైః=మంచితినిశపుచెట్లచేతను, బిల్వతిన్దుకవేణుభిః=మారేడు, తుమ్మికి, వెదుళ్ళచేతను, కాశ్మర్యారిష్టవరుణైః=గుమ్మడుచెట్లచేతను, వేపచెట్లచేతను ఉలి మిరిచెట్లచేతను, తథా = అట్లే, మధూకైః = ఇప్పచెట్లచేతను, తిలకైః = బొట్టుగు చెట్లచేతను, బదర్యామలకైః = రేగు, ఉసిరిచెట్లచేతను, నీపైః = మంకెనచెట్ల చేతను, వేత్రధన్వనబీజకైః = పేములచేతను, ఏరుమద్దిచెట్లచేతను, దానిమ్మచెట్ల చేతను, ఏవమాదిభిః = ఈవిధములైన చెట్లచే, ఆకీర్ణః = వ్యాప్తమైనదై, శ్రియమ్ = శోభను, పుష్ణాతి = పెంచుచున్నది.

తా. ఈ పర్వతముపై పుష్పములతోను, ఫలములతోను నిండి అధిక మైన నీడ నిచ్చు మామిడి, నేరేడు, వేగిస, లొద్దుగు, మోరటి, పనస, చంద్ర, ఊడుగు, తినిసము, మారేడు, తుమ్మికి చెట్లు, వెదుళ్లు, గుమ్మడు, వేప, ఉలిమిరి, ఇప్ప, బొట్టుగు, రేగి, ఉసిరి, పేము, ఏరుమద్ది, దానిమ్మచెట్లు, ఇంకను ఈ విధ మైన అనేక మైన చెట్లు అంతట వ్యాపించి ఉన్నవి. వీటితో ఇది చాలా శోభాయుక్తముగా ఉన్నది. 10

మూ. శైలప్రస్థేషు రమ్యేషు పశ్యేమాన్ రోమహర్షణాన్,
కిన్నరాన్ ద్వన్ద్వశో భద్రే రమమాణాన్ మనస్వినః. 11

ప్ర. అ. భద్రే = ఓ మంగళప్రదురాలా, రమ్యేషు = అంద మైన, శైల ప్రస్థేషు = పర్వతముల చరియలయందు, ద్వన్ద్వశః = జంటజంటలుగా, రమ మాణాన్ = విహరించుచున్న, రోమహర్షణాన్ = రోమాంచమును కలిగించు, మన స్వినః = ఉత్తమ మైన మనస్సు గల, ఇమాన్ = ఈ, కిన్నరాన్ = కిన్నరులను, పశ్య = చూడుము.

తా. ఓ మంగళప్రదురాలా ! చూచువారికి రోమాంచము కలిగించువారు, ఉత్తమ మైన మనస్సు కలవారు అయిన ఈ కిన్నరులు, పర్వతముల చరియలపై జంటజంటలుగా విహరించుచున్నారు. వీరిని చూడుము. 11

మూ. శాఖావసక్తాన్ ఖడ్గాంశ్చ ప్రవరాణ్యంబరాణి చ,
పశ్య విద్యాధరస్త్రీణాం క్రీడోద్దేశాన్ మనోరమాన్. 12

ప్ర. అ. విద్యాధరస్త్రీణామ్ = విద్యాధరులయొక్క, వారి స్త్రీలయొక్క, శాఖావసక్తాన్ = కొమ్మలకు తగల్చబడిన, ఖడ్గాంశ్చ = ఖడ్గములను, ప్రవరాణి = శ్రేష్ఠమైన, అంబరాణి చ = వస్త్రములను, మనోరమాన్ = మనోహర మైన, క్రీడోద్దేశాన్ = క్రీడాస్థానములను, పశ్య = చూడుము.

తా. విద్యాధరులు, వారి స్త్రీలు విహరించు మనోహర మైన ప్రదేశములను, వృక్షశాఖలకు తగిలించిన వారి ఖడ్గములను, శ్రేష్ఠము లైన వారి వస్త్రములను చూడుము. 12

మూ. జలప్రవాహైరుద్భేదైర్నిష్యన్దైశ్చ క్వచిత్క్వచిత్,
స్రవద్భిర్భాత్యయం శైలః స్రవన్మద ఇవ ద్విపః. 13

ప్ర. అ. అయమ్=ఈ, శైలః=పర్వతము, క్వచిత్ క్వచిత్=కొన్నికొన్ని చోట్ల, స్రవద్భిః = స్రవించుచున్న, జలప్రవాహైః = జలప్రవాహములచేతను, ఉద్భేదైః = భూమిని భేదించి వచ్చుచున్న, నిష్యన్దైశ్చ = నీటి ఊటలచేతను, స్రవన్మదః=స్రవించుచున్న మదోదకముగల, ద్విపః ఇవ=ఏనుగు వలె, భాతి = ప్రకాశించుచున్నది.

తా. ఈ పర్వతముమీద కొన్ని చోట్ల జలము ప్రవహించుచున్నది. కొన్ని చోట్ల భూమిని భేదించుకొని జలము పైకి వచ్చుచున్నది. అందుచే ఈ పర్వతము మదోదకము స్రవించుచున్న ఏనుగు వలె ప్రకాశించుచున్నది 13

మూ. గుహాసమీరణో గన్ధాన్నానాపుష్పభవాన్ వహన్,
ఘ్రాణతర్పణమభ్యేత్య కం నరం న ప్రహర్షయేత్. 14

ప్ర. అ. నానాపుష్పభవాన్=అనేకవిధము లైన పుష్పములనుండి పుట్టిన, గన్ధాన్ = సువాసనలను, వహన్ = మోయుచున్న, గుహాసమీరణః = గుహాలలోని వాయువు, ఘ్రాణతర్పణమ్=ఘ్రాణేంద్రియమునకు తృప్తి కల్గించునట్లుగా, అభ్యేత్య=వచ్చి, కం నరమ్=ఏ నరుని, న ప్రహర్షయేత్=సంతోషపెట్టదు.

తా. గుహలలోని వాయువు అనేకవిధము లైన పుష్పముల సువాసనలను మోసికొని ఘ్రాణేంద్రియమునకు (నాసికకు) తృప్తికలుగు నట్లు వీచుచున్నది. దీనివలన ఆనందము కలుగనివా రెవరైనా ఉందురా ! 14

మూ. యదీహ శరదోఽనేకా స్త్వయా సార్ధమనిన్దితే,
లక్ష్మణేన చ వత్స్యామి న మాం శోకః ప్రధక్ష్యతి. 15

ప్ర. అ. అనిన్దితే=నిందింపబడని ఓ సీతా! త్వయా=నీతోను, లక్ష్మణేన చ సార్ధం=లక్ష్మణునితోను, ఇహ=ఇక్కడ, అనేకాః=అనేక మైన, శరదః=సంవత్సరములు, వత్స్యామి యది=నేను నివసించినట్లైతే, మామ్=నన్ను, శోకః=శోకము, న ప్రధక్ష్యతి=దహింపదు.

తా. ఎవ్వరును నిందించని ఓ సీతా! నీతోను, లక్ష్మణునితోను కలిసి, ఇక్కడ ఎన్ని సంవత్సరములు నివసించిన్ను నన్ను శోకము పీడింపదు. 15

మూ. బహుపుష్పఫలే రమ్యే నానాద్విజగణాయుతే,
విచిత్రశిఖరే హ్యస్మిన్ రతవానస్మి భామిని. 16

ప్ర. అ. భామిని!=ఓ సీతా! బహుపుష్పఫలే=అనేకము లైన పుష్పములు ఫలములు కల, నానాద్విజగణాయుతే=అనేకవిధము లైన పక్షుల సముదాయములతో కూడిన, విచిత్రశిఖరే=విచిత్రము లైన శిఖరములు కల, రమ్యే=సుందర మైన, అస్మిన్=ఈ పర్వతమునందు, రతవాన్=ప్రీతికలవాడను, అస్మి హి=అయి ఉన్నాను కదా!

తా. అనేకము లైన పుష్పములు, ఫలములు, వివిధము లైన పక్షిగణములు కల, విచిత్రము లైన శిఖరములు గల రమ్య మైన ఈ పర్వతమునందు నాకు చాల ప్రీతి కలుగుచున్నది. 16

మూ. అనేన వనవాసేన మయా ప్రాప్తం ఫలద్వయమ్,
పితుశ్చానృణతా ధర్మే భరతస్య ప్రియం తథా. 17

ప్ర. అ. అనేన=ఈ, వనవాసేన=వనవాసముచేత, ధర్మే=ధర్మము విషయమున, పితుః=తండ్రికి, అనృణతా=ఋణము లేకపోవుట, తథా=మరియు, భరతస్య=భరతునకు, ప్రియమ్=ప్రియము అను, ఫలద్వయమ్=రెండు ఫలములు, మయా=నాచేత, ప్రాప్తమ్=పొందబడినవి.

తా. ఈ వనవాసము చేయుటచే, తండ్రి ఋణమును తీర్చుట, భరతునకు సంతోషము కల్గించుట అను రెండు ఫలములు నాకు లభించినవి. 17

మూ. వైదేహి రమసే కచ్చిచ్చిత్రకూటే మయా సహ,
పశ్యన్తీ వివిధాన్ భావాన్ మనోవాక్కాయసమ్మతాన్.

ప్ర. అ. హే వైదేహి = ఓ సీతా, మనోవాక్కాయసమ్మతాన్ = మనస్సునకు, వాక్కునకు, శరీరమునకు అనుకూల మైన, వివిధాన్ = అనేకవిధము లైన, భావాన్ = వస్తువులను, పశ్యన్తీ = చూచుచున్నదానవై, చిత్రకూటే = చిత్రకూట పర్వతమునందు, మయా సహ = నాతో కూడ, రమసే కచ్చిత్ = ఆనందించుచున్నావా!

తా. ఓ సీతా! నాతో కలిసి నివసించుచున్న నీవు మనోవాక్కాయములకు అనుకూల మైన వస్తువులను చూచుచు, ఈ చిత్రకూటపర్వతముమీద ఆనందముగా నుండగలుగుచున్నావా. 18

మూ. ఇదమేవామృతం ప్రాహూ రాజ్ఞి రాజర్షయః పరే,
వనవాసం భవార్థాయ ప్రేత్య మే ప్రపితామహాః. 19

ప్ర. అ. మే = నాయొక్క, ప్రపితామహాః = ప్రపితామహు లైన, పరే = ప్రాచీను లైన, రాజర్షయః = రాజర్షులు, ప్రేత్య = మరణించి, భవార్థాయ = ఉత్తమమైన పునర్జన్మకొరకు, ఇదమ్ = ఈ, వనవాసమేవ = వనవాసమునే, రాజ్ఞి = రాజు విషయమున, అమృతమ్ = అమృతమువంటిదానినిగా, ప్రాహుః = చెప్పుచున్నారు. (చెప్పిరి).

తా. రాజునకు మరణానంతరము ఉత్తమజన్మ లభించుటకై, ఈ వనవాసమే అమృతము వంటి దని నా ముత్తాత లైన ప్రాచీనులగు రాజర్షులు చెప్పిరి.

మూ. శిలాః శైలస్య శోభన్తే విశాలాః శతశోఽభితః,
బహుభా బహుభైర్వర్ణైర్నీలపీతసితారుణైః. 20

ప్ర. అ. బహుభైః = అనేక మైన, నీలపీతసితారుణైః = నీలము, పసుపు, తెలుపు, ఎరుపు అను, వర్ణైః = రంగులతో, బహుభాః = అనేక మైన, విశాలాః = విశాల మైన, శైలస్య = పర్వతముయొక్క, శిలాః = శిలలు, శతశః = వందలకొలది, అభితః = చుట్టుప్రక్కల, శోభన్తే = ప్రకాశించుచున్నవి.

తా. అనేక మైన నీలము, పసుపు, తెలుపు, ఎరుపు రంగులతో, విశాల మైన వందలకొలది ఈ పర్వతమునకు చుట్టుప్రక్కల ప్రకాశించుచున్నవి. 20

మూ. నిశి భాన్త్యచలేన్ద్రిస్య హుతాశనశిఖా ఇవ,
ఓషధ్యః స్వప్రభాలక్ష్మ్యా భ్రాజమానాః సహస్రశః. 21

ప్ర. అ. స్వప్రభాలక్ష్మ్యా=తమ కాంతియొక్క శోభతో, భ్రాజమానాః=ప్రకాశించుచున్న, సహస్రశః=వేలకొలది, అచలేన్ద్రిస్య=ఈ చిత్రకూటము యొక్క, ఓషధ్యః=ఓషదులు, నిశి=రాత్రియందు, హుతాశనశిఖా ఇవ=అగ్ని శిఖల వలె, భాన్తి=ప్రకాశించుచున్నవి.

తా. పర్వతశ్రేష్ఠ మైన ఈ చిత్రకూటముమీద, రాత్రులందు వేలకొలది ఓషధులు, తమ కాంతుల శోభతో ప్రకాశించుచు, అగ్నిశిఖల వలె కనబడుచున్నవి. 21

మూ. కేచిత్ క్షయనిభా దేశాః కేచిదుద్యానసన్నిభాః,
కేచిదేకశిలా భాన్తి పర్వతస్యాస్య భామిని. 22

ప్ర. అ. భామినిః=ఓ సీతా ! అస్య=ఈ, పర్వతస్య=పర్వతముయొక్క, కేచిత్=కొన్ని, దేశాః=ప్రదేశములు, క్షయనిభాః=గృహములతో సమాన మైనవిగాను, కేచిత్=కొన్ని, ఉద్యానసన్నిభాః=ఉద్యానములతో సమాన మైనవిగాను, కేచిత్=కొన్ని, ఏకశిలాః=ఒకే శిలారూపమునను, భాన్తి=ప్రకాశించుచున్నవి.

తా. ఓ సీతాఃఈ పర్వతము మీద ఉన్న కొన్ని ప్రదేశములు గృహముల వలెను, కొన్ని ప్రదేశములు ఉద్యానవనముల వలెను, కొన్ని ప్రదేశములు ఏకశిలలవలెను, ప్రకాశించుచున్నవి. 22

మూ. భిత్త్వేవ వసుధాం భాతి చిత్రకూటసముత్థితః,
చిత్రకూటస్య కూటోఽసౌ దృశ్యతే సర్వతః శుభః. 23

ప్ర. అ. చిత్రకూటఃచిత్రకూటపర్వతము, వసుధామ్=భూమిని, భిత్త్వా=భేదించి, సముత్థితఃఇవ=లేచినదివలె, భాతి=ప్రకాశించుచున్నది. చిత్రకూటస్య=చిత్రకూటపర్వతముయొక్క, అసౌ=ఈ, కూటఃశిఖరము, సర్వతఃఅంతట, శుభఃసుందరముగా, దృశ్యతే=కనబడుచున్నది.

తా. ఈ చిత్రకూటపర్వతము, భూమిని చీల్చుకొని, పైకి వచ్చినట్లు

కనబడుచున్నది. ఎదుట కనబడుచున్న దాని శిఖరము, అంతటను రమణీయముగా ఉన్నది. 23

మూ. కుష్ఠస్థగరపున్నాగ భూర్జపత్రోత్తరచ్ఛదాన్,
కామినాం స్వాస్తరాన్పశ్య కుశేశయదళాయుతాన్. 24

ప్ర. అ. కుష్ఠస్థగరపున్నాగభూర్జపత్రోత్తరచ్ఛదాన్ = కుష్ఠ- స్థగర-పున్నాగ, భూర్జవృక్షములపత్రములు పై ఆచ్ఛాదనముగా గలవి, కుశేశయదళాయుతాన్=పద్మముల దళములతో కూడినవి అయిన, కామినామ్ = కాముకుల యొక్క, స్వాస్తరాన్=ఉత్తమ మైన శయనములను, పశ్య=చూడుము.

తా. కాములు ఇచట, కుష్ఠ–స్థగర–పున్నాగ-భూర్జ వృక్షముల ఆకులను, పద్మముల రేకులను పైన పరచి, మంచి శయనములను ఏర్పరచుకొనియున్నారు. వాటిని చూడుము. 24

మూ. మృదితాశ్చాపవిద్ధాశ్చ దృశ్యన్తే కమలస్రజః,
కామిభిర్వనితే పశ్య ఫలాని వివిధాని చ. 25

ప్ర. అ. వనితే=ఓ సీతా ! కామిభిః = కాముకులచేత, మృదితాశ్చ = నలగగొట్టబడినవి, ఆపవిద్ధాశ్చ=పారవేయబడినవి అయిన, కమలస్రజః=పద్మముల మాలలు, వివిధాని=అనేకవిధము లైన, ఫలాని చ=ఫలములు, దృశ్యన్తే =కనబడుచున్నవి. పశ్య=చూడుము.

తా. ఓ సీతా ! అక్కడ కాముకులు నలిపివేసి పారవేసిన పద్మములతో గుచ్చిన మాలలు, అనేకవిధము లైన ఫలములు పడి ఉన్నవి; చూడుము. 25

మూ. వస్వోకసారాం నళినీమత్యేతీవోత్తరాన్ కురూన్,
పర్వతశ్చిత్రకూటోఽసౌ బహుమూలఫలోదకః. 26

ప్ర. అ. బహుమూలఫలోదకః=అనేకము లైన మూలములు, ఫలములు, ఉదకము గల, ఆసౌ=ఈ, చిత్రకూటః పర్వతః=చిత్రకూటపర్వతము, వస్వోకసారామ్ = అలకాపట్టణమును, నళినీమ్ = సౌగంధికసరస్సును, ఉత్తరాన్ కురూన్=ఉత్తరకురుదేశమును, అత్యేతీవ = అతిక్రమించి నట్లున్నది.

తా. అనేకవిధము లైన దుంపలు, ఫలములు, ఉదకము గల ఈ చిత్ర కూటపర్వతము అలకాపట్టణమును, సౌగంధికసరస్సును, ఉత్తరకురుదేశమును కూడ మించి ఉన్నది. 26

మూ. ఇమం తు కాలం వసితే విజహ్రివాన్
త్వయా చ సీతే సహ లక్ష్మణేన చ,
రతిం ప్రపత్స్యే కులధర్మవర్ధనీం
సతాం పథి స్థైర్నియమైః పరైః స్థితః. 27

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
చతుర్నవతితమః సర్గః.

ప్ర. అ. వసితే = వసిత వైన, సీతే = ఓ సీతా ! ఇమం కాలమ్ = ఈ కాలమును, త్వయా సహ = నీతోను, లక్ష్మణేన చ = లక్ష్మణునితోను, విజహ్రివాన్ = విహరించినవాడనై, స్థైః = నా సంబంధ మైన, పరైః = ఉత్తమమైన, నియమైః = నియమములతో, సతామ్ = సత్పురుషులయొక్క, పథి = మార్గమునందు, స్థితః = ఉన్నవాడనై, కులధర్మవర్ధనీమ్ = కులమును, ధర్మమును వృద్ధిపొందించు, రతిమ్ = ఆనందమును, ప్రపత్స్యే = పొందగలను.

తా. ఓ సీతా ! నేను నీతోను, లక్ష్మణునితోను కలసి, ఇక్కడ విహరించుచు, ఉత్తమ మైన నియమములతో, సత్పురుషుల మార్గమునందు సంచరించుచు, కులమును, ధర్మమును వృద్ధిపొందించు ఆనందమును పొందగలను. 27

'బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో
తొంబదినాలుగవ సర్గ సమాప్తము.

అథ పఞ్చనవతితమః సర్గః

[శ్రీరాముడు సీతకు గంగానది శోభను వర్ణించి చెప్పుట]

మూ. అథ శైలాద్వినిష్క్రమ్య మైథిలీం కోసలేశ్వరః,
అదర్శయచ్ఛుభజలాం రమ్యాం మన్దాకినీం నదీమ్. 1

ప్ర. అ. అథ = అటుపిమ్మట, కోసలేశ్వరః = కోసలదేశాధీశు డైన రాముడు, శైలాత్ = శైలమునుండి, వినిష్క్రమ్య = మరలి, శుభజలామ్ = మంగళకర మైన జలము గల, రమ్యామ్=సుందర మైన, మన్దాకినీం నదీమ్= మందాకినీనదిని, మైథిలీమ్ = సీతను,(కు) అదర్శయత్=చూపించెను.

తా. రాముడు సీతకు పర్వతశోభను చూపించిన పిదప మంగళకరమైన ఉదకముతో రమ్య మైన మందాకినీనదిని ఆమెకు చూపెను. 1

మూ. అబ్రవీచ్చ వరారోహాం చారుచన్ద్రనిభాననామ్,
విదేహరాజస్య సుతాం రామో రాజీవలోచనః. 2

ప్ర. అ. రాజీవలోచనః = పద్మములవంటి నేత్రములు గల, రామః = రాముడు, వరారోహామ్= సుందర మైన కటిప్రదేశము కలది, చారుచన్ద్రనిభాన నామ్=అంద మైన చంద్రసమాన మైన ముఖము కలది అయిన, విదేహరాజస్య = జనకునియొక్క, సుతామ్ = కుమార్తె యైన సీతను గూర్చి, అబ్రవీచ్చ = పలికెను.

తా. పద్మములవంటి నేత్రములు గల రాముడు, సుందర మైన కటిప్రదే శము, చంద్రునివంటి అంద మైన ముఖముకల వైదేహితో ఇట్లు పలికెను. 2

మూ. విచిత్రపులినాం రమ్యాం హంససారససేవితామ్,
కమలైరుపసంపన్నాం పశ్య మన్దాకినీం నదీమ్. 3

ప్ర. అ. విచిత్రపులినామ్=విచిత్ర మైన ఇసుకతిన్నెలు కలది, రమ్యామ్ =అంద మైనది, హంససారససేవితామ్ = హంసలచేతను సారసపక్షులచేతను సేవించబడినది, కమలైః = పద్మములతో, ఉపసంపన్నామ్ = కూడినది అయిన, మన్దాకినీం నదీమ్=మందాకినీనదిని, పశ్య=చూడుము.

తా. విచిత్ర మైన ఇసుకతిన్నెలతో, రమ్యమై, హంసలతోను, సారస పక్షులతోను, పద్మములతోను, నిండి యున్న ఈ మన్దాకినీనదిని చూడుము. 3

మూ. నానావిధైస్తీరరుహైర్వృతాం పుష్పఫలద్రుమైః,
రాజన్తీం రాజరాజస్య నళినీమివ సర్వతః. 4

ప్ర. అ. సర్వతః=అన్నివైపుల, నానావిధైః = అనేకవిధము లైన, తీర రుహైః=తీరములపై మొలచిన, పుష్పఫలద్రుమైః = పుష్పవృక్షములతోను ఫల వృక్షములతోను, వృతామ్=కూడినది, రాజరాజస్య=కుబేరునియొక్క, నళినీమ్ ఇవ = సౌగంధికసరస్సు వలె. రాజన్తీమ్ = ప్రకాశించుచున్న, (ఈ నదిని చూడుము).

తా. ఈ నది తీరములపై అంతటను అనేకవిధము లైన పుష్పవృక్ష ములు, ఫలవృక్షములు ఉండుటచే కుబేరుని సౌగంధికసరస్సు వలె ప్రకాశించు చున్నది. 4

మూ. మృగయూథనిపీతాని కలుషామ్భాంసి సామ్ప్రతమ్,
తీర్థాని రమణీయాని రతిం సఞ్జనయన్తి మే. 5

ప్ర. అ. సామ్ప్రతమ్=ఇపుడు, మృగయూథనిపీతాని = మృగముల గుం పులచే త్రాగబడినవి, కలుషామ్భాంసి=కలగిన జలము కలవి, రమణీయాని = సుందరములు అయిన, తీర్థాని=తీర్థములు, మే=నాకు, రతిమ్=ఆనందమును, సఞ్జనయన్తి=కల్గించుచున్నవి.

తా. దీని రేవులలో దిగి లేళ్ల గుంపులు ఇపుడే నీరు త్రాగుటచే నీరు కలగి పోయి ఉన్నది. ఇవి చూచుటకు చాలా ఆనందకరముగా ఉన్నవి. 5

మూ. జటాజినధరాః కాలే వల్కలోత్తరవాససః,
ఋషయస్త్వవగాహన్తే నదీం మన్దాకినీం ప్రియే. 6

ప్ర. అ. ప్రియే=ఓ ప్రియురాలా! జటాజినధరాః = జటలు కృష్ణాజినము ధరించినవారు, వల్కలోత్తరవాససః = నారచీరలు ఉత్తరీయముగా కలవారు అయిన, ఋషయః=ఋషులు, కాలే=నియతకాలమునందు, మన్దాకినీం నదీమ్= మన్దాకినీనదిని, అవగాహన్తే=ప్రవేశించుచున్నారు.

తా. ఓ ప్రియురాలా ! జటలను, కృష్ణాజినమును ధరించి, నారచీరలను ఉత్తరీయముగా వేసికొన్న ఋషులు, సంధ్యాకాలాదులందు ఈ మన్దాకినీనదిలోనికి దిగి స్నానము చేయుచున్నారు. 6

మూ. ఆదిత్యముపతిష్ఠన్తే నియమాదూర్ధ్వబాహవః,
ఏతే పరే విశాలాక్షి మునయః సంశితవ్రతాః. 7

ప్ర. అ. విశాలాక్షి = విశాల మైన నేత్రములు కలదానా ! సంశితవ్రతాః =తీవ్ర మైన వ్రతములు గల, ఏతే = ఈ, పరే = మరికొందరు, మునయః = మునులు, నియమాత్=నియమమువలన, ఊర్ధ్వబాహవః=పైకి ఎత్తబడిన చేతులు కలవారై, ఆదిత్యమ్=సూర్యుని, ఉపతిష్ఠన్తే = మంత్రపఠనపూర్వకముగా ఉపాసించుచున్నారు.

తా. ఓ విశాలాక్షీ ! తీవ్ర మైన వ్రతములు గల మరికొందరు మునులు చేతులు పైకెత్తి, నియమపూర్వకముగా సూర్యోపస్థానము చేయుచున్నారు. 7

మూ. మారుతోద్ధూతశిఖరైః ప్రనృత్త ఇవ పర్వతః,
పాదపైః పత్రపుష్పాణి సృజద్భిరభితో నదీమ్. 8

ప్ర. అ. మారుతోద్ధూతశిఖరైః = గాలిచే కదల్చబడిన అగ్రభాగములు గలవి, నదీమభితః=నదికి చుట్టు, పత్రపుష్పాణి=ఆకులను పూవులను, సృజద్భిః =విడచుచున్న, పాదపైః = వృక్షములతో, పర్వతః=పర్వతము, ప్రనృత్త ఇవ =నాట్యముచేయుచున్నట్లున్నది

తా. అగ్రభాగములను గాలి కదల్చగా నది చుట్టును పుష్పములను పత్రములను విడచుచున్న వృక్షములతో ఈ పర్వతము, నాట్యము చేయుచున్నట్లున్నది. 8

మూ. క్వచిన్మణినికాశోదాం క్వచిత్పులినశాలినీమ్,
క్వచిత్సిద్ధజనాకీర్ణాం పశ్య మన్దాకినీం నదీమ్. 9

ప్ర. అ. క్వచిత్=కొన్ని చోట్ల, మణినికాశోదామ్ = మణిలతో సమానమైన ఉదకము కలది, క్వచిత్=కొన్నిచోట్ల, పులినశాలినీమ్=ఇసుకతిన్నెలతో ప్రకాశించుచున్నది, క్వచిత్ = కొన్నిచోట్ల, సిద్ధజనాకీర్ణామ్ = సిద్ధులతో నిండి ఉన్నదీ అయిన, మన్దాకినీం నదీమ్=మన్దాకినీనదిని, పశ్య=చూడుము.

తా. ఈ మందాకినీనదిలో కొన్ని చోట్ల మణుల వలె నిర్మలమైన ఉదకమున్నది. కొన్ని చోట్ల ఇసుక తిన్నెలు ఉన్నవి. కొన్ని చోట్ల సిద్ధులు అంతటను వ్యాపించి ఉన్నారు. చూడుము. 9

మూ. నిర్ధూతాన్వాయునా పశ్య వితతాన్ పుష్పసఞ్చయాన్,
పోప్లూయమానానపరాన్ పశ్య త్వం జలమధ్యగాన్. 10

ప్ర. అ. వాయునా = వాయువుచేత, నిర్ధూతాన్ = ఎగరగొట్టబడిన, వితతాన్=వ్యాప్తము లైన, పుష్పసఞ్చయాన్ = పుష్పసముదాయములను, పశ్య = చూడుము. జలమధ్యగాన్ = జలమధ్యములోనున్న, పోప్లూయమానాన్ = తేలియాడుచున్న, అపరాన్=ఇతరము లైన పుష్పసముదాయములను, త్వమ్=నీవు పశ్య=చూడుము.

తా. వాయువు ఎగురగొట్టుటచే, పుష్పసముదాయములు కొన్ని చోట్ల విస్తృతముగా పడుచున్నవి. మరి కొన్ని పుష్పసముదాయములు జలమధ్యమునందు పడి తేలియాడుచున్నవి. చూడుము. 10

మూ. తాంశ్చాతివల్గువచసో రథాఙ్గాహ్వయనా ద్విజాః,
అధిరోహన్తి కల్యాణీ నికూజన్తః శుభా గిరః. 11

ప్ర. అ. కల్యాణీ = ఓ మంగళస్వరూపురాలా ! వల్గువచసః = మధురమైన వాక్కులు గల, రథాఙ్గాహ్వయనాః=చక్రము పేరు గల, ద్విజాః=పక్షులు, శుభాః=శుభకరమైన, గిరః=వాక్కులను, వినూజన్తః=కూయుచున్నవై, తాన్=ఆ పుష్పరాశులను, అధిరోహన్తి=ఎక్కుచున్నవి.

తా. ఓ మంగళస్వరూపిణి యైన సీతా ! మధుర మైన ధ్వనులు గల చక్రవాకపక్షులు మంగళప్రదముగా కూయుచు, ఆ పుష్పరాశులపై ఎక్కు చున్నవి. 11

మూ. దర్శనం చిత్రకూటస్య మన్దాకిన్యాశ్చ శోభనే,
అధికం పురవాసాచ్చ మన్యే తవ చ దర్శనాత్. 12

ప్ర. అ. శోభనే=ఓ మంగళప్రదురాలా ! తవ=నీయొక్క, దర్శనాత్=దర్శనమువలన, చిత్రకూటస్య=చిత్రకూటముయొక్క, మన్దాకిన్యాశ్చ = మందాకినీనదియొక్క, దర్శనమ్ = దర్శనమును, పురవాసాచ్చ = పురమునందు నివసించుటకంటే, అధికమ్=అధిక మైన దానినిగా, మన్యే=తలంచుచున్నాను.

తా. ఓ మంగళప్రదురాలా ! నీవు కనబడుచు ఉండగా (ప్రక్కన ఉండగా) ఈ చిత్రకూటమును, మన్దాకినీనదిని చూచుట అయోధ్యాపురములో నివాసముకంటె కూడ ఆనందకర మని తలచుచున్నాను. 12

మూ. విధూతకలుషైః సిద్ధైస్తపోదమశమాన్వితైః,
నిత్యవిక్షోభితజలాం విగాహస్వ మయా సహ. 13

ప్ర. అ. విధూతకలుషైః=తొలగింపబడిన పాపములు గల, తపోదమశమాన్వితైః = తపస్సుతోను, ఇంద్రియనిగ్రహముతోను, శమముతోను కూడిన, సిద్ధైః = సిద్ధులచేత, నిత్యవిక్షోభితజలామ్=నిత్యము క్షోభింపచేయబడిన జలము గల, మందాకినీనదిని, మయా సహ=నాతో కూడ, విగాహస్వ=ప్రవేశించుము.

తా. తపస్సు, ఇంద్రియనిగ్రహము, శాంతి కలిగి, పాపములను తొలగించు సిద్ధులు ఎల్లపుడును ప్రవేశించి స్నానము చేయుటచే, క్షోభింపచేయబడిన జలము గల ఈ మన్దాకినీనదిలో, నాతో కూడ దిగి జలక్రీడ చేయుము. 13

మూ. సఖీవచ్చ విగాహస్వ సీతే మన్దాకినీం నదీమ్,
కమలాన్యవమజ్జన్తీ పుష్కరాణి చ భామిని. 14

ప్ర. అ. భామిని=సుందరి వైన, సీతే=సీతా, కమలాని=ఎఱ్ఱనిపద్మము

లను, పుష్కరాణి చ=తెల్లనిపద్మములను, అవమజ్జన్తీ=ముంచుచు, సఖీవత్=సఖురాలు వలె, మన్దాకినీం నదీమ్=మందాకినినదిని, విగాహస్వ=ప్రవేశించుము.

తా. సౌందర్యవతి వైన ఓ సీతా! ఎఱ్ఱని పద్మములు, తెల్లని పద్మములు, నీటిలో మునిగిపోవు నట్లు చేయుచు, సఖురాలు వలె మన్దాకినీనదిలోనికి ప్రవేశించి, జలక్రీడలు చేయుము. 14

మూ. త్వం పౌరజనవద్వ్యాళానయోధ్యామివ పర్వతమ్,
మన్యస్వ వనితే నిత్యం సరయూవదిమాం నదీమ్. 15

ప్ర. అ. త్వమ్=నీవు, వ్యాళాన్=అడవిమృగములను, పౌరజనవత్=పట్టణమునం దుండు జనులను వలె, పర్వతమ్=పర్వతమును, అయోధ్యామివ=అయోధ్యనువలె, ఇమామ్=ఈ, నదీమ్=నదిని, సరయూవత్=సరయూనదిని వలె, నిత్యమ్=ఎల్లపుడు, మన్యస్వ=తలపుము.

తా. అడవిలోని మృగాలను పౌరులను గాను, ఈ చిత్రకూటపర్వతమును అయోధ్యనుగాను, ఈ మందకినినదిని సరయూనదినిగాను భావింపుము. 15

మూ. లక్ష్మణశ్చాపి ధర్మాత్మా మన్నిదేశే వ్యవస్థితః,
త్వం చానుకూలా వైదేహి ప్రీతిం జనయథో మమ. 16

ప్ర. అ. వైదేహి=ఓ సీతా! ధర్మాత్మా=ధర్మాత్ముడైన, లక్ష్మణశ్చాపి=లక్ష్మణుడు, మన్నిదేశే=నా ఆజ్ఞయందు, వ్యవస్థితః=ఉన్నాడు. త్వం చ=నీవు కూడ, అనుకూలా=అనుకూలురాలవు. మమ=నాకు, ప్రీతిమ్=సంతోషమును, జనయథః=కల్గించుచున్నారు.

తా. ఓ వైదేహీ! నా ఆజ్ఞను పాలించుచున్న ధర్మాత్ముడైన లక్ష్మణుడు, నాకు అనుకూలురాలవై ఉన్న నీవు నాకు సంతోషమును కల్గించుచున్నారు. 16

మూ. ఉపస్పృశంస్త్రిషవణం మధుమూలఫలాశనః,
నాయోధ్యాయై న రాజ్యాయ స్పృహయేఽద్య త్వయా సహ.

ప్ర. అ. త్రిషవణమ్=మూడు స్నానకాలములయందు, ఉపస్పృశన్=స్నానముచేయుచు, మధుమూలఫలాశనః=తేనె, దుంపలు, ఫలములు ఆహార

ముగా కలవాడనై, త్వయా సహ=నీతో కూడ కలిసిఉన్న నేను, అద్య=ఇపుడు, అయోధ్యాయై=అయోధ్యకొరకు, న స్పృహయే=కోరను. రాజ్యాయ = రాజ్యము కొరకు, న = కోరను.

తా. నీతో కలిసి నివసించుచు, త్రిషవణస్నానము చేయుచు, తేనె, దుంపలు, ఫలములు భుజించుచు, ఉన్న నాకు అయోధ్యమీదగాని, రాజ్యముమీద గాని అసక్తి లేదు. 17

మూ. ఇమాం హి రమ్యాం మృగయూథశాలినీం
నిపీతతోయాం గజసింహవానరైః,
సుపుష్పితాం పుష్పభరైరలఙ్కృతాం
న సోఽస్తి యః స్యాన్న గతక్లమః సుఖీ. 18

ప్ర. అ. రమ్యామ్=రమ్య మైనది, మృగయూథశాలినీమ్ = లేళ్ల గుంపులతో ప్రకాశించుచున్నదీ, గజసింహవానరైః = గజములచేత, సింహములచేత, వానరములచేత, నిపీతతోయామ్ = త్రాగబడిన ఉదకము కలది, సుపుష్పితామ్ = చక్కగా పుష్పించినది, పుష్పభరైః = పుష్పములసముదాయములచే, అలంకృతామ్ = అలంకరింపబడినది యైన, ఇమామ్ = ఈ మందాకినీ నదిని (చేరి), యః=ఎవడు, గతక్లమః=పోయినశ్రమకలవాడై, సుఖీ=సుఖవంతుడు, న స్యాత్ =కాడో, సః=అట్టివాడు, నాస్తి=లేడు.

తా. రమ్య మైన ఈ మందాకినీనది లేళ్ల గుంపులతో, ప్రకాశించుచున్నది. గజములు, సింహములు, వానరములు దీని ఉదకమును త్రాగుచున్నవి. చక్కగా పుష్పించిన వృక్షములనుండి రాలిన పుష్పరాశులచే అలంకృతమై ఉన్నది. అట్టి ఈ నదిని చేరుటచే శ్రమ తొలగి సంతోషించని వాడు ఉండడు. 18

మూ. ఇతీవ రామో బహుసంగతం వచః
ప్రియాసహాయః సరితం ప్రతి బ్రువన్,
చచార రమ్యం నయనాఞ్జనప్రభం
స చిత్రకూటం రఘువంశవర్ధనః. 19

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాండే
పంచనవతితమః సర్గః.

ప్ర. ఆ. రఘువంశవర్ధనః = రఘువంశమును వృద్ధిపొందించువాడైన, సః రామః = ఆ రాముడు, ఇతీవ=ఇట్లు, సరితం ప్రతి=మందాకినీనదిని గూర్చి, బహు=అధికముగా, సంగతమ్=యుక్త మైన, వచః = వాక్కును, బ్రువన్ = పలుకుచు, ప్రియాసహాయః = ప్రియురాలు తోడుగా కలవాడై, నయనాంజన ప్రభమ్=కంటి కాటుక వంటి కాంతి గల, రమ్యమ్=సుందర మైన, చిత్రకూటమ్ =చిత్రకూటపర్వతమును, = చచార సంచరించెను.

తా. రఘువంశమును వృద్ధిపొందించు ఆ రాముడు, మందాకినీనదిని గూర్చి ఈ విధముగా చక్కగా వర్ణించి చెప్పుచు, ప్రియురాలితో గూడి, కాటుక కాంతి వంటి కాంతి గల ఆ చిత్రకూటపర్వతము పై విహరించెను. 19

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో
తొంబదిఐదవ సర్గ సమాప్తము.

అథ షణ్ణవతితమః సర్గః

[వన్యామృగములు పారిపోవుచుండుటకు కారణము తెలిసికొను మని రాము డాజ్ఞాపించగా లక్ష్మణుడు సాలవృక్షము నెక్కి భరతుని సేనను చూచుట, భరతునిపై తీవ్రకోపము ప్రకటించుట.]

మూ. తాం తథా దర్శయిత్వా తు మైథిలీం గిరినిమ్నగామ్,
నిషసాద గిరిప్రస్థే సీతాం మాంసేన చన్దయన్. 1

ప్ర. అ. మైథిలీమ్ = మిథిలారాజకుమార్తె యైన, తాం సీతామ్ = ఆ సీతను, తథా = అట్లు, గిరినిమ్నగామ్ = పర్వతనదిని, దర్శయిత్వా = చూపించి, మాంసేన = మాంసముచేత, చన్దయన్ = అనునయించుచు, గిరిప్రస్థే = పర్వతము చరియయందు, నిషసాద = కూర్చుండెను.

తా. రాముడు, ఆ విధముగా మైథిలికి, ఆ మందాకినీనదిని చూపి ఆమెను అనునయించి మాంసమును తినిపించుచు, పర్వతశిఖరముపై కూర్చుండెను. 1

మూ. ఇదం మేధ్యమిదం స్వాదు నిష్టప్తమిదమగ్నినా,
ఏవమాస్తే స ధర్మాత్మా సీతయా సహ రాఘవః. 2

ప్ర. అ. ధర్మాత్మా = ధర్మాత్ముడైన, సః రాఘవః = ఆ రాముడు, ఇదమ్ = ఇది, మేధ్యమ్ = పరిశుద్ధమైనది. ఇదమ్ = ఇది, స్వాదు = రుచియైనది. ఇదమ్ = ఇది, అగ్నినా = అగ్నిచేత, నిష్టప్తమ్ = కాల్చబడినది. ఏవమ్ = ఈ విధముగాపలుకుచు, సీతయా సహ = సీతతో కూడ, ఆస్తే = ఉండెను.

తా. ధర్మాత్ముడైన రాముడు ఈ మాంసము పరిశుద్ధమైనది; ఇది రుచిగా ఉన్నది; ఇది బాగుగా కాలినది; అని పలుకుచు సీతతో కూడ అక్కడ ఉండెను.

మూ. తథా తత్రాసతస్తస్య భరతస్యోపయాయినః,
సైన్యరేణుశ్చ శబ్దశ్చ ప్రాదురాస్తాం నభస్పృశౌ. 3

ప్ర. అ. తథా=అట్లు, తస్య=ఆ రాముడు, తత్ర=అక్కడ, ఆసతః = = కూర్చునియుండగా, ఉపయాయినః = వచ్చుచున్న, భరతస్య = భరతుని యొక్క. సైన్యరేణుశ్చ = సైన్యపరాగము, శబ్దశ్చ = శబ్దము, నభస్స్పృశౌ = ఆకాశమును స్పృశించుచు, ప్రాదురాస్తామ్ = పుట్టినవి.

తా. రాము డా విధముగా కూర్చుండి ఉండగా అచటకు భరతుడు వచ్చు చుండుటచే సేనాపరాగము, సేనాధ్వని ఆకాశమును ముట్టుచు బయల్వెడలెను. 3

మూ. ఏతస్మిన్న న్తరే త్రస్తాః శబ్దేన మహతా తతః,
అర్దితా యూథపా మత్తాః సయూథా దుద్రువుర్దిశః. 4

ప్ర. అ. ఏతస్మిన్ అన్తరే=ఇంతలో, మత్తాః=మదించిన, యూథపాః= గుంపుల నాయకు లైన మృగములు, మహతా=గొప్పదైన, శబ్దేన = శబ్దముచేత, త్రస్తాః = భయపడినవై, అర్దితాః = పీడింపబడినవై, సయూథాః = గుంపులతో కూడిన వై, తతః = అక్కడినుండి, దిశః = దిక్కులను గూర్చి, దుద్రువుః= పారిపోయినవి.

తా. ఇంతలో మదించిన యూథనాయకు లైన గజాదులు. ఆ మహాధ్వనికి భయపడి, పీడింపబడినవై, తమ యూథములతో కలిసి అక్కడినుండి నలు దిక్కులకు పారిపోయినవి. 4

మూ. స తం సైన్యసముద్భూతం శబ్దం శుశ్రావ రాఘవః,
తాంశ్చ విప్రద్రుతాన్ సర్వాన్ యూథపానన్వైక్షత. 5

ప్ర. అ. సః రాఘవః = ఆ రాముడు, సైన్యసముద్భూతమ్ = సైన్యము చేత పుట్టింపబడిన, తం శబ్దమ్ = ఆ ధ్వనిని, శుశ్రావ = వినెను. విప్రద్రుతాన్ = పారిపోవుచున్న, తాన్ = ఆ, సర్వాన్ = సమస్త మైన, యూథపాన్ చ = యూథముల నాయకులను గూడ, అన్వైక్షత = చూచెను.

తా. రాముడు సైన్యమువలన కలిగిన ఆ శబ్దమును వినెను. పారిపోవు చున్న ఆ యూథనాయకు లైన మృగముల నన్నింటిని కూడ చూచెను. 5

మూ. తాంశ్చ విద్రువతో దృష్ట్వా తం చ శ్రుత్వా చ నిస్వనమ్,
ఉవాచ రామః సౌమిత్రిం లక్ష్మణం దీప్తతేజసమ్. 6

ప్ర. అ. రామః=రాముడు, విద్రవతః=పారిపోవుచున్న, తాన్=వారిని, దృష్ట్వా=చూచి, తమ్=ఆ, నిస్వనం చ=ధ్వనిని కూడ, శ్రుత్వా=విని, దీప్త తేజసమ్=ప్రకాశించుచున్న కాంతి గల, సౌమిత్రిమ్=సుమిత్రాకుమారు డైన, లక్ష్మణమ్=లక్ష్మణుని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. పారిపోవుచున్న ఆ మృగములను చూచి, ఆ ధ్వనిని కూడ విని, రాముడు మహాతేజశ్శాలి, సుమిత్రాకుమారుడూ అయిన లక్ష్మణునితో ఇట్లు పలికెను. 6

మూ. హన్త లక్ష్మణ పశ్యేహ సుమిత్రాసుప్రజాస్త్వయా,
భీమస్తనితగమ్భీరస్తుములః శ్రూయతే స్వనః. 7

ప్ర. అ. హన్త:=ఏమి ఆశ్చర్యము ! లక్ష్మణ=ఓ లక్ష్మణా ! సుమిత్రా =సుమిత్ర, త్వయా=నీచేత, సుప్రజాః=ఉత్తమ మైన సంతానముకలది. ఇహ =ఇక్కడ, భీమస్తనితగమ్భీరః = భయంకరము, మేఘగర్జనము వలె గంభీ రము అయిన, తుములః=వ్యాకుల మైన, స్వనః=ధ్వని, ఇహ=ఇక్కడ, శ్రూయతే=వినబడుచున్నది. పశ్య=చూడుము.

తా. సుమిత్రాసుపుత్రుడ వైన ఓ లక్ష్మణా ! భయంకరము, మేఘగర్జి తము వలె గంభీరము అయిన ధ్వని ఇక్కడ వినబడుచున్నది. ఇది ఆశ్చర్య కరముగా ఉన్నది. ఆది ఏమో చూడుము. 7

మూ. గజయూథాని వారణ్యే మహిషా వా మహావనే,
విత్రాసితా మృగాః సింహైః సహసా ప్రద్రుతా దిశః. 8

ప్ర. అ. అరణ్యే=అరణ్యమునందలి, గజయూథాని=ఏనుగుల గుంపులు, మహావనే=మహావనమునందలి, మహిషాః వా=మహిషములు, మృగాః=మృగ ములు, విత్రాసితాః=భయపెట్టబడినవై, సింహైః=సింహములతోకూడ, సహసా =శీఘ్రముగా, దిశః=దిక్కులను, ప్రద్రుతాః = పారిపోవుచున్నవి. (లేదా సింహైః=సింహములచేత, విత్రాసితాః=భయపెట్టబడినవై అని చెప్పవచ్చును).

తా. అరణ్యములోని గజయూథములు, మహావనములో ఉన్న మహిష ములు, లేళ్లు, సింహములు, భయపెట్టబడినవై నలుదిక్కులకు పారిపోవుచున్నవి.

మూ. రాజా వా రాజపుత్రో వా మృగయామటతే వనే,
అన్యద్వా శ్వాపదం కిఞ్చిత్సౌమిత్రే జ్ఞాతుమర్హసి. 9

ప్ర. అ. సౌమిత్రే = ఓ లక్ష్మణా ! రాజా వా = రాజు గాని, రాజపుత్రో వా = రాజపుత్రుడు గాని, వనే = వనమునందు, మృగయామ్ అటతే = వేటాడు చున్నాడా! వా = లేక, కిఞ్చిత్ = ఒకానొక, అన్యత్ = మరి యొక, శ్వాపదమ్ = క్రూరమృగమా? జ్ఞాతుమ్ = తెలుసుకొనుటకు, అర్హసి = తగిఉన్నావు.

తా. ఓ లక్ష్మణా ! ఎవరైన రాజు గాని, రాజపుత్రుడు గాని వేటాడుటకై వచ్చినాడా? లేక ఏదైన ఒక క్రూరమృగము ఈ వనములోనికి ప్రవేశించినదా? తెలుసుకొనుము. 9

మూ. సుదుశ్చరో గిరిశ్చాయం పక్షిణామపి లక్ష్మణ,
సర్వమేతద్యథాతత్త్వమచిరాత్ జ్ఞాతుమర్హసి. 10

ప్ర. అ. లక్ష్మణ = ఓ లక్ష్మణా ! అయమ్ = ఈ, గిరిః = పర్వతము, పక్షిణామపి = పక్షులకు కూడ, సుదుశ్చరః = సంచరించుటకు చాల కష్టమైనది. ఏతత్ సర్వమ్ = దీని నంతను, యథాతత్త్వమ్ = యథార్థముగా (ఉన్నదున్నట్లుగా) అచిరాత్ = శీఘ్రముగా, జ్ఞాతుమ్ = తెలుసుకొనుటకు, అర్హసి = తగివున్నావు.

తా. ఓ లక్ష్మణా ! ఈ పర్వతముపై పక్షులు కూడ సంచరించుట కష్టము. అందుచే ఈ శబ్దము ఎట్లు వచ్చినదో దాని తత్వమును వెంటనే తెలుసుకొనుము.

మూ. స లక్ష్మణః సంత్వరితః సాలమారుహ్య పుష్పితమ్,
ప్రేక్షమాణో దిశః సర్వాః పూర్వాం దిశముదైక్షత. 11

ప్ర. అ. సః లక్ష్మణః = ఆ లక్ష్మణుడు, సంత్వరితః = తొందరపడుచు, పుష్పితమ్ = పుష్పించిన, సాలమ్ = సాలవృక్షమును, ఆరుహ్య = ఎక్కి, సర్వాః = సమస్తమైన, దిశః = దిక్కులను, ప్రేక్షమాణః = చూచుచు, పూర్వాం దిశమ్ = తూర్పు దిక్కును, ఉదైక్షత = చూచెను.

తా. ఆ లక్ష్మణుడు శీఘ్రముగా పుష్పించిన ఒక సాలవృక్షమును ఎక్కి, నలుదిక్కులు పరికించుచు, తూర్పుదిక్కు వైపు చూచెను. 11

మూ. ఉదఙ్ముఖం ప్రేక్షమాణో దదర్శ మహతీం చమూమ్,
రథాశ్వగజసమ్బాధాం యత్తైర్యుక్తాం పదాతిభిః. 12

ప్ర. అ. ఉదఙ్ముఖః = ఉత్తరాభిముఖుడై, ప్రేక్షమాణః = చూచుచు, రథాశ్వగజసమ్బాధామ్ = రథములతోను, అశ్వములతోను, గజములతోను, కిక్కిరిసి ఉన్నది, యత్తైః = నన్నద్ధులైన, పదాతిభిః = కాలిబంట్లతో, యుక్తామ్ = కూడినదీ యైన, మహతీమ్ = గొప్ప, చమూమ్ = సేనను, దదర్శ = చూచెను.

తా. లక్ష్మణుడు ఉత్తరము వైపు చూచుచు, అటుప్రక్క రథములతోను, అశ్వములతోను, గజములతోను, కిక్కిరిసి ఉన్న నన్నద్ధు లైన కాలిబంట్లతో నిండిన గొప్ప సేనను చూచెను. 12

మూ. తామశ్వగజసంపూర్ణాం రథధ్వజవిభూషితామ్,
శశంస సేనాం రామాయ వచనం చేదమబ్రవీత్. 13

ప్ర. అ. అశ్వగజసంపూర్ణామ్ = అశ్వములతోను, గజములతోను నిండి నదై, రథధ్వజవిభూషితామ్ = రథముల ధ్వజములచేత అలంకరింపబడిన, తాం సేనామ్ = ఆ సేననుగూర్చి, రామాయ = రామునకు, శశంస = చెప్పెను. ఇదమ్ = ఈ, వచనం చ = వచనమును, కూడ అబ్రవీత్ = పలికెను.

తా. అశ్వములతోను, గజములతోను నిండి రథములపై కట్టిన ధ్వజము లతో ప్రకాశించుచున్న సేన వచ్చుచున్న దని రామునకు తెలిపి మరల ఇట్లనెను.

మూ. అగ్నిం సంశమయత్వార్యః సీతా చ భజతాం గుహామ్,
సజ్యం కురుష్వ చాపం చ శరాంశ్చ కవచం తథా. 14

ప్ర. అ. ఆర్యః = పూజ్యుడ వైన నీవు, అగ్నిమ్ = నిత్యాగ్నిహోత్రము నకు సంబంధించిన అగ్నిని, సంశమయతు = ఆర్పివేసెదవు గాక ; సీతా చ = సీత కూడ, గుహామ్ = గుహను, భజతామ్ = పొందునుగాక. చాపమ్ = ధనస్సును, సజ్యమ్ = నారితో కూడినదానినిగా, కురుష్వ = చేయుము. తథా = అట్లే, శరాంశ్చ = బాణములను; కవచమ్ = కవచమును, (ధరింపుము).

తా. నీవు అగ్నిని చల్లార్చి, సీతను పర్వతగుహలోనికి పంపివేసి, ధనస్సు నకు నారి కట్టుము. కవచము ధరించి బాణములను సిద్ధము చేయుము. 14

మూ. తం రామః పురుషవ్యాఘ్రో లక్ష్మణం ప్రత్యువాచ హ,
అఙ్గావేక్షస్వ సౌమిత్రే కస్యేమాం మన్యసే చమూమ్. 15

ప్ర. అ. పురుషవ్యాఘ్రః = పురుషశ్రేష్ఠు డైన, రామః = రాముడు, తం లక్ష్మణమ్ = ఆ లక్ష్మణుని గూర్చి, ప్రత్యువాచ హ = తిరిగి పలికెను. అంగ = ఓ, సౌమిత్రే = లక్ష్మణా ! అవేక్షస్వ = చూడుము; ఇమామ్ = ఈ, చమూమ్ = సేనను, కస్య = ఎవరిదానినిగా, మన్యసే = తలచుచున్నావు.

తా. పురుషశ్రేష్ఠు డైన రాముడు "ఓ ! లక్ష్మణా ! సరిగా చూడుము; ఈ సేన ఎవరిది అని అనుకొనుచున్నావు?" అని లక్ష్మణునితో పలికెను. 15

మూ. ఏవముక్తస్తు రామేణ లక్ష్మణో వాక్యమబ్రవీత్,
దిధక్షన్నివ తాం సేనాం రుషితః పావకో యథా. 16

ప్ర. అ. రామేణ = రామునిచేత, ఏవం = ఇట్లు, ఉక్తః = పలుకబడిన, లక్ష్మణః = లక్ష్మణుడు, పావకో యథా = అగ్ని వలె, రుషితః = కోపగించిన వాడై, తాం సేనామ్ = ఆ సేనను, దిధక్షన్నివ = కాల్చివేయదలచుచున్న వాడి వలె, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. మిక్కిలి కోపించి, ఆ సైన్యమును, అగ్ని కాల్చివేసి నట్లు కాల్చి వేయ దలచుచున్నాడా అన్నట్లున్న లక్ష్మణుడు రాముని మాటలు విని ఇట్లు పలికెను. 16

మూ. సంపన్నం రాజ్యమిచ్ఛంస్తు వ్యక్తం ప్రాప్యాభిషేచనమ్,
ఆవాం హన్తుం సమభ్యేతి కైకేయ్యా భరతస్సుతః. 17

ప్ర. అ. కైకేయ్యాః = కైకేయియొక్క, సుతః = కుమారు డైన, భరతః = భరతుడు, అభిషేచనమ్ = పట్టాభిషేకమును, ప్రాప్య = పొంది, రాజ్యమ్ = రాజ్యమును, సంపన్నమ్ = సమృద్ధ మైన దానినిగా, ఇచ్ఛన్ = కోరుచు, ఆవామ్ = మనలను ఇద్దరిని, హన్తుమ్ = చంపుటకు, సమభ్యేతి = వచ్చుచున్నాడు. వ్యక్తమ్ స్పష్టము.

తా. కైకేయి కుమారు డైన భరతుడు రాజ్యాభిషిక్తు డై రాజ్యమును నిష్ప టకము చేయవలె ననుకోరికతో మనలను ఇద్దరిని చంపుటకు వచ్చుచున్నాడు.

మూ. ఏష వై సుమహాఞ్ఛ్రీమాన్ విటపీ సమ్ప్రకాశతే,
విరాజత్యుద్గతస్కంధః కోవిదారధ్వజో రథే. 18

ప్ర. అ. ఏషః=ఈ, సుమహాన్ = చాల గొప్ప దైన, శ్రీమాన్ = కాంతి గల, ఉద్గతస్కంధః = పైకి కనబడు చున్న ప్రమాను గల, విటపీ = వృక్షము, సమ్ప్రకాశతే=ప్రకాశించుచున్నది. రథే=రథముపై, కోవిదారధ్వజః=కోవిదార వృక్షము గల ధ్వజము, విరాజతి = ప్రకాశించుచున్నది.

తా. ఇదిగో ఆ రథముమీద చాలగొప్పదీ, కాంతిగలదీ, విశాల మైన ప్రమాను గలదీ అయిన కోవిదారవృక్షము చిహ్నముగా గల ధ్వజము ప్రకాశించు చున్నది. 18

మూ. అసౌ హి సుమహాస్కంధో విటపీ చ మహాద్రుమః,
విరాజతి మహాసైన్యే కోవిదారధ్వజో రథే. 19

ప్ర. అ. సుమహాస్కంధః = చాల పెద్ద ప్రమానుకలదీ, విటపీ చ = కొమ్మలు గలదీ అయిన, అసౌ=ఈ, మహాద్రుమః=మహావృక్షరూప మైన, కోవి దారధ్వజః=కోవిదారధ్వజము, రథే=రథముపై, మహాసైన్యే=మహాసైన్యములో, విరాజతి = ప్రకాశించుచున్నది.

తా. ఈ మహాసైన్యములో రథముపై నున్న ధ్వజమునందు చిత్రింపబడి, విశాలమైన ప్రమాను, కొమ్మలు గల కోవిదారవృక్షము ప్రకాశించుచున్నది. 19

మూ. భజన్త్యేతే యథాకామమశ్వానారుహ్య శీఘ్రగాన్,
ఏతే భ్రాజన్తి సంహృష్టా గజానారుహ్య సాదినః. 20

ప్ర. అ. ఏతే = వీరు, యథాకామమ్ = యథేచ్ఛగా, శీఘ్రగాన్ = శీఘ్ర ముగా నడచుచున్న, అశ్వాన్ = గుఱ్ఱములను, ఆరుహ్య = ఎక్కి, భజన్తి = ఈ ధ్వజమును సేవించుచున్నారు. ఏతే=ఈ, సాదినః=గజారోహకులు, గజాన్ = గజములను, ఆరుహ్య = ఎక్కి, సంహృష్టాః = సంతోషించుచున్నవారై, భ్రాజన్తి = ప్రకాశించుచున్నారు.

తా. ఈ అశ్వికులు యథేచ్ఛగా శీఘ్రముగా నడచు అశ్వములను ఎక్కి

ఈ ధ్వజమును అనుసరించి వచ్చుచున్నారు. గజారోహకు లైన యోధులు గజముల నెక్కి, సంతోషముతో ప్రకాశించుచున్నారు. 20

మూ. గృహీతధనుషౌ చావాం గిరిం వీర శ్రయావహై,
అథవేహైవ తిష్ఠావః సన్నద్ధావుద్యతాయుధౌ. 21

ప్ర. అ. వీర: = ఓ వీరుడా: ఆవామ్ = మన మిద్దరము, గృహీతధనుషౌ = గ్రహింపబడిన ధనుస్సులు కలవారమై, గిరిమ్=పర్వతమును, శ్రయావహై =ఆశ్రయించెదము. అథవా=లేక, సన్నద్ధౌ=కవచములను ధరించినవారలమై, ఉద్యతాయుధౌ=ధరింపబడిన ఆయుధములు కలవారమై, ఇహైవ = ఇచ్చటనే, తిష్ఠావః=ఉందము.

తా. ఓ మహావీరా మన మిద్దరము ధనుస్సులు ధరించి పర్వతమునై ఎక్కెదము; లేదా కవచములు కట్టుకొని ఆయుధములు ధరించి ఇక్కడనే ఉండెదము. 21

మూ. అపి నౌ వశమాగచ్ఛేత్ కోవిదారధ్వజో రణే,
అపి ద్రక్ష్యామి భరతం యత్కృతే వ్యసనం మహత్, 22
త్వయా రాఘవ సంప్రాప్తం సీతయా చ మయా తథా.

ప్ర. అ. రాఘవ : = ఓ రామా : రణే=యుద్ధమునందు, కోవిదారధ్వజ: =కోవిదారధ్వజము, నౌ=మనయొక్క, వశమ్ = వశమును, అప్యాగచ్ఛేత్= పొందునా : యత్కృతే=ఎవని నిమిత్తము, త్వయా=నీచేతను, సీతయా=సీత చేతను, తథా=అట్లే, మయా చ=నాచేతను, మహత్=గొప్ప, వ్యసనమ్=కష్టము, సంప్రాప్తమ్=పొందబడినదో, అట్టి. భరతమ్=భరతుని, అపి ద్రక్ష్యామి = చూడగలనా :

తా. ఓ రామా : ఈ కోవిదారధ్వజము యుద్ధములో మనకు స్వాధీనమగునా: నీకును సీతకును నాకును దుఃఖము కలుగుటకు మూలకారణ మైన భరతుని చూడగలుగుదునా : 22

మూ. యన్నిమిత్తం భవాన్ రాజ్యాచ్చ్యుతో రాఘవ శాశ్వతాత్,
సంప్రాప్తోఽయమరిర్వీర భరతో వధ్య ఏవ మే.

ప్ర. అ. హే వీరః = ఓ వీరుడా ! రాఘవ = ఓ రామా: భవాన్ = నీవు, యన్నిమిత్తమ్ = ఎవని నిమిత్తము, శాశ్వతాత్ = స్థిర మైన, రాజ్యాత్ = రాజ్యము నుండి, చ్యుతః = భ్రష్టుడ వైతివో, అయమ్ = అట్టి, సంప్రాప్తః = ఇక్కడికి వచ్చిన, అరిః = శత్రు వైన, భరతః = భరతుడు, మే = నాకు, వధ్య ఏవ = చంపదగినవాడే.

తా. ఎవని మూలమున నీవు స్థిర మైన రాజ్యమునుండి భ్రష్టుడ వైతివో, అట్టి శత్రు వైన భరతుడు వచ్చి యున్నాడు. అతడు నాకు వధ్యుడే. 23

మూ. భరతస్య వధే దోషం నాహం పశ్యామి రాఘవ,
పూర్వాపకారిణం హత్వా న హ్యధర్మేణ యుజ్యతే. 24

ప్ర. అ. రాఘవ = ఓ రామా ! భరతస్య = భరతునియొక్క, వధే = వధ యందు, అహమ్ = నేను, దోషమ్ = దోషమును, న పశ్యామి = చూచుటలేదు. పూర్వాపకారిణమ్ = పూర్వము అపకారము చేసినవానిని. హత్వా = చంపి, అధర్మేణ = అధర్మముచేత, న యుజ్యతే = కూడడు.

తా. ఓ రామా ! భరతుని చంపుటలో నాకు దోష మేమియు కనబడుట లేదు. పూర్వము అపకారము చేసినవానిని చంపినవానికి అధర్మ మేమియు కలగదు. 24

మూ. పూర్వాపకారీ భరత స్త్యక్తధర్మశ్చ రాఘవ,
ఏతస్మిన్నిహతే కృత్స్నామనుశాధి వసున్ధరామ్. 25

ప్ర. అ. రాఘవ = ఓ రామా ! భరతః = భరతుడు. పూర్వాపకారీ = పూర్వము అపకారము చేసినవాడు. త్యక్తధర్మశ్చ = విడువబడిన ధర్మము కల వాడు. ఏతస్మిన్ = ఇతడు, నిహతే = చంపబడినవాడగుచుండగ, కృత్స్నామ్ = సమస్త మైన, వసున్ధరామ్ = భూమిని, అనుశాధి = పాలింపుము.

తా. రామా ! భరతుడు నీకు ముందుగా అపకారము చేసి యున్నాడు. ధర్మమును త్యజించినాడు. ఈతనిని వధించిన పిమ్మట భూమి నంతను పరిపాలించుము. 25

మూ. అద్య పుత్రం హతం సంఖ్యే కైకేయీ రాజ్యకాముకా,
మయా పశ్యేత్సదుఃఖార్తా హస్తిభగ్నమివ ద్రుమమ్. 26

ప్ర. అ. రాజ్యకాముకా = రాజ్యమునందు కోరిక గల, కైకేయీ = కైకేయి, అద్య = నేడు, సంఖ్యే = యుద్ధమునందు, మయా = నాచేత, హతమ్ = చంపబడిన, పుత్రమ్ = పుత్రుని, హస్తిభగ్నమ్ = ఏనుగుచే విరగగొట్టబడిన, ద్రుమమ్ ఇవ = వృక్షమును వలె, సదుఃఖార్తా = అధిక మైన దుఃఖముచే పీడితురాలై, పశ్యేత్ = చూచుగాక.

తా. రాజ్యమునందు కోరిక గల కైకేయి ఈ నాడు నాచే యుద్ధమునందు చంపబడి, ఏనుగు విరుగగొట్టిన వృక్షము వలె పడి ఉన్న పుత్రుని చూచి దుఃఖించుగాక. 26

మూ. కైకేయీం చ వధిష్యామి సానుబన్ధాం సబాన్ధవామ్,
కలుషేణాద్య మహతా మేదినీ పరిముచ్యతామ్. 27

ప్ర. అ. సానుబన్ధామ్ = దగ్గర ఉండు పరివారముతో కూడిన, సబాన్ధవామ్ = బంధువులతో కూడిన, కైకేయీం చ = కైకేయిని కూడ, వధిష్యామి = చంపెదను. అద్య = నేడు, మేదినీ = భూమి, మహతా = గొప్ప దైన, కలుషేణ = పాపముచేత, పరిముచ్యతామ్ = విడువబడుగాక :

తా. బంధుపరివారాదులతో కూడిన కైకేయినికూడ చంపెదను. భూమిపై నున్న పాపము నేటితో తొలగిపోవుగాక : 27

మూ. అద్యేమం సంయతం క్రోధమసత్కారం చ మానద,
మోక్ష్యామి శత్రుసైన్యేషు కక్షేష్వివ హుతాశనమ్. 28

ప్ర. అ. మానద = గౌరవము నిచ్చువాడా : సంయతమ్ = అణచిఉంచ బడిన, ఇమమ్ = ఈ, క్రోధమ్ = కోపమును, అసత్కారం చ = అవమానమును, హుతాశనమ్ = అగ్నిని, కక్షేష్వివ = దొంకలయందువలె, అద్య = నేడు, శత్రుసైన్యేషు = శత్రుసైన్యములయందు, మోక్ష్యామి = విడచెదను.

తా. మానమును కాపాడు ఓ రామా : మనకు జరిగిన అవమానమును,

అణచి ఉంచిన కోపమును, నేడు శత్రుసైన్యములపై, అగ్నిని డొంకలలో విడిచి నట్లు విడచెదను. 28

మూ. అద్యైతచ్చిత్రకూటస్య కాననం నిశితైః శరైః,
ఛిన్దన్ శత్రుశరీరాణి కరిష్యే శోణితోక్షితమ్. 29

ప్ర. అ. అద్య = నేడు, నిశితైః = వాడి యైన, శరైః = బాణములచేత, శత్రుశరీరాణి = శత్రువుల శరీరములను, ఛిన్దన్ = చేదించుచున్నవాడనై, చిత్రకూటస్య = చిత్రకూటపర్వతముయొక్క, ఏతత్ కాననమ్ = ఈ అడవిని, శోణితోక్షితమ్ = రక్తముచేత తడపబడినదానినిగా, కరిష్యే = చేయగలను.

తా. నేడు తీక్ష్ణ మైన బాణములచే, శత్రువుల శరీరములను ఛేదించి ఈ చిత్రకూటారణ్యమును రక్తముచే తడిపెదను. 29

మూ శరైర్నిర్భిన్నహృదయాన్ కుఞ్జరాంస్తురగాంస్తథా,
శ్వాపదాః పరికర్షన్తు నరాంశ్చ నిహతాన్మయా. 30

ప్ర. అ. శరైః = బాణములచే, నిర్భిన్నహృదయాన్ = భేదింపబడిన హృదయములు గల, కుఞ్జరాన్ = ఏనుగులను, తథా = మరియు, తురగాన్ = గుఱ్ఱములను, మయా = నాచేత, నిహతాన్ = చంపబడిన, నరాంశ్చ = మనుష్యులను, శ్వాపదాః = క్రూరమృగములు, పరికర్షన్తు = ఈడ్చునుగాక.

తా. నా బాణములచే, హృదయము చీల్చబడి పడియున్న ఏనుగులను, గుఱ్ఱములను, నాచేత చంపబడిన మనుష్యులను క్రూరమృగములు ఈడ్చుకొని పోవుగాక. 30

మూ. శరాణాం ధనుషశ్చాహమన్యత్రోఽస్మిన్మహావనే,
ససైన్యం భరతం హత్వా భవిష్యామి న సంశయః. 31

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
షణ్ణవతితమః సర్గః

ప్ర. అ. అస్మిన్ = ఈ, మహావనే = మహావనమునందు, అహమ్ = నేను, ససైన్యమ్ = సైన్యముతో కూడిన, భరతమ్ = భరతుని, హత్వా = చంపి, శరా

ణామ్ = ఋణములకు, ధనుషశ్చ = ధనుస్సునకు, అనృణః = ఋణము లేని వాడను, భవిష్యామి = కాగలను. సంశయః = సంశయము, న = లేదు.

తా. ఈ మహారణ్యములో, భరతుని, ఆతని సైన్యమును చంపి, నేను నా ధనుర్బాణముల ఋణమును తీర్చుకొనెదను, సంశయము లేదు. 31

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో అరువదిఆరవ సర్గ సమాప్తము.

అథ సప్తనవతితమః సర్గః

[రాముడు లక్ష్మణుని శాంతపరచి భరతుని సద్భావమును వర్ణించుట. లక్ష్మణుడు లజ్జితుడై, రాముని చెంత నిలచుట. భరతుని సేన కొండ క్రింది భాగమున విడిది సేయుట.]

మూ. సుసంరబ్ధం తు సౌమిత్రిం లక్ష్మణం క్రోధమూర్ఛితమ్,
రామస్తు పరిసాన్త్వ్యాథ వచనం చేదమబ్రవీత్. 1

ప్ర. అ. అథ = అటుపిమ్మట, రామస్తు = రాముడైతే, సుసంరబ్ధమ్ = ఎక్కువ తొందరపడుచున్న వాడు, క్రోధమూర్ఛితమ్ = కోపముచే వ్యాపింపబడిన వాడు అయిన, సౌమిత్రిమ్ = సుమిత్రాకుమారు డైన, లక్ష్మణమ్ = లక్ష్మణుని, పరిసాన్త్వ్య = ఊరడించి, ఇదమ్ = ఈ, వచనం చ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. అటు పిమ్మట రాముడు, ఈ విధముగా మిక్కిలి కోపించి తొందర పడుచున్న లక్ష్మణుని శాంతింపచేయుచు ఇట్లు పలికెను. 1

మూ. కీమత్ర ధనుషా కార్యమసినా వా సచర్మణా,
మహేష్వాసే మహాప్రాజ్ఞే భరతే స్వయమాగతే. 2

ప్ర. అ. మహేష్వాసే = గొప్ప ధనుస్సు కలవాడు, మహాప్రాజ్ఞే = మహా బుద్ధిశాలి యైన, భరతే = భరతుడు, స్వయమ్ = స్వయముగా, అత్ర = ఇచటికి, ఆగతే = వచ్చినవాడగుచుండగా, ధనుషా = ధనుస్సుచేత గాని, సచర్మణా = చర్మముతో కూడిన, అసినా వా = కత్తిచేత గాని, కిం కార్యమ్ = ఏమి పని?

తా. మహాధనుర్ధరుడూ, మహాబుద్ధిశాలీ యైన భరతుడే స్వయముగా వచ్చుచున్నపుడు, మనకు ధనస్సుతోగాని, కత్తితో గాని, డాలుతో గాని, ఏమి పని ఉన్నది? 2

మూ. పితుస్సత్యం ప్రతిశ్రుత్య హత్వా భరతమాగతమ్,
కిం కరిష్యామి రాజ్యేన సాపవాదేన లక్ష్మణ. 3

ప్ర. అ. లక్ష్మణ = ఓ లక్ష్మణా : పితుః = తండ్రియొక్క, సత్యమ్ = సత్యమును, ప్రతిశ్రుత్య = ప్రతిజ్ఞచేసి, ఆగతమ్ = వచ్చిన, భరతమ్ = భరతుని, హత్వా = చంపి, సాపవాదేన = అపకీర్తితో కూడిన, రాజ్యేన = రాజ్యముతో, కిం కరిష్యామి = ఏమి చెసెదను?

తా. ఓ: లక్ష్మణా : తండ్రి వాక్యము సత్యము చేసెద నని ప్రతిజ్ఞ చేసిన నేను చూడ వచ్చిన భరతుని చంపి, అపకీర్తితో కూడ సంపాదించిన ఈ రాజ్యముతో ఏమి చేసెదను? 3

మూ. యద్ద్రవ్యం బాన్ధవానాం వా మిత్రాణాం వా క్షయే భవత్,
నాహం తత్ప్రతిగృహ్ణీయాం భక్షాన్విషకృతానివ. 4

ప్ర. అ. యత్ ద్రవ్యమ్ = ఏ ధనము, బాన్ధవానాం వా = బంధువుల యొక్కగాని, మిత్రాణాం వా = మిత్రులయొక్క గాని, క్షయే = నాశనమునందు, భవేత్ = కలుగునో, తత్ = దానిని, అహమ్ = నేను, విషకృతాన్ = విషముతో చేయబడిన, భక్ష్యాన్ = పిండివంటలను వలె, న ప్రతిగృహ్ణీయామ్ = స్వీకరించను.

తా. బంధువులకు గాని, మిత్రులకు గాని, నాశము కలుగుటచే లభించిన ద్రవ్యమును విషముతో వండిన పిండివంటలను వలె నేను ముట్టుకొనను. 4

మూ. ధర్మమర్థం చ కామం చ పృథివీం చాపి లక్ష్మణ,
ఇచ్ఛామి భవతామర్థే ఏతత్ ప్రతిశృణోమి తే. 5

ప్ర. అ. లక్ష్మణ! = ఓ లక్ష్మణా; ధర్మమ్ = ధర్మమును, అర్థం చ = అర్థమును, కామం చ = కామమును, పృథివీం చాపి = ఈ భూమిని కూడ, భవతామ్ అర్థే = మీకొఅక్కై, ఇచ్ఛామి = కోరుచున్నాను. ఏతత్ = దీనిని, తే = నీకు, ప్రతిశృణోమి = ప్రతిజ్ఞ చేయుచున్నాను.

తా. ఓ లక్ష్మణా : ధర్మార్థకామములను, ఈ రాజ్యమును కూడ మీ నిమిత్తమే కోరుచున్నాను కాని, నా కొరకు గాదు. ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నాను.

మూ. భ్రాత్రాణాం సంగ్రహార్థం చ సుఖార్థం చాపి లక్ష్మణ.
రాజ్యమప్యహమిచ్ఛామి సత్యేనాయుధమాలభే. 6

ప్ర. అ. లక్ష్మణ ! = ఓ లక్ష్మణా ! భ్రాత్రాణామ్ = సోదరులయొక్క, సంగ్రహార్థమ్ = సంగ్రహముకొరకు, సుఖార్థం చాపి = సుఖము కొరకు, అహమ్ = నేను, రాజ్యమపి = రాజ్యమునైనను, ఇచ్ఛామి = కోరుచున్నాను. సత్యేన = సత్యముచేత, ఆయుధమ్ = ఆయుధమును, ఆలభే = స్పృశించుచున్నాను.

తా. ఓ లక్ష్మణా ! నేను రాజ్యము నైనను కోరుచున్నా నన్నచో ఆది సోదరు లైన మిమ్ములను కూడగట్టుకొనుటకు, మీ సుఖముకొరకు మాత్రమే. ఆయుధములు స్పృశించి శపథము చేయుచున్నాను. 6

మూ. నేయం మమ మహీ సౌమ్య దుర్లభా సాగరామ్బరా,
న హీచ్ఛేయమధర్మేణ శక్రత్వమపి లక్ష్మణ. 7

ప్ర. అ. సౌమ్య = సౌమ్యుడవైన, లక్ష్మణ ! = ఓ లక్ష్మణా ! సాగరామ్బరా = సముద్రము వస్త్రముగా గల, ఇయమ్ = ఈ, మహీ = భూమి, మమ = నాకు, దుర్లభా = దుర్లభ మైనది, న = కాదు. అధర్మేణ = అధర్మముచేత, శక్రత్వమపి = ఇంద్రత్వమును కూడ, న ఇచ్ఛేయం హి = కోరను కదా !

తా. ఓ లక్ష్మణా ! నేను తలచుకొన్నచో సముద్రపర్యంత మైన ఈ భూమిపై ఆధిపత్యము నాకు లభించనిది కాదు. అధర్మముచే వచ్చిన ఇంద్రపదవి కూడ నాకు ఇష్టము కాదు. 7

మూ. యద్వినా భరతం త్వాం చ శత్రుఘ్నం చాపి మానద,
భవేన్మమ సుఖం కించిద్భస్మ తత్కురుతాం శిఖీ. 8

ప్ర. అ. మానద ! = మానమును ఇచ్చువాడా ! యత్ = ఏ సుఖము, భరతమ్ = భరతుని, త్వాం చ = నిన్ను, శత్రుఘ్నం చాపి = శత్రుఘ్నుని, వినా = విడిచి, మమ = నాకు, భవేత్ = అగునో, తత్ = అట్టి, కించిత్ సుఖమ్ = కొంచెము సుఖము నైనను, శిఖీ = అగ్ని, భస్మ = భస్మమునుగా, కురుతామ్ = చేయుగాక !

తా. గౌరవమును సంరక్షించు ఓ లక్ష్మణా ! భరతుడు, నీవు, శత్రు

ఘ్నుడు, అనుభవించని ఏ మాత్రము సుఖము నాకు కలిగినను దానిని అగ్ని భస్మముచేయుగాక : 8

మూ. మన్యేఽహమాగతోఽయోధ్యాం భరతో భ్రాతృవత్సలః,
మమ ప్రాణాత్ప్రియతరః కులధర్మమనుస్మరన్. 9

శ్రుత్వా ప్రవ్రాజితం మాం హి జటావల్కలధారిణమ్,
జానక్యా సహితం వీర త్వయా చ పురుషర్షభ. 10

స్నేహేనాక్రాన్తహృదయః శోకేనాకులితేన్ద్రియః,
ద్రష్టుమభ్యాగతో హ్యేష భరతో నాన్యథాఽఽగతః. 11

ప్ర. అ. వీర=ఓ వీరుడా! పురుషర్షభ=పురుషశ్రేష్ఠుడా! భ్రాతృవత్సలః =సోదరులందు ప్రేమ గలవాడూ, మమ = నాకు, ప్రాణాత్ = ప్రాణముకంటె, ప్రియతరః=ఎక్కువ ఇష్ట మైనవాడూ అయిన, భరతః = భరతుడు, అయోధ్యామ్ = అయోధ్యనుగూర్చి, ఆగతః = వచ్చినవాడై, మామ్=నన్ను, జానక్యా = జానకితోను, త్వయా చ = నీతోను, సహితమ్=కూడినవాడనై, జటావల్కలధారిణమ్=జటావల్కలములను ధరించిన వాడనై, ప్రవ్రాజితమ్=అరణ్యమునకు పంపబడినవానినిగా, శ్రుత్వా=విని, కులధర్మమ్=కులధర్మమును, అనుస్మరన్ =స్మరించుచు, స్నేహేన=స్నేహముచేత, ఆక్రాన్తహృదయః=ఆక్రమింపబడిన హృదయము గలవాడై, శోకేన = శోకముచేత, ఆకులితేన్ద్రియః = వ్యాకులము చేయబడిన ఇంద్రియములు కలవాడై, ద్రష్టుమ్ = చూచుటకు, అభ్యాగతః = వచ్చినా డని, అహమ్=నేను, మన్యే=తలచుచున్నాను. ఏషః=ఈ, భరతః = భరతుడు, అన్యథా=మరియొక విధముగా, న ఆగతః=రాలేదు.

తా. పురుషశ్రేష్ఠుడ వైన ఓ వీరుడా : సోదరులయందు ప్రేమగలవాడూ, నాకు ప్రాణములకంటె ప్రియుడూ అయిన భరతుడు, అయోధ్యకు తిరిగి వచ్చి, నేను జటావల్కలధారినై, సీతోను, జానకితోను, అరణ్యమునకు పంపివేయబడి నట్లు విని, జ్యేష్ఠపుత్రుడే రాజు కావలెను అను కులధర్మమును స్మరించుచు, స్నేహముతో నిండిన హృదయము కలవాడై, శోకముచే ఇంద్రియములు వ్యాకుల ములు కాగా, మనలను చూచుటకే ఇచటకు వచ్చినాడు కాని, మరి యొక కార ణముచేత కాదు అని నేను తలచుచున్నాను. 9-11

మూ. అమ్బాం చ కైకయీం రుష్య పరుషం చాప్రియం వదన్,
ప్రసాద్య పితరం శ్రీమాన్ రాజ్యం మే దాతుమాగతః. 12

ప్ర. అ. శ్రీమాన్ = శ్రీమంతు డైన భరతుడు, అమ్బామ్ = తల్లి యైన, కైకయీమ్ = కైకేయిని గూర్చి, రుష్య = కోపగించి, పరుషమ్ = పరుషముగాను, అప్రియం చ = అప్రియముగాను, వదన్ = పలుకుచు, పితరమ్ = తండ్రిని, ప్రసాద్య = అనుగ్రహింపచేసుకొని, మే = నాకు, రాజ్యమ్ = రాజ్యమును, దాతుమ్ = ఇచ్చుటకు, ఆగతః = వచ్చినాడు.

తా. శ్రీమంతు డైన భరతుడు తల్లిఅయిన కైకేయిపై కోపించి, ఆమెను పరుషము లైన అప్రియవాక్యములతో దూషించి, తండ్రిగారిని అనుగ్రహింపచేసు కొని, నాకు రాజ్యమును ఇచ్చుటకై వచ్చినాడు. 12

మూ. ప్రాప్తకాలం యదేషోఽస్మాన్ భరతో ద్రష్టుమిచ్ఛతి,
అస్మాసు మనసాప్యేష నాప్రియం కిఞ్చిదాచరేత్. 13

ప్ర. అ. ఏషః భరతః = ఈ భరతుడు, అస్మాన్ = మనలను, యత్ ద్రష్టుమ్ ఇచ్ఛతి = చూచుటకు కోరుచున్నాడన్నది ఏది కలదో అది, ప్రాప్తకాలమ్ = పొందబడినకాలము కలది. ఏషః = ఇతడు, అస్మాసు = మన విషయమున, మనసా అపి = మనస్సుచేత కూడ, కించిత్ = కొంచె మైనను, అప్రియమ్ = అప్రియమును, నాచరేత్ = ఆచరింపడు.

తా. భరతుడు మనలను చూచుటకై వచ్చుటకు ఇది తగిన సమయమే. ఇతడు మన విషయమున ఏమాత్రము అప్రియము చేయుటకు, మనస్సులో కూడ ఆలోచింపజాలడు. 13

మూ. విప్రియం కృతపూర్వం తే భరతేన కదా ను కిమ్,
ఈదృశం వా భయం తేఽద్య భరతం యోఽత్ర శఙ్కసే.

ప్ర. అ. అత్ర = ఇక్కడ, యః = ఏ నీవు, అద్య = ఇపుడు, భరతమ్ = భరతుని గూర్చి, శఙ్కసే = శంకించుచున్నావో, తే = అట్టి నీకు, భరతేన = భరతునిచేత, కదా = ఎపుడు, కిమ్ = ఏమి, విప్రియమ్ = అపకారముగాని, ఈదృశమ్ = ఇట్టి, భయం వా = భయకారణము కాని, కృతపూర్వమ్ = చేయ

బడినదిః (విప్రియం = అపకారము, కృతపూర్వమ్ = పూర్వము చేయబడినదిః ఆద్య = ఇపుడు, తే=నీకు, ఈదృశమ్=ఇట్టి, భయం వా = భయ మైనను, కిమ్ = ఏమి, అని కూడ అర్థము చెప్పవచ్చును.)

తా. నీకు పూర్వ మెన్నడైన భరతుడు ఏదైన అపకారము చేసి యున్నాడాఃలేదా ఇట్టి భయమును కలిగించినాడా : నీవు భరతుని గూర్చి ఇపుడు ఇట్లు శంకించుటకు ఏమి కారణముఃఃః

మూ. యది రాజ్యస్య హేతోస్త్వమిమాం వాచం ప్రభాషసే,
వక్ష్యామి భరతం దృష్ట్వా రాజ్యమస్మై ప్రదీయతామ్. 17

ప్ర. అ. రాజ్యస్య హేతోః = రాజ్యము నిమిత్తమై, త్వమ్ = నీవు, ఇమాం వాచమ్ = ఈ వాక్కును, ప్రభాషసే యది = పలుకుచున్నట్లైతే, భరతమ్ = భరతుని, దృష్ట్వా = చూచి, అస్మై = ఇతనికి, రాజ్యమ్ = రాజ్యము, ప్రదీయతామ్ = ఇవ్వబడుగాక అని, వక్ష్యామి = చెప్పెదను.

తా. నీవు రాజ్యముకొఱకై ఇట్లు మాటలాడుచున్నావేమో ! అట్లైనచో "రాజ్యమును లక్ష్మణునకు ఇమ్ము" అని భరతునితో చెప్పెదను. 17

మూ. ఉచ్యమానోఽపి భరతో మయా లక్ష్మణ తత్త్వతః,
రాజ్యమస్మై ప్రయచ్ఛేతి బాఢమిత్యేవ వక్ష్యతి. 18

ప్ర. అ. లక్ష్మణ = ఓ లక్ష్మణా ! భరతోఽపి = భరతుడుకూడ, అస్మై = ఇతనికి, రాజ్యమ్ = రాజ్యమును, ప్రయచ్ఛ = ఇమ్ము, ఇతి = అని, ఉచ్యమానః = చెప్పబడుచున్నవాడై, తత్త్వతః = యథార్థముగా, బాఢమ్ ఇత్యేవ = మంచిది అనియే, వక్ష్యతి = చెప్పగలడు.

తా. ఓ లక్ష్మణా : "రాజ్యమును ఇతనికి ఇమ్ము" అని నేను చెప్పగానే భరతుడు కూడ "తప్పక అట్లే చేసెదను" అని పలకగలడు. 18

మూ. తథోక్తో ధర్మశీలేన భ్రాత్రా తస్య హితే రతః,
లక్ష్మణః ప్రవివేశేవ స్వాని గాత్రాణి లజ్జయా. 19

ప్ర. అ. ధర్మశీలేన = ధర్మస్వభావు డైన, భ్రాత్రా = సోదరునిచే, తథా = అట్లు, ఉక్తః = పలుకబడిన, తస్య = ఆ సోదరునియొక్క, హితే = హితమునందు, రతః = ఆసక్తు డైన, లక్ష్మణః = లక్ష్మణుడు, లజ్జయా = సిగ్గుచేత, స్వాని = తన సంబంధ మైన, గాత్రాణి = అవయవములను, ప్రవివేశేవ = ప్రవేశించినట్లయ్యెను.

తా. సోదరు డైన రాముని హితమునందే ఆసక్తి గల ఆ లక్ష్మణుడు, ధర్మశీలు డైన రాముని మాటలు విని సిగ్గుతో తన శరీరములో క్రుంగిపోయినట్లయ్యెను. 19

మూ. తద్వాక్యం లక్ష్మణః శ్రుత్వా ప్రీతితః ప్రత్యువాచ హ,
త్వా మన్యే ద్రష్టుమాయాతః పితా దశరథః స్వయమ్.

ప్ర. అ. లక్ష్మణః = లక్ష్మణుడు, తద్వాక్యమ్ = ఆతని మాటను, శ్రుత్వా = విని, ప్రీతితః = సిగ్గుపడినవాడై, ప్రత్యువాచ హ = తిరిగి పలికెను. పితా = తండ్రి యైన, దశరథః = దశరథుడు, త్వా = నిన్ను, ద్రష్టుమ్ = చూచుటకు, స్వయమ్ = స్వయముగ, ఆయాతః = వచ్చినాడు ఆని, మన్యే = తలచెదను.

తా. రాముని మాటలు విన్న లక్ష్మణుడు సిగ్గుపడి ఇట్లనెను. "మన తండ్రిగా రైన దశరథమహారాజు నిన్ను చూచుటకై స్వయముగా వచ్చుచున్నా రని తలచెదను". 20

మూ. వ్రీడితం లక్ష్మణం దృష్ట్వా రాఘవః ప్రత్యువాచ హ,
ఏష మన్యే మహాబాహురిహాస్మాన్ ద్రష్టుమాగతః. 21

ప్ర. అ. వ్రీడితమ్ = సిగ్గుపడిన, లక్ష్మణమ్ = లక్ష్మణుని, దృష్ట్వా = చూచి, రాఘవః = రాముడు, ప్రత్యువాచ హ = తిరిగి పలికెను. మహాబాహుః = గొప్ప బాహువులు గల, ఏషః = ఈ దశరథమహారాజు, అస్మాన్ = మనలను, ద్రష్టుమ్ = చూచుటకొరకు, ఇహ = ఇచటికి, ఆగతః = వచ్చినాడు అని, మన్యే = తలచెదను.

తా. లక్ష్మణుడు సిగ్గుపడినట్లు తెలుసుకొని, రాముడిట్లు పలికెను. "మహా బాహు వైన దశరథమహారాజు మనలను అందరిని చూచుటకు ఇక్కడికి వచ్చినా డని తలచెదను". 21

మూ. అథవా నౌ ధ్రువం మన్యే మన్యమానః సుఖోచితౌ,
వనవాసమనుధ్యాయ గృహాయ ప్రతినేష్యతి. 22

ప్ర. అ. అథవా = అట్లు కానిచో, నౌ = మనలను ఇద్దరిని, సుఖోచితౌ = సుఖమునకు అలవాటుపడినవారినిగా, మన్యమానః = తలచుచున్నవాడై, వన వాసమ్ = వనవాసమును, అనుధ్యాయ = తలచి, గృహాయ = గృహమునకు, ప్రతి నేష్యతి = తిరిగి తీసుకొని వెళ్లగలడు. ధ్రువమ్ = నిశ్చయము ఆని, మన్యే = తలచుచున్నాను.

తా. లేదా- వనవాసములోని కష్టములను గ్రహించి, మన మిద్దరము సుఖమునకు అలవాటుపడిన వారము అను విషయమును కూడ తెలిసికొని, తప్పక మనలను మరల ఇంటికి తీసుకొనిపోగలడు అని తలచెదను. 22

మూ. ఇమాం వా ప్యేష వైదేహీమత్యన్తసుఖసేవినీమ్,
పితా మే రాఘవః శ్రీమాన్ వనాదాదాయ యాస్యతి. 23

ప్ర. అ. మే పితా=నా తండ్రి యైన, శ్రీమాన్ = శ్రీమంతు డైన, ఏషః రాఘవః=ఈ దశరథమహారాజు, అత్యన్త సుఖసేవినీమ్ = మిక్కిలి సుఖమును సేవించు, ఇమామ్ = ఈ, వైదేహీం వా=సీత నైనను, వనాత్ = వనమునుండి, ఆదాయ=తీసికొని, యాస్యతి=వెళ్లగలడు.

తా. శ్రీమంతు డైన మన తండ్రి దశరథమహారాజు, మిక్కిలి సుఖమునకు అలవాటుపడిన ఈ సీత నైనను వనము నుండి తీసుకొనివెళ్లును. 23

మూ. ఏతౌ తౌ సంప్రకాశేతే గోత్రవన్తౌ మనోరమౌ,
వాయువేగసమౌ వీర జవనౌ తురగోత్తమౌ. 24

ప్ర. అ. వీర=ఓ వీరుడా ! గోత్రవన్తౌ = ఉత్తమవంశము కలవి. (లేదా మన వంశము పేరు ప్రాసి ఉన్నవి) మనోరమౌ = సుందర మైనవి, వాయువేగసమౌ=వాయువేగముతో సమానమైనవి, జవనౌ=వేగముకలవి అయిన, తౌ =ఆ, ఏతౌ=ఈ, తురగోత్తమౌ = రెండు ఉత్తమాశ్వములు, సంప్రకాశేతే = ప్రకాశించుచున్నవి.

తా. ఓ! వీరుడా ! ఇవిగో ఉత్తమజాతియందు పుట్టినవీ, అందమైనవీ, వాయువేగముతో సమాన మైన వేగము కలవీ అయిన, ఆ ప్రసిద్ధ మైన ఉత్తమాశ్వములు రెండూ సైన్యముముందు ప్రకాశించుచున్నవి. 24

మూ. స ఏష తు మహాకాయః కమ్పతే వాహినీముఖే,
నాగః శత్రుఞ్జయో నామ వృద్ధస్తాతస్య ధీమతః. 25

ప్ర అ. మహాకాయః=పెద్ద శరీరము గల, శత్రుఞ్జయో నామ = శత్రుఞ్జయ మను, ధీమతః=బుద్ధిమంతు డైన, తాతస్య=తండ్రిగారియొక్క, సః=ఆ

వృద్ధుఁ = పెద్దదైన, నాగఁ = ఏనుగు, ఏషఁ = ఇదిగో ; వాహినీముఖే = సేనాగ్రము నందు, కమ్పతే = కదలివచ్చుచున్నది.

తా. ధీమంతు డైన మన తండ్రిగారి పెద్ద శరీరము గల శత్రుఞ్జయ మను గజము ఇదిగో సేనాముఖమునందు కదలుచు వచ్చుచున్నది. 25

మూ. న తు పశ్యామి తచ్ఛత్రం పాణ్డరం లోకసత్కృతమ్,
పితుర్దివ్యం మహాబాహో సంశయో భవతీహ మే. 26

ప్ర. అ. మహాబాహో = గొప్ప బాహువులు కలవాడా! పాణ్డరమ్ = తెల్లనిదీ, లోకసత్కృతమ్ = జనులచేత గౌరవింపబడినదీ, దివ్యమ్ = శ్రేష్ఠము అయిన, పితుఃఁ = తండ్రిగారియొక్క, తత్ ఛత్రం తు = ఆ ఛత్రము నైతే, న పశ్యామి = నేను చూచుటలేదు. ఇహ = ఈ విషయమునందు, మే = నాకు, సంశయఃఁ = సందేహము, భవతి = కలుగుచున్నది.

తా. మహాబాహు వైన ఓ లక్ష్మణా ! జను లందరు గౌరవించు, శ్రేష్ఠ మైన మన తండ్రిగారి ఆ శ్వేతఛత్రము మాత్రము ఎందుచేతనో ఈ ఏనుగుపై కనబడుటలేదు. నాకు ఈ విషయున సంశయము కల్గుచున్నది. 26

మూ. వృక్షాగ్రాదవరోహ త్వం కురు లక్ష్మణ మద్వచఃఁ,
ఇతీవ రామో ధర్మాత్మా సౌమిత్రిం తమువాచ హ. 27

ప్ర అ. లక్ష్మణ = ఓ లక్ష్మణా ! త్వమ్ = నీవు, వృక్షాగ్రాత్ = వృక్షా గ్రమునుండి, అవరోహ = దిగుము. మద్వచఃఁ = నామాటను, కురు = చేయుము, ఇతీవ = ఇట్లు, ధర్మాత్మా = ధర్మాత్ము డైన, రామఃఁ = రాముడు, తం సౌమిత్రిమ్ = ఆ లక్ష్మణుని గూర్చి, ఉవాచ హ = పలికెను.

తా. ఓ లక్ష్మణా ! నీవు వృక్షాగ్రమునుండి దిగుము. నేను చెప్పినట్లు చేయుము. అని ధర్మాత్ము డైన రాముడు లక్ష్మణునితో చెప్పెను. 27

మూ. అవతీర్య తు సాలాగ్రాత్తస్మాత్స సమితింజయఃఁ,
లక్ష్మణఃఁ ప్రాఞ్జలిర్భూత్వా తస్థౌ రామస్య పార్శ్వతఃఁ. 28

ప్ర. అ. సమితింజయఃఁ = శత్రుసైన్యమును జయించు, సఃఁ లక్ష్మణఃఁ = ఆ లక్ష్మణుడు, తస్మాత్ = ఆ, సాలాగ్రాత్ = సాలవృక్షము అగ్రభాగమునుండి,

అవతీర్య = దిగి, ప్రాఞ్జలిః = కట్టబడిన దోసిలి కలవాడు, భూత్వా = అయి, రామస్య = రామునియొక్క, పార్శ్వతః = పార్శ్వమునందు, తస్థౌ = నిలబడెను.

తా. శత్రుసేనాసంహారకు డైన ఆ లక్ష్మణుడు సాలవృక్షాగ్రమునుండి దిగి, అంజలి ఘటించి రాముని ప్రక్కనే నిలబడెను. 28

మూ. భరతేనాపి సందిష్టా సమ్మర్దో న భవేదితి,
సమన్తాత్తస్య శైలస్య సేనా వాసమకల్పయత్. 29

ప్ర. అ. సమ్మర్దః = సమ్మర్దము, న భవేత్ = కాకుండుగాక, ఇతి = అని, భరతేనాపి = భరతునిచేత, సందిష్టా = ఆజ్ఞాపింపబడిన, సేనా = సేన, తస్య శైలస్య = ఆ పర్వతముయొక్క, సమన్తాత్ = చుట్టూ, ఆవాసమ్ = నివాసమును, అకల్పయత్ = చేసికొనెను.

తా. "రాముని ఆశ్రమమునకు సమ్మర్దము కలుగకూడదు" అని భరతుడు ఆజ్ఞాపించుటచే ఆ సైన్యము పర్వతము చుట్టును విడిసెను. 29

మూ. అధ్యర్ధమిక్ష్వాకుచమూర్యోజనం పర్వతస్య సా,
పార్శ్వే న్యవిశదావృత్య గజవాజిరథాకులా. 30

ప్ర. అ. గజవాజిరథాకులా = గజములచేత, అశ్వములచేత, రథముల చేత వ్యాకుల మైన, సా = ఆ, ఇక్ష్వాకుచమూః = ఇక్ష్వాకువంశరాజసేన, అధ్యర్ధం యోజనమ్ = సగము అధికముగా గల యోజనము దూరము, పర్వతస్య = పర్వతముయొక్క, పార్శ్వే = పార్శ్వమునందు, ఆవృత్య = చుట్టి, న్యవిశత్ = నివాసము చేసెను.

తా. ఏనుగులతోను, గుఱ్ఱములతోను, రథములతోను నిండిన భరతుని సైన్యము పర్వతము చుట్టును, ఒకటిన్నర యోజనముల దూరము ఆవరించి విడిసెను. 30

మూ. సా చిత్రకూటే భరతేన సేనా
ధర్మం పురస్కృత్య విధూయ దర్పమ్,
ప్రసాదనార్థం రఘునన్దనస్య
విరాజతే నీతిమతా ప్రణీతా. 31

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
సప్తనవతితమః సర్గః.

ప్ర. అ. ధర్మమ్ = ధర్మమును, పురస్కృత్య = పురస్కరించుకొని, దర్పమ్ = గర్వమును, విధూయ = విడచి, రఘునన్దనస్య = రామునియొక్క, ప్రసాదనార్థమ్ = అనుగ్రహింపచేసికొనుటకు, నీతిమతా = నీతిమంతుడైన, భరతేన = భరతునిచేత, ప్రణీతా = తీసుకొని వెళ్ళబడిన, సా సేనా = ఆ సేన, చిత్రకూటే = చిత్రకూటమునందు, విరాజతే = ప్రకాశించుచున్నది.

తా. ధర్మమును పురస్కరించుకొని, దర్పమును విడచి, శ్రీరాముని అనుగ్రహింపచేసుకొనుటకై నీతిమంతుడైన భరతుడు తీసుకొనివచ్చిన ఆ సేన చిత్రకూట పర్వతప్రాంతమునందు ప్రకాశించుచుండెను. 31

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో తొంబదియేడవ సర్గ సమాప్తము.

అష్టనవతితమః సర్గః

[భరతుడు రామాశ్రమమును వెదుకసాగుట. ఆశ్రమమును దర్శించుట.]

మూ. నివేశ్య సేనాం తు విభుః పద్భ్యాం పాదవతాం వరః,
అభిగన్తుం స కాకుత్స్థమియేష గురువర్తకమ్. 1

ప్ర. అ. విభుః = ప్రభువు, పాదవతామ్ = పాదములు కలవారిలో, వరః = శ్రేష్ఠుడు అయిన, సః = ఆ భరతుడు, సేనామ్ = సేనను, నివేశ్య = విడియ చేసి, గురువర్తకమ్ = తండ్రి ఆజ్ఞను అనుసరించి యున్న, కాకుత్స్థమ్ = రాముని పద్భ్యామ్ = పాదములతో, అభిగన్తుమ్ = సమీపించుటకు, ఇయేష = కోరెను.

తా. మానవులలో శ్రేష్ఠుడు, ప్రభువు అయిన భరతుడు, సేనను నిలిపి, తండ్రి యాజ్ఞను అనుసరించి అరణ్యములో నివసించి యున్న ఆ రాముని వద్దకు నడచియే వెళ్లవలె నని నిశ్చయించెను. 1

మూ. నివిష్టమాత్రే సైన్యే తు యథోద్దేశం వినీతవత్,
భరతో భ్రాతరం వాక్యం శత్రుఘ్నమిదమబ్రవీత్. 2

ప్ర. అ. సైన్యే = సైన్యము, యథోద్దేశమ్ = ఆ యా స్థానములను అతి క్రమించకుండగా, నివిష్టమాత్రే = నిలుపబడిన వెంటనే, భరతః = భరతుడు, వినీతవత్ = (రాముని గూర్చి మాట్లాడుటచే) వినయవంతుడై, భ్రాతరమ్ = సోదరుడైన, శత్రుఘ్నమ్ = శత్రుఘ్నుని గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. ఆ సైన్యమును తగు స్థానములందు నిలిపిన పిమ్మట భరతుడు వినయవంతుడై సోదరుడైన శత్రుఘ్నునితో ఇట్లు పలికెను. 2

మూ. క్షిప్రం వనమిదం సౌమ్య నరసఙ్ఘైః సమన్వితః,
లుబ్ధైశ్చ సహితైరేభి స్త్వమన్వేషితుమర్హసి. 3

ప్ర. అ. సౌమ్యః=ఓ సౌమ్యుడా! నరసఙ్ఘైః=మనుష్యుల సముదాయములతోను, సహితైః = ఒకచోట కలిసిన, లుబ్ధైశ్చ=ఆటవికులతోను కలిసినవాడవై, త్వమ్ = నీవు, క్షిప్రమ్ = శీఘ్రముగా, ఇదం వనమ్ = ఈ వనమును, సమన్వితః =అంతటను, అన్వేషితుమ్ = వెదకుటకు, అర్హసి = తగిఉన్నావు.

తా. సౌమ్యుడవైన శత్రుఘ్నా! నీవు నరసముదాయములతోను, ఒక్కచోట కూడిన ఆటవికులతోను కలిసి వెంటనే ఈ అరణ్యము నంతను వెదకుము.

మూ. గుహో జ్ఞాతిసహస్రేణ శరచాపాసిధారిణా,
సమన్వేషతు కాకుత్స్థమస్మిన్ పరివృతః స్వయమ్. 4

ప్ర. అ. గుహః = గుహుడు, శరచాపాసిధారిణా=శరములను, ధనుస్సులను, ఖడ్గములను, ధరించిన జ్ఞాతిసహస్రేణ = వేయిమంది బంధువులతో, పరివృతః = కూడినవాడై, స్వయమ్ = స్వయముగా, అస్మిన్ = ఈ వనమునందు, కాకుత్స్థౌ = రామలక్ష్మణులను, సమన్వేషతు = అన్వేషించుగాక!

తా. గుహుడు శరచాపఖడ్గములు ధరించిన వేయిమంది బంధువులతో కూడినవాడై స్వయముగా ఈ వనములో రామలక్ష్మణులను వెదకుగాక! 4

మూ. అమాత్యైః సహ పౌరైశ్చ గురుభిశ్చ ద్విజాతిభిః,
వనం సర్వం చరిష్యామి పద్భ్యాం పరివృతః స్వయమ్.

ప్ర. అ. స్వయమ్ = నేను కూడ, అమాత్యైః సహ = మంత్రులతోను, పౌరైశ్చ = పౌరులతోను, గురుభిశ్చ=గురువులతోను, ద్విజాతిభిః=బ్రాహ్మణులతోను, పరివృతః = కూడినవాడనై, సర్వమ్=సమస్తమైన, వనమ్=వనమును, పద్భ్యామ్ = పాదములతో, చరిష్యామి = సంచరించెదను.

తా. నేను స్వయముగా అమాత్యులతోను, పౌరులతోను, గురువులతోను, బ్రాహ్మణులతోను కలిసి ఈ వనము నంతను కాలినడకతో తిరిగెదను. 5

మూ. యావన్న రామం ద్రక్ష్యామి లక్ష్మణం వా మహాబలమ్,
వైదేహీం వా మహాభాగాం న మే శాన్తిర్భవిష్యతి. 6

ప్ర. అ. రామమ్=రాముని, మహాబలమ్=మహాబలవంతు డైన, లక్ష్మణం వా = లక్ష్మణుని, మహాభాగామ్ = మహాభాగ్యవంతురా లైన, వైదేహీం వా = సీతను, యావత్ = ఎంత వరకు, న ద్రక్ష్యామి = చూడనో, అంతవరకు, మే = నాకు, శాన్తిః = శాంతి, న భవిష్యతి = కలగదు.

తా. రాముని, మహాబలశాలి యైన లక్ష్మణుని, మహాభాగ్యవంతురా లైన సీతను, చూడనంతవరకు నాకు దుఃఖశాంతి కలుగదు. 6

మూ. యావన్న చన్ద్రసంకాశం ద్రక్ష్యామి శుభమాననమ్,
భ్రాతుః పద్మపలాశాక్షం న మే శాన్తిర్భవిష్యతి. 7

ప్ర. అ. చన్ద్రసంకాశమ్=చంద్రునితో సమాన మైనదీ, పద్మపలాశాక్షమ్ =పద్మపత్రముల వంటి నేత్రములు కలదీయైన, భ్రాతుః=సోదరు డైన రాముని యొక్క, శుభమ్=మంగళ కరమైన, ఆననమ్ = ముఖమును, యావత్=ఎంత వరకు, న ద్రక్ష్యామి = చూడనో, అంతవరకు, మే = నాకు, శాన్తిః = శాంతి, న భవిష్యతి=కలుగదు.

తా. చంద్రసమానము, పద్మపత్రముల వంటి నేత్రములు కలది, అయిన అన్నగారి మంగళకర మైన ముఖమును చూడనంతవరకు నాకు మనఃశాంతి కలుగదు. 7

మూ. యావన్న చరణౌ భ్రాతుః పార్థివవ్యఞ్జనాన్వితౌ,
శిరసా ధారయిష్యామి న మే శాన్తిర్భవిష్యతి. 8

ప్ర. అ. భ్రాతుః = సోదరునియొక్క, పార్థివవ్యఞ్జనాన్వితౌ = రాజ చిహ్నములతో కూడిన, చరణౌ = పాదములను, యావత్ = ఎంతవరకు, శిరసా = శిరస్సుతో, న ధారయిష్యామి=ధరించనో అంతవరకు, మే=నాకు, శాన్తిః = శాంతి, న భవిష్యతి=కలుగదు.

తా. రాజచిహ్నములతో కూడిన నా అన్నగారి పాదములను శిరస్సుమీద ధరించినంతవరకు నాకు మనఃశాంతి కలుగదు. 8

మూ. యావన్న రాజ్యే రాజ్యార్హ: పితృపైతామహే స్థిత:,
అభిషేకజలక్లిన్నో న మే శాన్తిర్భవిష్యతి. 9

ప్ర. అ. రాజ్యార్హ:=రాజ్యమునకు తగిన రాముడు, అభిషేకజలక్లిన్న:=అభిషేకజలముచే తడపబడినవాడై, పితృపైతామహే=తండ్రులకు, తాతలకు సంబంధించిన, రాజ్యే=రాజ్యమునందు, యావత్=ఎంతవరకు, న స్థిత:=ఉండడో అంతవరకు, మే=నాకు, శాన్తి:=శాంతి, న భవిష్యతి=కలుగదు.

తా. రాజ్యమునకు తగిన ఆ రాముడు, రాజ్యాభిషేకజలములచే తడిసి పితృపితామహక్రమమున వచ్చుచున్న రాజ్యమును పొందనంతవరకు, నాకు మనఃశాంతి కలుగదు. 9

మూ. సిద్ధార్థ: ఖలు సౌమిత్రిర్యశ్చన్ద్రవిమలోపమమ్,
ముఖం పశ్యతి రామస్య రాజీవాక్షం మహాద్యుతి. 10

ప్ర. అ. య:=ఏ లక్ష్మణుడు, చన్ద్రవిమలోపమమ్=స్వచ్ఛమైన చంద్రునితో సమానము, రాజీవాక్షమ్= పద్మములవంటి నేత్రములు కలది, మహాద్యుతి=గొప్ప కాంతి కలది అయిన, రామస్య=రామునియొక్క, ముఖమ్=ముఖమును, పశ్యతి=చూచుచున్నాడో, సౌమిత్రి:=అట్టి లక్ష్మణుడు, సిద్ధార్థ: ఖలు=కృతార్థుడు కదా!

తా. స్వచ్ఛమైన చంద్రునితో సమానము, పద్మములవంటి నేత్రములు కలది, గొప్ప కాంతితో ప్రకాశించుచున్నది అయిన రాముని ముఖమును సర్వదా చూడకలిగిన లక్ష్మణుడు కృతార్థుడు కదా! 10

మూ. కృతకృత్యా మహాభాగా వైదేహీ జనకాత్మజా,
భర్తారం సాగరాన్తాయా: పృథివ్యా యానుగచ్ఛతి. 11

ప్ర. అ. యా=ఏ సీత, సాగరాన్తాయా:=సాగరములే కొనలుగా గల,

పృథివ్యాః = భూమికి, భర్తారమ్ = భర్త యైన రాముని, అనుగచ్ఛతి = అనుసరించి వెళ్లుచున్నదో, అట్టి, మహాభాగా = మహాభాగ్యవంతురాలు, జనకాత్మజా = జనకుని కూతురు అయిన, వైదేహీ = సీత, కృతకృత్యా = కృతకృత్యురాలు.

తా. సముద్రమువరకు వ్యాపించిన ఈ భూమి కంతకును ప్రభు వైన ఆ రాముని అనుసరించి వెళ్ళిన మహాభాగ్యవంతురా లైన సీత చాల కృతార్థురాలు. 11

మూ. సుభగః చిత్రకూటోఽసౌ గిరిరాజోపమో గిరిః,
యస్మిన్ వసతి కాకుత్స్థః కుబేర ఇవ నన్దనే. 12

ప్ర. అ. కాకుత్స్థః = రాముడు, యస్మిన్ = దేనిపై, కుబేరః = కుబేరుడు, నన్దనే ఇవ = నందనవనమునందు వలె, వసతి = నివసించుచున్నాడో, అసౌ = అట్టి, గిరిరాజోపమః = పర్వతరాజైన హిమవంతునితో సమాన మైన, చిత్రకూటః గిరిః = చిత్రకూటపర్వతము, సుభగః = భాగ్యశాలి యైనది.

తా. కుబేరుడు నందనవనములో నివసించు నట్లు రాముడు హిమవత్పర్వ ముతో సమాన మైన ఈ చిత్రకూటపర్వతముపై నివసించుచున్నాడు. అందుచే ఈ పర్వతము చాల భాగ్యశాలి. 12

మూ. కృతకార్యమిదం దుర్గం వనం వ్యాళనిషేవితమ్,
యదధ్యాస్తే మహాతేజా రామః శస్త్రభృతాం వరః. 13

ప్ర. అ. శస్త్రభృతామ్ = ఆయుధములు ధరించినవారిలో, వరః = శ్రేష్ఠుడు, మహాతేజాః = గొప్ప తేజస్సు కలవాడు అయిన, రామః = రాముడు, యత్ = ఏ పనమును, అధ్యాస్తే = అధిష్ఠించి యున్నాడో అట్టి, వ్యాళనిషేవితమ్ = క్రూరమృగములచే సేవింపబడినది, దుర్గమ్ = ప్రవేశింప శక్యము గానిది అయిన, ఇదం వనమ్ = ఈ వనము, కృతకార్యమ్ = కృతకృత్య మైనది.

తా. క్రూరమృగములతో నిండి, ప్రవేశింప శక్యము గాని ఈ వనము

కూడ ఎంతో పుణ్యము చేసుకొన్నది. ఎందుచేత ననగా మహాతేజశ్శాలి, శస్త్ర ధారులలో శ్రేష్ఠుడు అయిన రాముడు, దీనిలో నివసించుచున్నాడు. 13

మూ. ఏవముక్త్వా మహాతేజా భరతః పురుషర్షభః,
పద్భ్యామేవ మహాబాహుః ప్రవివేశ మహద్వనమ్. 14

ప్ర. అ. మహాతేజాః = గొప్ప తేజస్సు గలవాడు, పురుషర్షభః = పురుష శ్రేష్ఠుడు, మహాబాహుః = గొప్ప బాహువులు కలవాడు అయిన, భరతః = భరతుడు, ఏవమ్ = ఇట్లు, ఉక్త్వా = పలికి, మహత్ = గొప్పదైన, వనమ్ = వనమును, పద్భ్యామేవ = పాదములతోనే, ప్రవివేశ = ప్రవేశించెను.

తా. మహాతేజశ్శాలి, మహాబాహువు, పురుషశ్రేష్ఠుడు అయిన భరతుడు ఈ విధముగా పలుకుచు, కాలినడకనే ఆ మహావనములోనికి ప్రవేశించెను. 14

మూ. స తాని ద్రుమజాలాని జాతాని గిరిసానుషు,
పుష్పితాగ్రాణి మధ్యేన జగామ వదతాం వరః. 15

ప్ర. అ. వదతామ్ = మాటలాడువారిలో, వరః = శ్రేష్ఠు డైన, సః = ఆ భరతుడు, గిరిసానుషు = పర్వతముల చరియలపై, జాతాని = పుట్టిన, పుష్పితాగ్రాణి = పుష్పించిన అగ్రభాగములు గల, తాని = ఆ, ద్రుమజాలాని = వృక్షముల సముదాయములను, మధ్యే = మధ్యచేత, జగామ = వెళ్లెను.

తా. మాటలలో మంచి నేర్పు గల ఆ భరతుడు, పర్వతము చరియల మీద పెరిగిన, పుష్పించిన అగ్రభాగములు గల వృక్షముల సముదాయముల నడుమ నడచుచు వెళ్ళెను. 15

మూ. స గిరేశ్చిత్రకూటస్య సాలమాసాద్య పుష్పితమ్,
రామాశ్రమగతస్యాగ్నేర్దదర్శ ధ్వజముచ్ఛ్రితమ్. 16

ప్ర. అ. సః = అతడు, చిత్రకూటస్య గిరేః = చిత్రకూటపర్వతము యొక్క, పుష్పితమ్ = పుష్పించిన, సాలమ్ = సాలవృక్షమును, ఆసాద్య = సమీపించి, రామాశ్రమగతస్య = రాముని ఆశ్రమములో నున్న, అగ్నేః = అగ్ని

యొక్క, ఉచ్ఛ్రితం = ఉన్నతమైన, ధ్వజం = ధ్వజ మైన ధూమమును, దదర్శ = చూచెను.

తా. అతడు చిత్రకూటపర్వతము పై ఉన్న పుష్పించిన ఒక సాలవృక్షమును సమీపించి, రాముని ఆశ్రమమునుండి పైకి ఎగురుచున్న పొగను చూచెను. 16

మూ. తం దృష్ట్వా భరతః శ్రీమాన్ ముమోద సహ బాన్ధవః,
అత్ర రామ ఇతి జ్ఞాత్వా గతః పారమివామ్భసః. 17

ప్ర. అ. శ్రీమాన్ = శ్రీమంతుడైన, సహబాన్ధవః = బంధువులతో కూడిన, భరతః = భరతుడు, తమ్ = ఆ ధూమమును, దృష్ట్వా = చూచి, రామః = రాముడు, అత్ర = ఇక్కడ ఉన్నాడు, ఇతి = అని, జ్ఞాత్వా = తెలుసుకొని, అమ్భసః = ఉదకముయొక్క, పారమ్ = అవతలి ఒడ్డును, గతః ఇవ = పొందిన వాడు వలె, ముమోద = సంతోషించెను.

తా. బంధుసమేతు డైన శ్రీమంతు డైన ఆ భరతుడు, ఆ ధూమమును చూడగానే రాముడు ఇక్కడనే ఉన్నా డని తెలుసుకొని, నది అవతలి ఒడ్డున చేరిన ఈతగాడు వలె చాలా సంతోషించెను. 17

మూ. స చిత్రకూటే తు గిరౌ నిశామ్య,
రామాశ్రమం పుణ్యజనోపపన్నమ్
గుహేన సార్ధం త్వరితో జగామ
పునర్నివేశ్యైవ చమూం మహాత్మా. 18

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
అష్టనవతితమః సర్గః.

ప్ర. అ. మహాత్మా = మహాత్ముడైన, సః = ఆ భరతుడు, చిత్రకూటే గిరౌ = చిత్రకూటపర్వతమునందు, పుణ్యజనోపపన్నమ్ = పుణ్యాత్ములతో కూడిన, రామాశ్రమమ్ = రామాశ్రమమును, నిశామ్య = చూచి, చమూమ్ =

నేనను, నివేశ్యైవ = దూరముగానేఉంచి, పునః = మరల, గుహేన సార్ధమ్ = గుహునితో కూడ, త్వరితః = తొందరపడుచున్నవాడై, జగామ = వెళ్ళెను.

తా. మహాత్ముడైన ఆ భరతుడు, ఆ చిత్రకూటపర్వతముపై పుణ్యాత్ముడలతో నిండిన రాముని ఆశ్రమమును చూచి, నేనను దూరముగనే ఉండమని నియమించి, గుహునితో కూడ మరల తొందరగా నడచుచు వెళ్ళెను. 18

"బాలానందిని" ఆను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో తొంబదిఎనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకోనశతతమః సర్గః

[భరతుడు శత్రుఘ్నాదులతో రామాశ్రమమునకు పోవుట. ఆయన పర్ణశాలను చూచుట. విలపించుచు రాముని పాదములపై పడుట. రాముడు వారిని కలిసికొని గాఢాలింగన మొనర్చుట.]

మూ. నివిష్టాయాం తు సేనాయాముత్సుకో భరతస్తదా,
జగామ భ్రాతరం ద్రష్టుం శత్రుఘ్నమనుదర్శయన్. 1

ప్ర. అ. తదా = అప్పుడు, సేనాయామ్ = సేన, నివిష్టాయామ్ = విడిసి యుండగా, భరతః = భరతుడు, ఉత్సుకః = వేడుక కలవాడై, శత్రుఘ్నమ్ = శత్రుఘ్నుని, అనుదర్శయన్ = చూపుచు, భ్రాతరమ్ = సోదరుని, ద్రష్టుమ్ = చూచుటకు, జగామ = వెళ్లెను.

తా. సేనను అట్లు నిలిపి, భరతుడు సోదరుని చూడవలె ననుఆత్రముతో శత్రుఘ్నునకు ఆ యా చిహ్నములను చూపుచు శీఘ్రముగా వెళ్ళెను. 1

మూ. ఋషిం వసిష్ఠం సందిశ్య మాతౄర్మే శీఘ్రమానయ,
ఇతి త్వరితమగ్రే స జగామ గురువత్సలః. 2

ప్ర. అ. గురువత్సలః = పెద్దల యందు అధికప్రేమ గల, సః = అతడు, మే = నాయొక్క, మాతౄః = తల్లులను, శీఘ్రమ్ = శీఘ్రముగా, ఆనయ = తీసుకొనిరమ్ము, ఇతి = అని, ఋషిమ్ = ఋషి యైన, వసిష్ఠమ్ = వసిష్ఠుని, సందిశ్య = ఆదేశించి, త్వరితమ్ = శీఘ్రముగా, అగ్రే = ముందర, జగామ = వెళ్లెను.

తా. పెద్దలయందు అధికప్రేమ గల ఆ భరతుడు, నా తల్లులను శీఘ్రముగా తీసుకొని రమ్ము అని వసిష్ఠమహర్షిని ఆదేశించి, తాను ముందుగా తొందరగా వెళ్ళెను. 2

మూ. సుమన్త్రస్త్వపి శత్రుఘ్నమదూరాదన్వపద్యత,
రామదర్శనజస్తర్షో భరతస్యేవ తస్య చ. 3

ప్ర. అ. సుమన్త్రస్త్వపి=సుమంత్రుడు కూడ, శత్రుఘ్నమ్=శత్రుఘ్నుని, అదూరాత్=సమీపముగా, అన్వపద్యత = వెంబడించెను. రామదర్శనజః = రాముని దర్శనమునందు కలిగిన, తర్షః = అభిలాష, తస్య చ=అతనికి కూడ, భరతస్యేవ=భరతునికి వలెనే ఉండెను.

తా. సుమంత్రుడు శత్రుఘ్నుని వెనువెంటనే వెళ్ళెను. రాముని చూడవలె ననుు అభిలాష భరతునకు ఎంత ఉండెనో ఆతనికికూడ అంత ఉండెను. 3

మూ. గచ్ఛన్నేవాథ భరతస్తాపసాలయసంస్థితామ్,
భ్రాతుః పర్ణకుటీం శ్రీమానుటజం చ దదర్శ హ. 4

ప్ర. అ. అథ = అటుపిమ్మట, శ్రీమాన్ = శ్రీమంతు డైన, భరతః = భరతుడు, గచ్ఛన్నేవ=నడచుచునే, తాపసాలయసంస్థితామ్ = తపోవనమునం దున్న, భ్రాతుః = సోదరునియొక్క, పర్ణకుటీమ్ = ఆకులచే కప్పబడిన గృహ మును, ఉటజం చ=దాని పక్కనే ఉన్న చిన్న వర్ణశాలను, దదర్శ హ =చూచెను.

తా. పిమ్మట శ్రీమంతు డైన ఆ భరతుడు నడచి వెళ్లుచుండగనే ఆతనికి తాపసాశ్రమములో సోదరుని ఒక పెద్ద పర్ణశాల, ఒక చిన్న వర్ణశాల కనబడెను.

మూ. శాలాయాస్త్వగ్రతస్తస్యా దదర్శ భరతస్తదా,
కాష్ఠాని చావభగ్నాని పుష్పాణ్యపచితాని చ. 5

ప్ర. అ. తదా = ఆపుడు, భరతః=భరతుడు, తస్యాః శాలాయాః = ఆ పర్ణశాలయొక్క, అగ్రతః=ఎదుట, అవభగ్నాని=విరువబడిన, కాష్ఠాని = కట్టె లను, అపచితాని=కోయబడిన, పుష్పాణి చ=పుష్పములను, దదర్శ=చూచెను.

తా. ఆ పర్ణశాల ముందు విరిచి పడవేసిన కట్టెలు, కోసిన పుష్పములు కూడ భరతునకు కనబడెను. 5

మూ. స లక్ష్మణస్య రామస్య దదర్శాశ్రమమీయుషః,
కృతం వృక్షేష్వభిజ్ఞానం కుశచీరైః క్వచిత్ క్వచిత్. 6

ప్ర. అ. సః=అతడు. ఆశ్రమమ్=ఆశ్రమమును, ఈయుషః=పొందిన, లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క, రామస్య=రామునియొక్క, క్వచిత్ క్వచిత్=కొన్ని చోట్ల, వృక్షేషు=వృక్షములయందు, కుశచీరైః=దర్భలచేతను, నార చీరలచేతను, కృతమ్=చేయబడిన, అభిజ్ఞానమ్=ఆనవాలును, దదర్శ=చూచెను.

తా. ఆశ్రమములో నున్న రామలక్ష్మణులు పర్ణశాలమార్గము తెలియుటకై అక్కడక్కడ, చెట్లపై గుర్తుగా కట్టుకొనిన దర్భలను, నారచీరలను కూడ భరతుడు చూచెను. 6

మూ. స దదర్శ వనే తస్మిన్ మహతః సంచయాన్ కృతాన్,
మృగాణాం మహిషాణాం చ కరీషైః శీతకారణాత్. 7

ప్ర. అ. సః=ఆ భరతుడు, తస్మిన్ వనే=ఆ వనమునందు, శీతకారణాత్=చలినిమిత్తము, మృగాణామ్=లేళ్ళయొక్క, మహిషాణాం చ=దున్న పోతులయొక్క, కరీషైః=పిడకలచే, కృతాన్=చేయబడిన, మహతః=పెద్దవైన, సంచయాన్=ప్రోగులను, దదర్శ=చూచెను.

తా. చలికాలములో ఉపయోగించుకొనుటకై ఆ వనములో వారు, లేళ్ళ పేడతోను మహిషముల పేడతోను చేసుకొనిన పిడకల ప్రోగులను కూడ ఆతడు చూచెను. 7

మూ. గచ్ఛన్నేవ మహాబాహుర్ద్యుతిమాన్ భరత స్తదా,
శత్రుఘ్నం చాబ్రవీద్ధృష్టస్తానమాత్యాంశ్చ సర్వశః. 8

ప్ర. అ. మహాబాహుః = గొప్ప బాహువులు కలవాడు, ద్యుతిమాన్ = కాంతి కలవాడు అయిన, భరతః=భరతుడు, తదా=అపుడు, గచ్ఛన్నేవ=వెళ్లుచునే, హృష్టః=సంతోషించినవాడై, శత్రుఘ్నం చ=శత్రుఘ్నుని గూర్చి, సర్వశః=తన నలువైపుల ఉన్న, తాన్=ఆ, అమాత్యాంశ్చ=మంత్రులను గూర్చి, అబ్రవీత్=పలికెను.

తా. మహాబాహువు, కాంతిమంతుడు ఆయిన ఆ భరతుడు అవి అన్నియు చూచి, సంతోషించి నడచి వెళ్లుచునే, శత్రుఘ్నునితోను, తన చుట్టూ ఉన్న మంత్రులతోను ఇట్లు పలికెను. 8

మూ. మన్యే ప్రాప్తాः స్మ తం దేశం భరద్వాజో యమబ్రవీత్,
నాతిదూరే హి మన్యేఽహం నదీం మన్దాకినీమితः. 9

ప్ర. అ. యమ్=దేనిని గూర్చి, భరద్వాజः=భరద్వాజుడు, అబ్రవీత్=చెప్పెనో, తం దేశమ్=ఆ ప్రదేశమును, ప్రాప్తాः స్మ=చేరినాము అని, మన్యే=తలచుచున్నాను. మన్దాకినీం నదీమ్=మందాకినీ నదిని, ఇతः=ఇక్కడినుండి, నాతిదూరే=సమీపముగా నున్నదానినిగా, అహమ్ = నేను, మన్యే=తలచుచున్నాను.

తా. భరద్వాజుడు చెప్పిన ప్రదేశమునకు వచ్చినాము. మన్దాకినీనది ఇక్కడికి దగ్గరగనే ఉన్న దని తలచెదను. 9

మూ. ఉచ్చైర్బద్ధాని చీరాణి లక్ష్మణేన భవేదయమ్,
అభిజ్ఞానకృతः పన్థా అకాలే గన్తుమిచ్ఛతా. 10

ప్ర. అ. చీరాణి=నారచీరలు, ఉచ్చైः=ఎత్తుగా, బద్ధాని=కట్టబడినవి. అయమ్=ఇది, అకాలే=సమయము కాని సమయమునందు, గన్తుమ్=బయటకు వెళ్లుటకు, ఇచ్ఛతా=కోరుచున్న, లక్ష్మణేన=లక్ష్మణునిచేత, అభిజ్ఞానకృతः=చేయబడిన గుర్తులు గల, పన్థాः=మార్గము, భవేత్=కావచ్చును.

తా. ఇక్కడ నారచీరలు ఎత్తైన ప్రదేశములలో కట్టబడి ఉన్నవి. అకాల మునందు ఆశ్రమమునుండి బయటకు వెళ్ళి తిరిగి వచ్చునపుడు గుర్తుగా ఉండుటకు లక్ష్మణుడు ఈ మార్గమును ఇట్లుచేసి యుండును. 10

మూ. ఇదం చోదాత్తదన్తానాం కుఞ్జరాణాం తరస్వినామ్,
శైలపార్శ్వే పరిక్రాన్తమన్యోన్యమభిగర్జతామ్. 11

ప్ర. అ. శైలపార్శ్వే=శైలముయొక్క పార్శ్వమునందు, ఇదమ్=ఇది, ఉదాత్తదన్తానామ్=పెద్ద దంతములు కలవీ, తరస్వినామ్=బలముగలవి, అన్యోన్యమ్=పరస్పరము, అభిగర్జతామ్ = గర్జించుచున్నవీ అయిన, కుఞ్జరాణామ్=ఏనుగులయొక్క, పరిక్రాన్తమ్=సంచారస్థానము.

తా. పెద్దపెద్ద దంతములు కలవీ, గొప్ప బలము కలవీ అయిన ఏనుగులు ఒకదానినిచూచి ఒకటి గర్జించుచు ఇక్కడ శైలము ప్రక్కన సంచరించుచున్నవి.

మూ. యమేవాధాతుమిచ్ఛన్తి తాపసాః సతతం వనే,
తస్యాసౌ దృశ్యతే ధూమః సంకులః కృష్ణవర్త్మనః. 12

ప్ర. అ. వనే=వనమునందు, తాపసాః=మునులు, సతతమ్=ఎల్లపుడు, యమేవ = దేనిని, ఆధాతుమ్ = ఉంచుటకు, ఇచ్ఛన్తి = కోరుచుందురో, తస్య= ఆ, కృష్ణవర్త్మనః = అగ్నియొక్క, అసౌ=ఈ, సంకులః=దట్ట మైన, ధూమః = ధూమము, దృశ్యతే = కనబడుచున్నది.

తా. అరణ్యములో నివసించు మునులు ఎల్లపుడు సంరక్షించుకొనుటకై కోరుకొనుచుండు అగ్నినుండి బయల్వెడలిన దట్ట మైన ధూమము. ఇదిగో, ఇక్కడ కనబడుచున్నది. 12

మూ. అత్రాహం పురుషవ్యాఘ్రం గురుసత్కారకారిణమ్.
ఆర్యం ద్రక్ష్యామి సంహృష్టో మహర్షిమివ రాఘవమ్. 13

ప్ర. అ. అహమ్ = నేను, పురుషవ్యాఘ్రమ్=పురుషులలో శ్రేష్ఠుడు, గురు సత్కారకారిణమ్ = పెద్దలకు గౌరవము చేయువాడూ, ఆర్యమ్ = పూజ్యుడు, మహర్షిమివ = మహర్షివంటివాడూ అయిన, రాఘవమ్ = రాముని, సంహృష్టః= సంతోషించుచున్న వాడనై, అత్ర = ఇక్కడ, ద్రక్ష్యామి = చూడగలను.

తా. పురుషశ్రేష్ఠుడు, గురువులను సత్కరించువాడు, పూజ్యుడు, మహర్షి సదృశుడు అయిన రాముని నేను ఇక్కడ సంతోషపూర్వకముగా చూడగలను.

మూ. అథ గత్వా ముహూర్తం తు చిత్రకూటం స రాఘవః,
మన్దాకినీమనుప్రాప్తస్తం జనం చేదమబ్రవీత్. 14

ప్ర. అ. అథ = అటుపిమ్మట, సః రాఘవః=ఆ భరతుడు, చిత్రకూటమ్ = చిత్రకూట పర్వతమును గూర్చి, ముహూర్తమ్=కొంచెముకాలము మాత్రము. గత్వా = వెళ్ళి, మన్దాకినీమ్ = మందాకినీనదిని, అనుప్రాప్తః = చేరినవాడై, తం జనమ్ = ఆ జనమును గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. ఆ భరతుడు చిత్రకూటపర్వతము వైపు కొంచెము నేపు మాత్రమే నడచి, మందాకినీనదిని చేరి అమాత్యాదులతో ఇట్లు పలికెను. 14

మూ. జగత్యాం పురుషవ్యాఘ్ర ఆస్తే వీరాసనే రతః,
జనేన్ద్రో నిర్జనం ప్రాప్య ధిఙ్మే జన్మ సజీవితమ్. 15

ప్ర. అ. జనేన్ద్రః=జనులకు ప్రభువు, పురుషవ్యాఘ్రః=పురుషశ్రేష్ఠుడు అయిన రాముడు, నిర్జనమ్ = జనులు లేని ప్రదేశమును, ప్రాప్య = పొంది, వీరాసనే=వీరాసనమునందు, (కుడి మోకాలుపై ఎడమ పాదమును, ఎడమ తొడ క్రింద కుడిపాదమును ఉంచి కూర్చున్న ఆసనము వీరాసనము) రతః=ఆసక్తి కలవాడై, జగత్యామ్ = నేలపై, ఆస్తే = కూర్చున్నాడు. మే=నాయొక్క, సజీవితమ్ = జీవితముతో కూడిన, జన్మ = జన్మను గూర్చి, ధిక్ = నింద అగుగాక!

తా. జనులకు ప్రభువు పురుషశ్రేష్ఠుడు అయిన రాముడు, ఈ నిర్జనవనములో వీరాసనము వేసుకొని నేలపై కూర్చుని యున్నాడు. ఛీ నా జన్మము జీవితము ఎందుకు? 15

మూ. మత్కృతే వ్యసనం ప్రాప్తో లోకనాథో మహాద్యుతిః,
సర్వాన్ కామాన్ పరిత్యజ్య వనే వసతి రాఘవః. 16

ప్ర. అ. లోకనాథః=లోకమునకు ప్రభువు, మహాద్యుతిః=గొప్ప కాంతి కలవాడు అయిన, రాఘవః=రాముడు, మత్కృతే=నాకొరకై, వ్యసనమ్=వ్యసనమును, ప్రాప్తః=పొందినవాడై, సర్వాన్=సమస్తమైన, కామాన్ = భోగములను, పరిత్యజ్య=విడచి, వనే=వనమునందు, వసతి=నివసించుచున్నాడుకదా.

తా. లోకమునకు అధిపతి, మహాకాంతిశాలి యైన రాముడు నా మూలమున కష్టములకు లోనై భోగము లన్నియు విడిచి, అరణ్యములో నివసించుచున్నాడు.

మూ. ఇతి లోకసమాక్రుష్టః పాదేష్వద్య ప్రసాదయన్,
రామస్య నిపతిష్యామి సీతాయా లక్ష్మణస్య చ. 17

ప్ర. అ. ఇతి=ఇట్లు, లోకసమాక్రుష్టః=లోకముచే నిందింపబడిన నేను, అద్య = నేడు, ప్రసాదయన్ = అనుగ్రహింపచేసికొనుచు, రామస్య = రాముని యొక్క, సీతాయాః=సీత యొక్క, లక్ష్మణస్య చ=లక్ష్మణుని యొక్క, పాదేషు = పాదములపై, నిపతిష్యామి = పడెదను.

తా. ఈ విధముగా లోకులచే నిందింపబడుచున్న నేను ఈ నాడు, సీతా రామలక్ష్మణుల పాదములపై పడి వారిని అనుగ్రహింపచేసుకొనెదను. 17

మూ. ఏవం సంవిలపం స్తస్మిన్ వనే దశరథాత్మజః,
దదర్శ మహతీం పుణ్యాం పర్ణశాలాం మనోరమామ్. 18

సాలతాలాశ్వకర్ణానాం పర్ణైర్బహుభిరానతామ్,
విశాలాం మృదుభి స్తీర్ణాం కుశైర్వేదిమివాధ్వరే. 19

శక్రాయుధనికాశైశ్చ కార్ముకైర్భారసాధనైః,
రుక్మపృష్ఠైర్మహాసారైః శోభితాం శత్రుబాధకైః. 20

అర్కరశ్మిప్రతీకాశైర్లోహైస్తూణీగతైః శరైః,
శోభితాం దీప్తవదనైః సర్పైర్భోగవతీమివ. 21

మహారజతవాసోభ్యామసిభ్యాం చ విరాజితామ్,
రుక్మబిందువిచిత్రాభ్యాం చర్మభ్యాం చాపి శోభితామ్. 22

గోధాఙ్గులిత్రైరాసక్తైశ్చితైః కాఞ్చనభూషితైః,
హరిసంఘైరనాధృష్యాం మృగైః సింహగుహామివ. 23

ప్ర. ఆ. ఏవమ్ = ఈ విధముగా, సంవిలపన్ = విలపించుచున్న, దశరథాత్మజః = భరతుడు, తస్మిన్ వనే = ఆ వనమందు, మహతీమ్ = గొప్పది, పుణ్యామ్ = పవిత్ర మైనది, మనోరమామ్ = సుందర మైనది, సాలతాలాశ్వకర్ణానామ్ = మద్దిచెట్లయొక్క, తాటిచెట్లయొక్క, ఇనుమద్దిచెట్లయొక్క, బహుభిః = అనేక మైన, మృదుభిః = మెత్త నైన, పర్ణైః = పర్ణములచే, ఆవృతామ్ = కప్పబడినది, అధ్వరే = యజ్ఞమునందు, కుశైః = కుశలచేత, తీర్ణామ్ = కప్పబడిన, విశాలామ్ = విశాలమైన, వేదిమివ = వేదివలె నున్నది, శక్రాయుధనికాశైః = వజ్రాయుధముతో సమాన మైన, భారసాధనైః = కార్యభారమును సాధించు, రుక్మపృష్ఠైః = బంగారపు వెనుక భాగములు కలవీ, మహాసారైః = గొప్ప సారము కలవీ, శత్రుబాధకైః = శత్రువులను బాధించునవీ అయిన, కార్ముకైః = ధనస్సులతో, శోభితామ్ = ప్రకాశింపచేయబడినదీ, సర్పైః = సర్పములచే, భోగవతీమ్

ఇవ=భోగవతివలె, అర్కరశ్మిప్రతీకాశైః = సూర్యకిరణములతో సమాన మైన, ఘోరైః = భయంకర మైన, దీప్తవదనైః = ప్రకాశించుచున్న ముఖములు గల, తూణీగతైః = అంబులపొదిలో నున్న, శరైః = బాణములచే, శోభితామ్ = ప్రకాశింపచేయబడినది, మహారజతవాసోభ్యామ్ = బంగారు ఒరలు గల, అసిభ్యామ్ = రెండు ఖడ్గములచేత, విరాజితామ్ = ప్రకాశింపచేయబడినది, రుక్మబిందువిచిత్రాభ్యామ్ = బంగారు చుక్కలచే విచిత్రము లైన, చర్మభ్యామ్ = డాలులచేత, శోభితామ్ = ప్రకాశింపచేయబడినది, కాఞ్చనభూషితైః = బంగారముచే అలంకరింపబడిన, చిత్రైః = వివిధవర్ణములు గల, ఆసక్తైః = వ్రేలాడదీయబడిన, గోధాఙ్గుళిత్రైః = (వ్రేళ్ళకు దెబ్బతగులకుండుటకై తొడుగుకొను ఉడుముచర్మముతో నిర్మించిన) అంగుళీకవచములతో ప్రకాశించుచున్నది, మృగైః = లేళ్ళచేత, సింహగుహా మివ = సింహముయొక్క గుహ వలె, అరిసంఘైః = శత్రుసముదాయములచేత, అనాధృష్యామ్ = ఎదిరింపశక్యముకానిది అయిన, పర్ణశాలామ్ = పర్ణశాలను, తస్మిన్ వనే = ఆ వనమునందు, దదర్శ = చూచెను.

తా. భరతుడు ఈ విధముగా విలపించుచు, ఆ వనములో, పవిత్రము, సుందరము అయిన, చక్కని పర్ణశాలను చూచెను. యజ్ఞములో వేదిక మెత్తని కుశలచే కప్పబడి నట్లు విశాల మైన ఆ పర్ణశాల, సాల-తాళ-అశ్వకర్ణవృక్షముల ఆనేకపర్ణములచే, కప్పబడి యుండెను. మహాకార్యమును సాధించునవి, బంగారము పూసిన వెనుక భాగములు కలవీ, గొప్ప సారము కలవీ, శత్రువులను బాధించునవీ, వజ్రాయుధముతో సమానములూ అయిన ధనస్సులు ఆ పర్ణశాలలో ఉండెను. ప్రకాశించుచున్న అగ్రభాగములు గలవీ, సూర్యకిరణములతో సమానములూ, భయంకరములూ అయిన అంబులపొదులలో నున్న బాణములతో ఆ పర్ణశాల సర్పములతో భోగవతివలె ప్రకాశించుచుండెను. (భోగవతి పాతాళములోని నగరము). బంగారపు ఒరలలో ఉన్న రెండు ఖడ్గములు, బంగారపు చుక్కలతో చిత్రవర్ణము లైన రెండు డాలులూ, బంగారముచే అలంకరింపబడినవీ, గోడలకు వ్రేలాడతీయబడినవీ, చిత్రవర్ణములూ అయిన అంగుళీకవచములూ, ఆ పర్ణశాలను ప్రకాశింపచేయుచుండెను. అది మృగములచే ఎదిరింప శక్యము గాని సింహనివాస గుహ వలె శత్రుసంఘములచే ఎదిరింప శక్యముగానిదై, ఉండెను. 18-23

మూ. ప్రాగుదక్ప్రవణాం వేదీం విశాలాం దీప్తపావకామ్,
దదర్శ భరతస్తత్ర పుణ్యాం రామనివేశనే. 24

ప్ర. అ. భరతః = భరతుడు, తత్ర = అక్కడ, రామనివేశనే = రాముగృహమునందు, పాగుదక్ప్రవణామ్ = ఈశాన్యముదిక్కు వల్లముగానున్నది, విశాలామ్ = విశాల మైనది, దీప్తపావకామ్ = మండుచున్న అగ్ని కలది, పుణ్యామ్ = పవిత్ర మైనది అయిన, వేదిమ్ = వేదిని, దదర్శ = చూచెను.

తా. భరతుడు ఆ రాముని గృహమునందు ఈశాన్యమువైపున పల్లముగానున్నదీ, విశాల మైనదీ మండుచున్న అగ్ని కలదీ పవిత్రమూ అయిన వేదిని చూచెను. 24

మూ. నిరీక్ష్య స ముహూర్తం తు దదర్శ భరతో గురుమ్,
ఉటజే రామమాసీనం జటామణ్డలధారిణమ్. 25

ప్ర. అ. సః భరతః = ఆభరతుడు, ముహూర్తమ్ = క్షణకాలముపాటు, నిరీక్ష్య = పరిశీలించి, ఉటజే = పర్ణశాలయందు, ఆసీనమ్ = కూర్చున్న, జటామండలధారిణమ్ = జటామండములను ధరించిన, గురుమ్ = అన్న యైన, రామమ్ = రాముని, దదర్శ = చూచెను.

తా. భరతుడు క్షణకాలము పరిశీలించి ఆ పర్ణశాలలో జటామండలధారియై కూర్చొని ఉన్న అన్నగా రైన రాముని చూచెను. 25

మూ. తం తు కృష్ణాజినధరం చీరవల్కలవాససమ్,
దదర్శ రామమాసీన మభితః పావకోపమమ్. 26

సింహస్కంధం మహాబాహుం పుణ్డరీకనిభేక్షణమ్,
పృథివ్యాః సాగరాన్తాయాః భర్తారం ధర్మచారిణమ్. 27

ఉపవిష్టం మహాబాహుం బ్రహ్మాణమివ శాశ్వతమ్,
స్థణ్డిలే దర్భసంస్తీర్ణే సీతయా లక్ష్మణేన చ. 28

ప్ర. అ. కృష్ణాజినధరమ్ = కృష్ణాజినమును ధరించినవాడు, చీరవల్కలవాససమ్ = నారచీరలు వస్త్రములుగా కలవాడు, అభితః = చుట్టునూ, పావకోపమమ్ = అగ్నితో సమానుడు, ఆసీనమ్ = కూర్చున్నవాడు, సింహస్కంధమ్ = సింహము వంటి మూపు కలవాడు, మహాబాహుమ్ = గొప్ప బాహువులు కలవాడు, పుణ్డరీకనిభేక్షణమ్ = పద్మములతో సమాన మైన నేత్రములు కలవాడు, సాగరా

న్తాయాఃసాగరము కొనలయందు గల, పృథివ్యాఃభూమికి, భర్తారమ్ = ప్రభువు, ధర్మచారిణమ్=ధర్మమును ఆచరించువాడు అయిన, తం రామమ్ = ఆ రాముని, దదర్శ=చూచెను. మహాబాహుమ్ = గొప్ప బాహువులు కలవాడు, శాశ్వతమ్=నిత్యు డైన, బ్రహ్మణమివ=బ్రహ్మదేవుని వలె ఉన్నవాడు, సీతయా =సీతతోను, లక్ష్మణేన చ = లక్ష్మణునితోను, దర్భసంస్తీర్ణే = దర్భలచే పరువ బడిన, స్థణ్డిలే = నేలపై, ఉపవిష్టమ్ = కూర్చున్నవాడు అయిన, ఆ రాముని చూచెను.

తా. ఆ రాముడు కృష్ణాజినమును, నారచీరలను ధరించెను. ఆతని చుట్టును అగ్నికాంతివంటి కాంతి వ్యాపించి యుండెను. సింహము వంటి మూపు రముతో దీర్ఘ మైన బాహువులతో పద్మముల వంటి నేత్రములతో ఒప్పుచు, సముద్రపర్యంత మైన భూమికి అధిపతి యైన ఆ రాముడు ధర్మము నాచరించుచు స్థిరు డైన బ్రహ్మదేవుని వలె, సీతాలక్ష్మణులు పార్శ్వముల నుండి సేవింపగా, దర్భలు పరచిన నేలపై వీరాసనము బంధించి కూర్చొనియుండెను. భరతుడు అటి రాముని చూచెను. 26.28

ల

మూ. తం దృష్ట్వా భరతః శ్రీమాన్ దుఃఖశోకపరిప్లుతః,
అభ్యధావత ధర్మాత్మా భరతః కైకేయీసుతః. 29

ప్ర. అ. శ్రీమాన్ = శ్రీమంతు డైన, భరతఃభరతుడు, తమ్ = ఆ రాముని, దృష్ట్వా=చూచి, దుఃఖశోకపరిప్లుతఃదుఃఖముచేతను, శోకముచేతను, వ్యాపింపబడినవాడు ఆయెను. ధర్మాత్మా = ధర్మాత్ముడు, కైకయీసుతః = కైకేయికుమారుడు అయిన, భరతఃభరతుడు, అభ్యధావత=రాముని ఎదుటకు పరుగెత్తి వెళ్ళెను.

తా. శ్రీమంతుడు, ధర్మాత్ముడు, కైకయీతనయుడు అయిన ఆ భరతుడు, రాముని చూచి దుఃఖముతోను, మనస్తాపముతోను, నిండినవాడై ఆతని వైపు పరుగెత్తెను. 29

మూ. దృష్ట్వైవ విలపార్తో బాష్పసందిగ్ధయా గిరా,
అశక్నువన్ ధారయితుం ధైర్యాద్వచనమబ్రవీత్. 30

ప్ర. అ. దృష్ట్వైవ = చూడగానే, ఆర్తః=పీడితుడై, బాష్పసందిగ్ధయా= కన్నీటిచే అస్పష్టముగా నున్న, గిరా = వాక్కుతో, విలలాప = విలపించెను. ధైర్యాత్=ధైర్యమువలన, ధారయితుమ్ = అణచుకొనుటకు, అశక్నువన్ = అసమర్థుడై, వచనమ్=వాక్యమును, ఆబ్రవీత్=పలికెను.

తా. భరతుడు రాముని చూడగానే దుఃఖపీడితు డై, బాష్పముచే అస్పష్టముగా నున్న వాక్కుతో విలపించెను. దుఃఖమును అణచుకొనుటకు తగిన ధైర్యము లేక ఇట్లు పలికెను. 30

మూ. యః సంసది ప్రకృతిభిర్భవేద్యుక్త ఉపాసితుమ్,
వన్యైర్మృగైరుపాసీనః సోఽయమాస్తే మమాగ్రజః. 31

ప్ర. అ. యః=ఎవ్వడు, సంసది=సభయందు, ప్రకృతిభిః=ఆమాత్యాది ప్రకృతులచేత, ఉపాసితుమ్=దగ్గర కూర్చుండి సేవించుటకు, యుక్తః = తగినవాడు, భవేత్ =అగునో, సః=అట్టి, అయమ్=ఈ, మమ=నాయొక్క, అగ్రజః =అన్నగారు, వన్యైః=వనమునందలి, మృగైః = మృగములచేత, ఉపాసీనః = దగ్గరకూర్చుండి సేవింపబడుచు, ఆస్తే=ఉన్నాడు.

తా. సభలో అమాత్యులు మొదలగు ప్రకృతులు చుట్టును కూర్చుండి సేవింపవలసిన మా అన్నగారు, అరణ్యమృగములు చుట్టును కూర్చుని ఉండగా ఇక్కడ ఉన్నాడు. 31

మూ. వాసోభిర్బహుసాహస్రైర్యో మహాత్మా పురోచితః,
మృగాజినే సోఽయమిహ ప్రవస్తే ధర్మమాచరన్. 32

ప్ర. అ. యః మహాత్మా = ఏ మహాత్ముడు, పురా=పూర్వము, బహుసాహస్రైః=అనేక సహస్రముల, వాసోభిః=వస్త్రములచేత, ఉచితః=అలవాటు పడినాడో, సః అయమ్=అట్టి ఇతడు, ధర్మమ్ = ధర్మమును, ఆచరన్ = ఆచరించుచు, మృగాజినే=రెండు మృగాజినములను, ప్రవస్తే=ధరించి యున్నాడు.

తా. ఏ మహాత్ముడు పూర్వము వేలకొలది వస్త్రములకు అలవాటుపడి ఉండెనో అట్టివాడు ఇపుడు ధర్మాచరణము చేయుచు, రెండు మృగాజినములు ధరించి యున్నాడు. 32

మూ. అధారయద్యో వివిధాశ్చిత్రాః సుమనసస్తదా,
సోఽయం జటాభారమిమం వహతే రాఘవః కథమ్. 33

ప్ర. అ. యఃవీ రాముడు, తదా=అపుడు, వివిధాఃఅనేకవిధము లైన, చిత్రాఃచిత్ర మైన, సుమనసఃపుష్పములను, ఆధారయత్ = ధరించెనో, సఃఅట్టి, అయం రాఘవఃఈ రాముడు, ఇమం జటాభారమ్ = ఈజటా భారమును, కథమ్=ఎట్లు, వహతే=వహించుచున్నాడు?

తా. ఆ కాలమునందు, చిత్రవర్ణము లైన అనేకవిధముల పుష్పములను ధరించిన రాముడు, ఈ నాడు జటాభారమును ఎట్లు ధరించుచున్నాడో! 33

మూ. యస్య యజ్ఞైర్యథాదిష్టైరృక్తో ధర్మస్య సంచయః,
శరీరక్లేశసంభూతం స ధర్మం పరిమార్గతే. 34

ప్ర. అ. యథాదిష్టైఃయథావిహితము లైన, యజ్ఞైఃయజ్ఞములచేత, యస్యఎవనికి, ధర్మస్యధర్మముయొక్క, సంచయఃసంచయము(సంపాదనము) యుక్తఃతగినదో, సఃఅట్టి రాముడు, శరీరక్లేశసంభూతమ్ = శరీరక్లేశమువలన కలిగిన, ధర్మమ్=ధర్మమును, పరిమార్గతే=అన్వేషించుచున్నాడు.

తా. ఏ రాముడు శాస్త్రోక్తము లైన యజ్ఞములను ఆచరించి ధర్మసంపాదనము చేయవలెనో, అట్టి రాముడు, శరీరమును కష్టపెట్టుట ద్వారా కలుగు ధర్మమును ఆచరించుచున్నాడు. 34

మూ. చన్దనేన మహార్హేణ యస్యాఙ్గముపసేవితమ్,
మలేన తస్యాఙ్గమిదం కథమార్యస్య సేవ్యతే. 35

ప్ర. అ. యస్యఎవనియొక్క, అఙ్గమ్ = శరీరము, మహార్హేణ=గొప్ప వెల గల, చన్దనేన = చందనముచేత, ఉపసేవితమ్=సేవింపబడినదో, తస్య = అట్టి, ఆర్యస్య=పూజ్యు డైన అన్నగారియొక్క, ఇదమ్ అఙ్గమ్ = ఈ శరీరము, మలేన = మురికిచేత, కథమ్ = ఎట్లు, సేవ్యతే = సేవించబడుచున్నదో!

తా. అమూల్య మైన చందనము పూసుకొనదగిన మా అన్నగారి శరీరము ఇపుడు మురికి పట్టి ఉన్నది కదా! 35

మూ. మన్నిమిత్తమిదం దుఃఖం ప్రాప్తో రామః సుఖోచితః,
ధిగ్జీవితం నృశంసస్య మమ లోకవిగర్హితమ్. 36

ప్ర. అ. సుఖోచితః = సుఖమునకు అలవాటుపడిన, రామః = రాముడు, మన్నిమిత్తమ్ = నా నిమిత్తమై, ఇదం దుఃఖమ్ = ఈ దుఃఖమును, ప్రాప్తః = పొందినాడు. నృశంసస్య = క్రూరుడ నైన, మమ = నాయొక్క, లోకవిగర్హితమ్ = లోకముచే నిందించబడిన, జీవితమ్ = జీవితమును గూర్చి, ధిక్ = నింద అగుగాక!

తా. సుఖమునకు అలవాటు పడిన రాముడు, నా మూలమున ఈ విధముగా కష్టపడుచున్నాడు. ఛీ! లోకులచే నిందింపబడుచున్న క్రూరుడ నైన నా జీవితము ఎందుకు? 36

మూ. ఇత్యేవం విలపన్ దీనః ప్రస్విన్నముఖపఙ్కజః,
పాదావప్రాప్య రామస్య పపాత భరతో రుదన్. 37

ప్ర. అ. భరతః = భరతుడు, దీనః = దీనుడై, ప్రస్విన్నముఖపఙ్కజః = అధికముగా చెమట పట్టిన ముఖపద్మము కలవాడై, ఇత్యేవమ్ = ఇట్లు, విలపన్ = విలపించుచు, రామస్య = రామునియొక్క, పాదౌ = పాదములను, అప్రాప్య = పొందకుండగానే, రుదన్ = ఏడ్చుచు, పపాత = నేలపై పడెను.

తా. భరతుడు దీనుడై, ముఖపద్మమునుండి చెమటలు కారుచుండగ, ఈ విధముగా విలపించుచు, రాముని పాదములు చేతులకు అందకుండగనే ఏడ్చుచు నేలపై పడెను. 37

మూ దుఃఖాభితప్తో భరతో రాజపుత్రో మహాబలః,
ఉక్త్వార్యేతి సకృద్దీనం పునర్నోవాచ కించన. 38

ప్ర. అ. మహాబలః = గొప్ప బలము కలవాడు, రాజపుత్రః = రాజకుమారుడు అయిన, భరతః = భరతుడు, దుఃఖాభితప్తః = దుఃఖముచే మిక్కిలి తపింప చేయబడినవాడై. ఆర్య ఇతి = పూజ్యుడా అని, సకృత్ = ఒక్కమారు, దీనమ్ = దీనముగా, ఉక్త్వా = పలికి, పునః = మరల, కించన = ఏమియు, నోవాచ = పలకలేదు.

తా. మహాబలశాలి, రాజపుత్రుడు అయిన భరతుడు దుఃఖపీడితు డై, "ఆర్యా!" అని ఒక్కసారి దీనముగా పలికి, పిదప ఏమియు మాటలాడలేక పోయెను. 38

మూ. బాష్పాభిహతకణ్ఠశ్చ ప్రేక్ష్య రామం యశస్వినమ్,
ఆర్యేత్యేవాథ సంక్రుశ్య వ్యాహర్తుం నాశకత్తదా. 39

ప్ర. అ. యశస్వినమ్ = యశశ్శాలి యైన, రామమ్ = రాముని, ప్రేక్ష్య = చూచి, బాష్పాభిహతకణ్ఠశ్చ = బాష్పముచే కొట్టబడిన కంఠముకలవా డై, అథ = పిమ్మట, ఆర్యేత్యేవ = ఓ ఆర్యా! అని మాత్రమే, సంక్రుశ్య = అరచి, తదా = అపుడు, వ్యాహర్తుమ్ = మాటలాడుటకు, నాశకత్ = సమర్థుడు కాలేదు.

తా. యశఃశాలి యైన రాముని చూచి, బాష్పము కంఠమును అడ్డుకొను చుండగా, "ఓ ఆర్యా!" అని మాత్రమే అరచి, ఇంక ఏమియు మాటలాడలేక పోయెను. 39

మూ. శత్రుఘ్నశ్చాపి రామస్య ప్రవవన్దే చరణౌ రుదన్,
తావుభౌ స సమాలిఙ్గ్య రామశ్చాశ్రూణ్యవర్తయత్. 40

ప్ర. అ. శత్రుఘ్నశ్చాపి = శత్రుఘ్నుడు కూడ, రుదన్ = ఏడ్చుచు, రామస్య = రామునియొక్క, చరణౌ = పాదములను, ప్రవవన్దే = నమస్కరించెను. సః రామశ్చ = ఆ రాముడుకూడ, తౌ ఉభౌ = వారిద్దరిని, సమాలిఙ్గ్య = కౌగలించుకొని, అశ్రూణి = కన్నీళ్ళను, అవర్తయత్ = విడిచెను.

తా. శత్రుఘ్నుడు కూడ ఏడ్చుచు, రాముని పాదములకు నమస్కరించెను. రాముడు వారిద్దరిని కౌగలించుకొని కన్నీళ్లు కార్చెను. 40

మూ. తతస్సమన్త్రేణ గుహేన చైవ
సమీయతూ రాజసుతావరణ్యే,
దివాకరశ్చైవ నిశాకరశ్చ
యథామ్బరే శుక్రబృహస్పతిభ్యామ్. 41

ప్ర. అ. తతః = అటుపిమ్మట, అరణ్యే = అరణ్యమునందు, రాజసుతౌ = రాజకుమారు లైన రామలక్ష్మణులు, అమ్బరే = ఆకాశమునందు, దివాకరశ్చైవ

=సూర్యుడు, నిశాకరశ్చ=చంద్రుడు, శుక్రబృహస్పతిభ్యామ్=శుక్రబృహస్పతులతో, యథా=ఎట్లో అట్లే, సుమన్త్రేణ=సుమంత్రునితోను, గుహేన చైవ=గుహునితోను, సమీయతుః=కలిసిరి.

తా. పిమ్మట ఆ రామలక్ష్మణులు అరణ్యములో సూర్యచంద్రులు ఆకాశమునందు శుక్రబృహస్పతులతో కలసి నట్లు సుమంత్రునితోను, గుహునితోను కలిసిరి. 41

మూ. తాన్ పార్థివాన్ వారణయూథపాభాన్
సమాగతాంస్తత్ర మహత్యరణ్యే,
వనౌకసస్తేపి సమీక్ష్య సర్వే
ప్యశ్రూణ్యముఞ్చన్ ప్రవిహాయ హర్షమ్. 42

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకోనశతతమః సర్గః.

ప్ర. అ. తే=ఆ, సర్వే=సమస్తమైన, వనౌకసః=అరణ్యములో నివసించువారు, తత్ర=ఆ, మహతి=గొప్పదైన, అరణ్యే=అరణ్యమునందు, సమాగతాన్=కలిసిన, వారణయూథపాభాన్=శ్రేష్ఠములైన గజముల వంటి కాంతిగల, తాన్ పార్థివాన్=ఆ రాజులను, సమీక్ష్య=చూచి, హర్షమ్=సంతోషమును, ప్రవిహాయ=విడిచి, అశ్రూణి=కన్నీళ్లను, ఆముఞ్చన్=విడిచిరి.

తా. అరణ్యములో నివసించు ఋషులు మొదలగువారందరు, ఆ మహారణ్యములో కలిసిన మహాగజసమానులైన ఆ రాజకుమారులను చూచి, దుఃఖముతో కన్నీళ్లు కార్చిరి. 42

'బాలానందిని'అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో
తొంబదితొమ్మిదవ సర్గ సమాప్తము.

అథ చతుస్త్రింశః సర్గః

[శ్రీరాముడు భరతునకు సకల మర్యాదలు అను వ్యాజముతో రాజ నీతి నుపదేశించుట.]

మూ. జటిలం చీరవసనం ప్రాఞ్జలిం పతితం భువి,
దదర్శ రామో దుర్ధర్శం యుగాన్తే భాస్కరం యథా. 1

ప్ర. అ. రామః=రాముడు, జటిలమ్ = జటలు ధరించినవాడు, చీరవసనమ్=నారచీరలు కట్టుకొన్నవాడు, ప్రాఞ్జలిమ్ = కట్టబడిన దోసిలి కలవాడు. భువి=నేలపై, పతితమ్=పడినవాడు, యుగాన్తే=ప్రళయకాలమునందు, భాస్కరం యథా=సూర్యుడు వలె, దుర్ధర్శమ్=చూచుటకు శక్యము కానివాడు అయిన ఆ భరతుని, దదర్శ=చూచెను.

తా. జటలను ధరించినవాడు, నారచీరలను కట్టుకున్నవాడు, ప్రళయ కాలసూర్యుడు వలె చూడ శక్యము కాకున్నవాడు అయిన భరతుడు అంజలి ఘటించి నేలపై బడియుండగా రాముడు చూచెను. 1

మూ. కథంచిదభివిజ్ఞాయ వివర్ణవదనం కృశమ్,
భ్రాతరం భరతం రామః పరిజగ్రాహ బాహునా. 2

ప్ర. అ. రామః = రాముడు, వివర్ణవదనమ్ = మారిపోయిన రంగు గల ముఖము గలవాడు, కృశమ్=కృశించినవాడు అయిన, భ్రాతరమ్=సోదరు డైన, భరతమ్ = భరతుని, కథంచిత్ = అతికష్టముగా, అభివిజ్ఞాయ = గుర్తించి. బాహునా = బాహువుచేత, పరిజగ్రాహ = పట్టుకొనెను.

తా. ముఖము రంగు మారిపోయి, కృశించి యున్న సోదరుడైన భరతుని రాముడు ఎట్లో గుర్తించి, బాహువును పట్టుకొని లేవదీసెను. 2

మూ. ఆఘ్రాయ రామస్తం మూర్ధ్ని పరిష్వజ్య చ రాఘవః,
అజ్మే భరతమారోప్య పర్యపృచ్ఛత్సమాహితః. 3

ప్ర. ఆ. రాఘవః = రఘువంశమునందు పుట్టిన, రామః = రాముడు, తం భరతమ్ = ఆ భరతుని, మూర్ధ్ని = శిరస్సునందు, ఆఘ్రాయ = వాసనచూసి, పరిష్వజ్య చ = కౌగలించుకొని, అజ్మే = తొడపై, ఆరోప్య = కూర్చుండపెట్టుకొని, సమాహితః = సావధానచిత్తుడై, పర్యపృచ్ఛత్ = అడిగెను.

తా. రాముడు ఆ భరతుని కౌగలించుకొని, అతని శిరస్సు వాసన చూచి, (ముద్దిడుకొని) ఒడిలో కూర్చుండబెట్టుకొని, సావధానచిత్తుడై, ఇట్లు ప్రశ్నించెను.

మూ. క్వ ను తేఽభూత్పితా తాత యదరణ్యం త్వమాగతః,
న హి త్వాం జీవతస్తస్య వనమాగన్తుమర్హసి. 4

ప్ర. అ. తాత! = ఓ తండ్రీ! త్వమ్ = నీవు, అరణ్యమ్ = అరణ్యమును గూర్చి, యత్ ఆగతః = వచ్చితివి కదా! తే పితా = నీ తండ్రి, క్వ ను = ఎక్కడ, అభూత్ = ఉండెను? తస్య = అతడు, జీవతః = జీవించియుండగా, త్వమ్ = నీవు, వనమ్ = వనమును గూర్చి, ఆగన్తుమ్ = వచ్చుటకు, న అర్హసి హి = తగవు కదా!

తా. నాయనా! నీవిపుడు, అరణ్యమునకు వచ్చినావే నీ తండ్రి, దశరథ మహారాజు, ఎక్కడికి వెళ్ళినాడు? ఆయన జీవించియుండగా నీవు అరణ్యమునకు రాజాలవు కదా? 4

మూ. చిరస్య బత పశ్యామి దూరాద్భరతమాగతమ్,
దుష్ప్రతీకమరణ్యేఽస్మిన్ కిం తాత వనమాగతః. 5

ప్ర. ఆ. అస్మిన్ అరణ్యే = ఈ అరణ్యమునందు, దూరాత్ = దూరమునుండి, ఆగతమ్ = వచ్చిన, దుష్ప్రతీకం = కృశించిన శరీరము గల, భరతమ్ = భరతుని, చిరస్య = చాలాకాలమునకు, పశ్యామి = చూచుచున్నాను. బత = సంతోషము. తాత = ఓ తండ్రీ! వనమ్ = వనమును గూర్చి, కిమ్ = ఎందుకు, ఆగతః = వచ్చినావు?

తా. కృశించి, గుర్తు పట్టరాని శరీరముతో, చాల దూరమునుండి వచ్చిన

భరతుని చాలకాలమునకు నేడు చూడగలుగుచున్నాను. సంతోషము. నాయనా : నీవు అరణ్యమునకు ఎందుకు వచ్చినావు? 5

మూ. కచ్చిద్ధారయతే తాత రాజా యత్త్వమిహాగతః,
కచ్చిన్న దీనః సహసా రాజా లోకాన్తరం గతః. 6

ప్ర. అ. తాత ! = నాయనా ! త్వమ్ = నీవు, ఇహ = ఇక్కడికి, యత్ ఆగతః = వచ్చినావే; రాజా = దశరథమహారాజు, కచ్చిద్ధారయతే = జీవించి ఉన్నాడు కదా? రాజా = రాజు, దీనః = దీనుడై, సహసా = వెంటనే, లోకాన్తరమ్ = పరలోకమునుగూర్చి, న గతః కచ్చిత్ = వెళ్లలేదు కదా?

తా. నాయనా ! నీవు ఇక్కడకు వచ్చితివే; దశరథమహారాజు జీవించి ఉన్నాడుకదా? ఆయన దుఃఖాక్రాంతుడై, పరలోకమునకు వెళ్లలేదు కదా? 6

మూ. కచ్చిత్సౌమ్య న తే రాజ్యం భ్రష్టం బాలస్య శాశ్వతమ్,
కచ్చిచ్ఛుశ్రూషసే తాత పితరం సత్యవిక్రమమ్. 7

ప్ర. అ. సౌమ్య = ఓ సౌమ్యుడా, బాలస్య = చిన్నవాడవైన, తే = నీయొక్క, శాశ్వతమ్ = శాశ్వత మైన, రాజ్యమ్ = రాజ్యము, న భ్రష్టం కచ్చిత్ = భ్రష్టము కాలేదు గదా? తాత = నాయనా ! సత్యవిక్రమమ్ = సత్య మైన పరాక్రమము గల, పితరమ్ = తండ్రిని, శుశ్రూషసే కచ్చిత్ = శుశ్రూష చేయుచున్నావా ?

తా. ఓ సౌమ్యుడా! నీవు చిన్నవాడవగుటచే, శాశ్వత మైన రాజ్యమును కోల్పోలేదు కదా? సత్యపరాక్రము డైన తండ్రికి శుశ్రూష చేయుచున్నావు కదా?

మూ. కచ్చిద్దశరథో రాజా కుశలీ సత్యసంగరః,
రాజసూయాశ్వమేధానామాహర్తా ధర్మనిశ్చయః. 8

ప్ర. అ. సత్యసంగరః = సత్య మైన ప్రతిజ్ఞ కలవాడు, రాజసూయాశ్వమేధానామ్ = రాజసూయాశ్వమేధయాగములయొక్క, ఆహర్తా = చేయువాడు, ధర్మనిశ్చయః = ధర్మమునందు నిశ్చయము కలవాడు అయిన, రాజా దశరథః = దశరథమహారాజు, కచ్చిత్ కుశలీ = క్షేమముగా ఉన్నాడు కదా?

తా. సత్యప్రతిజ్ఞావంతుడు, రాజసూయాశ్వమేధయాగములను చేసిన వాడు, ధర్మమునందు స్థిరబుద్ధి కలవాడు అయిన దశరథమహారాజు కుశలముగా ఉన్నాడు కదా? 8

మూ. స కచ్చిద్బ్రాహ్మణో విద్వాన్ ధర్మనిత్యో మహాద్యుతిః,
ఇక్ష్వాకూణాముపాధ్యాయో యథావత్తాత పూజ్యతే. 9

ప్ర. అ, తాత = నాయనా, బ్రాహ్మణః = వేదవేత్త, విద్వాన్ = విద్వాంసుడు, ధర్మనిత్యః = ధర్మమునందు స్థిరుడు, మహాద్యుతిః = గొప్ప కాంతి కలవాడు ఆయిన, సః = ఆ, ఇక్ష్వాకూణామ్ = ఇక్ష్వాకువంశీయుల, ఉపాధ్యాయః = గురువు, యథావత్ = మునుపటివలె, పూజ్యతే కచ్చిత్ = పూజింపబడుచున్నాడా?

తా. నాయనా! వేదవేత్త, విద్వాంసుడు, ధర్మనిరతుడు, మహాకాంతిశాలి యైన, ఆ ఇక్ష్వాకువంశపురోహితుడైన వసిష్ఠుని వెనుకటి వలె పూజించుచున్నాడు కదా!

మూ. సా తాత కచ్చిత్కౌసల్యా సుమిత్రా చ ప్రజావతీ,
సుఖినీ కచ్చిదార్యా చ దేవీ నన్దతి కైకయీ. 10

ప్ర. అ. తాత = నాయనా, సా కౌసల్యా = ఆ కౌసల్య, సుఖినీ కచ్చిత్ = సుఖము కలదికదా? ప్రజావతీ = సత్సంతానము గల, సుమిత్రా చ = సుమిత్ర కూడ, సుఖవంతురాలు కదా? ఆర్యా = పూజ్యురాలు, దేవీ = రాణియైన, కైకయీ = కైకేయి, నన్దతి కచ్చిత్ = సంతోషించుచున్నది కదా?

తా. నాయనా! కౌసల్య, మంచి సంతానము గల సుమిత్ర సుఖముగా ఉన్నారు కదా? పూజ్యురాలూ, రాణీ అయిన కైకేయి సంతోషముగా ఉన్నది కదా? 10

మూ. కచ్చిద్వినయసమ్పన్నః కులపుత్రో బహుశ్రుతః,
అనసూయురనుద్రష్టా స కృతస్తే పురోహితః. 11

ప్ర. అ. వినయసమ్పన్నః = వినయముతో కూడినవాడు, కులపుత్రః = ఉత్తమకులమునకు చెందిన పుత్రుడు, బహుశ్రుతః = అధికమైన శాస్త్రజ్ఞానము కలవాడు, అనసూయుః = అసూయ లేనివాడు, అనుద్రష్టా = విషయములను

చూపించువాడు అయిన, పురోహితః=పురోహితుడు, తే=నీకు, (సుచేత) సత్కృతః కచ్చిత్=సత్కరించబడుచున్నాడు కదా?

తా. వినయసంపన్నుడు, ఉత్తమకులమునందు పుట్టినవాడు, అధిక మైన శాస్త్రజ్ఞానము కలవాడు, అసూయలేనివాడు, కర్తవ్యవిషయములను బోధించు వాడు అయిన పురోహితుని [వశిష్ఠుని కుమారు డైన సుయజ్ఞుని] సత్కరించు చున్నావు కదా! 11

మూ. కచ్చిదగ్నిషు తే యుక్తో విధిజ్ఞో మతిమాన్ఋజుః,
హుతం చ హోష్యమాణం చ కాలే వేదయతే సదా. 12

ప్ర. అ. తే=నీయొక్క, అగ్నిషు=అగ్నులయందు, యుక్తః=శ్రద్ధ కలవాడు, విధిజ్ఞః=శాస్త్రముల నెరింగినవాడు, మతిమాన్=బుద్ధిమంతుడు, ఋజుః=ఋజుస్వభావము కలవాడు అయిన పురోహితుడు, సదా=ఎల్లప్పుడు, హుతం చ=హోమము చేయబడినదానిని, హోష్యమాణం చ=హోమము చేయ బడనున్నదానిని, కాలే=తగినకాలమునందు, వేదయతే కచ్చిత్=తెలియపరచు చున్నాడు కదా?

తా. శాస్త్రవిధి తెలిసినవాడూ, బుద్ధిమంతుడూ, కపటము ఎరుగనివాడూ అయిన పురోహితుడు నీ అగ్నుల విషయమున శ్రద్ధ కలవాడై, ఎప్పుడు ఏ హోమ ములు జరిగెనో, ఎప్పుడు ఏ హోమములు జరుగవలెనో నీకు ఎల్లపుడు చెప్పు చున్నాడు కదా! 12

మూ. కచ్చిద్దేవాన్ పితౄన్ మాతౄర్గురూన్ పితృసమానపి,
వృద్ధాంశ్చ తాత వైద్యాంశ్చ బ్రాహ్మణాంశ్చాభిమన్యసే.

ప్ర. అ. తాత=నాయనా! దేవాన్=దేవతలను, పితౄన్=తండ్రు లను, మాతౄః=తల్లులను, గురూన్=గురువులను, పితృసమానపి=తండ్రితో సమాను లైన బంధువులను, వృద్ధాంశ్చ=వృద్ధులను, వైద్యాంశ్చ=వైద్యులను, బ్రాహ్మణాంశ్చ=బ్రాహ్మణులను, అభిమన్యసే కచ్చిత్=గౌరవించుచున్నావా!

తా. నాయనా! నీవు దేవతలను, తల్లులను, తండ్రులను, గురువులను, తండ్రితో సమాను లైన బంధువులను, వృద్ధులను, వైద్యులను, బ్రాహ్మణులను గౌరవించుచున్నావు కదా! 13

మూ. ఇష్వస్త్రవరసంపన్నమర్థశాస్త్రవిశారదమ్,
సుధన్వానముపాధ్యాయం కచ్చిత్త్వం తాత మన్యసే. 14

ప్ర. అ. తాత = నాయనా! ఇష్వస్త్రవరసంపన్నమ్ = బాణములలోను, అస్త్రములలోను శ్రేష్ఠ మైనవాటితో కూడినవాడు, అర్థశాస్త్రవిశారదమ్ = రాజనీతి శాస్త్రమునందు పండితుడు, ఉపాధ్యాయమ్ = ఉపాధ్యాయుడు అయిన, సుధన్వానమ్ = సుధన్వుని, త్వమ్ = నీవు, మన్యసే కచ్చిత్ = గౌరవించుచున్నావు కదా?

తా. తండ్రీ! శ్రేష్ఠము లైన బాణములు, అస్త్రములు కలవాడు, రాజనీతి శాస్త్రములో నిష్ణాతుడు, ఉపాధ్యాయుడు అయిన సుధ్వనుని గౌరవించుచున్నావు కదా! 14

మూ. కచ్చిదాత్మసమాః శూరాః శ్రుతవన్తో జితేన్ద్రియాః,
కులీనాశ్చేఙ్గితజ్ఞాశ్చ కృతాస్తే తాత మన్త్రిణః. 15

ప్ర. అ. తాత = తండ్రి, ఆత్మసమాః = నీతో సమానులూ, శూరాః = శూరులు, శ్రుతవన్తః = శాస్త్రాభ్యాసము కలవారు, జితేన్ద్రియాః = జయింపబడిన ఇంద్రియములు కలవారు, కులీనాశ్చ = ఉత్తమకులమునందు పుట్టినవారు, ఇఙ్గితజ్ఞాశ్చ = మనస్సులోని అభిప్రాయమును తెలుసుకొనువారు అయిన పురుషులు, తే = నీకు, మన్త్రిణః = మంత్రులుగా, కృతాః కచ్చిత్ = చేయబడినారుకదా?

తా. నీవు, నీతో సమానులు, శూరులు, విద్యావంతులు, జితేంద్రియులు ఉత్తమకులమునందు పుట్టినవారు, మనస్సులోని భావములను తెలుసుకొనగలిగిన వారు అయినవారినే మంత్రులుగా నియమించినావు కదా? 15

మూ. మన్త్రో విజయమూలం హి రాజ్ఞాం భవతి రాఘవ,
సుసంవృతో మన్త్రిధరైరమాత్యైః శాస్త్రకోవిదైః. 16

ప్ర. అ. రాఘవ = ఓ భరతుడా! శాస్త్రకోవిదైః = శాస్త్రములలో పండితులు, మన్త్రిధరైః = ఆలోచనలను ధరింపగలిగినవారు అయిన, అమాత్యైః = మంత్రులచేత, సుసంవృతః = చక్కగా దాచబడిన, మన్త్రః = ఆలోచన, రాజ్ఞామ్ = రాజులకు, విజయమూలమ్ = విజయమునకు కారణము, భవతి హి = అగును కదా?

తా. భరతా: శాస్త్రపండితులు, ఆలోచనలను తమలోనే ఉంచుకొనగల వారు అయిన అమాత్యులు రహస్యముగా ఉంచిన ఆలోచనలవలననే రాజులకు విజయము లభించునుకదా? 16

మూ. కచ్చిన్నిద్రావశం నైషీ కచ్చిత్కాలే ప్రబుధ్యసే,
కచ్చిచ్చాపరరాత్రేషు చింతయస్యర్థనైపుణమ్. 17

ప్ర. అ. నిద్రావశమ్ = నిద్రకు లొంగిపోవుటను, నైషీ కచ్చిత్ = (నీవు) పొందుట లేదు కదా? కాలే=తగిన కాలమునందు, ప్రబుధ్యసే కచ్చిత్= మేల్కొనుచున్నావు కదా? అపరరాత్రేషు=తెల్లవారుఝాములందు, అర్థనైపుణమ్ =కర్తవ్యముల నేర్పును గూర్చి, చిన్తయసి కచ్చిత్=ఆలోచించుచున్నావు కదా:

తా. నీవు నిద్రకు వచుడవు అగుటలేదు కదా? తగు కాలమునందు మేల్కొనుచున్నావు కదా? వివిధకార్యముల సామర్థ్యమును గూర్చి తెల్లవారు ఝామునందు ఆలోచించుచున్నావు కదా. 17

మూ. కచ్చిన్మన్త్రయసే నైకః కచ్చిన్న బహుభిస్సహ,
కచ్చిత్తే మన్త్రితో మన్త్రో రాష్ట్రం న పరిధావతి. 18

ప్ర. అ. ఏకః=ఒంటరివాడవై, న మన్త్రయసే కచ్చిత్=ఆలోచించుట లేదు కదా: బహుభిస్సహ = చాలమందితో, న కచ్చిత్=ఆలోచించుటలేదు కదా? మన్త్రితః = ఆలోచించబడిన, తే మన్త్రః = నీ ఆలోచన, రాష్ట్రమ్ = రాజ్యమును గూర్చి, న పరిధావతి కచ్చిత్ = పరుగెత్తుటలేదు కదా?

తా. నీవు ఒక్కడవే ఆలోచించుటలేదు కదా: చాల మందితో ఆలోచించుటలేదు కదా? నీ ఆలోచన రాజ్యములోని వారి కందరికిని తెలిసిపోవుట లేదు కదా. 18

మూ. కచ్చిదర్థం వినిశ్చిత్య లఘుమూలం మహోదయమ్,
క్షిప్రమారభసే కర్తుం న దీర్ఘయసి రాఘవ. 19

ప్ర. అ. రాఘవ = భరతా: లఘుమూలమ్ = స్వల్ప మైన సాధనములు కలది, మహోదయమ్ = గొప్ప ఫలము కలది అయిన, అర్థమ్ = కార్యమును, వినిశ్చిత్య=నిశ్చయించి, క్షిప్రమ్ = శీఘ్రముగా, కర్తుమ్=చేయుటకు, ఆరభసే

కచ్చిత్ = ఆరంభించుచున్నావు కదా: న దీర్ఘయసి = ఆలస్యము చేయుట లేదు కదా?

తా. భరతా: స్వల్ప మైన ప్రయత్నములతో ఎక్కువ ఫలమును సాధింప కల్గిన కార్యమును నిశ్చయించి ఆలస్యము చేయకుండగ వెంటనే దానిని ప్రారంభించుచున్నావు కదా. 19

మూ. కచ్చిత్తు సుకృతాన్యేవ కృతరూపాణి వా పునః,
విదుస్తే సర్వకార్యాణి న కర్తవ్యాని పార్థివాః. 20

ప్ర. అ. పార్థివాః = ఇతరరాజులు, సుకృతాన్యేవ = చక్కగా పూర్తి చేయబడినవి, పునః=మరియు, కృతరూపాణి వా = చాలవరకు చేయబడినవి అయిన, తే = నీయొక్క, సర్వకార్యాణి = సమస్త కార్యములను మాత్రమే, విదుః కచ్చిత్ = తెలుసు కొనుచున్నారుకదా: కర్తవ్యాని = మున్ముందు చేయదగిన కార్యములను, న = తెలుసుకొనుటలేదు కదా:

తా. ఇతర రాజులు, నీవు చక్కగా పూర్తి చేవిన పనులను, లేదా చాల వరకు పూర్తిచేసిన పనులను మాత్రమే తెలుసుకొనుచున్నారుకదా: నీవు ముస్ముందు చేయ దలపెట్టిన పనులు వారికి తెలియుటలేదు కదా: 20

మూ కచ్చిన్న తర్కైర్బుద్ధ్యా వా యే చాప్యపరికీర్తితాః,
త్వయా వా తవ వామాత్యైర్బుధ్యతే తాత మన్త్రితమ్.

ప్ర. అ. తాతః = తండ్రీ: త్వయా వా=నీచేత గాని, తవ=నీయొక్క, అమాత్యైర్వా=మంత్రులచేత గాని, మన్త్రితమ్ = ఆలోచింపబడిన విషయము, తర్కైః=ఊహల చేత గాని, యుక్త్యా వా=యుక్తి చేత గాని, యే చాపి=ఏ ఉపాయములు, అపరికీర్తితాః=చెప్పబడలేదో, ఆ ఉపాయముల చేత గాని, (ఇతరుల చేత) కచ్చిన్న బుధ్యతే=తెలియబడుటలేదు కదా:

తా. నాయనా: ఇతరు లెవ్వరును, ఊహలచేత గాని, యుక్తి చేత గాని, ఇతరోపాయములచేత గాని, నీ ఆలోచనలను, నీ మంత్రులు చేసిన ఆలోచనలను తెలిసికొనుటలేదుకదా: 21

మూ. కచ్చిత్సహస్రాన్మూర్ఖాణామేకమిచ్ఛసి పణ్డితమ్,
పణ్డితో హ్యర్థకృచ్ఛ్రేషు కుర్యాన్నిఃశ్రేయసం మహత్.

ప్ర. అ. మూర్ఖాణామ్ = మూర్ఖులయొక్క, సహస్రాత్ = సహస్రము కంటె, ఏకమ్=ఒక్క, పణ్డితమ్=పండితుని, ఇచ్ఛసి కచ్చిత్=కోరుచున్నావు కదా: అర్థకృచ్ఛ్రేషు = కార్యసంకటములయందు, పణ్డితః = పండితుడు, మహత్=గొప్ప, నిఃశ్రేయసమ్=క్షేమమును, కుర్యాత్ = చేయును.

తా. వేయిమంది మూర్ఖులను విడచి యైనను ఒక్క పండితుని చేరదీయుటకు ప్రయత్నించుచున్నావు కదా! ఎందుచేతననగా కార్య సంకటములు వీర్పడినపుడు పండితుడు గొప్ప సాహాయ్యమును చేయగలడు. 22

మూ. సహస్రాణ్యపి మూర్ఖాణాం యద్యుపాస్తే మహీపతిః,
అథవాప్యయుతాన్యేవ నాస్తి తేషు సహాయతా. 23

ప్ర. అ. మహీపతిః = రాజు, మూర్ఖాణామ్ = మూర్ఖులయొక్క, సహస్రాణి = సహస్రములను, అథవా = లేక. అయుతాన్యేవ = పది వేలను, ఉపాస్తే యద్యపి = ఆశ్రయించినను, తేషు = వారిలో, సహాయతా = సహాయత్వము, నాస్తి = లేదు.

తా. రాజు మూర్ఖులను వేలకొలది, లేదా అయుతములకొలది చేరదీసినను, వారు ఏట్టి సాహాయ్యము చేయజాలరు. 23

మూ. ఏకోఽప్యమాత్యో మేధావీ శూరో దక్షో విచక్షణః,
రాజానం రాజమాత్రం వా ప్రాపయేన్మహతీం శ్రియమ్.

ప్ర. అ. మేధావీ = బుద్ధిమంతుడు, శూరః = శూరుడు, దక్షః = సమర్థుడు, విచక్షణః = పండితుడు అయిన, ఏకః అమాత్యోపి = ఒక్క మంత్రి యైనను, రాజానమ్ = రాజును గాని, రాజమాత్రం వా = చిన్నప్రభువును గాని, మహతీమ్ గొప్ప, శ్రియమ్ = ఐశ్వర్యమును, ప్రాపయేత్ = పొందించును.

తా. మేధాశాలి, శూరుడు, సమర్థుడు, పండితుడు అయిన మంత్రి ఒక్కడున్నను, రాజునకు లేదా చిన్న ప్రభువునకు గొప్ప అభివృద్ధి కలుగునట్లు చేయును. 24

మూ. కచ్చి న్ముఖ్యా మహత్స్వేవ మధ్యమేషు చ మధ్యమాః,
జఘన్యాస్తు జఘన్యేషు భృత్యాః కర్మసు యోజితాః. 25

ప్ర. అ. ముఖ్యాః = ఉత్తము లైన, భృత్యాః = భృత్యులు, మహత్సు = గొప్ప వైన, కర్మసు ఏవ = కార్యములయందే, యోజితాః కచ్చిత్ = నియోగింపబడినారు కదా; మధ్యమాః = మధ్యములు, మధ్యమేషు చ = మధ్యమ కార్యములయందు, జఘన్యాః తు = అధములు, జఘన్యేషు = అధమకార్యములందు, యోజితాః కచ్చిత్ = నియమింపబడినారు కదా;

తా. నీవు అధిక మైన సామర్థ్యము గల సేవకులను ఉత్తమకార్యములు చేయుటకు, సామాన్య మైన సామర్థ్యము కలవారిని సామాన్య మైన పనులు చేయుటకు చాలా తక్కువ సామర్థ్యము కలవారిని అధమ మైన కార్యములు చేయుటకు నియోగించినావు కదా? 25

మూ. అమాత్యానుపధాతీతాన్ పిత్ర్యపైతామహాన్ శుచీన్,
శ్రేష్ఠాన్ శ్రేష్ఠేషు కచ్చిత్త్వం నియోజయసి కర్మసు. 26

ప్ర. అ. ఉపధాతీతాన్ = రహస్య మైన వివిధపరీక్షలను దాటినవారు, పిత్ర్యపైతామహాన్ = తండ్రితాతలనుండి వచ్చినవారు, శుచీన్ = పరిశుద్ధ మైన నడవడిక కలవారు, శ్రేష్ఠాన్ = శ్రేష్ఠులు అయిన, అమాత్యాన్ = మంత్రులను, త్వమ్ = నీవు, శ్రేష్ఠేషు = శ్రేష్ఠ మైన, కర్మసు = పనులయందు, నియోజయసి కచ్చిత్ = నియోగించుచున్నావుకదా;

తా. రహస్య మైన పరీక్షలకు నిలిచినవారు, పితృపితామహక్రమమున వచ్చుచున్నవారు, పరిశుద్ధ మైన నడవడిక కలవారు, శ్రేష్ఠులు అయిన అమాత్యులను శ్రేష్ఠ మైన పనులు చేయుటకు నియోగించుచున్నావుకదా;

వి. ఉన్నతపదవులలో నియమించుటకు ముందు వారికి అనేక మైన ప్రలోభనములు (అనగా లంచములు స్త్రీలు మొదలగునవి) చూపివారు ఆప్రలోభనములకు లొంగక ఉత్తమచరిత్రగలవారుగా తేలినప్పుడు వారిని నియమించవలెను. ఇట్టి ప్రలోభనములకు "ఉపధా"అని పేరు. ఇది చాణక్యుని అర్థశాస్త్రము మొదలగు గ్రంథములలో సవిస్తరముగా చెప్పబడినది. 26

మూ. కచ్చినోగ్రేణ దణ్డేన భృశముద్వేజితప్రజమ్,
రాజ్యం తవానుజానన్తి మన్త్రిణః కైకయీసుత. 27

ప్ర. అ. కైకయీసుత = భరతుడా ! ఉగ్రేణ = తీక్ష్ణమయిన, దణ్డేన = దండముచేత, భృశమ్ = మిక్కిలి, తవ = నీయొక్క, రాజ్యమ్ = రాజ్యమును, ఉద్వేజితప్రజమ్ = భయపెట్టబడిన ప్రజలు కలదానినిగా, మన్త్రిణః = మంత్రులు, నానుజానన్తి కచ్చిత్ = అనుమతించరుకదా!

తా. భరతా! నీ రాజ్యములోని ప్రజలందరు, తీక్ష్ణము లైన దండనములచే భయపడిపోవుచుండగా నీ మంత్రులు ఊరక చూచుచుండరు కదా? 27

మూ. కచ్చిత్త్వాం నావజానన్తి యాజకాః పతితం యథా,
ఉగ్రప్రతిగ్రహీతారం కామయానమివ స్త్రియః. 28

ప్ర. అ. యాజకాః = యాగము చేయించువారు, ఉగ్రప్రతిగ్రహీతారమ్ = భయంకర మైన దుర్దానములు ప్రతిగ్రహించు, పతితం యథా = పతితునివలె, స్త్రియః = స్త్రీలు, కామయానమ్ ఇవ = కాముకుని వలె, త్వామ్ = నిన్ను, నావజానన్తి కచ్చిత్ = అవమానించరుకదా !

తా. సదాచారసంపన్న లైన ఋత్విక్కులు, భయంకర మైన దుర్దానములు ప్రతిగ్రహించు పతితుని అవమానించి నట్లు, స్త్రీలు కాముకుని అవమానించి నట్లు, మంత్రులు నిన్ను అవమానించుటలేదుకదా? 28

మూ. ఉపాయకుశలం వైద్యం భృత్యసందూషణే రతమ్,
శూరమైశ్వర్యకామం చ యో న హన్తి స హన్యతే. 29

ప్ర. అ. ఉపాయకుశలమ్ = సామాద్యుపాయములందు నేర్పు కలవాడు, వైద్యమ్ = విద్వాంసుడు, శూరమ్ = శూరుడు, ఐశ్వర్యకామం చ = ఐశ్వర్యమునందు కోరిక గలవాడు, భృత్యసందూషణే = భృత్యుల సందూషణమునందు, (లేనిపోనివి చెప్పి సేవకుల మనస్సు విరిచి, వారిని ప్రభువునకు ఎదురుతిరుగునట్లు చేయుట "భృత్యసందూషణము") రతమ్ = ఆసక్తి కలవాడు అయిన వానిని, యః = ఎవడు, న హన్తి = చంపడో, సః = అతడు, హన్యతే = చంపబడును.

తా. సామాద్యుపాయములందు నేర్పు గలిగి, విద్వాంసుడైన శూరుడెవ

డైన అధికారవాంఛతో, రాజు అంతరంగసేవకులలో భేదము కల్గించుటకు ప్రయత్నించినచో రాజు అట్టివానిని చంపివేయవలెను. అట్లు చేయనిచో ఆ రాజే నశించును. 29

మూ. కచ్చిద్దృష్టశ్చ శూరశ్చ మతిమాన్ ధృతిమాన్ శుచిః,
కులీనశ్చానురక్తశ్చ దక్షః సేనాపతిః కృతః. 30

ప్ర. అ. హృష్టశ్చ=సంతోషించినవాడు, శూరశ్చ=శూరుడు, మతిమాన్ =బుద్ధిమంతుడు, ధృతిమాన్=ధైర్యవంతుడు, శుచిః=పరిశుద్ధ మైన నడవడిక కలవాడు, కులీనశ్చ=ఉత్తమకులమునందు పుట్టినవాడు, అనురక్తశ్చ=రాజభక్తి కలవాడు, దక్షః=సమర్థుడు అయిన, సేనాపతిః=సేనాపతి, కృతః కచ్చిత్ = చేయబడినాడా!

తా. తృప్తికలవాడు, శూరుడు, బుద్ధిమంతుడు, ధైర్యవంతుడు, నిజాయితి కలవాడు, ఉత్తమకులసంజాతుడు, రాజభక్తి కలవాడు, సమర్థుడు అయినవానిని సేనాపతిగా చేసినావుకదా: 30

మూ. బలవన్తశ్చ కచ్చిత్తే ముఖ్యా యుద్ధవిశారదాః,
దృష్టాపదానా విక్రాన్తా స్త్వయా సత్కృత్య మానితాః. 31

ప్ర. అ. బలవన్తః = అధిక మైన బలము కలవారు, యుద్ధవిశారదాః = యుద్ధమునందు నేర్పు గలవారు, దృష్టాపదానాః = చూడబడిన పూర్వపు ఉత్తమ కార్యములు కలవారు, విక్రాన్తాః=శూరులు అయిన, తే=ఆ, ముఖ్యాః = ముఖ్యు లైన వీరులు, త్వయా=నీచేత, సత్కృత్య=సత్కరించి, మానితాః కచ్చిత్ = గౌరవింపబడినారా!

తా. బలవంతులు, యుద్ధములో నేర్పు గలవారు, పూర్వ మెన్నియో ఘన కార్యములు సాధించినవారు, శూరులు అయిన వీరులను సత్కరించి గౌరవించు చున్నావుకదా: 31

మూ. కచ్చిద్బలస్య భక్తం చ వేతనం చ యథోచితమ్,
సంప్రాప్తకాలం దాతవ్యం దదాసి న విలమ్బసే. 32

ప్ర. అ. బలస్య=సైన్యమునకు, దాతవ్యమ్=ఇవ్వదగిన, భక్తం చ =

అన్నమును, యథోచితమ్=తగువిధ మైన, వేతనం చ=వేతనమును, సంప్రాప్త కాలమ్=ప్రాప్తించినకాలము గలదానిని, దదాసి కచ్చిత్ =ఇచ్చుచున్నావుకదా? న విలమ్బసే=ఆలస్యము చేయుటలేదుకదా!

తా. సైన్యమునకు ఇవ్వదగిన ఆహారమును, యథోచిత మైన జీతమును, ఆలస్యము చేయకుండగ తగు సమయములలో ఇచ్చుచున్నావు కదా! 32

మూ. కాలాతిక్రమణాచ్చైవ భక్తవేతనయోర్భృతాః,
భర్తుః కుప్యన్తి దుష్యన్తి సోఽనర్థః సుమహాన్ స్మృతః.

ప్ర. అ. భృతాః=పోషింపబడు (దగిన) సేవకులు, భక్తవేతనయోః = అన్నము యొక్క, జీతము యొక్క, కాలాతిక్రమణాత్ = కాలము దాటిపోవుట వలన, భర్తుః = ప్రభువు విషయమున. కుప్యన్తి = కోపగించెదరు, దుష్యన్తి = దుష్టులగుదురు. సః=అది, సుమహాన్=చాలగొప్ప దైన, అనర్థఃఅనర్థముగా, స్మృతః=చెప్పబడినది.

తా. ఆహారము, వేతనము, అందవలసిన కాలములో అందకపోయినచో, భృత్యులు రాజు విషయమున కోపించి అతనికి విరుద్ధముగా ప్రవర్తించెదరు. దీని వలన గొప్ప అనర్థము కలుగును. 33

మూ. కచ్చిత్సర్వేఽనురక్తాస్త్వాం కులపుత్రాః ప్రధానతః,
కచ్చిత్ప్రాణాంస్తవార్థేషు సన్త్యజన్తి సమాహితాః. 34

ప్ర. అ. సర్వే=అందరును, ప్రధానతఃప్రధానముగా, కులపుత్రాః = ఉత్తమరాజవంశమునకు చెందిన క్షత్రియులు, త్వామ్=నిన్ను గూర్చి, అనురక్తాఃకచ్చిత్=అనురాగము కలిగి ఉన్నారా? సమాహితాః = ఐకమత్యముతో కూడిన వారై, తవ అర్థేషు=నీ కార్యముల విషయమై, ప్రాణాన్=ప్రాణములను, కచ్చిత్ సన్త్యజన్తి = విడచుచున్నారు కదా?

తా. ప్రజలందరును, ప్రధానముగ ఉత్తమవంశీయు లగు క్షత్రియు లందరును, నీ విషయమున అనురాగవంతు లై ఉన్నారు కదా? వారందరు ఐకమత్యముతో, నీ కార్యములను సాధించుటకై, ప్రాణములు విడచుటకు కూడ సిద్ధముగా ఉన్నారు కదా? 34

మూ. కచ్చిజ్ఞానపదో విద్వాన్ దక్షిణః ప్రతిభానవాన్,
యథోక్తవాదీ మతస్తే కృతో భరత పణ్డితః. 35

ప్ర. అ. భరత = ఓ భరతుడా, జానపదః = స్వదేశమునందు పుట్టిన వాడు, విద్వాన్ = అన్ని విషయములు తెలిసినవాడు, దక్షిణః = నేర్పు కలవాడు, ప్రతిభానవాన్ = సమయస్ఫూర్తి కలవాడు, యథోక్తవాదీ = చెప్పినట్లుగా చెప్ప గలిగినవాడు, పణ్డితః = పండితుడు అయిన పురుషుడు, తే = నీకు (నీచేత) దూతః = దూతగా, కృతః కచ్చిత్ = చేయబడినాడుకదా?

తా. ఓ భరతుడా! స్వదేశములో పుట్టినవాడు, విషయములు తెలిసిన వాడు, సమర్థుడు, సమయస్ఫూర్తి కలవాడు, చెప్పిన విషయమును ఉన్నది ఉన్నట్లు చెప్పువాడు, పండితుడు అయిన పురుషుని దూతగా నియమించినావు కదా? 35

మూ. కచ్చిదష్టాదశానాన్యేషు స్వపక్షే దశ పఞ్చ చ,
త్రిభిస్త్రిభిరవిజ్ఞాతైర్వేత్సి తీర్థాని చారకైః. 36

ప్ర. అ. అన్యేషు = శత్రువులలో, అష్టాదశ = పద్దెనిమిది, తీర్థాని = తీర్థములను, స్వపక్షే = నీ పక్షమునందు, దశ పఞ్చ చ = పదిహేను తీర్థములను, అవిజ్ఞాతైః = ఇతరులకు తెలియని, త్రిభిః త్రిభిః = ముగ్గురు ముగ్గురు, చారకైః = గూఢచారులచేత, వేత్సి కచ్చిత్ = తెలుసుకొనుచున్నావు కదా?

తా. శత్రుపక్షములోని పద్దెనిమిది తీర్థములను, నీ పక్షములోని పదిహేను తీర్థములను ఇతరుల కెవ్వరికి తెలియని ముగ్గురు ముగ్గురు గూఢచారుల ద్వారా తెలుసుకొనుచున్నావు కదా.

వి. మంత్రులు, పురోహితులు, యువరాజు, సేనాపతి, ద్వారపాలకులు, అంతఃపురాధికారులు, కారాగారాధికారులు, ధనాధ్యక్షులు, కార్యనియోజకులు, (పనులుచేయించే వాళ్లు) ప్రాడ్వివాకులు, (న్యాయాధికారులు), సేనానాయకులు, నగరాధ్యక్షుడు, కర్మాంతికులు (పనులలో నియుక్తులైనవారు), సభాధికృతులు, ధర్మాధికారులు, దండపాలుం, దుర్గపాలులు రాష్ట్రాంతపాలకులు, (రాష్ట్రము సరిహద్దుల ప్రభువులు) అనునవి శత్రుపక్షములోని పద్దెనిమిది తీర్థములు. ఈ తీర్థములను, ఒక్కొక్కదానికి ముగ్గురేసి గూఢచారులను నియమించి, అవి

చేయు కార్యకలాపములను రాజు తెలుసుకొనవలెను. అట్లే తన రాజ్యములో మన్త్రిపురోహిత యువరాజులు తప్ప మిగిలిన పదిహేను తీర్థముల కార్యకలాపములు తెలుసు కొనుటకై ముగ్గురేసి గూఢచారులను నియమించవలెను. మొదటి ముగ్గురును రాజువద్దనే ఉందురు కాన వారి విషయమై గూఢచారుల అవసరము లేదు.

మూ. కచ్చిద్వ్యపాస్తాసహితాన్ ప్రతియాతాంశ్చ సర్వదా,
దుర్బలాననవజ్ఞాయ వర్తసే రిపుసూదన. 37

ప్ర. అ. రిపుసూదన = ఓ శత్రుసంహారకుడా! వ్యపాస్తాన్ = ఓడింపబడిన, ప్రతియాతాంశ్చ = తిరిగి వెళ్ళిపోయిన, దుర్బలాన్ = దుర్బలులైన, సహితాన్ = శత్రువులను, సర్వదా = ఎల్లపుడు, అనవజ్ఞాయ = నిర్లక్ష్యముచేయకుండగ, వర్తసే కచ్చిత్ = ఉంటున్నావు కదా?

తా. ఓ శత్రుసంహారకుడా! నీచే ఓడింపబడి, తిరిగి వెళ్ళిపోయిన శత్రువులను గూర్చి, వీరు దుర్బలులే కదా అని నిర్లక్ష్యము చేయక, జాగరూకతతో ఉన్నావు కదా! 37

మూ. కచ్చిన్న లోకాయతికాన్ బ్రాహ్మణాంస్తాత సేవసే,
అనర్థకుశలా హ్యేతే బాలాః పండితమానినః. 38

ప్ర. అ. తాత = తండ్రీ! లోకాయతికాన్ = లోకమునుగురించియే ఆలోచించుచు నాస్తికులైన, బ్రాహ్మణాన్ = బ్రాహ్మణులను, న సేవసే కచ్చిత్ = సేవించుటలేదు కదా! పండితమానినః = మేమే పండితులమను అహంకారముగల, బాలాః = అజ్ఞానులైన, ఏతే = వీరు, అనర్థకుశలాః హి = అనర్థములందు సమర్థులు కదా!

తా. నాయనా! ఈ లోకమును గూర్చియే ఆలోచించు నాస్తికులైన బ్రాహ్మణులు నీ దరికి చేరకుండా చూచుకొనుచున్నావు కదా! మేమే పండితులమని తలచుచుండు ఈ అజ్ఞానులు, అనేక అనర్థములను కలిగింతురు. 38

మూ. ధర్మశాస్త్రేషు ముఖ్యేషు విద్యమానేషు దుర్బుధాః,
బుద్ధిమాన్వీక్షకీం ప్రాప్య నిరర్థం ప్రవదన్తి తే. 39

ప్ర. అ. దుర్బుధాః = ఈ చెడ్డ పండితులు, ముఖ్యేషు=ప్రధానము లైన, ధర్మశాస్త్రేషు = ధర్మశాస్త్రములు, విద్యమానేషు = ఉండగా, ఆన్వీక్షకీమ్ = తర్కశాస్త్రమునకు సంబంధించిన, బుద్ధిమ్ = బుద్ధిని, ప్రాప్య=పొంది, నిరర్థమ్ = వ్యర్థముగా, ప్రవదన్తి = మాట్లాడుచుందురు.

తా. ఈ దుష్టపండితులు ప్రధాన మైన ధర్మశాస్త్రములు ఉండగా, వాటిని కాదని కుష్కతర్కమును అవలంబించి, నిరర్థకముగా ఏమేమో మాటలాడు చుందురు. 39

మూ. వీరైరధ్యుషితాం పూర్వమస్మాకం తాత పూర్వకైః,
సత్యనామాం దృఢద్వారాం హస్త్యశ్వరథసంకులామ్, 40

బ్రాహ్మణైః క్షత్రియైర్వైశ్యైః స్వకర్మనిరతైః సదా,
జితేన్ద్రియైర్మహోత్సాహైర్వృతామార్యైః సహస్రశః. 41

ప్రాసాదైర్వివిధాకారైర్వృతాం వైద్యజనాకులామ్,
కచ్చిత్సముదితాం స్ఫీతామయోధ్యాం పరిరక్షసి. 42

ప్ర. అ. తాత = తండ్రీ! వీరైః=వీరు లైన, అస్మాకమ్=మనయొక్క, పూర్వకైః = పూర్వికులచేత, పూర్వమ్ = పూర్వము, అధ్యుషితామ్ = అధిష్ఠింప బడినది, సత్యనామామ్ = సత్య మైన పేరుకలది, దృఢద్వారామ్ = దృఢము లైన ద్వారములు కలది, హస్త్యశ్వరథసంకులామ్=ఏనుగులతోను, అశ్వముల తోను, రథములతోను నిండినది, సదా = ఎల్లపుడు, స్వకర్మనిరతైః = తమ తమ కర్మలయందు ఆసక్తు లైన, జితేంద్రియైః = జయింపబడిన ఇంద్రియములు గల, మహోత్సాహైః = గొప్ప ఉత్సాహము గల, ఆర్యైః = పూజ్యు లైన, సహస్రశః = వేలకొలది, బ్రాహ్మణైః = బ్రాహ్మణులతోను, క్షత్రియైః = క్షత్రియుల తోను, వైశ్యైః = వైశ్యులతోను, వృతామ్ = కూడినది, వివిధాకారైః = అనేక విధము లైన ఆకారము గల, ప్రాసాదైః = ప్రాసాదములతో, వృతామ్ = కూడి నది, వైద్యజనాకులామ్=పండితులతో నిండినది, సముదితామ్=సంతోషముతో కూడినది, స్ఫీతామ్=సమృద్ధి కలది అయిన, అయోధ్యామ్ = అయోధ్యను, పరి రక్షసి కచ్చిత్ = రక్షించుచున్నావు కదా!

తా. నాయనా! వీరు లైన మన పూర్వులు పూర్వము రక్షించినది, శత్రు

వులు వచ్చి యుద్ధము చేయుటకు శక్యు మైనది కాకపోవుటచే 'అయోధ్య' అను యథార్థ మైన పేరుకలదీ, దృఢ మైన ద్వారములు కలదీ, గజాశ్వరథములతో నిండినదీ, ఎల్లపుడు తమ తమ కర్మలు చేయుటలో ఆసక్తికలవారూ, జితేన్ద్రియులూ గొప్ప ఉత్సాహము కలవారూ, పూజ్యులూ అయిన వేలకొలది బ్రాహ్మణక్షత్రియ వైశ్యులు నివసించునదీ, అనేక ఆకారములు గల రాజభవనములతో కూడినదీ, పండితజనులతో నిండియున్నదీ, సర్వసమృద్ధ మై ఆనందించుచున్నదీ యైన మన నగరమును రక్షించుచున్నావు కదా। 42

మూ. కచ్చిచ్చైత్యశతైర్జుష్టః సునివిష్టజనాకులః,
దేవస్థానైః ప్రపాభిశ్చ తటాకైశ్చోపశోభితః. 43

ప్రహృష్టసరనారీకః సమాజోత్సవశోభితః,
సుకృష్టసీమా పశుమాన్ హింసాభిః పరివర్జితః. 44

అదేవమాతృకో రమ్యః శ్వాపదైః పరివర్జితః,
పరిత్యక్తో భయైః సర్వైః ఖనిభిశ్చోపశోభితః. 45

వివర్జితో నరైః పాపైర్మమ పూర్వైః సురక్షితః,
కచ్చిజ్జనపదః స్ఫీతః సుఖం వసతి రాఘవ. 46

ప్ర. అ. రాఘవ = ఓ భరతుడా ! చైత్యశతైః = వందలకొలది సరిహద్దు రాళ్లతో, జుష్టః = కూడినది, సునివిష్టజనాకులః = చక్కగా నివసించు నట్లు చేయ బడిన జనులతో నిండినది, దేవస్థానైః = దేవాలయములచేత, ప్రపాభిశ్చ = చలి వెందళ్లచేత, తటాకైశ్చ = చెఱువులచేత, ఉపశోభితః = ప్రకాశింపచేయబడినది, సుకృష్టసీమా = చక్కగా దున్నబడిన భూమి కలది, పశుమాన్ = ఉత్తమ మైన పశువులు కలది, హింసాభిః = హింసలచేత, పరివర్జితః = విడువబడినది, అదేవ మాతృకః = దేవమాతృకము కానిది, (కేవలము వర్షము మీదనే ఆధారపడినది దేవమాతృకము) రమ్యః = సుందర మైనది, శ్వాపదైః = క్రూరజంతువులచేత, పరి వర్జితః = విడువబడినది, సర్వైః = సమస్త మైన, భయైః = భయములచేత, పరి త్యక్తః = విడువబడినది, ఖనిభిశ్చ = గనులచే, ఉపశోభితః = ప్రకాశింపచేయ బడినది, పాపైః = పాపాత్ము లైన, నరైః = నరులచేత, వివర్జితః = విడువబడినది, మమ = నాయొక్క, పూర్వైః = పూర్వికులచేత, సురక్షితః = బాగుగారక్షింప

బడినది అయిన, జనపదః=దేశము, స్ఫీతః కచ్చిత్ =సమృద్ధముగా నున్నదా ! సుఖమ్=సుఖముగా, వసతి కచ్చిత్=నివసించుచున్నదా !

తా. అక్కడక్కడ భూముల సరిహద్దులను చూపు రాళ్లు గలదీ, చక్కగా నివాసము ఏర్పరుచుకొని ఉన్న జనులతో నిండినదీ, దేవాలయములతోను, చలివెందళ్ళతోను, చెఱువులతోను ప్రకాశించుచున్నదీ, సంతోషించుచున్న స్త్రీపురుషులు కలదీ, సమాజములో జరుగు ఉత్సవములతో ప్రకాశించుచున్నదీ, చక్కగా దున్నిన భూములు కలదీ, పశుసమృద్ధి కలదీ, హింస లేనిదీ, దేవమాతృకము కానిదీ, క్రూరజంతువుల భయము లేక రమ్యముగా నున్నదీ ఎట్టి భయములు లేనిదీ, గనులతో నిండియున్నదీ, పాపాత్మ లెవ్వరును నివసించనిదీ, నా పూర్వికులచేత చక్కగా రక్షింపబడినదీ అయిన మన దేశము సుఖసమృద్ధులతో అలరారుచున్నదికదా ? 43-46

మూ. కచ్చిత్తే దయితాః సర్వే కృషిగోరక్షజీవినః,
వార్తాయాం సంశ్రితః తాత లోకో హి సుఖమేధతే. 47

ప్ర. అ. తాత=తండ్రీ! సర్వే=సమస్తమైన, కృషిగోరక్షజీవినః=కృషిచేతను, గోరక్షణముచేతను, జీవించు వైశ్యులు, తే=నీకు, దయితాః కచ్చిత్ = ఇష్టమైనవారుగా ఉన్నారుకదా? వార్తాయామ్ = వార్తయందు (కృషిగోరక్షణములందు) సంశ్రితః=ఆశ్రయించినవై, లోకః=జనము, సుఖమ్=సుఖముగా, ఏధతే హి = వృద్ధి పొందునుకదా?

తా. వ్యవసాయముచేతను గోరక్షణముచేతను జీవించు వైశ్యులందరు నీకు అనుకూలముగా ఉన్నారు కదా? జనులందరు కృషిగోరక్షణములపై ఆధారపడియే సుఖముగా ఉందురుకదా ? 47

మూ. తేషాం భుక్తిపరీహారైః కచ్చిత్తే భరణం కృతమ్,
రక్ష్యా హి రాజ్ఞా ధర్మేణ సర్వే విషయవాసినః. 48

ప్ర. అ. భుక్తిపరీహారైః = రక్షణముచేతను, ఆపదలను తొలగించుటచేతను, తేషామ్=వారియొక్క, భరణమ్=పోషణము, తే=నీకు, (నీచేత)కృతం కచ్చిత్ = చేయబడినది కదా? రాజ్ఞా = రాజుచేత, విషయవాసినః = దేశములో

నివసించు, సర్వే = అందరు, ధర్మేణ = ధర్మముచేత, రక్ష్యాః హి = రక్షింప దగినవారు కదా?

తా. నీవు వారి నందరిని రక్షణ ఇచ్చి, ఆపద తొలగించి, పోషించు చున్నావుకదా? ఎందుచేతననగా రాజు దేశములోని ప్రజల నందరిని ధర్మముతో రక్షించవలెను. 48

మూ. కచ్చిత్స్త్రియః సాన్త్వయసి కచ్చిత్తాస్తే సురక్షితాః,
కచ్చిన్న శ్రద్ధధాస్యాసాం కచ్చిద్గుహ్యం న భాషసే. 49

ప్ర. అ. స్త్రియః = స్త్రీలను, సాన్త్వయసి కచ్చిత్ = అనునయించుచున్నావు కదా? తాః = వారు, తే = నీకు (నీచేత), సురక్షితాః కచ్చిత్ = బాగుగా రక్షింప బడుచున్నారుకదా? ఆసామ్ = ఈ స్త్రీలమాటలను, న శ్రద్ధధాసి కచ్చిత్ = నమ్ముటలేదు కదా? గుహ్యమ్ = రహస్యమును, న భాషసే కచ్చిత్ = చెప్పుట లేదుకదా?

తా. స్త్రీలతో మంచి మాట లాడుచు వారిని బాగుగా రక్షించుకొను చున్నావుకదా? వారి మాటలను నమ్ముట లేదుకదా? వారికి రహస్య మేమియు చెప్పుటలేదుకదా? 49

మూ. కచ్చిన్నాగవనం గుప్తం కచ్చిత్తే సన్తి ధేనుకాః,
కచిన్న గణికాశ్వానాం కుఞ్జరాణాం చ తృప్యసి. 50

ప్ర. అ. నాగవనమ్ = గజము లుండు వనము, గుప్తం కచ్చిత్ = రక్షింప బడుచున్నదా? తే = నీకు, ధేనుకాః = ఆడ వీనుగులు, సన్తి కచ్చిత్ = ఉన్నవి కదా? గణికాశ్వానామ్ = ఆడవీనుగులకు, అశ్వములకు, కుఞ్జరాణాం చ = వీను గులకు, న తృప్యసి కచ్చిత్ = తృప్తిపొందుటలేదుకదా?

తా. నాగవనమును రక్షించుకొనుచున్నావుకదా? నీకు ఆడవీనుగలు అధి కముగా ఉన్నవికదా? ఆడవీనుగులు, అశ్వములు, గజములు ఇవి ఉన్నవి చాలు నని నీవు వాటి విషయమున తృప్తి చెందుటలేదుకదా? 50

మూ. కచ్చిద్దర్శయసే నిత్యం మానుషాణాం విభూషితమ్,
ఉత్థాయోత్థాయ పూర్వాహ్ణే రాజపుత్ర మహాపథే. 51

ప్ర. అ. రాజపుత్ర = రాజకుమారా! నిత్యమ్ = ప్రతిదినము. పూర్వాహ్ణే = ప్రాతఃకాలమునందు, ఉత్థాయోత్థాయ = లేచి లేచి, మహాపథే = రాజమార్గమునందు, మానుషాణామ్ = మనుష్యులకు, విభూషితమ్ = అలంకరింపబడిన, తనను, దర్శయసే కచ్చిత్ = చూపుచున్నావా!

తా. ఓ రాజకుమారా! నీవు ప్రతిదినము ఉదయమున లేచి, చక్కగా అలంకరించుకొని, పూర్వాహ్ణమునందు రాజమార్గమునకు వెళ్ళి, జనులకు దర్శనమిచ్చుచున్నావుకదా? 51

మూ. కచ్చిన్న సర్వే కర్మాన్తాః ప్రత్యక్షాస్తేఽవిశఙ్కయా,
సర్వే వా పునరుత్సృష్టా మధ్యమే వాత్ర కారణమ్. 52

ప్ర. అ. సర్వే = సమస్త మైన, కర్మాన్తాః = కర్మచారులు, తే = నీకు, అవిశఙ్కయా = భయము లేకుండగా, న ప్రత్యక్షాః కచ్చిత్ = ప్రత్యక్ష మైనవారు కారుకదా! సర్వే = వారు అందరును, ఉత్సృష్టాః వా పునః = దూరముగా ఉంచబడినవారుగా గాని, (న కచ్చిత్ = కారు కదా). అత్ర = ఈ విషయమున, మధ్యమేవ = మధ్యమార్గమే, కారణమ్ = శ్రేయస్సుకు కారణము.

తా. నీ క్రింద పని చేయువా రందరును నిన్ను చూచుటకు భయపడుచుందురుకదా? పూర్తిగా భయాతిశయముచేతవారు దూరముగా ఉండి పోవుట లేదు కదా? ఈ రెండును గాక మధ్యమార్గమును అవలంబించుటయే మంచిది. 52

మూ. కచ్చిత్సర్వాణి దుర్గాణి ధనదాన్యాయుధోదకైః,
యన్త్రైశ్చ పరిపూర్ణాని తథా శిల్పిధనుర్ధరైః. 53

ప్ర. అ. సర్వాణి = సమస్త మైన, దుర్గాణి = దుర్గములు, ధనధాన్యాయుధోదకైః = ధనముతోను, ధాన్యములతోను, ఆయుధములతోను, ఉదకములతోను, యన్త్రైశ్చ = యంత్రములతోను, తథా = మరియు, శిల్పిధనుర్ధరైః = శిల్పులతోను, ధనుర్ధరులతోను, పరిపూర్ణాని కచ్చిత్ = నిండి ఉన్నవి కదా?

తా. దుర్గము లన్నింటిలోను ధనధాన్యములు, ఆయుధములు, ఉదకము, యంత్రములు, శిల్పులు. ధనుర్ధరులు, కావలసి నంతగా ఉన్నారు కదా? 53

మూ. ఆయస్తే విపులః కచ్చిత్ కచ్చిదల్పతరో వ్యయః,
అపాత్రేషు న తే కచ్చిత్ కోశో గచ్ఛతి రాఘవ. 54

ప్ర. అ. రాఘవ = ఓ భరతుడా! తే = నీయొక్క, ఆయః = రాబడి, విపులః కచ్చిత్ = అధికముగా నున్నది కదా! వ్యయః = వ్యయము, అల్పతరః కచ్చిత్ = చాలా తక్కువగా ఉన్నది కదా! తే = నీయొక్క, కోశః = ఆర్జించిన ధనము, అపాత్రేషు = అపాత్రులయందు, న గచ్ఛతి కచ్చిత్ = వెళ్లుట లేదు కదా!

తా. ఓ భరతా! నీ ఆదాయము అధికముగా నుండి వ్యయము చాలా తక్కువగా ఉన్నది కదా? నీ ధనము అపాత్రులచేతులలోనికి వెళ్ళిపోవుటలేదు కదా! 54

మూ. దేవతార్థే చ పిత్రర్థే బ్రాహ్మణాభ్యాగతేషు చ,
యోధేషు మిత్రవర్గేషు కచ్చిద్గచ్ఛతి తే వ్యయః. 55

ప్ర. అ. తే = నీయొక్క, వ్యయః = వ్యయము, దేవతార్థే చ = దేవతల కొరకు, పిత్రర్థే = పితృదేవతలకొరకు, బ్రాహ్మణాభ్యాగతేషు = బ్రాహ్మణుల యందు, ఇంటికి వచ్చిన అతిథులయందు, యోధేషు = యోధులయందు, మిత్రవర్గేషు = మిత్రుల సముదాయమునందు, గచ్ఛతి కచ్చిత్ = వెళ్లుచున్నది కదా!

తా. నీవు దేవతలు, పితృదేవతలు, బ్రాహ్మణులు, అతిథులు, యుద్ధ భటులు, మిత్రవర్గములు వీరికొరకు మాత్రమే వ్యయము చేయుచున్నావు కదా! 55

మూ. కచ్చిదార్యో విశుద్ధాత్మా క్షారితశ్చాపకర్మణా,
అపృష్టః శాస్త్రకుశలైర్న లోభాద్ధ్యతే శుచిః. 56

ప్ర. అ. విశుద్ధాత్మా = పరిశుద్ధ మైన మనస్సు కలవాడు, ఆర్యః = పూజ్యుడు, శుచిః = పరిశుద్ధుడు అయిన పురుషుడు, అపకర్మణా = చెడ్డపనిచేత, క్షారితః = ఆరోపింపబడిన వాడై, శాస్త్రకుశలైః = శాస్త్రమునందు నేర్పు కలవారి చేత, అపృష్టః = ప్రశ్నింపబడకుండగనే, లోభాత్ = దురాశవలన, న వధ్యతే కచ్చిత్ = చంపబడుటలేదు కదా!

తా. ఆర్యుడు, పరిశుద్ధ మైన మనస్సు కలవాడు, మంచి ఉత్తమ మైన చరిత్ర కలవాడు అయిన పురుషునిపై ఏదియో ఒక అపరాధము ఆరోపింప బడగా, శాస్త్రమునందు నేర్పుకలవారిచే వానిని ప్రశ్నింపచేయకుండగనే దురాశచే వానిని చంపివేయుటలేదు కదా! 56

మూ. గృహీతశ్చైవ పృష్టశ్చ కాలే దృష్టః సకారణః,
కచ్చిన్న ముచ్యతే చోరో ధనలోభాన్న రర్షభ. 57

ప్ర. అ. నరర్షభ = పురుషశ్రేష్ఠుడా! కాలే=చౌర్యము చేసే కాలము నందు, దృష్టః=చూడబడినవాడు, గృహీతశ్చైవ=గ్రహింపబడినవాడు, పృష్టశ్చ =ప్రశ్నింపబడినవాడు, సకారణః=కారణముతో గూడినవాడు అయిన, చోరః= చోరుడు, ధనలోభాత్ = ధనమునందు లోభమువలన, న ముచ్యతే కచ్చిత్ = విడువబడుట లేదుకదా!

తా. ఓ పురుషశ్రేష్ఠుడా! చౌర్యము చేయు సమయమునందు చూడబడి, పట్టుబడి, ప్రశ్నించగా చౌర్యము చేసి నట్లు నిర్ధారణ చేయుటకు తగిన కారణ ములు గల చోరుని ధనలోభముచే విడచివేయుటలేదు కదా! 57

మూ. వ్యసనే కచ్చిదాఢ్యస్య దుర్గతస్య చ రాఘవ,
అర్థం విరాగాః పశ్యన్తి తవామాత్యా బహుశ్రుతాః. 58

ప్ర. అ. రాఘవ = ఓ భరతుడా! బహుశ్రుతాః=అధిక మైన విద్య గల, తవ అమాత్యాః = నీ మంత్రులు, ఆఢ్యస్య = ధనికునియొక్క, దుర్గతస్య చ= దరిద్రునియొక్క, వ్యసనే = కష్టసమయమునందు, అర్థమ్ = వ్యవహారమును, విరాగాః = పక్షపాతబుద్ధి లేనివారై, పశ్యన్తి కచ్చిత్ = చూచుచున్నారు కదా!

తా. భరతా! మంచి విద్యావంతు లైన నీ మంత్రులు, ధనికునకు కష్టము వచ్చి నపుడును, దరిద్రునకు కష్టము వచ్చినపుడును ఇతడు ధనికుడు, ఇతడు దరిద్రుడు అను పక్షపాతబుద్ధి లేక వ్యవహారనిర్ణయము చేయుచున్నారు కదా!

మూ. యాని మిథ్యాభిశస్తానాం పతన్త్యశ్రూణి రాఘవ,
తాని పుత్రపశూన్ ఘ్నన్తి ప్రీత్యర్థమనుశాసతః. 59

ప్ర. అ. రాఘవ = భరతుడా! మిథ్యాభిశస్తానామ్ = లేని అపరాధము

మోపి నిందింప బడినవారియొక్క, యాని = ఏ, ఆశ్రూణి = కన్నీళ్లు, పతన్తి = పడునో, తాని = అవి, పిత్యర్థమ్ = తన సంతోషముకొరకు, (ఇష్టము వచ్చి నట్లు), అనుశాసతః = శాసించువానియొక్క, పుత్రపశూన్ = పుత్రులను, పశువు లను, ఘ్నన్తి = చంపును.

తా. భరతుడా! ఎవ డైన రాజు తన ఇష్టము వచ్చి నట్లు శాసనము చేయుచు, ఎవరిపై లేని అపరాధమును మోపి శిక్షించునో అతడు కార్చిన కన్నీళ్లు ఆ రాజు పుత్రపశ్వాదులను నశింపచేయును. 59

మూ. కచ్చిత్ వృద్ధాంశ్చ బాలాంశ్చ వైద్యముఖ్యాంశ్చ రాఘవ,
దానేన మనసా వాచా త్రిభిరేతైర్బుభూషసే. 60

ప్ర. అ. రాఘవ = ఓ భరతుడా! వృద్ధాంశ్చ = వృద్ధులను, బాలాంశ్చ = బాలురను, వైద్యముఖ్యాంశ్చ = పండితశ్రేష్ఠులను, దానేన = దానముచేత, మనసా = మనస్సుచేత, వాచా = వాక్కు చేత, ఏతైః = ఈ, త్రిభిః = మూడింటి చేత, బుభూషసే కచ్చిత్ = పొందగోరుచున్నావు కదా?

తా. భరతుడా! వృద్ధులను, బాలురను, ఉత్తము లైన పండితులను దానము, మనస్సు, వాక్కు, అను మూడింటిచే, వశము చేసికొనుటకు ప్రయ త్నించుచున్నావు కదా? 60

మూ. కచ్చిద్గురూంశ్చ వృద్ధాంశ్చ తాపసాన్ దేవతాతిథీన్,
చైత్యాంశ్చ సర్వాన్ సిద్ధార్థాన్ బ్రాహ్మణాంశ్చ నమస్యసి.

ప్ర. అ. గురూంశ్చ = గురువులను, వృద్ధాంశ్చ = వృద్ధులను, తాపసాన్ = మునులను, దేవతాతిథీన్ = దేవతలను, అతిథులను, చైత్యాంశ్చ = దేవాలయము లను, సిద్ధార్థాన్ = కృతార్థు లైన, బ్రాహ్మణాంశ్చ = బ్రాహ్మణులను, సర్వాన్ = అందరిని, నమస్యసి కచ్చిత్ = నమస్కరించుచున్నావు కదా?

తా. గురువులకు, వృద్ధులకు, మునులకు, దేవతలకు, అతిథులకు, చైత్యములకు, కృతార్థు లైన బ్రాహ్మణులకు నమస్కారము చేయుచున్నావు కదా? 61

మూ. కచ్చిదర్థేన వా ధర్మమర్థం ధర్మేణ వా పునః,
ఉభౌ వా ప్రీతిలోభేన కామేన చ న బాధసే. 62

ప్ర. అ. అర్థేన = అర్థముచేత, ధర్మం వా = ధర్మమును కాని, ధర్మేణ = ధర్మముచేత, అర్థం వా పునః = అర్థమును కాని, ప్రీతిలోభేన = సుఖమునందు ఆశచే, కామేన = కామముచేత, ఉభౌ = ధర్మార్థములు రెండింటిని కాని, న బాధసే కచ్చిత్ = బాధించుటలేదుకదా?

తా. నీవు అర్థముచేత ధర్మమును కాని, ధర్మముచేత అర్థమును కాని, అధికసుఖాసక్తుడ వై, కామముచేత ధర్మార్థములను కాని బాధించుటలేదు కదా?

మూ. కచ్చిదర్థం చ ధర్మం చ కామం చ జయతాం వర,
విభజ్య కాలే కాలజ్ఞ సర్వాన్ వరద సేవసే. 63

ప్ర. అ. జయతామ్ = జయించువారిలో, వర = శ్రేష్ఠుడా! కాలజ్ఞ = = కాలము తెలిసినవాడా! వరద = వరముల నిచ్చువాడా, (శ్రేష్ఠుడా), అర్థం చ = అర్థమును, ధర్మం చ = ధర్మమును, కామం చ = కామమును, సర్వాన్ = అన్నింటిని, కాలే = తగిన కాలమునందు, విభజ్య = విభజించి, సేవసే కచ్చిత్ = సేవించుచున్నావు కదా!

తా. విజయమును సాధింపగలవాడవు, కాలమును తెలిసినవాడవు, శ్రేష్ఠుడవు అయిన ఓ భరతా! నీవు ధర్మార్థకామముల నన్నింటిని వాటికి తగు కాలమును విభజించి సేవించుచున్నావు కదా? 63

మూ. కచ్చిత్తే బ్రాహ్మణాః శర్మ సర్వశాస్త్రార్థకోవిదాః.
ఆశంసన్తే మహాప్రాజ్ఞ పౌరజానపదైస్సహ. 64

ప్ర. అ. మహాప్రాజ్ఞ = ఓ మహాబుద్ధిమంతుడా! సర్వశాస్త్రార్థకోవిదాః = సమస్తమైన శాస్త్రార్థములందు పండితులైన, బ్రాహ్మణాః = బ్రాహ్మణులు, పౌరజానపదైస్సహ = పౌరులతోను, జానపదులతోను కూడ, తే = నీయొక్క, శర్మ = సౌఖ్యమును, ఆశంసన్తే కచ్చిత్ = కోరుచున్నారు కదా?

తా. మహాబుద్ధిమంతుడ వైన ఓ భరతా! సమస్తమైన శాస్త్రార్థము

లందు పండితు లైన బ్రాహ్మణులు, నీకు, నీ రాజ్యములోని పౌరులకు, జానపదు లకు, సౌఖ్యము కలుగవలె నని కోరుచున్నారు కదా?

మూ. నాస్తిక్యమనృతం క్రోధం ప్రమాదం దీర్ఘసూత్రతామ్,
అదర్శనం జ్ఞానవతా మాలస్యం పంచవృత్తితామ్. 65

ఏకచింతనమర్థానామనర్థజ్ఞైశ్చ మన్త్రిణమ్,
నిశ్చితానామనారమ్భం మన్త్రిస్యాపరిరక్షణమ్. 66

మఙ్గలస్యాప్రయోగం చ ప్రత్యుత్థానం చ సర్వతః,
కచ్చిత్త్వం వర్జయస్యేతాన్ రాజదోషాంశ్చతుర్దశ. 67

ప్ర. అ. నాస్తిక్యమ్ = నాస్తికత్వమును, అనృతమ్ = అసత్యమును, క్రోధమ్=కోపమును, ప్రమాదమ్=ఏమరుపాటును, దీర్ఘసూత్రతామ్=ఆలోచనల తోనే కాలము గడిపివేయుచు ఆలస్యముగా పనిచేయుటను, జ్ఞానవతామ్ = జ్ఞాన వంతుల యొక్క, అదర్శనమ్=దర్శనము చేయకుండుటను, ఆలస్యమ్=సోమరి తనమును, పఞ్చవృత్తితామ్=పంచేంద్రియములకు వశ మగుటకు, అర్థానామ్ = కార్యములయొక్క, ఏకచింతనమ్=ఒక్కడే ఆలోచించుచుటను, అనర్థజ్ఞైః=కార్య ములు తెలియనివారితో కూడ, మన్త్రిణమ్=ఆలోచన చేయుటను, నిశ్చితానామ్= నిశ్చయించబడిన కార్యములయొక్క, అనారమ్భమ్ = ఆరంభము చేయకపోవు టను, మన్త్రిస్య=ఆలోచనయొక్క, అపరిరక్షణమ్=రక్షించక పోవుటను, మంగ ళస్య = మంగళముయొక్క, అప్రయోగం చ = ప్రయోగము చేయకపోవుటను, సర్వతః=అంతట, ప్రత్యుత్థానం చ = ఎదురొక్కనుటను, ఏతాన్=ఈ, చతుర్దశ =పదునాలుగు, రాజదోషాన్=రాజుయొక్క దోషములను, త్వమ్ = నీవు, వర్జ యసి కచ్చిత్=విడిచిపెట్టుచున్నావు కదా?

తా. నాస్తికత్వము, అసత్యము, క్రోధము, ఏమరపాటు, ఏ కార్యముల విషయమునను నిర్ణయము తీసుకొనకుండగ దీర్ఘాలోచన చేయుట, జ్ఞానవంతు లను నిర్లక్ష్యము చేయుట, సోమరితనము, ఇంద్రియములకు వశుడగుట, మంత్రు లెందుకు అని తాను ఒక్కడే ఆలోచన చేయుట, విషయము అర్థము కానివారితో ఆలోచనలు చేయుట, నిర్ణయించిన కార్యములు ప్రారంభించకపోవుట, ఆలోచన లను రహస్యముగా ఉంచకపోవుట, మంగళకర మైన పనులు చేయకపోవుట,

చాలామంది శత్రువులను ఒకే కాలమునందు ఎదిరించుట అనునవి పదునాలుగు రాజదోషములు; నీవు వీటిని త్యజించుచున్నావుకదా: 67

మూ. దశపంచచతుర్వర్గాన్ సప్తవర్గం చ తత్త్వతః,
అష్టవర్గం త్రివర్గం చ విద్యాస్తిస్రశ్చ రాఘవ. 68

ఇన్ద్రియాణాం జయం బుద్ధ్యా షాడ్గుణ్యం దైవమానుషమ్,
కృత్యం వింశతివర్గం చ తథా ప్రకృతిమణ్డలమ్. 69

యాత్రాదణ్డవిధానం చ ద్వియోనీ సంధివిగ్రహౌ,
కచ్చిదేతాన్ మహాప్రాజ్ఞ యథావదనుమన్యసే. 70

ప్ర. అ. మహాప్రాజ్ఞ:=మహాబుద్ధిశాలి వైన, రాఘవ:=ఓ భరతుడా: దశ పంచచతుర్వర్గాన్ = పది, ఐదు, నాలుగువర్గములను, సప్తవర్గం చ = ఏడింటి వర్గమును, అష్టవర్గమ్ = ఎనిమిదింటి వర్గమును, త్రివర్గం చ = మూడింటి వర్గమును, తిస్రః = మూడు, విద్యాః చ = విద్యలను, ఇన్ద్రియాణామ్ = ఇంద్రియములయొక్క, జయమ్ = జయమును, షాడ్గుణ్యమ్ = ఆరు గుణములను, దైవమానుషమ్ = దైవమువలనను, మనుష్యుల వలనను వచ్చిన ఆపదలను, కృత్యమ్ = కృత్యమును, వింశతివర్గం చ = ఇరువదింటి వర్గమును, తథా = మరియు, ప్రకృతిమణ్డలమ్ = ప్రకృతులను, మండలమును, యాత్రాదణ్డవిధానం చ = యాత్రావిధానమును, సేనావిధానమును, ద్వియోనీ = రెండుకారణము లైన, సంధి విగ్రహౌ = సంధి విగ్రహములను, తత్త్వతః = యథార్థముగా, బుద్ధ్వా = తెలుసుకొని, ఏతాన్ = వీటిని, యథావత్ = తగు విధముగా, అనుమన్యసే కచ్చిత్ = అనుసరించుచున్నావు కదా?

తా. మహాబుద్ధిశాలి వైన ఓ భరతుడా: దశవర్గము, పంచవర్గము, చతుర్వర్గము, సప్తవర్గము, అష్టవర్గము, త్రివర్గము, మూడు విద్యలు, ఇంద్రియ జయము, షాడ్గుణ్యము, దైవమానుషములు, కృత్యము, వింశతివర్గము, ప్రకృతులు, మండలము, యాత్రావిధానము, దండవిధానము, సంధి విగ్రహములను రెండు కారణములు, వీటి నన్నింటిని యథాతథముగా అర్థము చేసికొని అనుసరించుచున్నావు కదా? 68-70

వి. **దశవర్గము** :— మృగయాక్షో దివాస్వాపః పరీవాదః స్త్రియో మదః
తౌర్యత్రికం వృథాట్యా చ కామజో దశకో గుణః.

అని మనువు చెప్పి నట్లు వేట, జూదము, పగటి నిద్ర, ఇతరులను నిందించుచు మాటలాడుట, స్త్రీలు. మదము, (మద్యపానాదులవలన,) తౌర్యత్రికము (నృత్త గీత-వాద్యములు), వ్యర్థముగా తిరుగుట అను పది కామమువలన కలుగు గుణములు. లేదా

లుబ్ధః క్రూరోఽలసోఽసత్యః ప్రమాదీ భీరురస్థిరః,
మూఢోఽనయోఽవమన్తా చ సుఖచ్ఛేద్యో రిపుర్మతః.

(లుబ్ధుడు, క్రూరుడు, అలసుడు, అసత్యవాది, ఏమరుపాటుతో ఉండువాడు, పిరికివాడు, స్థైర్యము లేనివాడు, మూఢుడు, నీతిలేనివాడు, అందరినీ అవమానించువాడు అయిన శత్రువును అనాయాసముగా ఓడించవచ్చును.) అని చెప్పిన గుణములే దశవర్గము.

పంచవర్గము :- ఉదకదుర్గము, పార్వతదుర్గము, వృక్షదుర్గము, ఐరిణ దుర్గము (చవటపట్టిచేత వీర్పడిన దుర్గము) ధాన్వనదుర్గము, (ఎడారి) అను ఐదు దుర్గములు. లేదా శత్రువు, ద్రవ్యము, స్త్రీలు, పరుషవాక్కు, అపరాధము వీటివలన కలుగు పంచవిధ వైరము పంచవర్గము.

"సాపత్న్యం వస్తుజం స్త్రీజం వాగ్జాతమపరాధజమ్,
వైరప్రభేదనిపుణైర్వైరం పఞ్చవిధం స్మృతమ్".

చతుర్వర్గము :- సామ, దాన, భేద, దండములు; లేదా

"పౌరసం తన్తుసంబన్ధం తథా వంశక్రమాగతమ్,
రక్షితం వ్యసనేభ్యశ్చ మిత్రం జ్ఞేయం చతుర్విధమ్."

అని కామందకుడు చెప్పి నట్లు రక్తసంబంధముచేత వీర్పడినవారు, తంతు సంబంధముచేత (వివాహాదిసంబంధములచేత) వీర్పడినవారు, వంశక్రమాగతులు, వ్యసనములనుండి రక్షింపబడినవారు అను చతుర్విధమిత్రులు; లేదా-

"న్యాయేనార్జన మర్థస్య రక్షణం వర్ధనం తథా,
సత్పాత్రే ప్రతిపత్తిశ్చ రాజవృత్తం చతుర్విధమ్."

"ధనమును న్యాయముగా ఆర్జించుట, రక్షించుట, వృద్ధి పొందించుట, సత్పాత్ర యందు ఇచ్చుట అని రాజవృత్తము నాలుగు విధములు" అని కామందకీయ ములో చెప్పిన చతుర్విధరాజవృత్తము చతుర్వర్గము.

సప్తవర్గము :- స్వామి, అమాత్యులు, రాష్ట్రము, దుర్గము, కోశము, సైన్యము, మిత్రుడు అను రాజ్యమునకు సంబంధించిన సప్తాంగములు. ఇవి పర స్పరోపకారకములు.

"స్వామ్యమాత్యాశ్చ రాష్ట్రం చ దుర్గం కోశో బలం సుహృత్,
పరస్పరోపకారీదం రాజ్యం సప్తాఙ్గముచ్యతే".

అని చెప్పిన సప్తాంగములు లేదా. "తనవాడు, మిత్రుడు, ఆశ్రితుడు, బం ధుత్వము కలవాడు, కార్యముచే ఏర్పడినవాడు, భృత్యుడు, ఉపకారములు చేయుటచే లభించినవాడు అని స్వపక్షమునకు చెందినవారు ఏడు విధములు.

"నిజోఽథ మైత్రశ్చ సమాశ్రితశ్చ
సుబన్ధుజః కార్యసముద్భవశ్చ,
భృతో గృహీతో వివిధోపచారైః
పక్షం బుధాః సప్తవిధం వదన్తి".

అని చెప్పిన సప్తవిధస్వపక్షీయులు లేదా. ఏడు ప్రధాన వ్యూహములు.

"శ్యేనః సూచీ చ వజ్రశ్చ శకటో మకరస్తథా,
దణ్డాఖ్యః పద్మనామా చ వ్యూహాః సప్త ప్రధానతః."

(వ్యూహము అనగా సేనను యుద్ధరంగమునందు నిలుపు విధానము. శ్యేనము, సూచి, వజ్రము, శకటము, మకరము, దండము, పద్మము అని ప్రధాన మైన వ్యూహములు ఏడు).

అష్టవర్గము :- "కృషివాణిజ్యదుర్గాణి సేతుః కుఞ్జరబన్ధనమ్,
ఖన్యాకరః కరాదానం శూన్యానాం చ నివేశనమ్,
అష్టవర్గమిమం సాధు స్వాస్థవృత్తో న లోపయేత్".

"మంచి పరిపాలనావిధానమును అనుసరించు రాజు, వ్యవసాయము, వర్త కము, దుర్గములు, సేతువులు, ఏనుగులను బంధించు (పట్టు) అడవులు, గనులు,

పన్నులు గ్రహించుట, జనశూన్యప్రదేశములలో జనులను నివసింపచేయుట అను ఈ ఎనిమిదింటికి లోపము రాకుండగ చూచుకొనవలెను" అని చెప్పిన ఎనిమిదింటి సముదాయము. లేదా-

"పైశున్యం సాహసం ద్రోహ ఈర్ష్యాసూయార్థదూషణమ్,
వాగ్దణ్డయోశ్చ పారుష్యం క్రోధజోఒపి గుణోష్టకః".

"చెవులు కొరుకుట, సాహసము, ద్రోహము, ఇతరుల ధనమును అపహరించుట, ఈర్ష్య (ఇతరుల అభివృద్ధి చూచి ఓర్వలేకపోవుట) అసూయ (గుణములను దోషములుగా చిత్రించుట), వాక్పారుష్యము, దండపారుష్యము అనునవి క్రోధజము లైన ఎనిమిది గుణములు"అని చెప్పిన ఎనిమిదింటి సముదాయము.

త్రివర్గము :- ధర్మార్థకామములు. లేదా ప్రభుమంత్రోత్సాహశక్తులు. లేదా పరుల క్షయము, స్థానము, వృద్ధి. "క్షయః స్థానం చ వృద్ధిశ్చ త్రివర్గో నీతివేదినామ్"అని అమరము. లేదా-

"వస్తుష్వశక్యేషు సముద్యమశ్చ
శక్యేషు మోహాదసముద్యమశ్చ,
శక్యేష్వకాలేషు సముద్యమశ్చ
త్రిధైవ కార్యవ్యసనం వదన్తి".

"శక్యము కాని పనులు చేయుటకు ఉద్యమించుట, అజ్ఞానవశముచే శక్యమైన పనులు చేయుటకు ప్రయత్నము చేయకపోవుట, శక్య మైన పనులను చేయుటకు సమయము కాని సమయమున ప్రయత్నించుట అనునవి మూడు విధము లైన కార్యవ్యసనము"అని చెప్పిన వ్యసనత్రయము.

మూడు విద్యలు :- త్రయి, వార్త, దండనీతి అనునవి. 'త్రయి' అనగా వేదత్రయము. 'వార్త'అనగా వ్యవసాయము, గోరక్షణము, వర్తకము. 'దండనీతి' అనగా రాజనీతి.

షాడ్గుణ్యము :- సంధి, విగ్రహము (విరోధము పెట్టుకొనుట), దండెత్తి వెళ్లుట (యానము), ఆసనము (కాలమునకై ప్రతీక్షించుట) ద్వైధీభావము (దుర్బలుడు ప్రబలు లైన ఇద్దరు శత్రువులతో మాటలతో మాత్రము మంచిగా ఉండుట) సమాశ్రయణము (బలవంతుని ఆశ్రయించుట) అను ఆరు గుణములు.

దైవమానుషమ్=దైవమువలన వచ్చిన ఐదు విధముల ఆపద, మనుష్యుల వలన వచ్చు ఐదు విధముల ఆపద.

"హుతాశనో జలం వ్యాధిర్దుర్భిక్షం మరణం తథా,
ఇతి పంచవిధం దైవం మానుషం వ్యసనం పరమ్,
ఆయుక్తేభ్యశ్చ చోరేభ్యః పరేభ్యో రాజవల్లభాత్,
పృథివీపతితోభాచ్చ వ్యసనం పఞ్చధా భవేత్".

అని కామందకుడు చెప్పి నట్లుగా- అగ్ని, జలము, వ్యాధులు, దుర్భిక్షము, మరణమువనునవి దైవమువలన వచ్చిన ఆపదలు. అధికారులు, దొంగలు, శత్రువులు, రాజసన్నిహితులు, రాజుదురాశ- వీటివలన కలిగినవి మానుషాపదలు.

కృత్యము:- శత్రుపక్షములోని- జీతము దొరకని లుబ్ధులూ, అవమానింపబడిన ఆత్మాభిమానవంతులూ, నిష్కారణముగా కోపింపచేయబడినవారూ, భయపెట్టబడిన ధీరులూ అను నాలుగు విధాల జనులను, వారికి కావలసిన వస్తువులు ఇచ్చి తన వైపు త్రిప్పుకొనుట-

"అలబ్ధవేతనో లుబ్ధో మానీ చావ్యవమానితః,
క్రుద్ధశ్చ కోపితోఽకస్మాత్తథాఽభీతశ్చ భీషితః,
యథాభిలషితైః కామైర్భిన్ద్యాదేతాం శ్చతుర్విధాన్".

—కామందకనీతి.

వింశతివర్గము :- ఎట్టి పరిస్థితులలోను సంధి చేసికొనుటకు తగనివారూ విరోధముచేతనే సాధించతగినవారూ అయిన ఇరవై విధాల శత్రువుల సముదాయము.

"బాలో వృద్ధో దీర్ఘరోగీ తథా జ్ఞాతిబహిష్కృతః,
భీరుకో భీరుజనకో లుబ్ధో లుబ్ధజనస్తథా,
విరక్తప్రకృతిశ్చైవ విషయేష్వతిసక్తిమాన్,
అనేకచిత్తమన్త్రశ్చ దేవబ్రాహ్మణనిన్దకః,
దైవోపహతకశ్చైవ దైవచిన్తక ఏవ చ.
దుర్భిక్షవ్యసనోపేతః బలవ్యసనసంకులః,
అదేశస్థో బహురిపుర్యుక్తోఽకాలేన యశ్చ సః.

సత్యధర్మవ్యపేతశ్చ వింశతిః పురుషా అమీ,
ఏతైః సన్ధిం న కుర్వీత విగృహ్ణీయాత్తు కేవలమ్".

"చిన్నవాడు, వృద్ధుడు, దీర్ఘరోగముతో బాధపడుచున్నవాడు, బంధువులు బహిష్కరించినవాడు, పిరికివాడు, పిరికిపంద లైన జనము కలవాడు, లోభి, లుబ్ధు లైన జనులు కలవాడు, అమాత్యాదిప్రకృతుల ప్రేమను చూరకొననివాడు, ఎక్కువ భోగలాలసుడు, చపలచిత్తము, వివిధఆలోచనలు కలవాడు, దేవబ్రాహ్మణులను నిందించువాడు, దైవోపహతుడు (మునిశాపాదులచేత కొట్టబడినవాడు), దైవచింతకుడు (అన్నియు దైవమే చేకూర్చునులే అని పురుషప్రయత్నము చేయక కూర్చున్నవాడు), రాజ్యములో దుర్భిక్షము వీర్వడినవాడు, వ్యసనములో చిక్కుకొన్న సేన కలవాడు, స్వదేశములో ఉండనివాడు, చాలమంది శత్రువులు కలవాడు, కాలము ప్రతికూలముగా ఉన్నవాడు, సత్యము, ధర్మము లేనివాడు అని ఇరువది విధముల శత్రువులతో సంధి చేసుకొనగూడదు. విరోధమే చేయవలెను" అని చెప్పబడిన ఇరువదిమంది వర్గము. లేదా- విగ్రహకారణము లైన ఇరువదింటి సముదాయము వింశతిగణము. వాటిని కామందకుడు ఈ విధముగ చెప్పి ఉన్నాడు-

"రాజ్యస్త్రీస్థానదేశానాం జ్ఞాతీనాం చ ధనస్య చ,
అపహారో మదో మానః పీడా వైషయికీ తథా,

జ్ఞానార్థశక్తిధర్మాణాం విఘాతో దైవమేవ చ,
మిత్రార్థయోశ్చావమానస్తథా బన్ధువినాశనమ్,

భూతానుగ్రహవిచ్ఛేదస్తథా మణ్డలదూషణమ్,
ఏకార్థాభినివేశిత్వ మితి విగ్రహయోనయః.

"రాజ్య-స్త్రీ-స్థాన-దేశ-జ్ఞాతి- ధనములను అపహరించుట, మదము, దురభిమానము, దేశమును పీడించుట, జ్ఞాన-అర్థ-శక్తి-ధర్మములకు విఘాతము కలిగించుట, మిత్రులను, వారి అర్థమును అవమానించుట, బంధువులను నశింపచేయుట, ఇంద్రాదిదేవతల విరోధము, జనులకు ప్రేమలేకపోవుట, మండలమును హింసించుట, ఒకే కార్యమునందు తగని పట్టుదల ఇవి విగ్రహమును (విరోధమును) కొనసాగించుటకు కారణములు.

ప్రకృతులు:- అమాత్యులు, రాష్ట్రము, దుర్గములు, ధనాగారము, దండము ఈ ఐదూ ప్రకృతులు.

"అమాత్యరాష్ట్రదుర్గాణి కోశో దణ్డశ్చ పఞ్చమః,
ఏతాః ప్రకృతయస్తద్జ్ఞైర్విజిగీషో రుదాహృతాః".

—కామందక నీతిశాస్త్రము.

మండలము :- విజిగీషువునకు (తన రాజ్యమును విస్తరింపచేయవలె నని అనుకొనుచున్న రాజు విజిగీషువు) చుట్టుప్రక్కల ఉన్న పదకొండు విధము లైన రాజుల సముదాయము. మధ్య విజుగీషువు. వానికి ముందు శత్రువు, మిత్రుడు, శత్రుమిత్రుడు, మిత్రశత్రువు, శత్రుమిత్రమిత్రుడు అని ఐదుగు రుందురు. పృష్ఠ భాగమునందు పార్ష్ణిగ్రాహుడు, ఆక్రందుడు, పార్ష్ణిగ్రాహాసారుడు, ఆక్రందా సారుడు అని నలుగురు ఉందురు. పార్శ్వమునం దున్నవాడు మధ్యస్థుడు. వారికి బైట నున్నవాడు ఉదాసీనుడు. ఇది ద్వాదశరాజమండలము.

"సంపన్నస్తు ప్రకృతిభిర్మహోత్సాహః కృతశ్రమః,
జేతుమీషణశీలశ్చ విజిగీషురితి స్మృతః.

అరిర్మిత్రమరేర్మిత్రం మిత్రామిత్రమతః పరమ్,
అథారిమిత్రమిత్రం చ విజిగీషోః పురఃసరాః.

పార్ష్ణిగ్రాహస్తతః పశ్చాదాక్రన్దస్తదనన్తరమ్,
ఆసారావనయోశ్చైవ విజిగీషోస్తు పృష్ఠతః.

అరేశ్చ విజిగీషోశ్చ మధ్యమో భూమ్యనన్తరః,
అనుగ్రహే సంహతయోర్వ్యస్తయోర్నిగ్రహే ప్రభుః.

మణ్డలాద్బహిరేతేషాముదాసీనో బలాధికః,
అనుగ్రహే సంహతానాం వ్యస్తానాం చ వధే ప్రభుః."

—కామందక నీతిశాస్త్రము.

ద్వియోనీ సంధివిగ్రహౌ :- సంధివిగ్రహాదిషడ్గుణములలో సంధివిగ్రహ ములు ప్రదానములు. యాన- ఆసనములకు మూలము విగ్రహము. ద్వైధీభావ- సమాశ్రయణములకు సంధి మూలము.

"యానాసనే విగ్రహస్య రూపం సద్భిరితి స్మృతమ్,
సన్ధేశ్చ సన్ధిమార్గజ్ఞైర్విధీభావసమాశ్రయో."

- కామందక నీతిశాస్త్రము. 68-70

మూ. మన్త్రిభిస్త్వం యథోద్దిష్టైశ్చతుర్భిస్త్రిభిరేవ వా,
కచ్చిన్మన్త్రయసే మన్త్రం మన్త్రిభిర్వా సమైరపి. 71

ప్ర. అ. త్వమ్=నీవు, యథోద్దిష్టైః=శాస్త్రములలో చెప్పబడిన, చతుర్భిః = నలుగురు కాని, త్రిభిరేవ వా = ముగ్గురు కాని, మన్త్రిభిః = మంత్రులతో, సమైః=కలిసి ఉన్నవారితోను, పృథైశ్చ=ఒక్కరొక్కరుగా ఉన్నవారితోను, మిథః = రహస్యముసండు, మన్త్రమ్ = ఆలోచనను, మన్త్రయసే కచ్చిత్=ఆలోచించుచున్నావుకదా: (చేయుచున్నావుకదా).

తా. నీవు శాస్త్రోక్తలక్షణములు గల ముగ్గురు లేక నలుగురు మంత్రులతో, అందరితో కలిసి గాని, వేరు వేరుగా గాని రహస్యముగా, ఆలోచన చేయుచున్నావుకదా? 71

మూ. కచ్చిత్తే సఫలా వేదాః కచ్చిత్తే సఫలాః క్రియాః,
కచ్చిత్తే సఫలా దారాః కచ్చిత్తే సఫలం శ్రుతమ్. 72

ప్ర. అ. తే=నీయొక్క, వేదాః = వేదములు, సఫలాః కచ్చిత్=సఫలములు అగుచున్నవా : తే క్రియాః = నీ పనులు, సఫలాః కచ్చిత్ = సఫలములగుచున్నవా: తే దారాః=నీ భార్య, సఫలాః కచ్చిత్ = సఫల మైనదా : తే శ్రుతమ్ = నీ శాస్త్రశ్రవణము, సఫలం కచ్చిత్ = సఫలమైనదా:

తా. నీవు చదివిన వేదములు, నీవు తలపెట్టిన పనులు, నీ భార్య, నీవు విన్న శాస్త్రములు సఫలములుగా ఉన్నవా? 72

మూ. కచ్చిదేషైవ తే బుద్ధిర్యథోక్తా మమ రాఘవ,
ఆయుష్యా చ యశస్యా చ ధర్మకామార్థసంహితా. 73

ప్ర. అ. రాఘవ = భరతుడా: తే బుద్ధిః = నీ బుద్ధి, ఆయుష్యా=ఆయుర్దాయము నిచ్చునదిగాను, యశస్యా చ = కీర్తి నిచ్చునదిగాను, ధర్మకామార్థ

సంహితా = ధర్మకామార్థములతో కూడినదిగాను, మమ=నాకు, (నాచేత). యథా = ఎట్లు, ఉక్తా = చెప్పబడినదో, ఏవైవ కచ్చిత్ = అట్టిదిగానే ఉన్నదా!

తా. భరతుడా! నేను కోరుకొనుచుండు విధముగా నీ బుద్ధి ధర్మకామార్థములయందు శ్రద్ధకల దై, ఆయుర్దాయమును, యశస్సును, వృద్ధిపొందించునదిగా ఉన్నదా? 73

మూ. యాం వృత్తిం వర్తతే తాతో యాం చ నః ప్రపితామహాః,
తాం వృత్తిం వర్తసే కచ్చిద్యాచ సత్పథగా శుభా. 74

ప్ర. అ. తాతః = తండ్రి, యామ్ = ఏ, వృత్తిమ్ = ఆచారమును, (పద్ధతిని), వర్తతే = ఆచరించుచున్నాడో, యామ్ = ఏ వృత్తిని, నః=మనయొక్క, ప్రపితామహాః = ముత్తాతలు మొదలైనవారు అనుసరించిరో, యా చ = ఏది, సత్పథగా = మంచిమార్గమును చేరునదో, శుభా = మంగళకర మైనదో, తామ్= అట్టి, వృత్తిమ్ = ప్రవర్తనను, వర్తసే కచ్చిత్ = అనుసరించుచున్నావు కదా!

తా. సన్మార్గమున నడిపించు, మంగళకర మైన యే ఆచారమును మన తండ్రి అనుసరించుచున్నాడో, మన ముత్తాతలు అనుసరించినారో, దానినే నీవు కూడా అనుసరించుచున్నావు కదా. 74

మూ కచ్చిత్ స్వాదు కృతం భోజ్యమేకో నాశ్నాసి రాఘవ,
కచ్చిదాశంసమానేభ్యో మిత్రేభ్యః సమ్ప్రయచ్ఛసి. 75

ప్ర. అ. రాఘవ=భరతుడా! స్వాదుకృతమ్=మధురముగా చేయబడిన, భోజ్యమ్ = అన్నమును, ఏకః = నీ వొక్కడవే, నాశ్నాసి కచ్చిత్=తినుటలేదు కదా! ఆశంసమానేభ్యః=దానిని కోరుచున్న, మిత్రేభ్యః=మిత్రులకొరకు, సమ్ప్ర యచ్ఛసి కచ్చిత్ = ఇచ్చుచున్నావుకదా?

తా. భరతుడా! వండిన మధుర మైన పదార్థములను నీవొక్కడవే భుజించకుండగా, దానియం దభిలాష గల నీ మిత్రులకు కూడ ఇచ్చుచున్నావుకదా?

మూ. రాజా తు ధర్మేణ హి పాలయిత్వా
మహామతిర్ధర్మధరః ప్రజానామ్,

అవాప్య కృత్స్నాం వసుధాం యథావ
దితశ్చ్యుతః స్వర్గముపైతి విద్వాన్. 76

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
శతతమః సర్గః.

ప్ర. అ. మహామతిః=గొప్ప బుద్ధి గల, విద్వాన్=విద్వాంసు డైన, రాజా తు=రాజు, కృత్స్నామ్=సమస్త మైన, వసుధామ్=భూమిని, అవాప్య=పొంది, ప్రజానామ్=ప్రజలకు, దణ్డధరః=దండమును ఇచ్చుచున్న వాడై, యథావత్=యథాశాస్త్రముగ, ధర్మేణ=ధర్మముచేత, పాలయిత్వా=పరిపాలించి, ఇతః=ఈ లోకమునుండి, చ్యుతః=జారినవాడై, స్వర్గమ్=స్వర్గమును, ఉపైతి హి=పొందును కదా?

తా. మహాబుద్ధిశాలి, విద్వాంసుడు అయిన రాజు, సమస్తరాజ్యమును పొంది, ప్రజలను తగు విధముగా దండించుచు, యథాశాస్త్రముగా ధర్మము ప్రకారము పరిపాలించుచు, మరణానంతరము స్వర్గమునకు వెళ్లును కదా. 76

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో
నూరవ సర్గ సమాప్తము.

అథ ఏకశతతమః సర్గః

[శ్రీరాముడు భరతు డడవికి వచ్చుటకు కారణ మడుగుట. భరతు డాయనను రాజ్యము స్వీకరింపు మని కోరుట. రాముడు అంగీ కలు అంగీకరింపకుండుట.]

మూ. తం తు రామః సమాశ్వాస్య భ్రాతరం గురువత్సలమ్,
లక్ష్మణేన సహ భ్రాత్రా ప్రష్టుం సముపచక్రమే. 1

ప్ర. అ. భ్రాత్రా = సోదరు డైన, లక్ష్మణేన సహా = లక్ష్మణునితో కూడిన, రామః = రాముడు, గురువత్సలమ్ = పెద్దలయందు ప్రేమగల, భ్రాతరమ్ = సోదరు డైన, తమ్ = ఆ భరతుని, ప్రష్టుమ్ = ప్రశ్నించుటకు, సముపచక్రమే = ప్రారంభించెను.

తా. లక్ష్మణసమేతు డైన ఆ రాముడు, పెద్దలయందు ప్రేమ గల ఆ భరతుని ఓదార్చి, యిట్లు ప్రశ్నించుటకు ప్రారంభించెను. 1

మూ. కిమేతదిచ్ఛేయమహం శ్రోతుం ప్రవ్యాహృతం త్వయా,
యస్మాత్త్వమాగతో దేశమిమం చీరజటాజినః. 2

ప్ర. అ. త్వమ్ = నీవు, చీరజటాజినః = నారచీరలు, జటలు, అజినము. కలవాడ వై, యస్మాత్ = ఏ కారణమువలన, ఇమం దేశమ్ = ఈ ప్రదేశమును గూర్చి, ఆగతః = వచ్చినావో, ఏతత్ = ఈ కారణము, కిమ్ = ఏమి అని, త్వయా = నీచేత, ప్రవ్యాహృతమ్ = చెప్పబడగా, అహమ్ = నేను, శ్రోతుమ్ = వినుటకు, ఇచ్ఛేయమ్ = కోరెదను.

తా. నీవు చీరజటాజినములు ధరించి ఇక్కడకు వచ్చుటకు కారణమును తెలుసుకొనగోరుచున్నాను. చెప్పుము. 2

మూ. కిం నిమిత్తమిమం దేశం కృష్ణాజినజటాధరః,
హిత్వా రాజ్యం ప్రవిష్టస్త్వం తత్సర్వం వక్తుమర్హసి. 3

ప్ర. అ. త్వమ్ = నీవు, రాజ్యమ్ = రాజ్యమును, హిత్వా = విడిచి, కృష్ణాజినజటాధరః = కృష్ణాజినమును, జటలను, ధరించినవాడవై, కిం నిమిత్తమ్ = ఎందుకు, ఇమం దేశమ్ = ఈ ప్రదేశమును, ప్రవిష్టః = ప్రవేశించినావు; తత్ = దానిని, సర్వమ్ = అంతను, వక్తుమ్ = చెప్పుటకు, అర్హసి = తగియున్నావు.

తా. నీవు రాజ్యమును విడిచి, కృష్ణాజినజటాధారి వై, ఈ అరణ్యమునకు వచ్చుటకు కారణ మేమో సవిస్తరముగా చెప్పుము. 3

మూ. ఇత్యుక్తః కైకయీపుత్రః కాకుత్స్థేన మహాత్మనా,
ప్రగృహ్య బలవద్బాయుః ప్రాఞ్జలిర్వాక్యమబ్రవీత్. 4

ప్ర. అ. మహాత్మనా = మహాత్ముడైన, కాకుత్స్థేన = రాముని చేత, ఇతి = ఇట్లు, ఉక్తః = పలుకబడిన, కైకయీపుత్రః = భరతుడు, ప్రాఞ్జలిః = కట్టబడిన దోసిలి కలవాడై, భూయః = మరల, బలవత్ = గట్టిగా, ప్రగృహ్య = రాముని పట్టుకొని, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. భరతుడు రాముని మాటలు విని, రాముని మరల గట్టిగా కౌగలించుకొని, నమస్కరించుచు, ఇట్లు పలికెను. 4

మూ. అర్యం తాతః పరిత్యజ్య కృత్వా కర్మ సుదుష్కరమ్,
గతః స్వర్గం మహాబాహుః పుత్రశోకాభిపీడితః. 5

ప్ర. అ. మహాబాహుః = గొప్ప బాహువులు గల, తాతః = తండ్రి, ఆర్యం = పూజ్యుడవైన నిన్ను, పరిత్యజ్య = విడిచి, సుదుష్కరమ్ = చేయ శక్యము కాని, కర్మ = పనిని, కృత్వా = చేసి, పుత్రశోకాభిపీడితః = పుత్రశోకముచే పీడింపబడినవాడై, స్వర్గమ్ = స్వర్గమును గూర్చి, గతః = వెళ్ళినాడు.

తా. గొప్ప బాహువులు గల మన తండ్రి, నిన్ను అడవికి పంపి, చేయ శక్యము గాని అట్టి పనిని చేసి, పుత్రశోకము సహింపజాలక స్వర్గస్థుడయ్యెను.

మూ. స్త్రియా నియుక్తః కైకేయ్యా మమ మాత్రా పరంతప,
చకార సుమహత్పాపమిదమాత్మయశోహరమ్. 6

ప్ర. అ. పరంతప = శత్రువులను బాధించు ఓ రామా! మమ = నాయొక్క

మాత్రా = తల్లియైన, స్త్రియా = స్త్రీ యైన, కైకేయ్యా = కైకేయిచేత, నియుక్తః = ఆజ్ఞాపింపబడినవా డై, ఆత్మయశోహరమ్ = తన కీర్తిని హరించు, సుమహత్ = చాల గొప్ప, ఇదం పాపమ్ = ఈ పాపమును, చకార = చేసెను.

తా. శత్రుసంహారకుడ వైన ఓ రామా! మన తండ్రి, స్త్రీ యైన నా తల్లి కైకేయి ప్రేరేపింపగా, తన కీర్తిని అంతను నశింపచేయు ఈ మహాపాపమును చేసినాడు. 6

మూ. సా రాజ్యఫలమప్రాప్య విధవా శోకకర్శితా,
పతిష్యతి మహాఘోరే నిరయే జననీ మమ. 7

ప్ర. అ. మమ = నాయొక్క, జననీ = తల్లి యైన, సా = ఆ కైకేయి, రాజ్యఫలమ్ = రాజ్య మనే ఫలమును, ఆప్రాప్య = పొందక, విధవా = విధవ యై, శోకకర్శితా = శోకముచే కృశింపచేయబడిన దై, మహాఘోరే = చాలా ఘోర మైన, నిరయే = నరకమునందు, పతిష్యతి = పడగలదు.

తా. నా తల్లి, రాజ్యము లభింపక వైధవ్యమును మాత్రము పొంది, శోక ముచే కృశించినదై, భయంకర మైన నరకములో పడగలదు. 7

మూ. తస్య మే దాసభూతస్య ప్రసాదం కర్తుమర్హసి,
అభిషిఞ్చస్వ చాద్యైవ రాజ్యేన మఘవానివ. 8

ప్ర. అ. తస్యా = అట్టి, దాసభూతస్యా = దాసుడ వైన, మే = నాకు, ప్రసాదమ్ = అనుగ్రహమును, కర్తుమ్ = చేయుటకు, అర్హసి = తగియున్నావు. అద్యైవ = ఇపుడు, మఘవానివ = దేవేంద్రుడు వలె, రాజ్యేన = రాజ్యముచేత, అభిషిఞ్చస్వ = అభిషేకించుకొనుము.

తా. దాసుడ నైన నన్ను అనుగ్రహించి, దేవేంద్రుడు వలె ఇపుడే రాజ్యాభిషిక్తుడవు అగుము. 8

మూ. ఇమాః ప్రకృతయః సర్వా విధవా మాతరశ్చ యాః,
త్వత్సకాశమనుప్రాప్తాః ప్రసాదం కర్తుమర్హసి. 9

ప్ర. అ. ఇమాః = ఈ, సర్వాః = సమస్త మైన, ప్రకృతయః = ప్రజలు,

విధవాః = భర్త లేని, యాః మాతరశ్చ = ఏ తల్లు లున్నారో వారు, త్వత్స కాశమ్ = నీ సమీపమును. అనుప్రాప్తాః = పొంది ఉన్నారు. ప్రసాదమ్ = అనుగ్రహమును, కర్తుమ్ = చేయుటకు, అర్హసి = తగి ఉన్నావు.

తా. ఈ ప్రజలు, భర్తను కోల్పోయిన మన తల్లులు, అందరును నీ దగ్గరకు వచ్చినారు. అనుగ్రహింపుము. 9

మూ. తదానుపూర్వ్యా యుక్తం చ యుక్తం చాత్మని మానద,
రాజ్యం ప్రాప్నుహి ధర్మేణ సకామాన్ సుహృదః కురు.

ప్ర. అ. మానద = గౌరవము నిచ్చు రామా! తత్ = ఆ కారణమువలన, ఆనుపూర్వ్యా = క్రమముతో, యుక్తమ్ = కూడినది, ఆత్మని = నీయందు, యుక్తం చ = తగినది అయిన, రాజ్యమ్ = రాజ్యమును, ధర్మేణ = ధర్మముచేత, ప్రాప్నుహి = పొందుము. సుహృదః = స్నేహితులను, సకామాన్ = తీరిన కోరిక కలవారినిగా, కురు = చేయుము.

తా. గౌరవము నిచ్చు రామా! అందుచే, వంశక్రమమును బట్టి పెద్ద వాడవగు నీకు సక్రమించినదీ తగినదీ అయిన ఈ రాజ్యమును ధర్మానుసారముగా స్వీకరించి నీమిత్రుల కోరికను తీర్చుము. 10

మూ. భవత్వవిధవా భూమిః సమగ్రా పతినా త్వయా,
శశినా విమలేనేవ శారదీ రజనీ యథా. 11

ప్ర. అ. సమగ్రా = సమస్త మైన, భూమిః = భూమి, శారదీ = శరత్కాలమునకు సంబంధించిన, రజనీ యథా = రాత్రివలె, పతినా = ప్రభు వైన, త్వయా = నీచేత, విమలేన = స్వచ్ఛ మైన, శశినా ఇవ = చంద్రునిచేత వలె, అవిధవా = విధవకానిదిగా, భవతు = అగుగాక.

తా. శరత్కాలరాత్రి నిర్మల మైన చంద్రుని పొంది నట్లు, సమస్త మైన ఈ భూమి నిన్ను ప్రభువుగా పొంది సనాథురాలు అగుగాక. 11

మూ. ఏభిశ్చ సచివైః సార్ధం శిరసా యాచితో మయా,
భ్రాతుః శిష్యస్య దాసస్య ప్రసాదం కర్తుమర్హసి. 12

ప్ర. అ. ఏభిః = ఈ, సచివైః సార్ధమ్ = మంత్రులతో కూడ, మయా= = నాచేత, శిరసా = శిరస్సుతో, యాచితః = యాచింపబడినావు. భ్రాతుః = సోదరుడను, శిష్యస్య = శిష్యుడను, దాసస్య = దాసుడను అయిన నాకు, ప్రసాదమ్ = అనుగ్రహమును, కర్తుమ్ = చేయుటకు, అర్హసి = తగి ఉన్నావు.

తా. ఈ సచివులు, నేను, అందరము కూడా శిరస్సు వంచి నమస్కరించుచు, నిన్ను ప్రార్థించుచున్నాము. నీ సోదరుడను, శిష్యుడను, దాసుడను అయిన నన్ను అనుగ్రహింపుము. 12

మూ. తదిదం శాశ్వతం పిత్र్యం సర్వం ప్రకృతిమణ్డలమ్,
పూజితం పురుషవ్యాఘ్ర నాతిక్రమితుమర్హసి. 13

ప్ర. అ. పురుషవ్యాఘ్రః = పురుషులలో శ్రేష్ఠుడా! తత్ = ఆ కారణము వలన, శాశ్వతమ్=శాశ్వత మైనది (పరంపరాగతము) పిత్र్యమ్=తండ్రినుండి వచ్చినది, పూజితమ్ = పూజింపబడినది అయిన, సర్వమ్ = సమస్త మైన, ఇదమ్ = ఈ, ప్రకృతిమణ్డలమ్ = ప్రకృతిమండలమును, అతిక్రమితుమ్ = అతిక్రమించుటకు, నార్హసి=తగవు.

తా. ఓ పురుషశ్రేష్ఠుడా! వంశక్రమమున వచ్చుచున్నది, తండ్రిగారికి సంబంధించినది, గౌరవింపబడునది అయిన ఈ ప్రకృతిమండలము చేయు ప్రార్థనను కాదనకుము. 13

మూ. ఏవముక్త్వా మహాబాహుః సబాష్పః కైకయీసుతః,
రామస్య శిరసా పాదౌ జగ్రాహ విధివత్పునః. 14

ప్ర. అ. మహాబాహుః = గొప్ప బాహువులు గల, కైకయీసుతః = భరతుడు, ఏవమ్ = ఇట్లు, ఉక్త్వా = పలికి, సబాష్పః = కన్నీటితో కూడినవాడై, రామస్య = రామునియొక్క, పాదౌ=పాదములను, పునః=మరల, విధివత్ = యథాశాస్త్రముగా, శిరసా = శిరస్సుతో, జగ్రాహ = గ్రహించెను.

తా. మహాబాహు వైన భరతుడు ఇట్లు పలికి, కన్నీరు కార్చుచు మరల రాముని పాదములను శిరస్సుతో స్పృశించి నమస్కరించెను. 14

మూ. తం మత్తమివ మాతఙ్గం నిఃశ్వసన్తం పునఃపునః,
భ్రాతరం భరతం రామఃపరిష్వజ్యేదమబ్రవీత్. 15

ప్ర. అ. రామః = రాముడు, పునఃపునః = మాటిమాటికి, నిఃశ్వసన్తమ్ = నిట్టూర్చుచున్నవాడు, మత్తమ్ = మదించిన, మాతఙ్గమ్ ఇవ = ఏనుగు వలె ఉన్నవాడు అయిన, భ్రాతరమ్ = సోదరు డైన, తం భరతమ్ = ఆ భరతుని, పరిష్వజ్య = కౌగలించుకొని, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. రాముడు మాటిమాటికి నిట్టూర్చు, మదించిన ఏనుగు వలె ఉన్న సోదరు డైన ఆ భరతుని కౌగలించుకొని ఇట్లు పలికెను. 15

మూ. కులీనస్సత్త్వసమ్పన్నస్తేజస్వీ చరితవ్రతః,
రాజ్యహేతోఃకథం పాపమాచరేత్త్వద్విధో జనః. 16

ప్ర. అ. కులీనః = ఉత్తమవంశమునందు పుట్టినవాడు, సత్త్వసంపన్నః = బలముతో కూడినవాడు, తేజస్వీ = తేజశ్శాలి, చరితవ్రతః = ఆచరింపబడిన వ్రతము కలవాడు అయిన, త్వద్విధః = నీవంటి, జనః = జనుడు, రాజ్యహేతోః = రాజ్యముకొరకై, పాపమ్ = పాపమును, కథమ్ = ఎట్లు, ఆచరేత్ = చేయును.

తా. ఉత్తమకులమునందు పుట్టినవాడు, బలవంతుడు, తేజశ్శాలి, సద్వ్రతములను ఆచరించువాడు, అయిన నీవంటి జను డెవ్వడైన, రాజ్యముకొరకై పాపము చేయునా! (అనగా నీ విషయమున నా కేమియు సందేహము లేదని భావము). 16

మూ. న దోషం త్వయి పశ్యామి సూక్ష్మమప్యరిసూదన,
న చాపి జననీం బాల్యాత్త్వం విగర్హితుమర్హసి. 17

ప్ర. అ. అరిసూదనః = శత్రువులను సంహరించువాడా! త్వయి = నీయందు, సూక్ష్మమపి = చాలా చిన్న దైనను, దోషమ్ = దోషమును, న పశ్యామి = చూడను. త్వమ్ = నీవు, బాల్యాత్ = చిన్నతనమువలన, జననీం = తల్లిని, విగర్హితుమ్ = నిందించుటకు, నార్హసి చాపి = తగవు కూడ!

తా. శత్రుసంహారకుడ వైన ఓ భరతా! నీలో ఏ కొంచెము కూడ దోషము నాకు కనబడుటలేదు. బాల్యముచేత, నీవు నీ తల్లిని కూడ నిందింపవద్దు. 17

మూ. కామకారో మహాప్రాజ్ఞ గురూణాం సర్వదానఘ,
ఉపపన్నేషు దారేషు పుత్రేషు చ విధీయతే. 18

ప్ర. అ. మహాప్రాజ్ఞ = గొప్ప బుద్ధికలవాడా ! అనఘ = దోషములు లేని వాడా ! గురూణామ్ = పెద్దలకు, ఉపపన్నేషు = సమర్థులైన, దారేషు = భార్యల విషయమునందును, పుత్రేషు చ = పుత్రుల విషయమునందును, సర్వదా = ఎల్లపుడు, కామకారః = స్వేచ్ఛాచరణము, విధీయతే = విధింపబడుచున్నది.

తా. మహాబుద్ధిమంతుడవు, పాపరహితుడవు అయిన ఓ భరతా! పెద్దలు సమర్థులైన తమ భార్యాపుత్రాదులవిషయమున తమ ఇష్టము వచ్చి నట్లు చేయవచ్చు నని శాస్త్రము. 18

మూ. వయమస్య యథా లోకే సంఖ్యాతాః సౌమ్య సాధుభిః,
భార్యాః పుత్రాశ్చ శిష్యాశ్చ త్వమనుజ్ఞాతుమర్హసి. 19

ప్ర. అ. సౌమ్య = ఓ సౌమ్యుడా, లోకే = లోకమునందు, భార్యాః = భార్యలు, పుత్రాశ్చ = పుత్రులు, శిష్యాశ్చ = శిష్యులు, సాధుభిః = సత్పురుషుల చేత, యథా = ఎట్లు, సంఖ్యాతాః = చెప్పబడినారో, వయమ్ = మనము, అస్య = ఈ దశరథమహారాజునకు, (తథా = అట్లే అని) త్వం = నీవు, అనుజ్ఞాతుం = తెలుసు కొనుటకు, అర్హసి = తగియున్నావు.

తా. ఓ సౌమ్యుడా! సత్పురుషులు లోకములో భార్యాపుత్రశిష్యుల విషయమున, ఏవిధముగా చెప్పుచున్నారో, మనము దశరథమహారాజునకు అట్టివారమే అను విషయమును తెలుసుకొనుము. 19

మూ. వనే వా చీరవసనం సౌమ్యకృష్ణాజినామ్బరమ్,
రాజ్యే వాపి మహారాజో మాం వాసయితుమీశ్వరః. 20

ప్ర. అ. సౌమ్య = ఓ సౌమ్యుడా! చీరవసనమ్ = నారచీరలు వస్త్రముగా గల, కృష్ణాజినాంబరమ్ = కృష్ణాజినము వస్త్రముగా గల, మామ్ = నన్ను, మహారాజః = మహారాజు, వనే వా = వనమునందుకాని, రాజ్యే వాపి = రాజ్యమునందు కాని, వాసయితుమ్ = నివసింపచేయుటకు, ఈశ్వరః = సమర్థుడు.

తా. నాచేత నారచీరలు కృష్ణాజినము ధరింపజేసి అరణ్యములో నివసింప

చేయుటకు గాని, నన్ను రాజ్యములో అభిషిక్తుని చేయుటకు గాని, మహారాజునకు అధికార మున్నది. 20

మూ. యావత్పితరి ధర్మజ్ఞే గౌరవం లోకసత్కృతమ్.
తావద్ధర్మభృతాం శ్రేష్ఠ జనన్యామపి గౌరవమ్. 21

ప్ర. అ. ధర్మభృతామ్ = ధర్మమును పోషించువారిలో, శ్రేష్ఠ = శ్రేష్ఠుడా! ధర్మజ్ఞే = ధర్మములు తెలిసిన, పితరి = తండ్రియందు, లోకసత్కృతమ్ = లోకులచే అభినందింపబడిన, యావత్ = ఎంతటి, గౌరవమ్ = గౌరవము ఉండునో, జనన్యామపి = తల్లియందు కూడ, తావత్ = అంత, గౌరవమ్ = గౌరవముండవలయును.

తా. ధర్మవేత్తలలో శ్రేష్ఠుడవైన ఓ భరతా! ధర్మజ్ఞుడైన తండ్రి విషయమున లోకులందరు మెచ్చుకొను నట్లుగా ఎంతటి గౌరవమును చూపించవలెనో అంతటి గౌరవమును తల్లివిషయమునందు కూడ చూపవలెను. 21

మూ. ఏతాభ్యాం ధర్మశీలాభ్యాం వనం గచ్ఛేతి రాఘవ,
మాతాపిత్రభ్యాముక్తోఽహం కథమన్యత్సమాచరే. 22

ప్ర. అ. రాఘవ = ఓ భరతుడా! ధర్మశీలాభ్యామ్ = ధర్మస్వభావము కల, ఏతాభ్యామ్ = ఈ, మాతాపిత్రభ్యామ్ = తల్లిదండ్రులచేత, వనమ్ = వనమును గూర్చి, గచ్ఛ = వెళ్లుము, ఇతి = అని, ఉక్తః = పలుకబడిన, అహమ్ = నేను, అన్యత్ = మరియొకపనిని, కథమ్ = ఎట్లు, సమాచరే = చేయుదును?

తా. భరతా! ధర్మశీలు లైన నా తల్లిదండ్రు లిద్దరు నన్ను అరణ్యమునకు వెళ్ల మని ఆజ్ఞాపించగా నేను మరి యొక విధముగా ఎట్లు చేయుదును? 22

మూ. త్వయా రాజ్యమయోధ్యాయాం ప్రాప్తవ్యం లోకసత్కృతమ్,
వస్తవ్యం దణ్డకారణ్యే మయా వల్కలవాససా. 23

ప్ర అ. త్వయా = నీచేత, అయోధ్యాయామ్ = అయోధ్యలో, లోకసత్కృతమ్ = జనులచే కొనియాడబడిన, రాజ్యమ్ = రాజ్యము, ప్రాప్తవ్యమ్ = పొందబడతగినది. మయా = నాచేత, వల్కలవాససా = నారచీరలను వస్త్రములుగా కలవాడనై, దణ్డకారణ్యే = దండకారణ్యమునందు, వస్తవ్యమ్ = నివసింపదగియున్నది.

తా. నీవు అయోధ్యలో లోకుల గౌరవమునకు పాత్ర మైన రాజ్యపాలనము చేయుచుండవలెను. నేను నారచీరలు ధరించి దండకారణ్యములో నివసించవలెను. 23

మూ. ఏవం కృత్వా మహారాజో విభాగం లోకసన్నిధౌ,
వ్యాదిశ్య చ మాహాతేజా దివం దశరథో గతః. 24

ప్ర. అ. మహారాజః=మహారాజు, మహాతేజాః=గొప్ప తేజస్సు కలవాడు ఆయిన, దశరథః=దశరథుడు, లోకసన్నిధౌ = జనుల సన్నిధియందు, ఏవమ్ = ఈ విధముగా, విభాగమ్=విభాగమును, కృత్వా=చేసి, వ్యాదిశ్య చ = ఆజ్ఞాపించి, దివమ్=స్వర్గమును గూర్చి, గతః=వెళ్ళినాడు.

తా. మహాతేజస్శాలి యైన దశరథమహారాజు, ప్రజల సమక్షమున ఈ విధముగా పంపకము చేసి, మనలను ఆజ్ఞాపించి స్వర్గస్థు డైనాడు. 24

మూ. స చ ప్రమాణం ధర్మాత్మా రాజా లోకగురుస్తవ,
పిత్రా దత్తం యథాభాగముపభోక్తుం త్వమర్హసి. 25

ప్ర. అ. ధర్మాత్మా=ధర్మాత్ముడు, లోకగురుః=లోకమునకుపూజ్యుడూ ఆయిన, సః రాజా=ఆ రాజు, తవ=నీకు, ప్రమాణమ్=ప్రమాణము. త్వమ్=నీవు, పిత్రా=తండ్రచేత, దత్తమ్=ఇవ్వబడినదానిని, యథాభాగమ్=భాగమును అనుసరించి, ఉపభోక్తుమ్=అనుభవించుటకు, అర్హసి = తగివున్నావు.

తా ధర్మాత్ముడు. లోకగురువు, అయిన ఆ మహారాజు వాక్యమును నీవు ప్రమాణముగా గ్రహించవలెను. నీకు తండ్రి ఇచ్చిన భాగమును అనుభవింపవలెను. 25

మూ. చతుర్దశ సమాః సౌమ్య దణ్డకారణ్యమాశ్రితః,
ఉపభోక్ష్యే త్వహం దత్తం భాగం పిత్రా మహాత్మనా.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. సౌమ్య = ఓ సౌమ్యుడా; అహం తు=నేనైతే, చతుర్దశ = పదు

నాలుగు, సమాఃసంవత్సరములు,దండకారణ్యమ్=దండకారణ్యమును, ఆశ్రితః =ఆశ్రయించినవాడ నై, మహాత్మనా = మహాత్ము డైన, పిత్రా = తండ్రిచేత, దత్తమ్ = ఇవ్వబడిన, భాగమ్ = భాగమును, ఉపభోక్ష్యే = అనుభవించగలను.

తా. మహాత్ము డైన తండ్రి పదునాలుగు సంవత్సరములు దండకారణ్యములో నివసించుట అనే భాగమును నా కిచ్చినాడు. నేను దానిని అనుభవించెదను. 26

'బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో నూటఒకటవ సర్గ సమాప్తము.

అథ ద్వ్యధికశతతమః సర్గః

[భరతుడు తిరిగి రాజ్యమును గ్రహింపుమని పట్టుబట్టి తండ్రి మరణము నెరిగించుట.]

మూ. రామస్య వచనం శ్రుత్వా భరతః ప్రత్యువాచ హ,
కిం మే ధర్మాద్విహీనస్య రాజధర్మః కరిష్యతి. 1

(ఇక్కడ సర్గల పౌర్వాపర్యం తారుమా రైన దని గోవిందరాజుల అభిప్రాయము. కచ్చిత్‌సర్గలో (నూరవసర్గలో) రాముడు రాజ్యపాలనాదులు సరిగా జరుగుచున్న వా అని భరతుని ప్రశ్నించినాడు. "తం తు రామః సమాజ్ఞాయ" అను సర్గ ప్రారంభములో 'నీవు అరణ్యమునకు ఎందుకు వచ్చినా' వని ప్రశ్నింపగా భరతుడు- "దశరథుడు స్వర్గస్థు డైనాడు. నీవే రాజువు కావలెను" అని చెప్పెను. అపుడు రాముడు తండ్రిమరణవార్త విని కూడ ఏ మాత్రము శోకించకుండగా తాను రాజ్యమును స్వీకరించజాల నని మాత్రమే గట్టిగా చెప్పెను. ఇది అసంగతముగా ఉన్నది. ఈ సంభాషణ జరుగునప్పటికి మంత్రులు, దశరథుని భార్యలు మొదలగువారు అక్కడికి చేరి నట్లు లేదు. కాని భరతుడు వారందరూ ఎదుట కూర్చున్నట్లు అంగుళీనిర్దేశము చేయుచు- "వీరందరును నిన్ను రాజ్యము స్వీకరింపు మని ప్రార్థించుచున్నారు" అని చెప్పును. ఇదికూడ కుదరదు. అందు చేత లేఖకప్రమాదముచే నూరవసర్గ తరవాత "తం తు రామః సమాజ్ఞాయ" అను సర్గ వ్రాయబడిన దనీ, వాస్తవమున ఆ సర్గ తరవాత ఈ సర్గ "రామస్య వచనం శ్రుత్వా" అను సర్గ ఉండవలె ననీ, దాని తరువాత "తాం శ్రుత్వా కరుణాం వాచమ్" అను సర్గా, దాని తరవాత "వసిష్ఠః పురతః కృత్వా దారాన్ దశరథస్య చ" అనుసర్గా, రావలె ననీ, దాని తరువాత "తం తు రామః సమాజ్ఞాయ" అను సర్గ రావలె ననీ గోవిందరాజులు వ్రాసినారు. అది యుక్తముగానే ఉన్నది.

ప్ర. అ. రామస్య = రామునియొక్క, వచనమ్ = వచనమును, శ్రుత్వా

= విని, భరతః = భరతుడు, ప్రత్యువాచ హ = తిరిగి పలికెను. ధర్మాత్ = ధర్మమునుండి, విహీనస్య = హీనుడైన, మే = నాకు, రాజధర్మః = రాజధర్మము, కిం కరిష్యతి = ఏమిచేయగలదు.

తా. రాముని మాటలు విని భరతు డిట్లు చెప్పెను- ధర్మవిహీనుడ నైన నాకు రాజధర్మముతో ఏమి ప్రయోజనము. 1

మూ. శాశ్వతోఽయం సదా ధర్మః స్థితోఽస్మాసు నరర్షభ,
జేష్ఠపుత్రే స్థితే రాజన్ న కనీయాన్ నృపో భవేత్. 2

ప్ర. అ. నరర్షభ = నరశ్రేష్ఠుడా! అయమ్ = ఇది, శాశ్వతః = శాశ్వతమైన, ధర్మః = ధర్మముగా, అస్మాసు = మనలలో, సదా = ఎల్లపుడు, స్థితః = ఉన్నది. రాజన్ = రాజా! జ్యేష్ఠపుత్రే = పెద్ద కుమారుడు, స్థితే = ఉండగా, కనీయాన్ = చిన్నవాడు, నృపః = రాజు, న భవేత్ = కాకూడదు.

తా. పురుషశ్రేష్ఠుడవైన ఓ రామా! మన వంశములో ఎల్లపుడు ఉన్న శాశ్వత మైన ధర్మము ఏమనగా జ్యేష్ఠపుత్రుడు ఉండగా చిన్నవాడు రాజు కాకూడదు. 2

మూ. స సమృద్ధాం మయా సార్ధమయోధ్యాం గచ్ఛ రాఘవ,
అభిషేచయ చాత్మానం కులస్యాస్య భవాయ నః. 3

ప్ర. అ. రాఘవ! = ఓ రామా, సః = అట్టి నీవు, మయా సార్ధమ్ = నాతో కూడ, సమృద్ధామ్ = సమృద్ధ మైన, అయోధ్యామ్ = అయోధ్యను గూర్చి, గచ్ఛ = వెళ్లుము. నః = మనయొక్క, అస్య కులస్య = ఈ కులముయొక్క, భవాయ = క్షేమముకొరకు, ఆత్మానమ్ = తనను, అభిషేచయ = అభిషిక్తుని చేయించుకొనుము.

తా. రామా! అందుచేత నీవు నాతో కూడ ఐశ్వర్యసమృద్ధ మైన అయోధ్యకు వచ్చి, మన కులమునకు క్షేమము కలుగుటకై రాజ్యాభిషిక్తుడవు అగుము.

మూ. రాజానం మానుషం ప్రాహుర్దేవత్వే సమ్మతో మమ,
యస్య ధర్మార్థసహితం వృత్తమాహురమానుషమ్. 4

ప్ర. అ. రాజానమ్ = రాజును, మానుషమ్ = మనుష్యునిగా, ప్రాహుః = చెప్పుదురు. యస్య = ఏ రాజుయొక్క, ధర్మార్థసహితమ్ = ధర్మార్థములతో కూడిన, వృత్తమ్ = చరిత్రను. అమానుషమ్ = మనుష్యులకు శక్యము కాని దానినిగా, ఆహుః = చెప్పుదురో అట్టి రాజు, మమ = నాకు, దేవత్వే = దేవతగా, సమ్మతః = అంగీకరింపబడినవాడు.

తా. జనులు రాజు కూడా మనుష్యుడే అని అనుకొనుచుండవచ్చును. కాని ధర్మార్థములను సంరక్షించు చరిత్రగల రాజు మనుష్యునకు శక్యము కాని ప్రభావము గల దేవత యని నా అభిప్రాయము. 4

మూ. కేకయస్థే చ మయి తు త్వయి చారణ్యమాశ్రితే,
దివమార్యో గతో రాజా యాయజూకః సతాం మతః. 5

ప్ర. అ. మయి = నేను, కేకయస్థే = కేకయదేశములో ఉండగా, త్వయి చ = నీవు, అరణ్యమ్ = అరణ్యమును, ఆశ్రితే = ఆశ్రయించినవాడవు అగుచుండగా, ఆర్యః = పూజ్యుడు, యాయజూకః = యజ్ఞమును చేయు స్వభావము కలవాడు, సతామ్ = సత్పురుషులకు, మతః = ఇష్టుడు అయిన, రాజా = రాజు, దివమ్ = స్వర్గమును గూర్చి, గతః = వెళ్ళినాడు.

తా. నేను కేకయదేశములో ఉండగా, నీవు అరణ్యమునకు వెళ్ళగా, అనేక యజ్ఞములు చేసినవాడూ, పూజ్యుడూ, సత్పురుషులకు ఇష్టమైనవాడూ అయిన దశరథమహారాజు స్వర్గస్థుడైనాడు. 5

మూ. నిష్క్రాన్తమాత్రే భవతి సహసీతే సలక్ష్మణే,
దుఃఖశోకాభిభూతస్తు రాజా త్రిదివమభ్యగాత్. 6

ప్ర. అ. సహసీతే = సీతాసహితుడవు, సలక్ష్మణే = లక్ష్మణసహితుడవు అయిన, భవతి = నీవు, నిష్క్రాన్తమాత్రే = బయలుదేరి వెళ్ళిన వెంటనే, రాజా = రాజు, దుఃఖశోకాభిభూతః = దుఃఖముచేతను, శోకముచేతను ఆక్రమించబడినవాడై, త్రిదివమ్ = స్వర్గమును గూర్చి, అభ్యగాత్ = వెళ్ళెను.

తా. నీవు సీతాలక్ష్మణసహితుడవై, అరణ్యమునకు వెళ్ళిన వెంటనే దశరథమహారాజు దుఃఖపీడితుడై, స్వర్గస్థుడయ్యెను. 6

మూ. ఉత్తిష్ఠ పురుషవ్యాఘ్ర క్రియతాముదకం పితుః,
అహం చాయం చ శత్రుఘ్నః పూర్వమేవ కృతోదకా. 7

ప్ర. అ. పురుషవ్యాఘ్రః = పురుషులలో శ్రేష్ఠుడా! ఉత్తిష్ఠ = లెమ్ము. పితుః = తండ్రికి, ఉదకమ్ = జలతర్పణము, క్రియతామ్ = చేయబడుగాక. అహం చ = నేను, అయమ్ = ఈ, శత్రుఘ్నశ్చ = శత్రుఘ్నుడు, పూర్వమేవ = పూర్వమే, కృతోదకౌ = చేయబడిన జలతర్పణము కలవారము.

తా. పురుషశ్రేష్ఠుడ వైన ఓ రామా! లేచి తండ్రికి జలతర్పణములు ఇమ్ము. నేనూ శత్రుఘ్నుడూ కూడ పూర్వమే జలతర్పణము ఇచ్చి యున్నాము.

మూ. ప్రియేణ ఖలు దత్తం హి పిత్ర్యలోకేషు రాఘవ,
అక్షయ్యం భవతీత్యాహుర్భవాంశ్చైవ పితుః ప్రియః. 8

ప్ర. అ. రాఘవ! = ఓ రామా! ప్రియేణ = ప్రియు డైన పుత్రునిచేత, దత్తమ్ = ఇవ్వబడినది, పిత్ర్యలోకేషు = పితృలోకములయందు, అక్షయ్యమ్ = = నాశనము లేనిది, భవతి = అగును. ఇతి = అని, ఆహుః ఖలు = చెప్పుదురు కదా! భవాంశ్చైవ = నీవే, పితుః = తండ్రికి, ప్రియః = ప్రియుడవు.

తా. రామా! ప్రియు డైన పుత్రు డిచ్చినది పితృలోకములలో అక్షయ్యముగా ఉండు నని చెప్పుదురు కదా! మన తండ్రికి ప్రియమైన పుత్రుడవు నీవే. అందుచేత నీవు ఆయనకు అపరక్రియలు చేయుము. 8

మూ. త్వామేవ శోచంస్తవ దర్శనేప్సుః
త్వయ్యేవ సక్తామనివర్త్య బుద్ధిం,
త్వయా విహీనస్తవ శోకమగ్నో
స్త్వాం సంస్మరన్నస్తమితః పితా తే. 9

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ద్వ్యుత్తరశతతమః సర్గః.

ప్ర. అ. తే = నీయొక్క, పితా = తండ్రి యైన దశరథమహారాజు, త్వయా = నీచేత, విహీనః = విడువబడినవా డై, త్వామేవ = నిన్ను గూర్చియే,

శోచన్ = దుఃఖించుచు, తవ=నీయొక్క, దర్శనేప్సుః = దర్శనమును పొంద గోరుచు, త్వయ్యేవ = నీయందే, సక్తామ్ = లగ్న మైన, బుద్ధిమ్ = బుద్ధిని, అనివర్త్య = మరల్పజాలక, తవ = నీయొక్క, శోకమగ్నః = శోకమునందు మునిగిన వాడై, త్వామ్ = నిన్ను, సంస్మరన్ = స్మరించుచు , అస్తమితః=మరణించినాడు.

తా. నీ తండ్రి యైన దశరథుడు, నీవు దూరముగా వెళ్ళిపోవుటచే నిన్ను గూర్చియే దుఃఖించుచు, నిన్ను. చూడవలె నని కోరుచు, నీయందు లగ్నమైన మనస్సును మరల్పజాలక, నిన్ను గూర్చిన శోకముతో మునిగిపోయి నిన్నే స్మరించుచు మరణించినాడు. 9

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో నూటరెండవ సర్గ సమాప్తము.

అథ త్రిత్యుత్తరశతతమః సర్గః

[రామాదుల విలాపము, రాముడు తండ్రికి జలాంజలి నిచ్చుట, పిండదానము చేయుట, రోదించుట].

మూ. తాం శ్రుత్వా కరుణాం వాచం పితుర్మరణసంహితామ్,
రాఘవో భరతేనోక్తాం బభూవ గతచేతనః. 1

ప్ర. అ. రాఘవః=రాముడు, భరతేన = భరతునిచేత, ఉక్తామ్=చెప్పబడిన, పితుః = తండ్రియొక్క, మరణసంహితామ్=మరణముతో కూడిన, కరుణామ్ = దుఃఖకర మైన, తాం వాచమ్ = ఆ వాక్కును, శ్రుత్వా = విని, గతచేతనః=పోయిన స్మృతి కలవాడు, బభూవ = ఆయెను.

తా. భరతుడు చెప్పిన దుఃఖకర మైన ఆ పితృమరణవార్తను విని రాముడు స్మృతి తప్పి మూర్ఛపడెను. 1

మూ. తం తు వజ్రమివోత్సృష్టమాహవే దానవారిణా,
వాగ్వజ్రం భరతేనోక్తమమనోజ్ఞం పరంతపః. 2
ప్రగృహ్య రామో బాహూ వై పుషితాగ్రో యథా ద్రుమః,
వనే పరశునా కృత్తస్తథా భువి పపాత హ. 3

ప్ర. అ. పరంతపః = శత్రువులను తపింపచేయు, రామః=రాముడు, ఆహవే = యుద్ధమునందు, దానవారిణా = దేవేంద్రునిచేత, ఉత్సృష్టమ్=విడువబడిన, వజ్రమివ = వజ్రము వలె ఉన్న, అమనోజ్ఞమ్ = మనస్సుకు పీడాకరమైన, భరతేన = భరతునిచేత, ఉక్తమ్=పలుకబడిన, తమ్=ఆ, వాగ్వజ్రమ్=వజ్రము వలె భయంకరమైన వాక్కును విని, బాహూ =బాహువులను, ప్రగృహ్య=పట్టుకొని, వనే = వనమునందు, పరశునా = గొడ్డలిచేత, కృత్తః = చేదింపబడిన, పుష్పితాగ్రః = పుష్పించిన శాఖాగ్రములు గల, ద్రుమః=వృక్షము, యథా = ఎట్లో, తథా=అట్లు, భువి=నేలపై, పపాత హ=పడెను.

తా. శత్రుసంహారకు డైన ఆ రాముడు యుద్ధములో దేవేంద్రుడు ప్రయో గించిన వజ్రము వంటి, దుఃఖకరమైన, భరతుడు పలికిన ఆ వాగ్వజ్రము తగుల గానే రెండు బాహువులు మెలివేసి అరణ్యములో గొడ్డలిచేత ఖండించిన, పుష్పిం చిన వృక్షము వలె నేలపై పడెను. 2,3

మూ. తథా నిపతితం రామం జగత్యాం జగతీపతిమ్,
కూలఘాతపరిశ్రాన్తం ప్రసుప్తమివ కుఞ్జరమ్. 4
భ్రాతరస్తే మహేష్వాసం సర్వతః శోకకర్శితమ్,
రుదన్తః సహ వైదేహ్యా సిషిచుః సలిలేన వై. 5

ప్ర. అ. తథా = ఆ విధముగా, జగత్యామ్ = భూమిపై, నిపతితమ్ = పడినవాడు, జగతీపతిమ్ = భూమికి ప్రభుపూ, కూలఘాతపరిశ్రాన్తమ్ = నదీ తీరమును పొడుచుటచే అలసిన, ప్రసుప్తమ్ = నిద్రించుచున్న, కుఞ్జరమ్ ఇవ = ఏనుగువలె ఉన్నవాడు, మహేష్వాసమ్ = గొప్ప ధనుస్సు గలవాడు, శోకకర్శి తమ్ = శోకముచే కృశింప చేయబడినవాడు అయిన, రామమ్ = రాముని, సర్వతః = అన్ని వైపులందును చేరి, వైదేహ్యా సహ = సీతతో కూడ, తే = ఆ, భ్రాతరః = సోదరులు, రుదన్తః = ఏడ్చుచు, సలిలేన = ఉదకముతో, సిషిచుః వై = చల్లిరి.

తా. దగ్గరనే ఉన్న ఆ సోదరులూ, సీతా ఏడ్చుచు ఆ విధముగా నేలపై బడి, నదీ తీరమును పొడిచి పొడిచి అలసి నిద్రించుచున్న ఏనుగు వలె నున్న వాడూ మహాధనుర్ధారీ, శోకముతో కృశించినవాడూ, పృథివీపతీ అయిన ఆ రాముని పై ఉదకము చల్లిరి. 4, 5

మూ. స తు సంజ్ఞాం పునర్లబ్ధ్వా నేత్రాభ్యామస్రముత్సృజన్,
ఉపాక్రామత కాకుత్స్థః కృపణం బహు భాషితుమ్. 6

ప్ర. అ. సః కాకుత్స్థః = ఆ రాముడు, పునః = తిరిగి, సంజ్ఞామ్ = సంజ్ఞను, లబ్ధ్వా = పొంది, నేత్రాభ్యామ్ = నేత్రములచే, అస్రమ్ = కన్నీటిని, ఉత్సృజన్ = విడచుచు, కృపణమ్ = దీనముగా, బహు = అధికముగా, భాషితుమ్ = పలుకు టకు, ఉపాక్రామత = ప్రారంభించెను.

తా. ఆ రాముడు, మూర్ఛనుండి తేరుకొని లేచి, కన్నీళ్లు కార్చుచు, దైన్యముతో, అధికముగా విలపింప ప్రారంభించెను. 6

మూ. స రామః స్వర్గతం శ్రుత్వా పితరం పృథివీపతిమ్,
ఉవాచ భరతం వాక్యం ధర్మాత్మా ధర్మసంహితమ్. 7

ప్ర. అ. ధర్మాత్మా = ధర్మాత్ముడైన, సః రామః = ఆ రాముడు, పృథివీపతిమ్ = రాజైన, పితరమ్ = తండ్రిని, స్వర్గతమ్ = స్వర్గస్థుడైన వానినిగా, శ్రుత్వా = విని, భరతమ్ = భరతుని గూర్చి, ధర్మసంహితమ్ = ధర్మముతో కూడిన, వాక్యమ్ = వాక్యమును, ఉవాచ = పలికెను.

తా. ధర్మాత్ముడైన ఆ రాముడు, తన తండ్రి యైన దశరథమహారాజు స్వర్గస్థుడైనట్లు విని, భరతునితో, ధర్మసమ్మతమైన మాటలను ఇట్లు పలికెను.

మూ. కిం కరిష్యామ్యయోధ్యాయాం తాతే దిష్టాం గతిం గతే,
కస్తాం రాజవరాద్దీనామయోధ్యాం పాలయిష్యతి. 8

ప్ర. అ. తాతే = తండ్రి, దిష్టాం గతిమ్ = దైవకల్పితమైన గతిని, గతే = పొందినవాడగుచుండగా, అయోధ్యాయామ్ = అయోధ్యయందు, కిం కరిష్యామి = ఏమి చేయగలను. రాజవరాత్ = ఆ రాజశ్రేష్ఠునివలన, (తో), హీనామ్ = శూన్యమైన, తామ్ అయోధ్యామ్ = ఆ అయోధ్యను, కః = ఎవడు, పాలయిష్యతి = పాలించగలడు?

తా. తండ్రి మరణించిన పిమ్మట ఆ అయోధ్యతో నాకు ఏమి పని? ఆ రాజశ్రేష్ఠుడు లేని అయోధ్యను ఎవరు పాలింపగలరు? 8

మూ. కిం ను తస్య మయా కార్యం దుర్జాతేన మహాత్మనః,
యో మృతో మమ శోకేన మయా చాపి న సంస్కృతః.

ప్ర. అ. యః = ఏ దశరథమహారాజు, మమ శోకేన = నన్ను గూర్చిన శోకముచేత, మృతః = మరణించినాడో, మయా = నాచేత, న సంస్కృతశ్చాపి = సంస్కరింపబడలేదో, తస్య = అట్టి, మహాత్మనః = మహాత్మునకు, దుర్జాతేన = చెడ్డ పుట్టుక గల, మయా = నాచేత, కిం ను కార్యమ్ = ప్రయోజనము ఏమి?

తా. నన్ను గూర్చిన శోకముతో మరణించిన ఆ మహాత్మునకు నేను సంస్కారము కూడ చేయజాలకపోతిని. చెడ్డ పుట్టుక గల అట్టి నాచేత ఆయనకు ఏమి ప్రయోజనము? 9

మూ. అహో! భరత! సిద్ధార్థో యేన రాజా త్వయానఘ!
శత్రుఘ్నేన చ సర్వేషు ప్రేతకృత్యేషు సత్కృతః. 10

ప్ర. అ. అనఘ=దోషములు లేనివాడా భరత = ఓ భరతుడా! యేన =యే, త్వయా=నీచేతను, శత్రుఘ్నేన చ=శత్రుఘ్నునిచేతను, రాజా=రాజు, సర్వేషు=సమస్త మైన, ప్రేతకృత్యేషు=ప్రేతకృత్యములయందు, సత్కృతః =సత్కరింపబడినాడో, అట్టి నీవు, సిద్ధార్థః = కృతార్థుడవు. అహో = ఏమి అదృష్టము!

తా. పాపశూన్యుడ వైన ఓ భరతుడా! నీవును శత్రుఘ్నుడును, మన తండ్రి యైన దశరథమహారాజునకు చేయవలసిన ప్రేతకృత్యము లన్నీ చేసి సత్కరించినారు. అందుచే మీ రిద్దరు కృతార్థులు. 10

మూ. నిష్ప్రధానా మనేకాగ్రాం నరేన్ద్రేణ వినా కృతామ్,
నివృత్తవనవాసోఽపి నాయోధ్యాం గన్తుముత్సహే. 11

ప్ర. అ. నివృత్తవనవాసోఽపి= నెరవేరిన వనవాసముకలవాడ నైనను, నిష్ప్రధానామ్=ప్రధానపురుషుడు లేనిది, అనేకాగ్రామ్=వ్యాకుల మైనది, నరేన్ద్రేణ = రాజుచేత, వినాకృతామ్ = విడువబడినది అయిన, అయోధ్యామ్= ఆయోధ్యనుగూర్చి, గన్తుమ్=వెళ్లుటకు, న ఉత్సహే=కోరను.

తా. దశరథమహారాజు చనిపోవుటచే ప్రధానపురుషుడు లేక వ్యాకులముగానున్న ఆ అయోధ్యకు నేను వనవాసానంతరము కూడ వెళ్ళను. 11

మూ. సమాప్తవనవాసం మామయోధ్యాయాం పరంతప,
కోఽను శాసిష్యతి పునస్తాతే లోకాన్తరం గతే. 12

ప్ర. అ. పరంతప=శత్రువులను తపింపచేయు ఓ భరతుడా! తాతే= తండ్రి, లోకాన్తరమ్ = మరియొక లోకమును గూర్చి, గతే=వెళ్ళినవా డగుచుండగా, సమాప్తవనవాసమ్=సమాప్త మైన వనవాసము గల, మామ్=నన్ను,

పునఃమరల, అయోధ్యాయామ్ = అయోధ్యలో, కఃఎవడు, అనుశాసిష్యతి =శిక్షింపగలడు.

తా. భరతా! తండ్రిగారు మరణించినారు కదా! నేను వనవాసమును పూర్తి చేసుకొని అయోధ్య తిరిగి వచ్చిన పిమ్మట ఆక్కడ నాకు ఉపదేశము చేయువారు ఎవరు? 12

మూ పురా ప్రేష్య సువృత్తం మాం పితా యాన్యాహ సాన్త్వయన్,
వాక్యాని తాని శ్రోష్యామి కుతఃశ్రోత్రసుఖాన్యహమ్. 13

ప్ర. అ. పురా = పూర్వము, పితా = తండ్రి, మామ్ = నన్ను, సువృత్తమ్ = మంచి నడవడిక కలవానినిగా, ప్రేష్య = చూచి, సాన్త్వయన్ = అనునయించుచు, యాని వాక్యాని = యే వాక్యములను, ఆహ = పలికెనో, శ్రోత్ర సుఖాని=చెవులకు సుఖకరము లైన, తాని = ఆ వాక్యములను, కుతఃఎవరినుండి, శ్రోష్యామి = వినగలను.

తా. పూర్వము మన తండ్రి నా మంచి నడవడికను చూచి ఆనందించుచు నన్ను సంతోషపెట్టుటకై కొన్ని మాటలు చెప్పుచుండెడివాడు. చెవులకు సుఖకరము లైన అట్టి మాటలను, ఇటుపై నేను ఎవరినుండి వినగలను? 13

మూ. ఏవముక్త్వా స భరతం భార్యామభ్యేత్య రాఘవః,
ఉవాచ శోకసంతప్తఃపూర్ణచన్ద్రనిభాననామ్. 14

ప్ర. అ. సఃరాఘవఃఆ రాముడు, భరతమ్ = భరతుని గూర్చి, ఏవమ్ = ఇట్లు, ఉక్త్వా = పలికి, పూర్ణచన్ద్రనిభాననామ్ = పూర్ణచంద్రునితో సమాన మైన ముఖము గల, భార్యామ్ = భార్యను, అభ్యేత్య=సమీపించి, శోక సంతప్తఃశోకముచే పీడింపబడినవాడై, ఉవాచ = పలికెను.

తా. రాముడు భరతునితో ఇట్లు పలికి, శోకసంతప్తుడై, పూర్ణచంద్రుని వంటి ముఖము గల సీతతో ఇట్లనెను. 14

మూ. సీతే మృతస్తే శ్వశురఃపిత్రా హీనోఽసి లక్ష్మణ,
భరతో దుఃఖమాచష్టే స్వర్గతం పృథివీపతిమ్. 15

ప్ర. అ. సీతే = ఓ సీతా: తే శ్వశురః = నీ మామగారు, మృతః = మరణించినాడు. లక్ష్మణ = ఓ లక్ష్మణా: పిత్రా = తండ్రితో, హీనః = హీనుడవు, అసి = ఆయినావు. భరతః = భరతుడు, పృథివీపతిమ్ = దశరథమహారాజును, స్వర్గతమ్ = స్వర్గస్థునిగా, దుఃఖమ్ = దుఃఖవార్తను, ఆచష్టే = చెప్పుచున్నాడు.

తా. ఓ సీతా: నీ మామగారు మరణించినారు. ఓ లక్ష్మణా: తండ్రిలేని వాడ వైనావు. దశరథమహారాజు మరణించె ననుదుఃఖవార్తను భరతుడు చెప్పుచున్నాడు. 15

మూ. తతో బహుగుణం తేషాం బాష్పో నేత్రేష్వజాయత,
తథా బ్రువతి కాకుత్స్థే కుమారాణాం యశస్వినామ్. 16

ప్ర. అ. కాకుత్స్థే = రాముడు, తథా = అట్లు, బ్రువతి = చెప్పుచుండగా, తతః = అటుపిమ్మట, యశస్వినామ్ = యశశ్శాలు లైన, తేషామ్ = ఆ, కుమారాణామ్ = దశరథునికుమారులయొక్క, నేత్రేషు = నేత్రములయందు, బహుగుణమ్ = అత్యధికముగా, బాష్పః = కన్నీరు, అజాయత = కలిగెను.

తా. రాము డట్లు చెప్పగానే యశశ్శాలు లైన ఆ భరతలక్ష్మణశత్రుఘ్నుల నేత్రములనుండి అత్యధికముగా కన్నీరు కారెను. 16

మూ. తతస్తే భ్రాతరస్సర్వే భృశమాశ్వాస్య రాఘవమ్,
అబ్రువన్ జగతీభర్తుః క్రియతాముదకం పితుః. 17

ప్ర. అ. తతః = అటు పిమ్మట, సర్వే = సమస్త మైన, తే భ్రాతరః = ఆ సోదరులు, రాఘవమ్ = రాముని, భృశమ్ = మిక్కిలి, ఆశ్వాస్య = ఓదార్చి, జగతీభర్తుః = మహారా జైన, పితుః = తండ్రికి, ఉదకమ్ = జలతర్పణము, క్రియతామ్ = చేయబడుగాక అని, అబ్రువన్ = పలికిరి.

తా. ఆ సోదరు లందరు, రాముని మిక్కిలి ఓదార్చి "తండ్రి యైన దశరథమహారాజునకు జలతర్పణము లిమ్ము" అని ప్రార్థించిరి. 17

మూ. సా సీతా శ్వశురం శ్రుత్వా స్వర్గలోకగతం నృపమ్,
నేత్రాభ్యామశ్రుపూర్ణాభ్యామశకన్నేక్షితుం పతిమ్. 18

ప్ర అ. సా సీతా = ఆ సీత, శ్వశురమ్ = మామగా రైన, నృపమ్ = దశరథమహారాజును, స్వర్గలోకగతమ్ = స్వర్గలోకమునకు వెళ్ళినవానినిగా, శ్రుత్వా=విని, అశ్రుపూర్ణాభ్యామ్=కన్నీళ్ళతో నిండిన, నేత్రాభ్యామ్=నేత్రములతో, పతిమ్=భర్తను, ఈక్షితుమ్=చూచుటకు, నాశకత్=సమర్థురాలు కాలేదు.

తా. మామగా రైన దశరథమహారాజు స్వర్గస్థు డైనట్లు విని ఆ సీత, కన్నీళ్ళతో నిండిన నేత్రములతో, భర్తను చూడలేకపోయెను. 18

మూ. సాన్త్వయిత్వా తు తాం రామో రుదతీం జనకాత్మజామ్,
ఉవాచ లక్ష్మణం తత్ర దుఃఖితో దుఃఖితం వచః. 19

ప్ర. అ. రామః=రాముడు, రుదతీమ్ = ఏడ్చుచున్న, తాం జనకాత్మజామ్=ఆ సీతను, సాన్త్వయిత్వా = ఓదార్చి, దుఃఖితః=దుఃఖితుడగుచు, దుఃఖితమ్=దుఃఖించుచున్న, లక్ష్మణమ్ = లక్ష్మణుని గూర్చి, తత్ర=అక్కడ, వచః = వాక్యమును, ఉవాచ = పలికెను.

తా. రాముడు ఏడ్చుచున్న సీతను ఓదార్చి, దుఃఖించుచు, దుఃఖముతో బాధపడుచున్న లక్ష్మణునితో ఇట్లు పలికెను. 19

మూ. ఆనయేజ్ఞుదిపిణ్యాకం చీరమాహర చోత్తరమ్,
జలక్రియార్థం తాతస్య గమిష్యామి మహాత్మనః. 20

ప్ర. అ. ఇజ్ఞుదిపిణ్యాకమ్=గారచెట్టు తెలగపిండిని, ఆనయ=తీసుకొనిరమ్ము. ఉత్తరమ్=ఉత్తరీయ మైన, చీరం చ=నారచీరను, ఆహర= తీసుకొనిరమ్ము. మహాత్మనః=మహాత్ము డైన, తాతస్య=తండ్రియొక్క, జలక్రియార్థమ్ =జలతర్పణములు చేయుటకు, గమిష్యామి=వెళ్ళెదను.

తా. మహాత్ము డైన తండ్రిగారికి ఉత్తరక్రియలు చేయుటకు వెళ్లెదను. గారచెట్టు తెలగపిండిని, ఉత్తరీయమును తీసుకొనిరమ్ము. 20

మూ. సీతా పురస్తాద్వ్రజతు త్వమేనామభితో వ్రజ,
అహం పశ్చాద్గమిష్యామి గతి ర్హ్యేషా సుదారుణా. 21

ప్ర. అ. సీతా = సీత, పురస్తాత్=ముందు, వ్రజతు = వెళ్లుగాక. ఏనామ్

అభితః = ఈమె వెనుకనే, త్వమ్ = నీవు, వ్రజ = నడువుము. అహమ్ = నేను, పశ్చాత్ = వెనుక, గమిష్యామి = వెళ్ళెదను. ఏషా = ఈ, గతిః = గమనము, సుదారుణా హి = చాల భయంకర మైనదికదా!

తా. సీత ముందు నడుచుగాక. నీవు ఆమె వెనుకనే నడచి వెళ్లుము. నీ వెనుక నేను వచ్చెదను. ఈ మరణనిమిత్తక మైన స్నానము కొరకై మనము చేయు ఈ గమనము చాలా భయంకర మైనది. 21

మూ. తతో నిత్యానుగస్తేషాం విదితాత్మా మహామతిః,
మృదుర్దాన్తశ్చ శాన్తశ్చ రామే చ దృఢభక్తిమాన్. 22
సుమన్త్రిసైర్నృపసుతైః సార్ధమాశ్వాస్య రాఘవమ్,
అవాతారయదాలమ్బ్య నదీం మన్దాకినీం శివామ్. 23

ప్ర. ఆ. తతః = అటుపిమ్మట, తేషామ్ = వారికి, నిత్యానుగః = నిత్యము అనుసరించి వెళ్లేవాడు, విదితాత్మా = ప్రసిద్ధ మైన బుద్ధి కలవాడు, మహామతిః = గొప్ప ఆలోచన కలవాడు, మృదుః = మెత్తని స్వభావము కలవాడు, దాన్తశ్చ = ఇంద్రియనిగ్రహము కలవాడు, శాన్తశ్చ = శాంతుడు, రామే చ = రాముని విషయమై, దృఢభక్తిమాన్ = దృఢ మైన భక్తి కలవాడు అయిన, సుమన్త్రిః = సుమంత్రుడు, తైః = ఆ, నృపసుతైః సార్ధమ్ = రాజకుమారులతో కూడ, రాఘవమ్ = రాముని, ఆశ్వాస్య = ఓదార్చి, ఆలమ్బ్య = పట్టుకొని, శివామ్ = మంగళకర మైన, మన్దాకినీం నదీమ్ = మందాకినీనదిని (లో), అవాతారయత్ = దింపెను.

తా. పిమ్మట, ఎల్లప్పుడు ఆ రాజకుమారులను అనుసరించి ఉండువాడూ, ప్రశస్త మైన బుద్ధీ, గొప్ప ఆలోచనాశక్తీ, మెత్తనిస్వభావమూ కలవాడూ, ఇంద్రియనిగ్రహవంతుడూ, శాంతుడూ, రామునియందు దృఢభక్తికలవాడూ అయిన సుమంత్రుడు ఆ రాజకుమారు లందరిని ఓదార్చి, మంగళకర మైన ఆ మందాకినీనదిలో స్నానములు చేయుటకు వారి చేతులను పట్టుకొని దింపెను. 22, 23

మూ. తే సుతీర్థాం తతః కృచ్ఛ్రాదుపాగమ్య యశస్వినః,
నదీం మన్దాకినీం రమ్యాం సదా పుష్పితకాననామ్. 24

శీఘ్రస్రోతసమాసాద్య తీర్థం శివమకర్దమమ్,
సిషిచుస్తూదకం రాజ్ఞే తాతైతత్తే భవత్వితి. 25

ప్ర. అ. తతః=అటు పిమ్మట, యశస్వినః = యశస్సుగల, తే=వారు, సుతీర్థాం = మంచిరేవుకలదీ, రమ్యామ్ = సుందరమైనదీ, సదాపుష్పితకాననామ్ = ఎల్లపుడు పుష్పించిన అడవులు కలది, శీఘ్రస్రోతసమ్ = శీఘ్ర మైన ప్రవాహము కలదీ అయిన, మన్దాకినీం నదీమ్ = మందాకినీనదిని, కృచ్ఛ్రాత్=కష్టము వలన, ఉపాగమ్య = సమీపించి, అకర్దమమ్ = బురద లేని, శివమ్ = మంగళకర మైన, తీర్థమ్ = తీర్థమును (రేవును), ఆసాద్య = పొంది, తాత = ఓతండ్రీ! ఏతత్ = ఇది, తే = నీకు, భవతు = అగుగాక! ఇతి = అని, రాజ్ఞే = రాజునకు, ఉదకమ్ = ఉదకమును, సిషిచుః = విడచిరి.

తా. గొప్ప కీర్తిగల ఆసోదరులు, మంచి రేవులు కలదీ సుందరమైనదీ, ఎల్లపుడును పుష్పించిన అరణ్యములు కలదీ అయిన మందాకినీనదిని అతికష్టముగా సమీపించి, బురద లేని మంగళకర మైన రేవులో దిగి, "తండ్రీ! ఈ జలము నీకు తృప్తి కలిగించుగాక" అని పలుకుచు దశరథమహారాజునకు జల తర్పణములు ఇచ్చిరి. 24, 25

మూ. ప్రగృహ్య చ మహీపాలో జలపూరితమఞ్జలిమ్,
దిశం యామ్యామభిముఖో రుదన్వచనమబ్రవీత్. 26

ప్ర. అ. మహీపాలః = రాజు, జలపూరితమ్ = నీటితో నింపబడిన, అఞ్జలిమ్ = దోసిలిని, ప్రగృహ్య = పట్టి, యామ్యాం దిశమ్=యముని దిక్కైన దక్షిణమునకు, అభిముఖః=అభిముఖుడై, రుదన్=ఏడ్చుచు, వచనమ్=వచనమును, అబ్రవీత్ = పలికెను.

తా. రాముడు దోసిలితో నీళ్లు గ్రహించి, దక్షిణాభిముఖుడై ఏడ్చుచు ఇట్లనెను. 26

మూ. ఏతత్తే రాజశార్దూల విమలం తోయమక్షయమ్,
పితృలోకగతస్యాద్య మద్దత్తముపతిష్ఠతు. 27

ప్ర. అ. రాజశార్దూల = రాజశ్రేష్ఠుడా! పితృలోకగతస్య = పితృలోక

మును పొందిన, తే = నీకు, అద్య = ఇపుడు, మద్దత్తమ్ = నాచేత ఇవ్వబడిన, ఏతత్ = ఈ, విమలమ్ = నిర్మల మైన, తోయమ్ = ఉదకము, అక్షయమ్ = అక్షయ మైనదై, ఉపతిష్ఠతు = నిన్ను చేరుగాక.

తా. రాజులలో శ్రేష్ఠుడ వైన ఓ తండ్రీ ! పితృలోకములో నున్న నీకు ఇపుడు నే నిచ్చుచున్న ఈ పవిత్ర మైన జలము అక్షయ మై, నిన్ను చేరుగాక.

మూ. తతో మన్దాకినీతీరాత్ప్రత్యుత్తీర్య స రాఘవః,
పితుశ్చకార తేజస్వీ నివాపం భ్రాతృభిః సహ. 28

ప్ర. అ. తతః = అటు పిమ్మట, తేజస్వీ = తేజశ్శాలి యైన, రాఘవః = రాముడు, మన్దాకినీతీరాత్ = మందాకినీతీరమునుండి, ప్రత్యుత్తీర్య = ఆవలికి చేరి, భ్రాతృభిః సహ = సోదరులతో కూడినవాడై, పితుః = తండ్రికి, నివాపమ్ = పిండ ప్రదానమును, చకార = చేసెను.

తా. పిమ్మట తేజశ్శాలి యైన ఆ రాముడు, సోదరులతో మందాకినీనది ఆవలితీరమునకు వెళ్ళి, తండ్రికి పిండప్రదానము చేసెను. 28

మూ. ఇఙ్గుదం బదరీమిశ్రం పిణ్యాకం దర్భసంస్తరే,
న్యస్య రామస్స దుఃఖార్తో రుదన్వచనమబ్రవీత్. 29

ప్ర. అ. సః రామః = ఆ రాముడు, బదరీమిశ్రమ్ = రేగు పళ్ళతోకలిసిన, ఇంగుదమ్ = ఇంగుదీ వృక్షమునకు సంబంధించిన, పిణ్యాకమ్ = తెలకపిండిని, దర్భసంస్తరే = దర్భల ఆస్తరణమునందు, న్యస్య = ఉంచి, దుఃఖార్తః = దుఃఖ పీడితుడై, రుదన్ = ఏడ్చుచు, వచనమ్ = వచనమును, అబ్రవీత్ = పలికెను.

తా. రాముడు దర్భలు పరచి, వాటిపై రేగుపండ్లు కలిపిన గారతెలక పిండిని ముద్దలు చేసి ఉంచి, దుఃఖార్తుడై, ఏడ్చుచు ఇట్లు పలికెను. 29

మూ. ఇదం భుఙ్క్ష్వ మహారాజ ప్రీతో యదశనా వయమ్,
యదన్నాః పురుషో భవతి తదన్నా స్తస్య దేవతాః. 30

ప్ర. అ. మహారాజ = ఓ మహారాజా, వయమ్ = మేము, యదశనాః = ఏది ఆహారముగా కలవారమో, ఇదమ్ = అట్టిదీనిని, ప్రీతః = సంతోషించుచున్న వా

డవై, భుజ్వా=తినుము. పురుషః=పురుషుడు, యదన్నః=ఏ అన్నముకలవాడు, భవతి=అగునో, తస్య=వానియొక్క, దేవతాః=దేవతలుకూడ, తదన్నాః=ఆ అన్నము కలవారే.

తా. మహారాజా! మేము తినుచున్నదానినే నీకు అర్పించుచున్నాను. సంతోషముతో భుజింపుము. పురుషుడు ఏ అన్నమును తినునో, వాని దేవతలు కూడ, ఆ అన్నమునే తినెదరు కదా. 30

మూ. తతస్తేనైవ మార్గేణ ప్రత్యుత్తీర్య నదీతటాత్,
ఆరురోహ నరవ్యాఘ్రో రమ్యసానుం మహీధరమ్. 31

ప్ర. ఆ. తతః = అటు పిమ్మట, నరవ్యాఘ్రుః = నరులలో శ్రేష్ఠు డైన రాముడు, తేన=ఆ, మార్గేణైవ=మార్గముచేతనే, నదీతటాత్ = నదీతీరమునుండి, ప్రత్యుత్తీర్య=దాటివెళ్ళి, రమ్యసానుమ్ = సుందర మైన చరియలు గల, మహీధరమ్=పర్వతమును, ఆరురోహ=ఎక్కెను.

తా. నరశ్రేష్ఠు డైన రాముడు, పిదప ఆ మార్గముమీదుగానే నదీతటమును దాటి వెళ్ళి, అంద మైన చరియలు గల చిత్రకూటపర్వతమును ఎక్కెను. 31

మూ. తతః పర్ణకుటీద్వారమాసాద్య జగతీపతిః,
పరిజగ్రాహ బాహుభ్యాముభౌ భరతలక్ష్మణౌ. 32

ప్ర. ఆ. తతః=అటుపిమ్మట, జగతీపతిః=భూమికి ప్రభు వైన రాముడు, పర్ణకుటీద్వారమ్=పర్ణశాలాద్వారమును, ఆసాద్య=సమీపించి, బాహుభ్యామ్ = బాహువులతో, భరతలక్ష్మణౌ=భరతలక్ష్మణులను, ఉభౌ=ఇద్దరిని, పరిజగ్రాహ =పట్టుకొనెను.

తా. భూమండలాధిపతి యైన ఆ రాముడు, పర్ణశాల ద్వారము చేరి, భరత లక్ష్మణుల నిద్దరిని చేతులతో కౌగలించుకొనెను. 32.

మూ. తేషాం తు రుదతాం శబ్దాత్ప్రతిశ్రుత్కోఽభవద్గిరౌ,
భ్రాతౄణాం సహ వైదేహ్యా సింహానామివ నర్దతామ్. 33

ప్ర. ఆ. వైదేహ్యా సహ = సీతతో కూడ, రుదతామ్ = ఏడ్చుచున్న,

తేషాం భ్రాతృణామ్ = ఆ సోదరులయొక్క, శబ్దాత్ = శబ్దమువలన, నర్దతామ్ = అరచుచున్న, సింహానామివ = సింహములయొక్క వలె, శబ్దాత్ = శబ్దమువలన, గిరౌ = పర్వతమునందు, ప్రతిశ్రుత్కః = ప్రతిధ్వని, అభవత్ = ఆయెను.

తా. ఆ సోదరులు, సీత ఏడ్చుటచే, ఆ పర్వతమునందు, సింహములు గర్జించి నపుడు కలుగు నట్లు ప్రతిధ్వని కలిగెను. 33

మూ. మహాబలానాం రుదతాం కుర్వతాముదకం పితుః,
విజ్ఞాయ తుములం శబ్దం త్రస్తా భరతసైనికాః. 34

ప్ర. అ. మహాబలానామ్ = గొప్ప బలము కలవారు, పితుః = తండ్రికి, ఉదకమ్ = జలతర్పణమును, కుర్వతామ్ = చేయుచున్నవారు, రుదతామ్ = ఏడ్చుచున్నవా రైన సోదరులయొక్క, తుములమ్ = వ్యాకుల మైన, శబ్దమ్ = శబ్దమును, విజ్ఞాయ = తెలుసుకొని, భరతసైనికాః = భరతుని సైనికులు, త్రస్తాః = భయపడినారు.

తా. తండ్రికి జలతర్పణములు చేయుచు, ఏడ్చుచున్న ఆ మహాబలశాలు లైన సోదరులు చేసిన వ్యాకుల మైనధ్వనిని విని భరతుని సైనికులు భయపడిరి.

మూ. అబ్రువంశ్చాపి రామేణ భరతస్సంగతో ధ్రువమ్,
తేషామేవ మహాశబ్దః శోచతాం పితరం మృతమ్. 35

ప్ర. అ. భరతః = భరతుడు, రామేణ = రామునితో, సంగతః = కలిసినాడు, ధ్రువమ్ = నిశ్చయము. మృతమ్ = మరణించిన, పితరమ్ = తండ్రిని గూర్చి, శోచతామ్ = ఏడ్చుచున్న, తేషామేవ = వారియొక్కయే, మహాన్ = గొప్ప, శబ్దః = ధ్వని వచ్చుచున్నది అని, అబ్రువన్ చ అపి = ఆ సైనికులు అనిరి కూడ.

తా. భరతుడు రామునితో, తప్పక కలిసి యుండును. ఈ ధ్వని, మరణించిన తండ్రిని గూర్చి ఏడ్చుచున్న వారి రోదనధ్వనియే; అని ఆ సైనికులు అనుకొనిరి. 35

మూ. అథ వాసాన్పరిత్యజ్య తం సర్వేఽభిముఖాః స్వనం.
అన్యేకమనసో జగ్ముర్యథాస్థానం ప్రధావితాః. 36

ప్ర. అ. సర్వే=వారందరు, అథ = అటుపిమ్మట, వాసాన్ =తమ నివాసములను, పరిత్యజ్య = విడచి, తం స్వనమ్ = ఆ ధ్వనిని, అభిముఖాః = అభిముఖులై, ఏకమనసః అపి = ఒకే విధ మైన మనస్సు కలవారై, యథాస్థానమ్= వారి వారి స్థానములను అనుసరించి, ప్రధావితాః = పరుగెత్తు చున్నవారై, జగ్ముః = వెళ్ళిరి.

తా. వారందరు తమ తమ స్థానములు విడిచి, ఒకే విధ మైన ఆలోచనతో పరుగెత్తుచు, ఆ ధ్వని వచ్చు వైపునకు తమ తమ స్థానములను అనుసరించి వెళ్ళిరి. 36

మూ. హయైరన్యే గజైరన్యే రథైరన్యే స్వలంకృతైః,
సుకుమారాస్తథైవాన్యే పద్భిరేవ నరా యయుః. 37

ప్ర. అ. అన్యే=కొందరు, హయైః=గుఱ్ఱములచేతను, అన్యే=కొందరు, గజైః = ఏనుగులచేతను, సుకుమారాః= సుకుమారు లైన, అన్యే = కొందరు, స్వలంకృతైః=చక్కగా అలంకరింపబడిన, రథైః=రథములచేతను, తథైవ= అట్లే, అన్యే=మరికొందరు, నరాః=మనుష్యులు, పద్భిరేవ= పాదములచేతను, యయుః=వెళ్ళిరి.

తా. కొందరు గుఱ్ఱముల మీదను, కొందఱు ఏనుగులమీదను, సుకుమారులైన కొందరు చక్కగా అలంకరించిన రథముల మీదను, మరికొందరు కాలినడకను వెళ్ళిరి. 37

మూ. అచిరప్రోషితం రామం చిరప్రోషితం యథా,
ద్రష్టుకామో జనస్సర్వో జగామ సహసాశ్రమమ్. 38

ప్ర. అ. సర్వః=సమస్త మైన, జనః=జనము, అచిరప్రోషితమ్ = కొంచెము కాలము క్రితమే ప్రవాసమునకు వెళ్ళిన, రామమ్=రాముని, చిరప్రోషితం యథా=చాలకాలము క్రితము ప్రవాసమునకు వెళ్ళినవానిని వలె, ద్రష్టుకామః = చూడదలచినదై, సహసా=వెంటనే, ఆశ్రమమ్= ఆశ్రమమును గూర్చి, జగామ=వెళ్ళెను.

తా. ఆ జనులందరు కొంచెము కాలము క్రితమే ప్రవాసమునకు వెళ్ళిన

ఆ రామని చాలా కాలము క్రితము వెళ్ళిన వానిని వలె చూడవలె నను కోరి కతో ఆ ఆశ్రమమునకు శీఘ్రముగా వెళ్ళిరి. 38

మూ. భ్రాతౄణాం త్వరితాస్తత్ర ద్రష్టుకామాస్సమాగమమ్,
యుయుర్బహువిధైర్యానైః ఖురనేమిస్వనాకులైః. 39

ప్ర. అ. తత్ర=అక్కడ, భ్రాతౄణామ్=సోదరులయొక్క, సమాగమమ్ =సమాగమమును, ద్రష్టుకామాః=చూడకోరికకలవారై, త్వరితాః=తొందరపడు చున్నవారై, ఖురనేమిస్వనాకులైః=డెక్కలయొక్క, చక్రాంతములయొక్క, ధ్వనులచే వ్యాకుల మైన, బహువిధైః=అనేకవిధము లైన, యానైః=వాహనముల చేత, యయుః=వెళ్ళిరి.

తా. అక్కడ కలిసిన సోదరులను చూడవలె ననుతొందరతో, ఆ జను లందరు, డెక్కల ధ్వనులతోను, చక్రాంతముల ధ్వనులతోను, వ్యాకుల మైన, వివిధ వాహనము లెక్కి వెళ్ళిరి. 39

మూ. సా భూమిర్బహుభిర్యానైః ఖురనేమిసమాహతా,
ముమోచ తుములం శబ్దం ద్యౌరివాభ్రసమాగమే. 40

ప్ర. అ. బహుభిః=అనేక మైన, యానైః=వాహనములచేత, ఖురనేమి సమాహతా=డెక్కలచేత, చక్రాంతములచేత కొట్టబడిన, సా భూమిః=ఆ భూమి, అభ్రసమాగమే=మేఘముల సమాగమమునందు, ద్యౌరివ=ఆకాశము వలె, తుములమ్=సంకుల మైన, శబ్దమ్=శబ్దమును, ముమోచ=విడచెను.

తా. అనేక మైన వాహనములు, డెక్కలు, చక్రాంతములు, ఆ భూమిని నలగగొట్టుటచేత మేఘములు కమ్మినపుడు ఆకాశమునందు వలె సంకుల మైన ధ్వని బయలుదేరెను. 40

మూ. తేన విత్రాసితా నాగాః కరేణుపరివారితాః,
ఆవాసయన్తో గన్ధేన జగ్మురన్యద్వనం తతః. 41

ప్ర. అ. తేన=ఆ ధ్వనిచేత, విత్రాసితాః=భయపెట్టబడిన, కరేణు పరి వారితాః=ఆడవీనుగులచే చుట్టబడిన, నాగాః=ఏనుగులు, గన్ధేన = వాసనచేత, ఆవాసయన్తః=వాసనగొట్టునట్లుచేయును, తతః=అక్కడినుండి, అన్యత్ వనమ్ =మరియొక వనమును గూర్చి, జగ్ముః=వెళ్ళినవి.

తా. ఆ ధ్వనికి భయపడిన ఏనుగులు, ఆడ ఏనుగులు తమ పెంటి రాగా, మదగంధమును అంతట వ్యాపింపచేయుచు, ఆ వనమునుండి మరొక వనమునకు వెళ్ళినవి.

మూ. వరాహవృకసంఘాశ్చ మహిషాః సర్పవానరాః,
వ్యాఘ్రగోకర్ణగవయాః విత్రేసుః పృషతైస్సహ. 42

ప్ర. అ. వరాహవృకసంఘాశ్చ = వరాహములయొక్కా, తోడేళ్ళయొక్క సముదాయములు, మహిషాః = మహిషములు, సర్పవానరాః = సర్పములు, వానరములు, వ్యాఘ్రగోకర్ణగవయాః = పెద్దపులులు, గోవుల చెవులవంటి చెవులు గల లేళ్ళు, గవయమృగములు, పృషతైః సహ = చుక్కల జింకలతో కూడ, విత్రేసుః = భయపడినవి.

తా. ఆ శబ్దము విని, వరాహములు, తోడేళ్ళు, మహిషములు, సర్పములు, వానరములు, వ్యాఘ్రములు, గోకర్ణములు, గవయములు చుక్కల జింకలు భయపడినవి. 42

మూ. రథాఙ్గసాహ్వా నత్యూహా హంసాః కారణ్డవాః ప్లవాః,
తథా పుంస్కోకిలాః క్రౌఞ్చా విసంజ్ఞా భేజిరే దిశః. 43

ప్ర. అ. రథాఙ్గసాహ్వాః=చక్రవాకములు, నత్యూహాః=నీటికోళ్ళు, హంసాః = హంసలు, కారణ్డవాః = కారండవపక్షులు, ప్లవాః = కొంగలు, తథా = ఆట్లే, పుంస్కోకిలాః=మగకోయిలలు, క్రౌఞ్చాః=క్రౌంచపక్షులు, విసంజ్ఞాః=స్మృతి తప్పినవై, దిశః = దిక్కులను, భేజిరే = పొందినవి.

తా. చక్రవాకములు, నత్యూహములు, హంసలు, కారండవములు, కొంగలు, కోకిలలు, క్రౌంచములు, ఆ ధ్వని విని భయపడి, నలు దిక్కులకు పారిపోయినవి. 43

మూ. తేన శబ్దేన విత్రస్తైరాకాశం పక్షిభిర్వృతమ్,
మనుష్యైరావృతా భూమిరుభయం ప్రబభౌ తదా. 44

ప్ర. అ. తేన శబ్దేన = ఆ శబ్దముచేత, విత్రస్తైః = భయపడిన, పక్షిభిః

= పక్షులచేత, వృతమ్ = కూడినదై, ఆకాశమ్ = ఆకాశము, మనుష్యైః = మనుష్యులచేత, ఆవృతా = కప్పబడినదై, భూమిః = భూమి, ఉభయమ్ = ఈ ఉభయము, తదా = అపుడు, ప్రబభౌ = అధికముగా ప్రకాశించెను.

ప్ర. అ. ఆ శబ్దమునకు భయపడిన పక్షులతో నిండిన ఆకాశము, మనుష్యులతో నిండిన భూమి, ఈ రెండును ఆ సమయమునందు సముగా ప్రకాశించెను.

మూ. తతస్తం పురుషవ్యాఘ్రం యశస్వినమరిన్దమమ్,
ఆసీనం స్థణ్డిలే రామం దదర్శ సహసా జనః. 45

ప్ర. అ. తతః = అటుపిమ్మట, జనః = జనము, పురుషవ్యాఘ్రం = పురుషులలో శ్రేష్ఠుడు, యశస్వినమ్ = కీర్తి కలవాడు, అరిన్దమమ్ = శత్రువులను నశింపచేయువాడు అయిన, స్థణ్డిలే = నేలపై, ఆసీనమ్ = కూర్చున్న, తం రామమ్ = ఆ రాముని, సహసా = శీఘ్రముగా, దదర్శ = చూచెను.

తా. పిదప ఆ జనులు, పురుషశ్రేష్ఠుడు, కీర్తిశాలి, శత్రుసంహారకుడు అయిన ఆ రాముడు నేలపై కూర్చుండి యుండగా చూచిరి. 45

మూ. విగర్హమాణః కైకేయీం మన్థరాసహితామపి,
అభిగమ్య జనో రామం బాష్పపూర్ణముఖోఽభవత్. 46

ప్ర. అ. జనః = ఆ జనము, మన్థరాసహితామ్ = మన్థరతో కూడిన, కైకేయీమ్ = కైకేయిని, విగర్హమాణః = నిందించుచు, రామమ్ = రాముని, అభిగమ్య = చేరి, బాష్పపూర్ణముఖః = బాష్పములతో నిండిన ముఖము కలదై, అభవత్ = ఆయెను.

తా. వారందరు రాముని సమీపించి, కైకేయిని మంథరను నిందించుచు కన్నీళ్లు కార్చిరి. 46

మూ. తాన్నరాన్ బాష్పపూర్ణాక్షాన్ సమీక్ష్యాథ సుదుఃఖితాన్,
పర్యష్వజత ధర్మజ్ఞః పితృవన్మాతృవచ్చ సః. 47

ప్ర. అ. ధర్మజ్ఞః = ధర్మము లెరిగిన, సః = రాముడు, అథ = అటు పిమ్మట, బాష్పపూర్ణాక్షాన్ = కన్నీళ్లతో నిండిన నేత్రములు గల, సుదుఃఖితాన్ =

=బాగా దుఃఖించుచున్న, తాన్ నరాన్ = ఆ జనులను, సమీక్ష్య = చూచి, పితృవత్ = తండ్రులను వలెను, మాతృవచ్చ = తల్లులను వలెను, పర్యష్వజత = కౌగలించుకొనెను.

తా. పిదప ధర్మజ్ఞు డైన ఆ రాముడు, చాలా దుఃఖితుడై, నేత్రములలో బాష్పములు నిండి యున్న వారి నందరిని చూచి పురుషులను తండ్రులను వలెను, స్త్రీలను తల్లులను వలెను కౌగలించుకొనెను. 47

మూ. స తత్ర కాంశ్చిత్ పరిషస్వజే నరాన్
నరాశ్చ కేచిత్తు తమభ్యవాదయన్,
చకార సర్వాన్ సవయస్యబాన్ధవాన్
యథార్హమాసాద్య తదా నృపాత్మజః. 48

ప్ర. అ. సః = ఆ రాముడు, తత్ర = అక్కడ, కాంశ్చిత్ = కొందరు, నరాన్ = మనుష్యులను, పరిషస్వజే = కౌగలించుకొనెను. కేచిత్తు=కొంతమంది నరాశ్చ=మనుష్యు లైతే, తమ్ = ఆ రాముని, అభ్యవాదయన్=నమస్కరించిరి. తదా=అపుడు, సః = ఆ, నృపాత్మజః = రాజకుమారు డైన రాముడు, సర్వాన్ = సమస్త మైన, వయస్యబాన్ధవాన్ = మిత్రులను బంధువులను, ఆసాద్య = చేరి, యథార్హమ్ = తగిన విధముగా, చకార=చేసెను.

తా. అక్కడ రాముడు కొందరిని కౌగలించుకొనెను. కొందరు ఆ రామునకు అభివాదనము చేసిరి. అపుడు దశరథనందనుడు తన మిత్రులను బంధువులను అందరిని చేరి అర్హతలను అనుసరించి గౌరవించెను. 48

మూ. స తత్ర తేషాం రుదతాం మహాత్మనాం
భువం చ ఖం చాశునినాదయన్ స్వనః,
గుహా గిరీణాం చ దిశశ్చ సన్తతం
మృదఙ్గమోషప్రతిమః ప్రశుశ్రువే. 49

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
త్ర్యుత్తరశతతమః సర్గః.

ప్ర. అ. తత్ర=అక్కడ, రుదతామ్= ఏడ్చుచున్న, తేషాం మహాత్మనామ్ = ఆ మహాత్ములయొక్క, సః=ఆ, స్వనః=ధ్వని, భువం చ = భూమిని, ఖం చ=ఆకాశమును, గిరీణామ్ = పర్వతములయొక్క, గుహాశ్చ = గుహలను, దిశశ్చ = దిక్కులను, అనునినాదయన్ = ప్రతిధ్వనింపచేయుచు, మృదఙ్గఘోష ప్రతిమః=మృదంగధ్వనితో సమాన మై, సన్తతమ్=అవిచ్ఛిన్నముగా, ప్రశుశ్రువే=వినబడెను.

తా. అక్కడ, ఆ మహాత్ముల రోదనధ్వని భూమిని, ఆకాశమును, పర్వతగుహలను, దిక్కులను ప్రతిధ్వనింపచేయుచు, మృదంగధ్వని వలె అవిచ్ఛిన్న మై వినవచ్చెను. 49

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యకాండలో నూటమూడవ సర్గ సమాప్తము.

అథ చతురుత్తశతతమః సర్గః

[వసిష్ఠాదులతో కూడి వచ్చిన కౌసల్యా గంగానది యొడ్డున సుమిత్రాదుల సమక్షమున దుఃఖించుట. రామలక్ష్మణులు, సీత తల్లులకు ప్రణమిల్లుట. వసిష్ఠునకు ప్రణమిల్లి రామాదులు అందరితో కలిసి పూర్ప్రండుట.]

మూ. వసిష్ఠః పురతః కృత్వా దారాన్ దశరథస్య చ,
అభిచక్రామ తం దేశం రామదర్శనతర్షితః. 1

ప్ర. అ. వసిష్ఠః=వసిష్ఠుడు, దశరథస్య = దశరథునియొక్క, దారాన్ =భార్యలను, పురతః=ముందట, కృత్వా==ఉంచుకొని, రామదర్శనతర్షితః =రాముని దర్శనముకొరకు తీవ్ర మైన ఇచ్ఛ కలవాడై, తం దేశమ్=ఆ ప్రదేశమును గూర్చి, అభిచక్రామ=నడచెను.

తా. రాముని చూడవలె నని తీవ్ర మైన ఇచ్ఛ గల వసిష్ఠుడు దశరథుని భార్యల వెంట ఆ ప్రదేశమునకు నడచి వెళ్లెను. 1

మూ. రాజపత్న్యశ్చ గచ్ఛన్త్యో మన్దం మన్దాకినీం ప్రతి,
దదృశుస్తత్ర తత్తీర్థం రామలక్ష్మణసేవితమ్. 2

ప్ర. అ. రాజపత్న్యశ్చ=రాజభార్యలు కూడ, మన్దాకినీం ప్రతి=మందాకినీ నదిని గూర్చి, మన్దమ్=మందముగా, గచ్ఛన్త్యః=వెళ్లుచు, తత్ర=అక్కడ, రామలక్ష్మణసేవితమ్= రామలక్ష్మణులచే సేవింపబడిన, తత్తీర్థమ్=ఆ తీర్థమును, దదృశుః=చూచిరి.

తా. రాజభార్యలు మందాకినీనది వైపు మెల్లగా నడచి వెళ్లుచు, రామలక్ష్మణులు ఉపయోగించు రేవును అక్కడ చూచిరి. 2

మూ. కౌసల్యా బాష్పపూర్ణేన ముఖేన పరిశుష్యతా,
సుమిత్రామబ్రవీద్దీనా యాశ్చాన్యా రాజయోషితః. 3

ప్ర. అ. కౌసల్యా = కౌసల్య, బాష్పపూర్ణేన = బాష్పములతో నిండిన, పరిశుష్యతా = శోషించుచున్న, ముఖేన = ముఖముతో, దీనా = దీనురాలై, సుమిత్రామ్ = సుమిత్రను గూర్చి, యాః = యే, అన్యాః = ఇతర మైన, రాజయోషితః = రాజస్త్రీలు ఉన్నారో వారిని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. దీనురా లైన కౌసల్య కన్నీటితో నిండి, ఎండిపోవుచున్న ముఖముతో సుమిత్రతోను, ఇతర రాజస్త్రీలతోను ఇట్లు పలికెను. 3

మూ. ఇదం తేషామనాథానాం క్లిష్టమక్లిష్టకర్మణామ్,
వనే ప్రాక్కలనం తీర్థం యే తే నిర్విషయీకృతాః. 4

ప్ర. అ. ఇదమ్ = ఇది, యే తే = ఏ వారు, నిర్విషయీకృతాః = దేశము నుండి వెడలగొట్టబడినారో, తేషామ్ = అట్టి, అక్లిష్టకర్మణామ్ = శ్రమపడకుండగా పనులుచేయు, అనాథానామ్ = నాథులు లేని రామాదులయొక్క, క్లిష్టమ్ = క్లేశకర మైన, ప్రాక్కలనమ్ = తూర్పుదిక్కుగా ఉన్న, వనే = వనమునందలి, తీర్థమ్ = రేవు.

తా. దేశమునుండి వెడలగొట్టబడి, అనాథులై, వనములో నివసించుచున్న ఆ సీతారామలక్ష్మణులు ఉపయోగించు రేవు ఇదియే. 4

మూ. ఇతస్సుమిత్రే పుత్రస్తే సదా జలమతన్ద్రితః,
స్వయం హరతి సౌమిత్రిర్మమ పుత్రస్య కారణాత్. 5

ప్ర. అ. సుమిత్రే = ఓ సుమిత్రా! తే పుత్రః = నీ కుమారు డైన, సౌమిత్రిః = లక్ష్మణుడు, మమ పుత్రస్య = నా కుమారునియొక్క, కారణాత్ = కారణము వలన, సదా = ఎల్లపుడు, అతన్ద్రితః = సోమరితనము లేనివాడై, ఇతః = ఇక్కడ నుండి, జలమ్ = జలమును, స్వయమ్ = స్వయముగా, హరతి = తీసుకొనివెళ్ళు చున్నాడు.

తా. ఓ సుమిత్రా! నీ కుమారు డైన లక్ష్మణుడు, నా కుమారు డైన

రామునికొరకు, ఎల్లపుడును, ఉత్సాహవంతుడై, ఇక్కడినుండి జలము తీసుకొని పోవుచుండును. 5

మూ. జఘన్యమపి తే పుత్రః కృతవాన్న తు గర్హితః,
భ్రాతుర్భదర్థసహితం సర్వం తద్విహితం గుణైః. 6

ప్ర. అ. తే పుత్రః = నీ కుమారుడు, జఘన్యమ్ = నీచకార్యమును, కృతవాన్ అపి = చేసినవా డైనను, గర్హితః తు = నిందింపబడినవాడు, మాత్రము, న = కాడు. యత్ = ఏది, భ్రాతుః = సోదరునకు, అర్థసహితమ్ = ప్రయోజనముతో కూడినదో, తత్ సర్వమ్ = అది అంతయు, గుణైః = గుణములతో, విహితమ్ = చేయబడినదే (కూడినది).

తా. నీ కుమారుడు జలము తీసుకొని వచ్చుట వంటి నీచకార్యములు చేసినను ఆకార్యము నింద్యము మాత్రము కాదు. ఎందుచేతననగా సోదరుని ప్రయోజనము నుద్దేశించి చేసిన అన్ని కార్యములు, గుణములచే శ్రేష్ఠ మైనవే.

మూ. అద్యాయమపి తే పుత్రః క్లేశానామతథోచితః,
నీచానర్థసమాచారం సజ్జం కర్మ ప్రముఞ్చతు. 7

ప్ర. అ. క్లేశానామ్ = క్లేశములకు, అతథోచితః = అట్లు తగని, అయమ్ = ఈ, తే పుత్రః అపి = నీ కుమారుడు కూడ, అద్య = ఇపుడు, నీచానర్థసమాచారమ్ = నీచము, దుఃఖకర మైన పద్ధతి కలదీ అయిన, సజ్జమ్ = ఉద్యుక్త మైన (ప్రారంభించి నడుపబడుచున్న) కర్మ = కర్మను, ప్రముఞ్చతు = విడచుగాక!

తా. ఇటుపై రాముడు, భరతుని ప్రార్థనచే రాజ్యాభిషిక్తు డగును కావున ఇట్టి కష్టములకు తగని నీ కుమారుడు, నీచము అధికదుఃఖకరము అయిన ఈ సేవను విడచుగాక. 7

మూ. దక్షిణాగ్రేషు దర్భేషు సా దదర్శ మహీతలే,
పితురిఙ్గుదిపిణ్యాకం వ్యస్తమాయతలోచనా. 8

ప్ర. అ. ఆయతలోచనా: = విశాల మైన నేత్రములు గల, సా = ఆమె, దక్షిణాగ్రేషు = దక్షిణము వైపు అగ్రములు గల, దర్భేషు = దర్భలయందు,

మహీతలే = నేలపై, పితుః=తండ్రికి, న్యస్తమ్=ఉంచబడిన, ఇఙ్గుదిపిణ్యాకమ్ =ఇంగుదీవృక్షపు తెలకపిండిని, దదర్శ = చూచెను.

తా. విశాలనేత్ర యైన ఆ కౌసల్య నేలపై దక్షిణాగ్రములుగా వరచిన దర్భలమీద రాముడు తండ్రిని ఉద్దేశించి ఉంచిన ఇంగుదిచెట్టు తెలకపిండిని చూచెను. 8

మూ. తం భూమౌ పితురార్తేన న్యస్తం రామేణ వీక్ష్య సా,
ఉవాచ దేవీ కౌసల్యా సర్వా దశరథస్త్రియః. 9

ప్ర. అ. దేవీ = దేవి యైన, సా కౌసల్యా = ఆ కౌసల్య, ఆర్తేన = =దుఃఖితు డైన, రామేణ=రామునిచేత, పితుః=తండ్రికి, న్యస్తమ్=ఉంచ బడిన, తమ్ = ఆ పిండమును, భూమౌ = నేలపై, వీక్ష్య = చూచి, సర్వాః = సమస్త మైన, దశరథస్త్రియః=దశరథునిస్త్రీలను గూర్చి, ఉవాచ=పలికెను.

తా. ఆ కౌసల్యాదేవి, రాముడు దుఃఖించుచు తండ్రికొరకై నే లమీద ఉంచిన ఆ పిండమును చూచి దశరథుని భార్య లందరితోను ఇట్లు పలికెను. 9

మూ. ఇదమిక్ష్వాకునాథస్య రాఘవస్య మహాత్మనః,
రాఘవేణ పితుర్దత్తం పశ్యతైతద్యథావిధి. 10

ప్ర. అ. రాఘవేణ = రామునిచేత, ఇక్ష్వాకునాథస్య = ఇక్ష్వాకువంశ ప్రభువూ, మహాత్మనః=మహాత్ముడూ, పితుః=తండ్రి అయిన, రాఘవస్య = దశరథునకు, యథావిధి=యథాశాస్త్రముగ, దత్తమ్ = ఇవ్వబడిన, ఇదమ్ = ఈ పిండమును, పశ్యత=చూడండి.

తా. ఇక్ష్వాకువంశప్రభువూ, మహాత్ముడూ, తండ్రి యైన దశరథమహా రాజునకు రాముడు యథావిధిగా ఇచ్చిన ఈ పిండమును చూడండి. 10

మూ. తస్య దేవసమానస్య పార్థివస్య మహాత్మనః,
నైతదౌపయికం మన్యే భుక్తభోగస్య భోజనమ్. 11

ప్ర. అ. దేవసమానస్య=దేవతలతో సమానుడు, భుక్తభోగస్య = అను భవింపబడిన భోగములు కలవాడు, మహాత్మనః=మహాత్ముడు అయిన, తస్య

పార్థివస్య = ఆ రాజునకు, ఏతత్ = ఈ, భోజనమ్ = భోజనమును, ఔపయికమ్ యుక్త మైన దానినిగా, న పన్యే = తలవను.

తా. దేవసమానుడు, అనేకభోగములను అనుభవించినవాడు, మహాత్ముడు అయిన ఆ రాజునకు ఇది తగిన ఆహారము కాదు.

మూ. చతురన్తాం మహీం భుక్త్వా మహేన్ద్రసదృశో విభుః,
కథమిఙ్గుదిపిణ్యాకం స భుఙ్క్తే వసుధాధిపః. 12

ప్ర. అ. మహేన్ద్రసదృశః = మహేంద్రునితో సమాన మైన, విభుః = ప్రభు వైన, సః వసుధాధిపః = ఆ రాజు, చతురన్తామ్ = నాలుగు కొనలు గల, మహీమ్ = భూమిని, భుక్త్వా = అనుభవించి, ఇఙ్గుదిపిణ్యాకమ్ = ఇంగుదిచెట్టు తెలక పిండిని, కథమ్ = ఎట్లు, భుఙ్క్తే = తినుచున్నాడు?

తా. మహేంద్రునితో సమానుడై, నాలుగు సముద్రములవరకు వ్యాపించిన సమస్తభూమండలమును పాలించిన ఆ దశరథమహారాజు, ఇంగుదిచెట్టు తెలక పిండిని ఎట్లు తినగలడు? 12

మూ. అతో దుఃఖతరం లోకే న కిఞ్చిత్ప్రతిభాతి మా,
యత్ర రామః పితుర్దద్యాదిఙ్గుదిక్షోదమృద్ధిమాన్. 13

ప్ర. అ. యత్ర = ఎపుడు, ఋద్ధిమాన్ = ఐశ్వర్యవంతు డైన, రామః = రాముడు, పితుః = తండ్రికి, ఇఙ్గుదిక్షోదమ్ = ఇంగుదికాయల పిండిని, దద్యాత్ = ఇచ్చెనో, అతః = దీనికంటే, లోకే = లోకమునందు, దుఃఖతరమ్ = ఎక్కువ దుఃఖకర మైనది, కిఞ్చిత్ = ఏదియు, మా = నన్ను గూర్చి, న ప్రతిభాతి = తోచుటలేదు.

తా. ఐశ్వర్యవంతు డైన రాముడు తండ్రికి ఇంగుదికాయల పిండిని ఇచ్చినాడే- ఇంతకంటే దుఃఖకర మైన దేదియు నాకు లోకములో కనబడుట లేదు. 13

మూ. రామేణేఙ్గుదిపిణ్యాకం పిత్రుర్దత్తం సమీక్ష్య మే,
కథం దుఃఖేన హృదయం న స్ఫోటతి సహస్రధా. 14

ప్ర. అ. రామేణ = రామునిచేత, పితుఃతండ్రికి, దత్తమ్=ఇవ్వబడిన, ఇఙ్గుదిపిణ్యాకమ్=ఇంగుదికాయల తెలగపిండిని,సమీక్ష్య=చూచి, మే హృదయమ్ = నా హృదయము, దుఃఖేన = దుఃఖముచేత, సహస్రధా=వేయి ముక్కలుగా, కథమ్ = ఎట్లు, న స్ఫోటతి = పగులకున్నది.

తా. రాముడు తండ్రికి ఇచ్చిన ఈ ఇఙ్గుదిపిణ్యాకమును చూచిన పిమ్మట కూడ నా హృదయము దుఃఖముతో వేయి ముక్కలుగా పగిలిపోకున్నది. ఎంత ఆశ్చర్యము : 14

మూ. శ్రుతిస్తు ఖల్వియం సత్యా లౌకికీ ప్రతిభాతి మా,
యదన్నః పురుషో భవతి తదన్నా స్తస్య దేవతాః. 15

ప్ర. అ. పురుషః = పురుషుడు, యదన్నః = ఏది అన్నముగా కలవాడు, భవతి = ఆగునో, తస్య = వానియొక్క, దేవతాః = దేవతలు, తదన్నాః=అదే అన్నము కలవారు అను, ఇయమ్ = ఈ, లౌకికీ = లోకప్రసిద్ధ మైన, శ్రుతిస్తు= శ్రుతి యైతే, సత్యా = సత్య మైనదిగా, మా=నన్ను గూర్చి, (నాకు), ప్రతిభాతి ఖలు = తోచుచున్నది కదా!

తా. "పురుషుడు తాను ఏ ఆహారమును తినునో, అతని దేవతలకు కూడ, అదే ఆహారము" అని లోకప్రసిద్ధ మైన ఈ శ్రుతి సత్యమైనది అని నేను తలచుచున్నాను. 15

మూ. ఏవమార్తాం సపత్న్యస్తా జగ్మురాశ్వాస్య తాం తదా,
దదృశుశ్చాశ్రమే రామం స్వర్గచ్యుతమివామరమ్. 16

ప్ర. అ. తదా = అపుడు, తాః సపత్న్యః = ఆ నవతులు, ఏవమ్=ఇట్లు, ఆర్తామ్ = దుఃఖితురా లైన, తామ్ = ఆమెను, ఆశ్వాస్య = ఓదార్చి, జగ్ముః = వెళ్ళిరి. ఆశ్రమే=ఆశ్రమమునందు, స్వర్గచ్యుతమ్=స్వర్గమునుండి జారి వచ్చిన, అమరమివ = దేవతవలె ఉన్న, రామమ్ = రాముని, దదృశుశ్చ = చూచిరి.

తా. ఈ విధముగా దుఃఖితురా లైన, ఆ కౌసల్యను, ఓదార్చి, రాజభార్య లందరు ఆశ్రమమును చేరి, అక్కడ స్వర్గమునుండి భూమికి వచ్చిన దేవత వలె ఉన్న రాముని చూచిరి. 16

మూ. సర్వభోగైః పరిత్యక్తం రామం సంప్రేక్ష్య మాతరః,
ఆర్తా ముముచురశ్రూణి సస్వరం శోకకర్శితాః. 17

ప్ర, అ. శోకకర్శితాః = శోకముచేత కృశింపచేయబడిన, మాతరః = తల్లులు, సర్వభోగైః = సమస్త మైన భోగములచేత, పరిత్యక్తమ్ = విడువబడిన, రామమ్ = రాముని, సంప్రేక్ష్య = చూచి, ఆర్తాః = దుఃఖితలై, సస్వరమ్ = ధ్వనితో కూడినట్లుగా, అశ్రూణి = కన్నీళ్లను, ముముచుః = విడచిరి.

తా. సమస్తభోగములు విడిచి ఆశ్రమములో ఉన్న రాముని చూడగానే కౌసల్య మొద లైన తల్లులు దుఃఖాక్రాంతలై, బిగ్గరగా ఏడ్చిరి. 17

మూ. తాసాం రామః సముత్థాయ జగ్రాహ చరణాన్ శుభాన్,
మాతౄణాం మనుజవ్యాఘ్రః సర్వాసాం సత్యసంగరః.

ప్ర. అ. మనుజవ్యాఘ్రః = మనుజులలో శ్రేష్ఠుడు, సత్యసంగరః = సత్య మైన ప్రతిజ్ఞ కలవాడు అయిన, రామః = రాముడు, సముత్థాయ = లేచి, సర్వా సామ్ = సమస్త మైన, తాసాం మాతౄణామ్ = ఆ తల్లులయొక్క, శుభాన్ = మంగళకరము లైన, చరణాన్ = పాదములను, జగ్రాహ = పట్టుకొనెను.

తా. మనుజులలో శ్రేష్ఠుడు, సత్యప్రతిజ్ఞ కలవాడూ అయిన రాముడు లేచి, ఆ తల్లు లందరికిని పాదములు స్పృశించి నమస్కరించెను. 18

మూ. తాః పాణిభిః సుఖస్పర్శైర్మృద఼్వఙ్గులితలైశ్శుభైః,
ప్రమమార్జూ రజః పృష్ఠాద్రామస్యాయతలోచనాః. 19

ప్ర. అ. ఆయతలోచనాః = విశాల మైన నేత్రములు గల, తాః = వారు, సుఖస్పర్శైః = సుఖకర మైన స్పర్శ గల, మృదఙ్గులితలైః = మృదు వైన వేళ్లూ అరచేతులూ గల, శుభైః = మంగళకర మైన, పాణిభిః = హస్తములతో, రామస్య = రామునియొక్క, పృష్ఠాత్ = వీపునుండి, రజః = పరాగమును, ప్రమమార్జుః = తుడిచిరి.

తా. విశాల మైన నేత్రములు గల ఆ కౌసల్య మొద లైనవారు, మృదు వైన వేళ్లూ, అరచేతులూ గల, స్పృశించుటకు సుఖకరముగా నున్న, మంగళ

కరములైన చేతులతో, రాముని వీపుపై ఆంటుకొని యున్న పరాగమును దులిపిరి. 19

మూ. సౌమిత్రిరపి తాః సర్వా మాతృాః సంప్రేక్ష్య దుఃఖితః,
ఆభ్యవాదయదాసక్తం శనైరామాదనన్తరమ్. 20

ప్ర. అ. సౌమిత్రిరపి = లక్ష్మణుడు కూడ, సర్వాః = సమస్త మైన, తాః మాతృాః = ఆ తల్లులను, సంప్రేక్ష్య = చూచి, దుఃఖితః = దుఃఖించుచున్నవాడై, రామాత్ అనంతరమ్ = రామునకు పిమ్మట, శనైః = మెల్లగా, ఆసక్తమ్ = భక్తిపూర్వకముగా, అభ్యవాదయత్ = నమస్కరించెను.

తా. ఆ తల్లు లందరినీ చూచి దుఃఖితు డైన లక్ష్మణుడు కూడ, రాముని తరువాత, వారి కందరికి మెల్లగా, భక్తిపూర్వకముగా నమస్కరించెను. 20

మూ. యథా రామే తథా తస్మిన్ సర్వా వవృతిరే స్త్రియః,
వృత్తిం దశరథాజ్జాతే లక్ష్మణే శుభలక్షణే. 21

ప్ర. అ. సర్వాః = సమస్త మైన, స్త్రియః = దశరథుని భార్యలు, దశరథాత్ = దశరథునినుండి, జాతే = పుట్టిన, శుభలక్షణే = శుభ మైన లక్షణములు గల, తస్మిన్ లక్ష్మణే = ఆ లక్ష్మణుని విషయమున, రామే యథా = రామునియందెట్లో, తథా = అట్లే, వృత్తిమ్ = ప్రవృత్తిని, వవృతిరే = చేసిరి.

తా. దశరథుని భార్య లందరు దశరథకుమారుడు, మంగళకరము లైన లక్షణములు కలవాడు అయిన ఆ లక్ష్మణుని కూడ రాముని ఆదరించి నట్లే ఆదరించిరి. 21

మూ. సీతాపి చరణాంస్తాసాముపసంగృహ్య దుఃఖితా,
శ్వశ్రూణామశ్రుపూర్ణాక్షి సా బభూవాగ్రతః స్థితా. 22

ప్ర. అ. సా సీతాపి = ఆ సీతకూడ, దుఃఖితా = దుఃఖితురాలై, తాసామ్ = ఆ, శ్వశ్రూణామ్ = అత్తగార్లయొక్క, చరణాన్ = పాదములను, ఉపసంగృహ్య = పట్టుకొని, అశ్రుపూర్ణాక్షీ = కన్నీళ్లతో నిండిన నేత్రములు కలదై, అగ్రతః = ఎదుట, స్థితా = నిలచినది, బభూవ = ఆయెను.

తా. దుఃఖితురా లైన సీత కూడ, అత్తలకు పాదములు స్పృశించి నమస్కరించి, అశ్రువులు కార్చుచు ఎదుట నిలబడెను. 22.

మూ. తాం పరిష్వజ్య దుఃఖార్తాం మాతా దుహితరం యథా,
వనవాసకృశాం దీనాం కౌసల్యా వాక్యమబ్రవీత్. 23

ప్ర. అ. కౌసల్యా = కౌసల్యాదేవి, దుఃఖార్తామ్ = దుఃఖముచే పీడింపబడినదీ, వనవాసకృశామ్ = వనవాసముచేత కృశించినదీ, దీనామ్ = దీనురాలూ అయిన, తామ్ = ఆమెను, మాతా = తల్లి, దుహితరం యథా = కుమార్తెను వలె, పరిష్వజ్య = కౌగలించుకొని, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. వనవాసముచే కృశించి, దుఃఖముచేత పీడింపబడుచు, దీనురా లైన ఆ సీతను కౌసల్యాదేవి తల్లి కుమార్తెను కౌగలించుకొని నట్లు కౌగలించుకొని, ఇట్లు పలికెను. 23.

మూ. విదేహరాజస్య సుతా స్నుషా దశరథస్య చ,
రామపత్నీ కథం దుఃఖం సంప్రాప్తా నిర్జనే వనే. 24

ప్ర. అ. విదేహరాజస్య = జనకమహారాజుయొక్క, సుతా = కుమార్తెయు, దశరథస్య = దశరథునియొక్క, స్నుషా = కోడలు, రామపత్నీ = రాముని భార్య అయిన సీత, నిర్జనే = జనులు లేని, వనే = వనమునందు, కథమ్ = ఎట్లు, దుఃఖమ్ = దుఃఖమును, సంప్రాప్తా = పొందినదో.

తా. జనకుని కూతురు, దశరథుని కోడలు, రాముని భార్య అయిన సీత కూడ నిర్జన మైన అరణ్యములో ఈ విధముగా కష్టపడవలసి వచ్చినదికదా! 24

మూ. పద్మమాతపస్తప్తం పరిక్లిష్టమివోత్పలమ్,
కాఞ్చనం రజసా ధ్వస్తం క్లిష్టం చన్ద్రమివామ్బుదైః. 25

ముఖం తే ప్రేక్ష్య మాం శోకో దహత్యగ్నిరివాశ్రయమ్,
భృశం మనసి వైదేహి వ్యసనారణిసంభవః. 26

ప్ర. అ. వైదేహి = ఓ సీతా! ఆతపస్తప్తమ్ = ఎండచేత తపింపచేయబడిన, పద్మమ్ ఇవ = పద్మము వలె, పరిక్లిష్టమ్ = నలిగిన, ఉత్పలమివ = కలువ

వలె, రజసా = పరాగముచేత, ధ్వస్తమ్ = చెడిన, కాఞ్చనమ్ ఇవ = బంగారము వలె, అమ్బుదైః = మేఘములచేత, క్లిష్టమ్ = కప్పబడిన, చన్ద్రమ్ ఇవ = చంద్రుని వలె ఉన్న, తే ముఖమ్ = నీ ముఖమును. ప్రేక్ష్య = చూచి, వ్యసనారణిసంభవః = కష్టము లను అరణినుండి పుట్టిన, శోకః = శోకము, అగ్నిః = అగ్ని, ఆశ్రయమివ = తనకు ఆశ్రయ మైన కట్టెనువలె, మామ్ = నన్ను, మనసి = మనస్సునందు, భృశమ్ = మిక్కిలి, దహతి = కాల్చివేయుచున్నది.

తా. ఓ సీతా ! ఎండకు ఎండిన పద్మము వలె, నలిగిన కలువ వలె, దుమ్ముపట్టిన బంగారము వలె, మేఘములు కప్పిన చంద్రబింబము వలె, ఉన్న నీ ముఖమును చూడగానే, కష్టము లను అరణి నుండి (అరణి అనగా మథించి, యజ్ఞాదులలో ఉపయోగించు అగ్నిని తీయుటకై ఉపయోగించు కట్టె) పుట్టిన శోకము, అగ్ని తనకు ఆశ్రయ మైన దారువును దహించు నట్లు. నా మనస్సును. మిక్కిలి దహించివేయుచున్నది. 25,26

మూ. బ్రువన్త్యామేవమార్తాయాం జనన్యాం భరతాగ్రజః,
పాదావాసాద్య జగ్రాహ వసిష్ఠస్య చ రాఘవః. 27

ప్ర అ. ఆర్తాయాం = దుఃఖితురా లైన, జనన్యామ్ = తల్లి, ఏవమ్ = ఇట్లు, బ్రువన్త్యామ్ = చెప్పుచుండగా, భరతాగ్రజః = భరతుని అన్నగా లైన, రాఘవః = రాముడు, ఆసాద్య = సమీపించి, వసిష్ఠస్య = వసిష్ఠునియొక్క, పాదౌ = పాదములను, జగ్రాహ = పట్టుకొనెను.

తా. దుఃఖితురా లైన తల్లి ఇట్లు చెప్పుచుండగా రాముడు వసిష్ఠుని సమీపించి, ఆయనకు కూడ పాదాభివందనము చేసెను. 27

మూ. పురోహితస్యాగ్నిసమస్య వై తదా
బృహస్పతేరిన్ద్రమివామరాధిపః,
ప్రగృహ్య పాదౌ సుసమృద్ధతేజసః
సహైవ తేనోపవివేశ రాఘవః. 28

ప్ర. అ. తదా = అపుడు, రాఘవః = రాముడు, అగ్నిసమస్య = అగ్నితో సమానుడు, సుసమృద్ధతేజసః = చాలా అధికమైన తేజస్సు కలవాడు అయిన, పురోహితస్య = పురోహితునియొక్క, పాదౌ = పాదములను, అమరాధిపః = దేవ

తల ప్రభు వైన, ఇన్ద్రిః= ఇంద్రుడు, బృహస్పతే రివ=బృహస్పతియొక్క పాదములను వలె, ప్రగృహ్య= పట్టుకొని, తేన సహైవ=అతనితో కూడానే ఉపవివేశ=కూర్చుండెను.

తా. అప్పు డా రాముడు, అగ్నిసమానుడు, మహతేజశ్శాలి యైన ఆ వసిష్ఠుని పాదములు దేవతాప్రభు వైన ఇంద్రుడు బృహస్పతి పాదములను, స్పృశించినట్లు స్పృశించి, అతనితో కలిసి కూర్చుండెను.

మూ. తతో జఘన్యం సహితైః సమన్త్రిభిః
పురప్రధానైశ్చ సహైవ సైనికైః,
జనేన ధర్మజ్ఞతమేన ధర్మవా
నుపోపవిష్టో భరతస్తదాగ్రజమ్. 29

ప్ర. అ. తదా=అపుడు, తతః జఘన్యమ్=వారు కూర్చున్న పిమ్మట, ధర్మవాన్=ధర్మము కల, సః భరతః = ఆ భరతుడు, సహితైః = కూడిన, మన్త్రిభిః=మంత్రులతోను, పురప్రధానైశ్చ = పురమునందు ప్రధాను లయిన వారితోను, సైనికైస్సహైవ=సైనికులతోను, ధర్మజ్ఞతమేన=మిక్కిలి ధర్మము నెరిగిన, జనేన=జనముతోను, అగ్రజమ్=అన్న గారిని, ఉపోపవిష్టః=సమీపించి, కూర్చుండెను.

తా. వసిష్ఠుడూ, రాముడూ కూర్చున్న పిదప, ధర్మాత్ముడైన భరతుడు, మంత్రులు, ప్రధానపౌరులు, సైనికులు, ధర్మము తెలిసిన జనులు రాముని సమీపమునందే కూర్చుండిరి. 29

మూ. ఉపోపవిష్టస్తు తదా సవీర్యవాం
స్తపస్వివేషేణ సమీక్ష్య రాఘవమ్,
శ్రియా జ్వలన్తం భరతః కృతాఞ్జలి
ర్యథా మహేన్ద్రిః ప్రయతః ప్రజాపతిమ్. 30

ప్ర. అ. వీర్యవాన్=పరాక్రమవంతు డైన, సః=ఆ, భరతః=భరతుడు, తపస్వివేషేణ=మునివేషముతో, శ్రియా=కాంతితో, జ్వలన్తమ్= వెలుగుచున్న, రాఘవమ్=రాముని, ప్రయతః=పరిశుద్ధు డైన, మహేన్ద్రిః = మహేంద్రుడు,

ప్రజాపతిం యథా = బ్రహ్మదేవుని వలె, సమీక్ష్య = చూచి, కృతాఞ్జలిః = కట్టబడిన దోసిలి కలవాడై, తదా = అపుడు, ఉపోపవిష్టః తు = సమీపమునందు కూర్చుండెను.

తా. పరాక్రమవంతుడైన ఆ భరతుడు ఆ సమయమున, మునుల వేషము ధరించి కాంతితో వెలుగుచున్న ఆ రాముని చూచి నమస్కరించుచు, వరిష్ఠుడైన మహేంద్రుడు బ్రహ్మదేవుని సమీపమునందు కూర్చున్నట్లు ఆయన ప్రక్కనే కూర్చుండెను. 30

మూ. కిమేష వాక్యం భరతోఽద్య రాఘవం
ప్రణమ్య సత్కృత్య చ సాధు వక్ష్యతి,
ఇతీవ తస్యార్యజనస్య తత్త్వతో
బభూవ కౌతూహలముత్తమం తదా. 31

ప్ర. అ. ఏషః = ఈ, భరతః = భరతుడు, అద్య = ఇపుడు, రాఘవమ్ = రాముని, ప్రణమ్య = నమస్కరించి, సత్కృత్య చ = గౌరవించి, సాధు = చక్కగా, కిం వాక్యమ్ = ఏమి వాక్యమును, వక్ష్యతి = పలుక గలడో, ఇతీవ = అని, తదా = అపుడు, తస్య = ఆ, ఆర్యజనస్య = పూజ్యులైన జనులకు, తత్త్వతః = యథార్థముగా, ఉత్తమమ్ = ఉత్తమమైన, కౌతుహలమ్ = కౌతుకము, బభూవ = అయెను.

తా. భరతుడు ఇపుడు రాముని నమస్కరించి, సత్కరించి, ఏ మంచి మాటలు చెప్పునో అని అక్కడచేరిన జనులందరికిని అత్యధిక మైన కౌతుకము కలిగెను. 31

మూ. స రాఘవః సత్యధృతిశ్చ లక్ష్మణో
మహానుభావో భరతశ్చ ధార్మికః,
వృతాః సుహృద్భిశ్చ విరేజురధ్వరే
యథా సదస్యైః సహితాస్త్రయోఽగ్నయః. 32

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
చతురుత్తరశతతమః సర్గః

ప్ర. అ. సత్యధృతిః=సత్య మైన ధైర్యము గల, సః రాఘవశ్చ= ఆ రాముడు, మహానుభావః=అధిక మైన ప్రభావము గల, లక్ష్మణః = లక్ష్మణుడు, ధార్మికః=ధర్మమును ఆచరించు, భరతశ్చ=భరతుడు, సుహృద్భిః= స్నేహితులతో, వృతాః=కూడినవా రై, అధ్వరే=యజ్ఞమునందు, సదస్యైః = సభ్యులతో, సహితాః=కూడిన, త్రయః అగ్నయః యథా =మూడు అగ్నుల వలే, విరేజుః=ప్రకాశించిరి.

తా. సత్య మైన ధైర్యము గల రాముడు, గొప్ప ప్రభావము గల లక్ష్మణుడు, ధార్మికు డైన భరతుడు, మిత్రు లందరు చుట్టు కూర్చొని ఉండగా, యజ్ఞశాలలో చుట్టూ సదస్యులు కూర్చున్న త్రేతాగ్నులు వలె ప్రకాశించిరి. 32

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో నూటనాలుగవ సర్గ సమాప్తము.

అథ పఞ్చోత్తరశతతమ సర్గః

[భరతుడు రాము నయోధ్యకు వచ్చి రాజ్యము స్వీకరింపవేడుట, రాముడు జీవిత మనిత్యమని పలుకుచు తండ్రి మృతికి శోకింపకు మని భరతున కుపదేశించుట. తండ్రియాజ్ఞ పాటించుటకే రాజ్యమును స్వీకరింపక అడవిలో నుండనిశ్చయించితినని పలుకుట.]

మూ. తతః పురుషసింహానాం వృతానాం తైః సుహృద్గణైః.
శోచతామేవ రజనీ దుఃఖేన వ్యత్యవర్తత. 1

ప్ర. అ. తతః = అటుపిమ్మట, తైః = ఆ, సుహృద్గణైః = మిత్రగణము లతో, వృతానామ్ = కూడిన, పురుషసింహానామ్ = సింహముల వంటి పురుషులు, శోచతామేవ = దుఃఖించుచుండగానే, రజనీ = రాత్రి, దుఃఖేన = అతికష్టముగ, వ్యత్యవర్తత = గడచెను.

తా. స్నేహితులతో కూడి పురుషశ్రేష్ఠు లైన ఆ నలుగురు సోదరులు దుఃఖించుచుండగానే, ఆ రాత్రి అతికష్టముగా గడచినది.

మూ. రజన్యాం సుప్రభాతాయాం భ్రాతరస్తే సుహృద్వృతాః,
మన్దాకిన్యాం హుతం జప్యం కృత్వా రామముపాగమన్.

ప్ర. అ. రజన్యామ్ = రాత్రి, సుప్రభాతాయామ్ = చక్కగా తెల్లవారగనే, తే భ్రాతరః = ఆ సోదరులు, సుహృద్వృతాః = స్నేహితులతో కూడినవారై, మన్దాకిన్యామ్ = మందాకినీ నదియందు, హుతమ్ = హోమమును, జప్యమ్ = జపమును, కృత్వా = చేసి, రామమ్ = రాముని, ఉపాగమన్ = చేరిరి.

తా. రాత్రి తెల్లవారిన పిమ్మట, ఆ సోదరు లందరు తమ స్నేహితులతో కూడి మన్దాకినీ తీరమునందు హోమజపాదులు చేసుకొని, రాముని వద్దకు వచ్చిరి.

మూ. తూష్ణీం తే సముపాసీనా న కశ్చిత్కించిదబ్రవీత్,
భరతస్తు సుహృన్మధ్యే రామం వచనమబ్రవీత్. 3

ప్ర. అ. తే = వారు, తూష్ణీమ్ = మౌనముగా, సముపాసీనాః = కూర్చుండిరి. కశ్చిత్ = ఏ ఒక్కడును, కించిత్ = ఏమియు, నాబ్రవీత్ = పలుకలేదు. భరతస్తు = భరతు డైతే, సుహృన్మధ్యే = స్నేహితుల మధ్యమునందు, రామమ్ = రాముని గూర్చి, వచనమ్ = వచనమును, అబ్రవీత్ = పలికెను.

తా. వారందరు మౌనముగా కూర్చుండిరి. ఎవ్వరును ఏమియు మాట్లాడ లేదు. భరతుడు మాత్రము మిత్రుల మధ్యమునందు, రామునితో ఇట్లనెను. 3

మూ. సాన్త్వితా మామికా మాతా దత్తం రాజ్యమిదం మమ,
తద్దదామి తవైవాహం భుఙ్క్ష్వ రాజ్యమకణ్టకమ్. 4

ప్ర. అ. మామికా = నా సంబంధ మైన, మాతా = తల్లి, సాన్త్వితా = అనునయించబడినది, ఇదమ్ = ఈ, రాజ్యమ్ = రాజ్యము, మమ = నాకు, దత్తమ్ = ఇవ్వబడినది, తత్ = ఆ రాజ్యమును, అహమ్ = నేను, తవైవ = నీకే, దదామి = ఇచ్చుచున్నాను. అకణ్టకమ్ = కంటకముగా లేని (శత్రుబాధాదులు లేని), రాజ్యమ్ = రాజ్యమును, భుఙ్క్ష్వ = అనుభవింపుము.

తా. నా తల్లిమాట మన్నించి నాకు రాజ్యమును ఇచ్చినావు. దానిని నీకే తిరిగి ఇచ్చివేయుచున్నాను. నిష్కంటక మైన ఈ రాజ్యమును అనుభవింపుము. 4

మూ. మహతేవామ్బువేగేన భిన్న స్సేతుర్జలాగమే,
దురావారం త్వదన్యేన రాజ్యఖణ్డమిదం మహత్. 5

ప్ర. అ. జలాగమే = వర్షకాలమునందు, మహతా = గొప్ప దైన, అమ్బు వేగేన = జలవేగముచేత, భిన్నః = తెగగొట్టబడిన, సేతుః ఇవ = నీటికట్ట వలె, ఇదమ్ = ఈ, మహత్ = గొప్ప దైన, రాజ్యఖణ్డమ్ = రాజ్యభాగము, త్వదన్యేన = నీకంటె వేరైనవానిచేత, దురావారమ్ = నిలుప శక్యము గానిది.

తా. వర్షకాలమున గొప్ప జలవేగముచేత, తెగిపోయిన సేతువు వలె ఈ విశాలరాజ్యమును, నీవు తప్ప ఎవ్వరును నిలుపజాలరు. 5

మూ. గతిం ఖర ఇవాశ్వస్య తార్క్ష్యస్యేవ పతత్రిణః,
అనుగన్తుం న శక్తిర్మే గతిం తవ మహీపతే. 6

ప్ర. అ. మహీపతే = ఓ రాజా! అశ్వస్య = గుఱ్ఱము యొక్క, గతిమ్ = నడకను, (అనుసరించుటకు) ఖర ఇవ = గాడిద (కు) వలె, తార్క్ష్యస్య = గరుత్మంతుని గమనమును అనుసరించుటకు, పతత్రిణః ఇవ = సాధారణపక్షికి వలె, తవ గతిమ్ = నీ గమనమును, అనుగన్తుమ్ = అనుసరించుటకు, మే = నాకు, శక్తిః = శక్తి, న = లేదు.

తా. గాడిద గుఱ్ఱము నడకను ఎట్లు అనుసరింపజాలదో, సాధారణ పక్షి గరుత్మంతుని గమనమును ఎట్లు అనుసరించజాలదో అట్లే ఓ మహారాజా! నేను నీ గమనమును అనుసరింపజాలను. 6

మూ. సుజీవం నిత్యశస్తస్య యః పరైరుపజీవ్యతే,
రామ తేన తు దుర్జీవం యః పరానుపజీవతి. 7

ప్ర. అ. రామ = ఓ రామా! యః = ఎవడు, పరైః = ఇతరులచేత, నిత్యశః = ఎల్లపుడు, ఉపజీవ్యతే = జీవనార్థమై ఆశ్రయింపబడుచున్నాడో, తస్య = వానిది, సుజీవమ్ = మంచి జీవితము. యః = ఎవడు, పరాన్ = ఇతరులను, ఉపజీవతి = ఆధారపడి జీవించుచున్నాడో, తేన తు = వానిచేతనైతే, దుర్జీవమ్ = చెడ్డ జీవనము (చేయబడుచున్నది).

తా. రామా! ఎల్లపుడు ఇతరులు తమ జీవికకై ఎవనిని ఆశ్రయింతురో ఆతని జీవనము మంచి జీవనము. ఎవడు ఇతరులపై ఆధారపడిజీవించునో, వాని జీవనము దుర్జీవనము. 7

మూ. యథా తు రోపితో వృక్షః పురుషేణ వివర్ధితః,
హ్రస్వకేన దురారోహో రూఢస్కన్ధో మహాద్రుమః.
స యదా పుష్పితో భూత్వా ఫలాని న విదర్శయేత్,
స తాం నానుభవేత్ప్రీతిం యస్యా హేతోః ప్రరోపితః.
ఏషోపమా మహాబాహో తమర్థం వేత్తుమర్హసి,
యది త్వమస్మాన్ వృషభో భర్తా భృత్యాన్ న శాధి హి.

ప్ర. అ. మహాబాహో = గొప్ప బాహువులు గల ఓ రామా: వృషభ:= శ్రేష్ఠు డైన, భర్తా = ప్రభు వైన, త్వమ్=నీవు, భృత్యాన్ = భృత్యుల మైన, అస్మాన్ =మమ్ములను, న శాధి హి =పాలింపకపోయినచో, పురుషేణ=ఒక పురుషునిచేత, రోపిత: = నాటబడినది, వివర్ధిత: = పెంచబడినది, హ్రస్వకేన= పొట్టివానిచేత, దురారోహ: = ఎక్కుటకు శక్యముగానిది, రూఢస్కన్ధ:= పెద్దగా పెరిగిన హ్రమ్ము గలదీ అయిన, మహాద్రుమ: = మహావృక్షముగా పెరిగిన, వృక్ష: = వృక్షము, యదా=ఎప్పుడు, పుష్పిత: = పుష్పించినది, భూత్వా= అయి, ఫలాని = ఫలములను, యథా = ఎట్లు, న విదర్శయేత్ = చూపించదో, యస్యా: హేతో: = దేని నిమిత్తము. ప్రరోపిత:=నాటబడినదో, స: = అతడు, తాం ప్రీతిమ్ = ఆ ఆనందమును, నానుభవేత్=అనుభవించడో, ఏషా = ఇది, ఉపమా=ఉపమ. తమ్ అర్థమ్ = ఆ అర్థమును, వేత్తుమ్ = తెలుసుకొనుటకు, అర్హసి = తగి ఉన్నావు.

తా. మహాబాహు వైన రామా: ఒక పురుషుడు, ఒక వృక్షమును నాటి, దానిని పెంచగా, అది పొట్టివాడు ఎక్కుటకు శక్యము కానంత లావైన హ్రమ్ము గల మహావృక్షముగా పెరిగి, పుష్పించి ఫలములను మాత్రము ఇవ్వకపోయినచో, దానిని దేనికోసమై, నాటినాడో ఆతనికి ఆ ఆనందము కలుగదు. ప్రభువులలో శ్రేష్ఠుడ వైన నీవు, భృత్యుల మైన మమ్ము పరిపాలించకపోయినచో ఈ ఉపమలోని అర్థమును గ్రహించుము. నీవు రాజ్యాభిషేకమునకు అంగీకరించక పోయినచో మన తండ్రి యైన దశరథుడు నీవు రాజువై, ప్రజల నందరను పరిపాలించెదవు అను ఆశతో చిన్ననాటినుండియు నిన్ను పెంచిన శ్రమ అంతయు వ్యర్థ మగును అని భావము. 10

మూ. శ్రేణయస్త్వాం మహారాజ పశ్యన్త్వగ్ర్యాశ్చ సర్వశ:,
ప్రతపన్తమివాదిత్యం రాజ్యే స్థితమరిన్దమమ్. 11

ప్ర. అ. మహారాజ=ఓ మహారాజా: రాజ్యే=రాజ్యమునందు, స్థితమ్ = ఉన్న, అరిన్దమమ్=శత్రుసంహారకుడ వైన, త్వామ్ = నిన్ను, అగ్ర్యా: = శ్రేష్ఠములైన, శ్రేణయ:=శ్రేణులు, సర్వశ:=అంతట, ప్రతపన్తమ్ = వెలుగుచున్న, ఆదిత్యమ్ ఇవ=సూర్యుని వలె, పశ్యన్తు = చూచెగాక:

తా. మహారాజా: శత్రుసంహారకుడవైన నీవు రాజ్యాభిషిక్తుడ వై తపింప

చేయుచున్న సూర్యునివలె ప్రకాశించుచుండగా, శ్రేష్ఠము లైన శ్రేణులన్నియు, నిన్ను చూచి ఆనందించుగాక। (శ్రేణు లనగా వర్తకులు, శిల్పులు మొద లైన వారి సంఘములు లేదా ప్రజా సముదాయములు). 11

మూ. తవానుయానే కాకుత్స్థ మత్తా నర్దన్తు కుఞ్జరాః,
అంతఃపురగతా నార్యో నన్దన్తు సుసమాహితాః. 12

ప్ర. అ. కాకుత్స్థ = ఓ రామా! తవ = నీయొక్క, అనుయానే = అనుసరించి వెళ్లుటయందు, మత్తాః = మదించిన, కుఞ్జరాః = ఏనుగులు, నర్దన్తు = ధ్వని చేయుగాక. అంతఃపురగతాః = అంతఃపురములో ఉన్న, నార్యః = స్త్రీలు, సుసమాహితాః = చక్కని మనస్సమాధానము కలవారై (మనస్సమాధాన మనగా మనస్సు కుదుటపడి ఉండుట). నన్దన్తు = ఆనందించెదరుగాక।

తా. రామా! నిన్ను వెంబడించి వచ్చుచు మదించిన ఏనుగులు ధ్వని చేయుగాక. అంతఃపురములో స్త్రీలు కుదుటపడిన మనస్సులతో ఆనందించెదరుగాక. 12

మూ. తస్య సాధ్విత్యమన్యన్త నాగరా వివిధా జనాః,
భరతస్య వచః శ్రుత్వా రామంప్రత్యనుయాచతః. 13

ప్ర. అ, రామం ప్రతి = రాముని గూర్చి, అనుయాచతః = ప్రార్థించుచున్న, తస్య భరతస్య = ఆ భరతునియొక్క, వచః = వాక్కును, శ్రుత్వా = విని, నాగరాః = నగరమునకు సంబంధించిన, వివిధాః = అనేకవిధము లైన, జనాః = జనులు, సాధు ఇతి = బాగున్నది అని, అమన్యన్త = తలచిరి.

తా. అయోధ్యానివాసు లైన వివిధజనులు, రాముని ప్రార్థించుచు, భరతుడు పలికిన మాటలు విని, చాలా బాగున్నది అని అనుకొనిరి. 13

మూ. తమేవం దుఃఖితం శ్రేష్ఠ్య విలపన్తం యశస్వినమ్,
రామః కృతాత్మా భరతం సమాశ్వాసయదాత్మవాన్. 14

ప్ర. అ. కృతాత్మా = నిశ్చిత మైన బుద్ధికలవాడు, ఆత్మవాన్ = ధైర్యము కలవాడు అయిన, రామః = రాముడు, ఏవమ్ = ఈ విధముగా, విలపన్తమ్ =

విలపించుచున్న, యశస్వినమ్ = కీర్తిశాలి యైన. దుఃఖితమ్ = దుఃఖితు డైన, తం భరతమ్ = ఆ భరతుని, ప్రేక్ష్య = చూచి, సమాశ్వాసయత్ = ఓదార్చెను.

తా. పరాక్రమశాలి, నిశ్చిత మైన బుద్ధి కలవాడు అయిన రాముడు, ఆ విధముగా దుఃఖితు డై, విలపించుచున్న యశశ్శాలి యైన భరతుని ఈ విధముగా ఓదార్చెను. 14

మూ. నాత్మనః కామకారోఽస్తి పురుషోఽయమనీశ్వరః,
ఇతశ్చేతరతశ్చైనం కృతాన్తః పరికర్షతి. 15

ప్ర. అ. ఆత్మనః = తనకు, కామకారః = ఇష్టము వచ్చి నట్లు చేయుట అనునది, నాస్తి = లేదు. అయమ్ = ఈ, పురుషః = పురుషుడు, అనీశ్వరః = అస్వతంత్రుడు. కృతాన్తః = దైవము, ఏనమ్ = వీనిని, ఇతశ్చ = ఇటువైపు, ఇతరతశ్చ = మరి యొక వైపు, పరికర్షతి = లాగుచుండును.

తా. ఏ పురుషునకును స్వాతంత్ర్యము కాని, తన ఇష్టము వచ్చి నట్లు పనులు చేయ సామర్థ్యము కాని లేదు. ప్రతి ఒక్కనిని దైవము ఇటువైపు అటు వైపు లాగుచుండును. 15

మూ. సర్వే క్షయాన్తాః నిచయాః పతనాన్తాః సముచ్ఛ్రయాః,
సంయోగా విప్రయోగాన్తా మరణాన్తం చ జీవితమ్. 16

ప్ర. అ. సర్వే = సమస్త మైన, నిచయాః = ధనసంచయములు, (కూడ బెట్టిన ధనములు) క్షయాన్తాః = క్షయము అంతమునందు కలవి. సముచ్ఛ్రయాః = పొన్నత్యములు, పతనాన్తాః = పతనములు అంతమునందు కలవి. సంయోగాః = సంబంధములు, విప్రయోగాన్తాః = వియోగము అంతమునందు కలవి. జీవితమ్ = జీవితము, మరణాన్తమ్ = మరణము అంతమునందు గలది.

తా. ఎంత ప్రోగుచేసినను ధనము చివరకు నశింపక తప్పదు. ఎంత ఉన్నతి పొందినను ప్రతిఒక్కడును పతనమును పొందితీరును. మానవుల పరస్పర సంబంధములు చివరకు విచ్ఛిన్నము లగుట తప్పదు. పుట్టినవాడు మరణించక తప్పదు. 16

మూ. యథా ఫలానాం పక్వానాం నాన్యత్ర పతనాద్భయమ్,
ఏవం నరస్య జాతస్య నాన్యత్ర మరణాద్భయమ్. 17

ప్ర. అ. పక్వానామ్ = పక్వము లైన, ఫలానామ్ = ఫలములకు, పతనాత్ = క్రిందపడుటకంటె, అన్యత్ర = మరియొకదానివలన, భయమ్ = భయము, యథా = ఎట్లు, న = లేదో, ఏవమ్ = అట్లే, జాతస్య = పుట్టిన, నరస్య = మానవునకు, మరణాత్ = మరణముకంటె, అన్యత్ర = మరియొకదానివలన, భయమ్ = భయము, న = లేదు.

తా. పండిన పండ్లకు చెట్టునుండి పడిపోవుట అనునది ఒక్కటే భయము. అట్లే జనించిన మానవునకు మరణమే భయము. 17

మూ. యథాగారం దృఢస్తూణం జీర్ణం భూత్వావసీదతి,
తథైవ సీదన్తి నరా జరామృత్యువశం గతాః. 18

ప్ర. అ. దృఢస్తూణమ్ = దృఢ మైన స్తంభములు కల, అగారమ్ = ఇల్లు, యథా = ఎట్లు, జీర్ణం భూత్వా = జీర్ణించినదై, అవసీదతి = నశించునో, తథైవ = అట్లే, నరాః = మనుష్యులు, జరామృత్యువశంగతాః = ముసలితనముయొక్క, మృత్యువుయొక్క వశమును పొందినవారై, సీదన్తి = నశించెదరు.

తా. ఎంత దృఢము లైన స్తంభములతో నిర్మించినను, కొంతకాలమునకు ఇల్లు జీర్ణమై, కూలిపోవును. అట్లే మానవులు కూడ జరామృత్యువులకు వశులై నశించెదరు. 18

మూ. అత్యేతి రజనీ యా తు సా న ప్రతినివర్తతే,
యాత్యేవ యమునా పూర్ణా సముద్రముదకాకులమ్. 19

ప్ర. అ. యా = ఏ, రజనీ = రాత్రి, అత్యేతి = గడచిపోవుచున్నదో, సా = ఆది, న ప్రతినివర్తతే = తిరిగి రాదు. పూర్ణా = నిండిన, యమునా = యమునా నది, ఉదకాకులమ్ = ఉదకముతో నిండిన, సముద్రమ్ = సముద్రమును గూర్చి, యాత్యేవ = వెళ్ళిపోవుచునే ఉండును.

తా. గడచిన రాత్రి తిరిగి రాదు. జలపూర్ణ మైన యమునానది జలముతో నిండిన సముద్రములో ప్రవేశించిన పిమ్మట మరల రాదుకదా. 19

మూ. అహోరాత్రాణి గచ్ఛన్తి సర్వేషాం ప్రాణినామిహ,
ఆయూంషి క్షపయన్త్యాశు గ్రీష్మే జలమివాంశవః. 20

ప్ర. అ. ఇహ = ఈ లోకమునందు, గచ్ఛన్తి = గడచిపోవుచున్న, అహోరాత్రాణి = అహోరాత్రములు, గ్రీష్మే = గ్రీష్మఋతువునందు, అంశవః = సూర్యకిరణములు, జలమివ = నీటిని వలె, సర్వేషామ్ = సమస్త మైన, ప్రాణినామ్ = ప్రాణులయొక్క, ఆయూంషి = ఆయుర్దాయములను, ఆశు = శీఘ్రముగా, క్షపయన్తి = నశింపచేయుచున్నవి.

తా. గడచిపోవుచున్న రాత్రులు, పగళ్లు గ్రీష్మకాలములో సూర్యకిరణములు జలమును పీల్చివేయునట్లు సమస్తప్రాణుల ఆయుర్దాయమును క్షీణింపచేయుచున్నవి. 20

మూ. ఆత్మానమనుశోచ త్వం కిమన్యమనుశోచసి,
ఆయుస్తే హీయతే యస్య స్థితస్య చ గతస్య చ. 21

ప్ర. అ. స్థితస్య చ = నిలిచి ఉన్నను, గతస్య చ = నడచుచున్నను, యస్య = ఏ, తే = నీయొక్క, ఆయుః = ఆయుర్దాయము, హీయతే = తగ్గిపోవుచున్నదో అట్టి, ఆత్మానమ్ = నిన్నుగూర్చి, త్వమ్ = నీవు, అనుశోచ = దుఃఖించుము. అన్యమ్ = ఇతర మైన దానిని గూర్చి, కిమ్ = ఎందుకు, అనుశోచసి = దుఃఖించుచున్నావు.

తా. నిలచిఉన్నా, నడుచుచున్నా నీ ఆయుర్దాయము క్షీణించిపోవుచున్నది. అందుచే నీవు నిన్ను గూర్చియే విచారించవలెను గాని, ఇతరులను గూర్చి ఎందుకు విచారించెదవు? 21

మూ. సహైవ మృత్యుర్వ్రజతి సహ మృత్యుర్నిషీదతి,
గత్వా సుదీర్ఘమధ్వానం సహ మృత్యుర్నివర్తతే. 22

ప్ర. అ. మృత్యుః = మృత్యువు, సహైవ = కూడానే, వ్రజతి = వెళ్లుచున్నది. సహ మృత్యుః = మృత్యువుతో కూడినవా డగుచునే, నిషీదతి = కూర్చుంటున్నాడు. సుదీర్ఘమ్ = చాలా దీర్ఘ మైన, అధ్వానమ్ = మార్గమును,

గత్వా=వెళ్ళి, సహమృత్యుః= మృత్యువుతో కూడినవాడై, నివర్తతే=మళ్ళీ వచ్చుచున్నాడు.

తా. మానవుడు ఎక్కడికి వెళ్ళినను మృత్యువు కూడ అతనిని అనుసరించుచునే వెళ్ళుచున్నది. కూర్చుండువాడు మృత్యువుతో కలిసియే కూర్చొనుచున్నాడు. ఎంత దీర్ఘప్రయాణము చేసినను మృత్యువుతో కలిసియే తిరిగి వచ్చుచున్నాడు. 22

మూ. గాత్రేషు వలయః ప్రాప్తాః శ్వేతాశ్చైవ శిరోరుహాః,
జరయా పురుషో జీర్ణః కిం హి కృత్వా ప్రభావయేత్. 23

ప్ర. అ. గాత్రేషు =అవయవములయందు, వలయః=ముడతలు, ప్రాప్తాః =వచ్చినవి. శిరోరుహాశ్చైవ=కేశములు కూడ, శ్వేతాః=తెల్లబడినవి. జరయా =ముసలితనముచే, జీర్ణః=జీర్ణించిన, పురుషః =పురుషుడు, కిం హి=దేనిని, కృత్వా=చేసి, ప్రభావయేత్ = సమర్థునిగా చేసుకొనును.

తా. శరీరముపై ముడతలు పడినవి. వెంట్రుక లన్నియు తెల్లబడినవి. ఈ విధముగా ముసలితనముచే జీర్ణ మైపోయిన మనుష్యుడు ఏమి చేసి మాత్రము తనను సమర్థునిగా చేసుకొనగలడు. 23

మూ. నన్దన్త్యుదిత ఆదిత్యే నన్దన్త్యస్తమితే రవౌ,
ఆత్మనో నావబుధ్యన్తే మనుష్యా జీవితక్షయమ్. 24

ప్ర. అ. మనుష్యాః=మనుష్యులు, ఆదిత్యే=సూర్యుడు, ఉదితే=ఉదయించగా, నన్దన్తి=సంతోషించుచున్నారు. రవౌ = సూర్యుడు, అస్తమితే=అస్తమించగా, నన్దన్తి=సంతోషించుచున్నారు. ఆత్మనః=తమయొక్క. జీవితక్షయమ్ =ఆయుర్దాయము యొక్క క్షయమును, నావబుధ్యన్తే = తెలుసుకొనుటలేదు.

తా. సూర్యుడు ఉదయించగానే మనుష్యులు తమ పనులు చేసుకొనవచ్చును గదా అని సంతోషించుచున్నారు. సూర్యుడు అస్తమించగనే విశ్రాంతి సుఖమును పొందవచ్చును గదా అని సంతోషించుచున్నారు. తమ ఆయుర్దాయము క్షీణించుచున్న దను విషయమును మాత్రము తెలుసుకొనకున్నారు. 24

మూ. హృష్యన్తృతుముఖం దృష్ట్వా నవం నవమిహాగతమ్,
ఋతూనాం పరివర్తేన ప్రాణినాం ప్రాణసంక్షయః. 25

ప్ర. అ. ఋతుముఖమ్ = ఋతువుయొక్క ప్రారంభమును, దృష్ట్వా = చూచి, ఇహ = ఇపుడు, నవం నవమ్ = క్రొత్త క్రొత్త పుష్పఫలాదికము, ఆగతమ్ = వచ్చినది కదా అని, హృష్యన్తి = సంతోషించుచున్నారు. ఋతూనామ్ = ఋతువుల యొక్క, పరివర్తేన = తిరుగుటచేత, ప్రాణినామ్ = ప్రాణులయొక్క, ప్రాణసంక్షయః = ప్రాణనాశము జరుగుచున్నది.

తా. క్రొత్త ఋతువు ప్రారంభము చూడగానే మానవులు ఇపుడు క్రొత్త క్రొత్త పుష్పఫలాదులు వచ్చినవి కదా అని సంతోషించుచుందురు. కాని ఋతువు మారుచుండగా ప్రాణుల ఆయుర్దాయము కూడ క్షీణించుచుండును. 25

మూ. యథా కాష్ఠం చ కాష్ఠం చ సమేయాతాం మహార్ణవే,
సమేత్య చ వ్యపేయాతాం కాలమాసాద్య కంచన. 26

ఏవం భార్యాశ్చ పుత్రాశ్చ జ్ఞాతయశ్చ ధనాని చ,
సమేత్య వ్యపధావన్తి ధ్రువో హ్యేషాం వినాభవః. 27

ప్ర. అ. యథా = ఎట్లు, మహార్ణవే = మహాసముద్రమునందు, కాష్ఠం చ = ఒక కఱ్ఱయు, కాష్ఠం చ = మరొక కఱ్ఱయు, సమేయాతామ్ = కలసుకొనునో, సమేత్య = కలిసి, కంచన = ఒకానొక, కాలమ్ = కాలమును, ఆసాద్య = పొంది, వ్యపేయాతాం చ = విడిపోవునో, ఏవమ్ = ఇట్లే, భార్యాశ్చ = భార్యలు, పుత్రాశ్చ = పుత్రులు, జ్ఞాతయశ్చ = బంధువులు, ధనాని చ = ధనములు, సమేత్య = కలిసి, వ్యపధావన్తి = విడిపోవుచుండును, ఏషామ్ = వీటియొక్క, వినాభవః = విడిపోవుట, ధ్రువో హి = నిశ్చితమైనది కదా!

తా. మహాసముద్రములో ఒక కాష్ఠము, మరియొక కాష్ఠము కలిసి దగ్గరగా ఉండి, కొంతకాలమునకు విడిపోవుచుండును. అట్లే భార్యలు, పుత్రులు, బంధువులు, ధనములు కొంతకాలము కలిసియుండి విడిపోవుచుందురు. వీరు విడిపోవుట తప్పదు. 27

మూ. నాత్ర కచ్చిద్యథాభావం ప్రాణీ సమభివర్తతే,
తేన తస్మిన్న సామర్థ్యం ప్రేతస్యాస్యానుశోచతః. 28

ప్ర. అ. అత్ర=ఈ లోకమునందు, కచ్చిత్ప్రాణీ=ఏ ప్రాణియు కూడ, యథాభావమ్=ఇష్టము వచ్చినట్లుగా, న సమభివర్తతే=ప్రవర్తింపజాలదు. తేన =ఆ కారణముచేత, ప్రేతస్య=మరణించినవానికి గాని, అనుశోచతః = వానిని గూర్చి దుఃఖించుచున్న వానికిగాని, తస్మిన్ = దాని విషయమున, సామర్థ్యమ్= సామర్థ్యము, నాస్తి = లేదు.

తా. ఈ లోకములో ఏ ప్రాణీ కూడ తన ఇష్టము వచ్చి నట్లు ప్రవర్తింపజాలదు. అందుచేత మరణించినవానికి గాని, మరణించనివానిని గూర్చి ఏడ్చువానికి గాని, దాని విషయమున (మరణాదివిషయమున) సామర్థ్యము లేదు. 28

మూ. యథా హి సార్థం గచ్ఛన్తం బ్రూయాత్కశ్చిత్పథి స్థితః,
అహమప్యాగమిష్యామి పృష్ఠతో భవతామితి. 29
ఏవం పూర్వైర్గతో మార్గః పిత్రైతామహో ధ్రువః,
తమాపన్నః కథం శోచేదస్య నాస్తి వ్యతిక్రమః. 30

ప్ర. అ. గచ్ఛన్తమ్ = ప్రయాణ మై వెళ్లుచున్న, సార్థమ్ = బాటసారుల (లేదా వర్తకుల) సమూహమును గూర్చి, పథి = మార్గములో, స్థితః = ఉన్న వాడు, అహమపి = నేనుకూడ, భవతామ్ = మీయొక్క, పృష్ఠతః = వెనుకనే, ఆగమిష్యామి = వచ్చెదను; ఇతి=అని, యథా=ఎట్లు, బ్రూయాత్=పలుకునో, ఏవమ్ = ఈ విధముగానే, పూర్వైః = పూర్వికులచేత, గతః = వెళ్ళబడిన, పిత్రైతామహః = తండ్రులకు, తాతలకు సంబంధించిన, మార్గః = మార్గము, ధ్రువః = నిశ్చిత మైనది. యస్య=దేనికి, వ్యతిక్రమః=తిరుగు, నాస్తి = లేదో, తమ్=ఆ మార్గమును, అపన్నః = పొందినవాడు, కథమ్=ఎట్లు, శోచేత్ = దుఃఖించును.

తా. కొందరు బాటసారుల గుంపు నడిచి వెళ్ళిపోవుచుండగా, "మీ వెనుకనే నేను కూడ వచ్చుచున్నాను" అని దారిలో ఉన్నవాడు ఒకడు చెప్పినట్లు, పూర్వికు లైన పితృపితామహాదులు వెళ్ళిన మార్గము అందరికి నిశ్చితము. తిరుగు లేని ఆ మార్గమును పొందువాడు ఎందుకు దుఃఖించవలెను. 30

మూ. వయసః పతమానస్య స్రోతసో వానివర్తినః,
ఆత్మా సుఖే నియోక్తవ్యః సుఖభాజః ప్రజాః స్మృతాః.

ప్ర. అ. స్రోతసో వా = ప్రవాహము వలె, అనివర్తినః = తిరిగి రాని, వయసః = వయస్సు, పతమానస్య = దాటిపోవుచుండగా, ఆత్మా = మనస్సు, సుఖే = సుఖమునందు (సుఖమునకు కారణ మైన ధర్మమునందు) నియోక్తవ్యః = నియమింపతగినది. ప్రజాః = ప్రజలు, సుఖభాజః = సుఖమును పొందువారుగా, స్మృతాః = చెప్పబడినారు.

తా. జలప్రవాహము వలె వెనుకకు మరలకుండగ వయస్సు దాటిపోవుచుండును. అందుచేత రాజు తన మనస్సును సుఖకర మైన ధర్మమునందు లగ్నము చేయవలెను. అట్లు చేయుటచే ప్రజలు సుఖవంతు లగుదురు. 31

మూ. ధర్మాత్మా స ఋభైః కృత్స్నైః క్రతుభిశ్చావ్తదక్షిణైః,
స్వర్గం దశరథః ప్రాప్తః పితా నః పృథివీపతిః. 32

ప్ర. అ. నః = మనయొక్క, పితా = తండ్రి, ధర్మాత్మా = ధర్మాత్ముడూ అయిన, సః = ఆ, పృథివీపతిః = రాజైన, దశరథః = దశరథుడు, ఋభైః = మంగళకర మైన, కృత్స్నైః = సమస్త మైన, ఆప్తదక్షిణైః = పొందబడిన (ఇవ్వబడిన) దక్షిణలు గల, క్రతుభిః = యాగములచేత, స్వర్గమ్ = స్వర్గమును, గతః = పొందినాడు.

తా. ధర్మాత్ముడైన మన తండ్రి దశరథమహారాజు, యథాశాస్త్రముగా పుష్కల మైన దక్షిణ లిచ్చుచు అనేక క్రతువులు చేయుటచే స్వర్గమునకు వెళ్ళినాడు. 32

మూ. భృత్యానాం భరణాత్సమ్యక్ ప్రజానాం పరిపాలనాత్,
అర్థదానాచ్చ ధర్మేణ పితా నస్త్రిదివం గతః. 33

ప్ర. అ. నః = మనయొక్క, పితా = తండ్రి, భృత్యానామ్ = పోషింపదగినవారియొక్క, భరణాత్ = పోషించుటవలనను, సమ్యక్ = బాగుగా, ప్రజానామ్ = ప్రజలయొక్క, పరిపాలనాత్ = పరిపాలనము వలనను, ధర్మేణ = ధర్మము

చేత, అర్థానామ్ = ధనములయొక్క, ఆదానాత్ = తీసికొనుట వలనను, త్రిదివమ్ = స్వర్గమును, గతః = పొందినాడు.

తా. పోష్యవర్గమును పోషించుటవలనా, ప్రజలను చక్కగా పాలించుట వలనా, ధర్మానుసారముగా ధనమును స్వీకరించుటవలనా మన తండ్రిగారు స్వర్గమునకు వెళ్లకలిగినారు. 33

మూ. కర్మభిస్తు శుభైరిష్టైః క్రతుభిశ్చాప్తదక్షిణైః,
స్వర్గం దశరథః ప్రాప్తః పితా నః పృథివీపతిః. 34

ప్ర. అ. నః = మనయొక్క, పితా = తండ్రి, పృథివీపతిః = భూమికి ప్రభువూ అయిన, దశరథః = దశరథుడు, శుభైః = మంగళకరము లైన, కర్మభిః = కర్మలచేతను, ఆప్తదక్షిణైః = పొందబడిన దక్షిణలు గల, ఇష్టైః = యజింపబడిన, క్రతుభిశ్చ = యాగములచేతను, స్వర్గమ్ = స్వర్గమును, ప్రాప్తః = పొందినాడు.

తా. మన తండ్రి యైన దశరథమహారాజు, మంగళకరము లైన పనులు చేయుటచేతా, ఉత్తమ మైన దక్షిణలతో యాగములు చేయుటచేతా స్వర్గమును చేరగలిగినాడు. 34

మూ. ఇష్ట్వా బహువిధైర్యజ్ఞైర్భోగాంశ్చావాప్య పుష్కలాన్,
ఉత్తమం చాయురాసాద్య స్వర్గతః పృథివీపతిః. 35

ప్ర. అ. పృథివీపతిః = దశరథమహారాజు, బహువిధైః = అనేకవిధము లైన, యజ్ఞైః = యజ్ఞములచేత, ఇష్ట్వా = యజించి, పుష్కలాన్ = సమృద్ధము లైన, భోగాన్ = భోగములను, అవాప్య చ = పొంది, ఉత్తమమ్ = ఉత్తమ మైన, ఆయుశ్చ = ఆయుర్దాయమును కూడా, ఆసాద్య = పొంది, స్వర్గతః = స్వర్గమునకు వెళ్ళినాడు.

తా. దశరథమహారాజు, అనేకవిధము లైన యాగములచే దేవతలను పూజించి దీర్ఘాయుర్దాయవంతుడై పుష్కలముగా భోగము లనుభవించి స్వర్గస్థుడైనాడు. 35

మూ. ఆయురుత్తమమాసాద్య భోగానపి చ రాఘవః,
స న శోచ్యః పితా తాత స్వర్గతః సత్కృతః సతామ్.

ప్ర. అ. తాత=తండ్రీ, సతామ్=సత్పురుషులకు, సత్కృతః=సత్కరింపబడిన వాడూ, ఉత్తమమ్=ఉత్తమ మైన, ఆయుః = ఆయుర్దాయమును, భోగానపి = భోగములను, ఆసాద్య=పొంది, స్వర్గతః = స్వర్గస్థు డైన వాడూ అయిన, పితా=తండ్రి యైన, స రాఘవః=ఆ దశరథమహారాజు, న శోచ్యః= విచారింపదగినవాడు కాదు.

తా. నాయనా! దీర్ఘాయుర్దాయవంతు డై, ఉత్తమ మైన భోగము లనుభవించి సత్పురుషులచే గౌరవము అందుకొని స్వర్గస్థు డైన మన తండ్రి దశరథ మహారాజును గూర్చి విచారించవలసిన పని లేదు. 36

మూ. స జీర్ణం మానుషం దేహం పరిత్యజ్య పితా హి నః,
దైవీమృద్ధిమనుప్రాప్తో బ్రహ్మలోకవిహారిణీమ్. 37

ప్ర. అ. నః = మనయొక్క, పితా = తండ్రి యైన, సః=ఆ దశరథ మహారాజు, జీర్ణమ్=జీర్ణించిన, మానుషం దేహమ్ = మనుష్యదేహమును, పరిత్యజ్య = విడచి, బ్రహ్మలోకవిహారిణీమ్ = బ్రహ్మలోకమునందు విహరించు, దైవీమ్=దివ్య మైన, ఋద్ధిమ్ = సంపదను, (దివ్యదేహమును), అనుప్రాప్తః హి =పొందినాడు కదా.

తా. మన తండ్రి జీర్ణ మైపోయిన మనుష్యదేహమును విడచి, బ్రహ్మలోకములో కూడ సంచరించ గల దివ్యదేహమును పొందినాడు కదా? 37

మూ. తం తు నైవంవిధః కశ్చిత్రాజ్ఞ శోచితుమర్హతి,
త్వద్విధో మద్విధశ్చాపి శ్రుతవాన్ బుద్ధిమత్తరః. 38

ప్ర. అ. శ్రుతవాన్ = శాస్త్రజ్ఞానము కలవాడు, బుద్ధిమత్తరః=అధికబుద్ధి కలవాడు అయిన, ఏవంవిధః=ఈ దశరథునివంటి. ప్రాజ్ఞః=జ్ఞానముగల, కశ్చిత్=ఎవ్వడూ, త్వద్విధః=నీవంటివాడూ, మద్విధశ్చాపి=నా వంటి వాడూ, తమ్=అతనిని గూర్చి, శోచితుమ్=దుఃఖించుటకు, నార్హతి=తగడు.

తా. శాస్త్రజ్ఞానసంపన్నుడూ, అధికబుద్ధిశాలీ, అయిన ఆ దశరథమహా

రాజు వంటి ప్రాజ్ఞుడు గాని నీవంటివాడు గాని, నావంటివాడు గాని ఆయనను గూర్చి దుఃఖింపకూడదు. 38

మూ. ఏతే బహువిధాః శోకా విలాపరుదితే తథా,
వర్జనీయా హి ధీరేణ సర్వావస్థాసు ధీమతా. 39

ప్ర. అ. ధీరేణ = ధీరుడైన, ధీమతా = బుద్ధిమంతునిచేత, బహువిధాః = అనేకవిధము లైన, ఏతే = ఈ, శోకాః = శోకములు, తథా = మరియు, విలాపరుదితే = విలాపము (ఏదేదో మాటలాడుచూ ఏడ్చుట విలాపము) ఏడ్పూ, సర్వావస్థాసు = అన్ని అవస్థలయందు, వర్జనీయాః హి = విడువదగినవి కదా.

తా. ధీమంతుడు ధైర్యము వహించి, ఎట్టి అవస్థ వచ్చినను ఇట్టి అనేక విధము లైన శోకములను విలాపమును, రోదనమును విడువవలెను. 39

మూ. స స్వస్థో భవ మా శోకో యాత్వా చావస తాం పురీమ్,
తథా పిత్రా నియుక్తోఽసి వశినా వదతాం వర. 40

ప్ర. అ. వదతామ్ = మాటలాడువారిలో, వర = శ్రేష్ఠుడా, సః = అట్టి నీవు, స్వస్థః = స్వస్థుడవు, భవ = అగుము. శోకః = శోకము, మా = కూడదు. యాత్వా = వెళ్ళి, తాం పురీమ్ = ఆ నగరమును, ఆవస = అధిష్ఠింపుము. వశినా = = ఇంద్రియనిగ్రహవంతు డైన, పిత్రా = తండ్రిచేత, తథా = అట్లు, నియుక్తః = నియమింపబడినవాడవు, ఆసి = అయినావు.

తా. మాటలలో నేర్పు గల ఓ భరతా! నీవు స్వస్థుడవు అగుము. దుఃఖించకుము. వెళ్ళి అయోధ్యను పాలించుము. జితేంద్రియు డైన మన తండ్రి నీకు ఆ విధముగ ఆజ్ఞ ఇచ్చి ఉన్నాడు. 40

మూ. యత్రాహమపి తేనైవ నియుక్తః పుణ్యకర్మణా,
తత్రైవాహం కరిష్యామి పితురార్యస్య శాసనమ్. 41

ప్ర. అ. అహమపి = నేను కూడ, పుణ్యకర్మణా = పుణ్యమైన కర్మ గల, తేనైవ = ఆ దశరథమహారాజుచేతనే, యత్ర = దేని విషయమున, నియుక్తః = నియమింపబడితినో, తత్రైవ = దాని విషయమునందే, ఆర్యస్య = పూజ్యు డైన, పితుః = తండ్రియొక్క, శాసనమ్ = ఆజ్ఞను, కరిష్యామి = చేసెదను.

తా. పవిత్ర మైన కర్మలు గల తండ్రి నన్ను ఏ విషయమునందు ఆజ్ఞాపించినాడో, ఆ విషయమునందే, నేను ఆయన ఆజ్ఞను నిర్వర్తించెదను. 41

మూ. న మయా శాసనం తస్య త్యక్తుం న్యాయ్యమరిన్దమ,
తత్త్వయాపి సదా మాన్యం స వై బన్ధుః స నః పితా.

ప్ర. అ. అరిన్దమ = శత్రువులను అణచివేయు ఓ భరతుడా, మయా = నాచేత, తస్య = దశరథమహారాజుయొక్క, శాసనమ్ = ఆజ్ఞ, త్యక్తుమ్ = విడచుటకు, న న్యాయ్యమ్ = తగినది కాదు. త్వయాపి = నీచేత కూడ, తత్ = అది, సదా = ఎల్లపుడు, మాన్యమ్ = గౌరవింపదగినది. సః = అతడు, నః = మనకు, బన్ధుః వై = బంధువు కదా? సః = అతడు, పితా = తండ్రి కదా?

తా. భరతుడా! నేను మహారాజు ఇచ్చిన ఆజ్ఞను ఉల్లంఘింపరాదు. నీవు కూడ దానిని గౌరవించవలెను. ఎందుచేత ననగా ఆయనయే మనకు బంధువు. ఆయన మన తండ్రి. 42

మూ. తద్వచః పితురేవాహం సమ్మతం ధర్మచారిణః,
కర్మణా పాలయిష్యామి వనవాసేన రాఘవ! 43

ప్ర. ఆ. రాఘవ = ఓ భరతుడా! తత్ = అందువలన, అహమ్ = నేను, ధర్మచారిణః = ధర్మము నాచరించు, పితుః = తండ్రియొక్క, సమ్మతమ్ = పూజ్య మైన, వచః ఏవ = వాక్కునే, వనవాసేన = వనవాసమను, కర్మణా = కర్మ చేత, పాలయిష్యామి = పాలించెదను.

తా. ఓ భరతుడా! అందువలన నేను ధర్మాత్ముడైన తండ్రిగారి పూజనీయ మైన ఆజ్ఞనే వనములో నివసించుట ద్వారా పాలించెదను. 43

మూ. ధార్మికేణానృశంసేన నరేణ గురువర్తినా,
భవితవ్యం నరవ్యాఘ్ర పరలోకం జిగీషతా. 44

ప్ర. అ. నరవ్యాఘ్ర = ఓ పురుషశ్రేష్ఠా! పరలోకమ్ = పరలోకమును, జిగీషతా = జయించవలె ననికోరుచున్న, నరేణ = నరునిచేత, ధార్మికేణ = ధార్మి

కుడు గాను, అనృశంసేన = క్రూరుడు కానివాడుగాను, గురువర్తినా = గురు శుశ్రూష చేయువాడుగాను, భవితవ్యమ్ = కాదగి యున్నది.

తా. ఓ నరశ్రేష్ఠుడా! పరలోకములో సుఖముకావలె ననికోరు మానవుడు ధార్మికుడై, క్రూరత్వము లేక గురుశుశ్రూష చేయవలెను. 44

మూ. ఆత్మానమనుతిష్ఠ త్వం స్వభావేన నరర్షభ,
నిధామ్య తు శుభం వృత్తం పితుర్దశరథస్య నః. 45

ప్ర. అ. నరర్షభ = ఓ పురుషశ్రేష్ఠుడా! నః = మనయొక్క, పితుః = తండ్రి యైన, దశరథస్య = దశరథునియొక్క, శుభమ్ = శుభ మైన, వృత్తమ్ = చరిత్రమును, నిధామ్య = చూచి, త్వమ్ = నీవు, ఆత్మానమ్ = తనను, స్వభావేన = నీ ధర్మముచేత, అనుతిష్ఠ = అనుష్ఠింపుము.

తా. ఓ పురుషశ్రేష్ఠా! మన తండ్రి యైన దశరథుడు ఎట్టి ఉత్తమచరిత్ర కలవాడో తెలుసుకొని, నీవు కూడ నీ స్వధర్మమును నిర్వర్తింపుము. 45

మూ. ఇత్యేవముక్త్వా వచనం మహాత్మా
పితుర్నిదేశప్రతిపాలనార్థమ్,
యవీయసం భ్రాతరమర్థవచ్చ
ప్రభుర్ముహూర్తాద్విరరామ రామః. 46

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
పఞ్చోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. మహాత్మా = మహాత్ముడు, ప్రభుః = సమర్థుడు అయిన, రామః = రాముడు, యవీయసమ్ = చిన్నవాడైన, భ్రాతరమ్ = సోదరుని గూర్చి, ఇత్యేవమ్ = ఈ విధముగా, పితుః = తండ్రిగారియొక్క, నిదేశప్రతిపాలనార్థమ్ = ఆజ్ఞను పాలించుటకై, అర్థవత్ = ఉత్తమ మైన అర్థము గల, వచనమ్ = వచనమును, ఉక్త్వా = పలికి, ముహూర్తాత్ = క్షణకాలములో, విరరామ = విరమించెను.

తా. మహాత్ముడు, సర్వసమర్థుడు అయిన రాముడు ఇట్లు "తండ్రి యాజ్ఞను పరిపాలించుము" అని భరతునితో ఉత్తమ మైన అర్థము గల మాటలు చెప్పి విరమించెను. 46

'బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో నూటఅయిదవ సర్గ సమాప్తము.

అథ షడుత్తరశతతమ సర్గః

[భరతుడు మరల రాము నయోధ్యకు వచ్చి రాజ్యము గ్రహింపు మని కోరుట.]

మూ. ఏవముక్త్వా తు విరతే రామే వచనమర్థవత్,
తతో మన్దాకినీతీరే రామం ప్రకృతివత్సలమ్, 1
ఉవాచ భరతశ్చిత్రం ధార్మికో ధార్మికం వచః.

ప్ర. అ. రామే = రాముడు, ఏవమ్ = ఈ విధముగా, అర్థవత్ = మంచి అర్థము గల, వచనమ్ = వచనమును, ఉక్త్వా = పలికి, విరతే = విరమించినవాడగుచుండగా, తతః = అటుపిమ్మట, ధార్మికః = ధార్మికు డైన, భరతః = భరతుడు, మన్దాకినీతీరే = ఆ మందాకినీ నదీతీరమునందు, ప్రకృతివత్సలమ్ = స్వభావముచేత వాత్సల్యము కలవా డైన, ధార్మికమ్ = ధార్మికు డైన, రామమ్ = రాముని గూర్చి, ధార్మికమ్ = ధర్మసమ్మతము, చిత్రమ్ = ఆశ్చర్యకరము అయిన, వచః = వాక్కును, ఉవాచ = పలికెను.

తా. ఆ మందాకినీతీరమునందు, రాము డీ విధముగా మంచి అర్థము గల మాటలు పలికి ఊరకుండెను. అపుడు ధార్మికు డైన భరతుడు స్వభావముచే తనే వాత్సల్యము కలవా డైన రామునితో, ధర్మసమ్మతము, ఆశ్చర్యజనకము అయిన వాక్యమును పలికెను. 1

మూ. కో హి స్యాదీదృశో లోకే యాదృశస్త్వమరిన్దమ, 2
న త్వాం ప్రవ్యథయేద్దుఃఖం ప్రీతిర్వా న ప్రహర్షయేత్,
సమ్మతశ్చాసి వృద్ధానాం తాంశ్చ పృచ్ఛసి సంశయాన్.

ప్ర. అ. అరిన్దమ = ఓ శత్రుసంహారకుడా! త్వమ్ = నీవు, యాదృశః = ఎట్టి వాడవో, ఈదృశః = ఇట్టివాడు, లోకే = లోకమునందు, కో హి = ఎవడు, స్యాత్ = ఉండును? త్వామ్ = నిన్ను, దుఃఖమ్ = దుఃఖము, న ప్రవ్యథయేత్ = బాధింపదు. ప్రీతిః = సుఖము, న వా ప్రహర్షయేత్ = సంతోషింపచేయదు. వృద్ధా

నామ్ = వృద్ధులకు, సమ్మతః = ఇష్టుడవు, అసి = అయి ఉన్నావు. తాంశ్చ = వారిని, సంశయాన్ = సంశయములను, పృచ్ఛసి = అడుగుచుందువు.

తా. ఓ శత్రుసంహారకుడవైన రామా! నీకు దుఃఖమువలన బాధ కాని, సుఖమువలన సంతోషము గాని లేదు. అట్టి నీతో సమానమైనవాడు ఈ లోకములో ఎవడున్నాడు? నీవు వృద్ధులచే గౌరవింపబడుచున్నావు. సంశయములు కలిగినపుడు వెళ్ళి వారిని అడుగుచుందువు.

మూ. యథా మృతస్తథా జీవన్యథాఽనతి తథా సతి,
యస్యైష బుద్ధిలాభః స్యాత్ పరితప్యేత కేన సః. 4

ప్ర. అ. మృతః = మరణించినవాడు, యథా = ఎట్లో, జీవన్ = జీవించి ఉన్నవాడు, తథా = అట్లే. అసతి = చెడ్డవాని విషయమునందు, యథా = ఎట్లో, సతి = మంచివాని విషయమునందు కూడ, తథా = అట్లే. యస్య = ఎవనికి, ఏషః = ఈ, బుద్ధిలాభః = బుద్ధియొక్క లాభము, స్యాత్ = అగునో, సః = అతడు, కేన = దేనిచేత, పరితప్యేత = తపించును?

తా. మరణించినవాని విషయమునందు, జీవించి ఉన్నవాని విషయమునందు, చెడ్డవాని విషయమునందు, మంచివాని విషయమునందు, రాగద్వేషాదులు లేని బుద్ధి కలవానికి ఈ లోకములో దుఃఖమును కల్గించున దేది? 4

మూ. పరావరజ్ఞో యశ్చ స్యాత్ యథా త్వం మనుజాధిప,
స ఏనం వ్యసనం ప్రాప్య న విషీదితుమర్హతి. 5

ప్ర. అ. మనుజాధిప = ఓ రాజా! యః = ఎవడు, త్వం యథా = నీవు వలె, పరావరజ్ఞః = వస్తువుల తారతమ్యములు తెలిసినవాడో (ఏది మంచిది ఏది చెడ్డది అను విషయములు తెలిసినవాడో) సః = అట్టివాడు, ఏనమ్ = ఈ, వ్యసనమ్ = వ్యసనమును, ప్రాప్య = పొంది, విషీదితుం = దుఃఖించుటకు, న అర్హతి = తగడు.

తా. ఓ మహారాజా! వస్తువులలోని లేదా జనులలోని, తారతమ్యమును చక్కగా గుర్తింపగలిగిన నీవంటివాడు ఇట్టి దుఃఖమును పొంది బాధపడకూడదు.

వి. ఈ శ్లోకములోను, రాబోవు రెండు మూడు శ్లోకములలోను-రాముడు

దుఃఖించుచుండగా అట్లు దుఃఖించరాదని భరతుడు ధైర్యము చెప్పుచున్నట్లు కన బడుచున్నది. కాని ఇంతవరకు- "ఏదీ మన చేతులలో లేదు. దేనికీ విచారించ కూడదు; మన కర్తవ్యం మనము నెరవేరుస్తూ పూర్వికులు నడచిన మార్గంలో నడవాలి" అని భరతునకు ఉపదేశించిన రాముడు తనకు వచ్చిన కష్టాలకై చింతించుచున్నాడనీ, భరతుడు ఓదార్చుచున్నాడనీ చెప్పుట యుక్తము కాదు. అందుచేత "నీవంటి సత్పురుషుడు ఈ విధముగా కష్టములు పడుట యుక్తము కాదు, నీవు తిరిగి అయోధ్యకు వచ్చి రాజ్యము పాలింపుము" అని చెప్పుటయే భరతుని ఉద్దేశ్యమని గ్రహించవలెను. 5

మూ. అమరోపమసత్త్వస్త్వం మహాత్మా సత్యసంగరః,
సర్వజ్ఞో సర్వదర్శీ చ బుద్ధిమాంశ్చాసి రాఘవ! 6

ప్ర. అ. రాఘవ = రామా ! మహాత్మా = మహాత్ముడవైన, త్వమ్ = నీవు, అమరోపమసత్త్వః = దేవతలతో సమానమైన బలము కలవాడవు. సత్యసంగరః = సత్యమైన ప్రతిజ్ఞ కలవాడవు, సర్వజ్ఞః = అన్నీ తెలిసినవాడవు, సర్వదర్శీ చ = అన్నీ చూడగలిగినవాడవు, బుద్ధిమాంశ్చ = బుద్ధి కలవాడవు, అసి = అయి ఉన్నావు.

తా. మహాత్ముడవైన ఓ రామా ! నీవు దేవతలతో సమానమైన బలము కలవాడవు. సత్యమైన ప్రతిజ్ఞ కలవాడవు. అన్నీ తెలిసినవాడవు, అన్నీ చూడ గలిగినవాడవు. బుద్ధిమంతుడవు. 6

మూ. న త్వామేవంగుణైర్యుక్తం ప్రభవాభవకోవిదమ్,
అవిషహ్యతమం దుఃఖమాసాదయితుమర్హతి. 7

ప్ర. అ. ఏవంగుణైః = ఇట్టి గుణములతో, యుక్తమ్ = కూడినవాడవు, ప్రభవాభవకోవిదమ్ = ఉత్పత్తివినాశములను తెలుసుకొన్నవాడవు అయిన, త్వామ్ = నిన్ను, అవిషహ్యతమమ్ = ఎంతమాత్రము సహింపశక్యము కాని, దుఃఖమ్ = దుఃఖము, ఆసాదయితుమ్ = చేరుటకు, నార్హతి = తగదు.

తా. జగత్తుయొక్క ఉత్పత్తివినాశాదులను గూర్చి తెలిసికొనగలిగిన, నీవంటి ఉత్తమగుణవంతుడు, సహింపశక్యము కాని ఇట్టి దుఃఖముతో బాధపడుట యుక్తము గాదు. 7

మూ. ప్రోషితే మయి యత్పాపం మాత్రా మత్కారణాత్కృతమ్.
క్షుద్రయా తదనిష్టం మే ప్రసీదతు భవాన్మమ. ౮

ప్ర. అ. మయి = నేను, ప్రోషితే = ప్రవాసమునకు వెళ్ళినవాడ నగు చుండగా, క్షుద్రయా = నీచస్వభావము గల, మాత్రా = తల్లిచేత, మత్కారణాత్ = నాకొరకై, యత్ పాపమ్ = ఏ పాపము, కృతమ్ = చేయబడినదో, తత్ = అది, మే = నాకు, అనిష్టమ్ = అనిష్ట మైనది. భవాన్ = నీవు, మమ = నా విషయమున, ప్రసీదతు = అనుగ్రహించెదవుగాక!

తా. నేను దేశాంతరములో నున్నపుడు నాకొరకై దుష్టురా లగు నా తల్లి చేసిన పాపకార్యము నాకు ఇష్టము కాదు. నీవు నన్ను అనుగ్రహింపుము. ౮

మూ. ధర్మబన్ధేన బద్ధోఽస్మి తేనేమాం నేహ మాతరమ్,
హన్మి తీవ్రేణ దణ్డేన దణ్డార్హాం పాపకారిణీమ్. ౯

ప్ర. అ. ధర్మబన్ధేన = ధర్మపాశముచేత, బద్ధః అస్మి = కట్టబడినవాడనై ఉన్నాను. తేన = ఆ కారణముచేత, ఇహ = ఇప్పుడు, దణ్డార్హామ్ = దండమునకు తగినదీ, పాపకారిణీమ్ = పాపము చేయునదీ అయిన, ఇమాం మాతరమ్ = ఈ తల్లిని, తీవ్రేణ = తీవ్ర మైన, దణ్డేన = దండముచేత, న హన్మి = వధించుట లేదు.

తా. పాపకార్యము చేయుటచే దండమునకు తగిన నా తల్లిని నేను ధర్మమునకు భయపడి, తీవ్రదండముచేత వధింపలేకపోవుచున్నాను. ౯

మూ. కథం దశరథాజ్జాతః శుద్ధాఽభిజనకర్మణః,
జానన్ ధర్మమధర్మిష్ఠం కుర్యాం కర్మ జుగుప్సితమ్.

ప్ర. అ. శుద్ధాభిజనకర్మణః = పవిత్ర మైన కులము కర్మలు గల, దశరథాత్ = దశరథునినుండి, జాతః = పుట్టినవాడనూ, ధర్మమ్ = ధర్మమును, జానన్ = ఎరిగినవాడను అయిన నేను, అధర్మిష్ఠమ్ = అధర్మయుక్త మైన, జుగుప్సితమ్ = నిందిత మైన, కర్మ = కర్మను, కథమ్ = ఎట్లు, కుర్యామ్ = చేయుదును?

తా. పవిత్ర మైన వంశమునందు బుట్టి, పవిత్ర మైన కర్మలు ఆచరిం

చిన దశరథుని కుమారుడ నైన నేను ధర్మము తెలిసికూడ, లోకనిందిత మైన ఈ అధర్మకార్యమును ఎట్లు చేయుదును? 10

మూ. గురుః క్రియావాన్ వృద్ధశ్చ రాజా ప్రేతః పితేతి చ,
తాతం న పరిగర్హేయం దైవతం చేతి సంసది. 11

ప్ర. అ. గురుః=గురువు, క్రియావాన్=కర్మశీలుడు, వృద్ధశ్చ=వృద్ధుడు అయిన, రాజా=దశరథమహారాజు, ప్రేతః=మరణించినాడు. పితా=తండ్రి, ఇతి చ=ఈకారణముచేతను, దైవతంచేతి=దేవత అనే కారణముచేతను, సంసది=సభయందు, తాతమ్=తండ్రిగారిని, న పరిగర్హేయమ్=నిందింపను.

తా. దశరథమహారాజు నాకు గురువు; క్రియాశీలుడు, వృద్ధుడు; తండ్రి; దేవతవంటివాడు; ఇపుడు మరణించినాడు కూడ. ఈ కారణములచే తండ్రిని నేను సభలో నిందించుటలేదు. 11

మూ. కో హి ధర్మార్థయోర్హీనమీదృశం కర్మ కిల్బిషమ్,
స్త్రియాః ప్రియం చికీర్షన్స్వన్ కుర్యాద్ధర్మజ్ఞ ధర్మవిత్.

ప్ర. అ. ధర్మజ్ఞ=ధర్మములు తెలిసినవాడా! ధర్మవిత్=ధర్మవేత్త యైన, కో హి=ఎవడు, స్త్రియాః=స్త్రీకి, ప్రియమ్=ప్రియమును, చికీర్షుః సన్=చేయదలచినవాడై, ధర్మార్థయోః=ధర్మార్థములతో, హీనమ్=హీన్యము, కిల్బిషమ్=పాపము అయిన, ఈదృశమ్=ఇట్టి, కర్మ=కర్మను, కుర్యాత్=చేయును.

తా. ధర్మములు తెలిసిన ఓ రామా! ధర్మజ్ఞు డైనవాడు ఎవ్వ డైన స్త్రీని సంతోషపెట్టుటకై, ధర్మార్థములకు విరుద్ధ మైన ఇట్టి పాపకర్మను చేయునా? 12

మూ. అన్తకాలే హి భూతాని ముహ్యన్తీతి పురా శ్రుతిః,
రాజైవం కుర్వతా లోకే ప్రత్యక్షా సా శ్రుతిః కృతా. 13

ప్ర. అ భూతాని=ప్రాణులు, అన్తకాలే=వినాశకాలమునందు, ముహ్యన్తి=మోహమును పొందును; ఇతి=అని, పురాశ్రుతిః=ప్రాచీనమైన మాట ఉన్నది. ఏవమ్=ఈ విధముగా, కుర్వతా=చేయుచున్న, రాజ్ఞా=రాజుచేత, సా శ్రుతిః

= ఆ గాథ, లోకే = లోకమునందు, ప్రత్యక్షా = ప్రత్యక్ష మైనదిగా, కృతా = చేయబడినది.

తా. వినాశకాలమునందు ప్రాణుల బుద్ధి చెడిపోవు నని ప్రాచీన మైన లోకోక్తి ఉన్నది. దశరథమహారాజు ఈ విధముగా ప్రవర్తించి ఆ లోకోక్తి సత్యమే అని నిరూపించినాడు. 13

మూ. సాధ్వర్థమభిసన్ధాయ క్రోధాన్మోహాచ్చ సాహసాత్,
తాతస్య యదతిక్రాన్తం ప్రత్యాహరతు తద్భవాన్. 14

ప్ర. అ. క్రోధాత్ = కోపమువలన, మోహాత్ = అజ్ఞానమువలన, సాహసాత్=సాహసమువలన, తాతస్య=తండ్రిగారియొక్క, యత్=ఏ, అతిక్రాన్తమ్ = ధర్మాతిక్రమణ మున్నదో, తత్ = దానిని, భవాన్ = నీవు, సాధు=చక్కగా, అర్థమ్ = విషయమును, అభిసన్ధాయ=ఆలోచించి, ప్రత్యాహరతు=మరల్చెదవు గాక ।

తా. మన తండ్రిగారు, కోపమువలననో, అజ్ఞానమువలననో, సాహసము వలననో ధర్మాతిక్రమణము చేసినారు. అందుచే నీవు కర్తవ్యమును బాగుగా ఆలోచించి, వారు చేసిన ధర్మ విరుద్ధ మైన కార్యమును వెనుకకు త్రిప్పవలయును.

మూ పితుర్హి సమతిక్రాన్తం పుత్రో యస్సాధు మన్యతే,
తదపత్యం మతం లోకే విపరీతమతోఽన్యథా. 15

ప్ర. అ. యః పుత్రః = ఏ పుత్రుడు, పితుః = తండ్రియొక్క, సమతిక్రాన్తమ్=బాగుగా జరిగిన కార్యమును, సాధు = ఉత్తమ మైనదానినిగా మాత్రమే, మన్యతే = తలచునో, తత్ = ఆ పుత్రుడే, లోకే = లోకమునందు, ఆపత్యమ్= కుమారుడుగా, మతమ్ = అంగీకరింపబడినాడు. అతః = దీనికి, అన్యథా = మరియొకవిధముగా అయినచో, విపరీతమ్ = విపరీతు డగును.

తా. తండ్రి చేసిన ఉత్తమకార్యమును మాత్రమే అభినందించు పుత్రుడే పుత్రుడు. అట్లు కానిచో, (అధర్మకార్యమును అభినందించినచో) అతడు పుత్రుడే కాదు. 15

మూ. తదపత్యం భవానస్తు మా భవాన్ దుష్కృతం పితుః,
అభిపత్తా కృతం కర్మ లోకే ధీరవిగర్హితమ్. 16

ప్ర. అ. భవాన్ = నీవు, తత్ = అట్టి, అపత్యమ్ = పుత్రుడవు, అస్తు = అగుదువుగాక ; లోకే = లోకమునందు, ధీరవిగర్హితమ్ = బుద్ధిమంతులచే నిందింపబడినదీ, దుష్కృతమ్ = పాపమూ అయిన, పితుః = తండ్రియొక్క, కృతమ్ = చేయబడిన, కర్మ = కర్మను, భవాన్ = నీవు, అభిపత్తా = పొందువాడవు, మాస్తు = కాకుందువుగాక ;

తా. అందువలన నీవు అట్టి సుపుత్రుడవు అగుము. లోకములో నున్న బుద్ధిమంతు లందరు నిందించిన, తండ్రి చేసిన, పాపకర్మ నిన్ను పొందకుండు గాక ; 16

మూ. కైకేయీం మాం చ తాతం చ సుహృదో బాంధవాంశ్చ నః,
పౌరజానపదాన్ సర్వాంస్త్రాతు సర్వమిదం భవాన్. 17

ప్ర. అ. భవాన్ = నీవు, కైకేయీమ్ = కైకేయిని, మాం చ = నన్ను, తాతం చ = తండ్రిని, నః = మనయొక్క, సుహృదః = మిత్రులను, బాన్ధవాంశ్చ = బంధువులను, సర్వాన్ = సమస్తమైన, పౌరజానపదాన్ = పట్టణవాసులను, గ్రామవాసులను, సర్వమ్ = సమస్త మైన, ఇదమ్ = ఈ రాజ్యమును, త్రాతు = రక్షించెదవుగాక ;

తా. నీవు కైకేయిని, నన్ను, తండ్రిని, మన మిత్రులను, బంధువులను, పౌరజానపదులను, ఈ సకలరాజ్యమును రక్షింపుము. 17

మూ. క్వ చారణ్యం క్వ చ క్షాత్రం క్వ జటాః క్వ చ పాలనమ్,
ఈదృశం వ్యాహతం కర్మ న భవాన్ కర్తుమర్హతి. 18

ప్ర. అ. అరణ్యం చ = అరణ్యము, క్వ = ఎక్కడ? క్షాత్రం చ = క్షత్రియధర్మము, క్వ = ఎక్కడ? జటాః = జటలు, క్వ = ఎక్కడ ? పాలనం చ = రాజ్యపాలనము, క్వ = ఎక్కడ? భవాన్ = నీవు, ఈదృశమ్ = ఇట్టి, వ్యాహతమ్ = విరుద్ధ మైన, కర్మ = కర్మను, కర్తుమ్ = చేయుటకు, న అర్హతి = తగవు.

తా. అరణ్యమెక్కడ ; క్షత్రియధర్మమెక్కడ ? జట లెక్కడ? రాజ్య పాలన మెక్కడ? నీవు ఇట్టి విరుద్ధ మైన కార్యమును చేయవలదు. 18

మూ. ఏష హి ప్రథమో ధర్మః క్షత్రియస్యాభిషేచనమ్,
యేన శక్యం మహాప్రాజ్ఞ ప్రజానాం పరిపాలనమ్. 19

ప్ర. అ. మహాప్రాజ్ఞ = మహాబుద్ధిమంతుడా; యేన=దేనిచేత, ప్రజానామ్ = ప్రజలయొక్క, పరిపాలనమ్=పరిపాలనము, శక్యమ్=శక్య మగునో, ఏషః =ఇది, క్షత్రియస్య=క్షత్రియునకు, అభిషేచనమ్ = రాజ్యాభిషేకము, ప్రథమః = మొదటి, ధర్మః హి = ధర్మము కదా;

తా. మహాబుద్ధిమంతుడ వైన రామా ; రాజ్యమునందు అభిషిక్తు డగుటయే క్షత్రియుని ప్రధానధర్మము దానిచే అతడు ప్రజలను పరిపాలింప గలుగును.

మూ. కశ్చ ప్రత్యక్షముత్సృజ్య సంశయస్థమలక్షణమ్,
ఆయతిస్థం చరేద్ధర్మం క్షత్రబన్ధురనిశ్చితమ్. 20

ప్ర. అ కః = ఏ, క్షత్రబన్ధుః = క్షత్రియుడు, ప్రత్యక్షమ్ = ప్రత్యక్ష మైన ధర్మమును, ఉత్సృజ్య = విడిచి, సంశయస్థమ్ = సంశయమునం దున్నదీ, అలక్షణమ్ = చెడ్డ లక్షణములు కలదీ, ఆయతిస్థమ్ = కాలాంతరమునకు సంబంధించినదీ, అనిశ్చితమ్ = నిశ్చితము కానిదీ ఆయిన, ధర్మమ్ = ధర్మమును, చరేత్ = ఆచరించును.

తా. ప్రత్యక్షఫలము నిచ్చు రాజ్యపాలనరూప మైన ధర్మమును విడిచి, క్షత్రియుడు ఎవ డైన సంశయాస్పదము, మంచి లక్షణములు లేనిది, కాలాంతరమున ఫలము నిచ్చునది, నిశ్చిత మైన ఫలములు లేనిది ఆయిన తాపసధర్మమును ఆచరించునా? 20

మూ. అథ క్లేశజమేవ త్వం ధర్మం చరితుమిచ్ఛసి,
దర్మేణ చతురో వర్ణాన్ పాలయన్ క్లేశమాప్నుహి. 21

ప్ర. అ. అథ = లేక, త్వమ్ = నీవు, క్లేశజమ్ = శ్రమవలన కలుగు, ధర్మమేవ = ధర్మమునే, చరితుమ్ = ఆచరించుటకు, ఇచ్ఛసి యది = కోరిన

క్లైబ్యాత్, చతురః = నాలుగు, వర్ణాన్ = వర్ణములను, ధర్మేణ = ధర్మముచేత, పాలయన్ = పాలించుచు, క్లేశమ్ = క్లేశమును, ఆప్నుహి = పొందుము.

తా. లేదా నీవు శ్రమపడుటవలన కలుగు ధర్మమునే ఆచరించవలె ననికోరుకొన్నచో, నాలుగు వర్ణములను, ధర్మానుసారముగా పరిపాలించు శ్రమను పొందుము. 21

మూ. చతుర్ణామాశ్రమాణాం హి గార్హస్థ్యం శ్రేష్ఠమాశ్రమమ్,
ప్రాహుర్ధర్మజ్ఞ ధర్మజ్ఞాస్తం కథం త్యక్తుమర్హసి. 22

ప్ర. అ. ధర్మజ్ఞ = ధర్మమును తెలిసినవాడా ! గార్హస్థ్యమ్ = గృహస్థాశ్రమమును, చతుర్ణామ్ = నాలుగు, ఆశ్రమాణామ్ = ఆశ్రమములలో, శ్రేష్ఠమ్ = శ్రేష్ఠమైన, ఆశ్రమమ్ = ఆశ్రమమునుగా, ధర్మజ్ఞాః = ధర్మవేత్తలు, ప్రాహుః హి = చెప్పుదురు కదా ! తమ్ = దానిని, త్యక్తుమ్ = విడచుటకు, కథమ్ = ఎట్లు, అర్హసి = తగుదువు ?

తా. ఓ ధర్మజ్ఞుడా ! నాలుగు ఆశ్రమములలో గృహస్థాశ్రమము శ్రేష్ఠమైన దని ధర్మవేత్తలు చెప్పుచుందురు కదా ! అట్టి గృహస్థాశ్రమమును ఎట్లు విడిచిపెట్టెదవు ? 22

మూ. శ్రుతేన బాలః స్థానేన జన్మనా భవతో హ్యహమ్,
స కథం పాలయిష్యామి భూమిం భవతి తిష్ఠతి. 23

ప్ర. అ. అహమ్ = నేను, శ్రుతేన = విద్యచేతను, స్థానేన = స్థానముచేతను, జన్మనా = పుట్టుకచేతను, భవతః = నీకంటె, బాలః హి = చిన్నవాడను కదా ? సః = అట్టి నేను, భవతి = నీవు, తిష్ఠతి = ఉండగా, భూమిమ్ = భూమిని, కథమ్ = ఎట్లు, పాలయిష్యామి = పాలించెదను ?

తా. నేను విద్యచేతను, స్థానముచేతను, జన్మముచేతను కూడ, నీకంటె చిన్నవాడను. అట్టి నేను, నీవు ఉండగా, ఈ భూమిని ఎట్లు పరిపాలించగలను ?

మూ. హీనబుద్ధిగుణో బాలో హీనః స్థానేన చాప్యహమ్,
భవతా చ వినా భూతో న వర్తయితుముత్సహే. 24

ప్ర. అ. హీనబుద్ధిగుణః = అల్ప మైన బుద్ధి, గుణములు కలవాడను, స్థానేన చాపి = స్థానముచేతకూడ, హీనః=హీనుడను, బాలః = చిన్నవాడను అయిన, అహమ్ = నేను, భవతా = నీచేత, వినాభూతః = విడువబడినవాడనై, వర్తయితుమ్ = జీవించుటకు, న ఉత్సహే = ఉత్సాహవంతుడను కాను.

తా. బాలుడ నైన నేను, బుద్ధిచేతను, గుణములచేతను, స్థానముచేతను గూడ చాలా తక్కు వైనవాడను. నీవు లేనిచో నేను జీవించవలె నని కూడ అభిలషించను. 24

మూ. ఇదం నిఖిలమవ్యగ్రం రాజ్యం పిత్ర్యమకణ్టకమ్,
అనుశాధి స్వధర్మేణ ధర్మజ్ఞ సహ బాన్ధవైః. 25

ప్ర. అ. ధర్మజ్ఞ=ధర్మములు తెలిసినవాడా! పిత్ర్యమ్=తండ్రి సంబంధమైన, నిఖిలమ్ = సమస్త మైన, ఇదం రాజ్యమ్=ఈ రాజ్యమును, అవగ్ర్యమ్ =ఏమరుపాటు లేకుండగను, అకంటకమ్ = శత్రుబాధాదులు లేకుండగను, బాన్ధవైస్సహ= బంధువులతో కూడ, స్వధర్మేణ = స్వధర్మముచేత, అనుశాధి =పాలించుము.

తా. ధర్మజ్ఞుడ వైన ఓ రామా! తండ్రిగారి నుండి సంక్రమించిన, నిష్కంటక మైన ఈ రాజ్యమునంతను, బంధుసమేతుడ వై, ధర్మానుసారముగా జాగరూకుడ వై పరిపాలింపుము. 25

మూ. ఇహైవ త్వాభిషిఞ్చన్తు సర్వాః ప్రకృతయః సహ,
ఋత్విజః సవసిష్ఠాశ్చ మన్త్రవన్మన్త్రకోవిదాః. 26

ప్ర. అ. సర్వాః=సమస్త మైన, ప్రకృతయః=అమాత్యాదులు, సవసిష్ఠాః =వసిష్ఠునితో కూడిన, మన్త్రకోవిదాః=మంత్రములను ఎరిగిన, ఋత్విజశ్చ= ఋత్విక్కులు, సహ=కూడినవారై, త్వా=నిన్ను, ఇహైవ=ఇక్కడనే, మన్త్రవత్ =మంత్రములు కలుగు నట్లుగా, అభిషిఞ్చన్తు=అభిషేకింతురు గాక!

తా. సమస్త మైన అమాత్యాదిప్రకృతులు, మంత్రకోవిదులైన వసిష్ఠాది ఋత్విక్కులు, నీకు ఇక్కడనే, వేదమంత్రములతో, రాజ్యాభిషేకము చేయుదురు గాక. 26

మూ. అభిషిక్తస్త్వమస్మాభిరయోధ్యాం పాలనే వ్రజ.
విజిత్య తరసా లోకాన్మరుద్భిరివ వాసవః. 27

ప్ర. అ. త్వమ్ = నీవు, అభిషిక్తః = రాజ్యాభిషిక్తుడ వై, అస్మాభిః = మాతో, పాలనే = పరిపాలించుట నిమిత్తమై, తరసా = బలముచేత, లోకాన్ = లోకములను, విజిత్య = జయించి, వాసవః = దేవేంద్రుడు, మరుద్భిరివ = దేవతలతోవలె, అయోధ్యామ్ = అయోధ్యానగరమును గూర్చి, వ్రజ = వెళ్లుము.

తా. అన్ని లోకములను బలముచే జయించిన దేవతాసహితు డైన దేవేంద్రుని వలె, నీవు రాజ్యాభిషిక్తుడవై, మే మందరము వెంట రాగా అయోధ్యను పాలించుటకు వెళ్లుము. 27

మూ. ఋణాని త్రీణ్యపాకుర్వన్ దుర్హృదః సాధు నిర్దహన్,
సుహృదస్తర్పయన్ కామైస్త్వమేవాత్రానుశాధి మామ్.

ప్ర. అ. త్రీణి = మూడు, ఋణాని = ఋణములను, అపాకుర్వన్ = తీర్చుచు, దుర్హృదః = శత్రువులను, సాధు = బాగుగా, నిర్దహన్ = కాల్చివేయుచు, సుహృదః = స్నేహితులను, కామైః = కోరికలతో, తర్పయన్ = తృప్తిపొందించుచు, అత్ర = అయోధ్యయందు, త్వమేవ = నీవే, మామ్ = నన్ను, అనుశాధి = పాలింపుము.

తా. దేవఋషిపితృఋణములను మూడు ఋణములను తీర్చుచు, శత్రువులను బాధించుచు, మిత్రుల కోరికలను తీర్చుచు, నీవే నన్ను పాలింప వలయును. 28

మూ. అద్యార్య ముదితాస్సన్తు సుహృదస్తేఽభిషేచనే,
అద్య భీతాః పలాయన్తాం దుర్హృదస్తే దిశో దశ. 29

ప్ర. అ. ఆర్య = పూజ్యుడా! అద్య = ఇపుడు, అభిషేచనే = అభిషేకముకాగా, తే = నీయొక్క, సుహృదః = మిత్రులు, ముదితాః = సంతోషించినవారు, సన్తు = అగుదురుగాక. అద్య = ఇపుడు, తే దుర్హృదః = నీ శత్రువులు, భీతాః = భయపడినవారై, దశ దిశః = పది దిక్కులను గూర్చి, పలాయన్తామ్ = పారిపోయెదరుగాక!

తా పూజ్యుడ వైన ఓ రామా! ఈనాడు నీవు రాజ్యాభిషిక్తుడ వగుటచే నీ మిత్రులందరు సంతోషించెదరుగాక! నీ శత్రువు లందరు భయపడి దిక్కులు పట్టి పారిపోవుదురుగాక! 29

మూ. ఆక్రోశం మమ మాతుశ్చ ప్రమృజ్యా పురుషర్షభ,
ఆద్య తత్రభవన్తం చ పితరం రక్ష కిల్బిషాత్. 30

ప్ర. అ. పురుషర్షభ = ఓ పురుషశ్రేష్ఠుడా! అద్య = ఇపుడు. మమ = నాయొక్క. మాతుః = తల్లియొక్క, ఆక్రోశమ్ = శాపమును, ప్రమృజ్య = తుడిచివేసి, తత్రభవన్తమ్ = పూజ్యు డైన, పితరం చ = తండ్రిని కూడ, కిల్బిషాత్ = పాపమునుండి, రక్ష = రక్షించుము.

తా. ఓ పురుషశ్రేష్ఠుడా! నా తల్లికి జనులవలన కలిగిన శాపమును తొలగించి, పూజ్యు డైన తండ్రిగారిని కూడా పాపమునుండి రక్షించుము. 30

మూ. శిరసా త్వాభియాచేఽహం కురుష్వ కరుణాం మయి,
బాన్ధవేషు చ సర్వేషు భూతేష్వివ మహేశ్వరః. 31

ప్ర. అ. అహమ్ = నేను, శిరసా = శిరస్సుతో, త్వా = నిన్ను, అభియాచే = కోరుచున్నాను. మయి = నాయందు, సర్వేషు = సమస్త మైన. బాన్ధవేషు = బంధువులయందు, భూతేషు = ప్రాణులయందు, మహేశ్వరః ఇవ = మహేశ్వరుడు వలె, కరుణామ్ = దయను, కురుష్వ = చేయుము.

తా. నేను శిరస్సు వంచి ప్రార్థించుచున్నాను. మహేశ్వరుడు ప్రాణులపై దయచూపి నట్లు నాపైన, సమస్త బాంధవుల పైన దయ చూపుము. 31

మూ. అథైతతత్పృష్ఠతః కృత్వా వనమేవ భవానితః,
గమిష్యతి గమిష్యామి భవతా సార్ధమప్యహమ్. 32

ప్ర. అ. అథ = అట్లు గాక! భవాన్ = నీవు. ఏతత్ = దీని నంతనీ. పృష్ఠతః కృత్వా = వెనుకనే ఉంచివేసి. (అనాదరము చేసి), ఇతః = ఇక్కడ నుండి, వనమేవ = వనమును గూర్చియే, గమిష్యతి = వెళ్ళినట్లైతే, అహమపి = నేను కూడ, భవతా సార్ధమ్ = నీతో కూడ, గమిష్యామి = అరణ్యమునకే వెళ్లెదను.

తా. నా ప్రార్థనను కాదని నీవు అరణ్యమునకే వెళ్ళినచో, నేను కూడ నీతో అరణ్యమునకు వచ్చెదను. 32

మూ. తథా హి రామో భరతేన తామ్యతా
ప్రసాద్యమానః శిరసా మహీపతిః,
న చైవ చక్రే గమనాయ సత్త్వవాన్
మతిం పితుస్తద్వచనే ప్రతిష్ఠితః. 33

ప్ర. అ. తామ్యతా = దుఃఖించుచున్న, భరతేన = భరతుని చేత, తథా = అట్లు, శిరసా = శిరస్సుచేత, ప్రసాద్యమానః = అనుగ్రహింపచేయబడుచున్న, మహీపతిః = రాజైన, సత్త్వవాన్ = అధికమైన ధైర్యము గల, రామః = రాముడు, పితుః = తండ్రియొక్క, తద్వచనే = ఆమాటయందే, ప్రతిష్ఠితః = నిలిచినవాడై, గమనాయ = తిరిగి వెళ్లుటకు, మతిమ్ = బుద్ధిని, న చక్రే = చేయలేదు.

తా. గొప్ప మనఃస్థైర్యము కలవాడు, భూమండలమునకు ప్రభువు అయిన రాముడు భరతు డా విధముగా సవినయముగా ప్రార్థించుచున్నను తండ్రి మాటమీదనే స్థిరముగా నిలిచినవాడై అయోధ్యకు తిరిగి వెళ్లుటకు అంగీకరించ లేదు. 33

మూ. తదద్భుతం స్థైర్యమవేక్ష్య రాఘవే
సమం జనో హర్షమవాప దుఃఖితః,
న యాత్యయోధ్యామితి దుఃఖితోఽభవత్
స్థిరప్రతిజ్ఞత్వమవేక్ష్య హర్షితః. 34

ప్ర. అ. రాఘవే = రామునియందు, అద్భుతమ్ = ఆశ్చర్యకర మైన, తత్ స్థైర్యమ్ = ఆ మనఃస్థైర్యమును, అవేక్ష్య = చూచి, జనః = జనము, దుఃఖితః = దుఃఖించుచున్నదై, సమమ్ = దుఃఖముతో పాటు, హర్షమ్ = సంతోషమును, అవాప = పొందెను. అయోధ్యామ్ = అయోధ్యను గూర్చి, న యాతి = వెళ్లుట లేదు; ఇతి = అని, దుఃఖితః = దుఃఖించినది, అభవత్ = అయెను, స్థిరప్రతిజ్ఞత్వమ్ = స్థిర మైన ప్రతిజ్ఞకలవా డగుటను, అవేక్ష్య = చూచి, హర్షితః = సంతోషించినది.

తా. రామునిలోని ఆశ్చర్యకర మైన ఆ మనఃస్థైర్యమును చూచి, వారు లందరు దుఃఖితు లై దుఃఖముతో పాటు సంతోషమును కూడ పొందిరి. ఇటు అయోధ్యకు వచ్చుటలేదే అని దుఃఖించిరి. అతని స్థిరప్రతిజ్ఞాబద్ధమును చూచి సంతోషించిరి.

మూ. తమృత్విజో నైగమయూథవల్లభా
స్తదా విసంజ్ఞాశ్రుకలాశ్చ మాతరః,
తథా బ్రువాణం భరతం ప్రతుష్టువుః
ప్రణమ్య రామం చ యయాచిరే సహ.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాండే
షడుత్తరశతతమః సర్గః.

ప్ర. ఆ. ఋత్విజః = ఋత్విక్కులు, నైగమయూథవల్లభాః = నిగమముల సముదాయముల నాయకులు, విసంజ్ఞాశ్రుకలాః = స్పృహ తప్పి కన్నీళ్ళు కూడా లేని, మాతరః = తల్లులు, తదా = అపుడు, తథా = ఆ విధముగా, బ్రువాణమ్ = పలుకుచున్న, తం భరతమ్ = ఆ భరతుని, ప్రతుష్టువుః = స్తుతించిరి. రామమ్ = రాముని, ప్రణమ్య = నమస్కరించి, సహ = అందరు కలిసి, యయాచిరే చ = ప్రార్థించిరి కూడ:

తా. అపుడు ఆ విధముగా పలుకుచున్న భరతుని ఋత్విక్కులు, నిగమ సముదాయముల నాయకులు స్పృహ తప్పి కన్నీళ్ళ బొట్లు కూడా లేని తల్లులు స్తుతించిరి. వారందరు రాముని సవినయముగా ప్రార్థించిరి.

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో నూటఆరవ సర్గ సమాప్తము.

అథ సప్తోత్తరశతతమ సర్గః

[రాముడు భరతుని ఓదార్చి అయోధ్యకు పొమ్మని ఆదేశించుట.]

మూ పునరేవం బ్రువాణం తం భరతం లక్ష్మణాగ్రజః,
ప్రత్యువాచ తతశ్శ్రీమాన్ జ్ఞాతిమధ్యేఽభిసత్కృతః. 1

ప్ర. అ. తతః = అటు పిమ్మట, శ్రీమాన్ = అధిక మైన కాంతి గల వాడు, అభిసత్కృతః = పూజింపబడినవాడు అయిన, లక్ష్మణాగ్రజః = రాముడు, జ్ఞాతిమధ్యే = బంధువుల మధ్యయందు, పునః = తిరిగి, ఏవమ్ = ఇట్లు, బ్రువాణమ్ = చెప్పుచున్న, భరతమ్ = భరతుని గూర్చి, ప్రత్యువాచ = తిరిగి పలికెను.

తా. శ్రీమంతుడు, అందరిచేత పూజింపబడినవాడు అయిన రాముడు బంధువుల మధ్య మరల ఈ విధముగా మాటలాడు చున్న భరతునితో ఇట్లు పలికెను. 1

మూ. ఉపపన్నమిదం వాక్యం యత్త్వమేవమభాషథాః,
జాతః పుత్రో దశరథాత్ కైకేయ్యాం రాజసత్తమాత్. 2

ప్ర. అ. రాజసత్తమాత్ = రాజశ్రేష్ఠు డైన, దశరథాత్ = దశరథునివలన, కైకేయ్యామ్ = కైకేయియందు, జాతః = పుట్టిన, పుత్రః = పుత్రుడ వైన, త్వమ్ = నీవు, ఏవమ్ = ఇట్లు, యత్ = ఏ వాక్యమును, అభ్యభాషథాః = పలికితివో, ఇదమ్ = ఈ, వాక్యమ్ = వాక్యము, ఉపపన్నమ్ = యుక్త మైనది.

తా. రాజశ్రేష్ఠు డైన దశరథునకు కైకేయియందు జన్మించిన పుత్రుడ వైన నీవు చెప్పిన దంతయు యుక్తముగానే ఉన్నది. 2

మూ. పురా భ్రాతుః పితా నః స మాతరం తే సముద్వహన్,
మాతామహే సమాశ్రౌషీద్రాజ్యశుల్కమనుత్తమమ్. 3

ప్ర. అ. భ్రాతుః = సోదరుడా: పురా = పూర్వము, సః = ఆ, నః పితా = మన

తండ్రి, తే మాతరమ్ = నీ తల్లిని, సముద్వహన్ = వివాహమాడుచు, మాతామహే = నీ మాతామహునియందు, అనుత్తమమ్ = శ్రేష్ఠమైన, రాజ్యశుల్కమ్ = రాజ్యమనే శుల్కమును, సమాశ్రౌషీత్ = ప్రతిజ్ఞ చేసెను.

తా. మన తండ్రి పూర్వము నీ తల్లిని వివాహమాడు సమయమునందు, అత్యుత్తమమైన ఈ రాజ్యమును ఆమె కుమారునకే ఇచ్చెద నని నీ మాతామహుని ముందు ప్రతిజ్ఞ చేసెను. 3

మూ. దైవాసురే చ సఙ్గ్రామే జనన్యై తవ పార్థివః,
సమ్ప్రహృష్టో దదౌ రాజా వరమారాధితః ప్రభుః. 4

ప్ర. అ. పార్థివః = రాజు, ప్రభుః = సమర్థుడు అయిన, రాజా = దశరథ మహారాజు, దైవాసురే = దేవాసురులకు జరిగిన, సఙ్గ్రామే = యుద్ధమునందు, ఆరాధితః = సేవింపబడినవాడై, సమ్ప్రహృష్టః = సంతోషించిన వాడై, తవ జనన్యై = నీ తల్లికి, వరం చ = వరమును కూడ, దదౌ = ఇచ్చెను.

తా. దేవాసురుల సంగ్రామము జరిగినపుడు నీ తల్లి చేసిన సేవకు చాల సంతోషించి, సమర్థుడైన దశరథమహారాజు, ఆమెకు వరమును కూడ ఇచ్చెను. 4

మూ. తతస్సా సమ్ప్రతిశ్రావ్య తవ మాతా యశస్వినీ,
అయాచత నరశ్రేష్ఠం ద్వౌ వరౌ వరవర్ణినీ. 5
తవ రాజ్యం నరవ్యాఘ్ర మమ ప్రవ్రాజనం తథా,
తౌ చ రాజా తదా తస్యై నియుక్తః ప్రదదౌ వరౌ. 6

ప్ర. అ. నరవ్యాఘ్ర! = ఓ నరశ్రేష్ఠుడా! తతః = అటుపిమ్మట, యశస్వినీ = కీర్తి గలది, వరవర్ణినీ = ఉత్తమస్త్రీ అయిన, తవ మాతా = నీ తల్లి, సమ్ప్రతిశ్రావ్య = శపథము చేయించి, నరశ్రేష్ఠమ్ = నరశ్రేష్ఠుడైన దశరథుని, తవ = నీకు, రాజ్యమ్ = రాజ్యము, తథా = మరియు, మమ = నాకు, ప్రవ్రాజనమ్ = అడవికి పంపుట అను, ద్వౌ = రెండు, వరౌ = వరములను, అయాచత = కోరెను. తదా = అపుడు, రాజా చ = రాజు కూడ, నియుక్తః = కోరబడినవాడై, తౌ వరౌ = ఆ వరములను, తస్యై = ఆమెకు, ప్రదదౌ = ఇచ్చెను.

తా. ఓ నరశ్రేష్ఠుడా! పిదప కీర్తిగలదీ, ఉత్తమస్త్రీజాతికి చెందినదీ అయిన నీ తల్లి, దశరథమహారాజుచే ఒట్టు పెట్టించుకొని, నీకు రాజ్యము, నాకు ఆరణ్యావాసము అను రెండు వరములను కోరెను. ఆమె అట్లు కోరగా రాజు ఆ వరములను ఆమెకు ఇచ్చెను. 5, 6

మూ. తేన పిత్రాఽహమప్యత్ర నియుక్తః పురుషర్షభ,
చతుర్దశ వనే వాసం వర్షాణీ వరదానికమ్. 7

ప్ర. అ. పురుషర్షభ = ఓ పురుషశ్రేష్ఠుడా! తేన పిత్రా = ఆ తండ్రిచేత, అహమపి = నేను కూడ, వరదానికమ్ = వరదానమునకు సంబంధించిన, చతుర్దశ వర్షాణి = పదునాలుగు సంవత్సరములు, అత్ర = ఈ, వనే = వనమునందు, వాసమ్ = నివాసమును గూర్చి, నియుక్తః = నియమింపబడితిని.

తా. ఆ వరములలో ఒకటిగా పదునాలుగు సంవత్సరములు నేను నివసించవలె నని, నన్ను తండ్రి ఆజ్ఞాపించినాడు. 7

మూ. సోఽహం వనమిదం ప్రాప్తో నిర్జనం లక్ష్మణాన్వితః,
సీతయా చాప్యతిద్వన్ద్వ్వః సత్యవాదే స్థితః పితుః. 8

ప్ర. అ. సః అహమ్ = అట్టి నేను, లక్ష్మణాన్వితః = లక్ష్మణునితో కూడినవాడ నై, అప్రతిద్వన్ద్వ్వః = బెదిరించువాడు లేనివాడనై, పితుః = తండ్రియొక్క, సత్యవాదే = సత్యవాక్కుయందే, స్థితః = నిలచినవాడ నై, సీతయా చ = సీతతో కూడ, నిర్జనమ్ = జనశూన్య మైన, ఇదం వనమ్ = ఈ వనమును, గూర్చి, ప్రాప్తః = వచ్చినాను.

తా. నేను తండ్రి పలికిన సత్యవాక్కునందే స్థిరముగా నిలచి, ఎదురు లేనివాడ నై, సీతాలక్ష్మణసహితుడ నై, ఈ నిర్జనవనమునకు వచ్చితిని. 8

మూ. భవానపి తథేత్యేవ పితరం సత్యవాదినమ్,
కర్తుమర్హతి రాజేన్ద్ర క్షిప్రమేవాభిషేచనాత్. 9

ప్ర. అ. రాజేన్ద్ర = ఓ రాజశ్రేష్ఠుడా! భవానపి = నీవు కూడ, తథేత్యేవ = అట్లే అని, క్షిప్రమేవ = శీఘ్రముగా, అభిషేచనాత్ = అభిషేకమువలన,

పితరమ్ = తండ్రిని, సత్యవాదినమ్ = సత్యమును పలికిన వానినిగా, కర్తుమ్= చేయుటకు, అర్హతి = తగియున్నావు.

తా. రాజులలో శ్రేష్ఠుడ వైన భరతా! నీవు కూడ మన తండ్రి చెప్పిన విధమున వెంటనే రాజ్యాభిషిక్తుడ వై, ఆయన సత్యవాదిత్వమును నిలబెట్టుము.

మూ. ఋణాన్మోచయ రాజానం మత్కృతే భరతం ప్రభుమ్,
పితరం చాపి ధర్మజ్ఞం మాతరం చాభినన్దయ. 10

ప్ర. అ. భరత = ఓ! భరతా, మత్కృతే=నా నిమిత్తమై, ప్రభుమ్ = సమర్థు డైన, రాజానమ్ = రాజును, ఋణాత్ = ఋణమునుండి, మోచయ= విడిపించుము. ధర్మజ్ఞమ్ = ధర్మమును ఎఱిగిన, పితరమ్ చాపి = తండ్రిని, మాతరం చ = తల్లిని, అభినన్దయ = సంతోష పెట్టుము.

తా. ఓ భరతా! నా మాట విని దశరథమహారాజును ఋణవిముక్తుని చేయుము. ధర్మజ్ఞు డైన తండ్రిని, తల్లిని సంతోష పెట్టుము. 10

మూ. శ్రూయతే హి పురా తాత శ్రుతిర్గీతా యశస్వినా,
గయేన యజమానేన గయేష్వేవ పితృన్ప్రతి. 11

ప్ర. అ. తాత = తండ్రీ, పురా = పూర్వము. గయేష్వేవ=గయ అను ప్రదేశమునందు, పితౄన్ ప్రతి=పితరుల నుద్దేశించి, యజమానేన=యాగము చేయుచున్న, యశస్వినా=కీర్తిమంతు డైన, గయేన=గయునిచేత, గీతా=పాడ బడిన, శ్రుతిః=పాట (గాథ), శ్రూయతే హి=వినబడుచున్నది కదా!

తా. తండ్రీ! పూర్వము గయాక్షేత్రములో పితృదేవతలను గూర్చి యాగము చేయుచు, కీర్తిమంతు డైన గయుడు, ఈ విధముగా చెప్పినట్లు వినుచున్నాము. 11

మూ. పున్నామ్నో నరకాద్యస్మాత్ పితరం త్రాయతే సుతః,
తస్మాత్ పుత్ర ఇతి ప్రోక్తః పితౄన్ యః పాతి సర్వతః.

ప్ర. అ. యస్మాత్ = ఏ కారణమువలన, సుతః=కుమారుడు, పితరమ్ =తండ్రిని, పున్నామ్నః= పుత్ అను పేరుగల, నరకాత్ = నరకమునుండి,

త్రాయతే=రక్షించుచున్నాడో, తస్మాత్ = ఆ కారణమువలన, యః = ఎవడు, సర్వతః = అన్నిటినుండి, పితృన్=పితృదేవతలను, పాతి=రక్షించుచున్నాడో, ఆతడు, పుత్ర ఇతి=పుత్రుడు అని, ప్రోక్తః = చెప్పబడినాడు.

తా. సుతుడు తండ్రిని "పుత్" అను నరకమునుండి రక్షించును. పితృ దేవతలను అన్ని విధముల రక్షించును. అందుచేత ఆతనికి పుత్రుడు అను పేరు వచ్చినది. 12

మూ. ఏష్టవ్యా బహవః పుత్రా గుణవన్తో బహుశ్రుతాః,
తేషాం వై సమవేతానా మపి కశ్చిద్గయాం వ్రజేత్. 13

ప్ర. ఆ. గుణవన్తః = గుణవంతులు, బహుశ్రుతాః = అధికవిద్యాభ్యాసము కలవారు అయిన, బహవ:=అనేకులు, పుత్రాః=పుత్రులు, ఏష్టవ్యాః=కోరదగిన వారు. సమవేతానామ్=కూడిన, తేషామ్ = వారిలో, కశ్చిదపి = ఏ ఒక్క డైనను, గయామ్=గయను గూర్చి, వ్రజేత్=వెళ్ళవచ్చును.

తా. గుణవంతులు, విద్యావంతులు అయిన చాలామంది పుత్రులు కావలె నని కోరుకొనవలెను. ఎందుచేత ననగా, వారిలో ఏ ఒక్కడైన గయాక్షేత్రమునకు వెళ్ళవచ్చును కదా: 13

మూ. ఏవం రాజర్షయః సర్వే ప్రతీతా రాజనన్దన,
తస్మాత్త్రాహి నరశ్రేష్ఠ పితరం నరకాత్ప్రభో. 14

ప్ర. ఆ. రాజనన్దన:=ఓ రాజకుమారా: సర్వే=సమస్త మైన, రాజర్షయః =రాజర్షులు, ఏవమ్=ఇట్లు, ప్రతీతాః=నిశ్చయించినారు. ప్రభో=ఓ సమర్థుడా, నరశ్రేష్ఠ = నరులలో శ్రేష్ఠుడా: తస్మాత్ = ఆ కారణము వలన, పితరమ్ = తండ్రిని, నరకాత్=నరకమునుండి, త్రాహి=రక్షింపుము.

తా. ఓ రాజకుమారా: రాజర్షులందరు ఇట్లే నిర్ణయించినారు. సమర్థుడ వైన ఓ నరశ్రేష్ఠుడా: అందుచే నీవు తండ్రిని నరకములో పడకుండ రక్షించుము.

మూ. అయోధ్యాం గచ్ఛ భరత ప్రకృతీరనురఞ్జయ,
శత్రుఘ్నసహితో వీర సహ సర్వైర్ద్విజాతిభిః. 15

ప్ర. అ. వీర: = వీరుడ వైన, భరత: = భరతుడా! శత్రుఘ్నసహిత: = శత్రుఘ్నునితో కూడినవాడ వై, సర్వై: = సమస్త మైన, ద్విజాతిభి: సహ = ద్విజులతో కూడినవాడ వై, అయోధ్యామ్ = అయోధ్యానగరమును గూర్చి, గచ్ఛ = వెళ్లుము. ప్రకృతీ: = ప్రజలను, అనురఞ్జయ = రంజింపచేయుము.

తా. వీరుడ వైన ఓ భరతా! నీవు అయోధ్యకు వెళ్లుము. శత్రుఘ్నునితోను, ద్విజు లందరితోను కూడి, ప్రజల నందరిని రంజింపచేయుము. లేదా నీవు శత్రుఘ్నునితోను, ద్విజులతోను కలిసి అయోధ్యకు వెళ్ళి ప్రజలను రంజింప చేయుము. 15

మూ. ప్రవేక్ష్యే దణ్డకారణ్యమహమప్యవిలమ్బయన్,
అభ్యాన్తు సహితో రాజన్ వైదేహ్యా లక్ష్మణేన చ. 16

ప్ర. అ. రాజన్ = ఓ రాజా, అహమపి = నేను కూడ, అవిలమ్బయన్ = ఆలస్యము చేయనివాడ నై, ఆభ్యామ్ = ఈ, వైదేహ్యా = సీతతోను, లక్ష్మణేన చ = లక్ష్మణునితోను, సహిత: = కూడినవాడనై, దణ్డకారణ్యామ్ = దండకారణ్యమును, ప్రవేక్ష్యే = ప్రవేశించగలను.

తా. ఓ రాజా! నేను ఈ సీతాలక్ష్మణులతో కలిసి, వెంటనే దండకారణ్యమునకు వెళ్ళెదను. 16

మూ. త్వం రాజా భరత భవ స్వయం నరాణాం
వన్యానామహమపి రాజరాణ్మృగాణామ్,
గచ్ఛ త్వం పురవరమద్య సంప్రహృష్ట:
సంహృష్టస్త్వహమపి దణ్డకాన్ ప్రవేక్ష్యే. 17

ప్ర. అ. భరత = ఓ భరతుడా! త్వమ్ = నీవు, స్వయమ్ = స్వయముగా, నరాణామ్ = మనుష్యులకు, రాజా = రాజువుగా, భవ = అగుము. అహమపి = నేను కూడ, వన్యానామ్ = వనములో ఉన్న, మృగాణామ్ = మృగములకు, రాజరాట్ = మహారాజుగా అయ్యెదను. త్వమ్ = నీవు, సంప్రహృష్ట: = సంతోషించినవాడ వై, అద్య = ఇపుడు, పురవరమ్ = శ్రేష్ఠ మైన పురమును గూర్చి, గచ్ఛ = వెళ్లుము. అహమపి = నేను కూడ, సంప్రహృష్ట: = సంతోషించినవాడనై, దణ్డకాన్ = దండకారణ్యమును, ప్రవేక్ష్యే = ప్రవేశించెదను.

తా. ఓ భరతా! నీవు నరులకు రాజు వగుము. నేను వనములో నున్న మృగములకు రాజు అయ్యెదను. నీవు సంతోషపూర్వకముగా ఇపుడు అయోధ్యకు వెళ్లుము. నేను సంతోషపూర్వకముగా దండకారణ్యమునకు వెళ్ళెదను. 17

మూ. ఛాయాం తే దినకరభాః ప్రబాధమానం
వర్షత్రం భరత కరోతు మూర్ధ్ని శీతామ్,
ఏతేషామహమపి కాననద్రుమాణాం
ఛాయాం తామతిశయినీం సుఖీ శ్రయిష్యే. 18

ప్ర. అ. భరత=ఓ భరతుడా! వర్షత్రమ్ = ఛత్రము, దినకరభాః = సూర్యుని కాంతిని, ప్రబాధమానమ్ = బాధించుచు, తే మూర్ధ్ని = నీ శిరస్సుపై, శీతామ్ = చల్లని, ఛాయామ్ = నీడను, కరోతు = చేయుగాక. అహమపి=నేను కూడ, సుఖీ = సుఖవంతుడ నై, ఏతేషామ్ = ఈ, కాననద్రుమాణామ్ = అడివిలోని వృక్షములయొక్క, అతిశయినీమ్ = అత్యధిక మైన, తామ్=ఆ. ఛాయామ్ = నీడను, శ్రయిష్యే = ఆశ్రయించగలను.

తా. ఓ భరతుడా! సూర్యుని ఎండను తొలగించుచు, శ్వేతఛత్రము నీ శిరస్సుపై చల్లని నీడను ఇచ్చుగాక. నేను కూడ ఈ అరణ్యవృక్షముల దట్టమైన నీడను సుఖముగా ఆశ్రయించెదను. 18

మూ. శత్రుఘ్నః కుశలమతిస్తు తే సహాయః
సౌమిత్రిర్మమ విదితః ప్రధానమిత్రమ్,
చత్వారస్తనయవరా వయం నరేన్ద్ర్యం
సత్యస్థం భరత చరామ మా విషీద. 19

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
సప్తోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. భరత!=ఓ భరతుడా! కుశలమతిః=సమర్థ మైన బుద్ధి గల, శత్రుఘ్నః = శత్రుఘ్నుడు, తే = నీకు, సహాయః = సహాయుడు. సౌమిత్రిః = లక్ష్మణుడు, మమ = నాకు, ప్రధానమిత్రమ్ = ప్రధాన మైన స్నేహితుడుగా, విదితః = ప్రసిద్ధుడు. తనయవరాః = శ్రేష్ఠపుత్రుల మైన; వయమ్ = మనము,

చత్వారః = నలుగురము, నరేన్ద్రమ్ = రాజును, సత్యస్థమ్ = సత్యమునందు నిలబడినవానినిగా, చరామ = చేసెదము. మా విషీద = దుఃఖించకుము.

తా. ఓ భరతుడా! బుద్ధిశాలియైన శత్రుఘ్నుడు నీకు తోడుగా ఉండును. లక్ష్మణుడు నాకు ప్రధానమిత్రు డని ప్రసిద్ధ మైన విషయమే కదా! మనము నలుగురు కుమారులము దశరథమహారాజు సత్యవ్రతమును నిలబెట్టెదము. దుఃఖించకుము. 19

"కాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యకాండలో నూటవీడవ సర్గ సమాప్తము.

అథ అష్టోత్తరశతతమః సర్గః

[జాబాలి నాస్తికమత మవలంబించి రామునికి నచ్చజెప్పుట.]

మూ. ఆశ్వాసయన్తం భరతం జాబాలిర్బ్రాహ్మణోత్తమః,
ఉవాచ రామం ధర్మజ్ఞం ధర్మాపేతమిదం వచః. 1

ప్ర. అ. బ్రాహ్మణోత్తమః = బ్రాహ్మణశ్రేష్ఠు డైన, జాబాలిః = జాబాలి, భరతమ్ = భరతుని, ఆశ్వాసయన్తమ్ = ఓదార్చుచున్న, ధర్మజ్ఞమ్ = ధర్మములు తెలిసినవా డైన, రామమ్ = రామునిగూర్చి, ధర్మాపేతమ్ = ధర్మమునుండి తొలగిన, ఇదమ్ = ఈ, వచః = వాక్యమును, ఉవాచ = పలికెను.

తా. ధర్మజ్ఞు డైన రాముడు భరతునకు ఈ విధముగా నచ్చచెప్పు చుండగా, బ్రాహ్మణోత్తము డైన జాబాలి అతనితో ధర్మవిరుద్ధముగా ఇట్లు పలికెను. 1

మూ. సాధు రాఘవ మాఽభూత్తే బుద్ధిరేవం నిరర్థికా,
ప్రాకృతస్య నరస్యేవ హ్యార్యబుద్ధేర్మనస్వినః. 2

ప్ర. అ. రాఘవ = రామా ! సాధు = బాగు బాగు. ఆర్యబుద్ధేః = పూజ్య మైన బుద్ధి కలవాడవు, మనస్వినః = ఆత్మాభిమానవంతుడవు, అయిన, తే = నీకు, ప్రాకృతస్య నరస్యేవ = సామాన్యమానవునకు వలె, ఏవమ్ = ఇట్లు, నిరర్థికా = ప్రయోజనము లేని, బుద్ధిః = బుద్ధి, మాఽభూత్ = కలుగకుండుగాక !

తా. రామా ! బాగు బాగు ! ఉత్తమ మైన బుద్ధి గల ఆత్మాభిమానవంతుడ వైన నీకు సామాన్యు డైన మూఢునకు వలె, ఇట్టి నిష్ప్రయోజన మైన ఆలోచన కలుగకూడదు. 2

మూ. కః కస్య పురుషో బన్ధుః కిమాప్యం కస్య కేన చిత్,
యదేకో జాయతే జన్తురేక ఏవ వినశ్యతి. 3

ప్ర. అ. కః పురుషః=ఏ పురుషుడు, కస్య=ఎవనికి, బన్ధుః=బంధువుఁ కస్య=ఎవనికి, కేన చిత్=ఎవనినుండి, కిమ్=ఏమి, ఆప్యమ్=పొందదగినదిఁ యత్=ఎందువలన అనగా, జన్తుః=ప్రాణి, ఏకఃఁ=ఒక్కడే, జాయతే=పుట్టుచున్నాడు, ఏక ఏవ=ఒక్కడుగానే, వినశ్యతి=నశించుచున్నాడు.

తా. ఎవ డైనను ఒక్కడే పుట్టుచున్నాడు; ఒక్కడే మరణించుచున్నాడు. అట్టి స్థితిలో ఎవనికి ఎవడు బంధువుఁ ఎవడు ఎవనినుంచి ఏమి పొందగలుగునుఁ

మూ. తస్మాన్మాతా పితా చేతి రామ సజ్జేత యో నరఃఁ,
ఉన్మత్త ఇవ స జ్ఞేయో నా స్తి కశ్చిద్ధి కస్య చిత్. 4

ప్ర. అ. రామ=ఓ రామాఁ తస్మాత్=ఆ కారణమువలన, యఃనరఃఁ=ఏ నరుడు, మాతా=తల్లి యని, పితా చేతి=తండ్రి యని, సజ్జేత=ఆసక్తు డై ఉండునో, సఃఁ=అతడు, ఉన్మత్త ఇవ=ఉన్మత్తుడు వలె, విజ్ఞేయఃఁ=తెలియ దగినవాడు, కశ్చిత్=ఎవడును, కస్య చిత్=ఎవనికిని, నా స్తి హి=లేడు కదాఁ

తా. రామాఁ తల్లి యనీ, తండ్రి యనీ, అనుకొనుచు వారిపై అధికప్రేమ బంధము కలవాడు ఉన్మత్తునివంటి వాడు. ఎవ్వరు ఎవరికి ఏమి కావలెనుఁ 4

మూ. యథా గ్రామా న్తరం గచ్ఛన్ నరఃకశ్చిత్ క్వచిద్వసేత్,
ఉత్సృజ్య చ తమావాసం ప్రతిష్ఠేతాపరేఽహని. 5
ఏవమేవ మనుష్యాణాం పితా మాతా గృహం వసుఁ,
ఆవాసమాత్రం కాకుత్స్థ సజ్జన్తే నాత్ర సజ్జనాఃఁ. 6

ప్ర. అ. కాకుత్స్థ=రామాఁ గ్రామా న్తరమ్=గ్రామాంతరమును గూర్చి, గచ్ఛన్=వెళ్లుచున్న, కశ్చిత్=ఒకానొక, నరఃఁ=నరుడు, యథా=ఎట్లు, క్వచిత్=ఒక చోట, వసేత్=నివసించునో, తమ్ ఆవాసమ్=ఆ నివాసమును, ఉత్సృజ్య=విడచి, అపరే=తరువాతి, అహని=దివసమునందు, ప్రతిష్ఠేత=ప్రయాణ మగునో, ఏవమేవ=ఇట్లే, మనుష్యాణామ్=మనుష్యులకు, పితా=తండ్రి, మాతా=తల్లి, గృహమ్=ఇల్లు, వసుఁ=ధనము అనునవి, ఆవాసమాత్రమ్=కేవలము ఆవాసము వంటివే. అత్ర=దీనియందు, సజ్జనాఃఁ=సజ్జనులు, న సజ్జన్తే=సంగము కలవారు కారు.

తా. రామా : గ్రామాంతరమునకు వెళ్లువాడు, ఒక చోట ఆగి, మరునాడు ఆ నివాసస్థానమును విడచి, ప్రయాణ మై పోవుచుండును. మనుష్యులకు తండ్రి, తల్లి, గృహము, ధనము అనునవి ఇట్టి నివాసస్థానమువంటివి మాత్రమే. సజ్జనులకు వాటియందు సంగము ఉండదు. 6

మూ. పిత్ర్యం రాజ్యం పరిత్యజ్య న నార్హసి నరోత్తమ,
ఆస్థాతుం కాపథం దుఃఖం విషయం బహుకణ్టకమ్. 7

ప్ర. అ. నరోత్తమ = ఓ నరశ్రేష్ఠుడా, సః = అట్టి నీవు, పిత్ర్యమ్ = తండ్రికి సంబంధించిన, రాజ్యమ్ = రాజ్యమును, పరిత్యజ్య = విడచి, దుఃఖమ్ = దుఃఖకరము, విషమమ్ = ఎగుడు దిగుడుగా ఉండేది, బహుకణ్టకమ్ = అనేక మైన బాధలు కలది అయిన, కాపథమ్ = చెడ్డమార్గమును, ఆస్థాతుమ్ = అవలంబించుటకు, నార్హసి = తగవు.

తా. ఓ నరశ్రేష్ఠుడా : తండ్రివలన సంక్రమించిన రాజ్యమును విడిచి అనేక ఉపద్రవములతో, దుఃఖకర మైన, విషమ మైన ఈ చెడ్డమార్గమును అవలంబించకుము. 7

మూ. సమృద్ధాయామయోధ్యాయామాత్మానమభిషేచయ,
ఏకవేణీధరా హి త్వాం నగరీ సమ్ప్రతీక్షతే. 8

ప్ర. అ. సమృద్ధాయామ్ = ఐశ్వర్యముతో నిండిన, అయోధ్యాయామ్ = అయోధ్యయందు, ఆత్మానమ్ = తనను, అభిషేచయ = అభిషిక్తుని చేసికొనుము. నగరీ = ఆ పట్టణము, ఏకవేణీధరా = ఒక జే జడను ధరించినదై, త్వామ్ = నిన్ను, సమ్ప్రతీక్షతే = ఎదురుచూచుచున్నది.

తా. నీవు సర్వసమృద్ధ మైన అయోధ్యకు వెళ్ళి, పట్టాభిషేకము చేసుకొనుము. పతివ్రత ఏకవేణిని ధరించి, భర్తకై వేచి యున్నట్లు, ఆ నగరము నీకై వేచి యున్నది. 8

మూ. రాజభోగాననుభవన్ మహార్హాన్ పార్థివాత్మజ,
విహర త్వమయోధ్యాయాం యథా శక్రస్త్రివిష్టపే. 9

ప్ర. అ. పార్థివాత్మజ = రాజకుమారా, మహార్హాన్ = శ్రేష్ఠము లైన, రాజ

భోగాన్ = రాజభోగములను, అనుభవన్ = అనుభవించుచు, త్వమ్ = నీవు, శక్రః = దేవేంద్రుడు, త్రిదివే యథా = స్వర్గమునందు వలె, అయోధ్యాయామ్ = అయోధ్యయందు, విహర = విహరించుము.

తా. రాజకుమారా! నీవు శ్రేష్ఠము లైన రాజభోగములను అనుభవించుచు దేవేంద్రుడు స్వర్గములో విహరించు నట్లు, అయోధ్యలో విహరించుము. 9

మూ. న తే కశ్చిద్దశరథస్త్వం చ తస్య న కశ్చన,
అన్యో రాజా త్వమన్యః స తస్మాత్కురు యదుచ్యతే. 10

ప్ర. అ. తే = నీకు, దశరథః = దశరథుడు, కశ్చిత్ = ఎవడును, న = కాడు, త్వం చ = నీవు, తస్య = ఆతనికి, కశ్చన = ఎవ్వడవు, న = కావు. సః రాజా = ఆ రాజు, అన్యః = అన్యుడు. త్వమ్ = నీవు, అన్యః = అన్యుడవు. తస్మాత్ = ఆ కారణమువలన, యత్ = ఏది, ఉచ్యతే = చెప్పబడుచున్నదో, అది, కురు = చేయుము.

తా. నీకు దశరథు డేమియు కాడు. ఆతనికి నీవును ఏమియు కావు. ఆ రాజెవ్వరో నీ వెవ్వరో. అందుచేత నేను చెప్పి నట్లు చేయుము. 10

మూ. బీజమాత్రం పితా జన్తోః శుక్లం రుధిరమేవ చ,
సంయుక్తమృతుమన్మాత్రా పురుషస్యేహ జన్మ తత్. 11

ప్ర. అ. పితా = తండ్రి, జన్తోః = ప్రాణికి, బీజమాత్రమ్ = కేవలము బీజము మాత్రమే, శుక్లమ్ = శుక్లము, రుధిరమేవ చ = రుధిరము, ఋతుమన్మాత్రా = ఋతువులో నున్న తల్లితో, సంయుక్తమ్ = సంయుక్త మగును. తత్ = ఆ కారణమువలన, ఇహ = ఈ లోకమునందు, పురుషస్య = పురుషునకు, జన్మ = జన్మ కలుగుచున్నది.

తా. ప్రాణికి తండ్రి బీజము మాత్రమే. తల్లి ఋతుమతి యైనప్పుడు శుక్లము శోణితము కలువగా పురుషుడు జన్మించుచున్నాడు. 11

మూ గతః స నృపతిస్తత్ర గన్తవ్యం యత్ర తేన వై,
ప్రవృత్తిరేషా మర్త్యానాం త్వం తు మిథ్యా విహన్యసే. 12

ప్ర. అ. సః నృపతిః=ఆ రాజు, తేన=వానిచేత, యత్ర = ఎక్కడికి, గన్తవ్యమ్=వెళ్ళవలసి యున్నదో, తత్ర=అచటికి, గతః=వెళ్ళినాడు. మర్త్యానామ్ = మానవులయొక్క, ప్రవృత్తిః=ప్రవృత్తి, ఏషా=ఇదియే. త్వం తు=నీ వైతే, మిథ్యా = అనవసరముగా, విహన్యసే=పీడింపబడుచున్నావు.

తా. ఆ దశరథమహారాజు, తాను ఎక్కడికి వెళ్ళవలెనో, అక్కడికి వెళ్ళిపోయినాడు. మరణశీలు లైన మానవుల పద్ధతి ఇట్లే ఉండును. నీవు మాత్రము అనవసరముగా కష్టముల పాలగుచున్నావు. 12

మూ. అర్థధర్మపరా యే యే తాంస్తాన్ శోచామి నేతరాన్,
తే హి దుఃఖమిహ ప్రాప్య వినాశం ప్రేత్య భేజిరే 13

ప్ర. అ. యే యే=ఎవ రెవరు, అర్థధర్మపరాః = అర్థధర్మములయం దాసక్తి కలవారో, తాంస్తాన్ = వారి నందరిని గూర్చి, శోచామి = విచారించుచున్నాను. ఇతరాన్ = ఇతరులను గూర్చి (కామపరులను గూర్చి) న = విచారించను. తే=అర్థధర్మపరులు, ఇహ = ఈ లోకమున, దుఃఖమ్=దుఃఖమును, ప్రాప్య=పొంది, ప్రేత్య=మరణించి, వినాశమ్=వినాశమును, భేజిరే=పొందిరి. (పొందుదురు).

తా. కేవలము అర్థముకొరకు, ధర్మముకొరకు, పాటుపడువారిని చూచినాకు దుఃఖము (జాలి) కల్గుచున్నది. ఇతరులను చూచి కలుగదు. ఎందుచేత ననగా ఆ అర్థధర్మపరులు, ఈ లోకములో కష్టములు అనుభవించి, మరణానంతరము కూడ నాశనమును చెందుదురు. 13

మూ. అష్టకా పితృదైవత్యమిత్యయం ప్రసృతో జనః,
అన్నస్యోపద్రవం పశ్య మృతో హి కిమశిష్యతి. 14

ప్ర. అ. అష్టకా = అష్టకాశ్రాద్ధ మని, పితృదైవత్యమ్ ఇతి = ప్రత్యాబ్దిక శ్రాద్ధ మని, అయమ్ = ఈ, జనః = జనము, ప్రసృతః = ప్రవర్తించుచున్నది. అన్నస్య = అన్నము యొక్క, ఉపద్రవమ్ = వినాశమును, పశ్య = చూడుము. మృతః=మరణించినవాడు, కిమ్=దేనిని, అశిష్యతి=తినగలడు (లేదా కిమ్ అశిష్యతి=తినునా?).

తా. జనులు అష్టకాశ్రాద్ధ మని, ప్రత్యాబ్దికశ్రాద్ధ మని చేయుచుందురు. ఎంత అన్నము వ్యర్థ మగుచున్నదో చూడుము చచ్చినవాడు ఏమి తినును? 14

మూ. యది భుక్తమిహాన్యేన దేహమన్యస్య గచ్ఛతి,
దద్యాత్ప్రవసతః శ్రాద్ధం న తత్పథ్యశనం భవేత్. 15

ప్ర. అ. ఇహ = ఈ లోకమున, అన్యేన = ఒకనిచే, భుక్తమ్ = తినబడినది, అన్యస్య = మరియొకనియొక్క, దేహమ్ = దేహమును, గచ్ఛతి యది = పొందినట్లైతే, ప్రవసతః = దేశాంతరము వెళ్లువానికి, శ్రాద్ధమ్ = శ్రాద్ధమును, దద్యాత్ = ఇవ్వవలెను. తత్ = అది, పథి = మార్గమునందు, అశనమ్ = ఆహారము, న భవేత్ = కాదా?

తా. ఇక్కడ ఒకడు భుజించిన ఆహారము మరియొకని దేహములోనికి వెళ్ళినచో, విదేశమునకు వెళ్లువానికి శ్రాద్ధము పెట్టవచ్చును. అది అతనికి మార్గములో ఆహారము అగును గదా? 15

మూ. దానసంవననా హ్యేతే గ్రన్థా మేధావిభిః కృతాః,
యజస్వ దేహి దీక్షస్వ తప స్తప్యస్వ సంత్యజ. 16

ప్ర. అ. యజస్వ = యజ్ఞము చేయుము; దేహి = ఇమ్ము. దీక్షస్వ = యాగాదులలో దీక్ష వహింపుము; తపః = తపస్సు, తప్యస్వ = చేయుము; సంత్యజ = బాగుగా దానము చెయుము అని; ఏతే = ఈ, గ్రన్థాః = గ్రంథములు, మేధావిభిః = బుద్ధిమంతులచేత, కృతాః = చేయబడిన, దాననంవననాః హి = దానవశీకరణోపాయములు కదా?

తా. యజ్ఞములు చేయుము; దానములు ఇమ్ము, దీక్ష వహించుము; తపస్సు చేయుము; అన్నీ ఇచ్చివేయుము, అని చెప్పుచు, మేధావులు వ్రాసిన గ్రంథములన్నీ దానవశీకరణోపాయములు. 16

మూ. న నాస్తి పరమిత్యేవ కురు బుద్ధిం మహామతే,
ప్రత్యక్షం యత్తదాతిష్ఠ పరోక్షం పృష్ఠతః కురు. 17

ప్ర. అ. మహామతే = గొప్ప బుద్ధికలవాడా; నః = అట్టి నీవు, పరమ్ = పరము, నాస్తి ఇత్యేవ = లేదు అనియే, బుద్ధిమ్ = బుద్ధిని, కురు = చేయుము.

యత్=ఏది, ప్రత్యక్షమ్=ప్రత్యక్షమో, తత్=దానిని, ఆతిష్ఠ=చేయుము. పరోక్షమ్=పరోక్ష మైన దానిని, పృష్ఠతః కురు=వెనుకఉంచుము.

తా. మహాబుద్ధిశాలి వైన రామా! పర మనునది లేదనియే నిశ్చయించుకొని, ప్రత్యక్ష మైనదానిని ఆచరించుము. పరోక్ష మైన దానిని లెక్క చేయకుము.

మూ. సతాం బుద్ధిం పురస్కృత్య సర్వలోకనిదర్శినీమ్,
రాజ్యం త్వం ప్రతిగృహ్ణీష్వ భరతేన ప్రసాదితః. 19

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
అష్టోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. సః=అట్టి, త్వమ్=నీవు, సర్వలోకనిదర్శినీమ్=సర్వలోకము లందు ఉదాహరణములు గల; సాం బుద్ధిమ్ = ఆట్టి బుద్ధిని, పురస్కృత్య = పురస్కరించుకొని, భరతేన=భరతునిచేత, ప్రసాదితః = అనుగ్రహింపచేసికొన బడుచున్నవాడవై, రాజ్యమ్=రాజ్యమును, ప్రతిగృహ్ణీష్వ=స్వీకరింపుము.

తా. భరతుడు ప్రతిమాలుచున్నాడు. అందుచేత నీవు లోకములో ఎన్నియో ఉదాహరణములు గల నేను చెప్పిన ఆలోచనను అంగీకరించి రాజ్యమును స్వీకరించుము. 19

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో నూటఎనిమిదవ సర్గ సమాప్తము.

అథ నవోత్తరశతతమః సర్గః

[రాముడు జాబాలి పలికిన నాస్తికమతమును ఖండించి ఆస్తిక మతమును స్థాపించుట.]

మూ. జాబాలేస్తు వచః శ్రుత్వా రామః సత్యాత్మనాం వరః,
ఉవాచ పరయా భక్త్యా స్వబుద్ధ్యా చావిపన్నయా. 1

ప్ర. అ. సత్యాత్మనామ్ = సత్య మైన బుద్ధి కలవారిలో, వరః = శ్రేష్ఠ డైన, రామః = రాముడు, జాబాలేః = జాబాలియొక్క, వచః = వాక్యమును, శ్రుత్వా = విని, పరయా = గొప్ప, భక్త్యా = భక్తితోను, అవిపన్నయా = చెడని, స్వబుద్ధ్యా చ = తన బుద్ధితోను, ఉవాచ = పలికెను.

తా. సత్యబుద్ధులలో శ్రేష్ఠ డైన రాముడు, జాబాలి మాటలు విని అధిక మైన భక్తితోను, చలించని బుద్ధితోను ఇట్లు పలికెను. 1

మూ. భవాన్మే ప్రియకామార్థం వచనం యదిహోక్తవాన్,
అకార్యం కార్యసజ్ఞాశమపథ్యం పథ్యసమ్మతమ్. 2

ప్ర. అ. భవాన్ = నీవు, మే = నాయొక్క, ప్రియకామార్థమ్ = ప్రియము నందలి కోరికకొరకు, యత్ = ఏ, వచనమ్ = వచనమును, ఇహ = ఇపుడు, ఉక్త వాన్ = పలికినావో, ఆది, కార్యసజ్ఞాశమ్ = కార్యము (చేయదగినది)వలె ఉండు, అకార్యమ్ = అకార్యము (చేయకూడనిది). పథ్యసమ్మతమ్ = పథ్యముగా కనబడు, అపథ్యమ్ = అపథ్యము.

తా. నీవు నా ప్రియమును కోరి ఇంతవరకు మాటలాడిన మాటలు పైకి కర్తవ్యములు వలె హితములువలె కనబడు అకర్తవ్యములు అహితములు అయిన మాటలు. 2

మూ. నిర్మర్యాదస్తు పురుషః పాపాచారసమన్వితః,
మానం న లభతే సత్సు భిన్నచారిత్రదర్శనః. 3

ప్ర. ఆ. నిర్మర్యాదః = కట్టుబాట్లు లేనివాడు, పాపాచారసమన్వితః = పాప మైన నడవడిక కలవాడు, భిన్నచారిత్రదర్శనః = భేదింపబడిన సచ్చరిత్రము, మంచి దృష్టి కలవాడు అయిన, పురుషస్తు = పురుషుడు, సత్సు = సత్పురుషులలో, మానమ్ = గౌరవమును, న లభతే = పొందడు.

తా. కట్టుబాట్లు లేక, పాపాచారవంతుడై, సచ్చరిత్రకు, మంచి దృష్టికి విరుద్ధముగా ప్రవర్తించు మానవుడు సత్పురుషుల గౌరవము పొందజాలడు. 3

మూ. కులీనమకులీనం వా వీరం పురుషమానినమ్,
చారిత్రమేవ వ్యాఖ్యాతి శుచిం వా యది వాఽశుచిమ్. 4

ప్ర. ఆ. కులీనమ్ = సత్కులమునందు పుట్టినవానిని గాని, అకులీనం వా = సత్కులమునందు పుట్టనివానిని గాని, వీరమ్ = వీరుని గాని, పురుషమానినమ్ = వీరుడ నైన పురుషుడ నను దురభిమానము కలవానిని గాని, శుచిం వా = పరిశుద్ధ మైన వానిని గాని, అశుచిం = అపరిశుద్ధుని గాని, చారిత్రమేవ = చరిత్రమే, వ్యాఖ్యాతి = వివరించి చెప్పుచున్నది.

తా. ఎవడు కులీనుడో ఎవడు కాడో, ఎవడు వీరుడో ఎవడు కేవలము వీరత్వాభిమానము కలవాడో, ఎవడు పరిశుద్ధుడో ఎవడు కాడో, వాని నడవడికయే చెప్పును. 4

మూ. అనార్యస్త్వార్యసజ్కాశః శౌచాద్దీనస్తథాఽశుచిః,
లక్షణ్యవదలక్షణ్యో దుశ్శీలః శీలవానివ. 5

అధర్మం ధర్మవేషేణ యదీమం లోకసజ్కరమ్,
ఆభిపత్స్యే శుభం హిత్వా క్రియావిధివివర్జితమ్. 6

కశ్చేతయానః పురుషః కార్యాకార్యవిచక్షణః,
బహుమంస్యతి మాం లోకే దుర్వృత్తం లోకదూషణమ్.

ప్ర. ఆ. ఆర్యసజ్కాశః = ఆర్యునితో సమాను డైన, అనార్యః = అనార్యు

డనై, శౌచాత్ = శౌచమునుండి, హీనః = హీనుడనై, తథా = మరియు, అశుచిః =చెడ్డ శీలము కలవాడనై, లక్షణ్యవత్=ఉత్తమలక్షణములు కలవాడువలె ఉన్న, అలక్షణ్యః = ఉత్తమలక్షణశూన్యుడనై, శీలవానివ = మంచిశీలముకలవాడు వలె ఉన్న, దుశ్శీలః = చెడ్డశీలము కలవాడనై, (నేను) శుభమ్ = శుభమును, హిత్వా = విడిచి, ధర్మవేషేణ = ధర్మ మనే వేషముతో, లోకసఙ్కరమ్ = లోకములో సాంకర్యమును కలిగించు, క్రియావిధివివర్జితమ్=సత్క్రియలు శాస్త్రములు లేని, ఇమమ్ = ఈ, అధర్మమ్ = అధర్మమును, అభిపత్స్యే యది = పొందినట్లైతే, దుర్వృత్తమ్ = చెడ్డ నడవడిక కలవాడను, లోకదూషణమ్ = లోకమునకు కీడు చేయువాడను అయిన, మామ్ = నన్ను, లోకే = లోకమునందు, కార్యాకార్య విచక్షణః=కార్యాకార్యములందు నేర్పు గల, చేతయానః = చైతన్యవంతు డైన, కః పురుషః=ఏ పురుషుడు, బహుమంస్యతి=గౌరవించగలడుఁ

తా. నేను ఆర్యుడు (పూజ్యుడు)వలె పైకి కనపడుచు, అనార్యుడనై, శుచిత్వము (నిజాయితీ) లేక అశుచి నై, ఉత్తమలక్షణము లున్నవాడు వలె కనబడుచు, ఉత్తమలక్షణములు లేనివాడ నై, చెడ్డశీలము కలవాడ నైనను, శీలవంతుడు వలె కనబడుచు, శుభ మైన మార్గమును విడిచి, సత్కర్మలు గాని, శాస్త్రము గాని లేనిదీ, లోకసంకర హేతువూ ఐన ఈ అధర్మమును, ధర్మ మనే వేషముతో ఆచరించినచో, ఈ విధముగా దుష్ట మైన ప్రవృత్తితో లోకమునకు కీడు కల్గించుచున్న నన్ను ఈ లోకములో కార్యాకార్యములు తెలిసిన చైతన్యవంతు డైన ఏ పురుషు డైన గౌరవించునాఁ 5-7

మూ. కస్య దాస్యామ్యహం వృత్తం కేన వా స్వర్గమాప్నుయామ్,
అనయా వర్తమానో హి వృత్త్యా హీనప్రతిజ్ఞయా. 8

ప్ర. అ. అహమ్ = నేను, హీనప్రతిజ్ఞయా = విడవబడిన ప్రతిజ్ఞ గల, అనయా=ఈ, వృత్త్యా=పద్ధతిచే, వర్తమానః=ప్రవర్తించుచు, కస్మై=ఎవనికి, వృత్తమ్=మంచి నడవడికను, దాస్యామి=ఇచ్చెదనుఁ (ఉపదేశించగలను). కేన వా=దేని చేత, స్వర్గమ్=స్వర్గమును, ఆప్నుయామ్=పొందుదును.

తా. నేను ప్రతిజ్ఞ విడచి ఈ విధముగా ప్రవర్తించినచో, ఎవరికి మంచి మార్గమును ఉపదేశించగలనుఁ స్వర్గమునకు ఎట్లు వెళ్ళగలనుఁ 8

మూ. కామవృత్తస్వయం లోకః కృత్స్నః సముపవర్తతే,
యద్వృత్తాః సన్తి రాజానస్తద్వృత్తాః సన్తి హి ప్రజాః. 9

ప్ర. అ. అయమ్=ఈ, కృత్స్నః=సమస్త మైన, లోకః=లోకము, కామవృత్తః=స్వేచ్ఛాధీన మైన ప్రవృత్తి కలదై. సముపవర్తతే=నడుచును. రాజానః=రాజులు, యద్వృత్తాః=ఎట్టి చరిత్ర కలవారు, సన్తి=అగుదురో, ప్రజాః=ప్రజలు, తద్వృత్తాః=అట్టి ఆచారము కలవారు, సన్తి హి=అగుదురు కదా:

తా. నేను అట్లు ప్రవర్తించినచో జను లందరు స్వేచ్ఛాచారు లైపోవుదురు. రాజులు ఏ విధముగా ప్రవర్తింతురో ప్రజలు కూడ ఆ విధముగానే ప్రవర్తించుచుందురుకదా! 9

మూ. సత్యమేవానృశంసం చ రాజవృత్తం సనాతనమ్,
తస్మాత్సత్యాత్మకం రాజ్యం సత్యే లోకః ప్రతిష్ఠితః. 10

ప్ర. అ. సనాతనమ్=సనాతన మైన, రాజవృత్తమ్=రాజధర్మము, సత్యమేవ=సత్యస్వరూప మైనదే. అనృశంసం చ=క్రౌర్యములేనిది. తస్మాత్=అకారణమువలన, రాజ్యమ్=రాజ్యము, సత్యాత్మకమ్=సత్యరూప మైనది. లోకః=లోకము, సత్యే=సత్యమునందు, ప్రతిష్ఠితః=నిలబడి యున్నది.

తా. అతిపురాతనము, శాశ్వతము అయిన ఈ రాజధర్మము, సత్య స్వరూప మైనది. దీనిలో క్రూరత్వమునకు తావు లేదు. అందుచే రాజ్యము సత్య ప్రధానము. సత్యము మీదనే లోకము నిలిచి యున్నది. 10

మూ. ఋషయశ్చైవ దేవాశ్చ సత్యమేవ హి మేనిరే,
సత్యవాదీ హి లోకేఽస్మిన్ పరమం గచ్ఛతి క్షయమ్.

ప్ర. అ. ఋషయశ్చైవ=ఋషులు, దేవాశ్చ=దేవతలు. సత్యమేవ=సత్యమునే, మేనిరే=(ఉత్తమమైన దానినిగా) తలచిరి. సత్యవాదీ=సత్యమును పలుకువాడు, అస్మిన్ లోకే=ఈ లోకమునందు, పరమమ్=ఉత్తమ మైన, క్షయమ్=స్థానమును, గచ్ఛతి=పొందును.

తా. ఋషులు, దేవతలు కూడ సత్యమే పరమధర్మ మని అంగీకరించిరి. సత్యమును పలుకువాడు ఈ లోకములో ఉత్తమ మైన స్థానమును పొందును. 11

మూ. ఉద్విజన్తే యథా సర్పాన్నరాదనృతవాదినః,
ధర్మః సత్యం పరో లోకే మూలం స్వర్గస్య చోచ్యతే. 12

ప్ర. అ. అనృతవాదినః=అసత్యమును పలుకు, నరాత్ = నరునినుండి, సర్పాత్ యథా=సర్పమునుండి వలె. ఉద్విజన్తే=భయపడుదురు. లోకే=లోకమునందు, సత్యమ్=సత్యము, పరః=గొప్ప దైన, ధర్మః=ధర్మము. స్వర్గస్య = స్వర్గమునకు, మూలం చ=మూలముగా కూడ, ఉచ్యతే=చెప్పబడుచున్నది.

తా. అసత్యము చెప్పువానిని చూచి, జనులు సర్పమును చూచి భయపడు నట్లు భయపడుదురు. ఇహ లోకములో, సత్యమే ఉత్తమధర్మము. ఇది స్వర్గమునకు కూడ మూలకారణమని చెప్పుదురు.

మూ. సత్యమేవేశ్వరో లోకే సత్యం పద్మాశ్రితా సదా,
సత్యమూలాని సర్వాణి సత్యాన్నాస్తి పరం పదమ్. 13

ప్ర. అ. లోకే=లోకమునందు, సత్యమేవ=సత్యమే, ఈశ్వరః=ఈశ్వరుడు. పద్మా=లక్ష్మి, సదా=ఎల్లపుడు, సత్యమ్ = సత్యమును, ఆశ్రితా = ఆశ్రయించి ఉన్నది. సర్వాణి = అన్నియు, సత్యమూలాని = సత్యమే మూలముగా కలవి. సత్యాత్=సత్యముకంటె, పరమ్=శ్రేష్ఠ మైన, పదమ్=స్థానము, నాస్తి =లేదు.

తా. ఈ లోకములో సత్యమే ఈశ్వరుడు. లక్ష్మి ఎల్లపుడు సత్యమును ఆశ్రయించి ఉండును. అన్నిటికిని సత్యమే మూలము. సత్యమును మించిన ఉత్తమధర్మ మేదియు లేదు. 13

మూ. దత్తమిష్టం హుతం చైవ తప్తాని చ తపాంసి చ,
వేదాః సత్యప్రతిష్ఠానాస్తస్మాత్సత్యపరో భవేత్. 14

ప్ర. అ. దత్తమ్ = దానము, ఇష్టం చ = యాగము, హుతం చైవ = హోమము, తప్తాని=చేయబడిన, తపాంసి చ = తపస్సులు, వేదాః=వేదములు, సత్యప్రతిష్ఠానాః=సత్యమే ఆధారముగా కలవి; తస్మాత్ = ఆ కారణమువలన, సత్యపరః = సత్యమునందు ఆసక్తి కలవాడు, భవేత్ = కావలెను.

తా. దానము, యాగము, హోమము, తపస్సు, వేదములు ఇవన్నియు సత్యముమీదనే ఆధారపడి యున్నవి. అందుచే మానవుడు సత్యమును అవలంబింపవలెను. 14

మూ. ఏకః పాలయతే లోకమేకః పాలయతే కులమ్.
మజ్జత్యేకో హి నిరయే ఏకః స్వర్గే మహీయతే. 15

ప్ర. అ. ఏకః = ఒకడు, లోకమ్ = లోకమును, పాలయితే = పాలించును. ఏకః = ఒకడు, కులమ్ = కులమును, పాలయతే = పాలించును. ఏకః = ఒకడు, నిరయే = నరకమునందు, మజ్జతి = మునిగిపోవును. ఏకః = ఒకడు, స్వర్గే = స్వర్గమునందు, మహీయతే = పూజింపబడును.

తా. లోకములో ఒకడు రాజ్యమును పాలించును. ఒకడు వంశమును వృద్ధిలోనికి తెచ్చును. ఒకడు నరకములో పడును. ఒకడు స్వర్గములో గౌరవమును పొందుచుండును. (ఇవి సత్యాసత్యముల వలన వచ్చు ఆ యా ఫలములు).

మూ. సోఽహం పితుర్నియోగం తు కిమర్థం నానుపాలయే,
సత్యప్రతిశ్రవః సత్యం సత్యేన సమయీకృతమ్. 16

ప్ర. అ. సత్యప్రతిశ్రవః = సత్యమైన ప్రతిజ్ఞ కలవాడ నైన, సః అహమ్ = అట్టి నేను, సత్యేన = సత్యముచేత, సమయీకృతమ్ = కట్టడి చేయబడిన, పితుః = తండ్రియొక్క, సత్యమ్ = సత్య మైన, నియోగమ్ = ఆజ్ఞను, కిమర్థమ్ = ఎందుకు, నానుపాలయే = పరిపాలించను.

తా. నేను సత్యప్రతిజ్ఞ కలవాడను. తండ్రి యెదుట సత్యము పై శపథము చేసి సత్యమైన ఆతని యాజ్ఞను పరిపాలించకుండ ఎట్లుందును? 16

మూ. నైవ లోభాన్న మోహాద్వా న హ్యజ్ఞానాత్తమోఽన్వితః,
నేతుం సత్యస్య భేత్స్యామి గురోః సత్యప్రతిశ్రవః. 17

ప్ర. అ. సత్యప్రతిశ్రవః = సత్య మైన ప్రతిజ్ఞ కలవాడ నైన, నేను, గురోః = తండ్రియొక్క, సత్యస్య = సత్యముయొక్క, సేతుమ్ = సేతువును, లోభాత్ = లోభమువలన, నైవ భేత్స్యామి = భేదించను. మోహాద్వా = మోహము

వలన కాని, న = భేదించను, తమోఽన్వితః = తమోగుణముతో కూడినవాడ నై, అజ్ఞానాత్ = అజ్ఞానమువలన కాని, న = భేదించను.

తా. సత్యప్రతిజ్ఞ కల నేను, నా తండ్రిగారి సత్యమును నేతువును లోభము వల్ల కాని, చిత్తభ్రమవలన కాని, తమోగుణముచే కలిగిన అజ్ఞానమువలన గాని భేదించను. 17

మూ. అసత్యసన్ధస్య సతశ్చలస్యాస్థిరచేతసః,
నైవ దేవా న పితరః ప్రతీచ్ఛన్తీతి నః శ్రుతమ్. 18

ప్ర. అ. అసత్యసన్ధస్య సతః = సత్యసంధుడు కానివాడై, చలస్య = చంచలుడు, అస్థిరచేతసః = స్థిరము కాని చిత్తము కలవాడు అయినవాని హవ్యకవ్యాదులను, దేవాః = దేవతలు, నైవ ప్రతీచ్ఛన్తి = స్వీకరించరు. పితరః = పితృదేవతలు, న = స్వీకరించరు, ఇతి = అని, నః = మాకు, శ్రుతమ్ = వినబడినది.

తా. అసత్యసంధు డై, చిత్తస్థైర్యము లేక, చపలుడుగా ఉన్నవాడు సమర్పించిన హవ్యకవ్యాదులను దేవతలు గాని పితృదేవతలు గాని స్వీకరించ రని మేము విన్నాము. 18

మూ. ప్రత్యగాత్మమిమం ధర్మం సత్యం పశ్యామ్యహం స్వయమ్,
భారః సత్పురుషాచీర్ణస్త దర్థమభిమన్యతే. 19

ప్ర. అ. అహమ్ = నేను, స్వయమ్ = స్వయముగా, ఇమమ్ = ఈ, సత్యం ధర్మమ్ = సత్యరూప మైన ధర్మమును, ప్రత్యగాత్మమ్ = జీవునిగా, పశ్యామి = చూచుచున్నాను. తదర్థమ్ = అందుకొరకే, సత్పురుషాచీర్ణః = సత్పురులచే ఆచరించబడిన, భారః = భారము, అభిమన్యతే = గౌరవింపబడుచున్నది.

తా. సత్య మనే ఈ ధర్మము, సాక్షాత్తు ప్రత్యగాత్మ యని నేను తలచుచున్నాను. అందుచేతనే సత్పురుష లాచరించిన ఈ కష్ట మైన కార్యమును నేను గౌరవించుచున్నాను. 19

మూ. క్షాత్రం ధర్మమహం త్యక్ష్యే హ్యధర్మం ధర్మసంహితమ్,
క్షుద్రైర్నృశంసైర్లుబ్ధైశ్చ సేవితం పాపకర్మభిః. 20

ప్ర. అ. క్షుద్రైః = నీచులు, నృశంసైః = క్రూరులు, లుబ్ధైః = లుబ్ధులు అయిన, పాపకర్మభిః = పాపకర్మలు కలవారిచే, సేవితమ్ = సేవింపబడిన, ధర్మసంహితమ్ = ధర్మముతో కూడిన, అధర్మమ్ = అధర్మ మైన, క్షాత్రం ధర్మమ్ = క్షత్రియధర్మమును, అహమ్ = నేను, త్యక్ష్యే = విడచెదను.

తా. నీచులు, క్రూరులు, దురాశాపరులు, పాపాత్ములు అయినవారు సేవించునదీ, కొంచెము ధర్మముతో కూడినను, అధర్మముతో నిండినదీ అయిన క్షత్రియధర్మమును నేను పరిత్యజించెదను. 20

మూ. కాయేన కురుతే పాపం మనసా సమ్ప్రధార్య చ,
అనృతం జిహ్వయా చాహ త్రివిధం కర్మ పాతకమ్.

ప్ర. అ. మనసా = మనస్సుచేత, సమ్ప్రధార్య = నిర్ధారణ చేసుకొని, కాయేన = శరీరముతో, పాపమ్ = పాపమును, కురుతే = చేయుచున్నాడు. జిహ్వయా = నాలుకతో, అనృతం చ = అసత్యమును, ఆహ = చెప్పుచున్నాడు. పాతకం కర్మ = పాపకర్మ, త్రివిధమ్ = మూడు విధము లైనది.

తా. మానవుడు ముందుగా మనస్సుతో నిర్ధారణ చేసుకొని, పిమ్మట దేహముతో పాపకర్మ చేయును. నాలుకతో అసత్యము పలుకును. ఈ విధముగా పాపము మానసికము, కాయికము, వాచికము అని మూడు విధములు. 21

మూ. భూమిః కీర్తిర్యశో లక్ష్మీః పురుషం ప్రార్థయన్తి హి,
స్వర్గస్థం చానుపశ్యన్తి సత్యమేవ భజేత తత్. 22

ప్ర. అ. భూమిః = భూమి, కీర్తిః = కీర్తి, యశః = యశస్సు, లక్ష్మీః = లక్ష్మి, పురుషమ్ = సత్యవంతు డైన పురుషుని, ప్రార్థయన్తి హి = కోరుచుండును గదా? స్వర్గస్థం చ = స్వర్గమునం దున్నవానిని, అనుపశ్యన్తి = అనుసరించి చూచుచుండును. తత్ = ఆకారణము వలన, సత్యమేవ = సత్యమునే, భజేత = సేవించవలెను.

తా. భూమి, సత్కార్యాదులచే కలిగిన కీర్తి, పౌరుషాదులచే కలిగిన యశస్సు, లక్ష్మి ఇవి సత్యవంతు డైన పురుషుని చేర వలె నని కోరుచుండును. అతడు స్వర్గస్థు డయినను ఆతనినే చూచుచుండును. అందువలన సత్యమునే అవలంబించవలయును. 22

మూ. శ్రేష్ఠం హ్యనార్యమేవ స్యాద్యద్భవానవధార్య మామ్,
ఆహ యుక్తికరైర్వాక్యైరిదం భద్రం కురుష్వ హ. 23

ప్ర. అ. భవాన్ = నీవు, శ్రేష్ఠమ్ = శ్రేష్ఠ మైన దానినిగా, అవధార్య = నిశ్చయించి, భద్రమ్ = మంగళకర మైన, ఇదమ్ = దీనిని, కురుష్వ = చేయుము అని, యుక్తికరైః = యుక్తియుక్త ము లైన, వాక్యైః = వాక్యములతో, మామ్ = నన్ను గూర్చి, యత్ = ఏది, ఆహ = చెప్పితివో ఆది, అనార్యమేవ = చెడ్డదే, స్యాత్ = అగును.

తా. నీవు శ్రేష్ఠము అని నిర్ణయించి, యుక్తియుక్తము లైన మాటలతో "మంగళకర మైన దీనిని చేయుము" అని నాతో చెప్పిన దంతయు చెడ్డదే. 23

మూ. కథం హ్యహం ప్రతిజ్ఞాయ వనవాసమిమం గురౌ,
భరతస్య కరిష్యామి వచో హిత్వా గురోర్వచః. 24

ప్ర. అ. అహమ్ = నేను, ఇమం వనవాసమ్ = ఈ వనవాసమును, గురౌ = గురువుయందు, ప్రతిజ్ఞాయ = ప్రతిజ్ఞ చేసి, గురోః = తండ్రియొక్క, వచః = వచనమును, హిత్వా = విడచి, భరతస్య = భరతునియొక్క, వచః = వచనమును, కథమ్ = ఎట్లు, కరిష్యామి = చేయుదును?

తా. నేను వనవాసము చేసెదను అని తండ్రిగారి ఎదుట ప్రతిజ్ఞ చేసి, ఇపుడు ఆయన మాట కాదని భరతుని మాట లెట్లు చేయుదును? 24

మూ. స్థిరా మయా ప్రతిజ్ఞాతా ప్రతిజ్ఞా గురుసన్నిధౌ,
ప్రహృష్యమాణా సా దేవీ కైకేయీ చాభవత్తదా. 25

ప్ర. అ. మయా = నాచేత, గురుసన్నిధౌ = తండ్రి సమీపమున, స్థిరా = స్థిర మైన, ప్రతిజ్ఞా = ప్రతిజ్ఞ, ప్రతిజ్ఞాతా = చేయబడినది. తదా = అపుడు, సా = ఆ,

దేవీ కైకేయీ చ=కైకేయీదేవి కూడ, ప్రహృష్యమాణా= సంతోషించుచున్నది, అభవత్=ఆయెను.

తా. నేను తండ్రి ఎదుట స్థిర మైన, ప్రతిజ్ఞ చేసితిని. అపుడు కైకేయీ దేవి కూడ చాలా సంతోషించినది. 25

మూ. వనవాసం వసన్నేవం శుచిర్నియతభోజనః,
మూలైః పుష్పైః ఫలైః పుణ్యైః పితౄన్ దేవాంశ్చ తర్పయన్.

సంతుష్టపఞ్చవర్గోఽహం లోకయాత్రాం ప్రవర్తయే,
అకుహః శ్రద్ధానస్సన్ కార్యాకార్యవిచక్షణః. 27

ప్ర. అ. అహమ్=నేను, శుచిః=పవిత్రుడనై, నియతభోజనః=నియమముతో కూడిన భోజనము కలవాడ నై, పుణ్యైః = పవిత్ర మైన, మూలైః = దుంపలచేత, పుష్పైః=పుష్పములచేత, ఫలైఃఫలములచేత, పితౄన్=పితృదేవతలను, దేవాంశ్చ=దేవతలను, తర్పయన్=తృప్తి పొందించుచు, సన్తుష్ట పఞ్చవర్గః=సంతుష్టి చెందిన ఐదు ఇంద్రియముల సముదాయములు కలవాడనై, అకుహఃకపటము లేనివాడనై, శ్రద్ధానస్సన్=శ్రద్ధావంతుడ నై, కార్యాకార్య విచక్షణఃకార్యాకార్యములందు నేర్పు (వివేకము) కలవాడనై, ఏవమ్=ఈ విధముగా, వనవాసమ్=వనవాసమును, వసన్=నివసించుచు, లోకయాత్రామ్=జీవితయాత్రను, ప్రవర్తయే=నడపెదను.

తా. నేను పరిశుద్ధుడనై, మితభోజనము చేయుచు, పవిత్రము లైన మూల ఫలములతో, పితృదేవతలను తృప్తి పొందించుచు, పంచేంద్రియములను సంతుష్టి కలవాటినిగా ఉంచుకొనుచు, కపటము విడనాడి శ్రద్ధావంతుడనై కార్యాకార్యము లను తెలుసుకొనుచు, ఈ విధముగా వనవాసము చేయుచు జీవితమును గడ పెదను. 26, 27

మూ. కర్మభూమిమిమాం ప్రాప్య కర్తవ్యం కర్మ యచ్ఛుభమ్,
అగ్నిర్వాయుశ్చ సోమశ్చ కర్మణాం ఫలభాగినః. 28

ప్ర. అ. ఇమామ్=ఈ, కర్మభూమిమ్=కర్మభూమిని, ప్రాప్య=పొంది, యత్=ఏది, శుభమ్= శుభ మైన, కర్మ=కర్మయో అది, కర్తవ్యమ్=చేయ

దగినది, అగ్నిః=అగ్నియు, వాయుశ్చ=వాయువు, సోమశ్చ = చంద్రుడు, కర్మణాం=కర్మలయొక్క, ఫలభాగినః=ఫలమును పొందినవారు.

తా. ఈ కర్మభూమిని పొందినవాడు, శుభమైన కర్మను తప్పక చేయవలెను. అగ్ని వాయుచంద్రులు, వారు చేసిన కర్మలకు ఫలముగా ఆయా పదములను పొందగలిగినారు. 29

మూ. శతం క్రతూనామాహృత్య దేవరాట్ త్రిదివం యాతి సహర్షిసంఘః.
తపాంస్యుగ్రాణి చాస్థాయ దివం యాతా మహర్షయః.

ప్ర. అ. దేవరాట్ = దేవేంద్రుడు, క్రతూనామ్ = యజ్ఞములయొక్క, శతమ్=శతమును, ఆహృత్య=చేసి, త్రిదివమ్ = స్వర్గమును గూర్చి, యాతి=వెళ్ళినాడు. మహర్షయః=మహర్షులు, ఉగ్రాణి=ఉగ్రమైన, తపాంసి=తపస్సులను, ఆస్థాయ=అవలంబించి. దివమ్=స్వర్గమునుగూర్చి, యాతాః=వెళ్ళినారు.

తా. దేవేంద్రుడు నూరు యజ్ఞములు చేయుటచేతనే స్వర్గాధిపత్యమును పొందినాడు. మహర్షులు తీవ్రమైన తపస్సులు చేసి స్వర్గమునకు వెళ్ళినారు.

మూ. అమృష్యమాణః పునరుగ్రతేజా
నిశమ్య తం నాస్తికవాక్యహేతుమ్,
అథాబ్రవీత్తం నృపతేస్తనూజో
విగర్హమాణో వచనాని తస్య. 30

ప్ర. అ. అథ=అటుపిమ్మట, ఉగ్రతేజాః = ఉగ్రమైన తేజస్సుగల, నృపతేః తనూజః=ఆ రాజకుమారుడు, తమ్ = ఆ, నాస్తికవాక్యహేతుమ్ = నాస్తికవాక్యములలో చెప్పిన హేతువును, నిశమ్య=విని, అమృష్యమాణః = సహించనివాడై, తస్య=అతనియొక్క, వచనాని=వచనములను, విగర్హమాణః = నిందించుచు, తమ్ = అతనిని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. ఉగ్రమైన తేజస్సు గల దశరథకుమారుడైన రాముడు, నాస్తికత్వముతో కూడిన ఆ జాబాలి చేసిన హేతువాదమును విని, దానిని సహించజాలక అతని మాటలు ఖండించుచు ఇట్లు పలికెను. 30

మూ. సత్యం చ ధర్మం చ పరాక్రమం చ
భూతానుకమ్పాం ప్రియవాదితాం చ,
ద్విజాతిదేవాతిథిపూజనం చ
పన్థానమాహుస్త్రిదివస్య సన్తః. 31

ప్ర. అ. సత్యం చ=సత్యమును, ధర్మం చ = ధర్మమును, పరాక్రమం చ = పరాక్రమమును, భూతానుకమ్పామ్ = భూతదయను, ప్రియవాదితాం చ = ప్రియవచనములు చెప్పుటను, ద్విజాతిదేవాతిథిపూజనం చ = బ్రాహ్మణులయొక్క, దేవతలయొక్క, అతిథులయొక్క, పూజించుటను, త్రిదివస్య = స్వర్గమునకు, పన్థానమ్ = మార్గమునుగా, సన్తః = సత్పురుషులు, ఆహుః = చెప్పుచున్నారు.

తా. సత్యము. ధర్మము, పరాక్రమము, భూతదయ, ప్రియవాక్కు, దేవబ్రాహ్మణాతిథుల పూజ, ఇవి స్వర్గమునకు మార్గము లని సత్పురుషులు చెప్పుచున్నారు. 31

మూ. తేనైవమాజ్ఞాయ యథావదర్థ
మేకోదయం సమ్ప్రతిపద్య విప్రాః,
ధర్మం చరన్తః సకలం యథావ
త్తాన్యాన్హి లోకాగమమప్రమత్తాః. 32

ప్ర. అ. తేన = ఆ కారణముచేత, విప్రాః = బ్రాహ్మణులు, అర్థమ్ = విషయమును, యథావత్ = యథార్థముగా, ఆజ్ఞాయ = తెలిసికొని, ఏకోదయమ్ = తప్పనిసరి యైన అభివృద్ధి గల ఆ మార్గమును, సమ్ప్రతిపద్య = పొంది, సకలమ్ = సమస్త మైన, ధర్మమ్ = ధర్మమును, యథావత్ = యథాశాస్త్రము గా, అప్రమత్తాః = ఏమరుపాటు లేనివారై, చరన్తః = ఆచరించుచు, లోకాగమమ్ = ఉత్తమలోకముల ప్రాప్తిని, కాఙ్క్షన్తి = కోరుచున్నారు.

తా. అందుచేతనే బ్రాహ్మణులు, విషయమును సరిగా తెలుసుకొని, తప్పక సత్ఫలము నిచ్చు మార్గమును అవలంబించి, ఏమరుపాటు లేకుండగ, సకలధర్మములను యథావిధిగా ఆచరించుచు, ఉత్తమలోకప్రాప్తిని కోరుచున్నారు. 32

మూ. నిన్దామ్యహం కర్మ పితుః కృతం త
ద్యస్త్వామగృహ్ణాద్విషమస్థబుద్ధిమ్,
బుద్ధ్యానయైవంవిధయా చరన్తం
సునాస్తికం ధర్మపథాదపేతమ్. 33

ప్ర. అ. యః = ఎవ్వాడు, విషమస్థబుద్ధిమ్ = తప్పు మార్గమునం దున్న బుద్ధికలవాడవు, ఏవంవిధయా = ఇట్టి, బుద్ధ్యా = బుద్ధితో, చరన్తమ్ = సంచరించుచున్నవాడవు, సునాస్తికమ్ = మిక్కిలి నాస్తికుడవు, ధర్మపథాత్ = ధర్మమార్గమునుండి, అపేతమ్ = తొలగినవాడవు ఆయిన, త్వామ్ = నిన్ను, అగృహ్ణాత్ = గ్రహించెనో, పితుః = ఆట్టి తండ్రియొక్క, తత్ = ఆ, కృతమ్ = చేయబడిన, కర్మ = పనిని, అహమ్ = నేను, నిన్దామి = నిందించుచున్నాను.

తా. చెడుమార్గమునందు ప్రవర్తించుచున్న బుద్ధికలవాడవూ, ఈ విధమైన ఆలోచనలతో సంచరించుచున్న నాస్తికుడవూ, ధర్మమార్గమునుండి చ్యుతుడవూ ఆయిన నిన్ను చేరదీసిన మాతండ్రిగారిని నేను నిందించుచున్నాను.

మూ. యథా హి చోరః స తథా హి బుద్ధ
స్తథాగతం నాస్తికమత్ర విద్ధి,
తస్మాద్ధి యః శఙ్క్యతమః ప్రజానామ్
న నాస్తికేనాభిముఖో బుధః స్యాత్. 34

ప్ర. అ. చోరః = చోరుడు, యథా హి = యెట్లో, సః = ఆ, బుద్ధః = బుద్ధుడు, తథా హి = అట్లే కదా. తథాగతమ్ = ఆ బుద్ధుని, అత్ర = ఇక్కడ, నాస్తికమ్ = నాస్తికునిగా, విద్ధి = తెలుసుకొనుము. తస్మాత్ = ఆ కారణము వలన, యః = ఏ బుద్ధుడు, ప్రజానామ్ = ప్రజలకు, శఙ్క్యతమః = మిక్కిలి శంకింపతగినవాడో, బుధః = పండితుడు, నాస్తికేన = నాస్తికునితో, అభిముఖః అభిముఖుడు, న స్యాత్ = కాకూడదు.

తా. బుద్ధుడు చోరునివంటి వాడు. ఆతడు నాస్తికు డని తెలుసుకొనుము. అందుచే ఆతడు ప్రజలకు శంకాపాత్రుడు. పండితుడు ఎన్నడును నాస్తికునితో సంబంధము ఉంచుకొనరాదు.

వి. అనుష్టుప్ ఛందస్సు మార్చి ఉపజాతివృత్తంలో ప్రాసిన (30వ శ్లోకం మొదలు) శ్లోకాలు ప్రక్షిప్తములై ఉండును. వీటిలో వాల్మీకి ముద్ర కన బడదు. త్రేతాయుగానికి చెందిన రాముడు బుద్ధునిగూర్చి మాటలాడుట అసంగతము కదా (34వ శ్లోకం). ఈ శ్లోకాన్ని బట్టి మిగిలిన శ్లోకాల యాథార్థ్యాన్ని కూడ శంకించవలసి ఉన్నది. 34

మూ. త్వత్తో జనాః పూర్వతరే వరాశ్చ
శుభాని కర్మాణి బహూని చక్రుః,
జిత్వా సదేమం చ పరం చ లోకం
తస్మాద్ద్విజాః స్వస్తి హుతం కృతం చ. 35

ప్ర. అ. త్వత్తః = నీకంటే, పూర్వతరే = పూర్వమునం దున్న వారలు, వరాశ్చ = శ్రేష్ఠులు అయిన, జనాః = జనులు, శుభాని = శుభ మైన, బహూని = అనేక మైన, కర్మాణి = కర్మలను, చక్రుః = చేసిరి. సదా = ఎల్లపుడు, ఇమం చ = ఈ లోకమును, పరం చ = పరలోకమును, జిత్వా = జయించి ఉన్నారు. తస్మాత్ = ఆకారణమువలన, ద్విజాః = బ్రాహ్మణులు, స్వస్తి = క్షేమకర మైన, కృతమ్ = కర్మను, హుతం చ = హోమమును చేసిరి.

తా. నీకంటే పూర్వులు శ్రేష్ఠులు అయిన జనులు అనేక మైన శుభ కర్మలు చేసిరి. ఇహలోకమును పరలోకమును, కూడ జయించిరి. ఆ కారణము వలన బ్రాహ్మణులు హోమమును కర్మలను మంగళార్థమై చేయుచుందురు. 35

మూ. ధర్మే రతాః సత్పురుషైః సమేతా
స్తేజస్వినో దానగుణప్రధానాః,
అహింసకా వీతమలాశ్చ లోకే
భవన్తి పూజ్యా మునయః ప్రధానాః. 36

ప్ర. అ. ధర్మే = ధర్మమునందు, రతాః = ఆసక్తులు, సత్పురుషైః = సత్పురుషులతో, సమేతాః = కూడినవారు, తేజస్వినః = తేజశ్శాలురు, దానగుణ ప్రధానాః = దానగుణము ప్రధానముగా కలవారు, అహింసకాః = హింస చేయని వారు, వీతమలాః = పోయిన పాపము కలవారు, ప్రధానాః = ప్రధానులు అయిన,

మునయః=మునులు, లోకే = లోకమునందు, పూజ్యాః = పూజ్యులు, భవన్తి = అగుచున్నారు.

తా. ధర్మమునం దాసక్తి కలవారు, సత్పురుషుల స్నేహము చేయువారు, తేజోవంతులు, దానగుణము ప్రధానముగా కలవారు, హింస చేయనివారు, తొలగిన పాపము గలవారు, ఉత్తములు అయిన మునులే లోకములో పూజింపదగిన వారు. 36

మూ. ఇతి బ్రువన్తం వచనం సరోషం
రామం మహాత్మానమదీనసత్త్వమ్,
ఉవాచ పథ్యం పునరాస్తికం చ
సత్యం వచః సానునయం చ విప్రః. 37

ప్ర. అ. ఇతి=ఈ విధముగా, సరోషమ్ = కోపముతో కూడిన, వచనమ్ =వచనమును, బ్రువన్తమ్ = పలుకుచున్నవాడు, మహాత్మానమ్=మహాత్ముడు, అదీనసత్త్వమ్ = దైన్యము లేని బుద్ధి కలవాడు అయిన, రామమ్ = రాముని గూర్చి, విప్రః = ఆ బ్రాహ్మణుడు, పథ్యమ్=హిత మైనది, ఆస్తికమ్=ఆస్తిక్యముతో కూడినది, సత్యమ్=సత్యము అయిన, వచఃవాక్కును, పునః = మరల, సానునయమ్=అనునయముతో కూడునట్లుగా, ఉవాచ=పలికెను.

తా. ఈ విధముగా కోపముతో పలుకుచున్న మహాత్ముడూ, దైన్యము లేని బుద్ధికలవాడూ అయిన రామునితో జాబాలి హితమూ, ఆస్తిక్యముతో కూడినదీ, సత్యమూ అయిన మాటను అనునయపూర్వకముగా ఇట్లు పలికెను. 37

మూ. న నాస్తికానాం వచనం బ్రవీమ్యహం
న నాస్తికోఽహం న చ నాస్తి కించన,
సమీక్ష్య కాలం పునరాస్తికోఽభవం
భవేయ కాలే పునరేవ నాస్తికః. 38

ప్ర. అ అహమ్=నేను, నాస్తికానామ్= నాస్తికులయొక్క, వచనమ్= వచనమును, న బ్రవీమి=చెప్పుటలేదు. అహమ్=నేను, నాస్తికః=నాస్తికుడను, న=కాను. కిం చన=ఏదియు. న చ నాస్తి=లేదనునది లేదు. కాలమ్=కాల

మును, సమీక్ష్య=చూచి, పునఃమరల, ఆస్తికఃఆస్తికుడను, అభవమ్=అయితిని. కాలే=కాలమునందు, పునరేవ=మరల, నాస్తికఃనాస్తికుడను, భవేయ=అగుదును.

తా. నేను నాస్తికుల మాటలు చెప్పుటలేదు. నేను నాస్తికుడను కాను. పరలోకాదికము ఏమీ లేదనునది లేదు. కాలమును బట్టి నేను మరల ఆస్తికుడను అగుదును. మరొక సమయమునందు నాస్తికుని వలె మాటలాడుదును. 38

మూ. స చాపి కాలోఽయ ముపాగతఃశనైఃయథా మయా నాస్తికవాగుదీరితా,నివర్తనార్థం తవ రామ కారణాత్ప్రసాదనార్థం చ మయైతదీరితమ్. 39

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే నవోత్తరశతతమఃసర్గఃసర్గఃసర్గ

అష్ట వంశోత్పత్తితతమః సర్గః

[వసిష్ఠుడు సృష్టిపరంపరను, ఇక్ష్వాకువంశపరంపరను తెలిపి జ్యేష్ఠుడే రాజగుట యుక్తమని నిర్ణయించి, రాముని రాజ్యము స్వీకరింపుమని పలుకుట.]

మూ. క్రుద్ధమాజ్ఞాయ రామం తు వసిష్ఠః ప్రత్యువాచ హ
జాబాలిరపి జానీతే లోకస్యాస్య గతాగతమ్. 1

ప్ర. అ. రామమ్ = రాముని, క్రుద్ధమ్ = కోపించినవానినిగా, ఆజ్ఞాయ = తెలుసుకొని, వసిష్ఠః = వసిష్ఠుడు, ప్రత్యువాచ హ = ఇట్లు పలికెను. జాబాలిరపి = జాబాలి కూడ, అస్య లోకస్య = ఈ లోకముయొక్క, గతాగతమ్ = వెళ్లుచుండుటను, వచ్చుచుండుటను గూర్చి, జానీతే = ఎరుగును.

తా. రామునకు కోపము వచ్చి నట్లు గుర్తించి, వసిష్ఠుడు ఇట్లు పలికెను. "జనులు ఆ యా లోకములకు పోవుచు, తిరిగి వచ్చుచు ఉందు రని జాబాలికి కూడ తెలియును". 1

మూ. నివర్తయితుకామస్తు త్వామేతద్వాక్యముక్తవాన్,
ఇమాం లోకసముత్పత్తిం లోకనాథ నిబోధ మే. 2

ప్ర. అ. త్వామ్ = నిన్ను, నివర్తయితుకామస్తు = మరలింపవలె ననుకోరిక కలవాడై మాత్రమే, ఏతత్ = ఈ, వాక్యమ్ = వాక్యమును, ఉక్తవాన్ = పలికినాడు. లోకనాథ = లోకములకు ప్రభువైనవాడా! ఇమామ్ = ఈ, లోకసముత్పత్తిమ్ = లోకముయొక్క పుట్టుకను గూర్చి, మే = నాకు (నావలన), నిబోధ = తెలుసుకొనుము.

తా. కేవలము నిన్ను అయోధ్యకు మరలింపవలె నని మాత్రమే ఇతడు ఇట్లు పలికినాడు. లోకములకు ప్రభువైన ఓ రామా! ఈ లోకము ఎట్లు పుట్టినదో చెప్పెదను వినుము. 2

మూ. సర్వం సలిలమేవాసీత్ పృథివీ యత్ర నిర్మితా,
తతః సమభవద్బ్రహ్మా స్వయంభూర్దైవతైస్సహ. 3

ప్ర. అ. సర్వమ్=ఇది అంతయు, సలిలమ్ ఏవ=ఉదకముగానే, ఆసీత్ =ఉండెను, యత్ర=దేనియందు, పృథివీ=భూమి, నిర్మితా=నిర్మించబడినదో. తతః=అటు పిమ్మట, స్వయంభూః = స్వయముగనే పుట్టిన, బ్రహ్మా = బ్రహ్మ దేవుడు, దైవతైస్సహ=దేవతలతో కూడ, సమభవత్=ఆవిర్భవించెను.

తా. సృష్టిప్రారంభమున, అంతయు జలమయ మై, ఉండెను. దానిపై భూమి పుట్టెను. అటుపిమ్మట దేవతలు, బ్రహ్మదేవుడు పుట్టిరి. 3

మూ. స వరాహ స్తతో భూత్వా ప్రోజ్జహార వసున్ధరామ్,
అసృజచ్చ జగత్సర్వం సహ పుత్రైః కృతాత్మభిః. 4

ప్ర. అ. తతః = అటు పిమ్మట, సః = ఆ బ్రహ్మదేవుడు, వరాహః = వరాహముగా, భూత్వా = అయి, వసున్ధరామ్ = భూమిని, ప్రోజ్జహార = ఎత్తెను. కృతాత్మభిః=శిక్షిత మైన బుద్ధి గల, పుత్రైః సహ=పుత్రులతో కూడ, సర్వమ్ = సమస్త మైన, జగత్ = జగత్తును, ఆసృజచ్చ=సృష్టించెను కూడ:

తా. ఆ బ్రహ్మదేవుడు వరాహరూపము ధరించి, భూమిని ఉద్ధరించెను. శిక్షిత మైన బుద్ధి గల, తన పుత్రులైన మరీచ్యాదులతో కలసి అతడు ఈ జగత్తు నంతను సృష్టించెను.

వి. బ్రహ్మయే వరాహావతారము ఎత్తి భూమిని ఉద్ధరించె నని కూడ కొన్ని పురాణములలో ఉన్నది. అందుచేత విష్ణువు అను పదమును ఆధ్యాహారము తెచ్చుకొని ఆతడు వరాహావతారమున భూమిని ఉద్ధరించె నని పూర్వవ్యాఖ్యా తలు చెప్పి నట్లు గ్రహించవలసిన పనిలేదు. 4

మూ. ఆకాశప్రభవో బ్రహ్మా శాశ్వతో నిత్య అవ్యయః,
తస్మాన్మరీచిః సంజజ్ఞే మరీచేః కశ్యపః సుతః. 5

ప్ర. అ. శాశ్వతః = శాశ్వతుడు, నిత్యః = నిత్యుడు, అవ్యయః = నాశ రహితుడు అయిన, బ్రహ్మా=బ్రహ్మ, ఆకాశప్రభవః=ఆకాశమే, (పరబ్రహ్మయే)

జన్మస్థానము కలవాడు, తస్మాత్ = ఆతనినుండి, మరీచిః = మరీచి, సంబభ్జే = పుట్టెను. కశ్యపః = కశ్యపుడు. మరీచేః = మరీచియొక్క, సుతః = కుమారుడు.

తా. శాశ్వతుడు, నిత్యుడు, వినాశము లేనివాడు అయిన బ్రహ్మదేవుడు పరబ్రహ్మనుండి పుట్టెను. బ్రహ్మదేవునకు మరీచి, అతనికి కశ్యపుడు, కుమారులుగా పుట్టిరి. 5

మూ. వివస్వాన్ కశ్యపాత్ జజ్ఞే మనుర్వైవస్వతః సుతః,
స తు ప్రజాపతిః పూర్వమిక్ష్వాకుస్తు మనోః సుతః. 6

ప్ర. అ. కశ్యపాత్ = కశ్యపునినుండి, వివస్వాన్ = సూర్యుడు, జజ్ఞే = పుట్టెను. మనుః = మనువు, వైవస్వతః = సూర్యునికి సంబంధించిన, సుతః = కుమారుడు. స తు = అతడు, పూర్వమ్ = పూర్వము, ప్రజాపతిః = ప్రజాపతి. ఇక్ష్వాకుః = ఇక్ష్వాకువు, మనోః = మనువుయొక్క, సుతః = కుమారుడు.

తా. కశ్యపునకు సూర్యుడు కుమారుడుగా పుట్టెను. పూర్వము ప్రజాపతిగా నున్న మనువు సూర్యుని కుమారుడు. మనువు కుమారుడు ఇక్ష్వాకువు. 6

మూ. యస్యేయం ప్రథమం దత్తా సమృద్ధా మనునా మహీ,
తమిక్ష్వాకుమయోధ్యాయాం రాజానం విద్ధి పూర్వకమ్. 7

ప్ర. అ. యస్య = ఎవనికి, ప్రథమమ్ = ముందుగా, సమృద్ధా = సమృద్ధమైన, మహీ = భూమి, మనునా = మనువుచేత, దత్తా = ఇవ్వబడినదో, తమ్ ఇక్ష్వాకుమ్ = ఆ ఇక్ష్వాకువును, అయోధ్యాయామ్ = అయోధ్యయందు, పూర్వకమ్ = మొదటివా డైన, రాజానమ్ = రాజునుగా, విద్ధి = తెలుసుకొనుము.

తా. మనువు మొదట సమృద్ధ మైన ఈ భూమిని ఎవనికి ఇచ్చెనో ఆ ఇక్ష్వాకువే మొదటి అయోధ్యారా జని తెలిసికొనుము. 7

మూ. ఇక్ష్వాకోస్తు సుతః శ్రీమాన్ కుక్షిరేవేతి విశ్రుతః,
కుక్షేరథాత్మజో వీరో వికుక్షిరుదపద్యత. 8

ప్ర. అ. ఇక్ష్వాకోః = ఇక్ష్వాకువుయొక్క, సుతః = కుమారుడు, శ్రీమాన్ = శ్రీమంతు డైన, కుక్షిరేవేతి = కుక్షి అని, విశ్రుతః = ప్రసిద్ధుడు. అథ = అటు

పిమ్మట, కుక్షేః = కుక్షియొక్క, ఆత్మజః = కుమారుడు, వీరః = వీరు డైన, వికుక్షిః = వికుక్షి, ఉదపద్యత = పుట్టెను.

తా. ఇక్ష్వాకువునకు శ్రేమంతు డైన కుక్షి కుమారుడుగా పుట్టెను. కుక్షి కుమారుడు వికుక్షి. 8

మూ. వికుక్షేస్తు మహాతేజా బాణః పుత్రః ప్రతాపవాన్,
బాణస్య తు మహాబాహురనరణ్యో మహాయశాః. 9

ప్ర. అ. వికుక్షేః = వికుక్షికి, మహాతేజాః = గొప్ప తేజస్సు కలవాడు, ప్రతాపవాన్ = ప్రతాపవంతుడు అయిన, బాణః = బాణుడు, పుత్రః = పుత్రుడు. బాణస్య = బాణునకు, మహాబాహుః = మహాబాహువులుకల, మహాయశాః = గొప్ప కీర్తి గల. అనరణ్యః = అనరణ్యుడు పుట్టెను.

తా. వికుక్షికి, గొప్పతేజస్సు గలవాడు, ప్రతాపవంతుడు అయిన బాణుడు పుత్రుడుగా పుట్టెను బాణునకు గొప్ప బాహువులు కలవాడూ, గొప్ప కీర్తి గల వాడు అయిన అనరణ్యుడు పుట్టెను. 9

మూ. నానావృష్టిర్బభూవాస్మిన్ న దుర్భిక్షం సతాం వరే,
అనరణ్యే మహారాజే తస్కరో నాపి కశ్చన. 10

ప్ర. అ. సతామ్ = సత్పురుషులలో, వరే = శ్రేష్ఠ డైన, అస్మిన్ = ఈ, అనరణ్యే = అనరణ్యుడు, మహారాజే = మహారాజై ఉండగా, అనావృష్టిః = అనావృష్టి, న బభూవ = కలుగలేదు. దుర్భిక్షమ్ = దుర్భిక్షము, న = కలుగలేదు. తస్కరః = దొంగవాడు, కశ్చన = ఎవడును, న = లేకుండెను.

తా. సత్పురుషులలో శ్రేష్ఠ డైన ఈ అనరణ్యమహారాజు రాజ్యము చేయు చున్నపుడు, అనావృష్టి కాని, దుర్భిక్షము కాని కలుగలేదు. ఒక్క దొంగ కూడ లేకుండెను. 10

మూ. అనరణ్యాన్ మహాబాహుః పృథూ రాజా బభూవ హ.
తస్మాత్పృథోర్మహారాజస్త్రిశఙ్కురుదపద్యత. 11
స సత్యవచనాద్వీరః సశరీరో దివం గతః,

ప్ర. అ. అనరణ్యాత్=అనరణ్యునినుండి, మహాబాహుః=గొప్ప బాహువులు గల, పృథుః=పృథువు అను, రాజా=రాజు, బభూవ హ=పుట్టెను. తస్మాత్ పృథోఃఆ పృథువునుండి, త్రిశఙ్కుఃత్రిశంకువు అను, మహారాజఃమహారాజు, ఉదపద్యత=పుట్టెను. సః వీరఃఆ వీరుడు, సత్యవచనాత్=సత్యవచనమువలన, సశరీరఃశరీరముతో కూడినవాడై, దివమ్=స్వర్గమును గూర్చి, గతఃవెళ్ళినాడు.

తా. అనరణ్యునకు మహాబాహు వైన, పృథువు అను రాజు, పృథువునకు త్రిశంకువు పుట్టిరి. వీరు డైన త్రిశంకువు సత్యవాక్యవరముచే శరీరముతో స్వర్గమునకు వెళ్ళినాడు. 11

మూ. త్రిశఙ్కోరభవత్సూనుర్దున్ధుమారో మహాయశాః, 12
దున్ధుమారాన్మహాతేజా యువనాశ్వో వ్యజాయత.

ప్ర. అ. త్రిశఙ్కోఃత్రిశంకువునకు, మహాయశాఃగొప్ప కీర్తి గల, దున్ధుమారఃదున్ధుమారుడు, సూనుఃకుమారుడుగా, అభవత్=పుట్టెను. దున్ధుమారుత్=దున్ధుమారునినుండి, మహాతేజాఃగొప్ప తేజస్సు గల, యువనాశ్వఃయువనాశ్వుడు, వ్యజాయత=పుట్టెను.

తా. త్రిశంకువునకు గొప్ప కీర్తి గల దున్ధుమారుడు, దున్ధుమారునకు గొప్ప తేజస్సు గల యువనాశ్వుడు పుట్టిరి. 12

మూ. యువనాశ్వసుతఃశ్రీమాన్ మాన్ధాతా సమపద్యత. 13
మాన్ధాతుస్తు మహాతేజాఃసుసన్ధిరుదపద్యత,
సుసన్ధేరపి పుత్రౌ ద్వౌ ధ్రువసన్ధిఃప్రసేనజిత్. 14
యశస్వీ ధ్రువసన్ధేస్తు భరతో రిపుసూదనఃః.

ప్ర. అ. శ్రీమాన్=శ్రీమంతు డైన, మాన్ధాతా=మాంధాత, యువనాశ్వసుతఃయువనాశ్వుని కుమారుడై, సమపద్యత=పుట్టెను. మంధాతుఃమాంధాతనుండి, మహాతేజాఃగొప్ప తేజస్సు గల, సుసంధిఃసుసంధి, ఉదపద్యత=పుట్టెను. సుసంధేరపి=సుసంధికి కూడ, ధ్రువసంధిఃధ్రువసంధి, ప్రసేనజిత్=ప్రసేజిత్తు అను, ద్వౌ=ఇద్దరు, పుత్రౌ=కుమారులు. యశస్వీ=యశస్సుగలి,

రిపుసూదనః=శత్రుసంహారకుడు ఆయిన, భరతః=భరతుడు, ధ్రువసంధేః = ధ్రువసంధినుండి పుట్టెను.

తా. శ్రీమంతు డైన మాంధాత యువనాశ్వని కుమారుడు. మాంధాతకు మహాతేజశ్శాలి యైన సుసంధి పుట్టెను. సుసంధికి ధ్రువసంధి, ప్రసేనజిత్తు, అను ఇద్దరు కుమారులు పుట్టిరి. కీర్తి కలవాడు, శత్రుసంహారకుడు అయిన భరతుడు ధ్రువసంధి కుమారుడు. 13, 14

మూ. భరతాత్తు మహాబాహోరసితో నామ జాయత. 15
యస్యైతే ప్రతిరాజాన ఉదపద్యన్త శత్రవః,
హైహయాస్తాలజఙ్ఘాశ్చ శూరాశ్చ శశిబిన్దవః. 16

ప్ర. అ. మహాబాహోః = మహాబాహువు అయిన, భరతాత్ = భరతుని నుండి, అసితో నామ=అసితు డను కుమారుడు, జాయత=పుట్టెను, యస్య = ఏ అసితునకు, హైహయాః = హైహయులు, తాలజఙ్ఘాశ్చ = తాలజంఘులు, శూరాః=శూరు లైన, శశిబిన్దవశ్చ=శశిబిందువులు అను, ప్రతిరాజానః = ఎదురించు రాజులు, శత్రవః=శత్రువులుగా, ఉదపద్యన్త=అయిరో.

తా. భరతునకు అసితుడు పుట్టెను. ఆతనికి హైహయులు, తాలజంఘులు, శూరు లైన శశిబిందువులు అను రాజవంశీయులు శత్రువు లైరి. 16

మూ. తాంస్తు సర్వాన్ ప్రతివ్యూహ్య యుద్ధే రాజా ప్రవాసితః,
స చ శైలవరే రమ్యే బభూవాభిరతో మునిః. 17

ప్ర. అ. రాజా=అసితుడు, యుద్ధే=యుద్ధమునందు, తాన్ సర్వాన్ =వారి నందరిని, ప్రతివ్యూహ్య=ఎదిరించి, ప్రవాసితః=తరమగొట్టబడినాడు. సః = అతడు, రమ్యే=సుందర మైన, శైలవరే=శ్రేష్ఠ మైన పర్వతము పై, అభిరతః =ఆసక్తి గల, మునిః=మునిగా, బభూవ=ఆయెను.

తా. అసితుడు ఆ శత్రురాజు లందరిని ఎదిరించగా వారు ఆతనిని తరిమి వేసిరి. ఆతడు ఆపుడు అంద మైన పర్వతమును ఆశ్రయించి, అక్కడ మునివృత్తిని అవలంబించెను. 17

మూ. ద్వే చాస్య భార్యే గర్భిణ్యౌ బభూవతురితి శ్రుతిః,
ఏకా గర్భవినాశాయ సపత్న్యై గరళం దదౌ. 18

ప్ర. అ. అస్య=ఇతనియొక్క, ద్వే భార్యే=ఇద్దరు భార్యలు, గర్భిణ్యౌ =గర్భవతులు, బభూవతుః=అయిరి. ఇతి = అని, శ్రుతిః = వినికిడి. ఏకా = ఒకతె, గర్భవినాశాయ=గర్భవినాశముకొరకు, సపత్న్యై=సవతికి, గరళమ్= విషమును, దదౌ=ఇచ్చెను.

తా. అసితుని ఇద్దరు భార్యలు గర్భవతులై ఉండిరి. వారిలో ఒక భార్య సవతి గర్భము నశించుటకై ఆమెకు విషము పెట్టెను. 18

మూ. భార్గవశ్చ్యవనో నామ హిమవన్తముపాశ్రితః,
తమృషిం సముపాగమ్య కాశ్యన్తీ త్వభ్యవాదయత్. 19
స తామభ్యవదద్విప్రో వరేప్సుం పుత్రజన్మని.

ప్ర. అ. భార్గవః = భృగువంశమునకు చెందిన, చ్యవనో నామ = చ్యవనుడు అను ఋషి, హిమవన్తమ్=హిమవత్పర్వతమును, ఉపాశ్రితః=ఆశ్రయించినాడు. కాశ్యన్తీ=కాశ్యంది, తం ఋషిమ్ = ఆ ఋషిని, సముపాగమ్య=సమీపించి, అభ్యవాదయత్=నమస్కరించెను. సః విప్రః = ఆ బ్రాహ్మణుడు, పుత్రజన్మని =పుత్రజన్మ విషయమై, వరేప్సుమ్ = వరమును పొంద గోరుచున్న, తామ్= ఆమెను గూర్చి, అభ్యవదత్=పలికెను.

తా. భృగువంశమునకు చెందిన చ్యవనమహర్షి హిమవత్పర్వతమున నివసించుచుండెను. అసితుని భార్య యైన కాశింది ఆతని దగ్గరకు వెళ్ళి నమస్కరించెను. పుత్రుడు జన్మించ వలె ననువరమును కోరుచున్న ఆమెను చూచి ఆ బ్రాహ్మణుడు ఇట్లు పలికెను. 19

మూ. పుత్రస్తే భవితా దేవి మహాత్మా లోకవిశ్రుతః, 20
ధార్మికశ్చ సుశీలశ్చ వంశకర్తారిసూదనః.

ప్ర. అ. దేవి = ఓ దేవీ, తే = నీకు, మహాత్మా = మహాత్ముడు, లోకవిశ్రుతః=లోకములో ప్రసిద్ధుడు, ధార్మికశ్చ = ధార్మికుడు, సుశీలశ్చ = మంచి

శీలము కలవాడు, వంశకర్తా = వంశమును నిలుపువాడు, అరిసూదనః = శత్రువులను నశింపచేయువాడు, అయిన, పుత్రః = పుత్రుడు, భవితా = పుట్టగలడు.

తా. ఓ దేవీ! నీకు మహాత్ముడూ, లోకప్రసిద్ధుడూ, ధార్మికుడూ, ఉత్తమశీలుడూ, వంశోద్ధారకుడూ, శత్రుసంహారకుడూ అయిన, పుత్రుడు పుట్టును. 20

మూ. కృత్వా ప్రదక్షిణం హృష్టా మునిం తమనుమాన్య చ. 21
పద్మపత్రసమానాక్షం పద్మగర్భసమప్రభమ్,
తతస్సా గృహమాగమ్య దేవీ పుత్రం వ్యజాయత. 22

ప్ర. అ. సా దేవీ = ఆ కాళిన్దీదేవి, హృష్టా = సంతోషించినదై, తం మునిమ్=ఆ మునిని, ప్రదక్షిణం కృత్వా = ప్రదక్షిణముచేసి, అనుమాన్య చ = అనుమతింపచేసి, తతః = పిమ్మట, గృహమ్ = గృహమును గూర్చి, ఆగమ్య = వచ్చి, పద్మపత్రసమానాక్షమ్=పద్మపత్రములతో సమాన మైన నేత్రములు కలవాడు, పద్మగర్భసమప్రభమ్ = బ్రహ్మదేవునివంటి కాంతికలవాడు అయిన, పుత్రమ్ = కుమారుని వ్యజాయత = కనెను.

తా. ఆ కాళిందీ దేవి చాలాసంతోషించి, ఆ చ్యవనమహర్షికి ప్రదక్షిణముచేసి, ఆతని అనుమతి పొంది, ఇంటికి వచ్చి పద్మపత్రముల వంటి నేత్రములు కలవాడు, బ్రహ్మసమాన మైన కాంతి కలవాడూ అయిన కుమారుని కనెను. 22

మూ. సపత్న్యా తు గర స్తస్యై దత్తో గర్భజిహాంసయా,
గరేణ సహ తేనైవ జాతః స సగరోఽభవత్. 23

ప్ర. అ. సపత్న్యా = సవతిచేత, గర్భజిహాంసయా = గర్భమును చంపవలె ననుకోరికచేత, తస్యై = ఆమెకు, గరః=విషము, దత్తః = ఇవ్వబడినది. తేన=ఆ, గరేణ సహైవ=విషముతోనే, జాతః=పుట్టిన, సః = అతడు, సగరః =సగరుడుగా, అభవత్=ఆయెను.

తా. ఆమె గర్భమును చంపవలె నని ఆమె సవతి విషము పెట్టెను. ఆ పిల్లవాడు విషముతోనే పుట్టుటచేత సగరు డయ్యెను. 23

మూ. స రాజా సగరో నామ యస్సముద్రమఖానయత్,
ఇష్ట్వా పర్వణి వేగేన త్రాసయన్తమిమాః ప్రజాః. 24

ప్ర. అ. సః=ఆతడు, సగరో నామ రాజా=సగరు డను పేరు గలరాజు, యః=ఎవడు, ఇష్ట్వా=యాగముచేసి, పర్వణి=పర్వమునందు, వేగేన=వేగము చేత, ఇమాః ప్రజాః = ఈ ప్రజలను, త్రాసయన్తమ్ = భయపెట్టుచున్న, సముద్రమ్ = సముద్రమును, అఖానయత్ = త్రవ్వించెనో.

తా. ఆ సగరచక్రవర్తి యజ్ఞము చేసి, యజ్ఞాశ్వమును అన్వేషించు సమయమునందు పర్వములలో పొంగి ప్రజలను భయపెట్టుచున్న సముద్రమును త్రవ్వించెను. 24

మూ. అసమఞ్జస్తు పుత్రోఽభూత్సగరస్యేతి నః శ్రుతమ్,
జీవన్నేవ స పిత్రా తు నిరస్తః పాపకర్మకృత్. 25

ప్ర. అ. అసమఞ్జః = అసమంజుడు, సగరస్య=సగరునియొక్క, పుత్రః = కుమారుడుగా, అభూత్=ఆయెను, ఇతి = అని, నః = మాకు, శ్రుతమ్ = వినికిడి. పాపకర్మకృత్=పాపకర్మలు చేయు, సః=అతడు, జీవన్నేవ=జీవించి యుండగానే, పిత్రా=తండ్రిచేత, నిరస్తః = విడువబడినాడు.

తా. సగరునకు అసమంజు డను పుత్రుడు కలిగెను. ఆతడు పాపకర్మలు చేయుటచే తండ్రి ఆతనిని జీవించియుండగానే పరిత్యజించెను. 25

మూ. అంశుమానితి పుత్రోఽభూదసమఞ్జస్య వీర్యవాన్,
దిలీపోఽంశుమతః పుత్రో దిలీపస్య భగీరథః. 26

ప్ర. అ. అసమఞ్జస్య = అసమంజునకు, వీర్యవాన్ = వీర్యవంతు డైన, అంశుమానితి = అంశుమంతుడు అను, పుత్రః = పుత్రుడు, అభూత్ = కలిగెను. దిలీపః = దిలీపుడు, అంశుమతః = అంశమంతునియొక్క, పుత్రః = పుత్రుడు. భగీరథః=భగీరథుడు, దిలీపస్య=దిలీపుని కుమారుడు.

తా. అసమంజునకు పరాక్రమశాలి యైన అంశుమంతుడు, అంశుమంతునకు దిలీపుడు, దిలీపునకు భగీరథుడు పుట్టిరి. 26

మూ. భగీరథాత్కకుత్స్థస్తు కాకుత్స్థా యేన విశ్రుతాః,
ककुత्स्थస్య చ పుత్రోఽభూద్రఘుర్యేన చ రాఘవాః. 27

ప్ర. అ. భగీరథాత్=భగీరథునినుండి, ककుత्स्नः = ककుత్స్నుడు పుట్టెను, యేన = ఎవనిచేత, काकुत्स्नाः = కాకుత్స్ను లని, విశ్రుతాः = ప్రసిద్ధి పొందినారో. ककुत्स्नस्य च = ककుత్స్ననకు, రఘుः = రఘువు, పుత్రः=పుత్రుడుగా, అభూత్ = పుట్టెను, యేన = ఎవనిచేత, రాఘవాः = రాఘవులు అని ప్రసిద్ధు లైనారో.

తా. భగీరథునకు ककుత్స్ను డను పుత్రుడు పుట్టెను. ఆతనిని బట్టియే మీకు కాకుత్స్ను లని పేరు వచ్చినది. ककుత్స్ననకు రఘు వను పుత్రుడు పుట్టెను. ఆతనిని బట్టియే మీకు రాఘవు లని పేరు వచ్చినది. 27

మూ. రఘోస్తు పుత్రస్తేజస్వీ ప్రవృద్ధः పురుషాదకः,
కల్మాషపాదः సౌదాస ఇత్యేవం ప్రథితో భువి. 28

ప్ర. అ. రఘోः=రఘువుయొక్క. తేజస్వీ=తేజశ్శాలి యైన, పుత్రः=పుత్రుడు, ప్రవృద్ధः = పెరిగినవాడై, పురుషాదకः = పురుషాదకుడు, కల్మాష పాదः=కల్మాషపాదుడు, సౌదాసः = సౌదాసుడు, ఇత్యేవమ్ = ఇట్లు, భువి = భూలోకమునందు, ప్రథితः=ప్రసిద్ధు డయ్యెను.

తా. రఘువు పుత్రుడు తేజశ్శాలి యై, పెరిగి లోకములో పురుషాదకుడు, కల్మాషపాదుడు, సౌదాసుడు అను పేర్లతో ప్రసిద్ధుడయ్యెను. 28

మూ. కల్మాషపాదపుత్రోఽభూచ్ఛఙ్ఖణ స్త్వితి విశ్రుతः,
యస్తు తద్వీర్య మాసాద్య సహసైన్యో వ్యనీనశత్. 29

ప్ర. అ. శఙ్ఖణः=శంఖణుడు, ఇతి=అని, విశ్రుతः=ప్రసిద్ధ మైనవాడు, కల్మాషపాదపుత్రः = కల్మాషపాదుని కుమారుడుగా, అభూత్=ఆయెను. యः =ఎవడు, తద్వీర్యమ్ = ఆ కల్మాషపాదుని పరాక్రమమును, ఆసాద్య=పొంది, సహసైన్యः = సైన్యసమేతుడై, వ్యనీనశత్=నశించెనో.

తా. కల్మాషపాదుని పుత్రుడు శంఖణుడు. ఆతడు తండ్రితోనే యుద్ధము చేసి ససైన్యముగా నశించెను. 29

మూ. శఙ్ఖణస్య చ పుత్రోఽభూచ్ఛూరः శ్రీమాన్ సుదర్శనः,
సుదర్శనస్యాగ్నివర్ణः అగ్నివర్ణస్య శీఘ్రగः. 30

శీఘ్రగస్య మరుః పుత్రో మరోః పుత్రః ప్రశుశ్రువః,
ప్రశుశ్రువస్య పుత్రోఽభూదమ్బరీషో మహాద్యుతిః. 31

అమ్బరీషస్య పుత్రోఽభూన్నహుషః సత్యవిక్రమః,
నహుషస్య చ నాభాగః పుత్రః పరమధార్మికః. 32

అజశ్చ సువ్రతశ్చైవ నాభాగస్య సుతావుభౌ,
అజస్యైవ చ ధర్మాత్మా రాజా దశరథస్సుతః. 33

ప్ర. అ. శఙ్ఖణస్య=శంఖణునకు, శ్రీమాన్ = శ్రీమంతుడైన, సుదర్శనః =సుదర్శను డను, పుత్రః=పుత్రుడు, సుదర్శనస్య = సుదర్శునకు, అగ్నివర్ణః = అగ్నివర్ణుడు, అగ్నివర్ణస్య = అగ్నివర్ణునకు, శీఘ్రగః=శీఘ్రగుడు, పుట్టెను. శీఘ్రగస్య = శీఘ్రగునియొక్క, పుత్రః = పుత్రుడు, మరుః = మరువు. మరోః= మరువుయొక్క. పుత్రః = పుత్రుడు, ప్రశుశ్రువః=ప్రశుశ్రువుడు. ప్రశుశ్రువస్య = ప్రశుశ్రువునకు, మహాద్యుతిః = గొప్ప కాంతి గల, అమ్బరీషః = అంబరీషు డను, పుత్రః = పుత్రుడు, అభూత్ = పుట్టెను. అమ్బరీషస్య = అంబరీషునకు, సత్యవిక్రమః = సత్య మైన పరాక్రమము గల. నహుషః = నహుషుడు, పుత్రః = పుత్రుడుగా, అభూత్ = పుట్టెను. నహుషస్య = నహుషునకు. పరమధార్మికః = మిక్కిలి ధార్మికు డైన, నాభాగః = నాభాగుడు. పుత్రః = పుత్రుడు. నాభాగస్య=నాభాగునకు, అజశ్చ=అజుడు, సువ్రతశ్చైవ = సువ్రతుడు అను, ఉభౌ = ఇద్దరు, సుతౌ = కుమారులు. ధర్మాత్మా = ధర్మాత్ము డైన, రాజా దశరథః = దశరథమహారాజు, అజస్యైవ = అజునియొక్కయే, సుతః = కుమారుడు.

తా. శంఖణుని కుమారుడు, శ్రీమంతుడు శూరుడు అయిన సుదర్శనుడు. ఆతని కుమారుడు అగ్నివర్ణుడు. ఆతని కుమారుడు శీఘ్రగుడు. ఆతని కుమారుడు మరువు. ఆతని కుమారుడు ప్రశుశ్రువుడు, ఆతని కుమారుడు మహాకాంతిశాలి యైన అంబరీషుడు. ఆతని కుమారుడు సత్యవిక్రము డైన నహుషుడు. ఆతని కుమారుడు పరమధార్మికుడైన నాభాగుడు. నాభాగునకు అజుడు, సువ్రతుడు అను ఇద్దరు కుమారులు. ధర్మాత్ము డైన దశరథమహారాజు అజుని కుమారుడే.

మూ. తస్య జ్యేష్ఠోఽసి దాయాదో రామ ఇత్యభివిశ్రుతః,
తద్గృహాణ స్వకం రాజ్యమవేక్షస్వ జనం నృప. 34

ప్ర. అ. రామ ఇతి = రాముడు అని, అభివిశ్రుతః = ప్రసిద్ధుడ వైన నీవు, తస్య = ఆ దశరథమహారాజు యొక్క. దాయాదః = దాయమును అనుభవించ వలసిన, జ్యేష్ఠః = జ్యేష్ఠపుత్రు డవు, అసి = అయి ఉన్నావు. నృపః = ఓ రాజా తత్ = ఆ కారణమువలన, స్వకమ్ = నీకు సంబంధించిన, రాజ్యమ్ = రాజ్యమును, గృహాణ = గ్రహించుము. జనమ్ = జనమును, అవేక్షస్వ = చూచుకొనుము.

తా. రాము డను ప్రసిద్ధనామధేయము గల నీవు ఆ దశరథుని జ్యేష్ఠ కుమారుడవు. ఆతని రాజ్యముపై అధికారము కలవాడవు. అందుచేత ఓ రాజా ! నీ రాజ్యమును నీవు గ్రహించి ప్రజలను పాలింపుము. 34

మూ. ఇక్ష్వాకూణాం హి సర్వేషాం రాజా భవతి పూర్వజః,
పూర్వజే నావరః పుత్రో జ్యేష్ఠో రాజ్యేఽభిషిచ్యతే. 35

ప్ర. అ. సర్వేషామ్ = సమస్త మైన, ఇక్ష్వాకూణామ్ = ఇక్ష్వాకువంశము నందు పుట్టినవారిలో, పూర్వజః = జ్యేష్ఠుడే, రాజా = రాజుగా, భవతి = అగుచున్నాడు. పూర్వజే = పెద్దవాడు ఉండగా, అవరః = చిన్నవాడు, న = రాజు కాడు. జ్యేష్ఠః పుత్రః = జ్యేష్ఠపుత్రుడే. రాజ్యే = రాజ్యమునందు, అభిషిచ్యతే = అభిషేకింపబడును.

తా. ఇక్ష్వాకువంశీయులలో జ్యేష్ఠపుత్రుడే రాజగును. జ్యేష్ఠు డుండగా, చిన్న వాడు రాజు కాడు. జ్యేష్ఠుడే రాజ్యాభిషిక్తు డగును. 35

మూ. స రాఘవాణాం కులధర్మమాత్మనః
సనాతనం నాద్య విహన్తుమర్హసి,
ప్రభూతరత్నామనుశాధి మేదినీం
ప్రభూతరాష్ట్రాం పితృవన్మహాయశః. 36

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
దశోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. మహాయశః = గొప్ప కీర్తికలవాడా ! సః = అట్టి నీవు, ఆత్మనః = నీయొక్క, రాఘవాణామ్ = రఘువంశమునందు పుట్టినవారియొక్క, సనాతనమ్

=అతిప్రాచీన మైన, కులధర్మమ్ = కులధర్మమును, అద్య=ఇపుడు, విహన్తుమ్ = చెరచుటకు, నార్హసి = తగవు. ప్రభూతరత్నామ్ = అధిక మైన రత్నములు కలది, ప్రభూతరాష్ట్రామ్ = విశాల మైన రాష్ట్రము కలదీ యైన, మేదినీమ్ = భూమిని, పిత్రవత్ = తండ్రివలె, అనుశాధి = పాలింపుము.

తా. గొప్ప కీర్తి గల ఓ రామా! నీవు ఇపుడు అతిప్రాచీన మైన రఘు వంశీయుల ఆ కులధర్మమును చెరచవద్దు. అధిక మైన రత్నములు, విశాలము లైన రాష్ట్రములు గల ఈ భూమిని, నీ తండ్రివలెనే పరిపాలించుము. 36

'బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో నూటపదవ సర్గ సమాప్తము.

అథ ఏకాదశోత్తరశతతమః సర్గః

[వసిష్ఠుడు నచ్చబలికినను రాముడు తండ్రియాజ్ఞ మీర చలంచక పోవుట చూచి భరతుడు ప్రాయోపవేశమునకు సిద్ధపడుట. రాము డతనికి నచ్చజెప్పి అయోధ్యకు మరలిపొమ్మని ఆజ్ఞాపించుట.]

మూ. వసిష్ఠస్తు తదా రామముక్త్వా రాజపురోహితః,
అబ్రవీద్ధర్మసంయుక్తం పునరేవాపరం వచః. 1

ప్ర. అ. రాజపురోహితః = రాజపురోహితు డైన, వసిష్ఠస్తు = వసిష్ఠుడు, తదా = అపుడు, రామమ్ = రాముని గూర్చి, ఉక్త్వా = పలికి, పునరేవ = మరల, ధర్మసంయుక్తమ్ = ధర్మముతో కూడిన, అపరం వచః = మరి యొక వచన మును, అబ్రవీత్ = పలికెను.

తా. రాజపురోహితు డైన వసిష్ఠుడు, రామునితో ఇట్లు పలికి, మరల ధర్మ సంయుక్త మైన మాట లిట్లు చెప్పెను. 1

మూ. పురుషస్య హి జాతస్య భవన్తి గురవస్త్రయః,
ఆచార్యశ్చైవ కాకుత్స్థ పితా మాతా చ రాఘవ. 2

ప్ర. అ. కాకుత్స్థ = కకుత్స్థవంశమునందు పుట్టినవాడా ! రాఘవ = ఓ రామా! జాతస్య = పుట్టిన, పురుషస్య = పురుషునకు, ఆచార్యశ్చైవ = ఆచార్యుడు, పితా = తండ్రి, మాతా చ = తల్లి అను, త్రయః = ముగ్గురు, గురవః = గురు వులు, భవన్తి = అగుచున్నారు.

తా. ఓ రామా ! జన్మించిన ప్రతి పురుషునకును, ఆచార్యుడు, తండ్రి, తల్లి, అను ముగ్గురు గురువులు ఉందురు. 2

మూ. పితా హ్యేనం జనయతి పురుషం పురుషర్షభ,
ప్రజ్ఞాం దదాతి చాచార్యస్తస్మాత్స గురురుచ్యతే. 3

ప్ర. అ. పురుషర్షభ = ఓ పురుషశ్రేష్ఠుడా, ఏనం పురుషమ్ = ఈ పురుషుని, పితా = తండ్రి, జనయతి హి = పుట్టించునుకదా? ఆచార్యః = ఆచార్యుడు, ప్రజ్ఞామ్ = బుద్ధిని, వదాతి = ఇచ్చును. తస్మాత్ = ఆ కారణమువలన, సః = ఆచార్యుడు, గురుః = గురువుగా, ఉచ్యతే = చెప్పబడుచున్నాడు.

తా. ఓ పురుషశ్రేష్ఠుడా! తండ్రి పురుషుని పుట్టించును. ఆచార్యుడు ఆతనికి జ్ఞానమును ఇచ్చును. అందుచే ఆతడు గురు వగుచున్నాడు. 3

మూ. సోఽహం తే పితురాచార్యస్తవ చైవ పరంతప,
మమ త్వం వచనం కుర్వన్ నాతివర్తేః సతాం గతిమ్ 4

ప్ర అ. సః అహమ్ = అట్టి నేను, తే పితుః = నీతండ్రికి, తవ చైవ = నీకును, ఆచార్యః = ఆచార్యుడను. పరంతప = శత్రువులను పీడించువాడా, త్వమ్ = నీవు, మమ = నాయొక్క, వచనమ్ = వచనమును, కుర్వన్ = చేయుచు, సతామ్ = సత్పురుషులయొక్క, గతిమ్ = మార్గమును, నాతివర్తేః = అతిక్రమించవు.

తా. ఓ శత్రుసంహారకుడవైన రామా! నేను నీ తండ్రికి నీకు కూడ ఆచార్యుడను. నీవు నేను చెప్పి నట్లు చేసినచో, సత్పురుషుల మార్గమును అతిక్రమించినవాడవు కావు. 4

మూ. ఇమా హి తే పరిషదః శ్రేణయశ్చ ద్విజాస్తథా,
ఏషు తాత చరన్ ధర్మం నాతివర్తేః సతాం గతిమ్. 5

ప్ర అ. తాత! = ఓ తండ్రీ, ఇమాః = ఈ, పరిషదః = పరిషత్తులు, శ్రేణయశ్చ = వర్తకులు మొదలగువారి శ్రేణులు, తథా = మరియు, ద్విజాః = ద్విజులు, తే హి = నీవారు కదా? ఏషు = వీరివిషయములో, ధర్మమ్ = ధర్మమును, చరన్ = ఆచరించుచున్నవాడవై, సతామ్ = సత్పురుషులయొక్క, గతిమ్ = మార్గమును, నాతివర్తేః = అతిక్రమింపవు.

తా. ఈ పండితపరిషత్తులు, శ్రేణులు, ద్విజులు, వీరందరు నీవారు. వీరివిషయమున నీవు పాలనారూపమైన ధర్మము ఆచరించినచో సత్పురుషుల మార్గమును అతిక్రమించినవాడవు కావు. 5

మూ. వృద్ధాయా ధర్మశీలాయా మాతుర్నార్హస్యవర్తితుమ్,
అస్యాస్తు వచనం కుర్వన్నాతివర్తేస్సతాం గతిమ్. 6

ప్ర. అ. వృద్ధాయాః = వృద్ధురాలు, ధర్మశీలాయాః = ధర్మస్వభావము కలదీ యైన, మాతుః = తల్లికి, అవర్తితుమ్ = శుశ్రూష చేయకుండుటకు, నార్హసి = తగవు. అస్యాః = ఈమె యొక్క, వచనమ్ = వచనమును, కుర్వన్ = చేయుచున్నవాడవై, సతామ్ = సత్పురుషులయొక్క, గతిమ్ = మార్గమును, నాతివర్తేః = అతిక్రమించినవాడవు కావు.

తా. నీవు వృద్ధురాలు, ధర్మము చేయు స్వభావము కలదీ అయిన తల్లికి శుశ్రూష చేయకుండగా ఉండరాదు. ఈమె చెప్పినట్లు ఆచరించినచో నీవు సత్పురుషుల మార్గమును అతిక్రమించి నట్లు కాదు. 6

మూ. భరతస్య వచః కుర్వన్ యాచమానస్య రాఘవ,
ఆత్మానం నాతివర్తేస్త్వం సత్యధర్మపరాక్రమ. 7

ప్ర. అ. సత్యధర్మపరాక్రమ = సత్యమైన ధర్మము, పరాక్రమము కలవాడా, రాఘవ = ఓ రాముడా! త్వమ్ = నీవు, యాచమానస్య = ప్రార్థించుచున్న, భరతస్య = భరతునియొక్క, వచః = వచనమును, కుర్వన్ = చేయుచు, ఆత్మానమ్ = నిన్ను (నీ ధర్మమును), నాతివర్తేః = అతిక్రమించవు.

తా. సత్యమైన ధర్మపరాక్రమములు గల ఓ రామా! ఈ విధముగా ప్రార్థించుచున్న భరతుని మాటలు అంగీకరించినచో నీవు స్వధర్మమును అతిక్రమించి నట్లు కాదు. 7

మూ. ఏవం మధురముక్తస్సన్ గురుణా రాఘవస్స్వయమ్,
ప్రత్యువాచ సమాసీనం వసిష్ఠం పురుషర్షభః. 8

ప్ర. అ. పురుషర్షభః = పురుషశ్రేష్ఠుడైన, రాఘవః = రాముడు, గురుణా = గురువుచేత, స్వయమ్ = స్వయముగా, ఏవమ్ = ఇట్లు, మధురమ్ = మధురముగా, ఉక్తస్సన్ = పలుకబడినవాడై, సమాసీనమ్ = కూర్చొని ఉన్న, వసిష్ఠమ్ = వసిష్ఠుని గూర్చి, ప్రత్యువాచ = తిరిగి పలికెను.

తా. పురుషశ్రేష్ఠుడైన రాముడు, గురువైన వసిష్ఠుడు స్వయముగా

చెప్పిన మధుర మైన మాటలు విని, తన ప్రక్కన కూర్చుండ పెట్టుకొని ఇట్లనెను.

మూ. యన్మాతాపితరౌ వృత్తం తనయే కురుతః సదా,
న సుప్రతికరం తత్తు మాత్రా పిత్రా చ యత్కృతమ్ ।
యథాశక్తి ప్రదానేన స్నాపనోచ్ఛాదనేన చ.
నిత్యం చ ప్రియవాదేన తథా సంవర్ధనేన చ. ॥

ప్ర. ఆ. మాతాపితరౌ = తల్లిదండ్రులు, తనయే = కుమారుని విషయమున, సదా = ఎల్లపుడు, యత్ = ఏ, వృత్తమ్ = ప్రవృత్తిని. కురుతః = చేయుదురో, యథాశక్తిప్రదానేన = యథాశక్తిగా ఇచ్చుటచేతను, స్నాపనోచ్ఛాదనేన చ = నిద్రింపచేయుటచేతను, నలుగుపెట్టి స్నానము చేయించుటచేతను, నిత్యం చ = ఎల్లపుడు, ప్రియవాదేన = ప్రియ మైన మాటలచేతను, తథా = మఱియు, సంవర్ధనేన చ = పెంచుటచేతను, మాత్రా = తల్లిచేత, పిత్రా చ = తండ్రిచేత, యత్ = ఏది, కృతమ్ = చేయబడినదో, తత్తు = అట్టిది, న సుప్రతికరమ్ = సులభముగా బదులుచేయ శక్యము గాదు.

తా. తల్లిదండ్రులు పుత్రుని విషయమున ఎల్లపుడు ఏ విధముగా ప్రవర్తించుచుందురో దానికిని, యథాశక్తిగా ఆ యా వస్తువులను ఇచ్చి, నిద్రపుచ్చుట స్నానాదులు చేయించుచు, నిత్యము మంచిమాటలు చెప్పుచు, పెంచు తల్లి, తండ్రి ఏ ఉపకారము చేయుదురో దానికిని ప్రత్యుపకారము చేయుట శక్యమైన పనికాదు.

మూ. న హి రాజా జనయితా పితా దశరథో మమ,
ఆజ్ఞాతం యన్మయా తస్య న తన్మిథ్యా భవిష్యతి. ॥

ప్ర. ఆ. మమ = నాయొక్క, పితా = తండ్రి యైన, సః = ఆ, రాజా పితా రథః = దశరథమహారాజు, జనయితా హి = నాకు జన్మ నిచ్చినవాడు కదా; మయా = నాచేత, తస్య = ఆతనికి, యత్ = ఏది, ఆజ్ఞాతం = ప్రతిజ్ఞ చేయబడినదో, తత్ = అది, మిథ్యా = అసత్యము, న భవిష్యతి = కాదు.

తా. మా తండ్రి యైన దశరథమహారాజు నాకు జన్మ ఇచ్చినవాడు. ఆయన ఎదుట నేను చేసిన ప్రతిజ్ఞ వ్యర్థము కారాదు.

మూ. ఏవముక్తస్తు రామేణ భరతః ప్రత్యనన్తరమ్,
ఉవాచ పరమోదారః సూతం పరమదుర్మనాః. 12

ప్ర. అ. పరమోదారః = మిక్కిలి ఉదారు డైన, భరతః = భరతుడు, రామేణ = రామునిచేత, ఏవమ్ = ఇట్లు, ఉక్తః = పలుకబడినవాడై, పరమదుర్మనాః = మిక్కిలి దుఃఖించుచున్నవాడై, ప్రత్యనన్తరం = సమీపమునందే ఉన్న, సూతమ్ = సుమంత్రుని గూర్చి, ఉవాచ = పలికెను.

తా. గొప్ప ఔదార్యవంతు డైన భరతుడు రాముని మాటలు విని, చాలా దుఃఖించుచు, దగ్గరనే ఉన్న సుమంత్రునితో ఇట్లనెను. 12

మూ. ఇహ మే స్థణ్డిలే శీఘ్రం కుశానాస్తర సారథే,
ఆర్యమ్ప్రత్యుపవేక్ష్యామి యావన్మే న ప్రసీదతి. 13

ప్ర. అ. సారథే = ఓ సారథీ! మే = నాకు, ఇహ = ఇక్కడ, స్థణ్డిలే = నేలపై, శీఘ్రమ్ = శీఘ్రముగా, కుశాన్ = కుశలను, ఆస్తర = పరచుము. యావత్ = ఎంతవరకు, మే = నాకు, న ప్రసీదతి = ప్రసన్నుడు కాడో అంతవరకు, ఆర్యమ్ = పూజ్యు డైన అన్నగారిని, ప్రత్యుపవేక్ష్యామి = అడ్డగించుచు కూర్చుండెదను.

తా. ఓ సుమంత్రా! ఇక్కడ నేలపై వెంటనే కుశలను పరచుము. నా విషయమున ప్రసన్ను డగునంతవరకు అన్నగారిని అడ్డగించి. ఇక్కడ పరుండెదను. 13

మూ. అనాహారో నిరాలోకో ధనహీనో యథా ద్విజః,
శేష్యే పురస్తాచ్ఛాలాయా యావన్న ప్రతియాస్యతి. 14

ప్ర. అ. ధనహీనః = ధనహీను డైన, ద్విజః యథా = బ్రాహ్మణుడు వలె, అనాహారః = ఆహారము లేనివాడనై, నిరాలోకః = వెలుతురు లేనివాడనై, శాలాయాః = పర్ణశాలయొక్క, పురస్తాత్ = ఎదుట, యావత్ = ఎంతవరకు, న ప్రతియాస్యతి = తిరిగి వెళ్ళదో అంతవరకు, శేష్యే = శయనించెదను.

తా. ధనహీను డైన బ్రాహ్మణుడు వలె ఆహారము తీసుకొనక, వెలుతురు చూడక, ఈ పర్ణశాలముందు రాముడు తిరిగి వచ్చు నంతవరకు శయనించెదను.

మూ. స తు రామమవేక్షన్తం సుమన్త్రం ప్రేక్ష్య దుర్మనాః,
కుశోత్తరముపస్థాప్య భూమావేవాస్తరత్స్వయమ్. 15

ప్ర. అ. దుర్మనాః = దుఃఖితు డైన, స తు = ఆ భరతుడు, రామమ్ = రాముని, అవేక్షన్తమ్ = చూచుచున్న, సుమన్త్రమ్ = సుమంత్రుణ్ణి, ప్రేక్ష్య = చూచి, స్వయమేవ = స్వయముగానే, కుశోత్తరమ్ = కుశాస్తరణమును, ఉపస్థాప్య = తీసికొని వచ్చి, భూమౌ = నేలపై, ఆస్తరత్ = పరిచెను.

తా. దుఃఖితు డైన ఆ భరతుడు, రాముని ఆజ్ఞకై ఆతనిని చూచుచున్న సుమంత్రునిచూచి స్వయముగానే కుశాస్తరణము తీసుకొనివచ్చి నేలపై పరచెను.

మూ. తమువాచ మహాతేజా రామో రాజర్షిసత్తమః,
కిం మాం భరత కుర్వాణం తాత ప్రత్యుపవేక్ష్యసి. 16

ప్ర. అ. మహాతేజాః = గొప్ప తేజస్సు గల, రాజర్షిసత్తమః = రాజర్షులలో శ్రేష్ఠు డైన, రామః = రాముడు, తమ్ = అతనిని గూర్చి, ఉవాచ = పలికెను. తాతః = తండ్రీ భరత = భరతుడా, కిం కుర్వాణమ్ = ఏమి చేయుచున్న, మామ్ = నన్ను ఉద్దేశించి, ప్రత్యుపవేక్ష్యసి = అడ్డగించుచు శయనించెదవు?

తా. మహాతేజశ్శాలీ, రాజర్షులలో శ్రేష్ఠుడూ అయిన రాముడు అతనితో ఇట్లనెను. నాయనా! భరతా! నేను ఏమి చెడ్డ పని చేసితి నని నీవు ఇట్లు అడ్డముగా శయనించెదవు. 16

మూ. బ్రాహ్మణో హ్యేకపార్శ్వేన నరాన్ రోద్ధుమిహార్హతి,
న తు మూర్ధాభిషిక్తానాం విధిః ప్రత్యుపవేశనే. 17

ప్ర. అ. బ్రాహ్మణః = బ్రాహ్మణుడు, ఏకపార్శ్వేన = ఒక పార్శ్వమున శయనించుటచేత, నరాన్ = నరులను, ఇహ = ఈ లోకమున, రోద్ధుమ్ = అడ్డుకొనుటకు, అర్హతి హి = తగి ఉన్నాడు కదా! మూర్ధాభిషిక్తానాం తు = క్షత్రియుల కైతే, ప్రత్యుపవేశనే = అడ్డగించి పరుండుటయందు, విధిః = విధి, న = లేదు.

తా. తనవద్ద అప్పు తీసుకొని ఎగగొట్టచూచుచున్న వారిని అడ్డగించు

టకై బ్రాహ్మణుడు ఒకప్రక్క శయనించవచ్చును గాని, ఈ విధముగా ప్రత్యువ వేశనము చేయుట క్షత్రియులకు విధింపబడలేదు. 17

మూ. ఉత్తిష్ఠ నరశార్దూల హిత్వైతద్దారుణం వ్రతమ్,
పురవర్యామితః క్షిప్రమయోధ్యాం యాహి రాఘవ. 18

ప్ర. అ. నరశార్దూలః = నరులలో శ్రేష్ఠుడా! రాఘవ = భరతుడా! ఏతత్ = ఈ, దారుణమ్ = దారుణ మైన, వ్రతమ్ = వ్రతమును, హిత్వా = విడచి, ఉత్తిష్ఠ = లెమ్ము. ఇతః = ఇక్కడినుండి, క్షిప్రమ్ = శీఘ్రముగా, పురవర్యామ్ = పట్టణము లలో శ్రేష్ఠ మైన, అయోధ్యామ్ = అయోధ్యను గూర్చి, యాహి = వెళ్ళుము.

తా. పురుషశ్రేష్ఠుడ వైన ఓ భరతా! దారుణ మైన ఈ వ్రతమును విడిచి వెంటనే పురములలో శ్రేష్ఠ మైన అయోధ్యకు వెళ్ళుము. 18

మూ. ఆసీనస్త్వేవ భరతః పౌరజానపదం జనమ్,
ఉవాచ సర్వతః ప్రేక్ష్య కిమార్యం నానుశాసథ. 19

ప్ర. అ. భరతః = భరతుడు, ఆసీనస్త్వేవ = కూర్చున్నవా డగుచునే, పౌరజానపదమ్ = పౌరులు, జానపదులు అయిన, జనమ్ = జనమును, సర్వతః = నలు వైపుల, ప్రేక్ష్య = చూచి, ఆర్యమ్ = పూజ్యు డైన అన్నగారిని, కిమ్ = ఎందుచేత, నానుశాసథ = శాసింపరు అని, ఉవాచ = పలికెను.

తా. భరతు డా విధముగా కూర్చుండియే, ఆక్కడఉన్న పౌరులను, జాన పదులను అందరిని చూచి, మీరు అన్నగారికి ఏమియు చెప్పుటలేదేమి? అని ప్రశ్నించెను. 19

మూ. తే తమూచుర్మహాత్మానం పౌరజానపదా జనాః,
కాకుత్స్థమభిజానీయో సమ్యగ్వదతి రాఘవః. 20

ప్ర. అ. పౌరజానపదాః = పురములందు, గ్రామములందు నివసించు, తే జనాః = ఆ జనులు, మహాత్మానమ్ = మహాత్ము డైన, తమ్ = ఆ భరతుని గూర్చి, ఊచుః = పలికిరి. కాకుత్స్థమ్ = రాముని గూర్చి, అభిజానీయః = బాగుగ ఎరుగుదము. రాఘవః = రాముడు, సమ్యక్ = యుక్తముకా, వదతి = చెప్పు చున్నాడు.

తా. ఆ పౌర జానపదలు మహాత్ము డైన భరతునితో ఇట్లనిరి. రాముని గూర్చి మాకు బాగుగా తెలియును. రాముడు చెప్పునది యుక్తముగా ఉన్నది.

మూ. ఏషోఽపి హి మహాభాగః పితుర్వచసి తిష్ఠతి,
అత ఏవ న శక్తాః స్మో వ్యావర్తయితుమఞ్జసా. 21

ప్ర. అ. ఏషః = ఈ, మహాభాగః = మహాభాగ్యవంతు డైన రాముడు, పితుః = తండ్రియొక్క, వచసి = వాక్యమునందు, తిష్ఠతి హి = నిలిచి ఉన్నాడు కదా? అత ఏవ = ఆ కారణమువలననే, అఞ్జసా = శీఘ్రముగా, వ్యావర్తయితుమ్ = వెనుకకు మరలించుటకు, శక్తాః = సమర్థులము, న స్మః = కాజాల కున్నాము.

తా. మహాభాగ్యశాలి యైన ఈ రాముడు తండ్రిమాటపై నిలబడియున్నాడు. అందుచేతనే మేము ఈతనిని మరలింపజాలకున్నాము. 21

మూ. తేషామాజ్ఞాయ వచనం రామో వచనమబ్రవీత్,
ఏవం నిబోధ వచనం సుహృదాం ధర్మచక్షుషామ్. 22

ప్ర. అ. రామః = రాముడు, తేషామ్ = వారియొక్క, వచనమ్ = మాటను, ఆజ్ఞాయ = తెలుసుకొని, వచనమ్ = మాటను, అబ్రవీత్ = పలికెను. ధర్మచక్షుషామ్ = ధర్మమునందు దృష్టి గల, సుహృదామ్ = స్నేహితులయొక్క, ఏవమ్ = ఇట్లు, వచనమ్ = మాటను, నిబోధ = తెలుసుకొనుము.

తా. వారి మాటలు విని రాము డిట్లు పలికెను. ధర్మ దృష్టి గల మన మిత్రులు చెప్పుచున్న మాట వినుము. 22

మూ. ఏతచ్ఛ్రుత్వోభయం ప్రాప్య సమ్యక్ సమ్ప్రేక్ష్య రాఘవ,
ఉత్తిష్ఠ త్వం మహాబాహో మాం చ స్పృశ తథోదకమ్.

ప్ర. అ మహాబాహో = గొప్ప బాహువులు గల, రాఘవ = భరతుడా! ఏతత్ = ఈ, ఉభయం చైవ = రెండింటిని, ప్రుత్వా = విని, సమ్యక్ = బాగుగా, సమ్ప్రేక్ష్య = ఆలోచించి, త్వమ్ = నీవు, ఉత్తిష్ఠ = లెమ్ము. మాం చ = నన్ను, తథా = మరియు, ఉదకమ్ = ఉదకమును, స్పృశ = స్పృశించుము.

తా. మహాబాహు వైన ఓ భరతా! నా మాటలు, వీరి మాటలు చక్కగా ఆలోచించి లెమ్ము. నన్నూ, ఉదకమునూ స్పృశించుము. 23

మూ. అథోత్థాయ జలం స్పృష్ట్వా భరతో వాక్యమబ్రవీత్,
శ్రుణ్వన్తు మే పరిషదః మన్త్రిణః శ్రేణయస్తథా. 24

ప్ర. అ. అథ=పిమ్మట, భరతః=భరతుడు, ఉత్థాయ = లేచి, జలమ్ = ఉదకమును, స్పృష్ట్వా = స్పృశించి, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను. పరిషదః=విద్వత్పరిషత్తులు, మన్త్రిణః=మంత్రులు, తథా=మరియు, శ్రేణయః = వర్తకులు మొదలగువారి శ్రేణులు, మే = నామాటను, శ్రుణ్వన్తు = వినెదరు గాక:

కా. పిమ్మట భరతుడు లేచి, ఆచమనము చేసి ఇట్లు పలికెను. విద్వత్పరిషత్తులు, మంత్రులు, శ్రేణులు, నే జెప్పు మాటలు విందురు గాక: 24

మూ. న యాచే పితరం రాజ్యం నానుశాసామి మాతరమ్,
ఆర్యం పరమధర్మజ్ఞం నానుజానామి రాఘవమ్. 25

ప్ర. అ. పితరమ్ = తండ్రిని, రాజ్యమ్ = రాజ్యమును, న యాచే = అడుగలేదు. మాతరమ్ = తల్లిని, నానుశాసామి = ప్రేరేపించలేదు. పరమధర్మజ్ఞమ్ = గొప్ప ధర్మవేత్త యైన, ఆర్యమ్=పూజ్యు డైన, రాఘవమ్ = రాముని, నానుజానామి = అనుమతించలేదు.

తా. నే నెన్నడు నాకు రాజ్యము ఇమ్మని తండ్రిని అడగలేదు. రాజ్యము వచ్చు నట్లు చేయు మని నా తల్లిని ప్రేరేపించలేదు. పరమధర్మవేత్తా, పూజ్యుడూ అయిన రాముడు అరణ్యమునకు వెళ్ళవలె నని నేను ఎన్నడును సమర్థించ లేదు. 25

మూ. యది త్వవశ్యం వస్తవ్యం కర్తవ్యం చ పితుర్వచః,
అహమేవ నివత్స్యామి చతుర్దశ సమా వనే. 26

ప్ర. అ. అవశ్యమ్=తప్పకుండగా, వస్తవ్యం యది=అడవిలో ఉండ వలసి నట్లైతే, పితుః=తండ్రియొక్క, వచః=వాక్యము, కర్తవ్యం చ=చేయదగి నట్లైతే, అహమేవ=నేనే, చతుర్దశ సమాః=పదునాలుగు సంవత్సరములు, వనే =వనమునందు, నివత్స్యామి=నివసించెదను.

తా. తండ్రి మాట ప్రకారము తప్పక అరణ్యములో నివసించవలసి ఉన్నచో, నేనే పదునాలుగు సంవత్సరములు అరణ్యములో నివసించెదను. 16

మూ. ధర్మాత్మా తస్య తథ్యేన భ్రాతుర్వాక్యేన విస్మితః,
ఉవాచ రామః సమ్ప్రేక్ష్య పౌరజానపదం జనమ్. 17

ప్ర. అ. ధర్మాత్మా = ధర్మాత్ముడైన, రామః = రాముడు, తస్య = ఆ, భ్రాతుః = సోదరునియొక్క, తథ్యేన = సత్యమైన, వాక్యేన = వాక్యము చేత, విస్మితః = ఆశ్చర్యపడినవాడై, పౌరజానపదమ్ = పురములకు గ్రామము సంబంధించిన, జనమ్ = జనమును, సమ్ప్రేక్ష్య = చూచి, ఉవాచ = పలికెను.

తా. ధర్మాత్ముడైన రాముడు తన తమ్ముడు దృఢనిశ్చయముతో పలికిన ఆ మాటలు విని ఆశ్చర్యపడుచు పౌరులను జానపదులను చూచి ఇట్లనెను.

మూ. విక్రీతమాహితం క్రీతం యత్పిత్రా జీవతా మమ,
న తల్లోపయితుం శక్యం మయా వా భరతేన వా. 18

ప్ర. అ. మమ = నాయొక్క, జీవతా = జీవించియున్న, పిత్రా = తండ్రిచేత, యత్ = ఏది, విక్రీతమ్ = అమ్మబడినదో, ఆహితమ్ = కుదువపెట్టబడినదో, క్రీతమ్ = కొనబడినదో, తత్ = దానిని, లోపయితుం = లోపింపచేయుటకు, మయా వా = నాచేత గాని, భరతేన వా = భరతునిచేత గాని, న శక్యమ్ = శక్యము కాదు.

తా. మా తండ్రిగారు జీవించి యుండగా చేసిన అమ్మకము, కుదువ బెట్టుట, కొనుట మొదలైన వ్యాపారమును నేను గాని, భరతుడు గాని మార్చుటకు వీలు లేదు. 18

మూ. ఉపధిర్న మయా కార్యో వనవాసే జుగుప్సితః,
యుక్తముక్తం చ కైకేయ్యా పిత్రా మే సుకృతం కృతమ్.

ప్ర. అ. మయా = నాచేత, వనవాసే = అరణ్యవాసవిషయమున, జుగుప్సితః = నిందితమైన, ఉపధిః = ప్రతినిధిని ఉంచుట, న కార్యః = చేయదగినది కాదు. కైకేయ్యా = కైకేయిచేత, యుక్తమ్ = యుక్తమైన వాక్యమే,

ఉక్తమ్ = పలుకబడినది. మే పిత్రా = నా తండ్రిచేత, సుకృతమ్=మంచి పని, కృతమ్ = చేయబడినది.

తా. వనవాసము విషయమున నాకు బదులు మరొకరిని ప్రతినిధిగా పంపుట అనుసది చాలా జుగుప్సిత మైనపని. కైకేయి రాజ్యమును ఇమ్మని కోరుట యుక్తమే. తండ్రి చేసిన పని కూడ యుక్తమే. 29

మూ. జానామి భరతం క్షాన్తం గురుసత్కారకారిణమ్,
సర్వమేవాత్ర కల్యాణం సత్యసంధే మహాత్మని. 30

ప్ర. అ. భరతమ్ = భరతుని, క్షాన్తమ్ = ఓర్పు కలవానిని గాను, గురు సత్కారకారిణమ్ = పెద్దల పూజ చేయువానిని గాను, జానామి = ఎరుగుదును. సత్యసంధే = సత్యప్రతిజ్ఞ గల, మహాత్మని = మహాత్ము డైన, అత్ర = ఈ భరతుని విషయమున, సర్వమేవ = అంతయు, కల్యాణమ్ = మంగళముగా కాగలదు.

తా. భరతుడు ఓర్పు గలవాడు, పెద్దలను పూజించువాడు అని నాకు తెలియును. సత్యసంధుడు మహాత్ముడు అయిన ఈ భరతునకు సమస్తము మంగళకరము అగును. 30

మూ. అనేన ధర్మశీలేన వనాత్ప్రత్యాగతః పునః,
భ్రాత్రా సహ భవిష్యామి పృథివ్యాః పతిరుత్తమః. 31

ప్ర. అ. వనాత్ = వనమునుండి, పునః = మరల, ప్రత్యాగతః = తిరిగి వచ్చిన వాడనై, ధర్మశీలేన = ధర్మస్వభావము గల, అనేన భ్రాత్రా సహ = ఈ సోదరునితో గూడ, పృథివ్యాః = భూమికి, ఉత్తమః = శ్రేష్ఠు డైన, పతిః = ప్రభువుగా, భవిష్యామి=కాగలను.

తా. నేను వనమునుండి తిరిగి వచ్చి, ధర్మశీలు డైన ఈ సోదరునితో కలిసి భూమిని పాలించెదను. 31

మూ. వృతో హి రాజా కైకేయ్యా మయా తద్వచనం కృతమ్,
అనృతాన్మోచయానేన పితరం తం మహీపతిమ్. 32

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ఏకాదశోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. రాజా = దశరథమహారాజు, కైకేయ్యా = కైకేయిచేత, వృతో హి = కోరబడినాడు కదా; మయా = నాచేత, తద్వచనం = ఆ రాజు వచనము, కృతమ్ = చేయబడినది. అనేన = ఈ కారణముచేత, మహీపతిమ్ = రాజైన, తం పితరమ్ = ఆ తండ్రిని, అనృతాత్ = అసత్యమునుండి, మోచయ = విడిపించుము.

తా. కైకేయి దశరథమహారాజును కోరెను. నేను ఆయన చెప్పినట్లు వనవాసము చేయుచున్నాను. అందుచేత నీవు కూడ రాజ్యమును అంగీకరించి మహారాజైన తండ్రికి అసత్యదోషము కలగకుండునట్లు చేయుము. 32

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానమున
అయోధ్యాకాండలో నూటపదకొండవ సర్గ సమాప్తము.

అథ ద్వాదశోత్తరశతతమ సర్గః

[రామునాజ్ఞ చొప్పున భరతుని మరలి పొమ్మని మునులు సూచించుట. భరతుడు మరల రాముని పాదములపై బడి రమ్మని ప్రార్థించుట. రాము డతనికి నచ్చజెప్పి, తన పాదుకల నొసగి వారిని పోయి రండనుట.]

మూ. తమప్రతిమతేజోభ్యాం భ్రాతృభ్యాం రోమహర్షణమ్,
విస్మితాః సఙ్గమం ప్రేక్ష్య సమవేతా మహర్షయః. 1

ప్ర. అ. సమవేతాః=గుమిగూడిన, మహర్షయః = మహర్షులు, అప్రతిమతేజోభ్యాం = సాటి లేని తేజస్సు గల, భ్రాతృభ్యామ్ = సోదరులచెత, తమ్=ఆ, రోమహర్షణమ్ = గగుర్పాటు కల్గించు, సంగమమ్ = సమాగమమును, ప్రేక్ష్య= చూచి, విస్మితాః = ఆశ్చర్యపడినారు.

తా. అక్కడ చేరిన మహర్షు లందరు సాటి లేని తేజస్సు గల ఆ ఇరువురి సోదరుల, గగుర్పాటు కల్గించు ఆ సమాగమమును చూచి చాలా ఆశ్చర్యపడిరి. 1

మూ. అన్తర్హితా మునిగణాః సిద్ధాశ్చ పరమర్షయః,
తౌ భ్రాతరా మహాత్మానౌ కాకుత్థ్సౌ ప్రశశంసిరే 2

ప్ర. అ. అన్తర్హితాః = అంతర్ధానమును పొంది ఉన్న, మునిగణాః = ముని సముదాయములు, సిద్ధాశ్చ=సిద్ధులు, పరమర్షయః=గొప్ప ఋషులు, మహాత్మానౌ = మహాత్ము లైన, భ్రాతరౌ=సోదరు లైన, తౌ కాకుత్థ్సౌ = ఆ రామభరతులను, ప్రశశంసిరే = ప్రశంసించిరి.

తా. అక్కడ అంతర్ధానము చెంది ఉండి చూచుచున్న ఋషిగణములు, సిద్ధులు, దేవర్షులు మహాత్ములైన ఆ రామభరతులను ప్రశంసించిరి. 2

మూ. స ధన్యో యస్య పుత్రౌ ద్వౌ ధర్మజ్ఞౌ ధర్మవిక్రమౌ,
శ్రుత్వా వయం హి సమ్భాషాముభయోః స్పృహయామహే.

ప్ర. ల. ధర్మజ్ఞౌ=ధర్మమును తెలిసినవారూ, ధర్మవిక్రమౌ=ధర్మము నందు పరాక్రమము గలవారూ అయిన, ద్వౌ = వీరిద్దరు, యస్య=ఏ దశరథుని యొక్క, పుత్రౌ = పుత్రులో, సః = ఆ దశరథుడు, ధన్యః = ధన్యుడు. వయమ్ = మనము, సంభాషామ్=వీరి మాటలను, శ్రుత్వా = విని, ఉభయోః = ఇద్దరి విషయమున, స్పృహయామహే హి=ఆసక్తి కలవార మగుచున్నాము కదా.

తా. ధర్మవేత్తలూ, ధర్మమునందు ఆత్యాసక్తి చూపించువారూ అయిన ఈ ఇద్దరిని కుమారులుగా కన్న దశరథుడు ధన్యుడు. వీరి సంభాషణము వినుటచే మనకు వీరిద్దరిపైనను మక్కువ కలుగుచున్నది కదా! 3

మూ. తతస్త్వృషిగణాః క్షిప్రం దశగ్రీవవధైషిణః,
భరతం రాజశార్దూలమిత్యూచుః సఙ్గతా వచః. 4

ప్ర. అ. తతః = అటుపిమ్మట, క్షిప్రమ్ = శీఘ్రముగా, దశగ్రీవవధైషిణః = రావణుని వధను కోరుచున్న, ఋషిగణాః = ఋషుల గణములు, సంగతాః కలిసి, రాజశార్దూలమ్ = రాజశ్రేష్ఠు డైన, భరతమ్ = భరతుని గూర్చి, ఇతి= =ఇట్లు, వచః=వాక్యమును, ఊచుః = పలికిరి.

తా. పిమ్మట ఋషు లందరు శీఘ్రముగా రావణసంహారము కావలె ననుకోరికతో, కలిసి వచ్చి రాజశ్రేష్ఠు డైన భరతునితో ఇట్లు చెప్పిరి. 4

మూ. కులే జాత మహాప్రాజ్ఞ మహావృత్త మహాయశః,
గ్రాహ్యం రామస్య వాక్యం తే పితరం యద్యవేక్షసే. 5

ప్ర. ఆ. కులే జాత = మంచి కులమునందు పుట్టినవాడా! మహాప్రాజ్ఞ= గొప్ప బుద్ధి కలవాడా! మహావృత్త = ఉత్తమ మైన ఆచారము కలవాడా! మహాయశః = గొప్పకీర్తి కలవాడా! తే = నీయొక్క, పితరమ్=తండ్రిని, అవేక్షసే యది=చూచినట్లైతే, రామస్య=రాముని యొక్క, వాక్యమ్=వాక్యము, గ్రాహ్యమ్ =గ్రహింపదగినది.

తా. ఓ భరతుడా! నీవు ఉత్తమ కులమందు పుట్టినావు. గొప్ప బుద్ధి

మంతుడవు. మంచి ఆచారము కలవాడవు. గొప్ప కీర్తి గలవాడవు. నీకు తండ్రిపై గౌరవభావ మున్నచో, రాముడు చెప్పినట్లు చేయుము. 5

మూ. సదాస్మణమిమం రామం వయమిచ్ఛామహే పితుః,
ఆనృణత్వాచ్చ కైకేయ్యాః స్వర్గం దశరథో గతః. 6

ప్ర. అ. వయమ్ = మేము, ఇమం రామమ్ = ఈ రాముని, సదా = ఎల్లపుడు, పితుః = తండ్రివిషయమున, అనృణమ్ = ఋణము లేని వానినిగా, ఇచ్ఛామహే = కోరుచున్నాము. దశరథః = దశరథుడు, కైకేయ్యాః = కైకేయికి, అనృణత్వాచ్చ = ఋణము లేకపోవుట వలననే, స్వర్గమ్ = స్వర్గమును గూర్చి, గతః = వెళ్ళినాడు.

తా. రాముడు తండ్రి ఋణమును తీర్చవలె నని మేము ఎల్లపుడు కోరుచున్నాము. దశరథుడు కైకేయి ఋణమును తీర్చివేయుటచేతనే స్వర్గమునకు వెళ్లగలిగినాడు. 6

మూ. ఏతావదుక్త్వా వచనం గన్ధర్వాః సమహర్షయః,
రాజర్షయశ్చైవ తదా సర్వే స్వాం స్వాం గతిం గతాః.

ప్ర. అ. తదా = అప్పుడు, సమహర్షయః = మహర్షులతో కూడిన, గన్ధర్వాః = గంధర్వులు, రాజర్షయశ్చైవ = రాజర్షులు, ఏతావత్ = ఇంతమాత్రమే, వచనమ్ = వచనమును, ఉక్త్వా = పలికి, సర్వే = అందరు, స్వాం స్వామ్ = తమ తమ, గతిమ్ = స్థానమును గూర్చి, గతాః = వెళ్ళినారు.

తా. గంధర్వులు, మహర్షులు, రాజర్షులు, అందరు ఇంతమాత్రమే చెప్పి తమ స్థానములకు వెళ్ళిరి. 7

మూ. హ్లాదితస్తేన వాక్యేన శుభేన శుభదర్శనః,
రామః సంహృష్టవదనస్తాన్ఋషీనభ్యపూజయత్. 8

ప్ర. అ. శుభదర్శనః = శుభకరమైన దర్శనము గల, రామః = రాముడు, శుభేన = మంగళకరమైన, తేన వాక్యేన = ఆ వాక్యముచేత, హ్లాదితః = సంతోషపెట్టబడినవాడై, సంహృష్టవదనః = సంతోషించిన ముఖము గలవాడై, తాన్ ఋషీన్ = ఆ ఋషులను, అభ్యపూజయత్ = పూజించెను.

తా. చూచువారికి మంగళము ఇచ్చు రాముడు మంగళ ప్రద వాక్యము పలికి, సంతోషించినవాడై, వికసించిన ముఖముతో ఆ [illegible] పూజించెను.

మూ. త్రస్తగాత్రస్తు భరతః స వాచా సజ్జమానయా,
కృతాఞ్జలిరిదం వాక్యం రామం పునరువాచ హ. 10

ప్ర. అ. సః భరతస్తు=ఆ భరతుడైతే, తస్తగాత్రః=భయపడిన అవయవములు కలవాడై, కృతాఞ్జలిః=కట్టబడిన దోసిలి కలవాడై, సజ్జమానయా=తొట్రుపడుచున్న, వాచా = వాక్కుతో, పునః=తిరిగి, రామమ్ = రాముని గూర్చి, ఇదం వాక్యమ్= ఈ వాక్యమును, ఉవాచ=పలికెను.

తా. భరతుడు మాత్రము చాలా భయపడుచు, అంజలి ఘటించి మాటి తొట్రుపడ, రాముని తో మరల ఇట్లు పలికెను.

మూ. రాజధర్మమనుప్రేక్ష్య కులధర్మానుసంతతిమ్,
కర్తుమర్హసి కాకుత్స్థ మమ మాతుశ్చ యాచనామ్. 10

ప్ర. అ. కాకుత్స్థ = రామా! రాజధర్మమ్=రాజధర్మమును, కులధర్మమ్ సంతతిమ్=కులధర్మము విచ్ఛిన్నము కాకుండుటను, అనుప్రేక్ష్య=చూచి, మమ=నాయొక్క, మాతుశ్చ = తల్లి యొక్క, యాచనామ్=ప్రార్థనను, కర్తుమ్ =చేయుటకు, అర్హసి=తగియున్నావు.

తా. ఓ రామా! రాజధర్మము, కులధర్మము అవిచ్ఛిన్నముగా జరుగవలె నను విషయమును దృష్టితో ఉంచుకొని నా ప్రార్థనను, నా తల్లి ప్రార్థనను మన్నింపుము.

మూ. రక్షితుం సుమహద్రాజ్యమహమేకస్తు నోత్సహే,
పౌరజానపదాంశ్చాపి రక్తాన్ రఞ్జయితుం తథా. 11

ప్ర. అ. అహమ్=నేను, ఏకస్తు=ఒక్కడనే, సుమహత్ = చాల పెద్ద దైన, రాజ్యమ్=రాజ్యమును, రక్షితుమ్=రక్షించుటకు, రక్తాన్ =అనురాగవంతు లైన, పౌరజానపదాన్ =పౌరులను, గ్రామనివాసులను, రఞ్జయితుమ్=సంతోషింప చేయుటకు, నోత్సహే=ఉత్సాహవంతుడను కాను.

తా. నే నొక్కడను విశాల మైన ఈ రాజ్యమును రక్షించుటకు, అనురాగము గల ఈ పౌరులను జానపదులను సంతోషపెట్టుటకును సమర్థుడను కాను. 11

మూ. జ్ఞాతయశ్చ హి యోధాశ్చ మిత్రాణి సుహృదశ్చ నః,
త్వామేవ ప్రతివీక్షన్తే పర్జన్యమివ కర్షకాః. 12

ప్ర. అ. నః=మనయొక్క, జ్ఞాతయశ్చ=బంధువులు, యోధాశ్చ=సైనికులు, మిత్రాణి=మిత్రులు, సుహృదశ్చ= మంచి హృదయము కలవారు, త్వామేవ=నిన్నే, కర్షకాః=వ్యవసాయము చేయువారు, పర్జన్యమివ=మేఘమును వలె, ప్రతివీక్షన్తే=ఎదురుచూచుచున్నాడు.

తా. మన బంధువులు, సైనికులు, మిత్రులు, మన హితాభిలాషులు, అందరు భూమిని దున్నువారు మేఘములకై ఎదురుచూచు నట్లు నీవే కావలె నని ఎదురుచూచుచున్నారు. 12

మూ. ఇదం రాజ్యం మహాప్రాజ్ఞ స్థాపయ ప్రతిపద్య హి,
శక్తిమానసి కాకుత్స్థ లోకస్య పరిపాలనే. 13

ప్ర. అ. మహాప్రాజ్ఞ=గొప్ప బుద్ధి కలవాడా! ఇదం రాజ్యమ్=ఈ రాజ్యమును, ప్రతిపద్య=పొంది, స్థాపయ=నిలబెట్టుము. కాకుత్స్థ=రామా! లోకస్య=లోకమునయొక్క, పరిపాలనే=పరిపాలనమునందు. శక్తిమాన్=శక్తిమంతుడవు, అసి=అయివున్నావు.

తా. మహాబుద్ధిశాలి వైన ఓ రామా! ఈ రాజ్యమును స్వీకరించి, నిలబెట్టుము. ఈ లోకమును పాలించుటకు నీవే సమర్థుడవు. 13

మూ. ఇత్యుక్త్వా న్యపతద్భ్రాతుః పాదయోర్భరతస్తదా,
భృశం సంప్రార్థయామాస రామమేవ ప్రియంవదః. 14

ప్ర. అ. భరతః=భరతును, తదా=అపుడు, ఇతి=ఇట్లు, ఉక్త్వా=పలికి, భ్రాతుః = సోదరునియొక్క, పాదయోః=పాదములపై, న్యపతత్=పడెను. ప్రియంవదః= ప్రియవచనములు చెప్పు ఆ భరతుడు, రామమ్ ఏవ=రామునే, భృశమ్=మిక్కిలి, సంప్రార్థయామాస=ప్రార్థించెను.

తా. ప్రియముగా మాటలాడు ఆ భరతుడు, సోదరు డైన రాముని ఈ విధముగా ఎంతో ప్రార్థించుచు ఆతని పాదములపై పడెను. 14

మూ. తమజ్రే భరతం కృత్వా రామో వచనమబ్రవీత్,
శ్యామం నలినపత్రాక్షం మత్తహంసస్వరం స్వయమ్.

ప్ర. అ. రామః = రాముడు, శ్యామమ్ = నల్లనివాడు, నలినపత్రాక్షమ్ = తామరరేకుల వంటి నేత్రములు కలవాడు, మత్తహంసస్వరమ్ = మదించిన హంసయొక్క స్వరము వంటి స్వరము కలవాడు అయిన, తం భరతమ్ = ఆ భరతుని, స్వయమ్ = స్వయముగా, అజ్రే కృత్వా = ఒడిలో కూర్చుండ బెట్టుకొని, వచనమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. రాముడు నల్లనివాడు, పద్మపత్రముల వంటి నేత్రములు కలవాడు, మదించిన హంస స్వరమువంటి స్వరము కలవాడు, అయిన ఆ భరతుని తన ఒడిలో కూర్చుండబెట్టుకొని, ఇట్లు పలికెను. 15

మూ. ఆగతా త్వామియం బుద్ధిః స్వజా వైనయికీ చ యా,
భృశముత్సహసే తాత రక్షితుం పృథివీమపి. 16

ప్ర. అ. తాతః = ఓ తండ్రీ ! స్వజా = సహజ మైనది, వైనయికీ చ = గురుశిక్షణవలన లభించినది అయిన, యా బుద్ధిః = ఏ బుద్ధి, త్వామ్ = నిన్ను, ఆగతా = పొందినదో, దానిచేత, పృథివీమ్ = భూమిని, రక్షితుమ్ అపి = రక్షించుటకు కూడ, భృశమ్ = మిక్కిలి, ఉత్సహసే = సమర్థుడ వగుదువు.

తా. తండ్రీ ! నీకు సహజముగాను, గురుశిక్షణవలన, ఉత్తమ మైన బుద్ధి ఉన్నది. దానిచే నీవు ఈ భూమిని పాలించుటకు సర్వవిధముల సమర్థుడవు. 16

మూ. అమాత్యైశ్చ సుహృద్భిశ్చ బుద్ధిమద్భిశ్చ మన్త్రిభిః,
సర్వకార్యాణి సమ్మన్త్ర్య సుమహాన్త్యపి కారయ. 17

ప్ర. అ. అమాత్యైశ్చ = అమాత్యులతోను, సుహృద్భిశ్చ = మిత్రులతోను, బుద్ధిమద్భిః = బుద్ధిమంతు లైన, మన్త్రిభిశ్చ = మంత్రులతోను, సమ్మన్త్ర్య = ఆలోచించి, సుమహాన్త్యపి = చాల పెద్ద వైనను, సర్వకార్యాణి = సమస్తకార్యములను, కారయ = చేయించుము.

తా. బుద్ధిమంతు లైన అమాత్యులతోను, మిత్రులతోను, మంత్రులతోను, కలిసి ఆలోచించి ఎంత పెద్ద వైనను కార్యము లన్నింటిని చేయించుము. 17

మూ. లక్ష్మీశ్చన్ద్రాదపేయాద్వా హిమవాన్వా హిమం త్యజేత్,
అతీయాత్సాగరో వేలాం న ప్రతిజ్ఞామహం పితుః. 18

ప్ర. అ. చన్ద్రాత్ = చంద్రునినుండి, లక్ష్మీః = కాంతి, అపేయాద్వా = తొలగిపోవచ్చును. హిమవాన్ = హిమవత్పర్వతము, హిమమ్ = మంచును, త్యజేద్వా = విడిచిన విడువవచ్చును. సాగరః = సముద్రము. వేలామ్ = తీరమును, అతీయాత్ = దాటవచ్చును. అహమ్ = నేను, పితుః = తండ్రియొక్క, ప్రతిజ్ఞామ్ = ప్రతిజ్ఞను, న = అతిక్రమించను.

తా. చంద్రుని కాంతి తొలగిపోయిన తొలగిపోవచ్చును. హిమవత్పర్వ మునందు మంచు లేకుండ పోయిన పోవచ్చును. సముద్రము తీరమును దాటిన దాటవచ్చును. నేను మాత్రము తండ్రి ప్రతిజ్ఞను అతిక్రమించను. 18

మూ. కామాద్వా తాత లోభాద్వా మాత్రా తుభ్యమిదం కృతమ్,
న తన్మనసి కర్తవ్యం వర్తితవ్యం చ మాతృవత్. 19

ప్ర. అ. తాత = తండ్రీ, కామాద్వా = కామమువల్లనో, లోభాద్వా = లోభమువల్లనో, మాత్రా = నీ తల్లిచేత, తుభ్యమ్ = నీకొరకు, ఇదమ్ = ఇది, కృతమ్ = చేయబడినది. తత్ = అది, మనసి = మనస్సునందు, న కర్తవ్యమ్ = చేయదగినదికాదు, మాతృవత్ = తల్లియందు వలె, వర్తితవ్యమ్ = ప్రవర్తించ వలెను.

తా. తండ్రీ! నీ తల్లి యైన కైక కోరిక వల్లనో, ఆశవల్లనో, నీకొరకై ఇది అంతా చేసినది. నీవు దానిని మనస్సులో ఉంచుకొనకూడదు. తల్లిగా ఆమెను గౌరవించవలెను. 19

మూ. ఏవం బ్రువాణం భరతః కౌసల్యాసుతమబ్రవీత్,
తేజసాదిత్యసఙ్కాశం ప్రతిపచ్చన్ద్రదర్శనమ్. 20

ప్ర. అ. భరతః = భరతుడు, ఏవమ్ = ఈ విధముగా, బ్రువాణమ్ = చెప్పు చున్నవాడూ, తేజసా = తేజస్సుచేత, ఆదిత్యసఙ్కాశమ్ = సూర్యునితో సమా

నుడూ, ప్రతిపచ్చన్ద్రదర్శనమ్ = ప్రతిపత్తునందు ఉదయించిన చంద్రుని దర్శనమువంటి దర్శనము కలవాడూ అయిన, కౌసల్యాసుతమ్ = రాముని గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. తేజస్సుచే సూర్యునితో సమాన మైనవాడూ, ప్రతిపచ్చంద్రుని దర్శనము వలె ఉత్తరోత్తరాభివృద్ధిని కలిగించు దర్శనము కలవాడు, అయిన ఆ రాముని మాటలు విని భరతు డిట్లు చెప్పెను. 20

మూ. అధిరోహార్య పాదాభ్యాం పాదుకే హేమభూషితే,
ఏతే హి సర్వలోకస్య యోగక్షేమం విధాస్యతః. 21

ప్ర. అ. ఆర్య = ఓ పూజ్యుడా ! హేమభూషితే = బంగారముచే అలంకరింపబడిన, పాదుకే = పాదుకలను, పాదాభ్యామ్ = పాదములచేత, అధిరోహ = ఎక్కుము. ఏతే = ఇవి, సర్వలోకస్య = సమస్తలోకముయొక్క, యోగక్షేమమ్ = యోగమును క్షేమమును, విధాస్యతః హి = చేయగలవు కదా!

తా. పూజ్యుడ వైన రామా ! బంగారముచే అలంకరించిన ఈ పాదుకలపై నీ పాదము లుంచుము, ఈ పాదుకలే సమస్త లోకమునకు యోగక్షేమములు సమకూర్చగలవు. 21

మూ. సోఽధిరుహ్య నరవ్యాఘ్రః పాదుకే అవరుహ్య చ,
ప్రాయచ్ఛత్సుమహాతేజా భరతాయ మహాత్మనే. 22

ప్ర. అ. నరవ్యాఘ్రః = నరశ్రేష్ఠుడు, సుమహాతేజాః = గొప్ప తేజస్సు కలవాడు అయిన, సః = ఆ రాముడు, పాదుకే = పాదుకలను, అధిరుహ్య = ఎక్కి, అవరుహ్య చ = దిగి, మహాత్మనే = మహాత్ము డైన, భరతాయ = భరతునకు, ప్రాయచ్ఛత్ = ఇచ్చెను.

తా. నరులలో శ్రేష్ఠుడూ, మహాతేజశ్శాలీ యైన, ఆ రాముడు పాదుకలను తొడిగికొని, మరల విడచి, వాటిని మహాత్ము డైన భరతునకు ఇచ్చెను. 22

మూ. స పాదుకే సంప్రణమ్య రామం వచనమబ్రవీత్.
చతుర్దశ హి వర్షాణి జటాచీరధరో హ్యహమ్. 23
ఫలమూలాశనో వీర భవేయం రఘునందన,

తవాగమనమాకాఙ్క్షన్ వసన్వై నగరాద్బహిః, 24
తవ పాదుకయోర్న్యస్తరాజ్యతన్త్రః పరంతప.

ప్ర. అ. సః = ఆ భరతుడు, పాదుకే = పాదుకలను, సంప్రణమ్య = నమస్కరించి, రామమ్ = రాముని గూర్చి, వచనమ్ = వచనమును, అబ్రవీత్ = పలికెను. పరంతప = శత్రువును పీడించువాడా! వీరః = ఓ వీరుడా! అహమ్ = నేను, చతుర్దశ = పదునాలుగు, వర్షాణి = సంవత్సరములు, జటాచీరధరః = జటలను, నారచీరలను ధరించుచున్నవాడ నై, ఫలమూలాశనః = ఫలములను, దుంపలను తినుచున్నవాడ నై, తవ = నీయొక్క, పాదుకయోః = పాదుకల పై, న్యస్తరాజ్యతన్త్రిః = ఉంచబడిన రాజ్యతంత్రము కలవాడ నై, తవ = నీయొక్క, ఆగమనమ్ = రాకను, ఆకాఙ్క్షన్ = కోరుచు, నగరాత్ = నగరమునుండి, బహిః = వెలుపల, వసన్ = నివసించుచు, భవేయమ్ = ఉండెదను.

తా. భరతుడు పాదుకలకు నమస్కరించి, రామునితో ఇట్లు చెప్పెను. శత్రుసంహారకుడవు, వీరుడవు అయిన ఓ రామా! నేను జటలను, నారచీరలను ధరించి ఫలమూలములనే తినుచు, రాజ్యభారము నంతను నీ పాదుకల పై ఉంచి, నగరము బయటనే నీ రాకకై ఎదురుచూచుచు, పదునాలుగు సంవత్సరములు నివసించెదను. 24

మూ. చతుర్దశే తు సంపూర్ణే వర్షేఽహని రఘూత్తమ, 25
న ద్రక్ష్యామి యది త్వాం తు ప్రవేక్ష్యామి హుతాశనమ్.

ప్ర. అ. రఘూత్తమ = రామా! చతుర్దశే = పదనాలుగవ, వర్షే = సంవత్సరము, సంపూర్ణే = నిండిన దగుచుండగా, అహని = ఆ దినమునందు, త్వామ్ = నిన్ను, న ద్రక్ష్యామి యది = చూడకపోయిన ట్లైతే, హుతాశనమ్ = అగ్నిని, ప్రవేక్ష్యామి = ప్రవేశించెదను.

తా. ఓ రామా! పదునాలుగు సంవత్సరములు గడపిన పిదప మరుసటి దినమున నీవు నాకు కనబడక పోయినచో, నేను అగ్నిలో ప్రవేశించెదను. 25

మూ తథేతి చ ప్రతిజ్ఞాయ తం పరిష్వజ్య సాదరమ్, 26
శత్రుఘ్నం చ పరిష్వజ్య భరతం చేదమబ్రవీత్.

ప్ర. ఆ. తథేతి = అటులే అని, ప్రతిజ్ఞాయ = ప్రతిజ్ఞ చేసి, తమ్ = ఆ భరతుని, సాదరమ్ = ఆదరపూర్వకముగా, పరిష్వజ్య = కౌగిలించుకొని, శత్రుఘ్నమ్ = శత్రుఘ్ను ని కూడ, పరిష్వజ్య = కౌగలించుకొని, భరతం చ = భరతుని గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. రాముడు భరతుని మాటలకు అంగీకరించి, ఆతనిని శత్రుఘ్నుని ప్రేమపూర్వకముగా కౌగలించుకొని, భరతునితో ఇట్లనెను. 26

మూ. మాతరం రక్ష కైకేయీం మా రోషం కురు తాం ప్రతి,
మయా చ సీతయా చైవ శప్తోఽసి రఘుసత్తమ,
ఇత్యుక్త్వాశ్రుపరీతాక్షో భ్రాతరం విససర్జ హ. 28

ప్ర. ఆ. రఘుసత్తమ = భరతా! మాతరమ్ = తల్లి యైన, కైకేయీమ్ = కైకేయిని, రక్ష = రక్షించుము. తాం ప్రతి = ఆమెను గూర్చి, రోషమ్ = కోపమును, మా కురు = చేయకుము. మయా చ = నాచేతను, సీతయా చైవ = సీత చేతను, శప్తః = ఒట్టు పెట్టబడినవాడవు, అసి = అగుచున్నావు. ఇతి = ఇట్లు, ఉక్త్వా = పలికి, అశ్రుపరీతాక్షః = కన్నీళ్లతో నిండిన నేత్రములు కలవాడై, భ్రాతరమ్ = సోదరుని, విససర్జ హ = విడచెను.

తా. "ఓ భరతా! నీ తల్లి యైన కైకేయిని భక్తితో చూచుకొనుము. ఆమెపై కోపము చూపకుము. నాపైనను, సీతపైనను, ఒట్టు పెట్టి చెప్పుచున్నాను". అని పలికి నేత్రములనుండి కన్నీళ్లు కార్చుచు, భరతునకు వెళ్లుటకు అనుజ్ఞ ఇచ్చెను. 28

మూ. స పాదుకే తే భరతః ప్రతాపవాన్
స్వలఙ్కృతే సమ్పరిపూజ్య ధర్మవిత్,
ప్రదక్షిణం చైవ చకార రాఘవమ్
చకార తే చోత్తమనాగమూర్ధని. 29

ప్ర. అ. ప్రతాపవాన్ = ప్రతాపవంతుడు, ధర్మవిత్ = ధర్మమును తెలిసినవాడు అయిన, సః భరతః = ఆ భరతుడు, స్వలఙ్కృతే = చక్కగా అలంకరింపబడిన, తే పాదుకే = ఆ పాదుకలను, సంపరిపూజ్య = పూజించి, రాఘవమ్

= రాముని, ప్రదక్షిణమ్ = ప్రదక్షిణమును, చకార = చేసెను. తే = ఆ పాదుకలను, ఉత్తమనాగమూర్ధని = శ్రేష్ఠమైన గజముయొక్క శిరస్సుపై, చకార = ఉంచెను.

తా. ప్రతాపవంతుడు, ధర్మవేత్త అయిన భరతుడు, చక్కగా అలంకరింపబడిన ఆ పాదుకలను పూజించి రామునకు ప్రదక్షిణముచేసి, ఆ పాదుకలను ఉత్తమమైన ఏనుగుపై ఎక్కించెను. 29

మూ. అథానుపూర్వ్యా ప్రతినన్ద్య తం జనం
గురూంశ్చ మన్త్రిప్రకృతీస్తథానుజౌ,
వ్యసర్జయద్రాఘవవంశవర్ధనః
స్థిరః స్వధర్మే హిమవానివాచలః. 30

ప్ర. అ. అథ=అటు పిమ్మట, రాఘవవంశవర్ధనః = రఘువంశమును వృద్ధి పొందించు ఆ రాముడు, స్వధర్మే=తన ధర్మమునందు, హిమవాన్ = హిమవంతమను, అచలః ఇవ=పర్వతము వలె, స్థిరః = స్థిరముగా నున్నవాడై, తం జనమ్ = ఆ జనమును, ఆనుపూర్వ్యా=క్రమానుసారముగా, ప్రతినన్ద్య=అభినందించి, గురూంశ్చ=గురువులను, మన్త్రిప్రకృతీః=మంత్రులను, ప్రకృతులను, తథా=మరియు, అనుజౌ = సోదరులను అభినందించి, వ్యసర్జయత్ = విడచెను.

తా. స్వధర్మముపై, హిమవత్పర్వతము వలె స్థిరముగా నిలబడిన ఆ రాముడు, అచటకు వచ్చిన జను లందరిని, గురువులను, మంత్రులను, ప్రకృతులను భరతశత్రుఘ్నులను యథాక్రమముగా అభినందించి వారిని పంపివేసెను.

మూ. తం మాతరో బాష్పగృహీతకణ్ఠ్యో
దుఃఖేన నామన్త్రయితుం హ శేకుః,
స త్వేవ మాత్రాభివాద్య సర్వా
రుదన్ కుటీం స్వాం ప్రవివేశ రామః. 31

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
ద్వాదశోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. దుఃఖేన=దుఃఖముచేత, బాష్పగృహీతకణ్ఠ్యః=బాష్పముచే పట్టు

కొనబడిన కంఠములు గల, మాతరః = తల్లులు, తమ్ = ఆ రాముని, ఆమన్త్ర యితుం = పిల్చ్-నుటకు, న శేకుర్హి = సమర్థులు కాలేదు. సః = ఆ, రామ ఏవ = రాముడే, సర్వాః = సమస్త మైన, మాతృాః = తల్లులను, అభివాద్య = నమస్క-రించి, రుదన్ = ఏడ్చుచు, స్వామ్ = తన సంబంధ మైన, కుటీం = పర్ణశాలను, ప్రవివేశ = ప్రవేశించెను.

తా. దుఃఖార్త లైన తల్లులు వారి కంఠములకు కన్నీళ్ళు అడ్డుపడుటచే రామునకు పిల్చ్-లు మాటలు చెప్పజాలకపోయిరి. అపుడు రాముడే తల్లు లందరికి నమస్క-రించి ఏడ్చుచు, తన పర్ణశాల లోనికి వెళ్ళిపోయెను. 31

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో నూటపన్నెండవ సర్గ సమాప్తము.

అథ త్రయోదశోత్తరశతతమః సర్గః

[భరతుడు భరద్వాజుని కలిసికొని అయోధ్యకు మరలి వచ్చుట.]

మూ. తతః శిరసి కృత్వా తు పాదుకే భరతస్తదా,
ఆరురోహ రథం హృష్టః శత్రుఘ్నేన సమన్వితః. 1

ప్ర. అ. తతః=అటు పిమ్మట, తదా=అప్పుడు, భరతః=భరతుడు, పాదుకే=పాదుకలను, శిరసి=శిరస్సుపై, కృత్వా=ఉంచుకొని, హృష్టః=సంతోషించినవాడై, శత్రుఘ్నేన=శత్రుఘ్నునితో, సమన్వితః=కూడినవాడై, రథమ్=రథమును, ఆరురోహ=ఎక్కెను.

తా. పిమ్మట శత్రుఘ్నసహితుడైన భరతుడు, రాముని పాదుకలను శిరస్సుపై ఉంచుకొని, సంతోషించుచు రథమును ఎక్కెను. 1

మూ. వసిష్ఠో వామదేవశ్చ జాబాలిశ్చ దృఢవ్రతః,
అగ్రతః ప్రయయుః సర్వే మన్త్రిణో మన్త్రపూజితాః.

ప్ర. అ. వసిష్ఠః=వసిష్ఠుడు, వామదేవశ్చ=వామదేవుడు, దృఢవ్రతః=దృఢమైన వ్రతము గల, జాబాలిశ్చ=జాబాలి, మన్త్రపూజితాః=మంత్రముచే పూజించబడిన, సర్వే=సమస్తమైన, మన్త్రిణః=మంత్రులు, అగ్రతః=ముందు ప్రయయుః=వెళ్ళిరి.

తా. ఆతని ముందు వసిష్ఠుడు, వామదేవుడు, వ్రతములలో స్థిరచిత్తుడైన జాబాలి, ఉత్తమమైన ఆలోచనాశక్తి గల మంత్రులు, అందరూ వెళ్ళిరి. 2

మూ. మన్దాకినీం నదీం రమ్యాం ప్రాఙ్ముఖాస్తే యయుస్తదా,
ప్రదక్షిణం చ కుర్వాణాశ్చిత్రకూటం మహాగిరిమ్. 3

ప్ర. అ. తదా=అపుడు, తే=వారు, చిత్రకూటం మహాగిరిమ్=చిత్రకూట

పర్వతమును, ప్రదక్షిణమ్=ప్రదక్షిణమును, కుర్వాణాః=చేయుచు, ప్రాఙ్ముఖాః =తూర్పుదిక్కునకు అభిముఖు లై, మన్దాకినిమ్=మందాకినియను, రమ్యామ్= సుందర మైన, నదీమ్=నదిని గూర్చి, యయుః=వెళ్ళిరి.

తా. వారందరు చిత్రకూటపర్వతమునకు ప్రదక్షిణముగా తూర్పుదిక్కునకు అభిముఖు లై, మందాకినీనది వైపు వెళ్ళిరి. 3

మూ. పశ్యన్దాతుసహస్రాణి రమ్యాణి వివిధాని చ,
ప్రయయౌ తస్య పార్శ్వేన ససైన్యో భరతస్తదా. 4

ప్ర. అ. తదా=ఆపుడు, భరతః=భరతుడు, రమ్యాణి=సుందర మైన, వివిధాని = అనేక విధము లైన, ధాతుసహస్రాణి = వేలకొలది ధాతువులను, పశ్యన్=చూచుచు, ససైన్యః=సైన్యముతో కూడినవాడై, తస్య=ఆ పర్వతము యొక్క, పార్శ్వే = పార్శ్వమునందు. ప్రయయౌ = వెళ్లెను. (ప్రయాణము చేసెను).

తా. అపుడు భరతుడు సైన్యముతో కూడ వేలకొలది సుందర మైన అనేకవిధము లైన ధాతువులను చూచుచు, ఆ పర్వతపార్శ్వమున ప్రయాణము చేసి వెళ్ళెను. 4

మూ. ఆదూరాచ్చిత్రకూటస్య దదర్శ భరతస్తదా,
ఆశ్రమం యత్ర స మునిర్భరద్వాజః కృతాలయః. 5

ప్ర. అ. తదా=అపుడు, భరతః= భరతుడు, చిత్రకూటస్య = చిత్రకూటమునకు, ఆదూరాత్=సమీపమున, యత్ర=ఎక్కడ, మునిః=ముని యైన, సః భరద్వాజః=ఆ భరద్వాజుడు, కృతాలయః=చేసుకొనబడిన నివాసము కలవాడో అట్టి, ఆశ్రమమ్=ఆశ్రమమును, దదర్శ=చూచెను.

తా. అపుడు భరతుడు చిత్రకూటమునకు సమీపమునందు భరద్వాజ మహర్షి నివసించు ఆశ్రమమును చూచెను. 5

మూ. న తమాశ్రమమాగమ్య భరద్వాజస్య బుద్ధిమాన్,
అవతీర్య రథాత్పాదౌ వవన్దే భరతస్తదా. 6

ప్ర. అ. తదా = అపుడు, బుద్ధిమాన్ = బుద్ధిమంతు డైన, సః భరతః = ఆ భరతుడు, భరద్వాజస్య = భరద్వాజునియొక్క, తమ్ ఆశ్రమమ్ = ఆ ఆశ్రమమును, ఆగమ్య = పొంది, రథాత్ = రథమునుండి, అవతీర్య = దిగి, పాదౌ = పాదములను, వవన్దే = నమస్కరించెను.

తా. బుద్ధిమంతు డైన ఆ భరతుడు, భరద్వాజుని ఆశ్రమమునకు వెళ్ళి, రథమునుండి దిగి, ఆ మహాముని పాదములకు నమస్కరించెను. 6

మూ. తతో హృష్టో భరద్వాజో భరతం వాక్యమబ్రవీత్,
అపి కృత్యం కృతం తాత రామేణ చ సమాగతమ్. 7

ప్ర. అ. తతః = అటుపిమ్మట, హృష్టః = సంతోషించిన, భరద్వాజః = భరద్వాజుడు, భరతమ్ = భరతుని గూర్చి, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను. తాత = తండ్రీ, కృత్యమ్ = కార్యము, అపి కృతమ్ = చేయబడినదా? రామేణ చ = రామునితో, అపి సమాగతమ్ = సమాగమము జరిగినదా?

తా. అతనిని చూచి సంతోషించిన భరద్వాజుడు "నీ కార్యము పూర్తి యైనదా? రాముని కలిసినావా"? అని అడిగెను. 7

మూ. ఏవముక్తః స తు తతో భరద్వాజేన ధీమతా,
ప్రత్యువాచ భరద్వాజం భరతో భ్రాతృవత్సలః. 8

ప్ర. అ. తతః = అటుపిమ్మట, ధీమతా = బుద్ధిమంతు డైన, భరద్వాజేన = భరద్వాజునిచేత, ఏవమ్ = ఇట్లు, ఉక్తః = పలుకబడిన, భ్రాతృవత్సలః = సోదరునియందు ప్రేమ గల, భరతః = భరతుడు, భరద్వాజమ్ = భరద్వాజుని గూర్చి, ప్రత్యువాచ = పలికెను.

తా. ధీమంతు డైన భరద్వాజుని మాటలు విని, సోదరులపై ప్రేమ గల భరతుడు ఆతనితో ఇట్లు పలికెను. 8

మూ. స యాచ్యమానో గురుణా మయా చ దృఢవిక్రమః,
రాఘవః పరమప్రీతో వశిష్ఠం వాక్యమబ్రవీత్. 9

ప్ర. అ. గురుణా = గురువుచేతను, మయా = నాచేతను, యాచ్యమానః =

ప్రార్థింపబడుచున్న, దృఢవిక్రమః = దృఢ మైన పరాక్రమము గల, రాఘవః = రాముడు, పరమప్రీతః = మిక్కిలి సంతోషించినవాడై, వసిష్ఠమ్ = వసిష్ఠుని గూర్చి, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. దృఢ మైన పరాక్రమము గల ఆ రాముని గురు వైన వసిష్ఠుడు నేను ప్రార్థింపగా, అతడు సంతోషించి వసిష్ఠునితో ఇట్లు చెప్పెను. 9

మూ. పితుః ప్రతిజ్ఞాం తామేవ పాలయిష్యామి తత్త్వతః,
చతుర్దశ హి వర్షాణి యా ప్రతిజ్ఞా పితుర్మమ. 10

ప్ర. అ. చతుర్దశ వర్షాణి = పదునాలుగు సంవత్సరములు, మమ పితుః = నా తండ్రియొక్క, యా = ఏ, ప్రతిజ్ఞా = ప్రతిజ్ఞ కలదో, పితుః = తండ్రి యొక్క, తాం ప్రతిజ్ఞామ్ ఏవ = ఆ ప్రతిజ్ఞనే, తత్త్వతః = యథార్థముగా, పాలయిష్యామి = పాలించెదను.

తా. పదునాలుగు సంవత్సరములు నేను అరణ్యములో ఉండవలె నని నా తండ్రి చేసిన ప్రతిజ్ఞనే నేను పాలించెదను. 10

మూ. ఏవముక్తో మహాప్రాజ్ఞో వసిష్ఠః ప్రత్యువాచ హ,
వాక్యజ్ఞో వాక్యకుశలం రాఘవం వచనం మహత్. 11

ప్ర. అ. ఏవమ్ = ఈ విధముగా, ఉక్తః = పలకబడిన, మహాప్రాజ్ఞః = గొప్ప బుద్ధిమంతు డైన, వాక్యజ్ఞః = మాటలు ఎరిగిన, వసిష్ఠః = వసిష్ఠుడు, వాక్యకుశలమ్ = మాటలలో నేర్పరి యైన, రాఘవమ్ = రాముని గూర్చి, మహత్ = గొప్ప, వచనమ్ = వచనమును, ప్రత్యువాచ హ = తిరిగి పలికెను.

తా. మహాబుద్ధిశాలి, మాటలు చెప్పుటలో సమర్థుడు అయిన వసిష్ఠుడు ఆ మాటలు విని, మాటలలో నేర్పరి యైన రాముని తో ఇట్లు పలికెను. 11

మూ. ఏతే ప్రయచ్ఛ సంహృష్టః పాదుకే హేమభూషితే,
అయోధ్యాయాం మహాప్రాజ్ఞ యోగక్షేమకరే తవ. 12

ప్ర. అ. మహాప్రాజ్ఞ = ఓ గొప్పబుద్ధి కలవాడా! సంహృష్టః = సంతోషించినవాడ వై, అయోధ్యాయామ్ = అయోధ్యయందు, యోగక్షేమకరే = యోగ

క్షేమములనుచేయు, ఏతే = ఈ, హేమభూషితే = బంగారముచేత అలంకరింపబడిన, తవ పాదుకే = నీ పాదుకలను, ప్రయచ్ఛ = ఇమ్ము.

తా. గొప్ప బుద్ధి కల ఓ రామా! నీవు బంగారముచే అలంకరింపబడిన నీ పాదుకలను సంతోషపూర్వకముగా ఇమ్ము. అవి అయోధ్యానగరములో ప్రజల యోగక్షేమములను సమకూర్చును. 12

మూ. ఏవముక్తో వసిష్ఠేన రాఘవః ప్రాఙ్ముఖః స్థితః,
పాదుకే అదిరుహ్యైతే మమ రాజ్యాయ వై దదౌ. 13

ప్ర. అ. వసిష్ఠేన = వసిష్ఠునిచేత, ఏవమ్ = ఇట్లు, ఉక్తః = పలుకబడిన, రాఘవః = రాముడు, ప్రాఙ్ముఖః = తూర్పుదిక్కు ముఖము కలవాడుగ, స్థితః = నిలచినవా డై, ఏతే = ఈ, పాదుకే = పాదుకలను, అధిరుహ్య = ఎక్కి, మమ = నాకు, రాజ్యాయ = రాజ్యమునిమిత్తము, దదౌ = ఇచ్చెను.

తా. వసిష్ఠుని మాటలు విని రాముడు తూర్పుదిక్కుకు తిరిగి ఈ పాదుకలు తొడుగుకొని, రాజ్యము నడపుటకై వీటిని నాకు ఇచ్చెను. 13

మూ. నివృత్తోఽహమనుజ్ఞాతో రామేణ సుమహాత్మనా,
అయోధ్యామేవ గచ్ఛామి గృహీత్వా పాదుకే శుభే. 14

ప్ర. అ. సుమహాత్మనా = మిక్కిలి మహాత్ముడైన, రామేణ = రాముని చేత, అనుజ్ఞాతః = అనుమతింపబడినవాడనై, అహమ్ = నేను, నివృత్తః = వెనుకకు మరలినవాడనై, శుభే = మంగళకరము లైన, పాదుకే = పాదుకలను, గృహీత్వా = గ్రహించి, అయోధ్యామేవ = అయోధ్యనుగూర్చియే, గచ్ఛామి = వెళ్లుచున్నాను.

తా. మహాత్ముడైన రాముని అనుజ్ఞ పొంది, మంగళకరము లైన ఈ పాదుకలతో నేను మరల అయోధ్యకే వెళ్లుచున్నాను. 14

మూ. ఏతచ్ఛ్రుత్వా శుభం వాక్యం భరతస్య మహాత్మనః,
భరద్వాజః శుభతరం మునిర్వాక్యమువాచ హ. 15

ప్ర. అ. మహాత్మనః = మహాత్ముడైన, భరతస్య = భరతునియొక్క, శుభమ్ = మంగళకర మైన, ఏతత్ వాక్యమ్ = ఈ వాక్యమును, శ్రుత్వా = విని, భరద్వాజః మునిః = భరద్వాజముని, శుభతరమ్ = మిక్కిలి మంగళకర మైన, వాక్యమ్ = వాక్యమును, తమ్ = ఆ భరతుని గూర్చి, ఉవాచ = పలికెను.

తా. మహాత్ముడైన భరతుని మంగళకర మైన మాటలు విని, భరద్వాజ మహర్షి అధికముగా మంగళకర మైన మాట వలికెను. 15

మూ. నైతచ్చిత్రం నరవ్యాఘ్ర శీలవృత్తవతాం వర,
యదార్యం త్వయి తిష్ఠేత్తు నిమ్నే సృష్టమివోదకమ్. 16

ప్ర. అ. నరవ్యాఘ్ర = మానవులలో శ్రేష్ఠుడా, శీలవృత్తవతామ్=శీలము సచ్చరిత్ర కలవారిలో, వర = శ్రేష్ఠుడా: సృష్టమ్ = విడువబడిన, ఉదకమ్ = ఉదకమును, నిమ్నే ఇవ=పల్లమునందు వలె, ఆర్యమ్=పూజ్య మైన లక్షణము, త్వయి = నీయందు, యత్ తిష్ఠేత్ = ఉండును అనునది ఏది కలదో, ఏతత్ = ఇది, చిత్రమ్ = ఆశ్చర్యకరము, న = కాదు.

తా. ఓ నరశ్రేష్ఠుడా: మంచి శీలము, ఉత్తమ మైన చరిత్రము కలవారిలో శ్రేష్ఠుడా: విడచిన నీరు పల్లములో నిలిచి నట్లు పూజ్య మైన లక్షణము లన్నియు నీయందు ఉండుటలో ఆశ్చర్యము లేదు. 16

మూ. అమృతః స మహాబాహుః పితా దశరథస్తవ,
యస్య త్వమీదృశః పుత్రో ధర్మజ్ఞో ధర్మవత్సలః. 17

ప్ర. అ. యస్య = ఎవనికి, ధర్మజ్ఞ: = ధర్మములు తెలిసినవాడవు, ధర్మ వత్సలః = ధర్మమునందు అధిక మైన ప్రేమ కలవాడవు అయిన, ఈదృశః = ఇట్టి, త్వమ్ = నీవు, పుత్రః = పుత్రుడవో, సః = అట్టి, మహాబాహుః=గొప్ప బాహువులు గల, తవ పితా=నీ తండ్రి యైన, దశరథః=దశరథుడు, అమృతః = మరణించనివాడే.

తా. ధర్మజ్ఞుడు, ధర్మమునం దాసక్తి కలవాడు అయిన నీవంటివానిని పుత్రునిగా బడసిన నీ తండ్రి దశరథమహారాజు మరణించినను మరణించని వాడే. 17

మూ. తమృషిం తు మహాత్మానముక్తవాక్యం కృతాఞ్జలిః,
ఆమన్త్ర్యితుమారేభే చరణావుపగృహ్య చ. 18

ప్ర. అ. కృతాఞ్జలిః = కట్టబడిన దోసిలి కలవాడై, ఉక్తవాక్యమ్=ఇట్లు పలుకబడిన వాక్యము గల, తం ఋషిమ్ = ఆ ఋషిని, చరణౌ=పాదములను,

ఉపగృహ్య = పట్టుకొని, ఆమన్త్రయితుమ్ = వీడ్కొనుటకు, ఆరేభే = ప్రారంభించెను.

తా. మహాత్ముడైన ఆ భరద్వాజముని మాటలు విని, భరతుడు అంజలి ఘటించి అతని పాదములు స్పృశించి నమస్కరించుచు, ప్రయాణమునకు అనుమతి కోరెను. 18

మూ. తతః ప్రదక్షిణం కృత్వా భరద్వాజం పునః పునః,
భరతస్తు యయౌ శ్రీమానయోధ్యాం సహ మన్త్రిభిః. 19

ప్ర. అ. తతః = అటుపిమ్మట, శ్రీమాన్ = శ్రీమంతుడైన, భరతః = భరతుడు, పునః పునః = మాటిమాటికి, భరద్వాజమ్ = భరద్వాజుని, ప్రదక్షిణమ్ = ప్రదక్షిణమును, కృత్వా = చేసి, మన్త్రిభిస్సహ = మంత్రులలో కూడ, అయోధ్యామ్ = అయోధ్యను గూర్చి, యయౌ = వెళ్ళెను.

తా. శ్రీమంతుడైన భరతుడు, భరద్వాజునకు అనేకపర్యాయములు ప్రదక్షిణపూర్వకముగా నమస్కారము చేసి, మంత్రులతో అయోధ్యకు వెళ్ళెను.

మూ. యానైశ్చ శకటైశ్చైవ హయైర్నాగైశ్చ సా చమూః,
పునర్నివృత్తా విస్తీర్ణా భరతస్యానుయాయినీ. 20

ప్ర. అ. భరతస్య = భరతునియొక్క, విస్తీర్ణా = విశాలమైన. సా చమూ: = ఆ సేన, అనుయాయినీ = అనుసరించి వెళ్లుచున్నదై, యానైశ్చ = వాహనములతోను, శకటైశ్చైవ = బండ్లతోను, హయైః = గుఱ్ఱములతోను, నాగైశ్చ = ఏనుగులతోను, పునః = తిరిగి, నివృత్తా = మరలినది.

తా. విశాలమైన ఆ భరతుని సేన ఆతనిని వెంబడించి వాహనములతోను, బండ్లతోను, అశ్వములతోను, గజములతోను, తిరిగి అయోధ్యవైపు మరలెను. 20

మూ. తతస్తే యమునాం దివ్యాం నదీం తీర్త్వోర్మిమాలినీమ్,
దదృశుస్తాం పునః సర్వే గఙ్గాం శుభజలాం నదీమ్. 21

ప్ర. అ. తతః = అటు పిమ్మట, తే సర్వే = వారందరు, దివ్యామ్ =

శ్రేష్ఠ మైన, ఊర్మిమాలినీమ్ = తరంగముల పంక్తి గల, యమునాం నదీమ్= యమునానదిని, తీర్త్వా = దాటి, శుభజలామ్ = పవిత్ర మైన జలముగల, తాం గంగాం నదీమ్ = ఆ గంగానదిని, పునః = తిరిగి, దదృశుః = చూచిరి.

తా. పిమ్మట వారందరు తరంగముల పంక్తులతో నిండిన శ్రేష్ఠ మైన యమునానదిని దాటి, మరల పవిత్రము లైన జలములు గల, ఆ గంగానదిని చూచిరి. 21

మూ. తాం రమ్యజలసంపూర్ణాం సంతీర్య సహబాంధవః,
శృఙ్గిబేరపురం రమ్యం ప్రవివేశ ససైనికః. 22.
శృఙ్గిబేరపురాద్భూయస్తామ్ అయోధ్యాం సందదర్శ హ.

ప్ర. అ. రమ్యజలసంపూర్ణామ్ = సుందర మైన జలముతో నిండిన, తామ్ = ఆ గంగానదిని, సహబాంధవః = బంధుసమేతుడై, సంతీర్య = దాటి, ససైనికః = సైన్యముతో కూడిన వాడై, రమ్యమ్ = సుందర మైన, శృఙ్గిబేర పురమ్ = శృంగిబేరపట్టణమును, ప్రవివేశ = ప్రవేశించెను. శృఙ్గిబేరపురాత్ = శృఙ్గిబేరపురమునుండి, భూయః = తిరిగి, అయోధ్యామ్ = అయోధ్యను, సందదర్శ హ = చూచెను.

తా. భరతుడు బంధువులతోను, సైనికులతోను, కలిసి రమ్య మైన జలముతో నిండిన ఆ గంగానదిని దాటి, సుందర మైన శృంగిబేరపురమును ప్రవేశించెను. శృంగిబేరపురమునుండి బయలుదేరి వెడలి అయోధ్యానగరమును చూచెను. 22.

మూ. అయోధ్యాం చ తతో దృష్ట్వా పిత్రా భ్రాత్రా వివర్జితామ్,
భరతో దుఃఖసంతప్తః సారథిం చేదమబ్రవీత్.

ప్ర. అ. తతః = అటుపిమ్మట, భరతః = భరతుడు, పిత్రా = తండ్రి చేతను, భ్రాత్రా = సోదరునిచేతను, వివర్జితామ్ = విడువబడిన, అయోధ్యామ్ = అయోధ్యను, దృష్ట్వా = చూచి, దుఃఖసంతప్తః = దుఃఖముచేత పీడింపబడిన వాడై, సారథిమ్ = సారథిని గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. తండ్రి అన్నా లేని అయోధ్యను చూడగానే దుఃఖముచేత పీడితు డై భరతుడు సారథితో ఇట్లనెను. 23

మూ. సారథే పశ్య విధ్వస్తా సాఽయోధ్యా న ప్రకాశతే, 24
నిరాకారా నిరానన్దా దీనా ప్రతిహతస్వరా.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
త్రయోదశోత్తరశతతమః సర్గః.

ప్ర. ప. సారథే = ఓ సారథీ, విధ్వస్తా = చెడిపోయిన, సా అయోధ్యా = ఆ అయోధ్య, నిరాకారా = మంచి ఆకారము లేనిదై, నిరానన్దా = ఆనందశూన్యమై, దీనా = దైన్యముతో కూడినదై, ప్రతిహతస్వరా = కొట్టబడిన స్వరము గలదై, న ప్రకాశతే = ప్రకాశించుటలేదు. పశ్య = చూడుము.

తా. ఓ సారథీ! ఆ అయోధ్యానగరము పూర్తిగా చెడిపోయి, మంచి ఆకారము లేక, ఆనందవిహీనమై, దైన్యముతో మంచి ధ్వను లన్నియు నశించి ఏ మాత్రము ప్రకాశించుట లేదు. 24

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో నూటపదమూడవ సర్గ సమాప్తము.

అథ చతుర్ధోత్తరశతతమః సర్గః

[భరతు డయోధ్యా మురవస్థను చూచుట. అంతఃపురము ప్రవేశించి మూర్ఛితుడగుట.]

మూ. స్నిగ్ధగమ్భీరఘోషేణ స్యన్దనేనోపయాన్ ప్రభుః,
అయోధ్యాం భరతః క్షిప్రం ప్రవివేశ మహాయశాః. 1

ప్ర. అ. మహాయశాః=గొప్ప కీర్తి గలవాడు, ప్రభుః=ప్రభువు అయిన, భరతః = భరతుడు, స్నిగ్ధగమ్భీరఘోషేణ = ఇంపైన, గంభీర మైన, ధ్వని గల, స్యన్దనేన = రథముచేత, ఉపయాన్ = ప్రయాణము చేయుచు, క్షిప్రమ్= శీఘ్రముగా, అయోధ్యామ్ = అయోధ్యను, ప్రవివేశ = ప్రవేశించెను.

తా. గొప్ప కీర్తి గలవాడు, ప్రభువు అయిన భరతుడు చెవుల కింపైన గంభీరధ్వని గల రథముపై ప్రయాణము చేసి అయోధ్యలోనికి ప్రవేశించెను.

మూ. బిడాలోలూకచరితామాలీననరవారణామ్.
తిమిరాభ్యాహతాం కాలీమప్రకాశాం నిశామివ. 2

ప్ర. అ. బిడాలోలూకచరితామ్ = పిల్లులచేతను, గుడ్లగూబలచేతను, సంచరింపబడినదీ, ఆలీననరవారణామ్ = అణగిన నరులు, గజములు కలదీ, తిరాభ్యాహతామ్ = చీకటిచేత కొట్టబడి, అప్రకాశామ్=ప్రకాశము లేని, కాళీమ్ =నల్లగా ఉన్న, నిశామివ = రాత్రి వలె ఉన్నదీ అయిన, అయోధ్యలోనికి ప్రవేశించెను.

(ఈ శ్లోకము మొదలు 20 వ శ్లోకము వరకు ఉన్న పందొమ్మిది శ్లోకములకు మొదటి శ్లోకముతో అన్వయము. ఆ శ్లోకము లోని "అయోధ్యామ్" అనువానికి ఈ శ్లోకములోని విశేషము లన్నీ అన్వయించును).

తా. ఆ అయోధ్యలో పిల్లులు, గుడ్లగూబలు, తిరుగుచుండెను. మనుష్యులు గాని, ఏనుగులు గాని బయట సంచరించుటలేదు. అందుచేత, చీకటి అవరించగా ప్రకాశము లేని నల్లని రాత్రి వలె ఉండెను. 2

మూ. రాహుశత్రోః ప్రియాం పత్నీం శ్రియా ప్రజ్వలితప్రభామ్,
గృహీతాభ్యుత్థితేనైకాం రోహిణీమివ పీడితామ్. 3

ప్ర. ఆ. శ్రియా = కాంతితో, ప్రజ్వలితప్రభామ్=వెలుగొందుచున్న కాంతి గలది, అభ్యుత్థితేన=ఎదురుగా నిలిచిన, గ్రహేన = క్రూరగ్రహముచేత, పీడితామ్=పీడింపబడినది, రాహుశత్రోః=రాహువుయొక్క శత్రువు అయిన చంద్రుని యొక్క, ప్రియామ్=ప్రియ మైన, పత్నీమ్ = భార్యా అయిన, ఏకామ్ = ఏకాకినిగా ఉన్న, రోహిణీమివ=రోహిణి వలె ఉన్న, అయోధ్యను ప్రవేశించెను.

తా. ప్రకాశించుచున్న కాంతి గలదీ, ఎదురుగా నిలిచిన క్రూరగ్రహము చేత పీడింపబడినదీ, చంద్రుని ప్రియభార్యా అయిన రోహిణి వలె ఆ అయోధ్య కాంతివిహీనముగా ఉండెను. 3

మూ. అల్పోష్ణక్షుబ్ధసలిలాం ఘర్మోత్తప్తవిహఙ్గమామ్,
లీనమీనఝషగ్రాహాం కృశాం గిరినదీమివ. 4

తా. అల్పోష్ణక్షుబ్ధసలిలాం=అల్పమై, ఉష్ణమై, కరిగిపోయిన ఉదకము కలదీ, ఘర్మోత్తప్తవిహఙ్గమామ్ = ఎండచేత తపింపచేయబడిన పక్షులు కలదీ, లీనమీనఝషగ్రాహామ్=అణగిపడి యున్న మత్స్యములు, పెద్ద మత్స్యములు మొసళ్లు కలదీ, కృశామ్=కృశించినదీ అయిన, గిరినదీమివ=పర్వతనది వలె నున్న అయోధ్యను ప్రవేశించెను.

తా. వేడెక్కి కరగిపోయిన స్వల్ప మైన జలముతో, పక్షు లన్నీ ఎండకు బాధపడుచుండగా, మీనములు, పెద్దమత్స్యములు, మొసళ్లు అడుగున అణగి వడి యున్న కృశించిన పర్వతనది వలె ఆ అయోధ్య శోభావిహీన మై ఉండెను. 4

మూ. విధూమామివ హేమాభామధ్వరాగ్నేః సముత్థితామ్,
హవిరభ్యుక్షితాం పశ్చాచ్ఛిఖాం విప్రలయం గతామ్. 5

ప్ర. అ. విధూమామ్ = ధూమము లేనిది, హేమాభామ్ = బంగారము

వంటి కాంతి గలది, సముత్థితామ్ = పైకి లేచినది, పశ్చాత్ = పిమ్మట, హవిర భ్యుక్షితామ్ = హవిస్సుచేత తడపబడినది, విప్రలయమ్=నాశమును, గతామ్= పొందినది అయిన, అధ్వరాగ్నేః = యజ్ఞమునందలి అగ్నియొక్క, శిఖామివ =శిఖ వలె ఉన్న. అయోధ్యను ప్రవేశించెను.

తా. ప్రారంభమున పైకి ఎగురుచు, ధూమము లేకపోవుటచే బంగారము వలె ప్రకాశించుచు, పిదప హవిస్సు వేయగనే ఆరిపోయిన యజ్ఞమునందలి అగ్ని శిఖ వలె ఆ అయోధ్య శోభావిహీనమై ఉండెను. 5

మూ. విధ్వస్తకవచాం రుగ్ణగజవాజిరథధ్వజామ్,
హతప్రవీరామాపన్నాం చమూమివ మహాహవే. 6

ప్ర. అ. మహాహవే = గొప్పయుద్ధమునందు, విధ్వస్తకవచామ్=నశింప చేయబడిన కవచములు కలది, రుగ్ణగజవాజిరథధ్వజామ్ = దెబ్బ తిన్న గజ ములు, అశ్వములు, రథములు, ధ్వజములు కలది, హతప్రవీరామ్=చంపబడిన ఉత్తమ వీరులు కలది, ఆపన్నామ్=ఆపద చెందినదీ అయిన, చమూమివ= సేన వలె ఉన్న, అయోధ్యను ప్రవేశించెను.

తా. ఘోరయుద్ధమునందు కవచము లన్నీ బ్రద్దలై, వీనుగులు, గుఱ్ఱ ములు, రథములు, ధ్వజములు, క్రింద పడి, ఉత్తమవీరు లందరు మరణించగా గొప్ప ఆపదలో ఉన్న సైన్యము వలె ఆ అయోధ్య భయంకరముగా కనబడు చుండెను. 6

మూ. సఫేనాం సస్వనాం భూత్వా సాగరస్య సముత్థితామ్,
ప్రశాన్తమారుతోద్ధూతాం జలోర్మిమివ నిస్స్వనామ్. 7

ప్ర. అ. సఫేనామ్ = నురుగుతో కూడినది, సస్వనామ్ = ధ్వనితో కూడి నది, భూత్వా = అయి, సముత్థితామ్ = లేచిన, ప్రశాన్తమారుతోద్ధూతామ్ = ప్రశాంత మైన వాయువుచే చెదరగొట్టబడిన, నిస్స్వనామ్=ధ్వనిలేని, సాగరస్య =సముద్రముయొక్క, జలోర్మిమివ=తరంగము వలె ఉన్న అయోధ్యను ప్రవే శించెను.

తా. ఎక్కువ నురుగుతోను, ధ్వనితోను లేచి, ఇంతలో ప్రశాంత మైన

వాయువు చెదరగొట్టుటచే, ధ్వని లేకుండా పోయిన సముద్రతరంగము వలె ఆ అయోధ్య ఎట్టి ధ్వనులు లేకుండ ఉండెను. 7

మూ. త్యక్తా్వ యజ్ఞాయుధైః సర్వైరభిరూపైశ్చ యాజకైః,
సుత్యా్యకాలే వినిర్వృత్తే వేదిం గతరవామివ. 8

ప్ర. అ. సర్వైఃసమస్తమైన, యజ్ఞాయుధైఃయజ్ఞములకు సంబంధించిన ఉపకరణములచేతను, అభిరూపైఃతగిన, యాజకైఃఋత్విక్కులచేతను, సుత్యా్యకాలేయాగసమాప్తిదివసము, వినిర్వృత్తేగడిచిపోయిన దగుచుండగా, త్యక్తామ్విడువబడిన, గతరవామ్పోయిన ధ్వనిగల, వేదిమ్ ఇవవేదికవలె ఉన్న అయోధ్యను చూచెను.

తా. యాగసమాప్తిదినము గడచిన పిమ్మట, చుట్టు ప్రక్కల యజ్ఞములకు సంబంధించిన ఉపకరణములు, ఉత్తము లైన ఋత్విక్కులు లేకపోవుటచే, నిశ్శబ్దముగా నున్న వేదిక వలె అయోధ్య ఉండెను. 8

మూ. గోష్ఠమధ్యే స్థితామార్తామచరస్తీం తృణం నవమ్,
గోవృషేణ పరిత్యక్తాం గవాం పత్నీమివోత్సుకామ్. 9

ప్ర. అ. గోవృషేణ = వృషభముచేత, పరిత్యక్తామ్ = విడువబడినది, ఉత్సుకామ్=ఆ వృషభమునం దాసక్తి కలది, గవామ్=గోవులయొక్క, గోష్ఠమధ్యే=(గో)శాల మధ్యయందు, స్థితామ్ = ఉన్నది, ఆర్తామ్=పీడితురాలైనది, నవం=నూతన మైన, తృణమ్=గడ్డిని, అచరస్తీం=మేయని, పత్నీమివ=వృషభముయొక్క భార్య వలె ఉన్న ఆయోధ్యను, ప్రవేశించెను.

తా. ఆ అయోధ్య, వృషభము దూరముగా వెళ్ళిపోగా, దానిపై అధికమైన ఆసక్తితో ఆర్తురాలై, గోష్ఠమధ్యములో నిలచి, కొత్త తృణమును మేయని గోవు వలె ఉండెను. 9

మూ. ప్రభాకరాద్యైఃసుస్నిగ్ధైఃప్రజ్వలద్భిరివోత్తమైఃజాత

నవి ఆయిన, ప్రభాకరాద్యైః=పద్మరాగము మొద లైన, మణిభిః=మాణిక్యముల చేత, వియుక్తామ్=విడువబడిన, నవామ్ = నూతన మైన, ముక్తావళీమివ=ముత్యముల హారముల వలె ఉన్న, ఆయోధ్యను ప్రవేశించెను.

తా. ఆ అయోధ్య, చాలా నున్నగా ఉన్నవీ (అందమైనవీ) జ్వలించుచున్నట్లున్నవీ, మంచి జాతికి చెందినవీ ఆయిన వద్మరాగాదిమణులు లేని కొత్త ముత్యాలహారము వలె ఉండెను. 10

మూ. సహసా చలితాం స్థానాన్మహీం పుణ్యక్షయాద్గతామ్,
సంవృతద్యుతివిస్తారాం తారామివ దివశ్చ్యుతామ్. 11

ప్ర. అ. పుణ్యక్షయాత్=పుణ్యము క్షీణించుటవలన, స్థానాత్=స్థానమునుండి, చలితామ్=చలించినది, సహసా = వెంటనే, మహీమ్=భూమిని, గతామ్ =పొందినది, సంవృతద్యుతివిస్తారామ్ = తగ్గిన కాంతియొక్క విస్తారము కలది, దివః = ఆకాశమునుండి, చ్యుతామ్ = జారినది అయిన, తారామివ = నక్షత్రము వలె ఉన్న అయోధ్యను ప్రవేశించెను.

తా. ఆ అయోధ్య పుణ్యము క్షీణించుటచే స్థానమునుండి చలించి, కాంతియంతయు నశించగా ఆకాశమునుండి జారి తటాలున భూమిపై పడిన నక్షత్రము వలె ఉండెను. 11

మూ. పుష్పనద్ధాం వసన్తాన్తే మత్తభ్రమరనాదితామ్,
ద్రుతదావాగ్నివిష్లుష్టాం క్లాన్తాం వనలతామివ. 12

ప్ర. అ. వసన్తాన్తే = వసన్తఋతువు అంతమునందు, ద్రుతదావాగ్నివిష్లుష్టామ్ = వేగముగా వచ్చిన దావాగ్నిచే వేడెక్కించబడినది, పుష్పనద్ధామ్ = పుష్పములచేత వ్యాప్తమైనదీ, మత్తభ్రమరనాదితామ్ = మదించిన తుమ్మెదలచే ధ్వనింపచేయబడినది, క్లాన్తామ్=వాడిపోయినది అయిన, వనలతామివ=వనలత వలె ఉన్న అయోధ్యను ప్రవేశించెను.

తా. పుష్పములతో నిండి, మదించిన తుమ్మెదల రొజతో కూడిన వనలత, వసన్తాంతమునందు దావాగ్నిచే వేడెక్కి, ఏ విధముగా వాడిపోవునో అయోధ్య ఆ విధముగా ఉండెను. 12

మూ. సమ్మార్జనిగమాం స్తబ్ధాం సంక్షిప్తవిపణాపణామ్,
ప్రచ్ఛన్నశశినక్షత్రాం ద్యామివామ్బుధరైర్వృతామ్.

ప్ర. అ. సమ్మార్జనిగమామ్ = ఏ పనులు జరుగని కార్యాలయములు కలది, స్తబ్ధామ్ = నిశ్చలముగా నున్నది, సంక్షిప్తవిపణాపణామ్ = మూసివేయ బడిన విక్రయస్థానములు, అంగళ్లు కలది, అమ్బుధరైః = మేఘములచే, వృతామ్ = ఆవృత మైన. ప్రచ్ఛన్నశశినక్షత్రామ్ = కప్పబడిన చంద్రనక్షత్రములు గల, ద్యామివ = ఆకాశమువలె నున్న, అయోధ్యను ప్రవేశించెను.

తా. అయోధ్యలోని కార్యాలయము లన్నీ ఏ పనులు లేకుండా ఉండెను. అంగళ్లు, అంగళ్లున్న వీథులు మూత బడి ఉండెను. ఈ విధముగా స్తబ్ధమై ఉన్న అయోధ్య మేఘము లావరించగా, చంద్రుడు, నక్షత్రములు కనబడకుండా పోయిన ఆకాశము వలె ఉండెను. 13

మూ. క్షీణపానోత్తమైర్భగ్నైః శరావైరపి సంవృతామ్,
హతశౌణ్డామివాకాశే పానభూమిమసంస్కృతామ్. 14

ప్ర. అ. ఆకాశే = బయట, క్షీణపానోత్తమైః = క్షీణ మైన ఉత్తమపానీయ ములు గల, భగ్నైః = బ్రద్ద లైన, శరావైః = పానపాత్రలచేత, అభిసంవృతామ్ = వా ప్త మైన, హతశౌణ్డామ్ = చంపబడిన పానశాలాధ్యక్షుడు గల, ధ్వస్తామ్ = ధ్వస్త మైన, అసంస్కృతామ్ = సంస్కరింపబడని, పానభూమిమ్ ఇవ = పానభూమి వలె ఉన్న అయోధ్యను ప్రవేశించెను.

తా. చుట్టును బ్రద్ద లైన ఉత్తమపానపాత్రలు పడి ఉండగా, సంస్కా రము లేక, శాలాధ్యక్షుడు మరణించిన పానభూమి వలె అయోధ్య కాంతివిహీన మై ఉండెను. 14

మూ. వృక్షభూమితలాం నిమ్నాం వృక్షపాత్రైశ్చ సమావృతామ్,
ఉపయుక్తోదకాం భగ్నాం ప్రపాం నిపతితామివ. 15

ప్ర. అ. వృక్షభూమితలామ్ = పగిలిన నేల కలది, వృక్షపాత్రైశ్చ = పగిలిన పాత్రలతో, సమావృతామ్ = ఆవరింపబడినది, నిమ్నామ్ = పల్లముగా నున్నది, ఉపయుక్తోదకామ్ = ఉపయోగింపబడిన ఉదకము కలది, భగ్నామ్ = భగ్న

మైనది, నిపతితామ్=పడిపోయినది ఆయిన, ప్రపామివ=చలివెందల వలె నున్న అయోధ్యను ప్రవేశించెను.

తా. నేల పగిలి పల్లమై పోగా, బద్ద లైన పాత్రలు ఇటు అటు పడి ఉండగా, త్రాగుటకు జలము లేక, విరిగి నేలపై బడిన చలివెందల వలె ఆ అయోధ్య కనబడుచుండెను. 15

మూ. విపులాం వితతాం చైవ యుక్తపాశాం తరస్వినామ్,
భూమౌ బాణై ర్వినిష్కృత్తాం పతితాం జ్యామివాయుధాత్.

ప్ర. అ. విపులామ్ = విశాల మైనది, వితతామ్ = వ్యాపించినది, యుక్త పాశామ్=తగిన త్రాళ్లు గలది, తరస్వినామ్ = బలవంతులయొక్క, బాణైః = బాణములచేత, వినిష్కృత్తామ్ = ఖండింపబడినది, ఆయుధాత్ = ఆయుధము నుండి, భూమౌ = భూమియందు, పతితామ్ = పడినది ఆయిన, జ్యామివ=నారి వలె ఉన్న అయోధ్యను ప్రవేశించెను.

తా. దీర్ఘము, తగిన త్రాళ్ళు కలది అయిన విశాల మైన నారి బలవంతుల బాణములచే చేదింపబడి, ధనుస్సునుండి నేలపై పడిన ఎట్లుండునో అయోధ్య ఆ విధముగా ఉండెను. 16

మూ. సహసా యుద్ధశౌణ్డేన హయారోహేణ వాహితామ్,
నిహతాం ప్రతిసైన్యేన వడవామివ పాతితామ్. 17

ప్ర. అ. యుద్ధశౌణ్డేన = యుద్ధమునందు శూరు డైన, హయారోహేణ= గుర్రము నెక్కువానిచేత, సహసా = హఠాత్తుగా, వాహితామ్ = తనను మోయు నట్లు చేయబడినది, ప్రతిసైన్యేన=శత్రుసైన్యముచేత, నిహతామ్=చంపబడినది, పాతితామ్=పడగొట్టబడినది అయిన, వడవామివ = ఆడ గుఱ్ఱము వలె ఉన్న అయోధ్యను చూచెను.

తా. యుద్ధశూరు డైన రౌతు తటాలున ఎక్కి, యుద్ధరంగమునకు తీసు కొనిపోగా, అక్కడ శత్రువులచే చంపబడి, నేలపై పడిన ఆడగుఱ్ఱము వలె ఆ అయోధ్య కనబడెను. 17

మూ. శుష్కతోయాం మహామత్స్యైః కూర్మైశ్చ బహుభిర్వృతామ్,
ప్రభిన్నతటవిస్తీర్ణాం వాపీమివ హృతోత్పలామ్. 18

ప్ర. అ. శుష్కతోయామ్=ఎండిన ఉదకము కలది, బహుభిః = అనేక మైన, మహామత్స్యైః = గొప్ప మత్స్యములతోను, కూర్మైశ్చ = కూర్మముల తోను, వృతామ్=నిండినది, ప్రభిన్నతటవిస్తీర్ణామ్=పగిలిన తటములచే వ్యాప్త మైనది, హృతోత్పలామ్=హరింపబడిన కలువలు కలది అయిన, వాపీమివ = దిగుడుబావి వలె ఉన్న అయోధ్యను ప్రవేశించెను.

తా. నీరు ఎండిపోయి, అనేక మైన పెద్ద పెద్ద మత్స్యములు, కూర్మములు, బయటపడి ఉండగా, చుట్టుప్రక్కల నున్న తీరప్రదేశము బీటలువారియున్న, ఉత్పలములు లేని, దిగుడుబావి వలె ఆ అయోధ్యానగరము కాంతివిహీనమై ఉండెను. 18

మూ. పురుషస్యాప్రహృష్టస్య ప్రతిషిద్ధానులేపనామ్,
సంతప్తామివ శోకేన గాత్రయష్టిమభూషణామ్. 19

ప్ర. అ. ప్రతిషిద్ధానులేపనాం = విడువబడిన మైపూత కలది, శోకేన = దుఃఖముచేత, సంతప్తామ్=తపింపచేయబడినది, అభూషణామ్=అలంకారములు లేనిది ఆయిన, అప్రహృష్టస్య = దుఃఖితు డైన, పురుషస్య = పురుషునియొక్క, గాత్రయష్టిమివ=శరీరము వలె ఉన్న, అయోధ్యను ప్రవేశించెను.

తా. పైన పూసుకొను చందనాదులు పూయక, భూషణములు ధరించక, శోకముతో బాధపడుచున్న దుఃఖితు డైన పురుషుని శరీరము వలె ఆ అయోధ్య ఉండెను. 19

మూ. ప్రావృషి ప్రవిగాఢాయాం ప్రవిష్టస్యాభ్రమణ్డలమ్,
ప్రచ్ఛన్నాం నీలజీమూతైర్భాస్కరస్య ప్రభామివ. 20

ప్ర. అ. ప్రవిగాఢాయామ్ = బాగా ముదిరిన, ప్రావృషి = వర్షకాలమునందు, అభ్రమణ్డలమ్=మేఘమండలమును, ప్రవిష్టస్య=ప్రవేశించిన, భాస్కరస్య =సూర్యునియొక్క, నీలజీమూతైః = నల్లని మేఘముల చేత, ప్రచ్ఛన్నామ్ = కప్పబడిన, ప్రభామివ=కాంతి వలె ఉన్న, అయోధ్యను ప్రవేశించెను.

తా. మంచి వర్షకాలమునందు, సూర్యుడు మేఘమండలములో ప్రవేశించగా నల్లని మేఘములచే కప్పబడిన సూర్యుని కాంతి వలె ఆ అయోధ్య ఉండెను. 20

మూ. భరతస్తు రథస్థః సన్ శ్రీమాన్ దశరథాత్మజః,
వాహయన్తం రథశ్రేష్ఠం సారథిం వాక్యమబ్రవీత్. 21

ప్ర. అ. శ్రీమాన్ = శ్రీమంతుడు, దశరథాత్మజః = దశరథుని కుమారుడు ఐన, భరతస్తు = భరతు డైతే, రథస్థస్సన్ = రథముపై ఉన్నవాడై, రథశ్రేష్ఠమ్ = శ్రేష్ఠ మైన రథమును, వాహయన్తమ్ = నడిపించుచున్న, సారథిమ్ = సారథిని గూర్చి, వాక్యమ్ = వాక్యమును, అబ్రవీత్ = పలికెను.

తా. శ్రీమంతుడు, దశరథుని పుత్రుడు అయిన భరతుడు, రథమునందు కూర్చుండి, ఆ రథశ్రేష్ఠమును నడిపించుచున్న సారథితో, ఇట్లు పలికెను. 21

మూ. కిం ను ఖల్వద్య గమ్భీరో మూర్ఛితో న నిశమ్యతే,
యథాపురమయోధ్యాయాం గీతవాదిత్రనిస్వనః. 22

ప్ర. అ. అయోధ్యాయామ్ = అయోధ్యయందు, అద్య = నేడు, యథాపురమ్ = పూర్వమునందు వలె, గమ్భీరః = గంభీరమూ, మూర్ఛితః = సర్వత్ర వ్యాప్తమూ అయిన, గీతవాదిత్రనిస్వనః = గీతములయొక్క, వాద్యములయొక్క ధ్వని, న నిశమ్యతే = వినబడుట లేదు. కిం ను ఖలు = ఏమి కారణమో !

తా. అయోధ్యానగరములో ఇపుడు గంభీర మైన గీతవాద్యాదుల ధ్వని పూర్వమునందు వలె సర్వత్ర వ్యాపించి వినబడుట లేదు. కారణ మేమో ! 22

మూ. వారుణీమదగన్ధశ్చ మాల్యగన్ధశ్చ మూర్ఛితః,
ధూపితాగరుగన్ధశ్చ న ప్రవాతి సమన్తతః. 23

ప్ర. అ. వారుణీమదగన్ధశ్చ = మద్యముయొక్క మదగంధము, మాల్యగన్ధశ్చ = పుష్పమాలికల సువాసన, ధూపితాగరుగన్ధశ్చ = ధూపము వేయబడిన అగరువుయొక్క సువాసన, సమన్తతః = అంతటను, మూర్ఛితః = వ్యాపించినదై, న ప్రవాతి = వీచుటలేదు.

తా. మద్యగంధము, పుష్పమాలల సుగంధము, అగరుధూపముల సుగంధము అంతటను వ్యాపించి గుబాళించుటలేదు. 23

మూ. యానప్రవరఘోషశ్చ స్నిగ్ధశ్చ హయనిస్వనః,
ప్రమత్తగజనాదశ్చ మహాంశ్చ రథనిస్వనః. 24
నేదానీం శ్రూయతే పుర్యామస్యాం రామే వివాసితే.

ప్ర. అ. రామే = రాముడు, వివాసితే = దూరముగా పంపబడినవా డగుచుండగా, ఇదానీమ్ = ఇపుడు, అస్యాం పుర్యామ్ = ఈ పట్టణమునందు, యానప్రవరఘోషశ్చ=శ్రేష్ఠ మైన వాహనముల ధ్వని, స్నిగ్ధః=మధుర మైన, హయనిస్వనశ్చ=గుఱ్ఱముల ధ్వని, ప్రమత్తగజనాదశ్చ = మదించిన ఏనుగుల ధ్వని, మహాన్=గొప్ప దైన, రథనిస్వనః చ = రథధ్వని, న శ్రూయతే = వినబడుటలేదు.

తా. రాముడు విడిచివెళ్ళిపోవుటచే, ఇపుడు ఈ నగరమునందు, శ్రేష్ఠ మైన వాహనముల ధ్వని, మధుర మైన అశ్వముల ధ్వని, మదించిన గజముల ధ్వని, గొప్ప రథధ్వని వినబడుటలేదు. 24

మూ. చన్దనాగరుగన్ధాంశ్చ మహార్హాశ్చ నవస్రజః, 25
గతే హి రామే తరుణాః సంతప్తా నోపభుఞ్జతే.

ప్ర. అ. రామే=రాముడు, గతే=వెళ్ళిపోయినవా డగుచుండగా, తరుణాః =యువకులు, సంతప్తాః=దుఃఖపడుచున్న వారై, చన్దనాగరుగన్ధాంశ్చ=చందనాగరుగంధములను, మహార్హాః=శ్రేష్ఠ మైన, నవస్రజశ్చ = నూతన మైన పుష్పమాలలను, నోపభుఞ్జతే = అనుభవించుటలేదు.

తా. రాముడు అయోధ్యను విడిచి వెళ్ళిపోయిన పిమ్మట దుఃఖాక్రాంతు లైన యువకులు చందనమును, అగరువును, ఇతర సుగంధద్రవ్యములను, శ్రేష్ఠము లైన క్రొత్త పుష్పమాలలను ధరించుటలేదు. 25

మూ. బహిర్యాత్రాం న గచ్ఛన్తి చిత్రమాల్యధరా నరాః, 27
నోత్సవాః సంప్రవర్తన్తే రామశోకార్దితే పురే.

ప్ర. అ. రామశోకార్దితే = రామవిరహదుఃఖముచే పీడింపబడిన, పురే=

పట్టణమునందు, నరాః = నరులు, చిత్రమాల్యధరాః = చిత్రము లైన పుష్ప మాలలు ధరించినవారై, బహిః = బయటకు, యాత్రామ్ = విలాసయాత్రలను గూర్చి, న గచ్ఛన్తి = వెళ్లుటలేదు. ఉత్సవాః = ఉత్సవములు, న సంప్రవర్తన్తే జరుగుటలేదు.

తా. ఈ అయోధ్యానగరము రామశోకముచే పీడితమై ఉన్నది. పౌరులెవ్వరు వివిధము లైన పుష్పమాలలు ధరించి, విలాసయాత్రకై బయటకు వెళ్లుటలేదు. ఉత్సవము లేమియు జరుగుటలేదు. 27

మూ. సహ నూనం మమ భ్రాత్రా పురస్యాస్య ద్యుతిర్గతా, 28
న హి రాజత్యయోధ్యేయం సాసారేవార్జునీ క్షపా.

ప్ర. అ. అస్య పురస్య = ఈ పట్టణముయొక్క, ద్యుతిః = కాంతి, మమ = నాయొక్క, భ్రాత్రా సహ = సోదరునితో కూడ, గతా = వెళ్ళిపోయినది. నూనమ్ = నిశ్చయము. ఇయమ్ = ఈ, అయోధ్యా = అయోధ్య, సాసారా = = ధారావర్షముతో కూడిన, ఆర్జునీ = శుక్లపక్షమునకు సంబంధించిన, క్షపా ఇవ = రాత్రి వలె, న రాజతి హి = ప్రకాశించుటలేదు కదా!

తా. శోభ అంతా నా సోదరునితో కలిసి, ఈ పురమును విడచి వెళ్ళిపోయినది. నిశ్చయము. ధారావర్షము పడుచున్నపుడు, కృష్ణపక్షరాత్రివలె ఈ ఈ అయోధ్యానగరము ప్రకాశించుటలేదు. 28

మూ. కదా ను ఖలు మే భ్రాతా మహోత్సవ ఇవాగతః, 29
జనయిష్యత్యయోధ్యాయాం హర్షం గ్రీష్మ ఇవామ్బుదః.

ప్ర. అ. మే భ్రాతా = నా సోదరుడు, మహోత్సవ ఇవ = మహోత్సవము వలె, ఆగతః = వచ్చినవాడై, గ్రీష్మే = గ్రీష్మఋతువునందు, అమ్బుదః ఇవ = మేఘము వలె, అయోధ్యాయామ్ = అయోధ్యయందు, హర్షమ్ = ఆనందమును, కదా = ఎపుడు, జనయిష్యతి ను ఖలు = పుట్టించునో!

తా. నా సోదరు డైన రాముడు మహోత్సవము వలె వచ్చి గీష్మకాలమునందు మేఘము వలె, అయోధ్యకు ఎపుడు ఆనందమును కలుగచేయునో కదా!

మూ. తరుణైశ్చారువేషైశ్చ నరైరున్నతగామిభిః, 30
సంపతద్భిరయోధ్యాయాం నాభిభాన్తి మహాపథాః.

ప్ర. అ అయోధ్యాయామ్ = అయోధ్యలో, మహాపథాః = విశాలమార్గములు, చారువేషైః = సుందర మైన వేషములు గల, ఉన్నతగామిభిః = నిటారుగా నిలిచి నడచుచున్న, సంపతద్భిః = గుంపులుగా వచ్చి పడుచున్న, తరుణైః = యువకు లైన, నరైః = నరులతో. నాభిభాన్తి = ప్రకాశించుటలేదు.

తా. అయోధ్యలోని విశాలమార్గములు, అంద మైన వేషములు ధరించి సగర్వముగా నడచుచున్న యువకు లైన నరులతో ప్రకాశించుటలేదు. 30

మూ. ఏవం బహువిధం జల్పన్ వివేశ వసతిం పితుః, 31
తేన హీనాం నరేన్ద్రేణ సింహహీనాం గుహామివ.

ప్ర. అ. ఏవమ్ = ఇట్లు, బహువిధమ్ = అనేకవిధములుగా, జల్పన్ = మాటలాడుచు, తేన = ఆ, నరేన్ద్రేణ = రాజుతో, హీనామ్ = శూన్య మైనదీ, సింహహీనామ్ = సింహముచే విడువబడిన, గుహామివ = గుహ వలె ఉన్నదీ అయిన, పితుః = తండ్రియొక్క, వసతిమ్ = నివాసమును, వివేశ = ప్రవేశించెను.

తా. భరతు డిట్లు అనేకవిధములుగా మాట్లాడుచు తండ్రి గృహములోనికి ప్రవేశించెను. దశరథమహారాజు లేకపోవుటచే ఆ గృహము సింహము లేని గుహ వలె ఉండెను. 31

మూ. తదా తదన్తఃపురముజ్ఝితప్రభం
సురైరివోత్సృష్టమభాస్కరం దినమ్,
నిరీక్ష్య సర్వం తు వివిక్తమాత్మవాన్
ముమోచ బాష్పం భరతః సుదుఃఖితః. 32

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
చతుర్దశోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. తదా = అపుడు, ఆత్మవాన్ = బుద్ధిమంతుడైన, భరతః = భరతుడు, సురైః = దేవతలచేత, ఉత్సృష్టమ్ = విడువబడిన, అభాస్కరమ్ =

సూర్యుడు లేని, దినమివ = దివసము వలె నున్న, ఉజ్ఝిత్రప్రభమ్ = విడువబడిన కాంతి గల, వివిక్తమ్=శూన్య మైన, సర్వమ్=సమస్త మైన, తత్ అన్తఃపురమ్ ఆ అంతఃపురమును, నిరీక్ష్య = చూచి, బాష్పమ్ = కన్నీటిని, ముమోచ = విడచెను.

తా. ఆత్మస్థైర్యవంతు డైన ఆ భరతుడు, సూర్యుడు లేక దేవతలుకూడ విడిచివేసిన దివసము వలె, కాంతిరహిత మై శూన్యముగా ఉన్న ఆ అంతఃపురము నంతను చూచి కన్నీళ్ళు విడచెను. 32

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యకాండలో నూటపదునాల్గవ సర్గ సమాప్తము.

అథ షడ్బదశోత్తరశతతమః సర్గః

[భరతుడు నందిగ్రామమున కేగి రామపాదుకలకు రాజ్యాభిషేక మొనర్చి, రాజకార్యములను వానికే నివేదించుచు కార్యములు నిర్వహించుట.]

మూ. తతో నిక్షిప్య మాతృశ్చ స అయోధ్యాయాం దృఢవ్రతః,
భరతః శోకసంతప్తో గురూనిదమథాబ్రవీత్. 1

ప్ర. అ. దృఢవ్రతః = దృఢమైన వ్రతము గల, సః భరతః = ఆ భరతుడు, తతః = అటుపిమ్మట, మాతృశ్చ = తల్లులను, అయోధ్యాయామ్ = అయోధ్యయందు, నిక్షిప్య = ఉంచి, శోకసంతప్తః = శోకముచేత తపింపచేయబడినవాడై, గురూన్ = గురువులను గూర్చి, అథ = అటుపిమ్మట, అబ్రవీత్ = పలికెను.

తా. దృఢమైన వ్రతము గల భరతుడు తల్లులను అయోధ్య చేర్చిన పిదప, శోకసంతప్తుడై, వసిష్ఠాదిగురువులతో ఇట్లు చెప్పెను. 1

మూ. నన్దిగ్రామం గమిష్యామి సర్వానామన్త్రయేఽద్య వః,
తత్ర దుఃఖమిదం సర్వం సహిష్యే రాఘవం వినా. 2

ప్ర. అ. అద్య = ఇపుడు, నన్దిగ్రామమ్ = నందిగ్రామము గూర్చి, గమిష్యామి = వెళ్లగలను. వః = మిమ్ములను, సర్వాన్ = అందరిని, ఆమన్త్రయే = వీడ్కొలుపుచున్నాను. తత్ర = అక్కడ, రాఘవం వినా = రాముడు లేకపోవుటచే కలిగిన, ఇదమ్ = ఈ, సర్వమ్ = సమస్తమైన, దుఃఖమ్ = దుఃఖమును, సహిష్యే = సహించగలను.

తా. నేను ఇపుడు బయలుదేరి నందిగ్రామమునకు వెళ్లుచున్నాను.

మిమ్ముల నందరిని పీడ్కొనుచున్నాను. రాముడు లేకపోవుటచే కలిగిన ఈ దుఃఖము నంతను ఆక్కడ సహించెదను. 2

మూ. గతశ్చ వా దివం రాజా వనస్థశ్చ గురుర్మమ,
రామం ప్రతీక్షే రాజ్యాయ స హి రాజా మహాయశాః.

ప్ర. అ రాజా = రాజు, దివమ్ = స్వర్గమును గూర్చి, గతః = వెళ్ళినాడు. మమ గురుః = నా అన్నగారు, వనస్థః = వనములో ఉన్నాడు. రాజ్యాయ = రాజ్యము కొరకు, రామమ్ = రాముని, ప్రతీక్షే = నిరీక్షించుచున్నాను. మహాయశాః = గొప్ప కీర్తి గల, సః = ఆతడే, రాజా హి = రాజు కదా!

తా. దశరథమహారాజు స్వర్గస్థు డైనాడు. అన్నగారు వనములో ఉన్నాడు. నేను రాజ్యముచేయుటకొరకు రామునికై వేచి యుండెదను. మహాయశస్కులయైన ఆతడే రాజు కదా! 3

మూ. ఏతచ్ఛ్రుత్వా శుభం వాక్యం భరతస్య మహాత్మనః,
అబ్రువన్మన్త్రిణస్సర్వే వసిష్ఠశ్చ పురోహితః. 4

ప్ర. అ. మహాత్మనః = మహాత్ము డైన, భరతస్య = భరతునియొక్క, శుభమ్ = మంగళకర మైన, ఏతత్ = ఈ వాక్యమ్ = వాక్యమును, శ్రుత్వా = విని, సర్వే = సమస్త మైన, మన్త్రిణః = మంత్రులు, పురోహితః = పురోహితు డైన, వసిష్ఠశ్చ = వసిష్ఠుడు, అబ్రువన్ = పలికిరి.

తా. మహాత్ము డైన ఆ భరతుడు పలికిన మంగళకరము లైన మాటలు విని పురోహితు డైన వసిష్ఠుడు, మంత్రు లందరును ఇట్లు పలికిరి. 4

మూ. సుభృశం శ్లాఘనీయం చ యదుక్తం భరత త్వయా,
వచనం భ్రాతృవాత్సల్యాదనురూపం తవైవ తత్. 5

ప్ర. అ. భరతః = ఓ భరతుడా! త్వయా = నీచేత, భ్రాతృవాత్సల్యాత్ = సోదరునియందు ప్రేమవలన, యత్ వచనమ్ = ఏ మాట, ఉక్తమ్ = చెప్పబడినదో, ఆది, సుభృశమ్ = మిక్కిలి, శ్లాఘనీయం = శ్లాఘింపదగినది. తత్ = అది, తవైవ = నీకే, అనురూపమ్ = తగినది.

తా. ఓ భరతుడా! సోదరప్రేమచే నీవు పలికిన ఈ మాట చాలా శ్లాఘింప దగినది. ఇట్టి మాట చెప్పుటకు నీకే తగును. 5

మూ. నిత్యం తే బన్ధులుబ్ధస్య తిష్ఠతో భ్రాతృసౌహృదే,
ఆర్యమార్గం ప్రపన్నస్య నానుమన్యేత కః పుమాన్. 6

ప. అ. బన్ధులుబ్ధస్య = బంధువులయందు ఆసక్తి కలవాడవు, నిత్యమ్ = ఎల్లపుడు, భ్రాతృసౌహృదే = సోదరుల ప్రేమయందు, తిష్ఠతః = ఉన్న వాడవు, ఆర్యమార్గమ్ = పెద్దల మార్గమును, ప్రపన్నస్య = పొందినవాడవు అయిన, తే = నీకు, కః పుమాన్ = ఏ పురుషుడు, నానుమన్యేత = అనుమతించడు.

తా. బంధువులయం దాసక్తి కలవాడవు, స్థిర మైన సోదరస్నేహము కలవాడవు, పెద్దల మార్గము అనుసరించుచున్నవాడవు అయిన నీవు చెప్పినది ఎవరు అంగీకరించరు? 6

మూ. మన్త్రిణాం వచనం శ్రుత్వా యథాభిలషితం ప్రియమ్,
ఆబ్రవీత్ సారథిం వాక్యం రథో మే యుజ్యతామితి. 7

ప్ర. అ. యథాభిలషితమ్ = తన కోరిక ప్రకారము ఉన్న, ప్రియమ్ = ప్రియ మైన, మన్త్రిణామ్ = మంత్రుల యొక్క, వచనమ్ = వచనమును, శ్రుత్వా = విని, సారథిమ్ = సారథిని గూర్చి, మే రథః = నా రథము, యుజ్యతామ్ = కట్టబడుగాక! ఇతి = అని, వాక్యమ్ = వాక్యమును, ఆబ్రవీత్ = పలికెను.

తా. తన ఇష్టమును అనుసరించి, మంత్రులు పలికిన ప్రియ మైన ఆ మాటలు విని, భరతుడు "నా రథమును సిద్ధముచేయుము." అని సారథిని ఆజ్ఞాపించెను. 8

మూ. ప్రహృష్టవదనః సర్వా మాతృాః సమభివాద్య సః,
ఆరురోహ రథం శ్రీమాన్ శత్రుఘ్నేన సమన్వితః. 8

ప్ర. అ. శ్రీమాన్ = శ్రీమంతు డైన, సః = భరతుడు, ప్రహృష్టవదనః = వికసించిన ముఖము గలవాడై, సర్వా = సమస్త మైన, మాతృాః = తల్లులను, సమభివాద్య = నమస్కరించి, శత్రుఘ్నేన = శత్రుఘ్నునితో, సమన్వితః = కూడిన వాడై, రథమ్ = రథమును, ఆరురోహ = ఎక్కెను.

తా. శ్రీమంతు డైన ఆ భరతుడు, సంతోషించి తల్లు లందరికి నమస్కరించి, శత్రుఘ్నసహితు డై రథము ఎక్కెను. 8

మూ. ఆరుహ్య చ రథం శీఘ్రం శత్రుఘ్న భరతావుభౌ,
యయతుః పరమప్రీతౌ వృతౌ మన్త్రిపురోహితైః. 9

ప్ర. అ. శత్రుఘ్నభరతౌ = శత్రుఘ్నభరతులు, ఉభౌ = ఇద్దరు, శీఘ్రమ్ = శీఘ్రముగా, రథమ్ = రథమును, ఆరుహ్య చ = ఎక్కి, పరమప్రీతౌ = చాలా సంతోషించినవారై, మన్త్రిపురోహితైః = మంత్రులతోను, పురోహితుల తోను, వృతౌ = కూడినవారై, యయతుః = వెళ్ళిరి.

తా. భరతశత్రుఘ్ను లిద్దరు చాలా సంతోషించుచు, శీఘ్రముగా రథమును ఎక్కి, మంత్రులతోను, పురోహితులతోను కలిసి శీఘ్రముగా వెళ్ళిరి. 9

మూ. అగ్రతో గురవస్త్ర వసిష్ఠప్రముఖా ద్విజాః,
ప్రయయుః ప్రాఙ్ముఖాః సర్వే నన్దిగ్రామో యతోఽభవత్.

ప్ర. అ. తత్ర = ఆక్కడ, గురవః = గురువు లైన, వసిష్ఠప్రముఖాః = వసిష్ఠుడు మొద లైన, సర్వే = సమస్త మైన, ద్విజాః = బ్రాహ్మణులు, ప్రాఙ్ముఖాః = తూర్పుదిక్కునకు అభిముఖు లై, నన్దిగ్రామః = నన్దిగ్రామము, యతః = ఎటు వైపు, అభవత్ = ఉండెనో అటు వైపు, అగ్రతః = యెదుట, ప్రయయుః = వెళ్ళిరి.

తా. గురువు లైన వసిష్ఠాదిబ్రాహ్మణు లందరు ఎదుట తూర్పుదిక్కునకు అభిముఖు లై నందిగ్రామము ఉన్న వైపు వెళ్ళిరి. 10

మూ. బలం చ తదనాహూతం గజాశ్వరథసంకులమ్,
ప్రయయౌ భరతే యాతే సర్వే చ పురవాసినః. 11

ప్ర. అ. భరతే = భరతుడు, యాతే = వెళ్ళిన వాడగుచుండగా, తదనాహూతమ్ = అతనిచే పిలువబడుకుండగనే, గజాశ్వరథసంకులమ్ = గజముల తోను, రథములతోను. అశ్వములతోను వ్యాకుల మైన, బలం చ = సేన, ప్రయయౌ = వెళ్ళెను. సర్వే = సమస్త మైన, పురవాసినః చ = పురములో నివసించువారు కూడ వెళ్ళిరి.

తా. భరతుడు వెళ్లగానే అతడు పిలవకపోయినను గజాశ్వరథములతో నిండిన సేన, పౌరులందరూ అతని వెనుక వెళ్ళిరి.

మూ. రథస్థః స హి ధర్మాత్మా భరతో భ్రాతృవత్సలః,
నన్దిగ్రామం యయౌ తూర్ణం శిరస్యాదాయ పాదుకే. 12

ప్ర. అ. భ్రాతృవత్సలః=సోదరులపై ప్రేమ గల, ధర్మాత్మా=ధర్మాత్ముడైన, సః భరతః=ఆ భరతుడు, రథస్థః=రథమునందున్నవాడై, పాదుకే=పాదుకలను, శిరసి=శిరస్సుపై, ఆదాయ=గ్రహించి (ఉంచుకొని), తూర్ణమ్=శీఘ్రముగా, నన్దిగ్రామమ్=నందిగ్రామమును గూర్చి, యయౌ=వెళ్ళెను.

తా. సోదరులయందు అత్యధిక మైన ప్రేమ గల, ధర్మాత్ముడైన ఆ భరతుడు, ర థ మెక్కి, పాదుకలు శిరస్సుపై ఉంచుకొని శీఘ్రముగా నందిగ్రామమునకు వెళ్లెను. 12

మూ. తతస్తు భరతః క్షిప్రం నన్దిగ్రామం ప్రవిశ్య సః,
అవతీర్య రథాత్తూర్ణం గురూనిదమువాచ హ. 13

ప్ర. అ. తతః=అటు పిమ్మట, సః భరతః=ఆ భరతుడు, క్షిప్రమ్=శీఘ్రముగా, నన్దిగ్రామమ్=నందిగ్రామమును, ప్రవిశ్య=ప్రవేశించి, తూర్ణమ్=శీఘ్రముగా, రథాత్=రథమునుండి, అవతీర్య=దిగి, గురూన్=గురువులను గూర్చి, ఇదమ్=ఈ వాక్యమును, ఉవాచ హ=పలికెను.

తా. భరతుడు శీఘ్రముగా నందిగ్రామములో ప్రవేశించి రథము దిగి గురువులతో ఇట్లు పలికెను. 13

మూ. ఏతద్రాజ్యం మమ భ్రాత్రా దత్తం సన్న్యాసవత్స్వయమ్,
యోగక్షేమవహే చేమే పాదుకే హేమభూషితే. 14

ప్ర. అ. ఏతత్ రాజ్యమ్=ఈ రాజ్యము, భ్రాత్రా=నా సోదరునిచేత, స్వయమ్=స్వయముగా, సన్న్యాసవత్=ఉత్తమ మైన న్యాసము వలె (కొంత కాలముపాటు దాచుటకై విశ్వాసపాత్రుల వద్ద ఉంచిన వస్తువు న్యాసము) మమ=నాకు, దత్తమ్=ఇవ్వబడినది, యోగక్షేమవహే=యోగక్షేమములను వహించు

హేమభూషితే = బంగారముచే అలంకరించబడిన, ఇమే పాదుకే చ = ఈ పాదుకలు కూడా ఇవ్వబడినవి.

తా. మా అన్నగారు ఈ రాజ్యమును నావద్ద న్యాసముగా ఉంచి యోగక్షేమములు నిర్వహించుటకై, బంగారముచే అలంకరించబడిన ఈ పాదుకలను కూడా స్వయముగా ఇచ్చినారు. 14

మూ. భరతః శిరసా కృత్వా సన్న్యాసం పాదుకే తతః,
అబ్రవీద్దుఃఖసంతప్తః సర్వం ప్రకృతిమణ్డలమ్. 15

ప్ర. అ. తతః = అటుపిమ్మట, భరతః = భరతుడు, సన్న్యాసమ్ = ఉత్తమన్యాస మైన, పాదుకే = పాదుకలను, శిరసా = శిరస్సుచేత, కృత్వా = చేసి, దుఃఖసంతప్తః = దుఃఖముచేత పీడింపబడినవాడై, సర్వమ్ = సమస్త మైన, ప్రకృతిమణ్డలమ్ = ప్రకృతిమండలమును గూర్చి, అబ్రవీత్ = పలికెను.

తా. పిమ్మట భరతుడు ఉత్తమన్యాస మైన పాదుకలను శిరస్సుపై ఉంచుకొని దుఃఖపీడితుడై, సమస్తప్రకృతిమండలముతో ఇట్లు పలికెను. 15

మూ. ఛత్రం ధారయత క్షిప్రమార్యపాదావిమౌ మతౌ,
అభ్యాం రాజ్యే స్థితో ధర్మః పాదుకాభ్యాం గురోర్మమ.

ప్ర. అ. క్షిప్రమ్ = శీఘ్రముగా, ఛత్రమ్ = ఛత్రమును, ధారయత = పట్టుడు. ఇమౌ = ఇవి, ఆర్యపాదౌ = అన్నగారిపాదములుగా, మతౌ = అంగీకరింపబడినవి. మమ గురోః = నా అన్నగారియొక్క, ఆభ్యాం పాదుకాభ్యామ్ = ఈ పాదుకలచేత. రాజ్యే = రాజ్యమునందు, ధర్మః = ధర్మము, స్థితః = నిలచినది.

తా. వెంటనే ఛత్రమును పట్టుడు. ఇవి మా అన్నగారి పాదములు. రాజ్యములో ధర్మము మా అన్నగారి ఈ పాదుకలే నిర్వహించును. 16

మూ. భ్రాత్రా హి మయి సంన్యాసో నిక్షిప్తః సౌహృదాదయమ్,
తమిమం పాలయిష్యామి రాఘవాగమనం ప్రతి. 17

ప్ర. అ. భ్రాత్రా = సోదరునిచేత, అయమ్ = ఈ, సంన్యాసః = ఉత్తమమైన న్యాసము, సౌహృదాత్ = ప్రేమవలన, మయి = నాయందు, నిక్షిప్తః =

ఉంచబడినది. తత్ = అట్టి, ఇమమ్ = ఈ న్యాసమును, రాఘవాగమనం ప్రతి = రాముని రాకను గూర్చి, పాలయిష్యామి = పాలించెదను.

తా. నా మీద నున్న ప్రేమచేత మా అన్నగారు ఈ న్యాసమును నాకు అప్పగించినారు. ఆయన వచ్చువరకు నేను దీనిని పాలించెదను. 17

మూ. క్షిప్రం సంయోజయిత్వా తు రాఘవస్య పునఃస్వయమ్,
చరణౌ తౌ తు రామస్య ద్రక్ష్యామి సహపాదుకౌ. 18

ప్ర. అ. క్షిప్రమ్ = శీఘ్రముగా, పునః = మరల, రాఘవస్య = రామునకు, స్వయమ్ = స్వయముగా, సంయోజయిత్వా = తొడిగి, సహపాదుకౌ = పాదుకలతో కూడిన, రామస్య = రామునియొక్క, తౌ చరణౌ = ఆ పాదములను, ద్రక్ష్యామి = చూడగలను.

తా. నేను స్వయముగా ఈ పాదుకలు రాముడు వచ్చిన పిదప, అతని పాదములకు తొడిగి పాదుకలతో కూడిన ఆ రామపాదములను చూచెదను 18

మూ. తతో నిక్షిప్తభారోఽహం రాఘవేణ సమాగతః,
నివేద్య గురవే రాజ్యం భజిష్యే గురువృత్తితామ్. 19

ప్ర. అ. తతః = అటుపిమ్మట, నిక్షిప్తభారః = ఉంచబడిన రాజ్యభారము గల, అహమ్ = నేను, రాఘవేణ = రామునితో, సమాగతః = కూడినవాడ నై, రాజ్యమ్ = రాజ్యమును, గురవే = గురువునకు, నివేద్య = సమర్పించి, గురువృత్తి తామ్ = గురువును సేవించుటను, భజిష్యే = పొందగలను.

తా. ఇపుడు ఈ రాజ్యభారము నామీద ఉంచబడినది. రాముడు వచ్చిన పిదప, నేను ఆయనను కలిసి ఆయనకు ఈ రాజ్యమును సమర్పించి, ఆయన శుశ్రూష చేసెదను. 19

మూ. రాఘవాయ చ సంన్యాసం దత్త్వేమే వరపాదుకే,
రాజ్యం చేదమయోధ్యాం చ ధూతపాపో భవామి చ. 20

ప్ర. అ. సంన్యాసమ్ = ఉత్తమన్యాస మైన, ఇమే వరపాదుకే = ఈ శ్రేష్ఠ మైన పాదుకలను, ఇదం రాజ్యం చ = ఈ రాజ్యమును, అయోధ్యాం చ =

అయోధ్యను, రాఘవాయ = రామునకు, దత్త్వా = ఇచ్చివేసి, దూతపాతః = కడగ బడిన పాపములు కలవాడను, భవామి చ = అయ్యెదను.

తా. నా దగ్గర న్యాసముగా ఉంచిన పవిత్రము లైన ఈ పాదుకలను ఈ రాజ్యమును, అయోధ్యను కూడా రామునకు మరల సమర్పించి, నా పాపములను కడిగివేసుకొనెదను. 20

మూ. అభిషిక్తే తు కాకుత్థ్సే ప్రహృష్టముదితే జనే,
ప్రీతిర్మమ యశశ్చైవ భవేద్రాజ్యాచ్చతుర్గుణమ్. 21

ప్ర. అ. కాకుత్థ్సే = రాముడు, అభిషిక్తే = అభిషేకించబడినవా డగు చుండగా, జనే = జనము, ప్రహృష్టముదితే = సంతోషించి ఆనందించిన దగు చుండగా, మమ = నాకు, రాజ్యాత్ = రాజ్యముకంటె. చతుర్గుణమ్ = నాలుగు రెట్లు, ప్రీతిః = ప్రేమ, యశశ్చైవ = కీర్తి, భవేత్ = అగును.

తా. రాముడు అభిషిక్తు డైన పిమ్మట జను లందరు మిక్కిలి సంతోష ముతో ఆనందించెదరు. అపుడు నాకు రాజ్యమువలన వచ్చినదానికంటే నాలుగు రెట్లు ఎక్కువ ఆనందము, కీర్తి కలుగును. 21

మూ. ఏవం తు విలపన్దీనో భరతః స మహాయశాః,
నన్దిగ్రామేఽకరోద్రాజ్యం దుఃఖితో మన్త్రిభిస్సహ. 22

ప్ర. అ. మహాయశాః = గొప్ప కీర్తి గల, సః భరతః = ఆ భరతుడు, దీనః = దీనుడై, ఏవమ్ = ఇట్లు, విలపన్ = విలపించుచున్నవా డై, దుఃఖితః = దుఃఖితు డై, మన్త్రిభిస్సహ = మంత్రులతో కూడ, నన్దిగ్రామే = నన్దిగ్రామము నందు, రాజ్యమ్ = రాజ్యమును, అకరోత్ = చేసెను.

తా. మహాకీర్తిశాలి యైన ఆ భరతుడు దుఃఖితు డై, దైన్యముతో ఈ విధముగా విలపించుచు, నందిగ్రామములో నివసించి, మంత్రులతో కూడి, రాజ్యము చేసెను. 22

మూ. స వల్కలజటాధారీ మునివేషధరః ప్రభుః,
నన్దిగ్రామేఽవసద్వీరః ససైన్యో భరతస్తదా. 23

ప్ర. ఆ. ప్రభుః = ప్రభువు, వీరః = వీరుడు అయిన, సః భరతః = ఆ భరతుడు, తదా = అపుడు, వల్క-లజటాధారీ = నారచీరలను జటలను, ధరించుచు, మునివేషధరః = మునివేషధారియై, ససైన్యః = సైన్యముతో కూడినవాడై, నన్ది గ్రామే = నందిగ్రామమునందు, అవసత్ = నివసించెను.

తా. వీరుడు, ప్రభువు అయిన ఆ భరతుడు నారచీరలను, జటలను ధరించి, మునివేషముతో ఆ నందిగ్రామమునందు, సేనాసమేతుడై నివసించెను.

మూ. రామాగమనమాకాఙ్క్షన్ భరతో భ్రాతృవత్సలః,
భ్రాతుర్వచనకారీ చ ప్రతిజ్ఞాపారగస్తదా, 24
పాదుకే త్వభిషిచ్యాథ నన్దిగ్రామేఽవసత్తదా.

ప్ర. ఆ. తదా = అపుడు, భ్రాతృవత్సలః = సోదరునియందు ప్రేమ గల, భరతః = భరతుడు, రామాగమనమ్ = రాముని రాకను, ఆకాఙ్క్షన్ = కోరుచు, భ్రాతుః = సోదరునియొక్క, వచనకారీ చ = వచనము చేయుచు, ప్రతిజ్ఞాపారగః = ప్రతిజ్ఞను నిర్వహించుకొనుచున్నవాడై, అథ = అటుపిమ్మట, పాదుకే = పాదుకలను, అభిషిచ్య = అభిషేకించి, నన్దిగ్రామే = నందిగ్రామమునందు, తథా = అట్లు, అవసత్ = నివసించెను.

తా. సోదరునియందు ప్రేమ గల భరతుడు, రాముని యాజ్ఞ ప్రకారము ప్రవర్తించుచు, తన ప్రతిజ్ఞను నిర్వర్తించుచు, రాముని పాదుకలకు అభిషేకము చేసి, రాముని రాకకు ఎదురుచూచుచు, నందిగ్రామములో ఆ విధముగా నివసించెను. 24

మూ. స వాలవ్యజనం ఛత్రం ధారయామాస స స్వయమ్,
భరతః శాసనం సర్వం పాదుకాభ్యాం నివేదయన్. 25

ప్ర. ఆ. సః భరతః = ఆ భరతుడు, సర్వమ్ = సమస్తమైన, శాసనమ్ = శాసనమును, పాదుకాభ్యామ్ = పాదుకలకొరకు, నివేదయన్ = తెలియపరచుచు, స్వయమ్ = స్వయముగా, సవాలవ్యజనమ్ = వింజామరలతో కూడిన, ఛత్రమ్ = ఛత్రమును, ధారయామాస = పట్టెను.

తా. భరతుడు ఆ పాదుకలకు సమస్తరాజకార్యములను విన్నవించుచు, వాటికి స్వయముగా ఛత్రచామరములు పట్టుచుండెను. 25

మూ. తతస్తు భరతః శ్రీమానభిషిచ్యార్యపాదుకే, 26
తదధీనస్తదా రాజ్యం కారయామాస సర్వదా.

ప్ర. అ. తతః = అటు పిమ్మట, శ్రీమాన్ = శ్రీమంతు డైన, భరతః = భరతుడు, ఆర్యపాదుకే = అన్నగారి పాదుకలను, అభిషిచ్య = అభిషేకముచేసి, సర్వదా = ఎల్లపుడు, తదధీనః = వాటికి అధీనుడై, రాజ్యమ్ = రాజ్యమును, కారయామాస = చేసెను.

తా. శ్రీమంతు డైన భరతుడు, అన్నగారి పాదుకలకు రాజ్యాభిషేకము చేసి, వాటి క్రింద ఎల్లపుడు బంటు వలె ఉండి రాజ్యము చేసెను. 26

మూ. తదా హి యత్కార్యముపైతి కించి
దుపాయనం చోపహృతం మహార్హమ్,
స పాదుకాభ్యాం ప్రథమం నివేద్య
చకార పశ్చాద్భరతో యథావత్. 27

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
పంచదశోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. సః భరతః = ఆ భరతుడు, తదా = అపుడు, యత్కించిత్ = ఏ కొంచె మైన, కార్యమ్ = కార్యము, ఉపైతి = వచ్చునో దానిని, ఉపహృతమ్ = సమర్పించబడిన, మహార్హమ్ = అధిక మైన వెల గల, ఉపాయనమ్ = కానుకను, ప్రథమమ్ = ముందుగా, పాదుకాభ్యామ్ = పాదుకలకు, నివేద్య = తెలిపి, పశ్చాత్ = తరువాత, యథావత్ = తగువిధముగా, చకార = చేసెను.

తా. ఏ కార్యము వచ్చినను, అమూల్య మైన ఏ ఉపాయనము ఎవరైన సమర్పించినను, భరతుడు ముందుగా వాటిని పాదుకలకు తెలిపి, తరువాత, తగు విధముగా చేయుచుండెడివాడు. 27

"బాలానందిని" యను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమున
అయోధ్యాకాండలో నూటపదిహేనవ సర్గ సమాప్తము.

అథ షోడశోత్తరశతతమ సర్గః

[వృద్ధకులపతితో పూడి వలుపురు ఋషులు చిత్రకూటము వీడి ఇతరములగు ఆశ్రమములకు పోవుట.]

మూ. ప్రతిప్రయాతే భరతే వసన్ రామస్తపోవనే,
లక్షయామాస సోద్వేగమథౌత్సుక్యం తపస్వినామ్. 1

ప్ర. అ. భరతే = భరతుడు, ప్రతిప్రయాతే = తిరిగి వెళ్ళిపోయినవాడగుచుండగా, రామః = రాముడు, తపోవనే = తపోవనమునందు, అథ = అటు పిమ్మట, తపస్వినామ్ = మహర్షులయొక్క, సోద్వేగమ్ = భయముతో కూడిన, ఔత్సుక్యమ్ = ఔత్సుక్యమును, (ఆ వనమును విడుచుటకు, తీవ్రమైన కోరిక ను). లక్షయామాస = గుర్తించెను.

తా. భరతుడు తిరిగి వెళ్ళిపోయిన పిమ్మట, రాముడు తపోవనములో నివసించుచు, అక్కడ ఉన్న మహర్షులు భయపడుచున్నట్లు, ఆ ప్రదేశమును విడుచుటకై అభిలషించుచున్నట్లు గుర్తించెను. 1

మూ. యే తత్ర చిత్రకూటస్య పురస్తాత్తాపసాశ్రమే,
రామమాశ్రిత్య నిరతాస్తానలక్షయదుత్సుకాన్. 2.

ప్ర. అ. తత్ర = అక్కడ, పురస్తాత్ = పూర్వము, చిత్రకూటస్య = చిత్రకూటముయొక్క, తాపసాశ్రమే = మునుల ఆశ్రమమునందు, రామమ్ = రాముని, ఆశ్రిత్య = ఆశ్రయించి, నిరతాః = అక్కడ ఉండుటయందు ఆసక్తులుగా ఉండిరో, తాన్ = వారిని, ఉత్సుకాన్ = ఔత్సుక్యముతో గూడినవారినిగా, అలక్షయత్ = చూచెను.

తా. ఆ చిత్రకూటపర్వతముపై ఉన్న ఆశ్రమములో పూర్వము తనను

ఆశ్రయించుకొని సంతోషముతో ఉన్నవారే ఇపుడు ఎందుకో కంగారు పడుచున్నట్లు రామునకు కనబడెను. 2

మూ. నయనైర్భ్రుకుటీభిశ్చ రామం నిర్దిశ్య శఙ్కితాః,
అన్యోన్యముపజల్పన్తః శనైశ్చక్రుర్మిథః కథాః. 3

ప్ర. అ. శఙ్కితాః = భయపడినవారై, నయనైః = నేత్రములతోను, భ్రుకుటీభిశ్చ = కనుబొమ్మల విరుపులతోను, రామమ్ = రాముని, నిర్దిశ్య = చూపి, అన్యోన్యమ్ = పరస్పరము, ఉపజల్పన్తః = మాటలాడుకొనుచు, మిథః = రహస్యమునందు, కథాః = కథలను, చక్రుః = చేసిరి.

తా. ఆ మునులు భయపడుచు చూపులతోను, కనుబొమ్మల కదలికలతోను, రాముని వైపు సంజ్ఞలు చేయుచు ఏమేమో గొణుగుకొనుచు, రహస్యముగా మాటలాడుకొనుచుండిరి. 3

మూ. తేషామౌత్సుక్యమాలక్ష్య రామస్త్వాత్మని శఙ్కితః,
కృతాఞ్జలిరువాచేదమృషిం కులపతిం తతః. 4

ప్ర. అ. తతః = అటు పిమ్మట, రామస్తు = రాము డైతే, తేషామ్ = వారియొక్క, ఔత్సుక్యమ్ = ఔత్సుక్యమును, ఆలక్ష్య = గుర్తించి, స్వాత్మని = తన మనస్సులో, శఙ్కితః = శంకించుచున్నవాడై, కృతాఞ్జలిః = కట్టబడిన దోసిలి కలవాడై, కులపతిమ్ = ఆశ్రమమునకు ప్రభు వైన, ఋషిమ్ = ఋషిని గూర్చి, ఇదమ్ = ఈ వాక్యమును, ఉవాచ = పలికెను.

తా. రాముడు వారి ఔత్సుక్యమును గుర్తించి, తనవలన ఏ మైన అపరాధము జరిగినదేమో అని శంకించుచు, ఆ ఆశ్రమమునకు అధిపతి యైన ఋషి వద్దకు వెళ్ళి, నమస్కరించుచు ఇట్లు పలికెను. 4

మూ. న కచ్చిద్భగవన్ కిఞ్చిత్పూర్వవృత్తమిదం మయి,
దృశ్యతే వికృతం యేన విక్రియన్తే తపస్వినః. 5

ప్ర. అ. భగవత్ = ఓ పూజ్యుడా! మయి = నాయందు, పూర్వవృత్తమ్ = పూర్వమునందు జరిగిన, కించిత్ = ఏదైన, ఇదమ్ = ఈ, వికృతమ్ = వికారము,

న దృశ్యతే కచ్చిత్=చూడబడుటలేదు కదా? యేన=దేనిచేత, తపస్వినః=ముసులు, విక్రియన్తే=వికారమును పొందుచున్నారో.

తా. ఓ వూజ్యుడా! ఈ మహర్షు లందరిలో ఏదో మార్పు కనబడుచున్నది. నే నింతవరకు నడచిన నడతలో వికార మేదియు లేదు కదా? 5

మూ. ప్రమాదాచ్చరితం కచ్చిత్కిఞ్చిన్నావరజస్య మే,
లక్ష్మణస్యర్షిభిర్దృష్టం నానురూపమివాత్మనః. 6

ప్ర. అ. యే అవరజస్య=నా తమ్ము డైన, లక్ష్మణస్య = లక్ష్మణుని యొక్క, ప్రమాదాత్=పొరపాటువలన, ఆత్మనః=తనకు (అతనికి), నానురూపం = తగినది కాని, చరితమ్=నడవడిక, ఋషిభిః = ఋషులచేత, న దృష్టం కచ్చిత్=చూడబడలేదు కదా?

తా. నా తమ్ము డైన లక్ష్మణుడు పొరపాటుచే ఏదైన చేయకూడని పని చేయలేదు కదా! 6

మూ. కచ్చిచ్ఛుశ్రూషమాణా వః శుశ్రూషణపరా మయి,
ప్రమదాభ్యుచితాం వృత్తిం సీతా యుక్తం న వర్తతే. 7

ప్ర. అ. వః=మీకు, శుశ్రూషమాణా=సేవ చేయుచున్నదీ, మయి=నా యందు, శుశ్రూషణపరా=శుశ్రూషచేయుటయం దాసక్తి కలదీ అయిన, సీతా=సీత, ప్రమదాభ్యుచితామ్=స్త్రీలకు తగిన, వృత్తిమ్=ప్రవర్తనను, యుక్తమ్=యుక్తముగా, న వర్తతే కచ్చిత్=ఆచరించుటలేదా.

తా. నాకు అత్యాసక్తితో శుశ్రూష చేయుచు మీకు కూడ శుశ్రూష చేయుచున్న సీత మీ విషయమున స్త్రీ ప్రవర్తించవలసిన పద్ధతిలో ప్రవర్తించకుండగా లేదు కదా! 7

మూ. అథర్షిర్జరయా వృద్ధస్తపసా చ జరాం గతః,
వేపమాన ఇవోవాచ రామం భూతదయాపరమ్. 8

ప్ర. అ. అథ=ఆటుపిమ్మట, జరయా=ముసలితనముచేత, వృద్ధః=వృద్ధుడు, తపసా చ=తపస్సుచేత కూడ, జరామ్=ముసలితనమును, గతః=

పొందినవాడు అయిన, ఋషిః=ఋషి, వేపమాన ఇవ = వణుకుచున్నవాడు వలె, భూతదయాపరమ్=ప్రాణులయందు దయాపరు డైన, రామమ్=రాముని గూర్చి, ఉవాచ=పలికెను.

తా. ఆ మాటలు విని, ముసలితనముచేతను, తపస్సుచేతను కూడ, వృద్ధు డైన ఆ మహర్షి వణుకుచు. భూతదయాశాలి యైన రామునితో ఇట్లు పలికెను. 8

మూ. కుతః కల్యాణసత్త్వాయాః కల్యాణాభిరతేస్తథా,
చలనం తాత వైదేహ్యాస్తపస్విషు విశేషతః. 9

ప్ర. అ. తాత=తండ్రీ! కల్యాణసత్త్వాయాః= మంగళకర మైన స్వభావము కలది, తథా=మరియు, కల్యాణాభిరతేః = మంగళమునం దాసక్తి కలదీ అయిన, వైదేహ్యాః=సీతకు, చలనమ్=ధర్మలోపము, విశేషతః=ప్రధానముగా, తపస్విషు=ఋషుల విషయమున, కుతః=ఎట్లు ఉండును?

తా. తండ్రీ! సీత మంగళకర మైన స్వభావము కలది. ఎల్లపుడు మంగళకరము లైన కార్యములందే ఆసక్తి కలది. అట్టి సీతతో ధర్మలోపము ఎట్లు కలుగును? విశేషించి మునుల విషయమున ఎట్లు కల్గును? 9

మూ. త్వన్నిమిత్తమిదం తావత్తాపసాన్ప్రతివర్తతే,
రక్షోభ్యస్తేన సంవిగ్నాః కథయన్తి మిథః కథాః. 10

ప్ర. అ. త్వన్నిమిత్తమ్=నీ కారణమువలన, రక్షోభ్యః=రాక్షసులవలన, తాపసాన్ ప్రతి=మునులను గూర్చి, ఇదమ్=ఇది, ప్రతివర్తతే తావత్=సంభవించుచున్నది. తేన=దానిచేత, సంవిగ్నాః = భయపడినవారై, మిథః= రహస్యమునందు, కథాః=కథలను, (మాటలను), కథయన్తి = చెప్పుకొనుచున్నారు.

తా. నీ మూలమున తాపసులకు రాక్షసులవలన ఆపద కలుగుచున్నది. ఆ కారణముచే భయపడినవారై వీరు రహస్యముగా మాటలాడుకొనుచున్నారు.

మూ. రావణావరజః కశ్చిత్ ఖరో నామేహ రాక్షసః,
ఉత్పాట్య తాపసాన్సర్వాన్ జనస్థాననివేతనాన్. 11

ధృష్టశ్చ జితకాశీ చ నృశంసః పురుషాదకః.
అవలిప్తశ్చ పాపశ్చ త్వాం చ తాత న మృష్యతే. 12

ప్ర. అ. తాతః = తండ్రీ! ఇహ = ఇక్కడ, రావణావరజః = రావణుని తమ్ముడూ, ధృష్టశ్చ = ధార్ష్యము కలవాడూ, జితకాశీ చ = జయింపబడిన యుద్ధము కలవాడూ, నృశంసః = క్రూరుడూ, పురుషాదకః = మనుష్యులను భక్షించువాడూ, అవలిప్తశ్చ = గర్వించినవాడూ, పాపశ్చ = పాపాత్ముడూ అయిన, ఖరో నామ = ఖరు డను పేరు గల, రాక్షసః = రాక్షసుడు, జనస్థాననికేతనాన్ = జనస్థానము నివాసముగా గల, సర్వాన్ = సమస్త మైన, తాపసాన్ = మునులను, ఉత్పాట్య = పెల్లగించివేసి, త్వాం చ = నిన్ను, న మృష్యతే = ఓర్వజాలకున్నాడు.

తా. తండ్రీ! ఇక్కడ రావణుని తమ్ముడైన ఖరు డనే రాక్షసుడు జనస్థానములో నున్న మునులను అందరిని, సమూలముగా చంపివేసినాడు. ధార్ష్ట్యము కలవాడూ, క్రూరుడూ, మానవభక్షకుడూ, యుద్ధములలో విజేతా, గర్వితుడూ, పాపాత్ముడూ అయిన ఆ రాక్షసుడు నిన్ను చూచి ఓర్వజాలకున్నాడు. 11, 12

మూ. త్వం యదాప్రభృతి హ్యస్మిన్నాశ్రమే తాత వర్తసే,
తదాప్రభృతి రక్షాంసి విప్రకుర్వన్తి తాపసాన్. 13

ప్ర. అ. తాత = తండ్రీ, త్వమ్ = నీవు, యదాప్రభృతి = ఏనాడు మొదలు, అస్మిన్ ఆశ్రమే = ఈ ఆశ్రమములో, వర్తసే = నివసించుచున్నావో, తదాప్రభృతి = ఆ నాడు మొదలు, రక్షాంసి = రాక్షసులు, తాపసాన్ = మునులను, విప్రకుర్వన్తి = బాధించుచున్నారు.

తా. నాయనా! నీవు ఈ ఆశ్రమములో నివాసము ఏర్పరచుకున్నది మొదలు, రాక్షసులు మునులను బాధించుచున్నారు. 13

మూ. దర్శయన్తి హి బీభత్సైః క్రూరైర్భీషణకైరపి,
నానారూపైర్విరూపైశ్చ రూపైర్వికృతదర్శనైః. 14

ప్ర. అ. బీభత్సైః = చూచుటకు అసహ్యముగా ఉండేవి, క్రూరైః = క్రూరమైనవి, భీషణకైరపి = భయమును కల్గించేవి, నానారూపైః = అనేకరూపములు

కలవి, విరూపైశ్చ = వికృత మైన రూపములు కలవి, వికృతదర్శనైః = వికార మైన దర్శనము కలవి, (చూచుటకు వికారముగా ఉన్నవి) అయిన, రూపైః = రూపములతో, దర్శయన్తి = తమను తాము చూపుచున్నారు.

తా. ఆ రాక్షసులు జుగుప్స కల్గించునవీ, క్రూర మైనవీ, భయమును పుట్టించునవీ, వివిధరూపములలో నున్నవీ, వికృత మైన రూపము కలవీ, చూచుటకు వికారముగా ఉన్నవీ అయిన ఆకారములతో కనబడుచున్నారు. 14

మూ. ఆప్రశస్తైరశుచిభిః సమ్ప్రయోజ్య చ తాపసాన్,
ప్రతిఘ్నన్త్యపరాన్ క్షిప్రమనార్యాః పురతః స్థితాః. 15

ప్ర. అ. అనార్యాః = ఈ దుష్ట లైన రాక్షసులు, పురతః = ఎదట, స్థితాః = నిలచినవారై, తాపసాన్ = కొందరు మునులను, ఆప్రశస్తైః = చెడ్డ వైన, అశుచిభిః = అపవిత్రపదార్థములతో, సమ్ప్రయోజ్య = కూర్చి, అపరాన్ = మరి కొందరు మునులను, ప్రతిఘ్నన్తి = చంపుచున్నారు.

తా. దుష్ట లైన రాక్షసులు, కొందరు మునులపై, అపవిత్రము లైన చెడ్డ పదార్థములు పడవేసి, యెదుట నిలచి, మరికొందరిని చంపుచున్నారు. 15

మూ. తేషు తేష్వాశ్రమస్థానేష్వబుద్ధమవలీయ చ,
రమన్తే తాపసాంస్తత్ర నాశయన్తోఽల్పచేతసః 16

ప్ర. అ. అల్పచేతసః = నీచబుద్ధిగల వీరు, తేషు తేషు = ఆ యా, ఆశ్రమ స్థానేషు = ఆశ్రమస్థానములయందు, అబుద్ధమ్ = తెలియకుండగా, అవలీయ చ = అణగి ఉండి, తత్ర = అక్కడ, తాపసాన్ = మునులను, నాశయన్తః = నశింపచేయుచు, రమన్తే = ఆనందించుచున్నారు.

తా. నీచబుద్ధి గల ఈ రాక్షసులు, ఆశ్రమమునందు ఆ యా ప్రదేశము లలో, తెలియకుండగా దాగి ఉండి, మునులను చంపుచు, ఆనందించుచున్నారు.

మూ. అపక్షిపన్తి స్రుగ్భాణగ్నీన్ సిఞ్చన్తి వారిణా,
కలశాంశ్చ ప్రమథ్నన్తి హవనే సముపస్థితే. 17

ప్ర. అ. హవనే = హోమము, సముపస్థితే = జరుగుచుండగా, స్రుగ్భాణ్డాన్

= స్రుక్కులనూ, హోమద్రవ్యపాత్రలనూ, ఆవషివన్తి = దూరముగా పారవేయుచున్నారు. వారిణా = ఉదకముతో, అగ్నీన్ = అగ్నులను, సిఞ్చన్తి = తడుపుచున్నారు. కలశాంశ్చ = కలశలను, ప్రమథ్నన్తి = ముక్కలు చేయుచున్నారు.

తా. హోమసమయమునందు, స్రుక్కులనూ, హోమద్రవ్యపాత్రలనూ పారవేయుచున్నారు. అగ్నికుండములో నీరు పోయుచున్నారు. కలశలను బ్రద్దలు కొట్టుచున్నారు. 17

మూ. తైర్దురాత్మభిరామృష్టానాశ్రమాన్ ప్రజిహాసవః,
గమనాయాన్యదేశస్య చోదయన్త్యృషయోఽద్య మామ్.18

ప్ర. అ. అద్య = ఇపుడు. ఋషయః = ఋషులు, దురాత్మభిః = దుష్టబుద్ధి గల, తైః = ఆ రాక్షసులచేత, ఆమృష్టాన్ = ఆక్రమించబడిన, ఆశ్రమాన్ = ఆశ్రమములను, ప్రజిహాసవః = విడువ దలచినవారై, అన్యదేశస్య = మరియొక దేశమునకు, గమనాయ = వెళ్ళుటకు, మామ్ = నన్ను, చోదయన్తి = ప్రేరేపించుచున్నారు.

తా. ఇపుడు ఈ ఋషులందరు, ఈ దురాత్ములు ఆక్రమించిన ఆశ్రమములను విడచి, మరి యొక ప్రదేశమునకు వెళ్లెదము అని నన్ను ప్రేరేపించుచున్నారు. 18

మూ. తత్పురా రామ శారీరాముపహింసాం తపస్వినామ్,
దర్శయన్తి హి దుష్టాస్తే త్యక్ష్యామ ఇమమాశ్రమమ్. 19

ప్ర. అ. రామ = ఓ రాముడా ! తే దుష్టాః = ఆ దుష్టరాక్షసులు, తపస్వినామ్ = మునుల విషయమున, శారీరామ్ = శరీరమునకు సంబంధించిన, ఉపహింసామ్ = హింసను, పురా దర్శయన్తి హి = చూపనున్నారుకదా? తత్ = ఆ కారణము వలన, ఇమమ్ ఆశ్రమమ్ = ఈ ఆశ్రమమును, త్యక్ష్యామః = విడచెదము.

తా. రామా ! ఆ దుర్మార్గులు మునుల విషయమున, శారీరక మైన హింస కూడ చేసెదరు. అందువలన ఈ ఆశ్రమమును మేము విడిచివేసెదము. 19

మూ. బహుమూలఫలం చిత్రమవిదూరాదితో వనమ్,
పురాణాశ్రమమేవాహం శ్రయిష్యే సగణః పునః. 20

తా. ఇతః = ఇక్కడినుండి, అతిదూరాత్ = సమీపమున, బహుమూల ఫలమ్=అనేకము లైన మూలములు, ఫలములు కల. వనమ్=వనము ఉన్నది. అహమ్ = నేను, పునః = మరల, సగణః = మునిగణముతో కూడినవాడనై, పురాణాశ్రమమేవ=ఆ ప్రాచీన మైన ఆశ్రమమునే, శ్రయిష్యే=ఆశ్రయించెదను.

తా. ఇక్కడికి సమీపమున అధిక మైన మూలఫలములు లభించు, చిత్ర మైన వనము ఉన్నది. నేను, మునిగణము మరల ఆ ప్రాచీనాశ్రమమునే ఆశ్ర యించెదము. 20

మూ. ఖరస్త్వయ్యపి చాయుక్తం పురా తాత ప్రవర్తతే,
సహాస్మాభిరితో గచ్ఛ యది బుద్ధిః ప్రవర్తతే. 21

ప్ర. అ. తాత=తండ్రీ. ఖరః=ఖరుడు, త్వయ్యపి చ=నీ విషయములో కూడ, అయుక్తమ్=అయుక్తముగా, పురా ప్రవర్తతే = ప్రవర్తించగలడు. బుద్ధిః =నీ బుద్ధి, ప్రవర్తతే యది = ప్రవర్తించినట్లైతే, ఇతః = ఇక్కడినుండి, అస్మాభిః సహ = మాతో కూడ, గచ్ఛ = వెళ్లుము.

తా. తండ్రీ! ఆ ఖరుడు నీ విషయములో కూడా చెడ్డగా ప్రవర్తించ గలడు. అందుచే నీకు ఇష్ట మైనచో ఈ ప్రదేశమును విడచి, మాతో రమ్ము. 21

మూ. సకలత్రస్య సన్దేహో నిత్యం యత్తస్య రాఘవ,
సమర్థస్యాపి హి సతో వాసో దుఃఖమిహాద్య తే. 22

ప్ర. అ. రాఘవ = రామా! నిత్యమ్ = ఎల్లపుడు, యత్తస్య = సన్నద్ధుడ వైనను, సమర్థస్యాపి హి సతః = సమర్థుడవే అయినను, సకలత్రస్య = భార్యతో కూడిన, తే = నీకు, సన్దేహః = సందేహమే. అద్య = ఇపుడు, ఇహ=ఇక్కడ, వాసః = నివాసము, దుఃఖమ్ = దుఃఖమును కల్గించును.

తా. ఓ రామా! భార్యతో కూడిన నీవు, ఎంత జాగరూకతతో ఉన్నను, ఎంత సమర్థుడవైనను, సందేహమే కలుగుచుండును. ఇపుడు ఇక్కడ నీవు నివ సించుటవలన కష్టము కలుగును. 22

మూ. ఇత్యుక్తవన్తం రామస్తం రాజపుత్ర స్తపస్వినమ్,
న శశాకోత్తరైర్వాక్యైరవబన్ధుం సముత్సుకమ్. 23

ప్ర. అ. రాజపుత్రమ్ = రాజకుమారు డైన, రామః = రాముడు, ఇతి = ఇట్లు, ఉక్తవన్తమ్ = పలికిన, సముత్సుకమ్ = వేగిరపడుచున్న, తం తపస్వినమ్ = ఆ మునిని, ఉత్తరైః = ప్రత్యుత్తరరూపము లైన, వాక్యైః = వాక్యములచేత, అవబన్ధుమ్ = నిలుపుటకు, న శశాక = సమర్థుడు కాలేదు.

తా. ఈ విధముగా చెప్పి ఆశ్రమమును విడిచి వెళ్ళిపోవుటకు వేగిరపడుచున్న ఆ మునిని ఎన్ని మాటలు చెప్పినను రాముడు వెళ్లకుండ చేయలేక పోయెను. 23

మూ. అభినన్ద్య సమాపృచ్ఛ్య సమాధాయ చ రాఘవమ్,
స జగామాశ్రమం త్యక్త్వా కులైః కులపతిః సహ. 24

ప్ర. అ. సః కులపతిః = ఆ కులపతి, రాఘవమ్ = రాముని, అభినన్ద్య = అభినందించి, సమాపృచ్ఛ్య = వీడ్కొలిపి, సమాధాయ = ఒప్పించి, కులైస్సహ = మునిగణములతో కూడ, ఆశ్రమమ్ = ఆశ్రమమును, త్యక్త్వా = విడచి, జగామ = వెళ్లెను.

తా. ఆ కులపతి, రాముని అభినందించి, వీడ్కొలిపి, ఆతనిని అంగీకరింపచేసి, మునిసమూహములతో కలిసి, ఆ ఆశ్రమమును విడిచి వెళ్ళిపోయెను.

మూ. రామః సంసాధ్య ఋషిగణమనుగమనా
ద్దేశా త్తస్మాత్కులపతిమభివాద్య ఋషిమ్,
సమ్యక్ప్రీతైస్తైరనుమత ఉపదిష్టార్థః
పుణ్యం వాసాయ స్వనిలయముపసంపేదే. 25

ప్ర. అ. రామః = రాముడు, తస్మాత్ దేశాత్ = ఆ ప్రదేశమునుండి, అనుగమనాత్ = అనుసరించి వెళ్లుటవలన, ఋషిగణమ్ = ఋషుల సముదాయమును, సంసాధ్య = వీడ్కొలిపి, కులపతిమ్ = కులపతి యైన, ఋషిమ్ = ఋషిని, అభివాద్య = నమస్కరించి, సమ్యక్ = బాగుగ, ప్రీతైః = సంతోషించిన, తైః = వారిచేత, అనుమతః = అనుమతింపబడినవాడై, ఉపదిష్టార్థః = ఉపదేశింపబడిన విషయములు కలవాడై, వాసాయ = నివాసముకొరకు, పుణ్యమ్ = పవిత్ర మైన, స్వం నిలయమ్ = తన గృహమును, ఉపసంపేదే = పొందెను.

తా. రాముడు కొంత దూరము అనుసరించి వెళ్ళి, ఆ ఋషులను వీడ్కొలిపి, కులపతికి నమస్కరించి, అధికముగా సంతోషించిన వారు ఉపదేశించిన విషయములు గ్రహించి, వారి అనుమతి పొంది, పవిత్ర మైన తన పర్ణశాలను చేరెను.

మూ. ఆశ్రమమృషివిరహితం ప్రభుః
క్షణమపి న జహౌ స రాఘవః,
రాఘవం హి సతతమనుగతా
స్తాపసాశ్చార్షచరితే ధృతగుణాః. 26

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
షోడశోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. ప్రభుః=ప్రభు వైన, సః రాఘవః=ఆ రాముడు, ఋషివిరహితమ్ =ఋషులచే విడవబడిన, ఆశ్రమమ్ = ఆశ్రమమును, క్షణమపి = క్షణకాల మైనను, న జహౌ =విడవలేదు. ఆర్షచరితే = ఋషుల ఆచరణమునందు, ధృత గుణాః = ధరింపబడిన గుణము గల, తాపసాశ్చ = ఆ మునులు కూడ, సతతమ్ =ఎల్లపుడు, రాఘవమ్ = రాముని, అనుగతాః హి = అనుసరించి ఉండెడివారు కదా.

తా. ప్రభు వైన ఆ రాముడు, ఋషులు లేని ఆ ఆశ్రమమును క్షణకాల మైనను విడువలేదు. ఋషుల ధర్మము నాచరించుటయందు వైశిష్ట్యమును పొందిన ఆ ఋషీశ్వరులు ఇంతవరకును రామునే అనుసరించి ఉండెడివారు కదా.

'బాలానందిని' అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో
నూటపదహారవ సర్గ సమాప్తము.

అథ సప్తదశోత్తరశతతమ సర్గః

[శ్రీరామాదులు అత్రిముని ఆశ్రమమున కేగి, అయనచే సత్కరింపబడుట. అనసూయ సీతను సత్కరించుట.]

మూ. రాఘవస్త్వథ యాతేషు తపస్వీషు విచిన్తయన్,
న తత్రారోచయద్వాసం కారణైర్బహుభిస్తదా. 1

ప్ర. అ. అథ=అటుపిమ్మట, రాఘవస్తు= రాముడైతే, తపస్వీషు= మునులు, యాతేషు=వెళ్ళిపోయినవా రగుచుండగా, విచిన్తయన్=ఆలోచించుచు, బహుభిః=అనేక మైన, కారణైః= కారణములచేత, తదా=అపుడు, తత్ర= అక్కడ, వాసమ్=నివాసమును, నారోచయత్=ఇష్టపడలేదు.

తా. ఆ మును లందరు వెళ్ళిపోయిన పిమ్మట రాముడు బాగుగా ఆలోచించి, అనేకకారణములచేత, అక్కడ నివసించకూడ దని నిశ్చయించెను. 1

మూ. ఇహ మే భరతో దృష్టో మాతరశ్చ సనాగరాః,
సా చ మే స్మృతిరన్వేతి తాన్నిత్యమనుశోచతః. 2

ప్ర. అ. మే=నాకు, ఇహ=ఇక్కడ, భరతః=భరతుడు, దృష్టః= చూడబడినాడు. సనాగరాః=పౌరులతో కూడిన, మాతరశ్చ=తల్లులు కూడ, చూడబడినారు, నిత్యమ్=ఎల్లపుడు, తాన్=వారిని గూర్చియే, అనుశోచతః= దుఃఖించుచున్న, మే=నాకు, సా స్మృతిః చ=ఆ స్మృతియే, అన్వేతి=వెంబడించుచున్నది.

తా. భరతుడు, తల్లులు పౌరులు వచ్చి ఇక్కడనే నన్ను కలిసినారు. ఎల్లపుడు వారిని గూర్చియే దుఃఖించుచుండుటచే నన్ను ఆ స్మృతియే వెంబడించుచున్నది. 2

మూ. స్కన్ధావారనివేశేన తేన తస్య మహాత్మనః,
హయహస్తికరీషైశ్చ ఉపమర్దకృతో భృశమ్. 3

ప్ర. అ. మహాత్మనః = మహాత్ము డైన, తస్య = ఆ భరతునియొక్క, తేన = ఆ, సైన్యావారనివేశేన = సేనానివేశముచేత, హయహస్తికరీషైశ్చ = గుర్ర ముల ఏనుగుల పేడలచేత, భృశమ్ = మిక్కిలి, ఉపమర్దః = సమ్మర్దము, కృతః = చేయబడినది.

తా. ఈ ప్రదేశమునకు దగ్గరగానే భరతుడు సేనానివేశము చేయుటచే, అశ్వగజముల పేడలతో ఈ ప్రదేశ మంతా చెడిపోయినది. 3

మూ. తస్మాదనన్యత్ర గచ్ఛామ ఇతి సంచిన్త్య రాఘవః,
ప్రాతిష్ఠత స వైదేహ్యా లక్ష్మణేన చ సంగతః. 4

ప్ర. అ. తస్మాత్ = ఆ కారణమువలన, అన్యత్ర = మరియొకచోటికి, గచ్ఛామః ఇతి = వెళ్ళెదము అని, సంచిన్త్య = ఆలోచించి, సః రాఘవః = ఆ రాముడు, వైదేహ్యా = సీతతోను, లక్ష్మణేన = లక్ష్మణునితోను, సంగతః = కూడిన వాడై, ప్రాతిష్ఠత = ప్రయాణ మాయెను.

తా. అందువలన మనము మరి యొక చోటకు వెళ్ళెదము అని ఆలోచించి రాముడు సీతాలక్ష్మణసహితు డై, ప్రయాణ మయ్యెను. 4

మూ. సోఽత్రేరాశ్రమమాసాద్య తం వవన్దే మహాయశాః,
తం చాపి భగవానత్రిః పుత్రవత్ప్రత్యపద్యత. 5

ప్ర. అ. మహాయశాః = గొప్ప కీర్తి గల, సః రామః = ఆ రాముడు, అత్రేః = అత్రియొక్క, ఆశ్రమమ్ = ఆశ్రమమును, ఆసాద్య = చేరి, తమ్ = ఆ మునిని, వవన్దే = నమస్కరించెను. భగవాన్ = పూజ్యు డైన, అత్రిః అపి = అత్రి కూడ, తం చ = ఆ రాముని, పుత్రవత్ = పుత్రుని వలె, ప్రత్యపద్యత = పొందెను.

తా. మహాయశస్సాలి యైన రాముడు అత్రిమహాముని ఆశ్రమమును చేరి ఆతనికి నమస్కరించెను. ఆ మహాముని కూడ రాముని, పుత్రుని వలె ఆదరించెను. 5

మూ. స్వయమాతిథ్యమాదిశ్య సర్వమస్య సుసత్కృతమ్,
సౌమిత్రిం చ మహాభాగాం సీతాం చ సమసాన్త్వయత్.

ప్ర. అ. అస్య = ఈ రామునకు, సుసత్కృతమ్ = చాలా బాగుగా చేయబడిన, సర్వమ్ = సమస్తమైన, ఆతిథ్యమ్ = ఆతిథ్యమును, స్వయమ్ = స్వయముగా, ఆదిశ్య = చేసి, సౌమిత్రిం చ = లక్ష్మణుని, మహాభాగామ్ = మహాభాగ్యవంతురాలైన, సీతాం చ = సీతను, సమసాన్త్వయత్ = ఓదార్చెను.

తా. ఆ అత్రిమహాముని రామునకు యథావిధిగా ఆతిథ్యము నంతను స్వయముగా ఇచ్చి, మంచిమాటలతో లక్ష్మణుని, మహాభాగ్యవంతురా లైన సీతనూ సంతోషపెట్టెను. 6

మూ. పత్నీం చ సమనుప్రాప్తాం వృద్ధామామన్త్ర్య సత్కృతామ్,
సాన్త్వయామాస ధర్మజ్ఞః సర్వభూతహితే రతః. 7

ప్ర. అ. ధర్మజ్ఞః = ధర్మమును తెలిసినవాడు, సర్వభూతహితే = సమస్త ప్రాణుల హితమునందు, రతః = ఆసక్తి కలవాడు అయిన ఆ అత్రిమహాముని, సమనుప్రాప్తామ్ = అక్కడికి వచ్చిన, సత్కృతామ్ = సత్కరింపబడిన, వృద్ధామ్ = వృద్ధురా లైన, పత్నీం చ = తన భార్యను కూడ, ఆమన్త్ర్య = పిలిచి, సాన్త్వయామాస = రామాదులను ఓదార్చెను.

తా. ధర్మములు తెలిసినవాడూ, సమస్తప్రాణుల హితమును కోరువాడూ అయిన ఆ అత్రిమహాముని ఆటువైపు వచ్చిన వృద్ధురాలైన తన భార్యను గౌరవపూర్వకముగా పిలచి, ఆమె సమ్ముఖమున రామాదులను మంచి మాటలతో సంతోషపెట్టెను. 7

మూ. అనసూయాం మహాభాగాం తాపసీం ధర్మచారిణీమ్,
ప్రతిగృహ్ణీష్వ వైదేహీమబ్రవీద్ఋషిసత్తమః. 8
రామాయ చాచచక్షే తాం తాపసీం ధర్మచారిణీమ్.

ప్ర. అ. ఋషిసత్తమః = ఋషిశ్రేష్ఠు డైన ఆ అత్రిమహాముని, వైదేహీమ్ = సీతను, ప్రతిగృహ్ణీష్వ = స్వీకరింపుము అని, మహాభాగామ్ = మహాభాగ్యవంతురాలు, తాపసీమ్ = తపశ్శాలిని, ధర్మచారిణీమ్ = ధర్మము ఆచరించునది అయిన, అనసూయామ్ = అనసూయను గూర్చి, అబ్రవీత్ = పలికెను. ధర్మచారిణీమ్ = ధర్మమును ఆచరించు, తాం తాపసీమ్ = ఆ తపోధనురాలిని గూర్చి, రామాయ = రామునకు, ఆచచక్షే చ = చెప్పెను.

తా. ఋషిశ్రేష్ఠు డైన ఆ అత్రిమహాముని, మహాభాగ్యవంతురాలు, తపోధనురాలు, ధర్మమును ఆచరించునది అయిన అనసూయతో "ఈ సీతను స్వీకరింపుము (గౌరవించుము)" అని పలికెను. ధర్మచారిణి యైన ఆ అనసూయను గూర్చి రామునకు ఇట్లు చెప్పెను. 8

మూ. దశ వర్షాణ్యనావృష్ట్యా దగ్ధే లోకే నిరన్తరమ్. 9

యయా మూలఫలే సృష్టే జాహ్నవీ చ ప్రవర్తితా,
ఉగ్రేణ తపసా యుక్తా నియమైశ్చాపి లజ్కృతా, 10

దశ వర్షసహస్రాణి యయా తప్తం మహత్తపః.
అనసూయా వ్రతైః స్నాతా వ్రతాహ్యాశ్చ నివర్తితాః,

దేవకార్యనిమిత్తం చ యయా సన్త్వరమాణయా,
దశరాత్రం కృతా రాత్రిః సేయం మాతేవ తేఽనఘ. 12

ప్ర. అ. అనఘ=పాపములు లేని ఓ రామా! లోకే=లోకము, దశవర్షాణి=పది సంవత్సరములు, అనావృష్ట్యా = అనావృష్టిచేత, నిరంతరమ్=ఎల్లపుడు, దగ్ధే = కాల్చబడిన దగుచుండగా, యయా = ఎవ్వతెచేత, మూలఫలే = మూలములు, ఫలములు, సృష్టే = సృష్టింపబడినవో, జాహ్నవీ చ=గంగానది కూడ, ప్రవర్తితా = ప్రవహింపచేయబడినదో, (యా=ఎవ్వతె), ఉగ్రేణ = ఉగ్ర మైన, తపసా=తపస్సుతో, యుక్తా=కూడినదో, నియమైశ్చాపి=అనేకనియమములచేత, అలజ్కృతా=అలంకరింపబడినదో, యయా = ఎవ్వతెచేత, దశవర్షసహస్రాణి = పది వేల సంవత్సరములు, మహత్=గొప్ప దైన, తపః = తపస్సు, తప్తమ్ = చేయబడినదో, దేవకార్యనిమిత్తమ్ = దేవతలకార్యముకొరకై, సన్త్వరమాణయా = తొందరపడుచున్న, యయా = ఎవ్వతెచే, ప్రత్యూహాః = విఘ్నములు, నివర్తితాః = మరలింపబడినవో, దశరాత్రమ్ = పది దివసములు, రాత్రిః = రాత్రి, కృతా = చేయబడినదో, సా = అట్టి, వ్రతైః స్నాతా = వ్రతములచేత స్నానము చేసిన (వ్రతములు పూర్తి చేసిన), ఇయమ్ అనసూయా = ఈ అనసూయ, తే = నీకు, మాతేవ = తల్లివంటిది.

తా. ఓ రామా! ఈ అనసూయాదేవి పది సంవత్సరములు నిరంతరము

అనావృష్టి వచ్చి, లోక మంతయు కాలిపోవుచున్నపుడు, మూలములను, ఫలములను సృష్టించి, గంగానదిని ప్రవహింపచేసినది. అత్యుగ్ర మైన తపస్సు గల ఈమె అనేకనియమములను పాటించినది. పదివేల సంవత్సరములు గొప్ప తపస్సు చేసినది. ఎన్నియో వ్రతములు పూర్తిచేసినది. దేవతలకు సహాయము చేయుటకై ఉద్యుక్తురాలై, అనేక విఘ్నములను తొలగించి, పది దివసములు ఒకే రాత్రిగా అగునట్లు చేసినది. ఈమె నీకు తల్లి వంటిది. 9_12

మూ. తామిమాం సర్వభూతానాం నమస్కార్యాం యశస్వినీమ్,
అభిగచ్ఛతు వైదేహీ వృద్ధామక్రోధనాం సదా. 13
అనసూయేతి యా లోకే కర్మభిః ఖ్యాతిమాగతా.

ప్ర. అ. సర్వభూతానామ్=సమస్తప్రాణులకు, నమస్కార్యామ్=నమస్కరింప దగినది, యశస్వినీమ్=కీర్తి గలది, వృద్ధామ్=వృద్ధురాలు, సదా=ఎల్లపుడు, అక్రోధనామ్=క్రోధశూన్యురాలు అయిన, తామ్=ఆట్టి, ఇమామ్=ఈమెను, వైదేహీ=సీతాదేవి, అభిగచ్ఛతు=చేరుగాక: యా=ఎవ్వతె, కర్మభిః=తన పనులచేత, అనసూయేతి=అనసూయ అని, ఖ్యాతిమ్=ప్రసిద్ధిని. ఆగతా=పొందినదో.

తా. తన పనులచేత అనసూయ (కోపములేనిది)అని లోకములో ప్రసిద్ధి చెందిన ఈమె సర్వప్రాణులకు నమస్కరింప దగినది. కీర్తిమంతురాలు; వృద్ధురాలు, ఎన్నడును కోపము ఎరుగనిది. ఆట్టి ఈమెవద్దకు సీత వెళ్లుగాక: 13

మూ. ఏవం బ్రువాణం తమృషిం తథేత్యుక్త్వా స రాఘవః, 14
సీతామువాచ ధర్మజ్ఞామిదం వచనముత్తమమ్.

ప్ర. అ. సః రాఘవః=ఆ రాముడు, ఏవమ్=ఇట్లు, బ్రువాణమ్=పలుకుచున్న, తమ్ ఋషిమ్=ఆ ఋషీశ్వరుని గూర్చి, తథేతి=అటులనే అగుగాక అని, ఉక్త్వా=పలికి, ధర్మజ్ఞామ్=ధర్మములు తెలిసిన, సీతామ్=సీతను గూర్చి, ఉత్తమమ్=ఉత్తమ మైన, ఇదం వచనమ్=ఈ వచనమును, ఉవాచ=పలికెను.

తా. రాముడు ఆ మహాముని చెప్పిన మాటలు విని. అటులనే అగుగాక అని పలికి, ధర్మజ్ఞురా లైన సీతతో ఇట్లనెను. 14

మూ. రాజపుత్రి శ్రుతమిదం మునేరస్య సమీరితమ్, 15
శ్రేయోఽర్థమాత్మనః శీఘ్రమభిగచ్ఛ తపస్వినీమ్.

ప్ర. అ. రాజపుత్రి = ఓ రాజకుమారీ! అస్య మునేః = ఈ మునియొక్క, ఇదం సమీరితమ్ = ఈ మాట, శ్రుతమ్=వినబడినది కదా? ఆత్మనః=నీయొక్క, శ్రేయోఽర్థమ్ = శ్రేయస్సుకొరకు, శీఘ్రమ్ = శీఘ్రముగా, తపస్వినీమ్ = ఈ తపశ్శాలిని యైన అనసూయాదేవిని, అభిగచ్ఛ=సమీపించుము.

తా. సీతా! ఈ మహాముని మాట విన్నావు కదా? వెంటనే తపోధనురాలైన ఈ అనసూయాదేవివద్దకు వెళ్లుము. నీకు శ్రేయస్సు కలుగును. 15

మూ. సీతా త్వేతద్వచః శ్రుత్వా రాఘవస్య హితైషిణః, 16
తామత్రిపత్నీం ధర్మజ్ఞామభిచక్రామ మైథిలీ.

ప్ర. అ. మైథిలీ = మిథిలాసగరమునకు సంబంధించిన, సీతా తు=సీత, హితైషిణః=తన హితమును కోరు, రాఘవస్య = రామునియొక్క, ఏతద్వచః= ఈ మాటను, శ్రుత్వా = విని, ధర్మజ్ఞామ్=ధర్మమును ఎరిగిన, తామ్=ఆ, అత్రిపత్నీమ్ = అత్రి భార్య యైన అనసూయాదేవిని, అభిచక్రామ = ప్రదక్షిణపూర్వకముగా సమీపించెను.

తా. సీత తన హితము కోరి రాముడు చెప్పిన మాట విని, ధర్మమును తెలిసిన ఆ అనసూయాదేవిని ప్రదక్షిణపూర్వకముగా సమీపించెను. 16

మూ. శిథిలాం పలితాం వృద్ధాం జరాపాణ్డురమూర్ధజామ్. 17
సతతం వేపమానాఙ్గీం ప్రవాతే కదలీం యథా,
తాం తు సీతా మహాభాగామనసూయాం పతివ్రతామ్, 18
అభ్యవాదయదవ్యగ్రా స్వనామ సముదాహరత్.

ప్ర. అ. సీతా = సీత, శిథిలామ్ = శిథిలమైనదీ, వలితామ్ = ముడతలు పడినదీ, వృద్ధామ్=వృద్ధురాలు, జరాపాణ్డురమూర్ధజామ్ = ముసలితనముచే తెల్లబడిన జుట్టు కలది, ప్రవాతే=అధిక మైన వాయువు గల ప్రదేశమునందు, కదళీం యథా = అరటిచెట్టు వలె, సతతమ్ = ఎల్లపుడు, వేపమానాఙ్గీమ్ = వణకుచున్న శరీరము కలదీ, మహాభాగామ్ = గొప్ప భాగ్యముగలదీ, పతివ్రతామ్=పతివ్రతా

యైన, తామ్ అనసూయామ్ = ఆ అనసూయాదేవిని, అవ్యగ్రా = తొందరపాటు లేనిదై, అభ్యవాదయత్ = నమస్కరించెను. స్వనామ = తన పేరు, సముదాహరత్ = చెప్పెను.

తా. మహాపతివ్రత, మహాభాగ్యవంతురాలు అయిన ఆ అనసూయ శరీరము వార్ధక్యముచే దుర్బలమై, ముడతలు పడి ఉండెను. జుట్టు తెల్లబడెను. ఆమె గాలిలో అరటిచెట్టు వలె వణకుచుండెను. అట్టి ఆ అనసూయాదేవికి సీత తన నామధేయము చెప్పుచూ, ఏకాగ్రచిత్తముతో నమస్కరించెను. 17, 18

మూ. అభివాద్య చ వైదేహీ తాపసీం తామనిన్దితామ్, 19
బద్ధాఞ్జలిపుటా హృష్టా పర్యపృచ్ఛదనామయమ్.

ప్ర. అ. వైదేహీ = సీత, అనిన్దితామ్ = నిందింపబడని, తాం తాపసీమ్ = ఆ తపోధనురాలిని, అభివాద్య = నమస్కరించి, బద్ధాఞ్జలిపుటా = కట్టబడిన దొప్పవంటి దోసిలి కలదై, హృష్టా = సంతోషించినదై, అనామయమ్ = ఆరోగ్యమును, పర్యపృచ్ఛత్ = ప్రశ్నించెను.

తా. సీత ఎట్టి దోషములు లేని ఆ అనసూయాదేవికి నమస్కరించి, దోసిలి కట్టి నిలచి, అనండించుచు "ఆరోగ్యముగా నున్నారా" అని ఆమెను ప్రశ్నించెను. 19

మూ. తతస్సీతాం మహాభాగాం దృష్ట్వా తాం ధర్మచారిణీమ్,
సాన్త్వయన్త్యబ్రవీద్ధృష్టా దిష్ట్యా ధర్మమవేక్షసే.

ప్ర. అ. తతః = అటు పిమ్మట, మహాభాగామ్ = మహాభాగ్యవంతురాలు, ధర్మచారిణీమ్ = ధర్మమును ఆచరించునది అయిన, తాం సీతామ్ = ఆ సీతను, సాన్త్వయన్తీ = ఓదార్చుచున్న దై, హృష్టా = సంతోషించుచు, అబ్రవీత్ = పలికెను. దిష్ట్యా = భాగ్యవశముచేత, ధర్మమ్ = ధర్మమును, అవేక్షసే = చూచుచున్నావు.

తా. అపుడు ఆ అనసూయదేవి చాలా సంతోషించి, మహాభాగ్యవంతురాలు, ధర్మమును ఆచరించునది అయిన ఆ సీతను ఓదార్చుచు, ఇట్లు పలికెను. "భాగ్యవశముచేత నీవు ధర్మమును పాటించుచున్నావు".

మూ. త్యక్త్వా జ్ఞాతిజనం సీతే మానమృద్ధిం చ భామిని, 21
అవరుద్ధం వనే రామం దిష్ట్యా త్వమనుగచ్ఛసి.

ప్ర. అ. భామినిః = ఉత్తమస్త్రీ వైన, సీతే = సీతాః త్వమ్ = నీవు, దిష్ట్యా = భాగ్యవశముచేత, జ్ఞాతిజనమ్ = బంధుజనమును, మానమ్ = అహంకారమును, ఋద్ధిం చ = ఐశ్వర్యమును, త్యక్త్వా = విడిచి, వనే = వనమునందు, అవరుద్ధమ్ = నిర్బంధింపబడిన, రామమ్ = రాముని, అనుగచ్ఛసి = అనుసరించి వెళ్ళుచున్నావు.

తా. ఓ సీతాః నీవు మంచి భాగ్యవంతురాలవు. బంధుజనమును అహంకారమును, ఐశ్వర్యమును విడిచి, నీవు అడవికి వెళ్లుచున్న రాముని వెంబడించి వచ్చుచున్నావు. 21

మూ. నగరస్థో వనస్థో వా పాపో వా యది వా శుభః, 22
యాసాం స్త్రీణాం ప్రియో భర్తా తాసాం లోకా మహోదయాః.

ప్ర. అ. యాసామ్ = ఏ, స్త్రీణామ్ = స్త్రీలకు, నగరస్థః = నగరములో నున్నవా డైనా, వనస్థో వా = వనములో ఉన్నవాడైనా, పాపో వా = పాపాత్ముడైనా, యది వా = లేక. శుభః = పుణ్యాత్ముడైన, భర్తా = భర్త, ప్రియః = ఇష్టుడో, తాసామ్ = వారికి, మహోదయాః = గొప్ప అభివృద్ధి గల, లోకాః = లోకములు కలుగును.

తా. ఏ స్త్రీలు తమ భర్త వనములో ఉన్నా, నగరములో ఉన్నా, పాపాత్ముడైనా, పుణ్యాత్ముడైనా, అతనిని అనుసరించి ఉండెదరో వారికి ఉత్తమలోకములు కలుగును. 22

మూ. దుశ్శీలః కామవృత్తో వా ధనైర్వా పరివర్జితః, 23
స్త్రీణామార్యస్వభావానాం పరమం దైవతం పతిః.

ప్ర. అ. ఆర్యస్వభావానామ్ = పూజ్యమైన స్వభావము గల, స్త్రీణామ్ = స్త్రీలకు, దుశ్శీలః = చెడ్డ స్వభావము కలవాడైనా, కామవృత్తో వా = స్వేచ్ఛాచారము కలవాడైనా, ధనైః = ధనములతో, పరివర్జితో వా = శూన్యుడైనా, పతిః = భర్త, పరమమ్ = గొప్ప, దైవతమ్ = దేవత.

తా. ఉత్తమ స్వభావ లైన స్త్రీలకు, భర్త దుశ్శీలుడైనా, స్వేచ్ఛాచారి యైనా, దరిద్రు డైనా, ఆతడే ఉత్తమదేవత. 23

మూ. నాతో విశిష్టం పశ్యామి బాన్ధవం విమృశన్త్యహమ్, 24
సర్వత్ర యోగ్యం వైదేహి తపః కృతమిహావ్యయమ్.

ప్ర. అ. వైదేహి = ఓ సీతా! అహమ్ = నేను, సర్వత్ర = అంతటను, విమృశన్తీ = విమర్శించుచున్నదాననై, కృతమ్ = చేయబడిన, అవ్యయమ్ = అనంత మైన, యోగ్యమ్ = తగిన, తపః ఇవ = తపస్సు వలె, అతః = భర్త కంటె, విశిష్టమ్ = విశిష్ట మైన, బాన్ధవమ్ = బంధువును, న పశ్యామి = చూడను.

తా. ఓ సీతా! నేను ఎంత ఆలోచించినను, భర్తను మించిన బంధువు నాకు కనబడుటలేదు. ఇతడు అనంత మైన తపస్సు వంటివాడు. 24

మూ. న త్వేవమవగచ్ఛన్తి గుణదోషమసత్స్త్రియః, 25
కామవక్తవ్యహృదయా భర్తృనాథాశ్చరన్తి యాః.

ప్ర. అ. యాః = ఏ స్త్రీలు, కామవక్తవ్యహృదయాః = కామమునకు వశ మైన హృదయములు కలవారై, భర్తృనాథాః = భర్తలకు నాథలై, చరన్తి = సంచరింతురో, అసత్స్త్రియః = అట్టి చెడ్డ స్త్రీలు, ఏవమ్ = ఇట్లు, గుణదోషమ్ = గుణదోషములను, న అవగచ్ఛన్తి = తెలుసుకొనరు.

తా. కామమునకు వశ మైన మనస్సుతో, భర్తలపై అధికారము వహించు దుష్టస్త్రీలు ఈ విధముగా మంచి చెడ్డలను తెలుసుకొనుటలేదు. 25

మూ. ప్రాప్నువన్త్యయశశ్చైవ ధర్మభ్రంశశ్చ మైథిలి, 26
అకార్యవశమాపన్నాః స్త్రియో యాః ఖలు తద్విధాః.

ప్ర. అ. మైథిలి = ఓ సీతా! తద్విధాః = అట్టి, యాః స్త్రియః = ఏ స్త్రీలు, అకార్యవశమ్ = అకార్యమునకు వశమును, ఆపన్నాః = పొందినారో, వారు, అయశశ్చ = అపకీర్తిని, ప్రాప్నువన్తి = పొందుచున్నారు. ధర్మభ్రంశం చ = ధర్మమునుండి జారిపోవుటను పొందుచున్నారు.

తా. ఈ విధముగా అకార్యమును చేయు స్త్రీలు ధర్మభ్రష్టలై అపకీర్తి పొందుచున్నారు. 26

మూ. త్వద్విధాస్తు గుణైర్యుక్తా దృష్టలోకపరావరాః, 27
స్త్రియః స్వర్గే చరిష్యన్తి యథా ధర్మకృతస్తథా.

ప్ర. అ. గుణైః = సద్గుణములతో, యుక్తాః = కూడిన, దృష్టలోకపరావరాః = చూడబడిన లోకమునందలి మంచి చెడుగులు గల, త్వద్విధాః = నీవంటి, స్త్రియస్తు = స్త్రీ లైతే, ధర్మకృతః = ధర్మము నాచరించువారు, యథా = ఎట్లో, తథా = అట్లు, స్వర్గే = స్వర్గమునందు, చరిష్యన్తి = సంచరించెదరు.

తా. ఉత్తమగుణవంతు లై, లోకములోనే మంచిచెడుగులను చూడగలిగిన నీవంటి స్త్రీలు మాత్రము అనేకధర్మకార్యములు చేసినవారి వలె, స్వర్గములో విహరించెదరు. 27

మూ. తదేవమేనం త్వమనువ్రతా సతీ
పతివ్రతానాం సమయానువర్తినీ,
భవ స్వభర్తుః సహధర్మచారిణీ
యశశ్చ ధర్మం చ తతః సమాప్స్యసి. 28

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
సప్తదశోత్తరశతతమః సర్గః.

ప్ర. అ. తత్ = ఆ కారణమువలన, త్వమ్ = నీవు, ఏనమ్ = ఈ రాముని, అనువ్రతా సతీ = అనుసరించిన నియమములు కలదానవై, పతివ్రతానామ్ = పతివ్రతలయొక్క, సమయానువర్తినీ = నియమములను పాటించుచున్నదాన వై, స్వభర్తుః = నీ భర్తకు, సహధర్మచారిణీ = కూడా ఉండి ధర్మము నాచరించుదానవు, భవ = అగుము. తతః = దానివలన, యశశ్చ = కీర్తిని, ధర్మం చ = ధర్మమును, సమాప్స్యసి = పొందగలవు.

తా. అందుచే నీవు భర్తనే అనుసరించుచు, పతివ్రతల ఆచారమును పాలించుచు, నీ భర్తకు సహధర్మచారిణిగా ఉండుము. దానివలన నీకు యశస్సు, ధర్మము లభించును. 29

"బాలానందిని" అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు
అయోధ్యాకాండలో నూటపదిహేడవ సర్గ సమాప్తము.

అథ అష్టాదశోత్తరశతతమ సర్గః

[సీత, అనసూయ సంభాషించుట, అనసూయ సీతకు ప్రీతితో బహుమాన మిచ్చుట. అనసూయ ప్రశ్నింపగా సీత తన స్వయంవర వృత్తాంతము తెలుపుట.]

మూ. సా త్వేవముక్తా వైదేహీ అనసూయాఽనసూయయా,
ప్రతిపూజ్య వచో మన్దం ప్రవక్తుముపచక్రమే. 1

ప్ర. అ. అనసూయా = అసూయ లేని, సా వైదేహీ = ఆ సీత, అనసూయయా = అనసూయ చేత, ఏవమ్ = ఇట్లు, ఉక్తా = పలుకబడిన దై, వచః = ఆ మాటను, ప్రతిపూజ్య = పూజించి, మన్దమ్ = మందముగా, ప్రవక్తుమ్ = చెప్పుటకు, ఉపచక్రమే = ప్రారంభించెను.

తా. అసూయ లేని ఆ సీత, అనసూయాదేవి చెప్పిన మాటలు విని, ఆ మాటలు శ్లాఘించుచు, మెల్లగా ఇట్లు పలికెను. 1

మూ. వైతదాశ్చర్యమార్యాయా యన్మాం త్వమభిభాషసే,
విదితం తు మమాప్యేతద్యథా నార్యాః పతిర్గురుః. 2

ప్ర అ. త్వమ్ = నీవు, మామ్ = నన్ను గూర్చి, యత్ అభిభాషసే = ఏది చెప్పుచున్నావో, ఏతత్ = ఇది, ఆర్యాయాః = పూజ్యురాలవైన నీ విషయమున, ఆశ్చర్యమ్ = ఆశ్చర్యము, న = కాదు. నార్యాః = స్త్రీకి, పతిః = భర్త, గురుః = పూజ్యుడు, యథా = ఎట్లో, ఏతత్ = ఈ విషయము, మమాపి = నాకు కూడ, విదితం తు = తెలియును.

తా. పూజ్యురాల వైన నీవు నాతో ఇట్లు పలుకుట ఆశ్చర్యకరము కాదు. స్త్రీకి భర్త పూజ్యుడను విషయము నాకు కూడ తెలియును. 2

మూ. యద్యప్యేష భవేద్భర్తా మమార్యో వృత్తవర్జితః,
అద్వైధముపచర్తవ్యస్తథాప్యేష మయా భవేత్. 3

ప్ర. అ. ఆర్యే = ఓ పూజ్యురాలా! ఏషః = ఈ, మమ భర్తా = నా భర్త, వృత్తవర్జితః = చరిత్రహీనుడు, యద్యపి భవేత్ = అయినను, తథాపి = అట్లైనను, ఏషః = ఇతడు, మయా = నాచేత, అద్వైధమ్ = విభేదము లేకుండగా, ఉపచర్తవ్యః = ఉపచరింపతగినవాడు.

తా. ఓ పూజ్యురాలా! నా భర్త చరిత్రహీను డైనా నేను ఆతనిని తప్పక పూజించవలసినదే. 3

మూ. కిం పునర్యో గుణశ్లాఘ్యః సానుక్రోశో జితేన్ద్రియః,
స్థిరానురాగో ధర్మాత్మా మాతృవత్పితృవత్ప్రియః. 4

ప్ర. అ. యః = ఏ భర్త, గుణశ్లాఘ్యః = గుణములచేత శ్లాఘింపదగినవాడో, సానుక్రోశః = దయతో కూడినవాడో, జితేన్ద్రియః = జితేంద్రియుడో, స్థిరానురాగః = స్థిరమైన ప్రేమ కలవాడో, ధర్మాత్మా = ధర్మాత్ముడో, మాతృవత్ = తల్లి వలె, పితృవత్ = తండ్రి వలె, ప్రియః = ఇష్టుడో అటువంటి భర్త, కిం పునః = చెప్పనేల!

తా. గుణములచేత శ్లాఘింపతగినవాడూ, దయామయుడూ, జితేంద్రియుడూ, స్థిరమైన ప్రేమ గలవాడూ, ధర్మాత్ముడూ, తల్లి వలె, తండ్రి వలె, చాలా ఇష్టుడు అయిన భర్త విషయమున వేరే చెప్పవలెనా. 4

మూ. యాం వృత్తిం వర్తతే రామః కౌసల్యాయాం మహాబలః,
తామేవ నృపనారీణామన్యాసామపి వర్తతే 5

ప్ర. అ. మహాబలః = గొప్ప బలముగల, రామః = రాముడు, కౌసల్యాయామ్ = కౌసల్యవిషయమున, యాం వృత్తిమ్ = ఏ ప్రవర్తనను, వర్తతే = ఆచరించునో, అన్యాసామ్ = ఇతర లైన, నృపనారీణామపి = రాజభార్యల విషయమునందు కూడ, తామేవ = దానినే, వర్తతే = అనుసరించును.

తా. మహాబలశాలి యైన రాముడు కౌసల్య విషయమున ఏ విధముగా

ప్రవర్తించునో, ఇతరరాజభార్యల విషయమునందు కూడ ఆ విధముగానే ప్రవర్తించును. 5

మూ. సకృద్దృష్టాస్వపి స్త్రీషు నృపేణ నృపవత్సలః,
మాతృపద్వర్తతే వీరో మానముత్సృజ్య ధర్మవిత్. 6

ప్ర. అ. నృపవత్సలః=దశరథమహారాజుపై ప్రేమ గల, ధర్మవిత్=ధర్మవేత్త యైన, వీరః=వీరు డైన రాముడు, నృపేణ=దశరథునిచేత, సకృత్=ఒక్కపర్యాయమే, దృష్టాసు=చూడబడిన, స్త్రీష్వపి=స్త్రీల విషయమునందు కూడ, మానమ్=అహంకారమును, ఉత్సృజ్య=విడచి, మాతృవత్=తల్లుల విషయమునందు వలె, వర్తతే=ప్రవర్తించును.

తా. దశరథమహారాజుపై ప్రేమ గలవాడూ, ధర్మవేత్తా, పరాక్రమవంతుడూ అయిన రాముడు అహంకారము లేనివాడై దశరథుడు ఒక్కమాటు చూచిన స్త్రీలను కూడ తల్లులను వలె గౌరవించెను. 6

మూ. ఆగచ్ఛన్త్యాశ్చ విజనం వనమేవం భయావహమ్,
సమాహితం మే శ్వశ్రూశ్చ హృదయే తద్ధృతం మహత్.

ప్ర. అ. ఏవమ్=ఈ విధముగా, భయావహమ్=భయంకర మైన, విజనమ్=విజన మైన, వనమ్=వనమును గూర్చి, ఆగచ్ఛన్త్యాః=వచ్చుచున్న, మే=నాకు, శ్వశ్రూశ్చ=అత్తగారిచేత, సమాహితమ్=ఉపదేశింపబడిన, తత్=అ, మహత్=గొప్ప దైన ఉపదేశము, హృదయే=హృదయమునందు, ధృతమ్=ధరింపబడినది.

తా. భయంకర మైన ఈ నిర్జనవనమునకు వచ్చుచున్న సమయమున అత్తగారు నాకు చేసిన ఉత్తమ మైన ఉపదేశమును మనస్సులో ఉంచుకొనియున్నాను. 7

మూ. పాణిప్రదానకాలే చ యత్పురా త్వగ్నిసన్నిధౌ,
అనుశిష్టా జనన్యాస్మి వాక్యం తదపి మే ధృతమ్. 8

ప్ర. అ. పురా=పూర్వము, పాణిప్రదానకాలే చ=వివాహసమయమునందు, అగ్నిసన్నిధౌ=అగ్నిసన్నిధియందు, జనన్యా=తల్లిచేత, యత్=ఏ,

వాక్యమ్=వాక్యమును, అనుశిష్టా=బోధింపబడినదానను, అస్మి=అయితినో, తదపి=ఆ వాక్యము కూడ, మే=నాచేత, ధృతమ్=ధరింపబడినది.

తా. పూర్వము వివాహసమయమునందు అగ్నిసన్నిధిలో, నాకు తల్లి ఉపదేశించిన మాటలు కూడ మనస్సులో ఉంచుకొన్నాను. 8

మూ. సవీకృతం తు తత్సర్వం వాక్యైస్తే ధర్మచారిణి,
పతిశుశ్రూషణాన్నార్యాస్తపో నాన్యద్విధీయతే 9

ప్ర. అ. ధర్మచారిణి=ధర్మమును ఆచరించు ఓ అనసూయాదేవీ! తే వాక్యైః=నీ మాటలచేత, తత్ సర్వమ్=ఆది అంతయు, సవీకృతమ్=క్రొత్తగా చేయబడినది. నార్యాః=స్త్రీకి, పతిశుశ్రూషణాత్=భర్తకు శుశ్రూష చేయుటకంటె, అన్యత్=మరి యొక, తపః=తపస్సు, న విధీయతే=విధింపబడుటలేదు.

తా. ఓ ధర్మాత్మురాలా! నీ మాటలు వినగానే మా ఆత్తగారు, తల్లి చేసిన ఉపదేశములు మరల స్మృతికి వచ్చుచున్నవి. స్త్రీకి పతిశుశ్రూష తప్ప మరి యొక తపస్సు విధింపబడలేదు 9

మూ. సావిత్రీ పతిశుశ్రూషాం కృత్వా స్వర్గే మహీయతే,
తథావృత్తిశ్చ యాతా త్వం పతిశుశ్రూషయా దివమ్.

ప్ర. అ. పతిశుశ్రూషామ్=భర్తయొక్క సేవను, కృత్వా=చేసి, సావిత్రీ =సావిత్రి, స్వర్గే=స్వర్గమునందు, మహీయతే=పూజింపబడుచున్నది. తథా వృత్తిః=అట్టి ప్రవృత్తి గల, త్వం చ=నీవు కూడ, పతిశుశ్రూషయా=భర్త యొక్క శుశ్రూషచేత, దివమ్=స్వర్గమును గూర్చి, యాతా=వెళ్ళగలవు.

తా. సావిత్రీదేవి పతిశుశ్రూష చేయుటచేత స్వర్గములో ప్రకాశించు చున్నది. అదే విధముగా ప్రవర్తించుచున్న నీవు కూడ పతిశుశ్రూషచేత స్వర్గ మునకు వెళ్ళనున్నావు. 10

మూ. వరిష్ఠా సర్వనారీణామేషా చ దివి దేవతా,
రోహిణీ న వినా చన్ద్రం ముహూర్తమపి దృశ్యతే. 11

ప్ర. అ. సర్వనారీణామ్=సమస్త స్త్రీలలో, వరిష్ఠా=శ్రేష్ఠురాలు, దేవతా

=దేవత యైన, ఏషా రోహిణీ=ఈ రోహిణి, దివి=ఆకాశమునందు, చన్ద్రేణ వినా=చంద్రుడు లేకుండా, ముహూర్తమపి=షణకాల మైనను, న దృశ్యతే = చూడబడదు.

తా. సమస్తస్త్రీలలో ఉత్తమురాలైన ఈ రోహిణీదేవత చంద్రుని, షణకాల మైనను విడచి, ఆకాశమునందు కనబడదు. 11

మూ. ఏవంవిధాశ్చ ప్రవరాః స్త్రియో భర్తృదృఢవ్రతాః,
దేవలోకే మహీయన్తే పుణ్యేన స్వేన కర్మణా. 12

ప్ర. అ. ఏవంవిధాః=ఇట్టి, ప్రవరాః=శ్రేష్ఠ లైన, భర్తృదృఢవ్రతాః= భర్త లయందు దృఢ మైన వ్రతము గల, స్త్రియః = స్త్రీలు, పుణ్యేన=పుణ్య మైన, స్వేన=తమ సంబంధ మైన, కర్మణా=కర్మచేత, దేవలోకే=స్వర్గలోకనందు, మహీయన్తే=పూజింపబడుచున్నారు.

తా. ఇట్టి ఎందరో ఉత్తమస్త్రీలు, భర్తల విషయమున దృఢ మైన నియమములు అవలంబించి, తాము చేసిన పుణ్యకర్మకు ఫలితముగా దేవలోకమునందు పూజింపబడుచున్నారు. 12

మూ. తతోఽనసూయా సంహృష్టా శ్రుత్వోక్తం సీతయా వచః,
శిరస్యాఘ్రాయ చోవాచ మైథిలీం హర్షయన్నివ. 13

ప్ర. అ. తతః = అటు పిమ్మట, సీతయా = సీతచేత, ఉక్తమ్ = చెప్పబడిన, వచః = వాక్యమును, శ్రుత్వా = విని, అనసూయా=అనసూయాదేవి, సంహృష్టా = చాలా సంతోషించినదై, మైథిలీమ్ = సీతను, శిరసి = శిరస్సుపై, ఆఘ్రాయ=వాసనచూచి, హర్షయన్నీ=సంతోషింపచేయుచు, ఉవాచ=పలికెను.

తా. పిమ్మట అనసూయాదేవి సీత మాటలు విని, చాలా సంతోషించి, ఆమెను శిరస్సుపై వాసనచూచి, (ప్రేమతో ముద్దు పెట్టుకొని) ఆమెకు సంతోషము కల్గించుచు, ఇట్లు పలికెను. 13

మూ. నియమైర్వివిధైరాప్తం తపో హి మమ దయితే మే,
తత్సంశిత్య బలం సీతే చన్దయే త్వాం శుచిస్మితే. 14

ప్ర. అ. శుచిస్మితే = తెల్లని చిరునవ్వు గల, సీతే = ఓ సీతా! వివిధైః = అనేకవిధము లైన, నియమైః = నియమములచేత, ఆసాద్యమ్ = పొందబడిన, మహత్ = గొప్ప, తపః = తపస్సు, మే = నాకు, అస్తి హి = ఉన్నదికదా! తత్ బలమ్ = ఆ బలమును, సంశ్రిత్య = ఆశ్రయించి, త్వామ్ = నిన్ను, ఛందయే = ఇష్టము వచ్చినది కోరుకొమ్మని చెప్పుచున్నాను.

తా. అంద మైన చిరునవ్వు గల ఓ సీతా! నేను అనేకవిధము లైన నియమములు పాటించి సంపాదించిన గొప్ప తపస్సు ఉన్నది. దాని బలముచేత నీకు ఏమి కావలెనో ఇచ్చెదను, కోరుకొనుము. 14

మూ. ఉపపన్నం మనోజ్ఞం చ వచనం తవ మైథిలి,
ప్రీతా చాస్మ్యుచితం కిం తే కరవాణి బ్రవీహ్యహమ్. 15

ప్ర. అ. మైథిలి = ఓ సీతా! తవ వచనమ్ = నీ మాట; ఉపపన్నమ్ = యుక్త మైనది. మనోజ్ఞం చ = మనోహర మైనది కూడ. ప్రీతా = సంతోషించిన దానను, అస్మి = అయితిని. ఉచితమ్ = తగిన, కిం = దేనిని, తే = నీకు, కరవాణి = చేయుదునో, మే = నాకు, బ్రవీహి = చెప్పుము.

తా. ఓ సీతా! నీ మాటలు యుక్తముగాను, మనోహరముగాను, ఉన్నవి. చాలా సంతోషించుచున్నాను. అందుకు తగినది ఏమి కోరెదవో చెప్పుము; ఇచ్చెదను. 15

మూ. తస్యాస్తద్వచనం శ్రుత్వా విస్మితా మన్దవిస్మయా,
కృతమిత్యబ్రవీత్సీతా తపోబలసమన్వితామ్. 16

ప్ర. అ. సీతా = సీత, తస్యాః = ఆమెయొక్క, తద్వచనమ్ = ఆ వచనమును, శ్రుత్వా = విని, విస్మితా = ఆశ్చర్యపడినదై, మన్దవిస్మయా = మంద మైన చిరునవ్వు కలదై, తపోబలసమన్వితామ్ = తపోబలముతో కూడిన అనసూయా దేవిని గూర్చి, కృతమితి = చేయబడినది అని, అబ్రవీత్ = పలికెను.

తా. సీత అనసూయాదేవి మాటలు విని, ఆశ్చర్యపడిన దై, చిరునవ్వు నవ్వుచు, "ఇదియే చాలును. నీవు వరము నిచ్చినట్లే" అని తపోబలముతో కూడిన ఆమెతో పలికెను. 16

మూ. సా త్వేవముక్తా ధర్మజ్ఞా తయా ప్రీతతరాఽభవత్,
సఫలం చ ప్రహర్షం మే హ్యత్ర సీతే కరోమ్యహమ్. 17

ప్ర. ఆ. ధర్మజ్ఞా = ధర్మములు తెలిసిన, సా = ఆ అనసూయ, తయా = ఆ సీతచేత, ఏవమ్ = ఇట్లు, ఉక్తా = పలుకబడినదై, ప్రీతతరా = ఇంకను సంతోషించినది, అభవత్ = అయెను. సీతే = ఓ సీతా! హ్యత్ర = చాలా సంతోషము, ప్రహర్షమ్ = ఆ సంతోషమును, మే = నీ విషయమున, సఫలమ్ = సఫల మైనదానినిగా, అహమ్ = నేను, కరోమి = చేసెదను.

తా. ధర్మజ్ఞురాలైన ఆ అనసూయాదేవి సీత మాటలు విని, ఇంకను సంతోషించినదై, ఇట్లు పలికెను. "ఓ సీతా! నాకు నీ విషయమున కలిగిన అధిక సంతోషమును సఫలము చేసెదను. 17

మూ. ఇదం దివ్యం వరం మాల్యం వస్త్రమాభరణాని చ,
అఙ్గరాగం చ వైదేహి మహార్హం చానులేపనమ్. 18

మయా దత్తమిదం సీతే తవ గాత్రాణి శోభయేత్,
అనురూపమసంక్లిష్టం నిత్యమేవ భవిష్యతి. 19

ప్ర. అ. వైదేహి = ఓ విదేహరాజకుమారీ! సీతే = సీతా! దివ్యమ్ = దివ్యమైన, వరమ్ = శ్రేష్ఠమైన, ఇదం మాల్యమ్ = ఈ పుష్పమాల, వస్త్రమ్ = వస్త్రము, ఆభరణాని చ = అలంకారములు, అఙ్గరాగం చ = శరీరమునకు రంగుకై పూసికొను ద్రవ్యము, మహార్హమ్ = శ్రేష్ఠమైన, అనులేపనం చ = మైపూత, మయా = నాచేత, దత్తమ్ = ఇవ్వబడిన, ఇదమ్ = ఇది అంతా, తవ = నీయొక్క, గాత్రాణి = అవయవములను, శోభయేత్ = ప్రకాశింపచేయును. నిత్యమేవ = ఎల్లపుడు, అనురూపమ్ = శరీరమునకు అనుగుణముగాను, అసంక్లిష్టమ్ = నలగనిదిగాను, భవిష్యతి = ఉండగలదు.

తా. విదేహరాజపుత్రి వైన ఓ సీతా! దివ్యములు శ్రేష్ఠములు అయిన ఈ పుష్పమాలలను, వస్త్రమును, అలంకారములను, అంగరాగమును, శ్రేష్ఠమైన మైపూతను ఇచ్చుచున్నాను. ఇవి ఎల్లపుడు అనుకూలముగా ఉండి నలగక నీ అవయవములకు శోభ కల్గించును. 18, 19

మూ. అఙ్గరాగేణ దివ్యేన లిప్తాఙ్గీ జనకాత్మజే,
శోభయిష్యసి భర్తారం యథా శ్రీర్విష్ణుమవ్యయమ్. 20

ప్ర. అ. జనకాత్మజే = ఓ సీతా : దివ్యేన = దివ్య మైన, అఙ్గరాగేణ = ఈ అంగరాగముచేత, లిప్తాఙ్గీ = పూయబడిన శరీరము కలదానవై, శ్రీః = లక్ష్మి, అవ్యయమ్ = నాశరహితు డైన, విష్ణుమ్ = విష్ణువును, యథా = ఎట్లో, అట్లు, భర్తారమ్ = భర్తను, శోభయిష్యసి = ప్రకాశింపచేయగలవు.

తా. ఓ సీతా! దివ్య మైన ఈ అంగరాగమును శరీరమునకు పూసుకొని, నీవు నాశరహితు డైన విష్ణువును లక్ష్మి శోభింపచేసి నట్లు, నీ భర్తను శోభింప చేయగలవు. 20

మూ. సా వస్త్రమఙ్గరాగం చ భూషణాని స్రజస్తథా,
మైథిలీ ప్రతిజగ్రాహ ప్రీతిదానమనుత్తమమ్. 21

ప్ర. అ. సా మైథిలీ = ఆ సీత, వస్త్రమ్ = వస్త్రమును, అఙ్గరాగం చ = అంగ రాగమును, భూషణాని = అలంకారములను, తథా = మరియు, స్రజః = మాలిక లను, అనుత్తమమ్ = శ్రేష్ఠ మైన ప్రీతిదానమ్ = ప్రీతిదానమునుగా, (ప్రేమపూర్వ కముగా ఇచ్చిన ఉపాయనమునుగా). ప్రతిజగ్రాహ = స్వీకరించెను.

తా. అనసూయాదేవి ఇచ్చిన వస్త్రమును, అంగరాగమును, భూషణము లను, మాలికలను, సీత శ్రేష్ఠ మైన ప్రీతిదానముగా స్వీకరించెను. 21

మూ. ప్రతిగృహ్య చ తత్సీతా ప్రీతిదానం యశస్వినీ,
శిష్టాఞ్జలిపుటా తత్ర సముపాస్త తపోధనామ్. 22

ప్ర. అ. యశస్వినీ = ఉత్తమ మైన కీర్తి గల, సీతా = సీత, తత్ = ఆ, ప్రీతిదానమ్ = ప్రీతిదానమును, ప్రతిగృహ్య = స్వీకరించి, శిష్టాఞ్జలిపుటా = దగ్గ రగా చేర్చబడిన దొప్ప వంటి దోసిలికలదై, తత్ర = అక్కడ, తపోధనామ్ = ఆ తపోధనురాలిని, సముపాస్త = సేవించెను.

తా. అధిక మైన యశస్సు గల సీత, ఆ ప్రీతిదానమును స్వీకరించి, చేతులు జోడించి నమస్కరించుచు, అనసూయాదేవిని సేవించెను. 22

మూ. తదా సీతాముపాసీనామనసూయా దృఢవ్రతా,
పచనం ప్రష్టుమారేభే కాంచిత్ప్రియకథామను. 23

ప్ర. అ. దృఢవ్రతా=దృఢ మైన నియమములు గల, అనసూయా = అనసూయాదేవి, తథా = ఆ విధముగా, ఉపాసీనామ్=తన సమీపమున కూర్చొని యున్న, సీతామ్ = సీతను, కాంచిత్ = ఒకానొక, ప్రియకథామను=ఇష్ట మైన కథను గూర్చి, ప్రష్టుమ్=అడుగుటకు, వచనమ్ = వచనమును, ఆరేభే=ప్రారంభించెను.

తా. స్థిర మైన నియమములు గల ఆ అనసూయాదేవి ప్రియ మైన విషయము నొకదానిని ప్రశ్నించుటకై, తన ప్రక్కనే కూర్చొని యున్న సీతతో ఇట్లు పలికెను. 23

మూ. స్వయంవరే కిల ప్రాప్తా త్వమనేన యశస్వినా,
రాఘవేణేతి మే సీతే కథా శ్రుతిముపాగతా. 24

ప్ర. అ. సీతే = ఓ సీతా! త్వమ్ = నీవు, యశస్వినా=యశస్వి యైన, రాఘవేణ=రామునిచేత, స్వయంవరే = స్వయంవరమునందు, ప్రాప్తా కిల = పొందబడితి వట. ఇతి = ఇట్లు, కథా=కథ, మే=నాయొక్క, శ్రుతిమ్=చెవిని, ఉపాగతా = పొందినది.

తా. ఓ సీతా! యశస్వి యైన ఈ రాముడు నిన్ను స్వయంవరంలో పొందినా దను విషయమును నేను విని ఉన్నాను. 24

మూ. తాం కథాం శ్రోతుమిచ్ఛామి విస్తరేణ చ మైథిలి,
యథాఽనుభూతం కార్త్స్న్యేన తన్మే త్వం వక్తుమర్హసి.

ప్ర. అ. మైథిలి=ఓ సీతా, తామ్=ఆ కథను, విస్తరేణ = విస్తారముతో, శ్రోతుమ్ = వినుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను. తత్ = ఆ కారణమువలన, త్వమ్=నీవు, యథాఽనుభూతమ్=ఎట్లు అనుభవింపబడినదో అట్లు, కార్త్స్న్యేన =సంపూర్ణముగా, వక్తుమ్ = చెప్పుటకు, అర్హసి=తగి ఉన్నావు.

తా. ఓ సీతా! ఆ వృత్తాంతమును సవిస్తరముగా వినగోరుచున్నాను. నీవు దానిని పూర్తిగా జరిగినది జరిగి నట్లు చెప్పుము. 25

మూ. ఏవముక్తా తు సా సీతా తాం తతో ధర్మచారిణీమ్,
శ్రూయతామితి చోక్త్వా వై కథయామాస తాం కథామ్.

ప్ర. అ. ఏవమ్ = ఈ విధముగా, ఉక్తా = పలుకబడిన, సా సీతా = ఆ సీత, తతః = అటుపిమ్మట, శ్రూయతామ్ = వినబడుగాక, ఇతి = అని, ఉక్త్వా = పలికి, తామ్ = ఆ, ధర్మచారిణీమ్ = ధర్మమును ఆచరించు అనసూయను గూర్చి, తాం కథామ్ = ఆ కథను, కథయామాస = చెప్పెను.

తా. సీత ఆ మాటలు విని, చెప్పెదను వినుము అని పలికి, ధర్మాత్ముడైన ఆ అనసూయకు ఆ కథ నంతను చెప్పెను 26

మూ. మిథిలాధిపతిర్వీరో జనకో నామ ధర్మవిత్,
క్షత్రధర్మే హ్యభిరతో న్యాయతః శాస్తి మేదినీమ్. 27

ప్ర. అ. మిథిలాధిపతిః = మిథిలకు ప్రభువు, వీరః = వీరుడు, ధర్మవిత్ = ధర్మమును తెలిసినవాడు ఐన, జనకో నామ = జనకుడు అను పేరు గల రాజు, క్షత్రధర్మే = క్షత్రియధర్మమునందు, అభిరతః = ఆసక్తి కలవాడై, న్యాయతః = న్యాయానుసారముగా, మేదినీమ్ = భూమిని, శాస్తి = పాలించు చున్నాడు.

తా. మిథిలకు ప్రభువు, వీరుడు, ధర్మవేత్త అయిన జనకు డను పేరు గల ఒక మహారాజు, క్షత్రియధర్మమును పాలించుచు, న్యాయానుసారముగా భూమిని పాలించుచున్నాడు. 27

మూ. తస్య లాజ్గలహస్తస్య కర్షతః క్షేత్రమణ్డలమ్,
అహం కిలోత్థితా భిత్త్వా జగతీం నృపతేస్సుతా. 28

ప్ర. అ. తస్య = ఆతడు, లాజ్గలహస్తస్య = నాగలి హస్తమునందు కలవాడై, క్షేత్రమండలమ్ = క్షేత్రము యొక్క మండలమును, కర్షతః = దున్నుచుండగా, అహమ్ = నేను, నృపతేః = ఆ రాజుయొక్క, సుతా = కుమార్తెనై, జగతీమ్ = భూమిని, భిత్త్వా = బేదించి, ఉత్థితా కిల = లేచితి నట.

తా. ఆ రాజు నాగలి పట్టి మండలాకారముగా ఉన్న యజ్ఞభూమిని

దున్నుచుండగా, నేను ఆ నేలను బ్రద్దలు కొట్టుకొని, పైకి వచ్చి ఆ రాజునకు కుమార్తెను అయినానట. 29

మూ. స మాం దృష్ట్వా నరపతిర్మృష్టివిక్షేపతత్పరః,
పాంసుగుణ్ఠితసర్వాఙ్గీం జనకో విస్మితోఽభవత్. 30

ప్ర. అ. మృష్టివిక్షేపతత్పరః = పిడికిలితో ఓషధిబీజములను చల్లుట యందు ఆసక్తు డైన, నరపతిః = రాజైన, సః జనకః = ఆ జనకుడు, పాంసు గుణ్ఠితసర్వాఙ్గీం = పరాగముచేత కప్పబడిన సమస్త మైన అవయవములు గల, మామ్ = నన్ను, దృష్ట్వా = చూచి, విస్మితః = ఆశ్చర్యము కలవాడు, అభవత్ = ఆయెను.

తా. ఆ క్షేత్రమునందు ఓషధీబీజములను పిడికిళ్ళతో చల్లు కార్య మునందు నిమగ్ను డైన ఆ జనకమహారాజు శరీరమంతా పరాగము కప్పియున్న నన్ను చూచి ఆశ్చర్యపడెను. 30

మూ. అనపత్యేన చ స్నేహాదజ్ఞామారోప్య చ స్వయమ్,
మమేయం తనయేత్యుక్త్వా స్నేహో మయి నిపాతితః.

ప్ర. అ అనపత్యేన=సంతానము లేని ఆ జనకమహారాజుచేత, స్వయమ్ =స్వయముగా, స్నేహాత్ = ప్రేమవలన, అజ్ఞామ్ = ఒడిని, ఆరోప్య = అధిష్ఠింపచేసి, ఇయమ్ = ఈమె, మమ తనయా = నా కుమార్తె, ఇతి = అని, ఉక్త్వా = పలికి, మయి = నాయందు, స్నేహః = స్నేహము, నిపాతితః = ఉంచబడినది.

తా. సంతానము లేని ఆ జనకమహారాజు నన్ను స్వయముగా లేవ నెత్తి ఒడిలో కూర్చుండబెట్టుకొని, "ఈమె నా కూతురు" అని పలుకుచు నాపై స్నేహమును చూపెను. 31

మూ. అనర్థిక్షే చ వాగుక్తాఽప్రతిమాఽమానుషీ కిల,
ఏవమేతన్నరపతే ధర్మేణ తనయా తవ. 32

ప్ర. అ. నరపతే = ఓ రాజా! ఏతత్ = ఇది, ఏవమ్ = ఇట్లే, అప్రతిమా

= సాటి లేని, అమానుషీ = మనుష్యస్త్రీ కానిది, తవ = నీకు, ధర్మేణ = ధర్మముచేత, తనయా = కుమార్తె అని, అన్తరిక్షే = ఆకాశమునందు, వాక్ = వాక్కు, ఉక్తా = పలుకబడినది.

తా. "ఓ రాజా! ఈమె మనుష్యజాతికి చెందినది కాదు సాటి లేని దేవతాస్త్రీ. ధర్మముచేత నీకు ఈమె కూతురు అను విషయము సత్యమే" అని ఆకాశవాణి వినబడెను. 32

మూ. తతః ప్రహృష్టో ధర్మాత్మా పితా మే మిథిలాధిపః,
అవాప్తో విపులాం బుద్ధిం మామవాప్య నరాధిపః. 33

ప్ర. అ. తతః = అటు పిమ్మట, ధర్మాత్మా = ధర్మాత్ముడు, నరాధిపః నరులకు ప్రభువు, మిథిలాధిపః = మిథిలానగరమునకు అధిపతి అయిన, మే పితా = నా తండ్రి, ప్రహృష్టః = సంతోషించినవాడై, మామ్ = నన్ను, అవాప్య = పొంది, విపులామ్ = అధిక మైన, బుద్ధిమ్ = ఐశ్వర్యమును, అవాప్తః = పొందినాడు.

తా. ఆ మాట విని, ధర్మాత్ముడు, నరులకు ప్రభువూ, మిథిలాధిపతి యైన నా తండ్రి, నన్ను పుత్రికనుగా సంతోషముతో చేరదీసెను. ఆ నాటినుండి అత్యధిక మైన అభివృద్ధిని పొందెను. 33

మూ. దత్తా చాస్మిష్టవద్దేవ్యై జ్యేష్ఠాయై పుణ్యకర్మణా,
తయా సంభావితా చాస్మి స్నిగ్ధయా మాతృసౌహృదాత్.

ప్ర. అ. పుణ్యకర్మణా = పుణ్య మైన కర్మలు గల ఆ జనకమహారాజు చేత, జ్యేష్ఠాయై = జ్యేష్ఠురా లైన, దేవ్యై = రాణికి, ఇష్టవత్ = ఇష్ట మైన వస్తువుగా, దత్తా = ఇవ్వబడినదానను, అస్మి = అయితిని. స్నిగ్ధయా = స్నేహముతో కూడిన, తయా = ఆమె చేత, మాతృసౌహృదాత్ = మాతృప్రేమవలన, సంభావితా = ఆదరింపబడినదానను, అస్మి = అయితిని.

తా. పుణ్యాత్ముడైన ఆ జనకమహారాజు నన్ను తన పట్టపురాణికి చాలా ఇష్ట మైన వస్తువును ఇచ్చి నట్లు ఇచ్చెను. స్నేహశీలురా లైన ఆమె నన్ను మాతృప్రేమతో ఆదరించెను. 34

మూ. పతిసంయోగసులభం వయో దృష్ట్వా తు మే పితా,
చిన్తామభ్యగమద్దీనో విత్తనాశాదివాధనః. 35

ప్ర. అ. మే పితా=నా తండ్రి, పతిసంయోగసులభమ్=భర్తతో కలియుటకు తగిన, వయఃవయస్సును, దృష్ట్వా=చూచి, దీనఃదీనుడై, విత్తనాశాత్=ధనము పోవుటవలన, అధనఃనిర్ధనుడు వలె, చిన్తామ్=చింతను, అభ్యగమత్=పొందెను.

తా. నాకు వివాహమునకు తగిన వయస్సు వచ్చుట గమనించిన నా తండ్రి దీను డై, ధనముపోయిన దరిద్రుడు ఎట్లు చింతించునో అట్లు చింతించెను.

మూ. సదృశాచ్చావకృష్టాచ్చ లోకే కన్యాపితా జనాత్,
ప్రధర్షణామవాప్నోతి శక్రేణాపి సమో భువి. 36

ప్ర. అ. భువి=భూలోకమునందు, శక్రేణ=దేవేంద్రునితో, సమోఽపి=సమానుడైనను. కన్యాపితా=కన్య తండ్రి, సదృశాచ్చ=సమానమైన, అవకృష్టాశ్చ=తనకంటె తక్కువైన, జనాత్=జనమునుండి, లోకే=లోకమున, ప్రధర్షణామ్=తిరస్కారమును, అవాప్నోతి=పొందును.

తా. భూలోకములోని దేవేంద్రుని వంటివా డైనను, కన్య తండ్రి తనతో సమానుడైన వానినుండి, తనకంటె తక్కువానినుండి లోకములో తిరస్కారము పొందవలసి వచ్చును. 36

మూ. తాం ధర్షణామదూరస్థాం దృష్ట్వా చాత్మని పార్థివః,
చిన్తార్ణవగతః పారం నాససాదాప్లవో యథా. 37

ప్ర. అ. పార్థివఃజనకమహారాజు, తాం ధర్షణామ్=ఆ తిరస్కారమును, ఆత్మని=తనయందు, అదూరస్థామ్=దగ్గరనే ఉన్నదానినిగా, దృష్ట్వా=చూచి, చిన్తార్ణవగతఃచింతాసముద్రమును పొందినవాడై, అప్లవో యథా=తెప్ప లేనివాడు వలె, పారమ్=ఒడ్డును, నాససాదపొందలేదు.

తా. అట్టి తిరస్కారము తనకు చాలా దగ్గరలో ఉన్నది అని గ్రహించిన జనకమహారాజు చింతాసముద్రములో పడి తెప్ప లేనివాడు వలె తీరమును చేరలేకపోయెను. 37

మూ. అయోనిజాం హి మాం జ్ఞాత్వా నాధ్యగచ్ఛద్విచిన్తయన్,
సదృశం చానురూపం చ మహీపాలః పతిం మమ. 38

ప్ర అ. మహీపాలః = రాజు, మామ్ = నన్ను, అయోనిజామ్ = మాతృ గర్భమునుండి పుట్టనిదానినిగా, జ్ఞాత్వా = తెలుసుకొని, మమ = నాకు, సదృశమ్ = సమానుడు, అనురూపం చ = తగినవాడు అయిన, పతిమ్ = భర్తను గూర్చి, విచిన్తయన్ = ఆలోచించుచు, నాధ్యగచ్ఛత్ = పొందజాలకపోయెను.

తా. నేను అయోనిజను అను విషయమును గుర్తించి, ఆ జనకమహారాజు ఎంత ఆలోచించినను నాతో సమానుడు, నాకు తగినవాడు అయిన భర్త ఆయన మనస్సునకు గోచరించలేదు.

మూ. తస్య బుద్ధిరియం జాతా చిన్తయానస్య సన్తతమ్,
స్వయంవరం తనూజాయాః కరిష్యామీతి ధీమతః. 39

ప్ర. అ. సన్తతమ్ = ఎల్లపుడు, చిన్తయానస్య = ఆలోచించుచున్న, ధీమతః = బుద్ధిమంతు డైన, తస్య = ఆతనికి, తనూజాయాః = కుమార్తెకు, స్వయంవరమ్ = స్వయంవరమును, కరిష్యామి = చేసెదను, ఇతి = అని, ఇయం బుద్ధిః = ఈ బుద్ధి, జాతా = పుట్టినది.

తా. నిరంతరము ఆలోచన చేయగా చేయగా, బుద్ధిమంతు డైన ఆ జనకునకు, "కుమార్తెకు స్వయంవరము చేసెదను" అను బుద్ధి కలిగినది. 39

మూ. మహాయజ్ఞే తదా తస్య వరుణేన మహాత్మనా,
దత్తం ధనుర్వరం ప్రీత్యా తూణీ చాక్షయసాయకౌ. 40

ప్ర. అ. తదా = అపుడు, మహాయజ్ఞే = గొప్ప యజ్ఞమునందు, తస్య = ఆతనికి, మహాత్మనా = మహాత్ము డైన, వరుణేన = వరుణునిచేత, ప్రీత్యా = ప్రేమతో, ధనుర్వరమ్ = శ్రేష్ఠ మైన ధనుస్సు, దత్తమ్ = ఇవ్వబడినది. అక్షయ సాయకౌ = అక్షయ మైన బాణములు గల, తూణీ చ = రెండు అంబులపొదులు కూడ ఇవ్వబడినవి.

తా. పూర్వము ఒక మహాయజ్ఞమునందు మహాత్ము డైన వరుణుడు ఆ

జనకమహారాజునకు శ్రేష్ఠ మైన ధనుస్సును, తరగని బాణములు గల రెండు అంబులపొదులను ప్రేమపూర్వకముగా ఇచ్చి యుండెను. 40

మూ. అసంచాల్యం మనుష్యైశ్చ యత్నేనాపి చ గౌరవాత్,
తన్న శక్తా నమయితుం స్వప్నేష్వపి నరాధిపాః. 41

ప్ర. అ. గౌరవాత్ = బరువువలన, మనుష్యైః = మనుష్యులచేత, యత్నేనాపి = ప్రయత్నముచేత కూడ, అసంచాల్యమ్ = కదలింప శక్యము గాని, తత్ = ఆ ధనుస్సును, నరాధిపాః = రాజులు, స్వప్నేష్వపి = స్వప్నమునందుకూడ, నమయితుమ్ = వంచుటకు, న శక్తాః = సమర్థులు కారు.

తా. ఆ ధనుస్సు చాలా బరు వైన దగుటచే, దానిని మనుష్యు లెవరు, ఎంత ప్రయత్నము చేసినను కదల్చజాలరు. రాజులు స్వప్నమునందు కూడ దానిని వంచుటకు సమర్థులు కారు. 41

మూ. తద్ధనుః ప్రాప్య మే పిత్రా వ్యాహృతం సత్యవాదినా,
సమవాయే నరేన్ద్రాణాం పూర్వమామన్త్ర్య పార్థివాన్. 42

ప్ర. అ. సత్యవాదినా = సత్యమును చెప్పు, మే పిత్రా = నా తండ్రిచేత, పూర్వమ్ = ముందుగా, పార్థివాన్ = రాజులను, ఆమన్త్ర్య = పిలిచి, నరేన్ద్రాణామ్ = రాజులయొక్క, సమవాయే = సమూహమునందు, తత్ ధనుః = ఆ ధనుస్సును, ప్రాప్య = పొంది, వ్యాహృతమ్ = పలుకబడినది.

తా. సత్యవాది యైన మా తండ్రి ముందుగానే రాజుల నందరిని పిలిచి, ఆ ధనుస్సును గూర్చి వారితో ఇట్లు చెప్పెను. 42

మూ. ఇదం చ ధనురుద్యమ్య సజ్యం యః కురుతే నరః,
తస్య మే దుహితా భార్యా భవిష్యతి న సంశయః. 43

ప్ర. అ. యః నరః = ఏ నరుడు, ఇదం ధనుః = ఈ ధనుస్సును, ఉద్యమ్య = ఎత్తి, సజ్యం చ = నారితో కూడిన దానినిగా కూడ, కురుతే = చేయునో, తస్య = వానికి, మే దుహితా = నా కుమార్తె, భార్యా = భార్య, భవిష్యతి = కాగలదు. సంశయః = సంశయము, న = లేదు.

తా. "ఎవడు ఈ ధనుస్సును ఎత్తి, దీనికి నారిని కట్టునో, ఆతనికి నా కుమార్తె నిచ్చి వివాహము చేసెదను. సందేహము లేదు". 43

మూ. తచ్చ దృష్ట్వా ధనుఃశ్రేష్ఠం గౌరవాద్గిరిసన్నిభమ్,
అభివాద్య నృపా జగ్మురశక్తాస్తస్య తోలనే. 44

ప్ర. ఆ. నృపాః = రాజులు, గౌరవాత్ = బరువువలన, గిరిసన్నిభమ్ = పర్వతముతో సమాన మైన, తత్ ధనుఃశ్రేష్ఠమ్ = ఆ శ్రేష్ఠధనస్సును, దృష్ట్వా = చూచి, తస్య = దానియొక్క, తోలనే = కదల్చుటయందు, అశక్తాః = అసమర్థు లై, అభివాద్య = నమస్కరించి, జగ్ముః = వెళ్ళిరి.

తా. ఆ రాజులు పర్వత మంత బరువు గల శ్రేష్ఠ మైన ధనుస్సును చూచి, దానిని కదల్చుటకు అసమర్థులై దానికి నమస్కరించి వెళ్ళిపోయిరి. 44

మూ. సుదీర్ఘస్య తు కాలస్య రాఘవోఽయం మహాద్యుతిః,
విశ్వామిత్రేణ సహితో యజ్ఞం ద్రష్టుం సమాగతః, 45
లక్ష్మణేన సహ భ్రాత్రా రామః సత్యపరాక్రమః.

ప్ర. ఆ. సుదీర్ఘస్య = చాల దీర్ఘ మైన, కాలస్య = కాలమునకు, రాఘవః = రఘువంశమునందు పుట్టినవాడు, మహాద్యుతిః = గొప్ప కాంతి కలవాడు, సత్యపరాక్రమః = సత్య మైన పరాక్రమము కలవాడు అయిన, అయం రామః = ఈ రాముడు, భ్రాత్రా = సోదరు డైన, లక్ష్మణేన సహ = లక్ష్మణునితో కూడ, విశ్వామిత్రేణ = విశ్వామిత్రునితో, సహితః = కూడినవా డై, యజ్ఞమ్ = యజ్ఞమును, ద్రష్టుమ్ = చూచుటకు, సమాగతః = వచ్చినాడు.

తా. చాలాకాలము గడచిన పిమ్మట, గొప్ప కాంతిగలవాడు, సత్య మైన పరాక్రమము కలవాడు, రఘువంశసంజాతుడు అయిన ఈ రాముడు లక్ష్మణ సహితు డై, విశ్వామిత్రుని వెంట యజ్ఞమును చూచుటకు వచ్చెను.

మూ. విశ్వామిత్రస్తు ధర్మాత్మా మమ పిత్రా సుపూజితః, 46
ప్రోవాచ పితరం తత్ర భ్రాతరౌ రామలక్ష్మణౌ.

ప్ర. ఆ. ధర్మాత్మా = ధర్మాత్ముడై న, విశ్వామిత్రస్తు = విశ్వామిత్రుడు,

మము పిత్రా=నా తండ్రిచేత, సుపూజితః = బాగుగా పూజింపబడినవాడై, తత్ర = అక్కడ, భ్రాతరౌ = సోదరు లైన, రామలక్ష్మణౌ = రామలక్ష్మణులను గూర్చి, పితరమ్ = తండ్రిని గూర్చి, ప్రోవాచ = పలికెను.

తా. ధర్మాత్ముడైన విశ్వామిత్రుడు, నా తండ్రి చేసిన పూజ నందుకొని సోదరు లైన ఆ రామలక్ష్మణులను గూర్చి అతనికి చెప్పెను. 46

మూ. సుతౌ దశరథస్యేమౌ ధనుర్దర్శనకాంక్షిణౌ, 47
ధనుర్దర్శయ రామాయ రాజపుత్రాయ దైవికమ్.

ప్ర. అ. దశరథస్య = దశరథునియొక్క, సుతౌ = కుమారు లైన, ఇమౌ = వీరిద్దరు, ధనుర్దర్శనకాంక్షిణౌ = ధనుస్సును చూచుటకు కోరుచున్నారు. రాజపుత్రాయ = రాజపుత్రు డైన, రామాయ = రామునకు, దైవికమ్ = దేవతల వల్ల లభించిన, ధనుః = ధనస్సును, దర్శయ = చూపుము.

తా. "దశరథుని కుమారు లైన ఈ రామలక్ష్మణులు ధనుస్సును చూడ గోరుచున్నారు. దేవతల ద్వారా లభించిన ఆ ధనుస్సును రాజపుత్రు డైన రామునకు చూపుము." 47

మూ. ఇత్యుక్తస్తేన విప్రేణ తద్ధనుస్సముపానయత్, 48
నిమేషాన్తరమాత్రేణ తదానమ్య మహాబలః,
జ్యాం సమారోప్య రుచితి పూరయామాస వీర్యవాన్. 49

ప్ర. అ. తేన విప్రేణ = ఆ బ్రాహ్మణునిచేత, ఇతి = ఇట్లు, ఉక్తః = పలుకబడినవాడై, తతో ధనుః = ఆ ధనుస్సును, ఉపానయత్ = తెప్పించెను. మహాబలః = గొప్ప బలము గలవాడు, వీర్యవాన్ = పరాక్రమవంతుడు అయిన రాముడు, నిమేషాన్తరమాత్రేణ = రెప్పపాటు వ్యవధానముతో, తత్ = దానిని, ఆనమ్య = వంచి, రుచితి = వెంటనే, జ్యామ్ = నారిని, సమారోప్య = ఎక్కించి, పూరయామాస = పూరించెను.

తా. విశ్వామిత్రుని మాటలు విని, మా తండ్రి ఆ ధనుస్సును తెప్పించగా మహాబలశాలీ, పరాక్రమవంతుడూ అయిన రాముడు రెప్పపాటుకాలములో దానిని వంచి నారి ఎక్కించి పూరించెను (లాగెను). 49

మూ. తేన పూరయతా వేగాన్మధ్యే భగ్నం ద్విధా ధనుః,
తస్య శబ్దోఽభవద్భీమః పతితస్యాశనేరివ. 50

ప్ర. అ. పూరయతా=పూరించుచున్న, తేన=ఆ రామునిచేత, వేగాత్=వేగమువలన, ధనుః=ధనుస్సు, మధ్యే=మధ్యయందు, ద్విధా=రెండుగా, భగ్నమ్=విరగగొట్టబడినది. తస్య=దానియొక్క, భీమః=భయంకర మైన, శబ్దః=శబ్దము, పతితస్య=పడిన, అశనేరివ=పిడుగుయొక్క శబ్దము వలె, అభవత్=ఆయెను.

తా. రాముడు దానిని పూరించుచుండగా ఆ వేగమునకు ఆది మధ్యలో రెండు ముక్కలయ్యెను. అపుడు పిడుగు పడుచున్నపుడు వలె భయంకర మైన శబ్దము కలిగెను. 50

మూ. తతోఽహం తత్ర రామాయ పిత్రా సత్యాభిసన్ధినా,
నిశ్చితా దాతుముద్యమ్య జలభాజనముత్తమమ్. 51

ప్ర. అ. తతః=అటుపిమ్మట, తత్ర=అక్కడ, సత్యాభిసన్ధినా=సత్య మైన ఆలోచన గల, పిత్రా=తండ్రిచేత, ఉత్తమమ్=ఉత్తమ మైన, జలభాజనమ్=జలపాత్రను, ఉద్యమ్య=ఎత్తి, అహమ్=నేను, రామాయ=రామునకు, దాతుమ్=ఇచ్చుటకు, నిశ్చితా=నిశ్చయింపబడితిని.

తా. అపుడు సత్యప్రతిజ్ఞ గల నా తండ్రి నన్ను రామునకు ఇచ్చుటకై, జలకలశమును గ్రహించెను. 51

మూ. దీయమానాం న తు తదా ప్రతిజగ్రాహ రాఘవః,
అవిజ్ఞాయ పితుశ్ఛన్దమయోధ్యాఽధిపతేః ప్రభోః. 52

ప్ర. అ. తదా=అపుడు, రాఘవః=రాముడు, అయోధ్యాఽధిపతేః=అయోధ్యకు అధిపతి, ప్రభోః=ప్రభువు అయిన, పితుః=తండ్రియొక్క, ఛన్దమ్=అభిప్రాయమును, అవిజ్ఞాయ=తెలుసుకొనకుండగ, దీయమానామ్=ఇవ్వ బడుచున్న నన్ను, న తు ప్రతిజగ్రాహ=స్వీకరించలేదు.

తా. అపుడు రాముడు తన తండ్రి, ప్రభువూ అయిన దశరథమహారాజు

అభిప్రాయము తెలుసుకొనకుండగా, నా తండ్రి ఇచ్చుచున్న నన్ను స్వీకరించ లేదు. 52

మూ. తతఃశ్వశురమామన్త్ర్య వృద్ధం దశరథం నృపమ్,
మమ పిత్రా త్వహం దత్తా రామాయ విదితాత్మనే. 53

ప్ర. అ. తతఃఅటుపిమ్మట, మమ పిత్రా = నా తండ్రిచేత, శ్వశురమ్ = మామగా రైన, వృద్ధమ్ = వృద్ధు డైన, దశరథం నృపమ్ = దశరథమహా రాజును, ఆమన్త్ర్య = పిలిపించి, అహమ్ = నేను, విదితాత్మనే = ప్రసిద్ధ మైన బుద్ధి గల, రామాయ = రామునకు, దత్తా = ఇవ్వబడితిని.

తా. పిమ్మట నా తండ్రి వృద్ధు డైన మామగారు దశరథమహారాజును పిలిపించి బుద్ధిమంతుడుగా ప్రసిద్ధు డైన రామునకు నన్ను ఇచ్చెను. 53

మూ. మమ చైవానుజా సాధ్వీ ఊర్మిళా ప్రియదర్శనా,
భార్యార్థే లక్ష్మణస్యాపి పిత్రా దత్తా మమ స్వయమ్. 54

ప్ర. అ. మమ = నాయొక్క, అనుజా = చెల్లెలు, సాధ్వీ = సాధు స్వభా వము కలది, ప్రియదర్శనా = ప్రియ మైన దర్శనము కలది అయిన, ఊర్మిళా = ఊర్మిళ, భార్యార్థే = భార్యగా, మమ పిత్రా = నా తండ్రిచేత, స్వయమ్ = స్వయముగా, లక్ష్మణస్యాపి = లక్ష్మణునకు, దత్తా = ఇవ్వబడినది.

తా. నా తండ్రి స్వయముగా నా సోదరి, ఉత్తమశీల, చూచుటకు ప్రియ ముగా నుండునది అయిన ఊర్మిళను లక్ష్మణునకు ఇచ్చి వివాహము చేసెను.

మూ. ఏవం దత్తాస్మి రామాయ తదా తస్మిన్ స్వయంవరే,
అనురక్తాస్మి ధర్మేణ పతిం వీర్యవతాం వరమ్. 55

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే అయోధ్యాకాణ్డే
అష్టాదశోత్తరశతతమఃసర్గఃసర్గఃసర్గ

శ్రేష్ఠు డైన, పతిమ్=భర్తను, ధర్మేణ=ధర్మముచేత, అనురక్తా=అనురాగము కలదానను, అస్మి = అయి ఉన్నాను.

తా. నా తండ్రి అపుడు ఆ స్వయంవరమునందు, నన్ను రామునకు ఆ విధముగా ఇచ్చి వివాహము చేసెను. పరాక్రమవంతులలో శ్రేష్ఠు డైన భర్తపై ధర్మానుసారముగా అనురాగము కలదాన నై ఉన్నాను. 55

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో నూటపదునెనిమిదవ సర్గ సమాప్తము.

అథ ఏకనవింశోత్తరశతతమః సర్గః

[అనసూయ ఆజ్ఞాపించగా, సీత ఆమె యొసగిన పస్త్రీభరణములు దాల్చి రాముని చెంతకు వచ్చుట. రాముడు ఆ రాత్రి యాశ్రమమున గడపి ప్రాతఃకాలమున వేరొకచోటికి పోవుటకై ఋషులను సెలవడుగుట.]

మూ. అనసూయా తు ధర్మజ్ఞా శ్రుత్వా తాం మహతీం కథామ్,
పర్యష్వజత బాహుభ్యాం శిరస్యాఘ్రాయ మైథిలీమ్. 1

ప్ర. అ. ధర్మజ్ఞా = ధర్మములు తెలిసిన, అనసూయా తు = అనసూయ, తామ్ = ఆ, మహతీం కథామ్ = గొప్ప కథను, శ్రుత్వా = విని, మైథిలీమ్ = సీతను, శిరసి = శిరస్సుపై, ఆఘ్రాయ = వాసనచూచి, బాహుభ్యామ్ = బాహువులతో, పర్యష్వజత = కౌగలించుకొనెను.

తా. ధర్మజ్ఞురా లైన అనసూయ, పవిత్ర మైన ఆ కథను విని, సీతను శిరస్సుపై ఆఘ్రాణించి, బాహువులతో కౌగలించుకొనెను. 1

మూ. వ్యక్తాక్షరపదం చిత్రం భాషితం మధురం త్వయా,
యథా స్వయంవరం వృత్తం తత్సర్వం హి శ్రుతం మయా,
రమేఽహం కథయా తే తు దృఢం మధురభాషిణి.

ప్ర. అ. త్వయా = నీచేత, వ్యక్తాక్షరపదమ్ = స్పష్ట మైన అక్షరములు, పదములు కలుగునట్లుగా, చిత్రమ్ = ఆశ్చర్యజనకముగా, మధురమ్ = మధురముగా, భాషితమ్ = చెప్పబడినది. స్వయంవరమ్ = స్వయంవరము, యథా = ఎట్లు, వృత్తమ్ = జరిగినదో, తత్సర్వం = అది అంతా, మయా = నాచేత, శ్రుతం హి = వినబడినది కదా. మధురభాషిణి = మధురముగా మాటలాడు ఓ సీతా! తే కథయా = నీ కథచేత, అహమ్ = నేను, దృఢమ్ = అధికముగా, రమే = సంతోషించుచున్నాను.

తా. నీవు అక్షరములు, పదములు స్పష్టముగా నుండునట్లు మధురముగా ఆశ్చర్యకర మైన రీతిలో మాటలాడినావు. నీ స్వయంవరము ఎట్లు జరిగినదో ఆ విషయము నంతను వింటిని. మధురభాషిణి యైన ఓ సీతా! నీ కథ వినుటచే నాకు అధిక మైన ఆనందము కలిగినది. 2

మూ. రవిరస్తంగతః శ్రీమానుపోహ్య రజనీం శివామ్, 3
దివసం ప్రతికీర్ణానామాహారార్థం పతత్రిణామ్,
సన్ధ్యాకాలే నిలీనానాం నిద్రార్థం శ్రూయతే ధ్వనిః. 4

ప్ర. అ. శ్రీమాన్=అధిక మైన కాంతి గల, రవిః=సూర్యుడు, శివామ్=మంగళకర మైన, రజనీమ్=రాత్రిని, ఉపోహ్య=సమీపింపచేసి, (దగ్గరపడునట్లు చేసి) అస్తగతః=అస్తమించినాడు. దివసమ్=పగటి భాగమున, ఆహారార్థమ్=ఆహారముకొరకై, ప్రతికీర్ణానామ్=దూరముగా వ్యాపించినవీ, సన్ధ్యాకాలే=సంధ్యాకాలమునందు, నిద్రార్థమ్=నిద్రకొరకై, నిలీనానామ్=అణగినవి అయిన, పతత్రిణామ్=పక్షులయొక్క, ధ్వనిః=ధ్వని, శ్రూయతే=వినబడుచున్నది.

తా. రాత్రి దగ్గర పడునట్లు చేసి, సూర్యుడు అస్తమించినాడు. ఆహారము కొరకై, పగలు సుదూరప్రదేశములకు వెళ్ళి సాయంకాలమునందు తమ గూళ్లలో నిద్రకొరకై అణిగి ఉన్న పక్షుల ధ్వని వినబడుచున్నది.

మూ. ఏతేచాప్యభిషేకార్ద్రా మునయః కలశోద్యతాః,
సహితా ఉపవర్తన్తే సలిలాప్లవవల్కలాః. 5

ప్ర. అ. ఏతే మునయః చ=ఈ మునులు కూడ, అభిషేకార్ద్రాః=స్నానముచే తడిసినవారై, కలశోద్యతాః=ఎత్తబడిన కలశలు కలవారై, సలిలాప్లవవల్కలాః=నీటిచే తడపబడిన నారచీరలు కలవారై, సహితాః=అందరు కలిసినవారై, ఉపవర్తన్తే=తిరిగి వచ్చుచున్నారు.

తా. ఈ మునులు కూడ స్నానములు చేసి, జలపూర్ణము లైన కలశలను చేతులలో గ్రహించి, నీటితో తడిసిన నారచీరలతో గుంపులుగుంపులుగా వచ్చుచున్నారు. 5

మూ. ఋషీణామగ్నిహోత్రేషు హుతేషు విధిపూర్వకమ్,
కపోతాఙ్గారుణో ధూమో దృశ్యతే పవనోద్ధతః. 6

ప్ర. అ. ఋషీణామ్=ఋషులయొక్క, అగ్నిహోత్రేషు=అగ్నిహోత్రములను హోమములు, విధిపూర్వకమ్=యథాశాస్త్రముగా, హుతేషు= చేయబడినవి అగుచుండగా, కపోతాఙ్గారుణః=పావురము శరీరము వలె అరుణమైన, ధూమః=ధూమము, పవనోద్ధతః = గాలిచేత ఎగురగొట్టబడినదై, దృశ్యతే= చూడబడుచున్నది.

తా. ఋషులు సాయంకాలము చేయవలసిన అగ్నిహోత్ర మను హోమము యథావిధిగా చేయగా, పావురము శరీరము రంగులో ఉన్న ధూమము గాలిచే ఎగురగొట్టబడి, కనబడుచున్నది. 6

మూ. అల్పపర్ణా హి తరవో ఘనీభూతాః సమన్తతః,
విప్రకృష్టేన్ద్రియే దేశే న ప్రకాశన్తి వై దిశః. 7

ప్ర. అ. సమన్తతః = నలు వైపుల, అల్పపర్ణాః=అల్ప మైన ఆకులు గల, తరవః=వృక్షములు, ఘనీభూతాః = దట్ట మైనవి. విప్రకృష్టేన్ద్రియే = ఆకర్షింపబడిన ఇంద్రియములు గల, అస్మిన్ దేశే = ఈ ప్రదేశమునందు, దిశః =దిక్కులు, న ప్రకాశన్తి వై=ప్రకాశించుటలేదు. 7

తా. చుట్టుప్రక్కల ఉన్న స్వల్ప మైన ఆకులు గల చెట్లు కూడ దట్టముగా ఉన్నట్లు కనబడుచున్నవి. ఈ ప్రదేశమున ఇంద్రియములు (నేత్రములు) దుర్బలములుగా చేయబడుటచే దిక్కులు ప్రకాశించుటలేదు. 7

మూ. రజనీచరసత్త్వాని ప్రచరన్తి సమన్తతః,
తపోవనమృగా హ్యేతే వేదితీర్థేషు శేరతే. 8

ప్ర. అ. రజనీచరసత్త్వాని = రాత్రియందు సంచరించే జంతువులు, సమన్తతః=నలు వైపుల, ప్రచరన్తి = సంచరించుచున్నవి. ఏతే = ఈ, తపోవనమృగాః=తపోవనమునందలి మృగములు, వేదితీర్థేషు=వేదికలయందు, రేవులయందు, శేరతే=శయనించుచున్నవి.

తా. రాత్రి సంచరించు జంతువులు నలు వైపుల సంచరించుచున్నవి. ఈ తపోవనమృగములు వేదులయందు, తీర్థములందు శయనించుచున్నవి. 8

మూ. సంప్రవృత్తా నిశా సీతే నక్షత్రసమలఙ్కృతా,
జ్యోత్స్నావరణశ్చన్ద్రో దృశ్యతేఽభ్యుదితో మ్బరే. 9

ప్ర. అ. సీతే = సీతా : నక్షత్రసమలఙ్కృతా = నక్షత్రములచేత అలంకరింపబడిన, నిశా = రాత్రి, సంప్రవృత్తా = ప్రారంభ మైనది. జ్యోత్స్నావరణః = వెన్నెల ఆవరణముగా గల, చన్ద్రః = చంద్రుడు, అమ్బరే = ఆకాశమునందు, అభ్యుదితః = ఉదయించినవాడై, దృశ్యతే = కనబడుచున్నాడు.

తా. ఓ సీతా : నక్షత్రములచే అలంకృత మై, రాత్రి ప్రారంభ మైనది. చంద్రుడు వెన్నెలను కప్పుకొని, ఆకాశమునందు ఉదయించినాడు. 9

మూ. గమ్యతామనుజానామి రామస్యానుచరీ భవ,
కథయన్త్యా హి మధురం త్వయాఽహం పరితోషితా. 10

ప్ర. అ. గమ్యతామ్ = వెళ్లెదవు గాక : అనుజానామి = అనుజ్ఞ ఇచ్చుచున్నాను. రామస్య = రామునకు, అనుచరీ = సమీపమున సంచరించుదానవు, భవ = అగుము. మధురమ్ = మధురముగా, కథయన్త్యా = మాటలాడుచున్న, త్వయా = నీచేత, అహమ్ = నేను, పరితోషితా = సంతోషింపచేయబడితిని.

తా. అనుజ్ఞ ఇచ్చుచున్నాను. ఇక నీవు రాముని పద్దకు వెళ్లుము. నీ మధుర మైన మాటలకు చాలా సంతోషించినాను. 10

మూ. అలఙ్కురు చ తావత్త్వం ప్రత్యక్షం మమ మైథిలి,
ప్రీతిం జనయ మే వత్సే దివ్యాలఙ్కారశోభితా. 11

ప్ర. అ. మైథిలి = ఓ సీతా, త్వమ్ = నీవు, మమ = నాకు, ప్రత్యక్షం తావత్ = ఎదురుగానే, అలఙ్కురు = అలంకరించుకొనుము. వత్సే = ఓ బిడ్డా : దివ్యాలఙ్కారశోభితా = దివ్యము లైన అలంకారములచేత శోభింపబడిన దానవై, మే = నాకు, ప్రీతిమ్ = ఆనందమును, జనయ = కల్గించుము.

తా. ఓ సీతా ! నా యెదుటనే నీవు అలంకరించుకొనుము. ఓ బిడ్డా ! ఈ దివ్యాభరణములచే శోభితురాల వై, నాకు ఆనందమును కల్గించుము. 11

మూ. సా తథా సమలఙ్కృత్య సీతా సురసుతోపమా,
ప్రణమ్య శిరసా తస్యై రామం త్వభిముఖా యయౌ. 12

ప్ర. అ. సురసుతోపమా = దేవకన్యతో సమానురా లైన, సా సీతా = ఆ సీత, తథా = ఆ విధముగా, సమలఙ్కృత్య = అలంకరించుకొని, తస్యై = ఆమెకు, శిరసా = శిరస్సుచేత, ప్రణమ్య = నమస్కరించి, రామమ్ = రాముని గూర్చి, అభిముఖా = అభిముఖురాలై, యయౌ = వెళ్ళెను.

తా. దేవకన్యతో సమానురా లైన ఆ సీత, అనసూయాదేవి కోరిక ప్రకారము అలంకరించుకొని, ఆమెకు శిరస్సు వంచి నమస్కరించి, రాముని వద్దకు వెళ్ళెను. 12

మూ. తథా తు భూషితాం సీతాం దదర్శ వదతాం వరః,
రాఘవః ప్రీతిదానేన తపస్విన్యాశ్చ జహర్ష చ. 13

ప్ర. అ. వదతామ్ = మాటలాడే వారిలో, వరః = శ్రేష్ఠు డైన, రాఘవః = రాముడు, తథా = ఆ విధముగా, భూషితామ్ = అలంకరింపబడిన, సీతామ్ = సీతను, దదర్శ = చూచెను. తపస్విన్యాశ్చ = తపోధనురా లైన అనసూయయొక్క, ప్రీతిదానేన = ప్రేమపూర్వక మైన ఉపాయనముచేత, జహర్ష చ = సంతోషించెను కూడ.

తా. మాటలాడువారిలో శ్రేష్ఠు డైన రాముడు ఆ విధముగా అలంకరించు కొని వచ్చిన సీతను చూచి, అనసూయాదేవి ప్రేమపూర్వకముగా ఇచ్చిన ఉపాయనమునకు సంతోషించెను. 13

మూ. న్యవేదయత్తతః సర్వం సీతా రామాయ మైథిలీ,
ప్రీతిదానం తపస్విన్యా వసనాభరణస్రజమ్. 14

ప్ర. అ. మైథిలీ = మిథిలాదేశపు రాజకుమారి యైన, సీతా = సీత, తతః = అటుపిమ్మట, తపస్విన్యాః = అనసూయయొక్క, ప్రీతిదానమ్ = ప్రేమ పూర్వకోపాయన మైన, వసనాభరణస్రజమ్ = వస్త్రములను, అలంకారములను,

మాలలను, సర్వమ్ = సమస్తమును, రామాయ = రామునకు, న్యవేదయత్ = చూపించెను.

తా. అనసూయాదేని ప్రేమపూర్వకముగా తన కిచ్చిన వస్త్రములను, అలంకారములను, పుష్పమాలలను, సీత రామునకు చూపించెను. 14

మూ. ప్రహృష్టస్త్వభవద్రామో లక్ష్మణశ్చ మహారథః,
మైథిల్యాః సత్క్రియాం దృష్ట్వా మానుషేషు సుదుర్లభామ్.

ప్ర. అ. రామః = రాముడు, మహారథః = మహారథు డైన, లక్ష్మణశ్చ = లక్ష్మణుడు, మానుషేషు = మనుష్యులలో, సుదుర్లభామ్ = మిక్కిలి దుర్లభ మైన, మైథిల్యాః = సీతయొక్క, సత్క్రియామ్ = సత్కారమును, దృష్ట్వా = చూచి, ప్రహృష్టః=సంతోషించినవాడు, అభవత్ = ఆయెను.

తా. మనుష్యులలో ఎవ్వరికిని లభింపజాలని, సీతకు జరిగిన సత్కారము చూచి, రాముడు, లక్ష్మణుడు సంతోషించిరి. 15

మూ. తతస్తాం శర్వరీం ప్రీతః పుణ్యాం శశినిభాననః,
అర్చితస్తాపసైః సిద్ధైరువాస రఘునన్దనః. 16

ప్ర. అ. తతః = అటుపిమ్మట, శశినిభాననః = చంద్రునితో సమాన మైన ముఖము గల, రఘునన్దనః = రాముడు, సిద్ధైః=తపస్సిద్ధు లైన, తాపసైః = మునులచేత, అర్చితః = పూజింపబడినవాడై, ప్రీతః = సంతోషించినవాడై, పుణ్యామ్ = పుణ్య మైన, తాం శర్వరీమ్ = ఆ రాత్రి, ఉవాస = నివసించెను.

తా. చంద్రుని వంటి ముఖము గల ఆ రాముడు, తపస్సిద్ధులైన మునీశ్వరుల ఆతిథ్యమును స్వీకరించి, సంతోషించి, పవిత్ర మైన ఆ రాత్రిని అక్కడ గడపెను. 16

మూ. తస్యాం రాత్र्యాం వ్యతీతాయామభిషిచ్య హుతాగ్నికాన్,
ఆపృచ్ఛేతాం నరవ్యాఘ్రౌ తాపసాన్వనగోచరాన్. 17

ప్ర. అ. తస్యామ్ = ఆ, రాత్र्యామ్ = రాత్రి, వ్యతీతాయామ్ = గడచిన దగుచుండగా, నరవ్యాఘ్రౌ = నరశ్రేష్ఠ లైన రామలక్ష్మణులు, అభిషిచ్య =

స్నానము చేసి, హుతాగ్నికాన్ = హోమముచేయబడిన అగ్నులు కల, వన గోచరాన్ = వనములో నివసించు, తాపసాన్ = మునులను, అప్యచ్ఛేతామ్ = పిడ్కొనిరి.

తా. ఆ రామలక్ష్మణులు రాత్రి గడచిన పిమ్మట, స్నానము చేసి అగ్ని హోత్రమును పూర్తిచేసుకొని ఉన్న ఆ ఆశ్రమములో నివసించు మునులను పిడ్కొనిరి. 17

మూ. తావూచుస్తే వనచరాస్తాపసా ధర్మచారిణః,
వనస్య తస్య సంచారం రాక్షసైః సమభిప్లుతమ్. 18

ప్ర. అ. వనచరాః = వనమునందు సంచరించు, ధర్మచారిణాః = ధర్మమును ఆచరించువారైన, తే తాపసాః = ఆ మునులు, తస్య వనస్య = ఆ వనముయొక్క, సంచారమ్ = మార్గమును, రాక్షసైః = రాక్షసులచేత, సమభిప్లుతమ్ = ఉపద్రవముతో కూడినదానినిగా, తౌ = వా రిద్దరిని గూర్చి, ఊచుః = చెప్పిరి.

తా. వనములో నివసించుచు ధర్మాచరణము చేయుచున్న ఆ మునులు, ఆ వనములోని మార్గ మంతయు రాక్షసుల ఉపద్రవముతో కూడిన దని రామ లక్ష్మణులకు చెప్పిరి. 18

మూ. రక్షాంసి పురుషాదాని నానారూపాణి రాఘవ!
వసన్త్యస్మిన్ మహారణ్యే వ్యాళాశ్చ రుధిరాశనాః. 19

ప్ర అ. రాఘవ = ఓ రామా ! అస్మిన్ మహారణ్యే = ఈ మహారణ్యమునందు, పురుషాదాని = పురుషులను భక్షించు, నానారూపాణి = వివిధరూపములు గల, రక్షాంసి = రాక్షసులు, రుధిరాశనాః = రక్తమును భుజించు, వ్యాళాశ్చ = క్రూర మృగములు. వసన్తి = నివసించుచున్నవి.

తా. రామా ! ఈ మహారణ్యములో, పురుషులను భక్షించు, వివిధములైన రూపములు గల రాక్షసులూ, రక్తము త్రాగు క్రూరమృగములూ నివసించుచున్నవి. 19

మూ. ఉచ్ఛిష్టం వా ప్రమత్తం వా తాపసం ధర్మచారిణమ్,
అదన్త్యస్మిన్ మహారణ్యే తాన్నివారయ రాఘవ ! 20

ప్ర. అ. రాఘవ = ఓ రామా ! అస్మిన్ మహారణ్యే = ఈ మహారణ్యములో, ఉచ్ఛిష్టం వా = భోజనాద్యనంతరము శౌచము చేసికొనకుండా ఉన్నను, ప్రమత్తం వా = ఏమరుపాటుతో ఉన్నను, తాపసమ్ = మునీశ్వరుని, అదన్తి = రాక్షసులు తినివేయుచుందురు. తాన్ = వారిని, నివారయ = నివారించుము.

తా. ఓ రామా ! ఈ మహారణ్యములో, ఎవ్వ రైన ముని ఉచ్ఛిష్టుడుగా గాని, ఏమరుపాటుతో గాని, ఉన్నచో వానిని రాక్షసులు తినివేయుచుందురు. వారిని నివారింపుము. (వాళ్ళను తప్పించుకొని వెళ్లుము). 20

మూ. ఏష పన్థా మహర్షీణాం ఫలానామాహరతాం వనే,
అనేన తు వనం దుర్గం గన్తుం రాఘవ తే క్షమమ్. 21

ప్ర. అ. రాఘవ = ఓ రామా ! ఏషః = ఇది, వనే = వనమునందు, ఫలాని = ఫలములను, ఆహరతామ్ = తీసుకొనివచ్చు, మహర్షీణామ్ = మహర్షుల యొక్క, పన్థాః = మార్గము. అనేన = ఈ మార్గముచేత, దుర్గమ్ = దుర్గమ మైన, వనమ్ = వనమునుగూర్చి, గన్తుమ్ = వెళ్లుటకు, తే = నీకు, క్షమమ్ = తగినది.

తా. రామా ! ఫలములు తెచ్చుకొనుటకై అరణ్యములలోనికి వెళ్లు మహర్షులు ఈ మార్గమును ఉపయోగించుచుందురు. దుర్గమ మైన వనములోనికి నీవు ఈ మార్గమున ప్రవేశించినచో అనుకూలముగా ఉండును. 21

మూ. ఇతీవ తైః ప్రాఞ్జలిభిస్తపస్విభి
ర్ద్విజైః కృతస్వస్త్యయనః పరంతపః,
వనం సభార్యః ప్రవివేశ రాఘవః
సలక్ష్మణః సూర్య ఇవాభ్రమణ్డలమ్. 22

ఇత్యార్షే శ్రీమద్రామాయణే ఆదికావ్యే శ్రీమద్వాల్మీకీయే
చతుర్వింశత్సహస్రికాయాం సంహితాయాం శ్రీమదయోధ్యాకాణ్డే
ఏకోనవింశత్యుత్తరశతతమః సర్గః

అయోధ్యాకాణ్డః సమాప్తః.

ప్ర. ఆ. ప్రాఞ్జలిభిః=కట్టబడిన దోసిళ్ల గల, తపస్విభిః=ఉత్తమ మైన తపస్సు గల, తైః=ఆ, ద్విజైః=ద్విజులచేత, ఇతీవ=ఇట్లు, కృతస్వస్త్యయనః =చేయబడిన మంగళాచరణము గల, పరంతపః = శత్రువులను బాధించు, రాఘవః=రాముడు, సభార్యః=భార్యతో కూడినవాడై, సలక్ష్మణః=లక్ష్మణునితో కూడినవాడై, సూర్యః=సూర్యుడు, అభ్రమణ్డలమ్ ఇవ = మేఘమండలమును వలె, వనమ్=వనమును, ప్రవివేశ=ప్రవేశించెను.

తా. సీతాలక్ష్మణసమేతు డైన, శత్రుసంహారకు డైన ఆ రాముడు ఉత్తమ మైన తపస్సు గల ఆ మునులు నమస్కరించుచు చేసిన స్వస్త్యయనమును స్వీకరించి, సూర్యుడు మేఘమండలములో ప్రవేశించి నట్లు వనములో ప్రవేశించెను.

"బాలానందిని"అను శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానమునందు అయోధ్యాకాండలో నూటపందొమ్మిదవ సర్గ సమాప్తము.

అయోధ్యాకాండము సమాప్తము.

యత్కృపాలేశసంసర్గాద్వ్యాఖ్యేయం రచితా మయా,
తస్యైవ జానకీజానేః పదయోరియమర్ప్యతే.
దేవతానుగ్రహః పిత్రోస్తవశ్చాచార్యసత్కృపా,
కర్తాస్మద్గర్హితజాతస్య కరణం కేవలం వయమ్.

శ్రీః శ్రీః శ్రీః